TIGHT BINDING BOOK

UNIVERSAL
LIBRARY
OU_204697
UNIVERSAL
LIBRARY

OUP—552—7-7-66—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 8.1.6 S94 Accession No. T 2442

Author వేమన్న పద్యములు

Title వేమన్న పద్యములు

Vol. I

This book should be returned on or before the date last marked below.

బ్ర" శ్రీ" వావిలికోలను సుబ్బారావుగారు.

VOL. I.

Containing
Bala
Ayodhya
Aranya &
Kiskindhakandam

Price Rs. 4-0-0

SREE MATH

ANDHRA VALMIKI RAMAYANAMU

A LITERAL METRICAL TRANSLATION
OF VALMIKI'S SANSKRIT RAMAYANAM

BY

VAVILCOLANU SUBBA ROW,

Telugu Pandit, Presidency College, Madras, (Now retired)
and the author of
Sree Kumarabhyudayamu, Sree Kausalyaparinayamu
Bhagavad Gita (Dwipada), Sree Krishna Lilamritam
Krishnavatara Thathwamu, Subhadra Vijaya Natakamu,
&c, &c, &c

THIRD EDITION

Madras:
TITLE PAGE PRINTED AT
P. SHUNMUGAM & CO., MOUNT ROAD.
1922

(All rights reserved)

శ్రీః.

శ్రీ సీతా లక్ష్మణ సహిత శత్రుఘ్న భరతసమేత శ్రీరామచంద్ర ప్రభ్వాశ్రయనమః.

శ్రీశారదాంబికాయైనమః.

శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీమదాంధ్రవాల్మీకి రామాయణము.

శ్రీకుమారాద్యోదయము, శ్రీకోసల్యాపరిణయము, భగవద్గీత (ద్విపద),
శ్రీసుధర్మాభిజ్ఞానాటకము, శ్రీకృష్ణలీలామృతము, కృష్ణావతారశతకము లోగు
గ్రంథములు రచియించి
చెన్నపురి రాజకీయసర్వకళాపారశాలయం దాంధ్రపండితులుగనుండి
ప్రకృత ముపవేతనమునొందినట్టి
[illegible]
విరచితము.

బాలకాండము, అయోధ్యాకాండము,
అరణ్యకాండము, కిష్కింధాకాండము లగు
ప్రథమ సంపుటము.

ముద్రణస్థానము.

చెన్నపురి:

గ్రేటిస్ మూడెల్ ముద్రాక్షరశాలలో ముద్రితము.

శాలి - ఫాల్గుణ. శుద్ధ [illegible]

[illegible].

(All-rights reserved.)

క. మంతనములు సజ్జనులకుఁ
బొంతనములు ఘనము లైన పుణ్యముల కీదా
నింతనపూర్వమహాఘని
కృంతనములు రామనామ కృతిచింతనముల్.

భాగవతము.

మొదటికూర్పు పీఠిక.

విజ్ఞాపనము.

ఆర్యహృదయులారా!

శ్రీనివాసుడంతకల్యాణగుణగణవిశిష్టుండును, స్మరణమాత్ర సంతుష్టుండును, విసత శిష్టుండును, నిహతదుష్టుండును, దళితభక్తకష్టుండును, సర్వలోకేష్టుండును, కృపా పూర్ణుండును, సత్యవాక్యపరిపాలకుండును, సగు నే నాయొక్కయవతారుని సేవించు కాంక్ష పనిగుండు హేయం బగుదాజపుకోహితత్వంబున కీయకొనెనో, యేజగదీశ్వరు ననుగ్రహ శాశ్వతమోక్షసౌఖ్యప్రదంబగువర్ణసంబుగోరి శరభంగాదిమహాత్ములు తృణీకృతబ్రహ్మ లోకాద్యసంపదలోకు లయిరో, యేమహానుభావు జన్మస్థల మగుట నయోధ్య ప్రథమ ముక్తిక్షేత్రం బయ్యెనో, యే వేదాంతైకవేద్యునకు ధర్మవీర్య నామంగా యపరబ్రహ్మ కళత్రుం డయ్యెనో, యేపరబ్రహ్మమూర్తి నేవించి యాంజనేయుండు భావిబ్రహ్మ యయ్యెనో, యేపురాణపురుషునామంబు విష్ణుసహస్రనామతుల్యం బని సర్వజ్ఞునిచే నిజాంగంబులక్కు కుపదేశింపబడెనో, యే దేవాదిదేవునామంబు జపించి వాల్మీకి బ్రహ్మర్షియై శాశ్వత కీర్తిధాముం డయ్యెనో, యే యద్వితీయునామాఖ్యకుం దారకం బను విఖ్యాతిగలిగెనో, యే సర్వతంత్రస్వతంత్రు నభిధానంబు సర్వసుంత్ర్తమనారంబను కై వహించెనో, యే యమృతస్వరూపునినామం బమృతముసలె రుచ్యమో, యే యవతారచరిత్రంబు వేదంబో, యట్టిభగవజ్జనచకోరచంద్రుడగు శ్రీరామచంద్రు పవిత్రచరిత్రంబు గుణసంఖ్యాతుల నవర్ణినామయోగ్యంబుగ నాదికావ్యంబుగ భగవం తుండగు వాల్మీకిమహాముని గీర్వాణభాష నారిదోపనిష్టమార్గంబున బ్రహ్మోక్తి ననుసరించి రచియించి రామచంద్రతనూజులగు కుశలవులచే రాముసన్నిధానంబునంద పఠింపించి యాయనకే యర్పించి జగంబున వెలయించె ననుట మీకెల్లనుకుం జెల్లంబె గదా. రామచంద్రతపయుండగు నీగ్రంథకర్తయు నిజజ్యేష్ఠపితృవ్యుండగు లక్ష్మీ ఖ్యుండుపదేశించినదొప్పు తప్పక రామాయణపారాయణ మాచరించుచుండి తత్పు కృతపరిపాకవశంబునఁ గుశలవులుండై యీకృతి రచియించి 'రామాంకి రసకృతార్పణ' మన్నట్లు శ్రీరామచంద్రునకే యర్పించెను.

గ్రంథోత్పత్తినిదానము —

పుత్రకకుండగు రామచంద్రానుగాని స్నేహ [illegible] నారదుల నుండి [illegible]
వదనరామాయణ మనుగ్రంథ మొకఁడ నుండెను. దానిని నేను భాషాక్షరముల [illegible]

దడనలు చదివినాఁడను. అది మొదలు రామాయణకథయందు నా కభిరుచి మెండు. ఇటులుండ క్రీ. శ. 1883-వ సంవత్సరంబున నాపినతండ్రిగారగు లక్ష్మణరావుగారు కమలాపురమునందు డిప్యూటితహశీల్‌దార్‌గానున్న సమయంబున వారు నిరంతర రామాయణపారాయణ పరాయణు లగుటచేతనో, నాపుణ్యపరిపాకవశంబున వారికి జనించినకరుణచేతనో నన్నును శ్రీరామాయణము పారాయణ మొనర్ప నియమించి తద్విధానం బుపదేశించిరి. అటులు నే నొనర్చుచుండ నొక్కొక్కమాఱు గ్రంథము సాంతముగఁ బఠించుకొలఁది దానియందు భక్తిశ్రద్ధలు నా కెక్కుడగుచు వచ్చెను. ఈచొప్పునఁ బెక్కేండ్లు జరిగెను. తరువాతి నేను వ్యాధిచే బాధితుఁడనై రాజకీయోద్యోగముఁ జాలించికొని యుపవేతనమున జీవించుచు నెల్లూరినుండు సమయంబున నున్నట్టుండి యొక్కనాఁడు "చెనకి చెఱచినాఁడు భాస్కరుఁడు గాకుండిన రామాయణము బండ్ల కెక్కింపనా" యను బమ్మెరపోతనామాత్యుని వాక్యము మనస్సునఁ దోఁచుటయుఁ బ్రతిదిన మెంతయో కాలము వ్యర్థగాధలఁ గడపఁబడు చుండుట యోచించి మాబమ్మెరపోతనసంకల్పము నే నేల నెఱవేర్పరాదని యూహించి నామిత్రులు బ్ర. శ్రీ. లంకలపల్లె-వేంకటసుబ్బార్యులుగారితో నాలోచింప వారు నట్టులే యొనర్పుమనియుఁ, గంబరామాయణా వ్యాస్యభాషారామాయణగ్రంథములఁ గల యుత్తమపద్యములు యుచిత్రయంబులనెల్ల మిత్రసాహాయ్యంబున నందుఁ జేర్పు మనియు బోధించిరి. ఇట్లు ప్రోత్సహింపఁబడినవాఁడనై మూలంబునఁగల 24,000 శ్లోకంబులకు నాంధ్రంబున 24,000 పద్యంబులొనర్పఁగాక యనియెంచి శ్రేయాంసి బహువిఘ్నాని యనుట నాలోచించి యే నెక్కడ? నా యారోగ్య మెక్కడ? రామాయణరచనయెక్కడ? యని యురిమూడుమనంబున శ్రీరామచంద్రుఁడే శరణంబని నిశ్చయించికొని యాయనవాక్యం బనుసరించి కర్తింపఁగలవాఁడనై యొకనాఁడు పారాయణాంతంబున భగవత్సన్నిధానంబున శ్రీమద్రామాయణంబునఁ బ్రశ్న వేయ

శ్లో. "ఉత్తిష్ఠ హరిశార్దూల, లంఘయస్వ మహార్ణవమ్
కం. లెమ్మా హరిశార్దూలా, యిమ్ముహి తాగ్గరువు దాఁటుమీ"

యనిప్రత్యుత్తరమురాఁగా భగవత్కటాక్షమునకుఁ బాత్రుఁడ నైనిగదా యని యానాఁడే గ్రంథమువ్రాసినంత సంతోషంబు వహించి నామిత్రుల కెఱిఁగించి యీశ్వరి (క్రీ. శ. 1900) సంవత్సరము నాశ్వీయుజశుద్ధదశమినాఁడు గ్రంథారంభ మొనర్చితి. భద్రాద్రిరామభద్రున కంకితమిచ్చిన శ్రీకాసులాన్వయపరిణయమును నేటికిని నాయన కర్పింపవలనుపడియు, నొంటిమిట్టమజ్జనమంటలంబాసి నుండుటయుఁ గాక శ్రీసుదాంత్రిభాగవతమునకు జన్నములగుటయుఁ, బోతనామాత్యుఁడే రామాయణమును వ్రాసియుండిన నానామభద్రుఁ కేయంకిత మిచ్చియుండుననియ, నాయనసంకల్పము నెఱ

వేర్పఁబూనిన నాకును నాయనయుద్దేశము సంభావనీయమనియు నెంచి యిలుమ్ముండటి పారిజాతమును నొంటిమిట్ట కోదండరామునకే యీకృతినంకితంబొనంగితి. పదపడి క్రమముగ నాఁడునాఁటికిఁ గొంచెముకొంచెము వ్రాయుచు నాయూర (20-12-1900 వఱకు) ఐదు సర్గములు తెలిఁగించితి. ఇందు మూలమునఁ గలదంతయు నుండెఁగాని వర్ణనాదులమూలాత్రిక్రమణమొసర్చి వందలకొలంది పద్యంబు లెక్కునఁగ రచియించితి. క్రీ. శ. ౧౯౦౧-వ సంవత్సరముఫిబ్రవరినెలలో నీచెన్నపురికివచ్చుటయాదిగా11-10-02 వఱకు మరల నీగ్రంథము నాయూరోగ్యహీనతచే విరచింప వలనుపడదయ్యె. తేఱిన పిమ్మట మరల గ్రంథరచనకుఁ దొడంగుచుండ నిక్కడి నామిత్రులు బ్ర. శ్రీ. క్రొత్త పల్లె పద్మనాభశాస్త్రులవారు యథామూలముగానుండు గ్రంథ మిదిఁవఱకు లేదనియు, మూలమునే యనుసరించి యీగ్రంథ ముండిన నెక్కునఁగ బూజితం బగుననియు, సాధ్యమైనంతవఱకు మూలగ్రంథము నతిక్రమింపక విషయములోపింపక రచియింపు మనియు, సంస్కృతంబున వాల్మీకిరామాయణము నట్టిది యాంధ్రంబున నిది యని తోఁప నాంధ్రవాల్మీకిరామాయణమని పేరిడుమనియు బోధింప వెనుకటి విఘ్నములను నా చేహస్థితియు బ్ర. శ్రీ వేంకటసుబ్బారాయసాహాయ్యంబు దుర్లభం బగుటయు యోజించి వల్లెయని యంగీకరించి వందలకొలందినుండి యెక్కువ పద్యంబులఁ దొలఁగించి యతిగణప్రసాదిభాషానియమంబులు నాకు స్వాతంత్ర్యము కలిగించినట్లు నాశక్తికొలఁది మూలంబుచొప్పున మూలచ్ఛేద మొనర్చు స్థలంబులదొఱఁగి రచియించుచుండితి. ఈ రచనాకాలమధ్యమున రమారమి 3, 4 సంవత్సరముల కాలము వ్యాధిబాధచేతను, ననివార్యములైన కారణాంతరములచేతను వ్యర్థపఱుపఁబడెను. దీర్ఘనిద్రములకు భయపడి నిరుత్సాహి నయినప్పుడును, హేత్వంతరముల వినుఁగు చెందినపుడును శ్రీరామచంద్రుఁడే నాకుత్సాహముఁ గలిగింప నాయనస్ఫూర్తియే యూఁతగ ధైర్యంబవలంబించి కృతిసాగించుచుండ శాలివాహన శకవర్షంబు ౧౮౩౧-కి సరియగు నీకీలక వత్సరమున శ్రావణపూర్ణిమనాఁడు భగవదనుగ్రహంబున నీకార్యంబు పరిపూర్ణమయ్యె. నన్నీరామాయణాగ్నిమును దరింపఁజేసి శ్రీరామచంద్రుఁడే తన సత్యసంధత్వమును జగములకు వెల్లడిపఱిచెను.

భాషాంతరీకరణమందు మూలమునన్ను ప్రత్యక్షరమునకు మూఱక్షరము వేయవలయునని నేనుద్దేశింపలేదు. అట్లువ్రాయఁబడిన గ్రంథమాంధ్రంబయ్యు వక్తకు శ్రోతకు సుఖావహంబుగ నుండదు. మూలమునువిడిచి స్వాతంత్ర్యమును జేసిన వాఁడను గాను. పరికరపరికరాంకురాద్యలంకారంబుల నాచేష్టానటనకుఁ బోషించి నాఁడను. మతిహీనతచేత సారస్యము సెఱుంగఁజాలకున్న నట్టిపదములు లోపించి యుండును. శ్లోకభావము మించి పద్యము మిగిలియున్నస్థలము పాదపూర్తి కెందేని

కొన్నిపదముల నెక్కువగా వ్రాసియు నుందును. శ్లేషాలంకారముగల శ్లోకములఁ దెనిఁగించుచో వానికిఁగల యర్థములన్నియు నొకపద్యమునఁ దెచ్చుటకు సమర్థించుకొనియున్నాను. 'తేవనేన వనం గతాస్వా' ఇత్యాదులయందు శ్లేషము పోషించుట దుర్ఘటమని తోఁచి యీప్రయత్నము మానితి. ఒక్కశ్లోకమున కొక్కపద్యమేగాక రెండుమూఁడు శ్లోకంబులభావ మొక్కపద్యంబున నిముడ్పఁబడియు నుండును. ఇంతయేల? అప్పటిచిత్తవృత్తి యెట్లొట్లుండెనో యట్లొల్లవ్రాసితి. ఎక్కువగ వ్రాయఁబడిన కొన్నిపద్యముల సూచింప *గుర్తిడితి. వ్రాయునది లోకోపకారకమగు గ్రంథమునియు, సర్వజనీనంబుగ నుండవలయుననియు నాముఖ్యాభిప్రాయంబు. ఈ కారణముచేతనే మూలము గూఢముగనున్నచో దానియర్థము చక్కఁగఁ దెలియునట్లు పెంచివ్రాసితి. ఏకారణముచే వాల్మీకిమహర్షి తనకావ్యము నిర్వచనముఁ జేసెనో యీకారణంబున నేనును దీని నిర్వచనంబొనర్చితి. నేను సర్వజ్ఞుఁడనుగామియు సల్పజ్ఞుఁడను శక్తిహీనుఁడను సగుటయు మీరు దోషించి నాసాహసంబుపకు క్షమించి మీమీ బొలుక పల్కులవలె దీని గ్రహింతురుగాక. నన్ను ధన్యుఁ జేయుదురుగాక.

శ్లో. "మిత్రభావేన సంప్రాప్తం, నత్యజేయం కథంచన
దోషో యద్యపి తస్యస్యా, త్సతా మేత దగర్హితమ్"

తే. మైత్రిభావించి తాన సంప్రాప్తుఁడైన,వాని నెటులైనఁ జేవిడు♦వాఁడుగాను
వానియెడనుండెనేని నే♦దేనిదోష, మట్టి గర్హ్యంబుగాదు స♦దాళులకును.

అనువాక్యమును స్మరింతురుగాక. నాదోషంబులఁ బ్రొసరింపకురుగాత.

గ్రంథప్రకటన విధానము:—

నామిత్రులు కొండ వెట్లోగొప్పగ్రంథము ముద్రితమగునని యోజింప నావార్త విని యొకస్వదేశీయప్రభువుగారు తామాభారమునంతయుఁ బ్రతిఫలాపేక్షారహితంబుగ వహించెదమని వాక్రుచ్చి వేలకొలఁది వెచ్చించి ముద్రింపించి కృతికిని కృతికర్తకును జిరాయువొసంగిరి. ఏప్రభువైనను నేధనికుఁడైనను బ్రతిఫలాపేక్షలేక యింత ధనము వెచ్చించి దూరదేశవాసియై తమ సంస్థానమున నుండక, తమ పోష్యులలోఁ జేరకయుండు నాయట్టి యనామకునికృతిఁ బ్రకటింపుట లోకము వినియుండదు ప్రభువులేప్రతిఫలముఁ గాంక్షింతురందు రేమో,

"తుష్టో విప్రశ్లోక మేకం దదాతి, తుష్టో రాజా గ్రామ మేకం దదాతి" యని యుంట ప్రసిద్ధమేకదా? ఆస్థతుష్టిక్కై తమ్ముఁ బొగడించుకొనక యొకవరాటకమేని యిచ్చినప్రభువులు వీరును వీరిమాతులులునుగాక మఱెవ్వరు? కావున నిట్టిప్రభువులు నాకు లభింపుటయు శ్రీరామునిమనుగ్రహమే యని నానమ్మకము. ఇట్లీనిషయంబునఁ

దన నిర్వ్యాజకరుణకుఁ బాత్రులైన యీసత్ప్రభువుగారికి శ్రీరాముఁడే సర్వశ్రేయో దాయి యగుఁగాక. సాత్త్వికదానేచ్ఛులగు నాప్రభువుగారు తమపేరు నిందుఁ బ్రక టింప నాజ్ఞనీయమిఁ దన్నామము లోకంబునకుఁ దెలుపఁజాలమికి విచారపడుచున్న వాఁడ.

గ్రంథసమర్పణ ప్రకారము:—

గ్రంథరచన సాంతముకాఁగా మిత్రత్రయ మొక్కనాఁడు దీనిని గృతిపతియగు నొంటిమిట్ట శ్రీకోదండరాములకు నివేదించి పదపడి లోకంబున వెలయింప యోజించు చుండఁ గారణాంతరమున నీచెన్నపురికినచ్చియుండు నస్మత్పురాతనమిత్రులును గడప మండలమునఁ బ్రొద్దుటూరియందు న్యాయవాదులుసగు బ్ర శ్రీ. రా. శ్రీ. వి. వసంత రావుగారు, బి.ఏ., యీవార్త యెఱింగి యీకార్యంబు చక్కఁగ నెఱవేర్పఁ బ్రోత్స హించి తారును సహాయులై నిలిచిరి. వారు నిలుచుటేకాక కడపమండలమందు స్వీయమిత్రులును, భాషాభిమానులును, దైవభక్తియుక్తులునగు బ్ర. శ్రీ. మ-రా-శ్రీ, నెమలి పట్టాభిరామరావుగారు, బి. ఏ, (కొచ్చిన్ సంస్థానమున దివానుగా నుండిన వారు) ఏ. పరశురామరావుగారు, వావిలికొలను-రామానుజరావుగారు, బి. ఏ, సి. సంజీవప్పగారు, బి. ఏ, బి. యల్., కే. గుండురావుగారు, బి. ఏ., బి. యల్., కామసముద్రము నరసింహాచార్యులవారు, బి. ఏ, బి. యల్., యఱ. నరసింగరావు గారు, బి. ఏ., సత్యధీరగురురాజప్రియ కొకూరు రామచంద్రరావుగారు, బి. ఏ, బి. యల్., యన్నమూరు నాగయ్యగారు, ఆర్. గిరిరావుగారు, బి. ఏ., మ-రా-శ్రీ, కొణదల రామచంద్రారెడ్డిగారు, విరా యీగంటిసెట్టిగారు, వీరెల్లరుఁ దోడ్పడ నాహ్వానసభ యొకటి యేర్పఱిచిరి. దీనికి ననుమోదకులై శ్రీమదాయుర్వేద మార్తండ భిషఙ్మణి పండిత డి. గోపాలాచార్యులవారును, మ-రా-శ్రీ, పానుగంటి రామారాయనింగారు, ఎం. ఏ., బ్ర. శ్రీ. రా. శ్రీ. గుమ్ముమూరు వేంకటరంగరావు గారు, ఎం. ఏ., ఆర్. వీ. వేంకటసుబ్బయ్యగారు, ఎం. ఏ., ఏ. జయరామరావుగారు, బి. ఏ., యల్. టి., క్రొత్తపల్లి వేంకటపద్మనాభశాస్త్రిగారును, భాసిల్లిరి.

ఇట్టిమహనీయ లలంకరించినసభ యొట్టికార్యమైన నెఱ్ఱెట్లు చేయఁజాలదు! పదపడి యీసభవారిప్రార్థన నంగీకరించి గ్రంథసమర్పణకాలమున సభాపతిత్వంబు వహింపఁ జిత్రనళీయాద్యనేకసూపక గ్రంథకర్తలును, బళ్లారిపురంబున న్యాయవాదు లును, శతావధానులు, నుభయవేదాంత ప్రవర్తకులు నగు మ-రా-రా-శ్రీ, శ్రీమద్ధర్త వరము రామకృష్ణమాచార్యులవా రీయకొనిరి. ఆహ్వాన సభాసభ్యులు క్రీ. శ. 1908 అక్టోబరునెల 9, 10, 11 తేదులకు సరియైన కీలకసంవత్సరాశ్వీయుజ శు. ౧౩, బ. ౧, ౨ తిథులయందుఁ గావ్యసమర్పణంబు జరుగునని ప్రకటనపత్రికలమూలముస

నాంధ్రలోకంబున వెల్లడించి హితకవిపండితులకెల్లఁ బ్రత్యేకముగ విజ్ఞాపనపత్రికల నంపి వారి నామతించిరి. నాపూర్వమిత్రు లొంటిమిట్టయందు దేవాలయ ధర్మకర్తలగునట్టియు మ-రా-శ్రీ, తిప్పన సుబ్బారెడ్డిగారును, గ్రామమేజస్ట్రీటుగా నుండిన మ-రా-శ్రీ ఆకేపాటి సుబ్బారెడ్డిగారును నాగ్రామంబున వలయునన్ని విషదులేర్పఱిచి దేవాలయము నలంకరించి సిద్ధపఱిచి యుంచిరి. నియమితదినముల కొకనాఁడు ముందుగనె యీవార్త వినినలోకు లాగ్రామంబున మూఁగఁజొచ్చిరి. మహోత్సుఁడగు బమ్మెర పోతనామాత్యు నామ మిప్పటికి నామండలంబున భక్తితో సంస్మరింపఁబడుచుండుటఁ జేసి యాకవిపట్టభద్రుఁడు భాగవత మర్పించినట్లు లెవరో శ్రీకోదండరామస్వాములవారికి శ్రీరామాయణము సమర్పింప వచ్చుచున్నారని భక్త్యావేశంబున బాలోన్మత్త పిశాచగ్రస్తులవలె రామరామయని సర్వవర్ణములవారు చుట్టు పదియోజనముల నుండి వచ్చిరి. ఇట్లు చేరిన జనులసంఖ్య యధమపక్షము ౫,౦౦౦ లకు మించియుండునని యంద అనుకొనుచుండిరి.

ఆహ్వానసభాభ్యుల యాహ్వానమును గౌరవించి నానాదేశంబులనుండి గొప్ప కవులు, విద్వాంసులు, నధికారులు, పీఠవారసనేల పూజ్యు లెందఱో వచ్చియుండిరి. రాఁజాలనివారు పత్రికలమూలమునను వాచానుపముగను వారియనుమోదము దెలిపిరి. ఇట్లు తెలిపినవారిలోఁగొందఱు రా-శ్రీ, రాయబహదర్ పి. అనంతాచార్యుల వారు, విద్యావినోద, విశారద, సి ఐ.ఇ., మహామహోపాధ్యాయబిరుదాంకితులు బ్ర.శ్రీ. కొక్కొండ వేంకటరత్నముపంతులుగారు, ఎ-రా-శ్రీ, జయంతి రామయ్యపంతులుగారు, బి.ఏ.,బి. యల్., (డిప్టిక్ లెక్టర్, రస్సల్‌కొండ), వావిలాల శివావధానులుగారు, బి.ఏ., బి.యల్., (గుంటూరు జిల్లాకోర్టు మునసఫు), కూచి నరసింహముపంతులు గారు, బి.ఏ., (పిఠాపురమునఁ బ్రధానోపాధ్యాయులు), బి. యూజులుగారు, బి. ఏ., (వకీలు విశాఖపట్టనము), బ్ర.శ్రీ. సిద్ధాంతి శివశంకరశాస్త్రులవారు (రాజకీయ సర్వకళాపారశాలయందలి కర్ణాటకపండితులు). చెన్నపురి రాజకీయ సర్వకళాపారశాలయందలి యాంధ్రభాషాభివర్ధనీసమాజభ్యులు తత్సభాధ్యక్షులే గ్రంథకర్తలని భక్తిగౌరవ కారణవశంబున వచ్చియుండిరి. చెన్నపురియందలి తక్కినసర్వకళాపారశాలయందలి విద్యార్థులును గొందఱువచ్చి వారి స్వభాషాభిమానమును దైవభక్తియు వెల్లడించిరి. పూర్వాచార పరాయణులును, బ్రసిద్ధపురాతన సంస్థానంబగు, వుంగనూరు సంస్థానమునకుఁ బ్రభువులునగు మహారాజరాజశ్రీ రాజా వీరబసవచిక్కరాయలు యశోవంత బహదర్ గారు, తమసంస్థానము దివానులును, బండితులు నగు బ్ర. శ్రీ. శేషప్పశాస్త్రులవారినిమిత్తమవనవల్లెనుండి విద్వాంసులగు బ్ర. శ్రీ. వేంకటరామశాస్త్రులు గారిని బంపిరి. మఱియుఁ జెన్నపురినుండి శ్రీశైలాద్రంకి సమయోద్దండ కోలా

మూల లక్ష్మీనృసింహ కుమార రేత్యాద్యభిజనవ్యపదేశ భానురులును, నఖలహరిదంతర విసృత్వరకవితాపరిమళమహాకవితోచిత సహృదయ సముదయసాదర సమర్పిత కవి భూషణ బిరుదభూషణులును నగు శ్రీమత్కుమార తాతాచార్యులవారును, శ్రీకాళ హస్తినుండి యాంధ్రీకృత మహాభారతులును, నుభయభాషాకవిత్వతత్త్వజ్ఞులును నగు బ్ర. శ్రీ. శతఘంటము వేంకటరంగశాస్త్రులవారును, వేంకటగిరినుండి కపిలాచిత్రకా యోపాఖ్యానాది గ్రంథకర్తలు శ్రీమదుభయవేదాంతప్రవర్తకులును నగు శ్రీమతో్ కూండూరు శ్రీనివాసాచార్యులవారును, దిరుపతినుండి చుళ్ళీకృతసమస్తాంధ్రగ్రం థులును నుభయకవివయస్యులును నగు బ్ర. శ్రీ. నాగపూడి కుప్పుసామయ్యగారు, బి.ఏ., కే. చెంగయ్యగారు, బి ఏ , లును, గడపపురమునుండి శ్రీమదుభయవేదాంత ప్రవర్తకులు పండితవర్యులు నగు శ్రీమత్కమలాపురము రాఘవాచార్యులుగారును, గోపాలాచార్యులవారును, బ్రొద్దుటూరునుండి తర్క-వ్యాకరణపారంగతులగు బ్ర. శ్రీ. సీతారామశాస్త్రులుగారును, బళ్లారినుండి శ్రీమదుభయవేదాంతప్రవర్తకులును నుభయ భాషాకోవిదులునగు శ్రీనృసింహావధానము నరసింహాచార్యులవారును, నెల్లూరినుండి సత్యవిజయాది గ్రంథకర్తలు మ-రా-శ్రీ, ఐ. పార్థసారథిస్టెట్టిగారును, దంబల్లపల్లెనుండి మ-రా-శ్రీ, కోటిరెడ్డిగారును, లోనగు కవులు విద్వాంసులనేకులు నిచ్చేసియుండిరి. ఇంతయేల? అచ్చటి సభాస్తారులలో విద్వాంసులు గానివారు లేరు. అందుఁ బెక్కురు శ్రద్ధాభక్తులచే ననాహూతులయ్యు వచ్చుటచేతను వారు దూరదేశస్థులగు టచే నపరిచితులగుటను వారిపేరులైన న్రాసికొన విరామము లేనందునను వారి యభిధానంబుల నిం దుదాహరింపక మానవలసి వచ్చినందునకుఁ బరితాప మగు చున్నది. వారెల్లరు నాదోషమును సహింతురుగాకయని పొరింపొరిఁ బ్రార్థించెద.

దినత్రయముసందు నుభయకాలముల శ్రీసీతారామచంద్రులకు సహస్రనామా ర్చనాదికము యథావిధి జరుపఁబడెను. సభ్యుల యాజ్ఞచొప్పునఁ బ్రథమదినము నుద యంబున సంస్కృతవాల్మీకిరామాయణముతోడ నాంధ్రవాల్మీకిరామాయణమును శ్రీస్వాములవారి పల్లకియందుంచి దానిని హొసపేటయందు నెన్నికఁగన్న రాయ బహద్దర్ బ్ర. శ్రీ. హనుమంతగౌడుగారు, నెమలి సుబ్బరావుగారు, మ్మలవరపు పెంచ లార్యకవిగారు, కాకినాడలోని సరస్వతీపత్రికాధిపతులగు బ్ర. శ్రీ. క్రొత్తపల్లిసూర్యా రావుగారు నీలోనగుప్రముఖులు భుజములపహించి బ్ర. శ్రీ. క్రొత్తపల్లి పద్మనాభ శాస్త్రులవారును, బ్ర. శ్రీ., రా. శ్రీ., కూనపరాజు శేషాద్రిరావుగారు (పెఁషఁపుచ్చు కొన్న డిప్టిక్లెక్టరు, నెల్లూరు) ఛత్రమును జామరమునుబట్టి తోడరా మంగళవాద్య ములతో దేవాలయ గ్రామప్రదక్షిణంబుగ నూరేగించిరి. పదపడి గ్రంథపూజానం తరము స్వాములవారియెదుట నాంధ్రవాల్మీకిరామాయణము సాంతంబుగఁ జారా

యణ మొనర్ప సంకల్పించి కవి గ్రంథాదిఁ గొంత చదివెను. మూఁడుదినంబుల గ్రంథము సంపూర్ణముగఁ జదువుట దుర్ఘటమని బ్ర. శ్రీ. చిలుకూరు కృష్ణమూర్తిగారు, ఆర్. వి. వేంకటసుబ్బయ్యగారు, క్రొ. పద్మనాభశాస్త్రిగారు, కొమాండూరు శ్రీని వాసాచార్యులుగారు, క్రొత్తపల్లి సూర్యారావుగారు, కూనపరాజు శేషాద్రిరావు గారు, కాళహస్తి శర్మగారు తోడ్పడి యాకార్యంబు సాంతంబుఁగావించిరి. ప్రథమదిన మున మధ్యాహ్నముమోఁద దేవాలయముఖమంటపమున సభఁజేర, నందు బ్రి. శ్రీ. సీతారామశాస్త్రులవారును, అష్టావధానము నరసింహాచార్యులవారును, ఆర్కాట్ హనుమంతాచార్యులుగారును, కవిభూషణ శ్రీమదవధానంకి తాతాచార్యులవారును, వాధూల శ్రీవేంకటప్రసన్నయోగీంద్రస్వాములవారు (ధర్మకర్త)ను, శ్రీరామాయణ మాహాత్మ్యాదులగుఱించి నిజవచోవిజృంభణము వెలయ మరందతుందిలసూక్తుల నుపన్యసించిరి. సిద్ధవటమునందలి యుపకరగ్రాహి (డిస్టిక్టు లెక్టరు) బ్ర. శ్రీ., టి. వి. గోపాల సామయ్యర్, బి. ఏ., గారు ద్రావిడులై యాంధ్రభాషాపరిచయము విశేషము లేని వారయ్యుఁ దమ శ్రద్ధాభక్తులను, గార్యమునందలి యనురక్తిని వెలిగొలుప యుక్తి యుక్తంబుగ నుపన్యసించి తమ బహుగ్రంథశోధనశక్తిని వెల్లడించిరి.

రెండవదినము మధ్యాహ్నపరము మరల సభగూడెను. బ్ర. శ్రీ, రా. శ్రీ., వి. వసంతరావు, బి. ఏ., గారుదారధ్వనిచేఁ దమవాగ్మిత్వమును బ్రకటించుచు సభోద్దే శమును, నొంటిమిట్ట గ్రామప్రసిద్ధియు నిట్టికార్యముల యపూర్వత్వములోనగు విష యంబులు నుపన్యసించి సభ్యులకెల్ల స్వాగతము నిట్లు వచించిరి:—

స్వాగతపంచరత్నములు.

సీ. అసమానదాక్షిణ్యలసమానగుణులార! కరుణాస్తులార! స్వాగతము మీకు
నాంధ్రకలాపోషణాధికులాలస,హితచిత్తులార! స్వాగతము మీకు
నిశ్శేషశాస్త్రము నీపావిశేషాగ్ర,గణనీయులార! స్వాగతము మీకు
సముదారగుణహీర సముదయాశయులార! నుతశీలురార! స్వాగతము మీకుఁ

తే. గలితసత్కీర్తులార! స్వాగతము మీకు, నుతచరిత్రకులార! స్వాగతము మీకు
మతకళోద్ధర్తలార! స్వాగతము మీకుఁ,దతమహోమతులార! స్వాగతము మీకు. ౧

సీ. నిస్తులై కాంతికనిష్ఠ శ్రీభగవంతుఁ, బ్రత్యక్షముగఁ జూచుభక్తులార!
పలికినపలుకులు సటుకవిత్వంబుగ, భాసిల్లుప్రధితవిద్వాంసులార!
ఔచితిఁ బాండితి నసమానశేముషి, వాసికి నెక్కినప్రాజ్ఞులార!
ధనపతిత్వంబుస దానకలావిధి, ధనదునిఁబోలుప దాన్యులార!

తే. సరళమతులార! నిర్వక్రసరణులార! మాన్యులార! ప్రశస్తసౌజన్యులార!
యార్యులార! నుసాధితకార్యులార! స్వాగతము మీకు మీకును స్వాగతంబు. ౨

సీ. దేశమా శ్రీవేంక ♦ టేశవేశముఖాగ్ర,నుండిత దేహాలీ ♦ మండలంబు
ఛత్రమా విధిముఖ ♦ స్తోత్రైక పాత్రసృ,ష్ట్యీను తేశాంఘ్రిప ♦ విత్రితంబు
గ్రామమా సత్కవి ♦ గ్రామశిరోమణీ,పోతనాదికజన్న ♦ భూతలంబు
యత్నమా రఘుపతి ♦ కాంధ్ర వాల్మీకిరా,మాయణ కావ్యస ♦ మర్పణంబు
తే. సభ్యులా కకుబంతవి ♦ శ్రాంతకీర్తి,పూతవిద్యాధనాధికుల్ ♦ పూజ్యతములు
అన్ని యిచ్చోట నిప్పాట ♦ నావటిల్లె, నౌర మాపూర్వసుకృత మే ♦ మనఁగవచ్చు.3

ఉ. ఎన్నఁడొ యేమొ వ్రాసెనఁట ♦ యెవ్వనికో కృతి నిచ్చునంట తా
రెవ్వరొ పిల్చువార లఁట ♦ యెక్కడకోయని లక్ష్యమేది పె
ద్దవ్వు వృథాశ్రమం బసక ♦ ధన్యులుగా నలరింప మమ్ము మీ
రివ్విధి నేగుదెంచితి ర ♦ రే! కన నెంతటిసాధువృత్తులో. ౪

కవిరాజవిరాజితము.

తలఁచినమాత్రనె సత్కృతు లొక్కశ ♦ తంబు రచింప సమర్థకులై
పిలిచినమాత్రన మాయెడఁ బ్రీతిని ♦ స్వీయమహాకృతికింబలె మీ
రలఘుసతిం జనుదెంచి మహాశయు ♦ లార! భవద్గుణపుష్పపరీ
మళపరిపూర్ణముఁ జేసితి రీక్షితి ♦ మాన్యులుగా నొనరించి మమున్. ౫

ఇట్లు
విన్నవించు తిమ్మవిధేయుఁడు,
ఆహ్వాన సభాసభ్యులు, ఒంటిమిట్ట.

పిమ్మట నాహ్వానసభాస్తారాగ్రణులగు బ్ర. శ్రీ., రా. శ్రీ., నెమలి పట్టాభిరామ రావు బి. ఏ, గారు శ్రీమద్ధర్మరము కృష్ణమాచార్యులవారిని సభాధ్యక్షులుగా నుండఁ గోరిరి. సభవా రామోదించిరి. శ్రీకృష్ణమాచార్యులవారు నంగీకరించి సభాధ్యక్షతి వహించి చిరాభ్యస్తవాగ్వోయుక్తిపటుత్వంబు సార్థకంబుగ నాంధ్రభాషా విషయాదులగుతీరిచి యుపన్యసించి సభకురాఁజాలక యుత్తరములు వ్రాసిన పండితుల లేఖలఁబరించి గ్రంథోత్పత్తినిగుఱించి తెలుపఁ గవిని గోరిరి. కవియును భక్తియే యీ గ్రంథరచనకుఁ గారణమని చెప్పి యీవిషయంబున శ్రీరామచంద్రుఁడొసర్చిన సాహాయ్యములనెల్ల సారిది విన్నవించెను. తరువాత సభాధ్యక్షులు పండితులఁ గనుఁగొని యిష్టముగలవార లాంధ్రవాల్మీకిరామాయణమును బరీక్షింపవచ్చునని తెలవిచ్చిరి. ఆచొప్పున నందుండిన పండితులు రెండుమూఁడర్థములు గల శ్లోకములనేమి, యర్థభావ గాంభీర్యములుగల శ్లోకములనేమి వచించి యవి యెట్లు భాషాంతరీకరింపఁ బడెనో తెలియఁ గోరిరి. ఆశ్లోకముల కన్నిటికిఁ దగిన పద్యముల బ్ర. శ్రీ., ఆర్. వీ

వేంకటసుబ్బయ్యగారు చదివి వినిపించిరి. పెక్కురు పండితులలోనగువారు సభా సంతరము వారివారి విడుదులకు గ్రంథములఁ గొనిపోయి శోధించిరి.

రెండవనాఁటిరాత్రి బళ్లారిపురమందలి సరసవినోదినీసభవారు శ్రీమద్ధర్వరము కృష్ణమాచార్యులవారి పాదుకాపట్టాభిషేకనాటకము నపూర్వలాభకరం బగునట్లు ప్రదర్శించిరి. ఇట్లు గడించిన సహస్రాధికరూప్యంబుల ౫౦-౦-౦ రూప్యంబులు దేవాలయంబునకై వా రొసఁగిరి.

ఆరాత్రి శ్రీరామచంద్రునిపర్శింపఁ బూర్ణచంద్రుఁడు మింటఁ బండియారఁబోసి నట్లు పండువెన్నెలలఁగాయుచునరుదెంచి దూరముననుండి దర్శించుటతోఁ దనవినోం దక బహుళూపియై సేవింప ధరణికిడిగిదెయో యనునట్లు కనులపండువుగ వెలుంగు భూమదీపంబుల నట్టె నాలోకించుచు విపుల దేవాలయసోపానాదుల వేడుకగ నాసీ నులయిన ప్రజలకెల్ల సంతుష్టిగ మ-రా-శ్రీ, నంజుండప్ప, బి ఏ., బి యల్., గారును, శ్రీమత్కవలాపురము రాఘవాచార్యులవారును, మ-రా-శ్రీ, నెమలి సుబ్బరావు గారును సీతాకల్యాణముగుఱించి హరికథాకాలక్షేపముగ బోధించుటయేకాక, భక్తి, పాతివ్రత్యము లోనగువిషయంబులగుఱించియు నుపన్యసించిరి.

మూఁడవదిన ముదయంబున శ్రీరాములదేవాలయ ముఖమండపమున్నాతలై, పరిపూతాలైన విదుషులచేతను జ్ఞానవయోభక్తివృద్ధులచేతను నిండియుండ వారికెల్ల దివ్యజ్ఞానసమాజసభ్యులలోఁ బ్రముఖులును లోకోపకారకబుద్ధియును గల మ-రా-రా-శ్రీ, రామయ్యగారు, బి. ఏ, (కడప పారశాలయందుఁ బ్రధానోపాధ్యాయులు), సి. నంజుండప్పగారు, బి ఏ, బి యల్., లోనగు పెద్దమనుష్యులు హిందూమతో త్కృష్టస్థితినుగుఱించి మతనిషయకోపన్యాసములు గావించిరి.

మూఁడవదినము మధ్యాహ్నమునుమీఁద గ్రంథపరీక్షానంతరంబునఁ బండితు లందఱు వారివారి సంతుష్టిని గొందఱు పద్యాహ్వానములుగను, గొంద ఱుపన్యాస రూపముగను వెల్లడించి కృతిని ప్రశంసించి కవినాశీర్వదించిరి. పట్టాభిషేకభాగ పఠన ముతోడను, సభాధ్యక్షుల యంతోపన్యాసముతోడను సభ ముగిసెను. ఆరాత్రి శ్రీసీతారామచంద్రులకు మహోత్సవము జరుపఁబడెను. ఈవిధముగ మున్నెన్నఁ డిట్టిది కనివిని యెఱుఁగమని లోకులు కొనియాడుచుండ శ్రీసదాంధ్రవాల్మీకిరామాయణము తత్కృతి భర్తలగు నొంటిమిట్ట శ్రీకోదండరామస్వాములవారికి సమర్పింపఁబడెను.

దినత్రయంబున నన్నదానంబు జరిగెను. సరాసరి పూఁటకు వేవురకెక్కువగ భోజనముచేసిరి. ఇది వింతకాదుగాని యీ యన్నప్రదానమందుఁ బెద్దలుఁ, బిన్నలు, సధికారులు, ధనికులు లోనగువారందఱు వారివారి యైశ్వర్యమును బదవిని మఱచి శ్లేనల పారమార్థికబుద్ధితోఁ దమకుఁదామ స్వకార్యములకుఁబోలె సేవకులవలెఁ జరించి

కార్యము నిర్విఘ్నంబుగ నిరుపద్రవంబుగ సర్వజన సంతుష్టిగ నెఱవేర్చిన దే యీ శ్చర్యకరము. స్వామికార్యమున సజ్జను లభేదబుద్ధులుగదా. బ్ర. శ్రీ. అక్కరాజు సుబ్బయ్యగారు (రివిన్యూ ఇన్‌స్పెక్టర్, ఒంటిమిట్ట), కొమ్మరాజు రామరావుగారు, వావిలికొలను నరసింగరావుగారు, ఏ. పరశురామరావుగారు, కే. గుండురావుగారు, విఠూరి పిచ్చయ్యగారు, నెమలి పట్టాభిరామరావుగారు, ఆర్. శేషగిరిరావుగారు, కంచనపల్లె ఆత్మారామయ్యపంతులుగారు, బళ్లారి భుజంగరావుగారు (వాయిల్ పాడ్), నెమలి సుబ్బరావుగారు, మల్లవరపు పెంచలయ్యగారు, క్రొత్తపల్లి సూర్యారావుగారు, కూనపరాజు శేషాద్రిరావుగారు, వి. వసంతరావుగారు, యం. కే. వేంకటరావుగారు బి. ఏ., (అసిస్టాంటు మైకాలజిస్టు, బెంగుళూరు) లోనగు పెద్దలు హేమాహేమీలు నడుములు బిగించి వడ్డన లోనగు కార్యములను నెఱవేర్చిరనఁ దక్కినదేమి వ్రాయ వలయును. వీరలొనర్చిన సాహాయ్యమున. కేమిప్రతికృతి సేయఁగలవాఁడ? నాప్రతి కృతి కోరియూ వీరు పాటుపడిరి? కావునఁ గృతఘ్నుఁ తాదోషంబు నాకొదనకుండ వీరి కందఱకు సాష్టాంగ నమస్కృతు లాచరించెద. ఆకాలమున వీరిమదుల నావేశించిన శ్రీరామమూర్తియే వీరికి నిరంతరశ్రేయోదాత యగుఁగాకయని ప్రార్థించెద. గొప్ప గొప్పవారు పైచొప్పున వర్తించినదియు వింతగాదు. ఇంకొక మైనచిత్రము. కడప మండలంబున నిరతాన్నదానంబున నసమాన యశస్సు గడించిన నైశ్యకులోద్భవు రాలగు యాదాళ్ల నాగమాంబగా రయాచితల యయ్యు నిమ్మహోత్సవమునకుఁ గుమారుండగు శ్రీవేంకటసుబ్బయ్యగారితోడనరుదెంచి మిక్కిలి వెచ్చించి యన్నదాన కార్యమున విశేషము సాహ్యపడిరి. శ్రీయాదాళ్ల పాపయ్యసెట్టిగారును దగుసాయ మొనరించి స్తుతిపాత్రులైరి. శ్రీరాముఁడిట్లు తనకృపకుఁ బాత్రులుగఁజేసిన యీ పుణ్యాత్ములకు శాశ్వితసౌఖ్య భాగ్యదాత యగుఁగాత.

శ్రీమన్మహామహోపాధ్యాయ బిరుదాంకితులును, బిల్వేశ్వరీయాద్యనేకగ్రంథ కర్తలునగు బ్ర. శ్రీ. కొక్కొండ వేంకటరత్నముపంతులవారు పనిచిన పద్యములు.

శ్రీరామాయనమః.

శ్రీమదాంధ్రవాల్మీకి రామాయణ కృతి ప్రశంస.

రత్నావళి పద్యపంచక బహూక్తి.

౧. మునుపు తెనుఁగు భాగవతము బమ్మెర-పోతరాజు దన కిడె నిపు డిం
పెనయ న్వావిలి కొలనినుబ్బరా-విడియె నాంధ్రరామాయణమున్.
గన నాదినవ్వర్ణాభేద మగుటఁ-గవు లిరువు రొకరె యని తెల్పుం
గనె యొంటిమిట్టఁ గలశ్రీరాముఁడు-కరుణ నేలు వా సు రాయనిన్.

౨ ఆ వాల్మీకికవి రామాయణ-మాంధ్రీకరించి సుముఖుఁడౌకాఁ
శ్రీవావిలి కొలని సుబ్బరావనఁ-జ్ఞితిసురుఁడై కృతకృత్యుండై
తా వెలయు నాంధ్రవాల్మీకి యనం-దగు నని వార్థవిశేషము వా
గ్దేవి వాణియే తెలిపెడు నొరులకుఁ-దెలియఁదరమె వా ను రాయనిఁ.

3. అరయఁగ రామాయణకృతికర్త మ-హర్షియాయె రామప్రియుఁడే
వర భాగవతముచేతఁ బోతన త-నరామకృష్ణప్రియుఁడవు జి
త్వరుఁ డీవావిలికొలని సుబ్బరావ్-తత్కవియుగధర్మముఁ గనుటఁ
సరనుఁడు ధ రామకృష్ణమాచార్య-సత్పదుఁడై సభాపతిగఁ దగుఁ.

౪. తెలిఁగించుట సప్తకాండములను సు-ధీనుతముగ రామాయణముఁ
బొలు పలరఁగ శ్రీరాముని కంకిత-ముగ నొనరించుట సద్భక్తిఁ
బొలుచుట వావిలికొలని సుబ్బరా-వునకు నాంధ్రవాల్మీకి యటిం
చిల మహామహోపాధ్యాయుఁడు బిరు-దిడియెఁ గొ వేంకటరత్నమిటఁ.

౫. రత్నభూషణములం బ్రభువు ల్గవి-రత్నములకు నిచ్చుట వారల్
నూత్నముగఁ బ్రభురత్నము లనఁగఁ-స్తుత్యులగుదు రీయమిఁ బ్రభులే
రత్నము కవి ప్రభువు లెనయుమి నది-రత్నమె కవి కవిరత్నంబే
రత్నకవి యొసఁగు వా ను రాయనికి-రత్నావళి పంచక మెంచఁ.

రాజమహేంద్రవరము,
కీలకనామ సం॥
ఆశ్వయుజ శు. ౧౪, గురువారము.

కొక్కొండ - వేంకటరత్నశర్మ.

LAKESIDE,
Madras, 8th October 1908.

DEAR SIR.

But for my ill-health, I should be gladly present at the function you are worthily presiding over at Onti Mitta. Mr. Vavilikolanu Subba Row is one of the few scholars of whom I am proud and in whose widening reputation I rejoice. The monumental work, which he is placing at the feet of Kodanda Ramaswami there, is enhanced in value by the fact that it is his heart's tribute to the God of his fervent love and not merely an outcome of literary ambition. That he has found a liberal patron to give his manuscript a printed and permanent shape is a matter for congratulation. I wish I were at liberty to proclaim that bounteous patron. That Mr. Subba Row will write more and more and that he and his kind will find his present patron excelling himself as years roll on is the pious and earnest wish of

To
D. Krishnama Chariar

Yours sincerely,
P. ANANDA CHARLU.

RUSSELLKONDA,
29th September 1908.

MY DEAR SIR,

The cordial invitation and your more cordial letter are welcome. I can quite understand how glad you will be if I can attend but you cannot be more so than I should myself be to be present on such an auspicious occasion. Both the occasion and the place of meeting are such as to inspire enthusiasm and reverence in all lovers of Telugu Literature. I shall, moreover, have the pleasure of meeting some of my old friends. More than this, I shall have the satisfaction of testifying, with my presence, to the regard and admiration which I entertain for a man who has done so much to enrich the Telugu literature of which I am a devoted student and lover. But alas! this cannot be. The fact is that I have exhausted all my casual leave except two days and had to take privilege leave in June last on account of urgent private business. So there is no leave due to me now.

Though I cannot, therefore, be with you in body when you formally dedicate your *Magnum Opus* to the patron God and inspirer of the immortal translator of the Bhagavatam. I am sure to be there in spirit and I know I shall be present in your mind.

The great work which you have completed is one of which any poet may feel proud ancient or modern. The authors of Bhaskara-Ramayanam no doubt laid the Telugu world under deep obligations but their translation was after all an abridgement. Ranganadha's translation was not a literal translation either. They have both survived the period when they were considered adequate. Gopinadha Ramayanam is a bolder attempt to adequately interpret "the first poem" to the Telugu people and I am told that a similar attempt was made by a former Zamindar of Sathenepalli—very likely the author of the nice little poem శ్రీకాంతాశ్వకుంపరము but this book has not been published. But Ramayana is a many faced gem of beauty and is to be viewed and admired from different standpoints. To understand it fully variety of interpretation is necessary for, each interpretation is sure to allow some new meaning in the old words, through the individuality of the interpreter. I welcome, therefore your translation of the great poem and venture to predict great popularity for it and same for its author. I trust you will be able to publish it before long.

I should be very glad to hear from you that the event is fittingly celebrated. May I ask you, in conclusion, to remember me to all my old friends that will attend on the occasion—the President and others.

To
V. Subba Row.

Yours sincerely,
J. RAMAYYA.

సభాస్తారుల యభిప్రాయములు.

గజమాల.

౧. కలయే త్కల్యాణ న్నః కాశ్మీతసకలార్థదానదీక్ష స్సుః
ఏకశిలానగర సదా స్సదశరథతనయ స్సదాతన శ్శేషీ. (నిరోష్ఠ్యమ్)

౨. ఎక్కసిలా గఅర హు నఇ ఛలణజుఅంకఇగ ఆణఆణాలం జం
కీరఇ ఎస్థిం ఇమిణా, పసంసణిజ్జా ఖుణనరతం సే మహిమా.

3. కలికల్మష మపహన్తుం కవిలోకస్యాపి మోద మాధాతుమ్
దశరథతనయోవన్తం కవి రయ మాస్థీచకార బహువేదీ.

౪. నల్వీకోద్భవసంయమోన్ద్ర కుతుకప్రోద్దీర్ణ వర్ణావళి
సారస్య ప్రథమాన తాన కలనా సౌవాద వాన్వాపదాః
లక్ష్మాపజ్ఞనిదానశబ్ధరథను ర్భజ్ఞప్రసజ్జోల్లస
ద్వైదేహీ కిలికిఞ్చితాభ్యుతరుచే రేతా యశస్సూర్థయః.

౫. పృథక్టీకాకారై ర్బహుభి రపి యేయే నిగదితాః
కవే శ్చాతుర్యేణ స్ఫుట మిహ సమేతాహి విషయాః
న కశ్చి ల్లోకోస్తి న్ననుభవతి భాషాన్తరకృత
స్తతో మన్యే కావ్యం బత భగవతా తేన రచితమ్.

౬. అబ్బురపాటుచెంద రస ♦ మంతయు నెల్లెడ నిండి యుంట నీ
సుబ్బయ రాయ కబ్బమున ♦ సుశ్రుత శాస్త్రుత దోఁచుచుండెడిఁ
ఉబ్బుస నాదుడెందము స ♦ నూనకుతూహల మూనె నిచ్చలుఁ
గబ్బితనంబుఁ జూపు విధి ♦ కాంతయె చేసెడి సాధువాదముల్.

౭. పదన్యాసైర్లీలారణిత మణిమఞ్జీరమధురై
రుదారై ర్వ్యాహారై స్సహృదయ మనోరఞ్జన చణైః
అలఙ్కారై ర్భావై రపి గుణగణై రన్యకవితా
విధత్తే సమ్మోదం యువతి రివ శయ్యా ముపగతా.

౮. ఆన్ధ్రవాల్మీకి బిరుదం సుబ్బరాయాయ దిత్సితమ్
అభినన్దతి సమ్మోదా దయం వః కవిభూషణః.

ఒంమిట్టి,
11–10–08.

అద్దంకి - కుమార తాతార్యః,
కవిభూషణః.

బ్ర. శ్రీ. నాగపూడి కుప్పుసామయ్యగారు భాషాంతరీకరణమునఁగల కష్ట ములు సహనస్యసించి యీగ్రంథ మన్యూనాతిరిక్తముగ నున్నదని యభిప్రాయ మిచ్చి యీపద్యములఁ బలికించిరి.

ఆశువు.

కం.శ్రీవరకరుణాపాత్రా, వావిలికొలనుప్రశస్తవంశాంబుధిచం
ద్రా వర్ణనీయకవితా, ప్రావీణ్యవిలాస సుబ్బరాయకవీంద్రా!

ఉ. ఆయతరామభక్తి దనరారఁగ నాకుభవుండు తొల్లి రా
మాయణకావ్యముం జగతి నందఱు మేలన సంస్కృతంబునఁ
జేయఁగ నాంధ్రభాషను రచించితి వీవు తెలుంగువారి కిం
పై యెసలారు పల్కులను హారియశోలతకాలవాలమై.

కం.కడుగొప్పది గ్రంథము చొ,ప్పడునే యన్యులకు దాని భాషాంతరమ
న్యఁడలిని దాఁటఁగ రాముని,యడుగులబంట్రీయను తేప యలవడకున్నన్.

కం.రాముని చరితం బగుటను, రామపదాంబుజయుగమె శిరంబుగ మదిలో
నేమమునఁ గొల్చుచుంటను, రామునకె యొసంగి తీవు గ్రంథము దీనిఁ.

ఒంటిమిట్ట,
11–10–1908

నాగపూడి - కుప్పుసామయ్య.

ఆశువు.

కం.శ్రీవైదేహీరామకృ,పావిభవోజ్జ్వలకవిత్వభాసురబుధసం
భావితసుగుణాలంకా,రా వావిలికొలను సుబ్బరాయ కవీంద్రా.

మ. అలవాల్మీకి మహర్షి సంస్కృతమునం దాదిఁ జగచ్ఛ్రేయ మ
ర్మిలిఁ దాఁ గోరుచు నారదోక్తి మెయి నా శ్రీరాము చారిత్రమున్
వెలయంజేసె మృదూక్తు లొప్పెసఁగ నార్షం దన్మహాకావ్యమున్
లలితోక్తిం దెనిఁగించినాఁడవు బుధుల్ వర్ణించి మే లౌననన్.

చం.అదియును రామచంద్రునకె యర్పిత మైనఁ బ్రశస్తిఁ గాంచు నా
మదిఁ దలపోసి భక్తి మహిమం బెసలారఁగ నొంటిమిట్టఁ బే
రొదవిన రామభద్రునకు నుత్సుకతఁ బుధవర్ణనీయ సం
పదమెయి నంకితంబుగ సమర్పణఁ జేసి కృతార్థుఁ డైతి వౌ.

ఒంటిమిట్ట,
11–10–08.

శ. వేంకటరంగశాస్త్రి.

ఉత్పలమాలిక.

సమ్మద మొప్పఁగా సుకవి♦చంద్రుఁ డితం డని భక్తి వేఁడుచున్
రమ్మని కమ్మలం బనుపు♦రాజుల విశ్వము లొల్ల కెంతియున్
సమ్మతితోడ సత్కృతులు♦ శౌరికి నర్పణ చేసినట్టి యా
బమ్మెర పోతరాజు తన♦భాగవతమ్మును నిర్వహింప భా
రమ్మిల నొంటిమిట్ట రఘు♦రాముని డంచని ధన్యుఁడౌచు మో
క్షమ్మును జెందె, నానుడిని♦గైకొని నమ్ముచు భక్తి రక్తి ధై
ర్యమ్ము లభంగభంగి హృద♦యమ్మున నాటఁగ వా ను రాయఁ డం
దమ్ముగ వ్రాసి సత్కృతు లు♦దారమనీషను బూర్వ మాదికా
వ్యమ్మున దేవభామ రస♦బంధురత న్గన వామలూరుజుం
డిమ్ముగ వ్రాసినట్టి భవ♦మృత్యుహరం బగు రాముగాథ న
బ్రమ్ముగ నాంధ్రదేశజన♦భాషములఁ ముని పల్కినట్లు లే
నెమ్మిగ నిర్వఁ జేయుతమి ♦ నీరజనేత్రుని నాశ్రయింప, లే
లెమ్ము తరింపు మబ్ధి నవ♦లీలగ నంచును బూన యిచ్చి, స్వ్
యమ్ముగు వాక్కు పొల్లు వడ ♦ నాఱడి నొందెవ, గ్రంధసత్క్రమా
ణమ్ముల సమ్మ రెవ్వ, రిక ♦ నాగతి యేమగునో యటంచుఁ జి
త్తమ్మున నెంచి, యూర్జితహిత♦ప్రదుఁ డీరఘురామమూర్తి కా
వ్యమ్మును దీర్చెఁ, గానియెడ ♦ నాపనలెన్నియొ రాఁగ వానిఁ బో
జిమ్మఁగ నెవ్వఁడోపు? నహ♦జీవము నిల్వ దటంచు మిత్రు లొ
క్కుమ్మడి వీడఁగా బ్రతికి ♦ యొప్పెను శక్కులు న్రాయనేల? భా
షమ్మున భక్తి యెట్టిదో స♦నమ్మగు కావ్యముఁ బల్కి దాని వే
గమ్ముగ నచ్చుఁగూర్ప నెటు ♦ కాఁగలదంచును రామచంద్రు ధ్యా
న మ్మొనరింపుచుండఁగఁ ద♦నంతన యాంధ్రకళా విశారదుం
డిమ్ముల భూమిజ్ఞేడు కరు♦ణోద్ధతచిత్తుఁ డొకండు తాన వి
శ్వమ్మును వేలువే లొసఁగి ♦ ధారిణిపై బ్రకటించె నోర! సీ
మ్మనుగంపు స్వాశ్రితజ♦నావనదక్షుఁ డటంట కొక్క సా
హస్రమ్ము ద్వితీయ మీయదిక♦దా? యెటువంటిదో పల్లె గంటిరే
యిమ్ముహిఁ జేరఁ డెచ్చె సుక♦వీంద్రుల విజ్ఞుల నెల్ల దూరదే
శమ్ములనుండి యుత్తమవ♦శ రహిమీఱెడి స్రాక్షివాకవా
రమ్ముల విశ్వనాయకుల ♦ గ్రామనివాసుల నెల్లనాల్గవ
ర్ణమ్ములవారి వేల్కొలఁది ♦ రాముఁడె స్వీయకృతిం గ్రహింపఁ బూ

ర్ణమ్ముగు మానసమ్మునను ♦ రాజు గదా తనకీవి కర్పి మా
ర్గమ్ముననగాక వేఱొక ప్ర♦కారమునం గ్రహియించు నెట్లు? పూ
ర్ణమ్మునఁ జెల్లె నొక్కొ యిటు♦వంటి మహాద్భుత కార్యమెందు? నీ
తమ్ముగండు సాశ్రితజ♦నావన దక్షుఁ డటంట కొక్క సా
క్ష్యమ్ము తృతీయ మీయదిగ♦దా? మిముబోఁటి మహాత్ము లాగ్ర కా
ర్యమ్ముగ దీని నెంచి నను♦పారుమతిం బనివాండ్రఁబోలె నీ
నుమ్ముల నిర్వహించుటకు ♦ మానుగఁ బూనితి రేమి హేతువో
నెమ్మదులందుఁ జూడుఁడు వి♦న్నపు భానమునన్ రఘూద్వహుం
డిమ్మెయి నిల్చిచేసెడిఁ జు♦డఁ బరికింపఁగఁ దత్త్వమెల్ల, నీ
తమ్ముగండు సాశ్రిత జ♦నావన దక్షుఁ డటంట కిట్టి సా
క్ష్యమ్ము చతుర్థ మయ్యెడిఁ గ♦దా? హయమేధము వేళ రాముఁడే
యమ్మని కావ్యకుం గొనిప♦యట్టులు యజ్ఞసమాన సన్నియ
బమ్మిన కీర్తి బ్రహ్మఋషి♦సర్యసమానుల రీతి సభ్యులై
సమ్మతిఁ జెప్ప వా సు కవి♦సత్తముచే గ్రహియించె నిట్లు భ
వ్యమ్ముగు నాంధ్రరాయకృతి; ♦ భాస్కరుఁ డాదిగఁ దొల్లివార లాం
ధ్రమ్మున దీనిఁ బల్కి ప్రథ♦రాజిలి రైనను మానికాభ్యత
ర్వమ్మును గాండసప్తకము ♦ వా సు కవింబలె నిర్వహింపలే
మి మ్మనమెల్ల నీసుజన♦మిత్రునిఁ జెల్లెదె యాంధ్రవాల్మికా
ఖ్య మ్మునినారఁ బిల్వఁ? గవి♦కంజజు లింకలు నిట్లు చేకవా
క్యమ్ముగ లెన్నలేరు సుని ♦ యాగ్రహి రీకృతి, దీనఁ ద్వత్సుశీ
ల మ్మనసూయతోఁ జనుము♦లక్ వెలసెఁ, మన సుబ్బరాయుచం
దమ్మున భావిసత్కవు లుదారమతిఁ ఘనకీర్తికాంక్ష భే
ధమ్ములు లేకయుండఁగ, సతంబు సభాపతి కీర్తికాముఁ డై
యెమ్మె నహించుఁగాత, ధర♦ణీశులు ధార్మికు లౌత, భూమి న
గ్నమ్ముల లబ్ధసస్యయుగు♦లౌనుభయంబులు దీఱుఁగాత, లో
కమ్మునవాసు రామునెడ♦గాటపుభక్తి వహింతు గాక, ఖీ
మమ్మును గాంతు గాక, యను♦మల్లనరాస్వయ పెంచలార్యు వా
క్యమ్ముల నాచరించు రసు♦కాంతుఁడు స్రోవృత మిమ్ము నెల్లరన్.

ఒంటిమిట్ట,
11–10–08.

మల్లనసవు - పెంచలార్యకవి.

శ్రీమత్కొమాండూరు శ్రీనివాసాచార్యులవారు గ్రంథము మిక్కిలి రసవంతముగ నున్నదని యుపన్యసించి యీపద్యంబులఁ బఠించిరి.

పంచుమత్తేభములు.

క. శ్రీమాఱు నాంధ్రభాషను, రామాయణకావ్యమును సరసమృదువచన
స్తోమముల రచించితి వభి, రామతరముగాఁగ సుబ్బరాయకవీంద్రా.

ఉ. ఉత్తమకావ్యలక్షణము లొప్పఁగ సత్కవిపండితాళికిఁ
జిత్తము లుల్లసిల్లఁగను జేసితి నిర్వచనంబుగాఁగ స
ద్వృత్తపరంపరఁ గథస భేదము లేక సునాధువాక్కులిఁ
సోత్తరకాండమై పరఁగ నున్నతరామచరిత్ర మిమ్ములన్.

క. ఎనిమిదియేఁడులలోపల, ఘనముగురామాయణాంధ్ర కావ్యమును రచిం
చినమేటివి నీ వొక్కఁడ, వనఘా నిన్నెనయుసుకవు లవనిం గలరే.

ఉ. చెప్పఁగవచ్చుఁ గబ్బములు సేయఁగవచ్చు ననేకధర్మముల్
చెప్పఁగవచ్చు నెట్లచలఁచిన్ముఖో రఘురామసత్కథిఁ
దప్పక యెంటిమిట్టఁగలఁ దాశరథిప్రపాదకంబుగా
మెప్పుగఁ బండితుల్ కవులు మేలొని సంతసమందునట్లుగన్

క. అగణితభాక్యాభవము, సుగుణంబుస రామభక్తి సోత్కర్షముగ
జగతీస్థలమున శాశ్వత, యుగుకీర్తి గడించినాఁడ వార్యచరిత్రా

కొమాండూరు శ్రీనివాసాచార్యుఁడు.

సీ. ఈతఁడే బవ్వేర పోతనాభ్యుం గన, భాగవతముఁ బ్రతి యనంగ
నాంధ్రవాఙ్మయికిఁగా మూఁడుతరములఁ గావ్యంబు, రామాంకితంబుగ వ్రాసె నిపుడు
నాల్గవ మూఁటఁ బారిజాతాపహరణ, సంస్కృతాభాషను జలుపఁగృతిని
సరసాంధ్రకవితావి శారదుండగు సుబ్బరావు తెనిండించెఁ బొనరుగ
బ్రహ్మకులమ్మునఁ బ్రభవించి సుమతియై, జన్మంబు సఫలంబు సలుపుకొంటె
నీసుహృత్కావ్యంబు నీగతి రచియించి, రామచంద్రునకె యృణమొనర్చెఁ

తే. బూర్వకవులకునాటినాఁ బొలుపుమీఱు, నిట్టిమహనీయమూర్తిని నెన్నఁదరమె
నిన్ను నమ్మినఁగొదవయు నున్నిజగతి, రమ్యగుణసాంద్ర శ్రీరఘురామచంద్ర.

సీ. ఏకశిలాపుర మే యెంటిమిట్టని, భాగవతమ్మునఁ బ్రథితమయ్యె
నందేమములనెల్ల నుండఁగఁ జేయఁగ, నావంద్రతారార్క మవని వెలయు

గ్రంథప్రసిద్ధి యఁటయ్యపుణ్యంబగుం, జేత్ర ముద్ధారంబుఁ ♦ జేయుకొఱకు
ముదముతో నీపుణ్య♦మూర్తికి మదిలోన, రామచంద్రుఁడె నిల్చి ♦ రాగమునను
బదియునాలుగువేల♦పద్యరత్నములచే, వ్రాయించె నిష్విధి ♦ రామచరిత
మిదియెశ్రీరామవా♦క్కితరమేదియుఁగాదు, దృఢముగా నెల్లరుఁ ♦ దెలియవలయు

తే. నిట్టిశ్రీరామచంద్రుల♦నెవఁడుపొగడఁ, జాలువాఁడొకొశేషుఁడే♦ ♦ జాల్తుఁడెకద
డైనయహిమంబుఁగనుఁడుప్ర♦త్యక్షముగను, నింతకార్యంబు సాధ్యమే ♦ యేరికైన.

సీ. రామాంకితంబుగా ♦ వ్రాసినయగ్రంథ, మాసూర్యచంద్ర♦తారార్ధమహులు
శాశ్వత మగునట్ల♦నశ్వర మగుచును, భక్తివైరాగ్యముల్ ♦ ప్రజల కొసఁగి
యిహపరసౌఖ్యంబు♦లెలమి ఘటించును, నిచ్చు నీకావ్య మ♦భీష్టములను
భక్తితో దీనిని ♦ బఠియించి పూజించి, బాలుఁ వృద్ధులు ♦ ప్రనుతమొందుఁ
డిదియె లక్ష్యగ్రంథ ♦ మిదియెశ్రీరాముల, కిర వని మదిలోన ♦ నెంచి నమ్మి
మంగళవాక్కులె♦సంగఁబూజించిన, రామమూర్తియె మోక్ష♦రాజ్యమిడెడు

తే. మనకుబమ్మెరపోతనా♦మాత్యుఁడితఁడె,యనుచుఁబల్కితినమ్ముఁడీ♦యార్యులార
నాధమునిదాసమానస♦నలినవాసుఁ, డైనరాముఁడుమిముఁబ్రోచు♦ననవరతము.

ఒంటిమిట్ట,
11-10-08

ప - నాథమునిదాసు.

మఱియుఁ బండితులు కొంద ఱుపన్యాససభలయందుఁ గృతిఁ బ్రశంసించిరి. వారి యుపన్యాస సారాంశముల నామిత్రులొకరు వ్రాసికొనియుండి యాపత్రిక నా కొసంగిరి. అందిట్లు వ్రాయఁబడియున్నది. శ్రీమదుభయవేదాంతప్రవర్తకులును, నిరంతర రామాయణ పారాయణ పరాయణులును, సంస్కృతాంధ్రపండితులు నగు సప్తావధానము నరసింహాచార్యులవారు

"ఇది నఖిలంబు సన్నిరామాయణముఁబోలెఁ బరిఢవిల్లుచున్నది."

పుంగనూరుసంస్థానము దివానులనారిగు బ్ర. శ్రీ. శేషప్ప శాస్త్రులు గారు

"నేను ప్రశ్నచేసిన శ్లోకముల కభిప్రాయము తెలుఁగునఁ బొగుఁగ వచ్చి యున్నది."

పుంగనూరు సంస్థానాస్థానవిద్వాంసులు బ్ర. శ్రీ. వేంకటరామ శాస్త్రులవారు

"ఈ గ్రంథ మన్నివిధములచేతను బొగుఁగున్నది - ఆంధ్రముప వాల్మీకులని యీకవిని జెప్పనగు."

కపిలాచిత్రకావ్యోపాఖ్యానాది గ్రంథకర్తలు శ్రీమదుభయవేదాంత ప్రవర్తకులు నగు శ్రీమత్కోమాండూరు శ్రీనివాసాచార్యులవారు

"గ్రంథము మిక్కిలి రసవంతముగానున్నది."

ప్రొద్దుటూరునుండి వచ్చిన తర్క-వ్యాకరణ పండితులు బ్ర. శ్రీ. సీతారామ శాస్త్రులవారు

ఘృతము, క్షీరము, శర్కర, కల్పిన నెట్లులుండునో గ్రంథమంతయు నట్టిదిగా నున్నది ఇట్టి మృదులమైన వాక్కు శయ్యాశోభి యాంధ్రగ్రంథము నే నింతవఱకుఁ జూడలేదు

ఈవిధముగనే మఱికొంద ఱుపన్యసించిరి ఈయుత్సవము వేలకొలఁదిజనులు కనులారఁ జూచిసడైనను నాకీకార్యంబున సత్యంతనాహాయ్య మొనర్చిన వాగి యెడల నాకృతజ్ఞత నీవిధముగ వెల్లడింపనెంచి నాతిరిక్తంబగు భంగి వ్యాసనసృత్త మును వచించితి. నిమిత్తమాత్రముగ నొక యనాపకుఁడ గొని యిట్టి కార్యమిట్టివిధ ముగ నొనరించుకొనిన యెంటిమిట్ట శ్రీసీతారాముల కరుణయు మహిమయు లోకం బెఱింగి తత్సేవాపరాయణఁబగుఁ గాక. సుఖంబుఁగాక.

ఈవిషయము హూణపత్రికలయందేకాక కాకినాడయందలి యూర్వశుత బోధినియందును, బొంబాయియందలి యాంధ్రపత్రికయందును విశేషించి ప్రకటింపఁ బడినది. చెన్నపురియందలి యాంధ్రప్రకాశిక 17-10-08 పత్రికయందు,

"కృతి సమర్పణము"—ఒంటిమిట్ట యనుగది చిన్నపల్లెటూరు. కడపకును, నంబలూరుకును మధ్యనున్నది ఇచట శ్రీకోదండరామస్వామి దేవాలయము కలదు. ఏకశిలా నగరమని వాడఁబడు పవిత్రస్థాన మిదియే భగవత్కథామయంబగు భాగ వతమును బోతనామాత్యుఁ డాంధ్రీకరించి, తన్మహాగ్రంథమును నీ శ్రీరామచంద్ర నికే యంకితముఁ జేసి కృతార్థుండయ్యెను

ఉ. "బాలరసాలసాల నవపల్లవ కోమల కావ్యకన్యకన్
సాలల కిచ్చి యప్పుపుఁడు సూఁడు భుజింపుమటంచు సత్కవుల్
హాలికు లైననేమి గవు లైనను నీయుతసీమ కంకమూనరా
ద్రాలికు లైననేమి నిజదారసుతోన్నరపోషణార్థమై."

యని పోతనామాత్యుఁడు తన కృతి యర్పింపఁ బోవుచున్న సమయమును విశదీకరించి, తన శ్రీమదాంధ్ర మహాభాగవతమును సరాంకితము సేయనొల్లక భగవదంకిత మొనర్చెను. భగవద్భక్తుఁ డగు పోతనామాత్యుఁ డొనర్చిన సత్కార్యమునే యనుసరించి, బ్రహ్మశ్రీ వావిలి కొలను సుబ్బారావుగారు తము యాంధ్రవాల్మీకిరామాయణమును గోదండ రామ స్వామి కంకితమొనర్చిరి. ఈకృతి సమర్పణ మహోత్సవము నడచిన 9, 10, 11 తేదీ లలో నొంటిమిట్టయందు శ్రీరామస్వామి ప్రత్యక్షమున నిరుపమానముగ నెఱవేర్పఁ బడెను. బ్రహ్మశ్రీ సుబ్బారావుగారు చెన్నపురి సర్వకళాశాలయందుఁ బ్రధానాంధ్రో

పాధ్యాయులుగ నున్నారు. శ్రీసుబ్బారావుగారు వాల్మీకిరామాయణమును యథావిధిగా నాంధ్రీకరించి, యాంధ్రభాషాప్రపంచమునకు మహోపకారమొనర్చిరి. ఈ మహాకృతి సమర్పణోత్సవమునకుఁ జాలమంది ప్రముఖులును, విద్యార్థులును విచ్చేసిరి. ధర్మవరము కృష్ణమాచార్యులు మొదలగువారు సమయానుకూలముగఁ బ్రసంగించిరి. డిప్యూటీ కలెక్టరు మె. టి. వి. గోపాలస్వామి అయ్యర్ గారు కించిత్పరిజ్ఞానము గలతెనుఁగుసమస్యనొసంగిరి. బళ్ళారి సుకవినోదినీ సభవారు పాదుకాప్రాప్తిపేక నాటకమును జయప్రదముగఁ బ్రదర్శించిరి. ఆంధ్రవాల్మీకిరామాయణము నుండి కొన్ని భాగములు చదువఁబడెను ప్రతిదినమును నొకపండితుఁడు శ్రీకోదండరామస్వామి సమక్షమున నీనూతన గ్రంథమును బఠించుచుండెను. వచ్చినవారలకెల్ల సంతృప్తిగా విందు లొసంగఁ బడెను. ఇట్టి సంస్తవనీయం బగుకార్యమొనర్చిన బ్రహ్మశ్రీ ఆంధ్రవాల్మీకి సుబ్బారావుగారికి శ్రీరామచంద్రుఁడాయురారోగ్యంబులొసంగి మనుచుఁగాత. ఆంధ్రభాషా ప్రపంచమందు విలసిల్లిన నీ యాంధ్రవాల్మీకిరామాయణమును గను లారఁ జూచి, మనసారఁ బఠించి, పట్టరాని ప్రమోదంబున

ఉ "ఇమ్మహి మానుషాధములఁ ♦ కిచ్చిపురింబులు వాహనంబులుఁ
సొమ్ములుఁ గొన్నిపుచ్చుకొని ♦ సొక్కి శరీరముఁ బాసి కాలుచే
సమ్మెటవ్రేటులం దినక ♦ సమ్మతి శ్రీమరి కిచ్చి చెప్పె నే
మమ్మున సుబ్బరాయకవి ♦ మాన్యుఁడటంచుఁ గవీంద్రు డొంచెడున్."

అని ప్రకటింపఁ బడియున్నది.

భవ్యు విన్నవింపు
సుజనవిధేయుఁడు,
వావిలికొలను - సుబ్బరావు.

శ్రీరామాయ నమః.

శ్రీమదాంధ్ర వాల్మీకిరామాయణ పీఠిక.

ఆర్యులారా!

శ్రీరామాయణభారతభాగవతంబు లపరప్రస్థానత్రయాఖ్య నైహికాముష్మిక సుఖప్రదాననమర్థంబులై యద్వితీయంబులై గీర్వాణభాషాసీమంతినీమణికి శిరోభూషా ప్రాయంబులై వేదవేదాంతార్థోపబృంహితంబులై జగజ్జనగీయమానంబులై యల రారుచున్నవిగదా? ఈ త్రయియం దాద్యం బగుశ్రీరామాయణంబు కావ్యంబు. పద్య కావ్యంబులం దెల్లఁ బ్రథమంబున నుత్పన్న మగుటచే నాదికావ్యం బయ్యె. శ్రీమద్రా మాయణంబుననే యుత్తరకాండంబున ౯౬-వ సర్గమునందుఁ జెప్పఁబడినట్లు

శ్లో. అథ కర్మాంతరే రాజా, సమాహూయ మహామునీ౯
పార్థివాంశ్చ నరవ్యాఘ్రః, పండితా నైగమాం స్తథా
పౌరాణికా౯ శబ్దవిదో, యేచ వృద్ధా ద్విజాతయః?
స్వరాణాం లక్షణజ్ఞాంశ్చ, ఉత్సు కా౯ ద్విజసత్తమా౯
లక్షణజ్ఞాంశ్చ గాంధర్వా, నైగమాంశ్చ విశేషతః
పాదాక్షరసమాసజ్ఞాం, శ్ఛందస్సు పరినిష్ఠితా౯
కళామాత్ర విభాగజ్ఞా౯, జ్యోతిషేచ పరంగతా౯
క్రియాకల్పవిదశ్చైవ, తథాకార్యవిశారదా౯
భాషాజ్ఞా నింగితాజ్ఞాంశ్చ, నైగమాంశ్చా ప్యశేషతః
హేతూపచారకుశలా౯, వచనేచాపి హైతుకా౯
ఛందోవిదః పురాణజ్ఞా౯, వైదికా౯ ద్విజసత్తమా౯
చిత్రజ్ఞా౯ వృత్తనూత్రజ్ఞా, స్నిగ్ధవృత్తవిశారదా౯
శాస్త్రజ్ఞా౯ నీతినిపుణా౯, వేదాంతార్థప్రబోధకా౯
ఏతా౯ సర్వాఁ౯ సమానీయ, గాతారౌ సమవేశయత్.

సీ. కౌతూహలపరుండు ♦ కాకుత్థ్సతిలకుండు, కర్మాంతరంబున ♦ ధర్మవిదుల
ఆ. మౌనివరుల బుధుల ♦ మహిపుల నైగమ,జనములం బురాణ♦శబ్దవిదుల
స్వ ♦కళానిపుణులఁ ♦ బాదాక్షరసమాస,విదుల జ్యోతిషమున ♦ విజ్ఞవరుల.
కం.సాఁ౨ుద్రికవిత్తములఁ గ,ళామాత్రాభాగకుశలు♦లఁ వేదజ్ఞ
స్తోమము గాయకులను బుర,ధాముల హేతూపచార♦దక్షోత్తములన్.

తే. కార్యనిపుణుల సత్క్రియాకల్పవిదుల, వృత్తసూత్రజ్ఞులను గీతవృత్త విదుల
నీతినిపుణుల శాస్త్రజ్ఞనిచయములను, నింగితజ్ఞుల భూమ నతీనమతుల.
కం. వేదాంతార్థసుబోధక, వైదికఛందోవిదగ్ర పౌరాణికుల్
వాదవచనకుశలులఁ జి, త్రాదికవిత్వజ్ఞులన్ సభావనిఁ గూర్చెన్.

ఇన్ని శాస్త్రములు చక్కఁగఁ దెలిసినవారికిఁ గాక రామాయణమున లోఁ తెఱుంగ నెవ్వరికి శక్యము? ఇఁక నాయట్టివాఁడు దానితత్త్వ మేమాత్ర మెఱింగి యుండునో మీరే యూహించి నాసాహసమునకై క్షమింపుఁడు. ఇప్పుడు నాగరికా గ్రేసరులు మని విజ్ఞవీఁగువారు మృగప్రాయులయి జ్ఞానగంధము లేక మృగచర్మవసనులై కేవలమృగమాంసోపజీవులు నయి యున్నసమయంబున మనపూర్వులాధునికు లెఱుం గనినాగరికతల నెఱింగియుండి రని లంకణముల పసుగుడుపులంబోలెఁ దలంచుకొని గుటకలు మ్రింగుచున్నారముకదా. మనపూర్వు లేకారణంబుచే నార్యు లయిరి? వా రెట్టిగుణములుగలవా రై యెట్టిమహోన్నతస్థితియందుండిరి? వారినాగరికతవిధం బెట్టిది? వారికులాచారప్రవర్తన మే లెఱుఁగు గలది? రాజులకుఁ బ్రజల కెట్టి యైక్యమత్య ముండెను? భార్యాభర్తలు సోదరులు తల్లిదండ్రులు పుత్రులు పరస్పర మెట్లుప్రవర్తించు మండిరి? సుఖదుఃఖముల స్త్రీపురుషులెట్టినడవడి గలవారైరి? వారికి దైవమునందుఁ బ్రామాణికబుద్ధి యెట్టిది? వా రెట్లు దైవము నారాధించు చుండిరి? ఇట్టి లౌకికవిష యంబులఁ దెలియఁగోరువారికి శ్రీరామాయణమునకన్నఁ దేటతెల్లంబుగఁ దెలుపు గ్రంథమొండు లేదు.

జననమరణచక్రంబునం దగులుకొని పరిభ్రామ్యమాణు లయి తద్బాధఁ దొలఁగించుకొనఁ బారలౌకికచింత గలిగి నిరామయమై నిత్యమై నిర్మలమైన పరమ పదంబుఁ గాంచఁగోరువారికిఁ గరతలామలకముగ సుఖమార్గము బోధించుగ్రంథము శ్రీమద్రామాయణమునకన్న నన్యంబు లేదు. ఇంత యేల? మనోహరముగఁ గాల క్షేపము చేయుటకైనను శ్రీరామాయణపఠనమునకన్న సుఖతరమార్గము లేదు. పఠనానంతరంబునఁ గాలంబు సద్వ్యయంబు చేసితి మని మనస్సున కాహ్లాదనంబుఁ గలిగించునది శ్రీరామాయణమే. ధ్యానంబుఁ జేయుకొలఁది మనస్సున కమృతప్రాయ మగునదియు శ్రీరామాయణమే. శ్రద్ధాభక్తులుగలవారికిఁ గల్పవృక్ష మగునదియు రామాయణమే. కావున నిహపరలోకసుఖము లభిలషించువారికి శ్రీరామాయణ పఠన మవశ్యకర్తవ్యంబు. ఇది స్మర్తవ్యంబు.

భరతఖండంబున శైవులు వైష్ణవులు శాక్తేయులు లోనగుభేదములచే నొప్పు భిన్నమతజులు గలరు. అందు శివునిపే రనిన వీనులుమూసికొను వైష్ణవులును, నారా యణనామస్మరణము వచించిన ముఖము త్రిప్పుకొను శైవులును గలరనుటయు నిశ్చయము.

ఐనను శ్రీసీతారాములపేరు వినిన మనస్సులో నైనను భక్తిచే సమస్కరింపనియార్యుఁ డుండఁడు. ఇట్లు సీతారాములు సర్వజనసంపూజ్య లగుట కేమి కారణము? హరిశ్చంద్రునివంటిసత్యాత్ములు లేరా? ధర్మరాజువంటిధర్మాత్ములు లేరా? దమయంతి, సావిత్రి లోనగుపతివ్రతలవంటిసతులు లేరా? వారియం దెంతగౌరవబుద్ధి యుండినను వారిని లోకులు పూజించుచున్నారా? లేదు గదా? ఇఁక సీతారాములయం దేమివిశేషమున వారవతారమూర్తు లగుటయే. ఎవ్వరెవ్వ రేయేపేరులఁ బిలిచినను భగవంతుఁ డొక్కఁ డనియే యార్యులమతము. భిన్నభిన్నరూపంబులు భగవత్కళావిశేషదోతకంబులు. అట్టిభగవంతుఁడే శ్రీరాముఁడుగ లోకరక్షణార్థము జన్మించె ననునమ్మకమే లోకులంద ఱేకవిధముగ శ్రీసీతారాముల నర్చించుటకుఁ గారణము. ప్రత్యక్షానుభవయుక్తు లగు భక్తులే తద్యాథార్థ్యమును సంస్థాపింప శక్తులు. అట్టివాఁడగువాల్మీకిమహర్షి యాయవతారరహస్యమును శ్రీరామాయణమునఁ గంఠోక్తి ఘోషించి యున్నాఁడు.

శ్రీరామాయణము.

శ్రీరామాయణ మనఁగా లక్ష్మీరమణుఁ డైన శ్రీమన్నారాయణుని మాయామానుషావతార మైనశ్రీరాముచరిత్ర మనియు, శ్రీలక్ష్మీదేవియవతార మగుసీతాదేవి చరిత్ర మనియు నర్థము. "రాఘవత్వే భవే ల్సీతా, దక్షిణే కృష్ణజన్మని, అన్యేషుచావతారేషు, విష్ణోరేషానపాయినీ" యనుతత్త్వమెఱింగిన మహాత్ముఁడగుటచే దంపతులవలె వారి యభిధానంబు లనపాయముగ నుండునట్లే వాల్మీకిమహర్షి తనచే రచియింపఁబడిన యాదికావ్యంబునకు శ్రీరామాయణ మని పేరిడియె. ఇందు సీతాదేవి మాహాత్మ్యము విశేషముగఁ దెల్పఁబడి యున్నదని వాల్మీకిమహర్షియే "సీతాయాశ్చరితంమహా" త్మని వాక్రుచ్చియున్నాఁడు. ఈచిత్రము గ్రంథనామమందేకాదు. గ్రంథమందును గాననయ్యెడి. శ్రీరామచంద్రుఁడు "ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజ" మ్మని భావించికొని మనుష్యునివలె నటింపఁగా వాల్మీకి వాస్తవార్థము శ్రీరామమూర్తియే భగవంతుఁడని శ్లో॥ "సహిదేవై రుదీర్ణస్య, రావణస్య వధార్థిభిః, అర్థితోమానుషేలోకే జజ్ఞే విష్ణుఃసనాతనఃఅయో-ధ్యాది వాక్యులచే వెల్ల డించుచు దానినే రామవాక్యంబులవలనను, గొన్ని రామచర్యల వలనను సమర్థంబుగ సిద్ధాంతీకరించియున్నాఁడు. ఈయర్థము హారమునందలి సూత్రమువలె నేడు కాండములయందును వ్యాపించియున్నది. రామాయణపారకు లీయర్థంబును మనస్సున నుంచికొని ప్రతివిషయంబును, ప్రతివాక్యంబును హెచ్చరికతో శోధింతురుగాక. ప్రతివిషయంబునను నీవిధముగఁ బరీక్షించువారికే వాల్మీకిరామాయణమునకుఁ దక్కు రామాయణములకు (రామాయణముల కననేల? ఏభాషయందేగ్రంథమున కైనఁ) గలతారతమ్యము వాల్మీకిరామాయణము నాశ్చర్యము తెలియఁగలదు. కవి

హృదయము దెలియక తత్కవితామార్గ మనుసరింపక పఠించువారు తమశక్తిహీనతను వాల్మీకిదోషముగ భ్రమించి సంతసింతురు.

శ్రీరామాయణము మహాకావ్యము. పుట్టువుచేతనేకాక గుణముచేతను నది మొదటిది. దానియందలి గుణములు రహస్యములు దెలియ వాల్మీకికొండె సర్వజ్ఞుడ కొండె శక్యము.

"యతోవాచో నివర్తంతే అప్రాప్య మనసాసహ" యని మనన్మునకు వాక్కున కందని యనంతకల్యాణగుణవిశిష్టుం డగుభగవంతుని దయావంతుఁడని సర్వజ్ఞుఁడని సర్వశక్తిమంతుఁ డని యిట్టులు కొన్నిగుణముల వర్ణించి సంతసించునట్లు రామాయణ మునఁ గొన్నిగుణంబులు వారివారి శక్తికొలఁది నెఱింగి సంతసింపవచ్చును. తొలుతనే కించిజ్ఞుఁడను. అందు గ్రంథవిస్తరభీతి వచించువాఁడను నేనేమి తెలుపఁగల? అయినను నాకంటెఁ దెలియనివారికి మార్గముఁ జూపుటకై సీతారాములకును, వాల్మీకిని, గోవింద రాజ మహేశ్వర తీర్థాది వ్యాఖ్యాతలకును, సంప్రదాయజ్ఞులగు విజ్ఞులకును భక్తుల కును నమస్కరించి వారి యనుగ్రహంబునఁ గొన్నిగుణముల సూచించెద. శ్రద్ధా భక్తులు గలవారు సంప్రదాయజ్ఞులచే విశేషంబు లెఱుంగుదురు గాక. శ్రీమద్రామా యణమున నుత్తమోత్తమమహాకావ్యలక్షణము లన్నియుఁ గలవు

కం.పురసింధునగర్వినశశి, సరసీవనమధురతిప్ర|సంగ విరహముల్
పరిణయతనయోదయనయ, విరచనయాత్రాజితౌత్య|విభువర్ణనముల్.

అనువర్ణనములన్నియుఁ గలవు.

శైలి—వైదర్భిరీతి ద్రాక్షాపాకము.

శ్లో. సంగీత మపి సాహిత్యం, సరస్వత్యా స్తనద్వయమ్
ఏక మాపాతమధురం, ద్వితీయం చింతనామృత

మన్నట్లు రామాయణము గానమునఁ బఠనమునఁగూడ మనోహరముగ నుండును. లోకంబునఁ గొన్నికృతులు గానంబున శ్రవ్యము లగునుగాని యూరక పఠించిన నీరస ములుగ నుండును. కొన్నిపఠనమునకు యోగ్యములయినను రాగతాలలయాదులకు నిలువవు. రామాయణ మట్టిదిగాదు. పాఠ్యే గేయేచ మధుర మ్మని గ్రంథమునందే చెప్పఁబడి యున్నది. అప్రకారము కుశలవులు పాడిరి.

రసములు—ఇందు శృంగారాది నవరసములు గలవు. అందు శృంగారరసము, సంభోగశృంగారము.

శ్లో. "రామస్తు సీతాయా సార్థం, విజహార బహూ~ ఋతూ
మనస్వీ తన్మనస్తస్య, నిత్యం హృది సమర్పిత;

ప్రియాతు సీతా రామస్య, దారాః పిశృకృతా ఇతి
గుణా ద్రూపగుణా చ్చాపి, ప్రీతి ర్భూభ్యో వ్యవర్ధత
తస్యాశ్చ భర్తా ద్విగుణం, హృదయే పరివర్తతే
అన్తర్జాత మపి వ్యక్త, మాఖ్యాతి హృదయం హృదా
తస్య భూయో విశేషేణ, మైథిలీ జనకాత్మజా
దేవతాభి స్సమా రూపి, సీతా శ్రీరివ రూపిణీ.

తయా స రాజర్షిసుతోభిరామయా, సమేయివా నుత్తమరాజకన్యయా
అతీవ రామ శ్శుశుభేతికామయా, విభు శ్శ్రియా విష్ణు రి వామరేశ్వరః"

బాల. ౭౭-వ సర్గము.

ఉ. శ్రీరఘురామచంద్రుడును ♦ సీతనుగూడి యనేకముల్ ఋతుల్
హారివిహారలీలలఁ బ్రియంబుగఁ బుచ్చెను నిచ్చలుఁ మనం
బారమణీలలామపయి ♦ నాఅనికూరిమి నిల్పి యామెయుఁ
గూరిమిపేరిమిం జెలఁగఁ ♦ గూర్చె మనంబు సదా హృదీశుపై. బా.౧౩౬౪

కం.ప్రణతామమునకు యోషి, న్మణి పితృకృతదార యగుట ♦ మదిఁ బ్రియ యయ్యెఁ
గుణముల ననుగుణసద్గుణ,గణముల రూపాదికములఁ♦గామించెఁ గడున్. ౧౩౬౫

కం.పతి సుందరియగునాగుణ,వతిమనమున ద్విగుణముగను ♦ బరివర్తించెఁ
సతి యంతర్జాతాశయ, మతిసూక్ష్మం బైనఁ బతికి ♦ వ్యక్తంబ యగున్. ౧౩౬౬

కం.అలసాఱొల్లఖ్మిగతిం,జెలువంబున సమరియనఁగఁ జెలు వగునామై
థిలుకన్నె సీత పతికిం,గలప్రేమ నెఱుంగు భర్త♦కంటెను మిగులన్. ౧౩౬౭

ఉ. రాజసుతుండు రాముఁ డభి♦రామయు నుత్తమరాజకన్యయా
రాజముఖమణిం గలసి ♦ రాజితకాముఁ డనంతకామతో
రాజిలుమోహబంధముల ♦ రంజిలుచుండె విభుండు విష్ణు వా
రాజసహోదరిం గలసి♦రాగమునఁ విలసించుచాడ్పునన్. ౧౩౬౮

భార్యాభర్తల పరస్పరానురాగ మింతకుమించి వర్ణింపఁదరముగాదు. పైశ్లోకములయందు భావమేకాక కొన్నిపదము లెంతయర్థగాంభీర్యముగలవై రసవంతములైయున్నవో చూడుఁడు.

వాల్మీకి వాక్యామృతరస నిరంతరాస్వాదనతుందిలుం డగుభవభూతిమాత్రము దీనిలోని యేకదేశముంగొని

శ్లో. "లీనేవ ప్రతిబింబి తేవ లిఖితే వోత్కీర్ణగూఢేవ చ
ప్రత్యుప్తేనచ వజ్రలేపఘటి తే వాంతర్నిఖా తేవ చ

సా న శ్చేతసి కీలితేన విశిఖై శ్చేతోభువః పంచభి
శ్చింతాసంతతితంతుజాలనిబిడన్యూతేన లగ్నా ప్రియా.

యని వర్ణించియున్నాఁడు.

విప్రలంభము. రావణుఁడు సీతను హరించినది మొద లందందును

హాస్యము. శూర్పణఖావృత్తాంతమున; త్రిజటుని వృత్తాంతమున

కరుణము. ఇష్టవియోగమువలన ననిష్టసంభవము. దశరథుమృతి లోనగువాని యందు

వీరము. లక్ష్మణుని వృత్తాంతమున

రౌద్రము. రావణువృత్తాంతమున

భయానకము. వికృతక్రూర దర్శనాదులవలని భయము. మారీచాది వృత్తాంతముల

బీభత్సము. కబంధ విరాధుల వర్ణనమున

అద్భుతము. రావణయుద్ధమున

శాంతము. శబరీవృత్తాంతమున పర్ణింపఁబడి యున్నవి.

అలంకారములు.

అలంకారములు శబ్దాలంకారములని, యర్థాలంకారములని రెండు విధములు. శబ్దాలంకారములు. రామాయణమున శబ్దాలంకారములు తఱుచులేవు. అంత్యానుప్రాసము కొన్ని స్థలములఁ గానన య్యెడి.

శ్లో. వినష్టసీతాంశుతుషారపంకో, మహోగ్రహగ్రాహ వినష్టపంకః
ప్రకాశలక్ష్మ్యాశ్రయ నిర్మలాంకో, రరాజ చంద్రో భగవాఁ శశాంకః.

వంశస్థము. వినష్టశీతోదకబిందుపంకుఁడు
నున్నగ్రహగ్రాహ వినష్టపంకుఁడున్
వినోదలక్ష్మ్యాశ్రయనిర్మలాంకుఁడు
న్వినిద్రరుగ్యుక్తిఁ జనెఁ శశాంకుఁడున్.

శ్లో. త్రైలోక్యవనుభోక్తారం, త్రైలోక్యో ద్వేగదం మహత్
జేతారం లోకపాలానాం, శ్రేష్ఠారం శంకరస్యచ
దృప్తానాం నిగృహీతారం, మావిష్కృతపరాక్రమమ్
లోకత్రోభయితారంచ, నాదై ర్భూతవిరావిణమ్
ఓజసా దృప్తవాక్యానాం, వక్తారం రిపుసన్నిధౌ
స్వయూథభృత్యవర్గాణాం, గోప్తారం భీమకర్మణాం
హన్తారం దానవేంద్రాణాం, యత్నవాంతాంచ సహస్రశః

నివాతకవచానాంచ, సంగ్రహీతార మీశ్వరమ్
నైకయజ్ఞవిలోప్తారం, త్రాతారం స్వజనస్యచ యుద్ధ-౧౧౮

సీ. సకలజగజ్జాల॥సర్వార్థభోక్తను,వైరిహృత్కోటన॥పరుషవక్త
సర్వదిశాపాల॥సముదయజేతను,నఖిలజగత్సుభ॥యప్రదాత
సహారాజతాహార్య॥శంకరక్షేత్రను,లంకాపురీద్వీప॥లలితగోప్త
సమదశాత్రవలోక॥సంఘాతనిగృహీత, శతనివాతకవచ॥సంగ్రహీత
ఆ. బహుళయజ్ఞలోప్త॥స్వజనయూథపగోప్త,దానవేంద్రహంత ॥ తతనియంత
లోకచయవిహర్తఁ॥బాకారిమదహర్తఁ, బంక్తికంఠధర్తఁ॥బ్రాణభర్త . యు. ౩౫౫.

అర్థాలంకారములు.

శ్రీమద్రామాయణము స్వభావోక్త్యలంకారములకుఁ బుట్టినిల్లు. స్వభావోక్తులయినను,

శ్లో. మాహిష్మతీపురీమధ్యే, ముహు రాఘ్రాయ మేదినీమ్
పాదమేకం సముద్ధృత్య, శ్వా మూత్రం విసృజత్యహో.

యనుసట్టివి కాపు. దేశకాలవస్త్వవస్థాస్వభావముల ననుసరించి చెప్పఁబడియుండును, వర్షమును వర్ణించుచుండిన మనయెదుట వర్షము కురియుచున్నట్టులే యుండును. హేమంతము వర్ణించిన మంచులో మనము దడియుచున్నట్లే యుండును, అడవులలో జరగునట్టియు మనకెన్నఁడు గోచరింపనట్టివియుఁగూడ మనకన్నులయెదుట జరగుచున్నట్లే యుండును. ఇంతయేల? తన వర్ణనాచమత్కారముచే వాల్మీకి పాఠకునిఁ దనచేతిలోని బొమ్మవలెఁ జేసికొని తనయిచ్చకొలఁది నాడించుచుండును, ఏవిషయము వర్ణించినను నది మన కనులయెదుట జరగినట్లే యుండును.

శ్లో. స్పృశంస్తు విమలం శీత, ముదకం ద్విరద స్సుఖమ్
అత్యన్తతృషితోవన్యః, ప్రతిసంహారతే కరమ్. ఆర. ౧౬.

తే. అడవియేనుఁగు పెనుడప్పిఁ ॥ బడియు మిగులఁ
జిల్లుమని యున్ననీటిని ॥ నల్లయదిగొ
నంటియును ద్రావకయ తొండ ॥ మల్లముడుఁచు
కొనుచునున్నది తిలకింపు ॥ కులవతంస. ఆర. ౨౬౮.

ఉపమాలంకారమందు వాల్మీకి కాళిదాసున కుపాధ్యాయుఁడు.

శ్లో. గుణవంతోను రూపాశ్చ, రుచ్యా ప్రోక్షవదోపమాః. బా. ౧౮ స.
కం. కాంతిని బ్రోక్షవదోపము, లెంతయు ననురూప సుగుణులు బా. ౫౦౬.
ఈయుపమాన సారస్యము నక్షత్రస్వరూపముఁ దెలిసినవారికిఁ దెలియును.

రావణవధానంతరము సీతనుజూచి రాముఁడు,

శ్లో. ప్రాప్తచారిత్రసందేహా, మమ ప్రతిముఖే స్థితా
దీపా నేత్రాతురస్యేవ, ప్రతికూలాసి మే దృఢమ్.

కం. జనశంకితచారిత్రవు, జనకసుతా! నీవు నాదుసన్నిధి నిలువఁ
గనుకలకవానిముందటి, పెనుదీపముపోలె దాయఁవిధమైతిచుమీ. యు.౨౭౦.

ఈయుపమానముచే సీత నిర్దోషురాలనియు, శంకయను దోషముచే బాధ పడువాఁడు రాముఁడేయనియు స్పష్టము.

రావణాసురుఁడు సీతను హరించినపుడు,

శ్లో. జగ్రాహ రావణ స్సీతాం బుధఃఖే రోహిణీ మివ

కం. జనకజను బుధుఁడు రోహిణి, వినువీధిని బట్టినట్లు వెసఁ బట్టుకొనెన్.

సీత లోకమాత యగుటచే నామెను రావణుఁడు పట్టుట తల్లిని బట్టుటవంటి మహాఘోరకార్యమని భావము.

శ్లో. రాక్షసానాం సహస్రేషు, నకశ్చి త్తస్యదృశ్యత
యధాస్తంగత ఆదిత్యే, నావతిష్ఠంతి రశ్మయః.

చం. జలజహితుండుగ్రుంకఁగ, సంతతి యాతనివెంటఁబోవున
చ్చెలువునఁ గూలియున్నహరి, జిత్తునుగాంచి నురారికోటిలో
నిలువఁడ యొక్కఁడేని.

ఇవి యింద్రజిత్తు చావఁగానే వానిసేనలకుఁ బట్టినగతిని దెలుపును.

సద్యస్సంస్మరణమునకు వచ్చినవానినిఁ దెలిపితి. ఇంకను యోజించిన నింతకు మేలైనవి యెన్నియో కలవు.

ఉల్లేఖ.

లంకలో నశోకవనములో నొక వంక పాఱుచుండెను. దానితీరమునందలి చెట్లకొమ్మ లానీళ్లలో క్రేలాడుటచే నీరు వెనుకకు మరలుచుండెను. ఈ సామాన్య విషయమును గవి యెట్లుల్లేఖించియున్నాఁడో చూడుఁడు.

శ్లో. దదర్శచ నగా త్తస్మా, న్నదీం నివతితాం కపిః
అంకా దివ సముత్పత్య, ప్రియస్య పతితాం ప్రియామ్
జలే నివతితాగ్రైశ్చ, పాదపై రుపశోభితామ్
వార్యమాణా మివ క్రుద్ధాం, ప్రమదాం ప్రియబంధుభిః
పునరావృత్తతోయాంచ, దదర్శ స మహాకపిః
ప్రసన్నా మివ కాంతస్య, కాంతాం పునరుపస్థితామ్.

సీ. ఆనగాగ్రమునుండి ♦ యునికి నరుదెంచు, సెలయేటిచొప్పుఁ గాం♦చినను నచటఁ
బతిమీఁదఁ గినిసి యం♦కతలంబు డిగి యేగు,కోపనవైఖరి ♦ కొమరుమీఱె
నందుత్రేలాడుశా♦ఖాగ్రంబు లాక్రుద్ధ, వారించుచుట్టాల ♦ పగిదిఁ దోఁచె
ఱుర మప్డు వెనుకకు ♦ మరలెడివహిఁజూడఁ, గినుక చల్లారఁ గాం♦తునిఁగనంగ
తే. మెల్లఁగ్రమ్మఱి పోయెడి ♦ మెలఁతఁ బోలె. నుం. ర౧౩,
ఉ త్ప్రేక్షలయందును స్వభావమున దృష్టియుంచఁబడియే యుండును.

శ్లేషాలంకారము.

శ్లో. మా నిషాద ప్రతిష్ఠాం త్వ, మగమ శ్శాశ్వతీ స్సమాఃయ త్క్రౌంచ మిథునా దేక, మవధీ: కామమోహితమ్. బాల. ౨ స.
తే. తెలియుమా నిషాదుండ ప్ర♦తిష్ఠ నీక, స్ప్రా స్తమయ్యెడు శాశ్వత ♦ హాయనములఁ
క్రౌంచమిథునంబునందునొ♦క్కఁడునీవు, కామమోహితముంజంపు ♦ కారణమునఁ.

ఇదియే వాల్మీకి నదనకమలమునుండి వెలువడిన ప్రథమశ్లోకము. ఇదియే వేదాన్యవిషయంబునఁ గలిగిన యాదిమశ్లోకము. దీనికి నిషాదపరముగ నొక యర్థము, రామాయణకథాసంగ్రహము భగవత్పరముగ రెండవయర్థమును గలదు.

శ్లో. సమాక్షరై శ్చతుర్భిర్యః పాదై ర్గీతో మహర్షిణా.

అని చెప్పఁబడుటచే మూలశ్లోకమున ౪ పాదములు - పాదమునకు ౮ అక్షరములుగలవు. ఆంధ్రపద్యంబున ౪ పాదములు-పాదమునకు ౧౩ అక్షరములు నున్నవి. తెలియుమా - నిషాదుండ - ప్రతిష్ఠ - నీకుఁ-అప్రాస్తం బగునని యొక్కయర్థము. తెలియు - మానిషాదుండ - ప్రతిష్ఠ - నీక - స్ప్రాస్తంబగు. అని భగవత్పరమైన యర్థము.

ఒక బోయవాఁడు క్రౌంచమిథునంబునందు మగపక్షిని జంపుటయు, నాఁడు పక్షి మగపక్షిని జూచి దుఃఖించుటయుఁ బరమదయామయుం డగువాల్మీకి చూచి బోయచేసిన యధర్మకార్యమున్నకై కినిసి యతని నీశ్లోకంబున శపించెను. ఓ బోయవాఁడా! కవగూడియుండు క్రౌంచంబులం దొక్కదానిని నీవు చంపుటచేత ననేకసంవత్సరములు నీవు భూమియందుండఁజాలవు. ఇదియే రామాయణోత్పత్తికిఁ గారణమైనశ్లోకమగుటచేత నిది నాంది శ్లోకమయ్యెను. కావున దీనికి భగవత్పరముగ నొక యర్థము గలదు.

మానిషాదుండ=శ్రీనివాసుఁడ! క్రౌంచమిథునంబునందు=మందోదరీ రావణుల యందు, కామమోహితము=, ఒక్కఁడు=కామపీడితుఁ డగురావణుని నీవు చంపిన కారణముచే, నీక=నీకే, ప్రతిష్ఠ=లోకములోఁ గీర్తి, శాశ్వతహాయనములన్ = అనేక

సంవత్సరములయందు, ప్రాప్తమయ్యెడుట=లభించుఁగాక. రామాయణము నేడు కాండముల కథయు నిందు సూత్రముగ సమర్థింపఁబడియున్నది.

లక్ష్మణుఁడు రామునితో నరణ్యమునకుఁ బోవుచుఁ దల్లికి నమస్కరింపఁగా నా మహాత్మురాలు సుమిత్రాదేవి యిట్లు కుమారునకు బోధించెను.

శ్లో. రామం దశరథం విద్ధి, మాం విద్ధి జనకాత్మజామ్
అయోధ్యా మటవీం విద్ధి, గచ్ఛ తాత యథాసుఖమ్.

తే. రాముఁడ యెఱుంగుమీ దశరథుఁడు నిజము
ననుఁ దలంపుమా జనకునితనయఁ బుత్ర
యటవియ యయోధ్య యంచు నీ వాత్మఁ జూడు
పోయిరమ్ము యథాసుఖముగను దండ్రి.

ఈశ్లోకమునకుఁ బండితు లనేకార్థములు చెప్పుదురు. అందు సర్వజనసమ్మతము లైనవి ప్రధానములైనవి మూఁడర్థములు. వానిని సంగ్రహముగ వచించెద.

(౧) రాముఁడ యెఱుంగుమీ దశరథుఁడు నిజము. ఇదివఱకు నీవు రాము నకుఁ గుడిచేయివలె వెలుపలిప్రాణమువలె నుండినవాఁడవు. ఆశక్తిచేతనే యిప్పుడు కానల కాయన వెంబడిఁ బోవుచున్నాఁడవు. ఇదివఱకు రాముఁడు మహారాజకుమా రుఁడు పట్టనమందుండి యనేక భోగము లనుభవించుచుండినవాఁడు. నీవు నల్లే సుఖ మునకు హానిలేకుండ నన్నుఁ గొలుచుచుండితివి. ఇఁకమీఁద నట్లుగాదు. చేయఁబోవు సది సకలదుఃఖనిలయ కాననవాసము. అదియు నొకనాఁడుగాదు. ౧౪ సంవత్సరములు. పరివారముతోఁ గూడఁగాదు. ఒంటరిగ. నీవే పరిచారకుఁడవు. అట్టికష్టదశయందు నీకు వినుఁగు దోఁచునేమో? జ్ఞాతివెంట నేనేల కష్టములకుఁ బాలుపడవలయునని తలఁతువేమో? అట్లు తలఁపవలదు. అడవియందుండినను, బట్టనమందుండినను, ధని కుఁడైనను దరిద్రుఁడైనను దండ్రి యెట్లు పూజ్యుఁడో యట్లే. పితృసమో జ్యేష్ఠయను శాస్త్రోక్తి నీకురాముఁడే తండ్రియగు దశరథుఁడు. పితృదేవోభవ యను ననుశాసనము చొప్పునఁ దండ్రియం దెట్టిగౌరవము నీవుంచవలయునో యట్టిగౌరవము నీవు శ్రీరా మునం దుంచుము.

"ననుఁ దలంపుమా జనకునితనయఁ బుత్ర"

అనఁగా, జనకునితనయను ననుఁగాఁ దలంపుము.

మాతృదేవోభవ యనువాక్యము చొప్పున నాయందు నీకుఁగలగౌరవము సీతయందుంచుమని యర్థము.

"అడవియ యయోధ్య యంచు నీ వాత్మఁజూడు"

అడవిని దుఃఖాలయముగ భావింపకు సుఖాలయమైన యయోధ్యగాఁ దలంపు.

సుఖదుఃఖములు మనఃకల్పితములు. నీమనస్సు నీవశమందుండెనేని నీవెందున్నను నీకు సుఖదుఃఖములు సమములు గాఁగలవు. అని యొకయర్థము.

(౨) అమ్మా! పితృసమో జ్యేష్ఠ యనున్యాయము తండ్రి యనంతరముగదా? తండ్రి జీవించియుండ నాన్యాయ మెట్లన్వయించు నందువేమో.

"రాముఁడ యెఱుంగుమీ దశరథుఁడు నిజము"

దశరథుఁడు రాముఁడ = దశరథుఁడు చచ్చిన వాఁడే యని యెఱుంగుము. రామునిఁ బాసిన వెనుక నీతండ్రి జీవింపఁడు—నిజము.

నీతండ్రి యెప్పుడు మరణించునో యప్పుడు నాగతి యేమి? ఇక్కడనా కైకప్రభుత్వము. ఆమెకు నాయందు ద్వేషబుద్ధియుండుట నీకుఁ దెలిసినదే. నీతండ్రి లేక రాముఁడును లేక నీవును లేకపోయినప్పుడు నన్నుఁగైక యీయూర నుండనిచ్చునా? ఒకవేళ నుండినను నాకు సుఖము కలదా? కావున నేను బుట్టినయిల్లు చేరవలసిన దాననే. అక్కడ నాప్రతిష్ఠ యేమియున్నది. దశరథునిభార్య యనుగౌరవము నశించెను. అక్కడివారు మనరాజుకూఁతురు తెంచి యిల్లు వచ్చి చేరినదని నన్ను నాతండ్రికూఁతుర నందురు గాన

"ననుఁ దలంపుమా జనకునితనయఁ బుత్ర"

అటులైనచో నయోధ్యగతి యేమందువా

"అడవియ యయోధ్య" - అయోధ్య యడవి కాఁగలదు. అని రెండవ యర్థము.

(3) కుమారా! "నేనేల జ్ఞాతియగు రామునివెంట నడవికిఁబోయి ప్రాణాపాయములకు లోనుగావలయును? నన్నెవ్వరు పొమ్మనిరి? నేనై చెట్టుకొట్టి మీఁదఁ ద్రోసికొనుచేల? నేను బోయిన రాఁగలలాభమేమి? పోకుండిన నష్టమేమి?" యని సందేహింతువేమో. అట్టి యాలోచనలు చేయవలదు. ఏలన,

"రాముఁడ యెఱుంగుమీ దశరథుఁడు నిజమునను"

తత్త్వార్థము విచారింపఁగా మనుష్యస్వరూపమునఁ గాసవచ్చునీరాముఁడే దశరథుఁడు = గరుడవాహనుఁ డైన విష్ణువు.

"తలఁపు మా జనకునితనయఁ బుత్ర"

జనకునితనయ = సీతను; మా = లక్ష్మీదేవిగాఁ దలంపుము.

"అడవియ యయోధ్య"

లక్ష్మీనారాయణు లుండుస్థలమేదో యదే వైకుంఠము. దేవానాం పూర యోధ్యా, యని యుండుటచే నడవియే వైకుంఠము. అట్టి యేకాంతసేవ దొరకుట

దుర్లభము. కావున నాయనా! తదేకధ్యానంబున భగవత్సేవ నరణ్యంబునఁ జలుపఁ బొమ్మని బోధించెను.

ననుఁ దలంపుమా, యనుచో నొకయర్థమున నద్ధానుస్వారము గలదు. ఒక యర్థమున నుండదు. దీనికిఁ బ్రమాణము,

శ్లేషే సఖండ నిర్బింద్వో శ్లేళనం కుత్రచి న్నతమ్ ఆ-కా.

మా = మాఁగ అన్నందులకు

క్రియావిధేయవిశేషణంబులమీఁది యగుధాతువునకు న్నంతమునకు లోపంబు విభాషనగు. ప్రౌ - వ్యా.

ఇట్లే నానార్థములుగల పద్యముల ననన్వయించుటయం దాంధ్ర వ్యాకరణ సూత్రంబులను సముచితంబుగ ననుసంధించుకొనునది.

చిత్రాలంకారము.

అలంకారశాస్త్రములయం దెన్నియలంకారములు చెప్పఁబడి యున్నవో యన్నియు నిందుఁగలవు. విస్తరభీతి వానినెల్ల నుదాహరింపక కవియొక్క యసమాన కవితాచాతురిఁ దెలుపు నొక్కదాని నుదాహరించి యీవిషయము విరమించెద. రావణుఁడు సీతాదేవి నపహరించి చనినపిదప శ్రీరాముఁడు ప్రియావియోగంబునకై దుఃఖించుచు నడవి నిర్జనమగుటచేఁ గనులకు గోచరించు పక్షిమృగాదుల సంబోధించుచుఁ బోయిపోయి రావణుఁడు జటాయువుతో యుద్ధముసేసిన స్థలమునకు సమీపముననుండు ప్రస్రవణగిరిం గాంచి,

శ్లో. "కచ్చిత్ క్షితిభృచ్ఛాంనాథ! దృష్టా సర్వాంగసుందరీ
రామా రమ్యాననా ద్రోశే, మయా విరహితా త్వయా."

తే. అబల సర్వాంగసుందరి ♦ యనినిభృద్భ
రా! మనోహరి మగువనన♦రాఁగ జూడఁ
బడియెనా సీత నీచేత ♦ విడువఁబడుట
నొంటి నాచేత నడయాఁస ♦ చుండ నిచట

యనియడిగెను. అనఁగా నో పర్వతరాజా! నాచేత నొంటిగ రమ్యమగు ననదేశమందు విడువఁబడిన సర్వాంగసుందరియగు సీత నీచేతఁ జూడఁబడెనా యని ప్రశ్న.

వృక్షములు నదులులోనగు వానినలెఁగాక కొండలయందుఁ బ్రతిధ్వని యిచ్చు గుణమున్నది. ఇది కవి మనస్సున నుంచుకొని యీశ్లోకమును రచియించెను. ప్రతిధ్వనియందు మనము చెప్పినమాటలే మనకు మరలవినఁబడును. "నీవు చూచితివా" యనిన "నీవుచూచితివా?" యని ప్రతిధ్వని కలుగును. అట్లు వినఁబడినదనిన సారస్యము లేదు. ప్రతిధ్వనిగా వినఁబడిన యీశ్లోకమునకు

"ఓరాజశ్రేష్ఠుఁడా! రమ్యవనదేశమందు నీచేత నొంటిగవిడువఁబడిన సర్వాంగ సుందరి నాచేతఁ జూడఁబడియె" నను నర్థమును గలదు. ఇట్లు ప్రశ్నయునుత్తర మొక్క వాక్యమునఁ యుండినఁ జిత్రాలంకారమగును. ఇంతదీర్ఘముగనూహించి విన్నాణముగ వ్రాసినకవి యీసరికి వాల్మీకి యొకఁడే. అలంకారముల దాఁకనేల? సాధారణవిషయముఁ జెప్పునప్పుడు నేనొయొక చమత్కారమును గనఁబఱుచుచుండును.

శ్లో. సీతాకపీంద్రఋణదాచరాణాం, రాజీవహేమజ్వలనోపమాని
సుగ్రీవరామప్రణయప్రసంగే, వామానినేత్రాణి సమం స్ఫురంతి. కిష్కిం.౫.

కం. సరసిజ సువర్ణవైశ్వా, నరసమములు జానకీవ♦నాథేశనిశా
చరనాథుల డాకన్నులు, సరవిం జలియించెఁ దత్ప్ర♦సంగము జరుగన్.

వారివారి వాక్కులు వారివారి చిత్తవృత్తి గుణముఁ దెలుపునవిగాను వారివారి యప్పటిస్థితికి సర్వమైనవిగా నుండును. దశరథుని మృతినిగుఱించి కైక భరతునితో

శ్లో. యాగతిఃసర్వభూతానాం, తాం గతిం తే పితా గతః

తే. ఎల్లభూతములకు ♦ నెయ్యదిగతి నీదు,
తండ్రి యట్టిగతికిఁ ♦ దనయ యరిగె అయో. ౧౭౯ర.

ననిచెప్పును. తాను మహాకార్యమును సాధించినట్టు లుప్పొంగు చున్నకాక యింత చల్లగఁ దనభర్తచావుఁ దనకుమారునితోఁ జెప్పనిల్లా లెవతె? ఈసమాచారమునే భరతుఁడు శ్రీరామునితో

శ్లో. త్వా మేవ శోచం స్తవ దర్శనేప్సు, ర్హత్వయ్యేన సక్తా మనిర్వృత్త బుద్ధిమ్
త్వయా విహీన స్తవ శోకరుగ్ణ, స్త్వాం సంస్మరన్న స్తమితఃపితా తే.

తరలము. నినుఁ దలంచియ యేడ్చుచుఁ మటి♦నీతోడిదర్శనకాంక్షి యై
నినుఁ దలంగక యున్నబుద్ధిని ♦ నేర కేమియుఁ ద్రిప్పఁగా
ననఘ! నీవిడనాడుటఁ భవ♦చ్చింతి వీడితుఁ జాచు నీ
జనకుఁ డక్కట యస్తమించెను ♦ చూడ నిన్నె స్మరించుచున్

అని దీనోక్తి వచించెను.

వినాశకాలమునకు నోర విపరీతవాక్యములే వచ్చును. శుభవాక్యము లశుభ వాక్యములుగ నగును. మొట్టమొదట వానరులతోడి యుద్ధమునకు ధూమ్రాక్షునిఁ బోవ నాజ్ఞాపించుచో రావణుఁడు,

శ్లో. త్వం వధా యాభినిర్యాహి రామస్య సహవానరైః. యుద్ధ. ౧౫.

"చనుమీ

ఉ. నీవు నధార్ష్టమై మనస♦నేచరయుక్తుఁడు రాముమీఁదికిన్.

అనిచెప్పెను. రావణుఁడు భావించినది రామాదులఁ జంపుటకని యైనను నీవు చచ్చుటకుఁగాను బొమ్మనువిపరీతార్థము ఘటితి స్ఫురించుచున్నది.

శ్రీరామచంద్రుఁ డెట్లాశ్వవంతుఁడో యట్లు కుంభకర్ణుఁడు వఘుష్మంతుఁడు. అతనిది సహజశక్తి. వరలబ్ధము గాదు. కేవలము దేహమునందే దృష్టిగలవానియందుండఁదగు పెద్దదేహము, బలము, త్రాగుపోతుతనము, నిద్దురపోతుతనము, తిండిపోతుతనము, లోనగు గుణములన్నియుఁ బక్వదశఁ జెంది యాతనియందు నిలిచినవి. ఇట్టివాఁడు తాను రాముని మీఁదికి యుద్ధమునకుఁ బోయెదనని చెప్పుచు రావణుతో

శ్లో. రమస్వ కామంపిబచాగ్ర్యవారుణీంకురుష్వ కృత్యాని వినీయతాం జ్వరః
నయాద్య రామే గమితే యమక్షయంచిరాయ సీతా వశగా భవిష్యతి.

తే. కోర్కులు భుజింపు మద్యంబుఁగ్రోలు కృత్య
మఖిలమును దీర్పు మేఁబోదు ♦ మాతుఁడుగాఁగ
రామవిభుఁ డడఁచియుంబుగ ♦ రమణ సీతఁ
బొందఁ గలుగును నీకెదఁ♦బొగలవలదు. యుద్ధ. ౧౭౮౫.

అని చెప్పెను. ఇందును విపరీతార్థము స్ఫురించుచున్నది.

పాత్రగుణ మాహాత్మ్యమున కసంగత మైనవాక్యము లాపాత్రమునోర వెలువడవు. ఇదివఱకే రాముఁడు భగవంతుఁడని వాల్మీకి యభిప్రాయమని చెప్పఁబడియెఁ గదా. భగవంతుఁ డైనచో నుత్తరక్షణమునఁ దనపట్టాభిషేకకార్యము విఘ్నము చెందుచుండఁగా సీతతో,

శ్లో. "ధ్రువ మద్యైవ మాం రాజా, యౌవరాజ్యేభిషేక్ష్యతి" అయో. ౧౯.

యని చెప్పనా యందురే మో. ఈశ్లోకార్థముఁ బరిశీలించుటకుముందు దీనికిఁ బూర్వమునందుండు నేతద్విషయకరామవాక్యంబు లెంత జాగరూకతతోఁ జెప్పఁబడినవో చూడుఁడు.

శ్లో. ఏవ ముక్తస్తు సంహృష్టో, నరసింహో మహాద్యుతిః
తత స్సమ్మానయామాస, సీతా మిద మువాచ హ
దేవి! దేవశ్చ దేవీచ, సమాగమ్య మదంతరే
మంత్ర యేతే ధ్రువం కించి, దభిషేచన సంహితమ్
లక్ష్యయిత్వా హ్యభిప్రాయం, ప్రియకామా సుదక్షిణా
సంచోదయతి రాజానం, మదర్థం మదిరేక్షణే
సా ప్రహృష్టా మహారాజ్ఞ, హితకామానువర్తినీ
జననీ చార్థకామా మే, కైకయాధిపతే స్సుతా

దిష్ట్యా ళలు మహారాజా, మహిషీ ప్రియయా సహ
సుమంత్రం ప్రాహిణో ద్దూత, మర్థకామకరం మమ
యాదృశీ పరిషత్తత్ర, తాదృశో దూత ఆగతః
ధ్రువ మద్యైవ మాం రాజా, యౌవరాజ్యేభిషేక్ష్యతి

ఉ. ఆనుడు లాలకించి వసుధాధిప సూనుఁడు వాని సత్క్రియా
మానితుఁజేసి సీతఁ గని ♦ మానిని! దేవర దేవి మత్ప్రియం
బైనప్రభుత్వదాన విషయంబు విచారము సేయుచున్నవా
రానతశీల నన్గుఱిచి ♦ యాత్మధవుం గడుఁ దీవరించెడిన్. అయో. ర౬.౭.

సీ. వెరవరి గాన దేవియు రాజు యోజన, యెఱిఁగి నాకు శుభంబు ♦ నెనఁగఁజేయఁ
గోరుచుండుటఁజేసి ♦ గొబ్బున నాయర్థ, సృద్ధికై తొందర ♦ పెట్టుఁ బతిని
వరహితకామాను♦వర్తిని గేకయ, జనపాలతనయ నా♦జనని కైక
యీర యదృష్ట మా♦యవనీశుఁ డాప్రియు,రాలు నాయర్థకా♦మాభివృద్ధిఁ
తే. జేతమునఁ గోరెడిసుమంత్రు ♦ దూతగాఁగఁ
బంపి రిచ్చోటి కిది గదా ♦ పాడి దలఁప
నెట్టి దో సభ దూతయు ♦ నట్టివాఁడ
చెలియ యువరాజు న న్నిష్ట ♦ చేయుతేఁడు. అయో. ర౬.౮.

ఇందు బాహ్యార్థము స్పష్టము. ఇఁక నంతరార్థంబున రాముఁడు చెప్పినది యేమి? నాపట్టాభిషేకవిషయమై తల్లియుఁ దండ్రియు నాలోచించుచున్నారని. ఇది వాస్తవమే కదా. ఏమని యాలోచించుచున్నారో. పట్టాభిషేకము చేయవలయు ననియో వలదనియో యది విశదపఱుపలేదు.

"ఆనుతశీల నన్గుఱిచి యాత్మధవుం గడుఁ దీవరించెడిన్"

ఇదియు సత్యమేకదా?

"నాయర్థవృద్ధికై తొందరపెట్టుఁ బతిని"

అర్థవృద్ధి యనఁగా లోకాభిప్రాయము చొప్పునఁ బట్టాభిషేకము-ధనవృద్ధి.

అర్థప్రకారే విషయేవ్యవహారేప్రయోజనే - నానా॥ర॥ - అని రాముని యభిప్రాయంబున నా(యవతార) ప్రయోజనముగుఱించి యనఁగా నేను రావణవధాది కార్యములు చేయ ప్రయోజనముగుఱించి యని యర్థము. ఈ యర్థము శ్రీరాముఁడే మునులతోనిట్లు తనమనస్సులో నున్నట్లు చెప్పెను.

శ్లో. నైవ మర్థధ మాం వక్తు, మాజ్ఞప్తోహం తపస్వినామ్
కేవలే నాత్మకార్యేణ, ప్రవేష్టవ్యం వనం సుమా

విప్రకార మహాగ్రహ్యం, రాక్షసై ర్భువనత్రా మిమమ్
పిలుస్తు నిర్దేశకరః, ప్రవిష్టోహా మిదం వనమ్
భవతా మర్థ సిద్ధ్యర్థ, మాగతోహం యదృచ్ఛయా
తస్యమేయం వనే వాసో, భవిష్యతి మహాఫలః. ఆర - 2.

చం. అన రఘునాథుఁడిట్లను మహాత్ముల రీ రిటు నన్నుఁ బల్కఁగాఁ
జనునె? త్వదాజ్ఞ వర్తిలుదు ♦ సంయములార యరణ్యసీమకుఁ
బనిగొని యాత్మకార్యముగఁ ♦ బోపుల నెల్ల నడంచి మీకు శో
భన మొసగూర్పు మజ్జనకు♦వాక్యము సాకుగ నేను వచ్చితిన్.

కం. కాన మహాఫలదం బగుఁ, గాననవాసంబు నాకు.....

కావున రాముని మనస్సులోనున్న యర్థము రావణవధాదికమే. దిపూణా మపి వత్సలయని పేరుపొందినరాముఁడు (సర్వసముఁడగు భగవంతుఁడు) తల్లిదండ్రుల యందు ద్వేషబుద్ధి గలవాఁ డగునా? కాఁడు. కావున వారియందలి సదభిప్రాయము తోనే సభవొట్టిదో దూత యట్టినాఁడని చెప్పుట. ఈ యవతారప్రయోజన మెట్టులు నెఱవేఱఁగలదనఁగాఁ బట్టాభిషేకముచేసికొని రాజువలె నింటనుండిన నగునదికాదు. అరణ్యములనెంటఁ బోవలయును. ఆకార్యమునకుఁ బట్టాభిషేకకార్యము విఘ్నకారి. కావున జరగఁబోవునది యేమన

శ్లో. స్వయ మప్యైవ మాం రా జాఽయూవరాజ్యేభిషేక్ష్యతి
తే. చెలి యయువరాజు నన్నిష్ట చేయు తేఁడు.

రా జిప్పుడు నన్ను యువరాజుఁ జేయఁడు.

రాజా-అయూవరాజ్యేభిషేక్ష్యతి యని సంస్కృతంబున 'చెలి! యయువరాజు నన్నిష్టం♦చేయుతేఁడు' అని తెలుఁగునఁ బవచ్చేదము. 'ఆత్మాతత్త్వమసి'కి మతత్త్రయా చార్యు లొనర్చిన పదనిభాగ భేద మిట్టిదియకదా. ఈ భాగమున సీతాదేవి మన స్సుస్థితి యెట్లుండెనో చదువుఁడు.

కాళిదాసాదులును సీతాద్వితీయ శపథకాలంబున వాల్మీకి శ్రీరాముని సీతను గ్రహింపఁ బ్రార్థించెననియు శ్రీరాముఁడును శపథానంతరము గ్రహించెద ననిచెప్పినట్టును వ్రాసియున్నారుగాని యవతారతత్త్వమెఱింగిన మహర్షివాల్మీకిమాత్ర మట్లు ప్రమాదము పడినవాఁడుకాఁడు. వాల్మీకి సీతను గ్రహింపుమని రామునిఁ గోరినదిలేదు. శ్రీరాముఁడు మరల గ్రహించెదనని చెప్పినదిలేదు. ఇద్దఱు త్రికాలజ్ఞులు. ఉత్తరక్షణమున జరగు సమాచారము మనస్సునఁ దెలిసియుండియు నెట్లు చెప్పుదురు; అట్లుచెప్పుట పాత్రగుణనిరోధనముగాదా? ఉత్తరకాండమున ౧౫౦౧ మొదలు ౧౫౦౯

వఱకుఁ బద్యములఁ జూడుఁడు. ఇట్టివి పెక్కులు గలవు. వీనివలననే వాల్మీకి యనుత్తమమేధ తెలియఁగలదు.

వాల్మీకిరామాయణ కలశోర్ణనమున రత్నములు వెదకువారు వాల్మీకిశైలి విధానము తోలుత నెఱుంగవలయును. అది తెలియక వెదకఁబూనువాఁడు చీఁక టింటఁ దారాడి నట్లగును. ఒక విషయమునుగుఱించి చెప్పవలసినదంతయు నొక చోటఁ జెప్పఁబడదు. కొన్ని సందర్భములయం దావిషయ మచ్చటఁ బ్రస్తావింపఁ బడదు. అట్లుండియు నావిషయము మఱియెందేని సూచింపఁబడియైన నుండును. లేక చక్కఁగ విశదీకరింపఁబడియైన నుండును. ఇచ్చిన వర్ణనములచేఁ బ్రయోగించిన పద ములచే మనమూహించుకొనవలసియుండు. ఒక్కవిషయము రెండుమూఁడుమార్లు చెప్పెనేని యొక్కొకసారి చెప్పటయం దొక్కొకవిశేషమేనైనఁ జెప్పను. ఇట్టి చిత్ర ములు పెక్కులు గలవు.

సుందరకాండము చదువువారు 3౬-ప సర్గంబున

శ్లో. కౌసల్యాయా స్తథాకచ్చి, త్సుమిత్రాయా స్తథైవచ
అభీక్ష్ణం స్మ్రాయతే కచ్చి, త్కుశలం భరతస్య చ
కచ్చి దక్షౌహిణీం భీమాం, భరతో భ్రాతృవత్సలః
ధ్వజినీం మంత్రిభి ర్గుప్తాం, ప్రేషయిష్యతి మత్కృతే.

సీ. కౌసల్యయు సుమిత్ర ♦ కపివరా! భరతుండు, కుశలులే? యవ్వార్త ♦ విశద పడునె?
భ్రాతృ వత్సలుఁడైన ♦ భరతుండు నాకయి, యక్షౌహిణీసేన ♦ నంపునయ్య

అని సీతాదేవి హనుమంతునిఁ బ్రశ్నించినట్లు పైవాక్యములవలన నెఱుంగఁగలరు. ఎక్కడి పంప? ఎక్కడి పంచవటి? ఎక్కడి యయోధ్య? ఎక్కడి క్షేమసమాచారము? ఎక్కడిసేన వచ్చుట? యనుసందేహము పాఠకులకుఁ గలుగకపోదు. సంస్కృతమున నుత్తరరామాయణము చదువని వారెట్లు సమాధానము కుదుర్చుకొందురో తెలియదు గాని యుత్తరకాండమున సర్గములు 3౮ - 3౯ కాని యీగ్రంథమున నుత్తరకాండం బునఁ బద్యములు ౮౬౮ మొదలు ౮౭౮ వఱకుఁ గాని చదివినచో భ్రాతృవత్సలుఁ డగు భరతుఁడు దూతలచే శ్రీరామాదులవార్త వారు పంచవటి విడిచిపోవువఱకుఁ దెలిసికొనుచుండె ననిస్పష్టముకాఁగలదు.

సుగ్రీవుఁడు తన్ను వాలి పరాభవించినకథ దెలుపులోఁ గడపటిసారి తెలుపునపుడే

తే. అంతఁ గిష్కింధకును వచ్చి ♦ యన్న చచ్చెఁ
గాన యసి నిశ్శ్వయించి నా ♦ రాజ్యమొసగు

దార రుమను గ్రహించి వి॥స్తారరాజ్య
భార మేను వహించితి ॥ బంధుయుక్తి.

అని తారను దాను గ్రహించినవార్త మాటలోమాటగా జాఱవిడిచెను గాని తత్పూర్వము దెలిపినవాఁడు గాఁడు. కారణము స్పష్టము.

ధ్వని.

కం.తను వగు శబ్దార్థంబులు, ధ్వని జీవ మలంక్రియావి॥తానము సొమ్ముల్
తనరు గుణంబులు గుణములు, ఘనవృత్తులు వృత్తు లౌర ॥ కావ్యేందిరకున్.

అన్నట్లు కావ్యమునకు ధ్వనియే ప్రాణము. ధ్వనిలేని కావ్యము శవము. రామాయణమునందు ధ్వని విశేషముగఁ గలదు. కావ్యమున కంతయు ధ్వన్యర్థ ముండుటయే కాక విడిశ్లోకములయం దెన్నిటియందో ధ్వన్యర్థములు గలవు. ఋతు వర్ణనముల యందును ధ్వని స్ఫురించును.

శ్లో. తతో రావణ నీతాయాఃసీతాయా శ్శత్రుకర్శనః
ఇయేష పద మన్వేష్టుం,చారణాచరితే పథి. సుందర. ౧ స.

కం.తరువాత రావణాసుర,వరనీత ధరాత్మజాత॥పదము న్వేదకక్
గురుచారణ మార్గంబున, నరుగఁగ నృపదూత ॥ కర్మి తారి గలంచెన్. సుం. ౨.

ఈశ్లోకమునకు నాచార్యపరమైన యర్థము ధ్వని. (నృపదూతయను కర్తృపదమున నృపశబ్దమునకు భగవత్పర్యాయముగ నర్థము గ్రహించునది).

శ్లో. పక్షీచ శాఖానిలయం ప్రవిష్టఃపునఃపున శ్చోత్తమసాంత్వవాదీ
సుస్వాగతాం వాచ ముదీరయానఃపునఃపునశ్చోదయతీవ హృష్టః.

చం. నెలకొని శాఖలందుఁ గడు ॥ నెమ్మిగ నుత్తమసాంత్వవాదియై
వెలసెడిపక్షి పల్కుచును ॥ వెండియు వెండియు స్వాగతోక్తిఁ బే
రెలమిని వెండివెండియును ॥ ప్రేరణచేసెడినట్లు గ్రాలెడుఁ

ఇందు గురు వెట్టివాఁడై యుండవలయునో యాలక్షణము వినరింపఁబడినది. ఇట్టి యర్థబాహుళ్యము గలశ్లోకములు వందలకొలఁది గలవు.

శ్రీరామాయణాంతరార్థమని పెద్ద లిట్లు చెప్పుదురు.

భగవంతుఁ డొక్కఁడే పురుషుఁడు. తక్కినదంతయు స్త్రీప్రాయ మను నియమముచొప్పున సీతయే జీవుఁడు. ఆజీవుఁడు భగవంతుని నాశ్రయించి యుండువఱకెట్టియాపద నొందఁడు. కర్మవశమున దుర్బుద్ధియై మాయామయమైన ప్రకృతిపదార్థము (మాయజింక) నందు నాస్థిగలవాఁడయ్యెనేని మోక్షసాధనమునకు విరుద్ధమైన యట్టిబుద్ధి పరిలఁ బొగరుంపఁబట్టి పురోభ్యుదయముగాను భగవద్వియోగము కలు

గును. వెంటనే దేహప్రాప్తి (లంక) కలుగును. అందు రావణకుంభకర్ణ లహంకార మమకారములు. ఏకాక్షీప్రభృతు లింద్రియములు. అనుభవముచేత బుద్ధిమంతుఁడు గానలసియుండుటచే వానికిఁ జిక్కి యవస్థపడునపుడు జీవునకు వివేకముగలిగి పరితపింపఁ బ్రారంభించి నాయందు భగవంతునకు దయవచ్చునా? నన్ను మరలఁ దన యొద్దఁ జేర్చుకొనునా యని విలపించుచుండును (సీతావిలాపము). తన్నాశ్రయించి యుండిన జీవుఁ డజ్ఞానముచే నిట్టి కష్టదశకులోపడెఁ గదాయని యత్యంతదయాళువగు భగవంతుఁడు బిడ్డకై తండ్రి దుఃఖించునట్లు జీవునకన్న నెక్కువగఁ బరితపించుచు (రామవిలాపము) జీవునకు ధైర్యము వచ్చునటుల బోధించి భగవంతునకు నీయంద నురాగము గలదని భయపడవలదని చెప్పుటకై యూచార్యుని (హనుమంతునిఁ) బంపును. అతఁ డాజీవుఁ డుండుచోటికిఁ బోయి యతని చేష్టలెల్లఁ దెలిసికొని ధైర్యముగలుగఁజెప్పి మరల భగవంతునితో నీజీవుఁ డనన్యసక్తుఁడు నీవేదిక్కని నమ్మియున్నవాఁడు (నియత - యక్షత) కావున నీవు కాపాడవలయునని వేఁడఁగా భగవంతుఁడు ప్రతిబంధములనెల్ల నణంచి చిత్తశుద్ధిఁ బరీక్షించి (సీతాదేవి యగ్నిప్రవేశము) మరలఁ దనయొద్దఁ జేర్చుకొనును. కావున ననన్యాసక్తుండై దృఢనిశ్చయుండై జీవి భగవంతుని సేవించుచుండిన నాజీవికి శ్రేయస్కరమగునదియెల్ల భగవంతుఁడే ఘటియించును.

శ్లో. అనన్యా శ్చింతయంతో మాం, యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం, యోగక్షేమం వహా మ్యహమ్

అను భగవద్గీతావాక్య మీయర్థమునే బోధించెడిని.

సుందరకాండము చదువువాఁడు తన్ను సీతనుగాను, శ్రీరాముని భగవంతునిఁగాను భావించిన నీయర్థము స్పష్టపడును.

పునరుక్తులు.

రామాయణమున సాధారణముగ సర్గాద్యంతములయందు ముందు చెప్పఁబడినకథయే సంగ్రహముగ మరలఁ జెప్పఁబడి యుండును. ఇదిగాక యజ్ఞములు, శకునములు మొదలగువానియందు వర్ణించినవిషయమే మరల వర్ణింపవలసినచోఁ బూర్వోక్తశ్లోకములే మరలఁ జెప్పుట గలదు. ఇట్టిది తత్కవి కవితావిశేషమేకాని యితరముకాదు. ఇట్లున్నను సంభాషణాదుల వాక్యము లనువదించునపుడేని యితరస్థలములందేని సముచితముగ సవరించి యొండె నవసరములేదేని సవరింపక యొండెఁ బూర్వోక్తవాక్యములే చెప్పఁబడి యుండును. ఒకటిరెండు దృష్టాంతములనిది స్పష్టపడు.

రావణుఁడు రామునిగుఱించి "విదితం మానుషం మన్యే రామం దశరథాత్మజం."
రాముఁడు తన్నుగుఱించి "ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజం."

రావణుఁడు మనుష్యునిచేఁ జచ్చునటులు విధి. కావునఁ దన విరోధియందు మనుష్యభావము లేక భగవంతుఁడను నమ్మకము పుట్టినచో నతఁడు చచ్చుట దుష్కరము.

ఇఁక సమర్థుఁడైన సూత్రధారుఁడు దాను వహించిన భూమిక కుచితమైన నటనమునఁ దన్నుఁ దానుమఱచునట్లు రాముఁడు మనుష్యవేషమువహించి నటించుచుండుటచేఁ గాధ్యమునందలి యీసక్తిఁ దన్నుఁ దాను మఱచెను.

ఉభయుల యభిప్రాయ మేకవిధమగుటచేతనే రామునిచే రావణుఁడు చచ్చెను-రాముఁడు రావణుఁ జంపఁగలిగెను.

సుగ్రీవుఁడు లక్ష్మణుతో

శ్లో. దృష్టా సీతా న సందేహో న చాన్యేన హనూమతా.
తే. చూడఁబడె సీత సత్యంబు హనుమ, చేతనే యది యితరుల చేతఁ గాదు

సుగ్రీవుఁడు రామునితో

శ్లో. దృష్టా దేవీ నసందేహో న చాన్యేన హనూమతా.
తే. చూడఁబడె దేవి సత్యంబు హనుమ, చేతనే యది యితరుల చేతఁ గాదు

భేదమునకుఁ గారణము స్పష్టము.

ఆరణ్యకాండంబునఁ (౬౮-వ సర్గము) గొఱయూపిరితో నుండు జటాయువును సీతవార్తను శ్రీరాముఁ డడుగు చుండఁగనే యతఁడు ప్రాణముల విడిచెను.

శ్లో. "పుత్రో విశ్రవస స్సాక్షా, ద్భ్రాతా వైశ్రవణస్యచ,
ఇత్యుక్త్వా దుర్లభాఁ ప్రాణాఁ, ముమోచ పతగేశ్వరః
బ్రూహి బ్రూహీతి రామస్య, బ్రువాణస్య కృతాంజలేః"

కం. ఓరనుఁడు విశ్రవునకు, నై రీసల్లభునిమిత్రు నకు సోదరుఁ డిం
చీరీతిఁ జెప్పనాలో, నారవయూపియు సక్కఁటా! వెడలి చనెన్. ౧౧౬౭
కం. నుడువుము నుడువు మటంచుం, బుడమివిభుఁడు కేలుముడువ..... ౧౧౬౮

ఈసందర్భమున నెట్టినాసికి నయ్యో! యీరు వేరు చెప్పక చచ్చెనే బ్రదికియుండిన నేమిచెప్పియుండునో యని తోఁపకపోదు. ఇట్టికౌతుకము నివారించుటకై కిష్కింధాకాండాంతంబున సంపాతి యంగదాదులతో రావణుచృత్తాంతముఁ జెప్పునప్పుడు

శ్లో. "పుత్రో విశ్రవస స్సాక్షా, ద్భ్రాతా వైశ్రవణస్యచ,
అధ్యాస్తే నగరీం లంకాం, రావణో నామ రాక్షసః" ౫౮ స.

కం.ఔరనుఁడు విశ్రవునకు, నైరోవల్లభునిమిత్రు♦నకుఁ దమ్ముండుఁ
బేరను రావణుఁడు మదం,భారఁగ వసియించు లంక ♦ యనునగరమునన్. ౧౩౨3

అనిప్రారంభించెను. కవి కనిశౌత్కృష్ట్యమునకు వేఱుదృష్టాంతము వలయునా?

శ్రీరాముఁడు

శ్లో. "అహ మేవా హరిష్యామి, సర్వలోకా న్సహామునే
ఆవాసం త్వహ మిచ్ఛామి, ప్రదిష్ట మిహ కాననే" ఆర. ౫.

చం. కొనెదను నేన సీనుకృత♦కోటుల నెల్లను మేము నిల్వ నీ
వనమున వాసయోగ్య మగు♦పట్టెది చెప్పుము. ఆర. ౭౨.

అని శరభంగునితోను

శ్లో. "అహ మేవా హరిష్యామి, స్వయం లోకా న్సహామునే
ఆవాసం త్వహ మిచ్ఛామి,ప్రదిష్ట మిహ కాననే." ఆర. ౭.

చం. కొనెదను నేన సీసుకృత♦కొటి స్వయమ్ముగ మేము నిల్వ నీ
వనమున వాసయోగ్య మగు♦పట్టెది చెప్పుము. ఆర. ౯౮.

అని సుతీక్ష్ణునితోను జెప్పెను.

"అహ మేవా హరిష్యామి, సర్వలోకా న్సహామునే"

యని భగవంతునివలెఁ బలికి వెంటనే "ఆవాసం త్వహమిచ్ఛామి ప్రదిష్ట మిహకా ననే" యని మనుష్యభావముతో మాటలాడుచమత్కార మేమో యదియును భాత భేదమునకుఁ గలకారణము వివరింపవలయు ననిన గ్రంథము విరివియగును. కావున నిందలి యద్భుతవిశేషములనెల్లఁ బొరకులే యోజింతురుగాక. కవిమార్గము ననుస రింపక స్వేచ్ఛచొప్పున రామాయణమునకు నర్థముఁ జెప్పఁబూనిన వా రిట్టిచోటుల హాసాస్పద మగువ్రాతల వ్రాసియున్నారు.

శ్రీరామాయణమందలి కవితాచమత్కృతిని వికటీకరింపవలయు ననిన నెంత చెప్పిన నింకను గొంచెము కొఱఁత యుండును. ఇంత యేల? కాళిదాసుఁడు కాళి దాసుఁ డగుటకు, భవభూతి భవభూతి యగుటకు రామాయణమే కారణము. వారు దాని నెన్నిమార్లు వల్లించిరో కాని వారికవితావల్లి వాల్మీకివాక్సుధాసేచనమున జీవించి వృద్ధియైన దనుల నిర్వివాదము. శ్రీవిశిష్టాద్వైతమతోద్ధారకు లగుశ్రీరామా నుజాచార్యులవారు పదునెనిమిదిమాఱులు గురుముఖంబుగ రామాయణముఁబఠించి వ్యాఖ్య వ్రాసిరి. ఒక్కసారియైనను గ్రంథమంతయుఁ జదువక సంస్కృతభాషయుఁ దెలియక పూర్వపక్షము వ్రాయువా రెట్టిప్రజ్ఞులో!!!

ఒక్కయేటిని జూచిన నెంతగొప్ప దనుకొనెదము. అట్టులే కాళిదాసాదులను గొప్పకవు లందుము. అన్నియేఱులకాధారమైనసముద్రము నే మనవలయును? ఆరీతి

"పరంకపీనా మాధార" మ్మని చెప్పఁబడి కాళిదాసాదులకు జీవనదమైన రామాయణము నే మని వర్ణింపవలయును. మన మతమునందలి యేదే నొకనుగుణమును గ్రహించి దానిని విస్తరించి చెప్పుచుఁ బెఱమతములు ప్రసిద్ధికెక్కుచున్నట్లు లుపమా విమయమును గాళిదానునివలె నితరకవు లితరగుణముల నొక్కొక్కదాని నిందుండి గ్రహించి దానిని దమ చిన్నచిన్న కావ్యంబుల విశేషంబుగఁ జొప్పించి ప్రసిద్ధులైరి.

ఆర్యమతమువలె వాల్మీకిరామాయణము గొప్పదై కేవలపామరులకు సర్వంబు గ్రహింప దుస్సాధ మగుటనలనఁ బిల్లపిల్లమతములవలె నితరగ్రంథములు ప్రసిద్ధికెక్కెను. అదియునుగాక మహర్షియు మహాయోగియు నగువాల్మీకి యొక్కఁడ? ఇప్పటి కవులెక్కఁడ?

కాళిదానుని అస్మాత్ సాధు విచం త్యేత్యాదిశ్లోకములలోనివిశేషములను రామాయణములోని

శ్లో. "అహం వేద్మి మహాత్మానం, రామం సత్యపరాక్రమమ్
వసిష్ఠోపి మహా తేజా, యే చేమే తపసిస్థితాఃl"

తే. ఏ నెఱుంగుదు రాజేంద్ర! । యీమహాత్ము
రాము సత్యపరాక్రమో।ద్ధాము మఱి ప్ర
సిద్ధ తేజోధికుండు ప।సిష్ఠమునియు
నీతపస్సిద్ధు లెల్లరు । నెఱుఁగువారి.

శ్లో. "ఇయం సీతా మమ సుతా, సహధర్మ చరీ తవ
ప్రతీచ్ఛ సైనాం భద్రం తే, పాణిం గృహ్ణీష్వ పాణినా."

కం.ఈసీత నాదుకూఁతురు, నీసహధర్మచరి దీని।నిం గైకొనుమా
గౌసల్యాసుత! నీకును, భాసురశుభ మగు గ్రహింపు । పాణింబాణిన్.

ఇత్యాదిశ్లోకంబులయందలి ప్రతిపదసారస్యమును జక్కఁగఁ బరిశీలించినచోఁ గాళిదాసుఁడు వాల్మీకిశిష్యుఁడని తెలియనగుటయే కాక గురుశిష్యులకుఁగల తారతమ్యము స్పష్టమగు. దీని కింకను సాక్ష్యము వలయు నేని పైనుదాహరించిన

శ్లో. "కచ్చిత్ ఋషిభృతాంనాథ! దృష్టా సర్వాంగసుందరీ
రామా రమ్యవనోద్దేశే, మయా విరహితా త్వయా."

యనుశ్లోకమును గాళిదానుఁడు తనవిక్రమోర్వశీయంబున ర-వయంకంబున

శ్లో. సర్వఋషిభృతాంనాథ! దృష్టా సర్వాంగసుందరీ
రామా! రమ్యవనోద్దేశే, మయా విరహితా త్వయా."

యని యొక్కపదము మార్చి చొప్పించి యుండుటచేఁ దెలియనగును.

ఇట్లు వాల్మీకిరామాయణము నుండి కాళిదాసాదులు గ్రహించినవెన్నియో కలవు. వేదవ్యాసునంతటివాఁడు వాల్మీకిశ్లోకముల ననునదించి యుండఁ దక్కినవారి మాట యేల?

ఎవ్వఁ డైనను సత్కవి కావలయు ననుకోరిక యుండినచో వాల్మీకిరామాయణముఁ బలుమాఱు మిగుల హెచ్చరికతోఁ బఠింపవలయును.

శ్రీమద్రామాయణము ధర్మశాస్త్రము.

శ్రీమద్రామాయణము గొప్పధర్మశాస్త్రము. ఇందు సర్వవిధము లైనధర్మములు వివరింపఁబడి యున్నవి. రాజధర్మము, ప్రజాధర్మము, పతిధర్మము, సతీధర్మము, భ్రాతృధర్మము, పుత్రధర్మము, భృత్యధర్మము, మిత్రధర్మములోనగువన్నియుఁ జక్కఁగఁ దెలుపఁబడి యున్నవి. లాభలోభపక్షపాతబుద్ధిలేక న్యాయముసండే దృష్టినిలిపి వాదించున్యాయవాదిధర్మముకూడఁ జెప్పఁబడియున్నది. ఇవి గాక కథాసందర్భముల నంతరాంతరముల నెన్నిసీతులో పలుకఁబడినవి.

సత్ప్రభులక్షణము రామదశరథులరాజ్యపాలనవిధమున నెఱుఁగ నగు. ఆర్య ప్రభువు లేకార్యముఁ జేసినను బ్రజలయనుమతి లేనిది చేయువారు కారు. తాము ప్రభుత్వభారము వహించుట ప్రజల సుఖపెట్టుట కనియే వారిభావము. ప్రత్యక్షముగ నైనఁ బరోక్షముగ నైన వారికి హాని కలుగుపనిఁ జేయరు. ఈవిషయము శ్రీరాముని పట్టాభిషేకవిషయక మైనదశరథునుపన్యాసము (అయోధ్యాకాండము 3౬-వ పద్యము మొదలు ౭౬-వ పఱుకుఁగల పద్యముల) వలనఁ దెలియును. ప్రజలవలనఁ బన్ను లుతీసికొని వారికష్టములు దొలఁగింపమి నరకకారణమని వారిసమ్మతము. (ఆరణ్య - ౮౧-౮3).

ప్రభువగువాఁడు ధర్మమునే యాధారముఁ జేసికొని వేగులవారిచే లోకుల కష్టసుఖములఁ దెలిసికొనుచుండవలయును. ప్రజలకు సరిపడనిగుణములు తనయందుండ నేని యెంతనష్టమైననోర్చి యాగుణములు మానుకొనవలయును. నాయంతఃకరణము నేను శుద్ధుఁడ నని చెప్పుచున్నది. ఇతరులను సంతోషపెట్టుటకై నే నేల దుఃఖపడవలె ననరాదు. దీనికి రామునినడవడియే ప్రమాణము. శ్రీరాముఁడు పట్టాభిషేకానంతర మొకనాఁడు వేగువాఁడగుభద్రు నిట్లు ప్రశ్నించెను.

తే. భద్రుఁడనువాని గని రామ♦భద్రుఁ డనియె, వార్త లేమిర పల్లెలఁ ♦ బట్టసముల
భరతలక్ష్మణశత్రుఘ్న♦ధరణిసుతులఁ, గైకయిని గూర్చి యే మండ్రు ♦ లోకులెల్ల.
చం జనులలో మేలు గుఱగఁడ (?)♦ నాపరిపాలనాధేయుఁడాజు దా
మిఁ ద నెగఁ దెన్నుఁ గూర్చి తన♦పీఁటను వాస్తముఁ డందు లోకు లే

మనుకొనువారొ సర్వవిషయంబుల రా జటుసేయఁ డేనియుఁ
వనములఁ బల్లెలం బురము॥నఁ జననిందితుఁ డొ నిజంబుగన్. ఉత్తర. ౯౩౦.వ.
ఈప్రశ్నకుఁ దన్ను లోకులు ప్రశంసించుచున్నా రని వాఁడు చెప్పఁగా నంతటితో సంతుష్టి లేక
చం.కలది కిలట్లు చెప్పము జ॥గజ్జన మే మని మేలు పల్కెడుఁ
బలికెడి నేమికీడులను ॥ వార్తల నన్నిటిఁ జెప్పు, మన్నియుం
దెలిసినఁ గాదె కీడులను ॥ దీర్చి శుభంబులు గూర్పవచ్చు, లో
గలఁగకు పాప మేమనెడి ॥ త్కొజనము ల్వినఁ వాంఛచేసెదన్. ఉత్తర. ౯౩౨.
అని యడుగఁగా వాఁడు లోకులపొగడ్తమాటలు ముందు చెప్పి
ఆ. బుఱ్ఱతతుల నేలె ॥ రాఱసకోటుల, కేలి కయ్యె నైన ॥ నేమి కాని
దనుజుఁ డపహరింపఁ ॥ దనభార్య నయ్యది, మఱచినాఁడు మరల ॥ మరగినాఁడు.
మ బలవంతంబుగఁ జేర్చి స్వాంకమున దే॥వద్వేషి కొంచేగె, నా
ఖలుఁడే లంక నశోకవాటి నునిచెం ॥ గావుంచె స్వస్త్రీల, న
చ్చెలువం గ్రమ్మఱఁ దెచ్చి యింట నునిచెఁ ॥ నీ యాత్మ గర్హింపఁ డా
పొలఁతిం గూడి నృపుండు మోహమున సం॥భోగింప నేసౌఖ్యమో. ఉత్తర.౯౩౭.
కం.తామసుఁ డగురాఱసుగృహ,సీమను జిరకాల మట్లు॥చెఱఁబడినసతిఁ
రాముఁడు రోయక కూడెడిఁ, గాముకు లగువారి కెందుఁ ॥ గన్నులు గలవే. ౯౩౫.
కం.రాజానుమతము ధర్మము, రాజువిధం బనుసరింపఁ ॥ బ్రజ కర్హంబౌ
రాజువలె మనకు నాత్మస,తీజనచర్యలు సహింపఁ ॥ దీ రగు నింకన్. ౯౩౬.
అని వారువారు వారికిఁ దోఁచిన ట్లనుచున్నా రనఁగా నది సత్య మని యితరులచే దృఢపఱుచుకొని భరతాదులఁ బిలిపించిలక్ష్మణుతో లంకలో జరగినవృత్తాంతముఁ జెప్పి
తే. అంతె కాదయ్య నాయంత॥రాత్మకూడఁ
బూత యంచు నెఱుంగును ॥ భూమిజాత
గావుఁన గదా యయోధ్యకుఁ ॥ గ్రమ్మఱంగఁ
దోడితెచ్చితి లక్ష్మణా! ॥ తోయజాక్షి. ౯౩౭.
కం.అపవాదము దుస్సహ మై, తపియింపఁగఁ జేసె నన్నుఁ ॥ దద్దయుఁ జిత్తం
బివుడు పురంబులఁ బల్లెల, విపరీతపువార్తలెల్ల ॥ వినఁబడెడిఁ జుఁడీ.
చం.ఎవనియకీర్తి లోకమున ॥ నెందనుకఁ వినఁ గల్గునో యధో
భువనములందు నందనుకఁ ॥ బూరుషుఁ డుండెడుఁ బాపభోజి యై
దివిజు లకీర్తినిం దెగడి ॥ తెల్చుచు నుండ్రు నుకీర్తిఁ, గాన మా
నవుఁడు నుకీర్తిఁ గోరియె యఁ॥నారతముం బను లొస్సఁ జేయఁగిఁ.

కం.విడిచెద మిమ్మెల్లర నే, విడిచెద నాప్రాణమేని ♦ విమలయశము నై
పొడమినయకీర్తి భీతిని, విడుచుట చిత్రంబె నేను ♦ బృథివీతనయన్.

అని సీతను వాల్మీకాశ్రమముపొంత కంపెను.

ఒకనియం దింతకంటె నసత్యమైనయపవాదము గలుగఁ గలదా? అట్టియపవాదమును బోఁగొట్టుకొన నింతకంటె స్వార్థపరిత్యాగముఁ జేసినవాఁడు కలఁడా?

శ్లో. "లోకసంగ్రహ మేవాపి, సంపశ్యన్ కర్తు మర్హసి
యస్య దాచరతి శ్రేష్ఠ, స్తత్తదేవేతరోజనః
స యత్ప్రమాణం కురుతే, లోక స్తదనువర్తతే." భగవ. 3-అధ్యా.

ద్వి.కర్మంబులచేతనే కద జనకాదు,
లందిరి సంసిద్ధి నదిగాక పొందు,నందనా! నీవు జనప్రయోజనము
మది నిల్పియేని కర్మంబును జలుపు,టది నీకుఁ దగ నగు నగ్గునా! శ్రేష్ఠుఁ
డెయ్యది గావించు నితరజనంబు,లయ్యది గావించు నయ్య వాఁ డేది
ప్రమాణం బని చలుపునో మూఢుఁ,డాప్రకారమె సల్పు నమరేంద్రతనయ
పామరు లాసక్తిపరతఁ గర్మంబు,నేమూఢ్కిఁ గావింతు రింద్రజ! యట్లు
జనరక్షణేచ్ఛచే ఁ్రాని యాసక్తిఁ,గనక కర్మంబులఁ గావింపవలయు.

ద్విపదభగవద్గీత.

అను భగవద్గీతావాక్యంబుల నిట ననుసంధించునది.

కావునఁ బ్రతిమనుజుఁడు తన్నుఁజూచి యితరులుతప్పులోవలఁ బ్రవర్తింపకుండునట్లు లోకోపకారకమైనమార్గమునే యనుసరింప వలయును.

సత్ప్రభువు ప్రజలసుఖదుఃఖము లనుదినము విచారించు చుండవలయును. సీతావియోగానంతరము లక్ష్మణుఁడు మరలి నచ్చువఱకు నాలుగుదినములు గోలువు చేయసందునకై రాముఁడు మర్మనిష్కృంతన మైనబోధ పడుచు లక్ష్మణుతో

సీ. నామనంబున నొండు ♦ నాటి యున్నది చింత, చెప్పెద నీ వట్లు ♦ చేయవయ్య
నాలుగునాళ్లాయె ♦ నాయనా! పౌరుల, కార్యంబు లారసి ♦ క్రమముగాను
గావునఁ బ్రకృతులఁ ♦ గార్యార్థిజనములఁ, బురుషులస్త్రీలను ♦ సరగఁ బిలువఁ
బంపు పురోధకుఁ ♦ బంపుము వార్తను, గొలువుకూటమునందుఁ ♦ గూడుఁ డనుచు

తే. ననుదినంబును బౌరకార్యములఁ దీర్పఁ, బ్రాలుమాలెడినృపతి ని♦ర్వ్యథనఁ గాక
మునను దుఃఖించు నిక్కంబు♦మున్ను నృగుని,చరిత విన లేదె నీవు స♦ర్వానుశీల!

అని చెప్పి పరితపించెను.

శ్రీరాముఁడు ప్రజానురాగమును సంపాదించుకొనినమార్గములలో నొకఁడు మాత్రుఁడు.

సీ. రణరంగమున నుండి ♦ క్రమ్మటి వచ్చుచో, రథమున నే గుంజ ♦ రమున నేని
తనయిల్లు చేరక ♦ మునుమున్న పౌరుల, నందఱిఁ దనవారి ♦ యట్ల చీరి
కుశలంబు లడుగు మీ ♦ కొమరులు నేమమే? యిల్లాండ్రు లెస్సలే? ♦ యెల్లఁ గలదె?
శిష్యులు సుఖులెకా? ♦ క్షేమమే యగ్నులు?, జవదాఁటిపోవుగా ♦ ఛాత్రగణము?
తే. లల్లురకు నాఁడుబిడ్డల ♦ కరుసమగునె?, సౌఖ్యవలులొక్కొకోడండ్రు? ♦ సాధులార!
యనుచుజనకుండుబిడ్డన ♦ ట్లడుగుఁగ్రుచ్చి, క్రుచ్చి పేర్వేరసర్వంబుఁ ♦ గుతుకమునను.

ఇట్టివానివిషయమై ప్రజ లెట్లుండి రన,

ఉ. రాముసిమేలుకోరి నగ ♦ రంబున రాష్ట్రమునందుఁ బక్కణ
గ్రామములందు నిత్యముఁ ద్రి ♦ కాలములందును నెల్లవేల్పులన్
నేమమునన్ భజింత్రు తరు ♦ ణీమణులున్ ముదుసల్లు లేతలున్
గ్రామజనాదినాగరులు ♦ రాముని దప్ప స్మరింప రెవ్వరిన్.

అట్టి యనురాగము గల ప్రభునువిషయమై యిట్లుండుప్రజ లతనితోడ నడవికిఁ బోవుటయుఁ బ్రాణముల్లైనఁ గూడఁబరిత్యజించుట కంగీకరించుటయు నేమివింత!

ప్రభువు తా నెంతగొప్పవాఁ డైనను గొలఁదివారలతోఁ గలసి మెలసి యుండవలయును. దీనినే సౌశీల్య మందురు. గుహునకు రాముని జూడఁగానే తటాలునఁ గౌఁగిలించుకొనుట కింత్మైత్రి యుండనలయునో (అయోధ్య-౮౩౦౭).

ప్రభువు తా నెంత తెలిసినవాఁ డైనను మంత్రులయాలోచనలఁ దిరస్కరింప రాదు. వారు చెప్పునది విని వారికిఁ దాను జేయఁబోవునది సరి యని నమ్మునట్లు సమాధానముఁ జెప్పవలయును. విభీషణుఁడు శరణుఁ బొచ్చినప్పటి కొల్వువిధముఁ జదువుఁడు. (యుద్ధ. 33వ మొదలు)

ఇంతయేల? రామునిగుణములనుఁ జక్కఁగ శోధించినచో రాజునం దుండవలసినసద్గుణములే గాక సాధారణముగాఁ బ్రతిపురుషునియం దుండఁదగు సత్యము, దయ, యింద్రియనిగ్రహము, పితృభక్తి, యేకపత్నినియమము, సౌభ్రాత్రము, దైవభక్తి, దేవతారాధనము, నిత్యకర్మానుష్ఠానము, వీనిని గుఱించియు విపులముగఁ దెలియ నగు.

ఇట్టులే యుత్తమస్త్రీలలక్షణములన్నియు సీత - కౌసల్య - సుమిత్రగుణములవలన నును నీచస్త్రీలలక్షణము కైకేయి, సుందర శూర్పణఖగుణములవలనను దెలియ నగు.

రావణాసురుఁడు చెడుటకు గారణము వాఁ డింద్రియజితుఁ డగుట, యసత్యము లాడుట, వేగులులేకుండుట, యున్నవారికిఁ జక్కఁగ జీతము లీకుండుట, యాహేతువునఁ దనరాష్ట్రములో జరగునృత్తాంతములు వెంటనే తెలిసికొనలేకపోవుట, యేది విన్నఁ దనకు [illegible]

జ్ఞానహీనతచేఁ జెప్పువారిని గనిపింప లేకుండుట, యెట్టివానిని నమ్మకుండుట, మూర్ఖత, ఇన్ని దుర్గుణము లుండుటచేతనే వాఁడు సమూలము నాశమయ్యెను. ఇది శూర్పణఖ, మారీచుఁడు, విభీషణుఁడు చెప్పినమాటలచేఁ దెలియనగు.

శ్లో. "అవిదూరస్థితా సర్వా, బలాధ్యక్షాస్తా హ్యత్తేక్షిణాః
అబ్రవీ త్తా బలసమృద్ధో, రావణో రాక్షసాధిపః
శీఘ్రం భేరీనినాదేన, స్ఫుటకోణాహతేన మే
సమానయధ్వం సైన్యాని, వక్తవ్యంచ నకారణమ్." యు. 3-9 స.

మ. అట రక్షోధిపుఁ డెల్లకార్యములఁ బర్యాలోచనం జల్పియు
త్కటసేనానుల నంతికస్థుల కనుం ♦ గాలార్ద్రస్ఫూవాక్కులన్
స్ఫుటకోణాహతి భేరినాదముల ర♦క్షోవాహినీపాళి ను
ద్భటయుద్ధోద్యమ మొప్పఁ గూర్పఁదగుఁ జెఁ♦ప్పం బోకుఁడీ హేతువున్. 200 ప.

ఇట్లు యుద్ధకారణము తనభటులకే తెలియనీక వంచనచేసి వారిప్రాణంబులఁ దీసిన వాఁ డెట్టిప్రభువో!! ఇట్టి దిప్పుడు ప్రత్యక్షానుభూతమే కదా.

ఇట్టులే రామలక్ష్మణభరతశత్రుఘ్నులచర్యలవలన భ్రాతృధర్మము, సుగ్రీవుని చర్యలవలన మిత్రధర్మము, హనుమంతునిచర్యలవలన భృత్యధర్మములోనగునవి తెలుపఁ బడియున్నవి. వీని నన్నిటిని జక్కఁగ విశదీకరింపనలయు నన నొకగ్రంథ మగును గాన నాయూహాశక్తిఁబాగుఁజేసి యొకటి రెండుపద్యము లుదాహరించి యీగొప్ప విషయ మింతటితో విరమించెద.

అనర్థము

అయోధ్యాకాండము ౨౨-వ సర్గము శ్రీరాముఁడు తల్లితో

చం హితమతిఁ జెప్పవారలకు ♦ నెప్పుడు మ్రొక్కక యున్నఁగాని, దో
నతల యడంప మానినను ♦ వారిజనేత్రకు భర్తృసేవ ను
న్నతి సమకూర్చు దల్లి! నిరు♦పద్రవతఁ దైల సమ్మతోపనాస మ
న్నతి పతి భక్తిఁ గొల్వమిని ♦ సత్యముగా నిరయంబునం బడున. 209

చం.సుమతిని బుట్టినింటికిని ♦ బోఁదగినయింటికిఁ గీర్తి దెచ్చు నా
సుముహిత సద్గుణప్రకర♦శోభిత సన్మతశీల సాధ్వి యు
త్తమమయశేషుం బరంపఁ గ♦లంతలొభంబును బొంది నాకస్థా
ఖ్యముఁ గనుఁగాన భర్తృహిత ♦ కారిణివై చరియింపు మంగనా. అయో-౨౪౯.

కం.తొలుత సుఖ మనుభవించియుఁ, గలికీ! మతి పతి కెదేని♦కష్ట మొదవుటఁ
దొలఁగ సుఖ మతని నింగలు, పలుకుట పాయుటయు స్త్రీస్వ♦భావము తల్లీ!

ఉ బొంకులపుట్టినిం డ్లయి స్వపురుషు గేలిగ వెక్కిరించుచుఁ
గొంకక దుష్టచింతనలకుఁ నిధు లై భృశగూఢచిత్త లై
మంకుతసంబునఁ వయసు మంపున రోయఁగఁ జేయుచుందు రే
ణాంకముఖుల్ నిమేషమునఁ ప్రాణముపోలెను జూచువారినేఁ
అనసూయ సీతకు హితోపదేశము సేయుఘట్టముఁ జూడుఁడు. అర్ధ-అర్ధ.3.

పితృభక్తి.

కం.స్వాధీనదేవతల, బిం,బాధర! తనతల్లిఁ దండ్రి, నాచార్యవరుఁ
దా ధిక్కరించి నరుఁ డ, స్వాధీనపుఁడైవ మెట్లు చనుఁ బూజింపన్.
చం.అన విని రాముఁ డి ట్లనియె నార్యజనోత్తమ! పుత్రలబ్ధికై
పనిగొని తల్లి తండ్రి పడుపాటులకుం బ్రతిసేయ నౌనె? యిం
పునఁ దలఁ జూచి నీళ్లు కడుపుం గని యన్నము పోసిపెట్టి యెం
డను జడి గాలిఁ బ్రోతురు దినంబును వారల తుల్యు లే యెరుల్.అయో-౪౮-౫.
కం.తనుఁ దాను గాచుకొనఁజా,లనివళి నేమఱిక యెవ్వఁడు పాలించుచు న
ర్థన మొనరింతురు సహ్రియ,మును బల్కుఁడు రయ్య వారు ముచ్చట మీఱన్.

మిత్రధర్మము.

కం.తనపనులన్నెల్ల వదలియుఁ, దనమిత్రునికార్యమునకుఁ దతముత్సాహం
బును గొని చరించునాతఁడు, కనఁ జెప్పఁ డనర్థకంబుఁ గపికులతిలకా!
కం.తనపనులఁ జక్కఁబఱిచిన, తనహితులను మఱచునాకృతఘ్నుఁడు చాపన్
విను మాతనిపీనుంగును, గన నా గనవు గృధ్రకంకశివాదుల్.
కం.భయపడను లక్ష్మణునకుఁ, భ నొకయింత రామభద్రునకైనన్
బ్రియమిత్రుఁడు హేతువు లే,కయె కుపితుం డగుట కేను గళనళి పడెదన్.
కం.సులభము మిత్రులఁ జేర్చుట, కలసిన మఱి మైత్రి చెడక కాపాడుటయే
బలితపుఁగష్టము వది చం,చల మగుటను బ్రీతి చెడును స్వల్పంబునకేన్.
కం.ధరణీసురునిం జంపిన, సురఁ ద్రాగిన మ్రుచ్చిలింప సున్నతము చెడన్
బరఁగును శ్రాయశ్చిత్తము, ఫర నిష్కృతి లేదు నూకృతఘ్నున కెందున్.

న్యాయవాదిధర్మము. హనుమద్వాక్యము.

శ్లో. నవాదా న్నాపి సంఘర్షా, న్నాధిక్యా న్నచ కామతః
వక్ష్యామి వచనం రాజన్, యథార్థం రామగౌరవాత్. యు. ౧౮ స.
పీ. వాగ్వాదములు నేను వావదూకుఁడ నంచుఁ, దర్కనైపుణిఁ జూప దలఁపలేదు
అన్యమతంబుల నణఁచి నావాదంబె, గెలిపింపవలయు నన్నలఁపు లేదు

ఎల్లవారలకన్న ♦ నేన మిన్న యటన్న, గౌరవంబును గాంచు ♦ కాంక్ష లేదు
నావచోజృంభణ ♦ మావిష్కృతము నేయ, నిది సమయం బంచు ♦ నెంచ లేదు
తే. దనుజనందలి పక్షపా♦తమునఁ గాదు
త్వద్గురుత్వా ప్తిసభిలాష♦వలనఁ గాదు
రాజవల్లభ! దశరథ♦రాజతనయ!
కలది వచియింతు శ్రీరామ ♦ గౌరవమున. యుద్ధ. 3రర్గ ప.

కన్యాజనకత్వము.

కం.కూఁతులఁ గనునాతఁడు కా,న్కూఁతలు విను వియ్యమాడి ♦ కొలఁదులచేనో
లాఁతులచేనో తనతల, వ్రాఁతకొలఁది నింద్రసంత♦వాఁడైయున్నన్. అ-౨౫౮.
కం.గౌరవముం గాంక్షించెడు, పూరుషసకుఁ గూఁతు గొకతె ♦ పుట్టినయేనిఁ
గూరును దుఃఖం బెవఁడా,గూరపుణికి మగఁడటంచు♦నెనఁగినచింతఁ.ఉత్త-౧౮౨.
కం.జననీవంశమువారిని, జనకకులమువారి స్వపతి ♦ సంతతివారిఁ
దసయా! కన్యక సంశయ,ముసఁ జ్రోయ సదా యకీర్తి♦ముంచునొ యనుచుఁ.
ఉ. ౧౮3.

కోపిష్ఠుణము

కం దీపించు నగ్నిజ్వాలము, గూపు చెఱుచునట్లు పెరుఁగు ♦ కోపమును సుధీ
వ్యాపారముచే నణఁచెడు,నాపురుషుఁడె పో మహాత్ముఁ ♦ డవు ధన్యుండుఁ.
కం.కోపి తునుము గురువుల నేఁ,గోపి కడుం గఱకులాడు ♦ గుణవంతులనేఁ
గోపి యొనర్పఁగఁజాలని, పాపం బేదైనఁ గలదె ♦ భావింపంగఁ. సుం-౧.౨౫౦.
కం.ఆరయ వాచ్యావాచ్యవి,చారంబే లేదు కోపి ♦ జనులకుఁ జేయం
గారానికార్య మూఁడం,గారానియవాచ్య మొండుఁ ♦ గలదే చూడఁ.

రామాయణమునం దన్నిధర్మములు విస్తరింపఁబడి యున్నవి. ఇందున్నవే సకల గ్రంథములయందుఁ గలవు. ఇందు లేనివి యెందును లేవు.

కం.తనపనులఁ జక్కఁబఱిచిన, తనహితులను మఱచునాకృ♦తఘ్నుఁడు చావఁ
విను మాతనిమీనుంగును, గన నైనను గనవు గృధ్ర♦కంకశివాదుల్.

అని రామాయణమందు సూత్రప్రాయముగ నుండుదానికి వ్యాసమహర్షి నాలీకజం ఘుని కథను లక్ష్యముగ వ్రాసెను. ఇట్లే రామాయణమున సూక్ష్మముగఁ జెప్పఁబడిన ధర్మాధర్మముల నొక్కొకకథఁ గల్పించి వ్యాసభగవాను లింతకు నాలుగంతలు గ్రంథ మొనర్చెను. తుదకు భగవద్గీతయంతయు రామాయణసారమే యని గ్రహిం పుఁడు. రామాయణము లక్ష్యగ్రంథము, భగవద్గీత లక్షణగ్రంథము.

శ్రీరామాయణము మంత్రశాస్త్రము.

శ్రీమద్వాల్మీకి రామాయణము మంత్రనిధానము. ఇం దనేకమంత్రము లుద్ధరిం పఁబడి యున్నవి. కావుఁ గదా పారాయణముసేయువా రంగన్యాసకరన్యాసాదుల తోడ యథావిధిఁ జేసి వారివారియిష్టార్థంబులు పడయుదురు. సద్భావములోఁ సుందర కాండము పారాయణముఁ జేసి కార్యసిద్ధి నొందనివాఁ డింతేవఱకు లేఁడు.

"గాయత్ర్యాశ్చ స్వరూపం తద్రామాయణ మనుష్టుభమ్"

అని యుత్తరరామాయణమునఁ జెప్పఁబడినట్లు రామాయణమంతయు గాయత్రీ స్వరూపము. ఏర - యక్షరములు నొక్కొక్కయక్షరము నొక్క గ్రంథసహస్రమున కాదియం దుంచి చెప్పఁబడినది. అట్టిగాయత్రీరామాయణము మఱియొకచో ముద్రిం పఁబడి యున్నది. ఏడుకాండములందు సప్తవ్యాహృతులు వివరింపఁబడి యున్నవి. ఈగాయత్రీవిధానము నారదుఁడే వాల్మీకిమహర్షికి రామాయణముతోపా టుపదే శించెను.

శ్లో. "తపస్స్వాధ్యాయ నిరతం, తపస్వీ వాగ్విదాంవరమ్
నారదం పరిపప్రచ్ఛ, వాల్మీకి ర్మునిపుంగవమ్" బాల. ౧-సర్గము.

అని గాయత్ర్యాద్యక్షరముచే శ్లోకమును ప్రారంభించి

"జగతీ శ్లోకతోసి మహాశ్లోక విధాయినీ"

అని గాయత్రీకడపటియక్షరముచే సర్గము ముగించెను.

కం.తపమునస్వాధ్యాయంబున, నిపుణుని వాగ్వి దేణ్యు ♦ నిళాసునిజనా
ధిపు నారదు సంప్రశ్నము, తపస్వి వాల్మికి యిట్లు ♦ తుష్టుఁ గావించెన్.

అని మూలమునందున్నట్లు చెప్పఁగుఱఁ ప్రారంభింపఁబడి,

"యథావిధి విన్నఁ బఠింప నారయన్"

అని ముగింపఁబడినది. గాయత్రీరామాయణముస యకారము గ్రహింపఁబడుచున్నది.

శ్లో. అగ్రతః ప్రయయౌ రామ, స్సీతా మధ్యే సుమధ్యమా
పృష్ఠతస్తు ధనుష్పాణి, ర్లక్ష్మణోను జగామ హ.

ఇందుఁ బ్రణవము ప్రణవార్థము సముద్ధరింపఁబడి యున్నవి.

తే. అగ్రవర్తియై శ్రీరాముఁ ♦ డరుగుచుండె
(ఉ)నువిద తనుమధ్య మధ్యమం ♦ బుండె సీత
మహితకోదండదండసం♦భరణహస్తుఁ
డోలి వెన్నంటి లక్ష్మణుఁ ♦ డొప్పుచేను.

ఇందు మొదటిమూఁడుపాదముల ప్రథమాక్షరములు గలపిన నాలవపాదము ప్రథ మాంత్యాక్షరస్వరూపము నిహించును. మంత్రార్థమంతయు మూలమునందునఁ గలదు

గ్రహింపఁబడినది. ఇట్లు పఁడితులు, యష్టాక్షరి, ద్వ్యక్షరము లోసఁగుమంత్రము లంచం దుష్కరింపఁబడిసవి. అవి శోధకులు గంటపు గాక. అవిగాక తెనుఁగున

ఉ. శ్రీమహిజాధవుండు జడ♦చేతనజీవనధాత సర్వరీ
యోఁమురభూరుహాంబు సను♦దారివిదారణశీలి భక్తవా
రామృతదాత సంభృతశే♦రాసకరాంబుజుఁ డొంటిమిట్టశ్రీ
రాముఁ డమాయవర్తనుఁడు♦ రి శ్రీహింపుత మున్నమస్కృతుల్.

కడపటిపాదంబున మొదటియక్షరము రాఁ.

ఈసంఖ్యాపద్యములందొచి ౨ అక్షరములు చదివిన 'మాయ', మాయ సాంఖ్య శాస్త్రము నందుపస ంగి.

తొలియక్షరము 'రా' తరువాత ంగి అక్షరములు త్రుంచి రెండక్షరములు పఠించిన 'సము'. ఈప్రకారము 'రామాయణము' చెప్పఁబడియ. బీజాక్షరంబులకి పూర్వపాదంబులఁ జూడుఁడు.

తే తత్సవిశ్వనంశధారణీ♦గసవాగీణ్ణ, భ్ణవిధదేవ ాసము♦పాస్యమాను
ధీయహిసు సధదొంగిమిం♦ పెప్పుమంద్ర ్ ్ ేవాస్థంబు యాశ్వరి♦ స్థుతి యొనర్తు.

ఇందు గాయత్రి గలదు.

కం.శ్రీమత్సుగుణాభరణా! ధ్యుస్థాణ్ణ్రసూ ఁటీపితెపుణా!
సర్వేశా! చిన్మయవిభా! శ్రీమహితా! రెయింటిమిట్ట♦సీతారమణా!

కం శ్రీనాంయణ కరుణా,ధీనా! సీతాసహాయ! ♦ శ్రీమజ్జనక
యోనియనూ! యపవర్గని,ధానుఁడవు! యెయింటిమిట్ట♦వశేచిరామా!

కం శ్రీచరాచరసుకసిత,వాచంయమిహృదయకమల ♦ వారితశోషలా!
భూచరభూచరవినుత స్వనేచరపరపరమమిత్ర! ♦ నీపదగాత్రా!

కం.శ్రీశరణ యూజనంజవ, దాశరథిగురుతరకీర్తి♦ధారాశ్రద్ధా
శ్రీవిస్వభృద్విశనవ,ర్య! శర్మద! జనపదీయ♦నోంబుజధామా!

కం శ్రీప ప్రపద్యేశిత! దురి,తాపహా! కారుణ్యసీమ! ♦ యరిజనభీమా!
తాపహారా! విధిహారినుతా!, శ్మృతిశ్రీలోల! రామ♦చంద్రనృపాలా!

కం శ్రీశ సతకమలభవ సీ,తేశా! దేవాధినాథ! ♦ భృతనిధీరా గా
రీ శేడ్యా యమితాట్టహ,ణ! శివకర! యభిరామనుంద♦నప్రియకసమః.

ఈకాండాది పద్యంబు స్వయంబుగ నవ నగు. అందుఁ గడపటిపద్యంబున నాస్థేనఖండంబు మఁడవఅక్షరనియమంబున సిద్ధము.

కం శ్రీంనాథాశ్రిత రామా, శిం [illegible] ంటిమిట్ట♦యమ్మతనామా!
[illegible]

కం.రాంకృతిబీజకమంత్రన,రాంక! సమస్తప్రశస్త♦హారిగుణచయూ
లంకార! సకలసులభా,శంకానాస్తిక్యరుద్ధ♦జనతాదూరా!
కం.రామా గుణధామా! రిపు,భీమా! సౌందర్యకామ ♦ విశ్రుతతేజ
స్సోమా! శుభనామా! రుచి,సీమా! లసదొంటిమిట్ట♦సీతారామా!
కం.మాయాతీతా! నిజగురు,మాయాకలితావతార! ♦ మాయావిమహా
మాయాభఃకరణచణా!, మాయామయదివ్యదేహ! ♦ మాయామోహా!
కం.యతిమానసబిసజాలయ,యతమానజనార్థనిర్వ♦హణసుసమర్థా!
సతసర్వభూతచయ! యిం,గితవిజ్ఞనవర్య! నిబుధ♦కీర్తితచర్యా!
కం.నయనీకృతరవిచంద్రా!, యయనీకృతనాగరేంద్ర! ♦ యవితనురేంద్రా!
శయనీకృతభుజగేంద్రా!, జయ జయ శ్రీరామ! జనక♦జాహృద్ధామా!
కం.మస్కరి రథో డుష్ణ స, మస్కరణస్మరణతుష్ట♦మానసకమలా!
భాస్కరకులదీపక శ్రే,యస్కర! వినతాసుతస్క♦రా! రఘువీరా!

ఈకాండాంతపద్యంబులయందు రామషడక్షరి చొప్పింపఁబడి యున్నది. మూలము నందుఁ గొన్ని యభేద్యములుగా నున్నవి. వానిస్వరూపములే దురూహాములుగనుండ నిఁక డెనిఁగించు టెట్లు?

శ్లో. "ధర్మాత్మా సత్యసంధశ్చ, రామో దాశరథి ర్యది
పౌరుషే చా ప్రతిద్వంద్వ, శ్శ్రైనం జహి రావణమ్."

తే. దాశరథ్యాస్మదును సత్య♦సంధుఁ డేని, రామచంద్రుండు దశరథ♦రాజసుతుఁడు
పౌరుషమునను నప్రతి♦ద్వంద్వుఁ డేని, శరమ! యీరావణాత్మజు ♦ సంహరింపు.

ఇది యొకమహామంత్రము. దీనికిఁ బ్రతిమంత్రము లేదు దీనిచేతనే సర్వాస్త్ర వేదియైన యేయస్త్రముచేతను జావనియింద్రజిత్తును లక్ష్మణుఁడు చంపఁ గలిగెను.

ఇంత యేల? రామ యనురెండక్షరములే తారకమంత్రము గదా. దానినే కదా సర్వజ్ఞుఁడు శివుఁడు పార్వతికి నుపదేశించెను. శ్రీకౌసల్యాపరిణయంబున శ్రీరామ నామమాహాత్మ్యవర్ణనమందుఁ జెప్పఁబడినదియు యోజింపుఁడు.

ఉ. 'మా' యనఁ బంచవింశతిత♦మం బటి యాత్మకు సంజ్ఞ, రెండు నై
'రా' యన నిర్వదేడవది ♦ గ్రాలుఁ గదా పరమాత్మసంజ్ఞ, నా
రాయణుఁ డాతఁడే, ప్రణవ♦మందలి 'యు' త్తన నిర్వదాఱు నౌఁ
గా 'య' తలంప నౌఁ బురుష♦కారము సూచనసేయులక్ష్మిగన్.

మ. ధరణీనాయక! పెక్కు లేల? వినుశ్ర♦ద్ధ; గూర్చ నష్టాక్షరీ
వరమంత్రంబునఁ బంచమాక్షరము, శై♦వం బైనపంచాక్షరిఁ
స్ఫురితం బైనద్వితీయవర్ణమును దో♦చుఁ రామ సంజ్ఞం; దద
క్షరవిశ్లేషముచే నపాగ్రము శై ♦ కస్పష్టు నామంత్రముల్.

ఆ. 'నా౽యనాశు' యనుచు ♦ 'న శివాయ' యనుచు నా
మంత్రయుగము నిల్చి ♦ మానవేంద్ర!
కాదు ముక్తికొఅకుఁ ♦ గాదు శుభంబున
కని విరుద్ధమైన♦యర్థ మిచ్చు.

శా ఆనుంత్రస్వీయరాజితార్ణముల న♦న్యోన్యశ్లేసూచకం
బై మానవ్యం బయి స్వాంకసంకలిత మా♦ నా 'రా' 'మ'లుగా లేమిడిం
దామా పెంపును బాసి నిష్కలము లౌ♦ ధాత్రీశ! కంటే మను
గ్రామం బంపును రామమంత్రమును సా♦రం బంచు నూహింపుమా.

కామ్యార్థ మైనను మోక్షార్థ మైనను బారాయణముఁ జేయువారికి వారి కోరికల నెఱవేర్చుశక్తి రామాయణమునం దుండుటకు నది భగవత్కథయగుటకుఁ దోడు సర్వజ్ఞుఁ డైనవాల్మీకిహర్చిన బీజాక్షరముల మాహాత్మ్యమును గారణమే. దీని కొక్కదృష్టాంతముఁ జూపుఁడు. సుందరకాండము నందఱుఁ బారాయణముఁ జేయుదురు గదా. దాన వారివారికోరికలు నెఱవేఱుటయుఁ బ్రసిద్ధమే కదా. ఆకాండము నందుఁ బ్రథమాక్షరము-శ; కాండమునందలి కడపటియక్షరము త.

శ్లో. శ్రుత్వా రావణనీతాయాఁ, సీతాయా శ్శత్రుకర్శనః
ఇదమేవ వనం మన్వేష్టుం, చారణా చరితే పథి.

కం. త్రుహిత వాఁడాసుర,వరనీత ధరాత్మజాత♦పదము న్వేవక్ష
గుహుఁ బారణమార్గంబున, నరుగఁగ సృపదూత కర్మికారి వలంచెన్.

కడపటిశ్లోకము:—

"శ్రుత్వా మయా వాక్య మదీనభాషిణా,శివాభి రిష్టాభి రభిప్రసాదితా
జగామ శాంతిం మయి మైథిలాత్మజా,తవాపి శోకేన తథాభిపీడితా

తే. శ్రుశుభవద్దుఃఖమునకును ♦ దరణిగోత్ర,వార్ధిచంద్రను యట్లు తా ♦ బోధపఱుచు
శుభము నిష్టంబు నగునాదు♦స్తుక్తి ధృతినొ,సంగ శ్రీరామనహీయించె♦ శాంతిస్తోత్ర.

ఇదిగాక సుందరకాండమునఁ బ్రతిసర్గమున మొదటియక్షరము సకారమో తకార మో యుండును. లేదా యాశ్లోకంబున సీత యనుశబ్దము గాని తత్పర్యాయ పదము గాని యుండును. అదియుఁ దప్పిన రెండవశ్లోకము మొదటియక్షరము ... త శబ్దము. ఈ స-త లు సీత యనుదానిని సూచించుట స్పష్టమే కదా. సుందరకాండమున కధిష్ఠానదేవత సీతయే కదా. కావున నీసకార తకారముల మహిమను బేమన సీత=ఓం యని సాంఖ్యశాస్త్రముచొప్పున నగుచున్నది. అది గాక బీజాక్షరమహిమఁ జూడఁగా తకారము. "సాత్వా దుమేశబీజం తం,బుషిదుర్వాస ఉచ్యతే
స్తుతిమా స్త్రేణ నై సశ్న, శంఖపద్మధీం లోతే

వామోరుస్థాన మిత్యుక్తం, బిందుయుక్తం భువినాధనమ్
తకారం వాస్తుబీజంన్యా, చ్ఛ్రీయుతం సర్వజయం లభేత్
తకారం ధనబీజంచ, సబిందుబీజం సుఖం తథా
యుక్తికిన్నరసిద్ధానాం, సకారం జగదీశ్వరమ్.

"సకారం నారసింహం బీజం, బుధి శుక్ల ఇతిస్మృతః
ఛంద శ్చాలితథృతిర్ప్రోక్తో, జపత స్సర్వసిద్ధిదః
బిందునాదసమాయుక్త, మయుతం యోజపే న్నరః
వాక్పతిత్వ మవాప్నోతి, మాసమాత్రేణ కేవలమ్
నియుతం యోజపే ద్వీద్వాక్, చతుర్వేదాంశ్చ వింవతి
త్రిలక్షోగాష్టసిద్ధిశ్చ, జపస్యచ షడాసన
సకారం భారతీశక్త, జ్ఞానవాక్సిద్ధిదం భవేత్
లక్షత్రయేణ వాక్సిద్ధిం, సర్వశాస్త్రాణి వింవతి.

అనిరు : ది. ఇందుం జెప్పబడియుండుదానికి శ్రద్ధావంతుడై రామాయణముచేయు సుహృద్భులే సాక్షులు సీతాదేవి రామునిభార్యయని మాత్రము తెలుంచియుండిన హనుమంతుడు తుదకు నామెచేసు చెప్పలసివచ్చినప్పుడెంతయు నామెకు నామె యుంపదిక్కునకు నమస్కరించి మతి ప్రస్తావించువాడయ్యెను.

ఎన్నిరహస్యములు రామాయణమునందుం గలవో యెవ్వడెఱుంగును. ఒక న్యాయమున నీకాండమున ౬౭ సర్గములే యుండినలయును. శిరస్సర్గము పూర్వ సర్గములోం జేరియుండవలయును. ఆచర్చ యిచ్చట నానావశ్యకము.

శ్రీమద్రామాయణము వేఱుము.

"వేదోపబృంహణార్థాయ" యనియు "వేదైశ్చసమ్మిత" మ్మనియు వాల్మీకియే చెప్పి యున్నాడు. అదిగాక

శ్లో. "వేదవేద్యే పరేపుంసి, జాతే దశరథాత్మజే
వేదః ప్రాచేతసా దాసీ, త్సాక్షా ద్రామాయణాత్మనా"

యనియును గలదు. దీనివలన రామాయణము వేదముతో సమాన మగుటయే కాక వేదమే యయి యున్నది. వేదమే యయినది వేదముతోసమాన మనుట యెల్లన నీక్రింద సూచించినవిధముగ వేదములయందలి వర్ణములే యనులోమవిలోమములుగా మార్చి వేదప్రసిద్ధ మైనరామకథను జెప్పుటచే నది వేదమే యయ్యెను. వేదములయందలియర్థము గల దగుటచే వేదముతో సమానమయ్యెను. కావునసే కదా వేదసదన మాకాశ్యక సుగుణ్యాదులు రామాయణశ్రవణము నియమిత మొనర్చిరి.

శ్లో. "రామాయణం వేదసమం, శ్రాద్ధేషు శ్రావయే ద్బుధః"
శ్లో. "దేవాశ్చసర్వే తుష్యంతి, శ్రవణా ద్బ్రహణా స్తథా
రామాయణస్య శ్రవణా, త్తుష్యన్ని పితరస్తథా"
అనిరామాయణమునకే చెప్పఁబడి యున్నది.

ఋగ్వేదము - నిరుక్తము.

భద్రో భద్రయా సచమాన ఆగా త్స్వసారం జారోఅభ్యేతి పశ్చాత్ సుప్రకేతై ర్ద్యుభిరగ్ని ర్వితిష్ఠ న్రోచిష్ణు ర్విశ్వా రభిరామమస్థాత్.

వ్యా. భద్రో - రామభద్రో, భద్రయా-మంగళరూపయాసీతయా, సచమాన-సంపద్యమాన అగమంతాదాగాత్ పితృనియోగవశా దరణ్యమగాత్, జారఃపరదార హర్తా - రావణః, స్వసారం - మాతృవత్పూజ్యాం జగన్మాతరంసీతాం, పశ్చాదభ్యేత్య అరణ్యగమనానంతరం నేతుబంధనద్వారా రావణే హతే సీతాయాం చాగ్నౌ ప్రవిష్టాయాం విశ్వాసార్థ మగ్నిం తాం గృహీత్వా రామం - రఘురామ మభ్యభిముఖే నాసాం తద్ధేశ్యభినివేదితవాన్ సకలార్థదర్శిభిః కవనీయాభిః ఋషిభిర్వా ల్మీకాకార విశేషైశ్చవిష్ణు విశేషేణస్థితవాన్ తస్మైకథాభవతి. అని ఋగ్వేదమున రామకథ చెప్పఁబడి యున్నది.

శ్లో. "చరితం రఘునాథస్య, శతకోటి ప్రవిస్తరమ్
ఏకైక మక్షరం బ్రోక్తం, మహాపాతకనాశనమ్"

శతకోటి రామాయణమునందు ఒక్కొక్క గాయత్రీబీజాక్షరములచే నుద్ధరింపఁబడిన ఒక్కొక్క లక్ష గ్రంథములుగలరామాయణమునం బ్రత్యక్షరము మహాపాతకముల నాశనము జేయుఁగలదియని కొందఱు చెప్పెదరు. కొందఱు శతకోటి రామాయణమును వాల్మీకి సంగ్రహముచేసె నందురు.

శ్లో "సర్వపాపై ర్ప్రముచ్యేత, పాపం యస్యస్య యఃపఠేత్
పాపాన్యపిచ యఃకుర్యా, ఏవా న్యహని మానవః
పఠత్యేక మపిశ్లోకం, పాపా త్స పరిముచ్యతే"

అని యిట్టిమహిమ రామాయణముపం దుంపటకు హేతువేమో యాలోచింతము.

వాల్మీకిసూత్రమునందు

శ్లో. "ఇక్ష్వాకువంశప్రభవ, ఇత్యాదిస్వర ముద్ధృతం
నార దే నోపదిష్టంహి, సర్వశ్రుతిమనోహరం"

అని యుండుటచే రామాయణము వేదస్వరసముద్ధృతముగాను నందు సర్వశ్రుతు లడఁగి యున్నట్లును దెలియు నయ్యెఁగి

భారద్వాజసంహితయందు

శ్లో. "నధీరాధారూప మితి, సప్తకాండపద స్థితిః
యజుర్వేదేసంహితాయాం, కాండభక్తేషు తేష్వధ
తథాసబ్ధం భవత్యేన, జనుత్యేవచ సర్వశః
చతుర్వింశత్సహస్రాణి, శ్లోకానా ముక్తవా ఋషిః
తేషు వేదస్థవర్ణాని, హ్యనులోమ విలోమశః
వర్ణక్రమానుసారేణ, బుద్ధిమా నుద్ధరే న్ముదా.

కాదినవేత్యాది సూత్రములచొప్పున నధీరాధారూపం = ౧౭౯౭౦ పదం ఇతి = అని, సప్తకాండ = ఏడుకాండములయొక్క, పదస్థితిః = పదములయొక్కస్థితి, అదే మనఁగా యజుర్వేదసంహితాయాం = యజుర్వేదసంహితయందు, తేషు = ఆకాండ ములు, భక్తేషు = భాగములయందు, అనఁగా వానియందే యున్న దనియెంచవలెను, తథా = ఆలాగే, సబ్ధం భవత్యేన = ఆరంభింపఁబడినదవుచున్నది, జయత్యేన = జయింప నేజయింపను, సర్వశః = ఋక్కు సామాథర్వములుగా నున్న దని చెప్పఁబడియున్నది, ఈరీతిగల వేదములను, చతుర్వింశత్సహస్రాణి = ౨౪౦౦౦, శ్లోక = శ్లోకములను, ఋషిః = వాల్మీకిమహర్షి, ఉక్తవా = చెప్పినవాఁడయ్యెను, తేషు = వానియందు, వేదస్థవర్ణాని = వేదములలోనివర్ణములను, అనులోమవిలోమశః = అనులోమవిలోమ ములుగా, వర్ణక్రమానుసారేణ = వేదవర్ణములయొక్కక్రమమునను సరించి, బుద్ధిమా = బుద్ధిమంతుఁడు, ముదా = ముదముచే, ఉద్ధరేత్ = ఉద్ధరింప వచ్చును.

దీనిచలన వాల్మీకిరచిత ౨౪,౦౦౦ శ్లోకములయందు యజుర్వేదమందలి ౧౭౯౭౦ పదములే గాక ఋక్కు, సామము, అథర్వము వేదములయందలి సద మలుకూడ ననులోమవిలోమముగ నుద్ధరింపఁబడియున్నట్లు స్పష్టము దెలియవచ్చెను.

ఋగ్యజుస్సామాథర్వవేదము లని వేదముల పరున యుండ ముండుయజుర్వేద ముద్ధరింపఁ బడుటకుఁగారణ మేమన –

తస్యయజుర్వేశిరః - ఋగ్దక్షిణః పక్షః - సామోత్తరఃపక్షః, ఆదేశఆత్మా - అథ ర్వాంగిరసః పుచ్ఛం ప్రతిష్ఠా యనియుండుటయే కాక శ్రీమద్రామాయణసుందర కాండంబున,

శ్లో. "యజుర్వేద వినీతశ్చ, వేదవిద్భి స్సుపూజితః
ఋగ్వేదేచ వేదేచ, వేదాంగేషుచ నిష్ఠితః"

అని శ్రీరాముఁడు యజుర్వేది యనియుండుటయును గూడ యజుర్వేదప్రాముఖ్య ము కఁ బ్రమాణమును.

యజుర్వేదసంహితా ప్రమాణము.

సూ. స భాషః కామతో జాధి,కరానాధీరధీరయుః
జాతుజాలమరాఃకాండ, ప్రశ్నానుపపదాక్షరాః

స అనగా 2 కాండములు. అవి యేవన ౧ సౌమ్యము, ౨ ప్రాజాపత్యము, 3 వైశ్వదేవము, ౪ ఆగ్నేయము, ౫ ఆగ్నేయబ్రాహ్మణము, ౬ సౌమ్యబ్రాహ్మణము, 2 కామ్యకము.

భాషః=౪౪ప్రశ్నలు, ప్రథమకాండమున ౮, ద్వితీ ౬, తృతీ ౫, చతు 2, పంచ 2, షష్ఠ ౬, సప్త ౫, కలసి ౪౪ ప్రశ్నలు. కామతః=౬౫౧ అనువాకములు. జాధికరా = ౨౧౯౮ పనసలు, నాధీరధీరయుః = ౧౨౯౨౯౦ పదములు, జాతుజాల మరాః = ౨౫3౮౬౮ అక్షరములు.

ఈరీతి యజుర్వేదమునందలికాండ, ప్రశ్నానువాక పనస పదాక్షరముల నిర్ణయము.

ఇక శ్రీమద్రామాయణముసందో

సూ. ససీతాధిపకథారాజలాలితనవసుగనుసభాతా. ససీ=బాలకాండము22 - దీనితో నయోధ్యాకాండమునందలి ౧౧౯ - సర్గములు చేర తాధిప - ౧౯౬ దీనితో నారణ్యకాండమునందలి 2౫ - సర్గములు చేర్చ కథానా - ౨౭౧, కిష్కింధాకాండము లోని ౬2 చేర జలాలి - 33౮, దీనితో సుందరకాండము ౬౮ చేరి తనవ = ౪౦౬, దీనితో యుద్ధకాండమునందలి ౧3౧ చేర సుగమ = ౫32 దీనితో నుత్తరకాండంబు సందలి ౧౧౦ చేర సభాతా = ౬౪2 సర్గములు గోదుకాండంబులు నున్నవి.

ఈరీతి నుండు గ్రంథములో ౪ ప్రకరణములయుండును అవెట్లున్నవన: –

	సర్గము.	శ్లో.	అక్షరములు.
బాలకాండము ప్రథమ సర్గము మొదలు ౫-సర్గము రెండవశ్లోకము కడవఱకు నారదు లుపదేశించిన క్రమ ముగుట వనంతరము బ్రహ్మ ప్రత్యక్ష మైనది మొదలగు కథాభాగ మున్నందున	౪	౨౧౬.	౭౧౨౪
యజుర్వేదము, బాలకాండము ౫-సర్గము 3 శ్లోకము మొదలుకొని యయోధ్యాకాండము ౧౧౫ సర్గమువఱకు సంహితాపదముల యక్షరము లన్నియు	౧౫౮	౬౨౧౯	౨౦౨౯23
ఋగ్వేదము, అయోధ్యాకాండము ౧౧౬-వ సర్గము మొదలారణ్యకాండము 2౭-వ సర్గము			

ఇతరులు యజుర్వేదమునవచ్చిన మంత్రములు పోగా	౭౪	౨౬౦౧	౪౫౩౪౩
సామవేదము, అరణ్యకాండము ౭౫ - మొదలు సుందరకాండము ౪౪ - సర్గమువఱకు	౧౧౬.	౪౫౭౫	౧౫౨౫౭౭
అథర్వము, సుందరకాండము ౪౫ - మొద లుత్తర కాండము ౩౬ - వ సర్గమువఱకు	౧౪౭	౪౭౬౪	౭౭౯౯౫
ఉత్తరకాండము ౩౭ - మొదలు తుదవఱకు నుప నిషత్తనఁగా నొంది	౭౪	౧౭౬౦	౫౫౯౬౨
	౬౪౭	౨౩౬౩౫	౭౭౬౯౪౪

ఈప్రకారము శ్లోకవృత్తాక్షరసంఖ్యలు సరిపోవు చున్నవి. మీఁద యజుర్వేదము నందు ౧౫౩౪౬౨ యక్షరములున్నట్లుచెప్పి రామాయణమున ౨౦౯౭౩ యక్షరము లున్నట్లుచెప్పితివే ౫౦౯౯౫ యక్షరములు తక్కువపడుటకుఁ గారణ మేమన,

వేదపదమున అసి, ఇతి, ఏవ, ఉదితి, అగ్ని యనుసర్గ ముపపదములు విశేషముగ నున్నవి దీనికి వేదజ్ఞులు ఆ-ప్ర-అనం-ప-అభి-అధి-ప్రతి-పరి-వి-ని-ఇతిఉపసర్గములనియు, అంత-ఇతి-పరోపి ఊసూత్రముచే రేవతే - ఉభే-భాగదే - ఊర్ధ్వే-విశాభే-శ్యంగే ఇత్యాదిప్రగ్రహపద మని ప్రాతిశాఖ్యవ్యాకరణప్రమాణముఁ జెప్పుదురు.

రామాయణములో స్వ-స్థి-స్వా మొదలగునవి ౨-౩ వర్ణములు చేరి యేకాక్షరముగ నుచ్చారణము - ఊర్ణనాభము పరభాగము లొన్నిచోటులఁ దే - మే అనునేకాక్షరముగ నచ్చు హల్లులు వేఱుగ విభజన మగుచున్నది. ఇటుల సరిచూచిన వేదవర్ణములు లెక్కకు రామాయణవర్ణములు లెక్క సరిపోవుచున్నది.

వేదములలోని పదస్వరోచ్చారణము రామాయణశ్లోకములలో నుద్ధృతమైన వర్ణములు చేరినపదములేకిలి వ్యాకరణసూత్రానుసారముగ క-వ-ప వర్ణములకు గ-వ-బ-వస్థవేపభేదముచే మాఱుచున్నది.

మూలకానందవిరచితమూలకాక్షరవివేకాది ప్రధనప్రకాశమునందు షట్ప్రభేశ్వరసంవాదములో,

శ్లో. "వాగ్భవాంశ్చాక్రియాశక్తిః కళాబీజశ్చమాపజా।
అకారశ్చ-ఇకారశ్చ-ఉకారశ్చ-ఋకారకః।
ఌకారశ్చైన-ఏకారః తథైవైకారఏవచ।
ఏతే సప్తస్వరాఃప్రోక్తాః, తేషాముచ్చరణేచ్యతే।
ఏకమాత్రస్వరాజీవాఃప్రకృతేర్వికృతిస్వరాః।
అకారోచ్చన ఆకారః ఇకారేఈసముచ్చరన్।

ఉకారశ్చావగూఢకారం ఋకారబృూసముద్భవః ।
ఋకారశ్చాసముద్భూతిఏకారవిసముద్భవః ।
ఓకారశ్చాసముద్భూతిక్రమేణైవంసముద్భవాః ।
ఏతేస్యైనికలాఃప్రోక్తాఅకారాదిసవార్ణకాః ।
అకారాదివిసర్గాంతాఃఏతేస్యై ఘోషశక్తయాః ।
కలామాత్రాస్వజీవాఃప్రకృతేర్వికృతిస్వరాః ।

అను నిత్యాదిసూత్రములచే జూడఁగా నీ వ్యాకరణము మాత్రము వున్నది.

ఎట్లన:— వేదపదము. రామాయణమునందు

[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
అస్మాయుషు	అస్మయుషు
అగ్నిఃి	యజ్ఞ

సంఖ్య.	పదవిభాగము.	సర్గసంఖ్య.	శ్లోకసంఖ్య.	శ్రీమద్రామాయణశ్లోకి వివరణము. బాలకాండము ౫-వ సర్గము 3-వ శ్లోకము మొదలాయుధము.	౧ - పాదము	౨ - పాదము	౩ - పాదము	౪ - పాదము	సంకలిత పాదము.
౧	ఇక్ష్వా	౫	3	ఇక్ష్వాకూణామిదంక్షేత్రం రాజ్ఞాం వంశే మహాత్మనాం మహాయుత్పన్న మాఖ్యా నం రామాయణమితిప్రకటమ్.	౧-ఇ			౪-సా	ఇసా
౨	త్వా			ఇక్ష్వాకూణామిదంక్షే ...	౨-క్షే				క్షే
౩	ఊర్జే	౫	౧౧	సూతిమాగధసంబాధాం, శ్రీమతీ మతుల ప్రభాం ఉచ్చాట్టాలధ్వజవతీం శత ఘ్నీశతసంకులాం.			౧-ఊ ౨ జ		ఊజ
౪	[illegible]			ఉచ్చాట్టాలధ్వజవతీం ...			౪-తీ		తీ
౫	వ వ:	౯	3	బలవాన్నిహతామిత్రో, మిత్రవా న్వి తేంద్రియ:, ధనైశ్చ సంచయైశ్చాన్యై శ్శక్రసై శ్రవణోపమ:.	3-వా	3-వా ౪-యా:			వాయ: వా
౬			౧౧	నామృష్టభోజీనాదాతా, నాహృద్యగంధవినా మ్ర-గ్ధుల్, నాహ్రస్వకేశశ్మశ్రు నాపి స్థూలో నరస్తథా నాప్యనాహృతో.			౩-స్థా		స్థా

ఈప్రకారము చూడఁగా వేదమునందలి

ఇషే త్వా ఊర్జే త్వా, వాయవ స్థ ఉపాయవస్థ
దేవ వ సవితా ప్రతి అర్పయతు శ్రేష్ఠతమాయకర్మణే.

అనుమంత్రములు రామాయణమునందు

ఇషా తే ఉజతీ వాయవా స్తా ఉపయవస్తే దేవ వ సవితా అపయాతుశ్రేష్ఠత మాయ కర్మాణి యని యగుచున్నవి. ప్రతి యనునది యుపసర్గముకావున గ్రహింపఁ బడదయ్యె. ఇచ్చట ఇషే త్వా అనుమంత్రము 2-న సర్గమునందును, వాయవ అను నైదవమంత్రము 6-వసర్గమునందుండనేల? వెంట వెంట నేలయుండరాదు? అనునం దే హము కలుగవచ్చును. ఇషే త్వాఊర్జే త్వా మంత్రములకు వేదభాష్యము చొప్పునఁ గలయర్థము 6-న వర్గము 3-న శ్లోకమువఱకు సూచింపఁబడియున్నది. అట్టులే యా యామంత్రము లొక్కొ యర్థము ముగియఁగానే మఱియొక మంత్రార్థము ప్రారంభిం పఁబడును. ఇది కేవలవేదజ్ఞులకే సాధ్యమగుటచే నిది యింతతో విరమింపఁబడియె. గాయత్రియు నిట్టులకొంచెము మార్పఁబడియున్నది గదా. ఈప్రకారము ఋగ్యజు స్సామవేదము లనుద్ధరించి శ్రీమద్వాల్మీకులు మహామహోపాధ్యాయ శ్రీవేయ ప్రవరాన్విత వాఘూలగోత్ర ఆపస్తంబసూత్ర యజుశ్శాఖాధ్యాయి శ్రీరంగం కోవిల్‌కందాడై భాన మాచార్య, శ్రీరంగాచార్యులవారికుమారులు రంగాచార్యులవారు కొంతగ్రంథమును విశాఖపట్టణమునందలి యీర్సముద్రాక్షర శాలయందు శ్రీరామాయణవేదసమర్థన ప్రకాశిక యనుపేర ముద్రింపించియున్నారు. ధనములేమి నాగ్రంథమంతయు ముద్రింపఁబడలేదు. రామాయణము వేదముగనుటనే కొన్నిచోటుల నిరంతరాధ్య యసపరుఁడగువాల్మీకి వేదపరిభాషాపదములను, వేదసంజ్ఞలను బ్రయోగించెను. సహస్రసంవత్సరముపాసేత యనుప్రమాణము చొప్పునఁ గొన్నియెడల దినశబ్దపర్యా యముగ సంవత్సరశబ్దమును మాస్యాన్నైపత్యో యన్నట్లు పక్షపర్యాయముగ మాసశబ్ద మును బ్రయోగించియున్నాఁడు. ఇట్టిసంకేతములెల్లఁ నెఱిఁగి యర్థగ్రహణము సేయనివారు సందేహసముద్రమున మునుఁగుటే కాక సంప్రదాయజ్ఞులపరిహాసము నకుఁ బాత్రులగుదురు.

రామాయణము సాంఖ్యశాస్త్రము.

కాదిసవాదిసూత్రములచొప్పున నక్షరములకుఁ గలసంఖ్యలఁ ల్వ్ చూడ రామాయణమునఁ గొన్నిచిత్రములు కనఁబడుచున్నవి.

రా+మా=త్రి+శి=	2	రామాయణయుద్ధమున ముఖి	2
అనతారసంఖ్య	2	పురుషులసంఖ్య.	
రామాయణకాండసంఖ్య	2	(రామలక్ష్మణ హనుమద్విభీషణాదు	
యుద్ధదినసంఖ్య	2	రావణకుంభకర్ణేంద్రజిత్తులు . .)	

రాక్షసులలో ముఖ్యులు ముగ్గురనుటకు బాలకాండము ౪-వ సర్గమున కుంభ కర్ణస్యనిధనం మేఘనాద నిబర్హణం రావణస్య వినాశంచ యని మూఁడుపేర్లే చెప్పఁ బడినవి. పారాయణమునకు ముఖ్యముగ నియమితమైన సర్గములసంఖ్య ౭. వ్యాహృతులు ౭. ఈ యేడవసంఖ్య నుహిమ యద్భుతము.

ఇంతియకాక ''శ్లోకశతై'' యని వాల్మీకిచెప్పినట్లు బాలకాండము మొదటి సర్గము మొదటిశ్లోకమును జూడఁగా

౬ ౧ ర ౧ ౧ ం ౨ ౬ ౬.౧ ర ర ర ా ర ౨
త ప స్వా ధ్యా య ని ర తం త ప స్వీ వా గ్వి దాం వ రం
ం ౨ ా ౧ ౨ ౧ ౨ ౭ ర ౫ ౧ ౫ ం ౧ ౩ ర=౧౦౦
నా ర దం ప రి ప ప్ర చ్ఛ వా ల్మీ కి ర్మ ని పుం గ వమ్.

ఈ ౧౦౦ సంఖ్య ప్రథమసర్గ శ్లోకసంఖ్యగా నున్నది.

కం.తపమున స్వాధ్యాయంబున, నిపుణుని వాగ్విశ్వశ్రేణ్యు ♦ నిఖలమునిజనా
ధిపు నారదు సంప్రశ్నము, తపస్వి వాల్మీకి యిట్టు ♦ తమిఁగావించెన్.

ఈసభ్యమునకు ౧౯ం సంఖ్య వచ్చుచున్నది. ద్విత్వాక్షరము, నుభయసంఖ్య గణనీయము. ఈ ౧౯ం యనుసది ప్రథమసర్గమునకు సరియగు నాంధ్రసంక్షేప రామాయణమునందలి 'వాక్య' సంఖ్యకు సరిపోవుచున్నది.

రామాయణమునందలి సప్తసంఖ్యానియమము గ్రహించి వ్యాసభగవానులు నిజరచితగ్రంథమునకు 'జయ' మ్మని పేరు పెట్టెను. జయ=౧౮. భారతమునందుఁ బర్వములు ౧౮. ౧౮ దినముల యుద్ధము. ౧౮ మంది రణశూరులు. భగవద్గీత ౧౮ అధ్యాయములు వచ్చునట్లు సమర్థించియున్నారు మహాస్వలమార్గ మొక్కటియేకదా.

సీతారాములు వియోగములేక కూడియుండుట యయోధ్యాకాండమునందు మాత్రమే చెప్పఁబడినది. తక్కిన యన్నికాండములయందుఁ గొంతకాలమైనను వియోగము చెప్పఁబడియున్నది. కాఁబట్టి యీ రెండునామముల సంఖ్యలు కలుపఁగా

సీత = ౬౭
రాము = ౫౨
౧౧౯

అయోధ్య = ౧౧౯

అయోధ్యాకాండంబున సర్గములు ౧౧౯. కాండసర్గసంఖ్య యిట్లు నియమిత మయ్యెను. ఇట్టిచిత్రము లెన్నెన్ని కవి గ్రంథమున నిక్షేపించి యున్నాఁడో

గుణవర్ణనము.

ఇంతవఱకుఁ గనిమహిమ, కవిత్వమహిమ, కావ్యమహిమ లొంచెముగ నైన సూచింపఁబడెను గాని కావ్యమునందు వచ్చుపాత్రములగుణాగుణములు ఫలాఫల

ములు వివరించి న్యాయులకు నేమియు నైతిగామికి మిక్కిలి విచార మగుచున్నది. ఒక్కొక్కరి గుణాగుణములు వాదప్రతివాదములచేఁ జర్చించి ప్రమాణపూర్వకముగ న్యాయవలయు ననిన నది యొక్కగ్రంథ మయ్యెడిని. ముఖ్యముగఁ బురుషులయందు దశరథుఁడు, శ్రీరామలక్ష్మణభరతశత్రుఘ్నులు, సుగ్రీవుఁడు, హనుమంతుఁడు, రావణ కుంభకర్ణవిభీషణులు వీరియొక్కయు, స్త్రీలయందుఁ గౌసల్య, సుమిత్ర, కైకేయి, సీతాదేవి వీరియొక్కయు గుణాగుణములు చర్చింపవలసియుండును. దశరథు గుణ ములు విచారించునపు డతఁడు కామియు బహుభార్యుఁడు నై యొకభార్యయంగే యత్యంతానురాగము కలవాఁడై తక్కినభార్యల దుఃఖపెట్టుటయే కాక కామాంధ త్వముచేతఁ గొడుకులను గోడలిని గష్టపెట్టి తనప్రాణముమీఁదికిఁ దెచ్చుకొనిన విష యమును, రామునికిఁ దండ్రి యయ్యు రాము రామ యని యఱచుచుఁ జచ్చియు స్వర్గలోకమునకంటెఁ బైలోకములకుఁ బోఁజాలమియు లోనగునవి యాలోచింప వలయును. దశరథునిగుఱించి శ్రీరాముఁడు,

శ్లో. అర్థధర్మౌ పరిత్యజ్య, యః కామ మనువర్తతే
ఏవ మాపద్యతే క్షిప్రం, రాజా దశరథో యథా.

కం.సార్థక మగుధర్మంబును, నర్థంబును విడిచి కామ మనుసర్థించుఁ
వ్యర్థం డెవ్వం డాతఁ డ,నర్థంబులు దశరథుంబలెఁ ననుభోగింపఁ.అయో-గర్గ

అని చెప్పిననీతి యెంతసత్యమో చూడుఁడు.

శ్రీరాముఁడు సామాన్యధర్మంబులెల్ల నెట్లనుష్ఠించినది, కష్టకాలంబుల నెట్లు వర్తించినది, సుఖకాలంబుల నెట్లునడపుకొనినది, యెట్టిట్టివారియం దెట్టియభిప్రాయము గలవాఁడైనది, దానికిఁ గారణము [illegible] మేవిధముగ దాఁచినది, యెప్పుడెట్లుప్రక టించినది, యప్పటిసందర్భము [illegible], మాయామానుషనటన మెట్లుచేసినది యిత్యాదు లెన్నియో చర్చింపనలయును. గ్రంథము సాంతముగఁ జదువని కొందఱు కొన్నినిమయంబుల విరుద్ధాభిప్రాయము గలవా రగుచున్నారు. అది వారిలోపమేకాని రామునియందలి లోపముగాదు. రామాయణమునందలి లోపముగాదు. ఒక్క దృష్టాంతము. రాముఁ డేకదారవ్రతుఁడని రామాయణము చెప్పుచుండఁ గొందఱు బహుపత్నీకుఁ డని వాదించెదరు. వా రేకపత్నివ్రతమన జారుఁడుకాకుండుట యని ప్రసంగించెదరు. ఇది కొందఱిపాశ్చాత్యుల బ్రహ్మచర్యమునలె నున్నది. తాను బెండ్లి చేసికొనక పరభార్యలతో సంతుష్టిపడియుండెనని శంకముచేయుట బ్రహ్మచర్య మని వారల యభిప్రాయము.[1] అట్లయినచో

[1] Celibacy. "The Tin Trumpet gives the following definition —"Celibacy, a vow by which the priesthood in some countries swear to content themselves with the wives of other men." C. P. Brown's Dic. First Edition.

శ్లో. "నానీ తృరేవా రాష్ట్రీవా, మృషావాదీ నరఃక్వచిత్
కశ్చి న్నదుష్ట స్తత్రాసి, తృరదారరతో నరః బాల. 2-సర్గము.

కందుష్టులు వెలిచవిమరగిన, భ్రష్టులు లే రప్పరమున ♦ రాష్ట్రమునందున్
(వెలిచవి=జారత్వము) బా-3-3

అని చెప్పఁబడి యుండుటచే దశరథపరిపాలితరాజ్యమునందుఁ బ్రతిమనుష్యుఁడు నేక పత్నీకుఁ డనే కదా యర్థము. అటులైన నీక రామునం దేమివిశేష మని యాయన నేకపత్నీకుఁ డనిచెప్పుట?

శ్రీరాముఁడు బహుపత్నీకుఁడనిచెప్పఁ బూనినాహరించువాక్యము లెవ్వి యన.

(1) "రామస్యదయితాభార్యా" బా-౧౮ సి యని చెప్పుటచే సీతయంతటి ప్రియురాండ్రుకానిభార్యలు కొంద ఱున్నారని సూచింపఁబడుచున్నదని.

సమాధానము ఈవాక్యముచే నీయర్థము సాధింపఁబడఁజాలదు. ఏలన నచ్చోట్లోకమునం దే

శ్లో. తం వ్రజంతం ప్రియో భ్రాతా,లక్ష్మణోనుజగామ హ
స్నేహాద్వినయసంపన్న, స్సుమిత్రానందవర్ధనః
భ్రాతరం దయితో భ్రాతు, స్సౌభ్రాత్ర మనువర్ణయన్.

అనికలదు. ఈవాక్యము నాధారముచేసికొని భరతశత్రుఘ్నులు రామున కప్రియ భ్రాతలని చెప్పవలసి వచ్చును. అంతటినాహస మెవఁడు చేయును?

(2) శ్లో. హృష్టాఃఖలు భవిష్యంతి, రామస్య పరమాస్త్రీయః
అప్రహృష్టా భనిష్యంతి, స్నుషాస్తే భరతక్షయే. అయో-౮. స.

కం.సంతసమున రామస్త్రీసంతతి ద్రుల్లంగ భరతుఁడయమున మరిగో
సంతాపింపుగు నీస్నుష, లెంతోచింతింపు దీని ♦ కెయ్యది తెగువో.అయో-౮౯-౬౫

ఇచ్చట నీకోసం త్రనిచెప్పుటచే భరతునిభార్యలనియర్థమునియు నట్లో రామస్య పరమాస్త్రీయ యనిన రాముసిభార్య లని యర్థమనియుఁ జెప్పుదురు.

సమాధానము. లోఁబుత భరతునకుఁ బెక్కుమంది భార్యలు గలరా యని యాలో చింతము. అట్లుండిరేని యీవివాహము లెప్పుడు జరిగినవి? యెక్కడ జరిగినవి? దశరథుఁడు కొడుకులతోఁగూడ మిథిలయం దుండఁగనే యుధాజిత్తు భరతునిఁ బిలుచు కొనిపోవుటచే నచ్చెను. వివాహానంతరము దశరథునితోపాటయోధ్యకు వచ్చెను. తరువాతఁ గొన్నిదినము లుండి భరతశత్రుఘ్నులను బిలుచుకొని పోయెను. ఈలోపల నెవ్వరికి సురల వివాహములు జరుగలేదు గదా.

కేకయపురియం దుండఁగా భరతునికి వివాహ మైనదేమో యని చెప్పుటకు నాధారము లేదియు లేవు ఒకవేళ సట్లయి యుండినఁ దల్లిదండ్రులు గానిదే భరతుఁడు వివాహము చేసికొనియుండఁడా? జనకుఁడు సీత నీయఁ బూనినప్పుడు నాతండ్రి

యాజ్ఞ లేనిదే నేను వివాహము చేసికొన నని రాముఁడు నిరాకరించినట్లు భరతుఁడు నిరాకరించి యుండఁడా.

శ్లో. తతోఽహం తత్ర రామాయ, పిత్రా సత్యాభిసంధినా
నిశ్చితా దాతు ముష్యన్యై, జలభాజన ముత్తమమ్
దీయమానాం నతు తదా, ప్రతిజగ్రాహ రాఘవః
అవిజ్ఞాయపితు శ్చింత, మయోధ్యాధిపతేః ప్రభోః. అయో-౧౧౮ స.

ఉ. అంతట సత్యవాది జన∗శాసనినాథుఁడు నన్ను రామభూ
శాంతున కీయ సిద్ధపడఁ∗ గైకొనఁ డయ్యెను దండ్రియిష్టమా
వంత నెఱుంగగామి..... అయో-౩౫౮ ర. ప.

పెండ్లియే చేసికొనియుండినయెడలఁ బ్రభుదర్శనంబునఁ భరతుఁడు కైక తోఁ బ్రస్తావించియుండఁడా? పెండ్లిచేసికొనెనని యే యందము. ఎవరిపిల్లను? మేన మామయింట నుండువాఁ డాయనకూఁతునే కదా చేసికొని యుండవలయును. ప్రతి పక్షు లీకష్టము నాలోచింపక యుద్ధాజిత్తుదుహితల శ్రీరాముఁడు పెండ్లిచేసికొనెనని యది తమనాదమునకనుకూలమని దొర్వాసరామాయణమందలి

శ్లో. భూ నీళా విమలా ఖ్యానా, శ్చాష్టావింశాధికంశతమ్
సర్వాభరణసంపన్నా, స్సుముధ్యా రామమోహితాః
కోసలో భానుమంతశ్చ, మాగధ శ్చిత్రభూషణః
యుధాజి త్కేకయాధీశః, కాశినాథః ప్రతర్దనః
పృథక్ షోడశసంఖ్యాకా, దుహితృణాం పుణ్యలక్షణాఁ
తాసాం సంభవవేళాయాం, రాఘవార్థే నిమంత్రితాః
రాఘవాయ దదుశ్శీఘ్ర, మ్చుభలగ్నే గ్నిసాక్షికమ్.

యీవాక్యముల నుదాహరించుచున్నారు. ఈరాముఁ డేరాముఁడో కాని వాల్మీకి వర్ణించిన శ్రీరాముఁడు కాఁడు. వాల్మీకియొక్కఁడే యథార్థచరితము వర్ణించినవాఁడు. తక్కినవారు రామునిపరత్వమును వర్ణించిసవాఁ రే. కావున భరతునకుఁ బెక్కుఁడు భార్య లుండుట కల్ల, రాముఁ కుండుట యంతకుమున్న దబ్బఱ. అట్లయినచోఁ బై శ్లోకమున కర్థ మే మన,

శ్లో. లక్ష్మణోఽపి మహేష్వాసో, రామం సర్వాత్మనాగతః
శత్రుఘ్న శ్చాపి భరతం, కాకుత్థ్సం లక్ష్మణో యథా. అయో. ౮ స.

కం.రామునిఁ ద్రికరణశుద్ధిగ, సౌమిత్రి భజించు చుండు∗ సంతత మతివా!
రామని లక్ష్మణుకీర్తిని, సామంబునఁ గొలుచు భరతు∗ శత్రుఘ్నుండున్.

అని మంథరయే రామలక్ష్మణు లొకయుద్ది యని, భరతశత్రుఘ్నుల్ను లొకయుద్ది యని యేర్పఱిచి చెప్పుటచే నీకోడండ్రనఁగా భరతశత్రుఘ్నులభార్యలొండె వారిపరిచారిక లొండె. రామునియొక్క యుత్తమస్త్రీ లన రామలక్ష్మణులభార్యలొండె వారి పరిచారిక లొండె నని యర్థము. మంథర కైకకుఁ గలుగు హీనదశకన్నఁ దనకుఁ గలుగఁబోవు హీనదశకే యెక్కువపరితాపపడినట్లు దాని వాక్యములవలననే స్పష్టపడుచున్నది. పరిచారికలను బరమస్త్రీ లని చెప్పవచ్చునా? యనిన

శ్లో. భుజైఃపరమనారీణా, మభిమృష్ట మనేకధా. యుద్ధ. ౧౨ స.

సీ. పరమనారీజన॥కరములచేఁ బెక్కు, బడులను నల్దిడఁ॥బడినదాని (రామునిహస్తము)

ఇక్కడ నలుగిడునట్టియు, నలంకరించునట్టియుఁ బరిచారికలను బరమనారు లని వాల్మీకియే చెప్పెను.

శ్లో. యస్సుఖే ష్వపధానేషు, శేతే చందనరూషితః
వీజ్యమానో మహాస్త్రీభిః, స్త్రీభి ర్మను సుతోత్తమః
స నూనం క్వచిదేవాద్య, పృథుమూల ముపాశ్రితః
కామంవా యదివాఽశ్నాన, యుపధాయ శయిష్యతే. అయో. ౪౨ స.

ఉ. హాయి నలంది గంధము మ॥హార్హల్లు చేడెలు వీచు చుండ ది
వ్యాయతతల్పమందు సుఖ॥మై శయనించెడినాతనూభవుం
డేయెడ వృక్షమూలమున ॥ నేగతిఁ దా దెసమాలి కట్టెయో
చేయియొ తాయొ దిండుగను॥జేసి ధరం బడియుండువాఁడొకో?

ఇది దశరథు వాక్యము ఇందును వింజామరలువీచువా రుత్తమస్త్రీ లనియే చెప్పఁబడెను. రాజులకు స్త్రీలే యలంకారాదికృత్యములన్నియుఁ జేయుట యాచారము. రావణసధానంతరమున విభీషణుఁడు శ్రీరాముతో,

శ్లో. స్నానాని చాంగరాగాణి, వస్త్రా ణ్యాభరణానిచ
చందనానిచ దివ్యాని, మాల్యాని వివిధానిచ
అలంకార విద శ్చేమా, నార్యః పస్పనిభేక్షణాః
ఉపస్థితా స్త్వాం విధివ, త్స్నాపయిష్యంతి రాఘున. యుద్ధ. ౧౨౪.

ఉ. ఘమ్మనుదివ్యతీర్థములు ॥ కమ్రతరమ్ములేలియంగరా
గమ్ములు స్థాసకమ్ములు ని॥గారపుఁ గ్రొత్తపసిండిపట్టువ
స్త్రమ్ములు సొమ్ములుఁ మలయ॥జమ్ములు దైవతనృక్షపుష్పనూ
ల్యమ్ములు సిద్ధమైనయవి ॥ యంబుజపత్రవిశాలలోచనా.
కం.వివిధాలంకారకళా,నువిదిత లీపద్మముఖులు ॥ సుఖముగ నీకా
ప్లవమొనరింతురు నాపై,దవిలినగురుకరుణ నమ్ర॥తముఁ జూవఁ గదే?

అని చెప్పెను. ఇచ్చటను బద్ధనిభేక్షణలు స్త్రీ లని చెప్పుటచేఁ బద్ధనీజాతిస్త్రీ లనియర్థము ఇట్టివి యింకను గలవు. ఈవాక్యములవలన రామునిపరిచారిక లాఁడపాప లనఁబడు కొలఁదివారు కారనియు నుత్తమకులజ లనియు రాముని పరిచారికలును సంతసంబునఁ బ్రశ్నలుచుండ నీకోడఁబ్రు మూల్గుచుండుటచేనియు నర్థముగ్రహింపవలయును.

(3) శ్లో. పితుర్నిదేశం నియమేన కృత్వా, వనా న్నివృత్తశ్చరితవ్రతశ్చ
స్త్రీభిస్తు మన్యే విపులేక్షణాభి, స్సర్వం రంస్యసే వితభయఃకృతార్థః.
సుం - 37 స.

చం జనకునియాజ్ఞ నొప్పునఁ బ్రశస్తగతిన్ వనవాసదీక్షఁ దీ
ర్చి నగర మేగి ధాత్రి కభిషేకముఁ గైకొనుచుం గృతార్థతన్
జనవున వారిజాతదళచారువిశాలవిలోచనాళితో
నెనయిక భీతిలేక రమియించెద వంచుఁ దలంతు సున్నతా. సుందర-230 ప.

అనునీసీతావాక్యములవలన రామునకుఁ బెక్కురుభార్యలు గల రని.

సమాధానము. ఇది తనయనంతరము రాముఁడు మరల వివాహముచేసికొను ననుసభి ప్రాయముచేఁ జెప్పఁబడినది భవిష్యత్తును గుఱించినయీవాక్యము భూతమునం దన్వ యింపదు. ఇది తమయనంతరము తమసొమ్ములెవరు పెట్టుకొందురో? తమచీరలెవరు కట్టుకొందురో? తమభర్తలతోనెవరు రమింతురో? యని దుఃఖించు స్త్రీలస్వభావమును దెలుపఁ జెప్పఁబడినది. పారిజాతాపహరణమున సత్యభామావాక్యములఁ జదువుఁడు. అయోధ్యాకాండంబున రాముఁడు చిత్రకూటంబునఁ దన్ను దగ్గింప వచ్చినభరతు నిఁ గుశలప్రశ్న మడుగుటయందు

శ్లో. కచ్చి త్తే సఫలా దారా

యని యడుగుటచే బహువచన ప్రయోగకారణమున భరతునకుఁ బెక్కురుభార్య లున్నట్లు లగ్నముకాదా యందురేమో యట్లు కానేరదు. దారా యనునది నిత్య బహువచనాంతము. ఏకస్య క్తివిషయమునఁ బ్రయోగించినను దారా యనిసంస్కృత ముల బహువచనరూపమే ప్రయోగింపఁబడుటయును. ఈయొకశబ్దమే కాదు. ఇట్టిశబ్ద మేదైన సరియ ఈప్రయోగములఁ జూడుఁడు.

i ఇమే నో గృహాఃతద్వానత్ ప్రవిశామి ము. రా.

ii స్వప్రాణేశ్వరనగ్నవార్త్యకటకాతీక్ష్ణగ్రహాయోత్సుకం
పాథోదం నిజకేళిసాధశిఖరా దారుహ్య యత్కాంచనీ
సౌధప్రస్థరసో విమానకలితవ్యోమానవీవాభవ
దన్నప్రాసనిమేషమబ్ధరసాయాంతీరసాదధ్వని. నైష.

ఇంతయేల? ఈవిషయమై రామాయణమున నెక్కడ స్పష్టముగఁ జెప్పఁబడ లేదా యందులేని యీవాక్యములఁ గనుఁడు.

(1) శ్లో. మంగళై రుపసంపన్నో, వనవాసా దిహాగతః
వధ్వాచ మను నిశ్యం త్వం, కామాత్ సంవర్ధయాహి భో. అయో-౩౫ స.

తెనుఁగున ౭౫౨-వ పద్యముఁ జూడుఁడు.

ఇందుఁ గానల్య తనకొక్క తెయే కోడ లని యేకవచనప్రయోగముచేఁ దెలిపెను

(2) కల్యాణై రుచితం యత్త, త్పరిమ్లా క్షం మయైవ తు
క్రవ్యాద్భై ర్భక్షణం తే, నూనం విపరికృష్యతే. యుద్ధ - ౩౨ సర్గ.

తే. సారఘనసారసమ్మిశ్ర చందనముల
నవ్యభూషణముల నొప్పి నాయొక్క
యంకపాళి సుఖంచు మే నయ్యొ కంక
గృధ్రములపాలఁబడియెనా నృపతనంప యుద్ధ-౬౨౯.

ఇందు 'మయ్యొ' అని సీతాదేవి రామునిఁ గోరఁగలించుకొనునది తానొక్క తెయే యని చెప్పుచున్నది.

(౩) శ్లో. నఖల్వ్వేద్యైన సౌమిత్రే, జీవితం జాహ్నవీజలే
త్యజేయం రాజసంశ్రేష్ఠ, భర్తృస్నేహ పరిహాస్యతే. ఉత్తర - ౪౮ స.

రాజసంశ్రేష్ఠ=రాజసంతానః - పరిహాస్యతే=విచ్ఛిద్యేత-మయిగర్భస్యవిద్యమానత్వాదితి శేష యని వ్యాఖ్యాతలు.

కం.నామగనిరాజసంశము, భూమిపయిఁ ఛిన్న మగుచుఁ బోవదయేనిఁ
సౌమిత్రి జాహ్నవిలో, నామేను త్యజింపకుందు నాయాత్రుటిలోన్. ఉత్త-౬౬.

లక్ష్మణుఁడు సీతాదేవిని గంగాతీరమున రామాజ్ఞచొప్పున విడిచినప్పు డామె చెప్పిన వాక్యము. రామునకుఁ బెక్కురుభార్య లుండినను రాముఁడు మఱియొక వివాహముచేసికొను ననిదైన ధైర్యముండినను సీతాదేవి యిట్లు చెప్పుటకుఁ గారణము లేదు.

(4) శ్లో. కాంచనీం మమమూర్తిం చ, దీక్షాయాంజ్ఞాంశ్చ కర్తృణి
అగ్రతో భరతఃకృత్వా, గచ్ఛత్వేమహాయశాః. ఉత్తర-౬౧ స.

అనురామునివాక్యములన బంగారుబొమ్మను భార్యాప్రతినిధిగా నుంచుకొని రాముఁ డశ్వమేధము సలిపినట్లు తెలిసెసిని. ఇంతభార్యలున్న నిటుచేయ నేల?

(5) శ్లో. న సీతాయాః పరాం భార్యాం, నవ్రే స రఘునందనః
యజ్ఞేయజ్ఞేచ పత్న్యర్థం, జానకీ కాంచనీ భవత్. ఉత్త-౬౬ స.

కం జానకిని గాక వేఱొక, మానవతి నరింపఁ డయ్యె ♦ మహితవ్రతుఁ డ
న్యూనంబుగఁ గార్తస్వర, జానకియే భార్యజన్న♦జన్నమునందున్. ఉత్త-౧౫౭౮.

అనువాల్మీకివాక్యము పూర్వపక్షవాదము నిర్మూలించు చున్నది.

(౬) ఉత్తరరామాయణంబునఁ బ్రభుశాపమునఁబడిన నిష్ణువు భార్యావియోగ మనుభవింప రాముఁడైపుట్టిన ట్లున్నది కదా. భార్యలు పెక్కురుందురేని యాశాప మెట్లు రాముఁ డనుభవించినటు లగు?

ఇట్టులే వాలివధవిషయమున రామునిగుణము దోషసహితమని కొంద ఱభి ప్రాయపడినను. ఈవిషయమై నాకుఁ దోచిన సమాధానము వ్రాసెదను. రాముఁడు బుద్ధిమంతుఁడగుక్షత్రియుఁడు. దీని నెవ్వరుఁ గాదన రని నమ్మెద. ఇట్టిరామునకుఁ దొలుతఁ గబంధుఁడు సుగ్రీవునితో స్నేహము చేయు మనియు, నతనికిఁ దెలియని స్థలము లోకమున లేదనియు, నతఁడు వానరులను బంపి నీభార్యయునికిఁ దెలిసికొనఁ గలుగు నని చెప్పి స్నేహము కుదురునా యనుసందేహము పోవ నతఁడు నీవలెఁ గష్ట దశయం దున్నాఁడు, సమానదశయం దుండువారికి స్నేహము కుదురును గావున నీ కతనితో స్నేహము కుదురు నని చెప్పెను (ఆర. ౭౩-వ సర్గము ౧౩౭౬-వ పద్యము మొదలు) ఆమాటయందు నస్తుక ముంచి రామలక్ష్మణులు సుగ్రీవుతోఁ జెలిమిఁ జేయఁ బంపాతీరముఁ జేరిరి రాముఁడు లక్ష్మణుని సుగ్రీవునిమిత్తమై పొమ్మనుచుండు సమయము లోనే సుగ్రీవునిచేఁ బంపఁబడినహనుమంతుఁడు వచ్చి సుగ్రీవునివృత్తాంతముఁ దెలిపి వారిని సుగ్రీవుకొద్దకు నెత్తికొని పోయెను. అచ్చట రాముఁడే సుగ్రీవుశరణుఁ జొచ్చెను. అగ్నిసాక్షిగాఁ జేతిలోఁ జేయి వైచి రామసుగ్రీవులు మిత్రులైరి. అప్పుడు రాముఁడు సుగ్రీవుతో

శ్లో. ఉపకారఫలంమిత్రం, విదితం మే మహాకపే
వాలినం తం వధిష్యామి, తవభార్యాపహారిణమ్.

అనిప్రమాణముచేసెను. దీనినే,

శ్లో. ఉపకారఫలంమిత్ర, మపకారోరిలక్షణమ్
అద్యైవ తం హనిష్యామి, తవభార్యాపహారిణమ్.

అని రెండుమూఁడు మారులు చెప్పెను. దీనివలన వాలిని గుఱించి రాముఁడు మన స్సులో ననుకొన్నవి రెండు, (1) మిత్రునకుఁదోడ్పడి వాలినిజంపుట, (2) వాలిం జంపుటకుఁ గారణము సుగ్రీవుభార్య నతఁ డపహరించుట. ఇట్లు స్నేహము కుదిరిన పిమ్మట సుగ్రీవుఁడు వాలిబలపరాక్రమములఁ దెలుపుకథలను జెప్ప నారంభించెను. ఆ చెప్పుటలో

శ్లో. తమేవ ముక్తా సంక్రుద్ధో, మాలా ముత్తిష్ఠ కాంచనీమ్
పిత్రాదత్తం మహేంద్రేణ, యుద్ధాయ వ్యవతిష్ఠత. కి ౧౧

యని వాలి యింద్రునిచే దత్తమైన కాంచనమాలను ధరించి దుందుభిమీఁదికి యుద్ధ మునకుఁ బోయెనని చెప్పెను. ఈ కాంచనమాలికనిమయమై యెచ్చటఁ జెప్పఁబడిన నేమిగఁజెప్పఁబడినదో పాఠకులు హెచ్చరికతోఁ బరించి దానిమహిమ నెఱుంగనల యును. బలవంతులతో యుద్ధముతటస్థించినపుడంతయు వాలి దానినిధరించియే పోవు చుండెను. దానిగుణ మేమన: ఎదుటివానిబలము నాకర్షించి తన్నుధరించినవాని బల మును గాపాడుశక్తి దానియం దుండె నని గుణవర్ణనమువలనను వాలి కట్టివరముగల దనుప్రతీతిచేతను దెలియ నయ్యెఁడి. కావునఁనే వాలి దానిని సుగ్రీవుని కిచ్చునపుడు,

శ్లో. ఇమాంచ మాలా మాధత్స్వ, దివ్యాం సుగ్రీవ! కాంచనీమ్
ఉదారా శ్రీస్థితా హ్యస్యాం, సంప్రజహ్యా స్మృతే మయి. ౨౩ స.

సుగ్రీవా! దేవవస్తమైన యీకాంచనమాల గ్రహింపుము. నేను మరణించి నంతట నిది నిస్సారమై జయలక్ష్మినిచ్చుశక్తి పోయినదగునని చెప్పెను. ఈ మాలిక వలననే వాలి రాముని బాణముచేఁ గ్రిందఁబడియుఁ జావకుండెను.

శ్లో. భూమౌ నిపతితస్యాపి, తస్య దేహం మహాత్మనః
న శ్రీర్జహాతి సప్రాణా, న తేజో నపరాక్రమః
శక్రదత్తా వరా మాలా, కాంచనీ వజ్రభూషితా
దధార హరిముఖ్యస్య, ప్రాణాం స్తేజశ్రియం చ న
సత్యామాలయా వీరో, హైమయా హరియూథపః
సంధ్యానుగతపర్యంతః, పయోధరఇవా భవత్. ౧౭ స.

అని మాలాప్రభావముచేతనే వాలికిఁ బ్రాణముగాని కాంతిగాని పోకుండె నని చెప్పఁబడి యున్నది. కాకున్న రామబాణము దగిలి ప్రాణముతో నుండినవాఁడు వాలిగాక మఱెవ్వరు? లక్ష్మణుఁడు తన్నుఁ జంపునేమో యని భయపడి సుగ్రీవుఁడు దీని ధరించి లక్ష్మణు నెదుటికి వచ్చి యతఁడు శాంతుఁడైనకారణముచే యుద్ధప్రసక్తి లేమి నీమాలికను దీసివైచె నని తెలియవచ్చెఁడి.

శ్లో. తస్మిన్పతిగృహీతేతు, వాక్యే హరిగణేశ్వరః
లక్ష్మణా త్సుమహాత్రాసం, వస్త్రం క్లిన్నమివాత్యజత్
తతః కంఠగతం మాల్యం, చిత్రం బహుగుణం మహత్
చిచ్ఛేద విమద శ్చాసీ, త్సుగ్రీవో వానరేశ్వరః. ౩౬. స.

ఇంతియ కాక యుద్ధకాండమున ౨౦-వ సర్గమునందు శుకుఁడు రావణునకు సుగ్రీవునఁ జూపి

శ్లో. యస్యైషా కాంచనీమాలా, శోభతే శతపుష్కరా
కాంతా దేవమనుష్యాణాం, యస్యాం లక్ష్మీ ప్రతిష్ఠితా
ఏతాంచ మాలాం తారాంచ, కపిరాజ్యంచ శాశ్వతమ్
సుగ్రీవో వాలినం హత్వా, రామేణ ప్రతిపాదిత.

యనిచెప్పెను. ఇట్టులే యిఁకఁ గొని [illegible] గలవు. ఇవన్నియుఁ జక్కఁగ నాలోచించిన నిది యొక్కగొప్పప్రభావము [illegible] యని స్పష్టపడఁ గలదు. సుగ్రీవుఁడు వాలిమాలికగుటించి చెప్పఁగనే రాముఁడు దానిగుణము గ్రహించి దానికిఁ బ్రతివిధాన మాలోచించుకొని యుండెను. ఈప్రకారము వాలింబంపుటకుఁ గారణము, సదుపాయము నాలోచించుకొనినవాఁడై తొలిసారి యుద్ధమునకై సుగ్రీవుని తోఁగూఁడఁ బోయెను. కాని వాలి యప్పుడు మాలికధరించి రాలేదు. ఆకారణంబున వాలిసుగ్రీవులకు భేదమును రాముఁడు కనిపెట్టలేఁ డయ్యెను. వాలి రెండవసారి మాలధరించి వచ్చినట్లు స్పష్టముగఁ జెప్పఁబడినది.

శ్లో. సుగ్రీవోపి తతముద్దిశ్య, వాలినం హేమమాలినమ్
నిష్పత్తముష్టిం సముద్యమ్య, సంరబ్ధతరమాగతః. ౧౬ స

రామున కీమాలికనధఃకరించు శక్తి లేదాయెనా యని యిచ్చట నొకసందేహము కలుగనచ్చును. రాముఁడు కేవలమనుష్యుఁడని యుంచితిరా యింద్రవస్త్రమై సుహోనుహిమంగలదాని సత్కరించు రామునకు శక్తిలేదనియే చెప్పవలెను (Mesmeric amulet ను దిరస్కరింప నెవ్వఁడు శక్తుఁడు). రాముఁడు భగవంతుఁ డని యంటిరా బ్రహ్మవాక్యమును బరిపాలింప నింద్రజిత్తుమాయకు లోపడవలసివచ్చినట్లును, యముఁడు రావణునిపై యనువండమును బ్రయోగింపనట్లు నొకదేవత యిచ్చినవరమును మఱియొకదేవత కాపాడవలయును గనుక నింద్రుఁడిచ్చినదానిని రాముఁడు వ్యర్థపఱుపరాదు. ఈకారణములచే రాముఁడు దానియెదుటికిఁ బోఁ డయ్యెను.

వాలికిఁ దన్నేకారణముతో రాముఁడు చంపనుద్దేశించినది తెలియదు. కావునసే తారతో ధర్మాత్ముఁడగురాముఁడు నన్నేలచంపు ననిచెప్పి యుద్ధమునకు వచ్చెను. ఈకారణముచేతనే రాముని నిందించెను.

ఇప్పుడు రాముఁడు వాలికిఁ జెప్పినసమాధానమును జూతము.

నీ నీవు పాలించుస్థానీశ్వరాధీనుఁ, డైనట్టివాకు ద్రోహమా ♦ వగుచు గాఁడె?
సుస్థశిక్షణమును ♦ శిష్టరక్షణమును, భూనిపీఠునకు నెందు ♦ విధియ కాఁడె?
యనుజనిభార్యగృ♦హము లాదిగొని వానిఁ, గిట్టువస్త్రముతోడ ♦ నెట్టలేదె?
తనుముట్టుగాఁ జూచు ♦ వనిలినవానికి, శిక్ష వధింపదు ♦ చెప్పఁబడదె?

ఆ. యతనితోడ నేను ♦ నగ్నిసాక్షికముగ
జెలిమిఁ జేసి హితము ♦ సేయుటకును
బ్రతిన సేయ లేదె? ♦ పల్కి- బొంకఁగఁ జన్నె?,
యే దుసత్య మిందు ♦ నెఱుఁగఁ జెపుమ?

కం.సన్నుతధర్మోపేతము, లిన్నిమహాకారణముల ♦ వృత్రచరేంద్రా!
నిన్ను వధించుఁ ధర్మం, బన్నెఱిఁ దలపోయుమా మ♦హాబలశాలీ!

అని వాలి వధ్యుఁ డనుట సిద్ధాంతీకరించెను.

ఇట్లు వాలి వధ్యుఁడే యైనచో వాలిని జంపుమార్గ మెయ్యది యని యాలో చింపవలయును. ఒకఁడు వధ్యుఁడే యైనపుడు వాని నెట్లుచంపిన నేమి? చాటుగ నుంచి చంపుట రామునంతటివానికిఁ దగ దని తలంతమా యన

(1) మాలికాస్వభావ మొకటి యాలోచింపవలయును. అది యటుండ

(2) వాలి రామలక్ష్మణులను సచివయుక్తుం డగునుగ్రీవునిఁ జూచి భ యపడి కిష్కింధలోనికిఁ బరువెత్తె ననుకొందము. తరువాత జరుగవలసిన దేమి? సుగ్రీవా దులకుఁ గిష్కింధలోనికిఁ బోవ ధైర్యము చాలదు. రాముఁడో

శ్లో. చతుర్దశేనమా స్సాస్మ్య, గ్రామంవా యదివా పురమ్
స ప్రవేక్ష్యామి హనుమ, పితుర్నిర్దేశపాలకః. 93 స.

చం జలకునియాజ్ఞఁజేసి చొరఁ♦జాలను బట్టము నేని పల్లెనేఁ
హనుమ! చతుర్దశాబ్దములు..... కిష్కిం. ఉఉశ్రీ.

యని చెప్పినట్లు కిష్కింధలోనికిఁ బోవ నుండుపమగు. అప్పుడు ఱెండు సంవత్సరములు దాటువఱకు రాముఁడు ఋశ్యమూకపర్వతము నుండఁబడిన వాఁడే కదా. తరువాత మాత్రము వాలి దొరకు నని యేమి నిశ్చయము. వానినెంటఁ బడుగెట్టుకు రాము నకు సాధ్యపడునా? అట్లు కాదేని

(3) రామునిఁ జూడఁగానే వాలి యతని శరణుఁ జొచ్చె నంచము

శ్లో. మిత్రభావేన సంప్రాప్తం, నత్యజేయం కథంచన
దోషో యద్యపి తస్యస్యా, త్సతా మేత దగర్హ్యమ్.

తే. మైత్రి భావించి తాన సం♦ప్రాప్తుఁ డైన, వాని నెఱుఁగలేని చేవీడు♦వాఁడఁ గాను
వానియెడ నుండె నేని నే♦వేనిదోష, మద్ది గర్హ్యంబు గాదు స♦దాసుమతుకు.

శ్లో. సకృదేవ ప్రపన్నాయ, తవాస్మీతిచ యాచతే
అభయం సర్వభూతేభ్యో, దదా మ్యేతద్వ్రతం మమ.

కం.నీవాఁ డని యొకపరియే, నేవాఁడే శరణు వేఁడె ♦ నేని సకలభూ
తావళి నభయంబును నే, వావిఘటియింతు నిదియ ♦ వ్రత మగునాకున్.౩౮౫
అనువ్రతము గలరామునికిఁ గర్తవ్య మెట్టి?

వధ్యుని రక్షించి, మిత్రునకు ద్రోహముఁ జేసి, యసత్యవాది గావలయునా?

(4) వాలి రామునితో వివోధించి రావణుప్రక్కనఁ దనసైన్యముతోఁ బోయి చేరు ననుకొందము. రావణునకు వాలికి నగ్నిసాక్షికమైత్రి గలదు. అప్పుడు సైన్య హీనుఁ డైనసుగ్రీవుఁ డేమిచేయఁగలఁడు? రామునికార్యముగతి యేమి?

వాలి క్రోతి. ఇది వాలి యనుశబ్దమే తెలుపుచున్నది. క్రోతి యనిన నిప్పుడు మనము చూచుక్రోతి గాదు. వాలముగల యొకజాతి మనుష్యుఁడు. ఈజాతి వా రిప్పటికిని గొందఱున్నట్లు తెలియవచ్చెడి. ౧౯౦౮-వ సంవత్సరము సెప్టంబరు 3-వ తేది హిందూపత్రికయందు,

"A German traveller claims to have discovered in the forests of Borneo a people who still wear the tail of our primitive ancestors. He does not write from hearsay; he has seen the tail. It belonged to a child about six years old, sprung form the tribe of Poenans. As no body could speak the pœnan tongue the youngster could not be questioned; but there was his tail sure enough, not very long, but flexible, hairless and about the thickness of one's little finger. The Pœnans are reported to be very simple honest folk, with a child-like system of barter. They deposit in public places the goods they wish to exchange, and a few days later they find there the equivalent they desire. No body dreams of stealing. This is almost as remarkable as the vestige of the ancestral tail."

దీనివలన వాలిలోనగువా రిట్టిజాతివారనియు, నాకారముచే వీరు మనుష్యులలోఁ జేర్పఁబడక క్రోతులలోఁ జేర్పఁబడి రనియుఁ దెలియునది. తోకలేనిక్రోతులను మనుష్యు లని చెప్పముగదా? కావున వాలిని (వాలిచెప్పుకొన్నట్లు) రాముఁడు మృగమనుటయం దేమితప్పు? ఇంతకునావాసమును దెచ్చినవాఁడు వాలియే కాని రాముఁడు కాదు కదా. మృగమును సిష్కారణముగానే హత్తియుఁడు నానావిధములఁ జంపవచ్చును ఇంక వధ్యుఁడుగా నుండినపుడు మఱుఁగున నుండిచంపిన దోషమా? కావున "ఇంగితజ్ఞాశ్చకోసలాఃi" యనువిధమగల రాముఁడు ధర్మమార్గమును విడువక తనకార్యమును మిత్రకార్యమును సాధించెనని తెలియునది. "రామో విగ్రహవాన్ధర్మ" యనఁబడినరాముఁడా యధర్మమునకుఁ బొల్పడును? అటులైనచో,

శ్లో. ధర్మాత్మా సత్యసంధశ్చ, రామో దాశరథి ర్యది
పౌరుషే చాప్రతిద్వంద్వ, శ్శ్రేయో దద్యా జ్జగత్పతే

తే. సారథర్తాతుఁడును సత్యసంధుఁ డైన
రామచంద్రుండు దశరథరాజసుతుఁడు
పౌరుషమునను నప్రతిద్వంద్వుఁ డైన
శరమ! యీరావణాత్మజు సంహరింపు.

అనునది యెట్లుసార్థకమగును? ఇది రామాయణమునకు మూలమంత్ర మెట్లగు?

వాలితో శ్రీరాముఁడు "భరతస్తుమహీపాలో, వయంత్వాదేశవర్తిన" ఁ-ఁగ నయసిచెప్పినమాట సమయోచితముగఁగల్పింపఁబడినదనియు నయోధ్యాకాండంబునఁ జెప్పఁబడ లేదనియుఁ గొందఱు తలంచెదరు. అట్టివారు రామునకు మానులకు జరిగిన సంవాదభాగము (ఆరణ్యకాండమున) చదువుఁడు కాక రాముఁడు భరునితోఁ జెప్పిన

శ్లో. పాప మాచరతాం ఘోరం, లోక స్యా ప్రియ మిచ్ఛతామ్
అహ మాపాదితో రాజ్ఞా, ప్రాణా హంతుం నిశాచర. ఆ ర్ఁ.

ఆ. పాప మాచరించుపాపాత్ములకు భువనాహితార్థులైన యట్టిఖలులు
సంహరించుటకును జనినాఁడుచే నాజ్ఞఁ బొందివచ్చినాఁడఁ గొలసుదీసి.

యనువాక్యమును గూడ స్మరించునది.

వాలిసుగ్రీవులు వైరులై యుండ సుగ్రీవునిమాటనే సమ్మతియెవ్వరిని విచారింపక ప్రతివాది నమఁగిక వాలిని రాముఁడు చంపుట న్యాయమా? యని కొందఱు సందేహింతురు. తనభార్యను వాలి హరించినాఁడని సుగ్రీవుఁడు చెప్పుటకు ముందే "నానృతం వక్ష్యతే వీరో, హనుమాఁ మారుతాత్మజ" యని నిశ్చయము సంపాదించుకొనిన హనుమ "సహిరాజ్యాత్పరిభ్రష్టఃకృతశ్చైవ వాలినా, హృతదారో వనే త్యక్తోభ్రాత్రా విసికృతోభృశ" మ్మనిచెప్పెను.

శ్రీరాముఁడు సంధ్యావందనము, దేవతార్చనము, విగ్రహారాధనము, వ్రతానుష్ఠానము లోనగు నిత్యనైమిత్తికకర్మములన్నియు శ్రద్ధతోఁ జేయుచుండినవాఁడు. ఉద్దేశింపఁబడినపట్టాభిషేకదినమునకు ముందటిరాత్రి వ్రత మనునెపమున నాహారము గొనఁడయ్యె. పట్టాభిషేకదినమున సాయంతనమునఁ దపస్సాతీరముఁ జేరి స్నాత్వోపవాస మని జలపానముఁ జేసి యూరకుండెఁ.

శ్లో. అద్భిరేవతుసౌమిత్రే, వత్స్యా మద్యనిశా మిమామ్
ఏతద్ధి రోచతే మహ్యం, వన్యేపి వివిధే సతి. ఆ. రఁ. స.

మూఁడవనాఁడంతయుఁ బయనించి సంధ్యాకాలమునకు గంగాతీరముఁ జేరి తీర్థోపవాస మని గంగాజలముఁ గ్రోలి పరుండెను. తాను స్వయముగఁ దనయింటి

లోని విష్ణ్వాయతనంబున లక్ష్మీనారాయణులం బూజించుటకాక దైనభక్తిచే బట్టసము లోసి దేవాలయములు కప్రనక్షణముగ నైనం బోయినవాఁడు కాఁడు.

భూమిమీఁద బుట్టినమనుజుఁడు

౧ సమస్తధర్మములు నగ్నాశ్రమాచారముగ నాచరించుట

౨ సమస్తమునం దనుదినాగమనకలి కేవలభగవత్కైంకర్యమందే కాలము గడపుట

3. భగవంతునకుఁ బరతంత్రుఁడ నయనఁగా దాసుఁడై వర్తించుట

౪ భాగవతసేవ సేయుట

యీనాలుగువిధములఁ జరింపవలయును

ఇందు మొదటిది రామునందు సర్వసమస్థానముచే బోధించెను. రెండవది లక్ష్మణుఁడును, భగవత్పారతంత్ర్యమును భరతుఁడును, భాగవతపారతంత్ర్యమును శత్రుఘ్నుఁడును లోకమునకు నేర్పిరి.

సుగ్రీవునిచర్యయం దతఁడు తనకుఁ దెలిసినరామాయణమని గుఱించి తన కేమియుఁ దెలియ దని చెప్పుటయం దనేకమైభయము మైత్రివిభమును జక్కఁగ గమనింపవలయును. చక్కఁగ నాలోచింపనిచో సుగ్రీవుం డసత్యవాది మిత్రద్రోహియనె నగపడును.

హనుమంతునివర్ణ మిక్కిలి మహాచ్ఛరికతోఁ జదువఁదగినది. ప్రాయికముగ నాంజనేయునిప్రతివాక్యమువం దొకా మూనముంచును విశేష మూహింపవలసి యుండును. అందు ముఖ్యముగ సుందరకాండమువం దతనిప్రతిభ చక్కఁగ వర్ణింప బడి యున్నది లంకనుండి మరలివచ్చి వానరులతో "దృష్టాసీతా" యనఁబడె నీశ యని చెప్పుటకును శ్రీరామునితో "నియత-యశ్శత-దేవి" యని చెప్పుటకుం గార ణము నానవచ్ఛమములసాధ్యము యోజించువది రావణునిదుష్ప్రభుత్వవిషయమై యిదిగఱ కే కొంచెము చెప్పఁబడినది. రావణుఁడు డింది యజితుఁడు. ఇంద్రియజితుఁ డెంతపండితుఁడైనను భగవదనుగ్రహమునకుఁ బాత్రుఁడు కాఁడఁ డని రావణుచర్య వలనఁ దెలియవచ్చు. కుంభకర్ణుఁడు పాంచభౌతిక మైనదేహమే పరమార్థమని యెంచి దానిఁ బోషించువాఁడు. దేహాదేవత కుంభకర్ణునిపరిగుణము లన్నియు పినియందుఁ గలవు. ఇట్టిస్థూలకాయులకుఁడు (Materialist) ను భగవదనుగ్రహమునకుఁ బాత్రుఁడు కానేరఁడు. ఇంక నెట్టివాఁడు భగవత్కైంకర్యమునకుఁ బాత్రుఁడన నాత్మచే నెట్టివాఁడైనను దుష్టసాంగత్యము వదలి భగవంతుని శరణుఁజొచ్చి సేవించువాఁ డని విభీషణవృత్తాంతమున నెఱుఁగఁదగు. ఇంద్రజిత్తు చెప్పినట్లు కొందఱు విభీషణుఁడు భ్రాతృద్రోహి యని భ్రమింతురు. తత్త్వము విచారించిన నది యసత్యమని తెలియవచ్చును. స్త్రీల

యందు ముఖ్యురాలు సీతాదేవి. ఈమె లక్ష్మీదేవి యగుటచే లోకమాతృత్వము, పాతివ్రత్యము, కరుణాస్వభావత, లోనగుగుణము లె ల్లెట్లు కనఁబఱిచినదియు, ''సహధర్మచరీశేన'' యను జనకునివాక్య మెట్లు సత్యపఱిచినదియు, స్త్రీస్వభావమును లోకమున కెట్లు బోధించినదియు, నివియెల్ల మనస్సునకుఁ దెచ్చుకొనఁదగియున్నవి.

శ్లో. ప్రణిపాతప్రసన్నాహి, ప్రీతిభీ జనకాత్మజా

కం. ప్రణతిప్రసన్న జానకి

యని రాక్షసులచేతను గౌరవింపఁబడి 'నకశ్చిన్నాపరాధ్యతి' యపరాధముఁ జేయుట్టి యతఁడుం గలఁడే యని చెప్పినమహాదేవి నిష్కారణముగ నిరపరాధిని లక్ష్మణు దూషించి తా ననేకకష్టములకుఁ బాల్పడినది స్త్రీస్వభావము సాధుదూషణఫలము లోకమున కెఱిఁగించుటకే యనియుఁ, దత్పాపోద్ధరమున భర్తృసంకల్పము నెఱవేర్పఁ సాయపఁబడుట కనియుఁ దోఁచెఁజిని. ఉత్తరకాండమునందలి యీమెచరిత్ర యవశ్యపఠనీయము ఈవిషయమున సముద్రమును నాఁగింజలో నణఁచినట్లు లిఖింపవిషయము ఖండీపించితి. విశేషములు నాయనుబంధము చూచుకొనుఁగాక.

పురాస్వనాగరికత.

నాగరికత యనునది వేషభాషలచేతనే కాక చక్కనిపఱపఱిచేతను దెలియఁ దగి యున్నది. అనార్యఁ జనార్య, యినునవి కేవలనిందావాచకములుగ రామాయణమునఁ బ్రయోగింపఁబడి యున్నవి. జనులు శుచిసంపన్నులు, సత్యవాదులు, సద్వ్యవహారులు, సదాచారసంపన్నులని పెక్కుచోటుల వక్కాణింపఁబడి యున్నది.

అయోధ్యాకాండమున ౧౭౦వ-వ సర్గమునొద్ద జనాజకత్వదోషము నిర్ణింపఁబడి యున్నది. అది చదివిన రాజున్నప్పటియయోధ్యాజనులస్థితియు రాజు లేని యెడలఁ గలుగునష్టము దెలియ నగు. అందుఁగల

కం.ధారిణి యరాజకముగా, నూరిమిఁగై సేత గొప్పఁ ♦ గోమిరెలు గోమహిష్
సారారామంబులను బ,చారములఁ సౌఖ్యపడరు ♦ సాయాహ్నములఁ

కం.ధారిణి యరాజకముగా, స్వారిం జనఁబోరు సలులు ♦ వల్లభయుతలై
తేరులపై వరసుమనో,వారాపచయంబుఁ గొనకు ♦ వనభూములకుఁ

అనునీపద్యములయర్థమునకు నిప్పటివారు చెప్పుపురిసమ్మర్దతీరంబున సనాదులు సాయాహ్నముల విహరించునిష్టమునకుఁ దారతమ్య మున్నఁ బూమఁదు. అయోధ్యకు సమీపమున సముద్రము లేమి నుద్యానములు నిర్మింపఁబడినవి.

సుందరకాండమున సీతాదేవి విలపించుటయందు

శ్లో. నూనం మమాంగా స్వచితా దనార్యః
శస్త్రై శ్శితై శ్చే ఛ్ఛ త్యతి రాఘసేంద్రః
తన్నిన్న నాగచ్ఛతి లోకనాథ
గచ్ఛత్యజంతో రిప శల్యకృంతతః. ౨౮ స.

మాసిని. చుక్కిగ తేజుఁడు రాముఁడు న న్నిటఁ ♦ దూర్ణను చూడఁగ రానియెఁడ
నిక్కిరకోపముతో గడు వేగిన ♦ నిష్ఠురశాతకృపాణములఁ
గగ్గిముఁ మరణించినజంతువు ♦ కండల శస్త్రచికిత్సకుఁడఁ
నిగ్గిసముఁ ఘటియించు గతిఁ రజ♦నీచరుఁ డోడక కోయు ననునఁ.

వీనులకు నార్యులు శస్త్రచికిత్సయం దెంతయభిశృద్ధిఁ జెందియుండిరో తెలి యుఁ గు.

రామసేతు నేతువు కట్టునపుడు,

శ్లో. పర్వతాంశ్చ సముత్పాట్య, యంత్రైః పరివహన్తిచ
ప్రక్షిప్యమాణై రచలై, స్సహసా జలమున్మథి తం- యు. ౨౨.

ఆ అండుఁ గిసులు గొంద ♦ అలవుమీఁదఁ
గొండెగములుఁ బలికి ♦ దండియంత్రంబులు
నునిచి తెచ్చి రప్పు ♦ డుదధికడకు.

ఎంచిచామిడము. గుళ్ళ గుళ్ళ గుళ్ళ ల్లనంగఁ ♦ గొండలెల్ల వంకిగా
నభాలుసం బమంగ నైవఁ ♦ దల్లడిల్లి సత్త్వములు
గిళ్ళ ల్లనంగ గుండియల్ ది♦గాల్పడంగ, బిందువుల్
నభంబునం జివాలునఁ ఘు♦నంబుగఁ నటింపఁగఁ.

ఇది చదివినఁ జెప్పనుపరియందలి నావాశ్రయము (Harbour) కట్టుటకై గోడ బండలు తెచ్చు చుండినయంత్రములు ప్రత్యక్షికి రాక తప్పవు.

శ్లో. అగాధా గ్రాహసంక్యేశ్చ, పరిఖా మీవసేవితాః
ద్వారేషు తాసాం చత్వారి, సంక్రమాః పరమాయతాః
యంత్రైః పరివేతా బహుభి, ర్బహిర్భి ర్గృహపంక్తిభిః
త్రాయంతే సంక్రమాస్తత్ర, పర్వతైరాగతా మే సతి
యంత్రైః సుపరివక్ష్యే, పరిఖాను సమంతతః
చాపాని శరపూర్ణాని సక్షిప్తాన్, శ్చాత్వారి సుమహాంతిచ
[illegible], బహుంతి మహాంతిచ

తత్రేషూపలయంత్రాణి, బలవంతి మహాంతిచ
ఆగతం పరసైన్యంతు, తత్ర తైః ప్రతిహన్యతే
ద్వారేషు సంస్కృతా భీమాః, కాలాయసమయా శ్శితాః
శతశో రచితా వీరై, శ్శతఘ్నో్య రక్షసాంగణైః
సాగ్నిశ్చ మహాంస్తస్యాః, ప్రాకారో దుష్ప్రధర్షణః
మణివిద్రుమవైడూర్య, ముక్తావిరచితాంతరః
సర్వతిశ్చ మహాభీమా, శ్శీతతోయవహా శ్శుభాః యుద్ధ - 3 స.

సంక్రమము లనఁగా నిష్టము వచ్చినపుడు వ్రాల్చుటకు లేవ నెత్తుట కను కూలముగ నుండునట్లు లగడ్డలపై నిర్మింపఁబడినచారుసేతువులు (పలకల వంతెనలు.)

ఉ. అంచలి యశ్మయంత్రముల ♦ నాగతశాత్రవసైన్య మంద వే
న్రుందు, శతఘ్నికల్ తఱుము ♦ రాక్షససంఘవినిర్మితంబు లై
క్రందుగ ద్వారదేశములఁ ♦ గ్రాలుచు నుండు, సువర్ణసన్నణీ
బృందవిమూరిజాంతరిత♦భీషసువప్రము దుష్ప్రధర్షమా. యు-32.

సీ. ఆపురిచుట్టు మ♦హాభీషములు గ్రాహ, నంతముల్ శీతల♦వారి మిగులఁ
గమ్రంబు లగును న♦గాధంబు లగుచు న, గ్నిక్షరోప్పను మీన♦కాండయుక్తి
ద్వారంబులందు యం♦గ్రాహ్యములు చాల, నిరుప లోవంతెనల్ ♦ వెలయు నాలు
గచ్చోటఁ గలవు మ♦హాగృహంబుల్ లా, పలకలపం తేసల్ ♦ పరులసేన
తే. వచ్చునప్పుడు రక్షిం మఁ ♦ బర్వతంబు, వాని యంగ్రాశిబలమునఁ♦బరిఖలోన
విడుచుచుండురు; &c. &c. 30.

లంకయందలి దుర్గములగుఱించి హనుమంతుఁడు రామునితోఁ జెప్పినసందర్భ మున నీపద్యము లున్నవి. ఇప్పటి హూణులకోటలవిధానముఁ బరికించినవారి కివి స్పష్టముగ నర్థ మగును.

స్త్రీలు విద్వాంసులని సున్నట్లు రామాయణము సూచించు చున్నది. విద్వ యనఁగ నిప్పటివారు స్వీయమతాచార్యోపముల సలవరించుకొనక గృహిణికి సలయు తెలివి నుజ్జగించి బుజ్జగించు సరకీయవిద్య గాదు. తాను దనభర్త యిహమునఁ బర మున సుఖముగ నుండుటకు సాధన మైనవిద్య స్త్రీలకు ననవద్య.

సీతాదేవికి సంస్కృతము చక్కఁగభాషింప వచ్చియుండె నని యూహించు నంతనిత్తో సంస్కృతమునఁ బ్రసంగించుటచేఁ దెలియ నగు. ఇంతియ కాక యూ హించుకు ననేక శాస్త్రములఁ గాండిశ్యముండుటయే కాక యాయుధములపట్టువిడుపులు

కూడఁ దెలిసియుండె నని తెలియవచ్చు చున్నది. వాలిభార్య తారకు నౌత్పాతిక శాస్త్రము చక్కఁగఁ దెలిసి యుండెను. కైక రణమున సారథ్య మొనర్చిఁ గదా.

అంతఃపురస్త్రీలు వెలికి రాఁగూడ దని నియమ ముండిసట్లు లుత్తరరామాయణ మున (౪౧౧-వ.)

కం.అట్టిజగత్ప్రాణుఁడు నేఁ, డిట్టులు మము నంతిపురపుఁటింతులవలె ని
ట్టట్టు చరింపక యుండఁగఁ, బెట్టెం బెనుబాధ లెట్లుఁవేఁగుదు మధిపా.

అనువాక్యముచేఁ దెలియ నయ్యెఁడిఁ గాని యిది యుక్తకాలములం దనియే యుద్ధకాండమున (౧౧౭వ-స,) రామవాక్యముచేఁ దెలియ నగు.

శ్లో. నగృహాణి నవస్త్రాణి, నస్త్రీకారాస్త్రిరస్త్రియాఃనేదృశా రాజసత్కారా, వృత్తా మావరణం స్త్రియాఃవ్యసనేషు సకృచ్ఛ్రేషు, నయుద్ధేషు స్వయంవరేనక్రతౌ నవివాహేచ, దర్శనం దుష్యతి స్త్రియాఃసైషా యుద్ధగతాహ్యేవ, కృచ్ఛ్రేచ మహతిస్థితాదర్శనేస్యా నదోషస్సాన్య, స్మత్సమీపే విశేషతః.

కం.చేలములు ప్రహరు లాలయ, జాలంబులు నిట్టిరాజఁసత్కృతులు తెఱల్
చాలవు చెలువలఁ గానఁగ, స్త్రీలకు సంరక్షకంబు ఁశీలంబె చుమీ. ౩౬౮౦

కం.సమరంబుల వ్యసనములఁ, దమరములు స్వయంవరంబుఁనఁ బెండ్లియెఱఁ
సుమతీ, యజ్ఞములంయం, గమలాక్షులదర్శనం బఁకార్యం బగునే? ౩౬౮౧

కం.ఈసీత రణతలస్థిత,మాసరిదుఃఖములఁ బొంది ఁ మిఱిఁగెడి నందుఁ
నాసవిధంబున నుండఁగ, దోసం బెయ్యదియు లేదు ఁ దోచిన బయలన్.౩౬౮౨

ఇవి సీతాదేవి నుద్దేశించి రాముఁడు విభీషణుతోఁ జెప్పినవాక్యములు.

ఇప్పటివా రిప్పుడు స్వయంవరంచుండు నాకాశయానములు పూర్వమే యున్నట్లు పుష్పకవిమానములనఁ దెలియఁగను. ఇట్టివిపూర్వము మనపెద్దలకునుండెనా యని బ్రాహ్మణనియింటియాపుదూడలఁబోలినవాని నందేహింపఁగూడ దుగా.

రామనుమనియంతఃపురంబున హనుమంతుఁడు

శ్లో. నియుజ్యమానాస్తు గతా స్సుహాస్తా, స్సకేసరా శ్చోత్పలపత్రహస్తాఃబభూవ దేవీచ కృతానుహస్తా, లతేస్థితాపద్మినిపద్మహస్తా సుం-౭స.

కం.తపయంతఁ గరులు నునుఁదొంకముల నెఱివిరియుకలువఁదండలు గొలనిన్
రమఁ గొని యఖిలాంఁడఁగఁ, గమలాంచితహస్తయైనఁకమలా తెఱఁగన్.

ఇట్టివిచిత్రము గనుఁగొనెను దీనికలన శిల్పసంకేతస్థానీయం బంచనో చెప్పుఁగలఁగును.

ప్రక్షిప్తములు.

ఈవలివారసికులు రామాయణమునఁ జనుయిస్తానుసారము చిత్రకథలు న్నాసి విడి విడి శ్లోకములే గాక సర్గములు సర్గములే చేర్చియున్నారు. వీ రీప్రకారము చేయుటకు రామునందలిభక్తియే కారణ మైనను గడిలుమాత్రము వాల్మీకియాశ యమునకు విరుద్ధము లై యున్నవి. కావున సత్యమునకును దూరము లే యనిచెప్ప వలసియున్నది. ఇట్టిప్రక్షిప్తపాఠములను బ్రమాణములుగఁ గైకొని కొందఱు లేనిపోని సందేహములకుఁ బొలగుచున్నారు. అయినను వాల్మీకి ౨౪,౦౦౦వేలుగ శ్లోకసంఖ్య నియమించి యుండుటయు వ్యాఖ్యాత లక్షరము లెంచి యా౨౪,౦౦౦ వేలను నిర్ధా రించి యుండుటయు నెంతో మేలైనది. నులోచనాసృక్ప్రాంతము, కాలనేమి కథ, పాతాళహోమములోనగునవి యన్నియుఁ బ్రక్షిప్తములే ఈప్రక్షిప్తములకు ౧,౨ దృష్టాంతములు చూపుదము.

కాలనేమికథ.

హనుమంతుఁడు లక్ష్మణునినిమిత్తమై సంజీవనిఁ దే బోవునపు డీతనిశ్ర విశే షము చెప్పఁబడి యున్నది. లక్ష్మణమూర్ఛ పగటిపూటచర్యగాని రాత్రిచర్యగాదు. ఏలన, మూలబలయుద్ధము సూర్యోదయకాలంబున జరగినట్లు "ససంగ్రామో మహాఁ భీను సూర్యస్యోదయనంప్రతి" యని యుద్ధకాండమునఁ బ్ర-న సర్గమునన్నది. ఆసర్గమునందే "దివసస్యాష్టమేభాగే శేషై రగ్నిశిఖోపమైఃl హతా న్యేకేన రామేణ రక్షసాం కామరూపిణాం" అని దినమున నెనిమిదవభాగమున ననఁగా ౧౫ గంట కాలములో (దివసస్యాష్టమేభాగే = పాదోనఘటికాచతుష్టయే, పాదఘటికోనము హూర్తద్వయే యని వ్యాఖ్యాతలు) రాముఁడొక్కఁడే మూలబలమునంతయు నాశముఁ జేసె నని చెప్పఁబడినది. కావున నెక్కువపడిమున నుదయము ౮ గంట లప్పటికి మూలబలము హతశేషమైనవార్తికూడ రావణునికిఁ దెలిసియుండవలయును. అంతసేన నాశనముకాఁగా రాక్షసస్త్రీలందఱు రావణుని గట్టిగఁ దిట్టి యేడుచుచుం డఁగా నామాటలు విని రావణుఁడు

శ్లో. ఆర్తానాం రాక్షసీనాంతు, లంకాయాం వై కులే కులే
రావణః కరుణం శబ్దం, శుశ్రావ పరిదేవితమ్.
సతు దీర్ఘం వినిశ్వస్య, ముహూర్తం ధ్యానమాస్థితః
బభూవ పరమక్రుద్ధో, రావణో భీమదర్శనః. యుద్ధ. ౬౯ స.

స్వల్పకాలములోనే యుద్ధమునకు బయలు వెడలెను. అనఁగా యుద్ధమునకు రావణుఁడు ౯ గంటలకు బయలుదేఱి యుండవలయును. ఇట్టియుద్ధము దీర్ఘ

కాలము జరుగలేదు. కావున రావణుఁడు పగటిపూటనే లక్ష్మణు మూర్ఛ నొందించి యుండవలెను. ఏలన మూర్ఛతేఁటిసలక్ష్మణుఁడు శ్రీరామునిం జూచి

శ్లో. "అహంతు వధ మిచ్ఛామి, శీఘ్ర మస్య దురాత్మనః
యావత్తం న యాత్యేష, కృతికర్మా దివాకరః." ౧౦౨ స.

ఈసూర్యుఁ డస్తమించులోపల రావణుఁ జంపు మని చెప్పెను. కావున లక్ష్మణ మూర్ఛ రాత్రిపూటఁ ననుట యసంగతభాషణము.

ఇట్లు కథ లే కాక నడుమనడుమ మూలశ్లోకముఁ జేయుప్రక్షిప్తశ్లోకములు గలవు. రామలక్ష్మణులు నాగపాశబద్ధు లై యున్నపుడు నారదుఁడు వచ్చి శ్రీరాము నుతించి నీవే యాదివిష్ణువ వని చెప్పిన ట్లున్నది. ఇట్లులే సేతుబంధనకాలమున సముద్రుఁడు నీవే విష్ణువ వని పొగడి నట్లున్నది. ఇట్టివన్నియు ప్రక్షిప్తము లే. "ఆత్మానం మానుషంచన్యే రామంచకశరిధ్వాత్మజ" మ్మనుపాక్యముగుఱించి యిదివఱ కే నొంత సూచింపఁబడినది ఆతత్వార్థమును గడవెడల శోధించువారికి మాయామానుష నటన మునకు విరుద్ధముగ నీవే విష్ణుఁడ వని రావణవధనునకుఁ బూర్వముచెప్పి మనుష్య భావమునకు హాని గలిగించుట కవ్యాశయమునకు విరుద్ధ మని తోఁపక మానదు. గరుత్మంతుఁడు రామునితోఁ జెప్పినవాక్యము లెట్లున్నవో చూడుఁడు.

కం.అనవుడు నానందాశ్రులు, కనుఁగొనలఁ జెంచడింప ♦ ఖగపతి యను మీ
కనుఁగొనఖండనుగరుడుఁడఁ, బ్రణుతియఁ జాలిహిశ్చ♦రస్రాణంబున్ . యు ౧౦౪3.
ఉ. నేను సఖుండ నై ట్లయితి ♦ నీ కని చూచెద వవ్విచారముఁ
మానుము, తద్విధం బని సమస్తము నొంద నెఱుంగ వచ్చు, నా
కానతి యిచ్చెదే చనఁగ ౧౦౪౭

రావణవధ మగువఱకు రామునితో నెవ్వరు ప్రత్యక్షంబుగ నీవుభగవంతుఁడ వని చెప్పలేదు. కావున నట్టి వన్నియుఁ బ్రక్షిప్తములే.

ఆర్యులారా! దిక్ప్రదర్శనముగ వ్రాయఁబడిన యీపీఠిక నే నుద్దేశించినంత కన్న గొప్పదయ్యె ననేకవిషయములు చర్చింపక విడిచియు మిగులసంక్షేపముగ నుండుటచే నాకే సంతుష్టి నొసఁగలే దన గండూమీకృత రామాయణార్ణవులగు మీ మాటఁ జెప్ప నేల? గ్రంథమా గొప్పది. కవియూ బ్రహ్మర్షి. మర్మములా మెండు. భావమా సంస్కృతము. చదువుకొలఁది విశేషములు దోఁచుచుండును. ఇఁక నేనా తించిజ్ఞుఁడను. చంచలచిత్తుఁడను. శక్తిహీనుఁడను. కావున దోషములా దండిగ నుండును. దానికి సవరణపట్టికయే సాధ్యము. మీరందఱు కేసలదయచే దీనిని గైకొని నన్ను ధన్యుఁజేయు దురుగాక.

గుణవతీమతల్లులగు తల్లులారా! శ్రీరామాయణమును సాధుజనసముపాదేయంబగు పరమపవిత్రగ్రంథంబుగ గ్రహింపుడు. రామాయణశ్రవణంబుగు మోక్షజ్ఞులారా! దీనసనందేని యేదేనిగుణంబుండిన లోకంబునకుం [illegible] భగవద్భక్తానైకసక్తులగుభక్తులారా! మీభృత్యునిచే భగవంతుం డనుగ్రహింపబడిన ప్రసాదంబుగ నీకృతి భావింపుడు. సరళసరససచోవిభవులగుకవులారా! దీని మీసొంతకావ్యంబుగ సంభావింపుడు. విజ్ఞానవులగు తత్త్వజిజ్ఞాసువులారా! యమందేహులరై న్యాయ్యసందేహసుందరంబున రామాయణకలశౌర్ణవంబు మథింపుడు. మీశ్రమంబు వ్యర్థంబు కానేరదు. అమృతంబు సిద్ధించు. సౌజన్యధన్యులగుకన్యలారా! గుణాలవాలురగు బాలురారా! మీరు సంసారార్ణవంబు నీమహానావసాహాయ్యంబున నిశ్చయంబుగ దరింపుడు. ఆర్యులసంతతివార మనుకీర్తి లోకంబున నిలుపుడు. ఉభయలోకసుఖంబు లనుభవింపుడు. అందఱు నాదోషంబుల క్షమింపుడు.

మ. "హరినా మస్తుతి సేయు కావ్యము సువర్ణాంభోజహంసావళీ
సురుచిభ్రాజిత మైనమానసరస స్ఫూర్తిఁ వెలుంగొందు శ్రీ
హరినా మస్తుతి లేనికావ్యము విచిత్రాస్థాస్పదం బయ్యు శ్రీ
కరమై యుండ దయోగ్యదుర్గలినన త్కాకోలగర్తాకృతిన్.

మ. అపశబ్దంబులఁ గూడియుఁ హరిచరిత్రాలాపముల్ సర్వపా
పపరిత్యాగము సేయుఁ గావున హరిఁ భావించుచుం బాడునఁ
జపముల్ సేయుచు వీనులఁ వినుచు నశ్రాంతంబుఁ గీర్తించుచుఁ
దపసుల్ సాధులు ధన్యులౌదురు గదా తత్త్వజ్ఞ చింతింపుమా." భాగ.

అని యుండుటఁ జేసి

కం. తప్పైనను నొప్పైనను, దెప్పుచునో మెచ్చుకొనుచొ దీనిఁ శ్రద్ధఁ
దప్పక సకలముఁ జదివెదు, నప్పుడ్యాత్ములు గొనగ్రస్తు నాప్తాంగనలుల్.

ఇట్లు విన్నవించు,
సుజనవిధేయుఁడు,
వావిలికొలను సుబ్బారావు.

శీలకసంవత్సర మాఘ శు ౧౧,
తిరువళిక్కేణి.

శ్రీరామచంద్రాయ నమః

రెండవపర్యాయపీఠిక.

శ్రీమత్పిఠాపుర సంస్థానాధిపతులగు మహారాజరాజశ్రీ శ్రీరాజారావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహదర్ వారి యౌదార్యాతిశయమువలన నీ గ్రంథము తొలుత ముద్రితమై ౧౯౦౯-వ సంవత్సరము జూలైనెలలోఁ బ్రకటితమై లోకమున వెలువడి ౧౯౧౩-వ సంవత్సరాంతములోపల గ్రంథము లన్నియు విక్రయింపఁ బడియెను. జీవత్కవి వ్రాసిన యింతగొప్పగ్రంథ మింతయల్పకాలములో మనదేశములో నిట్లు లోకమున వ్యాపించినది మఱొండులేదని కొందఱు పుస్తకవిక్రేతలు చెప్పియున్నారు. అంతియగాక యీగ్రంథమును జదివినవారిలో నించుమించుగ నందఱును శ్రీపీఠికాపుర ప్రభువువారిని గ్రంథకర్తగారిని వినుతించుచు ఒంటిమెట్టలో నీగ్రంథమును శ్రీకోదండరామస్వాములవారికి నంకితమిచ్చినకాలమునఁ బండితులీ గ్రంథకర్తగారికిచ్చిన బిరుదము నామోదించి స్థాపించుచు వ్రాసినవారే. అట్టియుత్తరములు నూర్లకొలఁది నాయొద్దనున్నవి. పదార్థము రుచితెలిసినపిమ్మట దానిని వర్ణించుట యనావశ్యకముగనుకను బ్రభువువారును గ్రంథకర్తగారును స్తుతివిముఖులు గనుకను వానిని బ్రకటింప సాహసింపనైతిని. వీథులయందిరుగుకు రాత్రులయందుఁ బఠింపఁబడుచున్న కొన్నిగ్రంథములకు మాఱుగ నీగ్రంథము నెంతయో వీథిపురాణముగఁ జెప్పించుటేకాక యనుదినము వారాయణ గ్రంథముగఁగూడ దీని నుపయోగించుచున్నారు * ఉత్తమస్త్రీలును దీనినిభక్తితోఁబఠించి విశేషముగ నామోదించుచున్నారు. ఇట్లీగ్రంథము సర్వజన శ్లాఘ్యమగుటకు నిది సంపూర్ణమై యథార్థమైన శ్రీరామచరిత్ర యగుటయేకారణము. ఇది సర్వజనోపయోగముగ నుండవలయునని తలంచిన కవిగారి యుద్దేశము నెఱవేఱెనని నిస్సందేహముగఁ జెప్పఁగలను. కృష్ణదేవరాయ లాంధ్రకవితాపితామహుని గృతిచెప్పమన్నప్పుడు

---

* "ఆయాదేశమువారికి, నాయాదేశంబు భాష నమరిన కావ్యం
బాయతి పురుషార్థం బగు, బాయక సరసార్థు దేవభాషయపోలెన్.

చం. "నిరుపహతిస్థలంబు, రమణీప్రియదూతిక తెచ్చియిచ్చు క
ప్పురవిడె, మాత్మకింపయిన భోజన, ముయ్యెలమంచ, మొప్ప త
ప్పరయు రసజ్ఞ, లూహా తెలియంగల లేఖకపాఠకోత్తముల్,
దొరకినఁగాక యూరక కృతుల్ రచియింపు మటన్న శక్యమే"

యనిచెప్పినట్లు ప్రతీతిగలదు. అల్లసానిపెద్దన్నగారు కోరిన సౌఖ్యములలో సౌకర్య ములలో నొకటియైన నీకవిగారికి లేదని సదా యాయనతోడనుండి చూచిన నాయ ట్టివారంట తెఱుంగుదురు. ఈకారణముచే నిందు స్థాలిన్యము లెండేని గలవు. ఈ కూర్పునందు సాధ్యమైనంత జాగ్రత్తలో నట్టివానినెల్లఁ దొలఁగించి మూలము నందలి సారవంతములైన పదములు శ్లోకములు ప్రమాదమున విడిచిపోయియుండిన వానిని నిందు గ్రంథకర్తగారు చేర్చియున్నారు. ఆకారణముచే నిది మొదటి కూర్పున కంటె నెక్కువ సమాదరణీయమగు ననుటకు సందేహములేదు. అటులని మొదటి కూర్పు నిష్ప్రయోజన మగునన్ని సవరణలను జేసియుండలేదు. అటుచేయఁ గారణ మునులేదు.

ఈరామాయణము మూలమునలెనే వారివారిశక్తికిఁ దగినట్లు బోధపడుచు న్నది. కాని సర్వసామాన్యముగ నందఱకు సరహస్యముగ బోధపడుటలేదు. ఇది శబ్దకాఠిన్య దూరాన్వయాదులచే నైనదికాదు. శ్రీమద్రామాయణము క్షీరరత్నా కరము. ఒడ్డునఁగూర్చుండి యాచమించువానికి నోరుతీపుకాఁగలదఁట. లోఁతు పోయి దోసిలికొలఁది త్రావువానికి దేహమునకుఁ బుష్టి యాశ్రీకుఁ దుష్టి కలుగఁగలదు. మునిఁగినవానికి మణియన్యముపై నోకిలింతకలుగు. లోఁతు శోధిం చినవానికి చింతామణివంటి రత్నములు దొరకును. చక్కనిశ్రద్ధాభక్తుల మధించిన విబుధులకు సమృతము లభించుట యేమివింత?

ఈ కారణముచే ననేకులు విజ్ఞులు రామాయణ మగ్గలులు (శ్రీరామాయణ మును దెలిఁగించుటయందు మీరెంతయో గ్రంథశోధనము చేసియుండ వలయును గదా. మీకుఁ దెలిసిన న్నివిషయములు మీయంత పాటుపడనియితరులకుఁ దెలియ సాధ్యముకాదు. పెట్టినవారికిఁ దెలియును నిక్షేప మనికలదు గదా. సంస్కృత మున వ్యాఖ్యానములుకలవుగాని కేవలాంధ్రులకుఁ బామరులకు స్త్రీలకు నవి దురవ గాహములు. కావున శ్రీరామాయణమును లోకులకెల్ల సాంతసాత్తు చేసినట్లు దాని

వ్యాఖ్యానమును జేసినలోకమునకు మిక్కిలి యుపకారమొనర్చినవా రగుదురు" అని కవిగారికి వ్రాసియున్నారు. అట్లువ్రాసిన యుదారాశయులకును అట్టిభావము గల యితరులకును ఆప్రయత్నములు జరుగుచున్ననియుఁ గిష్కింధాకాండము పూర్ణము కావచ్చినదనియు గ్రంథము పూర్తికాఁగానే ప్రకటింపఁ బ్రయత్నములు చేయఁబడు ననియు విన్నవించుకొనుచున్నాఁడను. అయినను ఇది చాలవ్యయ ప్రయాసములతోఁ జేయవలసిన కార్యమైయున్నది. భగవంతుఁడెట్లు నిర్వహించునో చూడవలసియున్నది.

"అనన్యా శ్చింతయంతో మాం, యేజనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం, యోగక్షేమం వహామ్యహమ్"

అనుభగవద్వాక్యమే శరణము.

ఈగ్రంథమును లోకమున వ్యాపింపఁజేయు నేవిధముగ నైనను దోడ్పడిన వారి కెల్లరకుఁ బొనఃపున్యముగ నమస్కారము లర్పించుచున్నాఁడను.—పునర్ముద్రణ మొకటిన్నర సంవత్సరముక్రిందఁ బ్రారంభించియు ముద్రాక్షరశాలవారి జాడ్య మున నింతజాగ్రత్తుదకు మఱొక జ్యోతిష్మతీ ముద్రాక్షరశాలవారి తోడ్పాటుచే నిప్పటికి వెలువడినది. కావున గ్రంథములకై వ్రాసినవారందఱు ననివార్యమైన యీ యాలస్యమును క్షమింతురుగాక.

కొత్తపల్లి - వేంకటపద్మనాభశాస్త్రి.

శ్రీ:

శ్రీ గాయత్రీ రామాయణము.

శ్లో. తపస్వాధ్యాయ నిరతం, తపస్వీ వాగ్విదాంవరమ్
నారదం పరిపప్రచ్ఛ, వాల్మీకి ర్మునిపుంగవమ్.

కం.తపమున స్వాధ్యాయంబున, నిపుణుని వాగ్విధ్వ్వేణ్యు ♦ నిఖిలమునిజనా
ధిపు నారదు సంప్రశ్నము, తపస్వివాల్మీకి యిట్టు ♦ తమిఁ గావించెన్.

శ్లో. సహత్వా రాక్షసాన్ సర్వాన్, యజ్ఞఘ్నాన్ రఘునందనః
ఋషిభిః పూజితస్సర్వ్య, గ్యశ్చేంద్రో విజయీ పురా.

తే. సవనమును బన్న మెనరింపఁ ♦ దవులు సర్వ
రాక్షసానీక మీఁకతి ♦ ర్వ్రుండఁ జేసి
మున్ను కచనంబునను గెల్చి ♦ గొన్నయింద్రు
నోజ రాముఁడు ఋషులచేఁ ♦ బూజఁ గొనియె.

శ్లో. విశ్వామిత్ర స్సహర్ష్యాత్మా, శ్రుత్వా జనకభాషితమ్
వత్స రామ ధనుః పశ్య, ఇతి రాఘవ మబ్రవీత్.

కం.విని జనకునివాక్యము లా,మునివర్యుం డతిశయించు ♦ మోదంబున రా
మునిఁ జూచి వత్స! రాఘవ!, కనుమీ కోదండ మనిన ♦ గాకుత్థ్సుండున్.

శ్లో. తుష్టావాస్య తదావంశం, ప్రవిశ్య స విశాంపతేః
శయనీయం న రేంద్రస్య, తదాసాద్య వ్యతిష్ఠత.

కం.తుల గాననిసౌధ మన, ర్గళగతిఁ జొరఁబోతి పొగడి ♦ రాజాస్వయము
లలితగతి నృపునిశయ్యా,తలముఁ గదిసి తెఱ యొకండె ♦ తన కడ్డముగన్.

శ్లో. వనవాసంహి సంఖ్యాయ, వాసాం స్యాభరణానిచ
భర్తార మనుగచ్ఛంత్యై, సీతాయై శ్వశురో దదౌ.

కం.వనవాసార్థము పతితో, ననుగమనముసేయునతికి ♦ ననినీసుతకున్
జనపతి మామ యొసంగెను, ననుపమభూషణములును మఱి ధనచయముల్.

శ్లో. రాజా సత్యంచ ధర్మశ్చ, రాజా కులవతాం కులమ్
రాజా సూతా పితా చైవ, రాజా హితకరో నృణాం.

కం. రాజే సత్యము ధర్మము, రాజే సత్కులజులకును ♦ బ్రథితకులంబుక్
రాజే తల్లియుఁ దండ్రియు, రాజే హితపథ్యకరుఁడు ♦ ప్రజలకు నెల్లన్.

శ్లో. నిరీక్ష్య స ముహూర్తంతు, దదర్శ భరతో గురుమ్
ఉటజే రామ మాసీనం, జటామండలధారిణమ్.

కం. నింపుతమిఁ గొంతనడి భర,తుం డారఁగఁగాంచి తెలిసెఁ ♦ దోరంపుజటా
మండలితో నటజాసీ,నుం డగుశ్రీరాము నన్న♦నుక్ ధీరగుణున్.

శ్లో. యది బుద్ధిఃకృతా ప్రష్టు, మగస్త్యం తం మహామునిమ్
అద్యైవ గమనే బుద్ధిం, రోచయస్వ మహాయశః.

కం. యతిహిత యగస్త్యునిం గన, మతి గల్గినయేని యిపుడ ♦ మంచిది చనఁగా
జతనం బొనరింపు మనక్, ఋతిపతితనయుండు పూని♦నెలవుం గొనుచున్.

శ్లో. భరత స్యార్యపుత్రస్య, శ్వశ్రూణాం మమచ ప్రభో
మృగరూప మిదం వ్యక్తం, విస్మయం జనయిష్యతి.

కం. భరతు నకును మీకును నా,కరయుము నాయత్తలకును ♦ వ్యక్తంబుగ నీ
హరిణము విస్మయజనకము, పురుషోత్తమ! దీనిభంగి ♦ బుద్ధిం గనుమీ.

శ్లో. గచ్ఛ శీఘ్రు మితో రామ, సుగ్రీవం తం మహాబలమ్
వయస్యం తం కురుష్వేహ, మితో గత్వాద్య రాఘవ.

కం. గమనింపు మచటి కిప్పుడ, యమలమతీ! యిచటనుండి ♦ యతిజవమున నీ
వాము సుగ్రీవునితోఁ జే,యుము వాఁడు మహాబలుం డ♦నుత్తమగుణుఁడుక్.

శ్లో. దేశకాలౌ ప్రతీక్ష్యస్వ, క్షమమాణః ప్రియాప్రియే
సుఖదుఃఖసహఃకాలే, సుగ్రీవవశగో భవ.

కం. దేశకాలంబు లెఱిఁగి వ♦ర్తింపు మింక
క్షమ సహించి ప్రియాప్రియ♦సంగతులను
సౌఖ్యదుఃఖంబు లోర్చి త♦త్సమయములను
వలనుమీఱఁగ సుగ్రీవు ♦ వశుఁడ వగుము.

శ్లో. వంద్యా స్తేతు తప స్సిద్ధా, స్తపసా వీతకల్మషాః
ప్రష్టవ్యా స్తేపి సీతాయాః, ప్రవృత్తిం వినయా స్వ్తేతాః.

తే దండనీయులు వారలు ♦ దుస్తపోమ
హత్వ గతికల్మషాత్మలై ♦ పెచ్చు మీఱ్రు

మిగులవినయంబుతోడుత ♦ మిథిలకన్య
వార్త వారల నడుగుఁడు ♦ సైనగులార!

శ్లో. స నిర్జిత్య పురీంశ్రేష్ఠాం, లంకాం తాం కామరూపిణీం
విక్రమేణ మహాతేజా, హనూమాన్ మారుతాత్మజః.

తే. సత్యవిక్రముఁ డైనకే♦సరినుతుండు
కామరూపిణి లంకను ♦ గడిమి గెలిచి
తడయ కాపత్తనంబు న♦ద్వారమునను
జొచ్చెఁ బ్రాకారమును దాఁటి ♦ శూరవరుఁడు.

శ్లో. ధన్యా దేవా స్సగంధర్వా, స్సిద్ధాశ్చ పరమర్షయః
మమ పశ్యంతి యే నాథం, రామం రాజీవలోచనమ్.

కం. ధన్యులు రఘుకులనృపమూ,ర్ధన్యుని నాహృదయనాథు ♦ రాముని నతరా
జన్యుని రాజీవాక్షుని, మాన్యునిఁ గను దేవ సిద్ధ♦మానిప్రవరుల్.

శ్లో. మంగళాభిముఖీ తస్య, సా తదాస్నీన్మహాకపేః
ఉపతస్థే విశాలాక్షీ, ప్రయతా హవ్యవాహనమ్.

తే. మంగళాత్మిక సతి యాశ్మ♦సురణతుల్య
మైనవాక్కులు విని వీక♦చాఁబుజాక్షి
శోకసంతప్త యయి కపి♦శుభము గోరి
హనుతవసూనిఁ గూర్చి యిట్లని ♦ నుతి యొసఁగెన్.

శ్లో. హితం మహార్థం మృదుపూ హేతుసంహితం,
వ్యతీతకాలాయతిసంప్రతిక్షమమ్
నిశమ్య తద్వాక్య ముపస్థితజ్వరా,
స్వసంగవా నుత్తర మేత దబ్రవీత్.

చం. హితము మహార్థముఁ మృదుపు ♦ హేతుయుతంబు వ్యతీతకాలసం
ప్రతిశుభదంబు సౌఖ్యదము ♦ భావిని నాతనతమ్ము వాక్యముఁ
శ్రుతిఁ జొర నిచ్చి రావణుఁడు ♦ క్రోధముఁ దాలిచి యూర్ధ్వకృత్యసం
పతిశయ మైనపట్టుచల ♦ నాతనితోఁ బలుకెఁ నివ్విధిన్.

శ్లో. ధర్మాత్మా రక్షసాంశ్రేష్ఠ, స్సంప్రాప్తోయం విభీషణః
లంకైశ్వర్యం ధ్రువం శ్రీమా,నయం ప్రాప్తోఽభ్యకంటకమ్.

తే. ధర్మచిత్తుండు రాక్షసతతిగరిష్ఠుఁ
డగువిభీషణుఁ డిట నన్ను ♦ నాశ్రయించె
నికఁడు శ్రీమంతుఁ డొందె లం♦కేశ్వరత్వ
మసుర! నిమ్మంటకముగ ని♦త్యంబు గాఁగ.

శ్లో. యోవజ్రపాతాశనసన్నిపాతా, న్నచక్రుశ్చే నాపిచచాలరాజా
సరామబాణాభిహతోభృశార్త, శ్చచాలచాపంచముమోచవీరః.

తే. యోధుఁ డెవ్వాఁ డశవికులి♦శోగ్రహతుల
కించుకేనియుఁ గలఁగఁడు ♦ సంచలింపఁ
డట్టివీరుఁడు రామబా♦ణార్తి మిగుల
నడలి వడఁకుచు ధనువును ♦ విడిచెఁ బుడమి.

శ్లో. యస్యవిక్రమ మాసాద్య, రాక్షసా నిధనంగతాః
తం మన్యే రాఘవం వీరం, నారాయణ మనామయమ్.

తే. యోధవరులు నిశాటు లా♦యోధనమున
నెవనిశక్తిని యమపురి ♦ కేగి రట్టి
వీరు రాము ననామయు ♦ విష్ణుమూర్తి
నాదినారాయణునిఁగ నే ♦ నాత్మఁ దలఁతు.

శ్లో. నతే సదృశిరే రామం, దహంత మరివాహినీమ్
మోహితాఃపరమాస్త్రేణ, గాంధర్వేణ మహాత్మనా.

ను నరచూడామణి రామభూవిభుఁడు గాం♦ధర్వంబునఁ మాఱ్చుచో
బరసేనాతతి మోహితాత్మ మయి ది♦గ్భ్రాంతిం గొనెఁ; వే పర
స్పరమిత్రు రాముఁడుగాఁ దలంచుచును ద♦శాస్యారిశ్యముం దోఁపఁగా
బొరి నన్యోన్యముఁ గ్రుద్ధచిత్తు లగుచుం ♦ బోకార్చి రాకాశులన్.

శ్లో. ప్రణమ్య దేవతాభ్యశ్చ, బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ
బద్ధాంజలిపుటా చేద, మువా చాగ్నిసమీపతః.

కం. ప్రవిమలగుణజానకి హ,స్యనవలు సమీపించి మోడ్చి ♦ హస్తములు మదిఁ
గ్రహనిషద్వీప్రుల మ్రొక్కుచుఁ, బనసఖుం గూర్చి యిట్లు ♦ పలికెఁ భక్తిన్.

శ్లో చలనా స్పర్వతేంద్రస్య,గణా దేవాశ్చ కంపిరే
చచాల పార్వతీ చాపి, త దాశ్లిష్టా మహేశ్వరమ్.

కం.చోద్యంబుగ నతఁ డగ్గిరి,మాద్యన్నతి నూఁపఁ బ్రమథ♦మండలి వణఁకెఁ
బ్రోద్యత్కంపంబున దే, వాద్యుని గిరిరాజతనయ ♦ యాశ్లేషించెన్.

శ్లో. దారాః పుత్రాః పురం రాష్ట్రం, భోగాచ్ఛాదనభాజనమ్
సర్వ మే వావిభక్తం నో, భవిష్యతి హరీశ్వర.

కం.దారలు పుత్రులు పురమును, శ్రీరాష్ట్రము భోగములును♦జేలలు సకలా
హారంబులు నవిభక్తము, లారఁగ మనకిపురకు వ♦నాఁటేళ యగున్.

శ్లో. యామేవరాత్రిం శత్రుఘ్నః, పర్ణశాలాం సమావిశత్
తామేవరాత్రిం సీతాపి, ప్రసూతా దారకద్వయమ్.

కం.యామవతి దేనియం దా, రామానుజుఁ డుండెఁ బర్ణ♦శమ్యగృహమునన్
భూమీతనుజాతయు నా, యామవతీ వేళ సుతుల ♦ నమడలఁ గాంచెన్.

శ్లో. ఇదంరామాయణం కృత్స్నం, గాయత్రీబీజసంయుతమ్
త్రిసంధ్యం యః పఠే న్నిత్యం, సర్వపాపైః ప్రముచ్యతే.

కం.గాయత్రీయుత మీరా,మాయణముఁ జేపు మాపు♦మధ్యాహ్నమునం
దాయతశ్రద్ధఁ బఠించినఁ, బాయును బాపములు రామ♦భద్రునికరుణన్.

శ్రీగాయత్రీరామాయణము సంపూర్ణము.

శ్రీరామచంద్రార్పణమస్తు

శ్రీ రామ స్తుతి.

బాలకాండము.

శ్రీమన్నవికులదీపక రామ
ఘోరానురమోహాంతక రామ
శ్రితజనకల్పక సీతారామ
కౌశికలబ్ధాఖిలశర రామ
రాక్షసకులబలశిక్షక రామ
విశ్వామిత్రసవావన రామ
భక్తావనసువిచక్షణ రామ
మారీచస్తయవారక రామ
మాయాతీతగుణాంచిత రామ
వైదేహ్యదపటుపదనఖ రామ
సత్త్వైకగుణాధిష్ఠిత రామ
గౌతమహృదయానందన రామ
యజ్ఞేశ్వరహితపూజిత రామ
జనకతపఃఫలగూఢక రామ
కరధృతధర్మవిరాజిత రామ
ఖండితభర్గశరాసన రామ
నరసురవరదాభయ రామ
భోగీతసయాసంగత రామ
భాసాతీతగుణోజ్జ్వల రామ
నిర్జితభార్గవకులమణి రామ
ధృతమానవరూపాంచిత రామ
సాకేతపురీభూషణ రామ
నతవిధిశక్రోమాధవ రామ
సీతాహృత్పంజరశుక రామ
కౌసల్యావరనందన రామ
రామరామశ్రీరామా రామ
దశరథతోషణకారణ రామ
రామరామజయసీతా రామ.

అయోధ్యాకాండము.

కైకయతనయావంచిత రామ
చిత్రకూటతటనివసన రామ
పిత్రాజ్ఞాపరిపాలన రామ
క్రైకేయీతనయార్చిత రామ
సీతాలక్ష్మణసేవిత రామ
కృతవైదేహికజయరాఘవ రామ
భరమసుహృద్గుహపూజిత రామ
భూమిధవీకృతపాదుక రామ
ధృతతాపసవేషాంచిత రామ
రామరామశ్రీరామా రామ
భారద్వాజసుదావహ రామ
రామరామజయసీతా రామ.

ఆరణ్యకాండము.

భీకరకాననవిహారణ రామ
మాయాహరిణోద్వంచిత రామ
క్రూరవిరాధవిదారణ రామ
దారితమారీచాసుర రామ
దత్తాభయమునిజనగణ రామ
దైత్యేశ్వరహృతభూసుత రామ
తారణకారణవర్జన రామ
దారాన్వేషణతత్పర రామ
దివ్యమహామునిసన్నుత రామ
గృధ్రాధిపసంబోధిత రామ
కుంభజదత్తమహాయుధ రామ
గంధకబంధోన్మంధన రామ
పుణ్యసుతీక్ష్ణాభ్యర్చిత రామ
శబరీదత్తఫలాశన రామ
పరిచితగృధ్రకులాధిప రామ
పంపాలోకనదుఃఖిత రామ
పంచవటీతటవర్తన రామ
పవనాత్మజసంపూజిత రామ
హృతశూర్పణఖానాసిక రామ
రామరామశ్రీరామా రామ
హతఖరదూషణదానవ రామ
రామరామజయసీతా రామ

కిష్కింధాకాండము.

రవిజనివేదితనిజకథ రామ
వానరసేనాపరివృత రామ
ప్రాప్తానిజాభూషణ రామ
సీతాలోకనతత్పర రామ
లీలోత్క్షిప్తసురథను రామ
ప్రేషితవానరనాయక రామ
ఖండితసప్తమహీరుహా రామ
మారుతసుతదత్తోర్మిక రామ
ఏకాశుగనిహతేంద్రజ రామ
గృధ్రసుబోధితవానర రామ
అభిషిక్తార్కతనూభవ రామ
రామరామశ్రీరామా రామ
గిరిసర్యంతరనివసన రామ
రామరామజయసీతా రామ.

సుందరకాండము.

జలనిధిలంఘనపటుభట రామ
భస్మీకృతలంకాపుర రామ
లంకాంతకసముపాసిత రామ
ప్రాప్తసతీచూడామణి రామ
సీతానందకరార్చిత రామ
జలనిధివేలావాసక రామ
విశ్రాపితనిజనామక రామ
రామరామశ్రీరామా రామ
దూషితరావణవిక్రమ రామ
రామరామజయసీతారామ.

శ్రీరామనుతి.

యుద్ధకాండము.

శరణాక్రాంతవిభీషణ రామ శుచిపరిశోధితభూమిజ రామ
శయనీకృతదర్భోత్కర రామ బ్రహ్మేంద్రాదిసమీడిత రామ
జలనిధిగర్వనివారక రామ దశరథకర్మనమోదిత రామ
వారిధిబంధనకౌశల రామ మృతవానరసంజీవన రామ
విపులసువేలాచలగత రామ పుష్పకయానారోహణ రామ
అహిపాశోత్కరపీడిత రామ భారద్వాజార్చితపద రామ
ఖండితఫణిశరబంధన రామ పూరితభరత కుతూహల రామ
ఘటకర్ణాసురవిపళన రామ జనయిత్రీహర్షప్రద రామ
నిర్ధితేంద్రజిదాహ్వయ రామ నరవానరదిలిజావృత రామ
నాశితమూలబలోత్కర రామ అభిషేకోత్సవహర్షిత రామ
రావణకంఠవిలుంఠక రామ కరుణాముద్రితవీక్షణ రామ
అభిషిక్తాహితసోదర రామ రామరామశ్రీరామా రామ
సీతాలోకనకౌతుక రామ రామరామజయసీతా రామ.

ఉత్తరకాండము.

సంజీవితవిప్రార్భక రామ సుబ్బరాయసంపూజిత రామ
స్మరణైకసుతుష్టాస్థక రామ పాహిపాహిరఘునాయక రామ
అపవాదభయైకార్దిత రామ భక్తత్రాణపరాయణ రామ
ఆజడమోక్షప్రదపటు రామ రామరామశ్రీరామా రామ
ఏకశిలానగరాలయ రామ రామరామజయసీతా రామ.

శ్రీరామార్పణమస్తు

శ్రీరామాయనమః.

ఆపదుద్ధారకస్తోత్రము.

హరిః. ఓమ్. అస్యశ్రీఆపదుద్ధారకస్తోత్రస్య వసిష్ఠోభగవాన్ ఋషిః। అనుష్టుప్ఛందః। శ్రీరామచంద్రో దేవతా। శ్రీం బీజం - రాం శక్తిః - మం కీలకం। మమ ఆపదుద్ధారక శ్రీరామచంద్రప్రసాదసిద్ధ్యర్థే జపేవినియోగః। ఆపదామపహర్తారం - అంగుష్ఠాభ్యాన్నమః, దాతారంసర్వసంపదాం - తర్జనీభ్యాన్నమః, లోకాభిరామం - మధ్యమాభ్యాన్నమః, శ్రీరామం - అనామికాభ్యాన్నమః, భూయోభూయో - కనిష్ఠికాభ్యాన్నమః, నమామ్యహం - కరతలకరపృష్ఠాభ్యాన్నమః। ఏవంహృదయాదిన్యాసః। భూర్భువస్సువరోమితి దిగ్బంధః॥ ధ్యానం॥ ఆర్తానామార్తిహంతారం, భీతానాం భయనాశనమ్। ద్విషతాం కాలదండంచ, రామచంద్రం నమామ్యహమ్॥ చాపం ధునాన స్తనయిత్నుఘోషం, కర్షన్నిషంగాదిషు మార్గణిఘ్నమ్। ఆపత్సు భూయాదభయప్రదో మే, సాకం సుమిత్రాతనయేన రామః॥ ఆపదా మపహర్తారం, దాతారం సర్వసంపదామ్। లోకాభిరామం శ్రీరామం, భూయోభూయో నమామ్యహమ్॥

ఆపన్నజనరక్షైక, దక్షోయామిత తేజసే
నమోస్తు విష్ణవే తుభ్యం, రామాయాపన్నివారిణే. ఆపదా. ౧

పదాంభోజరజస్పర్శి, పవిత్రమునియోషితే
నమోస్తు సీతాపతయే, రామాయాపన్నివారిణే. ఆపదా. ౨

చాపనేవేంద్రమహోత్థ, గజపంచాస్యరూపిణే
నమోస్తు రఘునాథాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౩

మహిజాకుచసంలగ్న, కుంకుమాంగణవక్షసే
నమః కల్యాణరూపాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౪

పద్మసమ్భవ భూతేశ, మునిసంస్తుతకీర్తయే
నమోమార్గణవంశాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౫

హరత్యార్తించ లోకానాం, యో వా మధుసిషూదనః
నమోస్తు హరయే తుభ్యం, రామాయాపన్నివారిణే. ఆపదా. ౬

లోపకాగణసంసార, గజసింహస్వరూపిణే
నమో వేదాన్తవేద్యాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౭

రంగత్తరంగజలధి, గర్వీహృచ్ఛరధారిణే
నమః ప్రతాపహంతాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౪

దారాసహితచంద్రాన, శంసధ్యాతశ్వమూర్తయే
నమ స్సుశ్యస్వహంతాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౯

తారానాయకసంకాశ, పవనాయ మహాజసే
నమోస్తు గాఢకామాంత్రే, రామాయాపన్నివారిణే. ఆపదా. ౧౦

రమ్యసానుసచ్చిత్ర, కూటాశ్రమవిహారిణే
నమ సేనమిత్రిసేవ్యాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౧౧

సర్వదేవాహితాసక్త, దశాననవినాశినే
నమః కలుషసంహర్త్రే, రామాయాపన్నివారిణే. ఆపదా. ౧౨

రత్నసానునివాసైక, సంధ్యపాదాంబుజాయచ
నమ స్త్రైలోక్యనాథాయ, రామాయాపన్నివారిణే ఆపదా. ౧౩

సంసారబంధమోక్షైక, హేతునామస్ప్రకాశినే
నమః కలుషసంహర్త్రే, రామాయాపన్నివారిణే. ఆపదా. ౧౪

పవనాశుసంస్పృష్ట, వాకీచారిసురారయే
నమో ముష్టిధరాత్రే, రామాయాపన్నివారిణే. ఆపదా. ౧౫

దారంబికేగరభక్ష్మాఘ, మహాదానందదాయినే
నమః కమలనేత్రాయ, రామాయాపన్నివారిణే. ఆపదా ౧౬

లోకత్రయోద్వేగకర, కుంభకర్ణశిరశ్ఛిదే
నమో భీషణహంతాయ, రామాయాపన్నివారిణే ఆపదా. ౧౭

కాకాసుగ్రహనయన, హాల్లీలాస్త్రధారిణే
నమో భృకేకపంద్యాయ, రామాయాపన్నివారిణే ఆపదా ౧౮

భీమకాయమహాక్రాంత, బలివీర్యైకసంపదే
నమో వామనరూపాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౧౯

రాజీవనేత్రసుస్థాన, రుచిరాంగిసుశోచిసే
నమః కైవల్యసిధియే, రామాయాపన్నివారిణే. ఆపదా. ౨౦

మందమారుతసంపీత, మందారపృదువాసినే
నమః పల్లవహస్తాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౨౧

శ్రీకంఠచాపదళన, ధురీణబలబాహవే
నమ స్సీతానుపక్తాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౨౨

రాజరాజసుహృద్యోపా,ర్చితమంగళమూర్తయే
నమ ఇక్ష్వాకువంశ్యాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౨౩

మంజులాకగ్నివిక్షేప, లోలస్సకైకవిలాసినే
నమ: పోషితభక్తాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౨౪

భీకారిభూధరకోపండ, మూర్తిచ్ఛేదస్వహేతవే
నమ: ప్రతాపహీనాయ, రామాయాపన్నివారిణే ఆపదా. ౨౫

యోగీంద్రహృత్సరోజాత, మధుపాయ మహాత్మనే
నమో రాజాధిరాజాయ, రామాయాపన్నివారిణే ఆపదా. ౨౬

భూసనాహస్వహేతాయ, నమో భూరిప్రదాయినే
నమ: కోమలదేహాయ, రామాయాపన్నివారిణే ఆపదా. ౨౭

యోపాంజలివినిష్కృష్ట, లాజాంచితనమస్కృతే
నమ స్సౌందర్యనిధయే, రామాయాపన్నివారిణే. ఆపదా. ౨౮

సకోటివినిర్భిన్న, దైత్యాధిపతినఖ్నే
నమో నృసింహారూపాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౨౯

మాయామానుషదేహాయ, వేదోద్ధరణహేతవే
నమోస్తు పక్షస్వహేతాయ, రామాయాపన్నివారిణే. ఆపదా. ౩౦

మిత్రకన్యానుహోదిన్య, మహిమోన్మానిదాత్మనే
నమో బ్రహ్మస్వరూపాయ, రామాయాపన్నివారిణే ఆపదా. ౩౧

అహంకారేతరజన, స్వాంతసౌధవిహారిణే
నమోస్తు చిక్షస్వహేతాయ, రామాయాపన్నివారిణే ఆపదా. ౩౨

సీతాలక్ష్మణసంశోభి, పార్శ్వాయ మహాత్మనే
నమ: పట్టాభిషిక్తాయ, రామాయాపన్నివారిణే ఆపదా. ౩౩

ఇమం స్తవం భగవతి:, పఠేద్యస్తు ప్రయతమానస:
ప్రభాతే వా ప్రదోషే వా, రామస్యాపన్నివారణ
సతు తీర్త్వాభవాంభోధి, మూలం సకలాభీష్ట
రామసాయుజ్య మాప్నోతి, జేజేప్రసాదత:. ౩౫

కారాగృహాదిబాధాసు, సంప్రాప్తే బహుసంకటే
ఆపన్నివారకం స్తోత్రం, పఠేద్యస్తు యథావిధి. 3౬

సంయోజ్యానుష్టుభంమంత్ర, మనుశ్లోకం స్మరన్ విభుః
సప్తాహం సర్వబాధేభ్యో, ముచ్యతే నాత్ర సంశయః. 3౭

ద్వాత్రింశద్వారజపతః, ప్రత్యహం సుదృఢవ్రతః
వైశాఖే భాను మాలోక్య, ప్రత్యహం శతసంఖ్యయా. 3౮

ధనేన ధనదప్రఖ్యాం, లభతే నాత్ర సంశయః
బహునాత్ర కిముక్తేన, యం యం కామయతే నరః. 3౯

తం తం కామ మవాప్నోతి. స్తోత్రేణానేన మానవః
యంత్రపూజావిధానేన, జపహోమాదితర్పణైః. ౪౦

యస్తు కుర్వీతసహసా,సర్వాన్ కామా నవాప్నుయాత్
ఇహలోకే సుఖీభూత్వా, పరే ముక్తో భవిష్యతి. అనుదా. ౪౧

ఇతి శ్రీ అగస్త్య సంహితాయాం ఉమామహేశ్వరసంవాదే
ఆపదుద్ధారకస్తోత్రపరనామ ఏకత్రింశోధ్యాయః.

ఓం తత్సత్ బ్రహ్మార్పణ మస్తు

THE RÂMÂYANA.

"(THIS IS AN APPRECIATION OF THE GREAT POEM BY A FAMOUS WESTERN WRITER.)"

THE year 1863 will always be to me dear and blessed, for in it I was privileged to read for the first time the great sacred poem of India—the divine *Ramayana*.

"When this poem was first sung, Brahma Himself was ravished with it. Gods, geniuses, all beings from birds to serpents, men and holy anchorites exclaimed: "Oh! the sweet poem which we would always gladly hear. Oh! enrapturing song! How it imitates nature! How clearly we see this long history! It lives under our very eyes."

"Happy he who reads this book entire. Happy he who has read but the half of it. It makes the Brahmana wise, the soldier brave, the merchant rich. If, by chance, a slave (Pariah) hears it, he becomes ennobled. He who reads the *Ramayana* is absolved from all his sins."

This last expression is no delusion of the fancy. This great stream of poetry sweeps away our abiding sin, the dregs, the bitter leaven, which time brings and leaves in us, it washes away and thus makes us pure. Whoever feels his heart dry let him drink of the *Ramayana*. Whoever has lost what was dear to him and is plunged in sorrow let him draw from it the sweet comforts and sympathies of nature. Whoever has labored too much and wished too much, let him drink from this cup a deep draught of life and youth.

Man cannot always work. Every year he must rest, take breath, and renew himself at the great living springs which preserve their eternal freshness. But where are these to be found except at the cradle of our race—on the sacred summits whence descend on one side the Indus and the Ganga, and on the other the torrents of Persia, the rivers of Paradise?

Everything is narrow in the west. Greece is so small that I am stifled in it; Judea is so dry that I pant in it. Let me glance at the side of high Asia towards the deep Orient. There I have my immense poem as vast as the Indian Sea, blessed and adorned by the sun—a book of divine harmony, where nothing jars. A calm peace pervades it, and even in the midst of

battle described in it we perceive an infinite sweetness, a boundless brotherhood, which extends to every living thing; an ocean without bottom or shore, full of love, pity and clemency. I have found that for which I was looking—the Bible of goodness. Receive me then, great poem. Let me plunge in thee, O Sea of milk.

It is only quite recently that the whole of this poem has been translated. It has always been judged by an isolated part or an interpolated episode, directly contrary to its spirit. Now that it has appeared in all its truth and grandeur, it is easy to see that whoever was its last compiler, it is the outgrowth of India—the product of its ages. During perhaps two thousand years the Hindus gave utterance to the *Ramayana* in the different songs and recitals which constitute this epic; and for the last two thousand years they have enacted it in the popular dramas, which were and are still represented at the great national festivals.

It is not a mere poem. It is a kind of Bible which, with the sacred traditions, contains nature, society, the arts, the Indian scenery, vegetation, animals, and the changes of the year in the peculiar enchantments of the different seasons. We cannot judge such a book as we would the Iliad. It has never undergone those expurgations and corrections to which the Homeric poems have been subjected by the great critics of Greece, the greatest of the world. It has had no Antiarchus. It comes to us unaltered. We see this in its numerous repititions, and in some of its descriptions, which recur two or three times and even oftener. We see this also in the many additions which have been made to it at sundry times. Here we meet with facts of such antiquity as to reach back to the cradle of India, and again with things comparatively modern and of such delicate sweetness and fine melody as would seem to be Italian.

It has not been arranged with that skill which characterises the literary works of the West. No one has taken such trouble with it. Every one has relied on the unity, which such an immense diversity receives from vague harmony in which the shades, the colors and even the opposite tunes are blended. It is like the forest and the mountain which it describes. Under gigantic trees, there is a superabundant life, which springs up from smaller trees and from an infinitude of shrubs and humbler plants, which those woodgiants permit to exist under them, and over which they pour down their showers of blossoms, and these great vegetable amphitheatres are full of life. On high soar and flutter birds of a hundred kinds and colors; apes swing from the immediate branches, and now and then the mild-eyed gazelle is

seen beneath. Is this totally a chaos? By no means. The agreeing diversities deck themselves with a commingling charm. At evening, when the sun extinguishes his overwhelming light in the Ganga, when the noises of life are silent, the skirt of the forest exhibits all this animation, so diverse and yet so well blended in the peace of the sweetest twilight, in which all things love each other and sing together. A common melody emerges. This is the *Ramayana*.

JULES MICHELET,

(the French historian in his *Bible of Humanity*.)

Taken from Madame Annie Besant's "In the Defence of Hinduism."

ఆర్యసంతతిశరీరంబున జనియించిన విపరీతవిమర్శకవ్యాధుల కీఖండాంతర మతాంతరజనిత విభీషణవాక్యంబులు మహోషధంబులయి పరిణమించునుగాక. వివేకముతోడ వాల్మీకిరామాయణమును శోధించిన యూర్యనర్యులు నరవిందఘోషు ఎం. ఏ., గారివలె నిట్లు ప్రశంసింతురు.

"It has been said, truly, that the Ramayana represents an ideal society and assumed, illogicaly, that it must therefore represent an imaginary one. The argument ignores the alternative of a real society idealised. No poet could evolve out of his own imagination a picture at once so collosal, so minute and so consistent in every detail. No number of poets could do it without stumbling into fatal incompatibilities either of fact or of view, such as we find defacing the Mahabharata."

* * * * * * *

" . ... The Ramayan, the grandest and most paradoxical poem in the world, which becomes unmatchably sublime by disdaining all consistent pursuit of sublimity, supremely artistic by putting aside all the conventional limitations of art, magnificently dramatic by disregarding all dramatic illusion, the uniquely epic by handling the least as well as the most epic material Not all perhaps can enter at once into the spirit of this masterpiece, but those who have once done so, will never admit any poem in the world as its superior."—*Extract from Indian Review, July 1902.*

శ్రీరస్తు.

శ్రీమదాంధ్ర వాల్మీకిరామాయణ

విషయసూచిక.

బాలకాండము.

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
	ఇష్టదేవతాస్తుతి	౧
	సంస్కృతకవీంద్ర వినతి	౨
	ఆంధ్రకవీశ్వర వినుతి	,,
	మిత్రప్రశంస	౩
	స్వవిషయము	౪
	కవికృతపూర్వగ్రంథసంగ్రహపట్టిక	౫
	వితర్కాదికము	,,
	ఉత్సాహకారణ భగవద్దత్తోభయ వాగ్దానము	౧౦
	గ్రంథారంభము..	౧౧
౧	వాల్మీకులకు వారదుఁడు సంక్షేపముగ రామాయణ ముపదేశించుట	,,
,,	సంక్షేపరామాయణము సమాప్తము	౧౪
౨	వాల్మీకి తమసాతీరంబున విహరించుట	,,
,,	బోయ క్రౌంచపక్షిని వధించుట వాల్మీకి చూచుట	౧౫
,,	వాల్మీకి మహర్షి బోయను శపించుట	,,
,,	బ్రహ్మ వాల్మీకిని జూడ వచ్చుట	౧౯
,,	బ్రహ్మ వాల్మీకిని రామాయణముఁ జెప్ప నియమించుట	౨౦
౩	వాల్మీకి యోగదృష్టిచే రామచరిత మంతయుఁ గనుట	౨౧
౪	ప్రబంధవైలక్షణ్యకథనము	౨౩
,,	కుశలవులు రామాయణము నయోధ్యాపురంబున గానము సేయుట	౨౪
,,	రామాయణము గానము సేయుకుశలవుల శ్రీరాములు పిలిపించుట	౨౫
౫	శ్రీరామాయణకథాప్రారంభము	౨౬
,,	అయోధ్యాపురవర్ణనము	౨౭
౬	దశరథమహారాజగుణవర్ణనము	౨౮
,,	అయోధ్యాపురజనవర్ణనము	,,
౭	మంత్రిజనవర్ణనము	౩౦
౮	దశరథుఁడు దనపుత్రహీనతకు విచారపడుట	౩౧
,,	దశరథుఁ డశ్వమేధయాగముఁ జేయ యోజించుట	౩౨

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౯	దశరథునకు సుమంత్రుఁడు సనత్కుమారవచనంబులఁ దెల్పుట	౩౪
౧౦	సుమంత్రుఁడు దశరథునకు ఋష్యశృంగచరిత్ర మెలుపుట	౩౫
౧౦, ౧౧	వేశ్యలు ఋష్యశృంగుని వంచించి తోడి తెచ్చుట	౩౬
౧౧	దశరథుఁడు ఋష్యశృంగునిఁ దోడితేరఁ బయనించుట	౩౮
,,	దశరథుఁడు ఋష్యశృంగునితో నయోధ్యఁ బ్రవేశించుట	౩౯
౧౨, ౧౩	దశరథుఁ డశ్వమేధయాగము సేయు యత్నించుట	౪౦
౧౩	వసిష్ఠుఁడు యజ్ఞసంభారములు సిద్ధము చేయించుట	౪౧
,,	వసిష్ఠుఁడు రాజులను బిల్వ సుమంత్రుని నియమించుట	౪౨
,,	యజ్ఞంబుఁ జూడ నానాదేశములరాజు లయోధ్యకు వచ్చుట	౪౩
౧౪	అశ్వమేధయాగప్రారంభము	౪౪
,,	యూపస్తంభప్రతిష్ఠ	౪౫
౧౫	దశరథుఁడు పుత్రకామేష్టిఁ జేయుట	౪౭
,,	దేవతలు రావణుఁడు పెట్టుసంకటముల బ్రహ్మతో విన్నవించుట	,,
,,	శ్రీవిష్ణుమూర్తి దేవతలకుఁ బ్రత్యక్ష మగుట	౪౮
,,	విష్ణువుతో దేవతలు తమసంకటంబుల విన్నవించుట	,,
,,	విష్ణుమూర్తి దేవతల కభయ మిచ్చుట	౪౯
౧౬	దేవతలు విష్ణువును మానవావతార మెత్తఁ బ్రార్థించుట	,,
,,	దశరథునకుఁ బ్రాజాపత్యపురుషుఁడు పాయసం బిచ్చుట	౫౦
	దశరథుఁడు తనభార్యలకుఁ బాయసముఁ బంచి యిచ్చుట	౫౧
౧౭	బ్రహ్మ దేవతలను వానరుల సృజింప నియమించుట	,,
,,	వానరోత్పత్తి వివరణము	౫౨
౧౮	శ్రీకౌసల్యాదేవి గర్భము ధరించుట	౫౩
,,	శ్రీభగవచ్చతారఘట్టము	౫౪
,,	శ్రీరాముని శైశవవర్ణనము	౫౫
,,	రాజకుమారగుణవర్ణనము	౫౬
,,	విశ్వామిత్రుఁడు దశరథునిఁ జూడ వచ్చుట	౫౭
,,	దశరథుఁడు విశ్వామిత్రుని రాకకుఁ గారణ మడుగుట	౫౮
౧౯	విశ్వామిత్రుఁడు దశరథునకుఁ దనరాకకుఁ గారణముఁ జెప్పుట	౫౯
,,	విశ్వామిత్రుఁడు శ్రీరామునిఁ దనతోడఁ బంపు మని దశరథు నడుగుట ..	,,
౨౦	శ్రీరామునిఁ బంపఁజాలక దశరథుఁడు పరితపించుట	౬౦
,,	దశరథుఁడు విశ్వామిత్రుని యజ్ఞవిఘ్నకరు లగురాక్షసులవృత్తాంత మడుగుట	౬౧
,,	దశరథుఁడు శ్రీరాములను బంప నిరాకరించుట	౬౨
౨౧	విశ్వామిత్రుఁడు దశరథునకై గోపించుట	,,
,,	వసిష్ఠుఁడు దశరథునకు శ్రీరామునిఁ బంప బోధించుట	౬౩
౨౨, ౨౩	దశరథుఁడు రామలక్ష్మణులను విశ్వామిత్రునికెంట నంపుట	౬౪

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౨౩	విశ్వామిత్రుఁడు రామునకు బలాతిబల లనువిద్యల నిచ్చుట	౬౫
౨౩, ౨౪	విశ్వామిత్రుఁడు రామునకు నంగదేశవృత్తాంతముఁ దెలుపుట	౬౬
౨౪	విశ్వామిత్రుఁడు రామునకు సరయూవృత్తాంతముఁ దెలుపుట	౬౭
,,	విశ్వామిత్రుఁడు రామునకు మలదకరూశములవృత్తాంతముఁ దెలుపుట	౬౮
,,	విశ్వామిత్రుఁడు రామునకుఁ దాటకావృత్తాంతంబుఁ దెలుపుట	,,
౨౫	తాటక నగస్త్యుఁడు శపించుట	౬౯
,,	తాటకను జంప విశ్వామిత్రుఁడు రామునికి బోధించుట	,,
౨౬	శ్రీరాముఁడు తాటకను వధించుట ✓	౭౦
౨౭	విశ్వామిత్రుఁడు శ్రీరామునకు దివ్యాస్త్రంబు లొసంగుట	౭౨
౨౮	విశ్వామిత్రుఁడు శ్రీరామున కుపసంహారాస్త్రంబు లొసంగుట	౭౩
,,	శ్రీరామున కుపసంహారాస్త్ర దేవతలు ప్రత్యక్ష మగుట	,,
౨౯	శ్రీరామునకు విశ్వామిత్రుఁడు సిద్ధాశ్రమవృత్తాంతముఁ దెల్పుట ✓.. ..	౭౪
౩౦, ౩౧	శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రయాగరక్షణం బొనర్చుట	౭౬
౩౧	శ్రీరాముఁడు మారీచునిఁ బాఱఁదోలి సుబాహువును వధించుట	౭౭
,,	విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులను మిథిలానగరమునకుఁ దోడ్కొ—ని పోవుట..✓	౭౮
౩౨	విశ్వామిత్రుఁడు తనవంశకథ శ్రీరామునకుఁ జెప్పుట ✓	౭౯
,,	కుశనాభపుత్రికల వృత్తాంతము	౮౦
౩౩, ౩౪	కుశనాభసుతులు తమ్ముఁ బవమానుఁ డవమానించుట దండ్రికిఁ దెల్పుట.. ..	౮౧
౩౪	బ్రహ్మదత్తుచరిత్రము	౮౨
౩౪, ౩౫	రాత్రి వర్ణనము	౮౪
౩౫	శ్రీరాములు గంగానదీవృత్తాంతము విశ్వామిత్రు నడుగుట	౮౫
౩౬	గంగ త్రిపథగ యైనవృత్తాంతము శ్రీరాములకు విశ్వామిత్రుఁడు దెల్పుట ..	౮౬
,,	పార్వతీదేవి దేవతల శపించుట✓	౮౭
౩౭	కుమారస్వామి జననచరిత్రము	౮౮
,,	శ్రీకుమారస్వామి జననము	౮౯
౩౮	సగరచక్రవర్తివృత్తాంతప్రారంభము✓	,,
౩౯	సగరుఁడు డశ్వమేధము సేయ నింద్రుండు యజ్ఞాశ్వము నపహరించుట ..	౯౧
,,	సగరకుమారు లశ్వమునిమిత్తమై భూమిని ద్రవ్వుట	,,
౩౯, ౪౦	దేవతలు బ్రహ్మతో సగరకుమారులవలనిరాయిడి విన్నవించుట	౯౩
౪౦, ౪౧	సగరకుమారులు కపిలుకోపాగ్నిని భస్మీభూతు లగుట..	౯౩
౪౧	అంశుమంతుఁడు యజ్ఞాశ్వము వెదకఁ బోవుట	౯౪
,,	పితృవ్యులకై వగచునంశుమంతుని గరుడుం డూరార్చుట ✓..	,,
౪౧, ౪౨	అంశుమంతుని గరుత్మంతుఁడు గంగఁ దేర బోధించుట	౯౫
౪౨, ౪౩	భగీరథుఁడు గంగకై తపంబు చేయుట	,,
౪౩	గంగ రుద్రజటాజూటంబునఁ దిరుగుడు పడుట	౯౬

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౪౩	జహ్నుమని గంగాజలంబులొల్లఁ ద్రావుట	౯౪
౪౪, ౪౫	భగీరథునకు బ్రహ్మ ప్రత్యక్ష మగుట	,,
౪౫	గంగామాహాత్మ్యకథనము	౯౯
,,	శ్రీరాములు విశ్వామిత్రుని విశాలానగరవృత్తాంత మడుగుట	౧౦౦
,,	శివుఁడు హాలాహలమును మ్రింగుట	౧౦౧
,,	క్షీరసముద్రమున గన్యాంతరి లోనగువా రుదయించుట	,,
౪౬	దితి యింద్రునిఁ జంపుకొడుకునకై వ్రత మనుష్ఠించుట	౧౦౨
,,	ఇంద్రుఁడు దితిగర్భమున నున్నపిండంబును ఖండించుట	౧౦౩
౪౭	సప్తమరుత్తుల యుత్పత్తి	,,
,,	శ్రీరాములకు విశ్వామిత్రుఁడు విశాలాదేశవృత్తాంతంబుఁ దెలుపుట	౧౦౪
౪౮	సుమతివిశ్వామిత్రులసంభాషణము	,,
,,	గౌతమాశ్రమవృత్తాంతప్రారంభము	౧౦౫
౪౯, ౫౯	గౌతముఁ డహల్యను నింద్రుని శపించుట	౧౦౬
౫౯, ౫౦	అహల్యాశాపవిమోక్షణము	౧౦౭
౫౦, ౫౧	జనకవిశ్వామిత్రులసంభాషణము	,,
౫౧	శ్రీరాములకు శతానందుఁడు విశ్వామిత్రపూర్వవృత్తాంతముఁ దెలుపుట ..	౧౦౯
౫౨	విశ్వామిత్రుఁడు వసిష్ఠు నాశ్రమంబునకుఁ బోవుట	౧౧౦
౫౨, ౫౩	వసిష్ఠుఁడు విశ్వామిత్రు నికి విందు సేయుట	,,
౫౩	విశ్వామిత్రుఁడు దనకుఁ గామధేనువు నిమ్మని వసిష్ఠు నడుగుట	౧౧౧
౫౪	విశ్వామిత్రుఁడు కామధేనువును బలాత్కరించి పట్టుకొని పోవుట	౧౧౨
౫౪, ౫౫	కామధేనుకల్పితసైన్యములచే విశ్వామిత్రసేన నాశ మగుట	౧౧౩
౫౫, ౫౬	వసిష్ఠవిశ్వామిత్రుల యుద్ధము	౧౧౪
౫౬, ౫౭	విశ్వామిత్రుఁడు పరిభవ మంది తపస్సు చేసి నిశ్చయించుకొనుట ..	౧౧౬
౫౭, ౬౦	త్రిశంకూపాఖ్యానము	,,
౬౦, ౬౧	విశ్వామిత్రుఁడు త్రిశంకుని స్వర్గంబున కనుచుట	౧౨౦
౬౧	శునశ్శేపోపాఖ్యానము	౧౨౨
౬౨	శునశ్శేపుఁడు విశ్వామిత్రు శరణుఁ బొచ్చుట	౧౨౩
౬౩	విశ్వామిత్రుఁడు మేనకను మోహించుట	౧౨౪
,,	విశ్వామిత్రుఁడు మహర్షి యగుట	౧౨౫
౬౪	రంభ విశ్వామిత్రునితపంబుఁ జెఱుపఁ బోవుట	౧౨౬
,,	విశ్వామిత్రుఁడు రంభను శిలగా శపించుట	౧౨౭
౬౫	విశ్వామిత్రుఁడు ఘోరతపంబు చేయుట	,,
,,	బ్రహ్మ విశ్వామిత్రునకు బ్రహ్మర్షిత్వ మిచ్చుట..	౧౨౮
౬౬	విశ్వామిత్రుఁడు జనకునితో రాములక్ష్మణులకు శివునివింటిం జూపుమని చెప్పుట	౧౨౯
౬౭	జనకుఁడు రామలక్ష్మణులకు శివునివింటిని జూపుట	౧౩౦

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౬౭	శ్రీరాముఁడు హరువిల్లు విఱుచుట	౧౩౧
౬౮, ౬౯	జనకుఁడు దశరథు నొద్దకు దూతలఁ బంపుట	,,
౬౯, ౭౦	జనకుఁడు దశరథునితోఁ గుశలప్రశ్న సేయుట	౧౩౩
౭౦	వసిష్ఠుఁడు జనకునితో సూర్యవంశక్రమంబుఁ జెలుఁపుట	౧౩౪
౭౧, ౭౨	జనకుఁడు వసిష్ఠునకు నిజవంశక్రమంబుఁ జెప్పుట	౧౩౬
౭౩	యుధాజిత్తు దశరథుఁ జూడ వచ్చుట	౧౩౮
౭౩, ౭౪	శ్రీసీతాకల్యాణఘట్టము	౧౩౯
౭౪	దశరథునకు మార్గమున నవశకునంబు లగుట	౧౪౧
,,	పరశురాముఁడు శ్రీరాములఁ జూడ వచ్చుట	౧౪౨
౭౫	దశరథుఁడు పరశురాముని శమింపఁ బ్రార్థించుట	,,
,,	శైవవైష్ణవధనుస్సుల వృత్తాంతము	౧౪౩
౭౬	శ్రీరాముఁడు పరశురాముని ధిక్కరించి నిస్తేజుఁ జేయుట	౧౪౪
,,	పరశురాముఁడు తనపుణ్యలోకంబులపై నస్త్ర మేయ శ్రీరాముఁ బ్రార్థించుట	౧౪౫
౭౭	పరశురాముఁడు పోయినవార్త దెలిపి శ్రీరాముఁడు దండ్రిని బ్రయాణము సేయఁగోరుట ,,	
,,	దశరథుఁడు లయోధ్యాపురిఁ బ్రవేశించుట	౧౪౬
,,	శ్రీసీతారాములు స్వపురంబున సుఖంబు లనుభవించుట	,,
,,	బాలకాండాంతపద్యములు	౧౪౭

అయోధ్యాకాండము.

౧	భరతుఁడు శత్రుఘ్నునితోఁగూడఁ దనమేనమామగారియింటికిఁ బోవుట ..	౧౪౯
,,	శ్రీరామచంద్రకళ్యాణగుణవర్ణనము	,,
,,	దశరథుఁడు శ్రీరామచంద్రు యువరాజుఁ జేయ యోజించుట	౧౫౨
౨	దశరథుఁడు శ్రీరాముని యువరాజుఁ జేయుఁ బెద్దలతో నాలోచించుట ..	,,
,,	దశరథునుపన్యాసము	౧౫౩
,,	పౌరులు శ్రీరాముఁడు యువరాజగుటకు సమ్మతించుట	౧౫౪
,,	పౌరులు శ్రీరామునిగుణముల వర్ణించుట	,,
౩	పట్టాభిషేకసంభారములు గూర్ప దశరథుఁ డాజ్ఞాపించుట	౧౫౬
,,	వసిష్ఠుఁడు మంత్రులకు వలసినసంభారములఁ జెప్పుట	౧౫౭
,,	దశరథుఁడు శ్రీరాములను సభకుఁ బిలిపించుట	౧౫౮
,,	దశరథుఁడు శ్రీరాములకుఁ దనయభిప్రాయంబుఁ దెలుపుట	౧౫౯
౪	దశరథుఁడు శ్రీరాములను దననగరికిఁ బిల్పించుట	౧౬౦
,,	దశరథుఁడు శ్రీరాములను యువరాజుఁ జేయుటకుఁ గారణము లతనితోఁ జెప్పుట ,,	
,,	శ్రీరాములు దశరథునికి సాష్టాంగ మెఱఁగి సెలవు గైకొని దనతెల్లియంతిపురికిఁ బోవుట	౧౬౧
,,	కౌసల్య శ్రీరాముని దీవించుట	౧౬౨
౫	దశరథుపంపున వసిష్ఠుఁడు సీతారాముల నుపవాసమ్ముంచుట .. .. ,,	

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౫	శ్రీరామపట్టాభిషేకమునకై జనులు గుంపులు గూడుట	౧౬౩
౬	శ్రీరాముండు నారాయణార్చనము సేయుట	౧౬౪
,,	శ్రీరామపట్టాభిషేకమునకై యయోధ్య యలంకరింపఁబడుట	,,
,,	పట్టాభిషేకవిషయకజనసంభాషణము	౧౬౫
౭	మంథర యయోధ్యాలంకారముఁ జూచుట	,,
,,	మంథర కైకేయికి శ్రీరామపట్టాభిషేకవార్తఁ దెలిపి దుఃఖించుట	౧౬౬
,,	పట్టాభిషేకవార్తఁ దెప్పినమంథరకుఁ గైక పారితోషిక మిచ్చుట	౧౬౭
౮	మంథర కైకను దూషించుట	౧౬౮
,,	మంథరకుఁ గైక శ్రీరాముని గుణములు వర్ణించి చెప్పుట	౧౬౯
,,	మంథర కైకకు దురోద్బోధన సేయుట	,,
౯	కైక మంథరను శ్రీరామపట్టాభిషేకము విఘ్నము సేయ నుపాయ మడుగుట ..	౧౭౧
,,	మంథర కైకకు రామపట్టాభిషేకము విఘ్నము సేయ నుపాయంబుఁ జెప్పుట	,,
,,	మంథర కైకకు రాజునై గోపము వచ్చినట్లు నటింప బోధించుట	౧౭౨
,,	కైక మంథరను మెచ్చుకొనుట	౧౭౩
౯, ౧౦	కైక కోపగృహముఁ జొచ్చుట	౧౭౪
౧౦	దశరథుఁడు పట్టాభిషేకవార్తఁ దెలుపఁ గైకగృహంబునకుఁ బోవుట ..	౧౭౬
,,	దశరథుఁడు కైక దుఃఖింపఁబడుటకుఁ గారణ మడుగుట	౧౭౭
౧౧	కైకకోర్కి నెఱవేర్చెద ననిదశరథుఁడు ప్రమాణము సేయుట	౧౭౮
,,	కైక తనపూర్వవరవృత్తాంతము దశరథునకుఁ జెప్పుట	౧౭౯
,,	కైక భరతపట్టాభిషేకము శ్రీరామప్రవాసము వరంబులుగఁ గోరుట ..	,,
౧౨	కైక గోరినవరంబుల విని దశరథుఁడు పరితపించుట	౧౮౦
,,	దశరథుఁడు కైకను దూషించుట	,,
,,	దశరథుఁడు శ్రీరామునిగుణముల వర్ణించుట	౧౮౧
,,	దశరథుఁడు కైకను వేఁడుకొనుట	౧౮౨
,,	కైక దశరథుని దూషించుట	,,
,,	కైక నిష్ఠురోక్తులఁ దశరథుఁడు విహ్వలుఁ డగుట	౧౮౩
౧౨, ౧౩	దశరథుఁడు కైకేయితో న్యాయనిష్ఠురము లాడుట	౧౮౪
౧౩	దశరథుఁడు కైకను గర్హించుట	౧౮౦
౧౪	కైక దశరథునకు సత్యంబు బోధించుట	,,
,,	దశరథుఁడు కైకను విషాదుట	౧౮౧
,,	వసిష్ఠుఁడు పట్టాభిషేకసంభారములతోఁ జనుదెంచుట	౧౮౨
,,	వసిష్ఠుఁడు దనరాక దశరథునకుఁ దెలుప సుమంత్రుఁ బంచుట	,,
,,	సుమంత్రుఁడు దశరథుని నిద్ర మేలుకొలుపుట	౧౮౩
౧౪, ౧౫	కైక సుమంత్రునితో శ్రీరామునిఁ దోడితెమ్మని చెప్పుట	౧౮౪
౧౫	సుమంత్రుఁడు సామంతరాజులతో సంభాషించుట	౧౮౫

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౧౫	దశరథుఁడు సుమంత్రునితో శ్రీరామునిఁ బిలుచుకొనిరమ్మని చెప్పుట ..	౧౯౫
౧౬	సుమంత్రుఁడు శ్రీరామునితో దశరథువాక్యంబుఁ జెప్పుట	౧౯౭
,,	శ్రీరాముఁడు సీతాదేవికి రాజాజ్ఞ నెఱిఁగించుట	,,
,,	శ్రీరాముఁడు దశరథుగృహమునకుఁ బోవుట	౧౯౮
౧౭	ప్రజలు శ్రీరాముని దీవించుట	౧౯౯
౧౮	శ్రీరాముఁడు దశరథుస్థితికి వగచుట	౨౦౦
,,	శ్రీరాముఁడు కైకను దశరథుదుఃఖపాటునకుఁ గారణ మడుగుట	౨౦౧
,,	శ్రీరామునితోఁ గైక తనవరవృత్తాంతముఁ దెల్పుట	౨౦౨
౧౯	శ్రీరాముఁ డరణ్యమునకుఁ బోవ నంగీకరించుట	౨౦౩
౧౯, ౨౦	శ్రీరాముఁడు కౌసల్యాగృహమునకుఁ బోవుట	౨౦౫
౨౦	శ్రీరాముఁడు కౌసల్యను జూచుట	౨౦౬
,,	శ్రీరాముఁడు తల్లితోఁ దా నరణ్యమునకుఁ బోవువార్తఁ జెప్పుట	౨౦౭
,,	శ్రీరాముఁ డరణ్యమునకుఁ బోవుట విని కౌసల్య దుఃఖించుట	౨౦౮
౨౧	లక్ష్మణుఁడు కౌసల్యతో శ్రీరాముఁ డరణ్యమునకుఁ బో రాదని చెప్పుట ..	౨౧౦
,,	లక్ష్మణుఁడు శ్రీరామునితో నరణ్యమునకుఁ బో వలదని చెప్పుట	,,
,,	శ్రీరాముఁడు కౌసల్యాలక్ష్మణుల నూరార్చుట	౨౧౨
౨౧, ౨౨	శ్రీరాముఁడు లక్ష్మణునకు ధర్మోపదేశంబుఁ జేయుట	౨౧౪
౨౨	శ్రీరాముఁడు లక్ష్మణునితో మేలుగీళ్లకు దైవము కారణ మని చెప్పుట ..	౨౧౫
౨౩	లక్ష్మణుఁడు శ్రీరామునితో దైవముకంటెఁ బౌరుషమే శ్రేష్ఠ మని చెప్పుట ..	౨౧౭
౨౪	కౌసల్య శ్రీరాముని నిశ్చయ మెఱిఁగి పరితపించుట	౨౨౧
,,	భార్యలు భర్తల విడిచి పోఁ గూడ దని శ్రీరాముఁడు కౌసల్యతోఁ జెప్పుట ..	,,
,,	శ్రీరామునివనవాసమునకుఁ గౌసల్య యీయకొనుట	౨౨౩
౨౫	కౌసల్య శ్రీరాముల నాశీర్వదించుట	,,
,,	కౌసల్య శ్రీరామునకు మంగళాశాసన మొనర్చి రక్ష గట్టుట	౨౨౫
౨౬	శ్రీరాముఁడు సీతను జూడఁ బోవుట	౨౨౬
,,	శ్రీరాముఁడు సీతతోఁ దా నరణ్యమునకుఁ బోవువార్తఁ దెలుపుట ..	౨౨౭
,,	శ్రీరాముఁడు సీతకు నీతులు చెప్పుట	౨౨౮
౨౭	సీత శ్రీరామునితో నరణ్యమునకుఁ దాను వచ్చెద నని చెప్పుట	౨౩౯
౨౮	శ్రీరాముఁడు సీత కరణ్యమునందలికష్టంబులఁ జెప్పుట	౨౩౦
౨౯	సీత శ్రీరామునితోఁ దా నడవికి వచ్చుటకుఁ గారణములు చెప్పుట ..	౨౩౨
౩౦	సీత శ్రీరాముని నిష్ఠురంబు లాడుట	౨౩౪
,,	శ్రీరాముఁడు సీత వనంబునకు వచ్చుట కంగీకరించుట	౨౩౫
,,	శ్రీరాముఁడు సీతతో నరునకుఁ బితృపూజ యవశ్యకర్తవ్య మని చెప్పుట ..	౨౩౬
,,	శ్రీరాముఁడు సీతను దానము సేయ నియోగించుట	౨౩౭
౩౧	లక్ష్మణుఁడు తాను వనమునకు వచ్చెద నని శ్రీరాముఁ బ్రార్థించుట	,,

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
5౧	శ్రీరాముఁడు లక్ష్మణుని నయోధ్యయుం దుండు మని చెప్పుట	౨5౨
,,	లక్ష్మణుఁ డరణ్యమునకు వచ్చుటకు శ్రీరాముఁడు సమ్మతించుట	౨5౯
5౨	శ్రీరాముఁడు తనపదార్థముల దానము సేయుట	౨౬౦
,,	త్రిజటుఁ డను బ్రాహ్మణు వృత్తాంతము	౨౬౧
53	సీతారామలక్ష్మణులు తండ్రియొద్దకుఁ బోవఁ జూచి ప్రజలు దుఃఖించుట ..	౨౬౨
,,	పౌరులు కైకేయీదశరథుల నిందించుట	౨౬5
5౪	శ్రీరాముఁడు దనురాకను తండ్రికిఁ జెప్పి పుచ్చుట	౨౬౪
,,	దశరథుఁడు సీతారామలక్ష్మణులఁ జూచుట	౨౬౬
,,	శ్రీరాముఁడు సీతాలక్ష్మణులతో వనమునకుఁ బోవ ననుజ్ఞ వేఁడుట	౨౬౭
,,	శ్రీరాముఁ డరణ్యమునకుం బోవ దశరథుఁడు సమ్మతించుట	,,
,,	శ్రీరాముఁడు తనమనోనిశ్చయముఁ దండ్రికిఁ జెప్పుట	౨౬౮
5౫	సుమంత్రుఁడు కైకను దూషించుట	౨౬౯
5౬	దశరథుఁడు శ్రీరామునితోడ సైన్యాదులఁ బంప సుమంత్రుతోఁ జెప్పుట ..	౨౫౧
,,	సిద్ధార్థుఁడు కైకకు బుద్ధి చెప్పుట	౨౫౨
5౭	కైక సీతారామలక్ష్మణులకు నారచీర లిచ్చుట	౨౫3
,,	సీతను దోడ్కొని పోవల దని రాజకాంతలు రామునిఁ బ్రార్థించుట ..	౨౫౪
,,	సీత నారచీరలు గట్టఁగూడ దని వసిష్ఠుండు నిషేధించుట	౨౫౫
5౮	సీతకు నారచీర లిచ్చినందునకు దశరథుఁడు కైకను నిందించుట	౨౫౬
5౯	శ్రీరాముఁడు తనతల్లిని గాపాడు మని తండ్రిని వేఁడుకొనుట	౨౫౭
,,	మునివేషధరుం డైన శ్రీరామునిఁ జూచి దశరథుఁడు దుఃఖించుట	౨౫౮
,,	కౌసల్య సీతకు ధర్మోపదేశము చేయుట	౨౫౯
,,	శ్రీరాముఁడు కౌసల్యాదిమాతలయొద్ద సెలవు తీసికొనుట	౨౬౦
౬౦	సుమిత్ర లక్ష్మణునకు శ్రీరాముని వెంటఁ బోవ ననుజ్ఞ యిచ్చుట	,,
,,	సీతారామలక్ష్మణులు తే రక్కి వనములకయి పోవుట	౨౬౧
,,	శ్రీరామునిపోకకుఁ బ్రజలు దుఃఖించుట	,,
,,	దశరథుఁడు శ్రీరామునిఁ జూడ వచ్చుట	౨౬౨
౬౧	శ్రీరామునకయి యంతఃపురస్త్రీలు దుఃఖించుట	౨౬౪
౬౨	దశరథుఁడు మరలి తనగృహమునకుఁ బోవుట	౨౬౫
,,	దశరథుఁడు కౌసల్యగృహమునకుఁ బోవుట	౨౬౭
౬3	కౌసల్య శ్రీరామునిఁ దలఁచి దశరథుతోఁ జెప్పుకొని యేడ్చుట	,,
౬౪	సుమిత్ర కౌసల్యకు దుఃఖోపశమనంబు సేయుట	౨౬౯
౬౫	శ్రీరాముఁడు పౌరులను మరలి పోవఁ బ్రార్థించుట	౨౭౧
,,	పౌరవృద్ధులు శ్రీరామునిఁ బురికిఁ రా బ్రార్థించుట	౨౭౨
౬౬	శ్రీరాముఁడు తమసానదీతీరముఁ జేరుట	౨౭3
,,	శ్రీరాముఁడు పౌరుల వెంబడించి పోవుట	౨౭౪

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౪౭	పౌరులు రాముని గానక దుఃఖించుట	౨౭౫
౪౮	పౌరు లయోధ్య మరలఁ జేరుట	౨౭౬
,,	పౌరు లయోధ్యఁ జూచి స్త్రీలు వారిని నిందించుట	౨౭౭
,,	పురస్త్రీలు శ్రీరాముఁ దలంచి దుఃఖించుట	౨౭౮
౪౯,౫౦	శ్రీరాముఁడు కోసలదేశము దాటి పోవుట	౨౭౯
౫౦	శ్రీరాముఁడు గంగానదిఁ గాంచుట	౨౮౧
,,	శ్రీరాముఁడు గంగాతీరంబుఁ జేరుట	౨౮౨
౫౦,౫౧	గుహుఁడు శ్రీరాముల దర్శించుట	,,
౫౧	రామవనవాసనిమిత్తక మైనతనదుఃఖమును లక్ష్మణుఁడు గుహునితోఁ జెప్పుట ..	౨౮౪
౫౨	శ్రీరాముఁడు గంగను దాటుఁ బ్రయత్నించుట	౨౮౫
,,	సుమంత్రుఁడు తన్నారణ్యమునకుఁ దోడ్కొనిపోవ శ్రీరాము వేఁడుకొనుట ..	,,
,,	శ్రీరాముఁడు సుమంత్రుని సమాధాన పఱుచుట	౨౮౬
,,	సుమంత్రుఁడు శ్రీరాము విడిచి పోలేక పరితపించుట	౨౮౭
,,	రామలక్ష్మణులు జడలు ధరించుట	౨౮౦
,,	సీతాదేవి గంగను బ్రార్థించుట	౨౮౧
౫౩	శ్రీరాముఁడు తల్లిసుంద్రునిఁ దలంచి దుఃఖించుట	౨౮౨
,,	లక్ష్మణుఁడు శ్రీరాము నూరార్చుట	౨౮౪
౫౪	శ్రీరాముఁడు భరద్వాజాశ్రమంబునకుఁ బోవుట	౨౮౫
౫౫	భరద్వాజముని రామునకుఁ జిత్రకూటమార్గము దెలుపుట	౨౮౭
,,	సీతారామలక్ష్మణులు శ్యామవటంబుఁ జేరుట	౨౮౮
౫౬	శ్రీరాముఁడు సీతకుఁ జిత్రకూటంబునందలి చిత్రములుఁ జూపుట	౨౮౯
,,	శ్రీరాముఁడు వాల్మీకిమహర్షిని సందర్శించుట	౩౦౦
,,	రామలక్ష్మణులు చిత్రకూటంబునం బర్ణశాల నిర్మించుట	,,
౫౭	సుమంత్రుఁడు మరల నయోధ్యకుఁ బోవుట	౩౦౧
,,	సుమంత్రునిరథముం జూచి పౌరులు దుఃఖించుట	,,
,,	సుమంత్రుఁడు దశరథుఁ జూచుట	౩౦౨
౫౮	దశరథుఁడు సుమంత్రుఁ రామవాక్యములఁ దెల్పుట	౩౦౩
౫౮,౫౯	సుమంత్రుఁడు దశరథునకు లక్ష్మణువాక్యంబులఁ దెలుపుట	,,
౫౯	సుమంత్రుఁడు తాను వచ్చుమార్గమునఁ జూచినవిశేషంబులఁ జెప్పుట ..	౩౦౫
,,	సుమంత్రుఁడు పౌరదుఃఖమును దశరథునకుఁ దెల్పుట	౩౦౬
,,	సుమంత్రునితో దశరథుఁడు పెద్ద రాయఁ బండుకోటికిఁ దీసికొని పొమ్మని చెప్పుట ,,	
౬౦	సుమంత్రుండు కౌసల్య నూరార్చుట	౩౦౭
౬౧	కౌసల్య దశరథునితో నతండు శ్లేష్టగుటించి చెప్పుటకు యేమ్చుట ..	౩౦౮
౬౨	దశరథుఁడు కౌసల్యా మందిరంబు నేఁగుట	౩౧౧

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౭౩,౭౪	దశరథుఁడు తానుజంపినమునిబాలకువృత్తాంతముఁ గౌసల్యకుఁ జెప్పుట ..	౩౧౩
౭౪	ఋషి తనపుత్రునకై విలపించుట	౩౧౭
,,	ఋషి దశరథు శపించుట	౩౧౯
౭౫	దశరథుఁడు మృతుఁ డగుట	౩౨౧
౭౫,౭౬	దశరథమృతికై యంతఃపురస్త్రీ లేడ్చుట	౩౨౨
౭౭	అరాజకత్వ దోషవర్ణనము	౩౨౪
౭౮	మంత్రిపురోహితులు భరతునకు దూతల నంపుట	౩౨౬
౭౯	భరతుఁడు గుస్స్వప్నముఁ గని పరితపించుట	౩౨౭
౮౦	రాజదూతలు భరతునితో సంభాషించుట	౩౨౯
౮౧	భరతుఁ డయోధ్యపుఁ బ్రయాణం బగుట	౩౩౦
,,	భరతుఁ డయోధ్యాదర్శనకి వగచుట	౩౩౧
౮౨	భరతుఁడు కైకేయియింటికిఁ బోవుట	౩౩౨
,,	కైకేయి భరతునకు దశరథుఁడు మరణించుట దెలుపుట	౩౩౩
,,	కైకేయి భరతునకు శ్రీరాముఁ డరణ్యమునకుఁ బోవుట దెలుపుట	౩౩౪
౮౩,౮౪	భరతుఁడు కైకేయిని దూషించుట	౩౩౬
౮౪	భరతుఁడు కౌసల్యఁ జూడఁ బోవుట	౩౪౦
,,	భరతుఁడు కౌసల్యతో శపథంబులు సేయుట	౩౪౧
,,	కౌసల్య భరతు నూరార్చుట	౩౪౪
౮౬	భరతుఁడు దండ్రిశవంబును జూచి యేడ్చుట	,,
౮౬,౮౭	భరతుఁడు దశరథున కుత్తరక్రియలు సలుపుట	౩౪౫
౮౮	శత్రుఘ్నుఁడు భరతు నూరార్చి మంథరను దండించుట	౩౪౭
౮౯	రాజకర్తలు భరతునఁ బట్టాభిషేకము చేసికొనఁ బ్రార్థించుట	౩౪౯
౯౦,౯౧	పౌరులు వసిష్ఠుమును జక్కఁబఱుచుట	,,
౯౨	వసిష్ఠుఁడు భరతునిఁ బట్టాభిషేకము చేసికొ మ్మని చెప్పుట	౩౫౧
౯౩	భరతుండు శ్రీరాముఁ దోడితేరఁ బ్రయాణ మగుట	౩౫౩
౯౪	గుహుఁడు భరతురాకఁ గని సందేహించుట	౩౫౪
,,	గుహుఁడు భరతునిఁ జూడ వచ్చుట	,,
౯౫	గుహుఁడు భరతు నుద్దేశించి సందేహించి యడుగుట	౩౫౫
౯౬	గుహుఁడు భరతునకు లక్ష్మణవృత్తాంతము దెలుపుట	౩౫౬
౯౭	గుహునిపల్కులు విని భరతుండు గుఱిపించుట	౩౫౮
,,	భరతుఁడు గుహుని సీతారాముల నిద్రాహారవిషయంబు లడుగుట ..	,,
,,	శ్రీరాముఁడు పరుండినస్థలమును గుహుఁడు భరతునకుఁ జూపుట	౩౫౯
౯౮	శ్రీరాముఁడు పరుండినస్థలముం జూచి భరతుఁడు పరితపించుట ..	,,
౯౯	భరతుండు సింగానది చాఁటుట	౩౬౧
౧౦౦	భరతుఁడు భరద్వాజాశ్రమమున్ సందర్శించుట ..	,,

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౯౦	భరద్వాజుఁడు భరతునిరాకకుఁ గారణ మడుగుట	౩౬౩
౯౧	భరద్వాజుఁడు భరతునకు విందు పెట్టుట	౩౬౫
౯౨	భరతుఁడు భరద్వాజర్షిని రామాశ్రమంబునకుఁ ద్రోవ యడుగుట	౩౬౯
,,	భరతుఁడు భరద్వాజునకుఁ దనతల్లుల నెఱిఁగించుట	,,
,,	భరతుఁడు చిత్రకూటమునకుఁ బ్రయాణ మగుట	౩౭౦
౯౩	భరతుఁడు శత్రుఘ్నునకుఁ జిత్రకూటవనంబు వర్ణించి చెప్పుట ..	౩౭౧
౯౪	రాముఁడు సీతకుఁ జిత్రకూటంబున వినోదములఁ జూపుట	౩౭౨
౯౫	శ్రీరాముఁడు సీతకు మందాకినీనది వర్ణించి చెప్పుట	౩౭౪
౯౬	లక్ష్మణుఁడు శ్రీరామునితో భరతుండు సేనతో వచ్చుట దెలుపుట ..	౩౭౫
౯౭	భరతునిపైఁ గినిసినలక్ష్మణుని శ్రీరాముఁడు శాంతిపఱుచుట	౩౭౬
౯౮	భరతుండు పాదచారియై రామాశ్రమంబు వెదకుట	౩౭౮
౯౯	భరతుండు రామాశ్రమముఁ జూచుట	౩౭౯
,,	భరతుండు శ్రీరాముని దర్శించుట	౩౮౧
౧౦౦	శ్రీరాముఁడు భరతునిఁ గుశలప్రశ్న సేయుట	,,
,,	శ్రీరాముఁడు కుశలప్రశ్నవ్యాజంబున భరతునకు ధర్మోపదేశము సేయుట ..	౩౮౨
౧౦౧	భరతుఁడు శ్రీరామునకు దశరథుండు మరణించుట దెల్పుట	౩౮౩
౧౦౨	పితృమరణంబు విని శ్రీరాముఁడు దుఃఖించుట	,,
,,	రామలక్ష్మణులు దండ్రికి నివాపంబు లిచ్చుట..	౩౮౯
,,	పౌరులు శ్రీరామునిపర్ణశాలపఁ బోవుట..	,,
౧౦౩	కౌసల్య సుమిత్రకు రామలక్ష్మణులయేటిపేటిచేవ్రుఁ జూపి గుఱిపించుట ..	౩౯౦
,,	కౌసల్యాదులు శ్రీరామునిఁ జూచుట	౩౯౧
౧౦౪	శ్రీరాముఁడు భరతునిరాకకుఁ గారణం బడుగుట	౩౯౨
,,	శ్రీరాముఁడు భరతునితో నీవు నిర్దోషి వని చెప్పుట	,,
౧౦౫	భరతుఁడు శ్రీరాముని రాజ్యంబు గ్రహింపఁ బ్రార్థించుట	౩౯?
,,	శ్రీరాముఁడు భరతునకు దుఃఖోపశాంతివాక్యంబులు చెప్పుట	౩౯౪
౧౦౬	భరతుఁడు శ్రీరామునితోఁ దనదుఃఖమునకుఁ గారణముఁ జెప్పుట ..	౩౯౬
,,	భరతుఁడు శ్రీరామునితో వనవాసం బతని కర్వాఙ్గమ్బు గా దనుట	౩౯౭
౧౦౭	శ్రీరాముఁడు భరతునితో నతఁడు రాజగుట ధర్మ మని చెప్పుట ..	౩౯౮
౧౦౮	జాబాలి రామునితో నాస్తికవాక్యంబులు చెప్పుట	౩౯౯
౧౦౯	శ్రీరాముఁడు జాబాలిమతమును ఖండించుట	౪౦౧
,,	శ్రీరాముఁడు జాబాలికి సత్యి మవశ్యాను ష్ఠేయం బని బోధించుట	,,
,,	జాబాలికి శ్రీరాముఁడు కర్మం బవశ్యకర్తవ్యం బని చెప్పుట	౪౦౨
,,	జాబాలి శ్రీరామునితోఁ దన్ను క్షమింప వేఁడుట	౪౦౩
౧౧౦	వసిష్ఠుఁడు శ్రీరామునితో జ్యేష్ఠుఁడు రాజ్యార్హుఁ డని పూర్వరాజవృత్తాంతముఁ జెప్పుట	౪౦౪

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౧౧౧	వసిష్ఠుఁడు శ్రీరాముని రాజ్యంబుఁ గొను మని చేఁతు	౪౦౫
,,	శ్రీరాముఁడు వసిష్ఠునితో నాచార్యులకంచే దల్లిచండ్రులు శ్రేష్ఠులని చెప్పుట	౪౦౬
,,	శ్రీరాముఁడు వనవాసానంతరము రాజ్యంబుఁ గొన నంగీకరించుట	౪౦౭
౧౧౨	శ్రీరాముఁడు భరతుని సమాధాన పఱుచుట	౪౦౮
,,	శ్రీరాముఁడు భరతునకుఁ దనపాదుక లొసంగుట	,,
౧౧౩	భరతుఁ డయోధ్యకుఁ బ్రయాణ మయి భరద్వాజాశ్రమంబుఁ జేరుట ..	౪౦౯
౧౧౪	నిరానంద మైనయయోధ్యాపురివర్ణనము	౪౧౦
,,	భరతుఁడు మరల నయోధ్యఁ బ్రవేశించుట	౪౧౧
౧౧౫	భరతుఁడు నందిగ్రామమునఁ జేరుట	౪౧౨
౧౧౬	ఋష్యశృంగులు చిత్రకూటంబు విడిచి పోవుట	౪౧౩
,,	వృద్ధఋషి తమకష్టంబుల శ్రీరామునిలోఁ జెప్పుట	,,
౧౧౭	సీతారామలక్ష్మణు లత్రిమునియాశ్రమంబుఁ జేరుట	౪౧౪
,,	సీత కనసూయ హితోపదేశంబుఁ జేయుట	౪౧౫
౧౧౮	సీత యనసూయవాక్యంబు ననుమోదించుట	౪౧౬
,,	అనసూయ సీతాదేవి కంగరాగాను లిచ్చుట	౪౧౭
,,	సీతి యనసూయపఁ దనస్వయంవరవృత్తాంతముఁ జెప్పుట	,,
౧౧౯	అనసూయ సీతకు సాయంకాలము వర్ణించి చెప్పుట..	౪౧౯
	అయోధ్యాకాండాంతి పద్యములు	౪౨౦

ఆరణ్యకాండము

౧	శ్రీరాముఁడు దండకారణ్యముఁ జొచ్చుట	౪౨౧
,,	మునులు తమ్ము రక్షింప శ్రీరామునిఁ బ్రార్థించుట	౪౨౨
౨,౩	విరాధుండు సీత నెత్తికొని పోవుట	౪౨౩
౩,౪	రామలక్ష్మణులు విరాధుని వధించుట	౪౨౪
౪	విరాధుఁడు శ్రీరామునకుఁ దనశాపవిధంబు నెఱిఁగించుట	౪౨౬
౫	సీతారామలక్ష్మణులు శరభంగాశ్రమమునకుఁ బోవుట..	౪౨౭
,,	శరభంగుఁడు శ్రీరామునితో నింద్రునింకకుఁ గారణంబుఁ జెప్పుట ..	౪౨౮
౬	ముసీంద్రులు శ్రీరామునితోఁ దమకష్టంబులు చెప్పి శరణుఁ జొచ్చుట ..	౪౨౯
౬,౭	శ్రీరాముఁడు మునుల కిచ్చటం బొసఁగుట	౪౩౦
౭,౮	శ్రీరాముఁడు సుతీక్ష్ణాశ్రమంబుఁ జేరుట	౪౩౧
౯	సీతాదేవి శ్రీరామునకు హితోపదేశంబు సేయుట..	౪౩౨
,,	సీత యనసూయకు శరభంగోత్పత్తివృత్తాంతము చెప్పుట ..	౪౩౩
౧౦,౧౧	శ్రీరాముఁడు సీతకు నాస్తికోపణము పతివ్రతాధర్మం బని చెప్పుట	౪౩౪
,,	మాండకర్ణి వృత్తాంతము గ్రహించుఁడు శ్రీరామునకుఁ జెప్పుట.. ..	౪౩౬

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౧౧	శ్రీరాముఁడగస్త్యాశ్రమంబునకుఁ బోవ సుతీక్ష్ణునిచే ననుజ్ఞఁ గొనుట ..	౪౩౮
,,	శ్రీరాముఁడు లక్ష్మణునకు వాతాపిల్వలులచరిత్రఁ జెప్పుట	౪౩౯
,,	శ్రీరాముఁడగస్త్యాశ్రమంబుఁ జూచుట	౪౪౦
౧౨	శ్రీరాముఁడగస్త్యునకుఁ దనరాకఁ దెలుప లక్ష్మణుఁ బంపుట.. ..	౪౪౧
,,	శ్రీసీతారామలక్ష్మణు లగస్త్యాశ్రమంబులోనికిఁ బోవుట .. .. .. ,,	
,,	శ్రీసీతారామలక్ష్మణు లగస్త్యు దర్శించుట	౪౪౨
,,	అగస్త్యుఁడు శ్రీరామునకు వైష్ణవాయుధంబులు సమర్పించుట .. .. ,,	
౧౩	అగస్త్యుఁడు శ్రీరామునితో సల్లాపంబు లాడుట	౪౪౩
,,	అగస్త్యుఁడు శ్రీరామునితోఁ బంచవటి యతనికి యోగ్యస్థ మని చెప్పుట .. ,,	
౧౪	శ్రీరాముఁడు జటాయువుం జూచుట	౪౪౪
౧౫	సీతారామలక్ష్మణులు పంచవటిఁ బ్రవేశించుట	౪౪౬
,,	లక్ష్మణుఁడు పంచవటిఁ బర్ణశాల నిర్మించుట	౪౪౭
౧౬	లక్ష్మణుఁడు హేమంతఋతువును వర్ణించి యన్నకుఁ జెప్పుట	౪౪౮
౧౭	శూర్పణఖ శ్రీరామునిఁ జూచుట..	౪౫౧
,,	శ్రీరాముఁడు శూర్పణఖకుఁ దమవృత్తాంతముఁ జెప్పుట .. .. .. ,,	
౧౭,౧౮	శూర్పణఖ శ్రీరాముని మోహించుట	౪౫౭
౧౮	లక్ష్మణుఁడు శూర్పణఖ ముక్కు చెవులను గోయుట	౪౫౩
౧౯	ఖరుఁడు శూర్పణఖ వికృతవేషమును జూచి కోపించుట . ..	౪౫౪
,	శూర్పణఖ ఖరునకు సీతారామలక్ష్మణుల వృత్తాంతముఁ జెప్పుట	౪౫౫
౨౧	ఖరుఁడు పదునల్వురు రాక్షసుల శ్రీరామునిమీఁదికిఁ బంపుట .. .. ,,	
౨౦,౨౧	శ్రీరాముఁడు పదునల్వురరాక్షసులఁ జంపుట	౪౫౬
౨౧	శూర్పణఖ ఖరుని రామునిమీఁదికి యుద్ధమునకుఁ బోవఁ బ్రేరించుట ..	౪౫౭
౨౨	ఖరుఁడు సేనతోడ శ్రీరామునిమీఁదికి యుద్ధమునకుఁ బోవుట .. .. ,,	
౨౩	ఖరునకు దుశ్శకునంబు లగుట	౪౫౯
౨౪	రాముఁడు లక్ష్మణునకు యుద్ధశకునంబులఁ జూపుట	౪౬౦
,,	శ్రీరాముఁడు సీతాలక్ష్మణుల గుహ నుండఁ బనిచి యుద్ధసన్నద్ధుఁ డగుట..	౪౬౧
,,	ఖరసైన్యము రామునిఁ జూచుట	౪౬౨
౨౫	ఖరుఁడు సేనతోడ శ్రీరాముఁ దాఁకుట .. .. ,,	
,,	శ్రీరాముఁడు ఖరసేనను సంహరించుట	౪౬౩
౨౬	దూషణుఁడు శ్రీరామునితో యుద్ధముఁ జేసి చచ్చుట	౪౬౫
,,	కాలకార్ముకాదిసేనాపతులఁబదున్నిద్దఱు శ్రీరామునిచేఁ జచ్చుట	౪౬౬
౨౭	త్రిశిరుఁడు శ్రీరామునితోఁ బోరి చచ్చుట .. .. .. ,,	
౨౮	ఖరుఁడు శ్రీరామునితో రణం బొనరుచుట	౪౬౭
,,	ఖరుఁడు శ్రీరాముకపచంబు భేదించుట	౪౬౮
౨౯	ఖరుని శ్రీరాముఁడు సంహరించుట	౪౬౯

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
30	శ్రీరాముఁడు ఖరునిగదను ఖండించుట	౪౭౦
,,	ఖరుఁడు శ్రీరాముచే హతుం డగుట	౪౭౨
,,	మహర్షులు శ్రీరామునిఁ బ్రశంసించుట	,,
,,	సీతాలక్ష్మణులు శ్రీరాముఁ జేర వచ్చుట..	౪౭౩
31	ఆకంపనుఁడు రావణునకు ఖరాదివధవృత్తాంతముఁ జెప్పుట	,,
,,	ఆకంపనుఁడు రావణునకు శ్రీరామపరాక్రమంబు వర్ణించి చెప్పుట	౪౭౪
,,	ఆకంపనుఁడు రావణునితో సీతాపహరణము శ్రీరామవధోపాయంబుగఁ జెప్పుట	౪౭౫
,,	రావణుఁడు మారీచుం జూచఁ బోవుట	,,
,,	మారీచుఁడు రావణునకు శ్రీరామునితోడివిరోధంబు వల దని చెప్పుట ..	,,
32	శూర్పణఖ లంక కేగి రావణుఁ జూచుట	౪౭౬
33	శూర్పణఖ రావణు నిందించుట	౪౭౭
34	శూర్పణఖ రావణుతో శ్రీరాముని వర్ణించి చెప్పుట	౪౭౮
,,	శూర్పణఖ రావణుతో సీతను వర్ణించి చెప్పుట	,,
35	రావణుఁడు రహస్యంబుగ మారీచాశ్రమంబునకుఁ బోవుట..	౪౭౧
36	రావణుఁడు మారీచుతో దనస్థానవృత్తాంతముఁ జెప్పుట	౪౮౩
,,	రావణుఁడు మారీచునిఁ దోడుకొనఁ బోవుట	,,
37	మారీచుఁడు రావణునకు శ్రీరామునిబలపరాక్రమంబులు దెల్పుట ..	౪౮౪
38	మారీచుఁడు రావణుతో శ్రీరాముచేఁ దాను బడినపాట్లు దెలుపుట.. ..	౪౮౬
39	మారీచుఁడు రావణుతోఁ దాను రామునిబారిఁ బడి తెప్పించుకొన్నవిధమును దెల్పుట	౪౮౮
౪౦	రావణుఁడు మారీచునిఁ జనుఁమని లాడి బలాత్కరించి తోడుకొనఁ బంగీకరింపఁ జేయుట	౪౯౦
౪౧,౪౨	మారీచుఁడు రావణు నిందించుట	౪౯౧
౪౨	రావణమారీచులు పంచవటికిఁ బ్రయాణ మగుట	౪౯౩
,,	మారీచుఁడు మాయామృగం బగుట	,,
౪౩	జానకి మాయామృగంబును జూచుట	౪౯౪
,,	సీత మాయామృగంబును బట్టి తెమ్మని కోరుట	,,
,,	శ్రీరాముఁడు లక్ష్మణునకు సమాధానముఁ జెప్పుట	౪౯౫
,,	శ్రీరాముఁడు లక్ష్మణునితో మారీచమాయయేని మాయామృగం బవశ్యవధ్యంబని చెప్పుట	౪౯౬
౪౪	శ్రీరాముఁడు మాయామృగమునెంటఁ బోవుట	౪౯౭
,,	శ్రీరామునిబాణముచే మారీచుఁడు హా! లక్ష్మణా! యని యఱచి చచ్చుట ..	౪౯౮
,,	సీత లక్ష్మణుని రామునకు సహాయుండుమఁగ బొమ్మనుట	౪౯౯
౪౫	సీత లక్ష్మణునిఁ గోపించి పలుకు . .	,,
,,	లక్ష్మణుఁడు సీతకు సమాధానము చె	౫౦౦
,,	సీత లక్ష్మణుని నిష్ఠురంబుగ నన్న . .	,,

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౪౫	లక్ష్మణుఁడు సీతపైఁ గోపించి రామునొద్దకుఁ బోవుట	౫౦౧
౪౬	రావణుఁడు యతివేషము ధరించుట	౫౦౨
,,	రావణుఁడు యతివేషంబున సీతయొద్దకు వచ్చుట	,,
,,	సీత యతివేషంబున నున్నరావణు సత్కరించుట	౫౦౪
౪౭	సీత మాయాయతికిఁ దనవృత్తాంతముఁ జెప్పుట	,,
,,	రావణుఁడు సీతకుఁ దనవృత్తాంతంబుఁ జెప్పి యామెను మోహించుట ..	౫౦౫
,,	సీత రావణుని నిష్ఠురంబులు పలుకుట	౫౦౬
౪౮	సీతకు రావణుఁడు తనస్వరూపముఁ జూపి భయోక్తు లాడుట	౫౦౭
౪౮,౪౯	సీత రావణు నిందించుట	౫౦౮
౪౯	రావణుఁడు సీతను బలత్కారముగ నెత్తికొనిపోవుట	౫౦౯
,,	సీత రామలక్ష్మణులఁ బేర్కొని యేడ్చుట	౫౧౦
,,	సీత జటాయువుం జూచి పిలువించుట	౫౧౧
౫౦	జటాయువు రావణుని దూషించుట	,,
౫౧	జటాయురావణులయుద్ధము..	౫౧౩
,,	రావణుని జటాయువు పరుషోక్తు లాడుట	౫౧౪
,,	రావణుఁడు జటాయువు పెక్కులు నఱుపుట	౫౧౫
౫౨	సీత రామలక్ష్మణులఁ గూర్చి యాక్రోశించుట	౫౧౬
,,	రావణుఁడు సీత నెత్తుకొని పురమేగుట	,,
౫౩	సీత రావణు నిందించుట	౫౧౭
౫౪	సీత తనయాభరణంబులు కపులముండుట నైచుట	౫౧౯
,,	రావణుఁడు సీతతో లంకఁ జొచ్చుట	౫౨౧
,,	రావణుఁడు తనస్థానంబునకుఁ గాపు నుంచుట	,,
౫౫	రావణుఁడు సీతకుఁ దనసౌధంబుఁ జూపుట	౫౨౨
౫౬	సీత రావణునిఁ బరుషోక్తు లాడుట	౫౨౪
,,	రావణుఁడు సీతమీఁద రాక్షసస్త్రీలఁ గావలి యుంచుట	౫౨౬
౫౭	రాముఁ డవశేకుసములఁ గని పరితపించుట	,,
౫౭,౫౮	రాముఁడు లక్ష్మణుం జూచి సీతఁ బిలించి దుఃఖించుట	౫౨౭
౫౯	రాముఁడు లక్ష్మణుని సీతనువిడిచి యేల వచ్చితి వని యడుగుట	౫౨౯
,,	రాముఁడు లక్ష్మణునో నతఁడు సీతను విడిచి వచ్చుట తగినపని యని చెప్పుట	౫౩౦
,,	రాముఁడు పర్ణశాలలో సీత లేమి గని దుఃఖించుట	౫౩౧
,,	రాముఁడు సీతను వెదకుట	,,
౬౦,౬౧	సీత రాక్షసహత యైనదని యెంచి రాముఁడు పలవించుట	౫౩౩
౬౧	లక్ష్మణుఁడు రామునకు సమాధానముఁ జెప్పుట	౫౩౪
౬౨	రాముఁ డున్మత్తునివలె దుఃఖించుచు సీతను వెదకుట	౫౩౫
౬౩,౬౩	రాముఁడు లక్ష్మణుని నయోధ్యకుఁ బొమ్మనుట	౫౩౬

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౬౩,౬౪	అడవివృగములు రామునకు సీతపోబడి మూచించుట	౪౩౮
,,	రాముఁడు సీతాదేవిభూషణాదుల నేలపైఁ జూచుట	౪౩౯
,,	రాముఁడు దేవతలపైఁ గోపించి జగత్సంహారముఁ జేయఁ బూనుట ..	౪౪౦
౬౫,౬౬	లక్ష్మణుఁడు రాముని శాంతునిఁ జేయుట	౪౪౧
౬౭	రాముఁడు లక్ష్మణవాక్యంబుల శాంతుఁడై సీతను వెదకుట	౪౪౩
,,	రామలక్ష్మణులు జటాయువును జూచుట	౪౪౪
,,	జటాయువు రామునకు సీతాహరణవృత్తాంతముఁ జెప్పుట	,,
,,	జటాయుశుశ్రూషలకి రాముఁడు దుఃఖించుట	,,
౬౮	జటాయువు రామునకు సీతావృత్తాంతము సవిస్తరంబుగఁ జెప్పుట ..	౪౪౫
,,	జటాయుమృతికి రాముఁడు శోకించుట	౪౪౬
,,	రాముఁడు జటాయువున కగ్నిసంస్కారాదులు చేయుట	,,
౬౯	లక్ష్మణుఁడు దపోముని వీక్షణఁ జేయుట	౪౪౭
,,	రామలక్ష్మణులు కబంధఁ జేరుట	౪౪౮
౭౦	రామలక్ష్మణులు కబంధుని బాహులఁ గ్రుంగ నఱకుట	౪౪౯
,,	లక్ష్మణుఁడు కబంధునకుఁ దనవృత్తాంతముఁ జెప్పుట	,,
౭౧	కబంధుఁడు రామలక్ష్మణులకుఁ దనవృత్తాంతము వినిపించుట	౪౫౦
౭౨	కబంధుఁడు స్వర్గావాపంబు నొందుట	౪౫౧
,,	కబంధుఁడు రామునితో మైథిలిఁ జేసికొనఁ జెప్పుట .	౪౫౨
౭౩	కబంధుఁడు రామునకుఁ బంపానాగ్రంబుఁ జెప్పుట	౪౫౩
,,	కబంధుఁడు ఋష్యమూకమును వలించి వర్ణించుట	,,
,,	కబంధుఁడు రాముని శబరికి దోడుకొని పొమ్మని వీడ్కొనుట .	౪౫౪
౭౪	రామలక్ష్మణులు శబరిం జూచుట	౪౫౫
,,	శబరి రామలక్ష్మణులకుఁ బలెంగా ఫలములంజి విందిడి చనుట	౪౫౬
౭౫	రామలక్ష్మణులు పంపాతీరమునఁ జేరుట ,, ...	౪౫౭
,,	ఆరణ్యకాండార్థసంగ్రహము	౪౫౮

కిష్కింధాకాండము.

౧	రాముఁడు పంపాసరోవరంబుఁ జేరి దుఃఖించుట	౪౬౦
,,	లక్ష్మణుఁడు రామునకు ధైర్యోక్తులు చెప్పుట .. .	౪౬౧
౨	సుగ్రీవుఁడు రామలక్ష్మణులఁ జూచి భయపడుట	౪౬౨
,,	హనుమంతుఁడు సుగ్రీవుని భయకారణమడుగుట	౪౬౩
,,	సుగ్రీవుఁడు హనుమంతునిఁ రామలక్ష్మణులయొద్దఁ బంపుట	౪౬౪
	హనుమంతుఁడు బ్రహ్మచారివలె రామలక్ష్మణులయొద్దఁ బోవుట ..	,,
,	రాముఁడు లక్ష్మణునితో హనుమంతుఁడు ప్రశంసించి చెప్పుట . ..	౪౬౫

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౪	లక్ష్మణుఁడు హనుమంతునితోఁ దమవృత్తాంతముఁ జెప్పుట	౪౭౩
,,	లక్ష్మణుఁడు హనుమంతునితో రాముఁడు సుగ్రీవసాచివ్యముఁ గోరి యుండుట చెప్పుట	౪౭౪
౫	హనుమంతుఁడు రామలక్ష్మణులను సుగ్రీవుకడపఁ దీసికొని పోవుట	౪౭౫
,,	సుగ్రీవుఁడు రామలక్ష్మణులతో సంభాషించుట	౪౭౬
,,	రాముఁడు సుగ్రీవునితో సఖ్యమొనర్చుట	,,
,,	సుగ్రీవుఁడు రామునితోఁ దనకు వాలిచేసిన యపకారముఁ జెప్పుట ..	౪౭౭
,,	రాముఁడు సుగ్రీవునితో వాలిం జంపఁ బ్రతిజ్ఞఁ జేయుట	,,
౬	సుగ్రీవుఁడు రామునితో సీతను దాను గొనివచ్చునట్లు చెప్పుట ..	,,
,,	సుగ్రీవుఁడు రామునకు సీతాదేవి వైచిన భూషణంబులఁ జూపుట	౪౭౮
,,	రాముఁడు సుగ్రీవుని రావణవృత్తాంతము నడుగుట	౪౭౯
౭	సుగ్రీవుఁడు రామునకు ధైర్యముఁ జెప్పుట	,,
౮	సుగ్రీవుఁడు రామునితోడి మైత్రిని గొనియాడుట	౪౮౧
,,	రామునితో సుగ్రీవుఁడు వాలి దన్నుఁ బరిభవించిన విధంబుఁ జెప్పుట ..	౪౮౩
౯,౧౦	సుగ్రీవుఁడు రామునితో వాలికిఁ దనకు విరోధము వచ్చిన కారణముఁ జెప్పుట	౪౮౪
౧౧	సుగ్రీవుఁడు రామునకు వాలిబలపరాక్రమంబులఁ దెలుపుట	౪౮౭
,,	సుగ్రీవుఁడు రామునకు దుందుభివృత్తాంతముఁ జెప్పుట	౪౮౦
,,	దుందుభి వాలిమీఁదికి యుద్ధంబునకు వచ్చుట	,,
,,	మతంగుఁడు వాలిని శపించుట	౪౯౦
,,	రాముఁడు దుందుభికళేబరమును పాదమునఁ జిమ్ముట	౪౯౨
౧౨	రాముఁడు సాలసప్తకంబు భేదించుట	,,
,,	సుగ్రీవుఁడు తొలిసారి వాలిమీఁదికి యుద్ధమునకుఁ బోవుట .	౪౯౪
,,	వాలిం జంపమికి సుగ్రీవుఁడు రాముని నిష్కర్షఁజేయుట	౪౯౫
,	రాముఁడు సుగ్రీవునితోఁ దాను వాలిం జంపమికిఁ గారణము దెలుపుట ..	,,
౧౩	రాముఁడు సుగ్రీవాదులతోడఁ గిష్కింధయొద్దకుఁ బోవుట	౪౯౯
౧౪	రాముఁడు సుగ్రీవునకు భయము పాయ నుత్సాహోక్తులు చెప్పుట ..	౫౦౨
,,	సుగ్రీవుఁడు వాలిని రణంబునకుఁ బిల్చుటకై సింహనాదముఁ జేయుట ..	,,
౧౫	యుద్ధమునకుఁ బోవువాలిని దార యడ్డగించుట	౫౦౪
౧౬	వాలి తారకు సమాధానముఁ జెప్పి యుద్ధమునకుఁ బోవుట..	౫౦౦
,,	వాలి సుగ్రీవుల ద్వితీయ యుద్ధము	౫౦౧
౧౬,౧౭	రాముఁడు వాలిని శేలఁ గూల్చుట	౫౦౨
౧౭	వాలి రాముని దూషించుట	౫౦౩
౧౮	రాముఁడు వాలిదూషణములకు సమాధానముఁ జెప్పుట	౫౦౬
,,	రాముఁడు వాలికి ధర్మశాస్త్రవాక్యంబులు చెప్పుట	౫౦౮
,	వాలి రామునివాక్యంబులకు సమాధానము లిచ్చి నింద వేఁడుట	౫౦౯

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౧౪	వాలి యంగదుని రామునకు నప్పగించుట	౬౧౦
,,	రాముఁడు వాలిని సమాధానపఱుచుట	౬౧౧
౧౬	నాల్మృతి విని తార కిష్కింధమెడలి వచ్చుట	,,
,,	వానరులు తారకు వాలిపాటు దెలుపుట	౬౧౨
,,	తార వాలిం జేరఁబోవుట	,,
౨౦	తారా విలాపము	౬౧౩
౨౧	హనుమంతుఁడు తార నూరార్చుట	౬౧౬
,,	తార హనుమంతునకుఁ బ్రత్యుత్తర మిచ్చుట	౬౧౭
౨౨	వాలి సుగ్రీవునితోఁ దాను జేసిన యుపకారము మఱవుమని చెప్పుట ..	,,
,,	వాలి సుగ్రీవునకు నంగదు నప్పగించుట	౬౧౮
,,	వాలి యంగదునకు నీతి దెలుపుట	,,
,,	వాలి మరణించుట	౬౧౯
౨౩	వాలి మరణమునకుఁ దార యేడ్చుట	,,
౨౪	సుగ్రీవుఁడు వాలికై దుఃఖించుట	౬౨౧
,,	రాముఁడు తార నూఱార్చి పోవుట	౬౨౩
,,	తార దన్నుఁజంపుమని రామునిఁ జూచి ప్రలాపించుట	౬౨౪
౨౫	రాముఁడు తార నాశ్వాసించుట	౬౨౫
,,	లక్ష్మణుఁడు సుగ్రీవునితో వాలి సంస్కరింపఁ బ్రయత్నింపఁ జెప్పుట ..	౬౨౬
,,	శిబికయందున్న వాలిఁజూచి తార యేడ్చుట	౬౨౭
,,	అంగదుఁడు వాలిని సంస్కరించుట	౬౨౮
౨౬	హనుమంతుఁడు రాముని సుగ్రీవునకుఁ బట్టాభిషేకం బొనర్పు వేడుట ..	,,
,,	రాముఁడు సుగ్రీవుని పట్టాభిషేకంబున కనుమతి యిచ్చుట . ..	,,
,,	సుగ్రీవ పట్టాభిషేకము	౬౨౯
౨౭	రామలక్ష్మణులు ప్రస్రవణగిరి గుహఁ జేరుట	౬౩౦
,,	లక్ష్మణుఁడు రాము నసూనయించుట	౬౩౧
౨౮	వర్షర్తువర్ణనము	౬౩౨
౨౯	కామపరతంత్రుఁడగు సుగ్రీవుని హనుమంతుఁడు బోధించుట	౬౩౪
,,	హనుమంతుఁడు సుగ్రీవునితో సీతను వెదకింపుమని చెప్పుట . ..	౬౩౫
,,	శరత్కాలంబున రాముఁడు సీతావిరహంబునఁ దపించుట	౬౪౦
,,	లక్ష్మణుఁడు రాముని దుఃఖముఁ బాపుట	౬౪౧
,,	శరద్ఋతువర్ణనము	,,
౩౦	సుగ్రీవుఁడు సమయ మతిక్రమించినందునకు రాముఁడు విచారపడుట ..	౬౪౫
,,	రాముఁడు లక్ష్మణునిఁ గిష్కింధకుఁ బోయిరమ్మనుట	,,
౩౧	లక్ష్మణుఁడు రామునితో సుగ్రీవునిఁ దాను వధించెదనని చెప్పుట ..	౬౪౬
,	రాముఁడు లక్ష్మణుని శాంతపఱిచి కిష్కింధకుఁ బంపుట	,,

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
30	లక్ష్మణుని జూచి క్రోతులు భయపడి పరువెత్తుట	267
,,	సుగ్రీవునకుఁ దనయాగమనవార్త దెలుపుమని లక్ష్మణుఁ డంగదుఁ బంచుట	,,
,,	సుగ్రీవునకు మంత్రులు హితము బోధించుట	268
31	లక్ష్మణుఁడు వచ్చినవార్త విని సుగ్రీవుఁడు భయపడుట	,,
,,	హనుమంతుఁడు సుగ్రీవునకు హితి ముపదేశించుట	270
33	లక్ష్మణుఁ డంగదునితో సుగ్రీవు నంతఃపురంబుఁ జొచ్చుట	271
,,	లక్ష్మణుని సమాధానపఱుప సుగ్రీవుఁడు తారను బంపుట	272
,,	తార లక్ష్మణునితో సంభాషించుట	,,
,,	లక్ష్మణుఁడు తారతో సుగ్రీవుఁడు సమయాతిక్రమణంబుఁ జనుపుట చెప్పుట	273
,,	తార లక్ష్మణుని సమాధాన పఱుచుట	,,
35	లక్ష్మణుఁడు సుగ్రీవునిఁ జూచి నిష్ఠురంబు లాడుట	274
34	తార లక్ష్మణుని శాంతి పఱుచుట	275
,,	సుగ్రీవుఁడు కపిసేనల రప్పించినవార్త తార లక్ష్మణునకుఁ దెలుపుట	276
3౬	సుగ్రీవుఁడు లక్ష్మణుని సమాధాన పఱుచుట..	,,
,,	లక్ష్మణుఁడు సుగ్రీవునిఁ బ్రశంసించుట..	277
38	సుగ్రీవుఁడు హనుమంతునితో వానరులనిమిత్తమై మరల దూతలఁ బంపువానిఁ చెప్పుట	,,
,,	వానరసేనలు కిష్కింధకు వచ్చుట	278
39	లక్ష్మణ సుగ్రీవులు సేనలతోడ రాముని యొద్దకుఁ బోవుట	280
,,	రాముఁడు సుగ్రీవునకు నీతిఁ దెలుపుట	,,
,,	సుగ్రీవుఁడు రామునితోఁ దాను వానరసేనల సిద్ధపఱుచుట తెలుపుట ..	281
3౯	రాముఁడు సుగ్రీవునిఁ బ్రశంసించుట	,,
,,	వానరసేనలు రామునికడకు వచ్చుట	282
40	సుగ్రీవుఁడు రామునకుఁ దనసేనల నివేదించుట	282
,,	తూర్పున సీతను వెదక సుగ్రీవుఁడు వినతునిఁ బంచుట	,,
41	సుగ్రీవుఁడు హనుమదాదులను దక్షిణదిక్కున కోయఁ బనుచుట ..	283
42	సుగ్రీవుఁడు సుషేణాదులఁ బశ్చిమదిశ కోయఁ బనుచుట	285
43	సుగ్రీవుఁడు శతబలిని నుత్తరమున కోయఁ బనుచుట	287
44	సుగ్రీవుఁడు కార్యభారము హనుమంతునిపై మోపుట	288
,,	రాముఁడు హనుమంతుచేతికిఁ దన ముద్రికనిచ్చుట	,,
45	వానరులు సీతను వెదకఁ బోవుట	288
46	సుగ్రీవుఁడు రామునితోఁ దాను భూమండలముఁ జూచిన విధానముఁ జెప్పుట	289
48	వినతాదులు సీతను గానక వచ్చుట	289
49	హనుమంతుఁ డంగదాదులతో వింధ్యంబున సీతను వెదకుట	,,
50	అంగదుఁడు కపుల నుత్సాహ పఱుచుట	290

సర్గసంఖ్య.		పుటసంఖ్య.
౫౦	హనుమదాదులు బుుశుబిలంబుఁ బ్రవేశించుట	౬౮౧
౫౧	హనుమంతుఁడు స్వయంప్రభతో సంభాషించుట	౬౮౩
,,	స్వయంప్రభ హనుమంతునకు బిలవృత్తాంతముఁ జెప్పుట	,,
౫౨	స్వయంప్రభ హనుమంతునిఁ గపులవృత్తాంత మడుగుట	౬౮౫
౫౩	స్వయంప్రభ కపులను బిలంబునుండి మెలఁగించుట..	౬౮౫
,,	అంగదుఁడు గడువు మీతీనందునకు విచారపడుట	,,
,,	అంగదుఁడు భేదోపాయోక్తులు వచించుట	౬౮౬
,,	కపు లంగదు వాక్యంబుల నామోదించుట	,,
౫౪	హనుమంతుఁ డంగదుని సమాధాన పఱుచుట	౬౮౭
౫౫	అంగిదుఁడు సుగ్రీవగుణముల నిందించుట	౬౮౮
,,	అంగదాదులు ప్రాయోపవేశంబు సేయుట	౬౯౦
౫౬	సంపాతి యంగదాదులఁ జూచుట	౬౯౧
,,	సంపాతి యంగదాదులతో సంభాషించుట	౬౯౧
౫౭	అంగదుఁడు సంపాతికిఁ దనవృత్తాంతముఁ జెప్పుట	౬౯౩
౫౮	సంపాతి కపులతో జటాయువు తనతమ్ముఁడని చెప్పుట	౬౯౩
,,	సంపాతి కపులకు రావణునునికిఁ జెప్పుట	,,
౫౯	జాంబవంతునితో సంపాతి సీత వృత్తాంతముఁ జెప్పుట	౬౯౫
౬౦	సంపాతి నిశాకరబుుషితోఁ దనకుఁ గైన సంభాషణంబుఁ జెప్పుట ..	౬౯౬
౬౧	సంపాతి తనకు రెక్కలు గాలినవిధము నిశాకరునితోఁ జెప్పుట	౬౯౭
౬౨	నిశాకరుఁడు సంపాతికి రెక్కలు మొలచు నుపాయంబుఁ జెప్పుట .	౬౯౮
౬౩	సంపాతికి వారల రెక్కలు మొలచుట	౬౯౯
౬౪	వానరులు సముద్రతీరంబుఁ జేరుట	౭౦౦
,,	అంగదుఁడు కపుల సముద్రంబుఁ దాఁటఁ బ్రేరించుట	౭౦౧
౬౫	అంగదునితోఁ గపులు వారివారి లంఘనశక్తిఁ జెప్పుట..	,,
౬౬	జాంబవంతుఁడు హనుమంతునిఁ బ్రోత్సాహపఱుచుట	౭౦౩
,,	జాంబవంతుఁడు హనుమంతుని జన్మవిధంబుఁ జెప్పుట .. .	,,
౬౭	జాంబవంతుని వాక్యంబుల హనుమంతుఁడు విజృంభించుట..	౭౦౫
,,	హనుమంతుఁడు గపులతోఁ దనపరాక్రమంబుఁ దెల్పుట	౭౦౬
,,	హనుమదాదులు మహేంద్రాద్రి నెక్కుట	౭౦౭
	కిష్కింధాకాండాంతపద్యములు	౭౦౮

శ్రీః.

శ్రీసీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః.

శ్రీ శారదాయైనమః.

శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీమదాంధ్రవాల్మీకిరామాయణము.

బాలకాండము.

ఇష్టదేవతాస్తుతి.

మహిజాధవుండు, జడ♦చేతనజీవవిధాత, సద్గరీ
యోఽనురభూరుహాంబు, సమ♦దారివిదారణశీలి, భక్తవా
రామృతదాత, సంభృతశ♦రాసకరాంబుజుఁ, డొంటిమిట్టశ్రీ
రాముఁ డమాయవర్తనుఁడు ♦ రక్తి గ్రహించుత మన్నమస్కృతుల్. ౧

చం.జగముల నాశ్రయించి, శ్రిత♦సంతతి కాశ్రయభూత యై, నతో
క్తి గరుణ విన్చు, నాథునకుఁ ♦ దెల్పుచుఁ, గృత్తసమస్తదోష యై,
యగణితశక్తియుక్తిని స♦దాశ్రయ యై, పతి భక్తిఁ గొల్చుశ్రీ
భగవతి మాత సీత నిర♦పాయసుఖాత్ములఁ జేయు భక్తులన్. ౨

ఉం.సత్యము వాక్యము, లోకము సత్యము, తనవ్రాయనంబు ♦ సత్యము, ప్రోయాల్
సత్య యగువాణి, యవువిధిఁ, బ్రత్యహమును గొలుతుఁ గృతికి ♦ బ్రహ్మయు విడన్.

ఉ. నారసనాలతాగ్రమున ♦ నవ్యగతి న్నటియించి సద్యశః
పూరము నించి తీజగతిఁ ♦ బూర్వమునంద మదంబ! వాణి! సం
సారము నుత్తరింప రఘు♦చంద్రముసత్కృతికై తొడంగితిఁ
సారసనేత్ర! యేకరణి ♦ సారిదయుం గృతి నుద్ధరించెదో. ౪

కం.రామా! మారాముని వే,నామములకు నీడు రామ♦నామం బది పో
రాములకు విరామ మిడిని,రామయసుఖ మిడెడు ననెడు♦వారుఁ డోముఁ గృతిన్.

ఉ. ప్రేమ సురార్థ మై విషము ♦ మ్రింగుట డాయుట స్థాణ్వీవర్ణతఁ
సా మతి ద్యోనదీందు లవి ♦ చక్కఁ దొలంపఁగ రామి రామనా
మామృతభుక్తిఁ జేవఁ గొని ♦ యంది మహేశ్వరసర్వమంగళా
త్వామితభూతి, మీఱెడుశి♦వాఽసమకల్పలతల్ కృతిత్రములో. ౬

ఉ. శ్రీరఘురామపాదసర♦సీరుహయుగ్మము నాత్మ నిల్పి, కూ
పారము దాఁటి, విఘ్నములఁ ♦ బాఱఁగఁ దోలుచు, లంకఁ జొచ్చి, సీ
తారమణీమణిం గని, ము♦దంబును గూర్చి, రఘూత్తమాంస్రిసే
వారతి మీఱుపావని శి♦నంకరుఁ డై వెలయించు మత్కృతిన్. ౭

సంస్కృతకవీంద్రవినతి.

ఉ. శ్రీమహిళాయనంబును, బ్ర♦కృష్టనుకాండము, స్వాదుసద్రసో
ద్దామగభీరతాధ్వనివి♦ధాలసితంబు, మనోహరంబు, నౌ
రామకథాసుధాంబునిధిఁ ♦ ద్రచ్చి, బుధుల్ విమలామృతోజ్జ్వలుల్
గా, మహిఁ జేయునాదికవి♦కంజజుఁ బ్రాంజలి నై భజించెదన్. ౮

కం పంచజనరథ్యూర్థము, పంచమవేదంబుఁ దెలియఁ ♦ బల్కినలీలా
పంచజనపంచముఖు న,భ్యంచితమతిఁ గొలుతు నార్యుఁ ♦ బారాశర్యున్. ౯

సీ. ఏసత్కవీంద్రువా♦చాసముజ్జృంభణ, వింతతాలము నేర్పు ♦ వేధసతికి
నేవాక్పతిపటిష్ఠ♦వావదూకత తార్కి,కగజకోటికి సింహ♦గర్జనంబు
ఏమహామహుమతి ♦ రామానుజాచార్య,మతమహీసితపోత్రి♦మహితదంష్ట్ర
యే వైష్ణవాగ్రణి♦భావమార్గము ముక్తి, భామినీసౌధసో♦పానపంక్తి

తే. యట్టికవితార్కి కోగ్రపం♦చాస్యమూర్తి, సాధునుతకీర్తి వైష్ణవ♦చక్రవర్తి
ధీసురాచార్యు వేదాంత♦దేశికార్యు, వేంకటాచార్యుఁ గొలుతు వే♦వేలగతుల.

కం.కవికేసరి యన దేశిక,కవికే సరిగాక యితర♦కవియుం గవియే?
పవిసఖనఖముఖభయదవ,పువు పులియుం బులియు నీఁగ♦పులియుం బులియే? ౧౧

తే. కాళిదాసుని రఘువంశ♦కర్తఁ దెలిచి, పూతవాగ్భూతి కాభవ♦భూతి కెరఁగి
యల్లజయదేవువినుతమ♦హానుభావు, రాజశేఖరుని మురారిఁ ♦ బ్రస్తుతింతు. ౧౨

ఆంధ్రకవీశ్వరవినుతి.

కం.అయకవితావిభవుల న,న్నయ నేఁటాప్రెగడ దిక్క♦నలఁ బూర్వకవి
త్రయము స్మార్తి త్రయముం, ద్రయివోలె నుతింతు నతశి♦రస్కుఁడ నగుచున్. ౧౩

పీ. ఆంధ్రీకరణశక్తి ♦ నతకరించెను జాల, సర్వజ్ఞు లనఁబడు♦సకలకవులఁ
బరమమధూక్తుల ♦ భవ్యకవితఁ గూర్చెఁ, గొద దీఱ నమృతంబుఁ ♦ గూరి కూరి

భక్తిరసైకసం♦పద గర్భితముఁ జేసె, సకలరసావళి ♦ శ్లాఘ్యరీతి
హరివర్ణనాసమ♦యమునను స్వశరీర,విస్మృతి గనఁబడ ♦ వెలసె నట్టి

తే. పోతనామాత్యు సత్కవి ♦ పూగజాత్యుఁ, గర్పి తాదిక్యు రఘుపతి ♦ ధ్యాననిత్యు
సహజపాండిత్యుఁ గృతకృత్యు ♦ శస్తసత్యు,ధీనురామాత్యుఁగొలిచెద♦వాసిచెలఁగ.

కం.తుచ్ఛుఁడు నరిగా దనినను, స్వేచ్ఛపుఁబోతనకవిత్వ♦సంపద చెడునే?
స్వేచ్ఛ జలధి దూషించిన, నచ్ఛపతివ్రతను బాప ♦ మంటుట గలదే? ౧౫

కం.రామాభ్యుదయకవీంద్రుని, ధీమహితులఁ దిక్కనార్యుఁ ♦ దిమ్మన మొల్లాం
బామణి భాస్కరుఁ బాపన, రామకవుల రంగనాథుఁ ♦ బ్రణుతి యొనర్తున్. ౧౬

శా.శ్రీరామాయణపూర్వభాగము రచిం♦చె న్భక్తి నాంధ్రంబుగా
ధీరుం డార్యజనస్తవార్హుఁడును, బృ♦ధ్వీదేవతాశ్రేష్ఠుఁ, డు
ర్వీరామాత్మభవేశభక్తుఁ, డగుగో♦పీనాథ వెంకార్యుఁ, డా
సూరిం గూర్చి నమస్కరించెదను స♦త్సూక్తిం బ్రశంసించుచున్. ౧౭

కం.కరములు శిరమునఁ జేరిచి, వరగతి భజియింతుఁ గృతిఁ గృ♦పారలిఁ గనఁగా
వరకవితాచణులఁ హిత,కరగుణులఁ వర్తమాన♦కవ్యగ్రణులఁ. ౧౮

కం.నతిఁ జేసెద నీ రాముల,కృతి సారదయార్ద్రసృష్టి ♦ శ్రీలి రచింపఁ
శతగతులఁ బుధతతులఁ, గతకల్పమతుల భావి♦కవితారతులన్. ౧౯

మిత్రప్రశంస.

సీ. సీతాంబికాగర్భ♦సింధుసుధాంశుఁడు, వీరరాఘవవంశ ♦ వృద్ధికరుఁడు
శ్రీకుప్పమాంబికా♦హృత్కంజమిత్రుండు, షట్కళాసారవి♦శారదుండు
నిర్మలస్తోకదయా♦నిర్మలప్రవానసుం, డంకహీనప్రతి♦భాంచితుండు
కలితవాక్కావ్యమృతా♦స్ఫలితకవిత్వుండు, కౌశికగోత్రుఁ డ♦గళితయశుఁడు

తే. ప్రథితలంకలపల్లెస♦ర్వంశజాతుఁ, డనఘు వేంకటనుబ్బార్యుఁ ♦ డార్యహితుఁడు
కృతు లొనగ్పఁగఁ బెరఁచేచి♦కీర్తిఁదెచ్చె, నాకునీడ్యుఁడుగాఁడొకో♦నాపహితుఁడు.

సీ. వేంకటసరసాఖ్య♦విఖ్యాతభద్రాఖ్య, స్తోత్రసుహృద్వాబ్ధి♦చంద్రముండు
సరమాసతీగర్భ♦సంజాతకీర్తిముక్తాఫ, లాయచూడుఁడు సాధు♦గీయమానుఁ
డన్నపూర్ణావధూ♦మాల్లకార్యకృతరోచి, హరితసగోత్రాభ్య♦వయకర్తుండు
శ్రీరావుచెల్లమాం♦బారావుకరుణాక,టాక్షసంలబ్ధ♦మోదికుండు

తే రామకృష్ణాఖ్యసనుజుండు ♦ ప్రకటస్తోత్ర,పల్లికులఖనిపుశేవయా♦పరుఁడు ఘనుఁడు
మన్వయస్యుండు హితుఁడు స♦న్మాన్యచరితుఁడు, నవ్యగుణహారి శ్రీపత్త♦నాథి శాస్త్రి.

చం.హితము సతంబుఁ గూరిచెప ♦ రెక్కటిస్రుక్కినఁ బెక్కుచిక్కులఁ
బెఱఁ బడఁ జూచుసెజ్జఁ జెయి♦వీడ స్వకీయులు పూర్వపోషితుల్,

మతి గొని యాదుకొం చునుఱు ♦ మందుల నిల్పిరి; పూర్వజన్మసం
చితసుకృతంబ గాక ధరఁ ♦ జిక్కుదురే యిటువంటిమిత్రులున్? —౨౯
శా. ప్రేరింతుర్ శుభకార్యసంఘటనకై ♦ ప్రేరించి మధ్యంబునం
దేరోగంబున నైన డీలుపడ నెం♦తేఁ గూర్తు రుత్సాహమున్,
భారం బందఁ బ్రశస్తి సేయుదురు, నా♦భాగ్యంబు గాదే మహో
దారుల్ ధీరులు ధీరశాంతు లిటు ల♦త్యంతాప్తులై యబ్బుటల్. —౩౩
కం. ఎక్కడి చింతలపూఁడియె, యెక్కడి రఘునాథపురమె ♦ యెక్కడి కడపో
చిక్కని నెయ్యము మువురకు, నెక్కరణియె, దైవచిత్ర ♦ మే మనవచ్చున్. —౩౪
ఆ. అడవియుసిరికయును ♦ నంబుధిలవణంబుఁ, జేరి నట్ట టంచుఁ ♦ జెప్పు చుండ్రు
మైథ్రీ బలుకుచోట♦మాయెడ నయ్యది, సత్య మయ్యె రామ♦చంద్రుకరుణ. —౩౫
కం. ఫలకాంక్షారహితంబుగఁ, బలువిధముల నాకుఁ దోడు♦పడుమిత్రులకుఁ
గలిమియు సుఖముఁ జిరాయువ్వుఁ, గులవృద్ధియుఁ గలుగఁ జేయుఁ♦గోదండరామా!

స్వవిషయము.

శా. భారద్వాజపవిత్రగోత్రజుఁడ, నాపస్తంబసత్సూత్రుఁడన్,
భారావారసుతాధినాథపదసే♦వాలోలగోలొం డవే
పారిన్, సత్కవిమిత్రుఁడం, గనకమాం♦బారామచంద్రాహ్వయో
దారానుత్తమదంపతిప్రజల మ♦ధ్యస్థుండ, నుబ్బాఖ్యుఁడన్. —౩౭
ఉ. పూతచరిత్రులున్, విబుధ♦పూజితులున్, నుయశోమనోహర
స్ఫీతపవిత్రమూర్తులును, ♦ శ్రీరమణీయనిజాలయాంగణుల్,
శ్రీతరుణీశ పాదసర♦సీరుహసంకలితాత్మమందిరుల్,
మాతలిదండ్రులం దొరయ ♦ మాతలిదండ్రులె శక్తు లిద్ధరన్. —౩౮
కం. గురువులఁ బరమదయాళుర, ధరణిం బ్రత్యక్షదైవ♦తంబుల నన్న
త్కరణకళేబరదాతల, నిరతము భజియింతు నఘము ♦ నిర్మూలింతున్. —౩౯
శా. బాల్యంబందున తండ్రి వాసి చన స♦ద్భానంబునన్ మమ్ము ము
ద్గల్యాణాత్తకుఁడైనకృష్ణుఁడు కృపం ♦ గారవ్యసంజాతకౌ
టిల్యం బంపక యుండఁ బాండవులఁ బో♦టించెం గదా, యట్ల దా
కల్యంబై ననుఁ గాచుపిన్నజనకుం ♦ గాదే ప్రశంసింపఁగన్. ౪౦
కం. కతిపెను విద్యాబుద్ధులు, నెతిపెను మజ్జీవనంబు ♦ నీతియు గుణముం
గతిపెను లక్ష్మణరాయఁడు, మతిపంగా వశమె సుజన♦మాన్యుఁ బితృవ్యున్. ౪౧
కం. అన్న యగు శేషగిరి రా, వన్నువ యగురంగరాయఁ ♦ డాత్మగృహిణి యై
చెన్నలరురంగనాయకి, సన్నుత కావ్యములె నాదు♦సంతానంబుల్. ౪౨

సీ. శాంతచిత్తుల మేలిబంతి యెవ్వం డన, నాతఁ డం చన సర్వ్యు ♦ డైనవాఁడు
అతిసాధుతకు నుదా♦హరణ మెవ్వం డన, వాఁడెపో యని చూపఁ♦బడెడివాఁడు
సత్యనీతివ్రతా♦చరణకు గుఱి యెవ్వఁ, డనిన వాఁ డన యోగ్యుఁ ♦ డైనవాఁడు
బంధువత్సలతకుఁ ♦ బట్టుఁగొ మ్మెవఁ డన, నాయన యనఁగఁ బా♦లైనవాఁడు
తే.సారసౌభాత్రమున రామ♦చంద్రు సాటి,యెవ్వఁ డన వీఁడనఁగఁగీర్తి♦ నెసఁగువాఁడు
బుద్ధికాణాచి, నెయ్యంబు♦భూమి, సుప్ర,సన్నతను సిరియన్న, శే♦షన్న నిజము.

కం.తెలియనికతమున భావిక,వులు మద్విషయంబునందుఁ ♦ బొరవడకుండన్
బలికితి నాదుకుటుంబముఁ, గలరు పితృవ్యజులు తల్లి ♦ గల దిప్పటికిన్. 3౪

కం.మావంశము తెఱఁ గంతయు, మావృత్తాంతంబుఁ దెలియ ♦ మత్పూర్వకృతం
బై వెలయురాభ్యుదయమం,దే విస్తృత మగుట నొడువ ♦ నే నిట మరలన్. 3౫

కవికృతపూర్వగ్రంథసంగ్రహపట్టిక.

కం శ్రీపతి యగుసీతాభా,మాపతికృపబలిమి శ్రీకు♦మారాభ్యుదయం
బాపయి శతకము కౌస,ల్యాపరిణయకావ్య మొండు ♦ నయ్యెం బలుకన్. 3౬

కం.కృష్ణావతారతత్త్వముఁ, గృష్ణనులీలామృతంబుఁ ♦ గీర్తించితిఁ, ద
త్కృష్ణనుగీతల శ్రద్ధా,నిష్ఠాతుఁడ నగుచుఁ బల్కి ♦ నెగడితి ద్విపదన్.[1] 3౭

వితర్కాదికము.

సీ. కనులకుఁ గలఁకయు ♦ గరళంబు మదికి నై, తపియింపఁ జేయ వి♦త్తము లేదు
కాల్లబందా లురి♦త్రాళ్లు కుత్తుకకు నౌ, బిడ్డలజేంజోట ♦ మడ్డు లేదు
మంచిసెబ్బర లెద ♦ స్థిరియింప నీయని, యంతటిభోగంబు ♦ లమర లేదు
ఈపూఁట హరిహరీ ♦ యేపాటఁ గడచున, ద్దారిద్ర్యభీతి యిం♦తయును లేదు
ఆ. రాముఁ దలఁపఁ జేయ♦నామయం బుండఁగ,సౌఖ్య మరయుపొం♦చెఁ♦జాయ యుండ
నింత వలను గలుగ ♦ నిప్పుడ శ్రీరాముఁ, దలఁప కున్న నెపుడు ♦ దలఁచువాఁడ.3౮

చం.ప్రబలి కఫంబు కంఠమున ♦ బాధలు పెట్టెడివేళఁ, జూపఱుల్
గబగబ బైటఁ బట్టుఁ డిఁకఁ ♦ గార్యము లే దనువేళఁ, గింకరు
ల్దబదబఁ బ్రాణవాయువులు ♦ లాగెడివేళల, నాలుఁ జుట్టముల్
లబలబ లాడువేళలఁ, ద♦లంపఁగ శక్యమె రామనామమున్. 3౯

సీ. దంతంబు లూడు న♦స్చింతపుట్టకమున్న, కనుదోయి మసకలు ♦ గొనకమున్న
ముడుతలచే మేను ♦ మిడుకులాడకమున్న, నడఁకునఁ గా ల్దడఁ♦బడకమున్న
పెండ్లము కడుఁ గడ♦గండ్లు పెట్టకమున్న, నందను ల్దనుఁ జూచి ♦ నగకమున్న
గద్దించి బుడుతలు ♦ బుద్ధి చెప్పకమున్న, చెడురోగములఁ దెల్వి ♦ చెడకమున్న

[1] ఇవిగాక సుభద్రాపరిణయాదిగ్రంథంబులు పెక్కులు గలవు.

తే. పూని వైద్యుండు చెప్పక♦పోకమున్న, కాలభటదర్శనంబును ♦ గాకమున్న
రామశ్రీరామశ్రీరామ♦రామయనుచు,ధ్యాన మొసరించువాఁడెపో♦ధన్యతముఁడు.

కం.సంగతవాక్యంబుల హృ,త్సంగతు రఘురాము భక్తిఁ ♦ దలఁచుటకన్నఁ
రంగగుమేలువిధంబు గ,నంగా రాదింక నెన్ని♦నయమార్గములన్. ౪౧

కం.పూర్వులు నెవ్వరుఁ బలుకరు, పూర్వోత్తరరామకథల ♦ మునిపల్కినయ
త్తెర్వునఁ దెలుఁగునఁ గావున, సర్వము నెఱిఁగింతు రామ♦చంద్రునికరుణన్.౪౨

చం.తతభవబంధమోచనని♦దాన మటంచు నెఱిఁగి ఘోరసం
సృతి దృఢపాశబంధనము ♦ చేత మొనర్పఁగ, శాశ్వతోరుసౌ
ఖ్యతతి నెసంగ, నిత్యము ని♦రామయ మైనముకుందలోకనం
గతిఁ జెలువార, రామకథఁ ♦ గైకొనితిఁ రచియింప నీగతిన్. ౪౩

చం.కవికిని యోగివర్యునకుఁ ♦ గానను భేద మొకింత, నెట్లు నా
నవిరళభక్తియుక్తిని మ♦నోంబుజవీథిని నిల్పి శ్రీహరిం
బ్రవిమలనిష్ఠ దన్మయత ♦ భాసిలి తద్గుణవర్ణనాస్థచే
నవిరతకాలయాపనస♦మంజసుఁ డౌఁగద సత్కవీంద్రుఁడున్. ౪౪

ఆ. మనసు కారణంబు ♦ మనుజునిబంధమో,క్షముల కౌట మనసు ♦ సారసాక్షు
నందు నిల్పి ముక్తి ♦ నందులు సుకరకా,ర్యం బటంచుఁ దోఁచె ♦ నాస్థయందు. ౪౫

మ. అటు గా కైహికపార లౌకికసమై, విషయతం♦త్రాధీనుఁ డై ధీరుఁడుం
బటువాగ్వైభవజృంభణంబు తరుణి♦ప్రత్యంగదుర్వర్ణనా
ర్భటి వ్యర్థంబుగఁ జేయఁ దత్కలితహృ♦ద్వ్యాపారమశ్చింతనా
స్ఫుటఘోరాఘనుదగ్ధచిత్తుఁ డగుచున్ ♦ స్రుక్కుం గదా యెంతయున్. ౪౬

ఉ. రామకథానుధాంబుధి ని♦రంశరసజ్ఞ మాచరించెదన్
రామకథామృతంబుఁ దమిఁ ♦ ద్రావుచు దారుణశోష్ణ నార్చెదన్
రామకథానులాపమునఁ ♦ గ్రాలుచు నుందు సహార్నిశంబు,నే
రామకథౌషధంబున ని♦రాయ మశాశ్వతసౌఖ్య మొందెదన్. ౪౭

తే రామనామమాహాత్మ్యంబు ♦ రా దెఱుంగ, నల్లసన్వ్యాజ్ఞకు నైన ♦ నట్టిచోట
నేను రామాయణముఁబ్రా♦నేర్తునను చుఁ, బూను కొట్టిని వేకమో♦బుధులు కెఱుక.

శా భావిబ్రహ్మకొ పార్వతీపతికొ దు♦ర్వాసుండనో కాక నే
భావింపఁ రఘురాముసద్గురువు వి♦శ్వామిత్రసన్మౌనినో
యావిశ్వజ్ఞుఁడు నా వసిష్ఠుఁడనొ లీ♦లాంభోజసంభూతుఁ డౌ
నా వాల్మీకినొ పల్క నౌనె సకలం ♦ బౌ రామచారిత్రమున్? ౪౮

కం. రాముకథఁ బలుకఁ డేనియు, నేమెయినేఁ గనుకవి గాఁ డ ♦ దెట్టిబుధుండుఁ
ధీమహితులమత మూ టిది, రామాయణమును రచింతు ♦ శ్రద్ధాయుక్తిన్. ౫౦

కం. రాముఁడు పరదైవత మూ, రాముఁడె నాపాలివేల్పు ♦ రక్షింపఁగ శ్రీ
రామకృపాసంలబ్ధికి, రామాయణమును రచింతు ♦ శ్రద్ధాయుక్తిన్. ౫౧

కం. రామాయణమును బూర్వులు, దాము వచింపఁగనె యేమి? ♦ తత మొరునుకృతం
బోమునె యితరులఁ? గావున, రామాయణమును రచింతు ♦ శ్రద్ధాయుక్తిన్. ౫౨

కం. ఆమిక యిది గాదు నుఁడీ, రామధ్యానక్రమంబు ♦ రాగిల్లుట కై
బామలు దొలఁగుట కొఱకై, రామాయణమును రచింతు ♦ శ్రద్ధాయుక్తిన్. ౫౩

ఉ. ఆరయ మోక్షమార్గము లుపాయము పూరుషకార, మిద్వయిఁ
భారతమం దుపాయ మభివర్ణిత మయ్యెను, రాముసత్కథఁ
గౌరవ మారఁగాఁ బురుషకారము విస్తృత మయ్యెఁ, బేర్మి పెం
పారహిఁ దోఁచు భాగవత మందు ననుత్తమవిష్ణుతత్త్వమున్. ౫౪

కం. మును వాల్మీకిరితస, జ్జననుతకావ్యంబు రామచంద్రునితనయుల్
వినిపించి; రిపుడు దెనుఁగునఁ, బొనరింపఁగ రామచంద్ర పుత్రుండఁ గదా. ౫౫

కం. తనయులు మును దమచరితము, వినిపింపఁగ వినినయట్టి వీనుల మరలఁ
వినుఁగాత రాముఁ డిట్లీ, తనయుఁడు వినిపింపఁ గోరు తమచరితంబున్. ౫౬

తే. రామచంద్రుండుకృతిభర్త రామచంద్ర, సుతుఁడు కృతివక్త విషయంబు శుద్ధమోక్ష
మహితలాభప్రదంబు రా మాయణంబు, గలుగఁగలదె వైలక్షణ్యములనుగొఱఁత.

ఉ. శ్రీమహితుండు వాల్మికి వచించెఁ గదా యని యుత్సహించి శ్రీ
రామకథార్ణవంబును దరంబె తరింపఁగ నాదుబోఁటికిఁ?
భీమతరస్వి యూహనుమ వేగమ దాఁటె నటంచు నీరధిం
జీమయు దాఁటఁ బూన నిఁకఁ జెప్పెడి దేమి వివేకసంపదన్. ౫౮

కం. ఓపి యగస్త్యుఁడు నీరధి, నాపోశన మెత్తెఁ గాదె యని యితరులు దా
మాపనికై పూనినఁ దుద, యేపారునె? లోకమెల్ల నిహిహీ యనదే? ౫౯

కం గోవిందుఁడు ము న్నెత్తఁడె, గోవర్ధన మనుచు వెట్టి గొల్లం డొకఁడా
గ్రావం బెత్తఁగఁ బూనిన, నేవిధమున సఫల మగు న భీష్టార్థంబుల్. ౬౦

ఆ. రామకోటి నేను వ్రాయుంగ మఱవ చై, రాగివేషములను రాత్రిఁ గలను
బోధ మొనరఁ జేయు పుణ్యాత్ము లీకృతి, నిర్వహింత్రు గాక నిఖలవిధుల. ౬౧

తే. అద్భుతంబుగ మట్టమధ్యాహ్నమునను, బుష్కరాఖ్యవిరాగిని బుణ్యరామ
భక్తి నామదిలోపలఁ బ్రజ్వలింప, నెఱపఁ బంపిన ఘనుఁ డిది నిర్వహించు.

తే. అన్న చేత నిరస్తుఁ డై ♦ యార్తి గూరి, శరణుచొచ్చిన రాఘవు ♦ శత్రు ననుజు
బ్రేమఁ జేపట్టి నట్టిన♦యామయుండు, ప్రోచు న న్నెప్డు నాదోష♦పుంజ మణఁచి.

కం.మందరనగభరమునకై, బృందారకు లెల్ల మొఱలు ♦ పెట్టినఁ బత్రి
స్యందనుఁ డై సాయముపఱు, నిందిరపతి నాకు శరణ ♦ మీకార్యమునన్. ౬౮

చం.అమృతము లబ్ధ మాను గల♦శొంబుధిఁ ద్రచ్చ,నటంచుఁ దన్మహో
ద్యమమున బాస చొచ్చు,నమృ♦తం బిడి ప్రోచె నిలింపకోటి నే
విమలుఁడు, వాఁడె తోడగుత ♦ వీడక నే నమృతో♦పభోగినై
యమరఁగఁ బల్పు రాఘవక♦థా♦మృతసాగరమంథనంబునన్. ౬౯

ఉ. శ్రీరఘురామచంద్ర! యొన♦రించెద నే నొకమన్వి, నాదరం
బారఁగ నప్రమాదమతి ♦ వై వినుమీ కనుమీ, నచింపఁ ద్వ
ద్భూరితరప్రబంధమును ♦ బూనితి, దానిని నిర్వహింపఁగా
భారము నీభుజంబున నె ♦ వైచితి, వల్దన వీడ నమ్ముమీ. ౭౩

చం.కవి ననుగాఢగర్వమునఁ ♦ గాదు, మహత్తర మైనబుద్ధివై
భవమునఁ గాదు, నిస్తులిత♦పాండితి పెంపునఁ గాదు రయ్య, యీ
ప్రవితతకావ్యసంఘటన♦భారము నే నిటు వూను కొల్ల, రా
ఘవ! భవదీయసచ్చరణ♦కంజయుగంబు స్మరింపఁగాఁ జుమీ. ౭౭

చం.చిఱుతగ వోపె నేమిటికొ ♦ శ్రీరఘురామ! భవన్ముఖాబ్జమం
దెఱుఁగఁగఁగ దెల్ప వే, తెలిసె ♦ హీ యితఁ డెక్కడఁ దుచ్ఛమానవుం?
డుఱు వగుమత్కథం బలుక ♦ నూనుట యెక్కడ? నేమి సాహసం!
బుఱిక పయోధి నీఁదుటకు ♦ నూనెఁ గదే యనుచుఁ హసించెదే? ౮౪

చం. తెలియుము రామ! నీవ యొక♦ధీరుఁడ వంచుఁ దలంపఁ బోకుమీ,
జలనిధి నీఁదు కెంత పని? ♦ జస్తము లెన్నిటి నైత్తినాఁడ నో,
యలయక ఘోరసంసృతిమ♦హాంబుధు లెన్నిటి నీదినాఁడనో,
యలయిక యున్నె? నైజము ను♦మా బహుళార్తులు దేహధారికిన్. ౯౯

ఉ. తావకవర్ణనాసరణిఁ ♦ దప్పులు గల్గినఁ గోపగించుచుం
ద్రోనకు నన్ను, నావలన ♦ దోసము లే దణుమాత్రమేనియున్
భూనుచంద్ర! నీవు తెలు♦పో నలు పో నిజ మే నెఱుంగ, నా
కీనఱి కెన్నఁడేఁ దెలిపి♦తే? కనిపించి తె యున్న రూపమున్? ౨౦

కం.పలుపరు పరిపరివిధములఁ, బలికిరి యం దెంత నిజము ♦ ప్రభువ! యెఱుంగన్;
బలికెద యథార్థ మిట నీ,కలరూపుం దెలిపి తేని ♦ కారుణ్యనిధీ! ౨౧

కం.మీమహిమ మీర లెఱుఁగరు, శ్రీమహిళానాథ! యిట్టి♦చిత్రచరిత్రో
ద్దామము మిముఁ దెలియంగా, నేమానవుఁడోపు,నీన ♦ యెఱిగింపు దయన్. ౨౭

తే. చక్కఁగా ని న్నెఱిఁగిన♦సత్యవచన,వరుఁడు పలుకుట నీతనూ♦భవులె పాడ
నీవ ప్రత్యక్షముగ విని ♦ నిక్క మనుచు,మెచ్చి యుండుట నీకథ ♦ నచ్చినాఁడ. ౭౩

సీ. ఆమ్నాయపరనంబు ♦ లడవియేడ్పులె కదా, తావకభక్తి య♦భావ మైన
నిత్యకర్మరతపృ త్తి ♦ నిగిడి చచ్చుటె కా,తావకభక్తి య♦భావ మైన
నఖలతీర్థస్నాన ♦ మగచాట్లకే కదా, తావకభక్తి య♦భావ మైనఁ
బట్టెనామంబులు ♦ భయపెట్టుటకునె కా,తావకభక్తి య♦భావ మైన

ఆ. నీదుభక్తి లేమి ♦ నిఖలంబు వ్యర్థంబు, ప్రాణహీనమైన♦వపువుఁ బోలె
నీదుభక్తి గలుగ ♦ నిఖలంబు వ్యర్థంబు, నదిఁ దరించుపిదప ♦ నావయట్లు. ౭౪

శా. ప్రారబ్ధంబులు పెక్కు లెప్పుడు నను ♦ న్బాధించెడిం, గాన నా
ధీరశ్వం బతిచంచలత్వముఁ గనెం ♦ దెల్వోదె, విఘ్నావళుల్
చేరం జొచ్చి కలంచుచు న్మనము ని ♦ ర్జేరంగ రా నీయ, వీ
ఘోరాపజ్జలరాశిభంగముల మ♦గ్నుం జూచు క్రీనింతునో. ౭౫

ఉ. ఎంతటిజ్ఞానహీనుఁడ, న ♦ దెంతటిమత్తుఁడ, నెంతవ్యర్థుఁడఁ,
జింతిలు చున్నవాఁడ నెటు ♦ చేకుఱు నాయభికాంక్షితం బటం
చెంతయు, నీవు రాఘవ! యహీనకృపామతి భీతిఁ బాపుచుం
కెంతల బాస లై నిలువఁ ♦ జేడ్పడ నేల వ్యథావిలుండ నై. ౭౬

చ. మనమున నెప్పు డేని నొక♦మాటయినఁ స్థిరసత్ప్రపత్తిచే
నను శరణంబుఁ జొచ్చినజ♦నంబుల కే నభయం బొసంగెనఁ
విను మిది నావ్రతం బనెడు♦నీదగువిశ్రుతవాక్య మూఁతగాఁ
గొనితిని, స్థైర్యధైర్యములు ♦ గూడె, నపాస్తము లయ్యె శంకలున్. ౭౭

ఉ. ఉల్లమునందుఁ దోఁచెను మ ♦ ఱొండుభవల్లపితంబు, నెవ్వఁ డేఁ
బెల్లగుసర్వధర్మముల ♦ వీడి, దృఢోద్యదనన్యభక్తి సం
ధిల్లఁగ,నన్ను నొక్కరు, హృ♦దిఁ శరణం బన,మత్పదాప్తి రా
జిల్లఁగ నీనివిఘ్నములఁ ♦ జెండెదఁ జింతల కంచుఁ బల్కవే. ౭౮

కం. కావున నిర్భీకుఁడ నై, కావించెద నీదుచరితఁ ♦ గావ్యము గాఁగఁ
నావలనఁ దప్పు గలిగిన, నీవలనన కలిగె ననుచు ♦ నే మది నెంతున్. ౭౯

సీ. భవ్య మై మానిసం♦భావ్య మై నుజనాను,భావ్య మై నవరస♦భావ్య మగుచు
హృద్య మై భక్తి సం♦వేద్య మై కావ్యాళి, నాద్య మై సతతాన♦వద్య మగుచు
శుద్ధ మై పద్యని♦బద్ధ మై శాస్త్ర సం,బద్ధ మై నిగమార్థ♦సిద్ధ మగుచుఁ
బూత మై కలితసం♦గీత మై మానిరా,ట్ఖ్యాత మై ధర్మని♦కేత మగుచు

తే. శ్రవ్య మై సర్వలోకసం ♦ స్తవ్య మగుచు, దివ్య మై పార్వతీశాజ ♦ సేవ్య మగుచు
నవ్య మై గుణమణిగణ ♦ దీప్యదర్థ, మయిన కావ్యంబు రచియింతు ♦ నాంధ్రభాష.

తే. అమరభాషను బలికె రా ♦ మాయణంబు, నాంధ్రభాషనువ్యాకృతి ♦ కాద్యుఁ డయ్యె
నట్టవాల్మీకి మనమున ♦ నలరికు న్నె, యస్మదీయాంధ్రకవద్య రా ♦ మాయణమున. ౧౧

క. ఉండఁగ నెండఁ బో వేల్పులు, గొండాడెద రొక్క రాముఁ ♦ గోవిదు లేలా?
పండినమామిడి దండ నె, యుండఁగఁ గీరంబు లొండు ♦ నొల్లునె చేరన్? ౧౨

తే. తప్తసువిశ్వంభరాణీ ♦ భవనకేణ్యు, భర్గవిధిదేవతాసము ♦ పాస్యమాను
ధీమహితు నధియోగి యో ♦ క్తి ప్రమణ ♦ ప్ర, చోదనార్థంబు యాత్వరి ♦ స్తుతియొనర్తు.

ఉ. ఖండితపాతకోత్కరు, న ♦ ఖండయశోజయభాగ్యశాలి, మా
ర్తండకులప్రకాండు, నహి ♦ తాండజపన్నగవైరి, సత్కృపా
మండనభూషితుం, గడప ♦ మండలవాసుని, నొంటిమిట్టకో
దండరిఘూత్తము, న్నియత ♦ దాస్యమున నభిజియింతు భక్తిమై. ౧౩

ఉ. బమ్మెరపోతరాజు నిర ♦ పాయసుఖస్థితుఁ జేయుపొంకె వా
క్యమ్ముల నిచ్చి భాగవత ♦ మారి సుధారసధార లొల్కఁ, బూ
ర్వమ్మును నేఁడు నింక సరి ♦ వారలు మిన్నలు లేక యుండ సా
రమ్ముగఁ బల్కి నట్టిరఘు ♦ రాముఁడు నాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. ౧౪

ఉ. అమ్మక! కోవెలందుఁ దన ♦ యస్తయు నొంటిమి వీడి పోవ, రే
పమ్మినయాఁకటన్ శిశువు ♦ పాలకు నేడ్వఁగ, నాలకించి తా
నమ్మగ స్తన్య మిచ్చినద ♦ యామయి! నన్నన వమ్మ! యమ్మ! నీ
తమ్మ! భయత్రుధార్తిఁ దని ♦ నయ్యలరాజుకుఁ బ్రోవ్వహుంబలెన్. ౧౫

ఉత్సాహకారణ భగవద్దత్తాభయ వాగ్దానము.

క. ఎమ్మెయి నగునో ప్రారం, భ మ్మెనరింపఁగ ని దంచుఁ ♦ బ్రార్థింప నినున్
లెమ్మా హరిశాస్త్రాలా! యిమ్మహితార్ణవము దాఁటు ♦ మీ వని యస వే. ౧౭

క. కావున నీవాక్యమ్మే, కేవల మాధారముగను ♦ గీర్తించెద నీ
పావనదివ్యచరిత్రం, బానల నే మైనఁ జేయు ♦ మా శ్రీరామా! ౧౮

గ్రంథారంభము.

వాల్మీకునకు నారదుఁడు రామాయణ ముపదేశించుట.

కం. తపమున స్వాధ్యాయంబున, నిపుణుని వాగ్విశేష్యు ♦ నిఖలమునిజనా
ధిపు నారదు సంప్రశ్నము, తపస్వి వాల్మీకి యిట్లు ♦ తమిఁ గావించెన్. ౯౯

సీ. ఎవ్వఁ డీధారిణి ♦ నీకాలమున గుణ,వంతుండు నతివీర్య♦వంతుఁ డెవఁడు
ధర్మజ్ఞుఁ డెవఁడు కృ♦తజ్ఞుండు నెవ్వఁడు, నిజచరియును దృఢ♦నిష్ఠుఁ డెవఁడు
సంతానుష్ఠిత♦చారిత్రుఁ డెవ్వఁడు, సర్వభూతహి♦తార్థ ♦ జరగు నెవ్వఁ
డెవ్వఁడు విద్వాంసుఁ ♦ డెవఁడు సమర్థుండు, తతసనైక ప్రియ♦దర్శనుండు

ఆ. నెవ్వఁ డాత్మవంతుఁ ♦ డెవఁడు జితక్రోధుఁ,డెవఁడు కాంతియుక్తుఁ ♦ డెవఁ డసూయ
లేనివాఁడు కలన ♦ లీల నెవ్వఁ డూన,నాగ్రహంబు వణఁకు ♦ సమరతతియు. ౯౦

చం పరమకుతూహలంబు విన ♦ భానమునం దువ ఱుంచె దీని, నో
పరమమహర్షినర్య! తెలు♦పం దగువాఁడవు నీవ యిట్లన
ట్పురుషు, న టన్న నబ్జజసు♦తుండు త్రిలోకవిదుండు హర్ష సం
భరితమనోంబుజుండు విను♦మా యని యి ట్లను సాదరంబుగన్. ౯౧

సీ. నీవు కీర్తించిన♦నరుపమగుణములు, బహుళముల్ మఱి నుగ్ల♦భముల నైన
మానీంద్ర! చక్కఁగ ♦ మనమున యోజించి, వచియింతు నే నిట్టి♦నరగుణాఢ్యు
జనియించె నయ్య యి♦క్ష్వాకువంశంబున, రామనామంబునఁ ♦ బ్రజలు వొగడ
నియతాత్మకుఁడుమహా♦నిస్తులవీర్యుండు,ద్యుతిమంతుఁడును ధృతి♦యుతుఁడు వశియు

తే. బుద్ధిమంతుండు నతుల ప్ర♦సిద్ధనీతి,వరుఁడు వాగ్మియు శత్రుని♦బర్హణుండు
శ్రీయుతుండును విపులాంసు♦డాయతంబు,లైనభుజములుగలఁడును♦హాహనుండు.

కం. కంబుగ్రీవుఁడు విపులో,రంబున వెలుఁగొందువాఁడు ♦ రాజితకోదం
డంబు గలవాఁడు శత్రుక,సంబకకాలాంతకుండు ♦ దారుణుఁ డాజిన్. ౯౩

సీ. ఆజానుదీర్ఘుఁడు ♦ లైనబాహులవాఁడు, రమణీయ మైనశి♦రంబువాఁడు
తరము లేనట్టి సుం♦దరలలాటమువాఁడు, కమనీయ మైనవి♦క్రమువాఁడు
అంగైన సరిసది♦యంగముల్ గలవాఁడు, మినమిన మనుమేని♦మెఱుఁగువాఁడు
దారుణ మైనప్ర♦తాపంబు గలవాఁడు, చారుపీవరసున♦ఱ్ఱంబువాఁడు

తే. గేయ మగువాలువిరివికం♦దోయివాఁడు,మెచ్చుగొలి పెడలచ్చిచే♦హెచ్చువాఁడు
నవ్యశుభలక్షణుండును ♦ భవ్యమూర్తి, రామచంద్రుండు సుగుణాభి♦రాముఁడనఘు.

సీ. శస్తధర్మవిదుండు ♦ సత్యసంధుండును, సకలభూజనహిత♦సతతరతుఁడు
సద్యశఃపూర్ణుండు ♦ జ్ఞానసంపన్నుండు, నత్యంతశుచియు స♦మాధియుతుఁడు

వశ్యుండునుం బ్రజా♦పతినన్నిభుఁడును, శ్రీమంతుఁడును ధాత ♦ రిపుహరుండు
జీవలోకావన♦శీలుండు ధర్మసం,రక్షుండు నిజధర్మ♦రక్షణుండు

తే. స్వీయజనగోప్తయును సాంగ♦వేదతత్త్వ, నిపుణతముఁడు ధనుర్వేద ♦ నిష్ఠితుండు
సర్వశాస్త్రార్థతత్త్వజ్ఞ♦చతురుఁ డనఘు, స్మృతియుతుండును బ్రతిభావి♦శేషయుతుఁడు.

ఉ. సర్వజగత్ప్రియంకరుఁడు ♦ సాధు వదీనవిచక్షణుండుఁనన్
సర్వసరిత్తులన్ జలధి♦నా సతతార్యజనాభిగమ్యుఁడున్,
సర్వసముండు, నార్యగుణ♦శాలి, సదైకమనోజ్ఞవర్ణనుం,
డుర్వర సర్వపూజ్యుఁడు, గుణోత్తరుఁ డన్నిట, మానిసత్తమా! ౯౬

సీ. అతఁడు కౌసల్యా♦హర్షవృద్ధికరుండు, గాంభీర్యమునను సా♦గరముఁ బోలు
ధైర్యంబునను హిమ♦ధరణీధరముసాటి, వీర్యసమున్నతి ♦ విష్ణునిభుఁడు
ద్విజరాజగతిని స♦ప్రియదర్శనుండును, బ్రళయాగ్నిసముఁడు కో♦పంబు గదుర
నోరుపుగుణమున ♦ నుర్వీసమానుండు, ధనదసంకాశుండు ♦ త్యాగమునను

తే. నవరథస్మనియట్టివాఁ ♦ డతులసత్య,సరత మునిరాజచంద్ర! యా♦పరమపురుషుఁ
డతనికిని నుద్ది గలరయ్య♦యరయ నెంత, రాజమాత్రుండె శ్రీరఘు♦రామవిభుఁడు.

కం.రాముని నేతత్సుగుణా,రాముని నిర్వక్రఘునప♦రాక్రము జ్యేష్ఠున్
సామగుణాఢ్యునిఁ బ్రియునిఁ,భూమిజనహితప్రసక్తుఁ ♦ బూరిఁ బ్రకృతులకై. ౯౪

కం.తనయుని దశరథమహిపతి, దనిమతి యువరాజుఁ జేయఁ ♦ దలపోయుచుఁ జ
య్యన జేతనము గావింపఁగఁ, జేనవుమెయిం దదభిషేక♦సంభారంబుల్. ౯౯

చం.కనుఁగొని ధారిణీశసతి ♦ కైకయి యాధరణీశు వేడఁగన్
మును తన కిచ్చినట్టివరి♦ముల్ నెఱవేర్పఁగ, రాముఁ గానకుం
బనుప, నిజాత్మజున్ భరతుఁ ♦ బట్టము గట్టఁగ, ధర్తపాశ బం
ధనములఁ జిక్కి సత్యవచ♦నప్రవణుం డయి కూర్మిపుత్రునిన్. ౧౦౦

కం.రామునిఁ గానకుఁ జను మని, యామహిపతి పంప వీరుఁ ♦ డయ్యుం జనియెన్
నేమము నడుపఁగఁ గయికకు, నామోదము గూర్చు జనకు♦నాజ్ఞం దీర్చన్.౧౦౧

సీ. అవధుల కారీతి ♦ నరుగు శ్రీరామునిఁ, గని తమ్ముఁగుట్టుఁడు ♦ కరముఁబ్రియుఁడు
నయధురంధరుఁడు న♦న్నకుఁ బ్రీతిమంతుఁడు, ననఘునుమిత్రకు ♦ నాత్మజుండు
నగులక్ష్మణుండు నె♦య్యంబు దీపింప హో! సౌభ్రాత్ర మేపారఁ ♦ జనియె వెంట
రామునిప్రియభార్య ♦ రమణీయగుణచర్య, నయశీల హితలోల ♦ నాథునకును

ఆ. సతముఁ బ్రాణతుల్య ♦ జనకావనీశ్వర,మహితకులజ దేవ♦మాయయట్లు
సంభవించి నట్టి♦జానకి సద్గుణా,స్వీత వినుతచరిత♦జాతపూత. ౧౦౨

కం.సీత సకలశుభచిహ్నో,పేత వరారోహ దశరథేశ్వరు కోడల్
చేతోధవు శశి రోహిణి,రీతి న్వోస్నంటి చనె నరీణ ప్రీతిన్. ౧౦౩

కం.పౌరులు దుస్సహచింతా,భారులు దూరంబు వెంటఁబడి; రటు కించి
ద్దూరము తండ్రియు; గంగా,తీరంబును డాసి ధర్మధీనిరతుండున్. ౧౦౪

తే. శృంగిబేరపురంబును జేరి యచట,నాత్తమిత్రుని గుహు నిషాదాధిపతిని
జూచి సెలవిచ్చెఁ బొమ్మని,సూతునకును,గుహుఁడు దాఁటించె వాడిమి,గ్గురనుగంగ. ౧౦౫

ఉ. రాజకుమారులున్ జనక,రాజకుమారియుఁ గానకాననం బే
రోజను గాల్నడం జని, బహూదకసింధులు దాఁటి, యాభర
ద్వాజనిశాసనంబున సుపర్వనికాశులు చిత్రకూటమున్
రాజిలువేడ్కఁ జేరి, తమి గ్రాలఁగ నుండిరి పర్ణశాలలోన్. ౧౦౬

కం పుత్రకులు చిత్రకూటధ,రిత్రీధరవాసు లయినఁ బ్రేమభరమునం
బుత్రునకై విలపించుచు, ధాత్రీపతి చనియె సురధామముఁ జేరన్. ౧౦౭

కం.జనకుం డీల్గుట రాజ్యం,బునకు వసిష్ఠాదివిప్రముఖ్యులు దన్నుం
బనిపూని వేఁడ భరతుఁడు, గొనఁ డయ్యె న్వారిమాటఁ గొనసాగింపన్.౧౦౮

సీ. అస్మత్పితాబలుఁడు నిజాగ్రజాంఘ్రిప్రసాదార్థి యై వనమున కరిగి రాము
ననఘు మహాత్ము యధార్థపరాక్రము,నార్యభావంబున నడిగికొనియె
నన్న! ధర్మజ్ఞుండ వైననీవే రాజు,గా నుండవే యనఁ గరుణఁ జూచి
రాముండుత్యాగాభిరాముండు సుముఖతో,ద్రాముండు సద్యశోధాముఁడయ్యుఁ
తే. దండ్రియాదేశమును మదిఁ దలఁచి రాజ్య,పాలనం బొల్ల కతనికిఁ బ్రాప లిచ్చి
తనకుమాఱుగఁ,బొమ్మంచుఁదటిమిచెప్పి,పంచె నతని నయోధ్యకు భరతుఁడంత. ౧౦౯

కం.కామము నెఱవేఱుమినే, రామునిపాదుకలఁ గొల్చి రామాగమనం
బే మది వేచుచు నంది,గ్రామంబున నిస్స్పృహతను రాజ్యముఁ జేసెన్.౧౧౦

సీ. భరతుఁ డట్లులు చనఁ బౌరులు మఱిమఱి, దనుఁ జూడ వత్తు రన్తలఁపుఁజేసి
దండక విజితేంద్రియుండు సత్యాత్ముండు, సొచ్చి విరాధుని స్రుక్కఁజేసి
శరభంగు దర్శించి చని సుతీక్ష్ణునిఁ గాంచి, కనుచు నగస్త్యు నగస్త్యభ్రాతఁ
గడుమోదమునను నగస్త్యమాటన యైంద్ర,ధనువు ఖడ్గముఁ దూణి,నునిశితంబు
తే. లమయశరంబులం గొని నటవిచరుల,తోడ నుండెడిగహురాము,తోడ మాను
లసురరాక్షససంహార మర్థి వేఁడ, నట్ల కావింతు నని వారి కభయ మిచ్చె. ౧౧౧

ఉ. అనరపాలచంద్రనుతుఁ డచ్చట నిచ్చఁ జరించుచో జన
స్థాననివాసినిన్ భయద,దానవకామినిఁ గామరూపిణిన్

బూని విహారం జేయ నది ♦ బోదనచేసిన సర్వకాఱుసుల్
తో నడుపం ద్రిశీర్ష ఖర♦మూషణముఖ్యులు దన్నుఁ దాఁకిరన్. ౧౧౨

ఉ. వారిని వారివారి నని♦వారణవారణవిక్రముం డనిఁ
వీరుల నాలుగుంబదియు♦వేవుర రాఘవుఁ జేకతంబ దో
స్సారమున న్వధించఁ దన♦జ్ఞాతులసంహరణంబు విన్కి పు
ర్వారతరాగ్రహంబుమెయి ♦ రావణుఁడుం దనకుఁ సహాయతన్. ౧౧౩

శా. మారీచుం డనురాక్షసాధిపుని సం♦ప్రార్థింప వాఁడెంతయే
నోగీ రావణ! నీకుఁ గానిపని ద♦ర్పోద్రిక్తుఁ డౌ రాముతోఁ
బోరాటఁ ఘటియింప నం చతనికిఁ ♦ బోధింప, నడ్డెత్తుఁడుం
బ్రేరింపఁ శమనుండు, నీతి రుచి గా♦మిం, బోయెఁ దద్యుక్తుఁడై. ౧౧౪

ఉ. మాయలమారి యాయసుర ♦ మానవనాథతనూజయుగ్మ మెం
తో యెడగల్గ రా వనులఁ ♦ దొడ్కొని పో, రఘురాము దేవి దై
తేయకులాధినేత గొని ♦ తెప్పునఁ బోవుచు నాజగాయు ధూ
తాయువుఁ జేసి లంకను ధ♦రాత్మజ నుంచె నశోకితాత్మఁడై. ౧౧౫

సీ. పక్షిరాణ్మరణంబు ♦ భార్యాపహరణంబుఁ, గని విని రాముండు ♦ కళవళించి
యాకులేంద్రియుఁ డయి ♦ యాగృధ్రరాజున, కగ్నిసంస్కారంబు ♦ లాచరించి
హా యని పలవించి ♦ యఖిలవనంబుల, వెదకుచో వైదేహి ♦ వికృతరూపు
ఘోరదర్శనుని ర♦క్షోనాథునిఁ గబంధుఁ, గని త్రుంచి దహియింపఁ ♦ జనియెవాఁడు

తే. నాకలోకంబునకు; నాతఁ ♦ డరుగువేళ, శబరి వరిధర్మచారిణి ♦ శ్రమణి గలదు
సకలసద్ధర్మనిపుణ యా♦సతిని జూడఁ, బొమ్మటంచును బోధించి ♦ పోవుటయును.

కం. ఆపగిదిశత్రువమనుఁడు, భూపనుతుఁడు చక్క శబరి♦పూజలఁ గొని యి
చ్ఛాప్రాప్తి కామె చెప్పిన, రూపునఁ బంపాసరస్సు♦రోధముఁ జేరెన్. ౧౧౮

కం. మానుమతక్కఁ పి నటఁ గని యా, తనివచనముపేర్మి సూర్య♦తనయునితోఁ బొం
దొనరించి తనదుకథయును, వినిచెఁ సర్వంబు సీత♦వృత్తాంతంబున్. ౧౧౯

కం. అంతయు విని కపి నలినీ, కాంతతనూజుండు చెల్మి ♦ గావించె ధరా
కాంతకుమాపనితో నే, కాంతము హనుతవహుఁడు సాఖ్య♦గా నాఁదగన్.

చం. తనకును వాలికిం బగవి♦ధంబు దివాకరనూతి చెప్పినఁ
విని ఘను వాలిఁ గూల్చి రఘు♦వీరుఁడు పూని ప్రతిజ్ఞచేసినఁ
విను మని వాలివీర్యబల♦విక్రమము ల్వినిపించి యాత్మలో
నినకులుఁ డింద్రజాఁ గెలుచు♦నే యని సంశయలోలితాత్మఁ డై. ౧౨౦

ఉ. నమ్మిక యూనుపొంచె దిస♦నాథతనూజుఁడు గానిపింప గో
త్ర స్తున నుండుదుందుభిను♦రస్రకరారికళేబరంబు హా
స మ్మిగురొత్తఁ జూచి బల♦శాలి వెసన్ దశయోజనంబులం
జిమ్మెఁ దదస్థి ద్రెళ్ల రఘు♦సింహుఁడు పాదమునుంగుటంబునన్. ౧-౫౧

కం.లీలగ నొకపెనుఁగోలను, సాలాగమసప్తకంబు ♦ శైలవరంబుల్
దూలించె రసాతలమున, ప్రీలనిప్రత్యయము గలుగ ♦ వీరుం డంతన్. ౧-౫౨

కం.బంధుర మగువిశ్వాసము, సంధించుచుఁ బ్రీతమాన♦సముపెంపునఁ గి
ష్కింధాగుహకును నలినీ, బాంధవజుం డరిగె రామ♦భద్రునితోడన్. ౧-౫౩

ఉ. కాంచనపింగళుండు సైన♦గ్రభుఁ డర్కతనూజుఁ డంత గ
ర్జించినఁ దద్రవంబు విని ♦ జిష్ణుతనూజుఁడు యుద్ధకాంక్ష నే
తెంచుచు దార తారకును ♦ దెల్పి భయంపడకుండ, సూర్యజున్
నొంచిన, వానిఁ ద్రుంచెను ఘ♦నుం డొక కోలను నేలఁ గూలఁగన్. ౧-౫౪

ఆ. మిత్రపుత్రుమాట♦మేరగ వాలిని, రణమునందుఁ ద్రుంచి ♦ రాఘవుండు
వానిరాజ్యమున ది♦వాకరతనయునే, పట్ట మొప్పఁ గట్టెఁ ♦ బ్రాభవముగ. ౧-౫౫

ఉ. సీతను రోయఁగాఁ బనిచెఁ ♦ జెచ్చెర వాసరనాథసూనుఁ డ
త్యాతతవిక్రమాఢ్యుల మ♦హాకపివర్యుల, వారిలోన సం
పాతివచఃప్రబోధమునఁ ♦ బొనయి యామడ లొక్కనూఱునై
భీతిద మామహార్ణవముఁ ♦ బెల్చునఁ దా ననలీల దాఁటుచున్. ౧-౫౬

కం.రావణపాలిత మూలం, కావరనగరంబుఁ జొచ్చి ♦ కనియెను బహుళో
కావిల నశోకవనగత, శ్రీవాస న్నాథసక్త♦చేతఁ సీతన్. ౧-౫౭

కం.వైశ్వానరహితతనయుఁడు, విశ్వాసముపుట్టఁ జూపి ♦ విభుముద్రికఁ దా
నాశ్వాసించెను సతి; హరి,నశ్వాసుతునితోడి చెలిమి ♦ యగుటయుఁ జెప్పెన్.

సీ. తోరణంబును బ్రవి♦దారణం బొనరించి, పంచసేనానులఁ ♦ ద్రుంచి వైచి
సప్తమంత్రిసుతాళి ♦ సప్తాశ్వసుతుఁ గూర్చి, శూరు నక్షుని నల్పి ♦ చూరు చేసి
బ్రహ్మాస్త్రమునఁ జిక్కి ♦ బ్రహ్మవరంబునఁ, గట్టు వాసినయట్టి♦గుట్టు దెలిసి
తను లాగుదైత్యుల ♦ మనమున మన్నించి, సీత దప్పఁగ లంక ♦ భూతిఁ జేసి
తే రయముమెయి దాశరథికిని ♦ ప్రియముఁ జెప్పఁ,మరలి చనుదెంచివానర♦వరుఁడుధీర
తామహోత్తరుఁ గాంచిప్ర♦దక్షిణించి, కంటి జానకిఁ దత్త్వయు♦క్తముగ ననియె.

సీ. సూర్యకులుం డంత ♦ సూర్యాత్మజునితోడఁ, జేరి మహోదధి♦తీర మచట
సూరసన్నిభశరా♦సారంబుసను వార్ధి, జాలఁగ నల్లక♦ల్లోలపఱుప

నాపగానాయకుం ♦ డోపక తనగూపు, నవు డూని బోధింప ♦ నుపమ త్వష్ట్ర
సూతిచేఁ గట్టించి ♦ సేతువు నాత్రోవ, లంకాపురంబు ని♦శ్శంక మరిగి
తే. రణతలంబున దైత్యు రా♦వణునధించి,ఋమసుతనుబొందిలబ్ధభ♦రమునఁ గుంది
నిండుసభనిష్ఠురములు రా♦ముండువలుక,త్కౌతనూజాతచితిసొచ్చె ♦ సాధ్వీగాన.
కం.క్షితిసుత నిస్తులితపతి,వ్రతయని హుతవహుఁడు వలుక ♦ రామవిభుం డా
సతినిఁ మరలం గైకొని, యతిమోదం బందె వేల్పు♦లందఱుఁ బొగడన్. ౧౩౧
కం.సురతతిచేఁ బూజితుఁడై, కర మలరెఁ రాముఁ డతని♦ఘనకార్యమునఁ
సురమునిగణములు సచ రా,చర మగుముల్లోకములును ♦ సంతోషించెన్. ౧౩౨
కం.శ్రీరాముండు విభీషణు, నారఱ్ఱోవిభుఁగ లంక ♦ నభిషేకమునఁ
గూరిమిఁదానొసరించియు, వీరుఁడు గృతకృత్యుఁ డగుచు ♦ విజ్వరుఁ డయ్యెన్.
సీ. స్వర్గవాసులచేత ♦ వరములఁ దా నొంది, మృతకపులకు నును ♦ తిచ్చి మనిచి
మిత్రవృతుం డయి ♦ మిత్రకులాగ్రణి, యరి కసాధ్యము నయో♦ధ్యం గనంగఁ
బుష్పకాహ్వుఁ డై ♦ పోవుచో దిగి త్రోవ, నల్ల భరద్వాజ♦నాశ్రమమున
భరతాంతికమునకుఁ ♦ బవమానసుతు నంపి, పుష్పకంబును నెక్కి♦పురమునకును
తే. బోవుచోఁ బూర్వకథను ను♦గ్రీవుతోడ, ముచ్చటించుచు నెలమి నా♦సచ్చరిత్రుఁ
డనుజుఁ డున్న నందిగ్రామ♦మందు డిగ్గి, జడల నట వీడె సోదర♦సహితుఁ డగుచు.
కం.తనతో వెలయఁగ భూమీ,తనయామణి రాజ్యరమను ♦ దాల్చెఁ మరలఁ
దినమణితేజుఁడు దశరథ,తనయుఁడు భువనంబు లతిము♦దంబున వఱలన్. ౧౩౫
కం.విప్రపచయములు మిగులఁ బ్ర,హృష్టములై యొప్పెఁ బుల్క ♦ లేపార మెయిఁ
శిష్టులు సుధార్మికులుఁ గడుఁ, బుష్టిని గని రవని రామ♦భూవరుఁ డేలన్. ౧౩౬
కం.ఆధులు పాసఁగవు జనులకు, వ్యాధులు తను వంట వాస్థ ♦ కవరోధముగా
సాధుల కీతు లనంబడు, బాధలు లే వెందు రామ♦పాలనమందున్. ౧౩౭
కం.కానరు పుత్రులమరణము, మానరు సాధ్వీగుణంబు ♦ మానవతుల్ దా
మూనరు వైధవ్యము వై,శ్వానరుభయ మింతయేనిఁ ♦ బాటిల్ల దెటన్. ౧౩౮
కం.కూలవు జంతులు జలముల, వ్రీలదు ప్రజ వాతజాత♦భీతిం, జోరుల్
గ్రాలరు, వేఁకిని నాఁకట, వ్రాలుట లేదెందు రామ♦రాజ్యమునందున్. ౧౩౯.
కం.పురముల జనపదములఁ గా,పురములు గావించుజనులు ♦ భోగాభోగ
స్ఫీరతను ధనధాన్యంబులఁ, గరము సుఖంచెదరు కృతయు♦గంబునఁ బోలెన్. ౧౪౦
ఆ. వాజపేయశతము ♦ బహుసువర్ణకములఁ, గూర్మిఁ జలిపి కోట్ల♦గోచయముల
నెన్నరానిధనము ♦ లిచ్చి బ్రాహ్మణులకు, బ్రహ్మలోక మరుగుఁ ♦ బ్రథితగుణుఁడు.

ఆ. రామచంద్రవిభుఁడు ♦ రాచవంగడముల, నిలిపి నూర్లకొలఁది ♦ నిల్కఁడ నిల
నాల్గువర్ణములజ♦నంబులఁ దమతమ,ధర్మమందు నిలుపుఁ ♦ దలఁగకుండ. ౧౪-౨
కం లోకంబు లేలి యబ్దము, లేకాదశదశశతంబు ♦ లేకాకృతి ధ
ర్మైకరతుం డయి రాముఁడు, ప్రాకటగతి బ్రహ్మలోక♦పదముం జేకున్. ౧౪౩
చం.కడుఁబరిశుద్ధముక్, సకల♦కల్మషనాశము, పుణ్య మిచ్చుటం
దడయదు, వేదసమ్మితము ♦ తారకరూపము, దీర్ఘకాలముక్
బుడమి సుఖంపఁ జేయు గణ♦పుత్రకపౌత్రకయుక్తి, నిద్ది యే
ర్పడఁ బఠియించినం, బిదప ♦ వాఁడు సుఖంచును జచ్చి స్వర్గినిన్.[1] ౧౪౪
ఉ. వాగృషభత్వముక్, సకల♦వార్ధిపరీతధరాపతిత్వముక్,
బాగుగఁ బణ్యలాభము, న♦పారమహత్త్వముఁ గల్గు నీకృతిక్
సాగఁగ విప్రభూమిధవ♦సంఘము వైశ్యులు శూద్రకోటి శ్ర
ద్ధాగరిమం బఠించిన య♦ధావిధి విన్నఁ బఠింప నారయన్. ౧౪౫

సంక్షేపరామాయణము సమాప్తము.

వాల్మీకిమహర్షి తమసాతీరంబున విహరించుట.

ఆ. అనుచు నారదుండు ♦ హర్షరసావిష్ట,చిత్తుఁ డగుచుఁ దెలియఁ ♦ జెప్పుటయును
వాక్యకుశలుఁ డైన♦వాల్మీకి యప్పోత్తరంబు నాలకించి ♦ శ్రద్ధతోడ. ౧౪౬
చం.అడిగినయర్థ మెల్లఁ బర♦మాప్తతఁ గర్ణరసాయనంబుగా
నొడువుట నోమహాశయ! య♦నూనసుధారసతుందిలోక్తి, ని
ప్పుడ కృతినైతి నం చతనిఁ ♦ బూజలఁ దన్ని సశిష్యవర్గుఁ డై
కడుఁ బరితుష్టుఁ జేసె నన♦ఘవ్రతుఁడున్ హృదయంగమోక్తులన్.[1] ౧౪౭
తే. అర్చనల నంది యాగతి ♦ హర్ష మొంది,నారదుఁడు దాను బోవ నా♦గతని బొంది
చనియెను యథేచ్ఛ మా కాశ♦సరణిఁబట్టి, దేవలోకంబుఁ జేరంగ ♦ దేవమౌని.
కం.నారదుఁ డరిగిన గంగా,తీరంబున కనతిదూర♦దేశంబున ని
స్తారివరకుసుమభరవి,స్తారలతాచారుకుటిని ♦ దమసాతటినిన్. ౧౪౯
మత్తకోకిలము. రాజితద్యుతి వాల్మికర్షియు ♦ రాఁగ వెన్కొని త స్కర
ద్వాజుఁ డన్ప్రియశిష్యవర్యుఁడు ♦ వారి నాడఁగ నేగి, వే
రోజ మై నడిముంట రాజిల ♦ నుగ్రదీధితి, చార్వను
ద్వేజితాంబులఁ గాంచి యిట్లనుఁ ♦ బ్రీతుఁ డై నిజశిష్యుతోన్. ౧౫౦

---

[1] స్వర్గినిన్ = మోక్షపదవి. శ్లో. విద్వేషాదపిగోవిందం చిన్తయన్పాత్తజస్మరక్ |
శిశుపాలోగతస్స్వర్గం కింపునస్తత్ప్రరాయణాః ॥ అత్రిస్మృతి.

కం.అంబువులఁ గంటె సుజనుమ,నంబునకుం దుల్య మగుచు ♦ నవ్యము రమణీ
యంబై నిరితంబుఁ బ్రస,న్నంబైనిష్పంక మగుచు ♦ ననువుం గూర్చెన్. ౧౫౧

కం.తెమ్మా యావల్కల మిటు, లిమ్మా కలశంబు నుంపు ♦ మిమ్మగునెడ వే
రమ్మా వత్సా! నేస్నా,నమ్ముం గావింతుఁ బుణ్య♦నది తీర్థమునన్. ౧౫౨

కం.అని పలుకుచు వల్కలముల్,ఘనుఁడు భరద్వాజుఁ డీయఁ ♦ గైకొని యతఁడీ
ఖని యూర! సంచరించుచు, వనసీమల్ విపులవిటపి♦వారోద్దామన్. ౧౫౩

బోయ క్రౌంచపక్షిని వధించుట వాల్మీకిమహర్షి చూచుట.

కం అంచితచారుస్వనమై, చంచచ్ఛద మగుచు సురత♦సంగతిఁ గడురా
ణించెడివిరహాసహన, క్రౌంచద్వంద్వంబు మూని ♦ కనెఁ జేయలఁతిన్. ౧౫౪

ఆ. వానియందు నొక్క♦దానిని మగపక్షిఁ, గూల్చె వైరబుద్ధిఁ ♦ గూళయెఱుకు
పానిశ్చేయుండు ♦ తూపునొక్కటి దొడి,తానుజూచుచున్న♦నైన నుఱక. ౧౫౫

కం.అంతటఁ గనుఁగొనె ముని భగ,వంతుఁడు బహుళాశ్రపూర♦పరిమగ్నంబై
యెంతయు మెఱ వ్రేలాడ, శ్లైంతం బడి పొరలు చున్న♦నీడోద్భనమున్. ౧౫౬

కం.ఎగ్గతినేనిం బాయక, హత్తిన నెయ్యమున వెంట ♦ నంటెడుమగనిఁ
మత్తిల్లి యున్న వానిని, నెత్తురు ముంపఁగ శిరంబు ♦ నేలం బొరలన్. ౧౫౭

కం.విలవిల మని ప్రాణానిల,ములఁ బాయుచు వివృతవక్త్ర♦మును గలకాంతుఁ
జేలజేలఁ గన్నుల నీళ్లు లు,రలగం గని కూసెఁ బెంటి♦క్రౌంచము వగచెన్. ౧౫౮

ఉ. ఎంతయుఁ గీచుకీమ మని ♦ యీరెలుఁ గొప్పఁగఁ గూయుచుఁ, ధవుం
బెంతెను వ్రాలి చంచువునఁ ♦ జీఱుచు, బోయకు నుల్కిపాఱుచుఁ,
బొంతను గొన్నవ్రాలి నిజ♦పూరుషుఁ జూచుచు, నేడ్చుకాంత నే
కాంతము చూచి నేలపయిఁ ♦ క్రౌంచము గూలుట కాంచి యాత్మలోన్. ౧౫౯

ఆ. కరుణి ధర్మనిపుఁడు ♦ కడువగఁ దత్కృతి, నెఱిగి దూరి మగుట ♦ నిశ్చయించి
గ్రక్కుటి వికటముగను♦రోషతామ్రాక్షుఁడై,కఱకు నెఱుకుఁజూచి♦కరుణమాలి.

వాల్మీకిమహర్షి బోయను శపించుట.

తే. లెలియు మా నిషాదుఁడా! వ్ర♦విష్టనీకఁ,బ్రా ప్తమయ్యెడు శాశ్వత♦హాయనములఁ
క్రౌంచమిథునంబునందు నొ♦క్కండు నీవు, కాము మోహితముఁజంపు♦కారణమున.

చం అని శపియించి కోప మెన ♦ నాతనఁ గూరిచనిచింత నెంతయుం
బసనెడిక్రౌంచపక్షిచయ♦స్థకుఁగాఁగ నిషాదుఁ గూర్చి నే
ననిసది యేమి యంచును మ♦హామతి దాఁ దలపోసి యాత్మలోఁ,
గనుఁగొని శిష్యు నిట్ల నియెఁ ♦ గాంచి లె వింత నొకంము నేఁ డిటన్, ౧౬

తే. కినిసి కుమతినిపాదుని♦కీడుసేత,కాశ్మ తపియింప శోకార్తి ♦ నాడిసట్టి
భాషితముపద్య మగుచును♦బరిఢవిల్లి,సది భరద్వాజ! చిత్ర మి♦ట్టిదియుఁ గలదె.

కం.సమపాదచతుష్కం♦బై, సమవర్ణాన్వీత మగుచుఁ ♦ జారువిపంచీ
క్రమతాలలయాన్వితమై, కొమరారుచునున్నయదియుఁ ♦ గోవిదవర్యా! ౧౬౪

చం.అనుచును వామలూరుభవుఁ ♦ డాదటఁ బల్క గుహ్యకి వించు స
ద్వినయముతోఁ దదుక్తికిని ♦ విస్మయ మందుచు వాగ్విధేయ మై
పనుగొనఁ జేయ శ్లోకమును ♦ వాల్మికుఁ డెంతయు సంతసించె శి
ష్యునిచరితంబుఁ గాంచి; కవి ♦ కూఁటల లోకము మెచ్చుటే కదా. ౧౬౫

చం అనల యుధావిధిఁ ♦ మునికు♦లాగ్రణి యేటఁ గృతానగాహుఁ డై
నవిధమునందుఁ బూర్ణకల♦శంబును గొం చరుదేర ఛాత్రుఁడుఁ
దవులఁగఁ జింత పద్యమునఁ ♦ దత్పరుఁ డౌచు నిజాశ్రమస్థలిఁ
గవితిలకంబు చేరి హిత♦గాధలఁ బ్రొద్దులు వుచ్చి వెండియున్. ౧౬౬

బ్రహ్మ వాల్మీకిని జూడ వచ్చుట.

చం.చటులవిషాద మూనుచు ని♦పాచునిఁ దిట్టి వచించి నట్టియా
పటుతరపద్యముం గుఱిచి ♦ పావనశీలుఁడు భావనారతిఁ
దిటముగ నుండ, భూరినిజ♦తేజము దిక్కుల నిండ హస్తసం
పుటములతోడ యోగిజన♦పుంగవు లెల్లరు వెంట నంటఁగన్. ౧౬౭

కం.వచ్చెను వాల్మీకిం గన, నచ్చపుమచ్చికను దాన ♦ యబ్జజుఁడు త్రిలో
కోచ్చయకర్త మరుత్తతి, విచ్చలవిడి బలసి కొలువ ♦ వివిధస్తుతులన్. ౧౬౮

పంచచామరము. ఇ టాచతుర్ముఖుండు రాఁగ ♦ నిష్టశిష్టపాలితోఁ
దటాలున న్మునిప్రభుండు ♦ తన్ద భక్తియుక్తిమై
నిటాల మంచుఁ గేలుదోయి ♦ నిల్పి మ్రొక్కి నిల్చి తా
నిటేటి కో ననుం గనంగ ♦ నేగుదెంచె ధాతయున్. ౧౬౯

కం.అని కడు నచ్చెరువడి ముని, వినయంబున నర్ఘ్యపాద్య♦విధిఁ బూజనముల్
ఘనముగఁ జల్పి యథావిధి,గను సాష్టాంగముగఁ బ్రణతిఁ ♦ గావించిమతిన్. ౧౭౦

ఆ. కుశలవార్త లడుగఁ ♦ గూర్చుండి వీశ్వై, నబ్జభవుఁడు మౌని♦నాజ్ఞ నీయఁ
జిఱుతయూహనమునఁ ♦ జేరికూర్చుండియు,నదలఁ డయ్యె నెఱుకు♦వానిచింత. ౧౭౧

ఆ. పాపబుద్ధి యకట ♦ పగఁబూని వగమాని, యేమికతముఁ లేక ♦ భూమిఁ గూల్చె
నట్టిచారునినవ ♦ మమరుక్రౌంచంబు నా,యెఱుకువాఁ డడట్టి♦కఱకువాఁడొ.

ఆ. అనుచు నాఁడుపక్షి♦న్యాసంబు మఱియపఱి,తలఁచితలఁచి వగపు ♦ దలగొనంగఁ
దా రచించి నట్టి♦తత్పద్యమునుగూర్చి,మనములోనఁ జింత ♦ మునుఁగుచున్న.

బ్రహ్మ వాల్మీకిని రామాయణముఁ జెప్ప నియమించుట.

మ. దరహాసాంకుర మొప్పఁ బద్మభవుఁ డా ధన్యాత్ము వీక్షించి సా
దరుఁ డై యేటికిఁ జింతసేయ మునినా థా! శంకఁ బోవీడు మీ
యురయఁ బద్యమె చుమ్ము యద్ది, యెటులౌ రా వచ్చె నం చెంచ, కా
వరణిం దెల్పెద, మన్ని దేశమున భా షాకాంత నీవాక్కునన్ ౧౭౪

శం. అమరఁగ నిల్చి పల్కెను, ఘు ణాఢ్యరధర్మము గాదు నీవు ప
ద్యమ రచియించు టెల్ల, నటు లౌటను రామకథాప్రపంచ మ
త్యమలినభక్తియుక్తిని మ హాకృతి సేయుము నారదోక్తత
శ్రమమున; సద్గుణాంబునిధి ధర్మియు రాముఁడె చూ ముసీశ్వరా! ౧౭౫

ఉ. ఆమతిమంతుసచ్చరిత యందు నగూఢనిగూఢవృత్తముల్
రాముని తత్సహోదరుని రాక్షసపాళుల సీతవృత్తముల్
ధీమహితా! భవన్మతికిఁ దెల్లముగాఁగను గోచరించెడిన్
నీమహనీయకావ్యమున నేరదు దబ్బ లొకండునుం బొరన్. ౧౭౬

కం. ఇంచుక యైనను గావునఁ, గొంచక శుభరామకథను గొబ్బునఁ గృతిఁ గా
వించి మనోహరసత్పద్యాంచితగా ధరణి వెలయు నటు సేయ వనా. ౧౭౭

కం. ఎందాఁకఁ గులధరావళు, లెందాఁక నదీనదంబు లిల వెలయునో తా
నందాఁక రామకథ జగ,మందుఁ స్థిర మగుచు నిలుచు సత్యము మునీంద్రా. ౧౭౮

కం. నీరామాయణకావ్యము, ధారుణి నెందాఁక నిలుచుఁ దత్పర్యంతం
బౌర యశంబును గని మని, మారమ్యజగంబుఁ బొందు మా యామోదన్. ౧౭౯

కం. అనుచు వచించి విరించియుఁ, జనుడుం దత్సూక్తి కలరి సారాద్భుతవా
ర్ధిని మునిఁగెను శిష్యులతో, మునివరుఁ డెవఁ దలఁచి తలఁచి మునుపటిచరితన్.

కం. పౌనఃపున్యముగాఁ దమ, మానసముల ముదము వర్ధ మానముగా న
వ్యానీశుశిష్యు లెల్లరు, మానుగఁ గడువింత యనుచు మతిమతి తమలోన్. ౧౮౧

కం. ప్రకటముగ సమవర్ణం, బై కొమరారుచును నాలు గంస్రులకలిమిన్
శ్లోకమె శ్లోకం బగుచును, శ్రీకరమై చెలఁగె నిట్టి చిత్రము గలదే. ౧౮౨

కం. అని యలర భావితాత్ముఁడు, ముని రామాయణసుకావ్య మును రచియింతున్
బనిగొని యే తాపృశపవ్యనిగూఢముగాఁగ నెంచు నాత్మం దలఁచెన్. ౧౮౩

కం. సారమనోహరవాగ్యో,దారము సమవర్ణవృత్తతతగూఢార్థా
ధారము సదమలకీర్తిని,హారము రామాయణంబు నఘహరణంబున్. ౧౮౪

కవిరాజ విరాజితము.

సరసనమాసవిలాసవిభాసము ♦ సాధునుతంబు సుసంధిగముఁ
వరమధురోపనతార్థసువాక్యని♦బద్ధము యోగసమంజసము
స్ఫురదళకంరవధాధికృతంబు మ♦నస్సుఖదంబు మునీరితముఁ
స్ఫురదురుసద్గుణభూషణభూషిత♦ముఁ వినుఁడీ రఘురాముకథన్. ౧౮౫

వాల్మీకి యోగదృష్టిచే రామచరిత మంతయుఁ గనుట.

కం.అని ధర్మాత్ముఁడు వాల్మికి,[1] ఘనధర్యయుతంబు రామ♦కథ సర్వంబుఁ
గనఁగ యథార్థము నాలో,చన సేయఁగ సాగె మిగుల ♦ శ్రద్ధాన్వితుఁ డై. ౧౮౬

కం.వారిచి కరములు మోడిచి, తూరుపుకొనదర్భలపయిఁ ♦ దోరపుయోగం
బార సుఖాసీనుండై, సారమతిం గనఁగ రామ♦చంద్రుని చరితన్. ౧౮౭

ఉ. ఆరయ రామలక్ష్మణధ♦రాత్మజులుఁ స్వసీతసమేతుఁడౌ
ధారణిభర్త యుం, బ్రజలు ♦ దద్దయు నెయ్యెడ నేది సల్పిరో
వారల యాచరిత్రములు ♦ వారలనవ్వులు వారిమాటలుఁ
వారలరాకపోకలును ♦ వారలచేష్టలు నున్నరూపునన్. ౧౮౮

ఆ. స్త్రీతృతీయుఁ డైన♦శ్రీరఘురాముఁడు, సత్యసంధుఁ డగుచుఁ ♦ జలిపె నెవ్వి
కానలోన నట్టి♦కార్యంబు లన్నియుఁ, గరతలామలకము ♦ గాఁగఁ గాంచె.౧౮౯

ఆ. మఱియుఁ గోరి యోగ♦మార్గావలంబుఁ డై,నెఱిఁ దదేకనిష్ఠఁ ♦ గొఱలి కాంచి
యనఘురామకథ యథా♦ర్థంబుగా సర్వ, మెండుకృతి రచింప ♦ నూనె నపుడు.

శా.కామార్థంబులు నించుకించుకయ గ♦ల్గఁ,ధర్మమోక్షంబు లు
ద్దామస్ఫూర్తిని విస్తరిల్ల,వరర♦త్నస్ఫారవారాశియ
ట్లామూనీశుఁడు సంఘటించె రఘురా♦మాధీశుకావ్యంబు ము
న్నేమాడ్కిఁ సురమౌని పల్కె నటు లెం♦తేఁ గర్ణపేయంబుగాన్. ౧౯౧

ఉ. రామునివుట్టు, వాతనిప♦రాక్రమముఁ, సకలానుకూలతఁ
భూమిజనప్రియత్వమును, ♦ భూరితితిక్షయు, సౌమ్యసత్యసం
ధామహిమంబు, గాధిజక♦థాకథనంబు, ధనుఃప్రభంగముఁ
భూమినుతావివాహమహ♦ముఁ, జమదగ్నిజుతో వివాదమున్. ౧౯౨

ఉ. రామగుణోత్కరంబు, యున♦రాజుగ నౌనభిషేకయత్నముఁ,
గాముక కైక పల్కుబడి ♦ కాంక్షిత, మాయభిషేకవిఘ్నముల్,
రామవివాసనంబును, ధ♦రాపతి శోకముచేత నీల్గుటల్,
భూమిజనార్తి, తజ్జనుల ♦ భూమినుతాపతి వీడి పోవుటన్. ౧౯౩

[1] వాల్మీకి - వాల్మికి. వాల్మీకుఁడు - వాల్మికుఁడు రూపాంతరములు.

చం.సారిది గుహాభిభాషణము, ♦ సూతనివర్తన, మభ్ర వాహినీ
తరణము, వాజధారిమునిఁ♦దర్శన, మావలఁ జిత్రకూటభూ
ధరనరదర్శనంబు, దళ♦ధామనిమిత్తము వాస్తుకర్మముఁ,
భరతుసమాగమంబును, గృ♦పామతి నాతని నాదరించుటల్. ౧౯౪

చం.జనకునకుఁ నివాపము లొ♦సంగుటయుఁ, మఱిపాదుకాభిషే
చనమును లోనుగాభరతు♦చర్యయు, రాముఁడు దండకాటవిం
జనుట, విరాధుమారణము,♦సంయములఁ శరభంగునిఁ సుతీ
క్ష్ణునిఁ గను, టంత సీత కన♦సూయ యొసంగుట యంగరాగముల్. ౧౯౫

కం.ఘటసంభవదర్శనమును, జటాయుసంభాషణంబుఁ ♦ జని పంచవటీ
తటమునకుఁ శూర్పణఖఁ, ఘటితవికారావఘనగఁ ♦ గావించుటయున్.౧౯౬

ఉ. వీచి ఖరత్రిశీర్షుల జ♦యించుట,రావణనిర్గుంబు, మా
రీచవధంబు, సీతను హ♦రించుటయుఁ, రఘురాముశోకముఁ
నీచమునారి గృధ్రపతి ♦ నీర్గఁగఁ జేతఁ, గబంధదర్శనం
బాచతురాత్మ యౌశ్రమణి♦యాశ్రయముఁ, హనుమంతుఁ జూచుటల్. ౧౯౭

తే. ఋష్యమూకంబునకు నేగి ♦ యినసుతునకు, నస్త్రకముఁజూపి నెయ్యంబు♦నెమ్మిఁ జేసి
వాలిసుగ్రీవు లని సేయ♦వాలిఁ గూల, ద్రుంచి సుగ్రీవు రాజుఁ గా♦వించుటయును.

కం.శారార్తియు సమయము వ,ర్షారాత్రి నివాసనంబు ♦ రఘుపతికనలుఁ
వైరోచని కపిసేనా,వారముఁ జేర్చుటయు దిశలఁ ♦ బంచుట కపులన్. ౧౯౯

ఉ. భూమినివేదనంబుక్రమ♦ముఁ, మణిముద్రికయీవియుఁ,గుహా
ధీమహితు ల్గపీశ్వరులు ♦ దేకునఁ జొచ్చుట, చూవఁ గోరుచుఁ
భూమి శయించుటల్,నికట♦భూమి జటాయుసహోదరుండు శా
ఖామృగపాళిఁ జూచుట, న♦గంబును నెక్కుట, యబ్ధి దాఁటుటఁ. ౨౦౦

తే. కడలిబోధ మైనాకునిఁ ♦ బాడగనుటయు, సింహికావధ మలయంబుఁ ♦ జేరి రాత్రి
లంకఁ జొచ్చుట యేకాంత♦శంకఁ గనుట, దశముఖాసుర పుష్పక♦దర్శనంబు.

ఆ. మద్యపానగృహగ♦మన మహరోధంబుఁ,గాంచుటయు నశోక♦కాసనమునఁ
బంక్తికంఠనీచ♦భాషణక్రమమును, నుంగరంబు సీత ♦ కొసఁగుటయును. ౨౦౨

కం.రాజనీచరులయవల్వులు, త్రిజటాస్వప్నంబు మణి సె♦తీమణి యిచ్చి
గుజభంగం బసురసతుల్, గజిబిజి నొందుటయు దైత్య♦కాండమువధయున్. ౨౦౩

తే. వాయుసూనుండుచిక్కి రా♦వణునిఁగనుట, లంకఁగాల్చుటయునువార్ధి♦లంఘనంబు
మధువనంబునఁ గ్రోతులు ♦ మధుఫలాళి,సావమటయును రాఘవా♦శ్వాసనంబు.

కం.మాయతి మణి నోసఁగుటయుఁ బ్ర,తారించుట జలధి నలుఁ డఁ♦దారకుశలతఁ
వారిధి సేతువుఁ గట్టఁగ, నారాతిరి లంకఁ జొచ్చి ♦ నట్టిచరితమున్. —౨౦౫

కం.హితత విభీషణుశరణా,గతి రక్షోవధవిధంబు♦కథనం బనిలో
నతికాయుఁ గుంభకర్ణుని, నతివిక్రము నింద్రజిత్తు ♦ నడఁగించుటయున్. —౨౦౬

కం.రావణవధయును భూజా,తావాప్తియు నరిపురంబు♦నందున యభిషే
కావాప్తి విభీషణునకు, నావలఁ బుష్పకమునందు ♦ నధిరోహణమున్. • —౨౦౭

కం.అంద అయోధ్యాపురమున,కుం దరలుట భరతుఁ గూడి♦కొనుటయు నతులా
నందంబుగఁ గౌసల్యా,నందినుఁ డభిషేకమహాము♦న స్వీలుటయున్. —౨౦౮

తే. సర్వసైన్యవిసర్జన♦చరిత మవని, భావివృత్తంబు శ్రీరామ♦భద్రకృతము,
నించుకవుదాని వాల్మీకి♦ఋషివరుండు,కావ్యమునఁ బల్కెనుత్తర♦కాండముగను.

ప్రబంధవైలక్షణ్యకథనము.

సీ. భువనావనార్థంబు ♦ భూమిపై జన్మించి, ప్రాప్తరాజ్యం డయి ♦ ప్రజల రాముఁ
డోమును నుండ లో♦కోపకారంబుగ, భగవంతుఁ డగుఋషి ♦ వాల్మీకుండు
శ్రీరాముచరితంబు ♦ చిత్రపదంబుల, వెలయ నిర్వదినాల్గు♦వేలు శ్లోక
సంఖ్యయు, వానిని ♦ సర్గముల్ గాఁగను, పూర్వరామాయణ♦మునను నూఱు

తే. లేను,కాండంబులాఱుగ♦జానుమీఱి, వెండియునుబల్కెఁ బదపడి♦కాండమొండు
పావనంబైనరఘురాము♦భావికథను, సోత్తరంబుగ నెల్ల ర♦సోత్తరముగ. —౨౧౦

కం.వ్యాపింపఁ జేయ జగమున, నోపిక వాగ్వైభవముగాఁగ ♦ నొనరింపఁగ మేల్
నైపుణి గలుగుసమర్థుఁడు, ప్రాపించునె దీని కనుచు ♦ భావించె మదిన్. —౨౧౧

కం.ఘనముగఁ జింతింపఁగ నిటు, మునిపుంగవుఁ డతనిపాద♦ములఁ జాగిలిపా
టున మునివేషులు బాలకు, లనుపమధీరతులు మ్రొక్కి ♦ రధికపుభక్తిన్. —౨౧౨

ఉ. రాజకుమారు లాజలధి♦రాజకుమారయశోవిభాసులున్
రాజితధర్మవేత్త లప♦రాజితతేజులు మంజులస్వర
భ్రాజితులున్ నిజాశ్రమ♦నివాసులు ప్రాజ్ఞులు సామగాసవి
ద్యాజయశోభితుల్ కుశల♦వాఖ్యులు నిశ్చలవేదనిష్ఠులున్. —౨౧3

తే అన్నదమ్ములు దనకు సా♦ష్టాంగ మెరిఁగఁ, దతము వేకోసబృంహణా♦స్థంబు నైన
మామకోత్తమకావ్యంబు ♦ మహితగరీతిఁ, బరనమొనరింప వీరలే ♦ ప్రభువులనుచు.

ఆ. జనకరాజసుతానుహా♦చరితమెల్లఁ[1], బల్కెరామాయణంబుఁ గా♦వ్యంబుగాఁగ
నృతగరిష్ఠుండుపౌలస్త్య♦వధముమిమను, బ్రథితభాషణములు యథా♦శథముగాఁగ.

సీ. చదివినఁ బాడిన ♦ శ్రవ్యమై భవ్యమై, జనమనోహర మయి ♦ యొనరు దాని
లలి ద్రుతమధ్యవి♦లంబితధ్వనిపరి,చ్ఛేదగానంబులఁ ♦ జెలఁగుదాని

[1] ఉత్తరకాండము వాల్మీకిరామము కాసిని గుర్వాసమును నెల్లోద్దము ఖండించుచున్నది.

సరిగమపదని యన్న♦స్వరముల జాతుల, బద్ధ మై శుద్ధ మై ♦ ప్రబలు దాని
రాణ వింపుచి కా♦రమ్య మై సౌమ్య మై, తాలలయంబులఁ ♦ దనరుదాని
శే. నతులశృంగారకారుణ్య♦హాస్యవీర, రౌద్రశాంతాద్భు తాదిక ♦ రసము లలరు
దాని శృంగారరసము ప్ర♦ధానముగను,గన్ను మవుదాని నేర్పె నా♦కవలు పాడ.
ఉ. గానకళాధురంధరులు ♦ కన్నుతకీర్తులు లీడ్యమూర్ఛనా
స్థానవిశారదాగ్రణులు ♦ చారుతరస్వరు లన్నదమ్ములు
న్మానుగ మంజుభాషణులు ♦ నాటకలక్షణశాస్త్రవేదులున్
మానితరామచంద్రవిభు♦మాఱుమూర్తులు గావ్య మంతయున్. ౨౧౭

కుశ♦వులు రామాయణము నయోధ్యాపురంబున గానముసేయుట.

చం.నిపుణత వాగ్విధేయముగ ♦ నేరిచి లెస్స యథాక్రమంబుగా
నపరిమితానురక్తిని మ♦హస్సులు విప్రులు సాధు లున్నయా
విపులసభాంతరాళముల ♦ విశ్రుతవైఖరిఁ బాడఁ జొచ్చి రా
తపసికుమారులట్టికు య♦థాకథితంబుగ ధర్మకావ్యమున్. ౨౧౮
చం జిలజిల రాల బాష్పములు ♦ సర్వమునీశులు దాని నెల్ల వీ
నులకును విందుగా విని మ♦నోగతి నచ్చెరు వంది హర్షసం
కలితమతిం గుశీలవుల ♦ గాయనవర్యుల మానివేషులన్
సలలితరూపయుక్తులఁ బ్ర♦శంస యొనర్చిరి సాధుసూక్తులన్. ౨౧౯
ఉ. ఎంతటి పాటసాం పహహ! ♦ యెంతటి యింపగు పద్యపాళి హా!
యెంతటి శబ్దసౌష్ఠవ మ♦ దెంతటి సన్నధురస్వరం బహా!
యెంతటి యర్థపుష్టి యిది ♦ యెంతవిచిత్ర మహో! ప్రవృత్తమై
యెంతయుఁ గాల మేగినను ♦ నిప్పుడు జర్గెడు నట్లు దోఁచెడిన్. ౨౨౦
చం.అని యనసూయలై మునికు♦లాగ్రణు లందఱు నొక్క పెట్ట మే
లని నుతియింపసాగ మఱి ♦ యంతకునంతకు హర్షమాణమై
కని యమళంబు మిక్కిలిగ ♦ గాన మొనర్చె సరక్తితాలమూ
ర్ఛనముగ సొంపు నింపి మధు♦రంబుగ శ్రోతలు సొక్క; వారిలోన్. ౨౨౧
సీ. ఇంపమింప మటంచు ♦ నిచ్చెఁబండెమొకండు, నిదొయిదొయనిబ్రుసి♦నిచ్చె నొకఁడు
తోకొండటంచు నొ♦క్కొరుఁడు వల్కల మిచ్చె, మంచి దంచొకరుండు♦మాంజినిచ్చె
బట్టుపట్టుఁ డటంచుఁ ♦ బాత్రమొక్కరుఁ డిచ్చె, సరసత నొకఁడజి♦నము నిచ్చెఁ
గొండుకొండనుచుఁ గ♦మండలు వొకఁ డిచ్చె, రండురండనియిచ్చె♦దండమొక్కఁ
తే. డొక్కఁడాయుష్యమిచ్చెనం ♦ దున్నమునులు, తమకుఁ గలిగినవస్తుసం♦తతుల నేతి
రాణమీఱినవాని నా♦మాణవులకుఁ, గరుణ నొసఁగిరి సంతోష♦గరిమ నిట్లు.

కం.మంది యొడఁగూడి యుండిన, నందుల గొందులను రచ్చ♦చావడులను సా
నందు లయి విపణిమార్గము,లందును బొడంగఁ బొచ్చి ♦ రారాగొమరుల్.౨౨౩

సీ. *గొండెగా నొదలఁ ♦ గుసులను ముడి వైచి, వీఁపుపై నొకకొన్ని ♦ వ్రేల విడిచి
పున్నమజాబిల్లి ♦ బుటిడించు మోమున, భవ్యచందనరేఖ ♦ పదిలపఱిచి
మొనయించి డాపలి♦మూఁపుమీఁదఁ బ్రవాల, మణికేలఁగాయల ♦ నమర నిలిపి
తరుణాంగుళంబులఁ ♦ దమ్ముల మీటుచు, మెఱ నొంటిజండెంబు♦మెఱుఁగు లీనఁ

తే. గటితలంబునఁ జిన్నిసఁబ్ఁ♦లముఁ జుట్టి, రాగ మలరార మంజుల♦రాగ మొప్పఁ
గాలతాలలయూదుల♦క్రమ మెఱింగి, పాడి రవ్వేళనట వాడ♦వాడయందు.౨౨౪

సీ. భావికపీశ్వరా♦వళికిఁ బట్టుంగొమ్మ, యుద్గతంబుల ♦ కోజబంతి
ఱేమ వినువారికిఁ ♦ గర్ణరసాయనం, బాయువు పెంపఁగ ♦ నమృతధార
రమణీయసద్గుణ♦రత్నరత్నాకరం, బఖిలరసంబుల ♦ కాటపట్టు
సలలితాలంకృతి♦చయములమణిపేటి, యాశ్మపుష్టికిని ది♦వ్యౌషధంబు

తే. భవ్యకావ్యంబు నీరీతిఁ ♦ బలికెనొర, యహహా! వాల్మీకి యెంతమ♦హామహుండొ
యనియయోధ్యాపురమ్మున♦నఖిలజనులు,వాడవాడల సంత్రు♦ళైవారములను ౨౨౫

ఉ. అందము దప్పకుండఁగ స♦యాభినయంబులతోడఁ దన్రస
స్యందిమనోజ్ఞవైఖరిని ♦ సారెఁ గుమారులు పాడు చుండ నా
నందరసాబ్ధిమగ్నులు జ♦నంబులు మైమఱ పొంది మే ల టం
చందఱుఁ దత్కశీలవ్రుల ♦ నాదట మెచ్చిరి మేలివాక్కులన్. ౨౨౬

రామాయణముగానము సేయుకుశలవుల శ్రీరామఁడు పిలిపించుట.

ఉ. రాజపథంబునందు ముని♦రాజకుమారకవేషు లానిశా
రాజముఖుల్ సుధాజలధి♦రాజకుమారికుమారుఁ బోలును
త్తేజులు పాడు చుండ రవి♦తేజుఁడు రాముఁడు పిల్వఁ బంపెఁ బే
రోజ నిజాలయంబునకు ♦ నూర్జితకీర్తులఁ బుణ్యమూర్తులన్. ౨౨౭

కం.*బాలకులను జితరోలం,బాలకులను బాలశశిని♦భాలికులను శ్రీ
పాలకులను రామక్ష్మా,పాలుండు కృపాలుఁ డగుచుఁ ♦ బనిచెం బిలువన్. ౨౨౮

ఉ. వారలఁ బిల్వఁ బంచి చెలు♦వం బగుదివ్యసుపర్ణపీఠిపైఁ
బేరిమి నుండి తమ్ములును ♦ బెక్కురు రాజ లమాత్యవర్యులున్
గూరిమిఁ గొల్వ భాసిలుచు ♦ గొబ్బున నెమ్మది గారవించి తాఁ
గోరె వినంగఁ దచ్చరితఁ ♦ గోవిదవర్యులు పాడు చుండఁగన్. ౨౨౯

కం.మూరాకారుల నతిమకు,మారుల మునివేషయుతకు♦మారులఁ దుల్యా
కారులఁ సమస్తవిద్యా,ధారులఁ గని నియతశాలి ♦ డమ్ముల కనియెన్. ౨౩౦

కం.అందం బై నిష్యదమ,రందం బై యమృతరసత♦రంగం బై స
చ్చిదం బై విన బ్రహ్మ,నందం బై యమరగాఁ గ♦ణంగిరి పాడన్. ౨౩౧

ఉ. సోదరులార! వింటిరె ర♦సోదయకారణ మై విచిత్రశ
బ్దాదరణీయ మై విమల ♦ మై చెలువారెడుకావ్య మిందిరా
సోదరమూర్తు లీతపసి♦నూనులు గానమొనర్ప నద్దిరా
మాదిరి మీతె సంచు బహు♦మానపుర్స్కృతవాక్కు లాడినన్. ౨౩౨

కం.ఆలాపర్ష్టిమధురిమ, బాలకు లట వెల్లి గాఁగఁ ♦ బాడిన సభ్యుల్
గ్రోలిరి కుప్పుకబంటిగ, వ్రాలిరి తలమునుక లైనఁ ♦ బరవశు లగుచున్. ౨౩౩

చం.అది గని రామచంద్రుఁడు ధ♦రాధిపలక్షణలక్షి తాంగు లై
పొదలిక మానివేమములఁ ♦ బూనినవారిఁ గుశీలవాహ్యు లై
సదమలహృ ర్తపప్పు లయి ♦ జో నగువారల నాకునుఁ శుభ
ప్రద నుమహానుభావకళఁ ♦ బొడెడివారి వినుండు సాధువుల్! ౨౩౪

తే. అనుచు సభ్యుల బాలకు ♦ లలరఁ బల్కి,వారు దీపుసకును దీపుఁ ♦ గూరి పాడఁ
దిన్నతిన్నగ గద్దియ ♦ దిగ్గి నచ్చి, సభనుగూర్చుండి వినెనహా ♦ సక్తమతిని. ౨౩౫

కం.శ్రీరామో త్సాహవ్యా,హారములఁ నూర్గవిధి మ♦హానందముమై
నీరీతి వారు పాడిరి, సారం బైనట్టిరామ♦చరితం బెల్లన్. ౨౩౬

శ్రీ రామాయణకథా ప్రారంభము.

తే. పూర్వమీభూమివలయంబు♦పూర్ణముగను, నన్యదుస్సాధనుగుచుజ♦యాఢ్యు లైన
మనువు మొదలగు నేనృప♦మణులచేతె,నింపు దళికొత్తఁ జక్కఁ బా♦లింపఁబడియె.

కం.ఘనులగునయుదివేవురు, తపయులచే సాగరంబుఁ ♦ ద్రవ్వించె నెవం
డనుగతు లంపఁబు నెవనికి, ననఘుం డాసగరుఁ డెంచు ♦ నధికుం డయ్యెన్. ౨౩౮

తే. అట్టియుర్వీశుకువంశంబు♦సంచుఁ బుట్టి,నట్టినరపాలురం దిల ♦ నవతరించి
నట్టిరఘురాముచరిత రా♦మాయణంబు,పూజనీయంబు ప్రథితంబు♦భువనములను.

సీ. వాల్మీకి యొకబుషి ♦ పల్కినయది యిది, బ్రహ్మముఖోద్గతం♦బా?[1] యటంచు
నస కనసూయులె ♦ యాలింపవలె మీరి, లటుగామిఁ బ్రత్యవా♦యంబు గలదు
బ్రహ్మ పల్కిన దిది ♦ బనుపాపవిచ్ఛేది, ఖ్యాతిని బ్రవర్తింపఁ♦జేయు మాత్ర
మధికారి మందిరి ♦ నార్యులారా! ధర్మ, కామార్థములుఁ గూర్చుఁ ♦ గాన దీని

తే. నిస్తరింపఁగఁ జేసెఁ♦విశేషఫలిని, మొనటి నుండియుఁ దువదాఁక♦మోదమునను
నన్యవిషయాళిపై జింత♦నలఁ ద్రోచి,భక్తితోడుత వినుఁడుళు♦భంబు లొదవు.

[1] బ్రహ్మముఖోద్గతంబా = వేనమా'

అయోధ్యాపురవర్ణనము.

కం. రానులు ధనధాన్యంబులు, వాసిలుప్రజ లెల్ల బుష్టి♦పరులుసుఖులై;
యాసల వాసి రహించుచుఁ,గోసల మొప్పారు సరయు♦కూలమునందున్. ౨౬౦

సీ. రాణమై సిరులకు ♦ ఠాణ మై సొగసుల,నాడె మై మనువిని♦ర్మాణ మగుచు
నిడివిని బదిరెండు♦వెడలుపుననుమూఁడు, యోజనంబులయియ♦యోధ్యయొప్పు
నిరువంకలను మేలి♦విరులను వెదచల్లు,తరువులచే మనో♦హరము లగుచు
నంబు వైచినయట్లు ♦ డంబుమీఱిన యట్టియిం బైనరాజమా♦ర్గంబు లమరి

తే. గాలికిని రేగు పెందూళి♦చేలములను, సొంపుచెడ ముంచి కనులఁ గా♦రింపకుండ
బాటసారుల కింపుగ♦బాట లెల్ల,నీట సిక్తంబు లై యుండు ♦ వాటముగను ౨౭

సీ. వాట మామేటికఁ♦వాటంబు లామోద, కారణంబులు నైన♦తోరణములు
నెడ నెడ విర్వియం♦గడివీదు లొప్పును, సర్వయంత్రాయుధా♦ఖర్వమహిమ
శిల్పకోవిదవరా♦నల్పసమూహంబు, సూతమాగధవంది♦జాతి గలిగి
శ్రీమంత మతులసు♦ధీమంత మగుచు ను,చ్చాట్ట కేతనముల ♦ మట్టు మీఱి

తే. నాభ్వసకరశతఘ్నీ కా♦సంచయంబు, లెచటఁ జూచిన నర్తకీ♦నిచయములును
దోర మాతియ్యమామిడి♦తోరణులమరి, శ్రీపురంబుద్ధియగునయో♦ధ్యాపురంబు ౨౮

సీ. పురసతీమేఖలా♦భరణ మావరణంబు, విద్వేషిముస్తాలి♦విశిఖ పరిఖ
ధాన్యాటకరిఘటా♦వారం బపారంబు, గోమహాంగంబులు ♦ కోటికోట్లు
మంతురహించుసా♦చుంతు లమంతులు, వరికరప్రదకర్మ♦పరులు పరులు
ప్రకటనానాదేశ♦వాసు లావాసులు, సమధికధనులు స♦చ్చర్య లార్య

తే. లోజసవరత్నమయములు ♦ రాజులింట్లు,సాటిమాఱుమనోజ్ఞంబు ♦ లాటములలు
ఘనవిచిత్రశతనలభులు ♦ దనరి సిరిని, గోపురముసాటి యగు నయో♦ధ్యాపురం ౨౯

ఉ. మానితరత్నకీలితవి♦మానవితానము, పుత్రపౌత్రసం
తానసలగ్నహంబు, సమ♦ధాత్రినివేశిత, ముత్తమోత్సవం
భైనసుశాలితండులచ♦యంబును, నుత్తమపంకజాతనే
త్రానికరంబు, నై పురము ♦ రాజిలు జూదపుఁబీటపోలికన్. ౩౦

కం. ఆవరపురమున జలములు, భావితమధురిమను జెఱుకు♦పాలం బోలున్
బావనతను ముక్తాఫల,లావణ్యముఁ బోలు రుచిర♦లాఘున మునిరిం. ౩౧

కం. దుందుభిమృదంగవీణా,బృందంబులయులివు వణన♦వేణునినదముల్
సుందరుల కాలియండెల,క్రందును నొక్కటిగ చెలసి ♦ [illegible] ౩౨

కం. వరతపమున దివి సిద్ధులు, పరిలబ్ధి గనువిమాన♦పంక్తులు మోహ
నరుచిరసమావృతం బై,వరవేశ్మము లాపురమున ♦ వన్నెల మీఱున్. ౩౩

ఉ. ఒంటరివాని, వంశమున ♦ కొక్కఁడ కర్తగ నుండువాని, భీ
యంటిన డాఁగువాని, లఘు♦హస్తవిశారదు లయ్యుఁ జంపఁ బో
రొంటు లభించియుం బురి న♦నుత్తమశూరులు; కాననంబులన్
గెంటుదు రొక్కనేటునన ♦ కేసరులం గిరిభిత్తికోటులన్. ౨౪౯

తే. అహితాగ్నులు గుణులును ♦ సాంగవేద,పారగులు సత్యవ్రతులు న♦పారదాను
లగు మహాత్ములు బుషిమాగ్రులైనమహర్షి,కల్పులగు ద్విజవర్యులు ♦ గలరు పురిని.

దశరథమహారాజగుణవర్ణనము.

కం.ఈలీల మహారథతతి, వాలాయము గొలువ నమర♦వరుఁడు దినంబుం
బాలించెడినడువునఁ బరి,పాలించును నరవరఘుఁడు ♦ ప్రభ నాపురమున్. ౨౫౧

సీ. వేదవేదాంతార్థ♦విదుఁడు కోవిదుఁడు భా,స్వద్బుద్ధిశూరాది♦సంగ్రహుండు
నతిచిరకాలభా♦వ్యార్థవర్ధనశీలి, పౌరజానపదాళి♦పసుసహితుఁడు
నిక్ష్వాకువంశ్యుఁడు ♦ డెల్లను నలరఘుఁ, డవిరతాశ్వరథస్థి♦తూపరుండు
వాపికారామకూ♦పవ్యూహనిష్ణాత, స్వరశీకృతాఖిల♦జనచయుండు

ఆ. వరమహర్షిసముఁడు ♦ పరమరాజర్షియు, విశ్వవినుతకీర్తి ♦ వీర్యనంపుఁ
డమితబలుఁడమిత్ర♦హరుఁడు స్వశక్తమ్ము,త్రాన్వితుఁడు జితేంద్రి♦యాగ్రసరుఁడు.

కం.*రా జగణితయశమున నగ,రా జతులితధృతిని భోగి♦రాజ కళల నె
రా జగతి దశరథునిసరి,రా జగదీశుం గలఁడె ♦ రాజకులమునన్. ౨౫౩

చం.అమరనువర్ణరత్నమహి♦తాంబరసంచయసంగ్రహుండు నై
యమరధనైకపింగనిభుఁ ♦ డై విభుఁడై మనురీతి విక్రమ
క్రమమున లోకలోకపరి♦రక్షణదక్షుఁడు నై యథార్థవా
ది మతి త్రివర్గరక్షణవి♦ధిజ్ఞుఁడు నై పురి నేలు నిచ్చలున్. ౨౫౪

అయోధ్యాపురజనవర్ణనము.

చం.శమదమసద్గుణాన్వితులు ♦ సత్యవచస్కులు నాహితాగ్ను ల
త్యమలిసధీద్విజాతులు స♦వాస్రవేదషడంగపారగో
త్తములు మహామతుల్ సుకృత♦ధన్యులు దేవమహర్షి కల్పులున్
క్షిమకరమిత్రతేజులు మ♦నీషులు గ్రాలుదు రస్పురంబునన్. ౨౫౫

ఉ. అందఱు హృష్టమానసులె ♦ యందలియందఱు ధర్మవేమ లే
యందఱు శాస్త్రచింతనప♦రాయణు లే మతి స్వస్వతుష్టు లే
యందఱుఁ ద్యాగశీలు రట ♦ నందఱు సత్యవచోభిభాషణా
మందులు భూరినంచయ ల♦మానగవాశ్వధనాఢ్యు లందఱున్. ౨౫౬

కం.జననియుజనకుఁడునధువులు,దనయులుఁదనయలునుగృహిణి♦దాను నతిథియుఁ
దనివిగ నిండక యుండెడి, మనికి యొకం డైన లేదు ♦ మందున నైనన్. ౨౫౭.

ఆ. తన్ను ధర్మవిధులఁ ♦ దనయులఁ దనయలఁ, తల్లిఁ దండ్రిఁ దనదు♦దార నన్న
దమ్ములను గదర్య♦శావశేచిత్తుఁడై, యేఁచువాఁడు లేఁడ ♦ యెచట నేని. ౨౫౮

కం.పోఁడిమి గలతత్పురమున, లేఁడు ఖలుఁడు దుష్టకామి ♦ లేఁడు చదువులఁ
వాఁడిమి మీఱినిపుణుఁడు,[1] లేఁ డట నాస్తికుఁడు నెందు ♦ లేఁడు వెదకినన్.

ఉ. అందఱు ధర్మశీలరతు ♦ లందఱు నిశ్చలసంయతాత్ములే
యందఱు సత్స్వభావయుతు ♦ లందఱు నిర్మలనృత్తశాలు లే
యందఱు సన్మహార్హనిభ ♦ లందఱు నిర్మలమానసాఢ్య ల
య్యందఱు దారహోరయుతు ♦ లందఱుఁ గుండలమండితశ్రవుల్. ౨౬౦

ఉ. అందఱు సుందరుల్ మకుటు ♦ లందఱుఁ జందనలిప్తదేహు లం
దందఱుఁ బూర్ణభోగయుతు ♦ లందఱు సంతతమృష్టభోక్త ల
య్యందఱు దానశీలరతు ♦ లందఱు భూషణభూషితాంగు ల
య్యందఱు నిష్కవంతు లట ♦ నందఱు నంగదదీప్తబాహువుల్. ౨౬౧

ఉ. అందఱు నిర్జితేంద్రియులు ♦ నందఱు యజ్వలు నాహితాగ్ను ల
య్యంద ఱటఁ స్వకర్మరతు ♦ లందఱు నిత్యము బ్రహ్మచింతనుల్
అందఱు సంతతాధ్యయను ♦ లందఱు సంయమితుల్యు లప్పురిం
జెందినయట్టిలోకులు సుశీలరతుల్ కరుణాపరాయణుల్. ౨౬౨

ఆ. ఆహితాగ్ని గాని♦యాతఁ డయజ్వయు, నధమజనుఁడు దొంగ ♦ యైనవాఁడు
వృత్తసంకరుండు ♦ వెదకిన దొరకఁ డా,కాలమందు నాజి♦పాలనమున. ౨౬౩

కం.తమతమకర్మంబులనే, తమిఁ జేయుచు విప్రవరులు ♦ దానాధ్యయనో
త్తములయి జితేంద్రియులు సం,యమితాత్ములు నీవి గొనఁగ ♦ నర్హులు సుమతుల్.

కం దీనులును జంచలులు బల,హీనులు నమడంగవిదు ల♦నృతపరు లీర్ష్యా
ధీనులు నబుధులు ననయుత,దానులు వ్యధితులును లేరు ♦ తత్పురమయమునన్.

కం.సాగయించుచక్కఁదనము, జగిబిగులును లేనివారు ♦ క్షితిపతిభక్తిఁ
దగులనివారలు లే రట, మగలందును మగువలందు ♦ మాటకు నైనన్. ౨౬౬

తే. దేవతాతిథిపూజల ♦ దీక్షితులును, గృత మెఱింగినవారలు ♦ నీగి గలరు
శౌర్యవిక్రమవంతులు ♦ సత్యధనులు, నాల్గువర్ణంబులందలి♦నరులు పురిని. ౨౬౮

ఆ. సత్యశీలధర్మ♦సంశ్రితవ్రతు లాత్త,చిరతరాయులుగ న♦శేషజనులు
సుతులతోడఁ బౌత్ర♦తతులతో సతులతో, నొప్పు చుందు రన్ని♦యొప్పిదముల.

---

[1] దీనివలనఁ బూర్వకాలమున బ్రాహ్మణేతరులకు విద్యలేదను దుర్వాదము ఖండితము.

చం.ధరణినుపోషదిష్టవిధి♦తత్పరు లై చరియింతు క్షత్రియుల్
ధరణిధవానుకూలత స♦తంబుఁ జరింతురు వైశ్యనర్యులుఁ
ధరణిసురాళి క్షత్రియవి♦తానము నర్యుల సేవఁ దన్పుచుఁ
బరమపవిత్రు లై యవర♦వర్ణులు పొల్తురు నైజవృత్తులన్. ౨౬

కం.కందరముల సింహము లన, నుందురు దావాగ్నిసములు ♦ యోధు లకుటిలుల్
మందరధృతిబంధురబల,మందిరు లన వన్నెకెక్కు♦నుహితౌజస్కుల్. ౨౭

కం.[1]కాంభోజ బాహ్లికక్షితి,సంభూతవనాయుజాత♦సైంధవతతు ల
య్యంభోజ బాంధవాశ్వము, జంభారిహయంబు గెలుచు ♦ జవనాధికతన్. ౨౮

తే. అచటఁ దనరారు దిగిభాన్వ♦యప్రధములు,మదయుతంబులు శక్తిప♦మన్వితములు
వింధ్యహిమశైలభవములు ♦ విశ్రుతములు, నైనగజములు వేనవే ♦ లసమ్ములీఱు. ౨౯

తే. భద్రమంద్రమృగంబులు ♦ భద్రములును
మంద్రములు మృగములు భద్ర♦మంద్రములును
దగఁగ మృగమంద్రములు భద్ర♦మృగము లసఁగ
నచలసన్నిభమదకరు ♦ లందుఁ గలవు. ౩౦

తే. ఆమడలు రెండు నెటుచూడ♦సార్థకాభి,ధానమయియొప్పునాయయో♦ధ్యాపురంబు
శక్రుఁ డమరావతిని బోలె ♦ సారసారి,బుుఙ్ములయట్లు శమితారి ♦ యేలుచుండె.

మంత్రిజననగ్ననము.

ఉ. మంతులు మంతుగల్గుమతి♦మంతులు నింగితశీలసద్యశో
వంతులు ధర్మలోలగుణ♦వంతులు లోకహితానుకాంక్షీ
మంతులు న్యాయవంతులు స♦మంతులు మంత్రనుతంత్రనత్కళా
వంతులు శౌచవంతులు నృ♦పాలకభక్తి వలంతు లెంతయున్. ౩౨

తే. అర్థసాధకవిజయసి♦ద్ధాస్థు లనఁగ, ధృష్టియు జయంతుఁ డనఁగను ♦ ధీరగుణులు
మంత్రపాలుఁ డశోక సు♦మంత్రు లనఁగ,మంత్రు లెనమండ్రుగ్రాలిరాజ్యోధవునకు.

కం.హితు లై రవినంశపురో♦హితు లై తద్రాజవృద్ధి♦హితకర్మకుశ లై
నుతిఁగాంచి రలసిష్ఠుఁడు, మతిమంతుఁడు వామదేవ♦మానీంద్రుండున్. ౩౩

సీ. అన్వీక్షకీత్రయీ♦ఖ్యాతవిద్యల నెల్లఁ, జక్కఁగా నేర్చి ప్ర♦శస్తి నొంది
చేయఁగా రానట్టి♦చేత లడ్డాళు లై, నియతేంద్రియులు శుభ♦నీతివిదులు
భాగ్యభోగాభోగ♦భాక్కు లౌచుఁ గుశాగ్ర,బుద్ధు లై శాస్త్రప్ర♦బుద్ధు లగుచు
నప్రతివాతవిక్ర♦మాన్వితు లై కీర్తి, మంతు లై రాజ్యక♦ర్మంబులందుఁ

తే. ద్రికరణంబుల నొక్కటై ♦ తేజరిలుచు వఱలి సుస్మితపూర్ణాభి♦భాషు లగుచు
బలిమిగలుములమిగులఁ బ్రో♦భవముఁగనుచు మహిమ వెలసిరిషశరభ♦మంత్రివరులు.

---

[1]దీని నొంటిఅు కాంభోజి యనియు వ్రాసెను.

కం. కామంబున నైనను ధన, కామంబున నైనఁ గ్రోధ♦గమన యేనిఁ
నీమంబుఁ దప్పి కల్లల, నామంత్రులు వలుక రెట్టి♦యవసరములలోన్. ౨౭

సీ. చారమూలంబు వి♦చారణమూలంబు, గా నాత్మపరరాష్ట్ర♦కాండజనులు
సలిపిన సలిపెడి ♦ సలుప నెంచినపనుల్, గల్గదు వా రెఱుం♦గని దొకండు
వ్యవహారకుశలులు ♦ పరమసౌహృదమున, సుపరీక్షితులు పరి♦శుద్ధమతులు
. తప్పు గల్గినఁ దమ♦తనయుల నైనను, దండింప కుండరు ♦ దండనీతి
తే. నర్థ సంగ్రహకుశలత ♦ నఖిల సైన్య,విత్తదానంబునను గావు♦వితమునందు
నప్రమాదులు శత్రువు♦నైన నిరప,రాధు దండితుఁ జేయ రీ♦రసముఁ బూని. ౨౮

కం. వీరులు సతతో♦త్సాహులు, పారగతనృపాలశాస్త్ర♦వారులు శుచు ల
వ్పారజనంబులఁ బ్రోతు రు,దారులు ధీరులు దశరథ♦ధరణిపుమంత్రుల్. ౨౯

ఉ. నేరము లేకయున్నొక♦నిమ్మము దండుగు దీయ రేయెడఁ
నేరము గల్గినం బరిగ♦ణించి బలాబల తారతమ్యముల్
వారిక విప్రరాట్కు♦లజ♦వర్యుల యొద్దన యేనిఁ దీసి పెం
పారఁగఁ గోశము♦ లనదు♦పాయులు నింతురు ధర్మకర్మ లై. ౩౦

కం. సుద్దుల మఱి బుద్దుల నొక,యుద్దిగఁ బ్రెగ్గడలు గలసి ♦ యొద్దిక నుందుర్
బద్దులు పలికెడిమనుజుఁడు, పద్దున కేఁ లేఁడు పురిని ♦ బల్లెలయందున్. ౩౧

కం. దుష్టులు వెలిచవి మరగిన,భ్రష్టులు లేరప్పురమున♦రాష్ట్రమునందుఁ.
శిష్టులు సువేషపటయిత, పుష్టులు నృపహితచరిష్ణు♦వులు మంత్రివరుల్. ౩౨

చం. గురువులయందు నున్నగుణ♦కోటులు మాత్రమ సంగ్రహించుచుఁ
బురుతరవిక్రమంబుమెయి ♦ భూతభవిష్యదుదంత వేదితఁ
బరివిషయంబుల న్మిగులఁ ♦ బ్రస్తుతి కెక్కు-చు, సంధివిగ్రహా
చరణధురీణు లై పతికి ♦ సత్ప్రియవాదులు నైరి తజ్జనుల్. ౩౩

ఆ. రాష్ట్రకార్యచింత ♦ ప్రకటంబు గానీక, వరకుశాగ్రబుద్ధి♦నర్తు లగుచుఁ
బలుకుప్రల్లదంబు♦పజ్జను బోవక, ప్రతిభ మింత్రు ప్రాడ్వి♦వాకవరులు. ౩౪

ఉ. ఇట్టియమాత్యు లెల్లఁ దను ♦ నెప్పుడు గొల్వఁగఁ జారచక్షు లై
దిట్టలు చెల్మికాం డ్రమరఁ ♦ దేజున నెక్కుడు నుద్ది నూడు పే
ర్పెట్టఁగ రాక, కప్పములఁ ♦ బెల్లుగ నీయఁగఁ గ్రిందితేండ్లు దా
నట్టె వెలిం గె నాజి కిర♦ణావళి నూతనభానునట్టులై. ౩౫

దశరథుఁడు దనపుత్రహీనతకు విషాదపడుట.

కం. *కల రాతనికిని మువ్వురు, జలజాతునిసతులఁ బోలు♦చంద్రనిభాస్యల్
లలితత్రినర్గసస్యశలు, సలలితగుణవతులు పరమ♦సాధ్వులు భార్యల్. ౩౬

తే. *సతతధర్మానుకూల్య కౌ♦సల్య యనఁగఁ, బాత్రజనవనుగోత్ర సు♦మిత్ర యనఁగఁ
గాంతవార్షదరూపౌక ♦ కైక యనఁగ,నాఖ్యలు వహింతు రాతని♦యజ్ఞములు.

కం. *వారణములు వాజు లసా,ధారణభోగంబు లె న్నొ ♦ తనరియుఁ దనయో
దారసుఖంబును గానఁడు, ధారణివల్లభుఁ డ దేమి ♦ దైవకృతం బో. ౨౯౦

ఉ. *కాంతనిశాంతకోటులును ♦ గన్రుఁగుమాయితపువ్వాటులుఁ
దంతనువర్ణరత్నరచి♦తాసమశాలలు రాజ్యలీలలుఁ
గాంతలు సౌకుమార్యరతి♦కాంతలు విక్రమ మిన్ని యుండియుఁ
సంతతి లేమి సంతతవి♦షాదమునం బరితప్యమానుఁ డై. ౨౯౧

తే. *సౌఖ్యసంతానములు నాకుఁ♦జాలఁగలవు,గాని సంతానసౌఖ్యంబు♦గలుగదయ్యె
భోగసంతతి నాకు నా♦భోగముగనెఁ, గాని సంతతిభోగంబు ♦ గలుగ దయ్యె.

ఉ. చాలఁగ నిట్లు మానసము ♦ సంతతి లేమికిఁ గుందు చుండఁ బే
రోలగమందు భాసిలుచు ♦ యోజనచేసెను మంత్రియుక్తుఁ డై,
యేల తురంగమేధమును ♦ నే నొనరింప? నిఁకైనఁ జేయుదుఁ
బోలము లేక కల్గు సుత♦సంతతి యంచును నిశ్చితాత్ముఁ డై. ౨౯౩

కం.మంత్రినికరావతంసు సు,మంత్రుని నృపకార్యవిహిత♦మంత్రుని నరభీ
తంత్రుని సమస్తకళల స్వ,తంత్రునిఁ జేరంగఁ బిలిచి ♦ దశరథుఁ డనియెన్. ౨౯౪

కం.గురువుల నందఱ వైళమ, పురోహితులఁగూడ నీవ ♦ పోయి యిచటికిఁ
గురు వగుకార్యము గల దని, సరసతఁ దోడ్కొనుచు రమ్మ ♦ చయ్యనఁ బొమ్మా!

చం.అని పతి యానతిచ్చిన ర♦యంబున నేగి సుమంత్రుఁ డెల్లరం
బనివడి తోడితెచ్చె శ్రుతి♦పారగవర్యుల వామదేవునిఁ
మునుల సుయజ్ఞ కాశ్యపుల ♦ ముఖ్యగురుం డగునవ్వసిష్ఠుఁ ద
క్కినద్విజసత్తమావళులఁ ♦ గీర్తిధనాఢ్యుల సాధుశీలురన్. ౨౯౬

దశరథుఁ డశ్వమేధయాగముఁ జేయ యోజించుట.

ఉ. ఈగతి నేగుదెంచినము♦నీశ్వరులఁ బహుమానపూజనో
ద్యోగముచేతఁ దన్పుచు ర♦ఘూద్వహుఁ డిట్లను భక్తి నోతపో
భోగిన రేణ్యులార! మిము♦బోఁటిమహాత్ముల ప్రాపు గల్గియుఁ
నాగడునుగ్రహంబు లవి ♦ న న్ననపత్యునిఁ జేసె నీవిధిన్. ౨౯౭

కం. *ఆలోకనయనుఁ డాదిగ, వాలినయీమహిత మైన♦వంశము నిలుపఁ
బ్రేలెడుమొలకయు లేమికి,వాలాయముఁ జింత నొంద♦నల సెనునాకున్. ౨౯౮

కం.సంతానము ప్రాప్తింపమిఁ, జింతాంభోనిధినిమగ్నఁ♦చిత్తుఁడ నై యే
కాంతము వనరెద నీకనా,సంతాపముఁ బాపరయ్య ♦ సంయములారా! 29

కం.సుతలబ్ధికి హయమేధ,క్రతువును జలుపఁగను గోర్కి ♦ గలిగెను నది దా
నతులిత మగుగతి విఘ్నని,హతిఁ బొందక యుండు టెట్లొ♦యరయుఁడు మీరల్. 30

చం.అన విని మేలు మే లదియ ♦ యూనని బ్రాహ్మణు లెల్ల సమ్మతం
బునఁ బొదల న్వసిష్ఠముఖ♦ముఖ్యధరామరు లెల్ల భూపతిం
గనుఁగొని లెస్స నీతిలఁపు ♦ గల్గు నవశ్యము వాంఛితార్థముల్
పనికిని బూనుమీ వలయు♦వస్తువులఁ♦ సమకూర్పుమీ వెసన్. 30౧

కం.విడువుము ఘోటకమును బో,విడువుము సందేహ మెదను ♦ బ్రేష్యుల కెల్లఁ
నుడువుము సామగ్రులకై , కొడుకులు గలిగెదరు నీకుఁ ♦ గువలయనాథా. 30౨

కం.తనయులఁ గానఁగవలె నను,ఘనధార్మికబుద్ధి నీకుఁ ♦ గలుగుటచేఁ బూ
తనయులఁ దనయులఁ గనియెద, వనఘులసంకల్ప మేల ♦ వ్యర్థ మగు ననన్. 303

కం.ఆనుడుల వినుచుఁ గన్నుల,నానందాశ్రువులు రాల ♦ నధిపతి హర్షా
ధీనతఁ దనయుల నప్పుడ, మానుగఁ గని నట్ల పొంగి ♦ మంత్రుల కనియెన్. 30౪

చం.వలసినసర్వసమ్భవ ల♦వారిగఁ జేర్చి గురూక్తి గుల్బమ్
బలియు ఘనుం బురోహితునిఁ ♦ బ్రాపుగఁ గూరిచి వీడి యజ్ఞశా
లల సరయూత్తరక్షితిత♦లంబునఁ[1] గట్టి యథావిధిం గ్రమం
బలమఁ శాంతికార్యము స♦మాచరణం బొనరింపుఁ డెంతయున్. 30౫

కం.అపరాధంబులు పొసఁగిన, విపులవ్యసనములు దమ్ము ♦ వెనుకొన వేనిఁ
నృపనరు లెల్లరు దీని, న్నిపుణులు వో చలుప ధాట♦నిష్ఠలి నెందున్. 30౬

కం.నెనకుచు నుందురు యజ్ఞ,క్రమకోవిదు లైనబ్రహ్మ♦రాక్షసు లెట ఛి
ద్రము లొదవవెయని క్రతువి,ఘ్నమునం దత్క్రతుయపుఁ ♦ కను నాశంబున్. 30౭

కం.వేలిమి యెటు విఘ్నంబుల,పాలం బడకుండు నట్టి♦భంగిని మీరల్
చాలసమర్థులు దీర్పఁగ, హాళిమెయిఁ నిర్విహింప ♦ రయ్యా శ్రద్ధన్. 30౮

చం.పతి యిటు లాడఁ బ్రేగ్గడలు ♦, వల్లె యటంచును మిమ్ముఁ బో ల్కహా
మతు లీలఁ బూనుకర్జముల ♦ మాఱొడఁగూడు నె? సత్యసత్పలా
న్వితనుతకార్యలోలురరు ♦ విఘ్నములుం బొడచూపు టెట్లగున్?
హితగతి సప్రమాదమతి ♦ నెంతయుఁ దీర్తుము సర్వకార్యముల్. 30౯

కం.అని యాడుచు భూవరునిం, గొనియాడుచు నున్నవిప్ర♦కోటులు సృపుటీ
వనలం దనుపుచు ననుమతి, గొనుచుం బనివిసిరి ముదము ♦ గుబ్బలిలంగన్. 310

[1] సరయూవునకు దక్షిణమున సయోగ్య. సరయూవునకు నుత్తరమునఁ గోసల. కౌసల్యా వివాహానం తరము పశుశాంతి కరణముగ నది లభించెను.

ఉ. అంతట మంత్రులం బిలిచి ♦ యంశయు సంతనకట్టుఁ డిద్దియుఁ
సాంతత నొందునట్లు లని ♦ యూర్జ్ఞ యోనర్చి నితాంతసస్మదా
క్రాంతమనోబ్జుఁ డౌ మ నిజ♦కాంతనిశాంతముఁ జేసి యాజి శు
ద్ధాంతగతాశ్వపత్నులను ♦ నావటఁ గానఁగ నేగి యిట్లనున్. ౩౧౧

ఉ ఓయలివేఁణులారా! తఁ♦డోవయుకారణ మూసవంబు నేఁ
జేయుఁగఁ బూనఁగాఁ, డిమి ♦ చెప్పలరారిఁగ నేటినుండి దీ
క్షౌయుత లై చరింపుఁ డని ♦ సాంత్వనవాక్కులు పల్కె మంచుకా
ర్వీయుఁగ నొప్పశోభ్ము లన ♦ వారిముఖాబ్జము లుల్లసిల్లఁగన్. ౩౧౨

←→ సగరుఁడు పుత్రు నుపనంత్రణము సనతుకుమారనచనంబులఁ జెప్పుట. ←→

సీ. సంధ్యాసమయమునఁ సుఁ♦నుండ్ర, డి ట్లను ధరా, కాంతునితోడ నే♦కాంతమునను
బంగ యోటికి నీకు ♦ సంతానమున కన, పాయంబు నైనయు♦పాయ మొండు
దొల్లి ఋషీశ్వరు ♦ ల్లరు విసుఁగ స, నత్కుమారుండు హా♦స్యోత్కముగను
నివరిం చుమంటఁగ ♦ సరుగ నే పింటి, నది చెప్పి యన విను ♦ ముదముతోలఁకఁ
తే. గలఁడు కాశ్యపుఁ డనెఁసిని♦ర్ధలతపస్వి,
యుండు నాతనిసుతుఁడు వి♦భుండకుండు,
సతనికిని ఋశ్యశృంగుఁ డ♦నుతుఁడు పుట్టు
హరిణి యందొకఁడుపుత్ర♦వరుఁడ సుకృతి. ౩౧౩

తేటగీ. జనప మంగిన దాదిగా పుడ♦వారిగ్గై సతతంబు నా
ముని రేఁయ్యఁడు గానఁ డంత్రికి ♦ మ్రొక్క నచ్చెడియోగులఁ
ఘనతపస్వులఁ గాని యన్యము♦ గానఁ డెర్గియు, నిత్య మ
ధ్యనఘుఁడు ఘృతపాయసంబులఁ జన♦కాజ్ఞ చొప్పున భక్తిలున్. ౩౧౪

తే. విప్రతతి బ్రహ్మాచర్యంబు ♦ వినుచేసియుఁ, బ్రథయుజగమున నెప్పుడు ♦ ప్రబలుచుండు
నట్టిమహిమ్ని బ్రహ్మాచ♦ర్యంబునకును, నబ్బ డైవ్వినిధ్య మది కారి♦ణాంతరమున.

చం జనకుఁడనేఁ గొల్చు చగ్గులను ♦ సగ్గతి వేల్చుచు నుండు, నిట్టి చా
యను జనియింప నానమయ♦మునఁ గనిహింసను రోమపాదుఁ డ
మునుజవరేణ్యుఁ డొక్కఁ డిన♦మానపరాక్రముఁ డంగరాజు, ద
జ్జ్వరపతితోమ సేఁతువున ♦ వృష్టి తపియించును సృష్టిహీనతన్. ౩౧౬

కం రాజ్యమణి సగుసవతి పిటు తఁ♦చారిణి నొదవినను దుఃఖ♦తాపార్దితుఁ డై
కారణమును స్రుతశృంగుల, చారిఁజిసిన్నిరుఁడు భాచి♦శం బతఁ డడుగునన్. ౩౧౭

ఉ. పాఱులు వేదశాస్త్రచయ♦పారగు లంతట రాజు జూచి వై
వాఱుసుగాన నవనతు వి♦భుండకుఁ డన్ననిపుత్రుఁ డౌ

పోఱిమ బుుశ్యశృంగుఁడు న♦పోధనుఁ డాతనిఁ దెచ్చినంగలఁ
దీఱు నుపద్రవంబు, లెది♦తీపున వాఁ డిటు రా నొనఁప్పవిఁగా. 3౧౮

సీ. అతనికి భక్తి నీ♦సుత శాంత గుణకాంత, హస్తైకృతి[1] నొనంగు ♦ శస్తుమతిని
నన వీర్యవంతు నా♦తని నెట్టు రప్పింప, నని మానసమున యో♦జన యొనర్చి
మంతులఁ[2] రప్పించి ♦ మంత్రసం బుంకిన,భృశ్యశృంగుఁ డో♦హిణీసూర్యనయుఁడు[3]
బనిచెన నని పల్క ♦ విని వారు వెఱఁ గుంది, రీను లై రసుంద్రు న♦తాసనముల

తే. వెఱచువారిముమునినాథు♦కఱుకుదలఁచియుపసఁ జె ప్పెనమే మొనఁ♦నృపుఁడోణ్య
యనుచువారనధూటులఁ♦బనుపు డాన,దోష మొరవవ లనువారి♦యోషితలను.

కం పంచిన వారలు మునిఁ దో,డ్కొంచును రా నృపతి తనదు♦పురాతుల్ శాంతక్
జంచలనయనామణిఁ గా,వించును బరిణయ మొనఁ♦ నృష్యశృంయుఁ గురియున్.

తే. అతనియార్షివ్యయుున నీవు ♦ క్రతుపు నేయు, నొనరువుదునీకుఁదనయులు ♦విదితకీర్తి
లంచుఁ బలుకంగఁ నే నాల♦కించినాఁడ, న్యనాశ్వంబు గలఁ దె యఁ♦డ్మాన్యునడికి.

చం.అని పచియింప మేనఁ బుల♦కాంకురముల్ నన లైర్యఁ బాల్కొ-వే
యనఘచరిత్రయూనుమహి♦తాస్థవిభండకపుత్రజన్మముల్
పనితలు వాని నెట్టినెఱి ♦ వంచనలం గొని తెచ్చి రాకథ
న్నినమున వేఁడ్కయయ్యెదము వి♦నంగ సవిస్తరనార్యషడ్ధుఁడా. 3_౨_౧

కం అని యడిగినఁ బృథివీపతిఁ, గనుఁగొని హితసచివపుఁడు ♦ కొరుకనుతియై
యనియెఁ మంత్రియుతంబుగ, వినుమీ విపరంపు సీమ ♦ విశదతరోక్తిన్. 3_౨3

సనుసుంత్రుఁడు దశరథునకు బుశ్యశృంగచరిత్ర మెఱుఁగుపుట.

తే. అతని నెట్టులు పిలిపిం♦పఁగును నాక,టంచు నెంచి యమాత్యులు ♦ కనియెనృపతి
యనఘులార! మత్పరమహి♦తాస్థులార!యనుఁగ లేమీయులోకహి♦తార్థముగను.

కం.హితమతు లగుమీయుఁ బురో,హితులును జేతనూఁడి వేగ ♦ మేగి నుకృతధీ
రతి సతులితమతిచాతురి, చతనిఁ గొనిరిం డమాత్యు♦లంరా! యనినన్. 3_౨౫

కం.వారలు వెల వెలఁబోవుచు, భూపసుతునిఁ గాంచి యనిరి ♦ భూనుత! యతనిం
జేఁదగఁ జని మనియెదమే, క్రూరత శపియింప కున్నె ♦ కుటిలత దలియున్.

మత్తకోకిలము. ఆబుుమీంద్రుఁడు పుట్టు వాదిగ ♦ నంబుజాయతనేత్ర లా
న్వార లెట్టిరొ యాలకింపఁడు ♦ పల్క రేటికిఁ జూచుటల్
వారముఖ్యలు ధారణీశ్వర! ♦ పంచనాపర లాటచే
నేరుపుల్ పచరించి తేఁగ ♦ నేస్త రెంతయుఁ దిన్నగన్. 3 ౨౭

[1]హస్తైకృతి=వివాహము. [2]మంత్రులు=ఆలోచనచెప్పువారు. [3]ఆమాత్యులు మొదలగువారిచేత పంపఁబడినవాఁడు.

కం కావున వారలఁ బంచుట, యేవిధమున నైన లెస్స ♦ యిది యుక్త మనఁ
భూవరుఁడు సమ్మతించిన, వే వారలు పంచి రపుడు ♦ వేశ్యామణులన్. 329

కం.ఆరామలు ముని యుండెడు,నారామముసందుఁ దిరిగి ♦ యారామరమా
కారంబుల నా మాయో,దారలు యత్నించి రతని ♦ దర్శించుమటిన్. 32౯

తరలము. జనన మందిన దాదిగాఁ బురి♦సంభవంబు నెదేనియున్
జనపదోద్భవమైనఁ జూచిన♦జాడ లేదు, నెలంత ల
న్వినియు నేని నెఱుంగఁ,డుగ్రసు♦నిష్ఠుఁ డౌటఁ దపంబునఁ
దనదునాశ్రమభూమి వీడఁడు ♦ దండ్రిఁ దన్పు సపర్యలన్. 330

కం.భూదేవకుమారునకుఁ ద,లోదరు లిటు వేచి యుండ ♦ నొకదివసమునఁ
యాదృచ్ఛికముగ నాతం, డాదృతిఁ జనుదెంచె వారి♦యంతికమునకున్. 331

వేశ్యలు ఋశ్యశృంగుని నంచించి తోడితెచ్చుట.

కం.వచ్చెడిఋషిపుత్రునిఁ గని, మె చ్చగువేషములఁ బూని ♦ మెలుఁతుకమిన్నల్
పొచ్చెంబు లేనిమధురిమ, హెచ్చఁగ గానంబు నెఱపు ♦ చేగిరి డాయన్. 33౨

కం.చని యిటు వినయంబున న,న్వినజేఱ్ఱణ లనిరి విస్ర♦నర!యెంటరి నై
మనుజులు మిట్టాడని యీ,వనముల నెవ్వఁడ వి టేల ♦ నల సెం దిరుగన్? 333

చం.పటుకు మ టంచు వేడఁగ వి♦భండకపుత్రుఁడు పూర్వ మట్టిని
స్తులసుమనోహరాకృతులఁ ♦ దోయరుహాక్షులఁ జూడ కుండుట
న్గలికితనంబుచేఁ గరఁగి ♦ నగ్గిలిఁ బల్కఁ విభండకాఖ్యుఁడౌ
నలఘుతపస్వి కొరసుఁడ ♦ నౌదును బేరను ఋశ్యశృంగుఁడన్. 33౪

ఉ. అల్లదె దాపునందున మ♦దాశ్రమభూమి రహించు, నయ్యెడఁ
బల్లవితాంగులార! విధి♦సమ్మతిఁ గూర్చెద నాతిథేయ మం
చెల్లర వేఁడ నాశ్రమది♦దృష్ట లతాంగులు వోవ వారలం
బెల్లుగ నర్ఘ్యపాద్యములఁ ♦ బ్రేముడిసత్ఫలమూలపాళులన్. 33౫

ఉ. పూజలఁ దన్ప వారు ముని♦పుత్రకుతో భుజియింపు వేగ మో
రాజితతేజ! స్వాదుఫల♦రాజి మదీయము, దానిసేర్మి నీ
తేజ చెలంగు నంచు నని ♦ తెప్పునఁ గొఁగిటఁ జేర్చి స్వాదుతా
యోజితమోదకావళుల ♦ నొప్పుగుభక్ష్యము లెన్ని యే నిడన్. 33౬

కం.వనచరుల కలభ్యమ్ములై, ఘసరుచ్యము లైనవానిఁ ♦ గైకొని తిని యా
ముని యవియును ఫలములకా, మనమునఁ దలపోసి హర్ష♦మాణుం డయ్యెన్.

కం. రాజాస్యలు గురుసంయమి, రాజసకుఁ బెఱిచి మాని♦నత్నపసమాకుం
బూజావసర మటంచును, వ్యాజం బిడి పాతిపోయి ♦ రతిదూరముగన్. 33౮.
కం. వారలుపోయినపదపడి, యాబుషిపుత్రుండు వారి♦మూకారంబుల్
సారెకుఁ దలపోయుచుఁ జిం, తారతి నస్వస్థమతి న♦నంబునఁ దిరిగెన్. 33౯
కం. అవనిసురసుతుఁడు తొలుతటి, దినసంబునఁ గనిన నెలకుఁ[1]♦ దెప్పునఁ జని తా
నవురుగఁ గనుఁగొనియెను రో, నవలాలను మఱుసనాఁడు ♦ నవలాలితలన్. 340
ఉ. పూర్వదినంబుచొప్పున న♦పూర్వవిలాసగతిం జరించు చా
పర్వసుధాకరాస్యలు ద♦పస్వినరా! యిఁకఁ బోదుమయ్య? మా
యుర్వికి నీవు వచ్చెదె? సు♦ఖోన్నతిఁ గూర్చెద, మన్న వేఱుపా
టోర్వఁగ లేమి వెన్కొనియె ♦ నుస్తల మందక తండ్రిఁ బాయుచున్. 341
ఉ. ఇట్టులు దోడుకొం చరిగి ♦ యిందుముఖుల్ నగరోపసీమ నా
నెట్టకసీల[2] నిల్పి ధర♦ణీవిభునొద్దకు వార్తఁ బంప ధా
త్రీట్పరుదెంచి బ్రాహ్మణస♦మేతముగా నుతియించి కార్యముం
బట్టుగఁ దెల్పి తోడ్కొనుచు ♦ వచ్చె నిజాలయసీమలోనికిన్. 342
ఉ. ఏ మనువాఁడ నోదశర♦థేశ్వర! యాతఁడు రోమపాదభూ
మీమహిలేశరాష్ట్రమున♦మేరఁ బదం బిడినంతమాత్రనే
వ్యోమతలంబు నిండ మెఱి♦పుల్ మొగులు ల్గ్లాయఁగఁ బ్రాఁకి ధా
రామహితోగ్రవృష్టి జల♦రాసులఁ జేసె నదీతటాకముల్. 343
ఉ. అంతట రోమపాదుఁ డతఁ ♦ డాగ్రహ మూనకయుండ నిచ్చె నా
శాంతయశోవిశోభిత స♦మస్తసుశీలమణీనిశాంత మే
కాంతసుధూపకాంత నిజ♦కాంతమనోజలరుగ్నిశాంత మా
శాంతను గాంతఁగా జనులు ♦ సంతస మంద వివాహసద్విధిన్. 344
తే. ఋశ్యశృంగుఁడు కాంతాస♦మేతుఁడగుచు, మామగారింటనుండెస♦మ్మానమమున
మొగిని రెండవయాశ్రమం♦బునుగ్రహించి,శిష్టసం లియవెలయనిశ్చింతమతిని.
మ. ధరణీనాథ! ననత్కుమారమునిసృ♦ష్టాంతంబుఁ బూర్వోక్తమా
దరబుద్ధిన్ వినిపించి మానుషకుఁ ద♦ద్భం బల్కి జన్మించెఁడిన్
వరధర్మజ్ఞుఁడు సత్యసంధుఁ డిల నీ♦తోక్తోక్తవ్యయత్నీరసా
గరరాకామృతరోచియై దశరథా♦ఖ్యశ్రద్ధావాఢశుఁడున్. 346
తే. ఆతనికి సంగరాజుతో♦ నధికమైత్రి, సంఘటిలు, నాతనికిఁ బుట్టు♦శాంత యనఁగ
నమలగుణశీల తనుజాత ♦ యంగపతికి, రోమపాదుం డసంగఁ బు♦త్రుండు పుట్టు.

[1] నెలసు = నెలవునకు. [2] నెట్టకసీల = నిశ్చలుఁడు.

కం ప్రథితు లగుచిత్రరథవశి,ష్ఠులకు నండారుమైత్రి ♦ రాజిల్లెడు ని
ర్మథితారి దశరథుఁడు హృ,ష్యధచేఁ గన నేగి రోమ♦పాదుం బలుకున్. 3౮౮
ఉ. సంతతి లేనివాఁడ నృప♦సత్తమ! పంపఁగదే మహాత్ము నీ
శాంతమనోవిభుం గ్రతువు ♦ సాంతముగా నెఱవేర్చుపొంకె,[1] నా
చింతలు దీర, వంశము ప్ర♦సిద్ధిఁ బ్రతిష్ఠయు నొంద ధాత్రిపై
సంతతి పొందుపొంకె, హిత♦సత్తమ! యంచును వేఁడు చుండఁగన్. 3౮౯
ఉ. ఆనుడు లాలకించి మహి♦తాత్ముఁడు యోజన సేసి శాంతతో[2]
మానిని ఋశ్యశృంగుని న♦మానుష తేజునిఁ బుత్రసంతునిఁ
మానుగఁ బంపఁ దోడ్కొనుచు ♦ మానవనాథుఁ డపాస్తశోకుఁ డై
తా నగరంబుఁ జేరి క్రతు♦తంత్రముఁ దీర్చుఁ బ్రహృష్టచిత్తుఁ డై. 3౯౦
కం.అంజిక[3]తోడుత నృపతి కృ,తాంజలి యై ఋశ్యశృంగు ♦ నార్షేయ్యముఁ బ్రే
మం జలుపఁగఁ బ్రార్థించిన, సంజాయింపక[3] యతండు ♦ నానని పూనున్. 3౯౧
కం.ప్రసవార్థము[4] ప్రసవార్థము, పొసఁగఁగఁగ స్వాంబు చలుప ♦ భూపతి యజ్ఞం
బసమానవిక్రముల వం,శసుప్రతిష్ఠాపకులను ♦ శాశ్వతయశులన్. 3౯౨
కం.నలువురుతనయులఁ గను నని, పలుమ్రొక్కు వినఁ విధిసుతుండు ♦ పలికెను గధగాఁ
దొలియుగమున సటులగుటను,బలుసఁగఁజనవలయు సతనిఁ♦బ్రియమున నిటకున్.
కం.ఘనవాహనబలయుతముగ, ఘనవాహనతేజ! నీవ ♦ కడుకొని చని యా
యినతేజునిఁ గొనితెచ్చినఁ, గొనసాగును నీకు నెల్ల♦కోర్కు లటన్నన్. 3౯౪

దశరథుఁడు ఋశ్యశృంగునిఁ దోడితేఱఁ బయనించుట.

ఉ. సూతునివాక్యవైఖరిని ♦ సూరకులాగ్రణి యవ్వసిష్ఠతో
ప్రీతిగఁ దెల్పి యాతఁ డది ♦ రీతియ యంచును సమ్మతింపఁగా
జాతకుతూహలంబునను ♦ సత్వరుఁ డై తనరాణివాసముల్
ఖ్యాతసుధీనిధుల్ సచివు ♦ లందఱు రా బెనుగాజసంబునన్. 3౯౫
ప్రహరణకలిత. వనములు నదులుఁ ♦ నరుసఁగఁ గనుచుఁ
జనపతి చనఁ ది♦న్ననిచయనములఁ
మునికులతిలకుఁ ♦ మును చని కనఁ బొ
వనఁగుచిరుచినిఁ ♦ నరబుషితనయున్. 3౯౬
ఉ. ఆవల రోమపాద వసు♦ధాధిపుఁ జూచి నలండు నెయ్యముఁ
భావనచేసి పూజల న♦పారముగా ఘటియించి తుష్టుఁ డై

[1]పొంపొకె = పొందెను. [2]అండకి = సమీపము. [3]ఆంజాయింపక = సందేహింపక. [4]ప్రసవార్థము = బిడ్డలకొఱకు - యజ్ఞముకొఱకు.

పావనశీల! నా కితఁడు ♦ బంధువు నెయ్యుఁడు స్వాత్మజాత శాం
తావరవర్ణినీమణిని ♦ నాకుఁ గుమారితఁ గా నొసంగుటన్. 3౫౭

ఉ. మాను య ఔట నీ కితఁడు ♦ మాన్యచరిత్రుఁడ నేనుబోలె నం
చామహితాత్ముఁ డల్లుఁ గని ♦ యాడిన నాతఁడు గౌరవింపఁగం
దా మొగి నేడు నెన్నిది ది♦నంబులు నచ్చోట నిల్చి యూజి యో
భూమిప! పంపవే హితుని♦ప్రోలు గనుంగొనఁ గూఁతు నల్లునిన్. 3౫౮

చం కల దొకదొడ్డకార్యమనఁ♦గా నటు లౌత మవశ్య మంపుదుఁ
వలవదు సందియం బనుచుఁ ♦ బల్కి- మునీశ్వరుఁ జూచి కార్యముఁ
గలతెఱఁ గంతయుం దెలిపి ♦ కాకుణికోత్తమ! భార్యతోడఁ బో
నలె నట కీ రటం చనఁగ ♦ నల్లె యటంచును ఋశ్యశృంగుఁడున్. 3౫౯

ఉ ఆనృపుచే ననుజ్ఞ గొని ♦ యాలును దానును రాఁ గడంగినఁ
మానవపాలు రిద్దఱు స♦మంజసరీతి బహూకృతుల్ నుతు
ల్వో నతులఁ ఘటించి భృశ♦లీల ముదుల్లసితాంతరంగు లై
రీనెఱి వీడుకో ల్వడసి ♦ యేగుచు నింద్రసమానుఁ డాజియున్. 3౬౦

ఉ. దూతలఁ బంపెఁ బౌరులకుఁ ♦ దూర్ణ మలంకృతి సేయఁ బట్టనం
బాతతలీలఁ గల్వడము ♦ లంతట నెత్తఁగ నీరు చల్ల వీ
థీతతులందు ముగ్గులను ♦ దీర్చి యనంటులు నాటి మాలికా
వ్రాతముఁ దోరణంబులును ♦ వావిరి గట్టఁగ నర్వభంగులన్. 3౬౧

దశరథుఁడు ఋశ్యశృంగుతో నయోధ్యఁ బ్రవేశించుట.

సీ. ఆవార్త లన్నియు ♦ నాలించి పురజనుల్, తోఁ డరుదెంచు చు♦న్నాఁడు నేఁడు .
జామాతతో నని ♦ జాతసంహృష్టులై,యానతి మేరకుఁ ♦ బూని చలుపఁ
గైనేత విత్తములఁ ♦ గనుఁగొంచు జనపతి, దుందుభికావళీ♦బృందనరము
చెలఁగిమ్రోయఁగఋశ్య♦శృంగుండుమున్నుగాఁ,బో త్తెంచెనగరంబుసొంపుగులుకఁ

తే. బౌరు లెల్లరు నాముని♦ప్రభునిఁ జూచి,యతులితానందమునఁ దేల ♦ క్షితిధవుండు
వారలను గారవించి చె♦ల్వొఁ బొచ్చె,నంతిపురమునఁ దనయెల్ల♦కాంత లలర.

ఆ. అట్లు శాస్త్రవిహిత ♦ మైనకృత్యంబులఁ, బూజ సలిపి భూమి♦బుధవరేణ్యు
నగరిలోన నిలిపి ♦ నందించె నేటికి, నైతి ధన్యతముఁడ ♦ ననుచుఁ దలఁచి.3౬౩

కం.శాంతాకాంతామణి నిజ,కాంతునితో నరుగుదేరఁ ♦ గనుఁగొని ధరణీ
శాంతర్గపురకాంతా జన,సంతతి సంతసము నొందెఁ ♦ జక్రుల్గ్రీతిన్. 3౬౪

కం.అంతర్గపురకాంతలు భూ,కాంతుండును గారవింప ♦ గా మిక్కిలి నా
శాంతాకాంతుం డుండె న,నంతముడముతోడ బుత్ర్వి♦గన్వితుఁ డగుచున్.౩౬ ౫౫

దశరథుఁ డశ్వమేధయాగము సేయు యత్నించుట.

ఉ. *అంత లతాంతకాంతము వ♦నాంతరపుల్లలతాంతవాసనా
క్రాంతదిశాంత ముచ్చటని♦రంతరకంతుగుణారవాళ్యప
క్రాంతము పాంథనాధ్వసచు♦రంతము పల్లవపుష్పభాగశో
భాంతము హ్యాస్రకోరుహని♦శాంతము దోఁచె వసంత మెంతయున్. ౩౬౬

చం. పరుచుమనోహరం బగుచు ♦ వాలిన యమ్మధుమాసపూర్ణిమన్
వరము పులిమ్ముచాదికవి♦వర్ధిత మైనదినంబునన్ ధరా
నరుఁడు దలంచి నాంగ్రహిణి ♦ వర్తిఁ జేయఁగ బుశ్యశృంగునిన్
సరసత వేఁడెఁ బూనఁ గుల♦సంతతి కై నిజయాజకత్వమున్. ౩౬౭

ఉ. ఆబుషిచంద్రుఁ డవ్విధి నె ♦ యూత మటంచును బల్కి వేగ సం
భారములఁ గడింపు మఖ♦వాజిని వీము మటంచుఁ జెప్పినన్
ధీరుఁడు మంత్రిని సు♦మంత్రునిఁ గన్గొని బుత్ర్వి గాదుఁ గ
ధీరుల బ్రహ్మవాదులను ♦ దేరఁగ వేగమ పోయి రమ్మనన్. ౩౬౮

తే. వామదేవసుయజ్ఞజా♦బాలికాశ్య,పులఁ బురోధ వసిష్ఠునిఁ ♦ బురుము లేని
యితరభూమీసురేంద్రుల♦నెల్లఁదోడి, తెచ్చెనసుమంత్రుఁడవుడుహా♦ళ్వోచ్చమునను

ఉ. ఈగతి నేగుదెంచినము♦నీశ్వరులక్ బహుమానపూజనో
ద్యోగముచేతఁ దన్పుచు ర♦ఘూద్వహుఁ డిట్లను భక్తి నోతపో
యోగవిశిష్టులార! భృశ♦యోగ్యులు మీకృప కల్గి యుండియుఁ
నాగడుసుంగ్రహంబు లిటు ♦ న న్ననపత్యునిఁ జేసె గూరతన్. ౩౭౦

కం.సంతానము ప్రస్తింపమి, జింతాంభోనిధినిమగ్న♦చిత్తుఁడ నై యే
కాంతము వనరెనీక నా, సంతాపముఁ బాపరయ్య ♦ సంయములారా! ౩౭౧

కం.సుతలబ్ధికి హయమేధ,క్రతువును జలుపఁగను గోర్కి ♦ గలిగెను నాకీ
యుపలితమునిసుగుమహిమను, మతిఁ గలవాంఛితము లెల్ల ♦ మానక తీరున్.

చం.అన విని మేలు మే లదియ ♦ యౌనని బ్రాహ్మణు లెల్ల సమ్మతం
బునఁ బొగడ న్వసిష్ఠముఖ♦ముఖ్యులు శాంతభవుండు భూపతిన్
గనుఁగొని లెస్స నతిలఁపు ♦ గల్గు సవశ్య మభీష్ట తార్థముల్
పనికిని బూనుమీ పలయు♦వస్తువులన్ సమకూర్పుమీ వెనన్. ౩౭౩

కం.విడువుము ఘోటకమును బో,విడువుము సండేహ మెదను ♦ బ్రేష్యుల కెల్లన్
నొడువుము సామగ్రులకై,కొడుకులు కలిగెదరు నీకుఁ ♦ గువలయనాథా! 32౪

కం.తనయుల నొందఁగ వలె నను, ఘనధార్మిక బుద్ధి నీకుఁ ♦ గలిగెను గానన్
దనయుల నలువురఁ గాంచెద, వనఘులసంకల్ప మేల ♦ వ్యర్థ మగు ననన్. 32౫

కం.ఆనుడుల వినుచుఁ గన్నుల, నానందాశ్రువులు రాల ♦ నధిపతి హర్షా
ధీనతఁ దనయుల నప్పుడ, మానుగఁ గనినట్లు పొంగి ♦ మంత్రుల కనియెన్.32౬

చం.వలసినసర్వసన్నువు ల♦వారిగఁ జేర్చి, గురూక్తి గుర్తిమ్ము
బలియుర సత్పురోహితునిఁ ♦ బ్రాపుగఁ గూరిచి వీడి, యజ్ఞ శా
లల సరయూత్తరక్షితిత♦లంబునఁ గట్టి, యథావిధిం గ్రమం.
బలవడ శాంతికార్యము స♦మాచరణం బొనరింపుఁ డెంతయున్. 32౭

కం.అపచారాధంబులు పొసఁగిన, విపులహ్యసనములు దప్పు ♦ వెనుకొన వేనిన్
నృపవరు లెల్లరు దీని, న్నిపుణులుఁ బో చలుప ధారి♦ణీస్థలి నెందున్. 32౮

కం. నెమకుచు నుంపరు యజ్ఞ,క్రమకోవిదు లైనబ్రహ్మ♦రాక్షసు లెట ఛి
ద్రము లొదవవె యని;క్రీఁదువి,ఘ్నములం దక్క ♦ర్థ యపుడ ♦ కను నాశంబున్.

కం. వేలిమి యెటు విఘ్నంబుల,పాలం బడకుండు నట్టి♦భంగిని మీరల్
చాలసమర్థులు దీర్పఁగ, హోళిమెయి న్నిర్వహింప♦నియ్యా శ్రేష్ఠన్. 32౯

చం.పతి యిటు లాడఁ బ్రెగ్గడలు ♦ వల్లె యటంచు భవాదృశు ల్మహా
మతు లిలఁ బూను కార్యముల ♦ మా ఱొడఁగూడు నె? సత్యసత్ఫలా
న్వితనుతకార్యలోలురరు ♦ విఘ్నములుం బొడచూపు లెట్లగున్?
హితగతి నప్రమాదమతి ♦ నెంతయుఁ దీర్తము సర్వకార్యముల్. 3౪౦

కం.అని యాడుచు భూవరునిం, గొనియాడుచు నున్నవిప్ర♦కోటులు నృపు దీ
వనలం దనుపుచు ననుమతి,గొనుచుం బనివినిరి[1] ముదము ♦ గుబ్బతిలంగన్[2].

వసిష్ఠుఁడు యజ్ఞసంభారముల సిద్ధము చేయించుట.

చం.సమముగ నొక్కయేఁ డరుగఁ ♦ జారువసంతము రాఁగఁ గ్రమ్మఱి
న్మమమున నశ్వమేధము నొ♦నర్ప నుశాస్తికినై ధరాధవుం
డమలు వసిష్ఠుఁ జేరి విధి ♦ నర్చన సేసి యథోక్తి నే నుప
క్రమ మొనరింతు విఘ్నహతిఁ ♦ గానక యుండఁగఁ జేయుఁ డీక్రతున్. 3౪౩

కం.గురుఁడవు నిస్తులమైత్రీ,భరుఁడ వవిచ్ఛిన్నసఖ్య♦పరుఁడవు శ్రేమం
కరుఁడవు కూరిమి మీర లె, భరియింపను వలయు యజ్ఞ♦భారం బెల్లన్. 3౪౪

చం.అనవుడు నవ్వసిష్ఠమును ♦ యూ నిక సర్వము నిర్వహింతు నే
నని సవనంబుఁ దీర్పఁగ ని♦యామకు లైనద్విజాతిసత్తులఁ

[1] పనివినిరి = పలుమారు, గొనిపోయిరి. [2] గుబ్బతిలంగన్ = అతిశయింపఁ గా.

సనియమధర్ములన్ స్థపతి♦సంఘములన్ వరశిల్పవిజ్ఞులన్
ఖనకులన్[1] నగ్నికారులను ♦ సద్గకవర్ధకి[2] చిత్రకారులన్. 3౮౫

చం.గొనగొనివేన వేలుగను ♦ గూర్పుడు తెండిట, కిప్పు డిట్టికల్
ఘనవిపులంబు లైనయుప♦కారిక లుత్తమవిప్రవాటికల్
గనగ సునిష్ఠితంబులు ప♦లప్రచయోదిక భక్ష్యపానభో
జననిలయంబులు సలయుఁ ♦ జక్కఁగ నిర్మితిసేయ నియ్యెడన్. 3౮౬

తే. విప్రనరు లుండ యోగ్యంపు♦వీటిసట్లు, బహువిధంబులుభక్ష్యాన్న♦పానములును
గలిగిహృషీ కపువాసయో♦గ్యంబుగాఁగ,వందలకొలందిదీర్పంగ♦వలయుమీరు.

కం.అట్టి వ పౌరులకును గడు,దిట్టము లౌవసతు లొగిని ♦ దీర్పఁగ వలయున్
నెట్టన యెవియెవని కోరిన, నట్టట్టివి నిండి యుండ ♦ నగు నాయిండ్లన్. 3౮౮

కం.ఆటీతి జానపదులకుఁ, జాపుతీరంబుగను దీర్చి ♦ శాస్త్రోక్తవిధిన్
సారతరాన్నాదులుఁ గడు,గారవమున నిడఁగవలయుఁ ♦ గా వశ్రేష్ఠల్. 3౮౯

తే అన్నిపాతులవారి యు♦ద్యార్థభంగి, సత్కరించుచు వారలు ♦ సంతసించు
నటులొనర్పుము కినుకచే♦నైనఁ గామ,బలముచేనైన నవమాన♦పఱుపవలదు.

చం.నలయును యుగ్రకార్కశము ♦ వ్యగ్రమనస్కులు, శిల్పకారులన్
నలసినయస్నవిశేషము ♦వారిగ సిచ్చి యథాక్రమంబుగా
నలరఁగ జేసి, వీడుక ర♦వంగొయుఁ గూర్పుడు సర్వముఁ మదిం
జెలిమియుఁ బ్రీతి నూని, యుప♦ జెచ్చెర వారలు దీర్చి యమ్మునిన్. 3౯౧

కం.నీరాగు వచించినవిధముగ, గారియము ల్దీర్చు టయ్యెఁ ♦ గడమపడక యిం
కేరీతి వచించిన నా,తీరున సర్వంబు వేగ ♦ దీర్చ్ము మటన్నన్. 3౯౨

నసిష్ఠుఁడు రాజులను బిల్వనుమంత్రుని నియమించుట.

చం అతఁడు సుమంత్రుఁ జూచి విడి♦చాత్మక! పెచ్చున బిల్వఁ బంపుమీ
క్షితీ తలసద్విజార్థికుల ♦ శిష్టపరామరభూమిపార్థివో
త్కృతుల సదా దేశగన♦రప్రకరంబుల వేనవేలు, స
త్కృతు లొనరించి శ్రేష్ఠ బలఁ♦గింపక రక్తిపురస్సరంబుగన్. 3౯3

చం జనకుని సత్యవిక్రముని ♦ శౌర్యధనాఢ్యుని వేదశాస్త్రుని
స్థుని మతిఁ బూర్వబాంధవుని[3] ♦ సూరిజనాగ్రణి నీవ పిల్వుమీ
యనఘు మహాత్ము సత్కృతుల ♦ నాదృతిఁ దన్పుచు; మున్నుమున్న నే
సనిచిని శిష్టుఁ డిష్టుఁడును ♦ నై యతఁ డొప్పటచే నెఱుంగుమా. 3౯౪

కం.సతతము ప్రియవాదియు నా,హితుఁడును నగు కాశిరాజు ♦ నృద్ధుని ధర్మి
సుతసహితు నృపతిమామను, హితగతిఁ గైకయునిఁ బిలువు ♦ మీ వే యిటకున్.

---

[1] ఖనకులు – త్రవ్వువారు. [2] వర్ధకి = వడ్రంగి. [3] పూర్వ బాంధవుని = చిరకాలస్నేహితుని.

తే. అంగవిషయాధినాథు మ♦హాయశస్వి, రోమపాదుని నృపతిశా♦స్త్రాలమిత్రు
దోడితెమ్ము మహాభాగుఁ ♦ దోన నీవ, సత్కృతుల్ మానరించుచు ♦ సాధుచరిత.

తే. భానుమంతునిఁ[1] గోసల♦పార్థివేంద్రు, సర్వశాస్త్రవిశారదు ♦ శౌర్యధనుని
మగధనాథు[2] వదాన్యు సం♦ప్రాప్తివేది, సత్కృతు లొనర్చితొడి తేరఁ ♦ జనుమునీవు.

కం.తూరుపుభూమీశుల సౌ,వీరపతిని సింధురాజ♦బృందారకునిఁ
సౌరాష్ట్రేయుల దక్షిణ,భూరమణులఁ బిల్వఁ బంపు ♦ పొలుపుగ నిటకుఁ. 3౯౨

కం.ఇంతలు నంతలు బుడుతలు, కాంతలు సహచరులు హితులు ♦ గలవారలతో
నంతలపొంతలవారిని,[3] నెంతేఁ దమిఁ బిల్వఁ బంపు♦మీ యీవేళన్. 3౯౯

కం.అసవుడు వసిష్ఠనుడుల, న్విని పంచెను నృపుఁడు బిల్వ ♦ వే తగునారిఁ
జనఁ దాన ముని వచించిన,జనపతులం బిలువ నర్హ♦సంభావనలన్. ౪౦౦

కం.అంతటఁ గర్మాంతికు లా,వంతయుఁ గొఱలేక దీర్చి ♦ యన్నియుఁ దవ్వి
త్తాంతముఁ దెలిపిరి మునిజన,కాంతునకుం జక్కఁ జయ్యెఁ ♦ గార్యము లనుచున్.

చం.కని యవి యన్నియు న్మనియు ♦ గాటపుహార్షముతోడ నెల్లరం
గనుఁగొని వారి కిట్లనియెఁ ♦ గార్యధురాలశేయంబు దోఁపఁగ
బను లొనరించువేళఁ బొర♦పాటున నే నెఱఁడేని నెప్ప డే
జన దవహేల యీవి, నటు ♦ సల్పిన చాతి నిజంబు నాపఱున్. ౪౦౨

యజ్ఞంబుఁ జూడ నానాదేశముల రాజు లయోధ్యకు వచ్చుట.

కం.ఈరీతిఁ బలుక నావల, ధారిణిపైఁ గలుగుసకల♦ఛాత్రీనాథుల్
చేరి రయోధ్యాపురము న,పారము లగుబహువిధోప♦హారంబులతోన్. ౪౦౩

కం.రేయుం బవలును ధరణీ,నాయకు లరుదేర ముదము♦నం బొంగుచు మే
ధాయుతమైత్రావరుణియు, నాయాజిం గాంచి పల్కె ♦ సయగిలి దోఁపన్. ౪౦౪

ఉ. వచ్చిరి ధారిణీశులు భ♦వన్మహితాజ్ఞ వహించి, కానుకల్
దెచ్చిరి వేనవేలుగఁ ద్వ♦దీయసవార్థము, వారి నందఱిఁ
గ్రచ్చఱ యుక్తరీతిని వ♦రం బగుసత్కృతి నాదరించితిఁ,
మెచ్చిరి నీనియంతృప్త, కృ♦మేయగుణాకర! లెమ్ము చెచ్చెరన్. ౪౦౫

కం.జన్నము నారంభింపఁగ, జన్నపునెలవులను జూడఁ ♦ జనుదెం, న్మటఁ దా
మున్నవి సిద్ధము వస్తువు, లన్నియు మతివిరచితేముల♦యట్ల నృపాలా. ౪౦౬

ఉ. చెప్పఁగ ఋశ్యశృంగుఁడు వ♦సిష్ఠుఁడు నిట్టులు, పుణ్యలగ్ననుం
దప్పఁడ రాజు దా వెడలి ♦ యచ్చటి కేగిన, ఋశ్యశృంగుఁ దా
రొప్పగ మున్నుగాఁ గొని ద్వి♦జోత్తము లెల్లరు యజ్ఞకర్మముల్
దప్పక చల్వఁ బూనిరి య♦ధ్వావిధిగా సరయూత్తరాననిన్. ౪౦౭

---

[1] భానుమంతుఁడు = కోసల్య తండ్రి. [2] మగధనాథుఁడు = సుమిత్ర తండ్రి. [3] అంతలపొంతలవాఁడు = దూరపుబంధువులు, చుట్టుబంధువులు.

అశ్వమేధయాగప్రారంభము.

సీ. అశ్వంబు విడిచి హో♦యన మూటయును నది, గ్రమ్మఱఁ బిప్పల♦వ్రజమునందు
బంధించి హయమేధ♦పరత వ్రైభొండక,పూర్వంబుగా ద్విజ♦పుంగవులును
బ్రతిపత్తు మొదలుగాఁ ♦ బ్రతిదినంబును మూఁడు,నైశ్వేదేనంబులు ♦ వఱలునట్లు
సప్తవాసరములు ♦ సల్పి క్రమంబుగ, జరపి ప్రవర్గ్యోప♦సదము లాది
తే. నవలఁ బ్రాతస్సవన మాది ♦ నైంద్రమిచ్చి, సోమవల్లిని విభ్యక్తి ♦ స్తుతి యొనర్చి
యంత మాధ్యందినముఁ దృతీ♦యంబుఁ దీర్చి,రోలి న్యూనాతిరిక్తత ♦ లొందకుండ.

చం.స్ఖలితము హోమలోప మెటఁ ♦ గానము, సర్వము మంత్రవంత మై
వెలసె నిరంతగాయముగ ♦ వేఱుక కే నట నొక్కఁ డేనియుఁ
గలుగఁడు డప్పి నాఁకటను ♦ గాతియ నొందెడివాఁడు, విద్యలం
దెలియనివాఁడు, నూర్లకొలఁ♦దిం డగుశిష్యులు లేనివిప్రుఁడున్. ౪౦౯

ఉ. పాఱులు నాథవంతులును ♦ బాలురు వృద్ధులు వ్యాధిచేత నో
టాడినవారలుఁ శ్రమణు ♦ లంగనలు స్వవిధోదనంబులుఁ
గాఱఁగఁ జేరల♦ ఘృతము ♦ కమ్మనిపప్పులు పిండినంటలుఁ
జూఱలుగా భుజించి రటఁ ♦ జొక్కపుమక్కువ ముక్కుబంటిగన్. ౪౧౦

ఉ. అంచితభక్ష్యభోజ్యముల♦యచ్చపుఁగన్నినివాసనల్ ఘుమా
యించుచుఁ దీర్ప నాఁకలిని ♦ నెంతయుఁ ద్రేఁచుచుఁ బొట్ట డప్పిచుఁ
మించిసయాన నాపడియు ♦ మేఁకొనఁ జాలమిఁ ద్రృప్తి విస్తరుల్
దించి చనంగ లే;రెనరు ♦ దీర్చిరి పెట్టులలో శాకపాకముల్. ౪౧౧

కం.కుడువఁగఁ జాలక విస్తరి, విడువనంగా లేక మిణుకఁ ♦ వెక్కసమయి, వే
యిడుఁడీ యిఁడుఁడీ యన్నం, బడబొలల[1] టంచుఁ బలుకు ♦ సధికారితతుల్. ౪౧౨

కం.సూపంబులు వివిధంబు ల,పూపము లన్నంబు నాజ్య♦పూరము రుచ్యో
ద్దీపితపాయసములును న,సూపము[2] నొనరించె ధర స♦నూనముగాఁగన్. ౪౧౩

కం నానాదేశసమాగత, మానసతృప్తుసజనము ♦ మానక యెప్పుఁ
గానాన్నంబులరుచులం, బూనిక కొండాడి యీడి ♦ భుజియించెఁ దమిన్. ౪౧౪

కం దిన దినము గ్రొ త్తగ్రొ త్తగ, జనులకు విధివంతములుగ ♦ సమకూర్చినయో
సంరాసులు కొండలొ నాఁ, గన నయ్యె మహానసములఁ[3] ♦ గ్రతువిధి వేళన్. ౪౧౫

శా.భద్రం తే నృపలోకపాలనర! తృ♦ప్తా స్మ ప్రభో! యంచు న
క్షుద్రా మోదముతోడ సభ్రతలముల్ ♦ సోకంగ భోక్తల్ముడుల్
మార్గి స్తీఱఁగఁ గూయిడ స్తిశరధి♦శ్లోకాలుఁ డాలించి య
చ్ఛిద్రానందము నొంది దానమును జే♦సెం జేలము ల్భూమలున్. ౪౧౬

---

[1]అడిబొలలు = వడ్డించువారు. [2]అసూపము = బురపనేయి. [3]మహానసము = వంటయిల్లు.

కం.బోసేసెడివిప్రులకు, నైనసేతల నొప్పుశుచిజ♦నము వడ్డించెఁ
వేసట లే కవ్వారికి, బాసట నై కుండలముల♦వారలు దిరుగన్. ౪౧౭

కం.*మా[1] పూపో మా సూపో, మా పరమాన్నం ఘృతం చ ♦ మా దధిదుగ్ధే
మా వరితుష్టాస్మ యనుచుఁ, గూపెట్టినదాఁక నిడిరి ♦ కోరిన వెల్లన్. ౪౧౮

తే. కుడిచి కూర్చుండి సన్నణీ♦కుండలాది,భూషణాలంకృతాంగుఁలై ♦ భూమినురులు
గెరలి తొడఁగి రన్యోన్యజి♦గీషఁ జేసి,హేతువాదంబునకు; జేన్న ♦ మిట్లు జరుగ.

కం.దినము దిన మచట సంస్తర,ముల నేర్పరు లైనద్విజులు ♦ మునుకొని క్రియల
గొనసాగింపుదు రన్నియఁ, బనివడి విధివిహిత మైన♦పద్ధతు లమరిన్. ౪౨౦

ఆ. వ్రతులు గానివారు ♦ వాదశాలీను ల,శ్రుతిషడంగవిదులు ♦ సూరిజనుల
వలన వినికి లేని♦వారు నాదశరథు,నోలగమున దొరకఁ ♦ డొక్కఁడేని. ౪౨౧

యూపస్తంభ ప్రతిష్ఠ.

సీ. యూపప్రతిష్ఠకు ♦ నుచితంపువేళ రా, మాజేడుచంద్రుల ♦ మహితము లగు
యూపంబు లాతాఱు♦నొకటి దావుగ నాటి, నన్నియ మోదుగు ♦ లవల నిల్పి
విరిగి యూపం బొండు ♦ వేదిపజ్జ ఘటించి, దానిప్రక్కల జేర♦దారుయూప
యుగ్మంబుఁ బొనరించి ♦ యొయ్యఁ శోభార్థమ్ము, శాస్త్రకోవిదులు కాం♦చనవిభూష

తే. ణంబులను వానిని సలంకృ♦తంబుఁ జేసి, యేకవింశియూపంబు ♦ లిరువదొకటి
గలుగఁ జిటికెనవ్రేల్మార♦కొలఁతనిలిపి,యొక్కొకటినవ్రమ్ము ముంచిరొ♦క్కొక్కటికిని.

కం కలోష్ణమార్గమునను న,న్నాము సుకృతంబు సుదృఢ ♦ నుష్టాస్రముగ[2]
గొల్పంగ మెఱుఁగు లీన,న్నిళ్ళు లొనర్చుటను యూప♦నిరహము వెలిఁగెఁ.

కం లిప్తనరచందనం బై, ప్రాప్తాంబరపుష్పకాంచ♦నాలంకృత మై
దీప్తిం గనె యూపవితతి, సప్తర్షులు మింట వెలుఁగు♦చందం బమరన్. ౪౨౪

సీ. శాస్త్రోక్తపరిమిళి ♦ సవ్రున్నెయిట్టికన్, గొనిశుల్బ మనుపనిఁ ♦ గుశులు లైన
బ్రాహ్మణుల్ వేదిని ♦ శాగుగఁ దీర్చఁగ, సది గరుడాకృతి ♦ శ్యేనపక్ష
యుక్త మై త్రిగుణ మై ♦ యొప్పి యష్టాదశా,స్థిక మయి రాజిల్లె ♦ మఱినియుక్త
పశువులఁ బొమ్ముఁడ ♦ బఱుపుల విధిరీతి, నయ్యయివేల్పుల ♦ నాస్థ నిలిపి

తే. వాజి జలచరములఁ గర్భ♦స్థుని రపుఁడు,యూపములకును నచ్చటి ♦ యూపములకుఁ
బశువులను మూఁడు నూర్లను♦బొగడ్తకేఁ,దు శశ్వదాస్నంబుఁగల్గినా♦యవనిసురులు.

సీ. అంతటఁ గౌసల్య ♦ హయమును సేవించి, మొఱసి కృపాణముల్ ♦ మూఁటఁ జీల్చి
యొక్కఁడే యుల్లాను ♦ మక్కుపఁ శమనించె, నావాబయొన్న ధ♦ర్మాభిలాష

---

[1] మా = నేను. [2] ష్టా స్రు = ఎనిమిదవయాలు అది.

బ్రహ్మకు హోతకుఁ ♦ బదపడి నధ్వర్యు,నకును నుద్గాతకు ♦ నరవిభుండు
మహిషి[1] వావాతను[2] ♦ మజియుఁ బాలాకలఁ, బరివృత్తిని[3] నొసంగె ♦ స్పర్శనముగ

ఆ. సంత వాజివపను♦నగ్నిలో వేల్వ సం,పన్న బుత్విజుండు ♦ పాప మణఁగఁ
బార్థివుండు తద్వ♦పాధూమగంధంబు, మూరుకొనియెఁ గాల♦మునను సవిధి.

ఆ. హయవరంబునంగ♦మంగంబుఁ గైకొని, పదియు నార్గు రైన♦బ్రాహ్మణోత్త
ములు సమంత్రకముగఁ ♦ బూనివేల్చిరి వహ్ని,యందు శాస్త్రయుక్త ♦ మైనసరణి.

తే. అన్య మగునధ్వరంబుల ♦ హవిసుఁ బ్లక్షశాఖచే సంస్కరిం త్రశ్వ♦సవమునందు
వైతసంబున నుంపఁగ ♦ వలయుఁ గాన, నట్లయెనరించె నాబుత్వి♦గాళియపుడు.

సీ. యజ్ఞవిధానంబు♦నందు బ్రాహ్మణముల, దినములు మూఁడు వా♦కొనఁగఁబడియె
హయమేధవిధియందు ♦ నందుఁ జతుష్టోమ, మనఁబడు దొలుతటి♦దినము రెండ
వదిన ముక్థ్యం బయ్యె ♦ వల నొప్ప మూఁడవ, దిన మతిరాత్రంబు ♦ ననెడిపేర
శాస్త్రదృష్టం బగు ♦ సకలేతరక్రియా,పాళిఁ దీర్చెను బుత్వి♦గాళి యంత

తే. నమలరీతి జ్యోతిష్టోమ♦యజ్ఞ మాయు, రధ్వరంబును నతిరాత్ర♦యజ్ఞయుగము
నవల నభిజిత్తు విశ్వజి♦దధ్వరంబు, గ్రాలఁ జేసెనప్తోర్యా♦మ్ణు క్రతువరంబు.౪౨

సీ. ప్రాచి హోతకు నిచ్చి ♦ పశ్చిమం బధ్వర్యు,నకు బ్రహ్మకును దక్షి♦ణంపుదిశయు
నుత్తరదిశయెల్ల ♦ నుద్గాతకు నొసంగి, స్పర్శనంబుగ వంశ♦నర్తనుండు
హయమేధ మంతయు ♦ సాంతంబుఁ గావించి, శాస్త్రచోదితమైన♦సరణి వెలయ
సర్వసర్వంసహా♦చక్ర మీరీతిని, బుత్విజులకు దాన ♦ మిచ్చియున్న

తే. యనఘు నిర్మలచిత్తుని ♦ నవనినాథుఁ, గాంచి బుత్విజు లెల్ల ని♦ష్కాములైన
సంయముల మేఁటబుడమిజం♦జాటమేడ, యోగమేయూరుభోగమే♦యూరుచెపుమ

ఉ. ఒల్లము ధారణీశ్వర! ప్ర♦యోజన మేదినమేదినీస్థలం
బెల్లను నీ వకైకొనుచు ♦ నేలుచు నుండుము, దాని మాఱుగాఁ
బెల్లుగ గోవు లేని మణి♦బృందముఁ బైఁడి నొకించుకేని రం
జిల్లదు మిమ్ము చాలుఁ; దమి♦నేయము ధారిణిఁ జేరెఁడంతయున్. ౪౩

మ. అనుచుఁ ద్విప్రులు పల్క భూమిపతి యు ♦ ల్లాఁగాక యం చీయ నా
లను వేవేల్ పదికోట్లస్వర్ణములు నా ♦ ల్గంతల్ల రూప్యంబులుం
గొని యాబుత్విజు లెల్ల రెల్లధనముం ♦ గొంపోయి యర్పింపఁ జ
య్యన భాగించిరి యవ్వసిష్ఠుఁడును శాం♦తాత్మేశుఁడుఁ భాగముల్. ౪౩

ఆ. వారు వారివారి♦భాగంబు లన్నియుఁ, బొడి దప్పకుండఁ ♦ బంచి పెట్ట
వారు గొని నృపాల♦వరుఁ గాంచి సంప్రీతిఁ, జెందినార మనుచుఁ ♦ జెప్పిరంత.౪౩

---

[1] మహిషి = ఉత్తమ క్షత్రియ స్త్రీ. [2] వావాత = మధ్యమజాతి భార్య - వేశ్య. [3] పరివృత్తి = ఉపేక్షిత - కూడ స్త్రీ.

ఉ. జేన్నముఁ జూడ వచ్చిన ప్రజల్ గడునంతస మంద జాలువా
నన్ననిచేలము స్నణులు ♦ సాలులు స్వర్ణము లగ్గలంబుగా
నెన్నఁగ రానికోటులను ♦ నిచ్చెను, జేతికడెంబు లర్థి ని
చ్చె న్నిఱు వేదపాఱునకుఁ ♦ జేరి తనుం గొనియాడ నాతఁడున్. ౪౩౪

ఉ. ఈవుల నెల్లవారలను ♦ నీవిధి మిక్కిలి దన్ని భక్తి సం
భావనఁ జేరి కే ల్మొగిచి ♦ పజ్జన నిల్చినఁ జూచి యమ్మహా
పావను భూమిదేవత ల♦పారద యామతిఁ బెక్కురీతులన్
దీవన లిచ్చినం దరణి♦తేజుఁడు హృష్టమనోభిజాతుఁ డై. ౪౩౫

కం. అనితరధరణిపసులభం, బనుత్తమము[1] సర్వపాప♦హారము స్వర్గ్యం
బును సవముఁ దీర్చి యలరుచు, నినకులుఁ డాదటను బుశ్య♦శృంగుం బలికెన్.

కం. కులవర్ధను లగుతనయులు, గలుగఁ బ్రసాదింప నీవ ♦ కా కెవ్వరు దో
గ్ధ్యలు సన్ను ధరణి ధన్యునిఁ, జలుపఁగ దే యనినఁ బ్రాజ్ఞ ♦ సత్తముఁ డనియెన్.

దశరథుఁడు పుత్రకామేష్టిఁ జేయుట.

ఉ. అట్టుల యౌను గాక వసు♦ధాధిపచంద్రమ! కీర్తిపట్టు లౌ
పట్టులు నీకు నల్వొరొద♦నం గలవారు విపావ మేల? యం
చెట్టి యొకింత ధ్యానపరుఁ ♦ డై స్మృతిఁ దోఁపఁగ నీకుఁ బుత్రకుల్
పుట్ట నథర్వమంత్రములఁ ♦ బొల్పగు నిష్టి యొనర్పఁ జేసెదన్. ౪౩౭

ఆ. ఉత్తమంత్రవిధిని ♦ హుతనసాు వేల్చిన, సుతులు పుట్టఁ గలరు ♦ క్షితిప! యనిన
నామనోహరోక్తి ♦ లాలించి తుష్టుఁ డై, సవము నల్పు చున్న♦యవసరమున. ౪౩౮

తే. అటకు గంధర్వదేవసి♦ద్ధాదిసురులుఁ, బరమఋషులును దమ హవి♦ర్భాగములకు
వారిజాసనుతోడుత ♦ వచ్చుకతన, ధాతఁ గన్గొని దేవతా♦తి వచించె. ౪౪౦

దేవతలు రావణుఁడు పెట్టుసంకటములు బ్రహ్మతో విన్నవించుట.

చం. స్థిరనతిమద్విధేయ! భవ♦దీయదయాపరలబ్ధి రావణా
సురుఁడు నితాంతగర్వమున ♦ సూడు దలంచి యలంచె మమ్ము నె
ల్లరును, భుజాబలంబున వ♦లంతులు గా మెదిరించి గెల్వ, నీ
వరమును గారవించి పలు♦పాటులు సైఁచెదమయ్య దీనతన్. ౪౪౧

ఉ. ఆకులతన్ జగత్త్రయము ♦ హాయన రాయిడి పెట్టె దుష్టుఁ డై,
వ్యాకులతన్ మహేంద్రునిఁ బ్ర♦వాసిగఁ జేయఁగ నిశ్చగించె, న
స్తోకవరస్థయంబున వ♦సున్నతియశ్ధరామరాదులన్
గాకు పడంగఁ జేసెఁ, గొఱ♦గాముల కెయ్యది మేర చెప్పుమా. ౪౪౨

[1] అనుత్తమము = దీనికంటె నుత్తమమైనది లేదో యది యనుత్తమము.

చం.తపనుఁడు చంద్రుఁ డయ్యెను, స♦దాగతి వీవఁడు పజ్జనిచ్చ భం
గపడుసముద్రుఁడుఁ నకన♦కం బడి నిశ్చలుఁ డయ్యె నివ్వెఱఁ,
గృప యొకయింత లేక మముఁ ♦ గీడ్పడఁజేయుట నేమి చెప్పఁగా?
నుపము యొకంము లేదె పసుఁ ♦ డోటతోపోవ జగంబుఁ బ్రోనఁగన్? ౮౮౩

సీ. వేలుపు లిటు వేఁడ ♦ విధి మేలు మేల్ వాఁడు, ద్రుంగు నుపాయంబు♦దోఁచెవినుఁడు
దేనగంధర్వ్యై♦ తేయవిద్యాధర, ననుయక్షచేర♦పరుల చేత
వధ్యుండఁ గానట్టి♦చరము ని మ్మని కోర, నట్ల యూఁగావుత ♦ మంటిఁ దొల్లి
మానవులను నవ♦మానబుద్ధిని జేసి, పరిగణింపఁడు వాఁడు ♦ వరము వేళఁ
తే. గాన మనుజునిచే వాఁడు ♦ కాల మందుఁ, గాని పరులకు నధ్యుఁడు ♦ గాఁ డటన్న
నురలు మానులుఁ గెరలిరి ♦ యురుసమునను, నిట్లు వారలు రక్షకా♦పేక్షు లగుపు.

శ్రీవిష్ణుమూర్తి దేవతలకుఁ బ్రత్యక్షు మగుట

కం.ఈలోనన జాంబూనద, చేలుండు జగత్ప్రభుండు ♦ శ్రీకరశ్రేను రు
గ్దాలుండు శంఖచక్రగ, దా లలితుఁడు విష్ణుమూర్తి ♦ త్వర విచ్చేసెన్. ౮౮౫

కం.అరుదెంచి యావిరించను, దరిని సమాహితమనంబు♦న స్వీలసిల్లన్
నురలున్ వినతుల నుతులన్, హరిమన మలరించి యిట్లు ♦ లాడిరి భక్తిన్. ౮౮౬

నుగంధి. నిన్ను వేఁడు వార మయ్య ♦ నీరజాక్ష! మమ్ము నా
పన్నులం బ్రపన్నులం బ్ర♦పంచము న్దయామతిం
జెన్ను మీఱఁ గావవే; ప్ర♦సిద్ధుఁ డిద్ధకీర్తిసం
పన్నుఁడున్ వదాన్యుఁడుం ద♦పస్వితుల్య తేజుఁడున్. ౮౮౭

కం.కాకుత్థ్సవరుఁడు దనయుల, నై కడఁగెను భక్తి గ్రతువు ♦ గావింప నిలే
శాకూతము నెఱవేఱఁగ, శ్రీకర సదయాంతరంగ! ♦ చింతింపఁగదే. ౮౮౮

కం.కల రీతనికిని మువ్వురు, వెలఁదులు హ్రీ శ్రీని గీర్తిఁ ♦ బెంపునఁ బోలం
గలవారలు వారలకున్, నలువిధముల సుతుఁడ వగుము ♦ నటియింపఁగదే.౮౮౯

ఉ. ఆవరవర్ణనీత్రికము♦నందు నరాకృతిఁ బూని తోఁచి, మ
ద్భావుని లోకకంటకుని ♦ బాహువరద్రవిణస్రవృద్ధునిఁ
దేవసమాజదుర్దయునిఁ ♦ దీప్పము రావణు, సిద్ధసాధ్యలే
ఖావళి మానిసంఘములు ♦ నాతఁడు కాతియ పెట్టెడిఁ హారీ! ౮౯౦

విష్ణువుతోఁ దేవతలు తమసంకటంబుల విన్నవించుట.

సీ. మునికోటు లడవుల ♦ ముక్కుపట్టఁగ రాదు, దేవతల్ వాహ్యాళి ♦ దిరుగ రాదు
గంధర్వకోటులు ♦ గాన మెంచఁగ రాదు, యాయజూకులు[1] యాగ ♦ మసఁగ రాదు

[1] యాయజూకులు – ముద్రాశీలము.

తెఱగంటికన్నెలు ♦ తెరువులఁ జనరాదు, నందనం బనుపేర♦నంగరాదు
సురకోటులు హవిస్సు♦జోలి పల్కఁగరాదు, చెలువలు కైసేత ♦ సేయరాదు
తే. ఏ మటంచు వచింతు మో♦యిందిరేశ, మాయవస్థలు దాఁగంగ ♦ మఱువు లేదు
ఖలుని వధియించి సురపాళిఁ ♦ గావ నిన్ను, శరణుఁ జొచ్చినవార మో♦జగదధీశ.
కం.అరిమర్దన! నీవే కద, పరమగతివి మాకు నెల్ల♦వారికిఁ గానన్
సురశత్రుల దండింపఁగ, ధరణికి నీచనఁగ మదిని ♦ దలఁపుము దేవా. ౪౩౧

విష్ణుమూర్తి దేవతల కభయ మిచ్చుట.

చం.అడజడి వేల్పు లిట్లు చతు♦రాస్యుఁడు మున్నగ విన్నవింపఁగా,
నడలకుఁడీ సురల్, వెఱపు ♦ నందకుఁడీ మునివర్యు, లింక నేఁ
బుడమిఁ జెనంటి రక్కసులఁ ♦ బొల్పుఱఁ జేయుదు, మీకు నైనయీ
గొడవ దొలంగఁ జేసెదను ♦ గూర్చెద మే, లభయం బొసంగితిన్. ౪౩౩
కం.పుత్రులతో మంత్రులతో, బాత్రులతో వానిజాతి♦బాంధవతతితో
మిత్రులతో శకలీకృత,గాత్రునిఁ గావింతుఁ బంక్తి♦కంధరు సనిలోన్. ౪౩౪
కం.అదయుని మునిసురచరకరుఁ, బూచవి వధించెన రణాగ్ర♦మునఁ బృథివి పయిం
బదివేలవత్సరంబులుఁ, బదినూర్లేఁడులు వసింతుఁ ♦ బాలింతు ధరన్. ౪౩౫
చం.శరణముఁ జొచ్చి నట్టివస♦జ్రప్రభవాదుల కెల్ల నీగతిఁ
దరము దొలంగఁగా నభయ♦దాన మొసంగి యెసంగుచుక్తి నీ
ధరపయి నేరియందు నవ♦తారము నొందఁగ మానవాకృతిం
దర మగు నంచుఁ గొంతపడి ♦ దాఁ దలపోసి యనంశరంబునన్. ౪౩౬
కం పన్నగలాశాత్ముఁడు దుని,తాత్మకుఁ డానతజనావ♦నాసక్తుం డ
చ్చెన్మఁడు దనకు నయోధ్యా,నన్మఁడు[1] దశరథుఁడె తిరును ♦ జనకుఁడు గాఁగన్.
చం.అనుచుఁ జతుర్విధాకృతుల ♦ నావటఁ బూని జనింప నెంచినఁ
ఘనతరహృష్ట చిత్తు లయి ♦ కాలగళాదిసుతుల్ మధుద్విషుఁ
వినుతి యొనర్చి త్రుంపఁ గద♦వే సదయాత్మక! రావణాసురుఁ
మునిజననిగ్రహుఁ సురప♦మూహవిరావణు దుర్నివారణున్. ౪౩౮
కం.బలబంధుయుక్తివానిన,[2] పొలియించి నుకేంద్ర గుప్త♦మును గతదోషా
వలియుం జిరము స్వలోకము, వెలయఁగఁ జనుఁడెమ్ము మరల ♦ విగతజ్వరతన్.౪౩౯

దేవతలు విష్ణువును మానవావతార మెత్తఁ బ్రార్థించుట.

ఉ. చేయఁగఁ బ్రార్థనంబు సుర♦సిద్ధముఖామరు లెల్ల రిట్లు నా
రాయణుఁ డాదరంబు మెయి ♦ నాత్త నెఱింగియుఁ బల్కె నేమహో

[1] రామాయణకాలమున కయోధ్యకు సాకేతమనుపేరు లేదు గావున మూలమునందువలె నిందును సాకేతమనుపేరు గానరాదు. [2] వానిన ... వానినే. విభీషణాదుఁడు గాడనుట.

పాయముచే సురారులను ♦ బంచతఁ గూర్చెదఁ జెప్పుఁ డన్న వా
రాయమితౌజు మ్రొక్కుచు న♦రాకృతిఁ బూని పథింపు మాశరున్. ౪౬౦
ఉ. తేఁకువఁ బెక్కు లేఁడు లతి♦తీవ్రముగాఁ జతురాస్యుఁ గూర్చి పె
న్వీఁకఁ దపంబు సేయ విధి ♦ నెమ్మి దయం బొడచూప లోక మ
ష్టాఁకలు పెట్టఁ గోరి వివి♦ధాకృతిభూతములందు దేనికిఁ
లోఁకువ గామిఁ గోరె; మది♦లో గణియింపఁడు మానవాళులన్. ౪౬౧
కం. ఔ ననివర మజుఁ డిచ్చుట, దానవుఁడు మదించి లోక ♦ తరుణీతతికిఁ
మానముఁ బ్రాణము దీసెను, మానవుచేఁ గాని వాఁడు ♦ మడియఁడుగలనన్. ౪౬౨
చం. అనుచు వచింప నట్ల యగు ♦ నంచుఁ దిరోహితుఁ డయ్యె వెన్నుఁడుఁ;
జనపతి పుత్రులం బడయఁ ♦ జల్పుచు నుండఁగ నిష్టి, హవ్యవా
హను నడుమంతరంబున న♦యంబున నుద్భన మందె నిండుఁ దే
జన దిశ లెల్ల వెల్గఁగను ♦ జూపఱు నివ్వెరపాటు పొందఁగన్. ౪౬౩

దశరథునకుఁ బ్రాజాపత్యపురుషుఁడు పాయసం బిచ్చుట.

సీ. నీలరక్తం బైన♦చేలంబు నాఘ్రాసి, మోము దుందుభిరవం♦బును రహింప
ననుపారు కేసరి♦తనుజాతములఁ బోలు, వెండ్రుకల్ మీసలు ♦ వెలయుచుండ
శుభలక్షణంబులు ♦ శుభభూషణంబులు, శైలశృంగోన్నతి ♦ జానుమీఱి
సమదశార్దూలవి♦క్రమము సూర్యోపమా, కారంబు దీప్తాగ్ని ♦ కరణిఁ దేజ
తే. గలిగి భూరివీర్యంబును♦శ్లాఘ్యబలంబుఁ, దొఱసియద్భుతభూతంబు ♦ దోఁచియపుడు
దివ్యపాయసయుతము ప♦త్నిపలే బ్రియము, నైనపైడిపాత్రిక బూవు♦లందునమర.
శా. త్వన్నాథుం డిలకించి భూపవర! ప్రా♦జాపత్యమూర్తిం జుమీ
కాన న్వేచ్ఛితి నిన్న టన్నుఁ బ్రణతుల్ ♦ గావించి కేల్మోడ్చి దే
వా! నాకుం గరణీయ మెయ్యది యనం ♦ బల్కెఁ మహాశక్తి సం
తానం బీ వభిలాష చేసి క్రతుతం♦త్రం బిట్లు గావింపఁగన్. ౪౬౪
చం. ఎసఁగినసంతసంబున మ♦హీవర! దేవత లెల్లఁ బంపఁ బా
యస మిది దేవనిర్మితము ♦ నస్యదురాసదముం బ్రజాకరం
బసమ మనామయంబు శుభ♦మై కడుధన్యము నైనదాని నీ
కొనఁగఁగఁ దెచ్చితిం గొనుము ♦ యూర్జితపుణ్యచరిత్ర! దీనినిన్. ౪౬౫
కం. అనురూప లైనభార్యల, కును గరుణ నొసంగు మీవు ♦ గోరినమాడ్కిఁ
దనయులు జనియించెద రో, మనుజవరా! యనిన మోద♦మానుం డగుచున్. ౪౬౬
కం. సురదత్తముఁ గాంచనభా, స్వర మగు దేవాన్న పూర్ణ♦పాత్రము నృపుఁడఁ
శిరమునఁ గొని భూతమునకుఁ, బురుభక్తిఁ బ్రదక్షిణించెఁ ♦ బొగడుచు మ్రొక్కెఁ.

కం.నిఱువేదకుఁ బెన్నిధి చే,కుఱినగతిఁ బంతసిల్లె ♦ గొబ్బున భూతం
బుఱవుగ నదృశ్యముగ; న, త్తఱిఁ దఱి చగుకోర్కు లూర ♦ దశరథుపత్నుల్.

చం.ఎలమి వికాసభానురము♦ఖేందులుగా నవరోధనంబు భా
సిలె శరదిందుమండలరు♦చిప్రకరస్ఫుటపుష్ప రాభ మై,
తలఁగక భూపచంద్రుఁడును ♦ దారలయొద్దకు నేగి సమ్మదా
కులహృదయంబునం బలికెఁ ♦ గోసలరాజతనూజతోఁ దమిన్. ౪౭౦

దశరథుఁడు తనభార్యలకుఁ బాయసము బంచి యిచ్చుట

కం.దేవీ! పుత్రీయం బై, పావన మౌనమృతతుల్య♦పాయస మిది సం
భావింపుము సుతవతి వై, శ్రీ విలసిల్లెద వటంచుఁ ♦ జెలఁగిసగక్తిన్. ౪౭౧

ఉ. అంబుజహోత్తవంశ్యుఁడు న♦యజ్ఞుఁడు కోసలరాజపుత్రి క
ర్థంబు నొసంగెఁ బాయసముఁ ♦ దక్కినయర్ధమునఁ సుమిత్ర క
ర్థంబు నొసంగెఁ, గైకకును ♦ దక్కినయర్ధమునఁ సగంబు, శే
షంబు సుమిత్ర కిచ్చెఁ బతి ♦ స్వాంతమునం దలపోసి వెండియున్.[1] ౪౭౨

కం.సుతసంప్రాప్తికి ధరణీ,పతి యీగతిఁ బాయసంబుఁ ♦ బంచి యొసఁగినఁ
క్షితిధవపత్నులు కడుస,మ్మతిఁ గొనిరి నితాంత హృష్ట♦మానస లగుచున్. ౪౭౩

ఉ. వారలు పాయసంబుఁ జెలు♦వంబుగ నాని వహించి రంత దు
ర్వారహుతాశనాంబురుహ♦బాంధవతుల్యరుచిప్రదీప్తముల్,
వారక దేవతానికర♦భావుకకారణముల్, సురాంగనా
వారకశృంఖలాహరణ♦పాటవగర్భము లైనగర్భముల్. ౪౭౪

ఉ. ఆలలనాశిరోమణుల ♦ నర్మిలిఁ గాంచి సరోరుహాప్తజే
జోలలితుండు శాత్రవని♦షూదనదక్షుఁడు దీర్ఘకాలవాం
ఛాలులితుండు నిస్తులిత♦సమ్మదసారవికస్వరాత్ముఁ డై
చాలఁగఁ బొల్చె సిద్ధసుర♦సంచయపూజితజిష్ణువైఖరిన్. ౪౭౫

బ్రహ్మ దేవతలను వానరుల సృజింప నియమించుట.

ఉ. అక్కడ నిర్జరాళి హవి♦రంశములం గొని యేగుచోటఁ బె
న్నిక్కువ మీనిమిత్త మయి ♦ మాధవుఁ డుర్వి జనింప నెంచె, మీ
రుక్కునఁ గామరూపుల బ♦లోద్ధతులఁ గ్రహరాయుధోగ్ర లౌ
నెక్కటివీరులఁ హరికి ♦ నెంతయు బొనటగా సృజింపుఁడీ. ౪౭౬

ఉ. సూరులు నీతిమంతు లతి♦శూరులు వాయుసమానవేగదు
ర్వారులు విష్ణుసన్నిభప♦రాక్రము లాజి నజయ్యు లిద్ధమా

---

[1] కౌసల్యకు సగము. మిగిలిన సగములో సగము ($\frac{1}{4}$) సుమిత్రకు. మిగిలినదానిలో సగము ($\frac{1}{8}$) కైకకు. సగము ($\frac{1}{8}$) సుమిత్రకు.

యారతు లస్త్రశస్త్రనిపుణాత్ములు ధీరులు ఋక్షవానరా
కారులు దుష్టసామానబల♦గర్వితచిత్తులు నైనవారలన్. ౪౭౭

ఉ. కిన్నరకాంతలందుఁ, గపి♦కింపురుషాంగనలందు, యక్షవి
ద్యున్నిభగాత్రలందు సుర♦మోహలయం, దహిఋక్షభామలం,
దెన్నికగన్నరామలమె♦యిం గపివర్యులు పుట్టఁ జేయుఁడీ
క్రన్నన వాసు దైత్యవిస♦రంబులఁ ద్రుంపఁగ నేర్తు రాజిలోన్. ౪౭౮

తే. ఇంతకును మున్ను నా కాన♦లింత గలిగి,నంత జనియించె నొకజాంబ♦వంతుఁ డనఁగ
నంతకోపమవీరుఁ ఁ♦సంతయశుఁడు, వింత బలియుఁడు భల్లూక ♦ కాంతుఁడగుచు.

చం.అనుచు వచించి ధాతఁ చస ♦ నొ నని యందఱు సిద్ధసాధ్యయ
క్షనగముసీశకింపురుష♦చారణకిన్నరఖేచరావళుల్
వనచరభల్లవీరులను ♦ వారిగా సృజియింపఁ, గోనలఁ
వనములఁ బర్వతాగ్రముల ♦ వాఁకల వారు చరించి రుగ్రులై. ౪౮౦

వానరోత్పత్తివివరణము.

✓సీ. హరిహయునకు వాలి ♦ హరికి సుగ్రీవుండు, గురుమతి తారుండు ♦ గురున కపుడు
నరవాహనునకును ♦ వరగంధమాదనుం, డలవిశ్వకర్మకు ♦ నలుఁడు రోహి
తాశ్వనకును నీలుఁ ♦ డాశ్వినేయులకును, మైందద్వివిదులు న♦మందబలులు
నప్పతికి సుషేణుఁ ♦ డొప్పుగాఁ బర్జన్యు,నకు శరభుఁడు వాయు♦నకును నప్ర

ఆ. మేయబలుఁడు నైన♦తేయజవుండు వ,జ్రాయితాంగుఁ డాంజ♦నేయుఁ డనఁగ
నరగ జనన మంది ♦ నెరసిరి దశకంఠ,కంఠదశనరతు ల♦కుంఠగతులు. ౪౮౧

తే. మేరుమందరతుల్యులు ♦ వీరవరులు, కామరూపులు ప్రబలవి♦క్రాంతిరతులు
దృఢశరీరులు గోపుచ్ఛ♦ఋక్షకాన, నొకనులు పుట్టి రిటు లసం♦ఖ్యాకు లగుచు.

కం.ఏ దేవత కెయరూపమొ, యా దేవతపూవ మూని ♦ యవనీస్థలిపైఁ
బ్రాదుర్భావము నొందిరి, యాదృఢసత్త్వములతో వ♦నౌకర్గప్రవరుల్. ౪౮౩

సీ. ఋక్షీతతికిఁ గిన్న♦రీచయంబులకు గో,లాంగూలసతుల క♦భంగగతుల
దేవతాస్త్రీలకు ♦ దివ్యర్షితరుణుల, కహిమోహలకుఁ దార్క్ష్య♦మహిళలకును
సప్తర్షకింపురు♦షాంగనలకు నాగ,సిద్ధకాంతలకుఁ బ్ర♦సిద్ధబలుల
విద్యాధరాబలా♦వితతికి మానిన,రారోహాలకు యక్ష ♦ నారులకును

తే. సుతులఁగలిగింప నప్డు దే♦వతలు ధరణి, వారువారును శిలలును ♦ భూరుహములు
గోళ్లుఁ గోఱలు నాయుధ♦కోటులుగను, వివిధ శస్త్రాస్త్రవిదులయి ♦ వీఁక మీఱి.

ఉ. కొండలు పిండిగొట్ట, ద్రుమ♦కోటులఁ జెండఁగ నొక్కఁ బెట్ట, మా
ర్తండుని మ్రింగఁ, బట్టుకొని ♦ కాలము దట్ట నభోవనుల్, సము

దండత నగ్గిఁగల్పుఁ, బద♦తాడనమాత్రన యుర్వీఁ గూల్పు, నా
చండపరాక్రములో బలిసి ♦ త్రోతల మెల్లను నండి రయ్యెడన్. ౪౮౫
కం.పట్టుదురు మేఘముల నేఁ, గొట్టుదు రటవీప్రమత్త♦కుంజరతతులన్
దట్టుదురు నేలఁ బడ దివి, ముట్టినవిహగముల శౌర్య♦మున నాకీశుల్. ౪౮౬
ఉత్సాహము. కామరూపధారులుం బ్ర♦కాశమాన తేజులున్
ధీమతుల్ ప్రధాయుతుల్ సు♦ధీరతావిరాజితుల్
భీమవేగభూరిశౌర్య♦విక్రమేడ్యయూథపుల్
భూమిశతసహస్రశేతము ♦ పుట్టి క్రాలు చుండఁగన్. ౪౮౭
మత్తకోకిలము. అట్టిమర్కటయూథపాళుల♦యంచు మిక్కిలిమేటు లై
దిట్ట లై రవిపుత్రుఁ డాదిగఁ ♦ జేజరిల్లి యూహనా
థోట్టు లీప్లవగేంద్రులున్ జని♦యింపఁ జేసిరి ధీరతా
పట్టభద్రుల శౌర్యరుద్రుల ♦ స్వామికార్యవినిద్రులన్. ౪౮౮
కం.కొందఱు ఋషవశ్రేణముఁ, గొందఱు నానావిధాద్రి♦కూటచయములున్
గొందఱు కాంతారంబులు, మందిరములుగాఁ గ్రహించి ♦ మలయుచునుండన్.
ఉ. వానరకోటి నెల్లఁ బరి♦పాలన సేయుచు గోత్రసుభృ
త్సూనుఁడు సార్వభౌముఁ డయి, ♦ సూర్యజుఁడుక్ యువరాజుగా, హనూ
మానుఁడు నీలుఁడున్ నలుఁడు ♦ మంత్రులుగా, సమదారిభీకరుం
డైనుతిఁ గాంచె; గీశులు స♦యంబుగఁ గొల్చిరి వారి నన్యులన్. ౪౯౦
ఆ. వైనతేయబలులు ♦ ప్రభనవిశారదుల్, వివిధదేహచిహ్న♦వేషధరులు
వ్యాఘ్రసింహభుజగ♦భయదు లై నిండిరి, గానలందు విరివి ♦ కోనలందు. ౪౯౧
మనోహారిణి. జలధరబృందా♦చలకూటనిభుల్,బలమహవనంతుల్ ♦ ప్లవగప్రముఖుల్
వెలసిరి సీతా♦విభుసాహ్యముకై, బలకొని చక్రు♦స్థయదాకృతులన్.

శ్రీకౌసల్యాదేవి గర్భము ధరించుట.

చం.క్రతుపరిపూర్తి దేవతలు ♦ నైకొని పోవ హవిష్యభాగముల్
క్షితిపతి దీక్ష వీడి పురిఁ ♦ జేరి ప్రియాస్థసతీసమేతుఁ డై
హితతసమాగతాఖిలన♦రేశ్వరులం బరివారయుక్తులక్
వితతదుకూలహేమమణి♦బృందములం బరితుష్టచిత్తులన్. ౪౯3
ఆ. చలుప మౌనినాథు♦నెల వంది వా రెల్ల, నేగ ఋశ్యశృంగ♦ఋషివరుండు
వీడుకోలుగాంచి ♦ విచ్చేసె దనదార, మామఁ దోడుకొని స♦ముజసముగ. ౪౯౪
ఉ. అంతఱ నిట్లు వుచ్చి హృద♦యంబున వేడ్క దొలంక నెన్నఁ డే
గుదునొ కన్నులారఁ గసి♦గందుల నంచును వేచి లోన మి

న్నొందినకోరికల్ మదిని ♦ నువ్విళ్ళూరుచు నుండె భూపసం
క్రందనుఁ; డంతఁ గోసలధ♦రాపతిపుత్రికి నంతకంతకున్. ౪౯-౫

కం. *వటపత్రసన్ని భం బగు,కుటిలాలకయువరసీమ ♦ గురు వయి యిపుడుఁ
వటపత్రనిభమ యయ్యెను, వటపత్రశయానుఁ డుంట ♦ వారనిప్రీతిన్. ౪౯-౬

ఆ. *పాలవెల్లిలోనఁ ♦ బండి లోకంబులఁ, బాలనంబుసేయు♦బాలకునకుఁ
బా లొసంగునట్టి♦భాగ్యమ బ్బెనటంచు, నోలిను బ్బె సతివ♦యోధరములు. ౪౯-౭

కం. *బంధం బెక్కడ నెఱుఁగని, బంధురగుణయశుఁడు బుధుల♦బాధల మాన్పన్
సింధురగమనోదరని,ర్బంధంబున నుండె భక్త♦బాంధవుఁ డగుటన్. ౪౯-౮

శ్రీభగవదవతారఘట్టము.

కం. క్రతువు పరిపూర్తి యగుడుఁ, బుతుషట్కం బరుగఁ బదియు♦రెండవనెలలో
ఋతిఁ జైత్రశుద్ధనవమి న,దితితారను రవియు నడిమి♦దివిని వెలుంగన్. ౪౯-౯

కం. వరకర్కటలగ్నంబున, సురగురుఁ డుదయించుచుండ ♦ సోమునితోడన్
దరణిముఖ గ్రహపంచక, మరుదుగ స్వోచ్చస్థలంబు ♦ లందు వెలుంగన్. ౫౦౦

కం. కౌసల్య జగత్పతి శ్రీ,వాసునియర్ధాంశమూర్తి ♦ వరశుభచిహ్నన్
భాసురరఘుకులవర్ధను, వాసిఁ గనెన్ సర్వలోక♦వందితు రామున్. ౫౦౧

ఆ. అమితతేజుఁ డైన♦యాపుత్రకునిచేతఁ, గోసలేంద్రతనయ ♦ కొమరు,మీఁతె
నమరనాథుఁడైన♦యావజ్రపాణిచే, హవణు మీఱి వెలుఁగు♦నదితి యోలె. ౫౦౨

శా. సాక్షాద్విష్ణువు నందు నాలుగవయంశం బూని కైకేయికిన్
జక్షుల్గ్రీతికరుండు సర్వగుణరా♦జస్మూర్తి జన్మించె స
త్యాక్షీణాతిబలాఢ్యుఁ డొ్భరతుఁ, డొ♦య్యం విష్ణునర్ధాంశు లై
దక్షుల్ వీరులు పుట్టి రిర్వురు సుమి♦త్రాదేవిగర్భంబునన్.[1] ౫౦౩

కం. తనయు లశేషవిశేషర,ననిలయు లయి లక్ష్మణుండు ♦ శత్రుఘ్నుఁడు నాఁ
దనరినవార లకల్మష,వినయమతుల్ సుగుణరతులు ♦ విదితాస్త్రతుల్.

తే. పుష్యమున మీనరాశిని ♦ బుట్టె సుప్రసన్నమతి భరతుండును; ♦ సార్పభమునఁ
గర్కటకమున మధ్యాహ్న♦కాలమందుఁ, బుట్టిరి సుచిత్రతనయులు♦పుణ్యనిధులు.

కం. కాంతని బ్రోష్ఠపదోపము, లెంతయు ననురూపసుగుణ ♦ లీడ్యులు ధరణీ
కాంతున కిటు వే ర్వే ఱు,త్యంతమహామహులు కలిగి ♦ రాత్మజు లంతన్.

కం. పాడిరి గంధర్వులు తమి, నాడిరి యచ్చరలు మింట ♦ నమరు ల్గుము లై
కూడిరి పరమోత్సవమున, వీడిరి భయ మెదల విబుధ♦వీరుల్ నారుల్.

కం. కురిసెను బూవులవానలు, మొరసెను సురదుందుభులును ♦ ముస్తుర మగుచున్
బెరసెను బురి నుత్సవములు, నెరసెను సమ్మోదము ధారి♦ణీజనమందున్.

---

[1] సాక్షాద్విష్ణువు = రాముఁడు. రాముఁడు సగభాగము ($\frac{1}{2}$). భరతుఁడు పరక. లక్ష్మణుఁడు పా
తిక. శత్రుఘ్నుండు పరక. చూ. పుట ౫౧.

ఉ. ఆపురమందు నయ్యెడ మహామహా మద్భుతభంగిఁ బర్వఁ ద్రో
ద్రోవులు నయ్యెఁ బట్టనము, త్రోవల నన్నిట రాచబాటలన్
భూవతిదత్తగోనిచయ, భూరిధనగ్రహణేచ్ఛ విప్రులు
ద్వీపితతేజు లెల్ల జగతీతల మీనినయట్లు వచ్చుటన్. ౫౦౯

కం. నటనర్తకసంకుల మై, పటుగాయక గాననాద, సందిరవప్ర
స్ఫుట మై హర్షోత్కటమై, పుటభేదన మమరె హృదయ, పుట ముల్లసిలన్. ౫౧౦

తే. పదియు రెండవదినమునఁ, బార్థివుండు, పురుడు పాయంగఁ దనప్రియ, పుత్రకులకు
నామకరణమహంబు నొనర్చెఁ బ్రేమ, నిర్భరానందమగ్నుఁ డై, నివ్వటిలుచు.

తే. అనఘు జ్యేష్ఠునిరాముఁ డటంచుఁ గైక, తనయుభరతుఁడనుచుసుమిత్రా సుతులకు
సరవి లక్ష్మణశత్రుఘ్ను, సంజ్ఞ లమరఁ, బేరు లిడియె వసిష్ఠుండు, పెం పెటింగి.

కం. భూరమణుఁడు బ్రాహ్మణులకుఁ, బౌరులకు సమస్తజాన, పదులకు నపు డ
వ్వారిగ భోజనమిడి మణి, వారంబుల నిచ్చె విప్ర, వర్యుల కెల్లన్. ౫౧౩

శ్రీరాముని శైశవవర్ణనము.

కం. *కావు మనిగజము మొఱ లిడఁ, గావఁగ దక్షుండు దా నొకండే జగతిం
గావుటఁ బరు విడువేలుపు, ఖ్యాపరనుతుఁ డగుచుఁ గావు, కా వని యేడ్చెన్. ౫౧౪

ఉ. *లాలసమానసంబులఁ గలావతులున్ రమణీయడోలికా
పాలుల నుంచి యూజినర, పాలకుమారులఁ, గంకణధ్వనుల్
చాలము గాఁగ, రాగములు, తానము దప్పక పంచమధ్వనిన్
లాలి యటంచుఁ బాడిరి విలాసవికాసవిభాసమాన లై. ౫౧౫

ఉ. *నాయన నిద్రపోర, రఘునందన నిద్దుర పోర, యేలరా
పాయనియాటలం దవిలి, బంగరుకొండ మొగుడ్పవత్తులన్?
మాయురె యిట్టు లైనను శ్రమం బగురా, యని యెన్నఁ డేఁగనున్
మాయనియాదిదేవుఁ గని, ముగ్ధలు జోలలు వాడి రయ్యెడన్. ౫౧౬

కం. *జలములు దానము గాఁగను, గలకాలము వెలయువేల్పు, కంజాతాక్షుల్
జలముల బోర్కాడింపఁగ, వెలఁదులఁ గనుచుండు ముగ్ధ, విధమున నగుచున్.

తే. *జలములం గొని తనపాణి, జలజమునను, రక్షఁ ద్రిప్పను శ్రీరామ, రక్ష యనుచు
రామునకును త్రిలోకాభి, రామునకును, శ్రీమతీమణి గౌసల్య, ప్రేమమునను.

కం. *చెడుగులు దమప్రాణములం, బిడికిట నీరీతిఁ బట్టి, మిడికెడ రనఁగాఁ
బిడికిలి విడువక యుండెం, బుడుతఁడు గొన్నాళ్లు జనని, మోహము దీర్పన్. ౫౧౯

ఆ. *చూడ వచ్చినట్టి, చేడియల్ రామునిఁ, బొత్తిచేలములను, హత్తియెత్తి,
ముద్దు లంట నొత్తి, యెమ్మెగా నవ్వించి, తల్లిచేతి కిత్తు, రుల్ల మలర. ౫౨౦

కం. *ఆటలకై జగములజేం,జూటం బిడుగొనెడివేల్పు ♦ జలజాతులకే
ర్పాటుగ నాటలఁ బాటలఁ, బాటసమును జూపె శత్రు♦పాటనపరుఁ డై. ౫౬౧

శా. *దాయల్ దానును గూడి యాడునెడలన్ ♦ దన్ డాసి కౌసల్య యెం
తో యాసక్తిని రార డస్సితివిరా ♦ యో రామచంద్రా యటం
చీయోజం దనుఁ బి''వీఁ జన్నుమనఁగా ♦ నే తెంచి తాఁ ద్రావ కే
''ఊ''యన్మా యని వ్రేలఁ జూపు సనుజన్ ♦ హోయెట్టిసౌభాత్రమో! ౫౬౨

కం. *తనయయ్యెలప్రక్కన ల,క్ష్మణుయయ్యెల లేకయున్నఁ ♦ గనుమూయం డే
మిని నుల్లాసముఁ గానఁడు, జనసనీస్తన్యంబుఁ గ్రోలఁ ♦ జనఁ డే మైనన్. ౫౬౩

తే. *పాలు విడువని యాలేత♦ప్రాయ మంచ, ప్రతిదినమునొక్కఁ బరిణైన♦రాఘవుండు
సవతితల్లులయింట్లకుఁ ♦ జనక విడువఁ, డెత్తికొని పోవ సైఁగల ♦ నెలమిఁ జేయు.

ఉ. *కమ్మనినేతి మంటి, యెస♦కమ్మున గంధిజలంబు వోసి, ధూ
పమ్మున నార్చి, వెండ్రుకలఁ, ♦ బల్చనగా జడ యల్లి, తల్లి పొ
న్నెమ్ములు వెట్టి మోమునను ♦ జుక్కయుఁ, గన్నులఁ గాటు, కుంచి మో
దమ్మున ముద్దు వెట్టి పిన♦కమ్ములతోడులఁ బంపు నాడఁగన్. ౫౬౫

మ. *ఘలుఘు ల్లంచును మ్రోయ గజ్జెయలు బం♦గారందియల్, లీల ను
య్యాల లూఁగఁ విపుల్‌శోరపం దురుమణీ♦హారావళుల్, గుండలం
బులు ధాళధ్ధళ లాడఁ, గంకణరవం♦బుల్ మీఱఁగా, గంతులఁ
జెలఁగ నైవ్వచుచు నాడఁ బోవు దినముఁ ♦ శ్రీరామభద్రుం డొగిన్. ౫౬౬

రాజకుమారిగుణవర్ణనము.

కం. ఈలీల రాచకొమరులు, వాలాయము గారనమున ♦ నర్లిల్చుచు వి
ద్యాలంపటు లై నేర్చిరి, యోలిఁ సకలంబు మేలి♦యొజ్జలతోడఁ. ౫౬౮

కం. వారలలో జనకునకుఁ, శ్రీరాముఁడు ధ్వజనుకీర్తిఁ ♦ బ్రియుఁడయ్యెఁ గడుఁ
ధారణి భూతావళులకు, సారససంభవుఁడువోలె ♦ జనవినుతుం డై. ౫౬౯

ఉ. అందఱు సర్వవేదవిదు ♦ లందఱు శూరకులాగ్రగణ్యు, ల
య్యందఱు లోకభద్రతు, ♦ లందఱు జ్ఞానయుతుల్, దయాళు రా
యందఱు, సత్యసత్త్వగుణ ♦ లందఱు, సాధుమణుల్, మహాత్ము ల
య్యందఱు నుందరుల్, విబుధు ♦ లందఱు సర్వకళాప్రవీణతన్. ౫౭౦

ఉ. రాముఁడు, శీలసంపదభి♦రాముఁడు, బాహుపరాక్రమక్రమో
ద్దాముఁడు, నిర్వికల్పగుణ♦ధాముఁడు, భూజనతాపహృత్సుధా
ధాముఁడు, సాధుచిహ్నసుమ♦దాముఁడు, భాసిలె నీలనీరద
శ్యాముఁడు వారిలోనఁ దను♦చారిమ ధిక్కృతకామధాముఁడై. ౫౭౧

ఉ. ఏనుఁగుమీఁద నెక్కి, హయపృష్ఠమునందు, రథోపరిస్థితిన్,
బూనిక నిల్చి, కేల విలు ♦ పూని, కృపాణముఁ దాల్చి, శత్రు మే
దైన ధరించి, సంగరము♦నందుఁ జరింప వారింప శత్రులన్
మానధనుండు నేర్చె; నస♦మానసపర్యలఁ దేల్చుఁ దండ్రినిన్. ౫౩౧

ఉ. చిన్నతనాననుండియును ♦ జ్యేష్ఠుఁడు శ్రేష్ఠుఁడు లోకరామముఁ డా
నన్నకు, లక్ష్మివర్ధనుఁ డ♦నంతముఁ గూరుచు స్నేహభక్తిసం
పన్నుఁడు లక్ష్మణుండు వెలి♦ప్రాణము స్వీకము నౌశరీరముల్
కన్నను మిన్నయున్, సకల♦కార్యహితాచరణుం డజస్రమున్. ౫౩౨

కం.జనయిత్రియె మృష్టాన్నము, గొనివచ్చి యడెంతవేఁడు♦కొన ముట్టండున్
గనుమూయఁడు పురుషోత్తము, డనుఁగుంసమ్ముండు లక్ష్మణాఖ్యుఁడు లేమిన్. ౫౩౩

ఉ. రాముఁ డుదారవిక్రముఁ డ♦రణ్యముకై మృగయావినోదకే
లీమతి నశ్వ మెక్కి చన ♦ లీలమెయిం జను నీడవోలె ను
ద్దామజవాన లక్ష్మణుఁడు ♦ దారుణచాపశరాసిపాణి యై,
యేమఱి కెప్పుడుం దిరుగు ♦ నెంతయు భక్తినసప్రపూర్ణుఁ డై. ౫౩౪

తే.భరతునకునశ్లేలక్ష్మణా♦వరజుఁడెపుడుఁ, బ్రాణములకంకెఁబ్రియుఁడయి♦రాణదనరె
భరతునందును లక్ష్మణా♦వరజుఁ డెపుడుఁ, దరము లే నట్టిప్రేముడిఁ ♦ దాల్చియుండె.

కం.భ్రాతలఁ బరిచితనృపహిత,నీతుల హితకాలసముప♦నీతుల నగుణా
పేతుల సమస్తవిద్యా,పేతుల శ్రీయుతులఁ గీర్తి♦విదితుల నుతులన్. ౫౩౬

కం.శూరుల నిజతేజోజిత,సూరుల శాస్త్రాదికళల ♦ నూరుల మారా
కారులఁ బితృశుశ్రూషా,దారులఁ గని వాఁడు గలిత♦దారులఁ జేయన్. ౫౩౭

కం.గురులన్ సమస్తబాంధవ,వరులన్ హితపరుల మంత్రి♦వరులం గని భూ
వరుఁ డాలోచన దెల్పుఁడు, ధరణిం గల రెచట నెచటఁ ♦ దగురాకన్నెల్. ౫౩౮

విశ్వామిత్రుఁడు దశరథునిఁ జూడ వచ్చుట.

కం.అని యోజించుచు నుండఁగ, వినుతమహాతేజుఁ డైన♦విశ్వామిత్రుం
డును నృపదర్శనకాంక్షం, జనుదెంచి వచించె ద్వార♦సంరక్షకుతోన్. ౫౩౯

ఉ. చెచ్చెరఁ బోయి మీపతికిఁ ♦ జెప్పుము వచ్చినవాఁడు గాధిజుం
డిచ్చటి కంచు, నన్న విని ♦ హెచ్చినభీతిని వార లెల్లరున్
గ్రచ్చఱఁ బర్వువాఁటి, క్షితి♦కాంతుగృహంబు ససంభ్రమంబుగాఁ
జొచ్చి, ముసీంద్రరాక యజ♦నూనునకున్ వడి విన్నవించినన్. ౫౪౦

కం.ఆపల్కులు విని దశరథ,భూపతి సంభ్రాంతచిత్త♦మున సపురోధుం
డై వరమేష్ఠి నెదుర్కొను, నావవిధరుమాడ్కి డాయ ♦ నరిగి వ్రతీంద్రున్. ౫౪౧

మ. పరితుష్టాత్మునిఁ జేసి యర్ఘ్య మిడి సం♦భావించి యత్యంత మా
దర మొప్పార భజించి మోడ్చి నిజహా♦స్తవ్యంద్యము న్నిల్వ భూ
వరునర్ఘ్యంబు గ్రహించి మూని కుశల♦ప్రశ్నంబు గావించె నో
ధరణీశోత్తమ! సీకు సేమమ కదా ♦ దారాత్మజశ్రేణితోన్. ౫౮౭

మ. ధరణీశా! పురమందు నెల్లరకు మో♦దం బౌ నె? కోశంబులున్
బరిపూర్తి న్విలసిల్లు నే? జనపదా♦వాసుల్ సుఖం బుందురే?
వరమిత్రావళికిన్ శుభం బె? యతిథి♦వ్రాతంబుఁ బూజింతు వే?
జరగుంగా సురమానుషార్చనలు? శి♦క్షాయుక్తు లే శాత్రవుల్? ౫౮౩

కం. అని ప్రశ్నించినపదపడి, యనఘాత్ము నసిష్ఠు ముఖుల ♦ సరయూఁగఁ జేరం
జని కుశలం బడుగఁగ నా,మునులు పరస్పరము కుశల♦మును భాషింపన్. ౫౮౪

కం. అంద ఉమందానందపు,గందళములు దీఁగపాఱ ♦ త్రైవిభునిసభా
మందిరముఁ జొచ్చి యాసన,బృందంబుల నుండ మునికిఁ♦బృథ్వీశుఁడనెన్. ౫౮౫

దశరథుఁడు విశ్వామిత్రుని రాకకుఁ గారణ మడుగుట.

చం. తనయవిహీనుఁ డాశ్రమ♦దారలయందుఁ దనూజుఁ గంటఁ, బో
యిననిధు లబ్బుటన్, బహుశే♦షృష్టుల నిర్జలసీమలన్, సుధా
శనమున, నిర్భరాభ్యుదయ♦సంగతి, నెట్టిప్రమోద మబ్బు నో
మునివర! యట్టినిండుముప♦ముం గనితిన్ భవదాగమంబునన్. ౫౮౬

ఉ. నన్నుఁ గృతార్థుఁ జేయుతమి ♦ నాకడ కిట్టులు నచ్చు టయ్యెఁ గా
సన్నుతశీల! నాయెడఁ బ్ర♦సన్నుఁడ వై యెఱిఁగించి తేని వ్రే
మోన్నతి నీదుకామితము ♦ నొప్పుగ నే సమకూర్తు నెద్ది యే
మన్ననఁ జేసి తెల్పు బతి♦మాలెద వ్రాలెద నీపదద్వయిన్. ౫౮౭

కం. మహిఁ దొలుత రాజఋషి వై, మహితాత్ముఁడ వైతి నిస్స♦మానగురుతపో
మహిమను బ్రహ్మర్షివి మఱి, బహుధాపూజ్యుఁడవు నీవు♦పరమమునీంద్రా. ౫౮౮

ఉ. నీవు మహోత్త నాకడకు ♦ నేఁ డిటు వచ్చుటఁ జేసి జన్మ మే
పావన మయ్యె, నాబ్రదుకు ♦ పండెను నిప్పు డె సార్థకంబు నై,
కేవలపూనిమాత్రుఁడవె ♦ కీర్తితశీల! మహానుభావ! నా
వైనముకీఁతి వచ్చితి వు♦దారమహోభ్యుదయంబు నా కగున్. ౫౮౯

ఉ. పాత్రుఁడ వీవు నాయసము♦భాగ్యముసం జనుదెంచితయ్య వై
ధాత్రిసమాన! పావనము ♦ తద్దయు నద్భుత మయ్యె రాక, సు
క్షేత్రనివాసభాగ్య మిటు ♦ చేకుఱెఁ ద్వచ్ఛుభదర్శనంబునన్,
పాత్రుఁడ నేని మీదయకుఁ ♦ బల్కఁగఁ దే భవదీప్సితార్థమున్. ౫౯౦

ఉ. చేయునొ చేయఁ డో యితఁడు ♦ చెప్పదునా వలదా యటంచు గా
ధేయ! విచారముక్ విడుము ♦ దేవుఁడ వీ విల నాదుపాలికిక్,
జేయుదు నెద్ది యేనియు న♦శేషవిశేషశుభంబుఁ గూర్ప న
త్యాయతరక్తి వచ్చితివి ♦ ధర్మ మనుత్తమభంగి వర్ధిలెన్. ౫౫౧

విశ్వామిత్రుఁడు దశరథునకుఁ దనరాకకుఁ గారణముఁ జెప్పుట

చం.అనిన వికాసభాసురము♦ఖాంబుజుఁ డై గరు రొప్ప మౌని యో
జనవర! రాఘువాన్వయము ♦ శస్తము గాఁ జగంబులందుఁ దా
నొనరు ఋతోక్తికిక్ వితర♦ణోన్నతికిక్; భవదీయపూర్వులక్
వినుమఱిపించినాఁడవు ప♦విత్రచరిత్ర దయాసమృద్ధిమై. ౫౫౨

కం.కులము సవిత్రన్వయ మఁట, కులగురుఁడు వసిష్ఠుఁ డంట ♦ గుణము లమేయం
బులు నఁట తదుచితభంగిని, బలికితి విది నీకు నుచిత♦వర్ధతి గాదే. ౫౫౩

ఉ. వేఁడిన నిత్తు నంటి పృథి♦వీవరచంద్రమ! యెద్ది యేనియుక్,
వేఁడెద నామనోగతము ♦ వేగమ దానిని సంఘటించి యే
నాఁడును బొంకఁ డంచును ఘ♦నప్రథఁ గాంచుము లోకపాళులం,
బోఁడిమి నాచరిత్రమును ♦ బొల్పుగఁ దెల్పెద విన్ము సమ్మతిన్. ౫౫౪

ఉ. తీరుప జన్న మొం డిపుడు ♦ దీక్షనహించితి, నంతరాయముక్
గూరుప రాఁకసవ్వయము♦నూల్కొని యుండెడుఁ తోఁడ! వార లె
వ్వారల నన్ క సుబాహుఁడును ♦ వానికి నన్నయుఁ గామరూపులుక్
గ్రూరులు నక్షనంతులు న♦కుంఠబలుల్ గృతహస్తు లిర్వురున్. ౫౫౫

కం.నెత్తురుఁ బ్రేవులు నెఱచియు, మొత్తంబులుగాఁగఁ గురిసి ♦ మొగి వేదిపయిక్
మొత్తి సదస్యుల మునులన్, మిత్తిని గూర్చెదరు మేము ♦ మిడుకుచు నుండన్. ౫౫౬

కం.ఆయసురులు విఘ్నం బటు, చేయుఁగ నుత్సాహ మెడలి ♦ చేష్టడి గాసిక్
నాయాశ్రమదేశంబును, బాయుచు నినుఁ గనఁగ నిట్లు ♦ వచ్చినవాఁడన్. ౫౫౭

కం.పాపాత్ముల దైత్యులపన, శాపంబున మాపి యమునిఁ♦సదనంబునకున్
వే పుచ్చ వారి నాకుం, గోపింపంగరాదు దీక్షఁ ♦ గొనుసమయమునన్. ౫౫౮

విశ్వామిత్రుఁడు శ్రీరాముని దనతోడఁ బంపుమని దశరథు నడుగుట.

తే. ముంగురులు వ్రేలుముద్దు నె♦మ్మొగమువాని, గమ్రతర మైనపిల్లకూ♦కటులవాని
రాము బలధాము నీదుగా♦రాముసుతుని, సత్యవిక్రము నీఁగ దే♦త్తొతలేంద్ర ౫౫౯

శా.నాచే రక్షితుఁ డై భవత్సుతుఁడు వి♦న్నాణంబు మైఁ ద్రుంచు మా
రీచాద్యాశరకోటి దివ్యనిజని♦ర్మిక్తప్రతాపోన్నతిక్

నీచుల్ వారలు వారి రాముఁ డొకఁ డే ♦ నేర్చున్ వధింపంగ, నా
లోచింపం బని లేదు రక్షకును జా ♦ లుం బంపుమా రామునిన్. ౫౬౦
కం.నా కీకార్యము సేయ న,నేకశుభంబులును గూర్చు ♦ నీసుతునకు న
స్తోకయశోభాసురుఁ డై, లోకంబుల నెగడు మనుజ ♦ లోకాధ్యక్షా. ౫౬౧
కం.బలగర్వితు లయ్యును బౌ,పులు గావునఁ గాలపాశ ♦ములకు న్వశు లై
కలన మని రాము నెదుట, నిలువంగా లేరు నిజము ♦ నిజము నృపాలా. ౫౬౨
కం.చాలం డని కలనికిఁ, బసిబాలుం డని, విడువు పుత్రు ♦పై మోహంబున్
జాలరు బ్రతుకఁగ నీసుతు, మ్రొగ్గల సురాహితులు శపథ ♦ము న్వచియింతున్.౫౬౩
తే. ఏ నెఱుంగుదు రాజేంద్ర ♦ యీమహాత్ము, రాము సత్యపరాక్రమోద్దాముఁడఖి ప్ర
సిద్ధతేజోధికుండు వ ♦సిష్ఠమునియు, నీతపస్సిద్ధు లెల్లరు ♦ నెఱుఁగువా ర. ౫౬౪
తే. వసుధ స్థిరముగ ధర్మలా ♦భంబు మఱియు, లలితకీర్తియు నొందఁగ ♦ వలతు వేని
రాముఁ బంపుము నాతోడ ♦ రాజచంద్ర, లేనిపోనికుశంకలు ♦ మానవయ్య ౫౬౫
తే. నిను వసిష్ఠుఁడు మొదఁ లైన ♦నీదుమంత్రి,నరులు సమ్మతి నీసుతుఁ ♦ బంపు నునిర
యేని పంపుము నాతోడ ♦ నిష్టముగను, రమ్యగుణభద్రు వేగమ ♦ రామభద్రు.
కం.దశరాత్రంబగు యజ్ఞము, దశరథ! రక్షింపవలయు ♦ దైత్యానలికిన్
వశపడ కుండఁగ దీక్షిం,చి దశ నతికాలంబుగాక ♦ తనయుని నిమ్మా. ౫౬౭
కం.శామిత్రావనమిష వి,శ్వామిత్రుల దైత్యపతుల ♦ హరియింపఁగ వి
శ్వామిత్రుఁడు మిత్రాన్వయు, రాముని నిటు పంప వేఁడి ♦ రాజితఫణితిన్. ౫౬౮
ఉ. ఊరక కూరుచుండిన నృ ♦పోత్తముఁ డామునినర్యుఁ డన్న వ్యా
హారము లాలకించి హృద ♦యప్రవిదారణదక్షదుర్వ్యథాఽ
పారమహాంబుధి న్మునిఁగి ♦ వారనిశోకమునం దపించుచున్
ధారణి వ్రాలె శస్త్రనిహ ♦తం బయికూలు ద్రుమంబుచాడ్పునన్. ౫౬౯

శ్రీరాముని బంపఁజాలక దశరథుఁడు పరితపించుట.

కం.ఒక్కముహూర్తం బీగతిఁ, ద్రెక్కొనుమూర్ఛకును జిక్కి ♦ ధృతిగొని సుతుపై
మక్కువచే నివ్విధమున, నక్కుశికతనూజుతోడ ♦ నవనిపుఁ డనియెన్. ౫౭౦
కం.మారాముఁడు బాలక్రీ,డారాముం డూనషోడ ♦శాబ్దుం[1] డీయం
భోరుహనేత్రుఁడు నిశిసం,చారులతో రణము సేయ ♦ శక్తుం డగు నే. ౫౭౧
సీ. కలదు నా కొక్కయ ♦క్షౌహిణీసేన పూ,ర్ణంబుగ దానిఁ దూ ♦ర్ణంబ తోడు
కొనుచు నే వచ్చెదఁ ♦ గ్రూరశస్త్రాస్త్రకో,విదులు నాభృత్యులు ♦ వీరవరులు

[1]ఊనషోడశాబ్దుఁడు = పదునాఱు సంవత్సరములకు లోపడినవాఁడు. ౧౬ ఏండ్లకుగాని బాల్యము పోదు. యుద్ధయోగ్యవశ రాదు. ఇప్పటి రాముని వయస్సు ౧౨ ఏండ్లు.

దైత్యులతోడ యుద్ధం బొనరింపఁగ, శక్తిమంతులు నతిసాహసికులు
నే ధనుష్పాణి నై ♦ నిఖలయోధులతోడఁ, గాచెద యజ్ఞంబుఁ ♦ గడిమి మెఱసి
తే. ప్రాణములు మేనిఁ బాయని♦యంతదనుక,రాక్షసులతోడఁ బోరుచుఁ♦ద్రాణమేది
సవనరక్షణమును నేను ♦ జలుపువాఁడ, నమ్ము నామాట యోమునీ♦నాథచంద్ర.
కం. బాలుని నవిదితవరశర,జాలు బలాబలవిమూఢు ♦ సమరమునేర్పుల్
చాలనిఁ బీరకపోలు ను,శీలునిఁ గొనిపోవ నీకుఁ ♦ జెల్లు నె చెపుమా. ౫౨౩
కం. క్రించులనుఁ దృఢపరిచిత,వంచనులఁ రాక్షసులను ♦ వధియింపఁగ లేఁ
జుంచుం గలబాలుఁడు వాఁ, డంచితగతి నెట్లు శక్తుఁ ♦ డగును మహాత్మా. ౫౨౪
తే. *పండుకొనలేఁడుతోడు నొ♦క్కఁడు లేక, చీఁకటినినొంటిసనుమన్నఁ♦జికిలుఁజికిలు
నట్టినాపట్టి యడవుల ♦ గుట్టలందు, నెట్టులు చరించునాకడు ♦ పెట్టులోర్చు. ౫౨౫
తే. *పండుకొనఁ దల్లి కేలిడి ♦ దిండుగాఁగ, మీఁద నొండొక చెయిఁవైచి ♦ మేలికతలు
చెప్పనూఁగొట్టుచును గను♦టెప్పమాయు, కూనముండ్లనుఱాలను♦గూర్కు నెట్లు.
తే. *గిల్లినను బాలు బుగ్గలఁ ♦ జిల్లు మనును, దీర నుచ్చియు నాఱని♦తీఁగచాటు
పిండె యతఁ డేడ నడవులఁ ♦ గందమూల,ములను దినివారితోఁ బోరుసలుపుఁడేడ.
కం. రాముని నెడఁబాసియు నే, నీమహి జీవింపఁగలనె ♦ తృటియొకఁ డైనన్
రామునిఁగొనిపోవకుమీ, యోమునివర! నీదుచరణ♦యుగము భజింతున్. ౫౨౭
కం. రామునిఁ దప్పక తోడ్కొ,ని,పో మదిలోఁ దలఁతు వేని ♦ పురుతరసేనా
స్తోమముతో నాతనిబడి, నోమునివర నేను వత్తు ♦ నాసఁగుమ యాజ్ఞన్. ౫౨౮
కం. పొడమిన దాదిగ నేఁడులు, నడచెను నార్వదులవేలు ♦ నా, కతిదుఃఖం
పడి కొడుకును శ్రీరామునిఁ, బడసితి మ మ్మెడలఁబాపఁ ♦ బాడియె నీకున్. ౫౨౯
కం. నలువురు పుత్త్రులు నాకుం, గల రైనం బెద్దవాఁడు ♦ కడుధర్మపరుం
డలరామచంద్రుమీఁదన, నిలుపుదుఁ బ్రాణంబుఁ బంప ♦ నేర్తు నె వానిన్.

దశరథుఁడు విశ్వామిత్రుని యజ్ఞవిఘ్నము కరు లగు
రాక్షసులవృత్తాంత మడుగుట.

ఉ. ఎవ్వనిపుత్త్ర లాయనురు? లెవ్వనిపంపున వచ్చువారు? వా
రెవ్విధిఁ బోరువారు? బల ♦ మెంత? ప్రమాణము లెంత? వారిపే
ర్లెవ్వియొ? నాయకుం డెవఁడొ? యేగతి మా యొనరింపఁగాఁ దగున్
జివ్వను రాముఁ డైన మఱి ♦ సేనలతోడుత నేన యేనియున్? ౫౩౨
కం. అన విని దశరథుఁ గనుఁగొని, మునివరుఁ డి ట్లనియె రాజ♦ముఖ్యా వినవే
ధనదునితమ్ముఁ బులస్త్యుని,మనుమని విశ్రవనుసుతుని ♦ మహి రావణునిన్. ౫౩౩
కం. లోకేశదత్తవరుఁ డ,స్తోకబలపరాక్రముండు ♦ దోషాచరసే
నాకాండపరివృతుం డై, లోకంబుల నెల్ల నతఁడు ♦ లొగ్గడి పెట్టున్. ౫౩౪

ఉ. ఆతఁడు డానుగా నరిగి ♦ యజ్ఞవిధూతము సేయఁ డైన దు
ర్నీతిపరుండు గానఁ దన♦నెయ్యుర భృత్యులఁ బంపు దానికై
యాతనియాజ్ఞ మేరగ మ♦హాబలు లిద్దఱు తాటకాశ్మనం
జాతులు వచ్చి యధ్వరము ♦ సాగఁగ నీ రొకయింత యేనియున్. ౫౮౫

దశరథుఁడు శ్రీరాములను బంప నిరాకరించుట.

చం. అని వచియింపఁగా విని ధ♦రాధిపుఁ డెంతయు భీతచిత్తుఁ డై
యనఘు! వశంబె నా కయిన ♦ నాదురితాత్మని మ్రోల సంగరా
వని నిలువంగ, నాపయిఁ గృ♦పాగరిమంబును జూపవయ్య, నా
తనయుని మన్పనయ్య, మతి ♦ దైవము నీవ కదయ్య నా కిటన్. ౫౮౬

కం. నాపాలిగురువ వంచును, నీపాలం బడినవాఁడ ♦ నిర్భాగ్యుఁడ నా
కీపుత్రభిక్ష నిమ్మా, యీపాపనిఁ బంపఁ జాల ♦ నయ్య మునీంద్రా. ౫౮౭

కం. సురకిన్నర యక్షులు కిం,పురుషులు గంధర్వులైనఁ ♦ బోరఁగ లే రే
దురమున రావణుతోడను, దర మే మనుజులకు వాని♦ధాటి సహింపన్. ౫౮౮

సీ. ఆతండు వీరభ♦ర్వాపహుం డౌటను, నబలుండ నబలుండ ♦ నయ్యుఁ గాని
కొమరులతోడుతఁ ♦ గూడి యైనను గాని, యెదిరింపఁ జాల నా♦యింద్రువైరి
నుందోపనుందుల♦సుతులు సామాన్యులే, యంతకప్రతిము ల♦శ్యంతబలులు
కలనిలో వారు ము♦క్కాఁకలఁ దీరిన, వారు నాకొమరుండు ♦ బొలుఁ డౌట
తే. నకృతహస్తుండు నౌట నే ♦ నంపఁ జాల, వారిలో నొక్కరునితోడఁ ♦ బొరుషమున
నఖులతోఁ గూడి సమరంబు♦సలుపువాఁడఁ, గాకయనుచును స్నేహప♦ర్యాకులోక్తి.

విశ్వామిత్రుఁడు దశరథునైఁ గోపించుట.

కం. జనపతి యిటు వదరిన నా,మునిపతి యాహుతుల యజ్ఞ♦మున వహ్ని యనఁ
గనుఁగవ నిప్పుక లురలఁగ, మనమున రోషంబు గదుర ♦ పటపటలాడెన్. ౫౯౦

మ. *వికటభ్రూకుటిదుర్నిరీక్షుఁ డయి పృ♦థ్వీమండలం బెల్ల నే
చి కటాక్షోగ్రహుతాశనార్చులను భ♦స్మీభూతముం జేయుపో
లిక దీపింప యుగాంతరుష్టతర కా♦లీనాథుభంగిన్ సభన్
బ్రకటాటోపతఁ బూని మౌనివిభుఁ డ♦గ్రక్రోధ సంరంభియై. ౫౯౧

ఉ. *ఎండినకాష్ఠదండముల ♦ నేర్చి మహోగ్రత మండుమంటలో
దండిగ నేయ్ పోసినను ♦ ధగ్గని రేఁగు హుతాశునట్లు దా
మండి ప్రచండకోపమున ♦ మానవనాథునిఁ జూచి దేపతా
మండలిగుండె ఝల్లన ♦ మాతల మెల్ల వడంక నిట్లనున్. ౫౯౨

శా.*ఓరీ రాఘవసత్కులాపశవద! లేఁగోవుత్రు లెవ్వారికిఁ?
గారామారఁగ నీ వొకండవె ధరం ♦ గన్గొంటివే నేటి? కీ
వారిం గూర్చెద నాదుకోర్కి యని ము ♦ న్న ట్లాడి యిప్డి ట్లహం
కారం బొత్తఁగ నీను బొమ్మనెద వా ♦ కానీ క్రియల్ నిల్చునే. ౪౯౩

కం.*నిను మూర్ఖు విషయలోలుని, నసృతపరుఁ శపని మూఢు ♦ నవనీపతిగాఁ
గను రాముజనకుఁ జేసిన, వనజాసను వలయుఁ బట్టి♦పాలార్పంగన్. ౪౯౪

కం.*చంద్రమతీశ్వరు ఘనని, స్తంద్రబుతత్వ మ్మెఱింగి ♦ తద్వంశ్యుఁడ వఁ
సాంద్రాభిలాష భూవర,చంద్రా! నిను వేఁడినాఁడ ♦ ఱుమియింపఁ దగున్. ౪౯౫

ఆ. పలికి బొంక నీకుఁ ♦ బొడియు యగు నేని, వచ్చినట్ల పోవు♦వాఁడ రాజ!
సౌఖ్యపడఁగదయ్య ♦ సకలబాంధవులతో, నసృతవాది వగుచు ♦ ననుచుఁ గినుక.

తే.కటము లదరఁగఁ జూపఱు♦కంప మందఁ,గన్నుఁగవ నిప్పుకలు రాల♦ గ్రాలుగాధి
సంభవునిఁ జూచి దేవతల్ ♦ సంభ్రమింపఁ, దత్తఱిం చెడిధారిణీ♦ధవునిఁ గాంచి ౪౯౭

వసిష్ఠుఁడు దశరథునకు శ్రీరామునిఁ బంప బోధించుట.

చం.పలికె వసిష్ఠుఁ డి ట్లనుచుఁ ♦ భార్థివ సత్తమ! యేది కోరినఁ
జలిపెద నంచుఁ బల్కితివి ♦ న్యాయ్యమె యాడినమాటఁ దప్పఁగా,
నలఘుకకుత్థ్సనన్వయము♦నందు జనించి వహించి సువ్రతా
కలనము ధర్మమూర్తి వనఁ ♦ గ్రాలిననీవును బొంకఁ జెల్లు నే. ౪౯౮

కం.మతియుతుఁడవు ధృతిరతుఁడవు, వ్రతహితుఁడవు విమలకీర్తి♦పరుఁడవు త్రిజగ
న్నుతధర్మిష్ఠుఁడ వయి యీ,గతిధర్మము దప్పి నాఁడఁ ♦ గార్యం బగు నే. ౪౯౯

కం.జగముల నన్నిట దశరథ,జగతీపతి పరమధర్మ♦చరితుం డనుచుఁ
బొగడితఁ గనియు స్వధర్మము, దగునే విడునంగ నీకు ♦ ధర్మైకరతా. ౫౦౦

సీ. చెప్పు మెయ్యది యైనఁ ♦ జేసెద నంటివి, చేయ కుండఁగ నిప్డు ♦ చెల్లునయ్యె?
చేసెద ననిమున్ను ♦ చెప్పి చేయకయున్న, వచ్చు నిష్టాపూర్త♦వధఫలంబు
గావున శ్రీరాముఁ ♦ గాశికి వెంబడిఁ, బంపుటయే నీకుఁ ♦ బరమశుభము
కలితాస్త్రుఁ డైన న♦కలితాస్త్రుఁడైనను, నగ్నిరక్షించు ది♦వ్యామృతంబు

తే. నట్లు గాధిజరక్షితుం ♦ డైనరాము,భద్రుఁ జెనకంగ లే రెట్టి♦ప్రబలదైత్య
వీరు లైనను వెఱవకు ♦ వేగపంపు, మానిమాత్రుండె కౌశిక♦మానివరుఁడు. ౫౦౧

ఉ. ఆకృతి గొన్నధర్మము, ప♦రాక్రమవంతులలోన మేటి, మే
ధాకలితుండు, సువ్రతని♦ధానము, లోకమునం జరాచరా
నీక మెఱుంగఁజాలని యు♦నేకమహాస్త్రము లీతపస్వికిం
బ్రాకటలీల పళ్యె మయి ♦ రాజలు చుండు, సతుల్యుఁ డన్నిటఁ. ౫౦.

కం.సురకిన్నరకింపురుషా,సురగంధర్వాహిగరుడ♦శూరుల కైనఁ
బరికించి తెలియరానివి, పరమాస్త్రచయంబు లితని♦వశమునఁ గ్రాలున్. ౬౦౩

సీ.మున్ను భృశాశ్వనా♦ముఁడు ప్రజాపతి యొక్క,రుండు చెలంగుధీ♦రుండు దక్ష
సుతల జయాఖ్యను ♦ నుప్రభాఖ్యను బెండ్లి,యయ్యె నిర్వుర జయ♦యందుఁ గాంచెఁ
గామరూపులను వి♦క్రమవంతులను నేను,వదులపుత్రకుల; సు♦ప్రభయుఁ గాంచె
నందఱసుతుల సం♦హారాభిధానుల, దుర్ధర్షబలుల ని♦స్తులితశక్తి

తే. పరుల నస్త్రంబు లైరయ్య ♦ వార లెల్ల, వాని నన్నిటి నిజతపో♦బలముకలిమిఁ
బొందె నితఁడుభృశాశ్వచే♦బుడమినేలు,సమయమునయందనీకేల♦సందియంబు.

కం.అవి యేటికి నెన్నెన్ని యొ, నవనవముగ సృష్టిసేయు♦నైపుణి గలఁ డీ
భవనిభుఁ డాతని వెంబడి, నవనీశ్వర! పంపవయ్య ♦ యాత్మజ రామున్. ౬౦౫

కం.తలఁపకు తనకార్యంబును, జలుపుకొనఁగ లేక రామ♦చంద్రుని వేఁడన్
దలకొనె నని; నీసుతునకుఁ, గలిగింపఁగఁ గోరి వచ్చెఁ ♦ గల్యాణంబుల్. ౬౦౬

కం.అనుచు వసిష్ఠుఁడు పల్కిన, విని ప్రముదితచిత్తుఁ డగుచు ♦ విపులాపతియున్
మునివెంటఁ బంపఁగా రా,ముని లక్ష్మణసహితుఁ బిలువఁ ♦ బూర్ణమనమునన్.

దశరథుఁడు రామలక్ష్మణులను విశ్వామిత్రు వెంట నంపుట.

ఉ. వారలు సమ్మదం బెదల ♦ వర్ధిల వచ్చినఁ దల్లిదండ్రు ల
వ్వారికిఁ బ్రీతి మున్నుగను ♦ స్వస్త్యయనం బొనరింప బాలుర
జ్జేరి పురోహితుండు హిత♦నిష్ఠిత బుద్ధిని మంగళోక్తులన్
గారవమార మంత్రితులు♦గా నొనరించినయంతఁ దండ్రియున్. ౬౦౮

తే. చిన్నికొమరునిఁ దనపజ్జ♦చేరఁదీసి, శిరము మూర్కొని మీఁదను ♦ జేయి వైచి
యంతరాత్మమహాప్రీతి♦నలరుచుండ, నబ్జజసమానుఁడగు ముని ♦ కప్పగించె.౬౦౯

ఉ. మందము మంద మై సురభి♦మారుత మల్లన నీరజంబుగాఁ
బొందుగ వీచె స్పర్శసుఖ♦ముఁ ఘటియించుచు, దేవదుందుభుల్
క్రందుగ మ్రోసె,రాలె సుమ♦రాసులవర్షము, కోసలాత్మజా
నందనుఁ డిట్టు లాకుశిక♦నందను వెంబడిఁ బోవఁ బూనినన్. ౬౧౦

కం.రయమునను శంఖదుందుభి, చయములనిస్వనము లెసఁగె ♦ సంకులముగ న
ష్టయగతి మునిపతి వెంటను, బయనం బై వేడ్క రామ♦భద్రుఁడు వోవన్. ౬౧౧

సీ. ముందు విశ్వామిత్ర♦ముని యేగఁగఁ బిఱుంద, డాకేలఁ జాపంబు ♦ డాక మెఱయ
ముద్దుజల్పంబులు[1] ♦ మోదంబు నింపఁగ, ననుఁగుఁదమ్ముఁడు వెంట ♦ నంటి రాఁగ

[1]ఇప్పటికి రామునివయస్సు ౧౨ సంవత్సరములు.

రామభద్రుం డేగెఁ ♦ గ్రాలభూషణములు, దశదిశల్ వెలుఁగంగఁ ♦ దనదుద్యుతిని
బురమునఁ గల్గిన♦పుష్పములు మగునలు, మూఁగ లై యందంక ♦ మూఁగి చూడఁ
తే. బూలు గొని పూవుఁబోడులు ♦ లీలఁ జల్లఁ, మంగళరవంబు దెసలను ♦ క్రిందగిరివ
దల్లు లందఱుఁ గిటికీలఁ ♦ దటిసి నిల్చి, చొక్క కనుమెరుదూరంబు ♦ నిక్కి చూడ.

సీ. తరకసంబులజగఁ ♦ దనరుమూఁపులవారిఁ, గెంగేల ధనువులు ♦ గెరలువారి
ముత్తలపాముల♦మురువుఁ జూపెడువారి, నంగుళిత్రాణంబు ♦ లమరువారి
దశదిశల్ వెలిఁగించు♦తనురుచు ల్గలవారి, మెయినిండ సొమ్ములు ♦ మెఱయువారి
సౌందర్యమున జిత♦జలజేషు లగువారి, ఖడ్గముల్ గలనడి♦కట్టువారి
తే. విధిని వెన్నంటునశ్వల♦విధమువారి, శిబుని వెనుకొనుకొమరుల ♦ చెలువువారి
మహితగుణులనురామల♦త్కుణులఁదోడు, గొనుచుఁజనియెనుగౌశిక♦మునివరుండు.

విశ్వామిత్రుఁడు రాముసకు బలాతిబల లనువిద్యల నిచ్చుట.

మ. అరుగఁగా నిటు నార్ధయోజనము ధ్యా♦తాత్మస్వరూపాధ్యుఁడుఁ
సరయూదక్షిణతీరధారిణిని జం♦చన్మాధురీవాణిఁ బ్రే
మ రఘూత్తంనుని రామచంద్ర! రఘురా♦మా! యంచు నోవత్స! నీ
కరనీరేజములఁ జలంబుఁ గొనుమా ♦ కావిమ్ము జాగేటికిన్. ౬౧౪

కం. తెప్పున బల యతిబల యను,నీ ప్పగుమంత్రములు నీకు ♦ నుపదేశింతున్
దప్పియు నాకలి శ్రమమే, ర్లప్పదు పరియింపఁ ద్రోవ ♦ నడచెఁజివేళన. ౬౧౫

చం.నిగురను బూని యున్నయెడ♦నేనిఁ, బ్రభూతముసందు నేని, నా
వన లొనరింప లే వసుర♦పంక్తులు నీకు, భుజాబలంబునఁ
సన్నశులు గల్గ రెయ్యెడల, ♦ జ్ఞానమునఁ సుభగస్వామ్యిం
పలలను ధీరగాస్తి నస♦మానుఁడ వయ్యెదు, క్లేశ మొచ్చెఁడిం ౬౧౬

కం.ధీమహిమ యుక్తి పటుత య,సామాన్యం బగుసు వీని ♦ జ్ఞానజననులఁ
నీమదిఁ బరించి తేని, పి,తామహసుత లివి యటంచుఁ ♦ దలఁపుము మదిలోనన్.

ఉ. పానసధర్మనిష్ఠఁ దగు♦పాత్రము నీవ గ్రహింప నీమనుల్,
గావున నిచ్చెదం గొనుము ♦ కాలవిలంబన మెల, నీమదిఁ
భావన సేయుకార్యము ల♦వశ్యము చేకుఱు, సందియంబు లే
దోవరశీల! పెక్కుగతు ♦ లుర్విఁ జెలంగుత నీకు నిచ్చుటన్. ౬౧౮

మ. అని బోధింప జలంబు వార్చి శుచి యై ♦ యారామచంద్రుండు గై
కొని యామంత్రియుగంబు నొప్పెశరవ♦ర్కుంబోలి తేజానఁ, జ
య్యనఁ గావించె గురుప్రయుక్త మగుకా♦ర్యం బంతయుఁ, రాత్రి యె
ల్లను నాముప్పురుఁ బుచ్చి రంద సుఖలీ♦లాలోలచిత్తంబులన్. ౬౧౯

[1] బుసల్ – మంత్రము.

తే. అపుడు దశరథవసుమతీ♦శాత్మజులకు, ననుచితపుఁదృణశయనీయ♦మందుఁ గూడఁ
బండువారికిఁ గౌశిక♦వాక్యలాలి,తులకు నా రేయి[1] సౌఖ్యంబు ♦ గలుగఁ జేసె.

కం. తెల తెలవాఱఁగ మేల్కని, నలినాసనసన్నిభుండు ♦ నపతృణపర్ణా
కలితశయనంబులఁ ర్వి,కులజులఁ గని వారి డాసి ♦ కూర్మిం బలికెన్. ౬౨౧

కం. కౌసల్యాసుప్రజ! రా,మా! సరసిజనయన లెమ్ము ♦ మా నగుఁ బ్రాక్సం
ధ్యాసమయము సరపుంగన, వాసిగ దైవాహ్నికంబు ♦ నలయుం జలుపన్. ౬౨౨

సీ. అని యిట్లు కౌశికుఁ ♦ డాదరంబునఁ బల్క, విని లేచి రఘుకుల♦వీరు లంత
సరయువుసం గృత♦స్నాను లై యుదకంబు, వారిచి పరమజ♦పంబు నిష్ఠ
జపియించి యర్ఘ్యాది♦సకలక్రియల్ దక్కఁ, నాహ్నికంబులు దీర్చి ♦ యమలమతిని
వరతపోధనుని వి♦శ్వామిత్రునిఁ డాసి, యభివాదన మొనర్చి ♦ హర్షమునను

తే. బయన మొనరింపనూల్కొ♦నుఁ బొలురఁగని,తోడుకొంచేగుచుండనా♦ త్రోవలోన
రాచకొమరులు గాంచి ర♦బ్రంబు గదుర, సరయుసంగమభూమిని ♦ జన్మ్నుతనయ.

ఉ. అచ్చట నుగ్ర తేజులు మ♦హాస్ర లనేకసహస్రవర్షముల్
పొచ్చెము లేనినిష్ఠలను ♦ బూని తపం బొనరించి రాస్థలిఁ
సచ్చరితుల్ రఘూక్ష్వహులు ♦ సంతసమారఁగఁ గాంచి యాత్మలో
హెచ్చెడికొతుకంబుమెయి ♦ నిట్లని రామునిసార్వభౌముతోన్. ౬౨౪

కం. ఈపుణ్యాశ్రమ మేరిది? యేపురుషుం డిట నసించు ♦ నెప్పుడుఁ? గుతుకం
బేపారె దీని వినఁగ మ,హాపురుషా! యెఱుఁగఁ జెప్ప♦నయ్యా మాకున్. ౬౨౫

విశ్వామిత్రుఁడు రామునకు నంగదేశ వృత్తాంతముఁ దెల్పుట.

చం. అన విని పిన్ననవ్వు దొలఁ♦కాడ మునీంద్రుఁడు పల్కు రామ! యీ
యనఘమహాశ్రమంబుకథ ♦ యంతయు నీకు నెఱుంగఁ జెప్పెదఁ
మునుపు మరుండు భాసిలఁగ ♦ మూర్తియుతుం డయి స్థాణుఁ డిచ్చటఁ
ఘనతప మాచరించె గిరి♦కన్య దమిం బరిచర్య సల్పఁగన్. ౬౨౬

కం. ఆతపమునకును విఘ్నము, చేతోభవుఁ డాచరింప ♦ శ్రీకంఠుఁడు ప్ర
స్ఫీతం బగుఫాలానల,జాతంబునఁ గుమతి భస్మ♦సాత్కృతుఁ జేసెన్. ౬౨౭

చం. అదిసుత మేను లేమిని న♦నంగుఁ డనంగుఁ డనంగ భూమిపై
విదితసమాఖ్యుఁ డయ్యెఁ జుమి; ♦ వీడుటచే మరుఁ డంగ మిచ్చటఁ
సదమలశీల యియ్యదియు ♦ సన్నుతిఁ గాంచెను నంగదేశ మం;
చిదియ తదాశ్రమం బిట స♦హీనతపస్వులు రుద్ర శిష్యు లై ౬౨౮

కం. తరతరములుగా నుందురు, పొరయవు పాపములు వారిఁ ♦ బుణ్యకృతుల; నేఁ
డిరవుగ నున మిచ్చట నే,[1] జరిపుచు త్రేపమరతటినిఁ ♦ జనుఁ దరియింపన్. ౬౨౯

---

[1] ఇది యిల్లువిడిచినపిమ్మట మొదటిరాత్రి.

ఉ. పోవుదమయ్య యీసరయు♦పుణ్యజలంబులఁ గ్రుంకి శుద్ధు లై
పావనమంత్రవారము జ♦పం బొనరించి హుతంబు వేల్చి భూ
దేవులదగ్గనార్థ మని ♦ తెల్పుచు నుండఁగ నింతలోన నా
దేవబుషుల్ తపోవిభవ♦దీప్తిచకిత్తు లెతింగి ప్రీతు లై. 630

ఉ. వారలఁ జేరి యర్ఘ్యమును ♦ బాద్యముఁ గౌశిక మూని కిచ్చి సో
దారత నాతిథేయము ధ♦రాధిపసూనుల కిచ్చినంత స
త్కారము లంది మువ్వురుఁ గ♦థా శ్రవణంబులఁ బ్రొద్దు వుచ్చుచున్
వారిచి సంధ్య నిష్ఠను జ♦పంబులు సల్పిరి యర్ధరాత్రికిన్. 631

కం. కామాశ్రమమునఁ గడు నభి,రాముం బగుకథలచేత ♦ రమణీయగుణా
రాముల నిద్దురవుచ్చెను,[1] రాముని లక్ష్మణుని మూని♦రాజాగ్రణియున్. 632

నిశ్వామిత్రుఁడు రామునకు సరయూవృత్తాంతముఁ బెలుపుట.

సీ. వేగుఁబోకను[2] రఘు♦వీరు లాహ్నికములఁ, దీరిచి మున్ను గా♦ధేయుఁ డరుగ
నాతనివెన్నంటి ♦ యరుగుచు జాహ్నవీ,తటరమ్యదేశంబు ♦ దరియ నచటి
సంయమధనులు వి♦శ్వామిత్రునిం జేరి, మహితాత్మ నావ య♦మర్చినార
మీరలు భూతలా♦ధీశనందనులతో, దరియింపుఁ డీపుణ్య♦తటిని నేల

తే. తడవటం చన సరి యని ♦ యుడుప మెక్కి, యానదిఁ దరించుచుండెమ♦ధ్యంబునందు
భంగసంరంభ వర్ధిత్ణు♦ప్రబలరవము, నాలకించి రఘూత్తముఁ♦డనియె మునికి. 633

కం. మునిశార్దూలమ స్రోత,స్వినిజలముల వినఁగ నయ్యె ♦ విపులపుటులి వీ
ధ్వని వీచీకర్షణసం,జనిత మొ మఱి యొం డొ దీర్పు ♦ సందియ మనినన్. 634

కం. ఆరాముని వచనంబుల, నారాముని విని యుదీర్ణ♦హాస్యాకులుఁ డై
గాధామున ని ట్లనియెను, సారామలమతిని దాని♦చరితం బెల్లన్. 635

శా. కైలాసంబున ము న్నిధాతృఁడు దటా♦కం బొంది సంకల్ప కే
ళీలోలుం డయి మానసంబున నె బొ♦ళిఁ సృష్టి గావించె, నా
నాళీకాకర మొప్పు మానససరో♦నామంబునం, దత్సరి
త్పాళీనిర్గత మూట నిద్ది సరయూ♦ప్రఖ్యాతిఁ గాంచెం జుమీ. 636

సీ. అది యయోధ్యాపురి ♦ నంటుచుఁ బ్రవహించి, గంగాతరంగిణిఁ ♦ గలియు నిచట
నీనీటియొరయిక ♦ నెనఁగు శబ్దం బిది, సలువు నమస్కృతి ♦ శ్రద్ధతోడ
ననిన నాధర్తృత్వ ♦ లభివాద మొనరించి, యద్దరికిని దాఁటి ♦ రంత మువ్వు
రావలఁ బయ ణ మై♦ యరుగుచుఁ గనియుండుఁ, గడుభయంకరమైన♦గహన మొండు

తే. మూనివరునిఁ గనుంగొని ♦ మానవేంద్ర,తనయు లి ట్లని రీనాం♦తరము చూడ
విజన మై దృష్టిభయద మై ♦ వెలయుచున్న, దెవ్వరిందునసింతురో♦యెఱుకపఱుపు.

---

[1] ఇది రెండవరాత్రి. [2] వేగుఁబోక = ఉదయము.

కం. తిందుక పాటలభవకా, కేందునదీసర్జకకుభ ♦ కీచకబదరీ
కుంకణిభీతకసించుక, బృందాస్వీత మగుచు లోక ♦ భీకరలీలన్. ౬౩౮

కం. గండకగండోలీవే, తండక్రోడాచ్ఛభల్ల ♦ దారుణమహిషో
ద్దండారవములు దశదిగ్ఖండలి నిండారె దుర్గ ♦ మం బిది యసఁగన్. ౬౩౯

విశ్వామిత్రుఁడు రామునకు సుబాహుమారీచుల వృత్తాంతముఁ జెప్పుట.

కం. ఈవనచారిత్రం బో, పావనశుభలీల లెలియఁ ♦ బఱకిచెన వినుమా
దేవవినిర్మితధవసం, భావితజనపదము లివి ముఁ ♦ బ్రాక్కాలమునన్. ౬౪౦

సీ. మలదకరాశినా ♦ సుంబుల నొప్పారు, నిరి తొల్లి యిద్దుర్ముఁ ♦ నృగ్రుఁ జంప
నాతని బ్రహ్మహ ♦ త్యాదోష మంటికి, నాకలి మలము వా ♦ కారిఁ బొందె
మునులు మహర్షులు ♦ సురనాథు నుగ్రుఁడుఁ, గావింప నిందుఁ డ ♦ త్యాయజములు
మాలముఁ గావఁ శంసు ♦ మునుఁగ సంపూర్ణుఁ డై, నిర్మలుండును మతి ♦ నిష్కళంకుఁ
తే. డగుచు నీదేశమునకు నా ♦ హారిహా యిందు, పరము లిచ్చెను నిజదేహ ♦ భవములంబు
నీధరిత్రి ధరింపుట ♦ నింకఁ బిఱ్ఱాన, మానవసనఁగ మహాశాఖ్య ♦ వెలయు ననుచు.

తే. పాకశాసనుఁ డబ్భంగిఁ ♦ బలికి నంత, మేలు మేలని బుధు లెల్ల ♦ మెచ్చి రతని
నీవిషయములు సౌఖ్యస ♦ మృద్ధిఁ దనరె, జనులు వెలసిరి ధనధాన్య ♦ సంపదలను.

విశ్వామిత్రుఁడు రామునకుఁ దాటకావృత్తాంతముఁ దెలుపుట.

ఆ. ఇట్లు కొంతకాలం ♦ మేగిన జనియించెఁ, దాటకాఖ్య యక్షి ♦ తరుణి నూఱు
పదులగజములంత ♦ బలమును స్వేచ్ఛాను, రూపసూప మెత్తు ♦ నేపు గలిగి. ౬౪౩

ఉ. ఆచపలాక్షి సుందునికి ♦ నా లయి యొక్కజుఁ గాంచె నొక్కమా
రీచుని శక్రవిక్రము న ♦ రీణపరాక్రము పృత్త బాహుపుఁ
దోచరభీకరుఁ విశ్వకట ♦ మస్తచరిత్రుని రాక్షసాధముఁ
నీచుఁ గుశీలు భక్షితము ♦ నిర్వ్రతరాధ్వగనానుసంసుసిఁ. ౬౪౪

తే. దినముదినమును జనములఁ ♦ దినుమఁ దిరుగు, శాంతగాంచెఁ సిద్ధాశ్రమ ♦ కాముగాఁగ
మాలవమును గౌశాశు నుటు ♦ మాయ నుగుయ, నిర్భీకరగతిని గ ♦ స్పట్టుటయ్యె.

శా. ఈదేశం బెటు వాసు సేయఁ బడె బి ♦ ట్లీ, యుగ్రయాతావాస మా
నా దేశం బిఁక సార్ధయోజనము న ♦ వ్వై యుండెఁ, ధాత్రి నిర్జ
నైవంబుఁ ఘటియింపు విూవె నుజశే ♦ ష్ఠం దాటకం దస్తి, నా
యాదేశంబునఁ బాపువిూ భయము ల ♦ మా! యూర్ధ్వదేశంబునన్. ౬౪౬

కం. మనఁగాఁ గోరెడివాఁడు, మనమునఁ నెవ్వాఁ డైన ♦ మనమున నైనఁ
జన నోడుదు; రిది తటిమిసఁ, జనినజనం బిప్పటికిని ♦ జనుదేర దరన్. ౬౪౭

తాటక నగస్త్యుఁడు శపించుట.

కం.బలహీనులు యమ్ము లన, న్వేలయును లోకోక్తి; యెట్లు♦నెలఁతకుఁ గలిగెఁ
దెలుపుము సహస్రవారణ,బలము తపోధన యటన్నఁ ♦ బలికె న్మునియున్.౬౨౪

సీ. తొల్లి సుకేతుఁ డ♦దొడ్డయతుఁ డొకండు, సదమలాచారుండు ♦ సంతు లేక
తీవ్రతపంబున ♦ దీపింప నాతని,యం దతిప్రీతుఁ డై ♦ యబ్జభవుఁడు
తాటకావామికఁ ♦ దనుజాతఁగా నిచ్చి, పదినూర్లగజముల♦బలము దాని
కొసఁగెను గాని తా ♦ నొసఁగఁడు పుత్త్రు నా,వనితకు రూపయౌ♦వనము లొప్ప

తే. సుందుఁ డనియెడిపుత్రుని♦సుతునకిచ్చి, పెండ్లి గావింప నతఁడు ♦ ప్రియతనూజుఁ
గాంచె మారీచుఁ డనియెడి♦క్రౌర్యనిరతుఁ; గాలవశుఁడయ్యె సుందుఁ డ♦గస్త్యచేత.

ఉ. తాటక పుత్త్రుఁగూడి యతి♦దారుణభంగి మునీంద్రుఁ జంప ది
క్కూటము లాడ నార్భటులఁ ♦ గ్రూరతఁ గైగవియంగఁ, దా నిరా
ఘాటత శాప మిచ్చి ముని ♦ కమ్ము నిశాటుఁడ వంచుఁ బుత్త్రు; నో
బోటి సుహవము న్వీడిచి ♦ పొంది వికారపుభీమరూపమున్. ౬౨౦

కం.మనుజాదిని వై వికృతా,ననమునను విరూప నగుచు ♦ నడమాము మటం
చును శపియించినఁ గినుకఁ, మునివరుఁడు చరించు దేశ♦ముల నీకరణిన్. ౬౨౧

కం.ఋణదాచరి వహనవభ,ఋణపర యై పాడుచేసె ♦ జనపదములు; బ్రా
హ్మణగోచయహితముగ ని, ర్ఘృణతఁ వధియించి దీని ♦ గీర్తిం గనుమా. ౬౨౨

తాటకను జంప విశ్వామిత్రుఁడు రాముని బోధించుట.

కం.శాపపరీత వధింపఁగ, నేపురుషుం డైన నుత్సు♦హింపఁగ లేఁ డో
భూపసుత నీవు దక్కఁగ, నేపాటియతండు నైన ♦ నేలోకమునన్. ౬౨౩

కం.కాంతావధపాపసమా,క్రాంతుఁడ సగుదు నో యటంచుఁ ♦ గిగురొవరతఁ
జింతింపకు నృపసూనుఁడు, సంతతముం గాననాయ♦ము జాయిలు నాఁట్లన్. ౬౨౪

కం క్రూరపుఁబని యేనియు న,క్రూరపుఁబనియైన నఘముఁ ♦ గూర్చుఁ జేఁ జే
కూరునయే నపవాదము, స్థిరమణులు సేయఁ దగుఁ బ్ర♦కారిమికి నై. ౬౨౫

తే. రాజ్యభారగ్రహీతలౌ♦రాజసుతుల, కిది సనాతనధర్మ మం ♦ చెఱుఁగఁ బలయ్య
ధర్మ మెఱుఁగదు చంపుమ♦ధర్మరతను,వినుము నలు లేని యిక్కఁబురా♦వృత్తములను.

ఉ. క్రూరతఁ జంపఁడే మును వి♦శ్వోచననందన యైనమంసిరక్
ధారిణిఁ జంపఁ బూనినను ♦ దారుణనిగ్రహతిక్ శచీశుఁడుఁ
వార కనింద్రలోకమును ♦ వాంఛ యొనర్చి కావ్యమాతృ ల
క్ష్మీరమణుండు చక్రమునఁ ♦ జెక్కఁడొకో భృగుపత్ని రాఘవా. ౬౨౮

కం.ఇంతియగా కన్యలు భూ, కాంతు లధర్మాత్మిక లగు♦కాంతల ధరణిఁ
హింతేవ్య లగుటఁ జంపిరి, చింతింపకు ముదాజ్ఞ నీవు ♦ చేయుము నృపతీ! ౬౫౮

శ్రీరాముఁడు తాటకను వధించుట.

ఉం.అనిన మహోర్ధబోధకము ♦ లైనమునీంద్రునిపంగతోక్తులఁ
విని మునియాజ్ఞ లెల్ల నెఱ♦వేర్పు మటంచును బల్కెఁ దండ్రి నిం
డినసభలోన నాయన ను♦డిఁ జవదాఁటఁగ రాదు గౌరవం
బునఁ గన నౌను గాన ముని♦పుంగవుచిత్తముఁ బట్టి పోయెదన్. ౬౫౯

చం.పనిచిన తండ్రిమాటఁ గొని ♦ బ్రహ్మనిభుం డగుబ్రహ్మవాదిశా
సన మొనరింతు, నేమిటికి ♦ సందియమంచు మొగిడ్చి హస్తముల్
మునివర విప్రగోవిషయ♦ముల్ సుఖమొందఁ గ్వేదమ్ముఁ దాటకఁ
దునిమెద నంచు దిక్కటులు ♦ తుంపెసలాడ గుణంబు మీటినన్. ౬౬౦

శా.ఆరావంబు శ్రవోవిదారణచణం ♦ బై వీచుడుఁ యుగ్ధి హుం
కారాస్ఫోటితభూదిశావరణ మై ♦ గర్జించుచుఁ లేచి వే
యూరావం బరుదెంచుజాడఁ గొని తీ♦వ్రాటోపదోర్దర్పితిఁ
భూరాకారతఁ బాఱుదేరఁగ ననుం♦గుందమ్ముతో రాముఁడున్. ౬౬౧

ఉ. తమ్ముఁడ లక్ష్మణా! కనితె ♦ దారుణదేహముతో వికారవే
మమ్మున భైరవారవము ♦ సల్పెడు రాక్షసి; ధీరు లైన ను
గ్ర మ్మగుదీనిరూపుఁ గన ♦ బ్రవ్వలువాఱఁగ గుండె లంత నా
కమ్మను బొందరే; యతుల♦శాంబరిపేర్మి నజయ్య యేరికిన్. ౬౬౨

ఉ. దీని మరల్తు జూడు నుద♦తీహసనం బొనరింప నొల్ల ని
ద్దాని నికృ ష్టనాసికఁగ ♦ దారితకర్ణఁగఁ జేసి నీరముఁ
మానిచి యీనవేగమును ♦ మాయఁగఁ జేసెద నంచు నుండ న
ద్దానవి రాము పైఁ గవిసె ♦ దారుణహుంకృతిఁ జేసి లెత్తుచున్. ౬౬౩

చం.భయదతరాకృతిం గవియ ♦ బ్రహ్మఋషీంద్రుఁ డదల్చి హుంకృతిఁ
జయజయ రామభద్ర యని ♦ స్వస్తి నచించెను,యజ్ఞకాంతయుఁ
రయమునఁ బొంసునర్షమున ♦ రాఘవులం గడుముంప మోహత
న్మయత ముహూర్తముం బ్రతి యొ♦సర్పఁగ యోజన సేయుచుండఁగన్. ౬౬౪

సీ. అదియు మాయాయుక్త ♦ మై రాఘవుల నొంచెఁ, జటులనిష్ఠురశిలా♦సారధార
దానిపోకలఁ జూచి ♦ దారుణక్రోధాంత,రంగుఁ డై బాణవ♦ర్షంబుచేత
రాముండు దానిక్రూ♦రత మాన్పి ఖండించెఁ, గరయుగ్మమును బృమ♦త్కములచేత
నీలోన సౌమిత్రి ♦ హృతకర్ణనాసికఁ, గావించె దాని ని♦మ్మరుణుఁడగుచు

తే. నీడఁబోవక యదియును ♦ నేపుమీఱి, కామరూపంబులను దాల్చి ♦ కనఁగరాక
మాయచేఁ మోహపఱుచుచు♦మాఱుకొనియె,నశ్శృంగవృష్టినిగురియించు♦చఱికమొగను.

ఉ. దానియసహ్యవిక్రమని♦తాంతజవంబులఁ జూచి రామ నీ
వూనకుమయ్య దీనియెడ ♦ నొక్కలవంబు దయన్, వధింపుమీ
దీనిని దుష్టచారిణి స♦దీనపరాక్రమ యజ్ఞహంత్రి ని
ష్టేనెఱి, సంజ యైన వధి♦యింపఁగ దుష్కర మయ్య దైత్యులన్. ౬౬౬.

సీ. అని మౌని బోధింప ♦ నంతలో యఱ్ఱియు, వర్షించుచును రాల♦వాన గదియ
మాయాబలంబున ♦ మహీపకుమారుఁడు, శబ్దవేధులు నైన♦సాయకములఁ
దద్వేగ మణఁగింపఁ ♦ దాటక వేగ పై,పడఁగ రా జీవ్వున ♦ బలియుఁడుగ్ర
సాయకం బొక్కటి ♦ సంధించి యురమున, నట్టె నాటింప ని♦శాటి చచ్చి

తే. భూమి యల్లలనాడ ద♦బ్బునను బడిన, హారిహూదినురావళి ♦ హర్షి మంది
మేలు మే లని పొగడుచు ♦ మెచ్చికొనుచుఁ, బూజగావించె నారఘు♦పుంగవునకు.

ఉ. అంత బలాంతకాదులు న♦నంతము సంతసమార నస్త్రవి
ద్యాంతునిఁ జూచి యి ట్లనిరి ♦ కౌశిక! యీమహనీయదైత్యకాం
తాంతకు స్నేహయుక్తిని భృ♦శాశ్వసుతాపహ్నునిఁ జేయవయ్య, భూ
కాంతసుతుండు చేయఁ దగు♦కార్యము లున్నవి లోకరక్షకై. ౬౬౮

ఉ. ఈతనికన్నఁ బాత్రుఁడు మ♦ఱేఁడును నీకు లభింపఁ డెల్లవి
ద్యాతతి నిష్ణటంచుఁ జనఁ ♦ దాపసుఁ డారఘువీరుఁ గ్రుచ్చి సం
ప్రీతి శిరంబు మూర్కొనుచు ♦ రే యిటఁ బుత్తమటయ్య లోపు వి
ఖ్యాతచరిత్ర పోవము మ♦దాశ్రమభూమిని డాయ నం చనన్. ౬౬౯

ఉ. అట్టులగాక యం చచట ♦ నానిశి[1] యుండఁగఁ జూడ నొప్పె ము
న్దొట్టినశాప మూఁడుట వి♦నూతనవల్లవపుష్పరాజికిం
బట్టయి శ్రీదుశైత్రరథ♦మా యని సందియ మెల్లవారికిం
బుట్టఁగఁ జేయ నాగహన♦భూమి ననోజ్ఝరమానివాన మై. ౬౭౦

సీ. ఆరీతి నచ్చోట ♦ నాశ్రాత్రి వసియించి, [2]వఱువాత నాచిన్ని ♦ బాలకులను
మునిరాజు బోధించి ♦ కనుఁగొని శ్రీరాము, సంతోషమయ్యె నీ♦చరితములకుఁ
బరమముదంబున ♦ సరనురానురయఱ్ఱు,గంధర్వకిన్నర♦గరుడసిద్ధ
సమితి నైనను నీవు ♦ సమితి జయింపఁగఁ, జాలెడివరమాస్త్ర♦సముదయములఁ

తే. నిచ్చెదను నీకు గ్రహియింపు ♦ మింపుతోడ, నెట్టిశత్రుల నేనియు ♦ మట్టుపెట్టి
వశముఁ గావించుకొనఁ జాలు♦వాలుమగఁడ,వైభరాస్థలి వెలసెదు ♦ సాధువినుత.

---

[1] మూఁడవనాఁటి రాత్రి. [2] నాల్గవనాఁటి యుదయము.

విశ్వామిత్రుఁడు శ్రీరామునకు దివ్యాస్త్రంబు లొసంగుట.

సీసమాలిక.

దండచక్రంబును ♦ ధర్మచక్రముఁ గాల,చక్రంబు మఱి విష్ణు♦చక్ర మతుల
మైందాస్త్రభయదవ♦జ్రాస్త్రముల్ నరమగు, శివశూలమును బ్రహ్మ♦శీర్షశిరము
నైషీకశరము బ్ర♦హ్మాస్త్రంబు మోనకీ, శిఖరు లఁ బేరైన♦శ్రేష్ఠగదలు
వరుణపాశంబును ♦ వాయవ్యాస్త్రము ధర్మ,పాశంబు మఱి కాల♦పాశ మొండు
నార్ద్రశుష్కాఖ్య లౌ♦శనులు రెండును, నారాయణాస్త్రమై♦నాకశరము
లాగ్నేయ బాణంబు ♦ నగ్ని దయిత మైన, శిఖరాస్త్రమును వాయ్వ♦జిహ్మగంబు
హయశిరోస్త్రంబుఁ గ్రౌం♦చాస్త్రంబు శక్తులు, దైత్యసంఘాతంబు♦దాల్చిరుగు
కంకాలముసలకం♦కణములుఁ గాపాల, మును నివియెల్లఁ బెం♦పుగ నొసంగు
వాఁడను మఱియును ♦ వైద్యాధరాస్త్రంబు, నందనం బనుపేర ♦ వందగించు
నసిరత్నమును మాన♦వాస్త్రంబు గాంధర్వ, శరముఁ బ్రశమనప్ర♦స్వాపనములు
భాస్క-రాస్త్రంబు ద♦ర్పణశోషణంబులు, సంతాపనవిలాప♦శరయుగంబు
దర్పకాస్త్రంబుఁ గం♦దర్పకదయితంబు, ప్రై శాచకశరంబుఁ ♦ బ్రబలమోహా
నంబును సంవర్త♦కంబును దామనం,బును సౌమనఁబు న♦మోఘు మైన
మూసలసత్యముల్ ♦ మాయూధరంబు తే,జఃప్రభాస్త్రంబును ♦ సౌమ్యశరము
ద్విష్టస్త్ర మైనను♦దామనంబు భగేషు,శీతేషుమానవ♦శితశరములు

తే. గామహాప్రమథాబల♦కలితము లగు,నీశరంబుల నన్నింటి ♦ నిచ్చువాఁడఁ
దూర్ణముగఁ గొమ్మటంచిచ్చె♦దూర్పుదిరిగి, శుచితరామునకాయస్త్ర♦నిచయములను. ౬౨౩

ఉ. ఇన్నియు దేవతాతతుల ♦ కేని యసాధ్యము సంగ్రహింపఁ, దా
నన్ని యొసంగె రామున కు♦దారతఁ గౌశికుఁ, డంత రాముఁ డ
త్యున్నతనిష్ఠమై జపము ♦ నోలి నొనర్ప ముసీంద్రునాజ్ఞ దా
మన్నియు నస్త్రశస్త్రనిచ♦యంబులు రామునిఁ గొల్చె భృత్యు లై. ౬౨౪

ఉ. గారనమార వానిఁ గర♦కంజములన్ స్పృశియించి యింక స్వే
చ్ఛారతి మీరు మీనిలయు♦చక్కటికిం జని యెప్పుడేని నే
గోరినపట్లఁ గార్యమును ♦ గొబ్బునఁ దీర్పఁగ రండు పొం డటం
చారఘువీరుఁ డాడ నవి ♦ వనున్నియుఁ జోయె యథేప్సితంబుగన్. ౬౨౫

కం. అనతమతి రఘువీరుఁడు, చేతము రంజిల్ల మౌని ♦ శేఖరునకుఁ బం
ప్రీతిని మ్రొక్కి స్వయాణం, బై తరలుచు నిట్లు లనియె ♦ హర్షముఁ బేర్మిన్. ౬౨౬

ఉ. ఆరయ దేవతాతతుల♦కైన సజ క్యము లైనయస్త్రముల్
కారుణికాగ్రణీ యొసఁగఁ ♦ గైకొనితిఁ మఱి వీని కిమ్ము సం

హారములఁ యథావిధిగ ♦ నంచు వచించిన నువ్రతాత్ముఁ డా
శ్రీరఘురామచంద్రునకుఁ ♦ జెప్పఁ దొడంగెను వాని నన్నిటిన్. ౬౭౬

విశ్వామిత్రుఁడు శ్రీరామున కుపసంహారాస్త్రము లొసంగుట.

సీ. సత్యవంతంబును ♦ సత్యకీర్తిశరంబుఁ, బ్రతిహారతరధృష్ట♦రభసములును
మొగిఁ బరాఙ్ముఖ మవా♦ఙ్ముఖము లక్షౌఘవి,షములును మఱి దశా♦ఙ్గంబు నుగ్ర
నృథనాభము సునాభ ♦ మెసఁగు సుదీప్తంబు, దశశీర్షమును శతో♦దరము నిశిత
శితపక్షశరముఁ గృ♦శితము జ్యోతిషవత్స,నాభమహానాభ♦నామకములు
తే. దుందునాభసునాభముల్ ♦ తోయజాక్ష,విమలనైరాశ్యశుచిబాహు♦విరుచిసుచి
ధనమహాబాహునిష్కలి♦దైత్యశమన, కాండములునుహరిస్రజో♦గంధరములు.
తే. మకరధాన్యములుఁ బిశృసో♦మనసములును, శాతకరవీరశరము వి♦ధూతశరముఁ
గామరుచి యావరణమోహ♦కామరూప,సర్వనాభజృంభకములుఁ ♦ జారుశీల.
కం.సంతాసవరణశరము ల,సంతవిభావంతములు భృ♦శాశ్వతనూజుల్
చింతితసూపులు జాపక,చింతామణు లనుచు నిచ్చె ♦ శ్రీరామునకున్. ౬౭౯

శ్రీరామున కుపసంహారాస్త్రదేవతలు ప్రత్యక్ష మగుట.

ఉ. గొన్ని సుమూర్తిమంతములు ♦ గొన్ని యఖర్వసుపర్వ తేజముల్
గొన్ని సుఖప్రదంబులును ♦ గొన్ని జ్వలద్దహనోపమానముల్
గొన్నియు ధూమతుల్యములు ♦ గొన్ని యహస్కరచంద్రదీప్త లి
ట్లన్నియు రాముఁ జేరి కలి♦తాంజలు లై మధుగోక్షి ని ట్లనున్. ౬౮౦
తే. కంజదళనేత్ర నీకుఁ గిం♦కరుల మేము, పని విధింపుము మా కనఁ ♦ బార్థివుండు
మదిని నేను దలంచిన♦మాత్ర వచ్చి,సాహ్య మొనరింపుఁ డిచ్చమో ♦ జనుఁడటన్న.
కం.నిటలతటఘటితకరసం,పుటములతో రామచంద్ర♦భూమీశుని కు
త్కటముదమున నలగొని యవి, మటుమాయం బయ్యె నంత ♦ మనుజేంద్రుండున్.
కం.ఆమునివరునాజ్ఞం గొని, సౌమిత్రికి నిచ్చె నఖిల♦సంహారాస్త్ర
స్తోమము సంతోషంబున, నీమెయి నావిద్య లెల్ల ♦ నెఱిఁగినవాఁ డై. ౬౮౩

వనమయూరము. పూణపకరత్న ములు ♦ మానివరు వెంట
రాణమెయిఁ బోవునెడ ♦ రాముఁడు మృదుశ్రీ
వాణి నిటు పల్క బుపి.♦నర్య! గిరిచెంత
బోణిమి నెసంగెఁ దరు♦పుంజ మది గంటే. ౬౮౪

చం.జలదనికాశ మై సరస♦సాలరసాలతమాలమాలతీ
మలయజబీజపూరకహ♦మాఖ్యశిరీషకమాధవీలతా

వళులును జిత్రచిత్రశుక♦బర్హిబంభరడింభరుంకృతుల్
గలయఁగఁ బర్వో లోచనవి♦కాసకరంబు మనోహరంబు నై. ౬౮౫
కం. శారీకీరీమత్తమ,యూరీనాదములు గగన ♦ మొరసెను దళ మై
యేబుసి యిం దుండెడి నో, సారమతి న టంచు రామ♦చంద్రుఁడు మఱియున్. ౬౮౬
మత్తకోకిలము. దారుణం బగుకాననంబును ♦ దాఁటినార మ టంచు నీ
హారిపౌఖ్యతరప్రదేశము ♦ నారయ న్మదిఁ దోఁచెడిఁ
జారుభూరినినాదముల్ మృగ♦సంచయంబుల సైవరసం
చారముల్ గన నయ్యెఁ బెల్లుగ ♦ సంయమీశ్వర చెప్పవే. ౬౮౭
మ. భనదీయాభ్వరవిఘ్నకర్త లగునా♦బ్రహ్మఘ్నుల్ లెవ్వారు? మీ
సవనారామ మ దెద్ది? యూఖలులవా♦సస్థాన మెం దుండు? నే
సవనం బేక్రియ నెప్పు డెప్పుగిదిఁ జే♦యం గార్య మూఁ? బల్కవే
యివి సర్వం బన నప్రమేయునకు మా♦నీంద్రుండు దా నిట్లనున్. ౬౮౮

శ్రీరామునకు విశ్వామిత్రుఁడు సిద్ధాశ్రమవృత్తాంతముఁ దెల్పుట.

ఉ. ఇచ్చట మున్ను రాఘున యు♦నేకయుగంబు లనేకవర్షముల్
పొచ్చెము లేనినిష్ఠఁ దప♦ముం బచరించెను విష్ణుమూర్తి దా
నిచ్చుఁ దపోవ్రతంబును స♦హీనపుయోగము సిద్ధిఁ బొందఁ గా
నిచ్చట వామనుండు వసి♦యించెఁ దదాశ్రమ మిద్ధి, యియ్యెడన్. ౬౮౯
కం. సిద్ధించు మహోశ్రమములు, సిద్ధము కశ్యపుఁడు యోగ♦సిద్ధిం గనెఁ దా
నిద్ధముగ నిచట దానఁ, సిద్ధాశ్రమ మపరగ నిది ప్ర♦సిద్ధం బయ్యెన్. ౬౯౦
ఉ. యాచనకామరద్రుమము ♦ నై బలియుండు బలీంద్రుఁ డల్ల నై
రోచని నిర్జితాఖిలమ♦హోగ్రణసిద్ధబలారి నై త్రియూ
మాచరఖేచరప్రకరి♦యండలి గొల్వ జగత్ప్రశస్తుఁ డై
ధీవతురుండు విశ్రుతగ♦ణం బరిపాలనచేసె లోకముల్. ౬౯౧
ఉ. అప్పుడు వచ్చి యిచ్చటికి ♦ నగ్నిపురోగము లైనదేవతల్
దెప్పున విష్ణుఁ గాంచి కడు♦దీనతఁ బల్కిరి సస్థతంతువ్ర
గొప్పగఁ జేసెఁ దనుజ♦కుంజరుఁ డియ్యది తీరుమున్న మీ
రిప్పుడ యాబలిం గనఁగ ♦ నేగి స్వకార్యముఁ జక్కఁ బెట్టుఁడీ. ౬౯౨
తే. యాచకు ల్దిక్కు దిక్కుల♦యందునుండి, వచ్చి యాతని యాచింప♦నిచ్చకోలఁది
నెన్నఁ గొది గోరి దేనియ ♦ నిచ్చు సతఁడు, మట్టు మీఱిన మఱి యది ♦ యెట్టిదైన.
ఉ. మాయ సమాశ్రయించి సుర♦మండలి కభ్యుదయప్రదాత వై
చేయము వామనాకృతిని ♦ జేకొని యుత్తమ మాశుభంబు నా

రాయణ వారిజాక్ష యని ♦ ప్రార్థన సేయుచు నుండ నట్టిచో
వాయుసఖోపముండు ముని♦వర్యుఁడు నందనలాభకాంక్షమై. ౬౯౪

ఉ. శ్రీపతిఁగూర్చి కశ్యపుఁడు ♦ చేసెఁ దపం బదితిద్వితీయుఁ డై
యోపిక దివ్యవర్షము లొ♦కొండుసహస్రక మత్యుదారసం
స్థాపరిణాహ మొప్ప నతి♦సాత్త్వికవృత్తి యెసంగ, దాన ల
క్ష్మీపతి తుష్టుఁ డౌచు దయ♦చేసిన నిట్లు నుతించె మానియున్. ౬౯౫

సీ. పుణ్యతపోమయు ♦ భూరితపోరాశి, వరతపోమూర్తిని ♦ భక్తవరదు
వరతపఆత్మకుఁ ♦ బరమపూరుషు నిన్నుఁ, గంటి నిప్పుడు తపో♦గరిమచేత
ననఘు నీదుశరీర♦మునయందు సకలప్ర,పంచంబుఁ గన నయ్యె ♦ భద్రమూర్తి
నీ వనాద్యుండ వ♦నిర్దేశ్యుఁడవు గాన, శరణంబు నాకు నీ♦చరణయుగ మె

తే. యనినఁ గశ్యపుఁ గనుఁగొని♦మనములోనఁ, గరుణనళుకొత్తనిట్లనె♦గరుడగమనుఁ
డయ్యు వరమున కర్పుండ ♦ వైతి వింక, వరము గోరుము నీ కెది ♦ వాంఛ యనుడు.

ఆ. వరము నిమ్ము దేవ ♦ వరదుండ వేనియు, నదితియందు నాకు ♦ ససురవైరి!
సుతుఁడ వగుచుఁ బుట్టి ♦ సుత్రాముభ్రాతనై, గాసి వగచు సురలఁ ♦ గావవయ్య.

కం. ఆతతముగ సిద్ధించెను, నాతప మిటఁ గాన దీని♦నామము పరఁగుం
గాతఁ సిద్ధాశ్రమ మని, ఖ్యాతిఁ జనియింపవయ్య ♦ కారుణ్యనిధీ. ౬౯౮

చం. అనినఁ దథా స్తటంచుఁ జని ♦ యంబుజనాభుఁడు వామనాకృతిం
గనికర మారఁగా నదితి♦గర్భమునం దుదయించి తా విరో
చనసుతుఁ గానఁ దత్సవన♦శాలకు నేగి జగత్త్రయావనం
డనఘు సురారినేతఁ గని ♦ హాళి వచించెను మానదుం డిటుల్. ౬౯౯

ఆ. అడుగు లొకటి రెండు ♦ యాచింతు ననుఁ జేంద్ర, యంతమాత్ర మిర్వి♦యైనఁజాలు
నని గ్రహించి భువన ♦ మంతయుఁ దా నిండి, యతనిఁ గట్టివైచె ♦ నతులశక్తి. ౭౦౦

కం. వంచితవైరోచనియుఁ బ్ర,పంచము సర్వంబు మరల ♦ బలవైరికి న
ర్పించెను మేల్ మే లని మో,దించిరి మునులెల్ల సురలు♦తేజం బెనఁగొనఁ. ౭౦౧

కం. శ్రమనాశక మగు నీయా,శ్రమమున వామనుఁడు నిలిచె ♦ రామా నేనుఁ
గమలాహృదయేశ్వరపద,కమలామితభక్తికలిమిఁ ♦ గలిగితి నిలునన్. ౭౦౨

కం. ఇచ్చటికి నేగుదెంతు ర,సచ్చరితులు దైత్యనరులు ♦ జన్నంబులకుఁ
గొచ్చు ఘటియింపనిటఁ బొరి,పుచ్చంగా వలయు వారిఁ ♦ బుణ్యవిరోధ్యా. ౭౦౩

ఉ. నాయన రామచంద్ర యిఁక ♦ నవ్యము భవ్య మనుత్తమంబు నౌ
నాయనఘాశ్రమంబును గ♦నం జన నౌను; నదాశ్రమంబు నా

[1]పదనొకొండవ రాత్రి.

గోయఘమూర! యెట్టిదియొ ♦ యెు ప్పగు నీకును నట్టి దౌచు,[1] నం
చాయతి యూయతీక్ష్యనుకృ♦తాత్ములఁ దోడ్కొని యేగి ప్రీతితోన్. ౭౦౪

కం.శ్రమ మెడలఁ జొచ్చి సిద్ధా,శ్రమమును మునివరుఁడు రామ♦సౌమిత్రులతో
హిమరహితుఁడై పునర్వసు,సమేతుఁ డయి వెలయుచున్న♦చందురుమాడ్కిన్.

సీ. అరుదెంచు నక్కుశి♦కాశ్యజుఁ బొడఁ గని, సిద్ధాశ్రమస్థు ల♦శేషమానుఁ
లభిముఖు లై వచ్చి ♦ యర్చించి విధియుక్తి, నట్టుల యమ్మహీ♦శాత్మజులకు
నాతిథేయం బిచ్చి ♦ యలరించి ప్రశ్నింప, నావల బడలిక ♦ యపనయింప
నొకముహూర్తంబు దా ♦ మూరక కూర్చుండి, రాఘవుల్ పలికి రా♦ణాచతపసి
తే. కధ్వరిపుదీక్షఁ దాల్పు మీ♦యనఘ నేఁడ, భద్రమగుఁగాతయజ్ఞంబు♦ఫలముగాంచ
నగుత సిద్ధంబు సిద్ధాశ్ర♦మాహ్వాయంబు,సత్య మగుత భవత్సూ క్తి ♦ సత్యవచన.

శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రయాగసంరక్షణం బొనర్చుట.

చం.అనఘులు రాఘవేంద్ర లిటు ♦ లాడిన నాదట నాలకించి యా
మునిసృషభుండు గాధిజుఁడు ♦ మోదమున న్నియతేంద్రియుండు నై
కొనియెను దీక్ష, వేఁకువను[2] ♦ గోసలరాజకుమారు లశ్రమో
ధనుఁ గృతసాంధ్యకార్యు లయి ♦ తత్పరు లై ప్రణమిల్లి రంతటన్. ౭౦౭

ఉ. కాలము దేశముం దెలిసి ♦ కార్యసమర్థులు వాక్పటుల్ తప
శ్శీలుని గాధినందనునిఁ ♦ జేరి మహోగ్రనిశాచరాళి లే
కాలమునందు నిచ్చటికిఁ ♦ గచ్చెకు వచ్చెడుఁ జెప్పు మేము త
త్కాలము మీఱి కుండఁ గ్రతు♦తంత్రముఁ గాచుచు నుందు మంచనన్. ౭౦౮

ఉ. సంగరరంగకౌతుకుల ♦ సాహసశీలురఁ బ్రీతిఁ గాంచి తా
రంగము లొంగ మోదమున ♦ నందఱు మానులు మేలు మే లటం
చుం గరము న్నుతించి నృప♦సూనులు నేఁడు మొదల్ సవావనం
బుం గడఁకన్ ఘటింపుఁడు త♦పోధనుకై తమి నాఱుయామినుల్. ౭౦౯

కం.దీక్ష వహియించి మునిహ,ర్యక్షుఁడు మౌనంబుఁబూని ♦ నటు గావున మీ
రక్షుద్రజాగరూకత, నడఁపుల నై కావుఁ డనుచుఁ ♦ దగ బోధించెన్. ౭౧౦

ఉ. వారలభాషణంబు విని ♦ వారిజలోచను లుగ్రధన్వు లై
కూరు కొకింత లేక ముని♦కుంజరు నమ్మునియాగభూమి దు
ర్వారపరాక్రమంబునను ♦ వాసరషట్క మహర్నిశంబు పెం
పారఁగఁ గాచి దాశరథి ♦ యూఱవనాఁడు సుమిత్రపుత్రుతోన్. ౭౧౧

శా.అన్నా లక్ష్మణ! యింక హెచ్చరిక సు♦మ్మా, నీవు నేనుం గడఁ
గన్నాహంబునఁ గావఁగా వలయు యఁ♦జ్ఞం బంచు సన్నద్ధుఁ డై

---

[1] వామనుఁడై రాముఁడాలచేసె. [2] ఆయిదవనాఁటి యుపమాము.

యున్న నేదిక ప్రజ్వలించెఁ గుసుమ♦ప్యూహంబుతో స్రుక్కుతోఁ
జె న్నొదర్భలతోడ ఋత్విజులతో ♦ శ్రీపానపాత్రంబుతోన్. 203

చం.సవిధిగ మంత్రవంతముగ ♦ జన్నము సాగుచు నుండ నాకసం
బవియఁగ భూరిరావము భ♦యానక మై జనియించె, వెంటనే
యవిరళ మేఘసంఘము ని♦రంతర మై వెన వర్ష నభ్రముల్
వ్యవధ యొనర్చు కైవడిని ♦ వచ్చిరి శాంబరి నాశ్రయించుచున్. 203

కం.మారీచసుబాహులు పరి,వారము గొల్వంగ రక్త♦వస్త్రము వేడిన్
ఘోరంబుగఁ గురియింప న,పారంబుగ నదియు వెలిఁగె ♦ బలురక్తమునన్. 204

శ్రీరాముఁడు మారీచునిఁ బాఱఁదోలి సుబాహువును వధించుట.

సీ. రామచంద్రుం డంత ♦ సౌమిత్రిసహితుఁ డై, యావేది వీక్షించి ♦ యాగ్రహించి
వెసవెస వచ్చి యా♦కసమునఁ బఱ తెంచు,దైత్యులఁ గనుఁగొని ♦ తమ్ముఁ జూచి
యన్న లక్ష్మణ చూడు ♦ మిన్నరాదుల దుష్ట,చరితుల మానవా♦స్త్రంబులిమ్ము
బెనుగాలి వీవంగ ♦ వనదముల్ నల్లడఁ, జెల్లాచెదరు లయి ♦ చీలునట్లు
తే. చెదరఁ గొట్టెద నని దానిఁ ♦ జేతఁ బూని, చూచిమారీచు ఱొమ్మున ♦ నూటి వైవ
దండి శతయోజనంబు లు♦ద్దండ రీతి, వానిఁ గొనిపోయి పడవైచె ♦ వనధిలోన.

కం.మునుఁగుచు మూర్ఛను దెలివిం, గసక చటులమానవాస్త్ర♦కారణమునఁ దాఁ
బెనుగాలికి నొగుడా కనఁ, జనుదైత్యునిఁ జూపి రామ♦చంద్రుం డనియెన్. 206

కం.చూచితె లక్ష్మణ నరనా,రాచము సద్ధర్మయుతము ♦ రాక్షసనరు మా
రీచునిఁ జంపక తోలొని, వే చనియెడి మూర్ఛముంచి ♦ వియదధ్వమునన్. 207

కం.అర్జితమునివర్యులఁ గడు,నిర్దయులన్ దుష్టగుణుల ♦ నిఖిలబుధాసౌ
హార్దులఁ బాపాత్ముల నే, మర్దించెదఁ జూడు నిశిత♦మార్గణశక్తిన్. 208

మ. అని యాగ్నేయశరంబుఁ గేలఁ గొని క్రో♦ధావిష్టచిత్తంబునన్
గనుచున్ వేగ సుబాహుఱొమ్ము పయి డా♦కన్ వైచినన్ దాన నా
దనుజుం డుర్వీ బ్రాను నై పడియె, సం♦తం దక్కురిత్తస్రులన్
ఘనవాయవ్యశరంబునన్ ఫరఁ దొరం♦గం జేసె దరోష్ఠతన్. 209

తే. సవనమును బన్న మొనరింపఁ ♦ దపులుసర్వ,రాక్షసానీక మీగతి♦మ్రందఁ జేసి
మున్నుకదనంబుననుగెల్పు♦గొన్నయింద్రునోజరాముఁడుబుషులచేఁ ♦ బూజఁగొనియె.

ఉ. భాతి దిశల్ వెలింగెఁ బరి♦పాటి సమాప్తము గాంచె నధ్వరిం
బీతి దొలంగె నెల్లయెడ ♦ నింతయుఁ గన్గొని గాధిపట్టి సం
ప్రీతిని రాముఁ జూచి కృత♦కృత్యుఁడ నైతి గుహాక్షి నీవు వి
ఖ్యాతిగఁ దీర్చి తీకతన ♦ సాగ్ధక మయ్యె మదాశ్రమం బనన్. 213

విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులను మిథిలానగరమునకుఁ దోడ్కొని పోవుట.

ఆ. రాచతపసివేల్మిఁ ♦ గాచి యీకరణిని, బ్రోచుకొలము రాచ♦బొట్టియలును
నిదురగొనిరి రేయి[1] ♦ నిండారునెలమిని, వేగుఁబోక యైన ♦ వేగ లేచి. ౭౯౯

ఉ. వేకువకర్మముల్ సలిపి ♦ వీరవరుల్ కుశికాత్మజుం దప
శ్శీకలితాన్యపూజనులను ♦ జేరి నమస్కృతు లాచరించి మా
ధ్వీకరసాధువాక్యముల ♦ వీనులవిందుగ మందలించి ర
య్యా కుశికాత్మసంభవ ద♦యామయభావన యోగపావనా. ౭౯౩

కం. వీరలు మీ కింకరులు న,పారతపోవిభవ యేమి ♦ పనిగల్గిన వే
తీరువ సమర్థు లానతి,మేరగ సెల వి మ్మ దేని ♦ మేకొన వలయున్. ౭౯౪

సీ. అని యిట్లు పలికిన♦యాకుమారకులకు, గాధిపుత్రుఁడుదొట్టి ♦ మేధ గలుగు
తపసు లి ట్లనిరి యో♦దశరథనందన, మైథిలుం డగుజన♦నాధవరుఁడు
పరమధర్మిష్ఠుఁ డై ♦ పరఁగెడి జనకాఖ్య, సవమున కాతండు ♦ దివిరేఁ గాన
నది చూడ మే మంద ♦ ఱురుగువారము నీవు, మాతోడ వచ్చెదే ♦ పూతచరిత

తే. దివ్యకోదండ మొప్పు సం♦స్తవ్యమగుచు,నద్భుతముగొల్పుదానిమ♦హత్త్వమరయ
మున్ను దేవత లొసఁగిరి ♦ జన్నమునను, దేవరాతసమాఖ్యపృ♦థ్వీధవునకు. ౭౯౫

కం. నురగంధరోర్వరగకి,న్నరరథ్యోయఱువరగ♦ణంబు లైనం
గర మరు దది మోపెట్టఁగ, నరఖోటుల నేమి చెప్ప ♦ నాళీకాక్షా. ౭౯౬

కం. ఆవి ల్లెక్కిడుతమి బహు,భూవరు లరుదెంచి దానిఁ ♦ బూరింపక ల
జ్జావనతాననములతోఁ, బోవుదు రే మనఁగ నాత్మ♦పురములక్రోవన్. ౭౯౭

కం. రాఘవ కులదీపక నీ,వాఘను సధ్వీరవరంబు ♦ నచ్చటిదివ్యా
మోఘధనూరత్నంబును, శ్లాఘాపాత్రముగఁ జూడఁ ♦ జనుదువు రమ్మా. ౭౯౮

చం. ప్రథితచరిత్రుఁ డొక్క .క్రతు♦రాజము శస్తవిధిఁ ఘటించి ము
న్నిథిలవిభుండు వేల్పులకు ♦ మేకొనఁ జేసి నితాంతతృప్తి ని
ర్గతికవిరోధ తత్ఫలము♦మాఱుగఁ గోరె సునాభముఁ మనో
రథముగ దివ్యచాపము సు♦రప్రకరంబులఁ; దచ్ఛరాసమున్. ౭౯౯

ఉ. వార లొసంగి యేగి రది ♦ వర్తిలు నప్పటినుండి తన్నృపా
గారమునందుఁ; బ్రత్యహము ♦ గంధమునఁ సుమధూపదీపసం
భారములఁ శుభాశితల ♦ మండిత మై కపుఁబూజ లొందు, నం
చాబుమివర్య లాడఁ దన♦యంచున రాముఁడు లక్ష్మణుండు రాన్. ౭౩౦

[1] పూర్వపాఠాంతరము.

కం.చనఁ దొడఁగి గాధితనయుఁడు, వనదేవతలార మీకు ♦ వర్తిలు శుభముల్
చనియెద మీసిద్ధాశ్రమ,మును వీడి హిమాచలంబు♦పొంతకు ననుచున్. ౭౩౧

తే. ఆశ్రమమునకు వలగొని ♦ యరుగఁ బూనె, నుత్తరపుదిక్కునకు నంత ♦ నొయ్యమూని
వరుని వెంటను జనుమునిఁ♦వసు లనేక,శకటనుల వహ్నులను గొని ♦ చనిరి వేడ్క.

కం.చనియెను ముని వెంటను ద,ద్వనమందలిమృగశకుంత♦తతులుఁ వానిఁ
జనుఁడీ మీ నెలవుల కని, చనవున మరలించి కుశిక♦సంభవుఁ డరిగెన్. ౭౩౩

ఉ. దూరము పోయి పోయి యటఁ ♦ దోయజబాంధవుఁ డస్తశైలశృం
గోరుతటంబున న్నిలువ ♦ నొయ్యన మానులు శోణనిమ్నగా
తీరమునందు నిల్చి నద♦తీర్థములం దొగిఁ దాన మాడి పం
కేరుహబాంధవుండు సనఁ ♦ గృత్యము లన్నియుఁ దీర్చి యోలి మై[1] ౭౩౪

కం.ముందుగ నిడికొని గాధిజు, నందఱు విలసిల్ల నచట ♦ ననుజునితో నా
నందమున రామచంద్రుఁడు, వందన మొనరించి మానిఁ♦వరులకు భక్తిన్. ౭౩౫

ఉ. ఎవ్వనిదేశ మియ్యది స♦చ్ఛుద్ధలతాతరుషండమండితం
బివ్విధ మాలకింపఁగ మ♦హిష్మకుతూహల మయ్యె నంచు వా
క్రువ్వఁగ రామచంద్రు రఘు♦కుంజరుఁ గాంచి తపోధనుండు దా
నివ్విధిఁ జెప్పఁగాఁ దొడఁగె ♦ నెల్లమునుల్ విన నున్నదున్నటుల్. ౭౩౬

విశ్వామిత్రుఁడు తనవంశకథ శ్రీరామునకుఁ జెప్పుట.

కం.కుశుఁడు తపోనిష్ఠ నిరం,కుశుఁడు పితామహునిసుతుఁడు ♦ కుటిలజనాళీ
కశుఁడు హితవిదుఁడు సజ్జన,నశుఁడు మహోమహాఢ్యుఁడు మున్ను ♦ వర్తిలె వశ్వా.

కం.నిర్భరసద్గుణమణి వై,దర్భి మహావంశ తనకుఁ ♦ దగునాలుగఁ ద
ద్గర్భమున నాత్మతుల్యుల, నర్భకులం బడసె నుతుల ♦ నమలినగుణులన్. ౭౩౮

తే. నలువురఁ గుశాంబు డనఁ గుశ♦నాభుఁ డనఁగఁ
బరఁగ నాధూర్తజనుఁడు ♦ వసువు నాఁగ
దీప్తిమంతులు నుత్సాహ♦ధీరతాది
సుగుణలసితులు వా రతి♦శూరు లగుడు. ౭౩౯

కం.క్షత్రియధర్మచికీర్షను, బుత్రులతో ననియెఁ గుశుఁడు ♦ పుణ్యము పెరుఁగుఁ
ధాత్రిని బరిపాలించిన,మాత్రన యటు సేయుఁడీ కు♦మారకులారా! ౭౪౦

ఉ. ఆకుశనందనుల్ నలువు ♦ రాఋషిపల్కుల నాలకించి సు
శ్లోకులు యోగ్యదేశములఁ♦చొప్పులు గన్గొని యందు నిల్చి న్యా
యైకవిశుద్ధు లై జనము ♦ లాఱడి పోవక యుండ నాపట
న్వీకున నేలు చుండి రప♦నీధను లై జసలోకపూజ్యులై. ౭౪౧

---

[1] వ్యంత్రి.

సీ. కడిమిఁ గుశాంబుండు♦కౌశాంబినగరంబు,నతనితమ్ముఁడుమహో♦నయుముమతియు
నాధూర్తరజసుండు ♦ నతులధర్మారణ్య, మనుపత్తనవరంబు ♦ ననఘవసువు
ఘనగిరివ్రజమును ♦ గావించికొని రయ్య, తమకు యోగ్యంబు లౌ♦స్థానములుగ
వారిలో నసుధరా♦నల్లభుఁ డియ్యెడఁ, బ్రజలఁ బాలించెను ♦ బ్రథితరీతి

తే. నీవుహోధారిణీధ్రంబు ♦ లేను దీనిఁ, జుట్టుకొని తేజరిల్లు ని♦చ్చోటఁ బాఱు
మంజుతరశోణనద మది♦మగధఁబుట్టి,హోరరుచిఁ దాల్చు నీయహో♦ర్యములనడుమ.

కం. పాఱును బడమటిమొగ మీ, యే తీపెన్నీటఁ బండు ♦ నెపు డారబముల్[1]
కాఱుకొని కాసుకారున; మీఱెను వసుకృతిని నిది స♦మృద్ధిని వృద్ధిన్. ౭౭౩

ఉ. రూపసి నుంచహాసశశి♦కోచి ఘృతాచిని బెండ్లియాడి యిం
ద్రోపమనైభవుండు నృకు♦లోత్తముఁ డాకుశనాభుఁ డంతట
స్రగ్గవిలాసధన్యలను ♦ నూర్వరఁ గన్యల లోకమాన్యల
స్నిగ్ధితకాంతియుక్తల న♦నిందితరక్తలఁ గాంచె వారిలున్. ౭౭౪

కుశనాభపుత్రికల వృత్తాంతము.

సీ. *పూచినతంగేడు♦పొలుపున మేనులు, పసిమిహొరంగుల♦పసల సీన
విరిసినమల్లెల♦విధ మయి హృ న్వీనఁ,బోవుదువ్వలువల♦గీవి దనర
విచ్చుసశోకంబు♦నుచ్చున భూషల, కెంపులతళతళ ♦ లింపు గూర్ప
గాలికిఁ గంపించు♦కందర్ప కేతనం, బనఁగఁ బయ్యెఁట లసి♦యాడు చుండ

తే. నిండుఁబ్రాయంపుఁబగటున ♦ గండు మీఱి, దండు వెడలినమరు తేజి♦కాండమనఁగ
దండియొయ్యారములను వే♦తండఁయాన, లొండు దినమున నుద్యాన♦మండలమున

ఉ. చేతుల వీణె లూని తమి♦చేతలఁ జేతము లుల్లసిల్ల వ
స్థాతటిదుత్కరంబు లనఁ ♦ జారుశరీరము లొప్పఁ జూపఁ గే
ళీతదధీనచిత్తలయి ♦ లీలల బాలిని బాడుచు న్వనీ
జ్యాతల మందు వెల్గిరి ఘ♦నాంతరతారలచంద మొందఁగన్. ౭౭౬

కం. అసమాసహయోపాస,లసమానలఁ గలితమణిక♦లాపలఁ గని పె
న్వినుమానమ్ముగ మదనవి,కసమానస్వాంతుఁ డయి బ♦గత్రాణుఁ డనున్. ౭౭౭

కం. కోరెవ మి మ్మెల్లర నా, దారలుగా నట్టు లైనఁ ♦ దడయక నరతా
దూరతఁ గని దీక్షాయు,క్ష్మీ రహి మీఱెకరు నుండు ♦ చేడియలారా. ౭౭౮

ఉ. అంగనలార! మిమ్ము గని♦నంతటినుండి యనంగవేదనఁ
భంగిము నొందఁ జొచ్చితి న♦భంగురమోహమున, స్వనత్పరి
ష్వంగిసుఖం బొసంగఁ రె ర♦సంబున, మీకు నురత్వ మబ్జ్ము, మ,
ర్త్యాంగనలందుఁ జంచలము ♦ గావున మీ రెఱుంగరే. ౭౭౯

[1] ఆఁబములు _ పైరులు.

కం. అంగుగ నానంగతిని నె,సంగ నమర్త్యత్వ మబ్బుఁ ♦ జయ్యన ననఁ జ
క్రాంగగమన లని రాసా,రంగతురంగునకు సాప♦హాసవచనములన్. ౨౫౦

ఉ. రాణను భూతరక్షణప♦రాయణతన్ సడిసన్న నిన్ జగ
త్ప్రాణ! యెఱుంగ కుందుమె, చ♦రాచరకోటులయంతరాత్మ వై
భోణిమి నుందు, విట్టి నిను♦బోఁటులకుం బరిపాటి దప్పి భీ
తైణవిలోచనామణుల ♦ నర్పమై యిట్లనమాన పెట్టఁగన్? ౨౫౧

ఉ. ఓపవమాన! ని న్నిచట ♦ నుండఁగనీక తొలంగఁ జేయఁగా
నోపుదు, మైన ని న్నడప ♦ నొల్లము వమ్ముగ మాతపమ్ము పో
నోపము గాన, నీ వెఱుఁగ♦వో యెపు డీకుశనాభకూఁతులం,
బాపము! నీ కెఱుంగఁ దర♦మా మరుఁ డతనుల దుమ్ము గొట్టఁగన్. ౨౫౨

ఉ. దుష్టవిచార! ని న్నిపుడ ♦ త్రుంపక యుండెడిఁగాక తండ్రి, యా
శిష్టునిఁ జుల్కఁ జూడకుము, ♦ చెప్పెద మాతఁడ జ్ఞేఁడు వేల్పుఁ, దా
నిష్టము వూని యేఘనున ♦ కిచ్చునొ యాతఁ డె మాకు భర్త, యీ
కష్టపువాక్యముల్ పలుక♦గాఁ గన కూరక పొమ్ము మారుతా. ౨౫౩

కం. కంజాయతాక్షు లీగతిఁ, గొంజక భాషింప మిగుల♦కోపంబున నా
కుంజరయూథపమేనులు, భంజించెను లోనఁ జొచ్చి ♦ పవనుఁ డదయుఁడై. ౨౫౪

కం. కఱకుటొడల్ వంకనడల్, కుఱుచతోడల్ గలిగి మిగుల ♦ గోమిం గొనుచుఁ
మఱుగుజ్జు లగుచుఁ గడువడిఁ, బఱ తెంచిరి తెఱఁగ లాత్మ♦భవనంబులకున్. ౨౫౫

ఉ. ఇట్టుల యింటి కేగి, మది ♦ హెచ్చినసిబ్బితి సోలి వ్రాల, లే
బట్టులఁ జూచి తండ్రి మదిఁ ♦ బ్రబ్బిన నిబ్బర మేది చింత లో
దొట్టఁగ సంభ్రమంబునను ♦ దోయరుహాయతనేత్రలార! యే
కట్టిడి మీకు నిట్టియప♦కార మొనర్చెను ధర్మదూరుఁ డై? ౨౫౬

ఉ. కన్నుల నీరుగాఁ ఱె నెన♦కంబుగ రిత్తధరిత్రిఁ బొర్లి చా
పన్నదశావశాత్త లయి ♦ పల్కక యుండెద రేల? యెవ్వఁ డా
సన్నవినాశుఁ డాడుఁడు వ♦శా[1]గమనామణులార! యంచుఁ ద
త్ఖిన్నతకుం గతంబు విని ♦ దివ్యమహామహిమముంపు వేచినన్. ౨౫౭

కం. వారెల్ల వారిపూరము, ధారాళముగాఁగ నన్నుఁ♦వమ్ములఁ రాలఁ
సారసభవనిభుపదములఁ, జేరిచి మస్తకము లిట్లు ♦ చెప్పిరి వగచేన్.[2] ౨౫౮

కుశనాభునుతలు తమ్ముఁ బవమానుఁ డవమానించుట దండ్రికిఁ దెల్పుట.

శా. తండ్రీ! యే మని చెప్పువార మకటా ♦ దర్పించి మోహాంధుఁ డై
మండ్రాటం బొదవించె గా డ్పశుభ మా♦మార్గంబునం బొచ్చి, నఁ

[1] వగా = ఆడుచేతుగు [2] ఈ ప్రదేశమునకే కన్యాశుల్కమని పేరు. ఇప్పటివారు కనోజ్ అందురు.

గొండ్రా వల్లభుఁగాఁగ నంచుఁ బలుకం ♦ గోరంగదే నీవు మా
తండ్రిం; దండ్రి యొసంగ నట్లగుత స్వాతంత్ర్యంబు మాకున్నదే. ౭౫౯

కం.జనకుఁడు మాపరమార్థము, కనుఁగొనవా తండ్రిచాటుఁకన్నెలు గామా?
యనకు మధర్మపునుడి మముఁ, గనలింపకు నీకు శుభము ♦ గావుత మనుచున్.౭౬౦

కం.అబ్జజనిభ యిటు పల్కిన, నబ్జాక్షుల మనక పాపి ♦ యవమానించెఁ
గుబ్జలుగా నొనరిచి యను, న్యుబ్జలుగా నున్న వారి ♦ నుత్తమసుతలన్. ౭౬౧

ఉ. నమితవిరోధి యైనకుశనాభుఁడు గన్గొని బిడ్డలార! మీ
రిమ స్తవనీయ మౌ; ఘనుల♦చందము నిట్టిద కాదె, నాదువం
శమునకు యుక్త మైనకృతి ♦ సల్పితి రిందఱు నొక్కమాటగా;
రిమయ కదా సుభూషణము ♦ కాంతలకే స్వగవారి కేనియున్. ౭౬౨

ఉ. సైరణ వాని యం దది య♦సాధ్యపుఁగార్యము, చానిలో నభ
శ్చారుల గూపదర్పితుల ♦ సేఁచుట యంతకు నుత్తమంబు, ని
ష్కారణకారణాకరునిఁ ♦ గాచుట యం దసమానగూప మా
నోరుపు నిండఱుం గొసితి, ♦ రుత్తమ మింతకు నొండు కల్గు నే. ౭౬౩

తే. రిమఁయె దానంబు జేన్నంబు ♦ రిమయ చుండు
రిమయె సత్యంబు సత్కీర్తి ♦ రిమయ కాదె
రిమయె సద్ధర్మ మటుగానఁ ♦ గన్యలార!
రిమను నెలకొని యుండెడి ♦ జగము లెల్ల. ౭౬౪

సీ. అని యిట్లు తనముద్దుఁ♦దనయల నూరార్చి, కుశనాభుఁ డంతటఁ ♦ గొలువు దీరి
కాలదేశంబులఁ ♦ బోల నాలోచించి, తగు వరులకు నీయఁ ♦ దనదుసుతల
విశ్వాసపాత్రులై ♦ వెలయుమహామాత్ర,జనులతో యోజన ♦ సలుపు చుండె
నిశ్వహిఁ గుశనాభుఁ♦డిల।యేల నూర్ధ్వకే, తనుఁడు చూళి యనంగఁ♦దాపసుండు

తే. తపము సేయంగనచట గం♦ధర్వతరుణి, యూర్మిళామహిళాసుత ♦ నోర్మి మీఱి
సోమద యనంగ నొక్కర్తు ♦ సుదతి యతని,యొద్ద శుశ్రూషగావించు♦చుండెభక్తి.

బ్రహ్మదత్తు చరిత్రము.

ఆ. కొన్నివత్సరములు ♦ చన్న నీరీతిగ, దానిభక్తి కిచ్చఁ ♦ దపసి మెచ్చి
సుంసరాంగి! నీదు♦శుశ్రూషకునుమెచ్చు,వచ్చె నేమిప్రియము ♦ వలయు ననిన.

కం.నరినన్యానియలికి[1] ముని, పరితుష్టుండగు ఱొజింగి ♦ భాగ్యం బనుచున్
బరమప్రీతిని మధురా,ధర మధురాలాపకుశల ♦ తపసిం బలికెన్. ౭౬౭

కం.చూళీ దివ్యతపోధన, మూళీ యసమప్రతాప♦మర్దిత హేళీ
కేళీకృతతనువిధి నా, బాళి నీ వడుగ నాదు♦భాగ్యమ కాదే. ౭౬౮

---

[1]వరివస్యానియతి = శుశ్రూష.

కం.బ్రాహ్మణపుంగవుఁడవు స,దబ్రహ్మజ్ఞానైకనిధివి ♦ బ్రహ్మోత్తుఁడ వో
బ్రహ్మనిభ! నాకు నిమ్మా, బ్రహ్మతపోయుక్తుఁ బుత్రుఁ ♦ బరమపవిత్రున్. 218

కం.నా కెవ్వఁ డింటియాతఁడు, లేకుండుట నీక లెలియు ♦ లేదు వివాహం
బోకరుణాకర! యీశర,ణాకలితక్ ననుతఁ జేయ ♦ నగు నీమహిమన్. 220

కం.అన్నెలఁతుకపలుకులకుఁ బ్ర,సన్నుం డై చూళి తనదు♦సంకల్పభవున్
సన్నుతశీలునిఁ బుత్రుఁగ, నన్నారీమణికి నిచ్చి ♦ యనిపెం బ్రీతిన్. 228

తే. బ్రహ్మదత్తుండు సోమదా♦రమణిపుత్రు, డతఁడు గా జయి కాంపిల్య♦యనుపురంబు
నిండ్రుడమరావతిని బోలె ♦ నేలు చుండె, లలితసతీ్ కృతిక్కుల ♦ నలముచుండ.

చం నయముగ బ్రహ్మదత్తుఁ గుశ♦నాభుఁడు వే పిలిపించి కూర్మి స్వా
శేయము నెఱుంగఁ జెప్పి తను♦జాతల నూర్వురఁ బెండ్లిచేయ వి
స్మయముగ సంజఱుం గనఁగఁ ♦ జోనలకే లతఁ డంటఁ దన్మనీ
చయవికృతాకృతుల్ దొలఁగి ♦ సారమనోహరకాంతిసంపదన్. 223

చం.వెలయఁ దనూజలం గనుచు ♦ విస్మయహర్షపరీతచిత్తుఁ డై
నలువుగ వారి నెల్లఁ గుశ♦నాభుఁడు నాధునితోడఁ బంచె, నా
చెలునలఁ బుత్రకానుగుణ♦శీలల సోమద చూచి మేనఁ గ్రొం
బులకలు మొల్క లెత్త మెయి ♦ ముట్టుచు మెచ్చెను వారిఁ దండ్రినిన్. 228

ఉ. ఆవిధి బ్రహ్మదత్తుఁడు ని♦జాత్మభవాశతముక్ వివాహ మై
పోవఁగ దోడుకొంచుఁ దన♦పూర్ణికిం, గుశనాభుఁ డంతటక్
దా విగతాశ్మజుం డగుటఁ ♦ దత్పురుఁ డై సుతలబ్ధి కిష్టినిం
బావనరీతిఁ జేయఁగను ♦ బ్రహ్మసుతుండు కుశుండు పుత్రునిన్. 22౫

చం కనుఁగొని పుత్ర! ని న్నెనయఁ♦గా గలపుత్రుఁడు పుట్టు ధార్మికుం
డనఘుఁడు గాధి, శాశ్వితయ♦శోంచితుఁ జేయు నతండు ధాత్రి ని
న్ననుచును బ్రహ్మలోకమున ♦ కాతఁడు పోవఁగఁ గొంతకాలము
బ్రజన జనియించె గాధి సుజ♦నస్తవనీయుఁడు ధర్మనిష్ఠుఁ డై. 22౬

కం ఆగాధియ నాజనకుం, డోగుణభూషణ కుశాన్వ♦యోద్భవుఁడను నీ
లా గగుటను గౌశికుఁ డని, నే గణనీయుండ నైతి ♦ నిఖిలజగములన్. 222

కం.నాయప్ప సత్యవతినిక్, జాయఁగను బుచీకునకు నొ♦సంగిన సతి దా
నీయొడలితోడ దివముం, దాయం జనె నిజసుశీల♦తామహిమముసన్. 228

ఉ. అంతియ కాక యయ్యమ మ♦హాపగ కౌశికి నాఁగ దివ్య మై
కాంతము నై చెలంగుచు జ♦గద్ధితవాంఛను సర్వదేవతా

క్రాంతము శీతశైలశిఖరంబును దిగ్గె దివంబునుండి, య
త్యంతము నప్ప నెయ్యమున ♦ నచ్చట నే సుఖ నై వసించెదన్. ౨౭౯
కం.ఆసత్యనతీసతియును, భాసురసత్త్వైకధర్మపథచారిణి యై
తా సత్యవతీఖ్యాతిని, భాసిలు నానదికి సాటి ♦ పలుకం గలదే. ౨౮౦
కం.రామా! యాగార్థం బై, శ్రీనుంతముఁ జేరి నిలిచి ♦ సిద్ధాశ్రమమ
ద్భూమిని సిద్ధుఁడ నైతిని, నీమహనీయప్రసాద♦నిస్తులశక్తిన్. ౨౮౧
కం నీ వడిగిన కారణమున, నావంశముచరితరీతి ♦ నాజననవిధం
బీవిషయాఖ్యానంబును, భావనగుణశీల! యెఱుఁగఁ ♦ బలికితి నీకున్. ౨౮౨
ఉ అన్నను రేయి డాసెడిని ♦ సబ్దహితాస్వయ నేఁ గథావళుల్
పద్దుగఁ జెప్పుచుండుటను ♦ భద్రము నీ కగుఁగాక రాఘువా
నిద్దుర పొమ్ము లెమ్ము యిఁక ♦ నిద్దురలే కడు గెట్లు సాగెడిఁ
బ్రొద్దున లేచి శ్రోవ చనఁ ♦ బూనినచో వ్యథ దోప కుండునే. ౨౮౩

[1]రాత్రి వర్ణనము.

శా.ఆ కల్లాడుట మాని నృత్తములయం, ♦ దత్యంతనిద్రాళు లై
జోకం గూర్కొనఁ మృగాండజము, ల♦స్తోకాంధకారంబు న
వ్యాకీర్ణం బయి ముంచె దిక్కులను, సం♦ధ్యం బాసె నల్లల్ల రే,
యాకాశం బుడుపంక్తితో విమలనే♦త్రాప్తిం బలెఁ భాసిలెన్. ౨౮౪
కం.చల్లనితనకిరణంబుల, బల్లిదపుంజీకువాలు ♦ పలుపటియలుగా
నల్లఁదె యుదయించెను జా,బిల్లి జగం బెల్ల ముదము♦పెంపునఁ గ్రాలన్. ౨౮౫
కం.చీఁకటి వెఱవని మూబల,మాఁకలు మొద లైనక్రూర♦ము లగుమెగంబుల్
దేఁకువ రఁక్షస్సంఘము, సోఁకుగమి చరించె నెల్ల♦చోటులఁ గలయన్. ౨౮౬
చం.అని ముని యూర కున్న మును ♦ లంచఱు నాతనిఁ గాంచి మేలు మే
లని వినుతించి మీ యమలి♦నాన్వయ మెంతయు సుప్రసిద్ధ మ
త్యనఘము ధర్మశీలము త్వ♦దన్వయజాతులు బ్రహ్మతుల్యులౌ
మనుజవరేణ్యులౌ నిరుప♦మానులు దివ్యమహానుభావులున్. ౨౮౭
ఉ. వారలలో సుపర్వతతి ♦ వారిజగర్భుఁడ వోలె నీవు దు
ర్వారమహానుభావుఁడవు ♦ రాజితకీర్తివి గాధిపుత్ర! మీ
సారతరాన్వయంబును బ్ర♦శస్తముఁ జేసె నదీమతల్లి నీ
గారపుదోడఁబు ట్టనుచుఁ ♦ గౌతుకమారఁగ బల్క నంతటన్. ౨౮౮
కం అస్తగతుం డగుసూర్యుని,సిస్తున ముని నిదుర వోవ ♦ శ్రీరాముఁడు సం
శస్తగుఁజు ముసిఁ దెలచి తృ,ణాస్తరమున నిదుర వోయె♦ననుజాతునితోన్.౨౮౯

[1]౧౧ వ రాత్రి.

ఉ. తక్కటిరేయి యంతయు యథానుభవృత్తి ముసీంద్రకోటితో
మక్కువ శోణకూలమున ♦ మౌనినిమృగేంద్రుఁడు నిద్ర వోయి తె
ల్లెక్కఁగఁ దూర్పు లేచి కృత♦కృత్యవిధుం డయి కౌసలేయునిఁ
మిక్కిలి గార మారఁ గని ♦ మే ల్కొలిపెఁ మృదుభవ్యసూక్తులన్. ౭౯

కం. తెల తెలవాఱఁగఁ జొచ్చెను, దొలిసంజయు డాసె లెమ్ము ♦ తోయజనేత్రా
కలదుగదా పయనము మీ, కెలమిఁ శుభ మగుత మని ముని♦శ్వరుఁడాడన్.[1]

ఉ. ఆనుడి నిద్ర మేలుకొని ♦ యంబురుహోద్భవుఁడు కల్యవిధ్యను
ష్ఠానము లెల్లఁ దీర్చికొని ♦ చయ్యనఁ దాఁ బయనంబు సేయఁగాఁ
బూని ముసీశ్వరుం గని త♦బోధన శోణము శుభ్రనీర మై
మానితసైకతావళుల ♦ మంజుల మై యలరారె గాధ మై. ౮౧

కం. ఏ రేవునఁ దరియింపం, దీ రగు నీసదిని నా ము♦నిప్రవరేణ్యుల్
కోరి చనెద రే తెరువున, దారి యదియ మన కటంచుఁ ♦ దలఁతుఁ గుమారా. ౮౨

చం. అనిన మహర్షు లంత భృశ♦హర్షమునఁ వనజాలవీథులం
జనుచును వేఁక మీఱఁ దమ♦చాయలు దా రటు త్రొక్కు వేళకుఁ
మునిజనసేవ్యమాన మయి ♦ పుణ్యతరోదక మై మరాళకో
కనికర మైనజాహ్నవిని ♦ త్రోధవనందనయుక్తి డాయుచున్. ౮౩

కం. ఆవిబుధనిమ్నగాతీ, రావని వసియించి యుచిత ♦ మగు నెలవులఁ దా
రా వెనుకఁ దర్పణాదులఁ, గావించి భుజించి యమృత♦కల్పహవిస్సున్. ౮౪

శ్రీరాములు గంగానదీపృత్తాంతము విశ్వామిత్రు నడుగుట.

చం. వరవిబుధాపగావిమల♦వారితటిఁ సికతోరువేదికో
పరి యుపవిష్టు లై నఱుచు ♦ భాసిలు చామునినేత యొప్పఁగాఁ
బరమముదంబునఁ సుగుణ♦భద్రుఁడు రాముఁడు మౌనిఁ గాంచి ని
ర్జరనది మూఁడుత్రోవలుగ ♦ సాగరుఁ జేరుట కేమి హేతువో. ౮౫

ఆ. అనుచు వేఁడ గాధి♦తనయుండు దశరథు,ముద్దుఁబట్టిఁ జూచి ♦ మోదమునను
బలుకఁ దొడఁగె గంగ♦ప్రభవంబు నద్దాని,యభ్యుదయము నచటి ♦ సభ్యు లలర.

కం. కలదు గదా ప్రాలేయా,చలము వివిధరత్నకూట♦చయచుంబినభో
చలము బహుధాతువర్ణో,జ్జ్వల మతిశయశీతవాత♦చలనాతులమై. ౮౭

కం ఆతఁడును హేమాచల,జాత మనోరమను మేన ♦ జాయగఁ గొని వి
ఖ్యాతయశస్స్పృతలఁ దను,జాతల నిరువురను గాంచె♦సంపన్నతలన్. ౮౮

---

[1] ౧౨-వ నాఁటి యుదయము.

ఉ. వారలలోనఁ బెద్ద యయి ♦ వర్తిలు గంగ, ద్వితీయ యీయయుమా
వారిజనేత్ర, వా రెలమి ♦ వర్ధిలు చుండఁగ దేవతార్థ మై
కోరి సురావళుల్ శిశిర♦గోత్రముఁ జేరి మహోగ్ర! గంగ ము
ద్దారిని బాఱఁ జేయు మని ♦ తద్దయు వేఁడఁగ శైలనాథుఁడున్. ౮౦౦

చం. అడిగిన వారి మూసలను ♦ నాఱడిపుచ్చఁగ రా దటన్న యూ
నుడి మది నిల్పి యగ్రసుత ♦ నూల్కొని పుణ్యఁ ద్రిలోకపావనిఁ
గడిమి యభీష్టగామిని జ♦గద్ధితముం ఘటియించు నొంపె న
ప్పుడ యొసఁగఁ గ్రహించి తమ♦భూముల కేగిరి వారు ధన్యు లై. ౮౦౧

ఉ. రెండవకూఁతు రైనయుమ ♦ ప్రీలనియగ్రతపంబు మై జగ
త్కాండము లెల్ల మ్రొక్కఁగను ♦ గ్రాలిన నవ్రతిమూప శైలకో
దండున కిచ్చె భార్యగను, ♦ దాశరథీ! యిటు లోకపూజ్య లై
కొండలజేనియయ్యనుఁగుఁ♦గూఁతులు భాసిలి రిద్ధకీర్తు లై. ౮౦౨

కం గతిమద్వర! తొలుదొల్తను, క్షితిధరవరతనయ గంగ ♦ కెరలుచును నభో
గత యైనవిధం బంతయు, నుతచరితా! నీకుఁ దెలియ ♦ నొడివితిఁ జుమ్మీ ౮౦౩

కం. ఈపర్వతవిభునుత యే, పాపాపహ యగుచు ననక♦వాహిని యై దే
వాపగ యై నాకంబును, బ్రాపించెను నాయనా! ను♦రస్కృతి యైన. ౮౦౪

గంగ త్రిపథగయైనవృత్తాంతము శ్రీరామునకు విశ్వామిత్రుఁడు దెల్పుట.

చం. అన విని రామలక్ష్మణులు ♦ హర్ష సముత్సుకు లై మహోగ్ర యీ
యనఘచరిత్ర దేవమను♦జానుజతము నెంతయు నిష్టక
గొనియెద మాన, మంచుమల♦కూఁతు రదేటికి మూఁడుత్రోవలఁ
గొనె! నది యెట్లు కీర్తి గన ♦ గొప్పగునేఱుల మేలుబంటి యై? ౮౦౫

కం అని రాకొమరులు వేఁడిన, గని వారల మానసధ్య♦గతగాధేయుం
డనియెను వినుఁడీ వినిచెద, నసఘాత్ములార! గంగ♦యూనచ్చరితన్. ౮౦౬

ఉ. పూర్వము రామచంద్ర! నెల♦పూతలదాలుపువేల్పు పెండ్లియై
పార్వతి నిండుహాసమున ♦ భావజ కేళి కుపక్రమింప సౌ
సర్వశ తాబ్దముల్ గడచెఁ, ♦ బట్టి యొకండును బుట్టఁ డయ్యె, లో
పర్వినభీతి గుంపు లయి ♦ బ్రహ్మయు లోనగు బాసవాగ్ధముల్.[1] ౮౦౭

కం. వలిగుబ్బలినుతకడుపున, గలిగినచో భూత మొకఁడు ♦ గలఁ డే యెవఁ డేఁ
బలిమిని నోర్వినటంచును, గలఁకను శితికంఠు డాసి ♦ కలితాండజులు లై. ౮౦౮

తే. దేవదేవ మహాదేవ ♦ త్రిభువనైక,హితరణాత్మక దండంబు ♦ కృత్తివాస
కనికరింపుము మూ మ్రొక్కు♦లను గ్రహించి,జగములోపవసీదు తే♦జంబు మోవ.

[1] బాసవాగ్ధముల్ = దేవతాసమూహములు.

ఉ. దేవియు నీవు వేదహిత♦తీవ్రతపశ్చరణైక శీలతన్
భావజవైరి క్రాలుఁడు, ప్ర♦భాభరితం బగునీదు తేజమున్
నీవ ధరింపుమీ, జగము ♦ నిశ్చలహర్షమునం జెలంగఁగాఁ
గావుము దేవ, లోకము ల♦కాండలయంబునఁ గూల్పఁబోకుమీ. ౮౧౦

చం.అని కొనియాడువేలుపుల ♦ నాదటఁ దాఁ దిలకించి శంకరుం
డనియె సుపర్వులార! యటు ♦ లౌత, ధరింతుము మేమ వీర్యమున్,
జనములు నిర్జరుల్ ననుఖ♦సంపద వర్తిలు చుండ్రుగాక, యే
యనఘుఁడు మోచుఁ జెప్పుఁడు మ♦హత్తర తేజము జాతి నంతటన్. ౮౧౧

ఉ. గారవ మార నిట్లు కఱ♦కంఠుఁడు పల్కిన దేవతాళి యీ
ధారిణి నీదు తేజ చలి♦తం బయినన్ ధరియించు నా భవా
నీరమణుండు పోవిడున ♦ నిండెఁ నకానన పర్వతంబుగా
ధారణి యీశు తేజమున ♦ దానికి బెగ్గిలి దేవసంఘముల్. ౮౧౨

చం.హుతవహుఁ జూచి యి ట్లనియె ♦ నోపుదు వీవ మహోగ్ర పూనఁగాఁ
గ్రతుహరు తేజ నెయ్యుఁ డగు♦గాడ్పును గూడి య టన్ని వల్లె యం
చతఁ డది చొచ్చె దాన నది ♦ యీమ సితాచలరీతి లోకన
మ్మతదిసనాథపావక స♦మగ్రవిభావిభవాభిరామ మై. ౮౧౩

తే. శరవణం బయ్యె సద్దాన ♦ జనన మంది, యనలసుతుఁ డయ్యెఁ గార్తికే♦యప్రభుండు
దానిఁగని వేల్పులెల్ల ని♦తాంతముదిత,హృదయులై పూజ సలిపిరి ♦ యీశుగౌరి.

పార్వతీదేవి దేవతల శపించుట.

తే. వడఁకుగుబ్బలిగారాబుఁ♦బట్టి యంతఁ, గంటుగొని కింక నాతెఱ♦గంటిగములు
గెంటసము లాడెనో వేల్పుఁ♦చుంటలార,యనుభవింపుఁడుమీ చేయు ♦నఘఫలంబు.

చం.అని కనుఁగొనలందుఁ గన ♦ లంతకు నంతకు మీఱి వారలం
గని తనదోయిటన్ జలముఁ ♦ గైకొని మత్తనయాభిలాష వి
ఘ్ననిహతి నొందఁ జేసితిరి ♦ గావున నోసురలార! మీకు మీ
వనితలు బిడ్డలం గనరు, ♦ వార లిఁకన్ మనువారు గొడ్డు లై. ౮౧౬

చం.అని శపియించి భూమిఁ గని ♦ యాఁకర[1] మాఁపక యోసి పాంసులా!
మనుమ యనేకభార్య వయి ♦ మానక నైక విధస్వరూప వై
తనయుఁడు నాకుఁ గల్గుటకుఁ ♦ దాలిమి నోరువ వైతి గాన నీ
కును లభియింప కుండెడిని ♦ గూరిమి పుత్రులఁ గాంచు మోదముల్. ౮౧౭

చం.అని గిరిరాజనందన య♦హంకృతిరోషవరీత యై శపిం
చినఁ బెనుసిబ్బితిం దలలు ♦ జేజెలు వాంచిన వారిదుఃఖముల్

---

[1] ఆఁకర మనఁగా ఆగ్రహము.

గనుఁగొనలేక శంకరుఁడు ♦ గొంచిని గూడి ప్రతీచి కేగి ని
ష్ఠను దప ముండె భూరిహిమ♦శైల్పవరోత్తరశృంగసీమపై. ౮౧౪
కం ఎఱిఁగించితిఁ గఱుకంపుని, తెఱనచరిత్రంబు నెల్లఁ ♦ దెలియఁగ మీకున్
దెఱఁ గొప్పఁగ గంగ తెఱం, గెఱిఁగించెద వినుఁడు తమ్ముఁ ♦ డీవును వేడ్కన్. ౮౧౫

కుమారస్వామి జననచరిత్రము.

ఉ. తొల్లి పినాకపాణి యతి♦దుర్భరఘోరతపం బొనర్పఁగా
నెల్లబుషీశ్వరుల్ దివిజు ♦ లేగి పితామహుఁ గాంచి భారతీ
వల్లభ! మాకు నొక్కదళ♦వాయి నొసంగితి వాశివుండు దాఁ
జల్లనిగుంటిపైఁ దపముఁ ♦ జల్పఁగఁ జొచ్చె నుమాసమేతుఁ డై. ౮౧౦
ఉ. ఆవల నేమి చేయఁదగు ♦ నయ్య జగంబులమేలుకోరి వా
ణీవర! మాకు నేడుగడ ♦ నీ వ కదయ్య, యథోచితంబు నం
భావన సేయవయ్య, యని ♦ ప్రార్థన చేయఁగ వారిఁ జూచి స్రా
హ్మీవిభుఁ డూఱడించుచును ♦ మే లగు తేనియ లొల్కఁ బల్కులన్. ౮౧౧
చం.వలిమలపట్టిశాపవిధి ♦ వాస్తన మయ్యది తప్ప దెప్పుడున్
గలుగదు మీకు సంతు నిజ♦కాంతలయం దది యుండ నిండు, వే
ల్పులమొగ[1] మొక్కనిం దనయుఁ ♦ బుట్టఁగఁ జేయును గంగయందు,న
య్యలఘుపరాక్రముండు పృత♦నాధిపుఁడై మిముఁ గాచు చుండెడిన్. ౮౧౨
ఉ. గంగయు గారవించుఁ దన♦గాదిలిపుత్రుఁడు గాఁగ నాతనిన్,
రంగుగ సన్నుతించు గిరి♦రాజకుమారియు, సందియంబు నా
స్థం గన కుండుఁ డంచన వి♦ధాతను సంస్తుతిఁ దన్ని దేవతల్
చంగున వెండికొండకును ♦ జాగి కృశానునిఁ జూచి ప్రీతు లై. ౮౧3
కం.విశ్వాననలోలాత్మక, వైశ్వానర పడయఁ దివురు ♦ వరబలు సుతునిన్
విశ్వజనీనం బిది నీ,యీశ్వర తేజంబు విడువు♦మీ సురతతినిన్. ౮౧౪
మ. అని ప్రార్థించినఁ బావకుండు సితశై♦లాధ్యక్షుఁడై డాయఁగాఁ
జన నాగంగయు సమ్మతించి సతి యై ♦ సౌందర్యసంపత్తిమై
జనుదేర♦ సకలాంగకంబులను దే♦జస్ఫాతముం జేయ స్వ
ర్ధునిపూరంబు సమస్తముం బరఁ గె నెం♦తో తేజునన్; గంగయున్. ౮౧౫
ఉ. దుస్సహ మయ్యె నోవ నిఁక ♦ దుర్భర మీభవదీయ తేజముల్
ద్రెస్సెడి నంగకంబు లివె ♦ దీనతఁ, జెందితి దగ్ధ నైతి నం
చుస్సురు మంచు నున్నఁగని ♦ నొయ్యనఁ గొమ్ముల వేల్పు[1] భగ్నరం
హస్సురవాహినిం గని న♦యంబునఁ బల్కెను గార్య వేది యై. ౮౧౬

---

[1] వేల్పుల మొగము - కొమ్ముల వేల్పు = అగ్ని.

క.హైమగిరిపాదతలమున, హైమవతీ! విష్ణువు గర్భ ♦ మున నాసతియుక్
బ్రేమంబున నటు చేయఁగ, హేమము రజతింబు నయ్యె ♦ నిల యచ్చోటన్ ౮౨

ఉ. తక్కటిజొన్నభాగములు ♦ తామ్రము నల్లనియిన్ము నయ్యె, ము
న్నెక్కడ సీసముం దగర ♦ మేర్పడె నక్కడ, నట్టి పాఱునా
యిక్కలఁ బెక్కుధాతువులు ♦ వృద్ధిగ నెక్, మఱి గర్భ మేయెడ
న్లక్కఁగ నిల్పె నాశరివ♦ణంబు[1] సశైలము మించె హైమ మై. ౮౩

తే. అచటినృపకులతాగుల్మ♦యనసములును, హాటకం బయ్యె నదిమొన ♦ లగ్నితుల్య
కాంతిసంపద వహియించి ♦ కనక మనఘ, జాతరూపసమాఖ్యఁ బ్ర♦శస్తిఁ గాంచె.

శ్రీకుమారస్వామిజననము.

సీ. అందు జనించిన♦వంవనుఁ గనుఁగొని, బృందారకులును బు♦రందరుండు
నందించి స్తవ్య మీ♦యం దగఁ బెరఁ జేయ, నంచఱిఁ గృ త్తికా♦సుందరులను
డెందంబులను బొంగి ♦ నందనుఁగా మాకు, నొందింతు రే నీయ♦ఱొండు మనిన
సందేహమేల యీ♦కందు జగంబుల,యం దెల్లఁ గృ త్తికా♦వంవనుఁ డనఁ

తే గార్తికేయుఁ డసంగను ♦ గాంచుఁ గీర్తి, ననిన వారలు హర్షించి ♦ యక్కుమారు
బోరుకాడించి[2] చన్నిచ్చి♦పాలఁతు లెల్లఁ, బుత్రుఁడంచునుభావించి♦పాలుపుగనిరి.

క.గర్భపరిస్రవమున బ్రా,దుర్భావము నొందెఁ గాన ♦ దోరంబుగ నీ
యభ్భికునకు స్కందుఁడనన్, స్వోద్భవనములఁ బేరు♦చను ననిరమరుల్. ౮౩౧

క.జాఱఁగఁ జన్నుల పుష్టము, లాఱుగురుం గృ త్తికలును ♦ నటు గదిసినఁ దా
నాఱు మొగంబులఁ గ్రుక్కొని, పోఱఁడు[3] పాలూవి యొక్క♦పూఁటన వెలిఁగెన్.౮౩౨

చం.తనదుబలంబుకల్మి నతి♦దారుణ మూప్రవిదారణంబునన్
ననుజచమూసమూహములు♦పర్వ మణంప, నిలింపు లార్తనా
హినిదళవాయిఁగా సతని ♦ నిచ్చఁగ దా రభిషిక్తుఁ జేసి, రో
యనఘ! సురాపగాచరిత ♦ మంతయు నంటి సవిస్తరంబుగన్. ౮౩౩

క.ఈకొమరసామిచరితం, బాకర్ణించినగుణాఢ్యుఁ ♦ డవనీశ్వరపు
త్రా!కడుధన్యుఁడు పుణ్యుం,డై కల్యాణములఁ గూడు ♦ సనవరతంబున్. ౮౩౪

కం శ్రీకార్తికేయభక్తుఁడ, కాకుత్స్థమణీ! సుఖించి ♦ యిమ్ము సుతపౌత్ర
శ్రీకలితుం జయి మించిన,సాకమురం గాంచు స్కంద♦సాలోక్యంబున్. ౮౩౫

సగరచక్రవర్తివృత్తాంతప్రారంభము.

చం.అని యిటు పల్కి వెండియును ♦ నాధరణీశకుమారయుగ్మముం
గని వచియింపఁగాఁ దొడఁగెఁ ♦ గౌశికుఁడుఁ మును మీఁదుమోహ్యకుం

[1] శరవణంబు = తొట్టినము [2] బోరుకాడించి=స్నానముచేయించి. [3] పోఱఁడు=పోనిచ్చును.

జనపతి సౌరవగ్యుఁ డతి♦సత్కృతిలోలుఁడు లోకపాలనా
వనుఁడు యశోవిభాస్వరుఁడు ♦ వర్తిలెఁ దా సగరాభిధానుఁ డై. ౮3౬

కం.ఆతండు దనకు నొకతను,జాతుండును లేమి మిగుల ♦ సంతాపించెఁ
బూతుండును సద్గుణవి,ఖ్యాతుండును నైనకొడుకు ♦ గలుగునె యనుచున్. ౮3౭

ఉ. నిర్భర తేజుఁ డైనభర♦ణీపతికిఁ సతు లిర్వు, రందు నై
దర్భితనూజ కేశిని సు♦భద్రవిలోలయు నిత్యసత్యసం
దర్భయు జ్యేష్ఠయయ్యెను, ని♦తాంతనుగూప యరిష్ట నేమికిఁ
గర్భజ యైనయసూమతి ♦ ఖ్యాతివహింఁచెఁ గనిష్ఠ భార్యయై. ౮3౮

ఉ. దప్రసమానమూర్తి తన♦దారలతోఁ జని భక్తిమై భృగు
ప్రస్రవణాఖ్యశైలమున ♦ నర్షితఁబు దపం బొనర్పఁ నా
యప్రపతైరి తేజునకు ♦ నాగటఁ దోఁచి భృగుండు నిండుమో
దాస్రులఁ జూచునాతనికి ♦ నర్థిలి నిచ్చె వరద్వయింగృపన్. ౮3౯

ఉ. పుత్త్రులు నీకుఁ బెక్కు రిలఁ♦ బుట్టెద రయ్య, భవద్వయశోలతల్
ధాత్రిని నిండు మెండుగను ♦ ధాత్రివ! వంశకరుండు నొక్కఁడే
పుత్త్రుఁడు పుట్టు నొక్క తెకుఁ ♦ బుత్రకషష్టిసహస్ర మంబుపు
ణ్యేత్ర కొకర్తె కంచను ము♦నింగని మ్రొక్కి యచించి రంగనల్. ౮౪౦

తే. సత్య మగుఁగాక నీసూక్తి ♦ సత్యవచన!
యేకపుత్త్రుండు జనియించు ♦ నెవ్వ తెకునొ
యెవతె కుదయింత్రు బహుసుతు ♦ లెఱుఁగఁ బలుకు
మనిన మీకోర్కి చొప్పున ♦ నగుత మనియె. ౮౪౧

ఉ. అంతట మానికాంతుఁడు త♦నంగనలం గని కాంతలార! మీ
స్వాంతము వొప్పు చెప్పుఁ డిఁక ♦ సంతతికారణ మేకపుత్త్రుఁ డే
కాంతకు నిష్టుఁ డో? బలులు ♦ గాఢయశుల్ బహుపుత్త్రవర్య లే
కాంతకు నిష్టు లౌదు రనఁ ♦ గంజదళాక్షులు మానినవర్యతోక. ౮౪౨

తే. చెప్పి రిట్లని యంగనఁ గే♦శిని పచించె,నంశకరుఁ డైనతనయుఁడు ♦ పే రయు నసుచు
నలసుపర్ణహోగరి ♦ యభిషించె, సుతుల సఖులవిధేవురి ♦ శ్రీతపుత్రాల.

కం.అంశల మిని వీచ్యాని భూ,కాంతుఁడు నిజపురికి సరిగెఁ ♦ గాంతాయుతుఁ డై
యొంతపడి యిట్లు చను నా,కాంతలు గర్భములుదాల్చి ♦ క్రాలిరి వేడ్కన్. ౮౪౪

తే. తామరసనేత్ర కేశిని♦తనయుఁ గాంచె, నతఁడ యసమంజుఁ డనఁగ వి♦ఖ్యాతిఁదనరె
గర్భసంబంధు జనియించె ♦ గలికి సుమతి, కందు నఱువదివేవురు♦కందు లొదవ.

ఉ. దాదులు నేతికుండలను ♦ దచ్చిశుకాండము నుంచి నేర్పు మైఁ
బ్రోది యొనర్చు చుండఁగను ♦ బోయెఁ జుమీ బహుకాల; మంత దా
యాదులు ప్రాప్తయౌవనులు ♦ హారివిహారులు నైరి; యంచు వ్యా
పాదితబాలకుం డగుచు ♦ వర్తిలె నాయసమంజుఁ డుగ్రుఁ డై. ౮౪౬

కం.పౌరులబిడ్డల సరయూ,పూరంబుల వైచి వారు ♦ బుటుకున మునుఁగఁ
నీరంబులపైఁ దేలఁగఁ, దీరంబుననుండి కనుచుఁ ♦ దెంపరి నగుచున్. ౮౪౭

కం.అనుదిన మిటు పాపావహ, మనక శిశులఁ జంపు సజ్జ♦నాహితుఁ బాపుఁ
జనహితుఁడు పురమువలనను, దనయుఁ డనక వెడల నడిచె ♦ ధర్షిష్ణుం డై. ౮౪౮

కం.అతనిసుతుఁ డంశుమంతుఁడు, ఋతవాదియు సర్వలోక♦హితుఁ డై వెలసెఁ
మతియొదవె సగరునకుఁ దాఁ, గ్రతు వొక్కటిచేయ దాని♦కై సని పూనెన్.౮౪౯

సగరుఁ డశ్వమేధము సేయ నింద్రుఁడు యజ్ఞాశ్వ మపహరించుట.

కం.నంధ్యాతాండవునకు సాం,బంధ్యము గలధారిణీధ్ర♦పరివృఢుఁడును నా
వింధ్యానదీధరంబు న,నంధ్యానోన్యేక్షణముల ♦ నఱలు సతంబున్. ౮౫౦

కం.ఆరెంటికి నడుమను సవ,నారంభము సేయ యోగ్య ♦ మగుఁ గావున ధా
త్రీరమణుం డచ్చో సం,భారంబుల నెల్లఁ గూర్చె ♦ ముఖ మొనరింపన్. ౮౫౧

కం.అశ్వాధ్వరి మొనరించుచు, నశ్వముబడి నంశుమంతు ♦ నంపిన నపు డా
విశ్వవినుతధానుష్కుఁడు, విశ్వాసము మెఱయఁ జనియె ♦ విపులబలముతోన్.

కం.పర్వదినంబున మాయ ను,పర్వప్రాగ్రసరుఁ డనుర♦నపువున యజ్ఞో
ర్వంబు నపహరించిన, సరోపాధ్యాయు లనిరి ♦ సగరునితోడన్. ౮౫౩

ఉ. కర్తను నిన్నుఁ గైకొనక ♦ కార్యము భంగము సేయఁ గోరి యే
ధూర్తో హరించె వారువము ♦ దోసము, దీన ఘటిల్లుఁ గీడు భూ
భర్తకు నీకు మాకు, సటు ♦ ప్రాప్తిల కుండఁగ నశ్వహన్మనం
హర్తవు నౌచు యజ్ఞమును ♦ సాంతముఁ జేయు నృపాలకాగ్రణీ! ౮౫౪

కం.ఋత్విజు లిటు పల్కిన విని, సత్వరుఁ డై సగరుఁ డాత్మ♦జాతులఁ ద్రిజగ
జ్జిత్వరులను నఱువదివేల్, సశ్వాన్వేషకులఁ గాంచి పలికెఁ ♦ సంభ్రమ మమరన్.౮౫౫

సగరకుమారు లశ్వమునిమిత్తమై భూమిని ద్రవ్వుట.

సీ. సుతులార! దివ్య లే♦జులు ఋత్విజులు నన్ను,నపంత్రఏంతపుఁ గ్రతు♦తంత్ర మునుపఁ
జోరత రాక్షసుల్ ♦ వారువంబును గొని, యేగుటఁ గన నైతి ♦ నీర లెల్ల
జలనిధివలయిత♦సర్వసర్వంసహా,చక్రంబు వెదుకుఁడు ♦ సత్వరముగ
నొక్కొక్క యోజనం ♦ బోలిమై దొంగయు,మావుఁ జేయుఁడాఁక ♦ మరలవలదు

తే. ఋత్విజులు మనుమండును ♦ నేను నిచట, నుండువారమునైంధవ♦మొదవుదాఁక
నిది యనుజ్ఞగఁ గొని చనుఁ ♦ డీ రటన్న,హృష్టమానసు లై వారి ♦ లేగి యంత.

తే. యోజనాయామవిస్తార ♦ మొక్కఁడొకఁడ, నాకపాయుధశిఖరాభ♦నఖరముఖను
నుగ్రశూలహలంబుల ♦ నుర్వీ జీల్వ, దార జనియించె దుస్సహాం ♦ బైనరవము.

కం.నీల్గెడిచిలువలతుటుములు, యీల్గెడిపొలదింకిగములు[1] ♦ యేడుపుటులివుల్
మాల్గెడిరక్కసిమూఁకల,మూల్గులు నగ్గోస[2]లందు ♦ ముస్తర మయ్యెన్.

కం లఱుతనదివే లాపుడ యా,యఱుతనదివేపుకును ద్రవ్వి ♦ రాబలితలముల్
గఱకుఁదనంబును గొని చిం,దఱవందఱ చేసి రెల్ల♦ధరణీతలమున్.

దేవతలు బ్రహ్మతో సగరకుమారులవలనిరాయిడి విన్నవించుట.

కం.డంబున సధారణీధర,జంబూద్వీపంబుఁ ద్రవ్వి ♦ సగరాత్మజు ల
శ్వంబును వెదకఁగఁ బొచ్చిన, నింబటి గంధర్వనాగ♦బృందారకులున్.

సీ. కాంచనగర్భునిఁ ♦ గానంగనేరి సం,భ్రాంతమనస్కులై ♦ పల్లటిలుచు
నాతనిఁ గని దేవ ♦ భూతలం బెల్లను, సగరాత్మజులచేతఁ ♦ జక్కఁబడియె
గుట్టంబుకొఱకు నై ♦కట్టులు చేకొని, మిట్టులతో నేలఁ ♦ దొట్టి వెట్టి
పెక్కురు పెట్టఁగ♦బీరంబుఁ బెడఁబాపి, పాతాళతల మెల్లఁ ♦ బాఁతు గలఁచి

తే. రితఁడె మామావుదొం గని ♦ యిదిగొవీఁడె, తురికిజన్నంబుఁ జెఱిచిన♦దుండగీఁడ
టంచుఁ జెలఁరేఁగి సర్వీభూ♦తాపళులను, భారి సమరుచు నున్నారు ♦ భారతీశ.

చం అనుడుఁ బితామహుం డను మ♦హాభయకంపితనిర్జరాళులల
గని సురనర్యలార! నవ♦ఖండయుతావని యెల్ల వాసుదే
వునియది, యమ్మహామహుఁడు ♦ పూనుచుఁ గాపిలరూపుఁ దాల్చు మే
దిని, నటు గాన సాగరులఁ ♦ దీర్చుఁ గ్రుథోగ్రహుతాశనార్చులన్.

తే. కల్పకల్పంబుసంచు నీ♦కరణి ధాత్రి, యల్లఁ ద్రవ్వఁగఁ బడు చుండు ♦ నేల వగవ?
నగును నాశంబు నిజము స్వ♦ల్పాయు లైన,సగరసుతులకు నంబర♦చారులార.

తే. అనిన ముప్పదిమువ్వు రా♦యమరనరులు, వచ్చుతోవన పోయిరి ♦ నవనకట్టి
వారివాగినెలవుల క♦పార మైన,సంతసం బెడఁ గ్రాల నా♦సగరసుతులు.

చం.అట మహితాగ్నిటం బుడమి ♦ నంతయుఁ ద్రవ్వి ప్రదక్షిణంబుగాఁ
జటులతఁ జుట్టి వారునము♦జాడఁ గనుంగొనఁ జాల కంద యో
క్కటిగను జేరి తండ్రిఁ గని ♦ వ్రాతల మంతయుఁ ద్రవ్వి విక్రమో
ద్భటసురు ద్యోగికిన్నరులు ♦ భంగపడఁ వధియించి యెంతయున్.

ఉ. మిట్టును బల్ల మం చసక ♦ మేదిని యంతయు రోసిరోసి యా
గుట్టముపోబడిం గనక ♦ గొబ్బున సచ్చిలి మంచుఁ బొక్కఁ గ

---

[1] పొలదింగములు — మాంసముతినువాని సమూహములు. [2] నగ్గోసలు — నూచగుదిబ్బలు.

న్నెట్టి యొనర్చి చిట్లున మ♦హీరమణీరమణుండు పల్కు- నా
కుట్టిలఁ ద్రవ్వుఁ డింక ధర ♦ గుట్టపుదొంగను దేక న్యస్థ లై. ౪౬

సీ. పత్తుఁ రే మరలుఁడీ ♦ వ్రచ్చుఁడీ సర్వంబు, రాకుఁడీ కార్యంబు ♦ గాకమున్న
యని తండ్రి పల్కిన ♦ విని యెల్లరును వేగ, మేగి రసాతల ♦ మెల్లఁ ద్రవ్వి
యచ్చో విరూపాక్ష ♦ మనుదిశానాగంబు, నెద్ది పెన్నగమున ♦ కుద్ది యగుచు
నుర్విని మోచుచోఁ ♦ బర్వదినంబుల, భారఖేదంబును ♦ బాపుకొనఁగ

తే. శిరము నణఁకింప దానన ♦ ధరచలించు, నట్టియేనుంగు వలగొని ♦ దిట్ట లగుచుఁ
దూర్పు భేదించి వలకడఁ ♦ దొఱిగి వెట్టి, యట నుహోప్పన్న మను పేరి♦హాస్యఁ గాంచి.

ఉ. దానిని జుట్టి వచ్చి విన♦తప్రథమాంగకు లై ప్రతీచినిఁ
మానక త్రవ్వి యచ్చటను ♦ త్రొక్కొఁర మో యన నొప్పదాని నా
శానుతనాగముం గనుచు ♦ సామనసాఖ్యము మ్రొక్కి దాని కీ
శాసనశాఖ కేగి సిత♦నామజవర్యము, గాంచి భద్రమున్. ౪౯

కం.మంచును బోలుచు సితరుచి, నంచిత మగుదానిఁ గుశల ♦ మడుగుచుఁ జని యా
పంచాస్యదిశను ధర భే,దించిరి సమకట్టి రోష♦దీపితమతు లై. ౫౯

సగరకుమారులు కపిలుకోపాగ్నిని భస్మీభూతు లగుట.

ఉ. రాకొమరుల్ మహాబలప♦రాక్రమశీలురు త్రవ్వుచోట ను
ద్రేకిత వాసుదేవుని స♦కీణతపోమయు దేవదేవుని
న్యాక్కటయోగశీలుని స♦నాతను నాతనిదాపునందు హే
మాకలితాశ్వముం గనుచు ♦ సంతస మందుచుఁ గ్రోధమూస్ఫ లై. ౫౦

చం.నిలు నిలు మోరిచోర! తగు♦నే యిటు జన్నపువారువంబు మ్రు
చ్చిల? మునిమ్రుచ్చనై యిచటఁ ♦ జేసిన బూమెలు మోసపోదు మే,
తెలియవె సాగరావళులఁ ♦ దీరు నె డొంగినయంతమాత్రనే,
పలువ మదీయ ఘోటకముఁ ♦ బట్టినీ కిఁక నేది దిక్కురా. ౫౨

కం.జంకక యిటు పల్కినయా,మంకులఁ గని కపిలమౌని ♦ మండుచుఁ గినుకన్
హుంకారముఁ గావించిన, బింకము చెడి వారి లైరి ♦ వెలిమిడిప్రోవుల్. ౫౨.౨

సీ. అక్కడ సగరుఁడు ♦ స్రుక్కుచు నాశ్రమో, ద్దేశంబు చాలం బైన ♦ బిడ్డలెల్ల
రామికి వగచి గా♦రాముమన్ననిఁ జూచి, నాయనా! నీకు లేఁ♦బ్రాయ మైనఁ
గృతవిద్యుఁడవు మతి ♦ కృతహస్తుఁడవు మహో,దారవరుండవు ♦ ధీరతాది
సద్గుణంబులఁ బూర్వ♦జనపాలురను బోలు,వాఁడవు గుట్టింబు♦వలతి యొఱిఁగి

తే. పిన్నతండ్రు లదేగతిఁ ♦ జన్నవారొ, వారిపోబడి యూరసి ♦ వత్స! రిమ్ము
నీకతంబున జన్నంబు ♦ నేను నిర్వ,హింపఁ గలవాఁడ వేగ నీ ♦ వేగి రిమ్ము. ౫౩

తే. భూమిలోపలఁ గల్గిన ♦ భూతతతులు, భూరిసత్త్వవిశిష్టములు ♦ పురుశరీర
వంతములు గాన వానిని ♦ ర్వాపణార్థ, మసియుఁగోదండమునుగొని ♦ యరుగవయ్య.

క. మొక్కఁదగువారి కెల్లను, మొక్కుము విఘ్నంబు సేయు ♦ మొఱకుల బలిమిఁ
దక్కఁగొనుము కదనంబునఁ, జక్కఁగఁ జనుదెమ్ము కార్య ♦ సాధకుఁ డగుచున్. ౨౭౫

అంశుమంతుఁడు యజ్ఞాశ్వము వెదకఁ బోవుట.

చం. అన విని యంశుమంతుఁ డటు ♦ లౌ నని ఖడ్గియు ధన్వి యూచు గ్ర
క్కునఁ జని పిన్నతండ్రు లిల ♦ ఖాతముచేసినచొప్పు నట్టి భూ
మిని వడిఁ బొచ్చి యచ్చట ను ♦ మేరుసమోరుదిశాగజంబుఁ గ
న్గొని వలగొంచు వేఁడెఁ దమ ♦ గుజ్జుముచొప్పుఁ బితృవ్యసంస్థితిన్. ౨౭౬

ఆ. అంశుమత్కులీను ♦ నంశుమంతునిఁ జూచి, దిగ్గజంబు పలికె ♦ దివ్యతేజ!
యబ్బు నీకుఁ దేజి ♦ గొబ్బున నీవు కృ, తార్థుఁ డగుచుఁ బురికి ♦ నరుగఁ గలవు.

తే. అనిన నాపల్కు లాలించి ♦ యచటు విడిచి, చనుచు దిగ్గజపంక్తిని ♦ సరవిఁ గాంచి
యపచితి నొనర్చి యర్థించె ♦ నశ్వవిధమునఁ, బిన్నతండ్రులచొప్పును ♦ బ్రేమనవియు.

కం. మఖభూతకమును గొనుచును, సుఖముగ మరలంగఁ గలవు ♦ నుమ్మీ నీ వీ
ముఖముగఁ జను మన నాశత, మఖవిక్రముఁ డట్ల యరిగి ♦ మార్గమునందున్. ౨౭౯

తే. పిన్నతండ్రులబూదిప్రో ♦ వున్నఁగాంచి, సైఁపఁగారానిదుఃఖాన ♦ సంతపించి
వా విడిచి యేడ్చె వారల ♦ వధమునకును, జనకదుఃఖంబు సుతునకు ♦ సహ్య మెట్లు?

పితృవ్యులకై వగచు నంశుమంతుని గరుడుం దూరార్చుట.

ఉ. కన్నుల నీరు జాలుగొన ♦ గద్గదికం గొని మేతమేయు చం
దున్నహయంబుఁ గాంచి తగ ♦ వూహ యొనర్చి జలక్రియాదులం
గ్రన్నన దీర్ప రోయఁ గన ♦ రా దొకఁడైని జలాశయంబు; త
ల్చిన్నత నన్నిచోట్లఁ బరి ♦ కించుచు దూరమునందు నొక్కఁడన్. ౨౮౧

చం. కనియెఁ బితృవ్యమాతృలు ఖ ♦ గప్రకరప్రవరేణ్యుఁ బుణ్యపా
వనజనతావగీర్ణుని సు ♦ వర్ణసనగ్ను సుపర్ణ నంత స
ద్వినతతనూభవుండు పృథి ♦ వీవరపుత్రునిఁ జూచి పల్కె స
జ్జనుతఫణీశతా! భువన ♦ సస్తుత మీవధ కుందు మానుమీ. ౨౮౨

ఆ. అప్రమేయుఁ డైన ♦ హరి కపిలాకృతిఁ, గసి మసంగి వీరిఁ ♦ గసిమసంగి
మసిగఁ జేసెఁ జుమ్ము ♦ మహితవిక్రములకు, వగవఁ జన్నె రాజ ♦ వర్యతనయ. ౨౮౩

ఉ. శూరుల కీధరామరని ♦ షూదిత మాన్యులకుఁ [1]నివాపముల్
వారిజమిత్రనంశ్య! తగ ♦ నా తగువారిని నీయ కిట్లు ని

[1] గ్రొన్నఁ బోఁపమునఁ బచ్చినవారి కన్యర్థ మెతుఱులేదు.

స్సారపుసారసాకరము♦సారములం గొని యీయఁ బూనఁ?నీ
హారధరాధరాగ్రతన♦యాంబువులం ఘటియింపు మే లగున్. ౪౧

అంశుమంతుని గర్వత్యంతుఁడు గంగఁ దేర బోధించుట.

ఉ. పావనశీల! వీరివగు♦భస్మసమూహముమీఁద నాజగ
త్పావని పాతె నేని పర♦భావితనారకమార్గ లౌచు సం
భావన పొంది నాకమున ♦ భావన కందనిసౌఖ్యసంతతుల్
వావిరిచేవడఁ♦ సతము ♦ వాలఁ గలా రిటు చేయు పుత్రకా! ౪౧

కం.చేవాటునఁ[1] జరియించెడి,యీవారువమున్ గ్రహించి ♦ యగుగుము వత్సా
కావింపు తాతజన్నము, వేవే పారంబుముట్ట ♦ విశ్వం బెఱుఁగన్. ౪౨

సీ. ఆఖగేంద్రునివాక్య ♦ మాలించి యంశుమం,తుఁడు వోయి పురికిఁ♦దురికిఁగొనుచు
దీక్షితుఁ డై యున్న ♦ యాక్షితిపాలుని, వీక్షించి సర్వంబు ♦ విన్నవించె
నైన తేయునిబోధ ♦ లోనుగాఁగలవట్లు, లంతయు విని న్యగ్రా♦క్రాంతమతిని
సగరుండు మిక్కిలి ♦ భాగిలి జన్నముఁ దీర్చి, విహితకల్పము యథా♦విధిగ వంతఁ
తే. దనదుపురిఁ జేరి యాకాశ♦ధునిని ధరణిఁ, జేరఁ దేరింప మార్గంబు♦ నేర కతఁడు
చాలఁ దలపోత ముప్పది♦వేలయేండ్లు, ధరణిఁ బాలించి దివమున ♦ కరిగెఁ బిదప. ౪౩

చం.ప్రకృతిజనంబు లెల్లరును ♦ రాజుగఁ గోరిరి యంశుమంతు ధా
ర్మికవరు, నాతఁ డాశ్రజ న♦మేయబలుం గనుచుఁ దిలీపునిఁ
సకలధరిత్రి యాతనిభు♦జంబుల నిల్పి తపంబు చేసె మై
హికగిరిరాజకూటమున ♦ కేగి భయంకరనిష్ఠ గంగకై. ౪౪

తే.ముప్పదియు రెండువేలేండ్లు ♦ మొనసి తపము, సలిపి గంగను దేలేక ♦ స్వర్గ మరిగె
నాపుడమితేఁడు పిదప దిలీప విభుఁడు, తాతలమృతికి దుఃఖప♦రీతమతిని.౪౫

కం.నీఁగంగఁ బితలఋణము, దీఁగం గనుఁ బెట్లొ గంగఁ ♦ దిప్పలపై నే
నీఁగంగా జేయు టెటో, యీఁగం గాండములు వారి ♦ కెట్లయ్యెడినో. ౪౬

సీ. అనుచుఁ జింతావశుఁ ♦ డయి సల్పి సెక్కులు,ధ్వరముల నాకమూఁదు♦పదులవేలు
వర్షముల్ పాలించి ♦ వసుధను బితరుల, నుద్ధరింపఁగఁ జాలు♦నోజ లేక
శోకావిలుం డయి ♦ నాకలోకముఁ జేరె, సుతు భగీరథు భూమి♦పతిఁగఁ జేసి
యతఁడు రాజర్షి యై ♦ హితము నాలోచించి, యనపత్యుఁ డగుటచే ♦ నఖిలధరణి
తే. యాప్తసచివాగ్రణులకును ♦ నప్పగించి, గంగఁ దేరింపఁ బూని గో♦కర్ణమునకు
నరిగి పంచాగ్నిమధ్యంబు♦నందు నిలిచి, నిర్జితేంద్రియుఁ డయి కడు♦నిశ్చలముగ.

భగీరథుఁడు గంగకై తపంబు చేయుట.

ఉ. వర్షము లొక్క వేయి యసి♦వారితవిక్రముఁ డూర్ధ్వబాహుఁ డై
వర్షము గాలి నాక, కొని ♦ వన్యములన్ గొన కొక్క తీవ, సో

---

[1] చేవాటున = సమీపమున.

త్కర్షతపంబు సేయఁగను ♦ దద్దయుఁ దా నెద మెచ్చుచుం జతు
శ్శీర్షుఁడు నిర్జరర్షిపతి ♦ చెంతలఁ గొల్వఁగ నచ్చి యిట్లనున్. ౪౨-౨

శా. ఎత్తాన! లెమ్ము భగీరథా! వరముల ♦ న్వాంఛింపుమా నీదుని
ష్కాంతాతులతపస్సమాధి కెద మెచ్చుకొ నచ్చె నం చన్న నా
సత్తేజన్యధనుండు లేచి విచికి♦త్సాదూరుఁ డై చూచి భా
స్వత్తేజోవర్ణశరీరు హస్తపుటముల్ ♦ సంధించి తా నాదరం. ౪౨-౩

తోటకము. జగదీశ్వర నాకుఁ బ్ర♦సన్నుఁడవే, నొగి నాతపముఁ ఫల♦యుక్తము యేఁ
సగరాత్మజు లంతము ♦ నావలనఁ, వగ దీఱఁగఁగాంత్రు ని♦వాపములన్.

కం. హైమవతీజలములఁ బ్ర,తామహభసితములఁ దడుపఁ ♦ దా రరుగఁగ స్వ
ర్భూమికి; వంశము నిలువం,గా మహి సుతు లొదవ వరముఁ ♦ గరుణింపు మనన్.

కం. దుర్ధర్ష! యట్ల యగు నా,స్వర్గస్థుని దివినుండి పడఁగ ♦ త్రోతలమునకుఁ
దుర్ధరము గాన వేఁడుము, యర్థేందుకిరీటు; నోపఁ ♦ డన్యుఁడు సైపన్. ౪౨-౬

కం. అని యిట్లు పల్కి యూరా,జునకుఁ మఱి నాకనదిని ♦ జూచి సతీ యీ
యనఘునికోఁక దీర్పుమ, యని యంతర్ధాన మయ్యె ♦ నమరులతోడన్. ౪౨-౭

కం. ఈవిధి విధి పల్కి తిరో,భావంబును బొందఁ దనదు♦భావమున హరుఁ
భావించి బాటనవ్రే ల్వను,ధానరుఁ డిల మోపి యేఁడు ♦ తప మొనరించెన్. ౪౨-౮

ఉ. బాహులు మీఁది కెత్తుకొని ♦ పట్టుక యింతయు లేకయుం బృష
ద్వాహము భోజనంబుగను ♦ స్థాణువుపోలిక నిట్ట నిల్చి యూ
యూహతలఱుణుండు పద♦నారిని గొల్వ సహస్రి శంబు గో
వాహనుఁ జేసి యూఢరణి♦వ్రజభునిం గని పల్కుఁ గూర్మితోన్. ౪౨-౯

సీ. ప్రీతుండ నైతి నో♦నృపతికులాగ్రణి, శిరమున నహీయింతు ♦ సురసరిత్తు
నని పల్కి నంతనే ♦ యాకాశవాహిని, గర్వసముద్రేక♦గరిమఁ దలఁచె
నోపు నే నాదునా♦టోపంబు నీతఁడు, వీనిని గొని యేగు♦దాన నిపుడ
పాతాళమున కని ♦ భయదగాంభీర్యసంబున, దుస్సహావేగంబు ♦ తోరముగను

తే. బాహుదెంచెడిమిన్నేటి♦పటిమఁ, జూచి, దానిగర్వం బెఱింగి భ♦వానివిభుఁడు
నోమసంరంభమూర్తి యై ♦ రూపు మాపఁ, దలఁచె నంతఁ హిమావనీ♦ధరనిభంబు.

గంగ రుద్రజటాజూటంబునఁ దిరుగుచు పడుట.

కం. రుద్రజటాగహ్వరమును, బ్రాంతంబుగఁ బొచ్చి వెలికి ♦ రా జాలక యా
ర్తిద్రంబుగ భ్రమియించు చు,నద్రినిమును బొందె గంగ ♦ బహుసంవత్సరముల్.

కం. చొచ్చుటయు కాని వెలికిని, వచ్చుట లే కున్నఁ జూచి ♦ వసుధాపతి పెం
పచ్చుపడం దప మొనరిచె, నచ్చరితా' శివునిఁ గూర్చి ♦ సవమలనిష్ఠన్. ౪౩-౧

సీ. వానికి మెచ్చి భ♦వానీభవుఁడు గంగ, జడలగుంపు లొకింత ♦ నడలఁ బుచ్చి
బిందుసరోవరం♦బందుఁ దా విడువఁగ, నేమపాయలుగాఁగ ♦ నేఁగు పాతె
హ్లోదిని పావని ♦ యనఁగను సళిని నా, భాయలు దూర్పుగఁ ♦'భాఁతఁ బొచ్చెఁ
బడమటిదెనగాఁగఁ ♦ భాగీరథూఁడు|నుచఱు, వన సీతయన సింధు ♦ వసఁగ నెగడి

తే. యందు నేడవ[illegible] ♦ నృపతి
నానమహాతేజుఁ డొక్కఁ♦డన్నిట మెక్కి
ముందు చన మింట గంగ యా♦స్యంగనంబు
వెనుకఁ జనె భూమి నుతియింప ♦ విబుధగణము. ౯౦౩

కం అచ్ఛస్యుతి దివివలనన్, విచ్ఛిత్తిని బొంది పొంది ♦ విశ్వేశుజటన్
గచ్ఛపజలచరయుక్తి స,విచ్ఛిన్నముగాఁగ గంగ ♦ పృథివిం బాఱెన్. ౯౦౪

ఉ. అంతట దేవమౌని సుని♦యుష్టనరుల్ గ[illegible]సంభ్రమంబునన్
దంతితురంగసంఘములఁ ♦ దాఁకు మహోసగరోపమాసయా
నాంతరవీథుల న్నిలిచి ♦ యబ్బుర ముబ్బతిలంగ నంబరా
భ్యంతరసీమ నైలత[illegible]♦యూపతనంబును గాంచి రెంతయున్. ౯౦౫

కం.క్షితికిని డిగునురతతితో, ద్యుతి మెఱసెడి తద్విభూమ♦ణోత్కరములతో
గతతోయద మగుగగనము, శతభాస్కరయుతమసంగ ♦ సంశోభించెన్. ౯౦౬

కం.చంచలశఫరీపన్నగ,సంచయగురుశింశుమార♦సంహతితో రా
ణించె వియత్తల మప్పుడు, చంచలలను నిండి యున్న♦చందము దోఁపన్. ౯౦౭

కం.నదియురనడి నలుగడలం, జెదరిన వెలినురుఁగుతోడఁ ♦ జెలువలరె సిత
చ్ఛదతతితోఁ గూడిన శా,రదనీరదముల నభంబు ♦ రాఁగించు గతిన్. ౯౦౮

ఉ. ఒక్కొకచోట ఱాఁగ యస ♦ నుద్దవిడిం బరువెత్తు, నొక్కచోఁ ౮
జక్క గభీరత న్నడుమ ♦ సాధ్వియటుల్, మఱి భోగినీగతిన్
మిక్కిలి నక్రమార్గ యగు, మిగ్గున నగ్నికియట్లు గంతులన్
స్రుక్కటలాడు, నొక్కయెడ ♦ దోఁచు నితంబిని యట్లు మందతన్. ౯౦౯

కం పాతెడినీరును నెదురై, పాఱెడినీరంబుఁ దాకి ♦ పై కెగిరి పడుఁ
మీఱిససిరి నడుమను రా, వీఱిడి దా మిడిసిపడఁగి ♦ విధ మెసఁ దోఁపన్. ౯౧౦

కం.భ్రష్టం బై హరుశిరమున,భ్రష్టం బై సురల భూమి ♦ పొందమునందున్
విష్టపములు వెల సెను నది, కష్టాత్మికపాపహరి♦కం బయి ర్తిన్. ౯౧౧

ఉ. దేవఋషుల్ సురల్ నను♦తీతలవాసులు వాగ్ధి రంగణం
బౌనన మీఁజలంబు హర♦నుస్థగసంయతిశం బటంచు,నం

దావల ఘోరశాపహతు ♦ లై దివి నుండి ధరిత్రిఁ గూలు నా
దేవతలెల్లఁ గ్రుంకు లిడి ♦ దివ్యతఁ గాంచి రపాస్తదోషు లై. ౯౧౨

చం. ధరణిజనంబు గ్రుంకి విగ♦తశ్రమ మై చెలువారె, నంత నా
యరుణకులావతంసముశే♦తాంగము ముందుగఁ బోవ గంగ యా
యరవము వెంట నంటె ♦ సనురాపరకిన్నర యక్షపాళులా
సురధుని వెంబడించెఁ; జను♦చో నది జహ్నునియజ్ఞవాటమున్. ౯౧౩

జహ్నుముని గంగాజలంబుల నెల్లఁ ద్రావుట.

ఉ. ముంచె నిజాంబుపూరముల ♦ ముంచిన నామని దానిగర్వ మూ
హించి సరోషుఁ డై జలము ♦ నెల్లను ద్రాగ నిమేషమాత్రఁ, బూ
జించుచు నమ్మహామహు స♦శేషమునీశ్వరులెల్ల న
భ్యంచితరీతి నీదునుత♦యక్రతు గాంచును వీడు మం చనన్. ౯౧౪

తే. దాన సంతుష్టి చెంది య♦త్తపసియవుడు, వీరులను దానిఁ బోవీడె ♦ విస్మయముగ
దాన జహ్నునినుత యని♦తరణికిలుఁడ, జాహ్నవియనంగఁబరఁగెనీ♦సారతటిని.

ఉ. అంత మఱిఁ భగీరథర♦థానుగ యై మినువాక యాఁక లే
కెంతయు నబ్ధిఁ జొచ్చి తడ♦భీప్సితసిద్ధికి లేలిహానతో
కాంతముఁ దూఱి యారవికు♦లాగ్రణితాతలబూదిమోద నే
కాంతము పాఱ వారు హత♦కల్మషు లై దివి కెగి రందఱున్. ౯౧౬

భగీరథునకు బ్రహ్మ ప్రత్యక్షమగుట.

ఉ. అంచితరీతి నానృపలి ♦ యట్టులు గాంగిరుధంబు వె న్కొనఁ
సంచితసాధుకీర్తి లగు♦సాగరు లెల్లరు భస్మనాత్మకృతిఁ
గాంచినచోటి కేగి గతి♦గాననివారలబూదిరాసులఁ
ముంచినఁ జక్క వచ్చి నృప♦ముఖ్యునిఁ గాంచి విరించి యి ట్లనున్. ౯౧౭

సీ. రాజేంద్ర! సగరత♦నూజాతు లఖువది,వేవు రిప్పుడు దేవ♦భాన మంది
త్రిదివంబు ప్రాపించి ♦ రువధని నీరంబు, లెంతదాఁక రహించు ♦ నంతదాఁక
వారును దివ్యు లై ♦ సౌరాలయంబున, నుండంగఁ గలరు; భూ♦మండలమున
గంగ నీకూఁతు ర♦నంగ విఖ్యాత యౌ,నీపేరఁ బరఁగును ♦ నేఁడుమొదలు

తే. దేవతటినియు గంగ నాఁ ♦ ద్రిపథగ యన
వెండి భాగీరథి యనంగ ♦ వినుతిఁ గాంచి
మూఁడుపేరులఁ, బొలుఁటి ♦ మూఁడుమార్గ
ములను త్రిపథగ యనుపేరు ♦ మొనసి యుండు. ౯౧౮

ఉ. తాతల కెల్ల నీ వుసక ♦ దానము లిచ్చుటఁ జేసి నీప్రతి
జ్ఞాతము దీర్చు కొ, మ్మతియ ♦ శేస్వియు నుత్తమధర్మి నీదుము
త్తాతయు గంగఁ దేం మును ♦ దాను సమర్థుఁడు గాఁడు గాదె నీ
తా తగునంశుమంతుఁడు పృ ♦ థ్వాశ్రము మొండెఁ బ్రతిజ్ఞ దీర్పఁగన్. ౯౧౯

సీ. భూపతీంద్రుండు ది ♦ లీపుఁడు మేటిరా, జర్షియు దేనమ ♦ హర్షి సముఁడు
నీతండ్రి తపమున ♦ నాతోడఁ బురిఁజించు, క్షత్రధర్మండు ప ♦ విత్రకీర్తి
యట్టివాఁడును గట్టు ♦ పట్టిని నేలపైఁ, బాటింపలేక తా ♦ దీటి పోయెఁ
గొఱ లేక ప్రతినను ♦ నెఱవేర్చి నిర్మల, కీర్తి వైతివి పుణ్య ♦ మూర్తి వవుర

ఆ. యనవరతము దాన ♦ మాడంగఁ దగుగంగ, నీటిలోన నాడి ♦ నీవు మిగుల
శుచివి గమ్ము పుణ్యనిచయస్థలంబును, బొందవయ్య రాజ ♦ యిందు తేజ. ౯౨౦

ఉ. తాతల కెల్ల నీ వుసక ♦ దానము లిమ్ము, పురంబుఁ బొమ్ము, సం
ప్రీతిని నేను బోయెద న ♦ భీష్టగతిం ద్రిదివంబుఁ జేరఁగా
నాతతమంగళం బగుత ♦ మంచు వచించి, నిజేచ్ఛ సత్యముఁ
ధాతయుఁ బోవఁగా, నృపతి ♦ తెర్పణముల్ పొసరించి గంగలోన్. ౯౨౧

కం. తనదపురంబునకుం జని, తనరాజ్యశ్రీని బూస ♦ ధరణిజనంబుల్
వనట దొఱంగుచు ముదమున్, గని యతిసంపదలఁ దేలె ♦ గతసంజ్వరతన్. ౯౨౨

ఆ. గంగచరిత మెల్లఁ ♦ గాకుత్స్థకులచంద్ర, యీనుపూర్వీ బలుకు ♦ టయ్యె నీకు
మేలు గలుగుఁ గాక ♦ మిగిలె సంధ్యావేళ, గంగ యిలకు దిగిన ♦ కథను వినిన.

గంగామాహాత్మ్యకథనము.

సీ. విత్తకాములకును ♦ విత్తంబు ఘటియించుఁ, గీర్తికాములకును ♦ గీర్తి నిచ్చు
నాయువుఁ గోరి దీ ♦ ర్ఘాయువుఁ బొందించు, సుతులను గోరిన ♦ సుతుల నొసఁగు
స్వర్గంబుఁ గోరిన ♦ స్వర్గంబును సయించుఁ, బితరుల కెల్లఁ దాఁ ♦ ప్రీతి నిడును
దైవతకోటులు ♦ దనిసెడు నిద్దాన, బ్రాహ్మణక్షత్రియ ♦ వైశ్య లితర

తే. జాతులం దెవ్వ రైనను ♦ శ్రద్ధ పూని, వినెడివారును గథ విని ♦ పించువారు
సర్వపాపంబులను బాసి ♦ సర్వకామ, ములను నాయువుఁ గీర్తియుఁ ♦ బొందఁ గలరు.

కం. కౌశికువాక్యములను విని, దాశరథి నితాంతహర్ష ♦ తస్వాంతుం డై
వేశలవచనంబులఁ ద్రిది, వేశనిభా! వినిస భవదు ♦ దీరితకథలన్. ౯౨౫

ఉ. అచ్చెరువయ్యె మా కనుచు ♦ నానిశ యెల్లను దమ్ముతోడ నా
సచ్చరితుండు పల్కినస్ర ♦ శేస్తకథ స్మదిలోఁ దలంచుచు
న్మెచ్చుచుఁ బూర్వనిక్తటము ♦ నీరజమిత్రుఁ డలంకరింపఁగాఁ[1]
బొచ్చెము లేనిభక్తి నలి ♦ పూర్వముగాఁ గృతకృత్యు నిట్లనున్. ౯౨౬

[1] ఏ-వఁగాఁటి మూలము.

ఉ. చేయి భయత్కరాసనగతిన్ నిమేషమునట్లు వోయెను; నీ
వీయెడ నుంట దా రెఱిఁగి ♦ యిద్ధసుభాసన మైసయోడ నీ
వై యతిపుణ్య లైనమునిహాటకగర్భులు పంచి రోహహా
మేయగునా! వెసం జనుక♦మే తరియించి సుపుణ్యజాహ్నవిన్. ౯౨

కం.ఆరాకొమరునివచనము, గారామున విని తరించి ♦ గాధేయుఁడు ద
ద్భూరమణ కుమారులతో, నాబుపితతితో ను దక్ష♦భూవని దిగియెన్. ౯౩

కం.సాలంబుల ధిక్కృతకుల,శైలంబుల సౌధకోటి♦జాలంబులసు
జ్జ్వాలంబుల ఫలసహితర,నాలంబుల దివిని నగువి♦శాలానగరిన్. ౯౪

శ్రీరాములు విశ్వామిత్రుని విశాలానగరవృత్తాంత మడుగుట.

ఉ. రాముని లక్ష్మణుం గలసి ♦ గాముని వే చొర రాచపట్టి తా
నామహనీయుఁ గాంచి మహి♦తాత్మక! యిప్పురి యేలురా జెవం
డో మఱి వానివంశ మెగి♦యో? యని ప్రశ్న మొనర్పి నాయనం
బ్రేమ దలిర్పఁ గాంచి ముని♦వేలుపుతేఁడు వచించుఁ దత్క్షణిన్. ౯౩౦

మ. వినుమా రాఘవ! పుణ్య గృశంబున మహా♦వీర్యోత్తములో ద్రైత్యులఁ
ఘనశౌర్యుల్ బహుసైన్యకన్నిరతిం ♦ గ్రాలంగ నాదిత్యులఁ
మన మిం కెట్టు లొకో సిరామయుల మై ♦ మగ్నత్వముం బొయుచు
న్నన నో నిర్జరభావ మూని యనుచు ♦ న్భావించి వారాత్మలన్. ౯౩౧

కం.కలశోపయోధినిఁ జిలికిన, గలుగును ఏన నుంను వారు ♦ కవ్వముగాఁ బె
ట్టిన మందర మహి వాసుకిఁ, బలుకుంత్రాడుగ ఘటించి ♦ చిలుకుచు నుండన్.

మ. ఒక వేవత్సరముల్ చనంగి ఘటిలా ♦ జ్జ్వాలంబుగా డ్వోళ మో
ర్వక తాఁ గ్రక్కి తటస్థ మూలశిలల నం♦తర్ధానమట్టిము లొనయఁగా
వికటీభూత శిలాప్రభూత మయి యా♦ధోలోకమహాలాహాల
ప్రకటజ్వాలము సామివానురిభువిన్ ♦ భస్మంబుఁ గావింపఁగనీ. ౯౩౩

ఉ. అంత నిశాంతతాపకరి ♦ మైనహలాహలము స్వర్గిసు ని
కాంకపుభక్తి చేతఁ గ్రమి♦క్కిన చేనవిభు న్నగాత్మజా
కాంతునిఁ బాహి పాహి ప్రజ♦గత్పరిరక్షణశీల యంచు న
త్యంతము వేఁడ వారలకు ♦ మహేశ్వరుఁ డయ్యె నీశుఁ డనఁగన్. ౯౩౪

ఉ. అంతట శంఖచక్రధరుఁ ♦ డైన హరి చోచి ప్రియాలిఁ గాంచి యి
క్కింత స్మితంబు దోఁప మిగు♦ హేశ్వరి! వేల్పులు ప్రచ్ఛ బుద్ధి ను
ద్దాంతవిషంబు తోర్పులత ♦ వ్రతకోటులఁ బెద్ద మేటు స
ర్వాన్వంశమునఁ బ్రహింపు మిది ♦ చనుంచి మారిఁగ సగ్రపూజగన్. ౯౩౫

శివుఁడు హాలాహలమును [illegible]గుట

తే. ఇటులునచియించి హరియుఁ దా ♦ నేగె నంత, సు[illegible]పెఱపురు గినిపిరి ♦ వరునిపలుకు
వినికరంబునఁగొనియు గ్రహ ♦ విషము హాల, హాలముఁ [illegible]మొరఁగించె ♦ హారుఁడులీల.

మత్తకోకిలము. ఆహరించి విషంబు నిట్లు పుఁరారి యేగిన దోషముల్
మోహరించి మతిక్ మథింపఁగ ♦ మున్నె గొంచి కయోనిధిక్
బాహి యంచు నుతించి రింతటఁ ♦ బంకజాక్షుని నీజగ
ద్రూహ్యహరక్షకు నందు మాకును ♦ బూఁట వీవ కదా హరీ. ౯౩౭

కం.మునిఁగినకొండను మీఁదికిఁ, గొని రమ్ము మహోగ్ర నిన్నుఁ ♦ గొలిచెడినారల్
గను చుండఁ గాతియలు నీ,వును జూచుచు నుండె యనిన ♦ భువనాత్తకుఁడున్.

కం.కరమును గిరికొన మోపుచుఁ, దరికొండను మోసి యుదధిఁ ♦ దనవీఁపుపయిఁ
సురలందుఁ దాను నొకఁ డై, పురుషోత్తముఁ డమృతమథన ♦ ముం గావించెన్.

క్షీరసముద్రమున ధన్వంతరి లోనగువారు పుట్టుట.

కం.తిరముగ నిటు వేయేఁడులు, జరగినఁ దొలుగొల్ల నందు ♦ జనిఁ[1] గనె ధన్వం
తరి దండకమండలువులు, ధరియించి త్రిజన్ముఁ[2] డగుమ ♦ డైనతతికిన్. ౯౪౦

కం.అప్పులు మథింప వానను, నుప్పొంగిలెకొ రసము దాన ♦ నుర్వీన మై రిం
పొప్పమిటారులు సాగసుం,చిప్పలు సుస్వరస లనఁగ ♦ గిక్కిలు వెలుఁగన్. ౯౪౧

కం.అచ్చర లఱువదికోటులు, సచ్చరితా వారికిఁ బరి ♦ చారిక లెన్నన్
వచ్చునె యెందఱొ; యసురవి,యచ్చరులు గ్రహింప రైరి ♦ యీయంగనలన్.

కం.కావున నగ్గిలి నాక్రోం,బూవుంబోడుల నెవండుఁ ♦ బూనమిఁ గోన రా
మా! వారలు సామాన్యా,భావంబున వెలయు చుంద్రు ♦ పడపుంజెలు లై.

కం.వరుఁడసికొఁతురు వారుణి, సుర వేర గ్రహీత నరసి ♦ చూచుచుఁ బుట్టఁ
బరికింపరైరి యసురులు, తరుణిని గైకొనిరి సురలు ♦ తాత్పర్యమునన్. ౯౪౪

కం.సుర నొల్లమి దితిపుత్త్రు ల,సుర లైరి; పరిగ్రహించి ♦ సురి సదితిసుతుల్
సుర లగుచును హృష్టాంతర్గ,కరణంబుల నొప్పి రిపుడు ♦ గగ్గురుపొడువన్. ౯౪౫

తే. అవల నుచ్చైశ్శ్రవం బను ♦ హయము పుట్టెఁ, గౌస్తుభం బనురత్నంబు ♦ గలిగెఁ బిదప
వెండి నుత్తమ మమృతంబు ♦ వెడలివచ్చె, జలధి నది వారివంశంబు ♦ సమయుఁ జేసె.

చం.అది యెటు లన్న నాసుధకు ♦ నై యొకకాలు యలరాక్షనాసురుల్
ప్రిదులక వేల్పులం దొడరి ♦ పెందురుముక్ పుటియింప వారిలో
గుదిగొని రెండువాఁగులను ♦ గూలిరి లెక్కకు మిక్కుటంబుగా,
ద్రిదశులపక్షమూని హరి ♦ తెప్పునఁ దా హరియించెఁ దత్సుధన్. ౯౪౭

---

[1] గని = పుట్టి. [2] త్రిజన్ముఁడు = వైశ్యుఁడు. [3] [illegible]స్య = వైశ్య.

కం. మోహసమాయను ననురుల, మోహింపఁగఁ జేసి యెదురు♦మూఁకలఁ గూల్చెఁ
స్నేహంబు నెఱపి విబుధ,వ్యూహంబున కిచ్చె నమృత ♦ ముల్లం బలరన్. ౪౪౮

కం. ఘోరాహవరంగంబునఁ, గ్రూరాసురకోటిఁ దునిమి ♦ గూఢంబుగఁ బా
కారి స్వారాజ్యము నేలె స,చారణబుషిదైవతంబు ♦ సంతోషపడన్. ౪౪౯

దితి యింద్రునిఁ జంపుకొడుకునకై వ్రత మనుష్ఠించుట.

చం. కొడుకులపాటుఁ గాంచి దితి ♦ కూరినదుర్లభముచే విమన్ణ యై
మిడుకుచు భర్త కశ్యపున♦ఁ బ్రీతముఁ జేరి సబాష్పనేత్ర నా
కడుపున నీకుమారకులె ♦ కాల్చిరి చు మ్మిటు నాథ! యింక నే
వడువున నోర్చుదానఁ బగఁ♦బాపుసుతుండు జనింపఁ డేనియున్. ౪౫౦

కం. పాకారిఁ జంపుపుత్రుఁడు, నాకడుపునఁ బుట్టఁగల్గి♦నం బగదీఱ్ఱ
నా కట్టిసుతు నొసంగుము, చేఁకొనుమా మనవి తపము ♦ చేసెద ననుచున్. ౪౫౧

సీ. అతిదుర్లభాత్త యౌ♦దితిఁ గని యిట్లనుఁ, గశ్యపుఁ డట్లగుఁ ♦ గాక నీవు
నిండు వేయేఁడు ల♦ఖండతపంబును, నాపల్కరీతి నొ♦నర్చెదేని
శక్రునిఁ జంపుప♦రాక్రమవంతునిఁ, ద్రైలోక్యభర్తృ బు♦త్రకునిఁ గనెద
వని యామె యుదరంబుఁ ♦ దనకేల స్పృశియించి, శుభ మగు నీకు నో♦సుందరాంగి
తే యనుచు వచియించి యతఁ డేగ ♦ వనమునకును
దితియు మువ మంది యొనరించె ♦ దీర్ఘతపముఁ
దాఁ గుశప్లననంబున ♦ దారుణముగ
శక్రుఁ డామెకుఁ బరిచర్య ♦ సలుప వచ్చె. ౪౫౨

ఉ. నీతి యొకింత దప్పక వి♦నీతుఁడు నై గురుభక్తియుక్తిఁ ద
న్మాతకు సేన సేయుఁ, దరుణంబును దప్పఁగనీక సత్ఫలా
వ్రాతము దర్భలుఁ సమిధ♦నర్గము లోనుగ నెల్లవస్తువుల్
ప్రీతిగఁ దెచ్చి యిచ్చు, మఱి ♦ వీవన వీచు శ్రమంబు దీఱఁగన్. ౪౫౩

చం. బడలినవేళఁ గాల్పినుకు, ♦ భామిని యెయ్యది చెప్పఁ జాఁగు లే
కెడ విసుమాల కద్ది ఘటి♦యించు, నిటుల్ పరిచర్య సేయఁ గా
గడచె దశాబ్దకంబుకొఱ♦గా నొకవేసమ[1], లంతఁ దృప్త యై
కొడుకును జూచి పల్కె నుమ♦కోమల ప్రీతమనోంబుజాత యై. ౪౫౪

ఉ. వేడఁగ నీదుతండిఁ బృథి♦వీధరశాసన! యొక్కపుత్రు వే
యేఁడులు నిష్ఠ నీవ్రతము ♦ నే నొనరింపఁగఁ గల్గు నంచనెఁ,
మూఁడుజగంబుల న్నిను న♦మోఘబలంబున గెల్వ శక్త మా
జూడియు నాకుఁ గల్గె, ననుఁ♦జం గనుఁగొందువు నిష్ఠ నిండినన్. ౪౫౫

[1] వేసములు = వేయుసంవత్సరములు.

చం. వెఱవకుమయ్య నీకొఱకు ♦ వేయివిధంబుల నైనఁ జేప్పి యే
కొఱఁతయు నీకు లేనిగతిఁ ♦ గూర్చిసుతుఁ సవరించుదాన, ని
ద్దఱు నొక్కపై జగంబులను ♦ దద్దయుఁ బ్రోవుఁడు, నిన్ను భద్రము
ద్దొఱయు నటంచు నాడుచును ♦ దొయ్యలి యానడిపూఁట నెండకున్. ౬౫౬

ఉ. ముస్తర మైననిద్ర దను ♦ ముంచిన మైమఱి పొంది పాదదే
శమ్మున వ్రేల వెండ్రుకలు ♦ సాధ్వి శిరర్గకలితాంఘ్రిభాగ యై
యిమ్ముగ నుంటఁ గాంచి హసి♦యించి ముదంబున లోనఁ జొచ్చి గ
ర్భమ్మును నేడుతున్కలుగ ♦ వజ్రపతిఁ హరి ద్రుంచెఁ, ద్రుంచినన్. ౬౫౭

ఇంద్రుఁడు దితిగర్భమున నున్న పిండంబును ఖండించుట.

ఉ. మానక యేఁప్వో బిండములు ♦ మా రుద[1] మా రుద యంచుఁ ద్రుంప శా
చానయు నిద్ర మేలుకని ♦ చంపకు చంపకు మంచుఁ బల్కినన్
మానుచు మాతృవాక్యగరి♦మంబున వజ్రముఁ గేలఁ బూని యా
మానినిపాదసీమ శత♦మన్యుఁడు వ్రాలి వచించె నీగతిన్. ౬౫౮

శా. తల్లీ! నే నపరాధి నిక్క మిది ఱొం♦తవ్యుండ మన్నింపుమీ
యల్లిలఁ నిదురింప నీ వశుచి నై ♦ యంఘ్రిద్వయి స్మార్ధజ
మ్ము ల్లీల న్నటియింప నిమ్ము గని నీ ♦ పుత్రుఁ బిఁజోంతకుఁ
బెల్లౌల్యంబున నేడుతున్కలుగ నే ♦ భేదించితిం జుమ్మనన్. ౬౫౯

సప్తమరుత్తులయుత్పత్తి.

తే. తనదుగర్భ మీగతి నేడు ♦ తునుకలైనఁ, జాల శోకించి మిగుల న♦జయ్యుఁ డైన
బలవిరోధిని వీక్షించి ♦ పలికెదితియు, సానునయవాక్యముల నిట్లు ♦ లంబుజాక్షి.

ఉ. దోసము లేదు నీవలన ♦ దోసము నాయది యీట భూమిభృ
చ్ఛాసన సప్తధాభిసగఁ ♦ జల్పఁగఁ గల్గితి వీవు గర్భమున్
రోస మదేల నా కిఁక, మ♦రుత్తులు నేడ్వురు నేలుభూములఁ
వాసిగ వీరిపాలనము ♦ వర్తిలఁ జేయుము నాకుఁ బ్రీతిగన్. ౬౬౧

కం. నాకొడు లేఁప్వురును ది,వ్యాకృతు లై నీవు పిలిచి ♦ నటు మారుతు లఁ
ప్రాకటనామంబున వా,తాకృతిఁ జరియించు వార ♦ లాకసమందున్. ౬౬౨

ఆ. ఒకఁడు బ్రహ్మలోక ♦ మొకఁడింద్రలోకంబు, నొకఁడు వాయువనఁగ♦నుడుపథంబు
నొంది మలయువార ♦ లున్ననల్వురు[2] నాల్గు, దెసల యుమ్మదాజ్ఞ ♦ దిరుగువారు.

కం. కొంబక యిటు సలుపు మనం, బ్రాంజలి యై తల్లిఁ జూచి ♦ యనె నింద్రుం డో
రంజితసుజనా! సత్య మ,గుం జూవె యి దెల్ల శంక ♦ గూర్పకు మదిలోన్. ౬౬౪

---

[1] మారుద = ఏడువవలదు. [2] లున్న నల్వురు = తిక్కన నలుగురు.

కం. అని తల్లియుఁ గొడుకుఁ దపో,వనమున నీకీర్తి సమయ♦పడి సంతుష్టిం
జనిరి దిఁబున కని యాది, వినినారము మున్ను దివ్య♦విభవా రామా! ౯౬౫

శ్రీరాములకు విశ్వామిత్రుఁడు విశాలాదేశ వృత్తాంతంబుఁ దెలుపుట.

కం ఈదేశము శక్రుఁడు ము,న్నాదితికిని సేవ చేసి ♦ నట్టిది వినుమా
భూదయితుం డిక్ష్వాకుం, డాదృతిని నలంబుసాఖ్య ♦ యుండుం గనియెన్. ౯౬౬

సీ. పరిపథ్యాదికకీర్తిఁ ♦ బరఁగువిశాలుని, నతఁ డిటఁ గట్టించె ♦ నయ్య దీని
నమధ విశాలా నా ♦ వలలు నియ్యదియు వి,శాలుసుతుఁడు హేమ♦చంద్రుఁ డయ్యె
నమ్మహాబలశాలి♦యాత్మజుండు సుచంద్రుఁ, డతనికిఁబుట్టె ధూ♦మాశ్వుఁడనఁగ
నాతని తనయుఁ డై ♦ యలరె సృంజయుఁడుత, త్తనయుఁడు సహదేవ♦మనుజనాథుఁ

తే. డతని కులవర్ధనుండు కు♦శాశ్వుఁ డయ్యె, నతనిసుతుఁ డయ్యె సోమద♦త్తాఖ్యనృపతి
సోమవత్పుర కిరవయించె ♦ శూరవరుండు, వినుతగుణుఁడు కకుత్థ్సనృప♦ర్షభుండు. ౯౬౭

కం ఆశునిసుతుఁ డగుసుహోత్రుఁడు, యీతరుణము నందు దీని ♦ నేలెడి; నిక్ష్వా
కాన్వితతనయు నీనృపతులు, పూతమతులు ధర్మరతులుఁ ♦ బొరి నీర్ష్యాయుల్. ౯౬౮

మ. మన మీ[1] యిట నిల్చి సౌఖ్యముగ నా♦మా! తేపు వేవంగ[2] నే
జనకుం జూత మటందు నుండు నెడ వి♦శ్వామిత్రమహామునీశ్వరా
కను నై శాలికుఁ డైనయానుమతి యా♦కర్ణించి వే నచ్చి య
మ్మునివర్యుఁ విహితో♦పచారవిధులం ♦ బూజించి తా మ్రొక్కుచున్. ౯౬౯

కం ధన్యుఁడ నైతిని ముని రా,జన్యా! మద్దేశ మీవు ♦ చనుదేర ససా
మాన్యభవద్దర్శనమున, ధన్యులు నాకంటె లేరు ♦ తడవిన ననుచున్. ౯౭౦

సుమతివిశ్వామిత్రుల సంభాషణము.

కం కుశికసుతుండును సుమతియుఁ, గుశలప్రశ్నంబు చేసి ♦ రొమ రగుతమి నా
దశరథనృపతులును గనుచుఁ గ్రిందశ వల్లభనిభుఁడు గాధితనయుఁ గనియెన్. ౯౭౧

సీ. ఏవార లన్యోన్య ♦ దేవపరాక్రములో, వారణపంచాస్య ♦ పరమగతులు
వీరులు శూ[3] ♦ వైరిధ్వంసకాశులు, జలజాతలోచనుల్ ♦ సరసమతులు
కవివాఙ్మయా[4] ♦ శేషవిచారధారులు, నాశ్వినేయసమాన ♦ హారితనులు
లోలకరించుచు నున్న ♦ [5] ప్రియమువార, లిచ్చ్లామై దివినుండి ♦ యిలకు దిగిన

తే. యన్నిసభోజనులట్లుం ♦ [6] బరిభవించి, మతియు నింగితచేష్టా ప్ర♦మాణములను
నొక్కరీతిని నున్నవా ♦ [7] రని, వేడెవను దెప్పవే వీరి♦విధమునెల్ల. ౯౭౨

ఉ. వీటికి నీబడిన్ మనుజ ♦ లెల్లఁడుఁ గ్రుమ్మరరాని యట్టిభూ
రాటవిఁ బోదచారు లయి ♦ యాయుధముల్ ధరియించి యెట్టు లి

---

[1] ఇక్కడ వాటి లాగ్రి. [2] వేవంగ – తెల్లగాఁగా.

పాట ముసీంద్ర! వచ్చిరి ఓ♦పాకరసూర్యులు మిన్నువోలె నీ
వాటి వెలుంగఁ జేసెద ర♦వారణవిక్రము లేరిపుత్ర లో? ౯౨౩

కం.అనునావాక్యములను విని, ముని సిద్ధాశ్రమనివాస♦మును రాక్షసుల
దురుముట లోనగుచరితం,బును సర్వము వినిచె సుమతి♦భూపతి కెలమిన్. ౯౨౪

చం.కుశికతనూజవాక్యముల♦కుం బరమం బగుమోద మంది యా
దశరథరాజపుత్రుల ను♦దారబలాఢ్యుల సత్క్రియాఘ్నుం
బ్రశమితవైరి యాసుమతి ♦ భాగ్య మటంచును బూజ సల్పె, ద్వా
దశతనువంశజాతులు ము♦నంబున దాని గ్రహించి కూరిమిన్. ౯౨౫

ఉ. ప్రాకటలీల నాపురిని ♦ రాతిరి యొక్కటి వుచ్చి వేఁపుకన్
వేకువ[1] లేచి తెర్లి ముని♦బృందముతో మిథిలం గనంగ, న
స్తోకము దానిసొంపుఁ గని ♦ సొక్కి మునీశులు మేలుమే లనన్
శ్రీకరశీలి చూచి పుని♦చేసెద నాశ్రమతుల్య దేశమున్. ౯౨౬

గౌతమాశ్రమవృత్తాంతప్రారంభము.

ఉ. ఎవ్వరి యాశ్రమం బిది? యి ♦ చేటికి నిర్జన మయ్యె రమ్య మై?
యవ్విధ మెల్లఁ జెప్పు మని ♦ యాకుశికాత్మజు వేఁడ మేలు మే
లివ్వని మిట్టు లౌటకును ♦ హేతువుఁ జెప్పెద వింక రాఘవా!
యవ్వనజాసనాభుఁడు మ♦హాత్ముఁడు గౌతముఁ డుండె మున్నిటన్. ౯౨౭

శా.రామా! యాతఁ డహల్యఁ గూడి పలువ♦త్సంబుల్ తపం బుండ, సు
త్రాముం డొక్కఁడ సందు గాంచి, సతిఁ జే♦కొ వచ్చి యామౌనియ,
ట్లామోదంబున దానిఁ గాంచి జలజా♦స్యా! మన్మథప్రేరిత
వ్యామోహాత్ములు కార టే బుతుప్రతీ♦క్షోచితశక్తు; ల ట్లాటచేన్. ౯౨౮

కం.అంగజుకేళిని దమి నీ,సంగతిఁ గాంక్షించినాఁడఁ ♦ జరితార్థునిఁగా
నంగన సలుపుము యని బహు,భంగులఁ బ్రార్థింప నగ్ని♦సన్నిని మదిలోన్. ౯౨౯

కం.మునివేషధరుఁడు శక్రుం, డని యెఱిఁగియు నిర్జరేంద్రుఁ ♦ డనుతలఁపున నీ
కొనియెఁ దుర్మతి యై యా,తనితోఁ గలియంగ మతికి ము♦నంబునఁ బలికెన్.

ఉ. సంతస మయ్యె, నిన్ను ననుఁ ♦ జక్కఁగఁ బ్రోవుము మానదా! శచీ
కాంతుఁడ! ధన్య నైతి, నిటఁ ♦ గా దిఁక నిశ్వేగఁ బొమ్ము వేగ యీ
ప్రాంతము వీడి, యన్న సుర♦రాజు హసించుచు మోద మయ్యె నో
యింతి! భయంబు మాను మిదె ♦ యేగెద వచ్చినత్రోవ నింతలోన్. ౯౩౦

కం.అని యాసతి సంతృప్తగ, నొనరిచి గౌతముఁడు వచ్చు♦నో యనుశంకన్
గొని బిఱబిఱ నటజము విడి, చనుటకు వెలి వచ్చి జంభ♦శాత్రవుఁ డెదుటన్.

[1]౧౪-వ వాఁట మొదలయ్యెను.

ఉ. చేతను దర్భ లూని, పెఱ♦చే సమిధల్ ధరియించి, తీర్థను
స్నాతుఁడు నోట నార్ద్రవస♦నంబులు దాలిచి, మండుఁవహ్నియ
ట్లాతత దేవదానవదు♦రాసద తేజుఁడు గౌతముండు రాఁ
జేతము పల్లటిల్లఁ గని ♦ చేష్పడి భీఁ బ్రకంపితాంగుఁ డై. ౪౮-3

కం. వెఱ వెఱలఁ బొతెడిమోమున, నిలిచినఁ దనరూపు గొనిన♦నిర్జరనాథుం
డెలిసి మహామహుఁ డిట్లని, పలికెఁ రోషంబు రూపు ♦ పడసినభంగిన్. ౪౮-౪

గౌతముఁ డహల్యను నింద్రుని శపించుట.

కం. నాయట్టిరూపుఁ గైకొని, చేయంగాఁ దాని యట్టి♦చేతకుఁ దెగినా
వా? యఱజాతీ! బీజము, పాయుంగా నీకు నేల♦పాలుగ దీనన్. ౪౮-౫

కం. అని శపియించిన సంక్రం,దనుఁగృషణము లూడి పడియెఁ ♦ దత్క్షణమ ఘర్ఘ,
ఘనరోషంబునఁ దనజా,యను ముని శపియించెఁ గటము ♦ లదరఁగ నిట్టుల్.

కం. పెక్కేండ్లు నీవు గాల్చి, మెక్కుచుఁ గూ డేమి లేక ♦ మిడుకుము తాపం
బెక్కఁగఁ గనఁబడ కేరికి, నిక్కడఁ బెనుబూదిఁ బండి ♦ హీనచరిత్రా.[1] ౪౮-౭

కం. ఏనాఁడు దశరథేశ్వరు,సూనుఁడు రాముండు దీనిఁ ♦ జూరఁ గలుగునొ నీ
వానాఁడు పూత వై దు,ర్వానిని! పాయంగఁ గలవు ♦ మహితాఘంబున్.[2] ౪౮-౮

చం. అతనికి నాతిథేయ మగు♦నర్హసపర్య లొనర్చి యోసి దు
ర్మతి! గతలోభమోహ వయి ♦ మానిత మైనస్వరూప మూని యా
తతముదమార మన్నికట♦ధారిణి నిశ్చలఁగఁ గల్గు నంచు ను
ద్ధతి శపియించి దీని విడి ♦ తాఁ జన శీతనగంబుపొంతకున్. ౪౮-౯

సీ. ఈరీతి ముమ్మ,వి♦హీనుఁ డై శతమన్యుఁ, డగ్ని పురోధను ♦ లైనసురలఁ
గడు వెల్లఁబోటునఁ ♦ గని గౌతముఁడు ఘోర,తప మాచరింప నా♦తపము జెఱిచి
యతనికిఁ ద్రోహంబు ♦ నగ్గలం బొనరించి, తపమును నే విధా♦తంబు చేసి
దేవకార్యము దీర్చి♦తిని; ముని కలుషించి, బీజహీనుఁడుగ శ♦పించె ననున్
తే. సతి సహల్యను దిట్టి రో♦షమున విడిచె, నతఁడు మ మ్మిట్లు దిట్టుట ♦ సతినితపమ
పొల్లుపడె నుత్కార్యంబు♦పొంచె నిట్టు, లైతి సఫలునిఁ జేయు రే ♦ యమరవరులు.

చం. హరిహయుఁ డిట్టు లాడ విని ♦ నాగ్ని పురోగము లెల్ల దేవతా
వరులు మరుద్గణంబు విశ్వే♦శ్వర్గములం గని మేక నాండ మా
సురపతి యండహీనుఁ డయి ♦ స్రుక్కుట గల్గెను గాన వేగ మీ
రరసి యజాండము ల్గొని ను♦రాధిపు బీజయుతుం ఘటింపరే. ౪౮-౧౧

ఆ. అఫల[3] మైనమేక♦యూమిషంబును మీకుఁ, దనివి గూర్చు గాక ♦ ధరణిజనము
లట్టిదాని నొసఁగ ♦ యజ్ఞఫలమునకు, హాని రాక యుండు ♦ నని వచింపఁ గా.

---

[1] దీనివలన నహల్య రాయి యయ్యె ననుట వాల్మీకిమతము గాదు. [2] భగవద్దర్శనంబునఁ గాని జారిత్వకోపము పోదును. [3] అఫలము = వృషణహీనము.

చం.దివిజుల నాలకించి పితృ♦దేవత లప్పుడు మేకబీజము
లిచ్చిచి సురేంద్రునందుఁ దవి♦ఁపించిరి;[1] నాఁటను గోలె బీజముల్
దవులనిమేకమాంసమును ♦ దారు భుజించుచు యజ్ఞ కర్తకున్
మివుల ఫలంబు లీయుఁగను ♦ మేకొని రాపితృదేవతల్ దమిన్. ౬౯3

ఆ. గౌతమర్షి తపము♦కలిమిబలంబున, మేషవృషణుఁ డగుచు ♦ మేషవాహుఁ
డమరె నాఁటఁ గోలె ♦ నాశ్రమంబును జొచ్చి, సతిఁ బరింపఁ జేయ ♦ మతిఁ దలంపు.

అహల్యాశాపమోక్షణము.

సీ. అనుచు వాక్కుచ్చిన♦మునివాక్యములు విని, సహజుఁడు రామ♦చంద్రుఁ డంత
ననఘుండు కౌశికుం♦డును మున్నుగా నేగ, గౌతమాశ్రమ మేగి ♦ కాంచె నందు
వరమహాభాగను ♦ గురుతపోద్యోదిత, దుర్నిరీక్షు
బనినడి నలువచే♦తను సమానుషమూర్తి, గాఁగ మాయాయుయి♦కరిసి సృష్ట

తే. మంచు కప్పిన, మబ్బున ♦ మాటువడిన, నిండుఁజందురురుచివోలె ♦ నుండుదాని
నీటఁ బ్రతిబింబితం బయి ♦ నిగుడు చున్న, యెండ యనఁ దేజిమూడ రా♦ణిందుదాని.

కం.శ్రీరామచంద్రుఁ డాశ్రమ, ధారిణిఁ జేరంగ శాప♦తాపము వాయ
నారీమణి తనపూర్వా, కారంబున భువనములకుఁ ♦ గనఁబడె మరిలన్. ౬౯౬

సీ. రామలక్ష్మణు లంత ♦ నామెకు మ్రొక్కిన, మదిరాక్షి గౌతము♦మాటఁ దలఁచి
వారలు పూజ్య లం ♦ చారసి పాద్యంబు, నర్ఘ్యంబు నిచ్చిన ♦ నందుకొనియెఁ
గాకుత్స్థుఁ డంతట ♦ నాకంబుసంపండి, సుమవృష్టి గురిసెను ♦ సురలు దేవ
దుందుభిస్వనములు ♦ క్రందుగ మొరయంగ, మెలుమే లంచును ♦ మెచ్చి రింతి

తే. ఘోరతపమున శుద్ధ యౌ♦వారిజాక్షి, స్వీకరించుచు గౌతమ♦ర్షిప్రనరుఁడు
రాముఁ బూజించెనామునిరాజుచేతఁ, బూజలను బొంది రాముండు♦పోనఁ దొడఁగె.

సీ. తమ్ముఁడు దోడు రా ♦ నమ్మునిమున్నుగా, నీశాన్యదిక్కుగా ♦ నేగి జనకు
సనవాటముఁ జొచ్చి ♦ సవురు నాలోకించి, మునివర్యతోడ గా♦ముండు పలికె
యజ్ఞసామగ్రి యఁ♦త్యంతము శ్లాఘ్యంబు, వివిధ దేశాగత♦విప్రనరులు
వేదాధ్యయనరతు ♦ ల్వేనవే లున్నారు, పరమఋషీశుల♦వాటములును

తే. శకటశతసంకులం బయి ♦ప్రకట మయ్యె, నెంచ నిలువంగ మన కిటఁ♦బొందు సనిస
జలము నిండారి జనకల♦కలము లేని, తలము విధియించె నమ్మని♦జలజభవుఁడు.

కం.మునివర్యుఁడు కౌశికుఁ డటఁ, జనుదెంచుట నాలకించి ♦ జనకుఁడు భక్తిం
దనదుపురోహితవర్యుని, ననఘు శతానందుఁ గూడి ♦ యచటికి వచ్చెన్. ౬౯౯

శ్రీరామాదులు మిథిలకుఁ బోవుట.

చం.ఇటు లరుదెంచి యమ్మునిమ♦హేంద్రునిఁ గొల్చుచు నుండ నింతలోఁ
దటుకున ఋత్విజుల్ విధిహి♦తంబుగ నర్ఘ్యముఁ బాద్య మీయఁ బ్ర

---

[1] దీనివలన నెంతటి శస్త్రచికిత్స యార్యవైద్య లెఱుంగియుండిరో తెలియనగు.

స్ఫుటమతి దానిఁ గైకొనుచు ♦ భూపతిసేమము సప్తతంతుసం
ఘటనము ప్రశ్నచేసి ఋషి ♦ కాండములఁ మఱి గారవించుచున్. ౧౦౦౦
ఉ. ముచ్చట లాడు చుండుమునిఁ♦ముఖ్యునిఁ జూచి నరేంద్రచంద్రుఁడో
సచ్చరితా! మునీశ్వరుల ♦సంఘముతోడన యాసనంబునం
దిచ్చమెయి స్వపింపు మని ♦ యెంతయు వేడిన నట్ల చేసి యిం
పచ్చుపడంగ నీవు భవ♦దాసనముం గొను మంచుఁ బల్కినన్. ౧౦౦౧
కం.జనకమహీపతి బూర్తి,గ్జనసహితుం డగుచు మంత్రి♦సంఘంబులతోఁ
దనదుపురోధలతో నా,సనములఁ గూర్చుండి గాధి♦సంభవుఁ బలికెన్. ౧౦౦౨
సీ. నేఁడుగా మునిచంద్ర ♦ నే జేయునీయజ్ఞ,మునపుణ్యఫలమును ♦ బొందఁ గంటి
నేఁడుగా దేవతా♦నికరంబు లీక్రతు,సామగ్రిఁ జేసెను ♦ సఫలముగను
నేఁడుగా మానీంద్ర ♦ నీ విటు నచ్చట,కతన ధన్యుఁడ నైతి ♦ త్రోతలమున
నేఁడుగా పుణ్యాత్మ ♦ నీయనుగ్రహమున, జన్మ మెత్తుట యయ్యె ♦ సార్థకంబు
తే. పదియు రెండుదినంబు లే♦ర్పడియెఁ గొఱత, యజ్ఞపూర్తికి నవె దీ ♦ యార్యవర్య
లంత భాగార్థు లై వచ్చు♦నమరవితతి,ననఘు దర్శింపఁ దగునని ♦ యడిగె మఱియు.
సీ. ఏవార లయ్య యీ♦దేవపరాక్రముల్, వారణపంచాస్య♦పరుషగతులు
వీరులు శార్దూల♦కృషభసంకాశులు, జలజాతలోచనుల్ ♦సరసమతులు
కరవాలతూణీర♦శరచాపధారులు, నాశ్వినేయసమాన♦హారితనులు
తోలకరించుచునున్న ♦ మొలకప్రాయమువార, లిచ్చమై దివినుండి ♦ యిలకుఁ డిగిన
తే. యమృతభోజను లట్టుల ♦ యనుపువారు, మఱియు నింగితచేష్టాప్ర♦మాణములను
నొక్కనూ పయి కూఁకట్ల ♦ నొప్పువారు, వేడెదను జెప్పవే నాకు ♦ వీరి తెఱఁగు.
చం.అని జనకుండు పల్కిన మ♦హాత్ముఁడు గాధినుతుండు తేని కీ
యసఘుపరాక్రముల్ దశర♦థానినాథతనూజు లంచు వా
కొని నిజయజ్ఞ రక్షణముఁ ♦ గూర్చినిశాటవధంబునుఁ బిశా
లను గనుఁగొంట యెండి మహి♦శామణి యైనయహల్యఁ గాంచుటల్. ౧౦౦౫
కం. గౌతమసంవర్ధనమును, ప్రీతిగ నచియించి వీరు ♦ శ్రీకంపనివి
ల్చేతము రంజిలఁ జూడ మ,హాతేజ కోర్కి గలిగి ♦ యరుదెంచి రనన్.౧౦౦౬
కం.మునినుడులను విని గౌతప,తనయాగ్రణి మేనఁ బులక♦తతు లమరఁగ రా
మునివర్యసమున నచ్చెరు, గొనుచు శతానందుఁ డనియెఁ ♦ కుశికాత్మజుతోన్.
సీ. చూపితే మునిరాజ ♦ సుశ్లోకఁ జరితప,స్వినిఁ నాదుజనని రా♦తనయునకును
దెలిచెనే యీసర్వ♦దేహిపూజార్హుని[1], నాతల్లి రాము వ♦న్యంబు లోసఁగి

[1]దీనివలన రాముఁడు జివతాకమూర్తియని శతానందుఁడు గ్రహించెనని యేర్పడుచున్నది.

చెప్పితే నాతల్లి ♦ చేటుకాలం బైనఁ, జలిపిన యాదుష్ట♦చరిత మెల్లఁ
జేరెనే నాతల్లి ♦ చెలిమి నాతండ్రిని, దశరథాత్మజుశుభ♦దర్శనమున

తే. నాదు జనకుండు పూజించె♦నా మహాత్ము, రాముఁ? బూజల నందెనా♦ బ్రహ్మవిదుఁడు
స్వాశ్రమాగతుఁ డైనయీ♦యనఘుచేతఁ? దండ్రి గైకొనె నయ్య నా♦తల్లి మరల?

కం. అని యిట్లు శతానందుఁడు, దను నడిగిన గాధిజుండు ♦ తరుణము చెడకుం
డను జేసితిఁ గర్తవ్య●,బును; శేణుక పతిని బోలె ♦ ముని గౌతమునిన్ ౧౦౦

కం. మీతల్లి చేరికొనియెం, బ్రీతి న టం చనఁగ మునము ♦ మేకొని కౌస
ల్యాతనయునిఁ గనుఁగొనుచు మ,హా తేజుఁడు గౌతమర్షి ♦యాత్మజుఁ డాడున్.

తే. స్వాగతము నీకు నోరామ♦చంద్ర! మాయ,స్పృష్టమున నిట్లు నచ్చి తీ♦దేశమునకు
నరయఁగ నజయ్య తేజుఁ డై♦నట్టిగాధి, నందనుఁడు మున్నుగాఁగ నా♦నందమునను.

తే. తెలియుదే రామ! నిస్తుల ♦ తేజుఁ డైన, కౌశికుం డెన్నరా నట్టి♦గడునుఁదపము
చేత బ్రహ్మర్షితను గొన్న ♦ శిష్టవరుఁడు, నీకు శివతాతి[1] యంచును ♦ నెన్నుసమున.

కం ధన్యుఁడు గలుగఁడు రామా, యన్యుఁడు నీకంటె భువన♦నుం దెందు నసా
మాన్యతపోబలుఁ డగునీ,మాన్యుఁడు నీరీతికుఁ డయి ♦ మహిం వెలయుటచేన్.

కం. వినుమా విశ్వామిత్రుని, ఘనమాహాత్మ్యంబు నీవు ♦ కడమ వడక యె
ల్లను మానితగతి నే వా,కొనువాఁడను నతనిబలము ♦ గుణములుఁ జరితల్. ౧౦౧౪

శ్రీరాములకు శతానందుఁడు విశ్వామిత్రపూర్వవృత్తాంతంబు దెల్పుట.

సీ. ఈధర్మశీలుఁడు ♦ పృథ్వీశుఁ డై యెంత, యేనికాలము ప్రజ ♦ నేలినాఁడు
సకలవిద్యలనేర్చి ♦ జనహితరతుఁ డయి,ధర్మజ్ఞ డనుకీర్తిఁ ♦ దనరినాఁడు
అజునిపుత్రుఁడు కుశుం♦డాతండు కుశనాభుఁ, గనియె నాతఁడు గాధిఁ ♦ గనియెనయ్య
గాధితనూజుఁ డీ♦కౌశికబ్రహ్మర్షి, నొక్కఁ డేలేఁడు లీ♦పృథ్వి నేలు

తే. చుండియొకనాఁడునిజచమూ♦వ్యూహయుక్తి, సభలమేదినినగరంబు♦లాశ్రమములుఁ
బట్టనంబులు నేఖులుఁ ♦ బర్వతములు, సంచరించు చొకానొక♦సమయమునను.

కం. నానాపృక్షసమాకుల, మై నానామృగవిహంగ♦మాకీర్ణం బై
దానవదేవాన్విత మై, మానిత మై సాధుహరిణ♦మంజుల మగుచున్. ౧౦౧౬

ఆ. అగ్నికల్పు లౌ మ♦హాత్ములచేతను, దపము సేయుధన్య♦తముల చేత
దివ్యతేజ లైన♦దేవర్షినరులచే, బ్రహ్మఋషుల చేతఁ ♦ బ్రబలుదాని. ౧౦౧౭

ఆ. వారిభక్షకులును ♦ వాయుభక్షకులును, భూజ శీర్ణ పర్ణ♦భోజనులును
ఫలము లారగించి ♦ పరినర్జిత్క్రోధు, లైనవారు దాంతు ♦ లైనవారు. ౧౦౧౮

కం రిసులును[2] జపపరులై,ఖా,సులును మతివాలఖిల్య♦నానామునిరా
డ్విసరంబులు పొలుపారఁగ, నసమం బై బ్రహ్మలోక ♦ మనఁ దగు దానిన్. ౧౦౧౯

---

[1] శివతాతి = శుభముచేయువాఁడు, [2] రిసులు = ఋషులు; ఋషశబ్దభవము రిసిగాని రుసిగాదు.

విశ్వామిత్రుఁడు వసిష్ఠు నాశ్రమంబునకుఁ బోవుట.

చం.ఘనుఁడు వసిష్ఠునాశ్రమముఁ గాంచి ముదంబును జెంది చొచ్చి స
ద్వినయవిధేయతాగరిమ ♦ వీరుఁడు నమ్మునిరాజుచెంతకుఁ
జని ప్రణతుల్ ఘటింప మునిచంద్రముఁ డోనృపవర్య నేమమా
యని యుచితాసనం బిడిన ♦ నం దుపవిష్టుఁడు నయ్యె నీతఁడున్. ౧౦౨౦

కం.ఇం బమర యధాశాస్త్రీ,యంబుగ మునితెచ్చి మధుఫలాదుల నిడఁ జి
త్తంబునఁ బొంగుచు నానం,దంబున నీయస గ్రహించి ♦ తపసిం బలికెన్.

తే కుశలమా మీకు నోమునికులనతంస, నేము మే యగ్నులకు నెల్ల ♦ శిష్యులకును
భద్రమా లెస్స యూనెత ♦పంబు జపము, తరులతాదులఫలములు ♦ దనరునయ్య.

తే. అనిన రాజేంద్రునకు నిట్టు ♦ లనె వసిష్ఠ,మూని కుశలంబ సర్వంబు ♦ మానవేంద్ర
నేము మే కద నీకు నీ♦ సేవకులకు, నయినవారికి హితులకు ♦ నందఱికును. ౧౦౨౩

సీ. ధర్మమార్గం బింత ♦ తప్పక రాజన్య,నీతిమై జనములఁ ♦ బ్రోతువయ్య
నీభృత్యు లెల్లరు ♦ నీవశవర్తు లే, కరముప్రీతిని వారి ♦ నరయుదయ్య
నీశత్రు లెల్లరు ♦ నిర్జింతు లే కదా, బలకోశమిత్రముల్ ♦ ప్రబలునయ్య
భార్యలుఁ బుత్రులుఁ ♦ బౌత్రులుఁ గుశలులే, జనులకు హర్షంబు ♦ దనరునయ్య

తే. యనుచు నడిగినఁ గుశల మ ♦ టంచుఁ బలికె, నిట్టు లిర్దఱు హర్షంబు ♦ నుట్టు మీఱఁ
బుణ్యగాథలఁ గాలంబుఁ ♦ బుచ్చు చుండ, క్రౌతలేంద్రునిఁ బలుకువి ♦ ధాతృసుతుఁడు.

వసిష్ఠుఁడు విశ్వామిత్రునకు విందు సేయుట.

కం.అతిథిశ్రేష్ఠుఁడ వీ వో, క్షితిపా! పూజ్యుఁడవు నిన్ను ♦ నేసలతోడన్
మతి గలిగె సత్కరింపఁగ, నితవుగ సంగీకరింపు ♦మీ నీ ననినన్. ౧౦౨౫

ఉ. అందితి నాతిథేయము మ♦హాత్మక నీప్రియవాక్కులన్, సుధా
తుందిలశంసమూలవిత♦తుల్ వనమంచలి వారగించి నా
నందముఁ బొందినాఁడను, ఘ♦నం బగుతావక దర్శనంబునన్
జెందితి ధన్యతన్, సెలవె ♦ స్నేహముఁ బాయకు పోయి వచ్చెదన్. ౧౦౨౬

కం.అనుచున్ మఱిమఱి తనుఁ బ్రార్థన చేసెడిమానివరునిఁ ♦ దా నిట్టు లనెన్
మునివర! నీ కిష్టం బెది, యొనరించెద దాని ననుడు ♦ నుర్వీధవుఁడున్. ౧౦౨౭

చం.అనఘుఁడు మాని యంత శబ♦లాఖ్యను దైవతసారభేయినిం
గని వినురమ్ముఱమ్ము క్షితి♦కాంతున కేఁ బెనువిందు పెట్టెదన్
జని యిదె వీరి కెల్లరకుఁ ♦ జాలఁగ్గడు మూపము కోర్కితీరఁ జ
య్యన మధురాన్న పానక ర♦సాయన లేహ్య ఫలాదిభోజ్యముల్. ౧౦౨౮

చం.అన విని కామధేనువు యధార్థముగాఁ బలుపిండివంటలుఁ
ఘనముగఁ దేనె మద్యములుఁ ♦ గమ్మనికూరలుఁ బప్పు లప్పముల్
గొనికొని యెవ్వ రెవ్వ రెవి ♦ గోరుదు రట్టివి యెల్ల రాను లై
యెనరఁగఁ బాలుఁ బండ్లు రుచి♦రోష్ణతరాన్నము గంచచక్కెరల్. ౧౦౨౯

ఉ. నీ టగుతియ్యపానకపు♦నిర్మలపాత్రలు లోనుగాఁగ నే
ర్పాటుగ సృష్టిచేయ మిసి♦రాజు నృపాలున కెల్లవారికిఁ
హాటకపాత్రు లుంచి రుచి♦నాసనము ల్గొన వారిఁ బంచి వే
పాటిగఁ గుడ్పు వెట్టఁ బరి♦పాటిగ వెండియనంటి యూకులన్. ౧౦౩౦

కం.అంతఃపురకాంతలతో, మంతులతో ద్విజులతోడ ♦ మతి సైన్యముతో
నెంతయు మెక్కెను సృప్తుఁ డ,శ్యంతము సంతుష్టి కంర♦శమ్ముగాఁగన్. ౧౦౩౧

కం.ఈపాటను బరిపాటిగ, సాపా టొనరించి మూని♦సత్కముతో మే
మాపోనఁ గంటి మనఘా, నీపూజల మెచ్చు వచ్చె ♦ నీశక్తులకున్. ౧౦౩౨

విశ్వామిత్రుఁడు దనకుఁ గామధేనువు నిమ్మని వసిష్ఠు నడుగుట.

కం.మచ్చిక నొక్కటి చెప్పఁగ, సచ్చరితా కుతుకపడెద ♦ శతదశశతముల్
మెచ్చులిడు మేలికచపుల, నిచ్చెద నా కొసఁగవే ము♦నీశ్వర! శబలన్. ౧౦౩౩

కం.ఏల యన నాలలోపల, మే లైనది శబల చూవె ♦ మిత్రుల తేజా
మే లైనవస్తుతతి భూ,పాలిది[1] గద వినవె రత్న♦హారులు రాజుల్. ౧౦౩౪

చం.అనిన వసిష్ఠుఁ డిట్లను జ♦నాధిప! యేటికి నూఱువేలు వా
కొనియెద వాల నిత్తు ననిఁ ♦ కోటిశతంబుల నాల నిచ్చినఁ
గనకపురాను లిచ్చినను ♦ గా దెకఁబాయఁగ దీని, నాత్మనం
తుని యశ మెట్టు లట్టు లిది ♦ దొ ల్గదు న న్విఁకి యెల్లవేళలన్. ౧౦౩౫

ఉ. హవ్యముఁ గవ్యము న్బలియ ♦ నగ్నులు హోమము దేహయాత్రయుఁ
భవ్యగుణాఢ్య! యీసురభి♦పాలనె సర్వముఁ దీర్చు చుండెఁ ద
ద్దివ్యము లైనవిద్దియ ల♦నేకము లున్నవి దీనియందు, నా
కన్యయమోదహేతువు య♦ధార్థము సు మ్మిది పాయ నేర్తునే. ౧౦౩౬

సీ. అంతియ కాక యు♦నంతము లున్నవి, హేతువు ల్గాన నే ♦ నీయ శబల.
నన వసిష్ఠునిఁ జూచి ♦ యనియె గాధిసుతుండు,బంగారుసొమ్ములఁ ♦ బటిమ మీఱు
పదునాల్గువేలద్వి♦పముల నొసంగెద, నాల్గుకర్కములచే ♦ నవ్యము లగు
హేమరథంబుల ♦ నిచ్చెద నీకును, నెనిమిదినూఱు ల♦హీనజవము

తే. లయిన దేశభవంబుల ♦ నశ్వములను, బదియునొక్కండువే లిత్తు ♦ బహుశశనగ్న
యుక్తధేనువులను గోటి ♦ నొసఁగువాఁడ, నీయవే నాకు మానీంద్ర ♦ యీశబలను.

[1] భూపాలి = రాజసమూహము.

మ నగలో రత్నములో హిరణ్యములో నా♦నాదేశసామ్రగులో
తగుమాన్యంబులో భూములో మడులో కాం♦తాశ్రేణులో యెవ్వి ని
చ్చగ నాసించెద వన్ని నిచ్చెద మునీ♦శా! యీయవే దీని నా,
నగునే యీయుఁగ నెంత యే నడుగు మీ♦య న్నేర భూపాలకా! ౧౦౩౮

చం ఇదియు ధనంబు నాకు ధర♦ణీశ్వర! యియ్యదె నాకు రత్న మి
య్యదియు మదీయసర్వధన ♦ మయ్యెడిఁ జుమ్ము మదీయజీవితం
బిది యగు దర్శ యజ్ఞము ల♦హీనవుదక్షిణపూర్ణమాస, లి
య్యది చుమి మత్ప్రియాతతుల ♦ కంతకు మూలము గాధినందనా. ౧౦౩౯

కం.ఏమిటికి నిమ్రమోజక, మామాటలు పెక్కు- లాడ ♦ నన్నిటి నిము నీ
కామగవి నొసఁగ నేను, భూమీశ్వర! విడువు ప్రొద్దు♦పోవనిమాటల్. ౧౦౪౦

విశ్వామిత్రుఁడు కామధేనువును బలాత్కరించి పట్టుకొనిపోవుట.

సుగంధి. ఇట్టు లామునీంద్రుఁ డాడి ♦ యీయ నన్న ధేనువున్
బట్టి కట్టి కొంచుఁ బోవఁ ♦ బార్థివుండు బల్మి మైఁ
దొట్టఁగఁ దురంతచింత ♦ దుర్లభాత్మ యాచు న
న్నిట్టు వాయఁగా మునీంద్రుఁ ♦ డేమి తప్పు చేసితిన్. ౧౦౪౧

కం.ఏమిచ్చు నుండఁగ న న్ని, ట్లీమ్చుకొనుచుఁ బోవఁ జూగి ♦ రీభటు లని తా
నూమ్చుకొని కట్టులను గవి, మూమ్చుచుఁ దన్భటులఁ జేరి♦మౌనినికటమున్ ౧౦౪౨

ఉ. కన్నుల నీరు గాఁ బ నధి♦కవ్యధ నేడ్చుచు గోలుగోలునన్
బన్నుగ దేవదుందుభిర♦వంబున ని ట్లను బ్రహ్మపుత్ర యా
పన్నజనావనా! యిటులు ♦ పాయుటకుం గత మేమి నన్ను, నీ
సన్నిధిఁ బాపికొం చుమఁగ ♦ సాగిరి యీధరణీశుకింకరుల్. ౧౦౪౩

శా.తోడంబుట్టువులోలె దుర్లభగరిమన్ ♦ దోడూయుమానాత్మ నై
వాడం బాతినమోముతో వగచుచుం ♦ బ్రార్థించు నగ్గోవుతో
వీడ న్నే నిము ధేనురత్నము! కడున్ ♦ వీర్యాతిగర్వంబునన్
బాడిం బాసి గ్రహించె ని న్బలిమి భూ♦పాలుండు మోహాంధుఁ డై. ౧౦౪౪

కం.ఆతండు ధాత్రిణీశుఁ డు,వేతబలుఁడు వీర్యయుతుఁ డిఁ♦కే మన నేనో
వీతబలుఁడ బాఁపఁడ నా,చేత మతే మగును వాని♦చేతలు మాన్పన్. ౧౦౪౫

కం.వానికిఁ గల దహౌహిణి,సేన శతాంగాశ్వకేతు♦సింధురయుత మై
జా నై; యే మున్నది నా, కానృపు నెదిరింప? నెఱుఁగ♦వా నాస్థితులన్. ౧౦౪౬

చం.అన విని సౌరభేయియు మ♦హోత్తక! క్షత్రబలంబునుం బలం
బన నగు నయ్య? బ్రహ్మబల ♦ మా బల మన్నను; నప్రమేయ మా

ననుపమతేజ! నీమహిమ ♦ మాన్నృపుఁ డెంతబలాఢ్యుఁ డయ్యు నీ
కును నధికుండు గాఁడు, వెసఁ ♦ గూల్చెద నాతనిసేన నంతయున్. ౧౦౪౭
కం.వాని దురాత్ముని దర్పవి,హీనుంగా యుష్మదీయ ♦ భృశమంత్రబలా
దీనను నేఁ గావించెద, మానీశ్వర! యాన తీయుఁ♦మా యని తన్నున్ ౧౦౪౮
కం.వేఁడిశబలకు నమ్మని,తేఁ డానతి యిచ్చె రిపులు ♦ జిచ్చ వడంగాఁ
బోఁడిమి సెడఁ గల్పింపుము, వాఁడిమగల ననిన శబల ♦ వందలకొలఁదిన్. ౧౦౪౯

కామధేనుకల్పితసైన్యముచే నిశ్వామిత్రుసేన నాశ మగుట.

కం.శూరుల రిపుచయభయదా,కారులఁ బస్లవుల నంతఁ ♦ గల్పించెను హుం
భారవమున; వారు చమూ,వారంబును గూపుమాపి ♦ వఱలఁగఁ గనుచున్ ౧౦౫౦
ఉ. క్రోధకషాయితాక్షుఁ డయి ♦ ఘోరశరంబులఁ బస్లవాళి దు
స్సాధపరాక్రముండు ధర ♦ సాల్పడి వీఁచ మడంగఁ గూల్చినఁ,
గాధితనూజుపై బఱపెఁ ♦ గ్రమ్మఱి ధేనువు పట్టిసావళీ
సాధనధారులఁ యవన♦సంఘములఁ శకసైన్యకోటులన్. ౧౦౫౧
ఉ. వారలు కారుచిచ్చున ♦వారణవిక్రమకేళికారతిఁ
భూరమణోరుసైన్యమును ♦ బూర్ణముగా దహియించి వైచినఁ
గ్రూరతరాస్త్రకోటులను ♦ గూల్చెను వారల నెల్లఁ గింకిరిఁ
ధారణిఁ బీల్గు పెంటలుగఁ ♦ దద్ద పడఁగుది గ్రుచ్చి నట్లుగన్. ౧౦౫౨
సీ. చటులవిశ్వామిత్ర♦శస్త్రాస్త్రనిర్దగ్ధ, సేనలఁ గాంచి వ♦సిష్ఠమునియు
శబల! సృజింపుము♦ సత్వరంబుగ యోగ,బల మాశ్రయించుచు♦ బలఁగములను
నని నిదేశించిన ♦ నదియు హుంభారవం,బున సృష్టిచేసెఁ గాం♦భోజసమితిఁ
బొదుగునఁ బస్లవ♦పూగంబుఁ గల్పించె, యోనిని యవనాళి ♦ నొదువఁ జేసె;
తే. సృష్టి గావించె శకుల శ♦కృత్ప్రదేశ, మునను; మ్లేచ్ఛకిరాతాళి ♦ పొడమె ధేను
రోమకూపాళి; వారెల్లఁ ♦ ద్రుంచి రతిమి, సరభగజఘోటభటముగ♦ త్కొప్పునేన.
ఉ. సేనలు మూలమట్టుగ వ♦సిష్ఠునిచే హత మైన, భూమిభృ
త్సూనులు నూర్వు రుగ్రతర♦శూలపరశ్వధశక్త్యుపహస్తులై
మానుగ నొక్క-పూఁపున వ♦మన్యుముసీంద్రుని డాయ, హుంకృతి
న్మానివరుండు నూర్వుర నొ♦నర్చె ఋణంబున బూదిప్రోవుగన్. ౧౦౫౪
చం.కొడుకులు నూర్వురుఁ ధరణిఁ ♦ గూలుటయుఁ బల మెల్ల నుగ్గుగాఁ
బొడవు చెడంగ చిద్దుటయు ♦ భూపతి గన్గొని స్రగ్ధి సిగ్గుచేఁ
జెడితి మునీశ్వరు న్గెలువఁ ♦ జేకుఱు చెట్లో యటంచు దీనుఁ డై
మిడుకుచు వెచ్చనూర్చుచును ♦ మేదిని వ్రాలి విషణ్ణచిత్తుఁ డై. ౧౦౫౫

ఉ. వేగము లేని నీకనిధి, ♦ వీడినకోఅలక్రూరసర్పముల్,
బాగుగ గ్రస్తుఁ డైనఖర♦భానుఁడు, పక్షము లూడఁ బట్టి, నా
వేగముఁ బాసి కాంతి చెడి ♦ వెల్వెలఁ బోవుచు భగ్నదర్పుఁ డై
యేగతినే జయింప వది ♦ నెంచి కుమారుని నిల్పి భూభృతిన్. ౧౦౫౬

కం.వీరుండు వడఁకుగుబ్బలిఁ, జేరం జని తప మొనర్చె ♦ శివుఁగూర్చి; భవా
నీరమణుఁడు దర్శన మిడి, కోరుము రాజేంద్ర కోర్కిఁ ♦ గొనసాగింతున్. ౧౦౫౭

చం.ఇటులు నిటాలనేత్రుఁడు నృ♦పేంద్రునిఁ బల్కిన మోదమ్మునఁ జేతులఁ
నిటలముఁ జేర్చి మ్రొక్కి ధర♦ణీవిభుఁ డోనతభక్తలోకసం
కటహారణా! యుమారమణ! ♦ కర్కశదైత్యహరా! హరా! విశం
కటవయ నన్నుఁ జూచు పుర♦ఖండన! తుష్టుఁడ వేని నాకొడన్. ౧౦౫౮

కం.సాంగోపాంగోపనిష,త్సంగతి సరహస్యముగఁ బ్ర♦సాదింపుము నా
కుం గరుణ ధనుర్ధ్వేషం, బంగజమదహారణ! సురస♦మర్చితచరణా! ౧౦౫౯

ఆ. అసురులందు మునుల♦యందును గంధర్వ, వరులయందు యక్ష♦సురులయందుఁ
గలుగునస్త్రసంతతిఁ ♦ గరుణింపవే నాకు; గారమారఁ గోర్కి ♦ దీర ననిన. ౧౦౬౦

ఉ. వల్లె యటంచు హైమవతి♦వల్లభుఁ డేగిన, నస్త్రమండలం
బెల్లను గైనసం బగుడు, ♦ నెంతయుఁ బొంగి సమృద్ధదర్పుఁ డై
పొ ల్లడఁగె న్మహీశ్వరుఁడు ♦ పో యని పున్నమనాఁటికంధి నాఁ
బెల్లుగ నబ్బుచుం జనియెఁ ♦ బెన్నడ నమ్మునియాశ్రమోర్వికిన్. ౧౦౬౧

వసిష్ఠవిశ్వామిత్రులయుద్ధము.

చం.జితసకలారి భూపతి వ♦సిష్ఠతపోనల మెల్ల భస్మసా
త్కృత మొనరించె నొక్కత్రుటిఁ ♦ గీడ్పడి యచ్చటి మానికోటి భీ
హితమతిఁ బాఱ దిక్కులకు ♦ నన్యయదిన్యమహాస్త్ర కీలల
స్రుతగతిఁ బాతెఁ బట్టితతి ♦ దూలిరి శిష్యవరుల్ భయాస్తులై. ౧౦౬౨

చం.నిమిషములోపలం జవిటి♦నేలకుఁ దుల్యతనొంది తన్వనం
బమరఁగ శబ్దశూన్యచయి ♦ యప్పుడు రుష్టమనంబుతోడ సం
యమి పొరివుత్తు గాధిజు ర♦యంబున మంచును సూర్యునట్టు ల
శ్రమమునఁ బోకుపోకుఁ డని ♦ సారెకుఁ జెప్పిన నిల్వ రెవ్వరున్. ౧౦౬౩

కం.ఇటు చెప్పియు నిలకున్నను, బటుతరసంరంభరోష♦పరవశుఁ డగుచుఁ
గుటిలభ్రూకుటినటనము, స్ఫుటముగ ని ట్లనియె మౌని ♦ భూపాలునితోన్.

ఉ. ఆఁపఁగ లేనటం చనిర ♦ యక్కట మచ్చిరసంప్రవృద్ధ మూ
తోఁపును దూపులం గినిసి ♦ దోఁకిన పెట్టితి, కాల్చి దివ్వటీ

దోఁపిడికాఁడవోలె? నిను ♦ దోసము రోరి దురాత్మ! యిం కిట్ట
సైపఁగ, నంచు రోషవిష♦శస్పృహుఁ డై కడు దుర్నిరీక్షుఁ డై. ౧౦౬-౫

కం. రెండవ యమదండం బయి, చెండుచు నిర్ధామకల్ప♦శిఖి యనఁ గీలల్
మండు తనబ్రహ్మదండం, బొం డాడక కేలఁ దాల్చి ♦ యుగ్ధతి నిలిచెన్. ౧౦౬-౬

శా. జృంభారంభమహోద్ధతి న్నిలువ నే♦సెఁ మానిపై భూమిభృ
జ్జృంభారాతియు నిల్వ నిల్వ మని వా♦చాడంభ మేపార సం
రంభో త్తేజితవహ్ని బాణ; మది పై ♦ రాఁ జూచి యమ్మాని దో
స్తంభాగ్రంబున బ్రహ్మదండ మిడి వి♦శ్వామిత్రుతో ని ట్లనున్. ౧౦౬-౭

చం. నిలిచినవాఁడ గాధిజుఁడ! ♦ నే నిదె చూపుము క్షత్రబంధు! నీ
బలముఁ జేలంబు శత్రుముల♦పాండితిదర్పము నీఱు చేసి ని
న్నిలకును బాతు; క్షత్రబల ♦ మెక్కడ బ్రహ్మబలం బ దేశరా[1]
పలువ! సృశంస! దివ్య మగు♦బ్రహ్మబలం బిటు చూడు చూపెదన్. ౧౦౬-౮

సీ. అని బ్రహ్మదండంబు♦సను నార్చె గాధిజ,నగ్ని బాణము నీట ♦ నగ్నిఁ బోలె
ధారణీశ్వరుఁడును ♦ వారుణ కౌ శ్రేంద్ర,పాశుపతైషీక♦బాణములును
స్వాపనగాంధర్వ♦కోపముల్ మోహన,మానవజృంభణ♦మాచనములుఁ
సంతాపనంబు దు♦ర్దాంతవిలాపన,దారుణశోషణ♦దారణములుఁ
తే. బరమదుర్దయ మగువజ్ర♦శరము బ్రహ్మ,పాశమును గాలవారుణ♦పాశములును
దండపైశాచదయితముల్ ♦ రెండశనులుఁ,గ్రౌంచశుష్కార్ద్రపైనాక♦ఖగము లేసె.

సీ. ధర్మచక్రంబును ♦ దారుణకాలచ,క్రంబును విష్ణు♦చక్రంబు మఱియు
మథనవాయవ్యముల్ ♦ మఱి హయశిరమును, శక్తియుగ్మంబు ము♦సలము వెండిఁ
గంకాళమును ఘోర♦కాలాస్త్రమును దీవ్ర,వైద్యాధరంబు నా♦ వఱలుశిరముఁ
గాపాలముఁ ద్రిశూల♦కంకణా జిహ్మగ,బులుఁ గిన్కఁ దెగ నిండఁ ♦ బూన్చి చిమ్ము
తే. బ్రహ్మదండంబునను మ్రింగె ♦ బ్రహ్మసుతుఁడు, తచ్ఛరంబులనెల్లను ♦ దత్క్షణమున
నేమి చెప్పదు శ్రీరామ ♦ యెల్లరకును, నక్కజం బయిత్తఁ దె మ♦హాత్మమహిమ.

శా. సర్వాస్త్రంబులు నిష్ఫలం బగుడు వి♦శ్వామిత్రుఁ డుద్యన్మహా
ఖర్వక్రోధభయానకాకృతి లస♦ద్గర్వంబునన్ రేగి గం
ధర్వర్షిప్రతతుల్ సుపర్వగణముం ♦ ద్రైలోక్యముల్ భీతిమై
దుర్వారంబుగ సంభ్రమింప మునిపై ♦ దోర్దర్పముం జూపుచున్. ౧౦౭౧

శా. బ్రహ్మాస్త్రం బరి వోసి యేయ సదియుం ♦ బైరా శిఖామాలిక
ల్బహ్మాండంబున నిండఁ గాంచి తనకే♦లన్ బ్రహ్మదండంబునున్
బ్రహ్మోపత్యము పూని మ్రింగె విబుధ ♦ ల్భ్రాంతాత్ము లై చూడఁ; ద
ద్బ్రహ్మాస్త్రాగ్రసనంబున న్మునికి రౌ♦ద్రం బయ్యె నాకారమున్. ౧౦౭-౩

---

[1] అనాస్తివిద్యయుం దంతి బలిష్ఠుఁడైనను నాస్తివిద్యావంతుని గుంపఁజాలఁడు.

ఉ. దారుణ మైనరూపమును ♦ దాల్చినయమ్మునిరోమనిష్కుహా
ద్వారచయంబులన్ దహను♦జ్వాలలపంక్తులు వెల్వడంగ, దు
ర్వారమహోప్రభావు ముని♦రాజును గాంచి ఋషీశ్వరుల్ స్తవం
బార నొనర్చి యిట్లనిరి ♦ హర్షసముల్లసితాంతరంగు లై. ౧౦౨౩

తే. కడు నమేయంబు త్వద్బల♦గరిమ మనుచు, లోకవిఖ్యాత మయ్యె ను♦శ్లోక జగము
లవ్యథములుగఁ దేజంబు ♦ నణఁపవయ్య, బ్రాహ్మణోత్తమ నిర్దింపఁ♦బడియె నృపతి.

విశ్వామిత్రుఁడు పరిభవ మంది తపస్సు చేయ నిశ్చయించుకొనుట.

కం.అని యిటు తనుఁ బ్రార్థింపఁగ, మునిగణములు శాంతుఁ డయ్యె ♦ మునిపతి; దానిం
గని యూర్పుచు గాధేయుఁడు, దనమనమున నిట్టు లనుచుఁ ♦ దలఁచెఁ వగచెన్.

కం.బల మనఁగ బ్రహ్మతేజో,బల మే యగు; నిస్సి క్షత్ర♦బలముఁ బల మే?
కలన మదస్త్రము లన్నిటిఁ, దలఁగక హరియించె బ్రహ్మ♦దండం బొకఁ డే. ౧౦౨౬

కం.ఏటికి నాకొఱ్ఱం బిఁక, నేటికి నస్త్రాళి శాంత♦హృదయేంద్రియతఁ
సాటి గననిబ్రహ్మత్వము, పాటిలఁ దపముండు ననుచుఁ ♦ బనిపూని మదిన్. ౧౦౨౭

కం.మైత్రావరుణునితోఁ దన,శాత్రనమును భంగపాటు ♦ స్థిరయించుచు ఖే
దత్రపలకు లోనై కుశ,పుత్రుఁడు నిట్టూర్చి యూర్చి ♦ పొగులుచు నంతన్. ౧౦౨౮

సీ. దక్షిణదిశ కేగి ♦ దారయుతంబుగ, నుగ్రతపస్సితి ♦ నుండఁ దనయు
లందుఁ గల్గిరి హవి♦ష్యంసమధుష్మంత,దృఢనేత్రులు మహార♦థేద్ధయశులు
వేయివర్షము లైన ♦ విధి యట కరుదెంచి, మధురవాక్యంబుల ♦ మహిపుఁ జూచి
యనియె రాజర్షిచ♦యంబు నీచే జిత, మయ్యెను దపమున ♦ నట్లు గాన

తే. రాజబుషి వైతి వని యెంతు♦రాజ యని స్వ,ర్లోకమున కేగనురలతో♦లోనఁ జింత
వఱల సిబ్బితిఁ దల త్రేల ♦ వైచి దుస్సఖ,మన్యుదందహ్యమానుఁ డై ♦ మదిఁ దలంచు.

కం.ఎం తెంతొ తప మొనర్చితి, నంతయు భావింతు వ్యర్థ ♦ మని మునినుమన
స్సంతతి నను రాజర్షిగ, నెంతు నటం చనియె దీన ♦ నే మగు నాకున్. ౧౦౩౦

కం.అని నిశ్చయించి మనమున, ఘనతర మగుతపము సేయఁ ♦ గడఁగెను వెండిన్
వినుమిళఁ డిటు లుండఁగ నట, నినకులజాతుఁడు త్రిశంకు♦పృథ్వీనరుఁడున్. ౧౦౩౧

త్రిశంకూపాఖ్యానము.

ఉ. ఎంచుచు మేనితోడ దివి ♦ కేగఁగ నధ్వరమొండు సేయఁ బి
ల్చింది పసిష్ఠు నేగతి ల♦భించును నాసమభీష్ట మన్నఁ జిం
తించి యతండు జన్న మిది ♦ దీక్ష, నశక్య మ టన్న మాని న
ర్దించి యమాశ నేగెను ప♦సిష్ఠనూజశతంబుఁ గానఁగన్. ౧౦౩౨

కం.ఈకరణి నేగి వినుత,శ్లోకుల నిస్తుల్యకాంతి♦శుద్ధుల సుతప
శ్శీకుల గురుసుతులం గని, భూకాంతుఁడు మ్రొక్కి యూనఁ♦పూర్వ్యముగాఁగన్.

చం.కరములు మోడ్చి లజ్జను ము♦ఖం బర వాలిచి వారి కిట్లనుఁ
గురుసుతులార! మీశరణుఁ ♦ గోరెదఁ గం డిట దిక్కు నాకు నా
దరమున; మేనితో దివికిఁ ♦ దార మనంబునఁ గోరి యొక్కయ
ధ్వర మునుపంగ మీజనకు ♦ వావిరిఁ గోరితి బైసిమాలితిన్. ౧౦౪౪

చం.శిరము భవత్పదంబులను ♦ జేరిచి వేఁడెద నన్నుఁ బ్రోవుఁడీ
పరమతపస్వులార! సుర♦పట్టనముల్ మెయితోడఁ బోవ న
ధ్వర మొనరింపఁ బంపుఁడు; భ♦వజ్జనకుండు తిరస్కరింపఁగా
గురుసుతు లీరు గాక సమ♦కూడునె వే ఱొక్కరాపు నా కిలన్. ౧౦౪౫

శా.ధిక్కారంబును బొంది వచ్చితిని, నా♦ది క్కింక మీ రయ్య, నా
కిక్కార్యంబు ఘటింపుఁడీ, గతి గదా ♦ యిక్ష్వాకువంశాళికిఁ
దక్కం జేయఁగ నెల్లపుణ్యముఁ బురో♦ధస్సప్త, యాతండ పో
ది క్కన్న న్మఱి దైవ మన్న నిల ధా♦త్రీపాలక శ్రేణికిన్. ౧౦౪౬

కం.కోపసమన్విత మయి యూ,భూపాలాపముల నెల్లఁ ♦ బొరి విని యను నా
తాపసవరసుతశత మూ,ర్ధ్వాపాలునిఁ జూచి రోమ♦సంభ్రమపరతన్. ౧౦౪౭

మ. అవివేకీ! ఋతవాది యూగురుఁడు వ్ర♦త్యాఖ్యానముం జేయఁగాఁ
దవునే యన్యుని నాశ్రయింప? మరియూ♦దా వానిఁ బోనాడఁగా?
రవివంశ్యావళికిం బురోహితుఁడె గో♦త్రానాథ యూచార్యుఁ డౌ;
నవునే యాతనిమాట మీఱి, ముని మి♦థ్యావాది యం చెంచి తే? ౧౦౪౮

కం.కా దని వసిష్ఠుఁ డాడిన, భూపయితా మాకు దానిఁ ♦ బొసఁగునె చేయఁ
లేదు వివేకము నీ కెదఁ, గా దన కిఁకఁ బురికిఁ జనుము ♦ కనుము వసిష్ఠున్. ౧౦౪౯

ఆ. నిన్నె కాదు జగము ♦ లన్నిటియందలి,వారి నెవరినైన ♦ సారశక్తి
సతఁడు సవన మునుపఁ ♦ జతురుఁ డాతని కవ,మాన మొదవుపనిని♦బూనఁ గలమె. ౧౦౫౦

కం.పరుషంబుగ నిటు లాడిన, ధరణీశుఁడు గురువుచేతఁ ♦ దత్తనయులచేఁ
బరిభవము గల్గె వే ఱొక,శరణంబును గాంతు మీకు ♦ స్వస్త్య స్తనుచున్ ౧౦౫౧

కం.చనియెద నన నృపుఁ గనుఁగొని, మనమున రోషాగ్ని పెరుఁగ ♦ మానితనూజుల్
గనుమీ చండాలత్వం, బని శా.పం బిచ్చి చొచ్చి ♦ రాశ్రమతలమున్. ౧౦౫౨

సీ. వఱువాత మేల్కన ♦ నొఱపైన నునుఁజేల, కాటు కద్దినగుడ్డ♦కరణి నయ్యె
బంగారుపుచిమించు ♦ సింగారపున్నెయి, కారుమేఘము రీతిఁ ♦ గాన నయ్యె

మృదువులై నిపుణలై ♦ యింపులొ నెఱిగురుల్, కఱకున రేగిజం♦జఱులు నయ్యె
మఃశిమయకనకభూ♦షణసమూహంబులు, నాయసాభరణంబు ♦ లగుచు నొప్పెఁ

తే. జూడ నే మందు మెడను వ్రే♦లాడుచుండు,జన్నిదపుఁబ్రోఁగు లెల్ల నా♦ట్టొప్పునందు
నిపుపకమ్ములు నయ్యె నో♦మనుజవర్య, సైఁప రా నట్టి మునిజన♦శాపమునను.

ఉ. మానులకిన్నఁచేత నిటు ♦ మాలతనంబును గన్నయాధరా
జానిని గాంచి యెల్లరును ♦ సశ్వోసు లై యెడఁబాసి పోవ లో
నూనినధైర్య మొక్కటియ ♦ యూడనిబాసట గాఁగ దుఃఖసం
తానసుపర్ధమానసము♦సం బతి కౌశికు డాసి నిల్చినన్. ౧౦౯౪

ఉ. చేరిన మాలయూపమునఁ ♦ జేర్పడి యున్నత్రిశంకుఁ గాంచి నిం
డారుదయఁ ముసీంద్రుఁడు ధ♦రాధప! శాపము పేర్మిఁ బుల్కసా
కారము నొంది యిచ్చటికిఁ ♦ గారణ మే మరుదేర? నన్న నా
భూరమణుండు మోఁక్షి కర♦ముల్ వచియించెను వాక్యకోవిదున్. ౧౦౯౫

కం.గురుఁడును గురుపుత్రులు నొ,ప్పరికించుట కాక నన్ను ♦ వాంఛం దీర్పఁ
దొరకొనక యిట్లు సేసిరి, పరిభవముం బడితి నిట్టి♦పాటును వచ్చెన్. ౧౦౯౬

కం.దేహంబుతోడ స్వర్గా,రోహణముం జలుపఁ గోరి ♦ మూఢిగ శతసం
ఖ్యాహవనములు సలిపితినే, నూహింపఁగ ఫలము శూన్య♦మో మునివర్యా. ౧౦౯౭

ఉ. ఆడను గల్ల యింపనుక ♦ నాపుట లే దిఁకమీఁద నెన్నఁడే
నోడక తత్ప్రధర్మమున ♦ నొప్పు మెయిఁ శపథంబు సేసెదఁ
గో డొడఁగూడి యుండినను ♦ గోవిపవర్య నిజం బె పల్కుదుఁ
వీడక ధర్మముం బ్రజల ♦ వేయివిధంబులఁ బ్రోచి జన్నముల్ ౧౦౯౮

తే. ఎన్నిటినొ చేసి గురుల క♦హీనచరిత్రములను సద్గుణగణముల ♦ ముదముఁ గూర్చి
వానిఁ గంటిని గాని య♦ధ్వరము సేయఁ, గడఁగునాయందు వారికిఁ ♦ గరుణ లేదు.

కం.కావున దైవ మె పర మని, భావింతు నిరర్థకంబు ♦ పౌరుష మిలపై
దైవాక్రాంతము సర్వము, దైవ మె పరగతి యటంచుఁ ♦ దలఁతు ముసీంద్రా.

కం.దైవోపహతుఁడ శరణము, నీవే యొండెడకుఁ బోవ ♦ నిశ్చయ మిది నా
దైవంబు నివర్తింపుము, కావుము న న్నిపుడు పురుష♦కారముబలిమిన్. ౧౧౦౧

కం.అని దీనోక్తుల వేఁడిన,జనపతి సాఁపొన్నిపాదు ♦ సంయమిగని యి
ట్లనియెను మధుకోక్తుల నా,యన! కడు మేలగుత నీకు ♦ నంచును మఱియున్.

చం వెఱవకు మోనృపాల శుభ♦వృత్తుఁడ వంచు నెఱుంగు దేను నీ
కొఱఁతను దీర్చువాఁడ ముని♦కోటుల నెల్లను బిల్వఁ బంతుఁ గ్ర

చ్చుఱ సవనంబు సేయు గురు♦శాపకృతం బగు నిట్టిహాపుతో
నుతీది దివంబుఁ జేర నిను♦ నోడకు పుచ్చెదఁ గీర్తి దెచ్చెదన్. ౧౧౦౩

కం.విస్తర మేలా నృప విను, వాస్తనము వచింతు నింక ♦ స్వర్గము నీకుఁ
హస్తామలకం బనుచుఁ బ్ర,శస్తగుణా తలఁతు నన్ను ♦ శరణముఁ గనుటన్.౧౧౦౪

చం.అని వచియించి గాధిసుతుఁ ♦ డాశ్మజులం గని యజ్ఞ నస్తవు
ల్గనుఁగొనఁ జెప్పి శిష్యులబ♦లంగముఁ జూచి మదాజ్ఞ పెంపునఁ
మునివరులఁ సశిష్యహిత♦ముఖ్యబహుశ్రుతుఁ బ్రీతిజంబుగా
సనయత నేగుదెం డనుచు ♦ సత్వరులై పిలువుండు వెండియున్. ౧౧౦౫

మ. ఎవఁ డే నాపలు కాదరింప కను నే♦మే దానిసర్వంబు మీ
రు వదింపం దగుఁ జుండు నా కనుమ, వా♦రుఁ దేశ దేశంబు లు
ద్ధవడిం బోయి తదాజ్ఞఁ బిల్చిరి సమ♦స్తబ్రహ్మవాదీశులఁ
సవముం జూడఁగ వచ్చి రెల్లరును వి♦శ్వామిత్రునాజ్ఞ ప్తిచేన్. ౧౧౦౬

ఉ. ఛాత్రులు నేగుదెంచి ముని♦సత్తమ పిల్చితి మెల్లవారి, స
చ్ఛాత్రులు బ్రహ్మవాదు లిదె♦ చయ్యన వచ్చిరి వేల్మఁ జూడఁగా,
శ్రోత్రియుఁ డామహోదయుఁడు ♦ చూడఁగా రాఁ, డది యట్లు లుండ వై
ధాత్రిను తాళి రోమనశ♦తఁ వచియించెను నిట్టు లుద్ధతిన్. ౧౧౦౭

శా.చండాలుం డటఁ దీక్షితుండు, మఱి వి♦శ్వామిత్రభూపాలుఁ డా
చండాలాధ్వరయాజకుం డటఁ, బలే ♦ సద్బ్రాహ్మణాగ్రేసరుల్
చండాలాన్న మ దెట్లు తిందురొ? సురల్ ♦ సంప్రీతిమై వత్తురో?
చండాలుం డెటు స్వర్గ మేగెడినొ? యా♦స్వర్గం బహా యెట్టిదో? ౧౧౦౮

కం.అనుచు మహోదయుఁ డాదిగ, మునివర! వాసిష్ఠ లనిరి ♦ మునుకొని యనఁ దాఁ
గనుఁగవ నిప్పులు రాలఁగఁ, గనుఁగొని యట నున్న వారి ♦ గాధిజుఁ డనియెన్.

చం నిరతతపస్సమాధిపరి♦నిష్ఠితు ధర్మరతుఁ ననుఁ మహా
దురితము లాడి పట్టుకుమ♦తుల్ మసి గాఁగలవారు వెంటనే,
నిరయముఁ బొంది కాలభట♦నిష్ఠురపాశవశాత్ములై ధరం
బొరయుదు రేడునూర్లభవ♦ముల్ శవభక్షకు లౌచు, నాపయిన్. ౧౧౧౦

తే. కుక్క-మాంసంబుఁ దినుచును ♦ దిక్కు-మాలి, నెనరు మది లేక దుర్జాతి♦నీచులగుచు
వికృతవేషంబుతోడుత ♦ వీర లెల్ల, భూమిఁ దిరుగంగఁ గలవా ర♦పూజ్యు లగుచు.

ఆ. తిట్టరానినన్నుఁ ♦ దిట్టినయామహో, దయుఁడు బోయ యగుచు ♦ ధరణిఁ దిరిగి
యాత్మహత్యబలిమి ♦ నరిగి దుర్గతి కందుఁ, గూలువాఁడు నాదు♦కోపమునను.

కం. ఈగతి శపించి మునివర,పుంగంబును గాంచి గాధిపుత్రుండు మహా
భాగుఁ డితండు త్రిశంకుఁడు, త్యాగియు నిక్ష్వాకుకులుఁడు ధర్మాత్ముండున్.

ఉ. ఈమెయితోడ స్వర్గమున కేగ మదిం దలపెట్టి వచ్చి న
న్నీ మెయిఁ బ్రార్థు గోరె నిఁక నెల్లర మయ్యది దేవ సాధ్య మా
నామహితాధ్వరంబును బ్రయత్నము సేయుద మన్న నాత్మలో
నాముని లెల్ల గాధినుతుఁ డాగ్రహశీలుఁడు వహ్నికల్పుఁడున్. ౧౧౧౪

ఉ. మాఱు నచించిన న్మనల మాఁడ్చు శపించి యి దేటిపీడ యీ
మోఱకుఁ డెద్ది చెప్పె మన ముం దగ దాని న లెస్స యన్న నీ
డేఁజెడిఁగాక భూధవుని యిచ్చయు మానిమహానుభావతన్
జాఱనినిండుహెచ్చరిక సర్వము దీర్తము టంచు నెంచుచున్. ౧౧౧౫

ఉ. యాజకుఁ డైనకౌశికుఁడు యాగము నంతయుఁ దీర్చి, వారుఁ బే
రోజను వారివారిపను లొక్కటి దప్పక చేయ, నాత్మభూ
తేజుఁడు భాగము ల్గొనఁగ దేవతలం బిలువంగ, వారు రా
మోజపశీల! యన్న, ముని యుం బటురోషకషాయితాక్షుఁ డై. ౧౧౧౬

విశ్వామిత్రుఁడు త్రిశంకుని స్వర్గంబున కనుచుట.

చం. స్రువమును జేత నెత్తుకొని చూడు నృపా! క్రతు వట్టు లుండనీ
యవితథమత్సమార్జితత పోధికవీర్యము పెంపుచేతనే
దివికిని మేనుతోడ నినుఁ దెప్పునఁ బంచెద నంచుఁ బల్కి యా
యవనిపుఁ గాంచి వెండి యిటు లాడుఁ దపోవిభవాభిరాముఁ డై. ౧౧౧౭

తే. ఏ గడించుతపఃఫలం బించుకంత, నింకయును గల దటుగాన నేరికైన
మేనితోఁ బోవ రానిస్వస్థానమునకుఁ, జనుము మెయితోడ నాతప శ్శక్తితేఁడ.

కం. అని గాధి పుత్రుఁ డాడిన, గనుచుండఁగ నెల్లమునులు హ్రస్వాధుండున్
జనె నుర్గమించి మెయితో, వనజాక్షు విబుధనగర వరమును డాయన్. ౧౧౧౯

కం. సురనికురుంబయుతంబుగ, హరిహయుఁ డా నృపునిఁ గాంచి యనియె శీతీశా
సురలోకమునం దీవిటు, లిరవు గొనం దగవు ధరణి కేగుము మరలన్. ౧౧౨౦

మ. గురుశాపోపహతాత్మ! బాలిశ! త్రిశంకూ! నీకునుఁ స్వర్గ మా?
ధరణి న్వే తలక్రిందుగాఁ బడు మనన్ ధాత్రీశుఁడుం గూలుచున్
గురుతేజా! ననుఁ గావ వే యనుచు నా క్రోశింప, గాధేయుఁ డా
పరమార్తధ్వని నాలకించి పటుకోపస్ఫూర్తి భూపాలతోన్ ౧౧౨౧

సీ. నిలునిలు మం చంద నిలిపి యాతని సప్తఋషులను జూక్కల సృష్టి చేసి
దక్షిణదిక్కున రూక్షరోషంబున, నింద్రు నొక్కని నేను సృష్టి యొండె

సలిపెదఁ గానిచోఁ ♦ గలుగ కుండెడిఁగాక, యింద్రుఁ డం చమరుల ♦ సృష్టి సేయ
గమకింప దేవసం♦ఘములు మానులు వచ్చి, ప్రార్థించి రిట్టు లో♦భవ్య తేజ
తే. మహిపుఁ డీతఁడు గురుశాప♦నిహతుఁ డయ్యె, నగ్గమే వీని స్వర్గంబు♦నందు నుంప
మేనితోడఁ దపోధనా ♦ దీని నీవ, మదిని దలపోసి మానుము ♦ మచ్చరంబు.

సీ. అనిన వారలఁ జూచి ♦ యనియె గాధేయుఁడు, పృథివీశు నీశనిఁ ♦ ద్రిదివమునను
నిలిపెద నని పల్కి ♦ నే నెట్లు దప్పుదు,? నైన నొక్కటిచేయ♦రయ్య మీర
లాజగదంతంబు ♦ తేజరిల్లెడు నాదు, తారాగణం బన ♦ దైవతాళి
యట్ల యూఁగావుత ♦ మమరునియ్యవియెల్ల, శాశ్వతం బగుచువై♦శ్వానరాధ్వ
తే. మునకు వెలిగాఁగ నోమునీ♦ముఖ్యనిలుచు, నాత్రిశంకుఁడు తలక్రిందు♦నగుచునతని
ననుసరించెడి నుపతతి ♦ యమలకీర్తి,నాకమునఁబోలె సౌఖ్యంబు ♦ లందు నఁదు.

కం.అన విని వల్లే యనుచును, ముదివరుఁ డనఁ జనిరి సురలు ♦ మునులును స్వేచ్ఛ
జని రాయజ్ఞము ముగియుడు, మునివరులును దమనివాస♦ములకుం బ్రీతిన్.

ఉ. అంతటు వోవ నానసము♦నందలిమానులఁ జూచి విష్ణుముల్
పొందఁగఁ గల్గె నీయెడఁ ద♦పోగరిమంబున, కింక వేఱుది
క్కుం దగఁ జేరి చల్పుద మె ♦ ఘోరతపంబు? విశాలసద్వనీ
సుందర మల్లసచ్ఛమము ♦ సొంపునఁ బెం పగుఁ బుష్కరం బటన్. ౧౧-౩౫

ఉ. అచ్చటి కేగి యందఱి మ♦నంతతపం బొసరింప సిద్ధి యూఁ
జెచ్చెర రం డటంచుఁ జని ♦ చేసె భయంకర మాతపంబు, పెం
పెచ్చు ఫలాశనుం డయి యు♦హీనగతిక్ దృఢనిశ్చయంబునఁ
జచ్చరితా! మహామహుఁ డ♦నన్యవిచింత్యమహిస్థనిష్ఠలన్. ౧౧-౩౬

మ. అతఁ డీరీతిఁ దపంబు సేయఁగ నయో♦ధ్యాధీశ్వరుం డార్యసం
స్తుతభాషుండు తపోవిశేషుఁడు నకో♦షుం డుత్తమన్యాయని
ర్జితదోషుండు గుణైకభూషుఁడు ధరి♦త్రీపాంబరీషుండు ప్రీ
ణితశేషుం డగునంబరీషుఁ డటఁ బూ♦నెఁ వేలిమిం జల్పఁగన్. ౧౧-౩౭

కం.అజేన్నపుఁబశువును సుర,రా జొకనే మ్రుచ్చిలింప ♦ రాజును విప్రుం
డోడ చెడ నీవు గాచెడి,యాజంతువు పోయె, నిట్టి♦యలసత దగునే? ౧౧-౩౮

కం.క్రతుపశువు పోయె నేనియు, క్షితిపా! తత్పశువుఁ గావు♦సేయని రాజున్
హతుఁ జేయును దద్దోషము, మతి మఱి పగునయ్య యిట్టి♦మహిత స్వార్థములన్?

ఉ. నీసుత పింత చేసె ధర♦ణీధవ! పోయినయట్టిదానిఁ గా
నీ, మఱి యద్ది దుర్లభము ♦ యేని ముఖాప్తుఁగా మనుష్యుఁ గా

నీ, మొగిఁ దెమ్ము వేగ మన ♦ నిర్జరతుల్యుఁడు పల్లెపల్లెయు
గ్రామము గ్రామముక్ వనన♦ంబును బట్టనపట్టనంబునున్ ౧౧౩౦

కం.రోయంగఁ దొడఁగి స్వయముగ, నేయొడ నెవఁ డేని దొరకఁ♦డే తాఁ బశువై
యీ యజ్ఞముఁ దీర్పఁగ నని, చేయును బన లనక తిరిగె ♦ నృపతిలకుండున్.

శునశ్శేపోపాఖ్యానము.

ఉ. పాలితధర్ముఁ డైనవర♦పాలకుఁ డీగతి సంచరించుచో
నాలును బిడ్డలం గలుగ♦నాత్మ ముదీకునిఁ గాంచి మ్రొక్కి నీ
కాలను నూఱు వే లిడుదు ♦ నయ్య, యొసంగుచుఁ బుత్రు జేన్నముం
బాలన సేయు, మంచు బలి♦మాలుచు వెండియుఁ బల్కు మూనికిన్. ౧౧౩౨

కం.కా లీచపడఁగఁ దిరిగిరి, జాలఁగ దేశములు నెందు ♦ జన్నపుమొకముక్
జాలన కన నపశువుగ, బాలకు నా కమ్ము మాత్మ♦భవు లం దొకనిన్. ౧౧౩౩

తే. అనిన నీ వేమియిచ్చిన ♦ నధిప యిత్తుఁ, బ్రేమభాజన మైననా♦పెద్దకొడుకు
ననిన నృపుఁ జూచి యనిలుసి ♦ ట్లనునిభాగ్య, వినితి వే రాజ భార్గవుఁ ♦ డనినపలుకు.

కం తనపెద్దకొడుకు నీఁ డఁట, శునకుం డిచ్చుట్కనిష్ట♦సుతుఁ డాతని మే
కొనఁజాల నన్న నీకును, జననికిఁ గడుగొట్టుకొడుకు ♦ నన్నతుఁ డధిపా. ౧౧౩౪

తే ప్రాయికమ్ముగ జగమున ♦ రాజసవ్య, పెద్దవాఁడపై దండ్రికిఁ ♦ ప్రేమ మెండు
పిన్నవాఁడపై నల్లికిఁ ♦ ప్రీతి గానఁ, గుఱ్ఱవానిని రక్షించు♦గొనుఁడు ననుఁడు.

కం జనకునిపలుకులు నాపయి, జననీవాక్యములను విని ♦ జనపతిని గనుం
గొనుచు శునశ్శేపుం డను,తనయుఁడు మధ్యముఁడు కడు ను♦దారత ననియెన్.

తే. తండ్రి యొల్లఁడు గన జ్యేష్ఠ♦తనయు నన్నఁ, దల్లి యొల్లదు తనపిన్న♦తనయు నన్న
వారియిరువురిమాటలు♦నలను చూడ, మధ్యముని నన్ను సన్నుంగ ♦ మనసుగలసు.

మ. ఇడె నే వచ్చెద మూనవేంద్ర! కొనిపో♦మ్మీ యిమ్మి నీమూఁకవేల్ ♦
కడుపుల్ నిండ్రికి నంచు నన్ను నిడి భూ♦కాంతుండు నైళంబ తా
మిుర మారిక్ ముసిపుత్రు ధ్యానరతుఁ గొం♦పోనంగ మార్గంబున
న్గదియుం బుష్కర మండ సిద్ధ సిడిమిం♦ట న్వేవెలుం గొప్పఁగన్. ౧౧౩౫

ఉ. ఓపక యెండవేడిమి శ్ర♦మోత్థితముఁ డాయెడ నిల్వఁగా శున
శ్శేపుఁడు పాఱుడెంచి ముని♦శేఖరయున్నని మాతులుం దపో
వ్యాప్తుఁడు గౌశికుం గనుచు ♦ వారనిపల్కని గాసి దీనుఁ డై
గ్రోపరి గాఁబవాఁ ముఖ♦ముక్ వడిగా నొడిలోన న్రాలుచున్. ౧౧౩౦

శునశ్శేపుఁడు విశ్వామిత్రుశరణుఁ జొచ్చుట.

శా.మామా! యే మని చెప్పువాఁడ నిఁక నన్నన్నించి కాపాడవే
భూమిం దండ్రియు లేఁడు, లేదు తలియుం ♦ బ్రోవంగఁ జుట్టంబు లేఁ
డో మహానీశ్వర నాకు నిప్పు డెటు లే ♦ నూహించి భూమీశుస
త్కామంబు న్నెఱవేఱ నేఁ దపసి నై ♦ కానంగ స్వర్గామమున్ ౧౧౮౧

చం.చిరమగు నాయు వొందునటు ♦ చేయుము, ది క్కొకఁ డైన లేఁడు, నా
పర మగుదిక్కు గమ్ము, తన♦పట్టిని దండ్రియుఁ బోలె నాపదం
బొరయఁగ నీక కావు, మతి ♦ పుట్టిన లోకములోనియెల్లరిఁ
గరుణను గావవే యనినఁ గౌశికుఁ ♦ డూఱడఁ బల్కి యల్లుసిన్. ౧౧౮౨

చం.తనయులఁ జూచి యి ట్లనియె ♦ ధర్మపరాయణులార! భూమ్యధీ
దనయులఁ గోరు చుంట తలి♦దండ్రులు దాము వచించువాక్యము
ల్వినియెడివారు పుట్టుటకు, ♦ విశ్రుతనాకసుఖంబుఁ గాంచఁగాఁ
గనుటకుఁ గాన వాని కిదె ♦ కాలము వచ్చెను మీరు దీర్పఁగన్. ౧౧౮౩

శా.బాలుం డీతఁడు మానిపుత్రకుఁడు గా♦పాడంగఁ దే యంచు భీ
లోలుండై శరణంబు వేఁడె ననుఁ, మీ♦లో నెవ్వఁడేఁ వీనికిఁ
వాలాయంబుగఁ బ్రాణదాన మిడుఁ డీ♦వాక్యంబు పాటింపుఁడీ
మేలైనట్టిప్రియంబు నా కిది సుతుల్ ♦ మీ రీయుడం గూర్పుఁడీ. ౧౧౮౪

ఉ. మీర లెఱుంగనట్టివియు ♦ మీయొనరింపనిధర్మజాలము
ల్ధారణి లేవు గావున ని♦లాతలనాయకుయజ్ఞనిష్కృతిన్
మీరు పశుత్వ మూనుకొన ♦ మేకొని యగ్నికిఁ గృష్ణి గూర్పుఁడీ,
యీరయ దీనఁ గల్గెడునఁ♦నంతఫలం బది చెప్ప శక్య మే. ౧౧౮౫

కం.కాపుగడ గనెఁడు నీతఁడు, భూపతిజేన్నంబు చక్క ♦ బొం దగు సురలున్
బ్రాపింతురు హర్షంబును, గాపాడఁగఁబడు మమ్మక్షి ♦ కావింపుఁడటుల్. ౧౧౮౬

చం.అన జనకోక్తుల న్వినిన యహంకృతితోఁ బరిహాసభాసురా
ననములతోడఁ దండ్రి! నిజ♦నందనులన్ బలిపెట్టి యన్యనం
దనుఁ బరిరక్షసేత దగు♦నా? యిది చూడఁగ శ్వామిమంబుభో
జన మనఁ గానికార్య మని ♦ చయ్యనఁ బుత్రకు లాడ తాడినన్ ౧౧౮౭

శా.ఏమీ! యీ నని నేను జెప్పినది యం♦చే కాదు కా దంచు మీ
రీమాఱిన్ భయ మేని ధర్మమతియే ♦ నెంచంగఁబో కాత్మలో,
నామాటన్ జవదాఁటి మీర లిఁక మం♦డ్రా! లిచ్చు వాసిష్ఠులం
బ్లే మండ్రాడుఁడు జాగిలంబునెఱిచిన్ ♦ హీనాత్ము లై వేసమున్. ౧౧౮౮

ఉ. ఈపగిదిం దనూజుల నహీనరుషన్ శపియించి మౌని యా
పాపనిఁ గాంచి రక్షయిడి ♦ భద్రము చేకుఱి వైష్ణవంబు నౌ
యూపమునందుఁ గట్టఁబడి ♦ యుండు నెడన్ దహనోన్ముఖంబుగా
వే పఱియింపు వీని నని ♦ విశ్రుతగాధల నిచ్చి రెండిటిన్.[1] ౧౧౪౯

కం. మఱియును నిట్లను వీని, న్నఱిక పరియించి తేని ♦ మహిపతిక్రతువుల్
నెఱి వేఱు నీకు సిద్ధియు, వఱిలు ననుచుఁ బనుప నతఁడు ♦ నడి చని నృపునిన్

చం. కని నరపాలచంద్రవ! యిఁకం దడ వేటికి యజ్ఞవాటికిన్
జనుదము, సప్తతంతివును ♦ జల్పఁగ దీక్ష వహింపు నైళ, మం
చన మునిపుత్రమాలలకు ♦ హర్షము నొంది నృపాలుఁ డధ్వరం
బునకుఁ బురోధ సమ్మతిని ♦ బూనె నతండ్రత సంత విప్రులన్ ౧౧౫౧

కం. అట్టున బువ్వులఁ జుట్టియు, నెట్టనిపుట్టములు గట్ట ♦ నిడి జన్నంపుం
గొట్టునఁ గట్టిన వెఱవక, కుట్టిడు పఱియించి మంత్ర♦కూటము మదిలోన్ ౧౧౫౨

కం. ఇంద్రుని నింద్రారిజుఁ, గాంద్రముపంబుసను ముంపఁ ♦ జయ్యన నాహా
నీంద్రజునకు దీర్ఘాయువు, నింద్రుం డిడి సఫలుఁ జేసెఁ ♦ బృథ్వీశుసిన్. ౧౧౫౩

కం. వైశ్వానరతేజుం డీ, విశ్వామిత్రుండు నిండ♦వేయేండ్లు దనుఁ
విశ్వంబు పొగడఁ దపమునఁ, శశ్వన్నతిఁ బుష్కరమునఁ ♦ జలిపెఁ నిష్ఠన్. ౧౧౫౪

ఉ. నిండిన నేండ్లు వేయియు ♦ నిప్రవరుం గన వచ్చి దేవతా
మండలితోఁ వినించి శుభ♦మానిత వాక్కులఁ బల్కి సత్క్రియా
కాండసమాప్తిఁ బొంద నఖండఫలాన ఋషిత్వ మంది తో
దండిత వైరి యుండు సని ♦ తాను దికోహితుఁ డయ్యె సయ్యెఁకన్. ౧౧౫౫

ఉ. అంతటఁ దృప్తి నొందక మహోత్సుఁడు గాధిజుఁ డాచరించె నే
కాంతతపంబు, నట్టయెడ ♦ నాకమలాకరవారి నాడఁగాఁ
గాంతనితాంతసుందరతఁ ♦ గంతునికుంత మనంగ నప్సరల్
కాంత యొకర్తు మేనక ని♦కారవిభంబున వచ్చె, వచ్చినన్ ౧౧౫౬

విశ్వామిత్రుఁడు మేనకను మోహించుట.

కవిరాజవిరాజితము.

నలినవిలోచన సూనమనోహరి♦నవ్యశరీరి విహారరతన్
జలదవినీలశిరోరుహ గోరక♦వారురదన్ శశిరాంశుముఖి
స్థలకము లాడ ఘనాంశ్రచందము♦ నాఁ గని మారశరాహతుఁ డై
కలఁగుచుఁ దానుఁ పాకుజలం బరఁ ♦ గాంతను డాసి నచించె నిటుల్. ౧౧౫౭

---

[1] ఇట్లు మ్మేనరుఁ యును మంత్రము లివియే.

ఉ. అచ్చరకన్నె రో! శుభము◆లౌత, నినుం గని నంతనుండియున్
గ్రుచ్చెడి నన్ను మన్మథుఁడు ◆ క్రూరశరంబులఁ, దాళఁ జాల, నీ
విచ్చగ నిచ్చట న్నిలిచి ◆ పెచ్చుతమి న్నను నేలుకొమ్ము, నీ
నచ్చినబంట నౌదు నను ◆ నమ్ముము నెమ్మది నంచు వేఁడినన్ ౧౧౫౮

తే. ఆవరారోహ యూను గా ◆ కంచు నిలిచెఁ, దత్తపోధనునాశ్రమ◆స్థలిని లీల
నిట్లు పదియేఁడు లరుగ మునీంద్రచంద్రుఁ,డొక్కనాఁ డిట్లుతలపోసె◆నుల్లమునను.

ఉ. వీడక బ్రాహ్మణత్వమున ◆ వేళ్ళ యొనర్చువిరాగి గాధిజుం
డేడ? నిరాకులస్థితి న◆హింసతపం బొనరించు టేఁడ? దక్
గూడి చరింపఁగాఁ బడుపు◆గోమలి యేడ? నయారె విన్న చో
బాడబు లెల్ల నన్నుఁ గని ◆ పక్కున నవ్వ రె, బైసి యార్ప రే. ౧౧౬౦

కం. రేపటిమాపటివలెనే, వే పోయెం బదియునేండ్లు ◆ వెలనెలఁతుకతో
శ్రీపుత్రునిబారి కయో, లోపడితిఁ సిగ్గు చెడితి ◆ లోలాత్ముఁడ నై. ౧౧౬౧

కం. తేఁడఁట సుఖము రోసిన,వాఁ డఁట బ్రాహ్మణతఁ గోరి ◆ వనముల నేఁడుల్
పూఁడులు ముని యై వెలనన,బోఁడికిఁ దక్కె నఁట! యిట్టి◆బూమెలు గలవే.

కం. ఘన మైనబుద్ధిమోసం,బునఁ జెడితిం జెడితి రిష్య◆బూటక మేలా
ముని యఁట వెలచెలిపొం దఁట!! వినువారలు నగరె నట్టి◆వేడబ మనుచున్.

మ. అని లజ్జావనతాస్యుఁడై యెటు లొకో ◆ స్రస్తించె జొంజూట మం
చని యోజించి సుపర్వకోటులు తపో◆హానిఁ ఘటింపంగఁ జే
సిన మోపం బని యూర్చి కుంది మదిరా◆క్షీఁ సాధ్వసాకంపితాం
గను వీక్షించి తపోధనుండు మృదువా◆క్యస్ఫూర్తిఁ దా నిట్లనున్. ౧౧౬౨

కం. ఏలా వెఱచెద వోసుర,బాలా! స్మరజితుఁడ నైన◆బాలిశుఁడను ద్వ
ల్లీలారతిఁ జెడితిని ని, న్నేలా యన వలయు నింక ◆ నేగుము తరుణీ. ౧౧౬౩

తే. అనుచుఁ దెఱగంటివాల్గంటి◆ననిపి చనియె, దాను వలిగట్టుపొంతకుఁ◆బపము నేయఁ
గామముజయింపఁగా మదిఁ ◆ గార్య మూని, కౌశికీతీరమునఁ జల్పె◆గడుసుఁదపము.

విశ్వామిత్రుఁడు మహర్షి యగుట.

ఉ. ఉగ్ర పర్వతంబున మ◆హోవ్యమతత్పరుఁ డైన వేసముల్
మొగ్గముగా నిలింపతతి ◆ మోడ్పుఁగరంబుల బ్రహ్మ డాసి యా
సక్తముఁడఁట మహర్షి యనఁ ◆ జాలుతపం బొనరించె, రాఁ గదే
యుగ్రతపాటు చెండె భువ◆నోత్కరముల్ ముని శాంతుఁ జేయవే. ౧౧౬౬

తే. అనినఁ జనుదెంచి మునిఁ గాంచి◆యాదరించి, నాయనాయైతివిమహర్షి◆నాఁగవగపు
గొనక తన్వి వహింపక ◆ ననజభవుని, మోముఁ గని యూర ఫలికె నీ◆మునివసుంధ.

ఉ. నీవు మహర్షి వం చనుట ♦ నే నిపు డైతి జితేంద్రియుండ నాఁ,
గావు జితేంద్రియుండ విఁక ♦ గాధిజ! యత్నము సేయు దానికిఁ,
నావుఁడు జేతు లెత్తి యళ♦నంబుగ గాడువుఁ గ్రోలి ప్రాపు లే
కావలఁ గేనలం బచలుఁ♦డౌ చు మహోగ్మతనిష్ఠ సల్పుచున్ ౧౧౬౯

తే. మండు వేసంగిఁ బంచాగ్ని♦మధ్యమందు, నారబయటను వాన ల♦వ్వారి గురియఁ
బండుచలిలోన జడజల♦పూరమందు, నిలిచి రేయుంబవళ్లును♦నిష్ఠ సలిసె. ౧౧౭౦

తే. దానఁ డేసి జగంబులు ♦ తల్లడిల్లె, వాసవుఁడు దేనతలతోడ ♦ వనట గుడిచి
తమకు హితమును ముని కహితంబు నైన,పలుకు లిట్లని రంభతోఁ♦బలికె నపుడు.

రంభ విశ్వామిత్రునితపంబుఁ జెఱుపఁ బోవుట.

శా. రంభా! వంచితయోగిపుంగవనసమా♦రంభా! భవన్నైపుణీ
జంభం బిప్పుడు చూపఁగా నదను, వి♦శ్వామిత్రమానీంద్రు సం
రంభం బాఁపవె, దేనకార్య మిది వి♦స్రంభంబుగాఁ దీర్పు, నా
జంభారాతిని జూచి సిగ్గుపడి వా♦చాదైన్య మేపారఁగన్ ౧౧౭౯

చం. కరములు మోడ్చి యిట్టు లనుఁ ♦ గంజదళాక్షి సురేంద్ర! కౌశికుఁ
డరసకుఁ బోవ నెంచినను ♦ జల్లను గుండెలు చల్లజంపు నాఁ
కరమున కాటపట్టు, వణఁ♦కం దొణఁగెం దను వెల్ల, వాని వా
దురును నెఱుంగ వే, కొఱవి♦తోఁ దల గోఁకికొనంగ వచ్చునే? ౧౧౭౩

ఆ. దయఁ దలంప వయ్య ♦ దంభోళిసాధన, కరుణ చూడ వయ్య ♦ సరళహృదయ
యగుచు దీనవాణిఁ ♦ బ్రార్థింప గీర్వాణి, కాంతఁ జూచి దాన♦వాంతకుండు.

చం. వెఱచెద వేల రంభ! తగ♦వే శుభ మయ్యెడుఁ గాత నీకు, నీ
యెఱపు మఱింతగా మెఱయ ♦ నుజ్జ్వలపున్నెవు సార రమ్ము నీ
కుఱఁగట నుండువాఁడ, సుమ♦కోమల! మాకునితోఁ బికంబనై
బిఱుసుగఁ గూయఁగాఁ గలను, ♦ బ్రేయసి! యామని నిల్చుఁ గొమ్మలన్. ౧౧౭౫

కం. అనుచు వచించిన మేకొని, వనితయుఁ గైసేసికొని న♦వనవంబుగఁ ద
న్తునిఁ జేరఁ బోయి చిఱునగ, వ్వాసర మనోజ్ఞంపుఁ బాట♦యొక్కటిపాడెన్. ౧౧౭౬

చం. విన వినఁ జింపు సొంపు నొదఁ♦బించుచు మించెడి పంచమధ్వనిఁ
ముని విని కన్ను విచ్చి తన♦ముంగలఁ బాడెడిదేవకామినిఁ
గని మది సంశయించి శచి♦కాంతుని తంత్ర మటం చెఱింగి లో
గినుక జనింపఁ గన్నుఁగన♦కెంపు రహింపఁగఁ బల్కు రంభతోన్. ౧౧౭౭

విశ్వామిత్రుఁడు రంభను శిలగా శపించుట.

శా. ఓసీ! కామముఁ గ్రోధముఁ గెలువఁగా ♦ నుంకించుచో నౌనన్నే
దోసం బెంచక నాతపోగరిమముఁ ♦ దుశ్శీల! పోకార్పఁగా
వేసంబుఁ నహియించి వచ్చితివి, పృ♦థ్వీఁ రాయి వై వేలుపుం
దాసీ! పో పదివేలయేండ్లు పడియుం♦డఁ మీఁద ల గ్గయ్యెడిన్. ౧౧౭౮

కం. నాయిచ్చినయీశాప మ, మేయతపోబలయుతుండు ♦ మేధానిధి యా
త్యాయత తేజుఁడు విప్రుఁడు, పాయంగాఁ జేసి నిన్నుఁ ♦ బరిరక్షించున్. ౧౧౭౯

కం. అని తిట్టి త్రాల్మి లేమికి, ననమున నుడు కొండె;[1] వేల్పు♦మగువయునావెం
టనె శిల గ్గై పడె; దానిని, గని పఱిచిరి వాసవుండుఁ ♦ గందర్పుండున్. ౧౧౮౦

ఉ. అంతట మౌనినాథుఁడు ర♦సంతయుశాంతము లేమికిం గడు
న్జింతిలి యెంత లైన నిఁక ♦ నిశ్చయ మియ్యది కోప మూస నా
న్వాంతముసందు, వా తెఱచి ♦ పల్కునుఁ పల్కుఁ యుజ్జగింతు, నే
నంతకుఁ దీర కుండిన శ♦తాబ్దము లైనను నూర్పు మానెనన్. ౧౧౮౧

కం. చిక్కించెదఁ గాయంబును, స్రుక్కించెద నింద్రియముల ♦ శుద్ధంబుగ నే
మిక్కించెదఁ గామంబును, ద్రొక్కించెద మ్రొక్కినను నొక్క-♦తోవనయుండున్.

కం. కుడువను గుడుపును శ్వాసము, విడువను మఱి కోప మనెడి♦విషయంబు మదిన్
దడవను బాఱునిశ్చిన మ్ము, నడుదాఁక నటంచు సుస్థ♦నం బగుమతితోన్. ౧౧౮౩

విశ్వామిత్రుఁడు ఘోరతపంబు చేయుట.

కం. ధనదాశ విడిచి తూరుపు, చని పల్కుట యుడిగి వేయి♦సంవత్సరముల్
వినయతిఁ దప మొనరింపఁగఁ, బొనుపడి శుష్కించెఁ బూరి♦పుపుకయ పోలెన్.

తే. ఎడ నెడ ఘనాంతరాయంబు ♦ లెన్ని యేని
దాపరించినఁ గోపంబుఁ ♦ దాల్పఁ డయ్యె
నిట్లు నిశ్చితమతి యయి ♦ యెసక మెసఁగ
నిండువేయేండ్లు పెనుఁదప ♦ ముండె నితఁడు. ౧౧౮౫

ఉ. నిండిన వేయియేఁడులు ము♦నిప్రవరుండు భుజింపఁ బోసి శ
క్రుండు ద్విజాతిరూపమునఁ ♦ గోరిఁ చదివ్నముఁ, బెట్టవే యిఁకా
ర్తుండ ముసీంద్ర! యన్న, మని ♦ తోరపుభక్తి నొసంగెఁ గాని లో
నొండు దలంపఁ డాగ్రహము ♦ నొండఁడు సర్వము నిచ్చె మూని యె. ౧౧౮౬

తే. నిట్టు పాసెంబుగా నేల ♦ నిలిచి యూరు, పార్శికయ వెండి వేయేఁడు♦లధికతపముఁ
జేయ జనియించె నాతని♦శిరమునుండి, ఘోరధూమంబు లోకంబు♦గోడుగుడుప.

---

[1] కామమునకుఁ గోపము దొట్టి రుము.

సీ. సుకలు గంధర్వ ల♦నుకులుఁ బన్నగులును, వ్యాకుల మందుచు ♦ నజునిఁ గాన
నరిగి యి ట్లనిరి యో♦సురనాథ జగముల, గాధిజువలనను ♦ గావవయ్య
యెన్ని యో యుక్తులు ♦ పన్నితిమే కాని, కామియు, గోపియుఁ ♦ గాఁడు దేవ
యాతనిహృదయ మ♦శ్యంతనిర్గలనశేఁ, బుటము దీరినపైఁడి ♦ పోలె నున్న

తే. వనఘు యాలంబు చేయుట ♦ చనదు వాఁడు, నిఖిలజగమును దపమున ♦ నిర్దహింప
కుండ మును వానియిష్టంబు ♦ నిండఁ జేయ, వయ్యలోకంబు హోవళి♦నావురనియె.

కం. దిక్కులు వ్యాకులితము లై, పొక్కెడి జలనిధులు గ్రాఁగి ♦ పొంగెడి నగముల్
స్రుక్కెడిఁ బుడమి వడంకెడి, మిక్కిలి పెనుగాలి జగము ♦ మిడికెడి దేవా. ౧౧౫౯

కం. నాస్తికుల యట్లు జనము లు, పా స్తిని మానిరి దినేశు♦ప్రభ చెడె జగముల్
క్షీణం గనె గాధేయుఁడు, వ స్తుండి తపంబు నేయుఁ♦బట్టి విధాతా. ౧౧౬౦

కం. శాలాగ్ని వోలె లోకము, వాలాయము గాల్పఁ గడఁగె ♦ వాసవుపద మేఁ
లీలాగతి నోసఁగి జగం, బేలుము తద్వాంఛితంబు ♦ ని మ్మెది యేనిన్. ౧౧౬౧

చం. అనినఁ బితామహుండు విబు♦ధావళిఁ గూడి మునీంద్రుఁ గౌశికుఁ
గని యిఁక లెమ్ము బ్రాహ్మణతఁ ♦ గంటివి, వెండి చిరాయు విచ్చితిఁ,
ఘనతరభద్రముల్ గలుగు ♦ గాధిజ! పొమ్ము యథానుఖంబుగా,
ననవుడు బ్రహ్మఁ జూచి యను♦రావళి మ్రొక్కి వచించె నీగతిన్. ౧౧౬౨

బ్రహ్మ విశ్వామిత్రునకు బ్రహ్మర్షిత్వ మిచ్చుట.

సీ. దేవ బ్రాహ్మణ్యంబు♦దీర్ఘాయువును నాకు, నమిత నోంకార ♦ మాగమములు
మతి వషట్కారంబు ♦ మానుగా వరియించుఁ, గాత నన్నిం కొండు ♦ గలదు దేవ
ఋత్విజేవదులు ♦ సద్బ్రహ్మవేదుల, మొదటివాఁడు వసిష్ఠ♦మునిన చేఁన్యఁ
డాతండు న న్నిట్టు ♦ లంగీకరింపఁగ, వలయు నియ్యది నాదు♦వాంఛితంబు

తే. దీని ఘటియించి చన రయ్య ♦ దేవనరులు, నాఁగ వేల్పులు వేఁడ న♦నఘుతపస్వి
గాధిజనితోడ నెయ్యంబు ♦ గలిగి నీవు, బ్రహ్మబుషి వైతి వనియెను ♦ రామచంద్ర.

తే. నీవు బ్రహ్మర్షి వైతివి ♦ నిశ్చయముగ, బ్రాహ్మణార్హక్రియాకలా♦పంబు లెల్ల
నిన్నుఁ బొందె న టం చేఁగ ♦ నిర్దనాళి, స్నేహపడియె నితండు వ♦సిష్ఠుతోడ.

కం. ఈవిధమున బ్రాహ్మణ్యం, బీవిధితుల్యుండు పొంది ♦ యిచ్ఛాగతిమై
భూవలయంబునఁ గ్రుమ్మరు, నీవిశ్వామిత్రు నేమి ♦ యెంచితి రామా! ౧౧౬౫

కం. మునితల్లజుఁ డాకారం, బును బూనినతపము వీర్య♦మునకుఁ దావుఁ
జననుతిధర్మాసక్తుఁడు, వినితే శ్రీరామ! మాని♦నృత్తాంతంబున్. ౧౧౬౬

సీ. అని చెప్పి గౌతను♦తనయుఁ డూరక యున్న, జనకుండు రామల♦క్ష్మణులతోడ
నాతనివాక్యముల్ ♦ ప్రీతి నాకర్ణించి, కరములు ముకుళించి ♦ గాధితనయు

మోముఁ గనుంగొని ♦ భూమీశపుత్రులఁ,తో నీవు వచ్చుట ♦ దుర్లభదూర
ధన్యుండ నైతిని ♦ మాన్యుండ నైతిని, నిర్మలాత్మ!
తే. పాననుఁడ నైతి నీదుత♦పోవిశేష,మును వింటి మసంఖ్యాక♦ములు గుణంబు
లప్రమేయంబు తపమును ♦ నప్రమేయ,మైన బలమును వినవిన♦నరిది తృప్తి.
ఉ. వేఁడి వెలుంగు వేలు పదె ♦ వ్రేలెడిఁ బశ్చిమశైలవాటిపై,
వేఁడెవఁ గర్మకాల మిఁక ♦ వీఁడ్కొనుఁ దే దయ యుంచి, వేకునఁ
బోఁడిమిఁ జూడఁగాఁ దగును, ♦ బోయెద నేటి కటంచుఁ బల్కి యా
జేఁడు ప్రదక్షిణించె ముని♦జేసి గురూత్తమబంధుయుక్తుఁ డై. ౧౧౯౮
కం. రాముండు లక్ష్మణుఁడును మ,హామౌనిచయంబుఁ గొల్వ ♦ నాగాధిజుఁడున్
సామోదుం డయి స్వాశ్రయ,భూమిం జేరంగఁ జనియె ♦ బుధవినుతుం డై. ౧౧౯౯
ఉ. ఆమఱు నాఁడు వేకువఁ[1] గృ♦తాహ్నికుఁ డై జనకావనీశుఁడున్
రాముని తోడఁ గూడుకొని♦రా మునిఁ బ్రీతిఁ గని వారలం
బ్రేముడి గౌరవించుచు స♦మీహిత మెయ్యగి నాచరింతు నే
నో మునిచంద్రమా! యన నృ♦పోత్తముఁ జూచి యచించె మౌనియున్. ౧౨౦౦

విశ్వామిత్రుఁడు జనకునితో రాములక్ష్మణులకు శివధనుర్వింటిం జూపు మని చెప్పుట.

కం. వీరలు దశరథపృథులకు,మారులు దివనాథసంశ♦సుండనులు మహా
వీరులు జగత్ప్రసిద్ధులు, కోరిరి నీధనువుఁ జూడఁ ♦ గుతలయనాథా. ౧౨౦౧
కం. ధనువును గాన్పింపును యది, గనుఁగొని కృతకాము లగుచుఁ ♦ గాకుత్థ్సమణుల్
చనువారు యథేష్టంబుగ,నన జనకుం డిట్టు లనియె ♦ నమ్మునితోడన్. ౧౨౦౨
సీ. వినవయ్య మునినాథ ♦ వినిపించెదను నీకు, నీవి ల్లిచట నుండు♦హేతువులను
దేవరాతుం డన ♦ దివ్యప్రభావుండు, నిమికి నాఁతనివాఁడు ♦ నిర్మలుండు
దేవత లతనికి ♦ దీని నిల్లడ యిచ్చి, పోయిరి దివికిని ♦ బూజ్యచరిత
నడుఁ ద్రుంచరధ్వంస♦తత్పరుం డయి మున్ను, రుద్రుండు త్రిదశులు ♦ రోషముసను
తే. గాంచి భాగార్థులార భా♦గంబు నాకు, నేల కల్పింప రిప్పుడ ♦ యిదిగొ నొక్క
పెట్ట మిశిరముల బలి♦పెట్టువాఁడ, నేల కీవింట నన సుర♦నికర మపుడు. ౧౨౦౩
ఉ. విన్నఁదనంబు దోఁపఁ దను ♦ వేఁడ ఱొమించి ధనుస్సు నిచ్చె నా
పన్నగభూషణుండును సు♦పర్వులకుఁ, మతి వారు చీసినిఁ
గ్రన్నన నాకుఁ బూర్వ్యఁ డగు♦రాజున కిచ్చిరి, నాఁటఁ గోలె దా
నున్నది మద్గృహంబున ♦ గోష్ఠము నిత్యసమర్చితంబు నై.

[1]౧౨౬-వ నాఁటి మొదలు.

క౦.జేన్నంబు సేయుతలఁపున, దున్నింపఁగ భూమి నొండుఁ ♦ దోఁకెంచెఁ జుమీ
పిన్నది యొకర్తు; నే నా,చిన్నారి నెలంత కిడితి ♦ సీతాహ్వయమున్. ౧౨౦౫

ఉ. మాన్యచరిత్ర! పూత మగు♦మాడ్కి జనించెను గాని లోకసా
మాన్యగతిన్ జనింపద చు♦మా, యటు గావుటఁ బెంచి కూఁతుఁగాఁ
గన్యను వీర్యశుల్క యని ♦ గాధిజ! పెండిలి సేయ కున్న రా
జన్యులు వచ్చి వేఁడిరి యొ♦సంగవె మా కని, నేను వారితోన్ ౧౨౦౬

సీ. ఈవిల్లు మోపెట్టు ♦ నెవ్వఁడు వానికి, నాకూఁతు నిచ్చెద ♦ లోక మెఱుఁగ
వీర్యశుల్క నొసంగ ♦ బెండుమానిసి కన, విల్లుచూడఁగ వచ్చి ♦ రెల్లవారు
గొనయంబు గనయంబుఁ[1] ♦ గూర్చ లేమి యటుండ, నెత్తఁ జాలరి వార♦లుత్తబిరుదు
లామూఁకమగఁటిమిఁ ♦ యల్ప మౌటఁగి నేఁ, గన్య నీయ నటన్న ♦ మన్యువునను

తే. జుట్టు ముట్టిరి మిథిలను ♦ బెట్టిభముగ, నట్టు చేసిన నే లక్ష్య♦పెట్ట నైతి
దిట్టతనమున వా రెల్ల ♦ రట్టు మీఱి, గట్టిమొనలుగఁ దీరిరి ♦ తుట్టతుదకు. ౧౨౦౭

సీ. ఏఁడాది వారు న ♦ న్నేఁచిన రణమున, సర్వసాధనములు ♦ సన్నగిల్లె
నెంతయు వగచి య♦హీనతప్తుఁడనఁ, దృప్తి నొందించితి ♦ దేవతలను
సంతసంబున వారు ♦ చతురంగబలముల, నీయఁ జెప్పగించితి ♦ నెల్లవీర
మాని[2]శాత్రవులను ♦ మహితరణంబున, నూడఁబొడిరి[3] వార ♦ లోర్వలేక

తే. యాధనూరత్న మియ్యది ♦ యనఘశీల, కానిపించెద రామల♦క్ష్మణుల కివుడు
విల్లు మోపెట్ట శ్రీరామ♦విభుఁ డయోని,జాత సీతను బ్రీతి నొ♦సంగువాఁడ.

క౦.జనకుని వచనంబుల ముని, విని చూపుము వింటి ననిన ♦ విభుఁడు సచివుల
గని కొని తెండీ చాపం, బనవుడు వా రెల్లఁ బురికి ♦ నరిగి ద్రుతగతిన్. ౧౨౦౯

ఉ. ఆయతభీమదేహులు మ♦హాబలు లొక్కట నైదువేలు దా
రాయసపేటితోడ మ♦హాధనువుం గొనివచ్చి నిల్చి దే
వాయిత తేజఁ డైనజన♦వర్యుని మైథిలుఁ జూచి దేవ ను
శ్రీయుత మాశరాసనఁ♦బిష్ఠముఁ దెచ్చితి మయ్య చూడుమా. ౧౨౧౦

జనకుఁడు రామలక్ష్మణులకు శివువింటిని జూపుట.

సీ. అని మంత్రు లాడిన ♦ జనకుఁడు గని లేచి, మోడ్పఁగేలను రాచ♦మునిని రామ
సౌమిత్రులను జూచి ♦ యోమునిచంద్రమా, యిది యయ్య జనకావ♦నీంద్రు లెల్లఁ
బూజించుచాపంబు ♦ రాజు లెంతటిమహా,బలనంతు లయ్యును ♦ భగ్నపడిరి
యెక్కు పెట్టఁగ లేక ♦ నిక్కు లెల్లను బాసి, మాననవాలుర ♦ మాట యేల

తే. సురలు నసురులు యక్షకి♦న్నరులు నైన, నెత్తఁజాలరు యెక్కిడు ♦ కేల చెప్పఁ
జూపఁగ నభీష్ట మేనియుఁ ♦ జూప నయ్య, చాపరత్నంబు రామా♦క్ష్మణుల కనిన

---

[1] గనయము=వింటికొప్ప. [2] మానిత=తిన్నఁదాను వీరుఁడనితలంచువాఁడు. [3] ఱొడఁబొడిరి=పరువెత్తిరి.

కం వినిి జనకునివాక్యము లా,మునివర్యుం డతిశయించు♦మోదంబున రా
మునిఁ జూచి వత్స రాఘవ, కనుమీ కోదండ మనినఁ ♦ గాకుత్థ్సుండున్ ౧౨౧

కం మునివాక్యచోదితుం డయి, ధను వుండెడిమండపంబు ♦ దాయం జని మూఁ
తను దెఱచి చూచి యిట్లను, మునివర స్పృశియించి కంటి ♦ ముదలయ యేనిన్

కం ల్రిక్కక వెలుపలఁ దీసెద, నెక్కిడియెవ నన్ను నట్టు♦లే కానిమ్మా
స్రక్కున నని జనకుండును, మక్కువ గాధిజుఁడు పల్క ♦ మహిపసుతుండున్

శ్రీరాముఁడు హరువిల్లు విఱుచుట.

కం.ఉఱుక యనలీలఁ జూపం, బఱచేతను దిగిచి, చూడ ♦ నవనీశులు, క్ర
చ్చఱఁ దెగ[1]నిండఁగఁ దీసిన,బిఱు సే ఘని చెప్ప విల్లు ♦ ఫెళ్లున విఱిగెన్ ౧౨౧౫

కం నిర్ఘాతనాద మగుచు ధ,నుర్ఘటితమహాస్వనం బ♦నూనం బగుడున్
దీర్ఘముగ వణఁకె ధరణి స,నిర్ఘోషంబుగను గిరులు ♦ నెఱెపాఱుగఱిన్. ౧౨౧౬

ఉ. రాముఁడు లక్ష్మణుండు ముని♦రాజు నృపాలుఁడుఁ దక్క నెల్లరుఁ
భూమి విసంజ్ఞు లై పడిరి ♦ బొమ్మర వోవునటంబుతోడ, నా
భూమిధవుండు సభ్యతతి ♦ పోఁడిగఁ గ్రాలుడు లబ్ధసంజ్ఞ మై
యా మునితల్లజుం గనుచు ♦ నస్తవరుం డయి కేలు మోడ్చుచున్ ౧౨౧౭

శా.కంటిం గంటి మునీంద్ర! రాఘవునమో♦ఘం బైనదోర్శక్తిఁ, దా
గెంకెఁ వింటి, మహాద్భుతంబును విశ♦క్కింపఁగ దుస్సాధ మే
వెంటం జూడ నచింత్య మియ్యది చుమీ ♦ వే యేల మానీతచే
గంటిఁ ధన్యత రామచంద్రు విభుఁగాఁ ♦ గన్గొంట వాల్గంటియున్. ౧౨౧౮

కం.రాముని దశరథతనయుని, నాముద్దుఁగుమారి సీత ♦ నాఘనిఁగ జన
స్తోమం బెఱుఁగఁగఁ బడసి త,పోమహితా! జనకవంశ♦మున కిడుఁ గీర్తిన్. ౧౨౧౯

జనకుఁడు దశరథునొద్దకు దూతలఁ బంపుట.

ఉ. నానుత వీర్యశుల్క యను♦నావచనంబు ఫలించె, నిచ్చెఁ జా
వాసిగ జీవితంబునకు ♦ వర్తిలి మిన్నగఁ బ్రేమపాత్ర యీ
భూసుత రామచంద్రునకు ♦ భూరిగుణాబ్ధికి; నీయనుజ్ఞ మై
గోసల కేగువార లిదె ♦ కోవిదవర్య! మదీయమంత్రులున్.[2] ౧౨౨౦

ఉ. చాలఁగ మీసుతుల్ కుశిక♦సంభవరక్షితు లౌచు వచ్చి మా
ప్రోలికి రాముఁ డుగ్రధను♦వుక్ సభవారలు చూడఁ ద్రుంచుట
న్లీలగ వీర్యశుల్క సుత ♦ నీయుతనూజున కిచ్చువాఁడు నై
పాలితలోక మమ్మిటకుఁ ♦ బంచెను మైథిలుఁ డంచు వెండియున్ ౧౨౨౧

---

[1] తెగ = అల్లెత్రాడు. [2] ఇది ౧౫-వ నాఁటి వృత్తాంతము.

కం. మీ రఘుదేరఁగ వేఁడెడు, మారా జని యందు రినన ♦ మౌని సరియనఁ
ధీరుఁడు మంత్రులఁ బుచ్చె య,ధారీతి వచింప దశర♦థక్ష్మాపతికిన్. ౧౭౬౭
కం. రాజప్రేషితదూతలు, వాజులు రోజంగఁ బసువు♦పాఱుచు రాత్రుల్
వే జరపి మూఁడు ద్రోసిన, యూజపు♦ముఁ గనుచు నాలు♦గవదినసమునన్[1]
ఉ. ద్వారముఁ గాచి యున్నభట♦సర్యులఁ గాంచి యెఱుంగఁ జెప్పఁడీ
ధారిణినేతకుఁ జనక♦ధాత్రిపుమాతల మంచు వాకొనఁ
వారలు చెప్పి వచ్చి జన♦పాలుఁడు రమ్మనినాఁడు వేగమే
చారయ యన్న లోఁ జని భ♦రాసరు నృద్ధు సురాభు నాజినిన్ ౧౭౭౮
చం కని భయ మేది కోఁగొగిచి ♦ కన్యనృదూక్తుల రాజశేఖరా!
జనకుఁ డెఱుంగఁ గోరెడి స♦పర్వపురోహితమంత్రివహ్ని వై
తన రెడినీదుసేవమును ♦ చద్దయు నింకొక వార్త గాధినం
దనుమెయికోలు గాంచి వసు♦ధాల ముగాగతి మన్వి చేసెడిన్. ౧౭౭౯
సీ. వినవయ్య నాసుత ♦ వీర్యశుల్క యటంచుఁ, బ్రతిన చేసితి మున్ను ♦ పార్థివేంద్ర
రాజు లెందఱో వచ్చి ♦ రాజానన నరింప, బెండుమానుసు లయి ♦ పెంపు సెడిరి
గాఁడె యస్మచ్ఛమై ♦ గాధేయుతో వచ్చి, సీసుతుల్ గెలిచిరి ♦ నీరజాక్షి
నినసభమునఁ గన ♦ నెల్లను రాముండు, వింటిని రెండుగా ♦ విఱిచి వైచెఁ
తే. గాన నస్మద్భాగ్యనకు నా♦కన్య సీత, నొసఁగి వీర్యశుల్క యని నెఱి♦యుక్తి దీర్ప
గోరుచున్నాఁడ నాకోర్కి ♦ దీఁ మీరు, సెల వొసంగఁగ నేయట్ల♦చేయు మనుచు
చం కొడుకులఁ జూడవచ్చు, నృప♦కుంజరు సంతస మందవచ్చు, నా
యడిగినకోర్కి దీర్పు నను ♦ వౌ,నటు గాన బురోహితాగ్రితో
నడి హితపాళితో సచిన♦వర్గముతోఁ గొలుచంగ జేవెరు
ట్టడయక యేగు డెమ్ము,సుతు♦లం గనుఁగొమ్ము ప్రియంబు మీఱఁగన్. ౧౭౭౭
తే. అనుచు వచియించి సందేశ♦హరులు రాజ,గౌరవముళంకచే నిల్ప ♦ త్కౌధివుండు
వామచేతనసిష్టాది♦వరసచివుల, మోముఁ గని పల్క నిర్భరా♦మోదయుక్తి.
సీ. గాధిజగుప్తుఁడై ♦ కౌసల్యానయుండు, సౌమిత్రితోఁ గూడి ♦ జనకపురిని
నున్న వాఁ డటం, రాముఁ డుగ్రశోణి జూచి, జనకుండు సుత నీయ ♦ సమ్మతించె
నఁట, జనకునిపృ ♦ మని మీకు మెచ్చేనఁ, దరులుద మచటికిఁ ♦ దడ వీఁ కేల
యనుము మంతురు లెల్ల ♦ రిగు నగు నిది యన, సంతుష్టచిత్తుఁ డై ♦ జనవిభుండు
తే. చేయ నగు జోవయసంబు[2] ♦ సిద్ధమునుఁగు,మంత్రులకుఁ జెప్పి జనకుని ♦ మంత్రులకును
హితము దీపింపఁగా భవా♦నుతు లొసంగ, నిశను జరపిరి వా రంద ♦ నిస్తులముగ.

---

[1] ౧౭-వ దినము. [2] ౧౯-వ దినము.

సీ. రేపాడి[1] సభదీరి ♦ భూపతి చుట్టముల్, మానులు గొలుచు సు♦మంత్రుఁ జూచి
యిప్పుడ ధనములు ♦ కుప్పలుగాఁ గొని, ధనపతు ల్మందుగాఁ ♦ దరుల వలయుఁ
జతురంగబలముల ♦ ద్రుతగతి వెడలింపు, మాజ్ఞతోడనె కూర్పు ♦ మందలంబు
వామదేవుండు పి♦తామహుఁడుతుఁడును, జాబాలికాశ్యపుల్ ♦ నాప్తుఁడుతఁడి

తే. నాయువు మృకండుసుతుఁడు కా♦శ్యాయనుండు
చనఁగవలె మున్ను; నా కొక♦స్యందనంబుఁ
బన్నుమీ దూత లాత్రము♦పఱుచు చున్న
వారు కాలంబు మీఱిన ♦ వలను గాదు. ౧౨౩౦

కం. అనవుడు సుమంత్రుఁడును ద,ద్దినపతియూదేశమునను ♦ సర్వబలంబుల్
బనిచి ఋషివర్యులకు స్వం,దనములు కల్పించి తెలిపె ♦ దశరథపతికిన్. ౧౨౩౧

ఉ. రాజవరుండు మంత్రిముని♦రాజసమూహము గొల్వ వాహినీ
రాజులు వెంట నంటఁ గడు♦రాజిలువేడ్కఁ బంచమాహ్నమున్[2]
దోజ విదేహముం గన మ♦హోత్సుకతఁ జనకుండు నచ్చి తాఁ
బూజ లొనర్చె నామునిలి♦భూపతికిఁ భృశహృష్టచిత్తుఁ డై. ౧౨౩౨

జనకుఁడు దశరథుతోఁ గుశలప్రశ్న సేయుట.

తే. స్వాగతము నీకు నోనరి♦పాలచంద్ర, వచ్చితివి నాదుభాగ్యంబు ♦ పండుకతన
నాత్మభవశౌర్యసంజాత ♦ మైనప్రీతి, ననుభవింపుము మన సారి ♦ నర్కతేజ.

సీ. నాయదృష్టంబున ♦ నరనాథచంద్రమా, నినుఁ గాంచుపుణ్యంబు ♦ నేఁడు గలిగె
నాభాగ్యమునను మ♦హాభాగ దివ్విజయుక్తు,ఘను వసిష్ఠమునీంద్రుఁ ♦ గనఁగఁగలిగె
నానుకృతంబున ♦ నలినలిగాఁ బోయెఁ, బ్రత్యూహనిచయంబు ♦ పార్థివేంద్ర
నాపుణ్యముసఁ జేసి ♦ నళినాప్తవంశమ, హత్తులతో వియ్య ♦ మందఁ గంటిఁ

తే. బరమశౌర్యాఢ్యులైనమీ♦బాంధవమున,నస్తదన్వయ మతిపూజ్య♦మయ్యె నివుడు
నిండె నాకోర్కు లెల్లను ♦ నీదుకృపను, నరసగుణనాంద్ర దశరథ♦క్షితకలేంద్ర.

తే. రేపు వటువాత[3]నోధరి♦త్రీమహేంద్ర, వేల్లికడిపలఁ జలుపు మీ ♦ విధిహితముగఁ
బరమఋషిసమ్మతంబుగఁ ♦ బరిణయంబు, ననిన జనకునితోఁ ననుఁ ♦ నాజి యెలమి.

కం. ఇచ్చెడివారలనళే మగుఁ, బుచ్చుకొనుట యనుచు వింటిఁ ♦ బూర్వము ఱేఁడా
యెచ్చందమున నచించిన, నచ్చందమునం జరింతు ♦ ననృతఁడ నొక్కొ. ౧౨౩౪

కం కీర్తి ధర్మముఁ గూర్చెడి, జ్యారమఁబనినుడికి ♦ నాతఁ డచ్చెరువుగొనెఁ
జేరినమునినంఘాతం, బారఁగ సుఖకీర్తిఁ గడపె ♦ నారే ప్రీతిన్. ౧౨౩౫

కం. తనయులఁ గని రఘుభూపతి,మనుమఁడు సుఖగోష్ఠి నుండె ♦ మఱి జనకుండుఁ
గొన ముట్టఁ దీర్చి జన్నము, గొనబుగఁ గావించెఁ బెండ్లి♦కూఁతుల సుతలన్.

---

[1] రేపాడి = ఉదయము [2] ఆఁ-వ దినము. [3] ఆఱ-వ దినము.

సీ. వఱువాతఁ గృతకర్మ♦నగ్గుఁ డై జనకుఁ డ,నఘుఁ బురోహితు శతా♦నందుఁ జూచి
నాపిన్నతమ్ముండు ♦ నయధర్మశీలుండు, ఘనపుప్పకాభసాం♦కాశ్యపురిని
నిక్షుమతీతలం ♦ బింపారఁ గ్రోలు చు,న్నాఁడు కుశధ్వజ♦నామకుండు
వానిఁజూడఁగనాకు♦వాంఛయయ్యెడునాదు, క్రతువుఁ గాచెనటంచుఁ♦గలదునాకు
తే. నాతఁ డీవేడ్క నాతోడ♦ననుభవింప, నలయు ననియూహయయ్యెడు♦వలయుఁబనుప
వార్తికావళి నతనికి ♦ నైళ యని, పుచ్చెఁ గొందఱి జంఘాల♦పుంగవులను.

ఆ. విభునిశాసనమున ♦ వేగవంతంబు లౌ, సైంధనముల నెక్కి ♦ జాగు లేక
జిష్ణునాజ్ఞచేత ♦ విష్ణునిఁ గొనిచచ్చు,వారు వోలె నరిగి ♦ వార్తఁ దెలుప. ౧౨౯౦

తే. అన్న రన్నన్న యీమాట ♦ విన్న యంతఁ
గ్రన్న నరుదెంచి మోదంబు ♦ మిన్ను ముట్ట
నన్నకుఁ బురోధకును మ్రొక్కి ♦ చెన్నుమీఱు
చున్నయొకయాసనంబున ♦ నుండె; నిట్లు ౧౨౯౧

ఉ. భ్రాత లలంకరించి రుచి♦రం బగునాసనపాళులం గడుం
బ్రీతి నుదాము మంత్రివరుఁ ♦ బిల్చి వచించిరి మంత్రిసత్తమా!
చేతము పల్లవింపఁ జని ♦ చెచ్చెరఁ దోడ్కొనిరమ్ము యీజి ధా
త్రీతలనాథు ధీనచివ♦బృందముతో నిజపుత్రపంక్తితోన్. ౧౨౯౨

కం. అనుడు నుదాముఁడు దశరథ,జనపతిశిబిరంబుఁ జొచ్చి ♦ క్ష్మాపతిఁ గని నం
దన మొనరించి శిరమ్మున, జనకుఁడు మిముఁ జూడఁ గోరె ♦ సపురోహితుఁ డై.

సీ. నావుడు దశరథ♦భూవల్లభుఁడు ఋషి,నర్గంబు నిజబంధు♦వర్గ మమరఁ
జని జనకావనీం♦ద్రునిఁ జూచి యిట్లనుఁ, దెలియుదు విక్ష్వాకు♦కులము వేల్ప
యీవసిష్ఠుం డని ♦ యీవరశీలుండె, వక్తయు సకలార్థ♦శక్తుఁ డనఘు
గాధిజుం డాదిగా ♦ మేధావులీయున్న,మును లెల్ల ననుమతిం♦చిన మదీయ
తే. వంశవిధ మీమహర్షి ని♦స్సంశయముగఁ, దెలుపఁగలవాఁ డటం చని♦పలుక కున్న
హితపురోహితమంత్రిస♦మేతు మిథిల,నాథుఁగనుఁగొని యమ్మునీ♦నాథుఁ డనియె.

వసిష్ఠుడు జనకునితో సూర్యవంశక్రమంబుఁ దెలుపుట.

సీ. అవ్యక్తజుఁడు నిత్యుఁ ♦ డవ్యయుం డగుబ్రహ్మ, గనె మరీచి నతండు ♦ కశ్యపమునిఁ
గనియెఁ గశ్యపుఁడకుఁ ♦ గలిగె వివస్వంతుఁ, డన నాతనికిఁ బుట్టె ♦ మనువు వాని
తనయుఁ డిక్ష్వాకుఁ డా♦తనిరాజధాని య,యోధ్యాపురం బయ్యె ♦ నొప్పుమీఱి
నిక్ష్వాకుతనయుఁ డై ♦ యెసఁగెఁ గుక్షి వికుక్షి, నిమి కాతనికిని వి♦కుక్షిసుతుఁడు
తే. బాణుఁ డనరణ్యుఁ[1] డాతని♦పట్టి యయ్యె
నతనిపుత్రుఁడు పృథుఁడు త♦దాత్మజుండు

[1] రావణుని శపించిన రాజయోగి యితఁడే.

సుమి త్రిశంకుఁడు నాతని♦సుతుఁడు ధుంధు
మారుఁ డన నొప్పెఁ గడు నన♦మానబలుఁడు. ౧-౭౪౫

సీ. యువనాశ్వుఁ డనునామ♦మొప్పు నాతనికిఁ బ, త్తనయుండుమాంధాతృ♦జనవిభుండు
మాంధాతృసుతుఁడు శ్రీ♦మంతుఁ డైనసుసంధి, యతనికి ధ్రువసంధి ♦ యనఁ బ్రసేన
జిత్తు నాఁ దనయులు ♦ చెలఁగిరి ధ్రువసంధి, తనయుండు భరతుండు ♦ ధర్మరతుఁడు
భరతునిపుత్రుఁ డై ♦పరఁగెను నసితాఖ్యుఁ, డతఁడు శత్రువులు సై♦హయులుఁ దాల

తే. జంఘుశశిబిందువులు దాఁక♦సంగరమున,నోడివనములఁబడిమంత్రి♦యుక్తుఁడగుచుఁ
బాతి వలిగట్టునను భృగు♦ప్రస్రవణము,నందు వసియించె మితబలుఁ♦డనుచువింటి.

కం. ఆపన్నసత్త్వ[1] లిరువురు, భూపాలక యతనిసతులు ♦ పొలఁతుక యొక్క-
ర్తేపగిదినొ సవతాలికి, నాపడ నిడె భక్ష్య మొండు ♦ సగరము[2]గాఁగన్. ౧౪౭౭

ఉ. అందుల కేగుదేరఁ జ్యవ♦నాఖ్యుఁడు భార్గవుఁ డొక్క-నాఁడు కా
ళింది మునీంద్రు డాయుచు ల♦లిం బ్రణ మిల్లె సుతుండు గర్భ నా
యందు ననుగ్రహింపు మని ♦ యూన్నఁ దలంచుచు నామె జూచి యో
సుందరి! పుత్రుఁ గాంచెదవు ♦ శోకము మానుము శూరవర్యునిన్. ౧౪౭౮

కం. గరసహితుం డయి పుట్టుట, సరసిజముఖ వాఁడు పరఁగు ♦ సగరుం డనఁగా
వరబలుఁ డై యసఁగ ననం,తరమునఁ గాళింది గాంచెఁ ♦ దనయుఁ సగరున్.

సీ. అనఘు! యాతనిపుత్రుఁ♦డసమంజుఁ డతనికి, నంశుమంతుఁడు పుట్టెఁ♦నతనితనయుఁ
డయ్యె దిలీపుఁడు ♦ నాతసనుతుఁడు భ,గీరథుఁ డయ్యె భ♦గీరథునకుఁ
గలిగెఁ గకుత్థ్సుండు ♦ త్కౌపాల యతనికి, రఘువు నుతుం డయ్యె ♦ రఘువుకొడుకు
భువిఁ బ్రసిద్ధుం డయ్యెఁ ♦ బురుషాదకుం డనఁ, గల్మాషపాదాఖ్య ♦ గల దతనికి

తే. నతనిసుతుఁ డయ్యె శంఖణుం♦డతనికొడుకు, పరఁగెను సుదర్శనుండు నా♦పార్థివునకు
నగ్నివర్ణుండు గలిగె నా♦యగ్నివర్ణు,సుతుఁడు శీఘ్రగుఁ డాతని♦సుతుఁడు మరువు.

సీ. అతఁడు ప్రశుశ్రుకు ♦ నతఁ డంబరీషుని, నతఁడు నహుషుఁ గనె ♦ నతనిసుతుఁడు
యయాతి నా ♦ నహుషతీనాథుండు, నతనికి నాభాగుఁ ♦ డాత్మజుండు
నాభాగసుతుఁ డయ్యె ♦ సవ్యయశోధనుం, డతనిసుహోత్రకుఁ ♦ డజనపాలుఁ
డజునకు జనియించె ♦ నాజిమద్ధ్యగుండు, దశరథుం డనుమహా♦ధన్యుఁ డల్ల

తే. ఘునకుఁ గుశయించి రయ్య యీ♦యనఘు తేజ, లైనశ్రీరామలక్ష్మణు ♦ లార్యచరిత
యాదినంశవిశుద్ధులు ♦ నసమధర్మ,సుతులు వీరులు సత్త్వైక♦రతులు వీరు. ౧౪౭౧

కం. రాముసకును సౌమిత్రికి, భూమిప! నీసుతలఁ దుల్య♦పూజితగుణులన్
బ్రేమమున నీయ వేఁడెద, నామనవిని దీర్ప నయ్య ♦ నరనాథ యసన్. ౧-౭౪-౭

---

[1]ఆపన్నసత్త్వులు = గర్భిణులు. [2]సగరము = విషముతోఁగూడినది.

జనకుఁడు వసిష్ఠునకు నిజవంశక్రమంబుఁ జెప్పుట.

సీ. జనకుఁ డిట్లనియె నో♦సంయమి! మావంశ,విధ మెల్ల వినవయ్య ♦ విస్తరింతుఁ[1]
గన్నియ దానంబుఁ ♦ గావించునాతఁడు, సత్కులీనుం డయి ♦ జరగె నేని
వక్తవ్య మతనికి ♦ వంశవిధం బెల్ల, నిమి యొప్పు సద్ధర్మ♦నిరతుఁ డగుచు
నతనిపుత్త్రుఁడు మిథి ♦ యస్మహాత్మునిచేత, మిథిలాపురంబు నీ♦ర్మింపఁబడియెఁ

తే. బ్రథమజనకుఁ డతఁడ యుదా♦వసువుఁ గనియెఁ
దనయుఁ డతనికి నందివ♦ర్ధనుఁడు గలిగె
నాతనకుఁ సుకేతుఁ డా♦ఖ్యోధపునకు
దేవరాతుఁడు జనియించె ♦ దేవనిభుఁడు. ౧౨౫౩

సీ. ఆయన.కుదయించె ♦ నయ్య బృహద్రథుం, డతఁడు మహావీరు ♦ నను మహావీరుని♦ మూర్ధజుండు సుధృతి, సుధృతియు నికుపను♦ మారుఁ డైన
ధృష్టకేతువుఁ గనె ♦ ధృష్టకేతువునకు, హర్యశ్వుఁ డుదయించె ♦ నమితబలుఁడు
హర్యశ్వునకు మరు ♦ వావిగ్భవించెను, ధీరుఁడు మరువు ప్ర♦తీంధకునిని

తే. గనియెఁ గీర్తిరథాఖ్యునిఁ ♦ గాంచె నాతఁ
డతనిపుత్త్రుఁడు దేవమీ♦ఢాఖ్యుఁ డయ్యె
నతనితనయుండు విబుధాఖ్యుఁ ♦ డతనిపుత్త్ర
డయ్యెను మహీధ్రకుండు నా ♦ నతనిసుతుఁడు ౧౨౫౪

సీ. కీర్తిరాతుం డయ్యెఁ ♦ గీర్తిరాతునకును, సుతుఁడు మహారోమ♦హారవర్యుఁ
డతనికి స్వర్ణరో♦మాఖ్యుఁడు వానికి, హ్రస్వరోముఁడు పుట్టె ♦ నాతనికిని
గలిగెను బుత్త్రయు♦గ్మంబు తత్సుతులందు, నగ్రజుఁడను నాచు♦నను జుఁ డితఁడు
వినమున,కేగుచో ♦ వసుధేశుఁ గాఁ జేసి, ననుఁ బెద్ద నోటను ♦ నాదుతమ్ము

ఆ. నాకు నప్పగించి ♦ నాకంబునకు నేగె, జనకుఁ డేను నీకు♦ శేధ్వజునిని
నెలమిఁ జూచుకొనుచు ♦ నిలి నేల సాంకాశ్య,సతి సుధన్వుఁ డనెడి♦ క్షితివిభుండు

కందూతల నంపెను సరసీ,జాతాక్షుని సీత శివుని♦చాపము నీయఁ
భీతిన్వదభూరాహన, మాతనితో నయ్యె దేని ♦ నర్పింపమిచేన్. ౧౨౫౬

ఉ. సమరిత్రోణిని వానిఁ ద్రుంచి యనుజుఁ ♦ డాంకాశ్యమం దుంచిలి
స్థనకుం బట్టముఁ గట్టి, యాతఁ♦డు చుమీ ♦ నాతమ్ముఁ డే జ్యేష్ఠుఁడఁ
బిమలాత్మా! యిదె రామలక్ష్మణులకుఁ ♦ వీర్యంబె శుల్కంబు నా
రమణీరత్నము సీత నూర్మిళను గా♦రా మారఁగా నిచ్చెదన్. ౧౨౫౭

కం. ముమ్మాటికి నిచ్చెద లే, దిమ్మాటకు సందియంబు ♦ నృపవర! సుతర
మ్మమ్ము రాముని నాతని,తిమ్ముని గోదానమిదియె ♦ తఱి చేయింపన్. ౧౨౫౮

---

[1] శ్రీరామునిది యజుశ్శాఖము, కాశ్యపగోత్రము. సీతాదేవిది ఆత్రేయగోత్రము.

కం. నేఁడు మఘానక్షత్రము, మూఁడనదినమున[1] వివాహ♦మును జరపవయా
త్రోఁడా! యుత్తరఫల్గుని,నాఁడు; సుఖోదర్క మీగి ♦ నందు లీయన్. ౧౨౫౯

సీ. అని జనకుం డాడ ♦ నంత గాధినుతుండు,మైత్రానురూఁ గూడి ♦ మందలించె
నసఘు యచింత్యంబు ♦ లప్రమేయంబు లి,క్ష్వాకు విదేహవం♦శంబు లిలను
మీకు సమానులు ♦ మేటులుఁ గనరారు, సంబంధమును గూఢ♦సంపదయును
రామలక్ష్మణులకు ♦ రాజన్య! భూమిసు,తోర్మిలాసతులకు ♦ నొక్కయూఢ;

తే. కలదు వేఱొండు మాకు వ♦క్తవ్య మధిప! నీదుతమ్ముండు సద్ధర్మ♦నిష్ఠుఁడైన
యీకుశధ్వజునకుఁ గూతు♦లిరువురిమ్ము,భరతశత్రుఘ్నులకువారి♦భార్యలుగను.

కం. అందంబున భుజబలముల,చందంబునఁ బరునమునను ♦ జనవర! యొకఁడే
చందం బందఱు దశరథ,నందనులు దిగీశబలులు ♦ నందితలోకుల్. ౧౨౬౧

కం. సరి సరి యని జగ మెన్నఁగ, సరి సరి యగుబొంధనంబు ♦ చను మీకు; మఱిం
బొరిఁబొరి వృద్ధిం గను మీ,యిరువురనంశములు గూఢి ♦ యెసఁగిన యేనిన్.

కం. అన విని జనకుం డి ట్లను, మునిసింహులు తుల్యనంశ♦మునసంబంధం
బును దామ యానలిచ్చుట, నఘము ధన్యంబు నయ్యె ♦ నస్మ త్కులమున్.

ఉ. విండ్రు మహోత్కులార! కడుఁ♦బ్రీతి గుశధ్వజరాజు కూఁతులన్
ఆండ్రుగఁ గైకపుత్రునకు ♦ నాతనిరమ్మునికే నొసంగెదన్,
వీండ్రకు నొక్కనాఁడ నెఱ♦వేడుకఁ బెండిలి సేయ నొప్పు, గో
డండ్రుర నల్వురం గన నె♦డంద ముదం బగుఁగాక యీజికిన్. ౧౨౬౪

కం. ఉత్తరదివసంబున నగు, నుత్తరఫల్గునియు; దాన ♦ నుద్వాహము మే
లత్తఱి భగుఁడు ప్రజాపతి, నత్తము లది యుత్తమ మని ♦ శంసింత్రు గదా. ౧౨౬౫

కం. ఛాత్రుండను మీకరుణకుఁ, బాత్రుండను నాకు మీరు ♦ పరగర్థంబున్
బాత్రం బని చెప్పితి రని, ధాత్రీశుఁడు మఱియు మౌని♦ధాత్రీశులతోన్ ౧౨౬౬

ఉ. ఓఋషివర్యులార యివె ♦ యుండుఁడు కూరిమి నాసనత్రయిన్
మీరలు; మూఁడురాజ్యములు ♦ మీయవి గా నొకొ, యాజి కిర్ది యె
ట్లౌరయ నా కయోధ్య యటు ♦ లౌట యసార్థమగుట్ట భరింపుఁడీ
మీరలు సంశయింప కన ♦ మెచ్చుచుఁ బంక్తిరథుండు హృష్టుఁ డై ౧౨౬౭

తే. అన్నదమ్ములు మీర ల♦నంతభద్ర,గుణుల రెప్పుడుఁ గోటానఁ♦గోటు లైన
రాజులను మునిరాజుల ♦ రాజులఁ దమిఁ, బూజసేసిసవారలు ♦ పుణ్యధనులు.

తే. ధరణినాయక నేనింటి♦దాఁకఁ బోయి,వత్తునే? నాంది మొదలుగా♦వలయుఁగాదె
జడుప నని కౌశికవసిష్ఠ♦సహితుఁ డగుచు, విడిదికిని నేగె దశరథ♦విభుఁడు వేగ.

---

[1] ౨౬-వ దినము.

చం.ఇటు తసయింటి కేగి ధర♦ణీశుఁడు నాంది యొనర్చి వేగుఁబో
కట నడి మేలుకాంచి తన♦గాదిలిపుత్రులఁ గూర్చి యిచ్చోఁ బ్ర
స్ఫుటకన కేర్ధశ్యేంగయుత♦భూరివయస్విను లైనయాల నొ
క్కట నలునూఱువేలు, పిదు♦కంగ నొసంగెను గంచుపాత్రముల్. ౧-౪౭

కం.కొడుకులకొఱకై పెల్లుగ, విడిముడి బ్రాహ్మణుల కిచ్చె ♦ విధిమై నల్వ
ర్కొడుకులతో దిక్పాలకు, లొడఁగూడి భజింప నీర♦జోద్భవుఁ డనఁగన్. ౧-౪౮

యుధాజిత్తు దశరథుఁ జూడ వచ్చుట.

కం.ఏదినమున గోదానము[1], భూదయితుఁడు చేసె నల్ల♦పూఁటన మూడం
గా దశరథుఁ గేకయసుతుఁ, డాదటఁ జనుదెంచె; మేన♦యల్లుం భరతున్ ౧-౪౯

ఉ. హత్తినప్రేమఁ దండ్రి దను ♦ నంపఁగఁ దోడ్కొనిపోన నాయుధా
జి త్తరుదేరఁ గాంచి పతి ♦ సేయము నారయ సేమ మంచుఁ దా
జిత్తమునందుఁ దండ్రి దమి♦నేసె సుతాసులుఁ జూడ, దాన నే
నిత్తఱి వచ్చినాఁడ నృప! ♦ యేగితి ని న్గన సయ్య యోధ్యకున్. ౧-౫౩

ఉ. అచ్చట విన్నవాఁడ నిట ♦ కందఱఁ గూడి నృపాలచంద్ర! నీ
నెచ్చుట పెండ్లికై, పరుగు♦పాతితి నల్లునిఁ జూడఁ గోరి నే
ముచ్చట మీఱ, నన్న విని ♦ మోదమునం దనభావగారిఁ దా
నెచ్చుగ నాదరించె ధర♦ణీశ్వరుఁ డాజి యథార్హసత్కృతిన్. ౧-౫౪

కం.కొడుకులతో నాగాతిరి, గడపి దశస్యందనుండు ♦ కడువేడుకలన్
బొడుపుపుమలఁ బ్రొద్దు దోఁచిన, వడి దీరిచి విఘ్నుల యజ్ఞ♦వాటముఁ జొచ్చెన్.

కం.ఇమ్ముగుసొమ్ములు దాలిచి, తమ్ములతోఁ దాను భద్ర♦వం బగునుముహూ
ర్తమ్మున ధృతకంకణహ, స్తమ్మున వెలుఁగుచును రామ♦చంద్రుఁడు వచ్చెన్.

ఉ. మున్ను వసిష్ఠగాధిసుత♦ముఖ్యులు దో నడునంగ రాముఁ డా
జేన్నపువాటిఁ జొచ్చుడును ♦ జయ్యన నేగి వసిష్ఠమౌని వి
ద్వన్నుతు మ్రొక్కిలుం గని య♦థావిధిమైఁ గృతకౌతుకుల్ సుతుల్
దన్ను భజింప నాజి యుదె ♦ దాతనిమిత్తము వేచి యుండెడిన్. ౧-౫౬

కం.దాతయును బ్రతిగృహీతయుఁ, జేతఃప్రీతిమెయి నొకటఁ ♦ జేరినఁ గాదే
యాతలికార్యము లగు; వి,ఖ్యాతి స్వధర్మంబు నిలుపు♦మా పెండిలిగాన్.

ఉ. ఇవ్విధి మౌని నల్క మిథి♦లేశ్వరచంద్రముఁ డామనీంద్రుతో
నెవ్వరు క్రొత్త? లిమ్ము తడ ♦ వేటికిఁ జేసితి? రేది యడ్డమో?
యెవ్వరి యూహ్య వేచెదరో ♦ యిమ్మహి యెల్లను మీదె యన్న వా
క్రువ్వఁగ నేల నాగృహముఁ ♦ గోపిత! జంకు గొసంగ న్యాయ్యమే? ౧-౫౮

[1] గోదానము = కేశఖండనము ౨౫-వ దినము.

కం.భూమిత లై రుచిరవధూ,వేషంబుల నాదునుతలు ♦ వేదికకడ సం
తోషమున నున్నవారు వి,శేషంబుగ వెలుఁగునగ్ని ♦ చెలువున మానీ. ౧౩౮౦

కం ఇదె సిద్ధ మెల్ల మీకై, యెదురు గనుచు నున్నవాఁడ ♦ నేల తడయఁగా?
ముదితల నిలిపితి వేదిని, సదయులరై పెండ్లిఁ దీర ♦ సలుపుఁడు మీరల్. ౧౩౮౧

కం జనకుఁ డిటు లాడ దశరథుఁ, డనియెను దనతనయులను మ♦హాస్థులఁ గ్రతుశా
లను వెండి వసిష్ఠుం గని, జనకుం డి ట్లనియెఁ నధిక♦సమ్మద మారన్. ౧౩౮౨

తే. ఋషులతోఁ గూడి యోమునిఁ♦ నృపతినీవు, రామునకునుద్రిలోకాభి♦రామునకును
నింపు దళుకొత్త వేగ చే♦యింప వయ్య, యింక వైవాహికక్రియా♦బృంద మెల్ల.

సీ. అనిన వల్లె యటంచు ♦ ననఘుఁడు గాధిపు,త్రుఁడు శతానందుఁడు ♦ తోడుపడఁగఁ
జేలువపందిరిలోన ♦ శాస్త్రోక్తవిధి వేదిఁ, గల్పించి పుష్పసు♦గంధతతులఁ
గైసేసి మెఱుఁగుబం♦గరుపాలికలతోడ, సాంకురింబు లయి శో♦భాపమా మగు
చిత్రకుంభములతోఁ ♦ జిగుళ్ళుల నొ ప్పగు,మూఁకుళ్లతోఁ బంత ♦ మోహనముగ

ఆ. ధూపయుక్తమైన♦ధూపపాత్రములతో, వఱలు చున్నస్రుక్సు♦వములతోడ
నర్ఘ్యలాజపూరి♦తాచ్ఛపాత్రములతో, నఘతలను నించె ♦ నపుడు వేది. ౧౩౮౪

ఆ. మంత్రపూర్వికముగ ♦ మంచి దర్భలఁ బర్చి, విధిహితంబుగాఁగ ♦ వేదియందు
నగ్ని నుంచి వేల్చె ♦ సందు వసిష్ఠుండు, నంత జనకరాజు ♦ హర్షయుక్తి. ౧౩౮౫

శ్రీ సీతాకల్యాణఘట్టము [1]

కం.సీతను సర్వాభరణో,పేతను దా నిలిపి నగ్ని ♦ కెదురుగఁ గౌస
ల్యాతనయున కభిముఖముగ, స్రోతలనాథుండు రామ♦చంద్రున కనియెన్.

కం.ఈసీత నాదుకూఁతురు, నీసహధర్మచరి దీని♦నిం గైకొనుమా
కౌసల్యానుత! నీకును, భాసురశుభ మగు గ్రహింపు ♦ పాణిం బొణిన్.[2] ౧౩౮౭

తే. నిన్ను నెడఁబాయ దెప్పుడు ♦ నీదునీడ,పగిది నీపతివ్రత మహ♦ద్భాగ యనుచు
మంత్రపూతజలంబుల ♦ మైధిలుండు, ధారవో సెను రాముహ♦స్తంబునందు.

ఉ. మెచ్చిరి దేవతల్ ఋషులు ♦ మే లిది మేలు భళీ యటంచు, లో
హెచ్చిరి నిండుమోదమున ♦ నెల్లరు, వేల్పులు పుష్పవర్షముం
దెచ్చిరి, దేవదుందుభులు ♦ దీర్ఘముగా మొరయించి, రంతిలన్
వ్రచ్చిరి శోకదైన్యములు ♦ వాసవుఁ డాదిగ నెల్లవారలున్. ౧౩౮౮

కం.ఈరీతిని మంత్రోదక,ధారాపూర్వికముగాఁగ ♦ ధరణీతనయన్
శ్రీరామున కిచ్చి మఱిన్, స్థిరమణిం డిట్టు లనియె ♦ సంతోషమునన్. ౧౩౮౯

కం.రమ్మా లక్ష్మణ యూర్మిలఁ, గొమ్మా దాసంబుగాఁగఁ ♦ నూర్మి నొసఁగెదన్
గొమ్మా కరిమ్ము పెరిమ శు,భమ్మగుత మీఁ కేల జాగు♦ఘటుపఁగుమారా. ౧౩౯౦

---

[1] ఇది-వదనమున సీతాకల్యాణము. [2] పాణిబాణిపట్టకొనుట సంతానప్రాప్తి పొందగోరుమాత్ర ధారణము స్మార్తము.

కం.అని జనకుఁడు భరతునిఁదెనఁ, గనుఁగొని మాండవికరంబు ♦ గ్రహించుచు మిం
చని శత్రుఘ్నుని శ్రుతకీ, ర్తిని గైకొనుమా యటంచుఁ ♦ బ్రేమం బలికెన్. ౧౨౯౨

కం.సుందరులగు భార్యలతో, నందఱు సౌమ్యులగు నంద ♦ ఆచారములన్
జెందినవారల రగుఁడ య్య,నిందితమతులారా యనుచు ♦ నిలుచున్న యెడన్ ౧౨౯3

కం జనకునివాక్యములను విని, కని గురు ననుమతి గ్రహించి ♦ కరములఁ దత్త
ద్వనజాతాతులకరముల, ఘనమతి నల్వురను వేఁడ ♦కల్ గొన బారన్ ౧౨౯౪

చం.అలమినభక్తి మ్రొక్కి- రట ♦ నగ్నికి వేదికి మానికోటికిన్
వలగొని రక్తి రాజులకు ♦ వారిజనేత్రలతోడ రాఘవుల్,
నెలసె వివాహ మంత నతి♦విస్తృత మై విధిపూర్వకంబుగాఁ
జెలఁగుచుఁ బుష్పవృష్టి గురి♦సెఁ మొరసెఁ దివి దేవదుందుభుల్. ౧౨౯౫

కం.ఆడిరి నిర్జరకాంతలు, పాడిరి గంధర్వసతులు ♦ బహుళముగ గుమిం
గూడిరి మింటను వేల్పులు, వీడుచు భయ ముప్పొ డిట్టి♦వింతలు సెలఁగెన్. ౧౨౯౬

కం.మిన్నుఁగ వాద్యధ్వని యై,వాఁగఁగ మోవంబు రాఘు♦వచతుష్కము ము
న్నగ్నికి నలగొనఁగా, జాజినికుతుకములఁ జెండ్లి ♦ నాంతముగాఁగన్ ౧౨౯౭

కం.పడఁతులతోడుత దశరథు,కొడుకులు దనువిడిసియింట్లఁ♦కుం జనఁ దోడ
నడచెఁ బతి మానియతుఁడై, యెడలక చుట్టములతోఁ ము♦నీశ్వరుఁ డంతన్.

ఉ. వేగిన మేలుకాంచి నృప♦వీరునిసమ్మతి నొంది దీనసల్
బాగుగ నిచ్చి యాసృపతి♦బాలురకుం గుశికాత్మజుండు దా
నేగె హిమాద్రిపాంత కటు ♦ లేగుదు మైథిలుఁ గాంచి యాజి మే
మేగ ననుజ్ఞ యిచ్చెదరె ♦ యింక నయోధ్య కటంచుఁ బల్కినన్ ౧౨౯౯

ఉ. భ్రాంతి రహింపఁగా జనక♦రాజశిఖామణి యిచ్చె గారవం
గూఁతుల కొక్కతోక్క తెకు ♦ గోవులలక్షయు, మేలివన్నెగై
నేతలకంబళంబులను, ♦ నిగ్గలచేలచయంబు, నిండుఁగై
నేతలదాసులన్, రుచివి♦శేషశతాంగమతంగజాళులన్. ౧౩౦౦

కం.వాడిమి గలగుఱ్ఱంబుల, వాడిమగలు నైనభటుల ♦ వరమౌక్తికముల్
పైఁడినిఁ బగడంబులఁ దన,యాఁడుంబిడ్డలకు సరణ ♦ మాజనకుండున్ ౧౩౦౧

తే. ఇచ్చి యీరీతి బిడ్డలఁ ♦ బుచ్చి తాను, గొంతవ వ్వేగి కౌసల్య♦కాంతు నవల
సాగ నంపి తదనుమతి ♦ నేగఁ దనదు,మందిరమునకు భూపు♦రందరుండు. ౧౩౦౨

కం.ఆరామచంద్రు నరసుకు,మారతయుఁ సోయగంబు ♦ మహితం బగుగం
భీరత శౌర్యముఁ గని పుర,వారిజలోచనలు మెచ్చి ♦ వాకొని రిట్టుల్. ౧౩౦౩

సీ. *వీఁ డటే తాటక ♦ వీరరణంబున, గీ టణఁగించిన♦యేటుకాఁడు
ఇతఁ డటే కౌశిక♦క్రతురక్షకుఁడను నుబాహుఁ, బిలుకుమార్చిన యట్టి♦బిసుదులాఁడు
వీఁ డటే గౌతము♦వెలఁది శాపముఁ బాపి, యింతిగాఁ జేసిన♦యితవుకాఁడు
ఇతఁ డటే మనవీటి♦పతి దాఁచి యున్న యా,యుగ్రువి ల్విఖిచిన♦హొంతకాఁడు
తే. ఈతఁడా నిన్న మనసీత ♦ నెలమిఁ బెండ్లి,యాడి కులుకుచు నున్నట్టి♦యందకాఁడు
బొర యెంతటిపుణ్యాత్ముఁ♦డన్న జనకుఁ, డితఁడు తన పెండ్లికొడుకుగ[1]♦ నెసఁగినాఁడు.

సీ. *ఏమి నోచెనొ కదే ♦ యీతని సుతుఁగాఁగఁ, గౌసల్య కడుపారఁ ♦ గాంచుటకును
నేనిష్ట సలిపెనో ♦ మానినీ మనసీత, పతిగాఁగ నీతనిఁ ♦ బడయుటకును
నేమి జపించెనో ♦ యీమనజనకుండు, వీఁ డల్లువాఁ డయి ♦ వెలయుటకును
నేతపం బుండిరో ♦ యీతఁ డేలిక యయి, యోమఁగాఁ దమ్ము న♦యోధ్యజనులు
తే. ఏమినియమంబు జరపెనో ♦ యింతులార, ప్రత్యహంబును శ్రీరామ♦భద్రు గనుల
కఱవు దీఱంగ వీక్షింపఁ ♦ గా నయోధ్య,జనము సత్తేర్తవా♦సంబు పొదలి.

సీ. *చూడఁగాఁ గలమె యీ♦సుందరాకారుని, నిం కొక్కమాఁ పైన ♦ నింతులార
కానఁగాఁ గలమె యీ♦కమలాయతాక్షుని, మఱి యొక్కమాఁ పైన ♦ మగువలార
వీక్షింపఁ గలమె యీ♦యిందీవరశ్యాము, వే ఱొక్కపరి యైన ♦ వెలఁదులార
లక్షింపఁ గలమె యీ♦లలనామనోహరు, నొం డొక్కతఱి నైన ♦ నువిదలార
ఆ. యేమిపుణ్యంబులందు ♦ నేమిపుణ్యంబులఁ, జేసినార మొకొ్క♦చెలునలార
నేఁడు చూడఁగల్గె ♦ నిండారుఁగన్నుల,పండువుగను రామ♦భద్రు నిచట. ౧౩౦౬

దశరథునకు మార్గమున ననళేకునంబు లగుట.

కం. అంతటఁ దమిని నయోధ్యా,కాంతుఁడు దనుఁ గూడి రాఁగ ♦ గాదిలితనయుల్
చెంతల మునిసర్గము రా, గొంతవడికిఁ జనఁగ నెదుట ♦ ఘోరత దోఁపన్.౧౩౦౭
కం. పక్షులు గూసెను శాఖిత, నక్షత్రపథంబునం గ♦నఁ బ్రళయసంఘం
బాక్షణమ పాఱఁ దొడఁగెఁ బ్ర,దక్షిణముగ దానిఁ జూచి ♦ దశరథుఁ డార్తిన్.
చం. అడిగె వసిష్ఠు నేమి యది ♦ యంచు మునీంద్రుఁడు పక్షికూతలఁ
బెడిదపుఁగీడు దోఁచినను ♦ బెగ్గిలపోకు ప్రవక్షిణించె నీ
యడవిమృగంబు లల్లగుట ♦ నాపద లేదనుచుండ నంతలో
నుడిసిరి గొట్టె వాయువులు ♦ చూపఱుగుండెలు ఝల్లుఝల్లనన్. ౧౩౦౯
చం. వడఁకె వసుంధరాతలము, ♦ వ్రాలె ద్రుమంబులు, దండిచీఁకటుల్
నుడిసెను భాస్కరుఁ, దెసల♦చొప్పు దొలంగె నెఱుంగరాక, పెం
బుడమిదుమార మేచి యల♦భూపతిసేనలఁ గప్పఁ దెల్వియుం
జెడి నిలపాటు చెందె వెఱఁ ♦ జేయఁగ నేమియుఁ దోఁప కంతటన్. ౧౩౧౦

[1] పెండ్లికొడుగు = అల్లుఁడు.

కం.అక్కట యే మన నత్తఱి, సక్కడ దశరథనృపాలుఁ ♦ డాత్మజులు బుషుల్
దక్కఁగ నొక్కం డేనియుఁ, జిక్కఁడు వెఱఁ దెలివి దొఱఁగి ♦ చేష్టపడ కుండన్.

పరశురాముఁడు శ్రీరాములఁ జూడ వచ్చుట

శా.ఆపెంఁకిటి భీనుసంహాననుఁ డ♦త్యాభీలతేజస్వి గో
ప్రాపాలాంతకమూర్తి భార్గవుఁడు దు♦ర్ధుష్టుండు రౌద్ర్యాద్రి నా
గోపోద్రేకితఁ గల్పనహ్ని జనచ♦క్షుర్దర్శితుండు నా
టోపస్ఫూర్తి శరాసహస్తుఁ డురుజూ♦టుం డాపుష్ణాభుఁడున్ ౧౩౧

కం.స్కంధవిలసితపరశ్వధ, మంఛీభూతులను జేయ ♦ నంఘఱి మనయు
స్కింధురగమనంబున నిల, ధంధ మ్మన నచ్చె జాను♦దగ్ఘ్యుం డపినన్. ౧౩౨

ఉ. వచ్చిన నవ్వసిష్ఠముఖ♦వర్యులు నొండొరుతోడ నాఁడఁగా
జొచ్చిరి గుంపు గూడి మది ♦ జొబ్బిలఁ దండ్రినధంబుకోప మా
సవ్వరితుండు భూమిధవ♦సంతతులన్ వధియించి మాఁ నెఁగా,
నచ్చి వధించునే మరల ♦ రాజుల, లేవుగ యట్టికోరికల్. ౧౩౩

కం.అని మునివర్గం బర్ఘ్యం,బును రామా! యనుచు మధుర♦ముగఁ బలుకుచు ని
చ్చినఁ గైకొని దశరథరా,మునితో జమదగ్నినుతుఁడు ♦ మునుకొని పల్కెన్.

కం రామా! దశరథరామా! నీచుహితాద్భుతబలంబు ♦ నెఱి వింటిని, నీ
భీమధనుర్భంజనమును, భూమిని నెల్లెడలఁ జెప్పఁ ♦ బొలుపుగ వింటిన్. ౧౩౩

కం.త్రినయనువిలు నీవిఱుచుట, యన నత్యద్భుత మచింత్య ♦ మది విని నేనుఁ
గొని వచ్చినవాఁడ మహో,ధనువును వే ఱొండు నీదు♦కర్పముఁ జూడన్. ౧౩౩

కం.ఇదె జామదగ్న్యచాపం, బకరుం గుండియలు చూచి♦నంతన దీనిం
బదిలముగ శరము నె క్కిడి, బెదరక నా కిపుడు చూపు ♦ బీరము లావున్.౧౩౪

కం.ఈవింటిని మోపెట్టిన, నీవిక్రమ మేను జూచి ♦ నీతోఁ బినపం
గావింతు ద్వంద్వయుద్ధం, బోవీరవతంస యన న♦మోధ్యాపతియున్ ౧౩౫

దశరథుఁడు పరశురాముని శమింపఁ బ్రార్థించుట.

చం.వెలవెలఁ బోతి మోము కపు♦విన్నఁబడం, బవముల్ వణంకఁగాఁ,
బలుకులఁ దొట్రుపా టొదవఁ, ♦ బల్కును భార్గవ నోమహాశ్రమా!
కులమున బ్రాహ్మణుండ, నటు ♦ గూరిమి శాంతత రాచజాతిపై,
బలరిపుతోఁ డ శస్త్రమును ♦ బట్ట నటంచుఁ బ్రతిజ్ఞ సేయుఁ బో. ౧౩౭

కం.బాలురు మొనయులు క్రీడా,లోలురు[1] కరుణింప వయ్య ♦ లోఁ గొని తప్పుల్
శీలురు సాధ్వాయన్నత,శాలురు భార్గవులు నీకుఁ ♦ జన్నే యలుగిన్.

[1] శ్రీరాముని శౌర్యమును గుఱించినమ్మున

కం.ఇల నెల్లఁ గాశ్యపునకుఁ, బలితగతి ధార వోసి ♦ సద్ధర్మరతిఁ
నిలిచితి మహేంద్రపర్వత, మిలు గాఁగను; జన్నె మతియు ♦ నిటు లలుఁగంగన్.

కం ఓమూనివర్య! వచ్చితె, నామహితార్థంబు లెల్ల ♦ నాశము సేయఁ
రాముని నొక్కని జంపితి,వా మేమును వానితోడి♦వారము గామే. ౧౩౨౩

కం.అని దశరథుఁ డాడినఁ దా, విన కవి పెడచెవులఁ బెట్టి ♦ వీరుఁడు భృగుసం
జనితుఁడు రామునితో నను, వినుమా వివరింతు విష్ణ♦వృత్తాంతంబున్. ౧౩౨౪

వైష్ణవధనుస్సులవృత్తాంతము.

సీ. ఈ రెండువిండులు ♦ భూరిసత్త్వంబులు, దివ్యములు శ్రేష్ఠములు ♦ దృఢతరములు
విశ్వకర్మఁడు వీని ♦ విపులప్రయత్నుఁడై, కావిషఁ ద్రిపురముల్ ♦ గాసి చేయ
నం దొండు శివునకు ♦ నమరు లిచ్చిరి నీవు, వితతిన జదియ చూ ♦ విష్ణువునకు
నీరెండవధనుస్సు ♦ నిచ్చిరి జేనత, లిది వైష్ణవము రామ ♦ యిద్ధ బలము

తే. వైవచాపంబు బురిడించు ♦ సత్త్వగరిమ, సరుగ నటుకొంతకాల మ♦నంతరమున
నలువనకడ కేగి నిర్జరి♦నాథు లడిగి, రెవఁడు బలియుండు విష్ణు♦హేతులందు.

ఉ. అంత విధాత వారితలఁ ♦ పంత నెఱింగి వికోధమున్ రమా
కాంతునకున్ గిరీంద్రసుత♦కాంతునకున్ జనియింపఁ జేయ న
త్యంతభయానకం బగుచు ♦ నాహవ మాహరికిం బినాకికిన్
వింతగ సంఘటిల్లె రఘు♦వీర! పరస్పరమున్ జయేచ్ఛమై. ౧౩౨౬

కం.పంకజలోచనుభీకర,సంకారముబలిమిఁ బెటిలె ♦ నుగ్రనిధనువ్రత్
బింకమతి మహాదేవుఁడు, శంకరుఁడు త్రిలోచనుండు ♦ స్తబ్ధుం డయ్యెన్.౧౩౨౭

కం.నాకొకోమునిచారణ,లోకం బదిగాంచి యాత్రి♦లోచను హరి న
స్తోకంబుగఁ బ్రార్థించిన, మైకొని రాస్కందనంబు[1] ♦ మానక వారల్. ౧౩౨౮

కం.గుడునుంగైదువు వేలుపు[2],వడికిని శివుధనువు పెడిలి♦చడుటయు వేల్పుం
దుడుములు మునులును విష్ణు వె, కడు నధికుం డనుచు నపుడ♦గ్రహియించి రెదన్.

సీ. క్రుద్ధుఁడై గుగ్గుండు ♦ కోదండ మిచ్చె నా,రాచంబుతోడ ♦ రాతునకును
సిగి వైష్ణవం బయి ♦ యెసఁగుశరాసనం, బిచ్చె బుచీకుఁ డ♦ భృగుభవునకు
విష్ణుండు సతఁడిచ్చె ♦ విశ్వవిగుం చగు,తిసుతునకు జమ♦దగ్ని కతఁడె
నాతండ్రి యాతండు ♦ నన్య స్తశస్త్రుండయి, తప మాచరింప మ♦నంబుప్పొగి

తే నగ్గనుఁడు నీచమతి యయి ♦ హతునిఁ జేయ, దానుణం బైనజనకన♦ధంబు వినికిఁ
గ్రోధ మెసఁబుట్టఁబుట్టంగఁ♦ గ్రూరగతిని, బెక్కుమాఱులురాజులఁ♦బిలుకుమార్చి

సీ. ధారణి సకలంబు ♦ దక్షిణగా నిచ్చి, వ్రతుపరివృత్తిని ♦ గశ్యపునకు
నేను మహేంద్రంబు ♦ నిలయంబుగాఁగొని, యున్నాఁడ సుఖనృత్తి ♦ నుగ్రతపము

---

[1] ఆస్కందనము – యుద్ధము. [2] గుడునుంగైదువు వేలుపు = విఘ్నపు.

సలుపుచు సురసంఘ♦సంసేవితుండ నై, యిప్పు డ నీవు నా♦శ్చర్యబలము
చూపి ద్రుంచితి వాకు♦చాపంబు నావిని, పరువున వచ్చితిఁ ♦ బార్థివుండ

తే. రామ! యీవైష్ణవం బయి ♦ క్రాలుచాప, మిదియె నీతండ్రితాతలయేపుమీఱు
క్షత్రధర్మంబుఁదలఁచి యీ♦చాపమక్కు, పూన్పుమాచూచెదనునీదు♦భుజబలంబు.

కం.ఎక్కిడి శరముం గూర్చిన, నుక్కున నీతోడ ద్వంద్వ♦యుద్ధమునకు నే
నెక్కటి[1] దొడఁగెదఁ గానీ, గ్రక్కునఁ గాని మ్మటన్నఁ ♦ గలుమీతమతి వై ౧౩౩.

శ్రీరాముఁడు పరశురాముని ధిక్కరించి నిస్తేజుఁ జేయుట.

కం.ఆరాముని మాటలు విని రా,రాముఁడు చెంతఁ దండ్రి ♦ రాజులు కతనఁ
గౌరవమున సౌమ్యస్వర, మూరఁగ నిటు పలుకు భార్గ♦వా! యే మంటీ. ౧౩౩

కం వింటిని నీకథ; సరి యని, యంటిని జనకునిఋణంబు ♦ నటు దీర్చుట; న
న్గంటివిగా దుర్బలుఁ డని? యంటివిగా క్షత్రధర్మ♦ము దనదవలెన్? ౧౩౪

తే. తెలియఁగా లేవుగా నాదు♦తేజమీవు? కాంచుమా చూపువా,డ నా♦కడిమిపెంప
టంచు భార్గవుకరమున♦యందు నున్న,యుగ్రధనువును బాణంబు ♦ నొడిసి తిగిచి[2]

కం.ఎ క్కిం కోదండముఁ బే,రుక్కున నారాచ మందు ♦ నూనిచి బలుకెం
పెక్కఁగఁ గంటను గోపం, బక్కజముగఁ గదుర నిట్టు ♦ లను భార్గవునిన్. ౧౩౬

కం.గాధికుమారునిచుట్టము,వై ధాత్రీనిర్జరుండ ♦ వగుటను నీపైఁ
గ్రోధము గొని నినుఁ జంపెడి, సాధన మిది నైన మనను ♦ చాలదు నాకున్.౧౩౭

కం నీయుపదగతిఁ గానీ, నీయార్జిస్తపుణ్యలోక♦నిచయముఁగానీ
నీయిష్టము చొప్పున నే, నీయెడ ఖండింతు నిక్క ♦ మీబాణమునన్. ౧౩౮

కం.అర్థింపుము పరనగరా,నర్గళకరము వైష్ణవంబు ♦ నగుశర మిది దా
వ్యర్థింబుగఁ బోనేరదు, నార్థిక మయి లక్ష్యభేద♦నాప్తిం దక్కన్. ౧౩౯

కం.అని పరశురాము దశరథ,తనయుఁడు భర్జించుచో ని♦తాంతాద్భుతమం
చును గుమిగొని బృందారక,మునిచయములు మేఘమార్గ♦ముననుండి కనెన్.

కం.వీగుని రాముని భయదా, కారుని బటుచాపబాణ♦కరునిం జూడం
జారణకిన్నరఖే, వారయితుం డగుచు బ్రహ్మ ♦ వచ్చె నచటికిన్. ౧౩౧

కం. బెడిదపుఁజాపముఁ బూనిన,నడిఁ గని జగ మెల్ల మ్రాను♦పడి భార్గవుఁడున్
జడుఁడై నిర్వీర్యుం డై, చెడి రాముని గనుచు నుండెఁ ♦ జిత్తరువునలెన్.౧౩౨

తే. రాము తేజోభిహతపరా♦క్రముఁడు నగుచు
జామదగ్న్యుండు బల మేది ♦ జడతఁ గాంచి
రామచంద్రునిఁ గమలాభి♦రామనయనుఁ
గాంచి యి ట్లను మెల్ల స♦గౌరవముగ. ౧౩౩

---

[1] ఎక్కటి = అసహాయుఁడు. [2] వింటితోడఁ దేజస్సును హరించెను. పరశురామావతార మావేశావతారము - శ్రీరామావతారము పూర్ణావతారము. అవతారతత్త్వమును శ్రీకృష్ణావతారతత్త్వమునఁ జూడుఁడు.

పరశురాముఁడు తనపుణ్యలోకంబులపై నడ్డు మేయ
శ్రీరాముఁ బ్రార్థించుట.

కం.ఇల నొసఁగితిఁ గాశ్యపునకు, నెలవుకొనకు మునియెఁ దనదు♦నేల పయిఁ బా
త్రులయందుఁ గాన నిలువను, జలజాక్షా! గురునరేణ్యు♦శాసనగరిమన్. ౧౩౪౪

చం.నఱికకుమీ మహాత్మ! గమ♦నంబు, మహేంద్రనగంబుఁ జేరఁగాఁ
బఱతు మనోజవంబునఁ, ద♦పస్ప్రభావణఁ గడియించులోకముల్
బిఱబిఱ నీదుబాణమున ♦ భిన్నముచేయుము, తప్పు చేసితిఁ
మఱకువ, నీవునుఁ నృపతి♦నూత్రుఁడనే తలపోయ రాఘవా. ౧౩౪౫

చం.ఎఱిఁగితి నాశరాసనము ♦ నీగతి నీక్షి శరంబుఁ బూన్పఁగా
నెఱవడి యుక్తియుండ వని ♦ నీవు మధుప్రతిపత్తుఁ డంచు, నే
మఱపునఁ దప్పు చేసితిని ♦ మన్నన సేయుము, నీకు భద్రముల్
వఱలెడుఁ గాక, యీయమరి♦వర్గము చూచె భవత్ప్రతాపమున్. ౧౩౪౬

కం.డిల్లమున లజ్జ చోఁపదు, ముల్లోకము లేలు దేవ♦ముఖ్యునిచే నే
నిల్లీల భంగపడ ను,ద్యల్లలితకృపాభిరామ ♦ సరశరధరామా. ౧౩౪౭

కం.అసమా మోఘశరంబును, వసుధాతనయాహృదీశ ♦ నడి విడువుము నా
యస మఱి గతులు చెడఁ గని, నెసఁ జనుదు మహేంద్రనగము ♦ వేళకుఁ జేరిన్.

కం.అనవుఱు శరముఁ విడిచినఁ, దనవార్జితపుణ్యగతులు ♦ దగ్ధము లగుటుఁ
గని రాము మెచ్చి నలఁగొని, చనియె మహేంద్రంబుఁ జేర ♦ జమదగ్నిజుఁడున్.

కం.విచ్చెను దిమిరము దెనలఁ, మెచ్చిరి నిర్జరులు మును ల♦మేయబలాఢ్యుఁ
హెచ్చినముదమున రాముఁ, వచ్చెను స్మరణంబు నెల్ల♦వారికి సేనన్. ౧౩౫౦

పరశురాముఁడు పోయినవార్తఁ దలిపి శ్రీరాముఁడు దండ్రిని
బ్రయాణము సేయఁ గోరుట.

తే. జానుసగ్న్యండు చనిన దా♦శరధి ధనువు, నిషువు నరుఁగునిచేతికి♦ నిచ్చి మరలి
మ్రొక్కి మైత్రావరుణ్యాది♦మునుల కెల్ల, విహ్వలుం డైనతండ్రిని ♦ వేగ డాసి

ఉ. పోయెను జామదగ్న్యుఁ డిఁకఁ ♦ బోనఁగ వచ్చు నయోధ్య కెల్లరుఁ
హాయిగ నాయనా! బలఁగ ♦ మంతయు నీదుననుజ్ఞ గోరి యి
ట్లేయెడ వేము టయ్యె స్గన♦యిత్తు[1]జలార్థము చాతకోత్కరిం
బో యన నాజ్ఞ యిమ్ము చన ♦ నొయ్యన నిమ్ముగ నేని యంచనన్. ౧౩౫౭

ఉ. పోయెను రాముఁ డంట విని ♦ పొంగి ముదంబున నాత్మజుండుఁ దా
నీయిలఁ గ్రమ్మఱఁ జనన ♦ మెత్తుటగాఁ దలపోసి రాముని

[1] స్తనయిత్నువు = మేఘము.

డాయఁగఁ దీసి చేతుల నె♦డంకకుఁ గ్రుచ్చి శిరంబు మూరుకొం
చాయతనీశ్వరుండు చన ♦ నాజ్ఞ నొసంగెను సేన కంతకున్. ౧౩౫౩

రశేంద్రుడు అయోధ్యాపురిఁ బ్రవేశించుట.

సీ. పటుకడంబులను మీఁ♦కలుపడంబులు గట్టి, మంగళకానముల్ ♦ నింగి ముట్ట
బాటలు సన్నిటి ♦ సిటు సిద్ధముఁ జేసి, యెల్లచోటుల వెన♦చల్లి పూలు
తోరణంబులు మోఁ♦కాణంబుగఁ గూర్చి, సగ్గునా నన్నెల♦మ్రుగ్గు దీర్చి
చెమ్కుమీఁదఁగ వన్న♦వన్నెచేలలు దాల్చి, యెమ్మెమ్మె దోఁచఁ గడాని♦సొమ్ము లూని
తే. సొగసు లెల్లను నుంగా♦వారకలనఁ, బెరుముడంబునఁ దన్నెడు♦కొక్కనఁగసుతుల
తోడఁ హించుసన్నకృష్ణ♦మేసియందుఁ, జొచ్చె రశేంద్రుఁడెలలోన♦హెచ్చనెలమి
తే. గరిమఁ గాసల్యగు సుమి♦త్ర క్రైక యాది, ధైవసరపాలసతులు మ♦హానుభావ
సుస్వీశమ, యశేస్వినీ ♦ నగర్తిలాక్ష్య, మాండపీశ్రుతకీర్తులు ♦ మంజుగతిని
కం. సుంగళవాద్యధ్వానము, లంగుగ నెక్కొనఁగఁ బెరుఁగఁ♦బంతిపురములఁ
గొంగుచుఁ బ్రవేశి పట్టిరి, శృంగారించిరి సుఁ♦పతి♦చేలంబులతోన్. ౧౩౫౬.
కం. చంచనవిలేపనాదులు, సుంచు మగుమీను లొప్పు ♦ శుభసచసంబుల్
స్రంపఁగఁ దపు యులు వేఁ♦పు, సుందిరములు కర్పు లిచ్చి ♦ మతి పెన్నలకిన్ ౧౩౫౭
కం. గురుమతి నెక్కొక్కరి కం♦బుమ్రుఁ ధనధాన్యములు నాలు♦గుఁ విప్రులఁ ద
న్నిరి భర్తలతో సొగాం,నరములు సుభముంచి రెసఁగ ♦ నన మోదంబుల్. ౧౩౫౮
కం. వీరులు కృతదారు లు సుఖు, మాపులు నిజాంతహాసి♦తాగూరులు హితుం
చారులు కుటుంబు లొప్పిరి, హోమును జనకేష్టశుభవి♦హారులు నగుచున్. ౧౩౫౯
ఉ. పోయిన గొంతకాలు మఱు ♦ భూపతి కోసలనూఁడు జూచి యో
నాయన నూఁబుటం బచట ♦ నాఁటను గోలె భవ న్నిమిత్త మే
తెరుఁగ యిట్లు వాఁడఁ చెఁ♦దే యన లక్ష్మణ గోమ్మ నూఁడి మి
త్రాయిఁ బిలూ! కరం కిరిని ♦ నల్లులకుం ప్రణమిల్లి యేగినన్ ౧౩౬౦
కం. భవనంబుం జెనిగిన యొ♦ప్పగుఁ బ్రాసాదములు నే ల్పనెఁ జిత్రము ♦ నిజజవకునిమ
ప్పొంబుం జేఁ బుస్తు పఁ♦డఁ, ధరి యసుఁ ♦ ప్రాసాదమందఁ ♦ మొప్పుం బ్రభ ౧౩౬౧
కం. జనకనీసులకు దాసుఁడ♦ వై, జనులకు హితకముం ♦ ప్రియం బు ♦ సుకృతముఁ జే
జనవనీసులకు దాసుఁడ, ధుఁ♦డు ♦ [illegible] ♦ కాలముండుఁ ౧౩౬౨
కం. కాముని పసుఁ సిసుఁ♦డగు, కాముని ప్రియురాలి ♦ గాసు సుఁ సుఁ♦లో
ద్రాము యుఁ♦డగు నిమిషుఁడు, లా సుఁ♦డుఁ ముఁ♦డొంది సౌఖ్య♦ధాత్రి యుఁ♦డుఁడుల్. ౧౩౬౩

శ్రీరామాదులు సపరివారంబుఁ బ్రసన్నులు లనుభవించుట.

ఉ. శ్రీరఘునాయకుఁ డిచ్చగించుఁ ♦ బ్రసన్నుఁ డయి యనేకయజ్ఞ సం
హోమహోనిలుఁ ♦ డయి ♦ మాంగ్ల్యమునఁ బుత్రులఁ గాంచి

---

1 [illegible]

బొరిమణీలలామపయి ♦ నారనిహారిమి సిల్పి, యామెయం
గూరిమిపేరిమిం జెలఁగఁ ♦ సూర్చ మనంబు సదా హృదీశుపై ౧౩౬౮
కం ప్రణతామమునకు యోషి, స్తనిపితృకృతదార యగుట ♦ సుస్థిరయు యయ్యెన్
గుణముల సనుగుణసద్గుణ,గణముల హరపాదికములఁ ♦ గాముంచఁ గడున్ ౧౩౬౯
కం.పతి సుందరి యగునాగుణ,సతిమనమున ద్విగుణముగసు ♦ బరిగ్రించెఁ
సతియంతర్జ్ఞాతాశయ, మతి సూక్ష్మం బైనఁ బతికి ♦ వ్యక్తంబ యగున్. ౧౩౭౦
కం అలసాంబోల్లోగతిం, జెలువంబున నమరి యసఁగఁ ♦ జెలు వగు నామై
థిలుకన్య సీత పతికిం, గలప్రేయ నెఱుంగు భర్త ♦ కంటెను మిగుఁనన్. ౧౩౭౧
ఉ. రాజసుతుండు రామయఁ డభీనామయు నిష్ఠమనాజకన్య యూ
రాజముఖుండుఁ గిలసి ♦ రాజితకామఁ డనంతకామతో
రాజిలుమోహబంధములు ♦ రంబిలు చుండఁ విభుండు నిస్పృ హా
రాజసహోదరిం గలసి ♦ రాగమునన్ విలసించుచా ఁవునన్ ౧౩౭౨

బాలకాండాంతపద్యములు.

కం.ఓంకారాద్యక రామా! శంకరగిరిజావిహించి ♦జపితసునామా!
సంకటనిచయవిరామా! పంకజమిత్రాన్వయాబ్ధి ♦ పూర్ణవిభోమా! ౧౩౭౩
కం సర్వాధిక సర్వాత్మక! సర్వజగత్కారణా ప్రశస్తగుణాఢ్యా!
సర్వాదిమకారణ హరి! సర్వేశరణ్య మహాత్మ ♦ సర్వస్వామ్యా! ౧౩౭౪
తరలము. జలజనైనిమహీనగాగ్ని రి♦నాంకపవ్యనిహూపితాఁ
తులితబాల్యనినోదఖేలన ♦ తోయజాక్ష! రమాధవా!
కలశేవారిధితుల్యసజ్జన♦కాండచిత్తనివాసకా!
కలుషంహర! యింటిముట్టని♦కాయ! జానకిపల్లభా! ౧౩౭౫

— గద్యము. —

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిం
చాయమాన పూసనత్వ మహోన్నెభవ వాపిలి
కొలను రామచంద్రరాయతసూభవ సుజనవిధేయ సుబ్బనాయు
నామధేయప్రణీతం బైనశ్రీమదాంధ్రవాల్మీకిరామా
యణ మనునిర్వచనమహాకావ్యమునందు
బాలకాండము.

శ్రీ రా మా ర్పణ మ స్తు.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్లో. నమోస్తు రామాయ సలక్ష్మణాయ, నమోస్తు చేన్యై జనకాత్మజాయై
నమోస్తు వాగ్భూవే పరాయ, నమోస్తు వల్మీక భవాయ తస్మై.

శ్రీః.

శ్రీసీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః.

శ్రీశారదాయైనమః.

శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీమదాంధ్రవాల్మీకిరామాయణము.

అయోధ్యాకాండము.

మత్సుగుణాభరణా!
ధీమత్కరణప్రసూనదీపితచరణా!
స్వామీ చిదచిద్ధవిణా!
శ్రీమహితా యొంటిమిట్టసీతారమణా! ౧

భరతుఁడు శత్రుఘ్నునితోఁడఁ దనమేనమామయింటికిఁ బోవుట.

కం.అనుగక్తు ననఘు శత్రు,ఘ్ను నిశ్యశత్రుఘ్నుఁ[1] గైక,కొమరుం డనుజ్ఞ
దనవెంటఁ దీసికొనుచుం, జనియెను దనమేనమామ,సదనంబునకున్. ౨

కం.తనకన్నతనయుపోలిక, ఘనతరసత్కారములను, గావించుచు లా
లన మొనరింపఁగ మాతులుఁ, డనయముఁ దమిఁ దమ్ముతోడ, నతఁడటనుండెన్. ౩

కం.అచ్చట నుండియు నిచ్చకు, నెచ్చినసుఖసంతతులను, నెలమిం గనుచుఁ
నిచ్చలు స్మరించు చుండిరి, సచ్చరితులు దశరథేశు, జనకుఁ వృద్ధున్. ౪

కం.కోసలధరణీశుఁడును బ్ర,వాసుల నిజసుతుల శత్ర,నరుణోపములఁ
భాసురతేజుఁడు గైకే,యీసుతశత్రుఘ్నుల నెద, నెప్పుడుఁ దలఁచున్. ౫

కం.తనయొడలన జనియించిన,ఘనబాహుచతుష్క మనఁగ, శ్రీనాథునకుఁ
దనయులు పురుషర్షభు లెవ, ననుపున నిష్టతము లైరి, నల్వురు మిగులన్. ౬

---

[1] భరతుఁడు భగవత్పరతంత్రుఁడు, శత్రుఘ్నుఁడు భాగవతపరతంత్రుఁడు.

శ్రీరామచంద్రకళ్యాణగుణనర్ణనము.

ఉ. అంతఁబలోన రాముఁడు మ♦హోత్కుఁడనుత్తమ తేజుఁ డెంతయున్
చంకడిప్రీతిఁ గూర్చుఁ దన♦తండ్రికి భూతములన్ విధాతృస
చ్ఛందమునన్ గుణాఢ్యుఁ డయి; ♦ స్వస్థయు రానణుఁ జంప దేవతా
బృందవనుల్ల సనాతనుఁడు ♦ విష్ణువు పుట్టె ధరన్ నరాకృతిన్. ౭

ఆ. అమిత తేజుఁ డైన♦ భూపుత్రకునిచేతఁ, గోసలేంద్రతనయు ♦ కోమరు మీఁదె
నమరనాథుఁ డైన♦యలసప్రజాపతిచే, హవను మీఁదఁ వెలుఁగు♦వదితివోలె. ౮

కం. అందమునన్ భుజవీర్యము, చందమున నసూయ లేమి ♦ జగతిస్థలి పై
నెందును బరిసింపఁగ ఋషు,నందనుని మనోజవుం[1] గ♦నంబడఁ డొకఁడున్. ౯

కం. ఎన్నఁగ యేనియుఁ దన్ను, న్నొన్నఁ బలికినను దాను ♦ నొడువఁడు కఱకుల్
నవ్వును మృదుపూర్వంబుగ, ద్రవ్వఁడు బ్రతివచన మిచ్చు ♦ దిర మగుశాంతిన్.

కం. ఉపకార మేమిపనికే, నెపుడే నించుక యొనర్పఁ ♦ నెలమిఁ గను సదా;
యపకారశతము సల్పిన, విపరీతము నెంచఁ డాత్మ♦విజ్ఞుం డగుటన్. ౧౧.

తే అతఁడు విలువిద్యఁ గఱచెడు♦నప్పుడైన, జ్ఞాననృద్ధవయోనృద్ధ♦సజ్జనులును
శీలవృద్ధులు సయినవి♦శిష్టజనులుఁ, గూడి సత్సంప్రదాయంబు♦గోష్ఠి జరుపు, ౧౨

కం. తియ్యసపలుకులు ప్రియముగ, నెయ్యఁడఁ దా మున్నపలుకు; ♦ నెసఁగినబలిమిన్
గ్రుయ్యించుఁ బరుల; ధీయుతుఁ, డయ్యుత్తమశక్తి కెద న♦హంకృతిఁ గొనఁడున్.

కం. కబ్బఱి లాడఁడు; గొలుచు, న్నిబ్బరమునఁ బండితులను ♦ నెఱిముదుసల్లన్;
బ్రబ్బినతమి జనులకు మున, ముబ్బించుఁ; బ్రజానురాగ♦యుక్తుఁడు బుధుఁడున్.

చం. కరుణ గలుంపు, లోఁగుపడ♦ గల్గెను గ్రోధము, బ్రహ్మవిద్గహీ
సుగతిఁ బూజలుం గనుపఁ, బ్రస్కిన వారికిఁ బొక్కుఁ బ్రోచు, ధ
ర్మరతుఁడు, పాయఁ డెందు నియ♦మంబు, సదా తుది, వంశవృత్త మా
దరమునఁ బల్కు నెప్పుడు, స్వ♦ధర్మము తొత్రము గొనియించెఁ జిన్. ౧౫

ఉ. దాన లభించుసవ్యశము ♦ తప్పక స్వర్గఫలప్రదాయిగా
దా నన నెంచు, భద్రరహి♦తం బగుకార్యముపొంతఁ బోఁడు, వి
ద్యానిధి, ప్రొద్దువోకయి ♦ ధర్మవిరుద్ధకథాభిలాషి గా,
డూనిక నున్నకోత్తరసు♦యుక్తుల గీవ్పలవోలె వక్త యౌ. ౧౬

ఉ కోపము లంట వెన్నఁడు, ని♦గూఢబలాఢ్యుఁడు, దేశకాలముల్
బాగుగఁ దా నెఱుంగు, నడి♦పైయము వాఁడు, ప్రశస్తభాషుఁడున్,
జేగ గ్రహించుఁ బూరుషులఁ ♦ జెచ్చెరఁ జూచినయంతమాత్రలో,
జాగిఁడు,[2] సదృష్టియుఁ డని, ♦ నాఘగుణంబున నిశ్చితుండునున్. ౧౮

తే ఇట్టి మేలిగుణంబుల♦ కిల్లు నావు, రాముచంద్రుఁడు జనులనో♦రాము డగుచుఁ
బ్రజల కిల్లను వెలుఁగలి♦ప్రాణ మయ్యె, నాఁగ రామాయణం బ్రనా♦రతము వారు.

---

[1] మనోజవుఁ = తెండ్రినిపోలినవానిని. [2] చాగి = దాత.

కం. వ్రతముల విద్దియలును సవ,సిత మొనరిచి స్నాతుఁ డగుచుఁ ♦ జెలఁగెం, జదివెఁ
శ్రుతులను నాంగములుగ; రఘు,పతి శస్త్రాస్త్రముల జనకు♦పైఁ జేయఁ దలంచెన్. ౧౯

సీ. వినుతసంప్రథముగ ♦ వెలయించె ధరి మించ, జనకనంశంబును ♦ జననికులము,
నాథు వదీనుండు ♦ సతోన్నతి బుజువర్తి, ధర్మార్థచర్మన♦తత్పరులగు
ద్విజులచే శిష్టులౌ♦వృద్ధులచే శిక్షి,తుండు త్రివర్గ వి♦మండు ప్రతిభ
నమను లౌకికసమ♦యాచారకృతకల్పుఁ, డును వర్తనసమస్థుఁ♦డును నిభృతుఁడు

తే. సంపృతాకృతి,గలఁడు బౌ♦సటయు;గుప్త,మంత్రుఁడు నమోఘు మైనయ♦మర్షహర్ష
ములను గలఁ డార్జనవ్యయ♦ములకుఁ దగిన,కాలముఁ జక్కఁదెలిసిన♦ఘుసమనీషి.

సీ. దృఢభక్తియుక్తుఁడు ♦ స్థిరబుద్ధిగలవాఁడు, దుసుమమాటలు నాల్క♦తుదకుఁ దేఁడు
చెనఁటియర్థమునకుఁ ♦ జెడుజనంబులకును, మమతసేయఁడు లేశి♦మాత్ర మైన
మందుఁడు గాఁడు స్ప♦మత్తుండమును గాఁడు, తనతప్పనొరుతప్పఁ ♦ దగ నెఱుంగు
శాస్త్రంబులను జక్కఁ♦జదువరి మే లించు, గుణి పురుషాంతరఁ♦గోపదుండు

తే. ప్రగ్రహానుగ్రహోదిస♦త్ప్రేక్షితులను, జరిపు న్యాయంబుకోవిదుఁ; వి♦చక్షణుండు
మంచివారిలఁ జేర్చుట ♦ మనుచుటందు, శాస్త్రసన్గ్రహముసయందు ♦ స్థానవిదుఁడు.

సీ. ఆర్జనమందు నుపాయంబు గలవాఁడు, వెచ్చ మొనర్చును ♦ విధహితముగ
వ్యామిశ్రకము శౌ♦స్థానళిట్టులుఁ, గిడుమిటి ధర్మార్థ♦కలన సాక్షయి
నలనుఁడు గాఁడు నై♦హారికంబులు శిల్పి, సను లెఱుంగును సన్ధి♦భాగవిదుఁడు
ఏనుఁగు గుఱ్ఱంబు ♦ నెక్కంగ నేర్చును, శిక్షింప నేర్చును ♦ జెనఁటివాని

తే. విల్లుపట్టిన వారిలో ♦ నెల్ల శ్రేష్ఠుఁ డతిరథులకెల్ల నిర్వోఢ♦మాటలాడు
తాస యభిముఖుఁడౌచు శౌ♦ర్యవు నణంచు,నండు నడపింప జంతురూఢు♦డండగలిని.

కం. వీకునఁ బెనుఁగోసంబున, నాకాకోసుగదమంబు ♦ బ్లైనను దాఁకక్
జీకాకుపఱిచి తోలును, భీకరిరణమున సజయ్య♦వీక్రముఁ డిగుటన్. ౨౩

ఉ. కుందఁ డసూయచేత, జిఱి♦కోపుఁడు, గన్నవ మంగ నెట్టిదో
డెందమునం దెఱుంగిడఁ, క♦పేదిబలాఢ్యుఁడు నయ్య నీసి నీ
నిం దెగి సుశాసముం గొ♦నఁడ, ♦ సచ్ఛలుఁ డాలనశౌనుగిశ్వముం
జెందఁడు, మత్సరంబు మదిఁ ♦ జేర్చఁడు, పొంగఁ డసూయ లీర్ష్యలన్. ౨౪

కం. గీప్పతి బుద్ధిబలంబుం, సప్పనిపే పీర్యమును శీమను ♦ దీపు నిశ్చయము సం
తర్పిత భూసన్మోదుఁడు స,మాప్తవరంబొక్కఁడు పుత్రార్థం ♦ బన్నిజగములన్. ౨౫

కం. శాంతముఁ జెఱకరము ప్రజా,కాంతముఁ జెఱ జనకపాస్తి ♦ కరములు సగుచుఁ
దాంతముఁ జెఱ గుణములు ది,క్కాంతుఁడు కాంతులను బోలెఁ ♦ గిడుఁగాఁబల్లన్. ౨౬

తే. అనఘు నిష్టప్రతాప్యుని ♦ నస్మదీప్సిత్యు,నిక్రమునిఁ రాము గుణధాము ♦ వినితధాము
లోకపాలోపమునిఁ గోరెఁ♦శ్రీకటముగ,నసమమతీ కాంత దనపాశ్చ♦ల్లభుఁడుగ.

దశరథుడు రామచంద్రు యువరాజుఁ జేయ యోజించుట.

చం. అతులిత తాదృశామలగు♦ణాఢ్యుని బుత్రునిఁ గాంచి యెట్టు లే
బ్రతికియ యుండఁగా ధరణి♦పట్టముఁ గట్టఁ గలాఁడ వీనికిఁ?
ముతుకఁడ నైతి, వీనియెడ ♦ మోహము తద్దయుఁ బెద్ద నాకు, నే
గతి నభిషిక్తు రామవిభుఁ ♦ గాంతునొ యంచు విచారయుక్తుఁ డై. ౨౮

ఉ. ఈతని రాజుఁ జేయుటయ ♦ యెంతయు నిష్టతమంబు, లోకసం
ఘాతమువృద్ధిఁ గోరు, జన♦కాంక్షమునై ననుకంప మెండు, వి
ఖ్యాతిగ నృష్టినుంతుఁడగు♦నంబుదవాహుఁడు వోలె లోకులం
బ్రీతులఁ జేయు చుండుఁ, గడు♦మెచ్చిడు నాయెడకంటె వారికిన్. ౨౯

కం శమనబలదమనులకుఁ[1] దా, సముఁడు పరాక్రమమునందు; ♦ సరి గురు వునకుఁ
సుసతి; ధృతి మేరుశైలో,సముఁ డగు; నాకంటె సుగుణ♦వంతుఁడు దలఁపన్. ౩౦

కం సన్నుతచరితుఁడు పుత్రుం, డిన్నేలను నేలు చుండ ♦ నీవయసున నే
గన్నారఁ గని యధాగతిఁ, బన్నుగ స్వర్గమున కరుగఁ♦భాగ్యము గలదే. ౩౧

తే. అనుచు లోకోత్తరంబును ♦ నప్రమేయ, మన్యరాజన్యదుర్లభ ♦ మైనసద్గు
ణాళిగలరాము యౌవరా♦జ్యంబునందు, నిలుపఁ దలఁచెను సచివోక్తి♦నిశ్చయించి. ౩౨

కం. దివి భువిఁ బొడమును నుండెడు, నవశేషునో త్పాతములను ♦ నాస్థానవునన్
నవిలినముదిమిభరంబును, నవనివిభుఁడు ప్రజ్ఞఁ డగుట ♦ నాలోచించెన్. ౩౩

కం. రామునకును ముఖనిర్జిత,సోమునకును స్వోత్కలిత♦శోకాపనయో
ద్దామునకును సద్గుణని,స్సీమున కగు ప్రజలరక్షి ♦ చింతించి మదిన్ ౩౪

కం తనకును బ్రజకును శ్రేయము, ననుపుగ గూర్పంగ నవని♦నాథుఁడు కాలం
బును జనుదెంచుట గని శ్రే,యును దీనరపడఁగ సాగె ♦ మదిఁ దత్కృతికై. ౩౫

దశరథుడు రాముని యువరాజుఁ జేయఁ బౌరులతో నాలోచించుట.

కం సుంశేవమునకై పతి సా,మంతుల నానావిదేశ♦నృపిజపముల భూ
కాంతుల ముఖ్యుల నంపఁ, బంతమునఁ బిల్వఁ బనిచె ♦ జానపదాలిన్. ౩౬

కం. చెప్పులకుఁ బండువుగా వా, రనుల నిపం గలుగుఁగాక ♦ యని దూరపుభూ
ధవులగు కేకయజనకుల, ననునీతి పిలువ నంపఁ ♦ డియ్యెం ద్వరిచేఁ. ౩౭

కం. వచ్చినతక్కటివారికి, విచ్చలవిడి నుచితరీతి ♦ నిష్టములు సొమ్ముల్
పెచ్చుగ నిడి ప్రజకు న్నిధి, యిచ్చెడిగతి దర్శనంబు ♦ నిచ్చెం బిపపన్. ౩౮

చం. అరిబలహంత యాదశరథ♦ధానవినాథుఁడు కొల్వు దీరఁగా
వరుసగ నున్నభూమిధన♦వద్యులు వచ్చి నృపాలనత్త మూ

---

[1] యమనుఁడు – ఇంద్రుఁడు, శమనుఁడు = యముఁడు.

సురుచిరపీఠవర్గముల ♦ సొంపుగ సమ్ముఖు లై రహింపఁగా
నరత, మహీశుఁ డొప్పె విబు♦ధౌఘసమాసృతశక్రుకైవడిన్. ౩౯

← దశరథు నుపన్యాసము. →

చం.కలయఁగఁ జూచి యాయవని♦కాంతుఁడు నిండుసభన్ వచించె ని
స్తులహితహర్షహేతు వయి ♦ తోరపుఁగీర్తి ఘటింప నైనమే
ల్పులుకులు దుందుభిస్వనని♦భంబు గభీరము రాజయోగ్యము
న్లలితము మాధురీధురము ♦ నన్యము నాగతి మేఘఘోషముఁ ద్రై. ౪౦

కం.కడుపునఁ బుట్టినబిడ్డల,వడువున నాపూర్వ లెల్ల ♦ వసుధాప్రజలన్
దడవుగ రక్షించిరి కడు,విడి నిది మీ కెల్లరకును ♦ విదితం బె కదా? ౪౧

తే. అట్టియిక్ష్వాకుకులమునఁ ♦ బుట్టి నట్టి,యేను బూర్వులు పాలింప ♦ నెసఁగి సౌఖ్య
మునకు న్వర్ణంబునొజగం♦బునకుమిగుల,శ్రేయమునుగూర్ప యోజన♦సేయువాఁడ.

కం.పెద్దలు నడచినత్రోవన, తద్దయు హెచ్చరికతో య♦ధాశక్తిగ నేఁ
బద్దుగ రక్షించితిఁ బ్రజ, నిద్దియు మీమూనసముల ♦ కెఱుకయ కాదే. ౪౩

కం.భూతలహితముం జల్పఁగ, నేతరుణమునందుఁ గోరు♦నీమే నిట్టుల్
శ్వేతచ్ఛత్రమునీడను, ఖ్యాతిగ దుర్భరజనైక♦కలితం బయ్యెన్. ౪౪

కం.అఱువదివే లేఁడులు నా, కఱిగొఱి లేకుండఁ గడచె ♦ నంగంబును నో
టఁతియెను, దెఱపును మఱపును,నఱలకమును హాయి నుండ ♦ వాంఛ జనించెన్.

ఉ. ఎంతయు ధైర్యశౌర్యములు ♦ నేపుఁ గలాఁడు, జితేంద్రియుండు, దు
ర్దాంతవసుంధరాభరణ♦దార్ఢ్యయుతుండును, ధర్మశీలుఁ, డే
కాంతము దాల్పఁగాఁ దగిన♦గాఢభరంబును మోచి మోచి వి
శ్రాంతికి నాస చేసితిఁ, ది♦రంబుగ నాకు ననుజ్ఞ నీయరే. ౪౬

ఉ. ఇచ్చటఁ జేరి యుండెడిద్వి♦జేంద్రుల కందఱి కిష్ట మేని, మీ
రిచ్చగ నౌనటం చనెద ♦ నేని, మదాదిమపుత్రి రామునిన్
గ్రచ్చఱ ధూతశాత్రవు, బు♦రందరసన్నిభు, ధార్మి కాగ్రణిన్,
సచ్చరితున్, మహామహుని, ♦ సర్వగుణంబుల మత్సమానునిన్. ౪౭

తే. పుష్యమునుగూడియున్నట్టి♦పూర్ణచంద్రు, చందమునఁ నేనుయూహరా♦జ్యలబురాము
ధర్మభృద్వీగు నరసింహు ♦ శర్మ యుక్తిఁ, బూన్పఁదలఁచితి మీచిత్త♦ముల నెఱింగి.

తే. నాథుఁ డగువేనిచేతను ♦ నాధవత్త,రం బగుచు ముజ్జగంబులోన్ ♦ రమణమీఱు
నట్టిశ్రీమంతుఁ డౌలక్ష్మ♦ణాగ్రజుండు, జగతి కనుగూపవిభుఁ డాట ♦ దగున కాదె?

కం.ఇప్పుడ యీభూభారము, నెప్పరమున రామునందు ♦ నిలిపి ధరణి కీ
గొప్పగుశ్రేయముఁ గూరిచి, తప్పట భారంబు నేను ♦ దద్దన సుఖింతున్.

కం.అను వగుప్రయోజనం బిది, యొనరించున యేని, మంచి♦యోజన యిది యే్
నొనసాగించుట యెటు లో, యనుమతిని నొసంగుఁడీ మ♦హాజనులారా![1] ౫౧

కం ఇంతకు లెస్సయుఁ గలిగినఁ, జింతింపుఁడ; యంటిఁ బ్రేమ♦చేత; స్వజనతా
చింతకుఁ గడుమే లగు నడు,నంతరపున్వారు హితము♦ నాలోచింపన్. ౫౨

చం.అని జనపాలుఁ డాడిన మ♦హాముద మంది నృపాలి వర్షముఁ
నిరుచుఘనంబుఁ గాంచి భువి♦ నిండఁగఁ గేకలు నైచు నెమ్మిపిం
డెనయఁగ మేలుమే లనుచు♦ నెంతయు మెచ్చురవంబుపేర్మిఁ గం
పనమును గాంచెఁ దగ్గభయ♦ బాధముగాఁ బ్రతిశబ్ద మిచ్చుచున్. ౫౩

పౌరులు శ్రీరాముఁడు యువరా జగుటకు సమ్మతింపుట.

తే. అంత ధర్మాత్మవిమ డైన♦యనినాఘ,వాక్యముల విని బ్రాహ్మణ♦వరులు పౌర
జానపదులనుగూడి యో♦జన యొనర్చి,యిట్టు లని రేకమతు లయి♦ నృపతి.

కం.ఏఁడులు పూఁడు లనెన్నియొ, యేఁడా ! వేవేలు చనె మ♦ఱిఁ నృద్ధుఁడవు
వేఁడెదము రామచంద్రుని, బోడిమి యువరాజుఁ జేయ♦ భూతలమునకున్. ౫౫

కం.కోరుదుము మహాబాహుని, శ్రీరఘువరు భీమబలుని♦ శ్రీరాముఁ గనఁ
వారణయూథాధిపయా,నారోహణ ఛత్రసంగ్ర♦హానకమలుఁన్. ౫౬

కం.అని వారెల్లరుఁ బలికిన, విని వారిమనఃప్రియంబు♦విధ మెఱుఁగఁగ నే
మిని దెలిఁయునివానిఁ దెలిఁ,జనపాలకుఁ డనియె నెల్ల♦జనములుఁ గనుచున్. ౫౭

కం.జనపతులారా ! నానుడి, వినివినకయమున్న రాము♦ విభుఁ గోరితి నే
మన మీతనికడముఁ జూడఁగ, ననుమానం బయ్యె నిశ్చ♦యం బొడరదయా. ౫౮

కం. లేనో? ధర్మాత్ముఁడ నేఁ, గానో? ప్రజ కెల్ల సుఖముఁ♦ గల్పింపనో? నే
బోనో మీమతి? మీ రే,లా నానుతు రాజుఁ జేయ♦ లాలసపడఁగిన్? ౫౯

పౌరులు శ్రీరామునిగుణములు వర్ణించుట.

సీ. అనుచు మహాత్ముఁ డా♦డిన విని వారెల్ల, నొక్కమాటగ నిట్టు♦ లూఁది యనిరి
భూపాల! వేనునిఁ♦ భుండు గాముని యందుఁ, గిల్బిషగుణములు♦ గలవు పెక్కు
లానందకరము ల♦య్యవి ముచ్చటింతుము, వినవయ్య వీనుల♦విందు గాఁగ
సత్యశౌర్యుఁడు రామ♦చంద్రుండు నిర్మలు,ణంబులఁ బరుఁడు స్వ♦కీయకునకు

తే. మేటియిక్ష్వాకులం దెల్ల♦ మేలుబంతి, రాముఁ డాద్యనఘర్షి♦రాయణుండు
లోకమున సర్వనినుతను♦ల్లోకుఁ డతఁడె, రామునలనజనించె ధ♦ర్మంబు సిరియు.

సీ. చంద్రునికీర్తి ప్ర♦జాపంజనంబున, ఘ్రాసాటి విమలత్వ♦మాగుణమున
ననుపమబుద్ధి బృ♦హస్పతితుల్యుండు, విబుధేంద్రునకు జోడు♦ వీర్యమునను

[1] ఏకార్యమైనను బూర్వాచారులు ప్రజానుమతిని జేయుచుండుగాని తమ యిష్టప్రకారము స్వతంత్రించి చేసినవారు కారు.

సకలధర్మజ్ఞుండు ♦ సత్యసంధుండును, శీలవంతుఁ డసూయుఁ ♦ జేర నీఁడు
అపరాధులకు నైన ♦ నాదరంబునె చూపు, దుష్టుల కూఱిట ♦ దోఁపఁ బలుకుఁ
తే. గృతము మఱవనండు నిర్దించె ♦ నింద్రియముల, మనసు మెత్తన స్థిరపతి ♦ మధురవాది
నిజమురియు[1] నాలకించెను ♦ నిఖిల మార్య,వృద్ధసద్విప్రులను గొల్చి ♦ విహితరీతి.
కం.వీరుఁడు రణవితరణముల, ధీరుఁడు సురమర్త్యపూర్వి♦దేవావిదితం
బై రాజిలునస్త్రాళి వి,శారదుఁడును సాంగవేద♦చతురతరుండున్. ౬౨
కం.వ్రతవిద్యల స్నాతుం డ,ద్భుతముగ గాంధర్వ[2] మెఱుఁగు ♦ బుధనుతుఁడు మహా
మతి కళ్యాణాభిజనుం, డతులితసద్గుణగరిష్ఠుఁ ♦ డమలుఁడు సతమున్. ౬౩
కం.దురమున్నక్కై లక్ష్మణుతోఁ, బురమును బల్లెలను గావఁ ♦ బోయి యరుల సం
గరమున నిర్దింపక తా, మరలఁడు సుమి; శరణమన్న ♦ నున్నించుఁ గృపన్. ౬౪
సీ. రణరంగమునునుండి ♦ క్రన్నఁటి వచ్చుచో, రథమునఁ నేఁ గుంజ♦రమునఁ నేని
తనయిల్లుచేరక ♦ మునుమున్న పౌరుల, నందఱఁ గనవారి♦యట్ల చీరి
కుశలంబు లడుగు మీ♦కొడుకుల కరుస మే, యిల్లాండ్రు లెస్సలే ♦ భృత్యజనులు
శిష్యులు సుఖులె కా♦ క్షేము మే యగ్నులు, జనదాఁటి పోవుగా ♦ చాగ్రగణము
తే. లల్లురును నాఁడుబిడ్డలు ♦ నలరువారె?
సౌఖ్యవతు లొక్కొ కోడండ్రు ♦ సాధులార!
యనుచు జనకుండు బిడ్డన ♦ ట్లుపగుఁ గ్రుచ్చి
క్రుచ్చి పేర్చేర నందఱఁ ♦ గుతుకమునను. ౬౫
కం.వ్యసనంబులు జనములకును, బొసఁగినఁ దా నధిక దుష్కృత♦మును బొందును; సం
తసమును గన జనములు సం,తసమును దా నొందుచుండుఁ ♦ దండ్రివిధమునన్.
సీ. బహుళసంకటములు ♦ ప్రాప్తించె నేనియు, సత్యంబు దప్పని♦చదువుకాఁడు
ఎగచుచో శత్రుల ♦ నింద్రచాపముఁ బోలు, వెనువిల్లు ధరియించు♦బిరుదుకాఁడు
రోమంబ యేని సం♦తోమంబ యేనియుఁ, బొల్లు వోవఁగ నీఁడ♦పోటుకాఁడు
ప్రత్యక్షమైననా♦రాయణునట్టుల, నెఱి మించు తే జొప్ప♦నీటుకాఁడు
తే. సూటి తప్పనిబాణంబు ♦ నేటుకాఁడు, మంచియుక్తుల గురుఁబోలు ♦ మాటకాఁడు
పాటి దొఱఁగనికధలందు ♦ నేటుకాఁడు, దేవపతి యైన నీతని♦దీటు కాఁడు. ౬౭
కం.ఇమ్మున విండుల నగుకను,బొమ్మలు గలవాఁడు విషయ♦ములకై చపల
త్వమ్మును బొరయనివాఁడు న,హమ్మతి లే కుండువాఁడు ♦ నతిమహిమాండున్. ౬౮
కం.ఈలోక మేల యొక్కఁడె, త్రైలోక్యం బైన నేలఁ ♦ దగు; వధ్యులనే
పాలార్చెడిని; నవధ్యుల,జోలికిఁ బోవండు సత్య♦శూరుం డగుటన్. ౬౯

---

[1] నిజమురి = సత్యవాది. [2] గాంధర్వము = సంగీతము.

కం.సంతస మిడుపురుషున కే,కాంతము ఘటియించుఁ గామి♦తార్థములఁ; భా
స్వంతుఁడు కరములఁబోలెఁ,శాంతప్రజాకాంతగుణగ♦ణంబుల వెలుఁగున్. ౨౦
తే. అట్టిరాముని సత్యశౌ♦ర్యాదిధాము, నఖిలసజ్జననుతసద్గు♦ణాభిరాము
లోకపాలోపమునిఁ గోరె ♦ బ్రాకటముగ, వసుమతీకాంతదనకూర్చు♦వల్లభుఁడుగ.
కం.ఈరీతిని ద్వత్సుకృతా,ధారుని శ్రీరాముఁ గంటి ♦ తనయునిఁగాఁ నీ
వోరాజ! యేమిపుణ్యమొ, మారీచుఁడు కళ్యవర్షి♦మాడ్కిఁ జూడన్. ౨౨
కం.రాముఁడు సుఖ యగుఁ గావుత, రాముఁడు చిరజీవి యగుచు ♦ రంజిలుఁ గాత
రాముఁడు నిరామయుం డగు, రామునకుఁ దేహబలము ♦ గ్రాలెడి నెపుడున్.
కం.అని వేల్పులు గంధర్వులు, జనములుఁ బన్నగులు రాష్ట్ర♦జనపదములఁ బ
ట్టనములఁ బరదేశంబుల, మనసీమను గోరుచుండ్రు ♦ మహిపా ! సతమున్. ౨౪
ఉ. రామునిమేలు గోరి నగ♦రంబున రాష్ట్రమునందుఁ బక్కణ
గ్రామములందు నిత్యముఁ ద్రి♦కాలములందును నెల్ల వేల్పులఁ
నేమమునఁ భజింత్రు తరు♦ణీమణులుఁ ముసలాస్త్రీలునున్
గ్రామజనాదినాగరులు ♦ రామునిఁ దప్ప స్మరింప రెవ్వినిన్. ౨౫
సీ. ఇందీవరశ్యాము ♦ సౌందర్యజితకాము, గమనీయగుణపాత్రు♦ గంజనేత్రు
శాత్రవమదనాశు ♦ జనరసనావాసుఁ, గరుణాలవాలు సుం♦దరకపోలు
నవయూవనోద్దీప్తు ♦ నన్యయశఃపూర్ణు, జలనిధిగంభీరు ♦ శైలధీరు
సజ్జనతాసక్తు ♦ సత్యధర్మనుయుక్తు, మంజులమృదుభాషు ♦ మధితదోషు
తే. యూవరాజ్యపదంబున ♦ నలరు చుండఁ
జూడఁ గాంక్షించెదము మేము ♦ శుద్ధమతిని
మాహితముఁ గోరి యీమహీ♦మాహితంబు
వే సమాహితమును జేయ♦వే యటంచు. ౨౬

పట్టాభిషేకసంభారంబులు గూర్ప దశరథుఁ డాజ్ఞాపించుట.

కం.పుంజిల్లొనుసంతసంబున, సంజలి ముకుళించి యెల్ల ♦ రాజిన విని లో
రంజిలి వారికి రఘుకుల,కుంజరుఁ డత్యంతముదము ♦ గులుకఁగఁ బలికెన్. ౨౭
ఆ. ఏమి నాయదృష్ట ♦ మెంతయుఁ బ్రీతుండ, నైతి నార్యులార ♦ యైకకంఠ్య
ముగను నాతనూజుఁ ♦ బూన్పంగ యూవరా,జ్యంబు నీర లెల్ల ♦ సమ్మతింప. ౨౮
తే. ఆనుచు వారల నెల్ల మ♦న్ననలఁ దనిపి, వామదేవవసిష్ఠుల♦వంకఁ జూచి
వలయుసంభారములఁ గూర్ప♦నలయు మీరు,శ్రీరఘూత్తముపట్టాభి♦షేకమునకు.
కం.నైత్రము సర్వేనుఖశ్రీ,పాత్రము ఫలపుష్పనికర♦భరితోరువనీ
గోత్రము పుణ్యం బిది నా,పుత్రుని యుపరాజుఁ జేయఁ ♦ బోలును నిపుడే. ౩౦

కం.అని జనపాలుఁడు విరమిం,చిన మేల్ మే లనుచు జనము ♦ చెచ్చెర ఘోషిం
చిననినద మణఁగ మెల్లన, మునివరుని వసిష్ఠు రాజ♦ముఖ్యుఁడు పలికెన్. ౮౧

కం.రామాభిషేకమున కిపు, డే మీ రుపకరణములను ♦ నేర్పఱుపుఁ డనం
గా మాని యరత వఱలెసి, ధీమహితుల మంత్రివరుల ♦ దిక్కుం గనుచున్. ౮౨

వసిష్ఠుఁడు మంత్రులతో వలసినసంభారములఁ జెప్పుట.

సీ. బంగారు రత్నముల్ ♦ బలులు నోషధులును, లాజలు శుక్లమా♦ల్యములుఁ జేనె
గమ్మనినేయియుఁ ♦ గారికపుట్టంబు, లరదంబు ధ్వజము స♦ర్వాయుధములుఁ
జతురంగబలము ను♦స్తంబేరమము వెలి,చామరంబులు వెల్ల♦ఛత్ర మొండుఁ
బైడికుండలు నూఱుఁ ♦ బైడికొమ్ములయొద్దు, సంపూర్ణమూవ్యాఘ్ర♦చర్మమొకటి

తే. చందనము లోనుగాఁగ నె♦ష్టవ్యములును
వేగుఁబోకకు ముంద పృ♦థ్వీశ్వరేంద్ర
నగ్నిగృహమునఁ జేర్పుఁడీ ♦ యనఘులార
యనుచును వసిష్ఠ మానీంద్రుఁ ♦ డనియె మఱియు. ౮౩

కం.హారంబులఁ జందనమున, ద్వారంబుల నంతిపురిని ♦ బట్టనముఁ శృం
గారింపుఁడు చల్లుఁడు ప,న్నీరంబుల ధూప మిడుఁడు ♦ నెఱిబుగులుకొనన్. ౮౪

కం.పాలుపెరుఁగుతో నొకనూ, ర్వే లగుద్విజులకును లెస్స ♦ రేపకడఁ మీ
రాలస్యము లే కన్నము, చాలఁగ నిడ వలయు భక్తి ♦ శ్రద్ధయుఁ దోఁపన్. ౮౫

కం. రేపటియుదయంబున మీ, రోపిక దక్షిణలతోడ ♦ నుర్వీసురులఁ
వే పిలిపించి యొసంగుం,డీ పేలలు నేయి పెరుఁగు ♦ నెయ్యము మీఱన్. ౮౬

కం.ఇనుఁ డుదయించినయా వెం,టనె యగుఁ జుఁడి స్వ స్తివాచ♦నము; దానికి నై
ఘను లగువిప్రులఁ గూర్పుం, డనఘోత్తకులార! పీఁట ♦ లమరింప రయా. ౮౭

కం.కట్టింపుఁడు కల్వడములఁ, గొట్టింపుఁడు సున్న మన్ని ♦ కూటములందుఁ
దట్టముగ నీరు చల్లఁగ, దిట్టము గావించి మ్రుగ్గు ♦ దీర్పింప రయా. ౮౮

కం. తాళంబులతోనర్తక, జాలంబులతోడ వార♦సతులుఁ సొగసుల్
మేలిమిగఁ జేసికొని భూ,పాలయము ద్వితీయకక్ష్య♦మ్ము దుండఁ దగున్. ౮౯

కం. దేవాయతనంబుల[1] భూ, దేవులు పూజింప వలయుఁ ♦ దెగ కన్నాదుల్
వావిరి మాల్యాదులుఁ జై, త్యావళులం దిడఁగ వలయు ♦ నర్హక్రియలన్. ౯౦

కం.రామాభ్యుదయోత్సవమున, భామానితమండలాగ్ర♦భాసితయోధుల్
దా మాని మంచిచేలలు, భూమీశాంగణముఁ జొరఁగఁ ♦ బోలుఁ తీవిన్. ౯౧

కం.అని కార్యంబుల నెల్లను, గొనకొని వచియించి, నృపతి♦కుంజరునకుఁ దాఁ
బొనరింపవలయు పనులఁ, వినిచి యచట నుండి తీర్చె ♦ వివిధంపుబనుల్. ౯౨

[1] శ్రీతాయుగమంచును దేవాలయములు నర్చాపూజలు గలవు. ఇక్ష్వాకుల యిలువేల్పు శ్రీరంగనాయకుఁడు.

తే. అన్ని కార్యంబు లీరీతి ♦ ననువుపఱిచి, వామదేవవసిష్ఠులు ♦ భూమినాథుఁ
గాంచి కావించితిమి యెల్ల ♦ కార్యముల న,టంచు నచియింపనాతఁడుఁ ♦ మించె నెలమి.

దశరథుఁడు శ్రీరాములను సభకుఁ బిలిపించుట.

ఉ. అంత సుమంత్రు జోడు సుకృ ♦ శాస్త్రకు నిష్పమ రామచంద్రు నా
పాంతకుఁ దోడి తెమ్మనుడుఁ ♦ బోయె నతండును దోడి తేర; భూ
కాంతుఁడు నాల్గుదిక్కు-లను ♦ గల్గునృపాలురు మ్లేచ్ఛనర్యశై
లాంతవనాంతవాసులు స ♦ యంబున నూరెలఁ గొల్వఁ గొల్వనన్. ౯౪

కం. అమృతాంధసులు[1] భజింపఁగ, నమరేశ్వరుఁ డనఁగఁ బొల్చి ♦ యతులప్రాసా
దమున నట నుండి యుజ్జ్వలవిమలశ కాంగంబునందు[2] ♦ వెలిఁగెడి వానిన్. ౯౫

సీ. కనియెను శ్రీరాముఁ ♦ గమనీయగుణధాము, సారంగగమనుఁ గం ♦ జాతనయను
నాజాను బాహు నీ ♦ లాంబుదసమదేహు, మిహికాంశువదను గాం ♦ భీర్యసదను
గంధర్వపతితుల్యుఁ ♦ గరుణారసాతుల్యు, సన్నుతతత్త్వఁ బ్ర ♦ శస్తసత్త్వ
సౌదార్యగుణసాంద్రు ♦ నఖిలావనాతంద్రు, నగధీరు లోక తా ♦ పహరు

తే. భయవశుర్వాధితస్తభూ ♦ ప్రజలు కెల్ల, హార్దమం డగుపర్జన్యు ♦ నట్టివాని
మహితకృపగు-సౌదార్య ♦ సుహృదకలిమిఁ, బురుషుమనమైనఁదాఁజూఱ ♦ పుచ్చువాని.

కం చూచియుఁ జూచియు నెం తేఁ, జూచియు సంతృప్తిలేక ♦ సొక్కుచు నుండఁ
వే చనుదెంచె రథం బా, రాచనగరిద్వారసీమ ♦ రహి డాయంగన్. ౯౭

తే. అంతటసుమంత్రుఁ డవనిజా ♦ కాంతునకును, దానుగైదండయొసఁగి ర ♦ థంబునుండి
దించి తండ్రిని గనఁ బోవు ♦ దేవనిభుని, వెనుకఁ బ్రాంజలి యగుచును ♦ జనుచునుండె.

కం. జనకునిఁ గనునుత్సుకతఁ, జనవర్యుం డుండురాజ ♦ సదనాగ్రంబుఁ
జనకసుతాపతి యెక్కెను, వినయంబున మోడ్పుఁగేలు ♦ వెలయం దటిసెన్. ౯౯

ఉ. ఘంటినభక్తి రాముఁడను ♦ నచ్చితి సంచును దండనత్పదా
మం బొసరించి నిల్వ సుతు ♦ మానవపాలుఁడు చూచి హర్షవే
గంబునఁ గౌఁగిలించుకొని ♦ కాంచనరత్నమయాసనంబునం
దింబుగ నుండఁగా రఘుకు ♦ లేశ్వరు రాముని బంచె నర్థిలిన్. ౧౦౦

కం. దిననాథుఁ డుదయసమయం, బున మేరువుఁ గాంతియుక్త ♦ ముగఁ జేసెడిమా
డ్కిని రాముఁడు తత్పరమా, సనమును రహి మీఱఁ జేసె ♦ స్వప్రభమహిమన్. ౧౦౧

కం. కౌసల్యాసుతసహితం, బై సభ రాజిల్లెఁ జక్ర ♦ లగుచుక్కలచే
భాసుర పుగుశారభ్రము, వాసి సుధాకరునిచేత ♦ భాసిలుభంగిన్. ౧౦౨

కం. అద్దంబునఁ గన నగుతన, నిద్దపుహావంబు వోలె ♦ నృపతియుఁ దనయ
ట్లద్దిర వెలుంగురాముని, ముద్దులసుతుఁ గాంచి మిగుల ♦ మురియుచుఁ దనలోన్.

[1] అమృతాంధసులు = దేవతలు. [2] శకాంగము = దేహము.

కం.చిన్ని[1] చిఱునవ్వు మోమున, వన్నియ చిలుకంగ హాయల ♦ నఱలెడివానిన్
జిన్నారిసుతునిఁ గనుచుం, గన్నారంగ ననియె హరికి ♦ కౌశల్యపుత్రిన్. ౧౦౪

దశరథుఁడు శ్రీరామునకుఁ దనయభిప్రాయంబుఁ దెలుపుట.

ఉ. నాయన రామచంద్ర! నిను ♦ నాయనుహాపగుగాఢ్య పట్టపుం
దోయజనేత్రయందు సుత♦మూజునిఁ గంటిని, నీవునుఁ ముహా
మేయగుణాళి లోకులకు ♦ మె చ్చొనరించితి, పుణ్యయోగమం
దే యవరాజుఁ జేయు మని ♦ నెంచితి నిన్నుఁ గుమారకాగ్రణీ! ౧౦౫

కం.నీవు స్వభావముచేతనె, వావిని విసయంబు సుజన♦నర్జితగుణసం
భావనయుం బొందితి; నీ, కేవిధమున నీడు లేమి ♦ యెఱుఁగుదు నరయన్. ౧౦౬

మత్తకోకిలము. నీ వెఱుంగని యట్టినీత్యవి♦నీతు లున్నవె యెందునే?
నేవి క్రొత్తగ నీకు నేర్పుఁగ ♦ నేను నేర్తుఁ గుమారకా!
భావితావృతిఁ జేసి పుత్రక♦నన్నలత్వముఁ వేర్చి నే
నేవిధో యొకకొన్నిటిఁ వచి♦యించెద స్వనుఁ నందనా! ౧౦౭

సీ. విసయవంతుండ వై♦ విజితేంద్రియుండవై, నిశ్యసుశీలి వై♦ నెగడనయ్య
కామంబు క్రోధంబు ♦ గలిగించు సట్టిదు,గ్విష్యసనంబులను బ్రీతి♦పడకునయ్య[2]
తఁక్ష కాదిఁ బరోక్ష♦నశేఁ దన్నుచును మంత్రి,తతుల సమ్ముఖమునఁ ♦ దనుపవయ్య
ధనధాన్యములకొట్లు ♦ తతశస్త్రశాలలు, వెలితి వోకుండఁ జూ♦ పెట్టవయ్య

తే. యిట్లు ధరయేలుచున్నన♦ చేంద్రుఁగాంచి,ప్రకృతిజనులెల్లసంతోష♦భరితులగుదు
రతనిహితనయ్యలెల్లరు ♦ నమృత మొంది, సంతసిలు వేల్పులట్టుల ♦ సంతసింత్రు.

కం.అని బోధించుచు నుండఁగ, విని రాముని మిత్రనరులు ♦ వేగ పరువునన్
జని చెప్పిరి కౌసల్యకు, జనపాలునినవనసరణి ♦ సంతస మారిన్. ౧౦౯

కం.ఆరామామణి యొసఁగెను, శ్రీరామునివార్త యనుసు♦హృన్వర్యులకున్
మేరలు మీఱు ధనంబులు, హారింబులు వివిధమణిమ♦యూకల్పంబుల్.[3] ౧౧౦

చం.జనకుని సన్నతిం దనిపి ♦ స్వంచన మెక్కి రఘూత్తముండు దాఁ
జనియె నిజాలయంబునకుఁ ♦ జయ్యనఁ బౌరు లనుజ్ఞఁగాంచుచున్
జని తమకోర్కి పండుటకు ♦ సమ్మతి మీఱఁగ నిల్లు వేల్పులన్
దనిపి రభీష్టపూజనవి♦ధానములం గడుసంప్రహృష్టు లై. ౧౧౧

ఉ. పౌరులు వీడుకో ల్వడసి ♦ పాయఁగ నావల సిశ్చయజ్ఞుఁ డౌ
ధారణినేత మంత్రిసహి♦తంబుగ నెల్లియ పుణ్యయోగ మై
శ్రీ రహి మీఱుఁ గాన రఘు♦శేఖరునిన్ యువరాజు జేయుఁ బెం
పారు నటంచు నిశ్చయము ♦ నాఁకి సభం, జనె నింటిలోనికిన్. ౧౧౨

---

[1] చిన్ని = మనోజ్ఞమైన. [2] కావున నే కిదా క్షితియందుఁ గోపము గాని రాజ్యకాంక్ష గాని లేక తండ్రియిష్టమునీవ్వ నడవికిఁబోవుట. [3] ఆకల్పంబుల్ = ఆభరణములు.

దశరథుఁడు శ్రీరామునిఁ దననగరునకుఁ బిల్పించుట.

కం. ఈరీతి నృపతి యంతర,గారంబును జేరి సూతుఁ ♦ గని వేగమునన్
శ్రీరఘురాముని నిం కొక,వారముతోడి తె మ్మటంచు ♦ వాక్రుచ్చుటయున్. ౧౧౩

ఉ. చయ్యన నేగి, రాము మొగ♦సాలను నిల్చి, యుదంత[1] మంపఁగా,
నయ్యనఘుండు శంక గొని ♦ యాతనిఁ బిల్వఁగఁ బంచి, రాజుగా
రియ్యెడ నన్నుఁ బిల్చు పని ♦ యెయ్యది నా, మిముఁ దోడితేరఁ గా
నయ్యె వచించెఁ, బోకయుఁ ద♦నన్యము సేతయు మీయధీనముల్. ౧౧౪

చం. అనవును వేగ తండ్రి గన ♦ నారఘురాముఁడు పోయి, దూరమం
దున కని, దండనత్ప్రణతిఁ ♦ దూర్ణముగా ఘటియింపఁ, బ్రేమమై
దనయుని లేవ నెత్తి, వసు♦ధాపతి కౌఁగిటఁ జేర్చి, యోగ్యపీ
ఠని గనిపించి, క్రొ న్నఁ గ♦డిందిప్రియంబునఁ బల్కు రాముతోన్. ౧౧౫

దశరథుఁడు శ్రీరాముని యువరాజుఁ జేయుటకుఁ గారణము లతనితోఁ జెప్పుట.

శా. రామా! నృద్ధుఁడఁ బెక్కు లేండ్లు మనితిఁ, ♦ రాజ్యంబు ప్రాజ్యంబుగాఁ
గామంబుల్ మన సారఁ బొందితిని, నేఁ ♦ గావించితిఁ సత్క్రతు
స్తోమంబుల్ సరసాన్నదక్షిణలతోఁ ♦ దోరంబుగా దాన ము
ద్దామశ్రీ విలసిల్లఁ జేసితి యథా♦శాత్పర్యశాస్త్రంబుగన్. ౧౧౬

చం. సలిపితి సర్వదానములు, ♦ శాస్త్రము లన్నిటి నభ్యసించితిఁ,
దలఁగితి నాత్తదేవనసు♦ధావిబుధర్షిపితృణబంధముల్,
కలిమిని సర్వభోగములు ♦ కామితము ల్దని వార నొందితి,
న్బలియు నతుల్యు నిష్టు నిను ♦ నందనుఁ గాంచితిఁ బూరుషోత్తమా! ౧౧౭

కం. రాజితగుణి వగునిను యువ,రాజంగాఁ జేసి మిగుల♦రాగంబున భూ
మీజన మలరంగను బే,రోజను గను టూకలె కొఱఁత ♦ యుత్తమచరితా! ౧౧౮

ఉ. కావున నావచించునది ♦ కాదన కీ వొనరింపఁగాఁ దగుఁ,
బావనశీల! నీవు నర♦పాలుఁడుగా జను లెల్లఁ గోరి రి
చ్ఛానిధి, నట్లుగాన నినుఁ ♦ జయ్యన నే యువరాజుఁ జేసెదఁ,
నీవు భరింపఁ బూను మవ♦నిం, గత మే మిటుచేత కంటివేన్. ౧౧౯

ఉ. భీతినదుర్నిమిత్తములు ♦ పెక్కులు గాంచెద స్వప్నమందు, ని
ర్ఘాతము లుల్కలుం బడఁగఁ ♦ గంటి మహోరవసంయుతంబుగా,
జ్యోతిషికాళి రాహుకుజ♦సప్తతురంగులు[2] జన్మతారకఁ
వే తవులంగఁ జొచ్చి రన ♦ వింటి, నిఁ కేమి వచింతుఁ బుత్రకా! ౧౨౦

---

[1] ఉదంతము = వార్తా. [2] సప్తతురంగుఁడు = సూర్యుఁడు.

తే. ఇట్టిశకునంబులఫలంబు ♦ నెంచి చూడ, నవనిపతి మరణించు; లేఁదా మహోప
దాళి భుటియిల్లుఁగానరా♦జ్యంబుఁగొనుము,ప్రాణసంతుండనైయుండు♦నపుడవత్స!

తే. మగ్నసోవృత్తి యిప్పుడీ♦మాడ్కి నున్న, దింక నెపు డెట్టు లుండునో♦యెఱుఁగరాదు
కాన నిప్పుడ యభిషేక♦గరిమఁ గనుము, కలదె ప్రాణికి మనసుని♦ల్కడ తనూజ!

తే. వర్తిలెడి రాఘువా! పున♦ర్వసువు నేఁడు
పుష్యయోగంబు రే పౌట ♦ బుధులు నీవు
యూవరాజ్యంబుఁ గొనఁగ యో♦గ్యం బటంచుఁ
దెల్పి రటు నేయు, నను మది ♦ తీనరించె. ౧౭౩

ఉ. సీతయు నీవు రే యుపవ♦సింపుఁడు, దర్భల పైఁ బరుంపుఁడీ,
ప్రీతి వచింపుమీ హితులు ♦ రే నినుఁ జక్కఁగఁ గావ, విఘ్ను సం
ఘాతము లెన్నియేఁ గలుగుఁ ♦ గావున నిట్టిక్రియాకలాప మిం
దాతతజాగరూకత న♦యంబు వహింపఁగ నెట్లవానికిన్. ౧౭౪

కం. అది గాక యొండునుఁ నా,మది నున్నది భరతుఁ డిటకు ♦ మరలకమున్నే
యెదితీరున నభిషేకము, తుద నాగించుటయె మేలు ♦ తోఁచెం జుమ్మీ.[1] ౧౭౫

ఉ. నే నిటు లంటి నా పలదు ♦ నీయనుజుండు జితేంద్రియుండును
న్మానుగ భర్తవర్తి కరు♦ణాపరుఁ డగ్రజభక్తుఁ డైనఁగ్
మానవమానసంబు లతి♦మాత్రచలంబులు, భర్గనిత్యులం
దేనియు సజ్జవావళుల ♦ నేని నవే కృతశోభు[2] లయ్యెడిన్. ౧౭౬

తే. చెల్లు నెల్లియ పట్టాభి♦షేకమహము, పోయిరానాయనా! యని ♦ భూమిధవుఁడు
పటుక సాష్టాంగ మెఱఁగి స్వ♦భవనమునకు, నరిగి వెంటనె చనఁ దల్లి♦యంతిపురికి.

సీ. అరిగి రాముఁడు దేన♦తాయతనంబున, వెలిపట్టుఁబుట్టంబు ♦ వెలయుదానిఁ
దలఁగనిభక్తిని ♦ దనయుని శ్రీయుక్కు, నొనరింపు మని మ్రొక్కు♦ చున్నదాని
నిలువేల్పు పైఁ దన♦హృదయంబుఁ గీలించి, ధ్యానైకరతి మౌన ♦ మూనుదాని
నతులితగతిని బ్రా♦ణాయామముసఁ బరా,త్పరుని జనార్దనుఁ ♦ దలఁచుదానిఁ

తే. దనప్రవృత్తిని విని సుమి♦త్రయును లక్ష్మణుండు మునువచ్చి జనకత♦నూజ నటకుఁ
దోడితెచ్చింప మువ్వురఁ ♦ గూడియుండు,దాని సాధ్వీమతల్లిని ♦ దల్లిఁ గనియె.

కం. కాంచి నమస్కారముఁ గా,వించి రఘూత్తంస మంత ♦ వీనులవిం దౌ
సంచితవాక్యంబుల వి,స్పించెఁ హృష్టమున మేను ♦ నెఱి గగురింపన్. ౧౭౯

శా. తల్లీ! నాయన యానతిచ్చె ననుఁ గో♦ర్యాపాలనప్రక్రియా
సల్లీలం జరియింప, తోప యువరా♦జ్యశ్రీ గొనఁ, రేయి నే

---

[1] కైకను బెండ్లిచేసికొనుసమయంబున దశరథుఁడు దనరాజ్య ముంకువగానిచ్చెను. ఆమెతండ్రు గోరినరాజ్య మిచ్చునట్లు మాట. ఈఛయముచేతనే జనకునను నేకయరాజునను వాక్యబంధములేదు.

[2] కృతిశోభి = యయినదేమో యయినపని యూరకుండుట.

నిల్లాలుం దగు నిట్టు వూన నఁట, నా ♦ కీర్తి మాతండ్రి దా
సల్లాపించెఁ బురోహితాన్వితుఁడు నై ♦ సంతోష మేపారఁగన్. ౧౩౦
కం వీడ కిపుడ చేయము నీ,కోడలికిని నాకు రేపు ♦ కోమరుగ శుభముం
గూడఁగఁ జేసెడిక్రియలను, బాడిమెయిఁ మాకు శుభము ♦ పరివర్ధిల్లన్. ౧౩౧

కౌసల్య శ్రీరాముని దీవించుట.

సీ. అన నిట్లు దీర్ఘకా♦లాభికాంక్షితవాక్య,మును విని కౌసల్య ♦ మోదబాష్ప
కలవాక్యమునఁ బల్కుఁ ♦ గన్నతండ్రీ! రామ! చిరజీవి వగుచును ♦ బరఁగవయ్య
శ్రీసమేతుండ వై ♦ చెలఁగి నాదుసుమిత్ర,బాంధవులను బ్రీతి♦పఱుపవయ్య
జనకుని సంతుష్టుఁ ♦ జలుపుటచే బలే, కళ్యాణకార ని ♦ ష్ఠంటి నయ్య
తే. రామ! నీ విప్పు డిక్ష్వాకు♦రాజ్యరమకుఁ
బతివి గావుట నేఁ జేయు♦పద్ధొచ
నార్చనము నేఁడు ఫలయుతి ♦ మయ్యె నయ్య
మొనసి శత్రులు చెడిరయ్య ♦ ముద్దులయ్య! ౧౩౨
చం.అని జనయిత్రి పల్క దరి♦హాసవికాసవిలాసభానురా
ననమున లక్ష్మణుం గని ఘ♦నం బగునీవసుధాతలంబు నె
ల్లను దమి నాకుఁ దో డయి చె♦లంగుచు నేలుము నీవు, లక్ష్మి ని
న్ననువుగ నాద్వితీయ మగు♦నాత్మవు గావుటఁ బొందె లక్ష్మణా. ౧౩౩
కం.భోగంబులు రాజ్యఫలా,భోగంబులు నిచ్చకొలఁది ♦ భోగింపు మిఁకన్
రాగమున నీకు నైకా,దే గొప్పగఁ జూతు రాజ్య♦మేఁ బ్రాణములేన్. ౧౩౪
కం.అనుఁగుందమ్మున కి ట్లని, జననుల కభివాదనంబు ♦ సలుపుచు భక్తిన్
జనకజ కనుజ్ఞఁగొని తాఁ, జనియెఁ రాముండు తనని♦శాంతంబునకున్. ౧౩౫

దశరథుపంపున వసిష్ఠుఁడు శ్రీసీతారాముల నుపవాస ముంచుట.

కం.క్షితిపతి వసిష్ఠనంయమి, పతినిం గని రామచంద్రుఁ ♦ బత్ని యశశ్శ్రీ
క్షితిలబ్ధికి నుపవాస,వ్రతముం జరపింప మీరు ♦ వలయును బోనన్. ౧౩౬
చం అని యిటు ఱేఁడు వల్కిన మ♦హామతి యమ్మునినాథుఁ డట్టులే
చనె నొకవిప్రయోగ్య మగు♦స్యందన మెక్కి రఘూద్వహాలయం
బున కటు మాని కట్యలను ♦ మూఁటిని దాఁటి చనంగ రాముఁడఁ
విని యెదు రేగి డింపఁ గడుఁ ♦ బ్రీతిఁ బ్రియంబుగఁ బల్క మానియున్. ౧౩౭
కం.అన్నా! నీజనకుండు ప్ర,సన్నత యువరాజుఁ జేయు ♦ సంప్రీతిని ని
న్నన్నహుషుండు యయాతిబ,లె న్నేఁ డుపవాసవిధి వ♦లెఁ జరుపంగన్ ౧౩౮
ఉ. సీతయు నీవు; తోఁప యభి♦షేకము సేయు విభుండు నీకు, నం
చాతరణీద్యవంశజు ధ♦రాత్మజన న్వితిచోదితంబు నౌ

రీతి సమంత్రకంబుగ వశిష్ఠతపస్వి యతోపవాసను
స్నీతులఁ జేసి యర్చనల శ్రీరఘురాముఁ డొనర్పి నందుచున్ ౧౩౯
కం. వెనువెంట వచ్చు రఘురా, ముని ముని నిలు నిలు మటంచు ముదల నొసఁగి తాఁ
జనియెను రామని వేళన, మును వీడి రథస్థుఁ డగుచుఁ బురమార్గమునన్. ౧౪౦

శ్రీరామపట్టాభిషేకమునకై జనులు గుంపులు గూడుట.

చం. మునికులసార్వభౌముఁ డిటు మోదముతో నగుగం బ్రియంబదల్
తనహితు లెల్లరుం గొలువఁ దాఁ జని యాత్తగృహంబులోనికిన్
జనకసుతామనోహరుఁడు సాంత్వపువాక్కుల వారిఁ బ్రీతులం
బొనరఁగఁ జేసి వెండి రఘు ముఖ్యుఁ డనుజ్ఞ యొసంగె వారికిన్. ౧౪౧
కం. విచ్చినకమలంబులు మఁడ, మెచ్చిన శకునములు నై[1]ర హింకొలను నా
నచ్చజిగిఁబురుషయువతిస, ముచ్చయములతోడరాము మోసల వెలసెన్. ౧౪౨
సీ. ఇసు[2] మెత్తి చల్లిన నిలను రాలకయుండ, మూఁగినమూఁకచే మొనయువాని
నెప్పు డెప్పు డటంచు నెదుసు చూచుకుతూహ, లప్రజ చేతఁ జెలంగువాని
జనతాతరంగహర్షస్వనోద్ధాథ మై, యంబురాశికి నుద్ది యైనవాని
నంబువుల్ చల్లి వృతుంబులు గట్టి మేల్, రంగవల్లులను బరంగువాని
తే. నెప్పు డెప్పుడు భాస్కరుఁ డేగుదెంచు, ననుచు నత్తెత్తితూరుపుఁ గనుచు నున్న
బాలబాలావధూవృద్ధపటలిచేత, మించి యిలు కైనతెరువులఁ గాంచె మూని,
కం. మిద్దెల మేడల ధ్వజతతు, లద్దిర యెగురంగ సాగె హర్షముతో నీ
నుద్దిని మింటను వేలుపు, ముద్దియలకుఁ జెప్పు చున్నముచ్చట దోఁపన్. ౧౪౪
కం. జనతాలంకృతిభూతము, జనతానిస్తులితమోద జనకం బగుప
త్తనమున నుత్సుకజనములఁ, గనుచుం బ్రజ బంతి దీర్చు గతి మెల్ల చనెన్. ౧౪౫
చం. అరుసముతోడ మూని యవి యన్నియుఁ గాంచుచు నేగియేగి డాల్
పరఁగ సితాంబుదాంచలని భం బయి క్రాలునృపాలచంద్రుమం
దిరమును జేర నేగ, గురు దేవవిభుం డన నాస్థపాలుఁడన్
దొరతొర లేచి తన్నట నెదుర్కొని కార్యము ప్రశ్న సేయుడున్. ౧౪౬
కం. జరపితి సకలం బనియెను, ధరణిపుతోడన సభాస దవ్రజ మెల్లన్
గురుమతి లేచి వసిష్ఠుని, గరముం బూజింప నవని కాంతుఁడు పిదపన్. ౧౪౭
కం. జరగినవృత్తాంతము విని, గురువర్యుననుజ్ఞ గాంచి కూడినమనుజో
త్కరమునకుఁ జెలవిచ్చెను, బరమముదంబునను దగిన భంగిని నిట్టుల్. ౧౪౮
మానిని. వారల నెల్లరఁ బోవఁగఁ బంచి నృపాలుఁడు సింహము శైలగుహన్
జేరెడిరీతి సమగ్రయశోవిభవశేషవధూజనతాకులజం

---

[1] శకునములు నై = పక్షులఁగలిగి. [2] ఇసుము = ఇసుక.

భాతినిశాంతమనోహరరాజగృహంబును బొంచి సబుద్ధగణో
చారనభంబును జేందురునట్లులు ♦ దా వెలిఁగించె స్వదీధితులన్. ౧౪౯

శ్రీరాముఁడు నారాయణార్చనము సేయుట.

కం.చనుడుఁ బ్రబోధయోఁ దా మఁజ్జన మొనరిచి నియతమతి విశాలాక్షిని బ
ట్టినిఁ గూడి రామభద్రుం, డనఘుఁడు నారాయణునిని[1] సమర్చన సలిపెన్. ౧౫౦

చం.తలను హవిస్సుపాత్రము యథావిధిఁ దాల్చి, జ్వలింపు నగ్నిలో
పల విధిపూత మాహృతము ♦ భక్తిమెయిం బరదైవతంబునుం
బలఁచుచు వేల్చి, శేషమును ♦ నద్దయుఁ బ్రీతి భుజించి శ్రీపతిన్
నిలిపి యెడంత, దర్భశయ♦నీయమునన్ హరిమందిరంబునన్. ౧౫౧

కం.వినియతవాగ్జ్ఞానుఁడై, జనకసుతాసహితుఁ డగుచు ♦ శయనించెనో, మే
ల్కొని వేగ జామ గల దనఁ, దనగృహ మఖిలం బలంకృత♦ము సేయించెన్.

కం.సూతజనవందిమాగధ, చేతోహరవాక్యములను ♦ జెవిపండువుగా
సీతాపతి విని నిశ్చల, చేతంబున సంధ్య వార్చి ♦ శ్రీమధుఁడైనన్. ౧౫౩

చం.శిరమును వ్రాల్చి మ్రొక్కి, సిత♦చేలముఁ దాలిచి, స్వస్తివాచనా
చరణము దీర్పఁ బంప ద్విజ♦సత్తమముఖ్యులఁ, దద్దభీరహ
ర్యరవము నిండెఁ బట్టనము♦నం దొగిఁ దూర్యరవానుసారి యై;
వరనియతవ్రతంబు నుప♦వాసముఁ దీర్చె సతీద్వితీయుఁ డై ౧౫౪

కం.కౌసల్యతనయుఁ డని సం, తోషంబున నాలకించి ♦ తూర్ణ మయోధ్యా
వాసులు దొరఁకొనిరి పురిం, గైసేయఁగ వేగుఁబోకఁ ♦ గమనీయముగన్. ౧౫౫

శ్రీరామపట్టాభిషేకమునకై యయోధ్య యలంకరింపఁబడుట.

సీ. వెలిమబ్బులను బోలి ♦ వెలయు దేవళికములఁ, గలితచైత్యముల శృం♦గాటకముల
నట్టాలకంబుల ♦ నఖిలపణ్యసమృద్ధ, మైనబేహారుల♦యంగడులను
రమణఁ గుటుంబిపూ♦ర్ణంబు లౌనడన్స,మృద్ధమందిరముల ♦ నెల్లసభల
నాలక్షితోరీరు♦హంబుల సన్నిట, ధ్వజములఁ జిత్రప♦తాకములను

తే. నెత్తిరప్పడు; వటసర్థ♦కోష్ఠములయు, గాయకులయును గానంబు ♦ కర్ణపర్వ
ముగను వ్యాపించెఁ జ్ఞంబు ♦ సొగయు చుండ, నీడ నా డన కాపురి ♦ నెల్లయెడల.

ఉ. శ్రీరఘురామచంద్రునభి ♦ షేకముఁ జూడఁగఁ జత్వరంబులం
భూరిగృహాంగణంబులను ♦ మూఁగిన నారులుఁ బూరుషానలు
ల్దోరపువేడ్క మీఱఁ దమ♦లోనఁ బరస్పరముం గుతూహల
శ్రీరతి రామచంద్రునభి♦షేకముఁ గూరిచి సెక్కఁ రీతులన్ ౧౫౭

[1] నారాయణుని = ఇంటిలోని శ్రీరంగనాథమూర్తిని పూజాగాధ.

కం.ముచ్చటలాడఁగ ; బాలురు, ముచ్చట నాడుచును వారి♦ముంగిళ్ల ముదం
బెచ్చఁగ జిలిబిలిపలుకుల, నచ్చరితమె చెప్పకొందు ♦ రనయముఁ దమలోన్.

సీ. పుష్పోపహారముల్ ♦ పుష్కలంబుగ నిచ్చి, ధూపంబు లిడి గంధ♦ధూళి చల్లి
ఘంటాపథంబులు ♦ కడురమ్యములఁ జేసి, యేగు పెండ్లిని[1] రేయి ♦ యేగు దెంచు
నో యనుశంకచే ♦ నున్నతదీపవృక్షంబుల నిరువంక ♦ సర్వమార్గ
ముల నిల్పి కలయుంగ ♦ ముదితచేతస్కు లై, గుబిగూడి చత్వర♦కూటములను

తే. రామపట్టాభిషేకంబు ♦ రమణఁ గనుదు, మెప్పు డెప్పు డటంచును ♦ నెదురుచూడ
రాముగుణములుగొండాడి♦రాజవర్యు, మెచ్చుకొనుచును జనులెల్ల♦నిచ్చ మెఱయ

పట్టాభిషేకవిషయకజనసంభాషణము.

సీ. అహహా యెంతమహాత్ముఁ ♦ డీ రాజన్యుండు, తన కేండ్లుచెల్లుట ♦ తలఁచి తనయు
రామచంద్రుని యువ♦రాజు సేయఁగ నెంచి, పట్టాభిషేకంబు ♦ పరఁగఁ జేయు;
భామచంద్రుఁడు మన♦రాజు గావుటఁ జేసి, ధన్యుల మైతి మం♦చిదిన మనము;
దృష్టలోకపరావ♦రేశుఁ డనుద్ధత, చిత్తుండు ధర్మాత్మ♦శేఖరుండు

ఆ. భ్రాతృనాథులుండు ♦ భ్రాతలఁ దానెట్టి,కరుణఁ జూచు నట్టి♦కరుణ మనలఁ
గాచు నాతఁ డింత♦కాలంబునకు జన,రక్షకల్పవృక్ష మాయె ♦ రాజుకరుణ. ౧౬౦

కం.ఎవనిప్రసాదంబున మన,యవనికి శ్రీరామచంద్రుఁ ♦ డగు రాజుగ నా
యవనీపాలుఁడు దశరథుఁ, డవనిన్ సుఖియించుఁ గాత ♦ మాయుర్వృద్ధిన్. ౧౬౧

మ. అని పౌరుల్ దమలోన నాడుకొన న♦త్యంతప్రమోదంబునన్
వినుటన్ జానపదాళి మున్దినమ త♦ద్వృత్తాంతము, న్గుంపులై
చనుదేర న్నలుప్రక్క నుండి జనిత♦స్వానంబు రోదోంతరం
బున నిండం బురి పర్వకాలజలధిం ♦ బోలెన్ రవోదీర్ణ మై. ౧౬౨

చం.అమరపురీనిభం బయిన♦యప్పుర మప్పుడు వేడ్కఁ జూచు పెం
దమకము మీఱ మూక లయి ♦ తద్దయుఁ జేరుమనుష్యకోటిరా
వము గలయంగఁ బర్వుడు న♦వారణవారిచరాసనీపరి
శ్రమణమహోర్మటీరటద♦పాంపతిచందముగాఁగ భాసిలెన్. ౧౬౩

మంథర యయోధ్యాలంకారముఁ జూచుట.

ఉ. ఏకడఁ బుట్టెనో, పితరు ♦ లెవ్వరొ, యేరు నెఱుంగనట్టి దై[2]
కైకకు బంధుదాసి యయి ♦ కర్జము దీర్చుచుఁ బొట్టకూటి కై
కైకను బాయ కుండెడు నొ♦కానొక మంథర దాఁ దటాలునన్
బ్రాకటశీతదీధితిని♦భం బగుహార్మ్యము నెక్కి వేడుకన్ ౧౬౪

---

[1] ఏగు పెండ్లి = ఊరేగింపు. [2] అభిషేకవిఘ్నమునకై యొకదేవతాస్త్రీ దేవతలచే బంపఁబడెనని గాధ.

చం.జిమజిమ లాడువీథులును, ♦ జిత్రముగా వెసచల్లఁబడ్డపు
ప్పములుఁ, దలంటుకొన్నజన♦సంఘముఁ, గల్వడములన్, ధ్వజాళి, హా
స్తములను మాల్యమోదకవి♦తానముఁ దాల్చి చరించులోకపూ
గములును, శుభ్ర దేవగృహ♦కాండములున్, హితవాద్య ఘోషముల్ ౧౬౫

చం.కెరలఁ బ్రహృష్టసర్వజన♦కీర్ణము, బ్రహ్మరవాభినాదితం,
బురుతరహృష్టహస్తితురం♦గోత్కర, ముఖనినాదపూర్ణ మై,
కరము పరిష్కృతం బగుచుఁ ♦ గ్రాలునయోధ్యను గాంచి లోన న
బ్బురపడి శ్లోమవాసినిఁ బ్ర♦ఫుల్లవిలోచన దాది నొక్కతన్ ౧౬౬

ఉ. చేరువఁ గాంచి యి ట్లనియెఁ ♦ జెప్పము యర్థపరాత్మ యయ్యెఁ బెం
పారుమనంబునన్ జనుల ♦ కర్థము లిచ్చెడు రాముమాత యే
లా? రమణీ! పుణంబు బహు♦శ్రేయదాకులలోక మయ్యె, భూ
మీరమణుం డొనర్చెడినొ ♦ మేలిశుభం బెదియేని ధాత్రికా? ౧౬౭

తే. బొంగిపొరలుముదాన ను♦ప్పొంగుమేన, ధాత్రి యి ట్లనెఁ గుబ్జకు ♦ ధరణినాథుఁ
డెల్లి పుష్యమునందు జి♦తేంద్రియాఢ్యుఁ, డైనరాముని యువరాజుఁ♦గా నొనర్చు.

కం.ఆపల్కులు చెవిఁ బడఁ గడుఁ, గోపంబున మండిపడుచుఁ ♦ గుబ్జయుఁ గైలా
సోపమసౌధము డిగి చని, పాపపుమతి ననియె హాయి ♦ పండినకైకన్. ౧౬౯

మంథర కైకేయికి శ్రీరామపట్టాభిషేకవార్తఁ దెలిపి దుఃఖించుట.

సీ. లేలెమ్ము మూఢాత్మ♦రాల! కొంప మునిఁగెఁ, దెలియవు విపదబ్ధిఁ ♦ దీర మునిఁగి
భర్తయొల్లనిదాన! ♦ పరమదుర్భగ! వృథా, సౌభాగ్యవతి నని ♦ చాటుకొనెదు
మండువేసవి నేట ♦ నుండుజలం బన, నీదుసౌభాగ్యంబు ♦ నేలఁ గలయు
మ్మో కాంతుఁ డెప్పుడు ♦ నాకుఁ గైవస మని, విజ్ఞవీఁగెద విసీ ♦ వెట్టి వగుచు

తే. ననుచుఁ దనుఁ గోపపరుషోక్తి ♦ లాడుపాప,దర్శనినిగాంచి కడువిషా♦దమునఁ గుంది
కైక యి ట్లను నేడ్చెడు♦కరణి దీన,వదన వై తేల సేమంబు ♦ వఱలు గాదె? ౧౭౦

చం.అని మధురోక్తిఁ గైక యన ♦ నానుడికారపుఁ[1] బ్రోడ రక్తలో
చన యయి కేకయాత్మజకు ♦ శర్మము రాఘువువేఱుపాటునుం
దనమదిఁ గోరి యశ్రువులఁ ♦ దద్దయుఁ గార్చుచు నామె కిట్లనున్
వనిత! భవద్వినాశమిదె ♦ వర్తిలు చున్నది తప్ప దేమిటన్. ౧౭౧

ఉ. రాముని నీమగండె యున♦రాజు నొనర్చెడి నంట యెల్లి, యో
చామకొ! దీని వింట భృశ♦సాధ్వసశోకపరీతచిత్త నై
హా మెయి నిప్పులం బొరలి♦న ట్లయినన్ నయిరింప లేక నీ
నేమము గోరుదాన నయి♦చెచ్చెర వచ్చితి నీకుఁ దెల్పఁగన్. ౧౭౨

---

[1] నుడికారము = మాటతీరుపుమాట.

ఆ. నీకు దుఃఖ మొనవ ♦ నా కతిదుఃఖ మా, నీకు వృద్ధి గలుగ ♦ నాకు వృద్ధి
సందియంబు లేద ♦ యిందీవరాక్షిరో, యీయెడాటమందు[1] ♦ నెఱుఁగ వినుము.

ఉ. పుట్టితి వీవు పేరుగల♦భూపతివంశమునందు, జేనికిం
బట్టపుదేవి వైతి విట ♦ భామిని! నీ విటు లయ్యు నిస్సి యీ
మట్టు నెఱుంగ లేన, యిఁక ♦ మాటల నే మగు? రాజధర్మమున్
గుట్టు న దెంతక్రూర మెదఁ ♦ గోపలిరో! తలపోయ లేవుగా. ౧౨౪

చం.పలుకులు ధర్మయుక్తములె, ♦ భావము నా పతిదారుణంబ, యు
గ్మలి! పువుఁదేనెలం జిలుకు♦మాటలు కంరమువిూఁదనుండియే,
తెలియక మోసపోయితివి ♦ దేవి! విభుక్ బుజమార్గనర్తిఁగాఁ
దలఁచి; తదీయదుష్కలము ♦ తాక్కొనె ని న్నిపు డింతఘోర మై. ౧౨౫

కం.అచ్చికబుచ్చికగా నీ,మెచ్చులకై నగలుపడుచు ♦ మేదకు నటు లై
యిచ్చట, ననర్థకంబుగ, నచ్చటఁ గౌసల్య కిడెడి ♦ నైశ్వర్యంబుల్. ౧౨౬

కం.చుట్టంబులఁ జూడఁగ నను, సొ ట్టొక్కటి పెట్టి నీదు♦నుతు దూరముగా
నెట్టి తన పెద్ద పెండ్లము,పట్టిని నృపుఁ జేయు తెఱఁగ ♦ పతి దుష్టమతిన్. ౧౨౭

కం.పతి యను నెపమున నరి యని, మతి నెఱుఁగక మూఢురాల ♦ మాతవలె సదా
హితవగుచు మరగి తహి స,స్తుతిఁ దొడ లాలించుకుమతి♦మాడ్కి మహీశున్.

కం ఆలంబు సేయ శత్రు,వ్యాలంబుల వెట్లు సేయు ♦ నప్పురుషున నో
బేలా! దశరథుఁ డిప్పుడు, వాలాయము నిన్ను సాత్త♦భవ నటు సేసెన్. ౧౨౯

కం.బాలా! పరిచితచిరసుఖ,జాలా! పాపియును ననృత♦సాంత్వం డగుభూ
పాలుఁడు రాముని రాజుగ, నేలకుఁ జేయంగఁ జెడరె ♦ నీవును జుట్టల్. ౧౪౦

చం.చతురవు విన్న విన్నయవి♦శాలవిలోచన! నాదుపల్క నీ
సుతు నిను నన్నుఁ గావ నొక♦చొప్పు తలంపుము, నీకు మే లెదో
హితగతి దానిఁ జేయఁగ ని♦దే సమయంబు చుమా, ప్రమాదపు
న్మతిఁ జెడి పోకు పోకు మని ♦ మంథర యీగతిఁ దీవరింపఁగన్ ౧౪౧

←→ పట్టాభిషేకవార్తఁ జెప్పినమంథరకుఁ గైక పారితోషిక[2] మిచ్చుట. ←→

కం.ఆలలితనయన మంథర,యాలాపము లాలకించి ♦ యతిహర్షమునన్
వే లేచెను శారదనిశ, లీఁం బొడ తెంచుచంద్ర♦లేఖయ పోలెన్. ౧౪౨

శా.ఆనందంబున మేను పొంగఁ బరమం ♦ బొవిస్తయం బొరఁగా
మేనం దాల్చిన మేలిభూషణముఁ గొ♦మ్మా యంచు నొం డిచ్చి యే
ణీనేత్రామణి కుబ్జ కిట్టు లనియెన్ ♦ ని న్నెచ్చిత్తి మంథరా!
దీనిక్ నాపరమప్రియంబుఁ దొలుతం ♦ దెల్పంగ నీ వూనుటన్. ౧౪౩

---

[1] ఎడాటము = విడుకుము. [2] పారితోషికము = కానుక.

కం. ఇంతటికడుప్రియ మగువ, త్యాంతము, నెఱిఁగించునీకుఁ ♦ దగురీతిగ నే
నింతకు నేమి యొనర్తునో, చింతన మొసరించి నాకుఁ ♦ జెప్పుము కుబ్జా- ౧౮౪

కం. రామునకును భరతునకును, నేమాత్రము భేద మెఱుఁగ ♦ నే నటుగానన్
భూమీశుఁడు పట్టంబును, రామునకుం గట్ట మనను ♦ రంజిల కున్నే. ౧౮౫

కం. తరమా నీ కిల నింతేకుఁ, బరమాహ్లాదం బొసంగు♦పలుకుం బలుకన్?
బర మయి దీనిని మించిన, వర మెయ్యది గోరుకొనెదు ♦ వచియింపు మనన్

మంథర కైకను దూషించుట.

కం. కోపము దుఃఖము మదికిని, దాపం బిడ నీసుకలిమిఁ ♦ దటుకున సొమ్ముల్
వే పాఱనైచి మంథర, భూపాలకసతిని జూచి ♦ పొక్కుచుఁ బలికెన్. ౧౮౭

ఉ. బాలిశురాల సంతసము♦పాటున కా యిది వేళ? శోకకిఁ[1]
లాలధిమధ్యసీమను మె♦లంగుచు నిఁ దెలియంగ లేవ, యీ
భీలమహావిపత్తు కడుఁ♦బెట్టిదమై యిటు దాపరించిన
న్నీలని సంతసించు నిను ♦ నే నెటు నవ్వక తాళఁ జాలెదన్? ౧౮౮

ఉ. నీ తెలి వింత లేమికిని ♦ నే వగతుఁ, సహాజారి రూసప
త్నీతనుజాతునృద్ధి సయిఁ ♦ ద్రెక్కొన్న వృత్యువుమాడ్కి నిట్లు సం
జాతముపంబునం గెరలఁ ♦ జాలునె ప్రాజ్ఞయు? దీని నేమిగాఁ
జేతమునం దలంచితివి ♦ చెప్పుమ నీకు వివేక ముండినన్? ౧౮౯

తే. రాజ్య మున్ముడిసి మ్రాటఁ♦రామునకును,ప్రాణభయసంశయం బుండుఁ♦భరతువలన
భయముపడువానివలన నె♦భయము గలుగు,నింత దలపోసివిషాద♦హృదయనైతి

కం. రామునిఁ ద్రికరణశుద్ధిగ, సౌమిత్రి భజించు చుండు ♦ సంతత మతివా!
రాముని లక్ష్మణునీతిని, సామంబునఁ గొలుచు భరతు ♦ శత్రుఘ్నుండున్. ౧౯౧

కం. జనకక్రమమాలోచిం,చిన భరతుఁడ దాపువాఁడు ♦ చెలి! సౌమిత్రుల్
వెనుకటివా రగుదురు గా,వున రాజ్యక్రమము వారు ♦ పొందెద రనలన్. ౧౯౨

చం. కరము వివేకశాలయును, ♦ శ్రోత్రకళాకుశలుండు, నిండునే
ర్పరి,సమయోచితార్థముల ♦ బాగుగఁ దీర్చెడిఁ బ్రకారియుఁ,
ధరణిసుతానుసోహయిఁడు ♦ రా,నటుగావున నీదుపుత్రకు
న్భరతుఁ నలంచినం గలు వణంకెడి మే నిదె చూడు మానినీ! ౧౯౩

ఆ. ఎంతపుణ్యనతియొ ♦ యింతికో కౌసల్య, జేపు పుష్యమందు ♦ జేఁడు తనదు
పుత్రు యౌవరాజ్య♦మున కభిషిక్తుఁ జే,యింప ద్విజులచేత ♦ నెలమిఁ గనెడి.

చం. సిరియును బ్రీతి కీర్తియును ♦ జెన్నలరఁ సవతాండ్రు గుందఁగాఁ
గెరలెడికోసలాత్మజకుఁ ♦ గ్రిం దయి చేతులు మోడ్చి దీన నై

[1] కీలాలధి = సముద్రము.

వరవుడ మెా[1]పి చేయుచును ♦ వర్తిలు చుండుపు మన్ముఁ గూడి, నీ
భరతుఁడు ప్రేష్యభావమున ♦ బొం[illegible]
కం.సంతసమున రామస్త్రీసంతతి[2] ద్రుహ్యులంగి, భరతాధ్యక్షమునన నుండిలో
సంతాపింతురు నీన్నుష[3], లెంతో చింతంబ్రదీసి ♦ కేయ్యాది తెరువో. ౧౬౬

మంథరకుఁ గైక శ్రీరామునిగుణములు వర్ణించి చెప్పుట

కం. ఈమాడ్కిఁ బ్రీతి లే కను, నామంథరనాక్యవితతి ♦ నాలించి రఘు
గ్రామణిరాముని గుణములు, భామిని యప్రాకృతంబు ♦ బలుకం దొడఁగెన్. ౧౬౭
కం.మఱియఁడు మేల్, శుచి, నిజ మేమఱఁడఁక, దాంతుఁడంచు, గురులఁ♦మతి శిక్షితుఁడఁక
మఱి రాజజ్యేష్ఠపుత్రుఁడు, నెఱి గాఁ బ్రియుఁడాతఁ డన్య♦నమ్మితుఁ డగుటన్? ౧౬౮
కం.రాముఁడు దమ్ముల భృత్యుల్, ప్రేమంబునుఁ దల్లులందు♦ సెంపఁగ నేర్చున్;
రామాభిషేకమును విని, యీమాత్మ్యం బాసపొందఁడు ♦ ఎటులకొచ్చెన్? ౧౬౯
కం.నక్షత్రములు నూఱైనను, మక్షత్రాధిపుఁడు ♦ సూర్యు మరుగుఁ♦ సుహృ యుబ్బిడి సం
పత్సంతతితో; దీనికిఁ, గుక్షింభరి యెఱుఁగఁ దెట్లు ♦ కుముదుఁడు కిరఁడే? ౧౭౦
కం.ప్రాప్తించె శుభము; మీరవటఁ, బ్రాప్తించఁగఁ గిలిమి కిలుకు♦రింపఁగా, సం
తప్తహృదయ వే లయ్యెదు, తృప్తిం గన వలదు నాప్తయ♦గీతియుఁ గనరే.[4] ౧౭౧
కం.భరతుం డెటు మాన్యుఁడొ తి,న్నెఱుఁగుదువని రాముఁ♦ డాప్తమాన్యత♦తోడఁగు నిచ్చల్
పరిచర్య సలుపు నా కను,సరముగఁ దనఁ బోల్చినిం[illegible]
కం.జనకసుతాపతి రాజై,నను భరతుఁడె రా జటంచు ♦ నందింతురు జుమీ;
తనయట్లు చూచుఁ దమ్ముల, వినవే రాముఁడు లేఁడు ♦ వేఱిమిబుద్ధుల్. ౧౭౩
కం.ఘట్టులు కైక వచించిన, నిట్టూర్పుల వేఁడిగాలి ♦ నిగడించుచు రా
పట్టికి మంథర యనుఁ దన,దిట్టంబగు వినుట మనిని ♦ దెలుకొనఁగనిన. ౧౭౪

మంథర కైకకు నుపోద్ఘాతము సేయుట.

ఉ. ఎంతటిమూర్ఖురాలవో క♦డే, కన లే వె యనర్థవిస్తనీ!
యెంతయుఁ దీరి యున్నియు స♦హీనతఁ గన్నవు సాధ్వి, జూడ కే
కాంతుఁడు రాజుగాఁ బిదిఁప ♦ నాఁటి యుపాసన సూన్యఁ జేసు భూ
కాంతుఁడు, నీపనూజునకుఁ ♦ గల్గు నటం బ్రభుఁ డాత్మ గాఁ దలఁచునే? ౧౭౫
కం ఎందఱు సుగు లుండిరి నం, దెల్లపటి రొ[illegible] ♦ టనయము గాదే?
నందను నగ్రజ రాజ్యం,బందుకొనుట గుఱుతు గాదె ♦ నీ కిల మిల్లన్. ౧౭౬
ఉ. కావున బన్నముల్ పడుచుఁ ♦ గాదిలిపుత్త్రిఁ బరోక్షభక్తిఁ బ
భూవిభుతక్ సుఖంబులను ♦ బోకుఁ బ్రియోక్తి శ్రేయుఁ డంచు నే

---

[1]వరవుడము = దాస్యము. [illegible] [illegible]
[2]కనరే – చేదా? [illegible]

నేవిధిఁ జూడలేమి నిను ♦ నిట్టులు తొందర పెట్టెదఁ; నప
త్నీవిభవాభివృద్ధికయి ♦ నీ విసి కానుక నా కొసంగె దే? ౨౦౭

చం.కల తెఱఁగు న్వచించెద, న♦కంటక రాజ్యము రాముఁ డొంది యూ
వల భవదీయపుత్రు వన♦వాసిగనో పరలోకవాసినో
చలువఁ గలండు నమ్ము మిది; ♦ జాల్మతఁ బంపితి బొలుఁ బుత్రకున్
వలనఱి మాతులుం గను నె♦వంబున, నింతకు మోస ముండునే? ౨౦౮

చం.చెలఁగును స్థావరంబులను ♦ స్నేహము దావున నున్న మాత్ర నే,
చెలువరొ! రాజవర్యునకుఁ ♦ జెప్పెడి దే మిఁకఁ బుత్రులందు, నీ
వలనన పోయె నద్దియును; ♦ వారక నీనుతుఁ గూర్చుతమ్ముఁ డే
మెలఁగిన నిందు నొక్కగతి ♦ మే లగు, నయ్యది యైన లేదుగా. ౨౦౯

కం.వినమా కాననసీమల, వనజీవులచేత నఱికి ♦ వైవంబడఁ జా
లినతరువులు ములుపొదములు, పెనఁగొని నికటమున నుంట ♦ వెఱగొన కుంటల్. ౨౧౦

శా.రాముఁ లక్ష్మణుఁ డెప్పు డేమఱఁడు, శ్రీ♦రాముండు సౌమిత్రి గా
రా మారఁ దయఁ బ్రోచు, నశ్వియుగ సౌ♦భ్రాత్రంబు న ట్లింతయుఁ
శ్యామా! వారల భ్రాతృవత్సలత వి♦ఖ్యాతంబు, సౌమిత్రికి
న్రాముం డెప్పుడుఁ గీడు సేయఁ, డది మా♦నం బోదు నీపట్టికిన్. ౨౧౧

ఉ. కావున నీదుపుత్రునకుఁ ♦ గార్యము మాతులునింటనుండియే
తా వనసీమ కేగుటయ; ♦ తద్దయు నీ కిది మేలు; రాజుగా
నీవిభుఁడే భవత్సుతుని ♦ నెమ్మి నొనర్చిన ధర్మరీతి బే
లా! విను నీదుచుట్టలు చె♦లం గెడినారు ప్రహృష్టచిత్తు లై. ౨౧౨

కం. బాలుఁడు నిత్యసుఖోచిత,శీలుఁడు సహజాహితుండు ♦ సీతేశున కే
లీల న్విభవచ్యుతుఁ డై, బాలా! రామునకు లొంగి ♦ భరతుఁడు బ్రదుకున్. ౨౧౩

కం.అడవిని సింహము బొరిం, బడినగజమునట్లు రాము♦బొరిం బడు నీ
కొడుకు న్నమున్న వెసం, గడుకొని కానంగ నర్హ♦కార్యము నీకున్. ౨౧౪

శే. నీవు సౌభాగ్యగరిమను ♦ నిక్కి పడుచు, గర్వమున ధిక్కరింపవే ♦ పూర్వమందు
సనతి రామునితల్లి; నా♦జాణ యేల, యక్క సెల్లను నీపయిఁ ♦ గ్రక్కకుండు. ౨౧౫

ఉ. అర్ణమేఘలావలయ ♦ మంతయు సాచలపత్తనంబుగాఁ
దూర్ణము కైవసం బగుదుఁ ♦ దోయజలోచన! నీకుఁ బట్టికిన్
దుర్ణయనృత్తి రాఘవుఁడు ♦ తోరవుఁగీడు ఘటించు నమ్ముమీ;
నిర్ణయమిట్టి, చైన్యమును ♦ నీకుఁ బరాభవ మేల తప్పెడిన్? ౨౧౬

కం.నీసవతికొడుకు రాజ్య,శ్రీసహితుం డైన భరతుఁచేటు నిజం బౌ;
నీసుతుఁడురాజ్య మేలఁ బ్ర,వాసిగ రాముండుగా నుపాయముఁ గనుమీ. ౧౧౮

కైక మంథరను శ్రీరామపట్టాభిషేకము విఘ్నముసేయ నుపాయ మడుగుట.

చం.అనవుడుఁ గోపరక్తనయనాంబుజ యై, నిడువేఁడియూరుపుల్
గొన లిడఁ,గేకయాత్మభవ కుబ్జఁ గనుంగొని పల్కు, నిప్పుడే
నసములపాలు సేసి రిపునర్యుని రాముని, యూనరాజ్యమం
దనువుగ నిల్వఁ జేసెదను దొయ్యలి చెచ్చెర నాతనూభవున్. ౧౧౯
ఉ. ఏవిధి నైన రాజ్యపదహీనునిఁ జేయఁగ రామచంద్రు, గో
త్రానిభుతాతిరేకమున రాజిలఁ జేయఁగ నాతనూజు,నా
కేవెర వొప్పుఁ జెప్పు గద వే నదుపాయ మొకండు మంథరా!
నావుడుఁ బాపకార్యరచనాచణ మంథర కైక కిట్లనున్. ౧౨౯
చం.బళిర బళీరె యొండుసదుపాయము నీసుతుఁ డొంప రాజ్యముఁ
దెలియఁగ లేవుగా, యిదియుఁ దెల్పెద విన్ము, భవద్ధితార్థముఁ
దెలిసియు విస్మృతిం గనితో? తెల్పక దాఁచెదొ నీ వెఱింగియుఁ?
జెలువరొ నీవె పూర్వమునఁ జెప్ప వొకో పలుమాఱు నగ్గిలిన్. ౧౨౦
కం.నామాట వినఁగ నభిరుచి, భామిని!నీ కున్న దేని పలికెద నుపమ[1]
ధీమతి వై విను సర్వం, బౌమీఁద విమగ్న సేయుమా యెద ననుచున్ ౧౨౧
చం.పలికెడికుబ్జఁ గాంచి తన పానుపునుండి యొకింత లేచి తో
యజ్యలిమిహి దాని కిట్టులను హగ్వనికాసముఖారవింద యై
పలుకవె మంథరా! యొకయుపాయము నానతుఁ డే ప్రభుత్వ మీ
యిలకు వహింపఁగా జనక జేశుఁడు కూడనె కూడ దెట్టులున్. ౧౨౨
కం.అనఁ గైక పాపదర్శిని, విని మంథర రామచంద్రవిభవాతిశయం
బును జెఱుపఁ గోరి యిటు లను, దన దేవికి హార్ద మాత్మ దళు కొత్తంగన్. ౧౨౩

మంథర కైకకు రామపట్టాభిషేకము విఘ్నముసేయ నుపాయంబుఁ జెప్పుట.

ఉ. రాజును నీవు పోరె సుర రాజ సహాయతఁ గోర, దేనతా
రాజియు రాక్షసాళి సమరం బొనరింపఁగ శక్రు శంబరుం
డాజి జయింపనుండ శమనాశను దండకఁ బట్టిశాత్రవో
ద్వేజకవృత్తి డాయఁ బర వీరపురంబగు వైజయంతమున్. ✓ ౧౨౪

[1]ఉపమ = ఉపాయము.

మ. శితమా యుండు లిప్పు [illegible] తశస్త్రంబుగా నుండంబునన్
[illegible]
[illegible]
జతికాకంబుగ వాకిటన్ [illegible] యుము గొప్పించినన్ ౨౨౫

ఉ. న్రాలును, గాయమున్ [illegible] ణప్రాణంబు గని తచ్ఛతాంగముం
దోలుచు నవ్వుగాగ రణతోహాలం గాపవె నీవు? తత్క్షణ
మూలక రాహుసు ల్గుడగ [illegible] మూలముగా గొనిపోయి కాన న
వ్వేళ వరవ్వయంబు పృథివీపతి నీకు నొసంగ డే సతీ! ౨౨౬

చం. జలజదళాక్షి! యిట్టి మెది [illegible] సంగన మాకుఁగడ జెప్పు మన్న నే
నలసినవేళఁ గోయకొనఁ [illegible] నచ్చునె నాకపటు గాక యంచు నీ
చెలువుఁడు పల్కె నంచు మును [illegible] చెప్పి పోకో మఱి పెట్లు వచ్చెనే?
కలికిరో! నీహితైషిణిసి[1] [illegible] గావుట నిల్పితి నాస్థ నీకథన్. ౨౨౭

మంథర కైకకు రాజుఁడ గోపము వచ్చినట్లు నటింప బోధించుట

శా. అంభోజాయతనేత్ర! నీ స్వగుణము [illegible] పు న్వచ్చిన న్నిండుమి
స్రంభం బొరయఁగఁ గోయుచూ వనములం [illegible] రామాభిషేకక్రియా
సంభారంబులు మాన్ప, నీభరతు రా [illegible] స్థిఁ, బ్రజాజనా
రంభం బొప్పఁ జతుర్దిగంతములు శ్రీ [illegible] యుండు గానం జనన్. ౨౨౮

కం. పదునాలుగువర్షంబులు, నిదురకు గామించి వనుల [illegible] సనటం బవఁగా
మది స్నేహముఁ బ్రకటింపుము, ముదితలకా! సనుగవనిత [illegible] మునలోకులకున్. ౨౨౯

ఉ. కింక నహించి [illegible] కైకవు [illegible] కాఁ దగునొజ! బోయి వ
ర్యంకము లేక, [illegible] లం బొక మైలు గిట్టి, లో
జంకక, నేల బండి, నిల [illegible] బన్నిధఁ జీనిఁ బెట్టి మండుచూ
బొంకుగ; వానిఁ [illegible] బోరుము, పల్కిన భల్కి కుండుమీ. ౨౩౦

శా. నీ కంతే సుదినం బగ్నిసమ [illegible] లే దింతకుఁ,
నీక్ష్వాకు ప్రభావంబు [illegible] నీయుఁడుఁ [illegible]
నీకోపంబును జూచి లో [illegible] ను నెవ్వఁడగఁ జేయుఁనీ?
నీకై ప్రాణము లర్పఁ బోని వినుము [illegible] నిక్కి [illegible] ంబుగా నుంగరీ. ౨౩౧

చం. తలఁకకు సీమమూట జనతాదారలఁదు నీసుమంగళం, చెల్వపుం
బల మది నీకు నుండుటయు [illegible] బొల్లుగాఁ దొయ్యలిరంగ లేవుగా?
వెలఁగిలముల్లనుల్ [illegible] [illegible] విస్రబ్ధాత్మము చెన్ని యిచ్చినన్
భళిరా! యాని పై మనసు [illegible] [illegible] సీవు, తాఁబడు కాన్కలున్. ౨౩౨

[1] [illegible] [illegible]

కం. దేవాసురరణమున ధా.త్రీశ్వర్లభుఁ డొసంగినట్టి♦రెండువరంబుల్
నీ పతినిం దలఁపించిన, నీవలచినకార్య మెల్ల ♦ నెఱవేఱుఁ జుమీ. ౧౩౩

ఉ. లాలన చేసి నిన్ను సువి♦లాసిని తీర్చెదఁ గోర్కు లన్న భూ
పాలుని సత్యపాశచయ♦బద్ధునిఁ దొల్త యొనర్చి వేఁడుమీ
లీల నరేంద్ర! రాముఁ వర♦లింపుము వే పదునాలుగేం డ్లర
ణ్యాళిఁ జరింపఁగా, భరతు ♦ నాచటఁ బట్టము గట్టు ధాత్రికిన్. ౧౩౪

ఉ. రాము వరణ్యవాసమునె ♦ రాజముఖ! చలపట్టి కోరుమీ,
రాముఁడు కాన కేగ సుక♦రం బగు సర్వము, నీతనూజుఁ ద
న్వీ! మఱి గొల్చు మూలబల ♦ మెల్ల గ్రహించి బగుభక్తిభీతులన్,
రాముఁడు కాలోనన వి♦రామతి[1] నొందు నిజంబు చూడుమీ. ౧౩౫

శా. కాదే రాముఁడు నచ్చెఁబో మరిలఁ గై♦కా! యింతలో లోకుల
మోదస్ఫీతులఁ జేయు నీసుతుఁడు, సంపూజించుఁ బూజ్యాళి, సం
పాదించుఁ నవమిత్రకోటి, దృఢ మై ♦ పా తొందు రాజ్యంబు, దే
వీ! దూరంబుగ భీతి నెట్టి నరము ♦ ల్వోఁడంగఁ గాలం బిదే. ౧౩౬

కం. కావున రాముని రాజుఁగఁ, గావింపఁగ నీకు వున్నఁ ♦ గైకయు భృశహా
ర్షావిష్టచిత్త యగుచుం, దా విష మగునర్థి మెంచెఁ ♦ దనహిత మనుచున్. ౧౩౭

కం. కాకాని తెరువులుం జన, గోరిన గోడిగవిధానఁ ♦ గొని విస్మయముఁ
జూపులలోచన తమి పెం,పారఁగ నిట్లనియెఁ గుబ్జ ♦ కలిమోదమునన్. ౧౩౮

కైక మంథరను మెచ్చుకొనుట.

ఉ. కుబ్జ! యెఱుంగ నింతవఱ♦కుఁ నిను నింతటినోడ వంచనే,
గుబ్జలు లేరె ధారిణి? నొ♦కొగ్గుక యేనియు నీకు నాటియే?
యబ్జహితాన్వయావరు♦నాశేయ మింతటి కెఱుంగి నైన, న
న్యుబ్జమదీయశోభనము ♦ నొక్కత పి వెర నిల్పినావుగా. ౧౩౯

ఉ. వంకరటింక లైనయలి♦వల్ల మకుంగుజ్జులు లేర, యిస్సి యిం
వంకఁ గనుంగొనంగ మది ♦ వచ్చునె, భూరినికారదేహాళిక్,
గొంకికిబింకిరి నైయిని ♦ గూడికు గాలికి వంగి యున్నమే
ల్పంకజముఁ బోసించెదు వి♦లాసముసం బ్రియురాల్వనాస్థినిన్. ౧౪౦

కం. యూవత్సకంధసమున్నత, మై వఱలురుంబు గాంచి ♦ యఱణంపున బహుళా
జ్ఞావిష్కృతినొ సునాభం, బై వెలసెడియురుమాది ♦ యటు నన్నగిలెన్. ౧౪౧

చం. నలువుగఁ బూర్ణ మైనజఘ♦నంబును నబ్బినపబ్బములు
న్వీలసనూనవస్త్రములు♦నీలసరోజహితాభ్యుముఖ్

[1] ఎం. ఎ. ఎ. ఎ. ఎ. ఎ. ఎ. ఎ.

గలరళోనాగుణాకలిత♦కమ్రనినాదము, సప్తజంఘలుం,
బలుచనిదీర్ఘపాదములు, ♦ మంథర! యెంతటి యంగగత్తెవే! —౨౪—౩

ఉ. తెల్లనిచీర గట్టి, కడు♦దీర్ఘము లైనతొడల్ బొళంకఁగ,
స్థిల్లగ నాదముండటను ♦ నీవు చన, స్మరరాజహంసినాఁ
జెల్లుచు; నల్లశంబరుఁడు ♦ చేఁజి! సహస్రము నేర్చె మాయలఁ,
గొల్లలు వేనవేలు గద ♦ కోమలి నీయెడఁ దక్కుమాయముల్. —౨౪౩

కం. గురురథపూర్ణాయత మై, పరఁగెడి నీదీర్ఘ మైన♦వటిమునుండుఁ
ధరణిపనీతులుఁ గుత్సులుఁ, దిరముగ నెలకొనుట నేఁడ ♦ తెలిసితిఁ గుబ్జా! —౨౪౪

చం. భరతుఁడు యౌవరాజ్యసన♦పట్టముఁ గట్టుకొనంగ, రాముఁడిఁ
సరగునఁ గాన కేగినను, ♦ జాన! భవత్సగుసీమఁ జొచ్చెనఁ
వరమణి దామచంక్రి, నవ♦నంబున దిద్దినఁ జిత్రకంబు, నా
భరణము లుంతు మేన, శుభ♦నక్రము లిచ్చెద నీకుఁ గట్టఁగన్. —౨౪౫

తే. అబ్జబింబంబు నెకసక్కె♦ మాడు చున్న,నిస్తులాసన మనురంగ ♦ నిర్జరసతిఁ
బోలి కానిజసంబులఁ ♦ బోలఁ జూచి, గర్వమున ధిక్కరింపఁగఁ ♦ గలవు నీవు.

కం. ఏవేళ నన్నుఁ గొలిచెడి,యావఁపువునఁ గుబ్జ లెల్ల ♦ నవవరతంబుఁ
నీవశవర్తిను లై నీ,సేవం జేయంగ మిగులఁ ♦ జెలఁగెదు కుబ్జా. —౨౪౭

ఆ. వేది జాతవేదు[1]♦విధమునఁ దెల్లని,తలిమ మందుఁ బండి ♦ తన్నుఁ బొగడు
కైకఁ జూచి కుబ్జ ♦ గతజలసేతుబం,ధమ్ము గాదె మిగులఁ ♦ దడవు సేయ. —౨౪౮

కైక కోపగృహమునఁ జొచ్చుట.

కం. లే లెమ్ము నృపతినచ్చెడి,వేళకు నరి యెదురు చూడు ♦ విధుముఖి యన నా
లోలాక్షి లేచి మంథర,తో లీలం గోపగృహము ♦ దురుసుగఁ జొచ్చెన్. —౨౪౯

ఉ. కామిని స్వాభిరూప్య[2]భవ♦గర్వవికారవిలోలితాత్మ యై
భూమిపుఁ డింత చేయఁ బని♦పూనెఁ గదా యని క్రుంధవిష్ఠ యై
భామహితంబు లైనయణి♦భర్తృవిభూషణసల్లలంతికా
స్తోమము తారహారములు ♦ త్రోపుడు వెట్టి వచించెఁ గుబ్జకున్. —౨౫౦

ఉ. మన్నియసుంబు కుబ్జ! వినుమా, రఘురాముఁ డరణ్యసీమకుఁ
జన్న మహీయసస్ఫురుఁడు వెసఁ ధరణీశ్వరుఁ డైనఁ గానలెఁ,
వన్ను నుపేక్ష సేయుజన♦నాథునకుఁ మది సంతసిల్లఁగ
స్తన్నస నాదుచావు నయి♦నం బలుక న్వలె నీవు మంథరా! —౨౫౧

కం. రామునకే యభిషేకము, భూమీశుఁడు చేసె నేని ♦ భువి నింతయ చు
మ్మీ మజ్జీవిత; మేటి కి,నీ మణులును భూషణములుఁ ♦ జేలలుఁ గోరుల్. —౨౫౨

---

[1] జాతవేదుఁడు = అగ్ని. [2] అభిరూప్యము = సౌందర్యము.

చం.అనవుడుఁ గ్రూరవాక్యనిపుణాత్మిక యాసృపుదేవిఁ గాంచి యి
ట్లను రఘురామచంద్రునకు ♦ నత్యహితంబుగఁ గుబ్జ భావసీ!
వినుము ధరాత్మజాధవుఁడె ♦ విశ్వవిభుం డయినఁ గ్రమంబుగాఁ
గనెదరు నీవు నీనుతుఁడు ♦ కష్టములఁ, మఱిఁగఁ బోకుమీ. ౨౫౩

ఉ. కావున నీనుతుం డరణ♦కంజముఖీ! విభుతం దలిస్పఁగా
భావన సేయు మంచు బహు♦భంగుల బోధన సేయ వాక్యబా
ణావళితాడితాత్మ యయి ♦ హస్తములఁ హృదిఁ జేర్చి, కోపవే
గావిలచిత్త యై, విభుఁడు ♦ హా యిటు సేయునె యంచు నెంచుచున్ ౨౫౪

కం పొగడును మంథర మఱిమఱి, తెగడును నిజభర్త నవుర ♦ తెగె నెంత కయో
మగఁ డని ప్రియుఁ డని నమ్మిన, వగ పిడియె నె యనుచుఁ గుబ్జ♦వంకం గనుచున్

ఉ. ఇక్కడనుండి కుబ్జ! విను ♦ మేగెద సంయమనీపురంబునుం
ద్రొక్కఁగ నొండె, నొండె భర♦తుండు ధరాతలరాజ్యసంపదఁ
నెక్కొన, రామచంద్రుఁడు వ♦నీస్థలిఁ గ్రుమ్మర దీర్ఘకాలముఁ
గ్రక్కున నాకనుల్ చలు♦గా నరుగం గనుఁగొందు మంథరా! ౨౫౬

శా.నేనా పండను బాన్పునందుఁ జెలియా, ♦ నే మాల్యముల్ దాల్పనే,
నానేత్రంబుల దిద్దఁ గాటుకను, బొ♦నం బేని నన్నంచునే
జే నంటఁ, మఱి చందనంబు నలఁదఁ ♦ జీవింతు నం చెంతువా?
నే నారాముఁడు కాననాళిఁ దిరుగ ♦ న్రేపే ప్రయాణింపఁడేన్. ౨౫౭

చం.అని బెడిదంబులం బలుకు ♦ చాయలి వేణి నిరస్తభూష యై,
జనితరుషాతిరేకఘన♦సంతమసావృత వక్ష యై, గృహా
వని నునుసెజ్జ[1] లేక మెయి ♦ వ్రాల్చి ధరం బడి కిన్నరిం బలెఁ
దనరెను దారకల్ మలుగ ♦ దట్టపుఁజీఁకటి పర్వ మిన్ననన్. ౨౫౮

శా.ప్రేరింపం దనుఁ బాప మంథర ధరి♦త్రిఁ దిగ్ధబాణావళీ
ధారావిద్ధమనోజ్ఞ కిన్నరివలెం ♦ దాఁ ద్రెల్లి కార్యంబు తీ
రాఁ నెన్నది సళ్చయించుకొని కు♦బ్జాస్యంబుఁ గన్గొంచు మేల్
గూరం జేసితి లెమ్ము చేసి తనుచుం ♦ గొండాడి[2], రోషంబునన్ ౨౫౯

ఆ. పాపపాప[3] వోలె ♦ బడఁతి నిట్టూర్పులు
సెగలువాఱఁ దనదు♦చింతితంబు
సాంత మగునొ కాదొ ♦ యని సందియము గొని
యాత్మహితముఁ దలఁపు♦నందుఁ జేర్చె ౨౬౦

---

[1] నెజ్జ – పానుపు. [2] కొండాడి = వాగడి. [3] పాఁపపాప = అఁడుపాము.

ఆ అర్థ రాసు కుబ్జయూ నెలంతుక నిశ్చింపుమది నొంగి ♦ తనకుఁ గార్య
సిద్ధి యైనయట్ల ♦ చెలఁగుచు నెన్మది, సఫికహాస్య పూకి♦తాంగి యయ్యె. ౨౬౧
ఆ. కలికి నిశ్చయించి ♦ కాన్యవిధం బెల్ల, మహిత కోపఘూర్ణ ♦మాన యగుచు
బొమలు ముడిచినడంగ ♦ భూమిపై ద్రెస్సుచు, నున్న రుచుమలోన ♦ నుదిలఁగొనుచు
కం.ఎగఁదల్లె నెల్లయెడ నా,నుగుప మహోభరణములను ♦ మాల్యచయంబుల్
దిగువఁబడ నవియు ధారుణి, జిగి మీఱె నితారినభము♦చెన్ను రహింపన్. ౨౬౩
కం ఒకటిగఁ బెనసినజడతో, వికటభ్రూనల్లితోడ ♦ విస్మృతాకృతితో
వికలాలంకృతితోఁ గా,ముక మూసినచీరతోడఁ ♦ బుడమిం బండెన్. ౨౬౪

↔ వశరథుఁడు కట్టాభి షేకవార్తఁ దెలుపఁ గైకగృహంబునకుఁ బోవుట. ↔

తే. అంత గశరథనుమతి♦ కాంతుఁ డపుడు, రామునట్టాభి షేచన♦క్రమము దీర్ప
నాజ్ఞ గావించి గురువుల♦ యాజ్ఞ పొంది,శనని వేశనమును జొచ్చె ♦ మనము పొంగ. ౨౬౫
కం.రామాభి షేకవార్తయు, భూమి నిపుడ ప్రకట మయ్యెఁ♦బో, కైకేయీ
కామినికిఁ జెప్పవలదే, యే మున్నఁగ బోయి యనుచు ♦ నెంచుచు నృపుఁడున్ ౨౬౬
చం.ప్రియముఁ బ్రియార్హుఁ డెలుపఁ ♦ బ్రేమను జొచ్చె సితాభ్ర భాసిరా
వలయుతనభంబుఁ జొచ్చు నల ♦ యుశ్శ్వలమిశ్రసిభంగిఁ గీరికా
చయకలకంఠ కేకివన♦సాంద్రము వాసనికాయులంబు న
వ్యయసుషుభాసిశోభితల♦ తాంచితసుందరమందిరంబు నై ౨౬౭
కం.రాజితదాంశకనకవే,దీజుష్టము నిష్కపుష్ప♦దీపిత ఘనస
ద్భూజాన్వితము సుసూపన,తీజాలసుశోభితంబు ♦ త్రిదినసిభంబున్ ౨౬౮
ఉ. క్రౌంచనినాదసంయుతము ♦ రాజితదాంతస్తునగ్నపీఠికా
సంచయరాజితంబు నవ♦చంపకశోభితచిత్రవల్లికా
భ్యంచిత మన్నపానసుభ♦భక్ష్యసముల్లసితంబు ప్రోదిరా
యంచల నాదు పెంపును ద♦తాదికవాద్యనినాదహృద్యమున్ ౨౬౯
కం.అనుపంతఃపురవర మా,నగధికుఁడు చొచ్చి కాము♦నారాచములన్
బొగ డొంది శయనతలమున, మృగలోచన నెనుకి కాన ♦ కెంతయుఁ జింతన్ ౨౭౦
కం.సతి యెన్నఁడు నీవేళ ♦ నెక్కడ కేగదు, పూర్వ నిశాచిరాకుఁ♦బోలె నేఁడ
యెచ్చటి కేగెనో ♦ యొక్కటి యరయని స్వాస్థ్యపరు మూఢయు నయి♦వనరు చుంట
యెఱుఁగ కావంతయుఁ ♦ బృథ్వీనేతయును బ్రతి,హారిని గైక యెం ♦ దరిగె ననిన
నదియు భయంబుఁ ♦ [illegible] బలు♦

తే. దేవ! దేవేరి[1] క్రోధసంతప్తయగుచుఁ, గోపభవనంబుఁ జేరె నాఁ ♦ గుతిలపడుచు
వ్యాకులేంద్రియుఁ డగుచు మదు♦ర్వారశోక,భారమునఁ గుంది కాంచె నా♦పజ్ఞ కరిగి.

సీ. కపు ననుచితగతి ♦ గపటనిద్రాలీల, యుగ్రకసుఖాలాప ♦ మొనరుదానిఁ
ద్రించి వైచిన మునుఁ♦బోగ నా ధన మాలి, వట్టినిన్నిటివోలె ♦ నమరుదానిఁ
ద్రైలోక్యకిన్నరి ♦ దిక్కు - లే కిందు మాలి, యగపు నచ్చరయన ♦ ననరుదాని
వా[illegible]ములను జిక్కి♦ పులు నెఱుంగక స్రుక్కి, యున్న జింకనుబోలె ♦ నొప్పుదాని

తే. కుహిఁ బరిభ్రష్టయైయుండు♦నూయుబోలె, నున్నకమలాక్షి నరపతి♦యూధవిభుఁడు
వ్యాధదిగ్ధళి రావిగ్ధ ♦ మైనకరిణి, యంటుగలి వెఱ్ఱి లో నంట ♦ నల్ల నంటి ౨౨౩

కం. ఇముదుకుఁ డాజేవ్వనిఁ, ద్రోపక[illegible]వ్రాణములకుఁ ♦ ప్రియుఁ బుణ్యప్ర
జ్ఞామహితుఁడు పాపాత్మను, గామి మహాభీతి నల్ల♦కాముకఁ బలుకున్. ౨౨౪

దశరథుఁడు కైక కుపంచుటకుఁ గారణ మడుగుట.

చం. ఎఱుఁగనె సుందరీ! కినుక ♦ కేమికతం బొకో నీకు? నిన్ను క
న్నఱపక నేమికారణము? నా కెఱిఁగింపు, మెవండు నీకు నీ
మఱుకువఁ గూర్చె? నెవ్వఁ డవమానము చేసెఁ? దలోదరీమణీ
చుఱచుఱ చూడఁ దే మనము ♦ సొంపుమి నీ విటు ఘోళిఁ బండితన. ౨౨౫

ఉ. ఏటికి బండితే కుపల♦యేపుణ! భూనము సోకినట్లు? ప్ర
స్ఫోటిత మాఁ గదే మనము ♦ చూడఁగ ని న్నిటులుంటిదుర్గతిఁ,
మేటులు లేరె వెజ్జు లని♦మేయలిలోచన! సాధ్యసోషియం
పాటిలుమై తెగుల్ నుమువు ♦ భా గొనరింతు కొకింతమాత్రలోన. ౨౨౬

ఉ. ఆడుము నీకుఁ గామిని! ప్రి♦యం బగు నెవ్వని నేమి చేసినన్,
జేడియ యేమరాత్మపకుఁ ♦ జే ర్తొనరింపునా నిన్ను నంగనల్,
గో డెవఁడో కొనుం, బ్రియము ♦ సూటి సవత్నిని కాన లిమ్మయో
యేమవకే తలోదరి! యి ♦ టీటికి నేహసు స్రుక్కఁ జేయుఁగిన? ౨౨౭

ఆ. చంపఁ దగనివానిఁ ♦ జంపింతు నీకుఁగా, జంపఁ దగినవానిఁ ♦ బాన! విడుతు
ధనికుఁ జేదఁగాఁగ ♦ ద్రవ్యాన్యుఁగా నిలు, పేర నేనొనర్తు ♦ ప్రేమఁ జెపుము.

కం. నావారును నేనును నీ, నేనకులము గామె యేల ♦ చింతిం పదుగో!
నీ వెవఁ దలఁచిన కార్యం, బేవిధిని విభూత మంద ♦ నే జేయుదునే. ౨౨౮

కం. నాప్రాణము గొన నీకు ని, భిప్రాయం బేని చెప్ప♦వే పుటియింతుఁ
నాప్రేయసి! నాపై నీ, కప్రత్యయ మెల్ల దుఃఖఁగ♦నా నాపలపునే? ౨౨౯

ఉ. తూపుపునాట సింధువునఁ ♦ దొయ్యలి యంగనమన్ధ్రకుత్స్యసౌ
వీరతలంబుల న్నగధ♦పృథ్వికి దక్షిణ గోశమండుఁగన్

[1] కైక.

వారక కాశిఁ గోసలను ♦ వంగముఁనందు జనించు నివ్వియేఁ
గోరుము నీ కొసంగెదను ♦ గోమలి నాసుకృతంబు నాక్షిగన్. ౨౮౧

కం. లే లెమ్మాయాసం బిది, యేలా యోభీరు! పల్కు ♦ మేగతి భీతిఁ
వ్యాలోలత్వము గల్గెను, బ్రాలేయముఁ దరణివోలె ♦ భంజింతు వెఱన్.

కం. అని యూఱడఁ బల్కినఁ దన,మనముఁ గలవాంఛితంబు ♦ మనుజేంద్రునకుఁ
వినిపింపక మును నాతని, వనటఁ మటి మటియుఁ ద్రోయ♦భామిని దలఁచెన్.

కైకకోర్కి నెఱవేర్చెద నని దశరథుఁడు ప్రమాణము సేయుట.

కం. అలరులవిల్తునిసెలక,ట్టిల పోటుల కోవ కిటు క♦డింగి నెతల్ నా
కులసుమవల్లభుఁ గని యా,చెలువ కుటిలవచనసరణిఁ ♦ జెప్పెం గఱకుల్. ౨౮౨

ఆ. తెగులుగొంటు గాను ♦ దేవ! నా కనమతి, సేయ రెవరు; నీవ ♦ చేయు వలయు
సఫల మొందుకోర్కి ♦ సలుప సిష్టమ యేని, భాస చేసి తేని ♦ పలుకుదాన.

చం. అనఁ జిఱునవ్వు నవ్వి మన♦నానలవర్ధమనస్కుఁ డైనయా
జనపతి తత్సతీశిరముఁ ♦ జేయ్యన నంకముఁ జేర్చి వేనలిఁ
దనకరపల్లవంబున ము♦దంబున నంటుచుఁ బల్కుఁ గామినీ!
కనుఁగొన లేవుగా నిజము ♦ గర్వితురాల! మదీయచిత్తమున్. ౨౮౪

కం. వనితా! జగముల నీకం,టెను ప్రియతమ యొండు గలదే ♦ నెమకిన[1] యేనిఁ
మనుజపతిఁ బురుషసింహుని, మనరాముని కంటెఁ ప్రియుఁడు ♦ మఱి నాకున్నే.

కం. అపరాజితుఁడును ముఖ్యుఁ డ,కృపణుండును జీవనాస్తృ ♦ డింతీ! రఘువం
శపతి యగురాముమీఁదను, శపథము చేసెదను వెన్నువ ♦ నలుపుదుఁ గోర్కిన్.

కం. తపియించి యెవని మూర్తము, చపలాక్షీ! కనక యున్న ♦ సత్యము బ్రతుకఁ
విపులను,[2] నారాముని పై, శపథము చేసెద నొనర్తు ♦ సతి! నీపలుకున్. ౨౮౭

కం. వపువు[3] దొఱఁగెద విడిచెదఁ, గృపలే కన్యాశ్మజులను ♦ శ్రీరాముని కై
నృపవరుఁ డగురాముని పై, శపథము చేసెద నొనర్తు ♦ సతి! నీపలుకున్. ౨౮౦

చం. సరసిజనేత్ర! నామనము♦చందము నింత యెఱింగి భాగుగా
నరసి మదీయవాఙ్మనస ♦ మైక్యము నొందుట సీదుకోరికల్
సరగునఁ జెప్పుమీ, బ్రదుకఁ ♦ జాలఁ జుమీ, నను నుద్ధరింపుమీ,
పొరిగ నెఱింగి యాత్మబల♦ముం దగునే యిటు సంశయింపఁగన్? ౨౮౧

కం. నాసుకృతము సాక్షిగ నే, భాస యొనర్చెదను నీదు♦వాంఛిత మొనరన్
జేసెద ననఁ గైక సము,ల్లాసభరవికాసమాన♦లపనాంబుజ యై. ౨౮౨

తే. ఆత్మసంకల్ప మనుకూల ♦ మయిన యట్ల, రాజుభావం బెఱింగి యా♦రమణి మధ్య
వస్తు లెన్నఁగు లేమి న♦భ్యాగతాంత,కోపమోహ్యుల నాక్రూర♦యుగతి పలికె, ౨౮౩

---

[1] నెమకిన – వనకిన. [2] విపులను – భూమిని. [3] వపువు – దేహము.

చం.జనవర! బాస మున్నుగ నొ♦సంగెద నంటివి కోర్కి-, నీనుడుల్
వినియెసువానుగాక పృథి♦వీరవిచంద్రనభస్తమస్వినీ
దినశుచిపూర్వకాదితిస♦తీసుతభూతదిశాభవన్నికే
తనవరదేవతల్ మతియుఁ ♦ దక్కటిస్తవ్వములుక్ నిశాటముల్. ౨౯౪

కం.సనయుఁడు ధర్మజ్ఞుఁడు స,త్యనిరతుఁడక్ స్వస్థచిత్తుఁ ♦ డగునాథుఁ డొసం
గెను వరముల దయతోడ, న్నివుఁడీ దేవతలు! ధారి♦ణీవరుపలుకుల్. ౨౯౫

←→ కైక తనపూర్వవరములవృత్తాంతము దశరథునకుఁ జెప్పుట. ←→

చం.అని సతి బిగ్గఁజెప్పి వసు♦ధాధిపుఁ గామవిమూఢ సత్యపా
శనికరబద్ధుఁ జేసి యను ♦ త్తెఱ్ఱాధవ! సంస్మృతి కింత తెచ్చె దే,
మును పమరాసురాసుర♦మూహము పోరెడివేళ నైరిబా
ణనిహతి నీవు సోలఁ గద♦నంబునఁ గావనె యప్రమత్తతన్? ౨౯౬

కం.నీవే వరముల రెంటిని, నీవే యూనాఁడు; వాని ♦ సిపు డిమ్మా, ధా
త్రీవర! సరసత నీయక, యీ వసమతి సేయఁ జత్తు ♦ నిప్పుడ వింటే. ౨౯౭

కం.వరయుగ మనునిఱ్ఱేపము, ధరణీశ్వర! నీదుకడన ♦ దాఁచితి, దానిఁ
మరలం గైకొనఁ గోరుచు, నరసెద నీయం దొసంగు♦మా నా కనుచున్ ౨౯౮

కం.పలికినమాత్రంబునఁ నే, వలలోనికి నుఱుకు లేడి♦వడువున నవలా
వలలం బడి సతి కనియెం, దలఁచితి నిచ్చితిని వరల♦ దరుణీ!యనుడున్. ౨౯౯

కం.నీ వానాఁట నొసంగిన,యావరముల రెంటి నిప్ప ♦ డడిగెద ఱేఁడా
నే వివరించెద వానిని, నీ వాలింపుము ఋతంబు ♦ నిలుపుము బుద్ధిన్. 300

←→ కైక భరతుపట్టాభిషేకము రామప్రవాసము వరంబులుగఁ గోరుట. ←→

కం శ్రీరామునియభిషేకస,మారంభము నాఁటి తత్ప♦దార్థంబులతో
నారఁగ నాసుతుసభిషే,కారంభము జరగవలయు ♦ నది యెండు నుమ్మా. 30౧

కం.నిండుమతి వైద్యనిర్దు,ష్టండాపాపమండు నీ నొ♦సంగినవరమా
రెండవది కోర నిపు డో,నండాంశుకులావతంస ♦ సమయము వచ్చెన్. 30౨

ఉ. నారలు గట్టి, జింక యజి♦నంబు ధరించి, జడల్ వహించి, నీ
తారమణుండు దండకను ♦ దాపసుఁ డై పదునాలు గేండ్లు సం
చారము సేయఁగా వలయు; ♦ ఱ్ఱోప! యకంటకయౌవరాజ్యముఁ
గూరెడుఁ గాక నాసుతున♦కుం; బరమార్థము లివ్వి నామదిన్. 303

కం.ము న్నీవొసఁగినయవియే, ని న్నిప్పుడు గోరు టయ్యె ♦ నెఱి శ్రీరాముం
బన్నుగ నిప్పుడ నే నీ,కన్నులఁ జూడంగ వలయుఁ ♦ గాసకుఁ బోవన్. 30౪

ఛం.శరణిని రాజరా జనఁ బ్రధాలసితుండవు, గాన సత్యసం
గరుఁడవు గమ్ము, నీకుల మనల్పసశీలము నీదుజన్మమున్
నరయుఁగాఁ గాచుకొమ్ము, వినవా యిహపుర బంధు సూచింపఁగా
నరులకు సత్య మే శరణ మన్ ముసిసత్యులు సత్యభాషణా! 30౫

→← కైక గోరినవరంబుల విని దశరథుఁడు పరితపించుట. ←→

తే. అన మహారాజు కైకేయి యధికదారు, ణోక్తు లాలించి తహతహా ♦ నొంది మిగులఁ
జింతచేఁ గుంది మూర్ఛంబు ♦ నేపు తెవకుఁ, జాన యిట్లకొనుఁ గడుఁ ♦ పశ్చాత్తమున.
ఉ. ఈ యిది యేమి నాకుఁ గల ♦ యో? మతిమోహమనో? పూర్వజన్మనుం
దే యనుభూత మైనకృతి ♦ యిట్లగతిఁ దోఁచెడినో? మనోరుజా
వ్యాయతియో? యటంచు వసు ♦ ధాధిపచంద్రుఁడు లోఁ దలంచు చ
త్యాయతచింతఁ గుంది యతి ♦ చారుఁడదుఃఖము దన్నుఁ ద్రొక్కఁగన్ 30౭
ఉ. దేవెరపల్కుములుక్కులహా ♦ లిం బడి సోలియు లజ్జసంజ్ఞా ప్తి
యావిభుఁ డెట్టకేని నొక ♦ యూఁపులిం గనుఁగొన్న లేడి యు
ల్లై వికలుండు దుఃఖితుఁడు ♦ నై చు నసంవృతధాత్రినుండి మం
త్రావళియంత్రసిద్ధభుజ ♦ గాకృతి లీల్గుపుటూర్పు లూర్చుచున్ 30౮
కం.కోవంబున హా ఛీ యని, భూపాలుం డాడి శోక ♦ మున మూర్ఛితుఁ డై
ప్రావించి తెల్విఁ గనుకం, జూపులఁ జూడఁడవిధాన ♦ సుందరి కనియెన్. 30౯

→← దశరథుఁడు కైకను దూషించుట. ←→

ఉ. ఓసి దురాత్మురాల! యయ ♦ యో యదియెంతటిగట్టినాయి[1] వే,
యీఁకుజనస్తుతాన్వయము ♦ నింకఁగఁ జేసిమగ రాతిగుండెదా
నా! ననుదెంచితే యిటకు ♦ నాయెడ నేనియు రామునందు నే
వీసముఁ బాప మున్న నన ♦ వే కత మే మిటు ద్రోహ మెంచఁగన్. 31౦
ఉ. తల్లినిభోలె జూచును గ ♦ దా నిను రాఘవుఁ డెల్ల వేళలం,
ద్దుల్లములోన నీచెనఁటి ♦ యుద్యమ మేటి కొనర్చి బూనితే?
పెల్లువిమంథుఁ బోము నిటు ♦ వీఁకొడి నై నృపకన్య ఱొ మ్రగం
బొల్లునడంగ నాదుగృహ ♦ ముం జొరి నిచ్చితే జేలు చెచ్చిపోన 31౧
కం.ఎల్లపుడు జీవలోకము, నల్లలితగుణాఢ్య నాము ♦ చెంసురుసఁ బొగడఁ
బెల్లుగ; నేమి నెపం బిడి, కిల్లు నై స్త్రియ నేమూఁజు ♦ గానకుఁ బరుతుస్? 31౨
కం.విడిచెదఁ గోపల్యను సిరి, విడిచెదను సుమిత్ర విడుతు ♦ విడిచెద నును జ్యేఁ
విడువను బిత్యనత్సలు నో, పఁడుతీ! మరి నమ్ము రాను ♦ భద్రు సుశీలున్. 31౩

---

[1] గట్టినాయి = గయ్యాళి.

క.ం. శ్రీరాముఁ జ్యేష్ఠసుతుఁ గ,న్నారం గనఁ గనఁగఁ బ్రీతి ♦ యూగుబ్బలిఱొ[1]
నారాము మిడిచి బ్రతుక, న్నేరుతు నే చెనఁటి! యొక్క♦నిమిషం బైనన్? 3౧౪

క.ం. సూరుండు[2] లేక లోకము, నీరమ్ములు లేక పైరు ♦ నిలుచు ఋణంబేఁ;
నారాముఁ బాయ జీవం, బేరీతిని నిలువ నేర్చు♦నే నాయొడలన్. 3౧౫

తే. ఏటికే యింతఘోర మై ♦ గాట మైన,పాపకార్యంబుసందు నఁ♦ బట్టుపఱుప?
మానవే దీని నోసి దు♦ర్వార్గుణాల! కాళ్ల నైనను బడియెనఁ ♦ గావు నన్ను. 3౧౬

సీ. పడఁతికో భరతుని♦పై నాకు నెయ్యంబు, గలదొ లేదో యని ♦ కనుఁగొనంగ
దలసి కోరితి గాక ♦ భరతాభిషేకంబు, పేర్మి రాముండు నా♦పెద్దకొడుకు
శ్రీమంతుఁడును మతి ♦ జ్యేష్ఠుండు ధర్మంబు,సం దనియిచ్చకా ♦ లాడి తీవు
మున్న ది యుపచార♦మున కటు గాకున్న, శ్రీరాముఁ డొనరించు♦సేనకొఱకొ

తే. యతనిపట్టాభిషేకస్య♦త్నాంత మిప్పు, డాలకించి వ్యధాభరి♦తాత్మ నగుచుఁ
గరము ననుగోడుగుడి పెదు♦కరినురాల! పసులమాటలువినిచొచ్చి♦పాడుగృహము.

తే. నీతిమతి నగుసీకు దు♦ర్నీతితోడ, మతివికారము గలిగిన♦కతనఁ జేసి
వనిత! యిట్లొకసన్నుత♦వంశమునకుఁ, జేటుఁగాలంబు వచ్చెను ♦ జెడియె నీతి.

తే. ఇంతకును బూర్వ మెన్నఁడే ♦ నింతయైన, నప్రియంబైన ననుచిత ♦ మైనఁ జలుష
విప్ప డీ వింటు నేయుదే ♦ యేటిమాట, నేను నమ్ముంగఁ జాలనే ♦ నీరిజాక్షి! 3౧౯

తే. భరతునట్టిఁడ శ్రీరామ♦భద్రుఁ డనుచు, నెన్నిమాఱులో నాతోడ ♦ నీన యనవె?
యట్టిధర్మాత్ము డేగతి ♦ నడవులందు, నవయఁగా నేర్చునే పదు♦నాలుగేండ్లు?3౨౦

↔ దశరథుఁడు శ్రీరామునిగుణముల వర్ణించుట. ↔

క.ం రాముఁడు సుకుమారుఁడు సత్య,ధాముఁడు జనహితరతుండు ♦ ధర్మాత్ముం డో
భామ! భవదీయశుశ్రూ,షామహితుం డిదేల ♦ చనఁ గానలకున? 3౨౧

చం.భరతునికంటె రాముఁడి భ♦రత్పరిచర్యల మేలుచేయి, నే
సరిసియుఁ గాన నీ నయిన ♦ నాడుము విందును రాముకంటె నీ
భరతునియందు ని ర్గ్రొంచు♦వట్ల విశేషము లేమి కంటివో,
వరమతి రాముఁడిట్ట విపిన♦వాటి విషం బగిసట్టిపాత్రఁ జే? 3౨౨

క.ం.సారమతిఁ బూజసేత స,పారగురుత్వప్రమాణ♦వచనక్రియలన్
శ్రీరామునికంటెను ని,న్నే రే భజియించువారు ♦ హెచ్చుగఁ దరుణీ? 3౨౩

ఉ. వేఱుకొలందు లైనయతి♦వేఁటులనేఁ బనికత్తెలండునే
వ్రేలు మడంచి చెప్పఁ గల♦వే యొకచేడియ ధైన నెన్నఁడేఁ

---

[1] ఆగుబ్బలిఱొ = అలిసియుండును. [2] సూరుఁడు = సూర్యుఁడు.

నాలుగగంటి! యొండుపరి♦వాచమునే నపవాద మేనియు
స్లీలకునైన రాముపయి ♦ నీకు వచించియ యున్నఁ గామినీ? 3౨౪
క౦.అకలుషమతిచే రాముఁడు, సకలం బగుభూతతతికి ♦ సాంతోక్తులచేఁ
బ్రకటాభీష్టదుఁ డై త్యాగకలన లోకులను జేయుఁ ♦ గైవసపడఁగన్. 3౨౫
క౦.నరసత్యంబున లోకోత్కరిము, దరిద్రులను నీవిఁ ♦ ధగుశుశ్రూషఁ
గురుజనముల, సంగరమునఁ బగులం దనవింట, రామ♦భద్రుఁడు గెలుచున్. 3౨౬
క౦.నరసత్యము దానంబును, గురుతపము శుచిత మైత్రి♦గుణ మూర్జవముఁ
గురుసేన విద్య త్యాగము, స్థిరముగ నారాముననందె ♦ చెలఁగుచు నుండున్.
క౦.ఆర్జవసంపన్నుండును, నిర్జరతుల్యుఁడు మహర్షి♦నిభ తేజుం డ
త్యార్జితయశుఁ డగురాముఁడు, వర్జింపఁగఁ దగినయట్టి♦వాఁడే దేవీ? 3_౨౮
క౦.అప్రియవాక్యంబును జగ,త్ప్రియుఁ డగురాముకై మ♦నిం దలఁపఁగ లే,
నాప్రియపుత్రు న దెట్టులు, నిప్రేరణ సప్రియంబు ♦ నే నచియింతున్? 3_౨౯

దశరథుఁడు కైకను వేఁడుకొనుట.

తే. ఉమయు దమమును ద్యాగంబు ♦ సత్యరతియు
ధర్మముఁ గృతజ్ఞతయును భూ♦తంబులందు
నెల్ల దయయును గలుగునీ♦తేశుఁ బాపి
తేని యయ్యయొ నాగతి ♦ యేమి చెపుము? 330
క౦.పొమ్మనియెడి వీ డిటు రా,రమ్మనియెడిఁ గాడు నన్ను ♦ రమణీ! ముదుకఁ
జిమ్మి తపస్విని దీనుం,డ మ్మతిమతి వేఁడువాఁడ ♦ ననుఁ గావఁగదే. 331
క౦.జలనిధిపర్యంతము గల, యిల లభ్యం బయిన గన్వ ♦ యేనియుఁ గొన కేఁ
గలధన మంతయు నిచ్చెద, నలుగకుమీ తరుణి! నను దయామతిఁ గనుమీ.
ఉ. అంజలి చేసి మ్రొక్కెదను, ♦ సంస్తుల నైన స్పృశింతు, రామునిఁ
దం జేలపట్టఁబోకు ముది♦తా! శరణం బవు గమ్ము వానికిఁ,
నెంజిలి మాన్పు, మి ట్లయిన ♦ నేరు దధర్మము నన్ను సోక నం
చుం జనవర్యుఁ డత్యధిక♦శోకరిసాంబుధినుగ్నచిత్తుఁ డై 333
క౦ సోలుఁ ధరిపయి మూర్ఛల, నాలుఁ మతి లేచు శోక♦వారిధికూలం
బేలేలు నైనఁ జేర్పవె, బొలా! యను నిట్లు వగచు♦పార్థివుఁ గనుచున్ 334

కైక దశరథుని దూషించుట.

ఉ. చేడియ నోషధీపతివి♦శేషభయప్రదవాక్యయుక్త యై
యాడె, నొసంగువాఁడ వని ♦ యాశి వరంబులు నేను గోర ని

క్లేడుచు చున్నవాఁడ వగు♦నే?యిఁక మీఁదట నీకు నెట్లు నో
రాడును ధార్మికుండ నని ♦ యంచఁటులోఁ దగవు ల్వచింపఁగన్? 33౫
ఉ. ఏయెడనేని ధాత్రిఁ గల ♦ యొల్ల నృపర్షులు నీవుఁ గూడుచో
నీ యువనీశచంద్రుఁడు మ♦హిష్ఠసుధర్మరతిం డ టన్న నే
చాయ వచింతో? యేసతి స్ర♦సాదమున న్ననినాఁడ నట్టి కై
కేయి యెడాటసుంచు నుడి ♦ గీడ్పడె నందునె ధార్మికోత్తమా? 33౬
ఉ. ఎల్లనృపాలచంద్రులకు ♦ నేర్పడ దోషము నీకతంబునన్
జెల్లునె? యిప్పు డాడినన ♦ చేయఁగ నొల్లక నీదువాక్యమే
పొల్లవఁటంగఁ జూచెదవు[1] ♦ పూర్వము శైబ్యుఁడు పాఖ్రకంబునన్
మల్లడి పెట్టుజేగకు స్వ♦మాంసముఁ గోసి యొసంగఁ జే నృపా. 33౭
కం.లోచనములు నీ విన్నని, యాచించినఁ దన్ను నొక్క♦యననీవిబుధుం
డాచరితతదీయేష్టుం,డై చనఁడె యలర్కనృపతి ♦ యతులితకీర్తిన్. 33౮
తే. కడలి యేటికిఁ జెలియలి♦కట్ట దాఁటి, రాదు సనుయంబు చేతన♦కాఁడె; వీనిఁ
జక్కఁ యోజించినీవా క్క♦సత్యదూషి,తంబు గానీక నిలుపు య♦శంబు జగతి.
ఉ. ధర్మము రోసి సత్యము నె♦దం దలపోయక రామచంద్రునిఁ
గూర్మిని రాజఁ జేసి యల♦కోసలకన్యకతో రమించె దే?
ధర్మము లే కధర్మమె బు♦తంబొ యసత్యమె యౌను గాక, యో
దుర్మతి! యేఁ నేను విడు♦తుఁ భనదాశ్రుత[2] మీక తక్కినన్? 3౯౦
కం.రాముని రాజుగఁ జేసెన,వా మహితవిషంబుఁ గ్రోలి ♦ వసుధేశ! యిదే
నీముంపట నీవు గనక, నే మరణము నొందుదాన ♦ నిక్కము సుమ్మా. 3౯౧
కం.కరములు మోడిచి యంచటు, నురువుగఁ గౌసల్య కెరఁగ ♦ నొకదినమేనిఁ
ధర బ్రదికి చూచుకంటెను, మరణంబే నాకు మేలు ♦ మనుజవరేణ్యా. 3౯౨

కైకనిష్ఠురోక్తులకు దశరథుఁడు విహ్వలుఁ డగుట.

కం.నృప! నాపై భరతుని పై, శపథం బొనరించుదానఁ ♦ జక్కఁగ వినుమీ
కృప లేక రాము నడవుల, కిపు డనుపుట తక్క నొంట ♦ నే దృష్టి పడన్. 3౯౩
చం.మెలఁత వచించి యిట్లు విరి♦మించి కడు స్వైరగతుల్తోఁ
బలుకక యుండె, నాతఁడును ♦ భామిని కోరినచెడ్డకోరికల్
తలఁచి మనంబు విహ్వలతఁ ♦ నత్తఱి మంద ముహూర్తమాత్ర దా
నలుకను బల్కు మాని సతి ♦ నట్టె కనుంగొని దుఃఖతప్తుఁ డై 3౯౪
చం.పిడుగులువో లే దాఁకుచుఁ ♦ దపింపఁగఁ జేయుమనో ప్రియోక్తులన్
దొడిఁబడు స్రుక్కు, నాయువిప♦దుర్వ్యవసాయము నెంచి యెంతకుం

---

[1] వివాహమునాఁటిమాటనుబట్టి యడిగిన భరతుఁడు లేఁడనుననియో, 'వారిజాతులందు వైవాహి కములం దొంకవచ్చు'నని చెప్పి తప్పించుకొనునో యనికైక యిన్నిపోకలు పోయెను. [2] ఆశ్రుతము=ప్రమాణము.

దొసఁగెదరా దురాత్మిక యఁనుం, బనచేసినబాస నెంచుచుఁ
మిడుకును, రాముఁ జూరిచి తఁమిం దలపోయుచు నూర్చి వెచ్చనన్. ౩౪౫

కం. రామా రామా యనుచును, భూమిశ్వరుఁడు నేల వ్రాలెఁ ♦ బొలుపొప మూర్ఛన్
వే మూలు మంట నఱికిన,భూమ దభా లనుచుఁ బడెడి♦భూరుహ మనఁగన్. ౩౪౬

తే. నష్టచిత్తుఁడగీ ను♦ న్మగ్నుఁడాత, భూరిశరకోగపీడితుఁ♦బోల్కిఁ దేజు
మూలిపోవంగ మంత్రాళిఁ ♦ గుంటుపడిన,పాముగతి నయి దీనోక్తిఁ♦బలికె నిభుఁడు.

దశరథుఁడు కైకేయితో న్యాయనిష్ఠురము లాడుట.

ఉ. ఎవ్వఁడు నీకు నట్టినిమ♦మిచ్చును మే లని బోధ చేసెనో నీ
విర్వితి దయ్య మింటినటు ♦ లేటికి నాసయు లేక నాకడన్
గ్రొవ్వితి మాడఁ బొచ్చిలిచి ♦ కోమలి! నీ యెడ ము న్నెఱుంగనే
యివ్విధకటప్రవృత్తకము ♦ నిష్ప్ర ఱ తోఁచె విపర్యయంబుగన్. ౩౪౭

ఉ. ఏటికి నీకుఁ గల్గె భయ ♦ మేటికి నీ విటువంటికోరికల్
పాటిగఁ గోరఁ గొండికకుఁ ♦ ఒట్టముఁ గట్టఁగ జ్యేష్ఠు రాము ను
గ్రాటవిఁ ద్రోయ, భర్తకుఁ ద్వ♦దాశ్మజలోకులకుం బ్రియంబు నీ
మాటి! యొనర్ప నెంచితిని ♦ మానవఁ గాదే విపరీతపద్ధతుల్. ౩౪౮

ఉ. ఓ మనకూశ్మరాల! లుక♦పోషితగర్వవిచారి! తూన్య పా
పాయిగశీల! రాఘవుని♦పట్టము నాయెడ నేనిఁ జెప్పవే
యే మనఁగాధముంగనితో ♦ యేయెడ నీకును దుఃఖకారణం
బాయెనొ? తేఁ తేక కిటు ♦ లామట నీవిటు సాధ్వికీర్తివో? ౩౪౯

కం. రాముండు లేక యుండిన, నీనుహిం భరతుండు పూను,నే యెం చైనఁ?
రామునికంటెను భరతుఁడె, భామిని! ధర్మంబునందుఁ♦బ్రాజ్ఞుఁడు సుమ్మీ. ౩౫౦

కం. ననమున కరుగుమ రామా, యని సంతత రాహుగళిత ♦ మగు శశిబింబం
బున నొప్పి వెలవెలండజు,ఘనపతి యగురాముమోముఁ♦ గన నెటు లోర్తున్. ౩౫౧

కం. హితసహితంబుగ ముసు నిశ్చిత మగుమతి కీడు వొందఁ ♦ జెలియా! పరసం
హతినిహత మైనవాహిని,గతి నె ల్లి మరుఁడు జేసి ♦ కలను సుభంపన్. ౩౫౨

సీ. దిక్కు దిక్కులనుండి ♦ మక్కువ మూఁగిన,వసుధేశు లే మను♦వారు నన్ను
జనమతి యాజి యే♦నడవునఁ బొలించె, నింతకాలము ధాత్రి ♦ నిస్సి యునరె
పెద్దలు సజ్జనుల్ ♦ విద్వాంసులును రామ,భద్రుఁ డేఁడన నేమి ♦ వలుకువాఁడఁ
గైకేయి వీఁపఁగ ♦ బోకార్చితిని బుత్రు, నందునా? యదియు య♦ధార్థమయ్యెఁ
తే. బదుగురు వినంగ సభలోన ♦ బలికినట్టిపలుకు దీప్సిని సత్యంబు ♦ భంగపడఁదె
యెన్నివిధములఁ జూచిన ♦ నిహము బరము, సున్న నీపుఁటఁ బట్టిన♦సుంకరాంగి!

కం.అడవులకుఁ బనుపఁ దనసుతు, నడుగునొ యేమనుచుఁ గోస♦లాత్మజ ననుఁ, నా
కొడు కేడీయ న నే మని, నొడువుదు నే నిప్రియంబు♦నుం జేసి యిటుల్. 3౪౫

సీ. సమయోచితంబుగ ♦ సఖవలె దాసి నా, భార్యయట్లుల సాంత♦భగినివోలి
దల్లివూడ్కిఁ జింతుఁ♦దగ ను ప్రియంవద, ప్రియకామ ప్రియస్వర్గ ♦ ప్రేమ కెంతో
యస్తూ లయ్యెను ♦ నకట యాకొవల్కి, నీకగంబుగఁ జేసి ♦ నేను గాన
నింప నైతిని నవి♦వేకి నై నాపగ్గు,పాలు లెందినఁ గన్ను ♦ భగ్గు మనియె
తే నేను నీకయి చేసిన ♦ దెల్లఁ గలఁప, వ్యాధపీడితుఁ డగునాతఁ ♦ డరయ లేక
చలుపు నట్టి మహధన్యభో♦జనముభంగి, ననటఁ బెనుపంగ సాగెనే ♦ నగలమారి.

కం రామునియెడ నట్టిని కో అ,గాములు గావించి పనుపఁ ♦ గానకుఁ గని న
న్నేమూడ్కి నమ్మఁడాలునొ,కో మహిగాపణి నుమిత్ర ♦ కూరినభీతిన్. 3౪౭

కం.పంచత నేఁ గనుటయు వన,సంచారము సేయ విభుఁడు ♦ చను టేరెం డా
లించి యెటు సైఁచు నయోధ్యా, పంచాశనమధ్య సీత ♦ పటుదుఃఖంబున్. 3౪౮

కం కట్టా తనపతి నడవికి, నెట్టినపటుఃఖమున సీత ♦ నెఱి చెఱి మంచుం
గుట్టకడఁ గిన్నరునిఁ బో ర,గొట్టుకొనినకిన్నరివలెఁ ♦ గూలుం గాదే. 3౪౯

కం.అడవికిఁ జనుచుతుఁ గంటికిఁ, గడు వెడుగా నేమ్చుజనక♦కన్యం గనుచుఁ
గపుదుఃఖపడుచు నే నో,పడఁతి! జీవింపఁ గలనె ♦ బహుకాల మిలన్. 3౫౦

కం సీతాకాంతునిఁ బాసిన, నాతరమా వెండి బ్రదుక ♦ నామృతిఁ గని వే
యాతల విధవారాజ్యము, సీతలనే కట్టుకొమ్ము ♦ నీపుత్రునితోన్. 3౫౧

కం తళతళ మనుదుర్విష,మస్మిళితమదిరఁ గ్రోలి వెండి ♦ మిడుకునరువలెఁ
దెలియక సతి నని యసతి! తలపై నెక్కించుకొంటిఁ ♦ దాపముఁ గంటిన్. 3౫౨

తే. ఇచ్ఛకపుఁగల్ల లాడి నీ♦యిచ్ఛ కొలఁదిఁ, జేపడిననన్నుఁ జంప నే♦ర్చితి వె చెనఁటి
కాన మృగయుఁడు శ్వవ్య మా♦గానరసము, నెఱపి జింకను వధియింప ♦ నేర్చినట్లు?

కం.సతితోఁ డిసుఖముఁ గొనఁగా, నుతు నమ్మినవన్నుఁ జూచి ♦ నూరులు వీధీ
తతులందుఁ గల్లు ద్రావిన,క్షితిసురు నిందించునట్లు ♦ చెప నాడ రొకో. 3౫౪

సీ. నీమాట వినియును ♦ నిను సైఁచు చున్నాఁడ, నెంతకష్టం బయ్యో ♦ యెంతదుఃఖ!
మిది తొలిబామున ♦ నే నొనరించిన,దోషంబు గుమునక ♦ తోలఁగు నెట్లు?
ఇ్వకాలముగఁ బా♦పిని నిన్ను రక్షించి,లిని గదా యుర్విగ్రాటి♦తెరువు దోఁపఁ
జనుతవాఁ డొంటిమైఁ ♦ జెడుపాము నంటిన,గీతి నిఁ గైకొంటి ♦ మృత్యుభంగి

ఆ. నెంతబాలిశుం డ♦నెంతటికాముకుం, డెంతదుష్టబుద్ధి ♦ యీవిభుండు
ముద్దుఁబట్టి రాము ♦ ముదితన్ యడవికిఁ, బనుమవాఁ డిమి♦పాప మెఱ్ఱొ.

కం.అని నిఖలజీవలోకం, బనయము నను దూఱకుండు♦నా? వ్రతములచే
తను బ్రహ్మచర్యమునఁ దా, వనరియు సుఖవేళ సుతుఁడు♦ వనములఁ బడెఁగిన్. 3౬౬

కం.ఆమహనీయుఁడు దురితపు,భూమి యయిననాకు♦నేల♦ పుట్టెనొ కట్టా
రాముఁ డయో నాకతమున, వామాక్షీ! తండ్రి లేని♦వాఁ డయ్యెఁ గదే. 3౬౭

కం.వనముల కసుగుసు తనయా! యన రెండవమాట చెప్పఁ♦ డటులే యను; నా
డనినఁ బ్రతికూలనచనం, బనయుత నా కెంతొ మేల♦యనఁ డటులయ్యెన్. 3౬౮

ఆ. నిష్కళంకుఁ డగుట♦ నెఱిరామచంద్రుండు, తెలియఁ డకటనాఁడు♦ తెఱఁగుమీయు;
వనికి నరుగు నున్న ♦ వల్లే యనుం గాని, యడుగఁ బోఁ డటేల ♦ యనుచు నైన.

తే. రాము వనిచినయంత స♦రణ్యమునకు, సర్వజనముల ధిక్కృతి ♦ స్వైవలేని
యసమపాతకిఁ దర్శణ♦మంద మృత్యు, వెట్టులుఁ♦ యమగృహమున♦కీడ్చు నన్ను.

కం.వైనస్వతపురి కేను మ,హావనులకు రామచంద్రుఁ ♦ డరిగినపిదపఁ
నావారల నెల్లర నీ, వేవిధమునఁ బఱతొ యంచు ♦ హృదయము గలఁగెన్. 3౮౧

సీ. రాముండు వని కేగ ♦ నామృతి సత్యంబు, మాఁ నెంటఁ గౌసల్య ♦ మరణ మొందు
సర్వకాలముల ర♦క్షణుఁడు పాయఁడు రాము, నన్నతోఁ జనియెడు ♦ నడవులకును
శత్రుఘ్నుఁడును ము న్నె ♦ చనె భరతుని వెంటఁ, బతియును బుత్రులుఁ♦ బాసిచనిన
సకట నుమిత్ర దుఃఖా♦ర్ణవమగ్న యై, చనుదెంచు నా వెంట ♦ శమనపురికి

తే. నన్నుఁ గౌసల్యను సుమిత్ర ♦ సయగుణు లగు
ముగురుకొడుకులఁ గడుదుఃఖ♦మునను ద్రోచి
యీన సర్వసుఖంబుల ♦ నెసఁగు చుండు
చెనటి! ని న్నెల్లవారు ఛీ♦ఛీ యనంగ. 32౨

ఉ. రాముఁడు నేను లేమిని ది♦రంబును సత్కృతమ్ము గుణోత్కరో
ద్దామము శాంత మైనరఘు♦ధాత్రిపువంశము పాడుగాఁగ నీ
వీమహి నేలు; నీసుతున ♦ కిష్టమ యేఁ రఘురాము వీడుటల్
నామృతి వెనక్ నీసుతుఁ డొ♦నర్వఁడుగాక మదుత్తరక్రియల్. 323

ఆ. ఓసి దుష్టరాల ♦ యోసి నాపగదాన, యేను నీల్గ రాముఁ ♦ డేగ నెనికి
విధన వగుచు నేల♦వే సర్వరాజ్యంబు, నీవు నుతునితోడ ♦ నిచ్చకొలఁది. 32౪

ఉ. ఘోర మగుపక్షి ♦ గ్రునవరిభనమును, బ్రజలచే నపహ్న ♦ పాపశీల
నీదుహపుఁ గాంచి ♦ నిలిచెనే నాయింట, నతులపాపియింటి♦యందుఁ బోలె. 32౫

ఉ. అంగన! వాజివారణశ♦తాంగము లెక్కి చరించు నెప్పుడు
స్రంగుగ నట్టినాకొడు కి♦నాపునలైన సయిదోడు లేక యే

కాంగిగఁ గంటకోత్కరశి♦లావృత మాగహనంబునందు నే
భంగిఁ జరింపఁగాఁ గలఁడు ♦ పాపము! బొబ్బలు వోవఁ బాదముల్? 32౬

ఉ. పొంకము మీఱి నాసుతుఁడు ♦ భోజనవేళలయందుఁ గుండలా
లంకృతు లైనపాచకులు ♦ లాలసమానసవృత్తి నేన ము
న్నిం కిట నేన ము న్ననుచు ♦ నెంతయు వంతులు పల్కికొంచు ని
శ్శంకము శస్తపానమును ♦ జారుతరాన్నము పెట్టఁ గైకొనున్. 322

ఉ. అట్టిఁడు నాదువట్టి గహ♦నాంతరమందలిచెట్టు చెట్టు పె
న్నట్టయు గుట్టయుం దిరిగి♦కొంచును గారముఁ జేదునుం నగ
ర్పుచ్చెట్టిఁ పచ్చికాయలను ♦ భూమిని ద్రవ్విపకందమూలముల్
లెట్టునఁ బొట్టపోసికొని ♦ దేబెవలెఁ నడయాఁడు కొట్లాకో. 32౮

కం.ఎంతయు వెలగలచేలలు, న్వంతము రంజిల ధరించి ♦ యతిసుఖపరుఁ డౌ
కాంతుఁడు కావిగుడ్డలఁబొంతలు ధరియించి యెట్లు ♦ భూమి వసించున్. 32౯

కం.ఇన్వనుధ భరతుఁ డేలఁగ, నవ్విపినమ్ములకు రాముఁ ♦ డరుగఁగ నయోధ్యా
యెన్వఁడు చెప్పె నె కుమతీ, యివ్విధము నచింతితంబు ♦ భృశదారుణముల్. 33౦

ఉ. నాయలు క్రూరమానస ల♦నారత మాత్తహితార్థసిద్ధియే
యేరహిఁ గోరి మూఢముగ ♦ నెంతయుఁ గీడొనరింతు రిన్నిసీ
నేముఁ బలక్కఁబోన నవ♦నిం గల యెల్లపాలంతులందు, నో
మారి! తగుం జుమీ భరతు♦మాతకు మాత్రము యట్టినిందయున్. 33౧

చం.కనరున నన్ను వేఁచుటకుఁ♦గా మతిపట్టితె క్రూరచిత్త! యో
చెనఁటి! యనర్థకార్యపర! ♦ స్వీయహితాచరణైకశీల! యే
యసయము నెప్పుడేఁ గనితె ♦ యక్కట నాయెడ నేని సవ్వడో
కనిచయసంగ్రహాచరణ♦కారముఁ జేసిరి రాముసందునేన్? 33౨

ఉ. నీ పిటు నన్ను నేఁచుటయు ♦ నేనును రాముని బాయఁ ద్రోచుటల్
వావిరి చూచి నిక్కముగ ♦ భర్గిలఁ దారనుర్వ లయ్యెనఁ
బోవిడువారు కామినులు, ♦ పోకడ పెట్టఁడివారు తండ్రు లా
హా విరళానుకంపఁ గడు♦పారఁగఁ గాంచినయట్టిపుత్రులన్. 33౩

కం.వ్యసనాంభోధినిమగ్నుని, నసుఘాతసయాహృదబ్జ♦భాస్కరుఁ గనుమా
వెన సకలజగములును ని, న్నసరునఁ గనకుండునా ని♦కారచరిత్రా. 33౪

ఉ. దేవకుమారరూపు, వర♦దీవ్య దలంకరణాభిరాముఁ, నీ
తావిభు, నాదునందనుని, ♦ డాయఁగ వచ్చెడువానిఁ జూచి లో

భావనఁజేసి పొంగిపడు♦వాఁడ, సముద్రము చూచినంతనే
యీ యాన మప్పుడే యెయువవి♦న ట్లగు నాకు సంభ్రమంబునన్. 3౮౫

సం.రవి లేకయు, వర్షింపఁగఁ బవిపాణియు లేక జగము ♦ వర్ధిల్లు; మహా
టవి కేగుదామఁ గనుఁగొని, యువిదా! ప్రాణములతోడ ♦ నుండునె యొకఁడున్.

చం.అకట మదీయనాశనప♦రాత్మిక సేఁపఁగ రాని శత్రువుల్
ప్రకటతరాపమృత్యుగతిఁ ♦ బొందిని నిన్నిలు సేరి నిచ్చితిఁ,
వికటచరిత్ర! క్రూరవిష♦ధీకరభూరిభుజంగి నంకధా
గకలితఁ జేసినట్ల వినుఁ ♦ గైకొని నిచ్చితి నిన్ను చచ్చితిన్. 3౮౭

ఉ. నామని నన్ను లక్ష్మణుఁ ది♦రస్కృతి చేసి, పురంబు రాష్ట్రముల్
భూమిఁ గలట్టిభోంధవుల♦హిం గడఁగఁ వధియించి, యేలనీ
యీమహిఁ నితనూభవుఁ డె ♦ యీవును నాపగవారిడెందముల్
తామిని! యోలలాగ్పుము య♦గాధమహాసుఖవారిరాశిలోన్. 3౮౮

శం.కటికిమినంబుదాన! విను ♦ క్రూరము దుర్వ్రణమందుఁ గార్చున
ట్లటమట నన్నుఁ బెట్టుదువె? యక్కసునం బతి యంచుఁ జూడఁ కీ
గుటగుటలా! ధరాస్థలిని ♦ గూలెడిఁ గా కెటు లుండ నో పెడిఁ
గుటిలమనస్క! త్వద్విరస♦కూటము వే యొకవేయితున్క లై. 3౮౯

ఉ. ఆడఁదు కీమపల్కు నొక ♦ కైన, న చెల్వరి నైన నొవ్వఁగా
నాడఁదు, పెద్దవారి కను ♦ రాడఁదు, సద్గుణ మొక్కఁ జేనియుఁ
వీడఁదు, నాసుఁబంది రసు♦పీసుఁదు, సత్సహితుండు, వాని రూ
తాడఁగ నీకు నాల్క యిటు ♦ లాడఁగ నోర్కొ గయాళిచేంతరో? 3౯౦

ఉ. చచ్చెద వేసి చాసుము, భృ♦శంబుగ మండెద వేని మండుమీ,
హెచ్చుగ తాపమిం గొనెద ♦ వేనియుఁ గొ, యొకవేయితున్క లై
కచ్చర దూఁకుమీ పెనుస♦గింబుననుండి ధరిత్రి, నంతె గా
కిచ్చగఁ జేయఁ జాల ధి♦ట్టమ్ము పీకియ యాజపాంగనీ! 3౯౧

చం.తురిశిఖధారినా మిగులఁ ♦ బ్రాణ, వినప్రియవాక్య మెవ్వఁడిఁ,
ఖరితరగుప్తచిత్తేవు, ని♦కారవిధిం స్వకులోపహింస్రవిఁ,
గరి మిల నామనోహరమున్న, ♦ క్రూరచెనవా యిటు మూలమట్టుగ
స్వీసత నామనం? బతి ♦ నీ వీఁకఁ బచ్చులు మేలు చూడఁగనే. 3౯౨

తిరిలము. వనజలోచన! కాననంబుల♦పాలుగాఁగ నుతుండు నే
మనుఁ బెక్కల్ల నిజంబు, సౌఖ్యము♦మాట యేటికి చెప్పఁగా?
మనితిఁబో పని యేమి నీవు? సు♦మాళి నోదునె? విప్రియం
బును ఘటింపకు సీమ కాళ్లికు ♦ మ్రొక్కఁ బోకు మాకె మ్రొక్కెదన్. 3౯౩

చం.అని యిటు భూమిపాలకుఁడు ♦ హా యని యేడ్చి వనాగునట్లు లై
తనములమీ మితి చనుఁబాల్చెలికఁ బక్కి స్రుక్కి తా
వనిశప్రసారితాంగ్రులను ♦ న్రాలియుఁ దాఁకక, రోగపీడితుం
డనఁ బడియెఁ ధనాతలము౹నందు మహోక్తి వినష్టచిత్తుఁ డై. ౩౯౪

సీ. పుణ్యాంతమున స్వర్గ♦ముననుండి ద్రెళ్లుట, యీతినా ననుచిత♦గీతి దీన
గతిఁ నేలఁబడియుండు ♦ తండ్రినల్లభునిఁ బురా, ననుభూత తాదృశ్వ్యే♦ననునిఁ గాంచి
వెఱఁ పొకింతయు లేక ♦ వెఱఁ పెట్టును నన్నఁ, గృప యపిద్ధార్థ ♦ పాప మనక
ముసుపటివసుము లే ♦ ముసుఁ దాఁ గోరుచుఁ, దనఁ పెనిమిటిఁ జూచి ♦ తుఱుక కనిచెడు

ఆ. నేను సత్యవాది ♦ నే దృష్టనృతుఁడ న,టంచు నిన్ను నీవ ♦ యాడుకొనెదు
నానరంబు లిట్లొ♦నర్పకయే బూన, పాతకుఁడవు గాఁగ ♦ భ్రాంతివడితిఁ. ౩౯౫

మ. అని తన్నాడఁగఁ గైక యాజియును మా♦ర్చాయత్తుఁ డై మూర్ఛిమ్
గనుచుం దాని సరోష వేగమున నే♦గన్నేను లోకాంతరం
బును రాముండు మహాటవీస్థలికి సం♦పూర్ణేష్ట నై యుండుమీ;
నను ఛీ ఛీ యన వేల్ప లోచెనఁటిదా♦నా! యెట్లు సైరింతు నే. ౩౯౬

సీ. కైకేయిఁ గొఱఁతఁగాఁ ♦ గాన కంపితి నన, సత్య మయ్యెను నఁ ♦ సత్య మగును
గానక కానక ♦ ఘనతపంబులఁ గన్న, ననఘు శ్రీరాముఁ బో♦కాస్తు నెట్లు?
తరుండు నుకృతవా♦న్తుఁడు జితక్రోధుండు, తనుకు మాఅటఁ బాపు ♦ చారుకమల
పత్రలోచనుఁడు ను♦త్పలవళిశ్యాముఁడు, దీర్ఘబాహుండును ♦ దివ్యమూర్తి

తే. రాము నభిరాము నిక్రమ♦ధాము నెట్లు, దండకాటవి కనుతు ♦ నఁ దండవృత్తి
గరమునుక వాసిశోకంబు♦ తెరువు గానఁ, డార్తి గొనుచుండఁ జూడఁ నె♦ట్లోర్తుఁ జెపుము.

కం.న్యసనానర్హుని రాముని, వ్యసనంబుల ముంప కుండ ♦ సంధిత నేనిఁ
దెస దేహాంతరలబ్ధిని, నసమానసుఖంబు గల్గు ♦ నాకంబుననేన్. ౩౯౮

తే. అకట పాపాత్ము రాల! ద♦యావిహీను, రాల! నా ప్రియపుత్రు శ్రీ♦రాముఁ గోమ
లాంగుఁ నిటు బాధఁ బెట్టి యీ♦యని నిశ్యశ్వరిభ్రమఁ బోక్తి నా కిఁక ♦ బ్రలుఁడి తే.

తే. అన్నము నీకిని విలపించు♦ మను నితాంత,మును గలంపిన మఁ చిత్తి♦ముఁ గపించు
చుంక నాతోఁడు నీజా♦స్రుతిపు చోర,గిల్లెఁ దోఁ♦ చోయియుఁ ♦ గొనలె జగిఁ.

చం.కడుఁగొని పండు నెన్నెలలు ♦ గాయుచు నుండియు నాత్మసూనుఁ యల
యుడుగనిదుఃఖవేగమున ♦ నోటఁ తో యేడ్చుచు నుంట త్రోవికిఁ
గడుఁగడుమాసరం బగుచుఁ ♦ గన్పడె, నాతఁడు వేఁడియూగుపుల్
విడుచుచుఁ జూడ్కులం గగన♦వీథిని నిల్పి వచించె నేడ్చుచున్. ౪౦౧

ఉ. అంజలిచేసి మ్రొక్కెద ద♦యామలిఁ జూడుము నన్నుఁ ద్రెళ్లనా
ఱుం జఱఁబోకు చుక్కలనె♦తాగయిసేత నెసంగురాతిరీ!

నెంజిలి పెట్టు నీచెనఁటి ♦ నిర్దయ కైక మొగంబు చూచు పై
నం జనుఁ గాన వేగ మయి♦పం డెవ్వాఁటము లేచి పోయెదన్. ౪౦౨

కం.అని పలికియుఁ గైకయి మో,మును బొడఁగని హస్తయుగము ♦ మోడిచి నవజా
తిని సుప్రసన్నఁ జేయఁగ, వినఁడో మోక్తుల నిట్లు వేఁడు ♦ విపులాభవ్యుఁడున్. ౪౦౩

దశరథుఁడు కైకను బ్రార్థించుట.

ఉ చీయుఁడ, మంచివాఁడఁ, ద్వీక♦నీయుఁడఁ, జూనఁగ నున్నవాఁడ, నో
మాయినీ! నీకు భర్తను, ఓ♦నూపతినిం గన, యొగ్గి దోసిలిన్
మానము వీడి వేఁడెదను ♦ చుప్పన సేయుము, యెంటి గాదు నే
డానిఁ జలాసనీజపస♦ముక్షమునం గన బాస చేసితిన్. ౪౦౪

కం.ఏలిం దానిఁ ద్రోయుదు, బొలా! కరుణాత్ములార ♦ పరమసుశీలా!
యాలింపుము నాయుక్తిన్, జాలిం బెట్టకు నయం బ్ర♦సాదింపు సతీ! ౪౦౫

సీ. నీయిచ్చ రాజ్యంబె ♦ నిత్య మీ గావుత, శమియింపు నారామ♦చంద్ర దేవి!
పరమంత్రి స్థియుఁ ♦ బ్రాపించు నీ కిల, నిది రామునకు నాకు ♦ నెల్లజనుల
కును భరతునకును ♦ గురువులు కెల్లను, సమ్మతం బిది యని ♦ జాలి పుట్ట
నడలు రక్తాక్షు శు♦ద్ధాత్మునిన్ సత్యపూ,ర్ణాత్మునిన్ బతిని మే ♦ లాడ కున్నఁ
ఆ. బ్రియ మదుష్టభావఁ ♦ బెంకెను బ్రతికూల,వచనఁ జూచి సుతుని ♦ నవనివాస
పరుఁ బుద్ధి నిలిపి ♦ యన నేర కేమియు, శోకమునను బడియె ♦ శోషమొంది.

కం.ఏర్పడినంత నలంగుచు, నూర్పుచుఁ బడియుండి నృపతి ♦ యువయము కాఁగన్
బేర్చి ప్రతిబోధకాలి యై,నర్చెడిగీతంబు లాపి ♦ నలగుడునడఁగన్ ౪౦౭

దశరథునకు సత్యంబు కైక బోధించుట.

సీ. పుత్రశోకంబున ♦ భూపాలుఁబునఁ దెల్లి,పడి మూర్ఛల నలంగు♦పతిని జూచి
పాపాత్మురా లిట్లు ♦ పలుకు నోపృథివీశ! బాస చేసియును ని♦ప్పాట దానిఁ
జలుపక పాపి నై ♦ చనఁ జూచెదవె యిట్లు, ధరణీ గాక్షుతు? నేల ♦ తప్పవిడుతు
దిటముగా లేలెమ్ము ♦ తీర్పుము వరములు, తలఁపుమీ నీవింత ♦ ధర్మనిధము
తే. ధార్మికులు సత్యమే పర♦ధర్మ మనరె, నీవు ధర్మంబ చలుపఁగ ♦ నేను సత్య
మూతగాఁ బట్టుపటిచెద ♦ నూరకేల, సత్య మెడపఁగ నలవని♦జాలి పడదు.

కం.తనమాటఁ బట్టి కాదే, మును వైద్యుఁడు తనదు దేహ♦మును డేగకుఁ గా
గొను మని యిసి నెనఁ జూఱిం,గొనె నుత్తమ మైనగతిని ♦ గువలయనాథా. ౪౦౯

కం.అందునకై కాదే తన,కుం దానముఁ గనులు వేఁడి♦కొనువి ప్రునకుఁ
గుంపక యిచ్చె నలర్కుఁడు, నందితశేదివిజుండు తనదు♦నయనయుగంబున్. ౪౧౦

కం.జలనిధి ధరణిని ముంపఁగఁ, గలఁచిన నక్షత్రంబు గలదె? తనచుర్యాన్
వలఁచి కడా వేలావని, వల నొప్పఁగ దాఁట కుండు ♦ స్వప్నం బైనన్? ౪౧౧

ఉ. సత్య మొకండె బ్రహ్మనుగు ♦ సత్యముసంన వసించు ధర్మముల్
సత్యను యజ్ఞియంబు లయి♦చాఁగడి యోగయుకోటు లన్నియున్
సత్య మొకంటనే కలుగు ♦ శాశ్వత మైనపసంబు, గావునన్
సత్యముఁ బట్టునీ మది నెఱంగిన నించుక ధర్మచింతయున్. ౪౧౨

ఆ. ఇంతయేని ధర్మ♦చింత నీమది నున్న, సఫలమగును జేయు ♦ ప్రాతలేన్న
నీ వొసంగి నట్టి♦యీవరద్వయమును, దప్పఁ బలుకు నొప్పు♦దానఁ గాను. ౪౧౩

కం.దాఁటము ధర్మము మేలని, దూఁటి యిటుల్ పలుకు దానఁ ♦ దూర్గను వని కీ
నాఁటన సంపుము రాముని, మూఁటికి ముమ్మాటి కీదియ ♦ మూఁపఁ రాజా. ౪౧౪

కం.నాతోఁ జేసిన బాసను, వే తీర్పక యుందు వేని ♦ విను నాపలుకుల్
నీతోడు నీవు చూడఁగఁ, బాసుం ప్రాణములు విచటఁ ♦ బాసి యని కిరుకన్ ౪౧౫

ఉ. జేం కొకయింత లేక యిటు ♦ జేంకెన లాడెడు క్రైకకుల్ స్వనా
శంకరదాస మిమ్ము బలి♦చాఁపఁగ సూనృత పాశబద్ధుఁ డై
బింకము రక్కి చిక్కి మది ♦ బెగ్గిలి వెల్వోలఁ బాఱుమోముతో
సంకిలిఁ గాడిగంట్లకును ♦ సంతరమందలియె స్వనం గొనెన్, ౪౧౬

నశరథుఁడు క్రైకను విడనాడుట.

ఉ. భూవరుఁ డెట్టకేని ధృతిఁ♦బూని; సతిం గన లోసి, యిట్లనున్మై
నావలిమోము నై యనె, హృ♦తాశనుఁ డెల్లలను సంత్రిసంస్కృతిన్
బావనరీతిఁ గైకొనిన♦పాణితలంబును నిన్ను మద్భవుల్
నీవలనన్ జనించుటను ♦ నీసుతు వీడితి నేను దూర్తవీ. ౪౧౭

ఉ. రాతిరి దీఱె, వేకువయు ♦ రాఁ దొడఁగెం, దనయాభిషేకకా
ర్యాతతరక్తి మై గురుచ♦యంబులు నన్నిఁకఁ దీవరించు, వి
ఖ్యాతముగాఁగ రామునిత♦దర్థము గూర్చినవస్తుకోటిచే
నాతఁడె యూర్ధ్వదైహికము ♦ లన్నియు నా కొసరించుఁ బ్రేతకున్. ౪౧౮

కం.ఈకరణిని రామునియభి,షేకమునకు విఘ్ను మీవు ♦ చేయుటఁ జెనటీ
నీకొడుకును నీవును నపి,వేకిని! నా కింక నీళ్లు ♦ విడరాదు సుమీ. ౪౧౯

కం.మును పెలమి నలరు చుండఁగఁ, గనినట్టిపురీజనంబు ♦ గతహార్షం బై
కనఁగ నవాఙ్ముఖ మై కడు,ననటం బడ నెట్లు చూడ ♦ నశ మను చుండిన ౪౨౦

కం.రిక్కలు మాయఁగ జలధికిఁ, జుక్కలతోఁ డరుగఁ దూర్పు ♦ సొబగు గనంగా
గ్రక్కున రే వేగుట గని, త్రెక్కొన్నురోమమునఁ గైక ♦ నృపతికి ననియెన్. ౪౨౧

ఉ. ఏ మిటు చూచు లాజెమ ఓ♦తీక్ష్ణ! దుర్విషహోగ్ర్భకోరుతీ
వ్రాను మహుర్యధాషణము ♦ లాల మిఁ కేటికిఁ? బి-ర్వఁ బంపుమీ
రామునిఁ గానకుం బనుప ♦ నాజ్ఞ నొసర్పుము నాసుతుఁ నను
ష్టామిక నిస్సహమ్ము గ నొ♦సర్పుము ధన్యుఁ డ వౌదు నంతటన్. ౪౨౨

చం.సని యిటు మెచ్చు బల్కి- కృర♦చంద్రుఁడు తీవ్రకిశాభిభూతుఁ బా
ధితుఁగురు ఘుర్ఘురంబుగతఁ ♦ బెప్పున రోగి నచించె నోసి యీ
గతి భృశశక్తిహీనములు ♦ గట్టుటఁకిఁ బలాసె విసష్టమై
ష్ఠ్మ చెడె, రామచంద్రు శుభ♦శీలుఁ గన ష్మది గల్గె సంచనన్ ౪౨౩

కం.అంతటఁ దూర్పున నళినీ,కాంతుఁడు తోఁ♦తెంచె విరియఁ♦గా జీకటు ల
శ్యంతము డాసె ముహూర్తం, బంత వసిష్ఠుండు న్నాతుఁ♦డై యోగ్యగతిన్ ౪౨౪

వసిష్ఠుఁడు పట్టాభిషేకసంభారములతోఁ జనుదెంచుట.

సీ. ధాత్రసమేతుఁ డై ♦ సకలసంభారముల్, గొంయఁ బురంబుఁ జొ♦చ్చెంచు చోట
సిద్ధసమ్మర్దిత♦శ్రీసదంబును సూర్యబింబసన్నిభ♦సుందరంబు
చిత్రిధ్వజాళిభూ♦షితము సంహృష్టలో,కపటలంబు సమృద్ధ♦విపణిసీధి
కిత్తిశోభాసవసమా♦కీర్ణంబు చంకనా,గురధూపధూపిత♦భూతచయము
తే నుర్వీసాధనహేతుస♦మిత్సుకంబు, చారుతోభామరాజతి♦సన్నిభంబు
నైనపురమును గనుచు సం ♦ చంచకడచి, యధిపునంతఃపురంబు డా♦యింగ వచ్చె.

కం.కలకల మనికూసెడిపక్షులతోఁ బురజనులతోడ ♦ శుచిమద్ద్విజకో
టులతో ద్విజసతితోఁ సు,భ్యులతోఁ జెలువారు నంతి♦పురముం గనుచున్ ౪౨౬

వసిష్ఠుఁడు దనరాక దశరథునకుఁ దెలుపఁ బుమంత్రుఁ బంపుట.

ఉ. మూఁగిన యట్టిమూఁకలను ♦ మున్నుగఁ బాయఁగఁ జేసి ప్రీతిమై
లోఁగిటి కేగుచో నిజవి♦లోకసమోచరుఁ డౌచు వెల్వలక్
రాఁగ విశాలదుక్ సుసతి ♦ భ్రాజిత మంత్రినుక్ సుమంత్రునిన్
చాఁ గనుచుక్ సుదాగమము ♦ ధారణిసేతకుఁ దెల్పు వేగమే. ౪౨౮

సీ ఇవె గాంగిజలపూర్ణ ♦ హేమకుంభంబులు, నివె సింధుజలఘటీ♦బృంకములును
లభీకముపకుఁగా ♦ నావృతంబైన యూ,దుంబరభద్ర పీ♦ఠంబు నదిగొ
సకలనిజంబులు ♦ శ్రేష్ఠంపు మణిసింహ,సధిష్ణుశోభాజలు ♦ నగ్ని లవిమె
యుష్టకన్యలు వార ♦ యగగొ ఖ్ఖము మణి,నాణిక్య సుదె పూల♦పాలు నదిగొ
ఆ నతులపాయచామ్ము ♦ మాడగొ దేవు ధనుస్సు, నదివిగొ♦వాహ♦సంబు నదిగొ
నటగొ దాల్యమిళు ♦ సన వలీవాయు ర్, నవకకలశ మిగొ ♦ నసఁగిశయ్య.

సీ. బంగారుతలుగులు ♦ బలుమూఁపురంబును, గలతొల్లియూఁబోతుఁ ♦ గాంచ నయ్యో
నాలుగుగోఅల ♦ నలువారుకేసరి, సత్త్వసంతము హరి ♦ సత్తమ మటె
సింహాసనం బదే ♦ చెలఁగెడిఁ బులితోలు, నదె ప్రజ్వల్లుహుతాశనుండు
వాదిత్రసంఘంబు ♦ వఱలెడి నదిగొ స, మాలంకృతంబు వే ♦ళ్యాజనంబు'

తే. బ్రాహ్మణులు వారె, యాచార్యు ♦ రాజ యదిగొ,
నావు లవె, పుణ్యమృగజాతు ♦ లనిగొఁడ, చారు
జానపదులు నైగమ్యులు ♦ ప్రకృతియులును
వారె కొలు వెల్ల నిండిన ♦ వారు కంటె. ౪౯౯

తే. రామచంద్రుండు పుణ్యతా ♦రకను రాజ్య, మంటుఁ గావుత, నీవేగి ♦ యవనిపాలుఁ
దీనరింపుము, రవియుఁ దో ♦ తెంచె సనిసి, సిద్ధపరంబుగ నతఁడు డెగ్గె ♦ త్రొక్కుకొఱకు.

ఆ. ముతుక రాజవర్య ♦ మతికి నెక్కినవాని, సంలీపురికి నైన ♦ నడ్డులేక
విడువఁ దగు నటంచుఁ ♦ బుడమిఁ దోడానతి, నిడుట మున్నె పోన ♦ విడిచె గొల్లు.

సుమంత్రుఁడు దశరథుని నిద్ర మేలుకొలుపుట.

చం. వనుమతినాథుఁ డున్నదుర ♦ ష్ట యెఱుంగనివాఁడు గావున
న్వేసఁ జని యాసుమంత్రుఁ డన ♦ నీపతి డాసి, ఘటించి యంజలిఁ,
బస గలసూక్తులం బలికెఁ ♦ బ్రార్థనవర్యునిఁ గూర్చి లాఁ బ్రభా
తసమయయోగ్యపద్ధతిని ♦ దద్దయు భక్తిపురస్సరంబుగన్. ౪౩౭

సీ. అవధారు దేవ! త ♦ మోరిరాకను వార్ధి, పొంగెడిరీతి ను ♦ ప్పొంగు మెలమి
నసురారి యైనబ ♦ లారి మాతలి మేలు, కొలుపుభంగిని మేలు ♦ కొలుపువాఁడ
సాంగవిద్యామ్నాయ ♦ మబ్జసంభవుని బో, ధించుచందాన బో ♦ ధించువాఁడ
నవనీతలంబు నూ ♦ ర్యాచంద్రములయట్లు, బోధించువాఁడ నిఁ ♦ భూపవర్య

తే. వేగ లెమ్ము మహారాజ ♦ వివిధరుచిర, నుంగళాలంకృతుండ వై ♦ మహితభంగి
స్వర్ణగిరి వీడి వచ్చుభా ♦ స్కరునిపగిది, రమ్ము రాజేంద్ర లోకంబు ♦ రంజిలంగ.

కం. సోముఁడు సూర్యుండును సు, గ్రామఁడును మహేశ్వరుండు ♦ ధననాయకుఁడుఁ
భూమిప వరుణుం డగ్నియు, సోముదురు జయంబు నీకు ♦ సొప్పుగ నిడుచున్.

చం. భగవతి రాత్రి దీతెను, బ్ర ♦ భాతము మీఱె, నితఃపరోచితం
బగుక్రియలఁ ఘటింప సమ ♦ యం బరుగుచెంచెను, లెమ్ము నీ వికం
దగుగతిఁ బౌరజానపద ♦ నైగమసంకృతుఁ డైన వసిష్ఠుఁ డో
ప్పగ నట యున్నవాఁ, డిదుము ♦ పుత్రునిఁ బట్టము గట్ట నాసతిన్. ౪౩౫

కం. కాపరి లేనిపశుల్ ధ్వజి, సీపాలుఁడు లేనిసేన ♦ నెల లేనినిశల్
గోపతి యెడసినకడుపులు, భూపాలక! రాజు లేని ♦ పురరాష్ట్రంబుల్. ౪౩౬

ఆ. అనిన సర్థవంత ♦ మైనయాసామోక్తి,విని విషాదగరిమ ♦ విభుఁడు. శోక
శోణలోచనముల ♦ సునిశితమర్మవి,ధేదనోక్తిఁ గష్ట♦పెట్టె దేల. ౪౩౭

కం.ఆన నృపుసకరుణవాక్యము,లను విని కని యతనివిహ్వా♦లత్వంబును గే
లిని మోడ్చి జరగెఁ గొంచెము, వెనుకకు సూతుండు మదిని ♦ వెఱ నివ్వటిలన్.

←→ కైక సుమంత్రునితో శ్రీరామునిఁ దోడితె మ్మని చెప్పుట. ←→

ఉ. తా నయి చెప్పలేక పతి ♦ చైన్యమునం బడియుంటఁ జూచి యూ
హానిధి కైక పల్కెసచి♦వాగ్రణితోఁ బతి రామహర్ష సం
దానితమానసుం డగుచుఁ ♦ దద్దయు నిద్దుర లేమి శ్రాంతుఁ డై
తా నిటు లిప్డు కన్గునికి ♦ దానఁ జుమీ వచియింపఁ డేమియున్. ౪౩౮

కం.సూతా! వేగమ చని యా,సీతాపతిఁ దోడి తెమ్ము ♦ చెచ్చెర నిటకున్
గాత శుభము నీ విది యే,మో తలఁపకు మనిన నతఁడు ♦ ముద మెఱ మెదలన్.

తరం.రామాభిషేకమునకే, యీమానిని తతేమి చెప్పె ♦ నీగతి నిజ మీ
భూమీశుండు తనర్థమె, యీమెయి నాయాసపడెడు ♦ హితధర్మమతిన్. ౪౪౧

ఉ. నిక్కము రామచంద్రునకు ♦ నేఁ డభిషేక మటంచుఁ బొంగి తా
గ్రక్కునఁ గాపలేయుఁ గను♦కాంక్షను నంతిపురంబు వీడుచున్
స్రక్కితమూఁకలం గడచి ♦ కేలు మహూధనముల్ వహించి లో
నెక్కొనమక్కువం జెలఁగు♦హృష్టులఁ బౌరుల రాజులం గనెన్. ౪౪౨

సీ. వేగుఁబోకను లేచి ♦ వేదపారగు లైన,బ్రాహ్మణుల్ సభ దీరి ♦ బాహిరముగఁ
బట్టసథులు దళ♦వాయులు మంత్రులు, నితరముఖ్యులు నొక్క♦యెడను జేరి
ప్రొద్దదో యునయించెఁ ♦ బుష్యంబు ప్రా స్తించె, లగ్నసాగ్రజుఁడన్న♦లగ్నమిదియ
యభిషేకముసకయి ♦ యమరించి సట్టియూ,వస్తువు లన్నియు ♦ నటులె నవిగొ

తే. భద్రజలకుంభములుఁ జూరు♦భద్రపీఠి, సమ్యగాస్తీర్ణశార్దూల♦చర్మలసిత
రథముసింధుజాంబున♦భ్రనదియమున,కలయుతలమునఁ గలయుద♦కంబుమతియు.

సీ. ప్రాగ్వాహములయుఁ ది♦క్ప్రాగ్వాహములయును
నూర్ధ్వవాహములయు ♦నుదకములును
బహ్వోషలసమేతి♦వాఃపూర్ణసహలాజ
పల్లవచ్ఛన్నసు♦నగ్నఘటలు
సచ్ఛుభాచారలు ♦ సచ్ఛోభనభూమి
కాంగలు నైనవా♦రాంగనలును
జలజాకరవికా♦చప్రభ్యకాంచన
మంజిగూమిసంబు చా♦మరము ఫూలు

తే. చంద్రమండలసంకాశ♦చారుధనళ, మాతపత్త్రంబు పాండురం ♦ బైనవృషము
తెల్లగుజ్జంబు లెస్స మ♦త్తిల్లి యున్న,పట్టపుంగారు దర్భలు ♦ పాలు వెలసె.

కం.మంగళవాద్యోత్కరములు, మాంగళ్యాస్త్రీలనువర్ణ♦నుణిమయభూషా
లింగితకన్యాష్టకము హో,రంగుగ వందులును ఘృతము ♦ రాశించె నటన్ ౧౯౨

కం.ఛ్త్రాంతు లెల్ల నభు డి,క్ష్వాకులయభిషేకవేళ ♦ సముచిత మగుమే
లౌకానిక లాదిగ సీ,తాకాంతునికొఱకుఁ దెచ్చి ♦ తమలో సభలోన్ ౧౯౩

కం.పుట్టెను సూర్యుఁడు పతి గ,న్పట్టఁడు రాజున కెవండు ♦ నయముగ దీనిఁ
నెట్టన చెప్పుఁడు దశరథు,పట్టికి నై యెల్ల సిద్ధ♦పడె జా గేలా. ౧౯౪

→ సుమంత్రుఁడు సామంతరాజులతో సంభాషించుట. ←

చం.అని తలపోయు చుండఁగ ధ♦రాధిపులం గనుచుఁ సుమంత్రుఁ డి
ట్లనుఁ బతి రాముఁ బిల్వ్ మన ♦ నచ్చటి కేగెద, భూమిభర్తకుఁ
ఘనులకు మీరు, పూజ్యులకు ♦ త్మ్రాతనయాపతి కంతకంటెఁ, గా
వున సయిరింపుఁ డేను నిదె ♦ పోయి నృపుం గని యుష్మదుక్తిగన్ ౧౯౫

కం.నేమ మడిగి మేల్కనియఁ, రామికి వెలి కేమికతమె ♦ ప్రశ్నింతు సటం
చామహిపతి డాయం జని, సామంతమతానుసరణ♦చరితజ్ఞుండున్ ౧౯౬

కం.తుల గాననిసౌధ మన,ర్గళగతిఁ జొరఁబాటి పొగడి ♦ రాజాన్వయముఁ
లలితగతి నృపునిశయ్యా,తలముఁ గదిసి తెఱ యొకండె ♦ తనకడ్డముగాన్ ౧౯౭

చం.అనఘము నీమసంశము మ♦హాత్మ! రవీంద్రశశీశవహ్నులుఁ
ధనదుఁడు పాశియుఁ జయము♦నంబులు గూర్తురు గాక నీకు, నే
చనియెను మేలుకొమ్ము సృప♦చంద్రకు! కాఁగలయట్టికార్యముల్
పెనుపుగఁ దీర్పుమా, సభను ♦ వేచిరి విప్రనృపార్యసత్తముల్. ౧౯౮

→ దశరథుఁడు సుమంత్రునితో శ్రీరాముని బిలుచుకొని రమ్మని చెప్పుట. ←

మ. అని కొండాడుసుమంత్రుఁగాం తెఱఁగి గో♦త్రాధీశుఁ డే నిద్దరం
గనఁ జూ, రాముని దోడితె మ్మనినవా♦క్యం బేలపాటింప? విం
కనయేనిం జని తోడితె మ్మిటకు వె♦గం, బన్న నావాక్యముల్
విని మే లంచును నిర్గమించి నగరిక్ ♦ వీక్షించె మార్గంబులన్. ౧౯౯

కం ప్రేమంబున గుంపులు గొని, రామకథాలాపబహుళ♦రాగము వెలయన్
భూమీజను లుంకఁగఁ గను, చామాటలు వినుచు గాధి♦హాస్వాకులుఁ జై ౨౦౦

చం.చని రజతాద్రిపీఠునకు ♦ సాటి, సురేంద్రునివీటిపాటి, యా
ధనదునిమేడకున్ జతఁ, బు♦ధప్రకరాలయశృంగతుల్య మై,

గొన బగుతేబ్బలుల్ ముదము ♦ గూర్చువరుంగులుఁ బైఁడిబొమ్మలుల్
ఘనమణితోరణంబులును ♦ గల్గి శరజ్జలదోపమాన మై ౪౫౫

సీ. మణినరమాళ్యాళి♦నుండితం బగుచును, మలయజాగరుధూప♦లలిత మగుచు
నాకీర్ణనిమలము♦క్తావళీరత్న మై, దార్ద్రరం బన సుగం♦ధయుత మగుచు
సారనమాయూర♦చారుస్వనంబు నై, సుకృతనృకాళీ♦సుందర మయి
మేలికాంతులచేఁ ♦ మిఱుమిట్లు గొలుపుచుఁ, దోయజరిపుసూర్య♦తుల్యమగుచుఁ

తే. బలు తెఱంగుల రంగుల♦పటు లమర, మేరుగుహ వోలి యంజలి♦కారు లొప్పఁ
గానుకలనార లందంద ♦ కాచి నిలువఁ, బల్లెటూరులవారలు ♦ బొగ్గ కట్ట ౪౫౫

చం. వెలసి మహోర్భతుల్య మయి ♦ వేడుక మీఱి యలంకృతంబు నై
కలయఁ గిరాతకుబ్జజన♦కాండసమావృత మైనరామచం
ద్రులభవపంబుఁ జూచి యటఁ ♦ దొప్పలుదోరలు మూఁగి యున్నలో
కులఁ గని హర్షభాసురము♦ఖం డయి, యింద్రగృహంబుఁ బోలుచున్ ౪౫౬

ఉ. జానగుమేఘుఁ జూచి, రఘు♦సత్తముమెచ్చులవారు సత్ప్రియుల్
మానుగఁ నుంట గాంచుము సు♦మంత్రుఁడు నంతిపురంబు డాసి యం
దానరపాలసూనుభవి♦కార్థదిదృక్షుశుభ ప్రసంగము
ల్వీనుల కింపుగా విని స♦లీల శకుంతనినావజుష్ట మై ౪౫౭

ఉ. అంజలికారులుఁ బసదు♦పాయనకోటిపరార్థ్యలోకు లా
యంబుజసైలసన్నిభము♦దాందమవజ్రశరీరబంధ నా
శ్రుంజయనామకేభ మని♦తోత్రి మిసహ్యపరాక్రమంబు రా
ట్కుంజర మాహవాహ్వయిమును ♦ గుందఁజువాజరిశ్రేష్ఠమంత్రులున్ ౪౫౮

కం. ద్వారమునందు నిలుచుఁగి, వారల వీక్షించి చని య♦వారితగతి వి
స్తారమణీగణరాజితి, నారిధి షుకరంబు వొచ్చు♦పడువునఁ జొచ్చెన్. ౪౫౯

తే. నడిమినయనునవారని ♦ సన్యకుండ,లోజ్జ్వలుల నప్రమాదుల ♦ నస్థమాను
రక్షకులను శాస్త్రకాస్త్రక♦శిక్షితులు, వెండి కనుఁగొనె నృపుల ♦ వేత్రధరులు. ౪౬౦

తే. పూసి తొడి కట్టి పెట్టి స్ర♦భూతతీతిఁ, గావిచేలలు ధరియించి ♦ కాచి యుండ
సిండు హెచ్చరికను సుమిం♦త్రుండు పూర్వ,నృత్తవేది సమీపింప ♦ నెల్లనారు

తే. సంభ్రమంబున నిగుడు నా♦సనము లోలి, వారి నావృతి నిట్లను ♦ వరసమర్థఁ
డెఱుఁగఁ జెప్పుఁడు వేగ సీ♦తేశునకును,వాకిటసుమంత్రుఁడిదెయున్న♦వాఁడటంచు.

కం. అన వార లెఱుఁగఁ జెప్పిరి, జనకసుతాసహితరాము♦చంద్రున కతఁడుఁ
జనకాంతరంగ సూతుని, జనవున రప్పింపఁ దనదు ♦చేక్కటి కతఁడన్. ౪౬౩

సుమంత్రుఁడు రామునితో దశరథవాక్యంబుఁ జెప్పుట.

సీ. రమణీయకనక పర్యంకభాగంబున, నవు లైనముత్యాల సరులవాని
ఘనఘనసంఘమితసూక్ష్మరంధ్రనిభశుచి, గంధిలిప్తుండునయి క్రాలువానిఁ
గంకణరుణరుణత్కారంబు దోఁపఁ జా, మర వీచుజానక మరిగువానిఁ
దనవార్ష్ణ్యమున నిల్వ ధరణిజ చిత్తాస, మీతు మృగాంకుని మించువాని

తే. భాసురం బైన సైజ్ఞప్ర భావిశేష, పూరమున సర్వసాక్షిని బోలువాని
సకలసౌభాగ్యములనుఁ బ్రశ్రణారామ, భద్రుఁ డగనుఁగొ నెఁగూర్చువానినియతి.

చం వరదుని రాము నంది గిని వివిధనముల్ ఘటియించి శుద్ధుఁ డో
త్కరముల సన్నుతించి నయతత్పరుఁ డై కరిముల్ మొగిడ్చి మీ
కనుసమె కా విహారశయనాసనలీలల నెల్ల నంచుఁ దా
నరసి సుఖంబు వెండి వసుధాత్మభవాపతితోడ ని ట్లనున్. ౪౬౫

కం కౌసల్యాతనయా! రా, మా! సరగున మిక్కుఁ గనఁగ మహిపతి కోర్కిం
జేసెను గైకేయీ దే, వీసహితుం డగుచు నటకు విచ్చేయుఁ డనన్ ౪౬౬

శ్రీరాముఁడు సీతాదేవికి రాజాజ్ఞ నెఱింగించుట.

ఉ. ఆనుడు లాలకించి, వసుధాధిపసూనుఁడు వాని సత్క్రియా
మానితుఁ జేసి, సీతఁ గని మానిని! దేనర దేవి మత్ప్రియం
బైనప్రభుత్వోచావిషయంబు విచారము సేయు చున్నవా,
రానుతశీల న న్నుటఁచి యగ్నిధివుం గడుఁ దీనరించెఱిన్. ౪౬౭

సీ. వెఱవరి గాన దే వియు రాజు మోజన, యెఱిఁగి నాకు శుభంబు నెసఁగఁ జేయఁ
గోరు చుండుటఁ జేసి గొబ్బున నాయర్థ, వృద్ధిక్రి తోంచరి పెట్టుఁ బలిని
వరహితకామాను వర్తిని గైకయ, జనపాలతనయ నా జనని క్రైక
యూర యనృప్త మా యువనీశుఁ డాప్రియు, రాలు నాయర్థిక మాభివృద్ధిఁ

తే. జేరముఁ గోరెఁ సుమంత్ర దూతగాఁగ, బంపరిదిచ్చోటికిదిగదా నాడి నాఁడ
నెట్లొకో సభ దూతయు సుట్టవాఁడ, చెలియయునురాజు ననిన్న చేయు టెఱ్ఱిడు.

కం. ఇఁక పోయి రాజుఁ గనుఁగొని, సుదతీ! చనుఁడంచువాఁడి సుఖముగి సీవ్ర
ముదితలతో నంచనుకను, మదిరేక్షణ! వెడ్క నుండు మా యసి యనుఁడున్

సీ. ప్రాణేశసన్నిధి తాపితేక్షణ సీత, వాకిటివలికును వచ్చి హృదయ
కాంతుని దివ్యము గళవిగ్రహునిఁ జూచి, యాశాసనములు[1] ని ట్లనియె నిన్ను
బ్రాహ్మణ జుష్టంబు రాజ్యంబు రాజసూ, యాధి పీచనమున ననవిభుఁడు
బ్రహ్మ పులోమజా పలికిఁ జేయువిధాన, నభిషిక్తుఁ జేయుత హార్షమునను

[1] ఆశాసనము = ఆశీర్వాదము.

తే. దీక్షితుని ప్రశంసంబున్ ♦ దివ్యతేజు, నజినధరు శుచి నిన్ను నే ♦ హరిణశృంగ-
హస్తు గని నిన్నుభజియింప ♦ నాశ్రయింతు, సర్వశుభములు నీకు నె♦సంగుఁగాత
కం. కులిశాయుధుండు తూర్పున, నళినాస్త్రసుతుండు దక్షి♦ణమునఁ బడమటన్
జలనిధిపతి యుత్తరమునఁ, గలకాలం డైలబిలుఁడు ♦ కావుత నిన్నున్. ౪౭౧
కం. అంగన నిటు కృశకొనుక, నుంగఱుఁ డగు నృపసుతుండు ♦ మరలఁగ నాజ్ఞా
సంగత నొనర్చి సూతుని, సంగతి నిలు వెడలె రామ♦చంద్రుం డెలమిన్. ౪౭౨

శ్రీరాముఁడు దశరథగృహంబునకుఁ బోవుట.

సీ. కందరాంతనిదీ♦ర్ఘశసింహమో♦యన, నిజమందిరము వీడి ♦ నీటు మెఱయఁ
బ్రథమకక్ష్యాంతర♦ద్వారభాగంబున, బ్రహ్వాంజలి సుమిత్ర♦పట్టి గూడి
మధ్యమకక్ష్య స♦మ్మతిఁ జేరి యచట మి,త్రాస్థుల నంజలి ♦ నాదరించి
చని యటఁ బావక♦సంకాశ మై వ్యాఘ్ర, చర్మాంచితంబు నై♦జలదరవము
ఆ. నుగ్రభానుకాంతి ♦ యుచితనై శాల్యంబు, కలభకల్పజవన♦గణము లమర
ధవళతాంగజవము ♦ నవు తేసు శ్రీరామ,చంద్రుఁడెక్కి దూర్పు ♦ జనుద్రునట్లు.
సీ. ఛత్రచామరములు ♦ జూ నొప్పఁ గేల్దోయి, మెఱయ వెన్పక్క సౌ♦మిత్రి గావ
సౌరమార్గమునఁ బ♦ర్జన్యుని విధమున, వరశతాంగము కడు♦మొరయుచుండ
నుదయాద్రి వెలువడు♦నుత్సాహపుని బోలి, తనసితకేతము వీడి ♦ తరలుచుండఁ
గనుఁగొనుజనములు♦కలకలశబ్దంబు, తుములమై పర్వంగఁ ♦ దోరముగను
తే. జంఘనాగరుహూషిత♦జనము చాప,ఖడ్గధరకోటు లెలమి ముం♦గలను నడువ
వెనుక నూర్ల్లకొలందులు ♦ వేనవేలు, హయవరంబులు నేనుఁగు ♦ లంటి రాఁగ
ఉ. మంగళవాద్యశబ్దము ల♦మందసునందిజయారవంబు సా
రంగతురంగ రావములు ♦ ప్రస్ఫుటభేరిమహానినాదముల్
రంగుగ నెల్లచోట్లఁ దన♦రంగ గవాక్షగభూమి తాంగ లా
నంగన లెల్లఁ జల్లిరి క♦రాంజలులం గొని పూలు రాము పై ౪౭౩
కం. నేలను సౌధంబులఁ గిటి,కీలను గనుమంపసలులు ♦ కీర్తించిరి సీ
తాలనాహృదయేశు, నుచూశిసుకుమారు నతిఁడు ♦ హర్షము నొందన్. ౪౭౪
సీ. కౌసల్యనందనా! ♦ కరి మిలకాను నిఁ, కసఫల మూత్రుఁ బదస్థు ♦ జనని చూచి
సీతాపినోపారా! ♦ సీమంతినీనరి, ము న్నెట్టితపములు ♦ మొనసె నొక్కొ
యాగోహిశశాంకు♦నట్టులు నినుఁ గూడి, నీప్రియురా లయి ♦ నెగడసీత
రామచంద్రా నిను ♦ రాజుఁగాఁ గన నేమి, సలిపినారమె ప్రశ♦స్యతంబు
తే. రామభద్రుండు దశరథ♦రాజకరుణ, మనకు నేలిక యయ్యెడు ♦ మనము పూర్ణ
కాము లౌదము మనితోము ♦ కష్ట మనఁగ, నెట్టిదో యింక నీతని♦యేలుబడిని.

చం.అని యిటు కాంతలెల్లఁ జను ♦ నాడుకొనఁ విని హృష్టచిత్తుఁ డై
చని వాయవారణంబులయు ♦ స్వస్తికమాగధవందిసూతపు
ర్ణనులయుఁ బుణ్యవాటులయు ♦ సంఘము లుల్లసిలంగ రాముఁడుఁ
జననిబిరీససౌధగృహ♦చత్వరిరాజపథంబుఁ గన్గొనెన్. ౪౭౮

సీ. కమనీయ మగుపతా♦కాధ్వజతతులతోఁ, బరిమళిదగురుధూ♦పములతోడ
వెలిమబ్బులను బోలి ♦ వెలయుగృహాళితోఁ, నగరుచందనసనిచ♦యములతోడ
వలిపంపుఁబట్టుదు♦వ్వలునలరాశితోఁ, స్ఫటికకాంక్షాఫల♦పటలితోడ
నుచ్చావచంబు లై ♦ యొప్పుభక్ష్యములతోఁ, వల నొప్పు నంగళ్ళ♦వరుసతోడ
తే. రాజితం బయి యలయంబ♦రంబునందు, దేవవధూజన కుద్ది యై ♦ తేజరిల్లు
రాజమార్గంబునందు శ్రీ♦రామవిభుఁడు, నంతసం బొందఁ దా నటు ♦ చనుచు నుండ

కం.మావి దధ్యక్షతలాజా, బ్రవిమలరాజార్హదివ్య♦భద్రశ్రీధూ
పవితతుల మూల్యముల న, ర్పిష్ఠిం బూజితము లైన♦యజిరములఁ గనెన్. ౪౭౯

ప్రజలు శ్రీరాముని దీవించుట.

కం.అందులవారలు వన కా, నందంబున నీయ దీన♦నలు వారిల నె
ల్లం దగురీతిఁ మర్యా, దం జేర్చుచుఁ జనఁగ నారు ♦ తాత్పర్యమునన్ ౪౮౦

కం తాతలు ముత్తాతలు నే, రీతిం బాలించి రట్టిరీతిని నీవుఁ
ఘాతలనాగ్గుఁడ వై మము, బ్రీతిం బాలింప తయ్య ♦ శ్రీరఘురామా! ౪౮౧

సీ. పొరిఁ దండ్రిదాతల♦ప్రోపుకన్నసుళాళు, రామిరాజ్యంబున ♦ బ్రదుకఁ గలము
అన్న మేటికిఁ బరి♦మార్థంబు లేటికి, రామఁడు రా జయి ♦ రాకమున్న
శ్రీరామపట్టాభి♦షేకంబుకంటెనుఁ, గడిఁదుశుభం బెద్ది రాఁ ♦ గలదు మనకు
రామునుహోత్సవం ♦ బీమెయి నర్థిల్ల, నవ్యంబులకుఁ దగ్గ ♦ నుపగు నెట్లు
ఆ. లేమి పుణ్యఫలమె ♦ యింతకుఁ బూర్వంబు, మనుక నేరికిని లభింప నట్టి
రామచంద్రయాన♦రాజ్యాభిషేకద,ర్శనము గలిగె జన్మ♦సార్థికముగ. ౪౮౨

మి అని శ్రీరామునివీఁడ్క నుంకితసనిజా♦పాంగంబులుం బ్రస్తుతుల్
ఘనుఁ డాతండు సుదూర మేగినను లో♦కవ్యాప్తి మొక్కిం తయై
నను ద్రిప్పంగ వలంతి గాదు, బయల ♦ స్సంకల్పచాఞ్చల్యంబునఁ
గను చుండున్ రఘురామునాకృతిని ను♦త్కంఠాతిరేకంబునన్. ౪౮౩

కం రాముని గనుఁగొనఁ జెన్వేఁడు, రాముఁడు గనఁ జాలని వాని♦బ్రతు కదియేఁగా
భూమిని నింద్యం బై మరు, నాయనుజాధముని వాని♦యాస్థయె రోయిన్. ౪౮౪

తే నాల్గుజాతులవారిని ♦ నయము మీఱ, నన్నివయసులవారల ♦ నాదరింప
నటులు గావుర జయ శ్రీల ♦ నవనపతికిమ్ము, జనపథస్థాయి శ్రీరాము ♦ రాజసరింప్రు.

కం.చదుకములకుఁ జైత్యములకు, గొదకొనునాతులతనములకుఁ ♦ గోవెలలకు స
మ్ముదమున సీతాకాంతుఁడు, ప్రదక్షిణముగఁ జనె రాజ♦భవనంబునకున్. ౪౮౭

కం.అంబుదసంఘనిభం బయి, యింబగు వ్రాసాదములు ♦హించుచు నొజి కా
ప్యా బగు శిఖరికి జో డై, యంబరమును ముద్దు గొనుచు ♦ నములం బగుచున్

తే. రత్నజాలపరిష్కృత♦రన్యనర్థ,మానగృహముల మెఱయుచు ♦ మతి మహేంద్ర,
సదనమో యనఁ దులలేని ♦ సవురు పొనరి,దివ్య మగుతనతండ్రిచుం దిరముఁ జొచ్చి

తే. విల్లుకాఱును సుభటులు ♦ విమల కెపుడు, కాపుసే సెడిమూఁడుక♦త్యలను రథము
తోడ మిస్రులతో దాఁటి ♦ తోయజాక్షుఁ, డవలి కేఁడును గాల్గుఁ ♦ నధిగమించి

ఉ. అచ్చటఁ దోడనచ్చిసహి♦తాళులు నెల్లను నిల్పి తండ్రి పే
రిచ్చఁ జరించునంతిపురి ♦ కేగ రఘూద్వహుఁ డంత లోకులుల్
గ్రచ్చఱ రామురాకకయి ♦ కాచి వసించిరి ద్వారసీమఁ బెం
పెచ్చ మహోగ్గనంబు కుప♦లేశునిరాకకు వేచునట్లు త్రై. ౪౯౧

శ్రీరాముఁడు దశరథునిస్థితికి వగచుట

చం.చని యటు రామచంద్రుఁడు వి♦శాలశుభాసదమందుఁ గ్లేశతో
బెనుపునటన్ నిజాననము ♦ విహ్వలపాటున వ్రేఁడునాఱఁగా,
గనుఁగవ నశ్రుధార లొలు♦కం బెడమో మయియున్నతండ్రిఁ దాఁ
గని యభివాదనం బొనరఁ♦గాఁ బచరించి వినీతిమంతుఁ డై. ౪౯౨

కం.పిన్నటఁ గ్లే కేగూపా,సమ్ముల వ్రేసెన్రాలి నిలున ♦ దశరథుఁ బతితో
కన్నున రామా యని వా,క్యమ్మును నో ండనఁడు చూడఁ ♦ గానఁడు సుతునిన్.

కం మున్నెన్న డొఱుంగనియా,పన్నదశం గుంచు నృపతి♦భయదాకృతిఁ దాఁ
గన్నులఁ గని రాముంపను, బన్నగమును గ్రొక్కువాని♦పగిది న్వేఱచెన్. ౪౯౪

చం.అనుపమశోకకర్శితుని, ♦ మార్గవిహీనుని, నష్టచేతనుఁ
ఘనతరదీర్ఘనిశ్వసనుఁ ♦ గష్టదశాగతు, రాహుపీడితా
ర్కునిగతి, క్షోభితాంబునిధి♦కోపున, హబ్బఱి లాడినట్టిస
న్మునినలె, నున్నవానిఁ గని ♦ తొట్రిలుపాటునఁ దాను నట్లు త్రై ౪౯౫

కం.జలనిధి పరుగంబుననలె, గలఁతంబడి కలుగరాని♦గతి భూపతికిన్
గలిగె నెటో యని తనలో,పల నిటు చింతించె రామ♦భద్రుఁడు ధీశిన్. ౪౯౬

ఉ. అక్కట నన్నుఁ జూచి ముఖ♦ముం దిపు డేఁ వికాస మూనఁడో?
యొక్కొడ దేనికేఁ గినుక ♦ నూనియు మున్ననుఁ జూచినంతనే
మక్కువ గాదివించు, నల♦మార్గము నప్పిసఁజాఁడి దోఁచె, నా
చిక్కును జూచి యిప్ప డతి♦దీనతఁ గుండడి, నేమి హేతువో? ౪౯౭

కం.అని మది నాలోచించుచుఁ, బెను పగుశోకమున మిగుల ♦ విహ్వలుఁ డగుచుఁ
దనమోము వెల్లఁబోఁగఁ, జనఘుఁడు భీతాత్మయుక్తిఁ ♦ బ్రాంజలి యగుచున్.

శ్రీరాముఁడు కైకను దశరథుదుర్లభపాటునకుఁ గారణ మడుగుట.

ఉ. ఉల్లము దల్లడిల్ల వ్యస♦నోద్గతిఁ గైకయివంకఁ జూచి యో
తల్లి! వ్రమాఁపపాటునను ♦ ద ప్పొకఁ డే నొనరింపఁ దండ్రి, కి
ట్లొల్లఁడు నన్నుఁ జూడ, మొగ♦మోఁడెడుఁ బల్కఁగ నవ్రవన్నుఁడై,
చెల్లఁ దదీయకారణముఁ ♦ జెప్పవె, తేర్పవె నీవ యేనియున్. ౪౯౯

ఉ. నాపయి నెంతయో నెనరు♦నం జరియించెడు నెప్డుఁ దండ్రి, దా
నోపఁడు మాటలాడ నిపు ♦ డోజననీ! యిది యేమి దేహసం
తాపమొ? చిత్తవేదన యొ? ♦ ధారిణిఁ బుట్టినజీవి రోగసం
తాపముఁ గాంచ కుండునె, స♦దా సుఖ మబ్బునె దేహధారికిన్? ౫౦౦

కం.వినఁడు గదా భరతుని కడ,తనయుని విషయంబునంచుఁ ♦ దా నశుభంబుల్
కనఁడు గదా కీడును నా,జననులపట్టులను వీత♦సమ్మదుఁ డగుచున్. ౫౦౧

కం.ఏవిషయ మైనఁ జెప్పినఁ, గాఖింపక తండ్రి నొవ్వఁ♦గా మూర్ఖం బే
జీవింప నొల్ల ధర నే, నేవిధి జీవింతుఁ గుపితుఁ ♦ డేనియుఁ దల్లీ. ౫౦౨

కం.సత్యముగఁ దనకుఁ దరణో,చిత్యము గల దేహ మిచ్చి ♦ ఖ్యాతిఁ బ్రోచినయా
ప్రత్యక్షదైవమున క,ప్రత్యయమునిఁ దండ్రి కెవఁడు ♦ ప్రతిభాషించున్. ౫౦౩

కం.ఈవిధి జనకుఁడు నగవఁగ, నీ వభిమానంబుబలిమి ♦ నెగ్గించుచుఁ గో
పావేశంబున నోత,ల్లీ! నఱుగొడ్డంబు లాడ♦లేదుగ చెపుమా. ౫౦౪

కం.నిక్కము వచింపు నృపతికి, నెక్కరణిని నచ్చెఁ బూర్వ ♦ మెఱుఁగనివ్యథ దా
స్రుక్కెఁడి నేటికి నీగతి, నక్కట యింతకును మూల ♦ మాడుము దేవి. ౫౦౫

కం.అనుగామచంద్రమాటలు, విని లజ్జ దొఱంగి మదిని ♦ వికలత లే కి
ట్లనుఁ గైక యతనిఁ గనుచును, దనహిత మేమదిఁ దలంచి♦తగ వెంచ కెవన్. ౫౦౬

ఉ. కోపము లేదు రాజనకుఁ ♦ గోసలరాజతనూజ! మేనికిం
దాపము లేదు, మానసము♦నం గలకోర్కి వచింప నీ కెవఁ
గోపము వచ్చునో యనుచుఁ ♦ గొంకెడి, నే వచియింతునా? మన
స్తాపము దీఱు రాజనకుఁ ♦ దప్పక నీ వది చేసి తేనియున్. ౫౦౭

కం.ప్రియుఁ డగునీతో నె ట్ల,ప్రియమును వచియింతు ననుచు ♦ భీతిల్లుట నా
ల్కయు రా దితనికి నీతో, నయముగ మాట్లాడ; నందు♦నా యది తనయా? ౫౦౮

ఉ. మున్న యొసంగి నాకు వర♦ముల్ బహుమానపురస్సరంబుగాఁ
బన్నుగ నిప్డు కోరినను ♦ బ్రాకృతునట్లుఁ గుందుచున్న వాఁ

దన్న! ప్రతిజ్ఞ చేసియు గ♦తాంబుల సేతువుఁ గట్టఁ జూచెడి,
న్బన్నెమ కాక న్యాయ మగు♦నా తనమాటయె తాను దప్పఁగన్? ౩౦౯
ఉ. నాయన! ప్రాజ్ఞు లెల్ల భువ♦నంబులమూలము ధర్మ మండ్రు, మీ
నాయన నీపయి న్నెనరు♦నం, గడు నాపయిఁ గిన్కఁ జేసి, తా
నీయెడఁ దప్ప కుండుగతి ♦ నీ వయినఁ గుబుద్ధి మేలు గా
నీ యది కీడు గాని సుత ♦ నెమ్మి నొనర్చెద వేని చెప్పెదన్. ౩౧౦
కం.భూపతితలంపుఁ జెప్పెద, నాపలుకులు వ్యర్థముగ నొ♦నర్పవ యేనిఁ
నీపయి మోమోటును దా,నై పలుకఁడు నీకు నప్రి♦యంబో యనుచున్. ౩౧౧
కం.ఈకరణిని వచియించిన, కైకేం గని కులిలపడుచుఁ ♦ గడు రాముఁడు భూ
మీకాంతుసమక్షంబునఁ, బ్రాకటగతిఁ బల్కెఁ దనదు♦భావము దెలియన్.౩౧౨
శా.ఇన్నీ తల్లి! యి దేటిమాట, తగవే ♦ యి ట్లూడ నఁ రామునిఁ?
లె న్సాయెఁ నృపునాజ్ఞ జేసి విను వ♦హ్నిజ్వాలకుఁ దేహముఁ
భిన్నానూత్రముఁ జేసెదఁ,విషము లే ♦ న్వే ల్రాపుదుం,గంధి రం
హస్సంరంభము మీఱుఁ జొచ్చెదను, శం♦కాతంక మిం కేటికిన్. ౩౧౩
కం.భూమిపతి గురువు తండ్రియు, నామే లెదఁ గోరు నెపు డొ♦నర్తు నభీష్టం
బోమాత! బాసచేసెన, రాముం డిరుమాట లాడ ♦ రాఁ డెఱుఁగు మనన్.౩౧౪

శ్రీరామునితోఁ గైక తన వరములవృత్తాంతముఁ దెల్పుట.

కం.చక్కనినడవడి గలయా,చక్కనిసుతు సత్యవాది ♦ జనవినుతుని నా
టక్కరి జాణెత యిట్లను, నుక్కునఁ గరఁగించి చెవుల ♦ నుంచినమాడ్కిన్ ౩౧౫
ఉ. పూర్వము నిగ్గరాసురుల♦పోరున నీజనకుఁ సశల్యునిఁ
గర్వితశత్రకోటికిని ♦ గైనసముంపఁగకుండ నేను యు
ద్ధోర్వని గాచితిం గొడుక! ♦ యొప్పుగ నిచ్చె వరద్వయంబు నీ
యుర్విధవుండు తత్ప్రతిగ ♦ నుత్తమశీల! కృతజ్ఞఁ జూటచేన్. ౩౧౬
కం.ఆ రెండువరంబులచేఁ, గోరితి నీతమ్ము భరతుఁ ♦ గునలయపతిఁగాఁ
గూడిమి నొనర్ప దండకఁ, జేరఁగ నీ విపుడ చనఁగ ♦ శ్రీరఘురామా. ౩౧౭
కం నీతండ్రికి నీకును వి,ఖ్యాతిగ బొం కొదవకుండఁ ♦ గాచుకొనెద వేఁ
నీతానాయక!విను సం,ప్రీతిఁ నాపలుకు దీర ♦ నృపతి కుమారా! ౩౧౮
సీ. అన్న! నాయాడిన ♦ వన్ని వింటివి గదా, జనకువాక్యము దప్పఁ ♦ జనకు మయ్య
పదునాల్గువర్షముల్ ♦ బహుళాటవులయందు, సంచరింపఁగ నిష్ట ♦ చనఁగదయ్య
నీయభిషేకంబు ♦ నెఱవేర్పఁ గూర్చిన, వస్తువుల్ భరతుకై ♦ వలయు నయ్య
పట్టాభిషేకసం♦భ్రమ మంతయును వీడి, జడలుఁ జర్మముఁ దాల్చి ♦ నడువ వయ్య

తే. వివిధ రత్న సమాకీర్ణ ♦ విపులవిభవ
యుక్తరథగజవాజిసం ♦ సక్తమైన
కోసలపురంబునందు నా ♦ కొడుకు భరతుఁ
డొప్పగ నృపాలుఁ డయి యేలు ♦ చుండుఁ గాక. ౨౧౯

చం. అతులదయాళుఁ డైన పసు ♦ ధాధిపుఁ డీవరయుగ్మ మిచ్చియు
స్మృతి చెడినట్టు లార్తి నడ ♦ నం బిటు వెల్వెలఁ బోవుచుండ నీ
గతి నినుఁ జూడ నోడె నన ♦ ఘవ్రత! యీతని మాటఁ బల్వి యీ
క్షితిపతి సత్యవాది యను ♦ కీర్తిని నిల్పి తరింపఁ జేయుమీ. ౨౨౦

ఉ. ఈవిధ మైననిష్ఠురము ♦ లెన్నియొ పల్కిన ధీరబుద్ధి శో
కావిలతం గనండు మది ♦ యందున యే నసుమంతయేని, భూ
మీవిభుఁ డంతయు న్వీని స ♦ మిద్ధవియోగమహాగ్నిఁ గ్రాఁగుచుఁ
వావిరి తాపవేగమునఁ ♦ బల్లటిలెఁ సుతశోకతప్తుఁ డై. ౨౨౧

అరణ్యమునకుఁ బోవ శ్రీరాముఁ డంగీకరించుట.

చం. మరణసమానముల్ సవతి ♦ మాతనుడుల్ గడునప్రియంబు లా
పరబలమర్దనుండు విని ♦ భావమునం దొక యింతయున్ వ్యథా
భరమున స్రుక్క కిట్లనియె ♦ భామిని కైకకు, నింతమాత్ర కా
నరపతి దుఃఖ మందెడిని ♦ న న్నని పల్కఁగ నొల్ల కక్కటా? ౨౨౨

కం. జేడలను దాలిచి నారల, నెడపక ధరియించి తల్లి! ♦ యిప్పుడ చనుదుఁ
బెడిసపుటడవులకును నృపు, నుడువుల స్థాథ్యకముఁ జేయ ♦ నూర్కొనునాఁడన్.

ఉ. నా కిది చెప్పనన్న జన ♦ నాయకుఁ జేటికి మున్ను వోలె నా
రాకకు నన్నుఁ జూచియును ♦ రంజిల నోపఁడు, నీసమక్షమం
దే కలభంగిఁ జెప్పెద, ని ♦ దే వినిఁ జీరజటాధరుండ నై
నీ కెవఁ బ్రీతిగాఁ జనద ♦ నెప్పుది నూఱిడు, మల్క మానుమీ. ౨౨౪

కం. హితుఁ డఁటఁ మతి జనకుం డఁటఁ, కృతజ్ఞుఁ డఁటఁ గురువును నఁట ♦ నృపతియు నఁటన్
స్మృతి నమ్మి చేయు మన్నను, క్షితి బ్రదికియు నేల ప్రియముఁ ♦ జేయక యుందున్.

ఉ. ఒక్కటికిం దపింతు, నది ♦ యుల్లముఁ గ్రాఁచెడిఁ జూడఁ జూడఁగా,
నక్కట తానుగా నృపతి ♦ యాదట న న్నిలిపించి నాయనా!
మక్కువ చేసెదఁ భరతు ♦ న్రోధవు జేయఁగ నంచుఁ గూర్మి పెం
పెక్కఁగ నొక్క మాట యనఁ ♦ జేయపరాధ మొనర్చినాఁడనో.

చం. భరతున కీ మ్ము టన్న బహు ♦ భాష ల వేటికి మున్నె[1] జానకిఁ
ధరణిని బ్రాణముఁ ధనవి ♦ తానము నీయఁగ లేనె నేనుగా?

---

[1] మున్నె = వినాహమునకుఁ బూర్వమె.

ధరణిపుఁ డంతె కాక మఱి ♦ తండ్రియుఁ దానుగఁ గోర, నీకు ము
త్కరముగఁ జేయ కుండుదునె ♦ త న్నిల సత్యధురంధరప్రభున్? ౫౨

చం.ధరణిపుఁ దేర్ప వమ్మ, వను♦ధాగతలోచనుఁ డౌచు బాష్పముల్
గురియఁగ నేల దుర్గఖపడ, ♦ గొబ్బున మాతులునింటికిఁ బుతుఁ
భరతునిఁ దేర దూతలను ♦ బంపుము రాజు ననుజ్ఞఁ; గాన కే
నరిగెదఁ, దండ్రి చెప్పఁ డను♦నంకిలి పెట్టను, నొప్పు ద ప్పనన్. ౫౩

చం.అనురఘురామువాక్యముల ♦ కాత్మ నితాంతము సంతపించి యా
వనితయు నట్ల చేసెదను ♦ బంపెద దూతలఁ దోడితేర నా
తనయునిఁ, గాలయాపనముఁ ♦ దాళను, నానతువార్త లేటికిఁ?
వనముల కీవు తర్లు మెడ♦పల్కక, సంతసకట్లు పోకకున్. ౫౪

ఉ. సిగ్గున నీదుతండ్రి తమి ♦ సేయఁడు చూ పలు కాడ, దానఁ దా
నగ్గిసముగ్గిసల్ గొనెడిఁ ♦ జాలఁగ వైన్యముపేర్మి, దాని నీ
వెగ్గుగఁ జూడఁ బోకు, వని ♦ కీ వటు పోయెడిదాఁక జోడు దా
నిగ్గతిఁ గూడు నీళ్లు గొన♦కేని యిలం బడియుండు నం చనన్ ౫౫

చం.చెలి నుడు లాలకించి, పతి ♦ ఛీ యిది యెంతటికష్ట మంచు లో
గలఁక వహించి, శోకమునఁ ♦ గ్రాఁగి, శయంబున సొమ్మసిల్లుడున్,
బలియుఁడు లేవ నెత్తి, సతి ♦ పల్కెఁడుమాటల కష్ట యోజనన్
జలిపె వనాళికిం జనఁ గ♦శాభృశతాడితషట్పదోటకం బనన్. ౫౬

కం.ఆచెడుగు దన్నుఁ బలికిన,వాచానారాచములకు ♦ నగఁ జెందక సీ
తాచపలాక్షీపతి యా,పాపపుసతి కనియెఁ దనదు♦భాషము దెలియన్. ౫౭

చం.అతివ! ధనార్జనంబ పర♦మార్థముగాఁగఁ దలంపఁ బోను, నీ
క్షితి నిలువంగ నైనఁ దమి♦సేయఁ జుమీ, నిజ మీ వెఱుంగుమీ,
యతులితసత్యధర్మనియ♦మైకరతిం జరియించుసంయమి
వ్రతతులతోడ సాటి నని ♦ బాగుగ నిల్పుము దేవి! నీమదిన్. ౫౮

చం.ఇది యన నెంత? దేవి! విను♦మీ ప్రియ మెయ్య దొకండు తండ్రికిఁ
మదిగొని చేయఁ గల్గినను ♦ మానక ప్రాణము లిచ్చి యైన నే
నది యెనరించినాఁడ నెటు♦లైనను; దండ్రిసపర్యకంటె ద
ద్దగితము దీర్చుకంటె ధరఁ ♦ గల్గునె మే లగుధర్మ మేదియున్? ౫౯

కం.జనకుఁడు పొ మ్మన కున్నను, జననీ! నీమాటఁబట్టి ♦ చనియెద నిపుడే
వనములఁ బలునాగ్గేఁడులు, గొనకొని వసియింప నీవు♦కోరికఁ దీర్చున్. ౬౦

కం.బలవంతపెట్టి భూపతి, నలయించితి నొక్కమాట ♦ ననవైతివి నా
కెలమిగ నియంత్రి వయ్యిను, దెలియఁగ లేవైతి నాదుధీగతి గుణమున్. ౫౩౬

కం.తల్లియనుజ్ఞం గొని నా,వల్లభ నూరార్చి వచ్చు♦వఱకు విళంబం
బుల్లమున సైఁపు మిదె నీ, కుల్లాసముగాఁగ నడవి ♦ నుండఁగఁబోదున్. ౫౩౭

కం.భరతుఁడు రాజై తండ్రికి,గుడుమతి శుశ్రూష సేయ ♦ గుఱుకొను నట్లుల్
వరమతిఁ జెప్పము తల్లీ, ధరణి నిది సనాతనంపు♦ధర్మము కైకా. ౫౩౮

కం.అనురాముని వచనంబులు, విని దుస్సహశోకభార♦వేగంబునఁ ద
జ్జనకుఁడు వావిడిచి మహో,స్వనమున నా వఱచినట్లు ♦ ఫలవింపంగన్. ౫౩౯

శ్రీరాముఁడు కౌసల్యాగృహమునకుఁ బోవుట.

చం.అలగొని మొక్కి తండ్రికిని ♦ వందన మాజగజంత కైకకున్
సలిపి సురోచి యంతిపురి ♦ చయ్యన వెల్వడి యశ్రుపూర్ణదృ
క్కుల ననుజుండు వెనొక్కనఁగఁ ♦ గ్రోధసముజ్జ్వలితాంతరంగుఁ డై
వలనుగ నాభిఁ జేచనిక♦భాండములన్ వలగొంచు రాముఁడున్ ౫౪౦

చం.ఇవి భరతాభిషేకమున ♦ కేర్పడుఁ గాక య టంచు వేడుచున్
దవులఁగ నీక వానిపయిఁ ♦ దద్దయు దృష్టియు రక్షి; ఛత్రముల్
సవు రగుచామరంబులును ♦ స్యందనముల్ స్వజనంబు వీడి తా
నవికలితేంద్రియుం డయి జ♦నావళిచుఃఖముకై వగర్చుచున్. ౫౪౧

చం.చనియెను దల్లివీటికయి ♦ సర్వసుఖంబులు రాజ్యభోగముల్
పొనుపడినన్ ముఖంబునను ♦ బొల్పు దొఱంగదు యోగి కట్లు రా
మునకు, తపాగమంబు జన♦మోహనమూర్తికి శీతరశ్మికిన్
గనఁగ మలీమసత్వ మెసఁ♦గంగ సమర్థమె యెన్నఁడేనియున్. ౫౪౨

ఉ. ఏతదనిష్టవార్త వచి♦యింపఁగ నేగెడు రామచంద్రుప్ర
స్ఫీతముఖాంబుజంబున వి♦శేషముగానరు చూప జ్ఞెస్వకీ
ధీతతయుక్తిమై శరదు♦దీర్ణకరుండు మృగాంకునట్లు తే
జోతిశయంబు మానఁడు, ప్ర♦హర్షము వీడఁడు కొంచె మేనియున్. ౫౪౩

చం.కదుకొనుదుఃఖముల్ హృదయ♦కంజమునంద యణంచి లక్ష్మణుం
డుదితపరాక్రముండు దన♦యొప్పునఁ దోఁ జనుదేర లోకులన్
ముదమున మంచిమాటలను ♦ మోదిలఁ జేయుచుఁ జొచ్చె మాతృస
త్సదనముఁ జెప్ప కాత్మలయ♦శేంక నిజార్థవిపత్తి నేరికిన్. ౫౪౪

ఉ. అంతిపురంబు వీడి చని ♦ నంతన రాముఁడు ఘూల్లటంచు శు
ద్ధాంతనితంబినీజనుల♦యార్తసినాదము మిన్ను ముట్టె నే

కాంతము, రామచంద్రుఁడు వ♦నాంతరవాసముఁ జేయు నంట, హా
యెంతలు పుట్టె నేమిగతి ♦ యేగతిఁ దాళఁగ? నేమిచేయఁగన్? ౫౮౫

చం.జనకుఁడు చెప్ప కుండినను ♦ సర్వము నంతిపురంబుకృత్యముల్
చనవునఁ దీర్చి యందఱకు ♦ సమ్మతి మై శరణంబు దిక్కు నై
జననిని గొల్చుచుండి దన♦చిత్తముఁ దొట్టి నిశాంతరక్తిమై
మనలను గొల్చుతండ్రి గుణ♦మాన్యుఁడు రాముఁడు కాన కేగెడిన్. ౫౮౬

చం.తనయెడ నెవ్వరైన నొక♦త ప్పొనరించినఁ బ్రల్లదంబు లా
డిన విని కోపగింపఁడు, న♦డిన్ విడనాడును స్రోధనీయము,
ల్లినిసినవారియందుఁ గృప ♦ లేశము మానఁడు. కోసలాత్మజా
తనయుఁడు రామచంద్రుఁడు సు♦ధన్యుఁడు కానల కేగు నయ్యయో. ౫౮౭

కం.గతి యెవ్వఁ డఖిలభూత,ప్రతతికి నటువంటిపుణ్య ♦ రాముని వనికిఁ
మతి దప్పి పనుచు భూపతి, కుతలముఁ దనవాత వేసి♦కొన కెటు లుండున్. ౫౮౮

కం.అని దేవెరు లందఱు భీ,జనకంబుగఁ దన్నుఁ దెగడి ♦ సరవమ్ముగ గో
లున నేడ్వ దశరథుం డది, విని తల్పమునంద క్రుంగె ♦ విన్నఁదనమునన్. ౫౮౯

సీ. సౌమిత్రిసహితుఁ డై! ♦ రాముఁడు దర్భ్వని, విని దుఃఖము నణంచి ♦ మనమునంద
నెఱిఁ గుంజరం బన ♦ నిట్టూర్పు విడుచుచుఁ. దల్లియంతిపురంబుఁ ♦ దఱిసి యందు
ద్వారపాలకు వృద్ధుఁ♦బరమపూజితు మఱి, యందు మూఁగిన యట్టి♦యఖిలజనులఁ
జూచి వారలు దన్నుఁ ♦ జూచి జయారవ,పూర్వకంబుగ లేవఁ ♦ బోవు చనల

తే. నాది కక్ష్యను దాఁటి రెం♦డవది సొచ్చి,యందు నృపమాన్యులై వృద్ధు♦లైనయట్టి
వేదసంపన్ను లగుపూజ్య♦విప్రవరులఁ, జూచి వారికి రాముండు ♦ సొరిది మ్రొక్కి

ఉ. ఆవలి కక్ష్యద్వార మన♦యంబును గాచుముసళ్ల బాలలఁ
వావిరి చేరఁబోవుటయు ♦ వారలు దీవన లిచ్చి యేగి సీ
తావిభురాక చెప్పునెడఁ ♦ దానును రేయి వ్రతంబుఁ బూనుచుఁ
వేవిన విష్ణుపాదపద♦వీవరిణద్ధమనోంబుజాతయై ౫౯౧

శ్రీరాముఁడు కౌసల్యను జూచుట.

సీ. సుతహితార్థంబుగ ♦ సతిభక్తి శ్రీవిష్ణు,పూజ గావించెడి♦పుణ్యశీల
వెలివలిపము గట్టి ♦ నెలమి విధ్యుక్తంబు, వ్రతపరాయణ యైన♦పరమసాధ్వి
మంత్రపూతంబుగ ♦ మంగళాకలిత యై, యగ్ని వేల్చుచు నున్న ♦యమలచరిత
నిష్ఠలఁ గృశియించి ♦ నిజదైన్యతము నీటఁ, దన్పుచు నున్న కాం♦తామతల్లిఁ.

తే. వల్లిఁ గని దేన పూజ కౌ♦దఘిషుతంబు
హవియు లాజలు మాల్యపా♦యసము లార

నిండుఁగడవలు సమిధలు ♦ నిగ్గాంపుఁ
గృసరమును గాంచి యాహెకు ♦ నెఱఁగె భక్తి. ౪౫౨
కం.వచ్చినసుతుఁ గని యచ్చపు,ముచ్చట గోడిగ కిశోర♦మునుబోలె నెదు
ర్వచ్చి తమి హెచ్చఁ గౌఁగిటఁ,గ్రుచ్చి శిరము మూరుకొంచు ♦ గురునత్సలతన్ ౪౫౩
కం.కౌసల్యాసతి యన్యదు,రాసద తేజుని రఘూద్వ♦హాగ్రణి నిజహా
ర్వాసమకలశోదధిరా,కాసితకరుఁ బ్రియహితంబు♦గా దీవించెన్. ౪౫౪
కం.స్థవిరుల మహితాత్ముల ధ,ర్మవిదుల రాజన్నివరుల♦ప్రథ యాయుస్సున్
రవణిల్లు నీకు; ధర్మము,సవు రొప్పెఁ గులాన రామ♦చంద్రకుమారా. ౪౫౫
కం.చనుమీ యిప్పుడ తండ్రిని, గనుమీ సత్యప్రతిజ్ఞ ♦గలఁ డతఁ డీయన్
గొనుమీ యువరాజత్వము,మనుమీ చిరజీవి వయి కు♦మారా యనుచున్ ౪౫౬
కం.అనుకంప భోజనార్థం, బునిచినయాపీట నంటి ♦ యొయ్యనఁ గేలన్
జననికిఁ గించిద్వీడా,ననుఁ డ్రై కేల్మోడ్చి యి ట్ల♦నంగఁ దొడంగెన్. ౪౫౭
కం.అతిమాత్రవినయగుణ మా,ఖ్యాతిజాపతికిఁ స్వభాస♦సిద్ధం బందున్
నుతగుణ జననియెడం గల,యతిభక్తిని వినతుఁ డగుచు ♦ ననుఁ దనపోకన్. ౪౫౮

శ్రీరాముఁడు తల్లితోఁ దా నరణ్యమునకుఁ బోవువార్తఁ జెప్పుట.

కం.తల్లీ! తెలియవుగా యిపు, డుల్లం బగలించుదుఃఖ ♦ ముగ్రత నీకున్
నల్లలితగుణకు సీతకుఁ, జెల్లంబో లక్ష్మణునకు ♦ సిగ్గించుటయున్. ౪౫౯
ఉ. ఏటికి నీనుభూనస? మి♦దే చనువాఁడను దండకాటవీ
వాటికి,విస్తరాసనము♦నై యసియింపఁగ వేళ నాకుఁ దాఁ
బాటిలె,మానిరీతి మధు♦పక్వఫలంబుల మెక్కి మాంస ము
న్నాట దలంప కుందుఁ బదు♦నాలుగునవ్వము లేఁ గపస్వినై. ౪౬౦
కం ధరణిపతి యీవరాజ్యము, భరతునకు నొసంగు నన్నుఁ ♦ బదునాల్గేఁడుల్
చరియింపఁ బంపె దండక, ధరియించి మునీంద్రుభూపుఁ ♦ దల్లీ యిపుడే. ౪౬౧
చం.వసముల నాఱు నెన్నిదియు ♦ పత్సరముల్ విజనస్థలంబునఁ
గొనకొని సంచరించుచును ♦ గూరలు గాయలు వేరు వెల్లఁకుల్
దిని, మునిరీతి మాంసము మ♦దిం దలపెట్టక, ప్రొద్దుపుచ్చుచుం
దును నన గొడ్డటఁ బఱుక ♦ దొల్లెడుకాననసాలమో యనన్ ౪౬౨
చం.దివి విడి నేలపైఁ దొరలు♦దేవతనాఁ బడె, నిట్లరంటి నా
భువిఁ బడియున్నతల్లి సుఖ♦పూజ్యను మూర్ఛితఁ జూచి వేగ రా
ఘవుఁడును లేవ నెత్తి కడు♦గాటపుశ్రేకను ద్రెల్లినట్టిగో
డినవలె ధూళి బ్రుంగుడుఁ గ♦డిందిగఁ గేలను మెల్లఁ బొగుచున్ ౪౬౩

కం. చెంగటఁ గూర్చుండిననుతు,నిం గని సౌఖ్యార్హ పలుకు ♦ నెఱిశోకమునఁ
ముంగలఁ గలసౌమిత్రి వి,నం గన్నులయందు జలకణంబులు గురియన్ ౫౬౪

శ్రీరాముఁ డరణ్యమునకుఁ బోవుట విని కౌసల్య దుఃఖించుట.

ఉ. నాయన! నీవు నాకడుపు♦నఁ జనియింపక యుండి తేని య
త్యాయతదుఃఖ మీపగిది ♦ నందక యుండుదుఁ గాదె? మేలు గా
దే యిటువంటిదుఃఖములఁ ♦ దీఱుటకంటెను గొడ్డురాల నై
యే యెటులో ధరఁ దినము ♦ లేగఁగఁ ద్రోచుచు నుంట పుత్రకా? ౫౬౫

కం. బిడ్డలు లే రని యొక్కఁ, గొడ్డుంబోతులకుఁ జింత ♦ కొడుకులు పుట్టఁ
దొడ్డగ బ్రదికిన మేలగు, బిడ్డా! యిటులైన నేమి♦ప్రియ మగుఁ జెపుమా. ౫౬౬

ఉ. అక్కట! పెద్దపెంప్ల మని ♦ యైన విభుండొకనాఁట నైన న
న్నక్కునఁ జేరఁదీసి బహు♦మానపురస్సరవాక్కు లాడి యిం
పెక్కఁగ సౌఖ్యమో శుభ మొ ♦ యేమియుఁ గూర్ప నెఱుంగ, బిడ్డఁడే
నొక్కఁడు పుట్ట న ష్టయిన ♦ నొందుదుఁగా సుఖ మంచు నుండుచున్. ౫౬౭

చం. చనినది పోవని మ్రొక్క న♦సహ్యము లై వినరానిమాటలఁ
మన మనియంగ నాడ నధ♦మల్ సవతుల్ వరకాంత నెట్టులే
వినఁ గలచానరా, సతికి ♦ వెండియుఁ గష్ట మొకండు గల్గునా?
చనినను నీవునుఁ వనికి ♦ శక్యమె సైఁప ననంతదుస్సహమున్? ౫౬౮

కం పలువశనంబున సవతులు, పలుకఁగ దుర్భాషణములు ♦ వరవర్ణిని నై
కలనా వినుచుండఁగ? హా, తెలియను గద నాదుదుఃఖ♦దీనతలతుదిన్. ౫౬౯

కం సీ వుండఁగనే నాకడ, నీవిధి సంప్రాప్త మయ్యె ♦ నిక్క; ట్లింకఁ
నీవును నడవుల కేగినఁ, జా వొక్కటిదక్క నేది ♦ శరణము తనయా! ౫౭౦

చం. మగనికిఁ బ్రేమ లేమి కను♦మానము లే, దిఁకమీఁదఁ బుత్రకా
వగ చెడఁ గైకతో త్తులకు ♦ వత్తును నాటిగఁ; గాదు కాద; యె
ట్లగు నది? వారికంటె నధ♦మాధమ నయ్యెద రామచంద్ర! యే
మిగ మెయిఁ దాల్చు దాన? నెది ♦ మేర వచింపుము దుస్సహార్ధికిన్? ౫౭౧

ఉ. వాయనినోటిమంచి నెడ♦పా దడపా ననుఁ గొల్చు వారలే
నేయెడ నైన నొక్కపరి♦యేనియు నే మని పల్కరించు వా
రో యనఁ బోరు నేఁ చిలువ, ♦ నొల్లరు మోమును జూప, నింకఁ నై
కేయితనూజఁ జూచి వెఱఁ ♦ గీడ్పడుచున్ సుత! దేని కీడ్చెదన్. ౫౭౨

కం. మటమట లాడెడిమోమును, జిటచిట యని కసరికొట్టు♦చీఁదఱపలుకుల్
కుటిలగుణంబును గల యా, పటుమాయల కైక మోముఁ ♦ బరికించు నెటో. ౫౭౩

మ. పదునేడేఁడులనుండి[1] యెప్పు డొకొ నా♦భంగంబు దుఃఖంబులుఁ
దుదిగాంచుఁ సుఖ మబ్బు నంచు మది నెం♦తో వేచి మోదింపఁగాఁ
దుద కిట్లయ్యెనుగా! సపత్నులదురు♦క్తుల్ వించు నెన్నాళ్లయో
మది శీఁతించుచు నుండ నేర్తుఁ దనయా ♦మానంబుఁ బోకార్చుచున్. ౫౭౪

కం. ఎప్పటికి నాకు దుఃఖము, దప్పు నటం చోర్తు సవతి♦ధైర్యం; బది నే
నెప్పగిదినొ యోర్చినఁగుఁ, ముప్పునఁ దద్ప్రకార♦ముల నెటు సైతుఁ. ౫౭౫

చం. పొలుపున నిండుఁజెందురునిఁ ♦ బోలిననీదుముఖారవిందముఁ
సలలితరీతి నొక్కనిమి♦షంబును జూడక యుండ నేర; నే
తలఁపున జీవము న్నిలుపఁ ♦ దాళుదురా పదునాల్గువర్షముల్
చెలువవఱీ నిన్నుఁ జూడకయె ♦ చిన్నికుమారక! దీనురాల నై? ౫౭౬

కం. వ్రతములు తప ముపవాసము, వెత లెన్నియొ పడుచు దుఃఖ♦వృద్ధికిఁ గాఁగఁ
సుతరత్నమ! నిను సాఁకిలి, సతులితనిర్భాగ్యురాల ♦ నగు నే నకటా. ౫౭౭

ఉ. ఎక్కటి నీవు కానలకు ♦ నేగెద నన్నను నాదుగుండియల్
వ్రక్కలు గామిచే నినుమొ♦ రాయియొ యీ నిది నిశ్చయంబ, యెం
డొక్కొటి యైన వానల మ♦హోష్ణతిఁ బాఱెడి క్రొత్త వెల్లికిఁ
జిక్కినయొడ్డు నా ననుసి ♦ చేష్పడ కుండునె యింత కయ్యయో. ౫౭౮

చం. సుఖము లేదు నాకు, యనుఁ♦పసందికమందుఁ దలంబు నేనియుఁ
దొరకదు నిక్క, మేల యనె♦ఁతో విను నీమప్రవాసవ్రార్థకుఁ
భరపడి యేఁచ్చ నన్ను మృగిఁ ♦ బట్టి బలాత్కృతిఁ గొంచుపోవుకే
సరికరశిఁ యముం డిపుడ ♦ సత్వరుఁ డై కొనిపోవ కుండుటన్. ౫౭౯

చం. అనఘ! సహింపరానివిపు♦లార్తికిఁ జిత్తము తుష్క- తుష్క- లై
చన, దిది యుక్కు-తుంట యగు ♦ సందియ మింతయు లే; దకాలమం
దొసరదు దేహికి న్మరణ; ముగ్రపునోములు దానముల్ తపం
బును వెతఁ గూర్చె; ము న్నెపుడు ♦ పొందఁగ లే దిటువంటిదుఃఖమున్. ౫౮౦

కం. కొడుకులు కొడుకు లటంచును, గొడుకా! సలిపితిని నేను ♦ ఘోరతపంబుఁ
గడకు నది చవిటినేలను, నిడువిత్తన మయ్యె నేమి♦యేడ్తును జెపుమా. ౫౮౧

కం. గురుతరదుఃఖహతాత్ములు, మరణింపఁగ శక్యమేని ♦ మత్సుత! నీవీ
సరణిఁ జన లేఁగఁ బోసిన,సురభి యనం బోనె యమునిఁ ♦ జూడఁగ నిపుడే.

చం. బ్రదికియు నేమిసార్థకము♦రా సుత! నే నిఁక నిన్నుఁ బాసి యీ
సదనమునందు; దూడబడిఁ ♦ జక్కఁగ నేఁగెడిబక్కగో వనం

---

[1] ఇప్పుడు శ్రీరాముల కిరువైయయిదు సంవత్సరములు. ఉపనయనము మొదలు ౧౭ ఏండ్లు. అప్పటి నుండియేకదా ద్వాజత్వప్రాప్తి. అప్పటినుండియే యెప్పుడు బిడ్డలు పెద్దవారై తమ్ముద్ధరింతురో యను నాశ కలుగును.

బద చనుదెంతు నీబడిని ♦ మానను న న్లొనిపొ మ్మటంచు నా
నుదతి దురంతశోకమున ♦ స్రుక్కెను గిన్నరి నా సుతార్థమై. ౫౮3

లక్ష్మణుఁడు కౌసల్యతో రాముఁ డరణ్యమునకుఁ బోరా దని చెప్పుట.

కం. ఈసరణిని విలపించెడి, కౌసల్యం జూచి దైన్య♦కలితాననుఁ డై
యా సౌమిత్రియుఁ దద్వో, శాసదృశము[1] లైనవాక్కు♦ల స్వచియించెన్. ౫౮౪
ఉ. ఆఁడుది యాడినట్టిపలు♦కం దొకయాదరబుద్ధి నిల్పి యే
పోఁడిమి లేక రాజ్యమును ♦ భోగము లన్నియు మాని కానకు
న్వోఁడిమిఁ బాసి పోవు టన ♦ నామదికిఁ రుచియింప దయ్యెడుఁ;
తోఁ డన వృద్ధు వెక్కలి మ♦తిఁ మరుత్రిప్పలఁ జిక్కి యూడెడిన్. ౫౮౫
కం. మతి చెడి విషయనుశైకని, రతుఁ డై విపరీతబుద్ధి ♦ రా జంగజచో
దితుఁ డై యేపలు కాడఁడు? సతివలలం జిక్కువాఁడు ♦ జడుఁ డగు టపుదే?
ఉ. త ప్పదియేమొ నే నెఱుఁగఁ ♦ దధ్యము రామునియందు తోఁడు దా
నిప్పగిది న్వనావళికి ♦ నేగు మ టంటకు, నింతపాపమా?
యొప్పనివాఁడ యైన, నొక♦యొప్పమి దండితుఁ డైన, దూఱఁ గా
నెప్పు డెఱుంగ నే నెదుర ♦ నేనియుఁ జూటుగ నేని రామునిన్. ౫౮౭
మత్తకోకిలము. దేవకల్పు బుజుఁ సుదాంతుని ♦ దేవి! శత్రుల కైన స
ద్భావుఁ డై ముద మిచ్చు వాని ని♦తాంతపుణ్యునిఁ బూజ్యునిఁ
భూవరుం డొకతప్పు లేక యుఁ ♦ బుత్రు నెట్టిస్వధర్మసం
భావనం బురిఁ బాసి పొ మ్మనెఁ? బ్రాజ్ఞు లియ్యది మెత్తు రే? ౫౮౮
ఉ. పిల్లతనంబునఁ నృపుఁడు ♦ ప్రేలినచో నిటు ధర్మదూరతఁ
జెల్లఁగ నిచ్చునే నృపతి♦నీతి నెఱింగినరాచబిడ్డఁ డో
తల్లి! యెవండు నైన సని ♦ తాలిమి పట్టఁగ లేక వెండి తా
నల్లన లక్ష్మణుండు జన♦కాత్మభవాపతితోడ ని ట్లనున్. ౫౮౯

లక్ష్మణుఁడు శ్రీరామునితో నరణ్యమునకుఁ బోవల దని చెప్పుట.

చం. ఇరుచెవి సోక కుండమును♦పే విషయంబు ధరాతలంబు నీ
గురుతరశాసనంబునకుఁ ♦ గోల్కొనునట్లుగ నేను దోడుగాఁ
ద్వరపడి చేయుమీ, మతి కృ♦తాంతసముఁ నినుఁ జూపఱారి నై
పురమున నేను గాచి నిలు♦తుఁ మతి నీ కొకయడ్డ మున్నదే? ౫౯౦
ఉ. భానుర తేజ! తీవ్రశర♦వారపరంపర నిర్గనుమ్యముఁ
జేసెద, నింతలోనఁ బురిఁ ♦ జేప్పడ నాభరతాప్తు లెవ్వరే?

---

[1] వేళాసదృశములు = సమయోచితములు. కావున లక్ష్మణుఁడు చెప్పినది పరమార్థము కాదనియు నన్నగుఃఖము తొలఁగింపఁగోరి చెప్పినపని యు నెఱుంగవలయు.

డాసినఁ జించి చెండెదను ♦ డాకను, మెత్తఁదనంబు చేత నే
వాసియుఁ గల్గఁబోదు, పరి♦భావితుఁ డౌ బరివంధికోటిచేన్. ౪౯
కం.తనయాలికి లోపడి మన,జనకుఁడు పగతుండువోలెఁ ♦ జరియించినయేఁ
గనికరను లేక నలయుం, దునుమంగా నొండెఁ; జెఱను ♦ ద్రోయఁగ నొండెన్.
తే. కార్య మియ్యది యిదియు న♦కార్య మనుచుఁ, దెలియకైనను గర్వంబు♦బలిమినైనఁ
గాని తెరువునఁ జనియెడి♦వాని గురుని, నైన దండింపవలయు ధ♦ర్మైకనిరత. ౪౩
ఉ. ఏమిబలంబు నచ్చి ధర♦ణీశ్వరుఁ డేమినెపంబు పెట్టి నీ
భూమిభరంబు నీవలనఁ ♦ బూన్పక కైక కొసంగ నెంచెడిఁ?
శ్రీమహితా! నృపాలకుఁడు ♦ నీయెడ నాయెడ వైర మూని తా
నేమిగతిఁ ఘటించు నవ♦నీశ్వరుఁగా నలకైకపుత్రునిన్? ౪౪
మ. వినుమీ నామదిభంగి నోజనని దే♦వీ! భ్రాతృభావంబు మై
ననురక్తుండ భవత్తనూజనకు, న♦త్యాభీష్టదానాశుగా
సనరాజంబుల మీఁదఁ జేసెదను బా♦ణ, సంజ్వలద్వహ్నినేఁ
వనినేఁ రాముఁడు చొచ్చుచోఁ దలఁపుమా ♦ ప్రాగ్వృత్తిగా న న్నెదన్. ౪౫
కం సూర్యుఁడు చీఁకటివలెనే, వీర్యంబున నీదుమనము♦వేఁకి వెలార్తున్
గార్యం బిది చూడుఁడు నా,శౌర్యం బోజనని! రామ♦చంద్రుఁడు నీవున్. ౪౬
ఉ. అన్నను భ్రాతృభక్తి నతఁ ♦ డాడినయానుడు లాలకించి యో
పన్నదశాప్తి కేఁపుచును ♦ బంకజలోచన పుత్రుఁ జూచి యో
యన్న! భవత్సహోదరుఁడె ♦ యాడినపల్కుల నాలకించి తే
పన్నుగ నీకుఁ జిత్త మెటు♦వచ్చు నటుల్ ఘటియింపు పుత్రకా! ౪౭

కవిరాజవిరాజితము.

మనమున నాసవతాలు వచించిన♦మాటను బట్టి గృహాంబున న
న్ననయము దుఃఖములందు మునుంగు మ♦ టంటయు నీకును ధర్మమొఁగో?
ఘనమతి ధర్మము సల్పఁగ నీయెవఁ ♦ గల్గినచోఁ బరిచర్యల నఁ
దనుపఁగ రాదొకొ, తల్లిని గొల్చుట ♦ ధర్మము గాదె తనూజులకున్? ౪౮
మత్తకోకిలము. నిండుభక్తి భజించి తల్లిని ♦ నిల్చి యింటనె మున్ను వి
ప్రుండు కాశ్యపుఁ డన్ననీశుఁడు ♦ పొందఁడే సురలోకమున్;
దండిగౌరవమందు త్రేనికిఁ ♦ దక్కఁ వౌనొకొ తల్లి? నీ
వుండు మిందుఁ, బ్రవాసి వౌటకు ♦ నొల్ల నాజ్ఞ నొసంగఁగన్. ౪౯
మత్తకోకిలము. నిన్నుఁ బాసి నసింపఁ గల్గిన ♦ నిశ్చయం బిది పుత్రకా!
యన్న మేటికి సీర మేటికిఁ ♦ బ్రాణ మేటికి సౌఖ్య మిం

చెన్న నేటికి? నీవు గల్గిన ♦ నిన్ని యున్నటు దోఁచుఁగా,
తిన్నచో నునుఁబచ్చికైన మ♦దిం బ్రియం బొనరించు రా! ౬౦౦
కం.నే నింట నేడ్చు చుండఁగఁ, గానలకుఁ నీవు పోవఁ ♦ గాంక్షించెదవే
నే నొల్లను జీవింపఁగఁ, బూనుదుఁ బ్రాయోపవేశ♦ముఁ నాతనయా. ౬౦౧
కం.ననుఁ వీడనాడి కొడుకా! వనములకుం జనెద వేని ♦ వచ్చును జుమ్మీ
ఘననిరయ మధర్మంబున, వననిధికిఁ బ్రహ్మహత్య ♦ వచ్చినకరణిన్. ౬౦౨
కం.ఇటు విలపించుచు నిజకట,తటముల బొప్పుంబు లురలఁ ♦ దద్దయు దుఃఖ
స్తుటితహృదయ యగుతల్లికిఁ, బటుగతి రాముండు ధర్మ♦పద్ధతిఁ బలికెన్. ౬౦౩

శ్రీరాముఁడు కౌసల్యాలక్ష్మణుల నూరార్చుట.

కం.తల్లీ! జనకునివాక్యము, నుల్లంఘింపఁగను శక్తి ♦ యున్నదె, నీవే
యుల్లమునఁ దలఁపు, మేగెదఁ, జల్లనిచూపులను జూడు ♦ సాఁగిలిపడెదన్. ౬౦౪
కం.జనకునివాక్యముఁ బాటిగఁ, గొని వ్రతి యగుకండుమాని ♦ గూల్పుఁడె గోవున్
జననీ! ధర్మముసూక్ష్మఁ, గని కాదె యెయినచ్చె? దానఁ ♦ గలిగెనె యఘముల్?
చం.ఇతరుల మాట లేల జన♦నీ! విను మాకుఁ మందు ముఁ సరి
త్పతి ఖననంబుఁ జేసినసృ♦పాలుఁ సాగరు లుర్వీ ద్రవ్వ చో
మతిఁ దనతండ్రిమాట గొని ♦ మానవనిశూరత భూతకోటులఁ
హత మొనరింప రొక్కొ తను ♦ ప్రాణవినాశము నోర్చి యేనియున్. ౬౦౬
కం.తండ్రి వచించె నటంచును, దీండ్రించుకుఁ గారధారఁ ♦ దెగ వ్రేయఁ డొకో
..గండ్రలుగఁ గన్న తల్లిని, వేండ్రంబుగ భాగ్గవుండు ♦ వినమా దీనిన్. ౬౦౭
కం.ఎందఱో మహానుభావులు, బృందారకసము లొనర్చి ♦ పిత్రువాక్యంబుఁ
జెందిరి యశంబు; నే నే, చందంబునఁ జేయ కుందు ♦ జననీ! చెపుమా. ౬౦౮
సీ. ఏ నొకండనె కాను ♦ హితగతిఁ బిత్రువాక్య,పాలకుల్ పెక్కండ్రు ♦ వసుధఁగలరు
నే నపూర్వపుధర్మ ♦ మూని నీ కిటు ప్రతి,కూలుండ నై పోవు♦కోర్కి లేదు
పూర్వులు పెంపుమీఁ ♦ బోయినఁ్రోనన, యరిగెదఁ గాని య♦న్యంబు గాదు
కావున జనకోక్తి ♦ కార్యంబు; జనకుని, వాక్యంబు విన కున్నఁ ♦ బాప మొదవు
తే.నిశ్చయంబుగఁ జనుదు వ♦నీనివాస,మునకుఁ జింతింప వలవ దో♦వుణ్యచరిత
నన్నుఁ గరుణారసేక్షణ♦స్నాతుఁ జేసి, కాన కంపుము దయచేసి ♦ కనరువాసి.
కం.నిశ్చలమతిఁ దల్లికి నిటు, శ్చర్యంబుగఁ బలికి రామ♦చంద్రుఁడు శశ్వ
ద్ధర్మ వినగ్రేసరుఁడును, ధర్మిభృదగ్రేసరుండు ♦ దమ్మున కనియెన్. ౬౧౦
ఉ. తమ్ముఁడ లక్ష్మణా విను స♦శంబుగ నాపయి నీకు స్నేహముఁ
ముమ్మర మూటయుఁ భవద♦మోఘపరాక్రమసత్త్వ శౌర్య తే

జన్ములు, నేరమిక్ జనని ♦ చాలఁ దపించు కొఱుంగనోటు; న
త్యమ్ము శమమ్మునుం దెలియు♦ధన్యుఁడ వీవును నిట్లు పల్కఁ దే? ౬౧౧

కం.నీ వెటుపలికిన జనకి, భావంబున మీఱు దుఃఖ♦పా, టటుగానక్
గావింపకు మయ్యా నీ, వీవిధసంభాషణములు ♦ హితమతి నగుచున్. ౬౧౨

కం.ధర్మమె పర మీజగతిని, ధర్మమె సత్యంబునకు ని♦ధానం బగుటన్
ధర్మేస జనకవాక్యము, ధర్మంబా తప్పఁ ద్రోయఁ ♦ దత్త్వజ్ఞులకున్? ౬౧౩

కం.జనకునివాక్యం బైనను, జననీవాక్యంబు నైన ♦ త్కొబుధునుడి యై
నను జలిపెద నని మఱి నృప, చనఁ జేయఁగఁ దగదు ధర్మ♦శాలుల కెందున్.

చం.పితృనచనానుసారముగఁ ♦ బిన్నసవిత్రేయు నాన తిచ్చె, నేఁ
బ్రతిన యొనర్చినాఁడ సలు♦పం దదభీష్ట, మ దేల తప్పుదుఁ;
మతిని ననార్య మూనదయ♦మార్గము శ్రీత్రియధేన్వ మద్ది స
మ్మతిఁ గనఁ బోకు, క్రౌర్యమును ♦ మానుము, మన్మత మూనియుండుమీ. ౬౧౪

కం.కనికరమున నిటు తమ్మున, కని తల్లిం జూచి యూమె♦యంఘ్రిద్వయి పై
వినయనమితోత్తమాంగం,బును రాముఁడు నిల్పి పల్కుఁ ♦ బుమ్కలభక్తిన్. ౬౧౬

శా.తల్లీ! నాకు ననుజ్ఞ నిమ్మిపుడు కాం♦తారస్రవాసార్ధ మై,
పెల్లాడం గన కన్ను, యెట్టిపదు చే♦పీ' నామప్రాణంబు పైఁ,
దెల్లం బైనకృపాకటాక్షమున నన్ ♦ దీవించి స్వస్త్యాదికం
బుల్లం బార ఘటింపుమీ, చెలఁగుమీ ♦ సోత్సాహచిత్తంబునన్. ౬౧౭

కం జననీ! ప్రతిజ్ఞ దీరిచి, చనుదెంతు ననంబునుండి ♦ చయ్యనఁ బురికిన్
మునుపు యయాతియు స్వర్గం,బును విడి ధరనుండి మరలి ♦ పోయిన మాడ్కిన్.

చం.వగపును లో నణంపు, పితృ♦వాక్యము దీరిచి వేగ వచ్చెదన్
మగుడఁగఁ, గన్నతండ్రి యగు♦మానవపాలునిమాటఁ బట్టఁ బొం
దగుఁ గద నేను నీవు వసు♦ధాత్మజ లక్ష్మణుఁడన్ సుమిత్రయుం
దగుగతిఁ, దల్లికో! ఘనస♦నాతనధర్మవిధం బిదే కదా? ౬౧౯

కం.మానిచి సంభారంబుల, నూనత నొందించి దుఃఖ ♦ ముల్లంబున నా
కాననవాసంబునకున్, మానుగ సెల విమ్ము ధర్మ♦మార్గముఁ గనుమా. ౬౨౦

తే. వినుతధర్మ మన్యగ్రం బ♦విక్లబంబు, నైనతనయునిమాటల ♦ నాలకించి
తల్లి ధర సోలి తెలి యొంది ♦ తనయుఁ జూచి, ధైర్యపాటున ని ట్లనుఁ♦దలఁకుమదిని.

కం కనుమా ధర్మముచేతను, దనయా! స్నేహంబుచేత్ ♦ దండ్రికి సరి యీ
జనని గద; నేను వందురఁ, జనియెదె ననుఁ బాసి వనికి ♦ సమ్మతి నీయన్. ౬౨౨

శా.అన్నా! నీ వెడఁ బాయ నేమిటికిరా ♦ ప్రాణంబు లీబొంది? సం
పన్నం బౌపరలోక మేల? స్వధయే ♦ ప్రా ప్తించెఁబో యేల? యూ
సన్నంబైనను నేటికిఁ? సుధ? నిమేఁ♦షం బైన నాయొద్ద నీ
వున్నఁ? శ్రేయము జీవసంచయము లె♦న్నో యుంట కం చేడ్చినన్ ౬౨3

కం.నరు లుల్కాతతులం గొని, యరికట్టిన యేని యిచ్చ ♦ నరిగెడికరి నాఁ
గరుణోక్తులకుఁ? రాముఁడు, పర మగుతనమతము విడఁడు ♦ పటుధైర్యమునన్.

చం.తను వవశత్వ మొంద వసు♦ధాస్థలి వ్రాలినదీనఁ దల్లి,హో
రని తనకంటికిం గడవె ♦ డశ్రులు గూర్చెడి పిన్నగమ్మునిఁ?
గనియును రాముఁ డొక్కరుఁడె ♦ కా కిటు దుస్తరిధర్మసంకటం
బున నెవఁ డోపు ధర్మమున♦పొంతను బోవ నితాంతధీరతన్. ౬౨౫

రాముఁడు లక్ష్మణునకు ధర్మోపదేశంబుఁ జేయుట.

ఉ. తమ్మునిఁ జూచి యిట్టులనుఁ ♦ దమ్ముడ! వింతలె నాకు నీదు నె
య్యమ్ముఁ బరాక్రమమ్ము, దగు♦నా యిటు లేడ్చుచుఁ దల్లితోడ నా
కుమ్మలికంబుఁ గూర్చెద, వ♦యో మదిఁ గానవు కంచె నాదుచి
త్తమ్ము తెఱంగు; ధర్మపుఁబ♦థం బెడఁ బాయఁగ నొల్ల నేనియున్. ౬౨౬

ఉ. ధర్మపథం బొకండె తనుఁ ♦ దప్పక కొల్చెడివాని కెప్పుడున్
ధర్మము నర్థకామములఁ ♦ దప్పక కూర్చు నిజం, బ దెట్లనఁ?
ధర్మిణి యైనభార్య గడు♦ధర్మముఁ గూరుచుఁ, బ్రేమఁ గామపుఁ?
శ్రమముఁ గూర్చు, నర్థమును ♦ సత్సుతమూలముగాఁగఁ గూర్చెడున్. ౬౨౭

చం.కలుగవొ ధర్మ మర్థమును ♦ గామము దేనను దాని నెవ్వఁడే?
బలుపఁగఁ బూన రా, దెటఁ బ్ర♦శస్తపుధర్మము గల్గు దానినే
చలుపఁగ నౌ, ననేకులకు ♦ శాత్రవుఁ? జొను ధనైక్యకామి, కే
నలమును గామసక్తుఁడు గ్రు♦వంబుగ నిందుఁ డుమ్ము తమ్ముఁడా. ౬౨౮

చం.గురుఁడును రాజు దండ్రి ముదిఁ♦గూరినవాఁ డొకవేళఁ గింక నే
నరుసముఁ? బ్రేమనే సతుల ♦ మూఢ్యకళాకామముచేత నైన నె
ప్పరునున నైనఁ జేయు మని ♦ పంచినదానిని జేయకుండు నా
నరుఁడు నృశంసుఁ? డఖలుఁడు ♦ సప్తయశుం డగుఁ గాదె లక్ష్మణా. ౬౨౯

చం.ధరణితలేశ్వరుం డిటు యు♦ధామతిఁ బంచిన దెల్లఁ జేయ కే
కరణి సహించువాఁడ, విను ♦ శ్రీధవుఁ డేగతి నయ్యె నాకునుఁ?
భరతునకుం బ్రశాస్త, మది ♦ భావన సేయుము తల్లి కట్లు యూ,
నరయఁగ భర్తగాదె పర♦మార్థము ధర్మము దిక్కు భార్యకున్. ౬౩౦

ఉ. భూమిధవుండు పుణ్యపథభూషణుఁ డూపిరితోడ నుండఁగా
నే మని వచ్చు నాబడిని ♦ నీసతి భర్తృవిహీన యట్లుగా?
భూమిని కెయ్యెడం దగవె ♦ ప్రాణధవుం బెడఁబాసి యుండఁగా?
భూమిఁ దనూజకంటెఁ బతి ♦ పూజ్యుఁడు సాధ్వికిఁ జుమ్ము లక్ష్మణా. ౬౩౧

చం. వనముల కేగుచుఁ జనని ♦ స్వస్త్యయనంబు నొనర్పు నాకు, న
న్ననుఁగొనుమీ ప్రసాదసుముఖం బగుదృష్టిని, బూర్ణమైనచో
జనకునియాజ్ఞ, గ్రమ్మతెఱ ♦ సత్యము; వేర్మిని ముఁ యయాతి వ
చ్చినగతి వచ్చు వాఁడ, దయ♦ సేయుము చేయుము తీర్ణసత్యునిన్. ౬౩౨

ఉ. పోకడపెట్టి ధర్మమును ♦ భోగములం దడియూనఁ జేసి య
స్తోకపుసద్యశంబుఁ గడు♦దూరము నెట్టఁగఁ జాలఁ దల్లిరో!
ప్రాకటభంగిఁ జూడఁ ద్రుటి♦భంగుర మాయువు గాన, ధర్మముం
జేకొన కెట్లు హీన మగు♦శ్రీలకు నై తమి సేయఁ జాలుదున్. ౬౩౩

చం. అని యిటు కన్నతల్లిఁ బ్రియ♦మారఁగ నూఱడఁ బల్కి యాదట
దనహితధర్మపద్ధతులు ♦ దమ్ముని కెన్నియొ తెల్పి దండకా
వని కరుగంగఁ గోరి నర♦వల్లభుఁ డంతట భక్తియుక్తుఁ డై
జననికి వే ప్రదక్షిణము ♦ చఁ్పఁ దలంచి మనంబులోపలన్ ౬౩౪

చం. కుమిలెడిశోకవహ్నిఁ గడుఁ ♦ గూరిన దైన్యము వేర్మిఁ గింకదే
హము నుడికింప రేఁగి ముఖ ♦ మంతయుఁ గన్నులుగాఁగఁ గ్రుద్ధస
ర్పమునలె రోఁజుచుఁ వెఱఁగు♦పాటున నిల్చినకూర్మితమ్ముని
సుమతిని లక్ష్మణుం గదిసి ♦ నూల్కొనుధైర్యము వేర్మి నిట్లనున్. ౬౩౫

ఉ. మానుము రోషముఁ, నగపు ♦ మానుము, పూనుము నిండుధైర్యముఁ
మానసము దూలె నచ్చె నవ♦మాన మటం చెద నెంచఁబోకుమా
మానితసన్మదంబుఁ గను♦మా, యభిషేకసమస్తనస్సుల్
మానుము, పూనుమీ వనస♦మర్హము లైనపదార్థముల్ వెసన్, ౬౩౬

కం. లభిషేకముఁ గొఱకై యే, విభవంబునఁ గూర్పఁ బడియె ♦ విశ్వంబును నా
కభిషేకనివృత్తికి నా, విభవంబున మార్పు వయ్యె ♦ వివిధార్థంబుల్. ౬౩౭

మ. చనునో రాముఁడు కాననకుం జనఁ డొకో ♦ సౌమిత్రి ప్రేరించినఁ
జన నే నంచు నచించునో యనుచుఁ దా ♦ సందేహలోలాత్మ యై
యనఘా! తత్తఱలాడు కైక మది శం♦కాతంకనిర్ముక్తముం
జను నీ కియ్యెడఁ జేయ, సైవ విచికి♦త్సం[1] గుంద నాయంబయున్. ౬౩౮

[1] విచికిత్స = సందేహము.

కం.వినుమా యెపు డేనియు నే, మన సెఱఁగియె యెఱుఁగకైన ♦ మాతల కేనిన్
జనకున కేనియు విప్రియ,ముఁ నించుకయైనఁ జేత ♦ మొనయదు జ్ఞప్తిన్.౬౩

కం.సత్యపరాక్రమవర్యుఁడు, సత్యవచస్కుండు సత్య♦సంధుఁడు జనకుం
డత్యంతము పరలోకా,ప్రత్యయభీతుండు దిగులు ♦ పాయుత మింకన్. ౬౪౦

ఉ. ఈయభిషేకసంభ్రమము ♦ లిప్పుడు మానక యుంటినేని పొ
ల్లాయె మదీయసత్య మని ♦ యూరట మొందు నృపాలుఁ డెంతయున్;
బాయనిచింతఁ దండ్రి వగ♦పాటునఁ గుందఁగ నాదుచిత్త మే
చాయఁ దపింప కుండెడిని ♦ సంతతమున్ వచియింపు లక్ష్మణా! ౬౪౧

కం.కాన నభిషేకయత్నము, మానించి యిదే యరణ్య♦మార్గముఁ బట్టం
గా నేను, గైక రాజ్య,శ్రీ నిలుపుత భరతునందుఁ ♦ జిత్తం బలరన్. ౬౪౨

కం.చీరాజినధారి జటా,భారాన్వితు న న్నరణ్య♦షఢసంగతుఁ గా
న్నారఁ గని కైక యొమ్మునఁ, జేరిచి హస్తంబు నిమురఁ ♦ చెందెడుఁ గాతన్. ౬౪౩

ఆ. ఎవరిబుద్ధిశిక్ష ♦ నియ్యది ఘటియిల్ల, నిశ్చయింపఁబడియె ♦ నెఱిగ మదిని
నట్టిమదికి నొవ్వు ♦ పుట్టింపనేఁ జాల; నిపుడ ననికఁ బోదు ♦ నింత నిజము. ౬౪౪

శ్రీరాముఁడు లక్ష్మణునితో మేలుగీళ్లకు దైవము కారణ మనిచెప్పుట.

కం నంచన కైక ఘటించె న,టంచును గినియకుము, రాజ్య ♦ మందుటయు నివ
ర్తించుట నావనగమనము, నెంచఁగ దైవైకకృత్య, మిఁ ♦ కేలా నగునన్? ౬౪౫

కం దైవప్రేరిత మగు నీ,భావన గాకున్న కైక♦పడ నేర్చునె యీ
దేవికిఁ గైకకు నన్నుం, గానలె సని యిట్లు మిగులఁ ♦ గాఱియపఱుపన్. ౬౪౬

ఉ. అంతర మే నెఱుంగ హృద♦యాంతరసీమను సౌమ్యశీల! యీ
వంతయుఁ దల్లు లౌముగుర♦యం, దలకైకకు నాత్మపుత్రుఁ డం
చెంతయుఁ బ్రేమ, నాపలన ♦ నెంతయు నొల్లమి లేదు పూర్వి, మి
ట్లింతయు నేఁడ పుట్టుటకు ♦ హేతు వీ కెయ్యది తెల్పు తమ్ముఁడా? ౬౪౭

కం.అంతటిశత్రుల ననుఁ నే,కాంతము ప్రల్లదము లాడి ♦ కాన కనుచుటల్
చింతింప వలతి యగుబల,నంతపువిధిచేష్టగాక ♦ పరులకు వశమే? ౬౪౮

ఉ. పుట్టువుతోడఁ బుట్టె గుణ♦పూజ్యత, మంచికులంబునందుఁ దాఁ
బుట్టెను రాచకూఁతు రయి ♦ పుష్కలదానదయానిధాన మై
పట్టుగఁ గీర్తిఁ గాంచె, నటు♦వంటిది కైకయి, భర్తృసన్నిధిన్
గట్టిడి రీతి దిట్ట యయి ♦ కాఱులు నన్నెటు లోపఁ బ్రేలఁగన్? ౬౪౯

కం.కావున నచింత్యమహిమము, దైవం బప్రతిహతంబు ♦ ధర నెవ్వరికిన్;
నావనితయందు నాయెడ, దైవంబె విపర్యయంబుఁ ♦ దమ్ముఁడ! కూర్చెన్. ౬౫౦

తే. కార్యభూతఫలంబుల♦కంటె వేఱు,చోట నించుక యైనను ♦ జూడరాని
దుర్దయంబైనదైవంబు♦తోడఁ దొడరి,యెవఁడు పోరంగఁ దానుత్స♦హించుఁదెవుమ.
ఉ. జా నగుసౌఖ్యము న్వగవు ♦ శాంతియుఁ గ్రోధము లాభనష్టముల్
మానసనిపుట్టుగిట్టుటలు ♦ మానవకోటు లకారణంబుగా
వేనిఁ దలంచు నవ్వియును ♦ విశ్రుత మింతకు దైవ మొక్కఁడే
తా నగు మూలకారణము ♦ దప్ప దదెంతయు నమ్ము తమ్ముఁడా. ౬౫-౨
కం. కామక్రోధంబులచే, నేమంబుల వఱిదఁ గలిపి ♦ నెఱిచెడి భ్రష్టుల్
గా మునులు తపను లయ్యిరి, సౌమిత్రీ! చెడుట దైవ♦చర్యన కాదే. ౬౫3
కం. ఎన్నం డెంచని దెటులో, యున్నట్టుగనుండి యగుట ♦ యూనినవని వి
చ్ఛిన్నం బగుటయు నట్టులె, యన్నా! యివి దైవకృతము ♦ లగు సత్యముగన్.
కం. ఈనిశ్చితమతిచే నా,లో నేనే కాలగతి వి♦లోకించినచో
మానసమున నభిషేకవి,ధానము దప్పటకు వగవు ♦ దగులదు నాకున్. ౬౫౫
కం. కావున నీవును వగవక, నావిధమును ననుసరించి ♦ నలు వగునభిషే
కావశ్యక కార్యంబులఁ, బోవిడువుము; చింత యేమిఁ ♦ బూనకు మన్నా. ౬౫౬
కం. మా నగునభిషేకార్థస,మానీతఘటోదకంబు ♦ లగుఁ దాపసయో
గ్యానూనవ్రతమజ్జన, మూనిక నొనరింప నెంచి ♦ యుండెడినాకున్. ౬౫౭
కం. ఈరాజద్ర వ్యం బగు,వారియు నా కేల? కైక ♦ ననరదె శంకన్
ధారిణికై తోఁగెద ననె; వారక నా తెచ్చునీ రె ♦ వ్రతమున కగుతన్. ౬౫౮
చం. వగవకు మన్నలక్ష్మణ! వి♦పర్యయ మందెను లక్ష్మి యంచు; నీ
యగణితరాజ్యభోగము మ♦హావిపినాలయవాస మొక్కరూ
పుగ మదిఁ దోఁచె, నారసిన ♦ భూరివనాంతరవాసమే సుఖం
బగు, నటుగాన నేటికి వ్య♦థావిలమానసవృత్తి దూపిలన్? ౬౫౯
మంత్రకోకిలము. అన్న లక్ష్మణ! ప్రాప్తలక్ష్మికి ♦ నంతరాయముఁ గూర్చె నా
పిన్నతల్లి యటంచుఁ గుందకు ♦ ప్రీతి దప్పకు, దైవమే
యన్నెలంతుక న ట్లనిష్టము ♦ లాడఁ జేసె ముఖస్థ మై;
సన్నుతాత్మక! దైవ మంతకుఁ ♦ జాలు నంచు నెఱుంగవే? ౬౬౦
లక్ష్మణుఁడు రామునితో దైవముకంటె బౌరుషమే శ్రేష్ఠ మని చెప్పుట.
కం. అనురామునివచనంబుల, వినమితమూర్ధుండు నగుచు ♦ విని విని మదిలోఁ
బెనఁగొనువిషాదముదముల,కును మధ్యస్థువలె నుండి ♦ కొండొకసేపున్. ౬౬౧
సీ. సౌమిత్రి దీర్ఘరో♦షంబున నిష్కృ♦ష్టస్థశీవిషముభంగి ♦ నట్టె రోఁజి
కుటిల మై భ్రుకుటి♦చటులనిటాలత,టంబున నటియింప ♦ డంబు మెఱసి

క్రుద్ధసింహాస్యంబు♦కోపున నెమ్మోము, దుర్నిరీక్షుంబయి ♦ దోరగిల్ల
హస్తిహస్తమునట్లు ♦ హస్తాగ్రమునుదా వి,ధూననంబొనరించి ♦ తొరగఁబఱపి
తే. దృష్టినేలను నిరువంకఁ ♦ ద్రిప్పి మెడను, నడ్డచూపులకొనలు ని♦జాగ్రజాతు
నాస్యమునయందుఁ బ్రసరింప♦నధర మదరఁ,గావిపాఱఁగఁ గన్నులు♦కనలి పలుకు.

చం.జనకునిమాట దాఁటఁ గలు♦షం బగు నంచును, రామచంద్రుఁడే
వినఁ డఁట తండ్రిమాట యని ♦ వీఱిడిమూఁకలు ధర్మసేతువు
గొనకొని త్రెంపఁ జూచెడు నొ♦కో యనుశంక, నరణ్యభూమికిఁ
గనుకనిఁ బోవఁ జూచెదవు ♦ కాలము గా దిది తత్ప్రసక్తికిన్. ౬౬3

ఉ. ఎంతకుఁ జాల వీవు? తగు♦నే యసమర్థపుఁదైవ మిట్లు నీ
వెంతయుఁ బెద్దఁ జేయఁగ? ని♦జేప్సితసిద్ధికి నన్య వేఁడు, నొ
క్కింతయు మున్ను దా నిలిచి ♦ యేమియుఁ జేయదు, దాని నీ వసం
భ్రాంతుఁడ వయ్యుఁ బ్రాకృతుని♦భంగి నిటుల్ గొనియాడ నర్హమే? ౬౬౪

ఉ. పాపము పాప మంచ నెదు ♦ పాపము గల్లునె పాపు లైనజా
యాపతు లాడుమాటల న♦నాదృతి చేసిన? శాఠ్యరీతి ల
క్ష్మీపదముం దొలంచి రని ♦ చిత్తమునందు నెఱుంగ వయ్యె, ధ
ర్మోపధధర్మకంచుకులు ♦ నుర్విని గల్గరె ధర్మతత్పరా? ౬౬౫

సీ. మచ్చిక బలిమిని ♦ నిచ్చకంబులఁ దన,కొడుకునకును గైక ♦ పుడమిఁ గోర
జేతనంబు శ్రీరామ♦చంద్రున కొనరింతు, వరములు గోరు మో♦తరుణి! యనుచు
యుక్తియొక్కఁటి చెప్పి ♦ రక్తు న ట్లిచ్చట, నాడంబర మొనర్చి ♦ యటకుఁ బోయి
మోసంబు చేసె నా♦ముధుకండు; గాదేని, యేల గోరదు కైక ♦ యిన్ని నాళ్లు
తే. వరములను? భూమిపతి యేల♦పరిహరింపఁ,డయ్యెఁ? డక్కిది, నిజమైన ♦నఖిలజనులు
వినినయది మున్నుగా నెఱి♦వేర్వ నలదె? యా మెకోర్కుల కిదియొకో ♦ యర్హవేళ?

కం.లోకంబులు ద్వేషింపఁగ, నీకుట్రల నిన్నుఁ గాక ♦ యితరులరాజ్య
శ్రీకలితులఁ జేయఁగ నే, మేకొనఁగా నేర్తునే? ఱొ♦మింపుము నన్నున్. ౬౬౭

కం.వినతసుధీస్తత్తమ! నె,మ్మనమున నేధర్మచింత ♦ మలయుట దైవ్యధం
బును బొందె బుద్ధి మోహం,బున నాధర్మమున నేవ ♦ పుట్టెను నాకున్. ౬౬౮

కం.ఏకృతికి నైన నలఁతివి, కైకేయీవశతఁ దండ్రి ♦ గర్హ్యు మధర్మ్యం
బాకాఱులు ప్రేలినచో, జేకొనుదే మోహమునను ♦ జేప్పడ కున్నన్? ౬౬౯

ఉ. మోసపుబుద్ధిచేత వర♦ముల్ పరికల్పిత మైనఁ, బెద్దగాఁ
జేసెదు గాని వాని నిర♦సింపవు సాధుతపేర్మి, దానికై
గాసిలి దుఃఖ మందెదను ♦ గాని యిఁ కేమియు లేద; యిట్టిచో
వాసిఁ దొలంచు ధర్మపథ♦వర్తన గర్హ్యము గాదె యేరికిన్? ౬౭౦

ఆ. తల్లి తండ్రి యనఁగఁ ♦ దగనిపేరులు దాల్చి, కామవృత్తులైన ♦ కానివారు
పలుకువానినెల్లఁ ♦ బాటింప వచ్చునే, యన్న! మననుందు ♦ నైన నీవు? ౬౭౧

కం.వారలదుర్మంత్రము నీ,వారఁగ దైవిక మటంచు ♦ నాత్మఁ దలఁచినఁ
దీ రగు నీకుం దదుపే,క్షారంభము; నాకు నరుచి ♦ యయ్యెఁ దానన్. ౬౭౨

కం.బలహీను లల్పతేజులు, బలవంతము దైవ మనుచుఁ ♦ బలికెద రన్నా
బలయుతులు కీర్తికాములు, కలనైనం దలఁపఁ బోరు♦గా దైవంబున్. ౬౭౩

కం.పౌరుషబలమున దైవము, దూరంబుగ నెట్టుఘనుఁడు ♦ తుద దైవముచేఁ
గారింపఁబడక నిజకా,ర్యారంభముఁ దీర్చికొను స♦మర్థుం డగుటన్. ౬౭౪

కం.దైవబలంబే యెక్కుడొ, వానిరిపురుషనిబలంబె ♦ వరమో, లోకుల్
దైవపురుషబలభేదం, బోవీరవతంస! చూతు ♦ రొప్పగ నిపుడే. ౬౭౫

ఉ. దైవముచేతఁ గీడ్వడిన♦తావక పట్టమహోత్సవంబు నా
దావరపౌరుషంబున ర♦యంబునఁ దీర్పఁగ, ధారిణీజను
ల్దైవము పౌరుషోద్ధతిని ♦ లావఱి కూలినఁ జూచి, యాత్మలో
దైవముకంటెఁ బౌరుషమె ♦ తద్దయు మేలని యెంచఁ జేసెదన్. ౬౭౬

ఉ. భూరిపదోత్కటంబు సృణి♦పోటులఁ జిక్కక ఛిన్నశృంఖలం
బై రయమారఁ బైనుఱుక ♦ నట్టె మరల్చెడిరీతి దైవముఁ
సారతరోగ్రపౌరుషమె ♦ సాయముగాఁగ మరల్తుఁ జూడుమీ
యోరిమి, నామతంబునకు ♦ నూఁకొనుమీ, కనుమీ యథాస్థితిన్. ౬౭౭

శా.అన్నా! నీయభిషేకముం జెడఁగఁజే♦యఁ లోకపాలాళి యా
సన్నంబై యెదిరించి నిల్చిన జగ♦త్సంఘాతముల్ పూని డీ
కొన్నఁ నేరదు; తండ్రిఁ జెప్పవలెనా ♦ ఘోరాటవి న్నిన్ను నా
పన్నుం జేయఁగఁ గోరువారి ననుతుం ♦ బద్మాలుఁగేం డ్లుండఁగన్. ౬౭౮

కం.నీ కభిషేకము సేయక, యాకొడుకున కవనిఁ గూర్చు♦నాజనకున కా
కైకేయి కాశఁ గోయుచుఁ, బ్రాకటముగ వారి నెట్లు♦పఱుతునొ కనుమీ. ౬౭౯

కం.పరిపంథులకును నాభీ,కరపౌరుష మెట్లు దుఃఖ♦కారణ మగు నా
కరణిని దైవము వారికిఁ, బరఁగింపఁగ లేదు సుఖము ♦ పద్మదళాక్షా. ౬౮౦

చం.భరతున కెట్లు వచ్చు మహిఁ? ♦ పాలన సేయుచు వేలయేండ్లు నీ
వరిగినఁ గాన కంత భవ♦దాత్మజ లుర్వి వహించువారుగా,
కరయఁ బురాన్నపాచరిత ♦ మట్టిద కాదె? జనంబులఁ సుతో
త్కరములఁ నేలఁ జెప్పి మఱి ♦ కానల కేగరె తొల్లి భూపతుల్? ౬౮౧

ఉ. చంచలచిత్తుఁ డానృపతి । శాత్రవ మూనిన రాజ్య మెట్లు ని
శ్చంచలవృత్తిఁ గ్రాలు నని । సందియపాటునఁ బూన వేని, నీ
యంచితరాజ్య మంతయు మ।హాంబుధి నాఁగెడివేలభంగి ర
క్షించెద, భాన చేసెద, న।శించుతఁ దప్పిన వీరలోకముల్. ౬౮-౨

కం.అభిషేకమునకు నియ్యెడ, శుభవిధిగా నియ్యకొనుము । చోర నిమ్ము మదిఁ
బ్రభువుల నెల్లను నాబల,విభవంబునఁ నే నొకండ । విదళింతుఁ జుమీ. ౬౮-౩

శా.అన్నా! మద్భుజదండయుగ్మమిది శో।భార్థంబు గాదన్న, వి
ల్లన్ నా కది భూష గాద, యసినా । నాబంధనార్థంబు గా
దెన్నఁ బాణము తూణి మోఁత కయి కా । దీనాల్లు ద్విట్సంక్రమ
క్షిన్నాంగంబుగఁ జేసి కండలను బ్ర।చ్ఛేదింపఁగాఁ జూ మ్మనిన్. ౬౮-౪

కం.ఏవాఁడు నాదువగతుం, డై వర్తిలు వానియునికి।నైన నయింప నే
నావజ్రి నైనఁ ద్రుంచెద, శ్రీవిద్యుచ్చలితకాంత।శితఖడ్గమునన్. ౬౮-౫

తే. ఖడ్గనిష్పేషనిష్పిష్ట।గజనరాశ్వ,హస్తమూర్ధోరుసంచయ।వ్యాప్తధరణి
దుశ్చరంబయిగహనమై।తోఁపఁజిత్ర,గతులమెఱయుచుఁబగతురఁ।గుతిలపఱుతు.

తే. మామకీననిశాతో।గ్రమండలాగ్ర,చటులధారావిదారిత।శాత్రవేభ
మండలంబులు శంపాస।మగ్రవారి,ధరములట్టుల వ్రాలును । ధరములట్ల. ౬౮-౭

తే. బద్ధగోధాంగుళీత్రాణ।పరిగృహీత,భూరిచాపుఁడ నై రణ।భూమి నిల్వ
నెవఁడు శూరుండ ననివచ్చి।యెదుటనిలుచు,గుండెగలవాఁడుధారిణీ।మండలమున?

కం.ఒక్కనిఁ బెక్కుశరంబులఁ, బెక్కుర నొక్కంటఁ గ్రుచ్చి । పీనుఁగు పెంటల్
గ్రక్కునఁ జేయనె పగఱిం? జెక్కాడనె వారివాజి।సింధురరథముల్? ౬౮-౯

కం.ఇప్పుడ నృపునేలుబడిం, దప్పించి ప్రభుత్వమెల్లఁ । దటుకున నీకే
యప్పించెదఁ గనుఁగొనుమీ, మె ప్పైన మదస్త్రలసద।మేయబలంబున్. ౬౮-౧౦

. చందననుందరంబులు, ప్ర।శస్తతరాంగదరంగభూము, ల
స్పంద వసుప్రదానవిభ।వంబులు, మిత్రజనావనక్రియా
నందనముల్, సుయోగ్యములు । నాభుజదండము లిప్డు సల్పెడిఁ
బిందఱివందఱుల్ త్వదభి।ప్రేకనివారణకర్మశీలురన్. ౬౮-౧౧

పం పీకింకనుండ, ధారణి నీ కెట్లు లభించుదాని।నిం దెలుపుమ, యి
ట్లా కానివాని నిలఁ బ్రాణాకలితుఁడు గాక యుండ । నలఁచెద నధిపా. ౬౮-౧౨

గ.అని వచియించుతమ్మునయ।నాంత వినిర్గతబాష్పవారి నో
య్యనఁ దనకేలఁ బోఁ దుడిచి । సాదరభాషలఁ దేర్చి నాయనా!

జనకునిమాట పట్టుటయె ♦ సత్పథ మద్ది దొలంగనేర నే
సనయత దానిఁ దీర్చుటయె ♦ నమ్మత మంచు నెఱుంగు మం చనన్. ౬౯౩

కౌసల్య రామునిశ్చయ మెఱింగి పరితపించుట.

చం.జనకనియోగపాలనమె ♦ చల్వఁగ నిశ్చితచిత్తుఁ డైన పు
త్రునిఁ గని కోసలాత్మభవ ♦ తోయజనేత్ర నుశీల బాష్పవా
రినిచయరుద్ధలోచన య♦రీణసధర్మపథావలంబి రా
మునిముఖపంకజంబు నుత♦మోహమునం దిలకించి యి ట్లనున్. ౬౯౪

ఉ. ఎన్నఁడు దుఃఖమం చనఁగ ♦ నెట్టి దొకో యెఱుఁగండు, ధర్మసం
పన్నుఁడు,సర్వభూతహిత♦మార్గణుఁ డెప్పుడు, నాకు నాజి కు
త్పన్నుఁడు, విక్రమాఢ్యుఁడు, ప్ర♦ధావిభవుం,డెటులొక్కొ కాసలో
నెన్నుల నొక్కటొక్కటిగ ♦ నేఱి భుజించు, భజించుఁ గష్టముల్. ౬౯౫

కం.ఎవ్వనిభృత్యులు దానులు, మవ్వముగ భుజింప నిష్ట ♦ మంజులభోజ్యం
బవ్విభుఁడు మూలఫలముల, నెవ్విధి నమలుచును గడుపు♦నెరగలి నార్చున్.

కం.కరుణాపాత్రుని సుగుణా,భరణుని శ్రీరాము నడవి♦పా ల్సేసినయా
ధరణిపుచరితము విన్నను, నరుఁ డెవ్వఁడు నమ్ము వెఱపు♦నం బడకుండున్. ౬౯౭

కం.లోకాభిరామ! రామా! యీకరణిని నిన్ను నడవి ♦ కేగించుటచే
లోకమున నైన మొక్కం,డే కడుఁ బ్రబలంబు దేని♦నేని ఘటింపన్. ౬౯౮

సీ. నాయనా! శోకాగ్ని ♦ నాయుదరంబున, జనియించి భవదద♦ర్శనసమీర
మున రేఁగి దుఃఖేధ్మ♦ములచేత వర్ధిల్లి, నశ్రుహుతాహుతి ♦ వ్యాప్తమగుచుఁ
జంతోష్మధూమసం♦చిత మయి నిశ్శ్వస,నాయాససంకలి♦తాభ్యుదయత
నీవు లేకుండుట ♦ నెటిహిమాత్యయమున, నెండుపొదరుగుమి ♦ నేర్చు కారు

తే. చిచ్చునా నన్ను నీఱుగాఁ ♦ జేయ కున్న, య ట్లగుట లేఁగ వెనుకొనుఁ♦నావునట్లు
వత్తు ననుఁ దోడికొనిపొమ్ము♦వత్స! యనుచు,శోకహతయైనతల్లికి♦నుతుఁడు పలుకు.

భార్యలు భర్తలవిడిచి పోఁగూడ దని రాముఁడు కౌసల్యతోఁ జెప్పుట.

అ. కైక మోసగించెఁ ♦ గాకుత్థ్సతిలకుని; నరుగుచున్న వాఁడ ♦ నడవి కేను;
నమ్ము! నీవొకర్తు♦వైన నొద్దను నిల్వ,కున్నఁ దండ్రి యెట్లు ♦ లుండు బ్రదికి? ౭౦౦

కం.పతిని విడనాడుచెలువలు, పతితలె గద యగుదు; రిట్టి♦వర్తనమును నీ
మతినైనఁ దలఁపవచ్చునె? సతి వగు నీకిదియుఁ దగునె ♦ జననీ! చెపుమా? ౭౦౧

కం.ఎందాఁక బ్రదుకు జనకుం, డందాఁకను నీవు నతని ♦ నర్హస్తపర్యా
స్పందగతిఁ గొలువుమీ యా,నందమున సనాతనంపు♦న్యాయం బిది యా. ౭౦౨

కం.ఆపుణ్యశీల శుభచ,ర్యాపరుఁ డొనిజతనూజుఁ ♦ డాడెడిధర్మా
లాపమ్ములు విని ప్రీతిని, నాపట్టిని జూచి యట్ల ♦ యూఁ గాక సుతా. ౭౦౩

కం.అని మతి వగకూరెడినిజ,జననిం గని దుఃఖశాంతి ♦ సంపాదింపన్
జనకనుతావిభుఁ డి ట్లను, వినయంబు నయంబు దోఁప ♦ విశదోక్తులతోన్. ౭౦౪

చం.గురుఁడును, భర్త, రాజు, జన♦కోటుల కెల్ల నధీశుఁ,డౌఁ గదా
యరయఁగఁ దండ్రి? యట్టిప్రభు ♦ నాజ్ఞఁ జరింపఁగ నాకు నీకునున్
దరమగుఁ గాదె? నే నిదిగొ ♦ దండకలోఁ బదునాల్గువర్షముల్
పరువడిఁ దీర్చి వచ్చి పిద♦పన్ భవదాజ్ఞ మెలంగుచుండెదన్. ౭౦౫

కం.అనిన విని యశ్రుపూర్ణా,నన యయి కౌసల్య ముద్దు♦నందను మోహా
మ్మున ననియె శోక గద్గది,కను బలుకులు తడఁబడంగఁ ♦ గడుదైన్యమునన్. ౭౦౬

చం.జనకునిమాటఁ బట్టి వన♦చారివిగా మది నీయఱొంటివే
నిని నవతాండ్రమధ్యమున ♦ నే నిలువం గల నెట్లు పుత్రకా!
వనముల నాఁడుజింక యన ♦ వర్తిలు చుండెద సంతసంబునన్
జననుతశీల! నీ బడిని ♦ జయ్యనఁ దోడ్కొని పొమ్ము నన్ దయన్. ౭౦౭

తే. తల్లి వగలను బొగులువి♦ధంబుఁ గాంచి, యుల్ల మెరియంగ నశ్రువు♦లొలుక నిట్లు
సానునయముగ ననుఁ రామ♦చంద్రుఁ డపుడు, కన్నతల్లికి ధర్మంబు ♦ కడమ వడక.

ఉ. జీవము గల్గునంతకును ♦ జేడెలకుం బతియే ప్రభుండునుఁ
దైవము, గాన శాసకుఁడు ♦ ధారిణినాథుఁడె చుమ్ము నీకు నా
కోవరశీల! నీకు నతఁ ♦ డుండ ననాథత యెట్లు గల్గెడిన్?
గావునఁ జిత్తశాంతిఁ గను ♦ కాతరభావముఁ బొంద నేటికిన్? ౭౦౯

కం.భరతుండును ధర్మాత్ముఁడు, కరుణామతి కీడు పలుకఁ ♦ గానం డెవరిన్
గురుభక్తినీ భవదుక్త్యను,సరణము మానంపు వలదు ♦ సందియపడఁగన్. ౭౧౦

చం.అడవికి నేను బోఁ గడపు♦నారటపాటున తోఁడు వృద్ధుఁడున్
బడుగును గాన దుఃఖపడి ♦ ప్రాణముఁ గోల్పడు నొక్కొ యంచు నే
జడిసెనఁ, దండ్రికి న్నదికి ♦ సంకటపా టొనరంగనీక యె
వ్వడువున నప్రమత్త వయి ♦ వర్ణితశీల! భజింపు ప్రేముడిన్. ౭౧౧

చం.హితమతిఁ బెద్దవారలకు ♦ నెప్పుడు మ్రొక్కక యున్నఁగాని, దే
వతల యజింప మానినను ♦ వారిజనేత్రకు భర్తృసేవ స
ద్గతి సమకూర్చు దల్లి! నిర♦తవ్రత యై సతతోపవాస యై
సతి పతి భక్తిఁ గొల్వుమిని ♦ సత్యముగా నిరయంబునం బడున్. ౭౧౨

కం.శ్రుతులందును స్మృతులందును, హితగతి క్షితిఁ బూర్వసృష్ట♦దృష్టాంతములన్
సతి పతిహితరత యయి స,మ్మతి సేవించుటయె ధర్మ♦మార్గము దల్లీ. ౭౧౩

కం.కావింపుము హోమములన్, భావింపుము దేవతలను ♦ బ్రాహ్మణపూజల్
వావిరి నాకొఱకై యో, దేవీ! గావింప వమ్మ ♦ తెరలనిభక్తిన్. ౭౧౪

ఉ. ఇక్కరణిన్ మదాగమన ♦ మెంతయు వేచి చరింప వమ్మ, పే
రక్కఱి నీమములు జరుప ♦ వమ్మ, భుజింపుము నీత మాగతిన్,
మక్కువ బ్రాణనాథు బహు♦మానయుతం బగుసేవఁ దన్పుమా,
తక్కువ చింత సాధుచరి♦తా! హృదయంబున నాయెడాట మై. ౭౧౫

కం.వనవాసం బే నొనరిచి, చనుదెంచెడియంతదాఁక ♦ జనకుఁడు సుఖ మై
మనినేనియు నీమదికిన్, ఘనతరసంతోష మొదవఁ ♦ గల్గును దల్లీ. ౭౧౬

రామునివనవాసంబునకుఁ గౌసల్య యీయకొనుట.

కం.ఈలీలఁ బలుకుతనయుని, నాలోకించుచును గో♦సలాత్మజ యను నేఁ
జాలను నీమదిఁ ద్రిప్పఁగఁ, గాలంబు నతిక్రమింపఁ♦గా మనవళిమే? ౭౧౭

కం.చని ర మ్మేకాగ్రత నీ, కనయము శుభ మగుతఁ దండ్రి ♦ యన్నిదళల; నీ
పునరాగమనంబును గని, వనటల నేఁ బాయుదాన ♦ వారిజనయనా. ౭౧౮

ఆ. జనకుఋణముఁ దీర్చి ♦ సలిపి నీవ్రతముఁ గృ,తార్థుఁడ వయి మరలి ♦ యరుగుదేర
నోమహానుభావ ♦ యెంతెద సుఖ మంత,దాఁక నుగ్గఁబట్టు♦దాన ననుఱు. ౭౧౯

కం.నామాటలు పెడచెవి నిడ, నీమాడ్కిని నీమనంబు ♦ గృఢపఱిచెఁ గదే
యీమాయదైవ మకటా, యేమనుజుఁడు దైవచిత్ర ♦ మెఱుఁగఁగ నేర్చున్. ౭౨౦

కం.పొమ్మీ తనయా! యిప్పుడ, రమ్మీ సౌఖ్యముగ మరల ♦ రాజితశుభవా
క్యమ్ములఁ దియ్యఁదనమునన్, సమ్మతి ననుఁ దేర్పు వన్న ♦ నారామన్నా. ౭౨౧

కం.జటలం దాలిచి నారలు, కటితలమునఁ గట్టి నీవు ♦ గ్రమ్మఱఁగ వనీ
తటినుండి వేళ యిదె యై, ఘటియిల్లునె? యంతశుభము♦గలదే యనుచున్. ౭౨౨

కం.అడవుల కరుగఁగ నెంచిన,కొడుకుసునిశ్చిత మెఱింగి ♦ కోసలసుత దాఁ
గడునాదరమున ని ట్లని, తడయక దీవింప నెంచి ♦ తద్దయుఁ గరుణన్. ౭౨౩

కౌసల్య శ్రీరాము నాశీర్వదించుట.

ఉ. గాసి తొలంచి మంచియుద♦కంబుల వారిచి సాధ్వి మంగళా
శాసనముల్ వచించు, నిను ♦ సాధ్యముగా దిఁక నాఁగ నాయనా!
వాసిగఁ బోయి రమ్ము రఘు♦వంశమణీ! యివు డీవు నైన మా
యాసము లేక క్రమ్మఱుము ♦ హాళిఁ జరింపుము సత్క్రమంబునన్. ౭౨౪

కం. ఏధర్మము నీచేత మ,హోధైర్యస్థైర్యనియతి ♦ నవితం బయ్యెన్
సాధితశాత్రవజన! ని,న్నాధర్మమె కాచుఁగాక ♦ యనవరతంబున్. ౭౨౫

మత్తకోకిలము. దేవతాయతనంబులన్ రుచిఁదేఱుచైత్యములందు నీ
చే వరం బగుమ్రొక్కు లందుచుఁ ♦ జెన్నుమీఱినయామహా
దేవతల్ ఋషియుక్తు లై వనిఁ ♦ ద్రిష్మరం జనుచుండు ని
న్నేవిధంబులఁ గాచుచుందురు ♦ నిర్మలం బగునత్కృపన్. ౭౨౬

కం. ప్రీతుం డై గాధితనూ,జాతుఁడు నీకొసఁగి నట్టిశస్త్రాస్త్రంబుల్
నీతంబుగ నిను సద్గుణ,పూతుని రక్షించుఁ గాక ♦ పుణ్యచరిత్రా! ౭౨౭

కం. జనకునిఁ గొలిచిన ఫలమును, జననీశుశ్రూష ఫలము ♦ సత్యఫలంబున్
వనవాసాయాసము నీ, కొనరక యుండంగఁ బ్రోచు♦చుండుఁ గుమారా! ౭౨౮

చం. సమిధలు, దర్భలున్, జెగతి♦చాలును, నాయతనాళి, వింత లై
కొమ రగుస్థండిలంబులును ♦ గొండలుఁ, జెట్టులు, గుజ్జుచెట్లు, సిం
హములుఁ, బతంగకోటి, పన♦నాశనమండలముల్, మడుంగులున్,
విమలదయన్ నినున్ సకల♦వేళలఁ బ్రోచుచునుండు నాత్మజా! ౭౨౯

ఉ. స్వస్తి ఘటింత్రు నీకు ఋషి ♦ సాధ్యమరుత్తులు, విశ్వ్, లాష్ఠమై,
స్వస్తి విధాతృధాతలును ♦ స్వస్తి ఘటింత్రు భగార్యమార్కులున్
స్వస్తి దిశాధినాయకులు ♦ శక్రముఖుల్ ఋతుపక్షమాసముల్
స్వస్తి ఋపాబ్దఘస్రములు ♦ స్వస్తి ఘటించుత సన్నుహూర్తముల్. ౭౩౦

కం. స్మృతియును ధృతియునుధర్మము, సుతరత్నమ!నిన్నుఁ బ్రోచు♦సుఖదము లగుచున్
సితకరగురుగుహకమలజ,సుతసప్తస్సులు సతంబు ♦ సుఖముల నిడుతన్. ౭౩౧

కం. దిక్కులు దిక్పతులును నా,మ్రొక్కుల సంగీకరించి ♦ మునుకొని యెపుడున్
దిక్కగుత నీకుఁ దండ్రీ, దిక్కతి వనవీథులందుఁ ♦ ద్రిష్మఱు వేళన్. ౭౩౨

కం. గిరిసింధువరుణగగనాం,తరితపనుధానదులును ♦ దారాగ్రహాళి
ర్వరులు దిసంబులు సంధ్యలు, గురురక్ష యొనర్చు నడవిఁ ♦ గ్రుమ్మరు నీకున్.

కం ఋతుమట్కము మాససమల్, హితగతిఁ గాష్ఠలును గలలు ♦ బృందారకులున్
దితినుతులుఁ బ్రోవుతన్ సుత, ధృతమునివేషమునఁ గానఁ ♦ దిరిగెడినిన్నున్. ౭౩౪

ఆ. క్రూరకర్మనిరత♦ఘోరపిశాచాది, రాక్షసాళివలన ♦ రూక్షవన్య
మృగచయంబువలన♦నేభయంబును నీకుఁ, గలుగకుండుఁ గాతఁ ♦ గాననములు.

ఆ. వానరంబు తేలు ♦ వనమక్షికంబును, నీఁగ పాము పురుగు ♦ నెప్పు డైన
సోకకుండుఁ గాక ♦ మంధరాకార! నీ, వడవులందుఁ దిరుగు ♦ నపుడు పుత్ర.

కం సింగంబులు నెలుఁగులు నే,నుంగులుఁ గోఁఅమృగములు నిఁను న్వనవీథిఁ
శృంగులుఁ జెనకవు; మఱి నీ, చెంగటఁ జేరంగ లేవు ♦ చెన్నఁటిమృగముల్.

కం.నరమాంసభోజనంబు లొ,నరిచెడిమృగసంఘములు నఁనారతమును నా
పరమప్రార్థనచే నీ,దరిఁ జేరఁగ నైన రావు ♦ తనయా! యడవిన్. ౭౩౮

తే. అడవిఁబోవల నీ విట్టు ♦ లరుగుచోట, బవళిళసౌఖ్యప్రదంబు లౌ ♦ బాట లెల్ల;
రహిని ఫలియించునీదుప♦రాక్రమంబు,నాయనారామ శుభ మగుఁ ♦ బోయిరమ్ము.

ఉ. మాటికి మాటికిఁ శుభము ♦ మానక కూర్చుత మిన్ను, దేవతా
కోటులు, నీదుశాత్రవులు ♦ కూరిమి సోమగురుల్, కుబేరుఁడుఁ,
బాటిగ సూర్యుఁ; డగ్ని యును ♦ వాయువు భూమము మంత్రపాళి భూ
రాటవులందు నీరముల ♦ నాడఁగ నీకు శుభం బొసంగుతన్. ౭౪౦

తే. సర్వలోకవిభుండును ♦ సర్వసాక్షి, బ్రహ్మభూ త్రైకభర్తయు ♦ బ్రహ్మఋషులుఁ
దక్కు దేవతలును వనీ♦తలమునందుఁ, దిరుగునినుఁ బ్రోచుచుందురు ♦ దివ్యతేజ.

తరువోజ.

అనుచు వేల్పుల నెల్ల ♦ నాపుణ్యసాధ్వి ♦ యమలమాల్యంబుల ♦ నతులగంధముల
ననుపూపవినతుల ♦ నర్చించి మఱియు ♦ ననఘువిస్రునిచేత ♦ నగ్నుల వేల్చి
తనయునకును శుభ♦దం బగురీతి ♦ ధవళమాల్యముల ఘృ♦తంబుల సమిధ
లను దెల్లయావల ♦ లలనలమిన్న♦లలితంబుగాఁగఁ జ♦ల్పఁగ ఘటియించె. ౭౪౭

తే. ఒజ్జలు నిరామయముగ శాంత్యుక్తనరణి; శాంతికై వేల్చి వెలుపలి♦స్థానములను
బలిని గల్పింప మధువధి♦పటలి నేత, నక్షతల స్వస్తివాచంబు ♦ లనిరి బుధులు.

తే. ఆద్విజేంద్రుల కెల్లర ♦ కర్హరీతిఁ, దృప్తి వెలయంగ దానంబు ♦ లిచ్చి రాము
మాతసత్కీర్తిపూతప్రే♦మమున రాము,చంద్రుఁ గనుఁగొని దీవించు♦సారమతిని.

కౌసల్య శ్రీరామునకు మంగళాశాసన మొనర్చి రక్ష గట్టుట.

కం.ఏమంగళ మొదవెనొ నా,నామరపూజ్యునకు దశిళ♦తాత్మునకును సం
గ్రామమున వృత్రుఁ జంపఁగ, నామంగళ మొనరుఁగాక ♦ యన్నా! నీకున్.

కం.ఏమంగళము సుపర్ణున, కామాత ఘటించె వినత ♦ యమృతముఁ దేరం
బో మదిఁ బూనినవేళను, నామంగళ మొనరుఁగాక ♦ యన్నా! నీకున్. ౭౪౬

కం.ఏమంగళ మదితియు సు,త్రామునకు ఘటించె మును సు♦ధాలబ్ధి నరి
స్తోమము నిగ్రహింపఁగ, నామంగళ మమరుఁగాక ♦ యన్నా! నీకున్. ౭౪౭

కం.వామనుఁ డై మూఁడడుగుల,చే మహిఁ గొలువంగ వృద్ధిఁ ♦ జెందెడువేళఁ
శ్రీమధుహరి కేమంగళ, మామంగళ మమరుఁగాక ♦ యన్నా! నీకున్. ౭౪౮

కం.ఋతుజలధిద్వీపంబులు, శ్రుతులును లోకములు దిశలు ♦ శుభమంగళముల్
సతతము నిను సన్మంగళ, యుతుఁగాఁ గావించుఁగాత ♦ మొప్పుగఁ బుత్రా. ౨౪౯

సీ. అని తనూజునకు శే♦షాక్షతల్ శిరమునఁ, గదియించి మిగిలిన♦గంధ మలఁది
దృష్టఫలంబు లై ♦ యెసఁగుమూలికల వి,శల్యకరణిని ర♦క్షగను గట్టి
జపియించి మంత్రముల్ ♦ సాధ్వి దుఃఖిత యయ్యుఁ, బరితుష్టవోలె వె♦ల్పలికిఁదోఁప
శిరము మూర్కొని ప్రేమ♦పరతఁ గౌఁగిటఁ గ్రుచ్చి,గద్గదవాణి వా♦జ్మాత్రఁ బలుకుఁ

తే. బోయిరా పుత్ర! సిద్ధార్థ ♦ పూతుఁ డవుగ
సౌఖ్యముగ నీవు కార్యముల్ ♦ చక్కఁ జేసి
మరలి యీయయోధ్యను రాజ♦మార్గవర్తి
వైననినుఁ గాంతుఁ గాక నా♦యనుఁగుఁగుట్టి. ౨౫౦

కం.నష్టంబులుగా దుఃఖము, లిష్టాప్తికి నలర మోద మ♦హీనముగ వనీ
కష్ట మటి వచ్చునిన్ను, నిశ్చనుతా! యుదయదిందు♦నింబలెఁ గాంతున్. ౨౫౧

మ. వనవాసంబుఁ దరించి, యీయవనిప♦వ్యాహారముం దీర్చి, వ
చ్చి నమద్వేషణ! భద్రపీఠమున నా♦సీనుండ వై యుండ నిఁ
గనుదుం గాత; వధూయుతుండవయి నా♦కాంక్షించునర్థంబులుఁ
ఘనసంవర్ధిత మాచరింపు చిరముం ♦ గల్యాణయుక్తుండ వై. ౨౫౨

కం.నాయుర్ఛించెడిసురమును, లాయీశుఁడు భూతములు మ♦హోసురఫణులుఁ
నీయేగెడువనముల న,త్యాయతకృపఁ బ్రోచుచుండు ♦ రన్నా నిన్నున్. ౨౫౩

మ. అని యశ్రుప్రతిపూర్ణనేత్ర యయి తా ♦ నాశాసనంబుల్ సమా
పనముం జేసి యథావిధిఁ సుతునిసౌ♦భాగ్యార్థ మై ప్రేమముం
దనరఁ మంత్రితరక్షఁ గట్టి తనయుం ♦ దర్భఁ సమాశ్లేషణం
బున సాధ్వీమణి దేల్పఁ బ్రీతుఁ డయి రా♦ముం డుత్తమశ్రద్ధ మై ౨౫౪

కం.జననికి వలగొని పదముల, వినయంబున వ్రాలి వెండి ♦ వెండియు సీతా
వనజాక్షీనిలయమునకుఁ, జన నెంచె మహోయశుండు ♦ స్వశ్రీ వెలుఁగన్. ౨౫౫

శ్రీరాముఁడు సీతను జూడఁ బోవుట.

తే. తల్లి దీవింప వలగొని ♦ తరలి యచటఁ, దనదుకల్యాణగుణముల♦పెనుపుఁ జేసి
భృశసమాకృష్టచిత్తులై ♦ యెల్లజనులు, దన్ను వీక్షింపఁజనియె సీ♦తను గనంగ.

ఉ. అక్కడ భూమిపుత్రి యొకఁ ♦ డైన నెఱుంగమి నీయుదంతమున్,
మ్రొక్కుచు యౌవరాజ్యపద♦ము వహియించుత భర్త యంచుఁ, బె
న్నక్కువ దైవపూజల స♦మంజసరీతిని దాన తీర్చి, తో
కెక్కి కృతజ్ఞ గంధతతు ♦ లెల్లను గూరిచి భర్తృపూజ కై ౨౫౬

కం.నృపసీతివిదుషి యగునా,విపులాయతచారునేత్ర ♦ శ్వేతచ్ఛత్రా
దిపరివృతుం డగునాథుం, డెపు డెప్పుడు వచ్చు ననుచు ♦ నెదురుం జూడన్. ౨౫౮

ఉ. చారువిభూషితంబు ఘన♦సమ్మదహృష్టజనాకులంబు స్వా
గారముఁ జొచ్చి సిగ్గుపడి ♦ క్రన్న నవాఙ్ముఖుఁ డైననాథునా
కారముఁ జూచి మేను వణఁ♦కక సతి దిగ్గన లేవ, శోకదు
ర్వారత సైపలేక రఘు♦వర్యుఁడు దూపిలె బాహిరంబుగన్. ౨౫౯

చం. వెలవెలఁ బాఱు నెమ్మొగము ♦ స్వేదజలార్ద్రిత మైన దేహముఁ
బలితపుదుఃఖభారమును ♦ పద్మవిలోచన గాంచి శోకవి
హ్వల యయి ప్రాణనాథ! చెపు♦మా యిటు లీసమయంబునందు నీ
వెలమిఁ దొఱంగి యుండుటకు ♦ హేతు వదెయ్యది కల్గె నల్లభా? ౨౬౦

చం.అలగురుదేవతాకము శు♦భాకరపుణ్యము నేఁడ యంచు వి
ప్రులు వచియించి, రేమిటికిఁ ♦ బొల్పుజి తీగతి దుర్మనుండ వై?
లలితవిశాలముఁ శతశ♦లాకము పుష్కరఫేనతుల్య మౌ
వెలినునుగొడ్డునీడఁ బృథి♦వీవర! యేటికి రావు చెప్పుమా? ౨౬౧

సీ. చంద్రహంసప్రకా♦శంబు లౌచామరల్, విసర రేల ముఖార♦విందమునను?
వాగ్మలు వందులు ♦ పరమసమ్మదమునఁ, బొగడ నేటికి రారు ♦ పుణ్యశీల?
సూతమాగధు లేల ♦ శుభమంగళంబుల, నీవెంట రా రైరి ♦ నీరజాక్ష?
వేదపారగు లైన♦విప్రులు నభిషిక్త♦శిరమున నుంచరే ♦ పెరుఁగుఁ దేనె?

తే. మంత్రు లేటికి నీతోడ ♦ మలయ? రేల, పౌరజానపదుల్ వెంట ♦ రా? రదేల
స్వర్ణభూషితనిస్తుల♦జవనహయచ, తుష్క♦యుతపుష్యరథము ముం♦దుగను బోదు?

చం.అరుగ దదేల కృష్ణజల♦దాద్రినిభంబు సులక్షణంబు నె
కరిపతి నీదుముంగలను? గాంచనచిత్రము భద్రపీఠ మౌ
సురుచిరరూప! మున్నుచనఁ ♦ జొప్ప డదేల? యపూర్వవర్ణ మై
యరుసముఁ బాసె మోము చెపు♦మా యభిషేకము వేళ డాసియున్? ౨౬౩

శ్రీరాముఁడు సీతతోఁ దా నరణ్యమునకుఁ బోవువార్తఁ దెలుపుట.

కం.అని కరుణంబుగ విలపిం,చినసతిఁ గని రాముఁ డనియె ♦ సీతా! నన్నుఁ
వనములకుఁ బో మ్మటంచును, బనిచిరి చుమి తండ్రిగారు ♦ పద్మదళాక్షీ. ౨౬౪

కం.గొప్పకులంబునఁ బుట్టితి, వొప్పుగ ధర్మముల నేర్చి ♦ తోసతి! ధర్మం
బెప్పుడుఁ దప్పవు జానకి! చెప్పెద వినుఁ నిబ్బరముగఁ ♦ జెల్లిన తెఱఁగుల్. ౨౬౫

చం.జనకుఁడు సత్యవాదియును ♦ క్షౌతలనాథుఁడు నైనయాజి నా
జననికిఁ గైకకుఁ మునుపు ♦ సమ్మతి రెండువరంబు లిచ్చె; నా

వనితయు వాని నాత్మ నిడి ♦ వర్తిల నేఁ డభిషేకయత్నముల్
గని, యవి ధర్మమార్గమున ♦ త్త్రొవిభుఁ దీర్పఁగఁ గోరె జానకీ. ౭౬౬

శా.ఈరే డేఁడులు దండకాటవులలో ♦ నేఁ గ్రుమ్మరం బోవ, భూ
భారం బెల్ల వహింపఁగా భరతుఁ, డీ♦భంగి న్వీరంబుల్ గొనెఁ;
సారారణ్యవిహారకేళిఁ జలుపం ♦ జంద్రాస్య! నేఁ బోవుచుఁ
జేరఁ వచ్చితి నిన్నుఁ జూచుటకు నై ♦ సీతా! సతీరత్నమా! ౭౬౭

శ్రీరాముఁడు సీతకు నీతులు చెప్పుట.

చం.భరతుని మ్రోల న న్నొగడి ♦ పల్కకు మెన్నఁడు, వృద్ధియుక్తు లౌ
పురుషులు సైతురే యితర♦పూరుషసంస్తవ, మట్లుగావునఁ
భరతుఁడు నీకు మ్రొక్క నిట ♦ వచ్చిన వేళల వానితోడ నో
తరుణి! ప్రశంస సేయమి హి♦తం బగు మద్గుణజాతవర్ణనల్. ౭౬౮

ఉ. లోకము పాడి నీవు పది♦లోఁ బదునొక్కటిగాఁగ నుండు, మ
స్తోకతరానుకూలతన ♦ త్రోయుట మే లగు నీకుఁ గాలముఁ;
గైకతనూజ నింక మన ♦ త్త్రొపతి పూన్చుట యీవరాజ్యముఁ
నీకుఁ బ్రసాద్యుఁ డాతఁ డవ♦నీపతియే కద చక్కఁ జూడుమా. ౭౬౯

కం.జనకుని ప్రతిజ్ఞ దీర్పఁగఁ, జనియెదఁ గానలకు నిపుడ ♦ స్థైర్యముఁ గొనుమీ;
వనముల నే నుండఁగ నిటఁ, జను నీకు వ్రతోపవాస♦సంగతి యసఘూ. ౭౭౦

ఉ. ప్రొద్దున లేచి వేల్పులకు ♦ మ్రొక్కి, యథావిధిఁ బూజఁ దీర్చి, యో
ముద్దియ! నాదుతండ్రికిని ♦ మ్రొక్కుము, ధర్మ మొకండ యూఁతగాఁ
బద్దయు నృద్ధదుఃఖభర♦తప్తయు నైనమదీయమాత నీ
వొద్దిక భక్తిమైఁ గొలుచు♦చుండుము, పూజలఁ దన్పుచుండుమీ. ౭౭౧

ఉ. ఖ్యాతచరిత్ర! తక్కుగల♦యంబలు నీకును వంచ్య లెప్పుడుఁ
మాతలు నాకు నందఱు స♦మానులు ప్రీతిని సోహృదంబునఁ
భ్రాతలరీతిఁ బుత్రకుల♦భంగిని మిక్కిలి చూడు క్రొవ్వియా
జాతుని లక్ష్మణానుజుని ♦ సమ్మతి వారలు నాదుప్రాణముల్. ౭౭౨

కం.కులమునకు దేశమునకుఁ, బల నొప్పఁగ రాజు ప్రభువు ♦ భరతుఁడు కానఁ
జలజాక్షీ! యెప్పు డేనియు, వల దప్రియముల్ ఘటింప ♦ వానికిఁ గినుకన్. ౭౭౩

కం.భూపతు లారాధితు లై, భూపుత్రీ! శీలయత్న♦ముల లోకులచేఁ
బ్రాపింతురు సమ్మదమురి, గోపింతురు తద్విరుద్ధ♦గుణములఁ గనినన్. ౭౭౪

కం.కడుపునఁ బుట్టినబిడ్డలు, దుడుకున సహితంబు సేయఁ ♦ దొడఁగిర యేనిఁ
విడితురు భూపతు; లన్యుల, గడియింతురు కార్యసాధ♦కతఁ గ్రాలినచోన్. ౭౭౫

ఉ. కావున నింక యుండుము సుఖంబుగ, రాజసుతానుకూలన
ద్భావమునన్ స్వభర్తృచరితంబును సత్యపరాయణత్వముల్
ద్రోనకు, నొవ్వఁ జేయకుము ♦ తోయ్యలి! యెవ్వరిచిత్తమైన, సం
భావన సేయు నాపలుకుఁ ♦ బావని! నేఁ జనువాఁడఁ గానకున్. ౨౨౬

సీత శ్రీరామునితో నరణ్యమునకుఁ దాను వచ్చెద నని చెప్పుట.

కం. అణుమధ్య ప్రియోర్వర్తయు సద్గుణవతి ప్రియవాదిని సతి ♦ గురువిప్రియభా
షణములు దనుఁ బలి పలికినఁ, బ్రణయామర్షమున సీత ♦ పలికెఁ విభునిన్. ౨౨౭

కం. ఏ మిది యిటు పల్కెద వో, రామా! యీపేదపలుకు ♦ రాజకుమారా!
నీమాటలు విని నంతన, నామాత్రకు నాఁపరాని♦న వ్యధయించెన్. ౨౨౮

చం. తన తన పుణ్యపాపములు ♦ తాను భుజించుచు నాత్మభాగ్య మూ
పనులు ఘటించు చుండెడిని ♦ భ్రాతయుఁ దల్లియుఁ దండ్రి కోడలున్
దనయుఁడు; భర్తృభాగ్యమును ♦ దప్పక భార్య యొకర్త పొందుఁ; గా
వున నినుఁ గాన కేగు మనఁ ♦ బో మ్మనినట్టులె నన్ను వెంబడిన్. ౨౨౯

కం. జనకుండు కాఁడు, కానిన జనని, యాత్మ సుతుఁడు కాఁడు ♦ సకియలు గా రిం
దును నందు నెల్లకాలము, ఘనవేణికి భర్త యొకఁడె ♦ గతి ప్రాణేశా. ౨౩౦

ఉ. కానల కేగె దేనియును ♦ గాంతుఁడ! నీకును మున్నువోవు చేఁ
గాననమార్గసీమఁ గుశకంటకముల్ దొలఁగించి మార్గనం
బూనఁగఁ జేయు చుండెదను, ♦ నొడ్డులు ద్రాననఁగఁ దక్కనీమ్ము
మానినరీతి నాపయిని ♦ మానుము రోసము నీసుఁ బ్రీతి మై ౨౩౧

ఉ. మానధినాథ్య! వీరవర! ♦ మానుము బాలిక నొంటిదాని నే
గానకుఁ దోడుకొం చరుగఁ♦గా నెటు లా ననుసందియంబు, న
న్మానక తోడుకొం చరుగు♦మా, నినుఁ బాసియు జీవయుక్త నై
యె నిట నుండునంతయిఘ ♦ మేమియు నొనర్పను గాదె వల్లభా. ౨౩౨

చం. అతులితసౌధవీథులను ♦ హాయిగఁ గ్రుస్మరుకంటె, దేవతా
తతులవిమానసీమల స♦దా విహరించుటకంటె, వ్యోమపు
ద్ధతులఁ జరించుకంటెను, వె♦తల్ పడు చున్నను నేయవస్థలఁ
బలికిని భర్తృపాదపరి♦చర్యయు యజ్ఞము మార్యసత్తమా. ౨౩౩

ఉ. అంబయుఁ దండ్రిమున్న వివి♦ధాశ్రయముల్ పతిఁ గొల్చుభంగి స
ర్వంబును నేర్పి, రియ్యెడ న♦వంబుగ నేర్చెదనట్టి లేదు, నే
నింబుగ వచ్చుదాన, హృద♦యేశ్వర! మాననవర్జితంబు దు
ర్గంబు హృదాకుభల్లుకిత♦రక్షువికీర్ణము నైన కాననకున్. ౨౩౪

కం.పుట్టినయింటనుబలె నే, నట్టడవుల హాయి నుందు ♦ నాధా; చింతిల్
దొట్టవు మది ముల్లోకము, లెట్టైనఁ; బతివ్రతంబ ♦ యెంచుచు నుందున్. ౨౮౩

ఉ. ఘుష్మనిపుణ్యుఁ దేనియల♦కమ్మనితావులు గ్రమ్ము నాయర
ణ్యమ్ముల దీమ మొప్ప నన♦యమ్మును దాలిచి బ్రహ్మచర్యము
న్నమ్మతి నీపదాబ్జభజ♦న మ్మొనరించుచు నిన్నుఁ గూడి నే
సమ్మదకేళిఁ దేలెదను ♦ శౌర్యధనా! యిది సమ్మతింపవే. ౨౮౪

కం.ఏమనుజుల నైన వనీ,భూముల రక్షింపఁ గలవు ♦ పౌరపడ కింకన్
నామాటఁ జెప్ప నేటికి, నోమానద! పూర్ణకరుణ ♦ యుంపుము నాపై. ౨౮౫

ఉ. సందియ మింత లేదు, నృప♦చంద్రమ! వచ్చెద నీదు వెంట, నా
డెందమునిశ్చయం, బిది క♦డింది సుమీ మరలింప నీకు, నీ
కెందును గష్ట మీయను, బ♦తీ! ఫలమూలము లారగించి లోఁ
గుంపక నిన్నుఁ గూడి మదిఁ ♦ గూర్చెద మోదము, నన్ను నమ్ముమీ. ౨౮౬

ఉ. కోరెదఁ బ్రాణనాథ! నినుఁ ♦ గూడి చరింప వనీభుసీధురీ
తీరగుహాకుటీరముల ♦ ధీరజనాగ్రణి! జల్లు లాడఁగాఁ
గోరెద హంససారసని♦కూజిత రాజిత పద్మినీద్ధకా
సారములన్ మనోజ్ఞరుచి♦సారములన్ మనసార నేఱులన్. ౨౮౭

చం.అలరుచు నీదుసంగతి శ♦తాయుతవర్షము లైనఁ గానలో
నలజడి లేక యుండెదను ♦ నాకము యైనను నాకు మోదమున్
గొలుపదు నిశ్చయంబు నినుఁ ♦ గూడఁగఁ గల్గక యున్నఁ, గావునన్
బలిముఖసింహవారణవి♦భాసము కానకు వెంట వచ్చెదన్. ౨౮౮

చం జనకగృహంబుచందమున ♦ సౌఖ్యముగా నివసింతు, నీకు నా
య్యనఁ బరిచర్య సేయుదు, న♦నన్యమనస్క, దృఢానురక్తచి
త్తను, ననుఁ వీడితేని మెయి ♦ దాల్పఁ నిజంబుగఁ, దోడుకొంచుఁ బో
మ్మనఘ! ఘటింపు కోర్కి నినుఁ♦నంతటివానికి నిద్దిభారమే? ౨౮౯

శ్రీరాముఁడు సీత కరణ్యమందలి కష్టంబులఁ జెప్పుట.

కం.అనుచు వచించినసీతను, గని ధర్మరతుండు మదిని ♦ గ్రక్కొనఁ డయ్యెన్
వనితను గొనిచన; మటియును, వనజాక్షికి నిట్టు లనియె ♦ వనదుఃఖములన్. ౨౯౦

కం.వనవాసక్లేశంబుల, ఘనుఁ డాలోచించి బాష్ప♦కలితేక్షణఁ దాఁ
జనవున నాశ్వాసించుమ, వనవాసోద్యమము మాన ♦ వనితకు ననియెన్. ౨౯౧

ఉ. పుట్టితి గొప్పవంశమునఁ ♦ బూని చరించెదు ధర్మనిష్ఠ, లోఁ
దట్టిన దెల్లఁ ద్రోవగ యథా♦ధానుఖనృత్తిఁ జరింపఁబోకుమీ,

పట్టుగ నింద యుండుము; శుభం బగు ధర్మము నాచరింపు, మే
నెట్టు వచింతు నప్పగిది ♦ నీ వొనరించుట కార్య మూఁ జుమీ. ౭౯౪

కం.అడవులకుఁ జనఁగఁ గోరికి, విడువుము; బవాఁడుఃఖకరము ♦ విపినం; బే నీ
యెడఁ బ్రేమకలిమిఁ జెప్పెదఁ, బడఁతీ! సుఖ మన నెఱుంగ ♦ వనవాసమునన్.

కం.వినుమబలా! కాంతారము, ఘనతరదుఃఖముల కునికి ♦ గావునఁ జుమ్మీ
వన మని చెప్పం బడియెడి, వనమున సౌఖ్యంబు గలదె ♦ వనరుహానయనా! ౭౯౬

కం.మానితచరిత్ర! శైలగు,హానివనద్యూరిశేరభ♦హారిరవము ఝరీ
ధ్వానము కర్ణకఠోరము, కాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౭౯౭

కం.మానవవర్జితతలకే,ళీనిశ్చలనిరతమదమ♦లీమసమృగసం
తానము పయిఁ బఱి తెంచును, గాన నరణ్యంబు దుఃఖకరము లతాంగీ! ౭౯౮

కం.మానిని! పంక యుతంబు మ,హానక్రవిభీషణము మ♦దానేకపసం
స్థానము సరిద్వితానము, కాన నరణ్యంబు దుఃఖకరము లతాంగీ! ౭౯౯

కం.ఓనవలా! కంటకశా,ఖానిచితము తామ్రచూడ♦ఖరరణితము ని
ష్పానీయము దుర్గము వని, కాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౮౦౦

కం.తానుగఁ బడునాకులగుమి,పైనగచాల్లొన్నె పగలు ♦ పడి నరుఁడు నిశే
మేను పడ్డవైవ వలయును, గాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౮౦౧

కం.తానుగ రాలినఫలసం,తానమ్మును రాత్రులఁ దినమ్ముల నియతిఁ
దాను దిని ముదముఁ గొనఁ దగుఁ, గాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ!

చం.జడలు ధరింపఁగావలయు ♦ జానకి! నారలచీర లెప్పుడుఁ
విడునక కట్టఁగా వలయు ♦ వెండియు నోపినయంత పస్తులం
దడజడి పొందఁగా వలయు ♦ నాగత మానతిథివ్రజంబు నె
ప్పుడుఁ బరిచర్యఁ దన్ప, విధి♦పూర్వకదైనతపూజ, లొ ప్పగున్. ౮౦౩

కం.మానవతి! మూఁడుప్రొద్దుల, దైనందినమును మునుంగఁ ♦ దగు; నేమములఁ
బూనఁగ వలయును గావునఁ, గాననవాసంబు దుఃఖ♦కరము లతాంగీ! ౮౦౪

కం.మానితవిధియుక్తంబుగఁ, దానుగఁ బూవుల గడించి ♦ తగ వేదిని శ్ర
ద్ధానతి బలి కిడ వలయుం, గాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౮౦౫

కం.ఏనాఁటికి నేమాత్రం, బోనలినాక్షీ! లభించు ♦ నుదరము నింపఁ
దా నంత తృప్తి గొనఁ దగుఁ, గాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౮౦౬

కం.మాననియాఁకలి హోరని,మాననిగాలియును నిరులు ♦ మా వెఱపు సదా
మానక యుండెడిఁ గానల, గాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౮౦౭

కం.నానాచూపంబులు గల,నానాగిరిఫణులు ఫూని♦నాదముల నర
ణ్యానుల నిచ్చగఁ దిరుగును, గాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౪౦౪
కం.చాన! నదీవక్రంబు ల,హీనఘనీనిలయసృణులు ♦ నెపు డడ్డం బై
కానఁబడు మార్గములలోఁ, గాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౪౦౫
కం.జానకి! యీఁగలు దోమలు, గానఁగ భయ మిచ్చుసృశ్చి♦కంబులు పురుపుల్
మే నెల్ల ముసిరి కఱచును, గాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౪౦౬
కం.ఓ నెలఁత! ముంగ్లచెట్టు ల,నూనం బగు దర్భ తెల్లు ♦ నొగి వ్రేలెడి శా
ఖానికరము లొన లాడెడిఁ, గాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౪౦౭
కం.కాననవాసుల కెండును, నానాతను కష్టములు స♦నంతన్యధలుఁ
మానసభీతియుఁ బాయవు, గాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౪౦౮
కం.మానసము క్రోధలోభ,స్థానము జలుపంగ రాదు ♦ తప మురు వగు, నె
ద్దానికి భయపడఁ జెల్లదు; కాన నరణ్యంబు దుఃఖ♦కరము లతాంగీ! ౪౦౯
ఆ. వలవ దడుగు మబల ♦ వనవాసగమనంబు, పడఁగఁ జాల వచటి♦యిడుమ లెల్ల;
నింతవట్టు చూడ ♦ నెన్ని మోదోషముల్, గాన వచ్చెఁ గాదె ♦ కాన నినిన.

సీత రామునితోఁ దా నడవికి వచ్చుటకుఁ గారణములు చెప్పుట.

ఉ. రాముఁడు దన్నుఁ దోడ్కొని యరణ్యతలంబున కేగ నిష్టముఁ
లేమి నెఱింగి శోకమున ♦ లేను ప్రసక్తతాత్రుధార గ్రైవ
యోమహనీయ లేజ! భన♦దుగ్రవనాంతరవాసదుఃఖము
ల్నామదిఁ దోఁచె నమ్ముము గు♦ణమ్ములె నీ దగుప్రీతిఁ బెంపునన్. ౪౧౫
కం.మృగశరభసింహవారణ,ఖగసృమరము లెప్ప డేని ♦ కాననిహపుఁ
దగ నినుఁ గని మాఁ గ మై, బెగడునఁ బరువెత్తు; వెఱచ♦వే భయ మైనన్.
కం.గురుజనులయాజ్ఞ చొప్పునఁ, గరుణాశ్రీక! వచ్చు టొండెఁ ♦ గానకు నీతోఁ
బొరి నెడఁబాసిన నిష్పుఁ, మరణించుట యొండె నొండు♦మార్గము గలదే.౪౧౭
కం.నీకడ నే నుండఁగ ను,శ్లోకా! కన్నెత్తి తేఱి♦చూడం గలఁ డా
నాకేశుఁడైన నాదెస? నాకింతయుఁ దెలియదాయె♦నా జితవైరీ! ౪౧౮
కం.పతియెడఁ బాసినసాధ్వీయు, క్రీలి బ్రదుకం జాల దనుచుఁ ♦ జెప్పరె మీరే
మతి నాకుఁ బూర్వ? మిపుడా,హితగతికిని నన్యథాత్వ♦ మేగతిఁ గలిగెన్?౪౧౯
ఉ. ఇంతియకాక నే జనకు♦నింట వసించినయప్డు ప్రాజ్ఞ సి
ద్ధాంతులు చెప్ప వింటి, గమ♦నాంతరవాసము గల్గు నా కటం
చంతటిలక్షణజ్ఞులును ♦ నాడిరి మున్న భవిష్యదర్థ, మ
ట్లంతయుఁ దప్ప నెట్లు? వృథ♦లా మహనీయులయూహవాక్యముల్? ౪౨౦

కం.సాముద్రికశాస్త్రజ్ఞులు, రామా! నే వనులఁ గ్రుమ్మఁరం జనుదు నవం
గా మది నివ్వెఱలూఱుదు, నామెయి నే నెన్నఁడొక్కొ ♦ యరుగుదు ననుచున్.

శా.వారల్ చెప్పినయట్ల కల్గె గహనా♦వాసంబు, నే బ్రాహ్మణా
జ్ఞారీతిం జరియించు టర్హమై కదా ♦ సత్యంబుగా వారివ్యా
హారం బూనియ యెంట వచ్చెదను, లే ♦ దన్యంబు, కాలం బిదే;
ధీరా! యూదుము గాక విప్రులు యథా,ర్థీభూతసద్భాషణుల్. ౮౨౨

కం.అకృతాత్ములైనవారికి, వికటంబులు గాక బహుళ♦విపినశ్రమముల్
వికటంబులె మనబోంట్లకు, సుకరంబులు గాక నిజము ♦ చూడుము వీరా! ౮౨౩

ఉ. పిన్నటనాఁట నే జనని♦వీట వసింపఁగఁ గన్య నౌచు ముఁ
సన్నుతశీల యైనయొక♦సంయమినీమణి భావిఁ[1] బల్కె నీ
చిన్నది భర్తతోడఁ దమి♦నేయు నరణ్యనివాసలీలకుఁ
బన్నుగఁ దోడికొం చరుగు ♦ భర్తయు నం చని యోహ్యదీశ్వరా! ౮౨౪

కం.ఇచ్చటనే యుత్సుక నై, సచ్చరితా! నిన్ను నెన్ని ♦ సారులొ యెట్లె
ట్లిచ్చమెయి వేఁడ లేదే, మచ్చిక నీతోడ వనుల ♦ మలయఁగ నాథా! ౮౨౫

కం.ఓడక యడవులకును నీ,తోడన చనుదెంచి శౌర్య♦ధుర్యా! నీకుఁ
వీడక సేవలు సేయఁగ, వేడుక పడియెడి మనంబు ♦ వినవే మనవిన్. ౮౨౬

కం.శుద్ధచరిత్రా! కరుణా,బద్ధుని నిను భర్తఁ గొలిచి ♦ పావని నగుదుఁ
సిద్ధము వేయేటికి నా,బుద్ధిని నైనంబు నాదు♦పురుషుఁడ చుమ్మీ. ౮౨౭

కం.ఈలోకము మా తేటికి, నాలోకమునందు నైన ♦ ననఘోత్తక! నీ
తో లీలాగతి నుండుట,యే లాభము నెల్లశుభ మిఁ ♦ కేలా మాటల్. ౮౨౮

కం.సతి జనకునిచే ధారా,యుతముగ నెన్నఁడిని దత్త ♦ యోగ్యచరిత యా
సతి కాపతి పరమున నగు; శ్రుతు లిట్లని మొఱలు వెట్టు ♦ సుమతీ వినవే. ౮౨౯

శా.ఈలా గుండఁ బ్రమాణపద్ధతులు నీ♦యిల్లాలి, సద్వృత్త, స
చ్ఛీలాత్మం, బతిదేవతన్, వినయసు♦శ్రీయుక్త, నీభక్తఁ, జిం
తాలోలన్, వరసౌఖ్యదుఃఖములఁ దు♦ల్యన్, నాదుప్రాణేశ! నీ
వేలా తోడ్కొనిపోవ నొల్లవు? హితం♦బే యిద్ది నీబోఁటికిన్? ౮౩౦

తే. రామ! నన్నిందు దుఃఖవా♦రాశిఁ ద్రోచి, కాననకు నీవ పోవంగఁ ♦ గడఁగ దేని
యగ్నిచేనైన విషముల ♦ నైన నీళ్లనైన మేను త్యజింతు స♦త్యంబు సుమ్ము. ౮౩౧

కం.ఇంతియుఁ దాఁ జెప్పినఁ దన, కాంతారనివాస మతిఁడు ♦ కాదన నీతా
కాంత కనునీటఁ దోఁగిన, సంతాపముఁ బొంది రామ♦చంద్రుఁడు కూర్మిన్. ౮౩౨

---

[1]భావి = జరుగఁబోవునది.

సీత శ్రీరాము నిష్ఠురంబు లాడుట.

ఉ. డూఱుడఁ దన్నుఁ బల్కుపుఁ♦బోత్తముఁ గన్గొని వెండి సీత దాఁ
గాఱుడవిం జరించుమతి ♦ గల్గుట యిట్లను నిందు నెయ్యపుం
గోఱడముల్ మనంబు వెఱఁ ♦ గొట్టుకొనం బరికంపమాన యై
మీఱినకింకఁ జేఁ బతి న♦మేయపరాక్రము నట్టి చూచుచున్. ౮33

తే. నాదుజనకుండు మిథిలాధి♦నాథుఁ డిప్పు
డిది వినంగ నైదేహుఁ డే♦మెంచు నిన్ను
రామ! జామాత పురుషపి♦ఙ్గ్రహముఁ గొన్న
స్త్రీ యటంచును దలఁపఁడే ♦ చిత్తమునను. ౮3౪

తే. అధిప! ఖరకరుఁ డగునర్క♦నందుఁబోలెఁ, బరమతేజంబు శ్రీరామ♦భద్రునందు
లేద యని పల్క జ్ఞానంబు♦లేని లోక,మసృత మది యెట్లుసైరింతు ♦ నక్కటకట.

ఉ. ఏమిటికై విషాదము న♦హింసించితి వీగతిఁ? భీతికారణం
బేమి ఘటిల్లె నీకు? ననుఁ ♦ నేటి కగస్యపరాయణఁ సతిఁ
బ్రేమ దొఱంగి పాయ మదిఁ ♦ బుట్టితి వొక్కని నిన్నుఁ దక్క నే
నామనమందు నేనియుఁ గ♦నం గులపాంసనివోలె నన్యునిన్.

కం.నీవశవర్తిని యగుచు, నొ్నెవరునుతశీల! మది స♦మూహింపుము ముఁ
దావిర్చి సత్యవంతున, కేవిధ మావిధి మటంచుఁ ♦ బృథ్వీశ్వరునుతా! ౮32

కం.నీయిల్లాలను గొనురుం,గ్రాయపునుంబరిని సతిని ♦ నుతి నధ్యుషితఁ
జాయాజీవునిపోలికి, మాయురె యన్యుల కొసంగ ♦ మదిఁ దలఁ చెదవే? ౮3౮

కం ఏరికి హితముం జలుపఁగ, వారించెదు నన్ను నట్టి♦వారికి నీవే
కూరిమి నశ్యుఁడ వగుచుఁ, ధరిత! చరియింపుమీ వి♦ధేయుఁడ వగుచున్. ౮3౯

మ. నను వెంటం గొనిపోక పోఁ దగదు శాం♦తాశాలికిఁ నీవు, కా
నన మైనం, నప మైన, స్వర్గి మయినఁ ♦ నా కెల్ల నీతోడిదే
యనఘా! లోకము, బాట నే నలయఁ జు♦మ్మా, నిన్ను వెన్నంటి వ
చ్చుదు, నుద్యానవిహారమందునలెఁ గూ♦ర్చుం బ్రీతి సత్యంతమున్. ౮౪0

కం.నీ వెంట నేను జనుచో, వావిరి కుశకాశములును ♦ బల్లెరుగాయల్
భావింతు జింకచర్మము, పైపఁడి దూలికలపోల్కిఁ ♦ గిష్టం బేదీ? ౮౪౧

కం క్రందుగఁ గాంతారంబుల,యందలినుడిగాలి ఘూళి ♦ యలమిన యేనిఁ
డెందంబున వల్లభ! నను,గంపంపుంబొల్లభంగి ♦ గ్రహియింతుఁ జుమీ. ౮౪౨

కం. లేబచ్చికవట్టుల నీ,తోఁ బవళింపంగ సుఖము ♦ దొరకొన నేలా
లోఁబుట్టుఁ గంబళంబుల,నైఁ బండఁగ నాశ? యెక్కు♦వలె తత్సుఖముల్? ౨౪3

కం. ఆకులలో యలములలో పండుటాకులు నాకులు గొంచెంబుగొప్పొ♦సయముగ నీవే
చేకూర్చి చేతులారఁగఁ, బ్రాకటముగ నిడిన నన్నపూ♦పానము సమమౌ. ౨౪౪

చం. తలఁపను దల్లినిం, దలఁపఁ ♦ దండ్రి, స్మరింపను దోడఁబుట్టులఁ,
దలఁపను నిల్లు వాకిలి, యఁ♦గామతి నీ వయి నాదిచేతిలో
పలఁ దమి నుంచు కాయలకొ ♦ వండ్లనొ మెక్కెద, నొక్కకష్టమే
గలుగఁగ నీను నీకు, నొక♦కాతియ గల్గదు నమ్ము రాఘవా. ౨౪౫

కం. నీతోడ నున్న స్వర్గము, నీతోడు రహింప కున్న ♦ నిరయం బదియే;
నాతలఁ పిది మది నెఱుఁగుము, యే తెంచెద మాన్పకుండుమీ ప్రాణేశా! ౨౪౬

కం. తగు నని తోడ్కొని పోవక, వగఁ గుందఁగ నన్ను నిచటఁ ♦ బాసెద వేనిన్
దెగి విషముఁ గ్రోలుదానను, బగతురచేఁ జిక్కి కష్ట♦పడ నోపుదునే? ౨౪౭

ఉ. ఒంటిమి నన్ను వీడి చన ♦ నోర్చెద వేని వియోగబాధ నీ
వెంటనె వచ్చుఁ బ్రాణములు ♦ విన్మ పరోక్షపుఁజాన్వకంటెను
కంటికిముంద నీచరణ♦కంజములుం బడి చచ్చు టుత్తమం
బొంటరమింటరంబు లనుఁ♦నొన్వనివారలఁ గొల్చు చుందునే? ౨౪౮

చం. పదియును మూఁడు నొంటి నట ♦ న్నను నొక్కట దుఃఖవార్ధిలో
గొదకొని యుండ నేర్తునె? యఁ♦గుంతితిరీతిని నొక్క మూర్ఖమే
మది ధృతి నిల్పఁ జాలఁ గను♦మాటయిఁ దీ వినుమా నాథ! నీ పటం
చదవద రాముఁ గట్టుకొని ♦ హా యనుచుం బలవించె నార్తయై. ౨౪౯

తే. అరణియదరులు విసుచు న ♦ ట్లాయమ్మగాఁడి, కార్చె దీర నిరుద్ధాశ్రు♦కణము లవుడు
విసపుఁగోలలు నాటిన ♦ విహ్వలించు,కగిణిపోలికఁ బలవచో♦ఘాతిములను. ౨౫౦

కం. తమ్ములనీరమువలెఁ గం,దమ్ములలోఁ నుండి జాఱెఁ ♦ దద్దయుఁ గన్నీ
రమ్ముద్దియకును సంతా,పమ్ముభరమ్ముసను గాంతి ♦ స్ఫటికాభం బై. ౨౫౧

తే. అమ్మహాభాగపూర్ణ చం♦ద్రాభ మైన,వదననీరజ మెంతయు ♦ వాడు వాఁటె
విమువక స్రవించుకన్నీటి♦వేడుములకు, నీటఁ బాపిన నెత్తమ్మి♦సాటి యగుచు.

శ్రీరాముఁడు సీత వనంబునకు వచ్చుట కంగీకరించుట.

చం. పరవళ యైనయట్లు వెత♦పాటున నేఁచుచు నున్న జానకిఁ
గర మనురక్తిఁ గ్రుచ్చి తన♦కోఁగిట నూఱిడఁ బల్కి, సమ్మిళల్
పరఁగఁగఁ జెప్పి, యిట్టు లను ♦ భామిని నీకు వ్యథాకరంబు నై
జరగెడిస్వర్గ మైన నది ♦ పన్నుత మెట్లగు నాకు నిశ్చయన్? ౨౫3

ఉ. ఇంచుకయైన నాకు భయ ♦ మెందును లేదు స్వయంభునట్లు, లో
చంచలనేత్ర! నీయభిమ♦చంద మెఱుంగమిఁ జేసి, కావఁగా
నంచితశక్తి గల్గియు వ♦నాంతరవీథుల నిన్ను, నేను దో
డ్కొంచుఁ జనంగ నడ్డములు ♦ లొన్ని వచించితి మైథిలీ మాత్మలోన్. ౨౫౪

కం. నాతో నరణ్యవాసముఁ, బ్రీతిం జేయుటకె నిన్ను ♦ విధి సృష్టించెఁ
బాతునె[1] నిను నాత్మజ్ఞుఁడు, ఖ్యాతివలెఁ నీకు నేల ♦ కళవళపడఁగన్. ౨౫౫

మ. కరినాసోరు! మహత్త్వ లీకరణి ము ♦ న్గావించి యున్నారు, దాఁ
దరుణిం దోడ్కొని కాన కేగుటయు స♦ద్ధర్మంబ, తద్ధర్మ మా
పరణి న్నేను జరించువాఁడ, జలజా♦స్యా! రమ్ము నా వెంట భా
స్కరుని న్వెన్కొనునాసువర్చలగతిఁ ♦ సంతోష మేపారఁగన్. ౨౫౬

శ్రీరాముఁడు సీతతో వనునకుఁ బితృపూజ యవశ్యకర్తవ్య మని చెప్పుట.

ఉ. పో నన రాదు నాకుఁ బువుఁ♦బోణి వనాంతరసీమ, కిప్పు డా
మానిని కార్యచేసినప్ర♦మాణము లీడ్చెడి నన్నుఁ గానకుఁ
జానకి! తల్లిదండ్రులవ♦చ స్థినతి నిల్చి చరించు కెంతయుఁ
మానఁగ రానిధర్మ, మది ♦ మాని మనంగ సహింతు నేగతిన్. ౨౫౭

కం. స్వాధీనదేవతల బిం, బాధర! తనతల్లిఁ దండ్రి ♦ నాచార్యవరుఁ
దా ధిక్కరించి నరుఁ డ, స్వాధీనపుఁడైన మెట్లు♦చనుఁ బూజింపన్? ౨౫౮

కం. ఆమువ్వురఁ గొలిచిన నరుఁ, డామూఁడుజగంబు లైన ♦ నగు సాధింపఁ
వామాక్షీ! తత్సమానం, బౌమహితపవిత్ర మెండు ♦ నలవడ దనినిన్. ౨౫౯

కం. దానము మానము సత్యా మ,నూననుదక్షిణము జేన్న ♦ మోజాసకి! యే
మానవున కైనఁ బితృసే,వానియతిథిఫలం బొసంగ ♦ వశమె పరమునఁ? ౨౬౦

కం. నురలోకమె ధాన్యమె ని,శ్చరసుఖమో ధనమె సుతులో ♦ భాగ్యమె చదువో
గురుశుశ్రూషాబలమునఁ, దరుణీ! దుస్సాధ మగుప♦దార్థము గలదే. ౨౬౧

కం. మాతాపితృ నుపరాయణు, లై తనరుమహానుభావు ♦ లశ్రమమున గో
పైతామహానురగంధ,ర్వాతతలోకములు గన స♦మస్థులు చెలియా! ౨౬౨

కం. నాతండ్రి సత్యసంధుం, పితమనస్కుండు చెప్పె ♦ నెది యని నలుపఁ
జేతమునఁ దలఁచినాఁడ; స,నాతనధర్మైక పథము ♦ నవలా! యిదియే. ౨౬౩

కం. సీమత మెఱుంగఁ జాలమి, నామెయి నల దంటి; సిశ్చ♦యంబుగను వనీ
భూమి కరుదెంతు నంటివి, శ్యామా! ని న్నెట్లు విడిచి ♦ చన శక్తుండన. ౨౬౪

[1] పాతునె = పాపమునె.

కం.అనవద్యగాత్ర! నిన్నున్, వనవాసము చేయుకొఱకె ♦ బ్రహ్మ సృజించెన్
వనజాక్షీ! దీనికినై, వనరెన వేమిటికి రమ్ము ♦ పయనింపు మికన్. 324

ఉ. లెమ్ము మనంబుసందుఁ బని ♦ లే దిఁక సందియ మూన నీకు లే
శ మ్మురుదెమ్ము ధర్మసహ♦చారిణి నై వెనువెంట, నీదువం
శమ్మునకుఁ మదన్వయయ♦శంబునకుం గడుయోగ్య మైనశీ
లమ్మును నిశ్చయించితివి ♦ శ్లాఘ్యమ కా కిది యేమి దోసమే? 325

→ శ్రీరాముఁడు సీతను దానము సేయ నియోగించుట. ←

శా.ఆరంభింపు మరణ్యయాత్రకును యో♦గ్యంబైన కార్యంబులన్,
దూరీభూతపరస్పరంబు నమృతాం♦భోలోకమున్ నే మదిం
గోరన్, విప్రులకున్ ధనంబు లిడు, భి♦క్షువ్రాతము న్నిస్పులా
హారప్రీతముఁ జేయు, సిద్ధపడు జా♦యా[1] యింక జాగేటికిన్. 326

తే. బ్రాహ్మణానంతరమున ఏ♦త్రములు నగలుఁ
బాన్పులును వాహసంబులుఁ ♦ బైఁడిబొమలు[1]
వేఱ్ఱవస్తువు లన్నియు ♦ వెలఁది నావి
పరమమతి నిమ్ము యనుజీవి♦వర్గములకు. 327

కం.అని ప్రీతచిత్తమునఁ ద, న్ననుమతి సేయుటయుఁ బొంగి ♦ యననీసుత రా
మునిపనిచినయట్టుల నిజ,ధనవర్గము దాన మీయఁ ♦ నటుకుసఁ బూనెన్. 328

→ లక్ష్మణుఁడు తాను వనమునకు వచ్చిన వని రామున్ ప్రార్థించుట. ←

ఉ. ఇంతయు నాలకించి మును♦పే రఘురాముని తోడ వచ్చి త
త్సాంతమునందు నున్నపిన♦తెమ్ముఁడు లక్ష్మణుఁ డయ్యె సీతకే
యింతటికష్టసాధ్య మఁట ♦ యేగతి నన్ను ననుగ్రహించు న
న్వంత సహింపలేక భృశ♦బాష్పసమాకులితాస్యబింబుఁ డై 329

ఉ. అన్నపదంబులం బడి మ♦హాసుఖ గట్టిగఁ బట్టుకొంచు, నా
యన్నులమిన్న సీతఁ గని ♦ యామెను బ్రార్థనచేసి మున్నుగా,
నన్నకు సన్మహావ్రతున ♦ కార్తి సనుఁ వనసీమ కేగఁ జే
ని న్నినుఁ గొల్చి వత్తుఁ గరు♦ణింపుము నాపయి దీనవత్సలా! 330

ఉ. కేలను విల్లు పూని మృగ♦కీర్ణనుహావనిఁ ద్రోవ దీయు చే
లీలగ మున్నువోవ నవ♦లీలఁ జరింపఁగ వచ్చు మీకు, స
త్త్వావళిమృగోత్త్ర రాస్వితప♦హోరసనీమల నెన్ను యేని య
న్నా! లలి మీరు గ్రుమ్మరఁగ ♦ నే వెనువెంట వచ్చినన్. 331

---

[1] [illegible]

తే. దేవలోకార్థమణ మైన ♦ దేవ యుల్ల,నిర్జరత్వంబ యైనను ♦ నిఖిలలోక
ములయు నైశ్వర్యమైనను ♦ వలచువాఁడఁ,గాను నీ లేని చోట మఁ♦హానుభావ. ౮౭౩

కం.సౌమిత్రి యిట్లు పలికిన, రాముఁడు పచియించి పెక్కు♦ప్రత్యూహోక్తుల్
సామంబున నూరార్చినఁ, దా మరల సుమిత్రపట్టి ♦ దగ నిట్లనియెన్. ౮౭౪

కం.అంగీకరించి[1] మున్నీ,భంగిని వారించె దిప్పుడు ♦ ప్రతిషేధము సే
యం గత మెది చెప్పుము? నా,సంగతి వీడెదవు దీన ♦ సంపియ మయ్యెన్. ౮౭౫

శ్రీరాముఁడు లక్ష్మణుని నయోధ్యయం దుండు మని చెప్పుట.

ఉ. చేతులు మోడ్చి మున్నచన ♦ సిద్ధుఁడునై తను వేఁడుచున్న వి
ఖ్యాతచరిత్రు లక్ష్మణునిఁ ♦ గాంచి వచించును రామచంద్రుఁడుఁ
భ్రాతవు, ప్రాణతుల్యుఁడవు ♦ వశ్యుఁడవుఁ, వరధర్మశాలివిఁ,
బూతగుణుండవుఁ, సఖుఁడ♦వుఁ, బలశాలివి, నీవు నెయ్యుఁడున్. ౮౭౬

చం.వనులకు నీవు నాబడిని ♦ వచ్చెద వేనియు నెవ్వ రయ్య నా
జననిని నీదుతల్లి నిటఁ ♦ బక్క భరించెదివారు? భూమికిఁ
ఘనతర వృష్టియట్టులు సు♦ఖం బొడఁగూర్చెడియట్టినాథుఁ డా
జనకుఁడు కామపాశచయ♦వంపరిబద్ధుఁడు నీ వెఱుంగవే. ౮౭౭

ఉ. మీ లొనరింపఁబోనదు సు♦మీ సవతాండ్రకు దుస్సహవ్యథా
లోలల కామె శ్లేక్ష యిల ♦ లోఁగొనుటఁ, భరతుండు తల్లి పె
న్నాలనఁ జేసి వారల మ♦నంబున నైన స్మరింపఁబోఁడు, తం
డ్రీ! బలి నీవయైన నిట ♦ నిల్వుము వారలకుందు మాన్పఁగన్. ౮౭౮

కం.సౌమిత్రీ! స్వయముగనో, భూమిధవానుగ్రహంబు♦పోడిమినొ యిటఁ
నామాతను భరియింపుము, నామాటనుబట్టి నీలుము ♦ సయమతి వగుచున్. ౮౭౯

ఉ. నాదువియోగపాటున వ♦నారిలుతల్లికి నీవు నిల్చిన
న్మోదము గల్గు, నాయెడ న♦నుక్రమ మూహ్యనదీయభక్తి నిం
పాదిగఁ దోఁచెడిఁ, గురులు ♦ భక్తిభజించిన ధర్మ మూర్జితం
బౌ దురితంబు వాయు, నన♦ఘ[1] యటు సేయుము సన్మతిం బగున్. ౮౮౦

కం.నామాట వినఁగదయ్యా, సౌమిత్రీ! రఘుకులాబ్ధి♦చంద్రమ నాకై;
యేమాడ్కి నుఖంతురు చెపు,మా మనమిరువురును లేమి ♦ మనతల్లు లిటన్? ౮౮౧

చం.అని రఘురాముఁ డిట్లు సన♦యంబుగఁ జెప్పినతీవ్రవాక్యముల్
విని విని లక్ష్మణుం డను వి♦వేకధనా!భరతుండు నీదుత
ల్లిని మఱి మత్సుమిత్రి నమ♦లీమనచిత్తమున న్భరించు, నీ
యనుపమ తేజముం దెలియఁ♦డా? యటు లేటికిఁ జేయు నెన్నఁడేన్. ౮౮౨

[1]ఒఱ-వ పర్యాయము జాడుఁడు.

మ. ననుబోంట్లా భరియించువారు జనని ♦ న్లోనల్య నార్యామణీ?
ననుబోంట్లన్ భరియించు వేల్మ్రొక్కలఁది నా♦నాదానపూజాదులన్
దనసేవం జరియించువారి కతులా♦దార్యంబునం గూర్మి ని
చ్చెను గ్రామంబులు వేయి; యేమిపని వ♦చ్చెన్ వారితో వీరితోన్. ౮౮3

తే. తనను గౌసల్య భరియించు♦కొనెఁగీతి
ననఘు! నాతల్లియు భరించు♦కొనఁగఁ గలదు
గ్రామములు పెక్కు లున్నవి ♦ బ్రదుకుకొఱకుఁ
గాన ననుబోంట్ల రక్షింపఁ♦గలఁడు దేవ. ౮౮౪

కం.అనుచరునిఁగాఁగ నన్నే,ల్మ్రొక్కనుమీ వైశ్యస్త్రీ మిందుఁ ♦ గొఱలదు నేనున్
మనఁ గలుగుఁ గృతార్థుఁడనై, విను నీకుఁ బ్రయోజనంబు ♦ వెలసెడి దీనన్. ౮౮౫

ఆ. గంపగడ్డపాఱ ♦ నైకొని యొక కేల, విల్లు బాణములును ♦ వెలయ నొకట
నీకు ముందు పోయి ♦ నెఱిగాఁగ మార్గంబుఁ, జూపువాఁడ శ్రమము ♦ బాపువాఁడ.

ఉ. పండులు గడ్డలున్ ననని♦వానులు గ్రాసముగాఁగ మెక్కువే
ఱొండు నెడైనఁ దెచ్చెనను ♦ నుర్వీజ నీవును గూడియాడుచున్
గొండలపేటుల న్నిదురఁ ♦ గూర్మియ యున్నను మేలుకొన్నఁ గో
దండధరుండ నై మెలపుఁ ♦ దాలిచి సర్వము దీర్చు చుండెదన్. ౮౮౭

లక్ష్మణుఁడు వనమునకు వచ్చుటకు రాముఁడు సమ్మతించుట.

చం.అన విని ప్రీతచిత్తుఁడయి ♦ యన్న వచించెను లక్ష్మణా! నెసక
జని భవదీయమిత్రులకు ♦ సర్వముఁ దెల్పుము, మామ యజ్ఞముఁ
జేలి పెడుచోఁ బ్రచేతసుఁడొ♦సంగ స్వయంబుగ భీమదర్శనం
బులఁ బెనువిండ్ల రెంటి, రవిఁ ♦ బోలుచు హేమపరిష్కృతంబు లై ౮౮౮

కం. వెలిఁగెడి రెండుకటారుల,ములుకులు నెపుడేని వెలితి♦పోవనిపాదుల్
జెలు వగునభేద్యకవచం,బులదోయిని వాని దినము ♦ బూజింపంగన్. ౮౮౯

కం.మనగురువులనడసంబున, నునిచితి నవి యెల్ల పనకు ♦ నుపయోగపడన్
వనసీమలఁ గావునఁ జని, కొనిరమ్మా యిటకు నీవు ♦ గొబ్బున ననుడున్. ౮౯౦

ఉ. అర్యమతేజుఁడుం జని హి♦తాళిల కెల్ల నెఱుంగఁ జెప్పి యా
చార్యునివీటి కేగి యల♦సాధనరాజములన్ గ్రహించి వే
యార్యవిభుండు రామునకు ♦ నన్నియుఁ జూపిన సంతసించుచున్
గార్యముతీ రెఱింగి యిటు ♦ గ్రక్కున వచ్చితి వెంచినంతలోన్. ౮౯౧

శ్రీరాముఁడు తనపదార్థముల దానము చేయుట.

మ. అనుచుఁ మేలు వచించి నాకుఁ గలయ♦ట్టాళి న్నినుం గూడి చ
య్యన బ్రాహ్మణ్యతపస్వికోటులను గు♦ర్వీరాధ్వరాత్తోషణీ
వినికాయంబులను న్విశేషముగ నీ♦విం దృప్తుఁ జేయుదుఁ
జని వాసిష్ఠు నుయజ్ఞఁ దక్కుగలశీ♦ప్ర స్రాతిముం బిల్వుమీ. ౪౯౨

సీ. అని పల్క శుభము ప్రి♦యం బగునుడిని సు,యజ్ఞునింటికి నేగి ♦ యగ్నిగృహము
నందు నాతనిఁ గాంచి ♦ వందనంబు లొనర్చి, కడిందికార్యము సల్పఁ♦గడఁగియున్న
రాముని యింటికి ♦ రారమ్ము మిత్రమా, యన సంధ్య వార్చి యా♦యనఘుతోడ
శ్రీరమ్యసుందర♦శ్రీరామసుందిరం,బును జొచ్చె వచ్చెడి♦పుణ్యమూర్తి

తే. వేదవిదునకు రాముండు వేదిజాత,తోడ నగ్నికిఁబోలె నె♦దురుగఁ బోయి [పడఁగ.
యంజలి ఘటించి మ్రొక్కి యా♦యనఘుమతికి, నిచ్చెఁ దనవస్తువులను బెం♦పచ్చు

ఉ. బంగరుటంగరంబులును ♦ భ్రాజితకుండల హేమసూత్రముల్
రంగగుచేకఱెంబులును ♦ రత్నకిరీటములుఁ బిభూషలుఁ
బంగరుటుంగరంబులును ♦ బంధురరత్నచయంబు లెల్ల ని
చ్చెం గమలాక్షిప్రేరణము♦చే, నిటు వెండియుఁ బల్కు నాతనిన్.

కం. హారము సారసనసరి,ష్కారంబును హేమసూత్ర♦సత్కమమును గే
యూరంబుల నంగదముల, దారార్థిము సీకొసంగు ♦ ధరణిజ కొనుమీ. ౪౯౩

కం. తల్పంబులు మణిరచితా,కల్పంబు లొసంగు జనక♦కన్యక కొనుఁ నీ
తల్పముకై[1] వనగమనా,నల్పవినిశ్చయముఁ జేసి♦నారము విబుధా! ౪౯౪

తే. మేనమామ యొసంగిన♦మేటిగజము, గొనుముశత్రుంజయాఖ్యంబుఁ♦గూడనిడుదు
వేయిగజము లటంచు వే♦ల్వోఁ నీయ, నన్నిగైకొని రామవా♦క్యంబుఁ బట్టి. ౪౯౨

సీ. ప్రీతి సుయజ్ఞుండు ♦ విధ్యుక్తకీర్తిని, రామలక్ష్మణుల ధ♦రాతనూజ
దీవించి యయిగ ని♦జానరజం గని, యాయగ స్త్యుజని గా♦ధేయసుతుని
నర్చించి పైరున ♦ కంబువుల్ గూర్చిస,గతి నిమ్ము వారికి ♦ గవులు వేలు
వెండియుఁ బైడియు ♦ వివిధరత్నమ్ములుఁ, గొసల్యభక్తిమై♦ గాంక్షతోడ

తే. నాశ్రయించిన తెఱఁగిరీ♦యగురువునకుఁ, దన్వి గొనుదాఁక యానముల్ ♦ దాసిపిండు
పట్టుఁబుట్టంబుల నొసంగు;♦పశుకములను, నాల వేయింటి రత్నధ♦నాంబరముల

తే. పెద్దకాలంబుగాఁగ నా♦వీట నున్న,సూతునకుఁ జిత్రరథునకుఁ బ్రీతి ♦ నిమ్ము
ధనములును నస్త్రతతులు ర♦త్నములుఁ జాలుఁ,జాలుననియెడునందాఁక ♦ సంతసింప

తే. వటుకథలు మతీకాలాప♦వర్ణములును, సధ్యయనశీలు రగుట ని♦రంతరంబు
నన్య మేదియుఁ జేయక♦యములు లగుచు, వాచవిగఁ దినఁ గోరెడు♦వారు మతియు

---

[1] తల్పము – భార్య.

తే. గొప్పవారలమెప్పులఁ ♦ గూరినార
లగుట నెనుబదిలొట్టెల ♦ నవ్వి మోయు
రత్నములతోడ నిమ్ము తీ♦రంబు పెరుఁగు
భృతము లభియింప వేయాల ♦ నిమ్ము మఱియు. ౯౦౧

కం.ఇమ్ము కృషికర్ష మగునృప,భమ్ముల నిరునూఱు మఱియు ♦ వజ్రోక వెయిగో
తమ్ము లవి మోయు నెడ్లులఁ, దమ్ముఁడ వేవేగ యిచ్చి ♦ తరలింప వయా. ౯౦_౨

తే. వటులసంఘంబు కౌసల్య♦భవనమునను, గలుగు నం దొక్క-రొకరికిఁ ♦ గాంక్ష దీర
వేయి వెయి యాల నీవయ్య♦వేఱు వేఱఁ, దల్లి మెచ్చంగవలయు నా♦దానవిధిని.

తే. తక్కి-నద్విజాతులకు నెల్లఁ ♦ దగినరీతి, మక్కు-వ నొసంగుమీ నీవు ♦ తక్కు-ధన మ
టన్న సౌమిత్రి రాముని♦ యాజ్ఞ రీతి, ధనదునట్లాలు సర్వింబు ♦ దాన మిచ్చె. ౯౦౪

ఉ. కన్నుల నీరు జాలుకొనఁ ♦ గాతెయుపాలున నిల్చియున్న యా
సన్ననిజాయజీవులకుఁ ♦ జాలధనంబులు వేఱు వేఱ తా
మన్నన మున్నుగా నొసఁగి ♦ మానుక నేహముఁ దమ్మునిల్లు ము
న్నున్నవిధంబుగా సరయు♦చుంచుఁడు మాయిటపచ్చునంతకున్. ౯౦౫

చం.అనుచును వారితో సని ధ♦నాధిపతిం గని పిత్త మెల్ల వే
లొని యిటు రమ్మటన్నఁ జని ♦ గొబ్బున వాఁ డసదీర నిచ్చె ని
ర్ధను లగు బాలవృద్ధులకుఁ ♦ గ్రచ్చఱ సద్విజవర్యకోటికిఁ
జనునతెఱంగు లాలి రఘు♦చంద్రుఁడు లక్ష్మణసంయుతంబుగన్. ౯౦౬

త్రిజటుఁ డనుబ్రాహ్మణకృష్ణాంతము.

ఉ. నాఁగటికర్రు గుద్దలియు ♦ నాఁగలియుం గొని యుంచనృష్టికిఁ
లోఁగి దినంబునుఁ బనము♦లోనఁ దడించుచు లేనడిం గడుఁ
దోఁగి జరాభరంబునను ♦ దూలుచు డేవ్వసు నాలి భిక్షలఁ
శ్రేఁగుచుఁ బ్రోచుసేయు నొక♦పింగళివన్నెఁడు గార్గ్యుఁ డుత్తమిన్ ౯౦౭

ఉ. దైవవశంబునం బురిని ♦ దారిఁగ గల్గుట భర్త జూచి యా
పావని పాఱి యుట్టలిని ♦ బొ ట్టిఁగ నైపుము రామచంద్రుకిఁ
నావచనంబు చేసి కనం జనుమీ యముఁ దెల్ప ధర్మ
ద్యావనుఁ డించు కేనియుఁ గృ♦ష్ణ దయచేయుఁడె యాల మేటికిన్. ౯౦౮

కం.అని బోధించిన త్రిజటుఁడు, తనపుట్టముచింపులెల్ల ♦ దశరథనృపుఁడుఁ
గనకుండ దాఁపఁ జుట్టుచు, ననువుపడిక చనియె రాము♦నాలయమునకున్. ౯౦౯

కం.కొంచ కెద నంగిరో భృ♦గ్వంచిత తేజుఁ డగుత్రిజటుఁ ♦ డరుగఁగ నతనిన్
బంచమకడ్యవటుకు వా♦రించిన వాఁ డెవఁడు లేఁడు ♦ శ్రీరామాజ్ఞన్. ౯౧౦

క.జనపతినుతు డాయఁగఁ జని, యనియెం ద్రిజటుండు రాఘు॥వా! నిఱుపేద
గనికరముం జూపుము నే, వని బ్రదికెద నుంచవృత్తి ॥ బహుపుత్రకుఁడన్. ౯౧౧

చం.అన దరహాసభాసురము॥ఖాంబుజుఁ డై రఘురాముఁ డాదు నో
యనఘచరిత్ర! నామొదవు॥లం దొకవేయియుమాత్ర చిక్కి, నీ
వును నొకదండమున్ విసరి ॥ పో విడుమీ, యది యెంతమేర లో
గొను నది యంత నీకిడుదుఁ ॥ గొల్పుము నీ భుజశక్తి నావుడున్ ౯౧౨

ఉ. దోవతి యెత్తి చెక్కి, పయి॥దుప్పటి చక్కఁబిగించి చుట్టి, యా
పై వల కేల దండమును ॥ బట్టి, పదంబులు ముందువెనక్కఁగా,
జేవను నీలకర్చికొని ॥ చెచ్చెరఁ బ్రాణము లెల్లఁ, బోఁయుఁడుఁ
డా విన రొప్ప వీచి శ్రమ॥దంబున గోవులలోన నైచినన్ ౯౧౩

క.సరయూతీరముసందుం, బరఁగెడివేవేలయాల ॥ బసవసలకడఁ
ధరణీసుఁగకరముక్తము, గుసుదండము పడఁగఁ జూచి ॥ గొఱిలిఁప్రేమన్ ౯౧౪

ఉ. కొఁగిటఁ జేర్చి చూచిబుధి॥కాంతుని నాసరయూతటంబు నై
మ్రేఁగినయాల నెల్లఁ గొని ॥ వ్రేఁపులు! మూనివరాశ్రమంబునఁ
వీఁగక తోలుఁ డెంచుఁ బృథి॥వీతిసయూరమఁబుంపు పల్కి ని
న్నేఁ గనలేక గోఱుమము ॥ లీమొ పచించితి నన్ను నైఁచవే. ౯౧౫

చం.అలుగకుమీ మహోగ్ర! దు॥రత్యయ మూఢవదీయ తేజముం
దెలియఁగఁ గోరి వేఁడుకకు ॥ నే నటు పల్కితి, నింకఁ గొంతయే
కలదు ధనంబు, గోరు మది ॥ కాంక్షిత మేని యొసంగువాఁడ, నా
పలుకు నిజంబు నాధనము ॥ బ్రాహ్మణకోటినిమిత్త మే నుమీ. ౯౧౬

క.నినుబోఁటి మహోత్తులకుఁ, ధన మెల్లను నీయఁగా ని॥శాంతయశంబుఁ
ఘనసంప్రీతియుఁ గలిగెడు, నన నాతఁడు తొట్రుఁ బడుచు ॥ నావాక్యములన్.

తే.యశము బలమును బ్రీతియు ॥ నతులసుఖము, వృద్ధి యగు నం మ దీవించి॥విప్రసర్వ్యఁ
డాలితోడను జేకొన్న॥యాలతోఁ, నా ప్రశ్రమాపనికిని నేగె ॥ నంత విభుఁడు.

చం.అనుపమసత్యవిక్రమగు॥ణార్ణవవిశ్రమ లాఘకోటికిఁ
ఘనుఁ డతిగౌరనంబు మును॥గా మనసారి నొసంగె, విప్రమి
త్రనిచయభృత్యపాళికి వ॥దాన్యవరుండు దరిద్రభైక్ష్యజీ
వనపరసంచయంబుల కొ॥వారిగ నిచ్చె యథార్హపూజలన్. ౯౧౯

సీతారామలక్ష్మణులు తండ్రియొద్దకుఁ బోవఁజూచి ప్రజలు దుఃఖించుట.

ఉ. ఈవుల నెల్లవారలను ॥ దృప్తులఁ జేసి రఘూద్వహుల్ ధరి
త్రీవనకన్యతో సరయు॥తీరగఁ దండ్రిని చూడఁ గోరి శో

భాఽవిరళంబులుఁ మలయ♦జార్చితముల్ వరసాధనంబులుఁ
గ్రేవల వ్రేలఁ బోవఁగఁ బు♦రీజనముల్ గని దుఃఖతప్తు లై ౯౩౦

సీ. మిద్దెల నెత్తగు♦మేడలఁ బ్రాసాద,శిఖరంబు లెక్కి వీ♦క్షించువారు
నెఱసినమూఁకల♦యిఱకటంబునఁ జూడఁ, గానమి నగరెక్కి ♦ కాంచువారు
పట్టంగ గొడుగును ♦ బంటొక్కఁడును లేక,నడుచురాముని గని ♦ యడలువారు
కటకటా యెంతటి♦కష్టంబు వచ్చెరా, రాముఁ కని వెతఁ ♦ గ్రాఁగువారు
తే. భవ్యచతురంగబలములు♦పటిమమెఱయ, వెంబడినిరాఁగ వేంచేయు♦విభుఁడునేఁడు
కాలినడకను దమ్ముండు ♦ నాలుఁ దోడు, రాఁగఁ జనియెఁడఁగా యని ♦ వేఁగువారు.

కం.శ్రీరుచి మరగియుఁ గోర్కులు, కోరెడువారిలకు ముదముఁ ♦ గూర్చెడువాఁ డై
నేరండు ధర్మగౌరవ,కారణముసఁ దండ్రిమాటఁ ♦ గాకుం జేయన్. ౯౩౧

కం.ఆకాశచరులకే నా,లోకింపఁగ రాదు మున్ను ♦ లోలాంబక నీ
రాకన్నె సీత నిపు డ,స్తోకం బగు తెరువుమూఁక ♦ చూడం గలిగెన్. ౯౩౨

కం.హరిచందనసేవిని యగు,పరిమోజ్జ్వలితాంగరాగ♦పాత్రను గనుచుఁ
బురజనములు కనునీటిం, బొరిఁబొరిఁ దొరఁగించి రుష్ణ♦ముగ శీతముగన్. ౯౩౩

పౌరులు క్ష్వేడ్యాదశరథుల నిందించుట.

కం.దయ్యంబు సోఁకి దశరథు, నియ్యనువునఁ బలుకు నిప్పు ♦ డిది నిక్కం బౌ
నెయ్యడ్డనైనం బతి తన, నెయ్యవునుతు నడవి కనుచు♦నే దుర్మతిన్. ౯౩౪

కం.కొడుకు గుణహీనుఁ డైనను, వెడలఁగ నిడువంగఁ దగునె? ♦ విశ్వాసులను మే
ల్నడపనడి గెల్చినఘునుఁ డ,బుజుఁడైనని నిలు పాయునట్టి♦పురుషుఁడు గలఁడే ౯౩౫

చం ఒగులకు నొప్పి నీయమి, యఁ♦మొగ్గెము పూర్వ మను,శాస్త్ర చింతనా
పరతయు, సత్స్వభావమును, ♦ బాయనియింద్రియనిగ్రహంబు, ని
గ్భరతరనిశ్శాంతి, రఘు♦రాముని పెట్టనిసొమ్ము లాఱు, నీ
పురుషచయోత్తముఁ నుగుణ♦భూషణుఁ గోల్పడువారు నుందు రే. ౯౩౬

కం.నీరమున బ్రదుకుజీవులు, నీ రిగిరిన గ్రీష్మమునను ♦ నెఱిచెడుమాడ్కిఁ
శ్రీరాముఁ డిట్టిధన్యుఁడు, దూరంబుగఁ జనఁగఁ బూన ♦ దూపిలె జనముల్.

కం.జగదీశ్వరుఁ డగురాముఁడు, వగ పొందిన జగము లెల్ల ♦ వగ చెందుఁ గదా
తగ వేరు హోఁ జెందిన, నగములఁ బూవులును బండ్లు ♦ నాశము గావే. ౯౩౮

కం.వరధర్మసారుఁ డతిదు,ర్ధరతేజుఁడు వీరితండు ♦ ప్రజలకు; నితరుల్
నరు లాకులు పుష్పంబులు, గురుశాఖలు పండ్లు గారె ♦ గుఱుతుగఁ జూడన్. ౯౩౯

ఉ. ఆఁటగ మచ్చనే రఘుకు♦లాగ్రణి రామునిఁ బాసి, యేల యీ
తోఁటలు గేహముల్ మనులు ♦ దొడ్లును లక్ష్మణరీతి వీడి యే

పూఁటకుఁ రాముఁ డెందు నిలఁ ♦ బూను సుఖార్తుల నేకమై యటన్,
మాఁటుగలట్టిచుట్టముల ♦ మానినులం గొని యేగి యుండమా. ౯౩౧

సీ. నిశ్శేషముల నెల్ల ♦ నెఱపెల్లఁగించియు, భవనాంతరము లెల్లఁ ♦ బాడుపెట్టి
ధనధాన్యముల నెల్ల ♦ మనవెంటఁ గొనిచనఁ, గుల దేవతలు వీనిఁ ♦దొలఁగిచనఁగఁ
భృత్యువారలు లేక ♦ దుమ్ములు రేఁగుమఁ, బొదట్లు తీఁగెలు ♦పాఱుచుండఁ
గొక్కు-భూక్కల మట్టి ♦కుప్పలు నిండఁగ, నెలుక లీచ్చఁగఁ బర్వ ♦ లెత్తి చుండ

తే. మంత్రహోమజపములను ♦మాట లేక, బోఁకిపెంకులు నిండఁగఁ ♦ బొలుపు వాసి
మనము విడిచినగృహములు ♦మనసు దీరఁ, గైక తలఁగొట్టుకొసియెడిఁ ♦గాక యింక. ౯౩౨

క. రాముం డుండెడివనమే, శ్రీమానిత మైనపురము ♦ సీతేశుండున్
లేమిని మనమును విడుచుట, చే మహిఁ తారణ్య మిదియ ♦ సిద్ధం బగుతన్. ౯౩౩

ఉ. నెట్టన యింద తేగిన వ♦నీగుహాలందలిసింహముల్ కరుల్
పుట్టల నున్నపాములును ♦ భూధరసానుగతోన్నతపశులుఁ
దొట్టినభీతిచేఁ బఱచి ♦ దూరము పాఱఁజి యున్నయట్టి యీ
పట్టనమందిరాళి నిర ♦పాయముగా సుఖయించుఁ గావుతన్. ౯౩౪

ఉ. రామునితోడ నెల్లర మ♦రణ్యముఁ బట్టినయంత మీఁద గా
రామునితుండు చుట్టలు ని♦రంతరముఁ భజియింప నుండనీ
బూమెలకైక మాంసమును ♦ బూరియుఁ గాయలు మెక్కు వానిపై
దీమస మూరఁగాఁ గఱవు ♦ దీఱఁ బ్రభుత్వపటుత్వసంపదన్. ౯౩౫

ఉ. శోకముపేర్మి నిట్లనెడి♦చూపఱవాక్యము లాలకించుచుఁ
స్తోకవికారమే నగనక ♦ దూరమునఁ మడికాను[1]కొండతో
శోక రహించి మించు పితృ♦సుందరమందిరవాటిఁ జూచి సీ
తాకమనుండు డాయఁ బని ♦ తద్గతివీరజనాళిఁ జూచుచున్. ౯౩౬

క. వారలయార్తికి మది నవి, కారుం డై మందహాస♦కలితాననుఁ డై
భూరితరధైర్యయుతు నవి, దూరస్థు సుమంత్రు జేరి ♦ తోరపుటుక్తిన్ ౯౩౭

శ్రీరాముఁడు దమరాకను దండ్రికిఁ జెప్పి వుచ్చుట.

చం. జనకునిఁ గాంచి యాజ్ఞ గొని ♦ నాగెసవాఁ డయి యిట్లు పల్కఁ నో
యనఘ! మదాగమంబు మను♦జాగ్రణికిం దెలుపంగ దే యట
న్నను నతఁ డార్తి నీరు నయ♦నంబులఁ గాఱఁగ లోని కేగి యా
మనుజనరేణ్య దుఃఖభర♦నగ్నుని గ్రస్తదివాకరుం డనన్ ౯౩౮

ఉ. నీ విలమంగ ని ప్పనఁగ ♦ నిర్దల మైనతటాకమో యన
నీజినదుఃఖభారమున ♦ నివ్వెఱమై సుతు రామచంద్రు బ

[1]మడికాను = పండి.

ల్లాఱును సంస్థించుచు విలాపము సేయునృపాలుఁ గాంచి తాఁ
దాఁబనిబట్టి మ్రొక్కి మును ♦ దద్ద జయోక్తులు సన్నుతించుచున్ ౯౩౯

సీ. ఏ మని చెప్పుదు ♦ నీవార్త యనువెఱి, నేడ్చున గుదినవ్డ♦యీరెలుంగు
గ్రాల మెల్ల నచించు ♦ రామచంద్రుం డిడె, ద్వాగంబునం దున్న♦వాఁడు దేవ!
ద్విజులకు నుపజీవి♦నిసరంబులకు నెల్ల,విత్తంబు లొసఁగి సు♦వ్యాప్తములకు
నెల్లరకును జెప్పి ♦ పృథ్వీశ మీయాజ్ఞఁ, గొని కాననములకుఁ ♦ జనఁగఁగోరి

ఆ. వచ్చియున్నవాఁడు ♦ మచ్చిక మిముఁ జూడ, నడవి కరుగు నింకఁ ♦ గొడుకుఁ జూడ
వయ్య రశ్మిమాలి ♦ నర్కుని పోలిక, రాజగుణము లొప్పి ♦ తేజరిల్ల. ౯౮౦

కం.అన వననిధిగంభీరుఁడు, జననుతధర్మైకరతుఁడు ♦ జలధరమార్గం
బన విమలుఁడు సత్యాత్ముఁడు, జనినాథుం డిట్టు లనియె ♦ సచివాగ్రణితోన్.

శా.నాయిల్లాండ్రుర నెల్లఁ దోడ్కొని సుమం♦త్రా! యిందు ర మ్మేను భా
ర్యాయుక్తంబుగఁ జూడఁ గోరెదను ధ♦ర్మ్యేయు శ్రీరాము నా
నాయాజ్ఞం జని రాఁవాసములకా♦ర్యుల్! రండు భూనాథుఁడు
న్వే యందుం జనుదెం డటంచుఁ బలికె♦న్ని మ్మెల్ల నా నాసతుల్ ౯౮౨

తే. మూఁడువందలయేఁబది ♦ ముద్దరాండ్రు
కెంపువాతినకన్నులఁ ♦ గీడుపడుచు
నరగఁ జనుదెంచి రటకుఁ గౌ♦సల్య బాసి
యంతట సుమంత్రు సుతుఁ బిల్వి♦ మనియె నృపతి. ౯౮౩

కం.ఆమాట యెఱుఁగఁ జెప్పిన, రాముఁడు లక్ష్మణుఁడు సీత ♦ రాఁ దనవెంటన్
భూమీశు డాయఁ జనియెం, జేమోడ్పున నట్లు వచ్చు♦సీతాకాంతున్ ౯౮౪

దశరథుఁడు సీతారామలక్ష్మణులఁ జూచుట.

కం.అంతంతం గని ధరణీ,కాంతుం డాసనమునుండి ♦ కడునడి దుఃఖా
క్రాంతమనస్కుం డయి త,త్కాంతలతో లేచె రాము ♦ దాయం జనఁగన్.౯౮౫

కం.రాముని కెదురుగఁ బరు విడి, భూమీశుఁడు సోనలేక ♦ పుడమిం బడియెన్
సాము[1] లెరువునఁ దుఃఖభ,రాయుతుఁడని తాఁగ్రమ్ముకొల్ల♦రాకుం డగుచున్. ౯౮౬

శా.ఆరంగూరినయాజ్ఞమై నిపుణుఁడుం ♦ ప్రస్తుట్టభూకాంతునిం
జేరం బోవుచు రామలక్ష్మణులు చే♦సే నెత్త హా రామ రా
మా రామా యనుకామినీజనుల హా♦హాకారముల్ భూమణో
దారారావము మిశ్రమై బలిసె నా♦ధాత్రీశుగేహంబునన్. ౯౮౭

కం.రాముండును సౌమిత్రియు, భూమీశ్వరుఁ దమకరములఁ ♦ బొదవుచు సీతా
వామాక్షితోడ నేడ్చుచు, నామంచముమీద నుంచి ♦ రాసీనుఁడుగన్. ౯౮౮

[1] సాము = సగము.

ఉ. మూరుత మూర కుండి నృప॥ముఖ్యుఁడు మూర్ఛను జేఱి నంజలిం
జేరిచి తండ్రిఁ జూచి యను ॥ శ్రీరఘురాముఁడు మాకు నెల్ల ఱో
నీరమఁబండ వీవు దగు॥నే ధృతి దప్పఁగ దండకాటవిం
జేరఁగఁ బోదు నాజ్ఞ దయ॥సేయుము చూడుము చల్లఁజూపులన్. ౯౪౯

రాముఁడు సీతాలక్ష్మణులతో వనమునకుఁ బోవ ననుజ్ఞ వేఁడుట.

కం.సీతయును లక్ష్మణుండును, నాతోడ స్వచ్ఛవారు ॥ నయగతి నెం తెం
తో తథ్య హేతువుల నా,చేత నయినయంతివట్టు ॥ చెప్పితి నిలువన్. ౯౫౦
కం.నే నెంతయు వారించిన, మానక నాతోడ రాఁగ ॥ మతిగొని నిలువఁ
గా నొల్ల రెరి యిచటం,గానఁ మ్మెకొంటి వారు ॥ కానకు రాఁగన్. ౯౫౧
కం.మానుము దుఃఖము నాకుఁ, జానకికిని లక్ష్మణునకు ॥ సరగున సెల వి
మ్మా నాయన! ప్రజ కజవలే, నా నవనీవిభుఁడు పల్క ॥ నంబనుతోడన్. ౯౫౨
చం.తలఁపఁగ లేక మున్ను వ॥రదానవిమోహితబుద్ధిఁ గైక మా
యలపలలందుఁ జిక్కుకొని ॥ యీరిటి మందుచు నుంటఁబట్టి యిం
తలు జనియించె, న న్నిపు॥ డు ॥ తండ్రి! నిరాకరణం బొనర్చి భూ
తలము సమస్తముం గొనుము ॥ తథ్యము నాపలు కాదరింపుమీ. ౯౫౩
చం.అనిన నృపాలుఁ జూచి జన॥కాత్మభవాహృదయేశుఁ డాడు నీ
వనఘు! సహస్రవర్షములు ॥ హాయిగ నేలుము దేశ మింక, నీ
వనృతము పల్క నేల సుకృ॥తాత్మక! నాదునిమిత్త మక్కటా
చనియెద దండకాటవికి ॥ సౌఖ్యము మీఱఁగ సంప యుండెనన్. ౯౫౪
కం.తొమ్మిదియు నైదు నేండ్ల వ,నమ్ములఁ గ్రుమ్మరుచు నుండి ॥ నా బాసయుఁ దీ
ర మ్మరలఁ దండ్రి సీపా,దమ్ముల దర్శించువాఁడ ॥ దథ్యం బనినన్ ౯౫౫
ఆ. సత్యవాక్యపాశ॥సంయుతుం డయి రహ,స్సీమఁ బట్టి చేతఁ ॥ జెప్పఁబడుట
నార్తి గూరుచును ని॥జాత్మజ శ్రీరాము,చంద్రుఁ గాంచి పలుకు ॥ జనవిభుండు.

శ్రీరాముఁ డరణ్యమునకుఁ బోవ దశరథుఁడు సమ్మతించుట.

కం.ఇహమునఁ బెంపును బరమున, మహితాభ్యుదయంబుగాఁ గు॥మారా! యీక భీ
రహితాధ్వమునను జరశుభ,సహితంబుగఁ బోయి మరలి ॥ చయ్యన రమ్మా.
ఉ. ప్రాకటధర్మశీలుఁడవు ॥ బంధురసత్యరతుండ వట్టిని
న్నా కగునే మరల్ప రఘు॥నందన శక్యము, కోర్కి నొక్కటిం
జేకొని తీర్పు, మీనికి వ॥సింపుము నాకడఁ గాన కిప్పుడే
పోకుము, రెండుదూఁ టయినఁ ॥ బుచ్చెద హాయిగ నీపుకూటమిన్. ౯౫౮

ఉ. తల్లిని జూడ వన్న! వనుఁ ♦ దండ్రిని జూడుము పుత్ర! మాకుఁగా
నుల్లము రంజిల న్నిలుమ ♦ యొక్కదినం బిట నాశ దీరఁగా
నెల్ల నొసంగి నీకుఁ గని ♦ తృప్తివహింతుము, నీప్రతిజ్ఞ యుం
జెల్లఁగ వేగుఁబోకటను ♦ జేయ వయా పయనంబు నిచ్చమై. ౯౫౯

కం.ఎంతయుఁ బ్రియములఁ బాయుచుఁ, గాంతారముఁ బోవ నీవు ♦ గడఁగితి సీతా
కాంతా! నాప్రియమునకై,యెంతటి దుష్కరము సేయ ♦ నెంచితి పుత్రా. ౯౬౦

ఉ. బాస యొనస్తు సత్యమునఁ ♦ బాప మొకండును నే నేఱుంగ, న . . .
న్యోసము చేసి యీకుటిల ♦ మోహమునఁ మసికప్పవహ్ని యీ
దోసమురాశి వంశగుణ♦దూషక యింతలు చేసె, నీవు న
య్యో సతివాక్యమే నిలుప ♦ యోజన చేసితి వేమి చేయుదున్. ౯౬౧

కం.ఇది యేమి వింతకార్యము, పెదకొడు కై నీవు గలుగఁ ♦ బేరిమి నాకున్
మదిఁ దలఁతె యనృతదోషముఁ, బొదవింపఁగ నెంత లైన ♦ బుధనుత యనినన్.

శ్రీరాముఁడు తనమనోనిశ్చయముఁ దండ్రికిఁ జెప్పుట.

కం.జనకునియార్తాలాపము, విని రాముం డనుజఁగూడి ♦ విరవిరమోవఁ
దను విట్టు లనియెఁ దండ్రికిఁ, జనునే నీబోఁటి కిట్లు ♦ సంతాపింపన్. ౯౬౩

కం.భూపాల! నీ వొసంగెవు, నాపరమపదార్థసమిలి ♦ నందినవాఁడిఁ
తే పెప్పో రిత్తు రయ్యా, యీపాటికిఁ గాన వాని ♦ నిచ్చింపఁ జుమీ. ౯౬౪

కం.అర్థిమెయి నీ వొసంగుప, దార్థములకు మాఱు నేను ♦ దగ నీబాసఁ
వ్యర్థంబుచేయ కెటులే్, సార్థకముగఁ జేయ నిమ్ము ♦ యరిగెద వనికిన్. ౯౬౫

మ. వనవాసంబున కీయకొంటి నిఁకఁ ద♦ప్పం బోదు నానిశ్చయం
బనఘా! సప్తితిలోకపూగధనధా♦న్యం బైనయైశ్వర్యముఁ
మును నీకైకకుఁ జెప్పినట్లు భరతుం ♦ బూన్పం గదే, నేను నీ
పనుపారం బదునాలుగేఁడులు వసీ♦వాసంబుఁ గావించెదన్. ౯౬౬

కం.అవనీశ సౌఖ్యమునకై, యవనివిభుత్వంబునకుఁ బ్రి♦యంపడ నీవే
తవు నటు సేయు మన న్నే, నవు నని యీకొంటి నీదు♦నాజ్ఞం దీర్పన్. ౯౬౭

ఉ. మాను నిచారముఁ, ధరణి♦మండల మెల్లను గైక ట్టినిం
బూనుపు, మెల్ల రాజ్యమును ♦ భోగము లొల్లఁ, బ్రియంబు లొల్ల, నీ
యానతిఁ దీర్చువాఁడ, హృదఁయంబున మానుము దుఃఖ, మశ్రులఁ
బూనకు, మాపగాధవ్రుఁడు ♦ పొందునె క్షోభము నెన్నఁ జేనియున్? ౯౬౮

ఉ. ఒ ట్టిడుకొందు సత్యమున ♦ నొప్పగ నీదుసమక్షమందు నీ
పెట్టును సత్యవాది వగు♦టే మదిఁ గోరెద, నొల్ల రాజ్యముఁ

దొట్టినుఖంబు, లొల్లఁ బ్రియఁ ♦ దోయజనేత్రను సీత, నొల్ల నె
ట్టెట్టివి కోర్కు, లొల్ల దివి♦జేంద్రునిపట్టున, మొల్లఁ బ్రాణముల్. ౯౬౯

శా.తండ్రీ! నేను నిమేషమైన నిచటం ♦ దారంగ రా దంక, నీ
కండ్రానిం గని దుఃఖ మొంపకిమ్ము నిక్కం బింతే నామాట పే
ర్మొం ద్రోఁ బోవదు కోడె గ్రేయియఁట న♦న్నుగ్రంటవిం బోఁపఁగాఁ
బండ్రెండు వ్వత్సరము ల♦వ్వాక్యంబు నే నొప్పితిన. ౯౭౦

కం.అనత్యముఁ బాలించెద, వాసిగ నానావిహంగి♦వరమృగి వాళీ
వాసిత మరణ్య దేశము, వాసముఁ గావింతు మేల ♦ వగఁచెదు జనకా. ౯౭౧

కం.దేవతల కైనఁ దండ్రీ! ద్రైనము జనకుండ యనుచుఁ ♦ గని పిని యుంటన్
ద్రైనంబ వనుచు నీనుడిఁ, గానించెడివాఁడ నేల ♦ కాటియపడఁగన్? ౯౭౨

కం.కడచనఁ బదునా ల్గబ్దము, లడవులలోఁ బిదప జూచి ♦ నగు నీవు ననున్
గడతేఱఁ గృతార్థుఁడ నై, విడువుము శోకంబు నన్ను ♦ విడు మిప్పటికిన్. ౯౭౩

ఉ. నీవగపాటు గాంచి జన♦నీముఖసర్వజనంబు బాష్పధా
రావికటీకృతాక్షి మయి ♦ రావిడి చెందెను, వారిఁ దేర్పఁగా
నీవ కదయ్య యింక, నిటు ♦ నీవ వగంబడఁ దేర్చువార లే
రీ, వసుధాస్థలిం భరతుఁ ♦ బ్రీతిని గూర్పుము పోయివచ్చెదన్. ౯౭౪

ఉ. ఏఁ జనినంతటన్ భరతుఁ ♦ డీమహి సాద్రిసకాననంబుగా
బాఁజులు దీరి మంది తను♦భక్తి భజింపఁగ నేలఁగాక యే
గోఁజను లేక, నీనుడిని ♦ గోర్కిని దీర్చెద, నానిమ్మ్రొ మై
రోఁజెద వేల యిట్టు లతి♦యాతిముగాఁ, బయనింప నిమ్మికన్. ౯౭౫

ఇంద్రవంశము. ధీనుజ్జనుల్ మెచ్చెడి♦దేవరానతిన్
నేనుంబుమైఁ దీర్పఁగ ♦ నేను గోరిన
ట్లీమేలిభోగంబుల ♦ నిచ్చగింపఁ జా
భూమీశ నాకై యిటు ♦ పొక్క నేటికిన్. ౯౭౬

తే. కల్ల లాడించి నిను నేను ♦ గాంక్ష సేయు,వాఁడనే రాజ్యకామజీ♦వముల సకట?
సీతయైనను నా కేల ♦ చెప్పెద వినుఁ, నీదుసత్యవ్రతం బెందు♦ నెగడుఁ గాక. ౯౭౭

శా.వ్యాఖ్యానం బిఁక నేల తండ్రి ఫలమూ♦లాలీదళవ్యూహమే
ముఖ్యాహారముగా మలల్ నదులసాం♦పుల్ చూచుచుఁ దండకా
ప్రఖ్యాతాటవిఁ జొచ్చి కల్పలతికా♦ప్రఖ్యద్రుమచ్ఛాయలఁ
సౌఖ్యం బారఁగ నుందు నీకు నిట స♦త్సౌఖ్యంబు సంధిల్లు నాన్. ౯౭౮

కం శోకంబునఁ దాపంబున, వ్యాకులుఁ డై దశరథుండు ♦ నాత్మజు పంజే
పాకలితుఁ జేసి నోలెం, బ్రాకటచేష్టావిహీను♦పగిదిఁ ధరపై. ౨౯౫

శా.హాహాకారము నిండఁగా నృపతియి♦ల్లాం డ్రందఱుఁ జేరి పె
న్మోహంపుస్సతి కైక దక్క వగలో ♦ మున్గఁ, సుమంత్రుండు వ్యా
మోహోద్భూమత మూర్ఛ స్రుక్కఁ, నవలా♦మూఁకల్ దురంతవ్యథఁ
హాహా నాఁగ, సుమంత్రుఁ డంతఁ బటుకో♦పాటోప మేపారఁగన్ ౨౯౬

సుమంత్రుఁడు కైకను దూషించుట.

చం.కటకట పండ్లు గీటి, యెస♦కంబునఁ గెలు విడిచ్చి, కన్నులఁ
బొటచొట నిప్పు లుర్ల, మెయి♦సొం పటుఁ, బైవయి వెచ్చ నూర్చుచుఁ,
జిటచిటలాడుచుఁ, నృపతి♦చిత్తముజాడ నెటింగి, కైకకుం
బటపట గుండియల్ పగిలి ♦ బ్రవ్వలు వాటుగ వాక్ప్రవంబులున్ ౨౯౭

చం.హృదయము గాఢి పాఱ, నుడి♦యేటులు స్ఫుర్తము లెల్ల వ్రయ్య, దు
ర్మదచరితన్ పచించు నిటు ♦ స్త్రాణధవుఁ జగత్ప్రభుఁ దయా
సదనుని నాజిని విదునఁ ♦ జాలిననీ కొనరింపఁ జాలఁడు
ట్టిది యొకఁ డుండుగే ధరఁ గ♦డింది, యుజేమిటియూఁడుచానఁ జే. ౨౯౮

చం.తలఁకెడివాఁడు గాఁడు పసు♦ధాపతి శ్రేష్ఠముకీర్తి, నింద్రుఁడుం
బలె గలుసుంగ దుర్జయుఁడు ♦ వారిధి పోలె గుఁబంగ వట్టి యీ
బలియుని నీపుచేష్టలను ♦ భంగము పెట్టఁగ నెంతవాఁ డవే
తలఁతుఁ బతిఘ్ని వంచఁ జెసి♦దాన కులఘ్నివి గాఁ చె నెంకియున్. ౨౯౯

కం.కొడుకు లొకకోటి యుండిన, బడుఁగాకి విభు ననుసరింప ♦ భవ్యం బగు నీ
యెడ వరపుఁడు పుణ్యుఁడు నీ, వుడుగక కారింప వగునె ♦ యువిదా యిట్టుల్? ౩౦౦

తే. కాలఘ్నంబుఁ గనెంతు ♦ నిన్నిపపుంజు, నవల వయసునఁ బెన్న రా♦జ్యంబు నేత
ధర్మ; మిరాజు జీవించు♦తరుణమంఁ, గాపుపుఱుపంగఁ జూచె దా♦పాడి నేఁడు. ౩౦౧

ఉ. నీకొడుకే ధరిత్రిఁ గొన♦నీ, ప్రభుతం గనునీ, గ్రహంబుగా
లోకుల మ్మ్లె కాముఁ డెట♦లోలమతిం బరియించు నంద ము
చ్చీకుల మై చరించెద, మి♦నీ, నెటిమాలినసీపటీలో
నేకరణి న్వసింతుము ను♦ర్వీంద్రులు సజ్జను లార్యశాస్త్రముల్. ౩౦౨

కం.ఇట్టిభవచ్చరితకు హా,చిట్టలు ఛీతితలు ముదేల ♦ చీలదొ రెండై
తిట్టరుగా ఛీ యని నృపు,పట్టిం గారింపు నిన్నుఁ ♦ బరనుముసేంద్రుల్. ౩౦౩

కం.మామిడిని నలుకి గొడ్డట, దేమును బా లోసి పెంగ ♦ వెలయునె నీ పై
నీమాతయట్ల నీవును; నేమున త్రవియింపనొల్కొ. ♦ పెలారీ తేనెల్ ౩౦౪

కం.నినుఁ గన్నతల్లియగుణము, విని నారము పూర్వమునను ♦ విస్తుతకీర్తిం
గనినార మిపుడునీయెడ, ననిలా! యెటు దాఁప నౌ స్వ♦భావగుణంబుల్. ౯౮

చం.ఎఱుఁగమె నీదుతల్లికథ ♦ నెవ్వఁడొ సిద్ధుఁడు నీదుతండ్రికిఁ
నెఱి మృగకోటిపఁ ల్కెఱుఁగు♦నేర్పు ఘటింప వరంబు వ్వేఁగి దా
నెఱుఁగుచు నుండి పాన్పున శ♦యించిన వేళను బ్రోడిచాయ వ్రై
కొఱలెడిచీమపల్కులకు ♦ గొల్లిన నవ్వె నృపాలుఁ; డింతటన్. ౯౯

సీ. కినుక పెంపారి నీ♦జనని యాతనిఁ జూచి, యేల నవ్వితి విది ♦ యెఱుఁగఁ దెలుపు
మన్న నోదేవి! నే ♦ నాడరా దది చెప్పి, నంతన మఱణంబు ♦ నందువాఁడ
ననిన నాతనిఁ జూచి ♦ యపహసించెదె నన్ను, నేల నీ కింతటి♦యుల్లసంబు
చావుము బ్రదుకు మే♦చందమైనను గట్టు, చెప్పక విడి నందుఁ ♦ జేడె పలుక
తే. వరము లిచ్చి ప్రభునున కా♦వ్యాధి దెలుపఁ, బొడు గానిమ్ము చానసీ ♦ పడఁతి తోడ
చెప్పకు మటన్న నట్ల యా♦చెప్పి పెఁ విడిచి, హోయిగఁ జనించె ధనదునిఁ♦యట్టులతఁడు

చం.అనయపుఁజెట్టనేతఁ జలి♦యింతటిదానవు నీవు కావె? దు
ర్జనులు చరించుఁ ద్రోవను న♦నర్వివయంబున నోసి పాపిసీ!
జనపతి నేఁచె డీ విపుడు ♦ సన్యాసు లొల్లిదిబోలి పూఁపుఁగా
జనకునిఁబోలి బ్రహ్మణుని ♦ సంభము నుండిరి రక్ష నౌనుఁడుల్. ౯౯

చం.జనము విసంగఁ బల్కినఁ దా♦మెవాక్యము లాని నిన్ను, నీ
జననిని బోలఁ బోకు, మని ♦ యాస్థుఁడ గొయ్యిసు, నొరకోటకిఁ
ఘనతర పన్నగం బుఱుకఁ♦గా వెఱవం బ్రు సిమ్ము, చేఁ దా
జనిభుని లోకభ్రాం బలి ♦ నంకిట పెట్ట కిన్ని మ్మూనఁగకే. ౯౩

చం.వరములు పోల్పుపోఁ నని ♦ హాటజజాత్మ యుండఁ, కింతకున్
గురుతర మైన యంపుగుఁ ♦ గాఁ దెచ్చెను నీకటకీశ్వరుండు, దు
ర్భరబలశాలి జ్యేష్ఠ జన♦యిత్రిఁ దుఱుమ సమర్థుఁ డాతఁడే
చరమవచోనుకూ లాము♦ఖుఁడు ♦ ఒట్టపుఁ బాలువాగ నిమ్ము డేలెరీ! ౯౯

కం ధరణిపతిఁ దండ్రి. భాయు♦ను, వరిగిన శ్రీరామచంద్రు ♦ ఒడివులకును ను
స్థిర మై జగంబువఱకుం, బరిపాలము సేయుఁ గల్గు ♦ బరికింపు మెవరున్. ౯౯

ఉ. రాముఁడు గాన కేగినఁ బు♦రంబున నంతటివాఁడు గల్గఁ డో
భామిని! కాన రాజ్యమును ♦ బాలన సేయఁగ నిమ్ము రాముసే,
రాముఁడు రాజుఁగ యువ♦రా జయి తోడు పురాచరిత్రముఁ
దా మది నించి కానకు య♦థామతిఁ బోవుఁ దపంబు సల్పఁగన్. ౯౯

చం.నయముగ, నిష్ఠురంబుగ, మ♦నంబు గలంగఁగఁగ, నేలు మోడ్పునన్,
ఘనుఁడు సుమంత్రుఁ డాడినను ♦ గాఁకొమ పొంచదు, స్రుక్క దింతయున్
మనమున, నాస్యసీమ రుచి ♦ మార్పను, కింకను దింప దేమియున్
వనితే నిజాశయంబు నెఱిఁగన్ సమకట్టుట గిట్టవాయి ధైర్యమే. ౯౯౭

దశరథుఁడు రామునితోఁ బ్రసాదాదులు పంప సుమంత్రుతోఁ జెప్పుట.

తే. కైక మోము స్రుక్కఁ♦తాఁకంగ మనమఁగుంటఁ గనుఁగొని జనపతి ♦ కంటినీరు
జాలువాఱఁగఁ గ్రైయిఁ♦జాలవెఱచు, నార్పులను బల్కుఁ దనవగ♦మూహ చేసి.
కం.సూతా! సంగికొట్టుము, సీతాపతితోఁ♦ దగుగ♦ ప్రేమరతోఁ
బేతచతుర్విధసేనా, జాతంబులు నత్రపెట్ర♦సంభుంబులతోన్. ౯౯౯
కం.గాణాల రూపాజీవా[1] శ్రేణులు ధనసద్మశోజుల ♦ సిద్ధఱుపుమీ
భోణిమి వాసుపిసేసుల, రాఁజిసనఁగఁజేయ వస్తు♦వాసులతోడన్. ౧౦౦౦
కం.రామునియొద్ధికి తేజ మును, బాసుల గరిడీల రామ♦చంద్రునిమె చ్చా
నామనుజులఁ గరిపింపుము, హేమాదులొసంగి వారి♦కిచ్చకొలందిన్. ౧౦౦౧
కం.ప్రకటముగ నాయుధీయుల,[2] నేకటంబులఁ బౌరజనుల ♦ నాగింపు; వనా
టకు లగుబోయలఁ జెంచల, వికలత లేకనుపు రాస♦వీరుని వెంటన్. ౧౦౦౨
కం.కొంచుచుఁ గనుఁగొను మృగయుల,ద్రుంగుమఁ బలుఁదనులలోనఁ♦దోఁగుచునాస్వా
గించుచుఁ గస్తురి తేనెల, నించిరి రాక్షంబు మంచి ♦ యటు సుతుఁ డుండన్.
కం.మనుజులు పిట్టాడఁగ యా, వనము ల జరయించు రాము♦గ్రస్తునితోడన్
బనుపుము నాకుం గలదుఁ, ధనధాన్యము లెల్లఁ గొండు ♦ ఎద్ద సుఖింపన్. ౧౦౦౪
ఉ. మంచితలంపులుం దొగి స♦మంచితకీర్తిని యుజ్జ కోటఁ గా
వించుచు మానినవ్యూహకు ♦ విప్రచయంబుల కెల్ల నీతి సం
ధించుచు భూరివక్షిణల ♦ నిత్యమహాస్తుతో సదా ప్రసం
గించుచు హాయి నుండెడిని ♦ నీ డొకయించుక లేక కాసలోనన్. ౧౦౦౫
కం భరతుఁడు ధరణీరాజ్యము, బరిమును నిట నిల్చి సకల♦భోగంబులతోఁ
బరిమముగమ్మున నేలుతఁ, ద్వరపడుమీ రామవిభుఁడు ♦ వనములఁ గరుగున్.
చం.అనుచు ధరాధిపుం డిస భ♦యాకుల మైన మొగ మెల్ల వాడఁగాఁ
గనుకనిఁ బెన్విషాదమున ♦ గద్గద తోఁపఁగ నాల్క తొట్రిలన్
జనపతియాస్య మసై కని ♦ సాధువరేణ్యుఁడ! పీతమండపం
ద్యనిభము పాడురాజ్య మిఁక♦నాస్వగ మేటికి నాఁదపట్టకిన్? ౧౦౦౭

[1]రూపాజీవ = వేశ్య. [2]ఆ కుక్షి గలవారు = ఆ యొనగులచే జీవించువారు.

ఉ. సిగ్గు దొఱంగి క్రౌర్య మెదఁ ♦ జేర్చి వచించెడికైకఁ జూచి యో
యెగ్గులమారి! నెత్తిపయి ♦ నెత్తియు నెత్తఁగరానిమోపు నీ
విగ్గతి వెండి యేఁచెద వఁటే, చెనఁటీ! మును వేఁడినా వటే?
యగ్గలికంపుటీసుమెయి ♦ నాడెవవా చలపట్టి యీయెడన్? ౧౦౦౪

చం.అని కనరారఁ బల్కుమను♦జాగ్రణి గుబ్బెత యిబ్బడించుకిం
కను భవదన్వయంబునస♦కా నగరుండు నిజాగ్రపుత్రకుం
బనిచి మకీర్తి గాంచె నస♦మంజని నాగతి రామచంద్రుఁడ
జనుటయె రిక్తచేతులను ♦ సమ్మత మంచన భూమిపాలుఁడున్ ౧౦౦౫

కం.ఛీ యనుటను వినువారిలు,మాయురె యని లజ్జ దలలు ♦ నుణఁచుటయేఁ గై
కేయి గణింపద; యీయెడఁ, జేయలఁతిని వృద్ధమంత్రి ♦ సిద్ధాగ్ధుండున్ ౧౦౦౬

సిద్ధాగ్ధుఁడు కైకకు బుద్ధి చెప్పుట.

తే. భూపుమన్నన గలవాఁడు ♦ పుణ్యశీలుఁ, డనియెఁ గైకేయి! తెలిసిన♦యట్లు లేల
మాటలాడెద వాయస♦మంజఁ డేల, వెడలఁగొట్టంగఁబడియె నా♦విధము వినుము.

ఉ. ఆయసమంజుఁ డీనగరి♦యర్భకు లెల్లరు నాట లాడుచో
డాయఁగ బోయి వారిని గ♦డంకను దా సరయూజలంబులఁ
గూయిడుచుండ వైచి పసి♦కూనలు మున్నుచుఁ దేలి కొట్టుకో
గోయని యూర్చి వేఁడుకలు ♦ గూర్చును బుద్ధులు లేవ దుష్టుఁడై. ౧౦౦౨

ఉ. ఆతనిఁ జూచి నాగరిజ♦నావళి యెల్లను గోపగించి త
ద్భూతలనాథు నిట్లనియె ♦ భూమిజనంబులు నొండి సీతసూ
జాతుని నొండెఁ గోరికొని ♦ నాగఁగఁ బంపుము తక్కువారి నా
స్థాతలభర్త యిట్లనియఁ ♦ గారణ మే మిటు పల్కఁ జెప్పుఁడీ ౧౦౦౩

చం.ప్రకృతిజనంబులార! యనఁ ♦ బాత్థివసత్తము యేమి చెప్పఁగ
న్వీకటవిరుద్ధనర్తనుఁడు ♦ నీమతుఁ డాఁడెడియూరిబిడ్డలఁ
దికమికలాడఁ గొంచుఁ జని ♦ లేప్పనఁ దా సరయూజలంబులఁ
వికలుఁడు గాక ముంచుచును ♦ వేఁడుకఁ జూచెడి జచ్చు చుండఁగన్. ౧౦౦౪

చం.అని జనములో వచింప మను♦జాగ్రణి వారలతుష్టిపొందఁ బు
త్రుని సహభార్యుఁ గానలను ♦ ద్రోయఁగఁ జచ్చెడుదాఁక వాఁడునుఁ
గొని యొకకిట్లు నంపయును ♦ గ్రూరమహాటవులందు దిక్కుఁది
క్కుఁగఁ జనియించెఁ గందములు ♦ గూడుగ నాకులు వేళ్లు మెక్కుచున్. ౧౦౦౫

ఆ. పాపి యైన నీతిపుత్రుఁడు ♦ బాసె ధర్మాత్ముండు, సగరచక్రవర్తి ♦ చాన! చెపుమ
పాప మేమి రాము♦భద్రునియెడఁ నంటి, విట్టు లడవి కరుగ ♦ నెట్టుటకును. ౧౦౦౬

ఉ. మే మొకదోవ మేని నిర♦మిత్రుఁడు రామునియందుఁ గాన మో
భామిని! పోక నేర్చునొకొ ♦ పంకము చందురునందుఁ, బల్కు నీ
వేమియుఁ గాంచి యున్నయెడ ♦ నిప్పుడ రామునిఁ ద్రోచి పుచ్చ నౌ
భీమమహాటవీస్థలికిఁ ♦ బెంకెతనం బిది యేల దిక్కునన్. ౧౦౧౭

ఆ. సాధు వైనవాని ♦ సత్ఫలనిరతునిఁ, దేర నాపదలను ♦ గూరఁజేయ
గర్హహాని యగుటఁ ♦ దప్పక తెగఁగాల్చు, శక్రు తేజ మైన ♦ వక్రగమన. ౧౦౧౮

ఉ. కావున రాజ్యలక్ష్మిని వి♦భూతిఁ బ్రశాసనుఁ జేయు రాముఁ డొందఁగా
దేవిరో! యీసు మీను మిఁకఁ ♦ దేరకుఁ దెచ్చెద వేల హాపరి-
రావసిపోననీకు మది ♦ రాజసతీ! యపనిందఁ బాపుకో
నా విని కైక గాంచి నర♦నాథుఁడు సల్కు భృశార్తియుక్తుఁ డై. ౧౦౧౯

ఉ. ఈవచనంబు లెల్ల రుచి♦యింపవు గావఁట నీకుఁ బాపినీ!
భావన సేయ లేవు హిత♦పద్ధతి నాకును నీకు; దుష్ట మూ
త్రోవల లోభివృత్తి గొని ♦ త్రొక్కెదు, నీచపుఁజేత మాన వీ
కావల మేల కట్టుకొని ♦ కాతియ పెట్టిగ వెల్లవాగలన్. ౧౦౨౦

ఉ. నీవును నీసుతుండు నిఁక ♦ నెన్నిఁడు గొట్టుకొనుండు శాశ్వతం
బౌ వసుధాధిపత్యము దు♦రాశ్రకురాల! సుఖంబు నిశ్చముఁ
భూవిభుతఁ దిగ నిడి ♦ పోయెద రాముని సెంటఁ గాసకుఁ
నీవికటాధిపత్యమును ♦ నేర్వ నలే గన నొక్కపూటనేన్. ౧౦౨౧

కం. సచివుఁడు జనకుఁడు పలికిన, పచనంబుల నాఁకఁ బొంది ♦ పరమవివేకం
డచలధృతి రామభద్రుఁడు, వచియించెం దగ్గ్రియంబు వఱలెఁ బలికిన్. ౧౦౨౨

←→ కైక సీతారామలక్ష్మణులను వనమున కిచ్చుట. ←→

ఉ. ఏటికి మీర లెల్ల నట ♦ కెల్లసుఖంబులు వీడి దండకా
వాటిని సర్వసంగములఁ ♦ బాసి చరించుట మేము వెల్లఁగున్
గాటముఁగాఁగ మెక్కుచును ♦ గాలము ద్రోయఁగ నున్నవారు; నీ
కేటికి భ్రాంతి, యగ్గ మొకొ ♦ యేనుఁగు నిచ్చియుఁ ద్రాడు కోరఁగన్. ౧౦౨౩

ఉ. పంపఁగ నేల నాబడిని ♦ వాహినికోటుల, వాని కైక నా
ర్జింపఁగ నేన యూభరితుఁ ♦ జేర్చెద, నా కవి మోము చూచి! నె
ప్పింపుము నారచీరలను ♦ వేగమ సింహయు నగ్నిహోత్ర, నే
నింపుగ నుండువాఁడఁ బది♦యేనులు కాలుగుఁ గానసంబులన్. ౧౦౨౪

తే. రాముఁ డిటుపల్క వీని ప్రభా♦వమునఁ బొంగి, లోన నారులఁ గొనివచ్చి♦రాశరథికిఁ
గట్టుకో వీని వని యిచ్చెఁ♦దొక్క జనుల, యుధ్యమున సిగ్గు బిడియంబు♦మదిని గొనక.

ఉ. ఇవ్విధిఁ గైక హస్తమున ♦ నీయఁగఁ గైకొని నారచీరలఁ
దువ్వలువల్ దొలంగ నిడి ♦ తుష్టి మెయిఁ ధరియింప రాఘవుం
డవ్వల లక్ష్మణుండు మను♦జాగ్రణి తండ్రి గనుంగొనంగఁ దాఁ
జివ్వనఁ దాల్చె నారలను ♦ జిహ్మముసంపుఁ గులంక దీఱఁగన్. ౧౦౩౬

శా.పట్టుంబుట్టము గట్టి యున్న జనకా♦పత్యంబు వైకేయి యీ
పుట్టంబుల్ ధరియింపు మంచొనఁగినం ♦ బూఁబోణి సిగ్గుఁ వ్యధం
దొట్టఁ భీతిలె నాఁడుజింక నలఁ గ♦న్గొన్నట్లు లై వానిఁ దా
నట్టే చూచుచు, వెండి చేతఁగొని ధ♦ర్మాభిజ్ఞ చింతారితిన్ . ౧౦౩౭

కం.ఏమియుఁ జేయఁగఁ దెలియక, తా మది దూపిల్లి ధర్మ♦వర్మిని బాష్ప
స్తోమపరిపూర్ణలోచన, యై మఱి గంధర్వనిభుని♦భ్రాత్మహృదీశున్. ౧౦౩౮

కం.ఎట్టు లొకో మానిజనుల్, కట్టెర రీవల్కలములఁ ♦ గానల నని తా
ని ట్టట్టు త్రిప్పి వానిని, నెట్టును నేరకయ భ్రాంతి ♦ నెసఁగుచు మఱియున్.

ఉ. కైకొని యొక్కచీరఁ దన♦కంరముసం దవిలించి యొండు దాఁ
జేకొని కేల నేమియును ♦ జేయఁగ నేరక నిల్వ సిగ్గున
న్వే కని రామభద్రుఁడును ♦ నీజలోచన పట్టుఁజీర్షై
బ్రాకటకీర్తి దాన కొని ♦ వల్కలముల్ ధరియింపఁ జేసినన్. ౧౦౩౦

(శ్రీరాముఁడు దోడ్కొని పోవుట కని రాజకాంతలు వారింపుటఁ జూచి.)

కం.రాముఁడు రాఁగా తనసీయ,భామకుఁ జీరలను గట్టఁ ♦ ఱిరికించి యటన్
రాములు తమతమలోచన,సీమలు నశ్రువుల నించి ♦ చిడిముడిపడుచున్ ౧౦౩౧

కం.రామా! యెవ్వరు సీతా,భామను నిటుగాన కరుగఁ ♦ బలికిరి? యేలా
సీమాటిని గొనిపోయెదు? మామాటలు వినఁగదయ్య ♦ మానఁగదయ్యా.౧౦౩౨

కం.జనకునినిర్బంధముచే, ననములకు నీవు పోవ ♦ నత్తా! సీమా
అనయంబు నీమె నైనను, గనుఁగొని మే మూఱడిల్లఁ ♦ గాఁ జేయఁ గదే. ౧౦౩౩

కం.తమ్ముఁడు నీవును గాంతా,రమ్ములకుం బోవరయ్య ♦ రామారత్నం
బిమ్ముగ్ధ మృదులగాత్రి, వనమ్ముల మునిభంగి నెట్లు ♦ సనవెడిఁ బుత్రా. ౧౦౩౪

చం.వినఁగద వయ్య మాటలకు ♦ వీడుము జానకిఁ దండ్రి! మానుడిఁ
గొనవుగదయ్య నీవు నిటఁ ♦ గూరిమి నిల్వఁగ ధర్మబుద్ధి నం
చును నట నున్న భామ లను♦సూక్తుల వించును నాదరింప తా
ఘనమతి నారచీరలను ♦ గట్టెను సీతకుఁ దూర్యశీలకున్. ౧౦౩౫

సీత నారచీరలు గట్టఁగూడ దని వసిష్ఠుఁడు నిషేధించుట.

ఉ. చీరలు చక్కఁ గట్టుకొనుఁ♦సీతను నాఁగి వసిష్ఠమౌని యా
స్త్రూరచరిత్రఁ జూచి మగ♦రోషముమై నను బంళిపాంసనీ!
ఘోరకుశీల! యో చెనఁటి♦ కూళవిధంబున మోసగించియుఁ
జ్మోరమణుం బ్రచూణ ఱ♦సంస్థితి నొల్ల నచేల దుస్థతీ? ౧౦౩౬

ఉ. పోవఁగ రాదు రామువుపుఁ♦బోఁడి హృదీశ్వరు వెంటఁ, బట్టపుం
దేవెరి యైన నిజేశ్వరుని♦దివ్యమహోపన మెక్కుతక; గృహా
స్థావితథాశ్రమస్థులకు ♦ సద్గతిభార్యయ యూహ్యయూఁ గదా
కావున రాము మాఱు నతి ♦ స్త్రోతల మెల్లను నేలు చుండెడిన్. ౧౦౩౭

కం.అట్టిది కా దని జానకి, పట్టుగఁ బలెవెంటఁ జనఁగఁ ♦ బనిపూనిన మే
మెట్టును దోఁ జనువారము, పట్టసమే పోవు రామ♦భద్రుని వెంటన్. ౧౦౩౮

ఉ. జాయయుఁ దాను రాఘవుఁడు ♦ సాగెడిచోటికి నంతపాలకుల్
వ్యాయతవిస్తృదాసశక♦ాదిగఁ బోయెడివారు; పూర్వజుం
డేయెడ నుండు నవ్వనికి ♦ నేగు భవద్గతయుండు నానుజుం
డై యజినంబు వల్కలము ♦ లాకటఁ దాలిచి మౌనివేషియై. ౧౦౩౯

కం.అంతటఁ బౌఁజలు రాజ్యము, సంతియు జనతాఁహిశాప్రి♦యాస్త్రిక! నొని య
త్యంతాధికారమును ని,శ్చింతంబుగఁ జూపు చెట్టు♦నేమల విఁకనన్. ౧౦౪౦

కం రాముండు లేనియవ్వని,స్వామిని రాష్ట్రం బ చెప్పుఁ ♦ గానవదు; శ్రీ
రాముఁడు నిలిచినమనమె, శ్రీసూనితరాష్ట్ర మగును ♦ సిద్ధము సుమ్మా. ౧౦౪౧

చం.తనకును ప్రీతిపూర్వముగఁ ♦ దండ్రి యొసంగినరాజ్య మేల నే
యనువున స్వామి భరతుఁ♦ డాపలు కట్టుల యుండి నిమ్ము, నీ
తనయుఁడె యీమహీపతకిఁ ♦ దా నుపనుంచుట కల్లె నేని ని
న్నును జనతిల్లిగా నలఁప ♦ మూల్కొనుఁ గాక కనుఁగొమ్ము నానుడిన్. ౧౦౪౨

తే. నేలనుండియు నీ వెంత ♦ నింగి కిపుడు, మిడిసిపడినను భరతుండు ♦ మిటుకులాఁడి
పితృకులాచార ధర్మసం♦వేది యేల, రప్పు నడమను స్థిరంబు ♦ ముప్పు గదుర.౧౦౪౩

కం.కొడుకునెడఁ బ్రేమకతమున, నిడుములు తెచ్చిపలవి వాని ♦ కిది యెఱుఁగ వొకో
వుడమిని రాము భజింపని,జడమతి యొకఁడేని లేఁడు ♦ సత్యము కైకా. ౧౦౪౪

చం.కనియెదు గాక నీ వివుడ ♦ కైక! వసుంధరఁ గల్లుగొడ్డులుఁ
జనములుఁ బౌములుఁ శకున♦సంతతులుఁ రఘురాము వెంబడిఁ
జనఁ బురి బాసి చెట్టులును ♦ సత్ఫలపల్లవపుష్పకోటితో
నెనయిక లేక రామవిభుఁ ♦ డేగడితోనకు నున్నుఖంబు లా. ౧౦౪౫

కం.ఇమ్మీ భూషణములు గై, కొమ్మీ నారలను పురలఁ ♦ గోడలిచే వం
చమ్మునిల్లిజ్జఁ డావస,నమ్ములఁ గట్టంగ సీత ♦ నాతెఁ ననియెన్. ౧౦౪౬

ఉ. రామునిఁ జొక్కనిం గద యు♦రణ్యనివాసముఁ జేయఁ గోరి, భీ
భామినితోడ నేమి పని ♦ పాపకులే? నిజాధినాథుతో
సీమహిళాసతిం సమును ♦ నెప్పటియట్లుల రా సలంక్రియా
శ్రీమహసీయ గై చనుఁ ♦ జె ల్వెసబాయక సర్వసుక్ష గై. ౧౦౪౭

కం.చీనసంబులు నుపవీరబర్హ,స్థానంబులు భూషణములు ♦ దానీజనసం
ధానంబులు సుల్ తప్పఁ బి,స్థానంబులు గూడి సీత ♦ ధవు వెంటఁ జనున్. ౧౦౪౮

కం ఎందాని కాయమున నీ,వెరవణ్ణిని సీత దాల్పు ♦ వల్కలముల నో
తరుణీ! యుచితము లేకన, లోరతోఁ దగు నాలి నిటుల ♦ లొయ్యలి కీయన్?

కం.అని గురుఁడు విస్రముఖ్యుం, డసమాటల నాస్థ నిపిక ♦ యలిపి ధరించెఁ
దనపతి చనియెఁడి తెలుపుటఁ, జనఁ గోరుట నాఁచీ ♦ సంతస మూరిన్, ౧౦౫౦

సీతకు నారచీర లిచ్చుటకు దశరథుడు క్రమను నిందించుట.

కం.ఆచీర లట్లు సీత స,మీచీనములిఁ ధరింప ♦ మిక్కిలి జనముల్
వాచాపాపుష్యంబునఁ, జీ చీ యసి దశరథుం డ♦ నిందించుచు నేడ్వఁగ ౧౦౫౧

శా.ఆనాదం బలిదుస్సహం బగుచుఁ దా ♦ నాలించి భూపాలుఁడుఁ
మానఁ జేయమున్ పై యశెంబుపయి ధి♦ క్కారంబుఁ బ్రశ్నం, గడుం
బూనఁ డిక్ష్వాకు సంతోషగోగ నని యా♦పూబోటి యీనారల
న్నేనం దాలిచి పోదగాదు వనికిఁ♦ నిక్కంబు సు మ్మంతయున్. ౧౦౫౨

కం.పాప నెఱపూపనయినుది, పాపము! సుకుమారి సీత ♦ వసి కడుఁగంగా
నోప దని కూడ వని కడుఁ, బోపం బసి నిజము గురుఁడు ♦ పలికం గ్రాఁగా. ౧౦౫౩

మత్తకోకిలము. భూపచంద్రముపుత్రి యై ధరఁ ♦ బుట్టి నాఁపవిత్ర యు
పాప మెట్టి యొఱుంగ నట్టిది ♦ చాల శ్రీమతి యేరి కే
సాపముం బచరించెనే యిటు ♦ నిక్కలంబులతోఁ జితఁ
దాపసి బల నల్లుఁ గానఁ ♦ దా సభాస్థలి నిలఁగలఁ? ౧౦౫౪

మత్తకోకిలము. చేసినాఁ డన నీకు బాసను ♦ సీత నారలతో వసి
వాసముం బచరింప, నీగల ♦ బంటి పట్టున[1] వేటకే?
తా సుఖంబుగ సర్వరత్నవి♦రాసనంయుత యై చనుఁ,
గాసి యేటికి నొంద? నారలు ♦ గట్ట కుండెనఁ గావుతిన్. ౧౦౫౫

ఉ. కాటికిఁ బోవ నా కివుపు ♦ కాలము దాపుగ రాఁగ నూళ్ళ నై
పాటి దొలంగ ఘోర మగు♦ బాస యొనర్చిన నిచబుద్ధి, నా

[1] బంటిపట్టు = నిర్బంధము.

మాటయె నన్నుఁ గాల్చెడిని ♦ మానక వేణువు దానిపు వ్వోనఁ;
బాటిల కున్నె దుఃఖములు ♦ పాపపు జేంతలమాటఁ బట్టినన్? ౧౭౫౬

క్ష్మం.అల్లీల బాసలం గొని, యిల్లీలను బేరుఁ బెంపు ♦ నిందును నందుఁ
బొల్లవడఁ జేయువరములఁ, బిల్లతనముచేత వలచి ♦ న్రైలెదు కంటే. ౧౭౫౭

ఉ. మాటకు నైనఁ జూత మొక ♦ మాటు రఘూత్తమునందుఁ బాపముం
బాటిలె నందువేఁ దెలుపు ♦ మా కనుఁగొందము, పల్కు వింప మీ
పాటలగంధియందుఁ గల ♦ పాప మొకం చయినఁ, దురాత్మురా
లా! టకటాంకు మాస విది ♦ లక్షణమే నుగనాల[1] నైనచోన్. ౧౭౫౮

తే. హితచరిత్రక హరిణాక్షి ♦ మృగపులతేల, బాల సాధుతపస్విని ♦ పార్థివేంద్ర
కన్య భూసుత మిక్కిలి ♦ కరుణ గలదు, పాప మెయ్యది గంటివే ♦ పగుపతకును?

శా. ఓసీ రామవివాసనాకలిత సా ♦ పోషం బె యూగ్రాంతముఁ
గాసిం బెట్టఁగఁ జాలి నారకమునం ♦ గ్రాఁచుఁ నినుఁ, వెండియుఁ
శ్రీసీతాసతి లోభబుద్ధి నిటు క ♦ స్థిం బొట్టఁగాఁ గల్గునీ
దోసంబుల్ నిను నేమి చేయఁ గలుగుఁ ♦ దుర్దాంత మై యెంతయున్. ౧౭౬౦

కం. రాముఁ డభిషేకమున్నై, యీమేడకు నచ్చియున్న ♦ యెడ నాతనితో
రామా! వనికిం బో మ్మం, నామాటయె వింటి వన్య ♦ మాడవు కాదే. ౧౭౬౧

మ. వినవే రామవినాసనం బొకఁడ న ♦ న్వేఁడంగ నీకొంటి, నీ
వనఘుఁ సీతను వేఁడ, వేఁ బ్రతిన వే ♦ యుఁ; దాఁటి యీమేర యీ
ననజాతీమణి నారచీరలను ని ♦ ల్వం జూడఁగాఁ గోరుటఁ
జనఁగాఁ జూచెదు దుర్గతిం బడఁగ, నిఁ ♦ జెరించునే కాలుఁడున్. ౧౭౬౨

కం అని విలపించుచు బహుళా, గ్నిని గుందుచు దశరథుం డ ♦ లివ్యథ నిల వ్రా
లినఁ గని జనకునితో నిటు, లనియుఁ శ్రీరామచంద్రుఁ ♦ డతివినయమునన్.

రాముఁడు తనతల్లిని గాపాడు మని తండ్రిని వేఁడుకొనుట.

సీ. నాతల్లి కౌసల్య ♦ నన్యగుణాకల్ప[2], సాధుతపస్విని ♦ సత్యశీల
యిదివఱ కెన్నండు ♦ మదిదుఃఖ మెఱుఁగదు, నే నెడఁ బాయుట ♦ నేఁడు మొదలు
పుత్రశోకంబునఁ ♦ బొగులుచు నుండును, నేఁ జెప్పి నయది ♦ యెట్టు లైన
నాదుఃఖమున మరణంబు సంచక యుంచ, నీమెను బాలింపు ♦ మీ మహాత్త

తే. నిన్ను మది నైన నెపుడు నిం ♦ దింపఁ బోదు, నన్నుఁ దలచుమఁ దలచుచు ♦ నన్నగిల్లి
కాలుపురి కేగ కుండఁగఁ ♦ గావ వయ్య, నాపుత్రార్థన సోదర ♦ నాథచంద్ర.

కం. అడవులలోఁ దిరుగుచు నే, నిడుములఁ బడు చుండు ననుము ♦ నెంతోవసటఁ
బడుచుఁ గృశించుచు ననుఁ గన, గడుఁ దమిగొను నాదుతల్లి ♦ గావవె దేవా.

[1] మగనాలు = పతివ్రత. [2] సుగుణాకల్ప = సుగుణులే యాభరణములుగాఁ గలది.

ముని వేషధరుం డైనరాముని జూచి దశరథుఁడు దుఃఖించుట.

క్ష్మ.అనురాముని వచనము విని, ముని వేషముఁ గొనినయతని♦మోముం గన లే
కను[1] బల్క నేరకయు నాఁ,డ్రును దానుం ద్రెల్లి ధరణి♦ రూఢపుమూర్ఛన్.

ఉ. ఇంచుక తేఱి భూమితన♦యేశునిఁగూర్చి మహీశుఁడుం బ్రలా
పించు నయో పురాకృతము♦ వ్రేపక పోవునె నన్ను, లేఁగలఁ
గ్రించుతనాన నెన్నిటికిఁ♦ గీడుగఁ బాపితి నొక్కొ గోవులఁ,
గొంచక యెన్ని ప్రాణులకుఁ♦ గూర్చితినో దురితంపుహింసలన్. ౧౦౬-౭

ఉ. వెల్లెడివాఁడు తేజమున♦ వీతవహ్ని డన నాదుపుత్త్రఁ, డీ
నల్లురుఁ జూడ నాయెదుట♦ నారలు గట్టుకొనంగ సైచెదఁ,
నీల్గను గైక బారిఁ బడి♦ నిర్భరదుఃఖ మిఁ కొండు గల్గునే?
కల్ల దనాగతం బయిన♦ కాలమునఁ మరణంబు దేహికిన్. ౧౦౬-౮

కం.వంచించి నన్ను స్వార్థం, బెంచి కటా కైక యొకతె♦ యీయున్నప్రజా
సంచయముం గారించెడి, నంచును రామా యటంచు♦ నశ్రులు నించెన్.౧౦౬-౯

కం.రామా యని యొకపరి పై, నేమాటయుఁ బలుక లేక♦ యేడ్చి సుమంత్రుఁ
భూమీశుఁ డనియెఁ దెమ్మా, రామున కుపవాహనయోగ్య♦రథ మొం డిటకున్.

కం.కొని చని మహానుభావుని, జనపదముల నెల్లఁ గడచి♦ చని యట విడుమీ
యనవుడు నాతఁడు తేరిం, గొని తేరఁగఁ జనిన ననియెఁ♦ గువలయపతియున్.

ఆ. నోరు లేనివాని♦ వీరుని నడవులఁ, దల్లిదండ్రు లిట్లు♦ దలఁగఁ ద్రోయ
నరసి సాధుగుణుల♦ యమలగుణంబుల, ఫలము నిట్టి దనుచుఁ♦ దలఁచువాఁడ.

క్ష్మ.త్వర త్వర కార్యముఁ జేయఁగ, వెరవరి యగుసారథియును♦ వేవే తేరిన్
దురగములఁ బూన్చి ధరణీ, శ్వరచంద్రముఁ డుండునింటి♦వాకిట నిలిపెన్. ౧౦౭౩

కం.కనకాలంకృతిభూషిత, మును బరమజవాశ్వయుక్త♦మును నరదంబున్
గొని వచ్చితి రాముని కై, యని యాతఁడు విన్నవింప♦ నాశ్చర్యవుఁడుసన్ ౧౦౭౪

సీ. విత్తకోశాధ్యక్షు♦ సత్తము దేశకా,లజ్ఞు నిశ్చితుఁ బిల్చి♦ ప్రాజ్ఞ వర్య
వెల గలనగలు దు♦వ్వలువలుఁ బదునాలుఁ, గేడుల కగుసట్టు♦ లిలతాఁగి
కీయఁగఁ గొనితెమ్మ♦ యీ వన నతఁ డేగి, యన్నియుఁ గొని వచ్చి♦ యప్పగింపఁ
గోడలి కన్ని యా♦కునలయపతి యిచ్చె, నిచ్చిన వానిని♦ బుచ్చుకొనుచు

తే. మేలిభూషణములఁ గొన్ని♦ మేనఁ దాల్చి
మెఱుపునకు మెఱుఁ గిచ్చిన♦మేల్మి దనర
వెలిఁగెఁ దత్కాంతి గృహ మెల్ల♦ వేగుఁబోక
బాలసూర్యునిచే మిన్ను♦ వలులునట్లు. ౧౦౭౫

---

[1] లేకను = లేకయును. ను సముచ్చయము.

కౌసల్య సీతకు ధర్మోపదేశముఁ జేయుట.

కం.డెందమునఁ జింత యేమియుఁ, జెందక నిలుచున్న న్నుమను ♦ సీతను దనుఁ జే
రం దిగిచి కోసలాత్మజ, పొందుగఁ గౌఁగిటను గ్రుచ్చి ♦ పొలఁతుక కనియెన్.

కం.కలిమియు సౌఖ్యము సతతము, నలువుగఁగూర్చుఁగను బ్రాణ♦నాథుఁడు తీవిఁ
గులుకుచు, సిరులు దొలంగినఁ, గులటలుగద పతిని దూఱు♦గుణహీనసతుల్.

కం.తొలుత సుఖ మనుభవించియుఁ, గలికీ! మతిపతి కెదేని♦కష్ట మొదవుటఁ
దొలఁగ సుఖ మతని నిందలు, పలుకుట పాయుటయు స్త్రీస్వ♦భావము తల్లీ.

ఉ. బొంకులపుట్టినిం డ్లయి స్వ♦పూరుషు గేలిగ వెక్కిరించుచుఁ
గొంకక దుష్టచింతనల♦కుఁ నిధు లై భృశగూఢచిత్త లై
మంకుతసంబునఁ వయసు♦మంపున రోయఁగఁ జేయుచుండు రే
ణాంకముఖుల్ నిమేషమునఁ ♦ బ్రాణముపోలెను జూచుభర్తనేఁ. ౧౦౭౯

చం కులమునమాత్స్వముం గన, ర♦కుంఠితరక్తి విభుండు సేయుచె
య్వుల మదిఁ జేర్చ, రాత్మవిభు♦నుజ్జ్వలపాండితి మెచ్చ రెంతయుఁ
నలఁపరు పాణిసంగ్రహము ♦ దత్తధనాదుల నెంచ రాత్మలఁ
జలజదళాక్షి! తాఁగ లగు♦చంచలచిత్తలు మత్తకాశినుల్. ౧౦౮౦

కం.పతిహిత యయి శీలంబును, శ్రుతమును సత్యంబు శమము ♦ సొబగును గలయా
పతినత్నిరత్నమునకుఁ, బతి యొక్కఁడె పరమగతియుఁ ♦ భావనగతియున్.

కం.అక్కట నాదుతనూజుఁడు, దిక్కఁజి వనవాసియగుట ♦ దెప్పకు మమ్మా
రొక్కము గలిగిన లేవడిఁ, జిక్కిన దైవత మతండె ♦ చెలువా! నీకున్. ౧౦౮౨

కం.అత్త వచించిసమాటలు, చిత్తంబున నిలిపి సీత ♦ చేమోడ్పునఁ దా
వాత్తించి దనదుచూ పా,మత్తచకోరాక్షియందు ♦ మానుగఁ బలికెన్. ౧౦౮౩

ఉ. అత్తరొ! మున్ను వింటి జన♦కావసథంబున నుండి భక్తిసం
పత్తిని వల్లభుం గొలుచు♦పద్ధతు లన్నియు, మీరు చెప్పి న
ట్లత్తినరక్తిఁ గొల్చెద న♦నార్యలతో సరి చేయఁ బోకుఁడీ;
వుత్తునె ధర్మము, దొలఁగఁ ♦ బోవునె వెన్నెల చంద్రుఁ బాయుచున్? ౧౦౮౪

తే. తండ్రి లేకున్న వీనా♦వంబు లేదు, చక్ర మెడసిన శకటంబుఁ ♦ సాగఁబోదు
కువలయాక్షికినూర్గురు♦కొడుకులున్నఁ, బ్రాణపతి లేమి సౌఖ్యంబుఁ♦బడయరాదు.

కం.మితముగ నిచ్చును జనకుఁడు, మితముగఁ దల్లియును నుతుఁడు ♦ మితముగ నిచ్చున్
మితి లేనినుఖము నిచ్చెడు,పతినిఁ భజియింప దెవతె ♦ పరమపవిత్రా. ౧౦౮౬

కం.వింటిని బెద్దలవలనను, మంటిని సద్ధర్మగతిని ♦ మతి విభు నేలా
గెంటసము లాడుదును; వా,ల్గంటికి దైవత మనంగఁ ♦ గాంతుండ కదా. ౧౦౮౭

కం.అన విని వనటయు నెఱమియుఁ, బెనఁగొనఁ గౌనల్య బాష్ప♦వితతులు రాల్వఁ
గని సనతులలో నుండెడి,జననికి వలగొనుచు రాము♦చంద్రుం డనియెన్. ౧౦౮౮

శ్రీరాముఁడు కౌసల్యాదిమాతలయొద్ద సెలవు తీసికొనుట.

ఛ్ఞ.అడలకు మమ్మ! నాజనకు ♦ నాదర మొప్పఁగఁ జూడవమ్మ, నా
కడవుల నాలుగుం బదియు ♦ నబ్బము లేఁగెడి నీదునిద్రలో,
వడిఁ జనుదెంచి మిత్రహిత♦వర్గముతో వెలయంగఁ గాంతు వం
చడ లుడుగంగఁ బల్క తన♦యంబవిధంబున నేడ్చువారికిన్ ౧౦౮

కం.మున్నా చేఁబదితల్లుల, కు న్నతుఁ డై మోడ్చి కేలు ♦ కొమరుగ ధృతిసం
పన్నుఁడు ధర్మయుతం బగు, నన్నెఱి వచియించె వారి ♦ నందఱఁ గనుచున్.

కం.జ్ఞానము లేమినొ, చనవునఁనో, సీతి దొఱంగి పలికి ♦ యుండిన మిమ్ముఁ
నానేరము తమియించుచు, నానతి నా కిడుఁడు తల్లు♦లారా! కరుణన్. ౧౦౯

మ. అనినఁ రాముని మాటలఁ గని సరో♦జాక్షుఁడు భృశార్తి మహా
నినదం బొరఁగఁ గొంచ ల ట్లఱివ ము ♦ న్నిస్తుల్య వాద్యధ్వనిఁ
గొవ బొభూమిధ వేంద్రుహర్మ్యము మహా♦కోలాహలోపేత మై
వనజా తాయతలోచనానికరా♦ననస్ఫూర్తి సొంపాఱుడున్. ౧౧౦

మమిత్ర లక్ష్మణునకు రాముని వెంటఁ బోవ ననుజ్ఞ యిచ్చుట.

కం.రాముఁడు సీత కృతాంజలి, సౌమిత్రియు దైన్య దుఃఖ♦సంతాపములఁ
భూమీశ్వరు వలగొని శ్రద్ధామతిఁ జరణముల స్రాలి ♦ తగుగతిఁ బికపన్.

కం.జవకతనూజను దమ్మునిఁ, దనసల్లితి మ్రొక్కఁ బనిచి ♦ ధైర్యకథం డై
వనజీతఁడుండు తానును, వినయముఁ బ్రమిస్కరించె ♦ వెలఁదుకమిన్నన్.

కం.అనుపదమున లక్ష్మణుఁ డిఁక, ఘనధిక్కని జాగి మ్రొక్కి ♦ కౌసల్యకు, వెం
డిని దనజనని సుమిత్రకు, వినయంబున మ్రొక్కెఁ ధృతి♦విపులం బగుమన్. ౧౧౩

ఆ. వందమానుఁ డైవ♦సంపనుఁ జూఁచఁగ, దిగిచి యస్త్ర ములిల ♦ నగిపృతోడ
శిరము మూచుకొనుచుఁ ♦ చరుఁబోలుతల్లి ను,మిత్ర హితెముఁ గోరి ♦ పుత్రు ననియె.

సీ. నిఖలనుహృ త్తతి ♦ నియతానుపర్వి, రాముని తోఁ ♦ వనమ్యములకుఁ
బోవ జన్మించి[1] ♦ పో మ్మన లచ్చెర, నేనుఱఁ దెవు నుమీ ♦ యుష్మ ద్ధైన
వీమసంబున నేని ♦ రాముఁ జేసి వనాళి, వ్యవసితయైన సమృద్ధి ♦ నెసఁగు చున్న
నీతండె గతి నీకు ♦ నెల్లెడ నర్థంబు, శ్రేష్ఠానువర్తి వై ♦ చెలఁగు చుంట

తే. పుత్రక! సనాతనం బైన♦పుణ్యమృ త్థ
మీకులంబున నిదియ సు♦మ్మీ తలంప
దానమును యజ్ఞదీక్ష యు♦ద్ధమున మృతి య
టంచు బోధించి పో పొ మ్మ ♦ టంచు మఱియు ౧౧౮

[1]అవతారికావాక్యము చూడు బా. ప. ౪౦౩.

తే. రాముఁడ యేఱుంగుమీ దశరథుఁడు నిజము
వను దలంపు మా జనకునితనయఁ బుత్ర!
యటఖియు యయోధ్య యంచు నీ వాత్మఁ జూడు
పోయి రమ్ము యథానుఖముగను దండ్రి.[1] ౧౦౯౪

చం.అని సుతుచిత్తదార్ఢ్యమునకై యిటు బోధము చేయ నంత నా
మనుజనరేణ్యు రాముని సుమంత్రుఁడు మాతలి యింద్రునట్లు స
ద్వినయమున స్వచించె నదె తే రరుదెం డెట కేగ నాజ్ఞ చే
సిన వట కేన తోలెదను జేయుఁడు తొందర యాల మేటికిన్. ౧౦౯౯

సీతారామలక్ష్మణులు తేరెక్కి వనములకై పోవుట.

చం.వనముల నాలుగుం బదియువర్షము లుండఁగ మీర లివ్వుడే
చనుఁ డని చెప్పిఁ గైక, యది సాగుత నేఁడు మొదల్ల రాఘవా,
యన నిననన్నిభం బయి యనంతమణీమయ మూశతాంగముల్
జనకతనూజ యెక్కి నరుసంబున భూషణభూషితాంగి యై. ౧౧౦౦

కం.అసలోపమాన మగుచుం, గనకమయం బైనరథము గొసల్యానం
దనుఁడును సుమిత్రపట్టియు, ననుమానము లేక యెక్కి రత్యుత్సుకతన్. ౧౧౦౧

కం.వనవాసార్థము పతితో, ననుగమనము సేయునతికి నవనీసుతకున్
జనపతి మామ యొసంగిన,యనుపమభూషణములును మహాధనచయముల్

కం.ఆయిరువురకవచంబులు, నాయుధములుఁ జర్మయుక్త మగుగుద్దలియున్
వే యుంచి రరదమున నా,చాయం గని తేరు దోలె సారథి వడిగన్. ౧౧౦౩

చం.అనిలజవంబునం బఱచునట్లు సుమంత్రుఁడు దోల నయ్యయో
ధను బలితంపుమూర్ఛఁ గొని రందఱు పౌరులు వేడ్కఁ జూడఁగ
చ్చినజనముల్ బలంబులు వి శేషవుఁగాలము, క్రుద్ధమత్తదం
తినిచయవాజిశింజితము నెక్కొనె సంకుల మైనయాపురిన్. ౧౧౦౪

రాముని పోకకుఁ బ్రజలు దుఃఖించుట.

ఉ. రాముని వెంట నెండలను గ్రాఁగినవారలు నీటికిన్వలెఁ
వే ముదుసల్లు బాలురును వీడక పాఱిరి, యశ్రుపూర్ణ మూ
మోముల నార్తనాదముల మోరల నెత్తి రథంబుచాయకున్
రాముని తేరు వట్టుకొని ప్రక్కల వెన్కల వ్రేలి కొందఱున్ ౧౧౦౫

కం.పోవుచు సీగతిభృశదుఃఖావేశవినష్టసత్త్వ లై సూతునితో
నీవిధమున వాకొందురు, పోవయ్య సుమంత్ర మెల్లఁ బుణ్యం బగుతన్. ౧౧౦౬

[1] ఈపద్యమునకుఁగల యర్థములు సంగ్రహముగఁ బీఠికయందుఁ దెలుపఁబడెను.

ఉ. ఎన్నఁడు చూడఁగాఁ గలమొ ♦ యీరఘురాముని మోముఁ గ్రమ్మఱి
దిన్నగఁ దోల వన్న! యిటు ♦ తీవర మేటికి రన్న! పగ్గముల్
మన్ననఁ బట్ట వన్న! యొక♦మా టయినం గనుఁగొందు మిప్పుడే
సన్నుతశీలుఁ డైనరఘు♦చంద్రముచారుముఖారవిందమున్. ౧౧౦౭

సీ. రామునితల్లికి ♦ రాయియో యిను మొండెఁ, గాఁబోలు గుండియ ♦ గాకయున్న
దేవగర్భోపముఁ ♦ డీ వసజాతుండు, వనికి నేగఁగఁ బెట్టి♦పడక యున్నె
కాంచనసగము న♦ర్కప్రభ పాయని,చంద మై తినాథుఁ ♦ జోయవోలెఁ
గొనకొని వెన్కొని ♦ చనియెడి యీమె పో, ధన్యాత్మురాలన ♦ ధరణియందు

తే. నార లక్ష్మణ నీవె కృ♦తాస్త్రుఁడ విల, ననయమును బ్రియవాదిని ♦ ననుఁగు భ్రాత
దేవసంకాశు నిర్మల♦భావమునను, బరిచరింపఁగఁ జనెదు నీ♦భాగ్య మహాహా!

కం. రామునితో నీపోవుట, యే మానుగఁ బరమసిద్ధి♦హేతువు కల్యా
ణామల బీజం బిదియే, పో మానక నాకమార్గ♦మును నని వనటన్ ౧౧౦౯

కం. ఉడుగక కనులను బొడబొడ, జడిగొని వర్షించుబాష్ప♦జలములు పోవం
దుడువఁగఁ జాలక రాముని,బడి నేగిరి పౌరు లెల్లఁ ♦ బటుదుఃఖమునన్. ౧౧౧౦

→ దశరథుఁడు శ్రీరామునిఁ జూడ వచ్చుట. ←

ఉ. రామునిపోకఁ గందు నని ♦ రామలతో నిలు వీడి వచ్చి ను
గ్రామసమానుఁ డాజి తన♦దాపున బద్ధమతంగజార్భ మా
భీమకరేణుకారవము♦ పెల్చిన సారసపత్రిలోచనో
ద్దామనినాదముల్ చెలఁగఁ ♦ దద్దయు గ్రస్తమృగాంకు నట్లు లై ౧౧౧౧

కం. అరుదెంచుతండ్రిఁ గనుఁగొని, స్థిరమతి రాముండు నూతుఁ ♦ దీవరపటిచెఱ
దురగరథంబులఁ బోనిమ్మి, సరగున నీ వంచు నట్ల ♦ నలిపె నతండున్. ౧౧౧౨

కం. తోలుము తోలు మటంచును, వాలాయింపఁగను రామ♦భద్రుఁడు జనముల్
తాళుము తాళు మటం చన, నేలీలం జనక నూతుఁ ♦ డిటికిఁ న్నడుమన్. ౧౧౧౩

కం. హరిఖురరథోత్థిత జనముల,చరణాహతిఁ జేగుదుమ్ము ♦ జనసంచయని
ర్భరశోకజాతఘనరస,నరిదాళి నడంగెఁ బుడమి ♦ జంబాలముగన్. ౧౧౧౪

శా. హాహా నిస్వనపూరితం బగుననో♦ధ్వాపట్టనంబందు సీ
తాహృన్నాథుప్రయాణవేళను నితాం♦తద్యూన మయ్యెం బ్రజా
వ్యూహం బెల్ల, విసార[1]సంక్షుభిత మం♦భోజాళి నా నావరా
రోహుల్ గన్నుదోయి గార్చెను మహా♦క్రూరంపుశోకవ్యధన్. ౧౧౧౫

ఉ. ఏకమహంబుతోడిజన♦బృందము నెల్లను గాంచి తోడు శో
కాకులచిత్తుఁ డౌచు మొద ♦ లంటఁగఁ గొట్టినవృక్షుమంబలెఁ

[1]విసారము = చేప.

జోక దొఱంగి వ్రాలుడును ♦ జూపఱు హోయని యేడ్వ సాగి ర
స్తోకముగాఁగ తేఁడు భృశ♦దుఃఖతుఁ డై ధర సోలి యుంటకున్. ౧౧౧౬

కం. అయెడఁ గొందఱు కొన,ల్యా యనుచుఁ రామ రామ ♦ యని కొందఱు దుఃఖా
యితమతులై యేడ్చిరి,హోయని యంతఃపురంబు♦నువిదలు కలఁకన్. ౧౧౧౭

ఉ. భ్రాంతమనస్కుఁ డై వెనుక ♦ వచ్చునృపాలునిఁ దల్లి జానకీ
కాంతుఁడు పాశబద్ధ మగు♦కర్కకిశోరము దల్లిఁ జూచున
ట్లెంతయు ధర్మరజ్జుల న♦హీనముగాఁ బరిబద్ధుఁ డౌట నే
ర్తాంతములం గనిం గనఁడ ♦ యంతగఁ గానఁగ నొల్ల కుండుటన్. ౧౧౧౮

తే. యానముల వచ్చుటకుయోగ్య ♦ లయ్యు రిత్త,గాళ్ల వచ్చెడివారి ను♦ఖంబు గలిగి
శోకభరితుల రాముండు ♦ చూచి సూత,తోలు తోలు మటంచును♦దొందరించె.

తే. కోలపోటును సైఁపని♦కుంజరంబు,పగిది జనకుండు జననియుఁ ♦ బడెడిదుఃఖ
ములను జూడంగ నోపండ ♦ జలజలోచ,నుండు రాముండు కరుణాత్మ♦కుండు గాన.

ఉ. కట్టఁగఁబడ్డలేఁగకయి ♦ కాంఱును బాఁతెడిగోవువోలె నా
పట్టపుదేవి తేరుబడి ♦ పర్విడుచుం దనయా! రఘూత్తమా!
పట్టి! కుమార! లక్ష్మణ! కృ♦పాపర! యయ్యయొ తల్లి జానకీ!
యెట్టు సహింతురా యనుచు ♦ నేడువ రాముఁడు చూచెఁ బల్మఱున్. ౧౧౨౧

తే. నిలు నిలు మటంచు నఱవంగ ♦ నృపతి పిఱుఁదఁ
బద పద మటంచు రాముండు ♦ పలుకు చుండ
బండికలుదోయిఁ బిక్కిన♦వానిభంగి
మిడికెను నుమంత్రుమన మంత ♦ నుడుకు గదుర. ౧౧౨౨

ఉ. క్రమ్మఱి నీవు పోవఁగ ధ♦రాపతి నిన్నని యేల యాళితాం
గమ్మును నిల్పవైతి నుడి ♦ గైకొన వేటి కటన్నఁ జెప్పనా
నెమ్మది నీదువాక్యములు ♦ నే వినఁగాన నటంచు, నేల నా
నిమ్మహితార్తి దీర్ఘ మగు♦నేనియు దుస్సహ మాను తేనికిన్.[1] ౧౧౨3

చం. అని రఘురాముఁ డాడఁగ శ♦తాంగము వెంబడి వచ్చు నెల్లరిఁ
సనయతఁ నిల్వఁ జెప్పి రభ♦సంబుగ బోవుగుఱ్ఱాల సూతుఁడఁ
ఘనరయ మూరఁ దోలుటయు ♦ త్రోధవకాంతిలు నార్తి రామచం
ద్రుని వలగొంచు నిల్చిరి మ♦నోజలజంబులు కందు చుండఁగన్. ౧౧౨౪

కం. అతివేగంబునఁ జనియెడి,క్షితిపతినుతురథముతోడఁ ♦ గ్రేవల నశ్రూ
ద్ధతి నంధు లగుచుఁ బఱచుచు, మతిఁ దలఁపరు పొరు లెవరు ♦ మరలెడిమాటన్.

---

[1] దురుద్దేశముగాని స్వలాభాపేక్షగాని లేక సద్భావముతో సాధుభావముతో భూతహితంబుగాఁ బలుకు బొంకును సత్యఫలంబు నిచ్చునని శాస్త్రోక్తి. తేరు నిలుపుటవలనఁ గార్యహాని. దశరథునకు దీర్ఘ శోకాభివృద్ధివలనఁ బ్రాణహాని.

ఉ. దూరము పోవ రాదు సుమి ♦ తూర్ణమ క్రమ్మఱఁ గోరువారితో
భూరమణా! యనఁ సచివ♦పూగము, సర్వగుణోపపన్ను లౌ
వారలమాటఁ బట్టి సహ♦భార్యుఁడు నై ప్రవిషణ్ణుఁపుఁ డై
వారి ప్రవింప మేన నిలు♦వంబడె నచ్చట రాముఁ జూచుచున్. ౧౧౩౬

శ్రీరామునకై యంతఃపురస్త్రీలు దుఃఖించుట.

కం. మ్రొక్కుచుఁ దల్లికిఁ దండ్రికి, నక్కరణిని రామచంద్రుఁ ♦ డరిగిన నాపై
నొక్కమొగి నంతిపురమున, మిక్కుటమై యార్తరవము ♦ మింటికి నెగసెన్.
కం. గతి యెవ్వఁ డనాథులకుఁ, గతి యెవ్వఁడు దుర్బలులకుఁ ♦ గడుఁదపనులకుఁ
గతి యెవఁడు శరణ మెవఁ డా, పతి గతిచెడి యెచటి కేగు♦వాఁడో యకటా.
సీ. తనమీఁద నెవ్వరైనఁ ♦ దంట లాడిన నైనఁ, గోపంబు చెందఁడే ♦ కొమ్మలార!
యేమి చేసిన నది ♦ యెవరి నొప్పించునో, యని జంకు చుండునే ♦ యమ్మలార!
యెన్వో రేనియుఁ గింక♦నొ వ్వోంద వారల, నూఱట లాడునే ♦ యుపిదలార!
పరసుఖదుఃఖముల్ ♦ స్వసుఖదుఃఖము లట్లు, పరికించు చుండునే ♦ తరుణులార!
తే. కన్నతల్లిని గౌసల్యఁ ♦ గన్నవగిది
మనల నందఱఁ జూచునే ♦ మగువలార!
యట్టిపుణ్యాత్ముఁ డటువంటి♦యనఘచరితుఁ
డెచట నున్నాఁడొ కటకటా ♦ యెందుఁ జనునొ. ౧౧౪౯
కం. నచ్చి తను డాయఁ గైకయు, మచ్చరి యై యేఁప విభుఁడు ♦ మతిచెడి విడిచెన్
సచ్చరితు లోకరక్షకు, నెచ్చటఁ జను చున్నవాఁడొ ♦ యెయ్యది గతియో.
ఉ. ఎంతటిబుద్ధిహీనుఁడొ కఁ♦దే ధరణీశుఁడు జాలి మాలి యే
కాంతము సత్యశీలుని జ♦గజ్జనతా ప్రియు ధర్మమూర్తి దు
ర్దాంతపరాక్రమాఢ్యుని న♦రణ్యములం బడఁ బంచె నంచు శో
ద్ధాంతనితంబినీజనము ♦ హా యని యేడ్చెను దుస్సహవ్యథన్. ౧౧౩౧
కం. లేఁగలఁ బాసినయావులు, నాఁ గమలేక్షణులు బిగ్గ♦నాదున నార్తిన్
గ్రాఁగఁగఁ మ్రోఁగుడు విని ధర, మ్రోఁగెన్ మ్రోఁగన్నతోడ♦మనుజవిభుండున్.
సీ. వండరు గృహమేధు ♦ లిండులలోపల, వేల్వ రగ్నులలోన ♦ విబుధు లెవరు
మనుజుఁ డొక్కండైనఁ ♦ బనికిఁబోనొల్లఁడు,మాస్తాండబింబంబు♦మఱుఁగుపడియెఁ
గరులు దిండి తో ఱంగి ♦ కన్నీరు గార్చెను, నాలు లేఁగలఁ జన్ను ♦ లంట సీవు
తొలిచూలు మగబిడ్డ ♦ గలిగియు జనయిత్రి, యానంద మంద దా♦వంత యైన
తే. దారుణంబుగ గురుబుధాం♦గారకులుఁ ద్రిశంకువును నాక్రమించి రే♦ణాంకు; వీత
కాంతిఁ జుక్కలు గ్రహములు♦గ్రాల ధూమ,యుక్తమయ్యె విశాఖయు♦వ్యోమవీథి.

తే. కాళికానిలరథముననఁ ♦ గడలి క్షళవళించుసంచునఁ బుర మెల్ల ♦ సంచలించె
నిపులు గప్పెను దిక్కుల ♦ నెల్లఁ జుక్క,యైన గ్రహ మైన వెల్గద ♦ యంబరమున.

కం. దారుణదైన్యము వేర్మి వి,హారాహారములయందు ♦ నానగరమునఁ
బూరుషులు సతులు నొకరేఁ, గూరుపరు మనంబునందుఁ ♦గోరిక యైనన్.

తే. వేఁడినిట్టూర్పు లూర్చుచుఁ ♦ బోఁడిమిచెడి, వ్యసనసంతప్తమై యయో♦ధ్యాజనంబు
కాటువేసిన నెత్తు రఁ ♦మాట లేని,వదనములఁ బ్లుటిల్లెను ♦ ముదముఁ బాసి.

కం వీవఁడు వాయువు చ్లుగఁ, బానకుఁడుం జల్లపడియె ♦ భానుఁడు తాపా
భావత నొ పెను శశియు, న్వాఁబరి నిజసౌమ్యదర్శ♦నశ్వము మానన్. ౧౧౩౭

ఉ. పాలకు నేఁవ్వఁ డెవ్వఁడును ♦ బాలుఁడు తల్లిని జూచి, తల్లులుఁ
బాలుయుఁ దమ్ము లన్నలును ♦ భార్యలు భర్తలుఁ జుట్టపక్కముల్
చాలఁగ రామునందఁ తమ♦స్వాంతము నిల్పి యొక ళ్లొకళ్లులఁ
దూలుచుఁ బాసి పోయి రెటొ♦ దుస్సహశోకభరంబువ్రేఁకనన్. ౧౧౩౮

ఉ. రామునిమిత్రు లందఱు భ♦రం బగుశోకము వేర్మి దిగ్భ్రమఁ
ధామమునంద ఱోలుచును ♦ దద్దయు మానసు సెజ్జ[1] లప్పు, ను
ద్రామునకు స్వర్ణంకుసధరాధర♦ధారిణినా నయోధ్య శ్రీ
రాముఁడు లేమిచే వగఁకె ♦ న్రాలినభీతియు నార్తి ముంపఁగన్. ౧౧౩౯

దశరథుఁడు మరలి తనగృహమునకుఁ బోవుట.

ఉ. రామరథోత్థితం బగుప♦రాగము దోఁచెడునంతదాఁక నా
భూమివిభుండు పుత్రకుని♦పోయినపంకను తెప్ప వ్రాల్పఁ, డా
భూమిపరాగముఁ సుతుని♦పోవుట భూపతి చూచునంతకుఁ
స్తోమముగాఁగ రేఁగెఁ బతి ♦స్రుక్కక యుండెడిఁ గాక యంచునో. ౧౧౪౦

ఉ. ధూళియు మాయ మైన ధృతి ♦ దూలి ధరం బడి యున్న యల్లభూ
పాలకు రాముతల్లి కుడి♦ప్రక్కను నైకొయి వామభాగమం
దోలిన పట్టి యెట్టిటయు ♦ నొయ్యనఁ దెప్పితి లేచి భూధవుం
డాలరికైకఁ గాంచి యిటు ♦ లాడె మనం బెరియఁ న్యధాగ్నులన్. ౧౧౪౧

ఉ. అంటకు మింక నన్ను దురి♦తాత్మిక! పొ మ్మటు, నీదుమోమునున్
గంట కసహ్య మయ్యెడిని ♦ గా వీక బాంధవి, భార్య గావు, నీ
యుంట సహింప నోప, విను ♦ మర్విని నీయును ఉండుదాఁక ని
న్నంటినవారు నా కహితు ♦ లట్టులె నేనును వారి కిం కిటన్. ౧౧౪౨

ఆ. కేవలార్థపరవు ♦ క్లిష్టధర్మవు నీవు, గాన నగ్ని సాక్షి♦కముగఁ గొనిన
తావకీనకరము♦ దద్దయు విడిచితి, నిందు నూర్ధ్వలోక♦మందుఁ గూడ. ౧౧౪౩

[1] సెజ్జ – శయ్య.

కం.భరతుం డీరాజ్యముఁ గొని, మురియుట కలిగినను వాఁడు ♦ మొగిని నివాపా
చరణం బొనరుపఁ దండ్రికిఁ, బరగతి నవి నాకుఁ గాక ♦ పరఁగుత మనుచున్

ఉ. ధూళిని బ్రుంగియున్నపతిఁ ♦ దోయజలోచన రాముమాత దాఁ
గాలువ గట్టునశ్రువులఁ ♦ గన్నులు మూఁత వడంగఁ బాచుకొం
చోలిని దోడుకొం చరిగె ♦ నుర్వరభర్త సుతుం దలంచి తా
నేలను నిప్పు నంటినటు ♦ కీర్తితు బ్రాహ్మణుఁ జంపినట్లు లై ౧౧౪౫

ఆ. సొక్కు మరలి మరలి ♦ చూచుఁ దే రరిగిన,జాడ గ్రస్తుఁ డైన♦సవితృనట్లు
మాఱుపడఁగ రూపు♦ మఱి మఱి పలవించుఁ, బుత్రుఁగవనుదాఁటి♦పోక యెఱిఁగి.

కం.కొడుకును గొని పఱచెడిత, త్తడి[1]మిన్నలయడుగ్గు లివిగొ ♦ ధరఁ గనఁబడెడిక్
కొడు కే కనరాఁడే యెటు, మిడుకుదునో నుకృతిఁ బాసి ♦ మేదినిమీఁదన్.

ఉ. హాయి నలంది గంధము మ♦హార్హలు చేడెలు వీచు చుండ భ
వ్యాయతతల్పమందు సుఖ♦యై నిదురించెడి నాతనూభవుం
డేయెడ వృక్షమూలమున ♦ నేగతిఁ దా దెసమాలి కట్టెయో
చేయియొ తాయొ దిండుగను ♦ జేసి ధరం బడి యుండు వాఁ డొకో. ౧౧౪౬

తే. వందిమాగధనుతులను ♦ వాద్యములను
మేలుకొనువాఁడు కృపణుఁ డై♦ధూళి దులుపు
కొనుచుఁ బ్రన్నవణాంతిక♦కూటములను
లేచును వశాళి యూథపు♦లీల నుతుఁడు. ౧౧౪౭

ఆ. త్రిజగములకు విభుఁడు ♦ దీర్ఘబాహుఁడు పట్టి, దిక్కు లేనివాని♦ తెఱువు దోఁప
నడవిఁ బడుచుఁ బోవ ♦ నటవీచరుల్ జనుల్, గన్నులారఁ గాంచ ♦ నున్న వారు.

చం.వల దన మాన దయ్యె జన♦వందిత యీజన కేంద్రకూతు, రా
కలికి సదా సుఖోచిత స♦కంటకభూములఁ బోవు చుండు, న
చ్చెలువ యరణ్య మే మెఱుఁగుఁ ♦ జేప్పడి భీతిని శ్వాపదాళికూఁ
తలకుఁ దలంకుఁ బెన్గలఁకఁ ♦ దత్తఱి మందు గభీరహుంకృతిన్. ౧౧౪౯

కం.ఓవిధవా! రాజ్యంబును, నీవే తలఁ గొట్టుకొమ్ము ♦ నీయిష్టము మై
నావనజనేత్రుఁ బాయుట, జీవింపఁగ నొల్ల గడియ♦ సేపును నైకా. ౧౧౫౦

కం.అని పలవించుచు జనపతి, జనసంఘము వెంట రాఁగఁ ♦ జనియె నరిష్టం
బు నగుపురంబునకును దా, వనట మృతస్నాతుఁబోలి ♦ వస మఱి మఱియున్.

చం.జనములు లేనిగేహములు ♦ చావడులుక్ బలహీనలోకరో
దనములు మూఁతలుం బడిన♦దైవతకూటము లాపణంబులుక్

---

[1]తత్తడిమిన్నలు = ఉత్తమములైన గుణములు.

గనుఁగొన నెందునే నొకఁడు ♦ గాఁగ మహాపథమంద తోఁపఁగా
మనుజవధూడు చూచుచు స్వ♦మందిరముం జొరఁ బాతె నేడ్చుచున్. ౧౧౫౪
తే. గరుడహృతపన్నగం బయి ♦ క్రాలునటు,భీతమగుహ్రదంబుచొచ్చిన♦గతిని,సవిత
మబ్బుమాటున కరిగిన♦మాడ్కి సుతులు, సీతయును లేనియింటిని ♦ జేరి యచట
తే. గద్గదస్వరయుక్తుఁ డై♦తొవరుండు, మృదులమందార్థవాక్కుల ♦ నీ రెలుంగు
తోడ ని ట్లనుఁ గనుఁగొని ♦ తోడివారి, నాకు నిచ్చట నిలువ మ♦నంబులేదు.

దశరథుఁడు కౌసల్యాగృహామునకుఁ బోవుట.

కం.తీసికొని పొండు న న్నిఁకఁ, గౌసల్యాగేహామునకుఁ ♦ గలుగదు హృదయా
శ్వాసం బొండెడఁ గడువి,శ్వాసంబునఁ జూచు రాము♦జననియ ననున్. ౧౧౫౭
కం.అన మార్గదర్శకులు స,ద్వినయంబున రాముజనని♦వీటికిఁ గొనిపో
యిన నచటఁ బడియుఁ దల్పం,బున లులితమనస్కుఁ డగుచుఁ ♦ బొక్కుచుఁ జేడున్
కం.కోడలు నిద్దఱుకొడుకులు, వీడినయవ్వీడు విగత♦విధు వగునభము
ఖుఁడఁ గని బావు వెత్తుచు, వీడి లెరామా! యటంచు ♦ బిగ్గర నేడ్చెన్.౧౧౫౯
కం.సేమమున మరలి వచ్చిన,రామునిఁ గని కౌఁగిలించి ♦ రమణఁ జెలఁగఁగా
నీమహి నంతకు బ్రదికెడి,యీమహితాత్మకు లె ధన్యు ♦ లవురా యనుచున్ ౧౧౬౦
ఆ. పొరలి పొరలి మిగులఁ ♦ బొక్కు చుండఁగ నిట్లు,రాజుపాలి కాళ♦రాత్రి నాఁగ
రాత్రి వచ్చె; సర్ధ ♦రాత్రంబు వేళను, నాతఁ డనియెఁ గోస♦లాత్మజకును. ౧౧౬౧
చం.వినఁ గఁదె రామచంద్ర వెను♦వెంటను బోయిననాపుచూపు లా
ఖను విడనాడి యిప్పటికిఁ ♦ గ్రమ్మఁటి రా, నటుగాన నిన్ను నేఁ
గనుఁగొన నేర నయ్యెదను ♦ గాంతరొ! దాపునఁ జేరి నీకరం
బున నను నంటు లెస్స యనఁ ♦ బొక్కుచు నుగ్గలి చేరి నాథునిన్ ౧౧౬౨

కౌసల్య రామునిఁ దలచి దశరథుతోఁ జెప్పుకొని యేడ్చుట.

తే. కడువుదుఃఖంబునను దన♦కాంతుఁజూచి, పలుకుఁ గౌసల్య:శ్రీరామ♦భద్రుమీఁదఁ
గ్రక్కి కొటిల్యవిష మెల్ల ♦ గైక కుబుస, మెడలఁ బన్నగసతి యన ♦ నెలమిఁగనియె.
కం.రాము నిలువెడల నడుచుటఁ, గామిని కైకేయి లబ్ధ♦కామయి నగుటఁ
ధామమునందలి నాగుం, బా మన వెఱి పెట్టె నను నృ♦పాలక మిగులన్. ౧౧౬౪
ఉ. అక్కట బిచ్చ మెత్తి తిని ♦ యాసనతాలికి దానుఁ డై సుతుం
డొక్కట నింటిలోనఁ బడి ♦ యుండఁగ నిచ్చిన లెస్స గాదె, నీ
వక్కలకంటి కట్టివర ♦ మాదట నీయఁగరాదె, రాజ్యముఁ
దక్కఁకయున్న మానె గుణ♦ధన్యుఁడు కానల కేల పోవఁగన్? ౧౧౬౫

ఉ. ఆకట! యూహితాగ్ని యగు♦నాతఁడు దర్శలఁ బూర్ణమాసలఁ
బ్రాకట మైననిర్జరుల♦పాలిహవిస్సును రాక్షసావళుల్
సైకొన నిచ్చిన ట్లిపుడు ♦ కైక కొసంగి యథేచ్ఛ మీవు సు
శ్రీకము రాజ్యము సుతుని ♦ జ్యేష్ఠు గుణిఁ వెడలంగఁ గొట్టితే. ౧౧౬౬

కం. కేల శరాసముఁ దాలిచి, యూలును దమ్ముండుఁ దోడ ♦ నరుదేర వనీ
పాలిని గజపతిగతి సీ, తాలలనాధవుఁడు చొచ్చు ♦ దా నింతటికిన్. ౧౧౬౭

కం. వనవాసదుఃఖ మిట్టిది, యని యెఱుఁగనివారిఁ గైక♦యనుమతి నీ వా
యనఘులఁ గానల నెట్టితి, కన నయ్యెడ వార లేమి♦గతి పట్టెరో. ౧౧౬౮

కం. ఎలప్రాయపువారల సుఖ,ఫలకాలమునందు నెడలఁ ♦ బాపితి వయ్యో
ఫలమూలాశనులై యే,చెలువున జీవించువారు ♦ చెపుమ యనదభై. ౧౧౬౯

కం. రారాదా రాముఁడు సహ,దారుం డై యనుజుతోడఁ ♦ దటుకున నిపుడే
కారాదా నాదుఃఖం, బారఁగ నశియింపఁ జేయ ♦ నద నిది శుభ మా. ౧౧౭౦

సీ. ఎప్పుడు నత్తురో ♦ తెప్పున మేల్కొన్న,రమణ నయోధ్యాపురంబునకును
నెప్పు డెత్తుదు రొకో ♦ యెల్లెడ హృష్టు లై, తోరణధ్వజము లీ♦యూరిజనులు
ఎప్పుడు పొంగునో ♦ యిప్పుర మెల్లను, బున్నమనాఁటియం♦భోధిపగిది
నెప్పుడు తే రెక్కి♦యే తెంచు సీతతో, నావు వెనొక్కానకోడె♦యనఁగ నుతుఁడు

తే. ఎప్పుడొకో రాచబాటల ♦ నీపురంబుల, జొచ్చి వచ్చెడినాముద్దు♦సుతులమీఁద
జనసమూహంబు లాజలఁ ♦ జల్లఁ గనులు, చల్లగా గందు నాకందు♦సమయుచుండ. ౧౧౭౧

కం. సురుచిరకుండలయుతు లై, దరకరిసన్నిభశరాపధరు లై శిఖర
స్ఫురదవనీధరము లనం, బురిఁ జొచ్చెదరు తులఁ జూచు♦పుణ్యం బెపుడో. ౧౧౭౨

చం. కనుఁగొను లెన్నఁడొకొ ద్విజ♦కన్యలు పుష్పఫలాళిఁ జేతులం
గొని ముద మారఁగాఁ బురికిఁ ♦ గోర్కి చెలంగఁ బ్రదక్షిణించుటల్;
ఘనపరిపక్వబుద్ధి, శుచి♦కాంతుఁడు ప్రాయమునందు, నోరు మె
ల్తనిముగుదుండు, వానిముఖ♦తామరసం బెటు గాంచు టబ్బునో. ౧౧౭౩

కం. మూఁడేండ్లముద్దుబాలుని, పోడిమి నామ్రోల నుతుఁడు ♦ పొడకట్టఁగ నే
నాఁడు కనులారఁ గందునో, యేఁడీ రాముండు తనయుఁ ♦ జేఁడీ నాకున్. ౧౧౭౪

ఉ. నందియ మింత లేదు తొలి♦జన్మము వేళను నేను దల్లు లా
నందముతోడఁ జన్నుమొప ♦ నందనులం గడునీచురాల నై
కందులనోటిచన్నులను ♦ గండలక్రొవ్వునఁ బాయఁ జేసితిఁ
దండపియాయఘం బిటులు ♦ దారుణభంగిని నన్ను బ్రింగెడిన్. ౧౧౭౫

సీ. సింహాంబుచేత హిం♦సితనత్సగోవు వి,నత్స యైనట్టులు ♦ నత్సల యగు
నేను గైకేయిచే ♦ నీగతి సుతహీన, స్నైతి నిం కే మని ♦ యనుకొనంగ
నట్టిసద్గుణజుష్టు ♦ నఖిలశాస్త్రాభిజ్ఞు, విడి యేకపుత్రుని ♦ మిడుకు పెట్టు
లే మని బ్రదుకుదు ♦ నేగతి బ్రదుకుదు, నానెఱసరి నిన్నూఁ ♦ గాన కున్న
తే. మండు వేసంగి నెట్లు మా♦ర్తాండుఁ డెల్ల, యుర్వరను గరవాడిసు♦యూథములను
వ్రేఁచు నాగతి నాదుశ♦రీర మెరియఁ, జేయు చున్నది సుతశోక♦జాయతాగ్ని.

సుమిత్ర కౌసల్యకు శోకోపశమనంబు సేయుట.

కం అని నగచెఱికొసల్యా,వనితామణిఁ గాంచి ధర్మ♦పథనర్తిని యి
ట్లనియె సుమిత్ర సగ్గు, సనయంబుగ నీకు నేల ♦ సంతాపింపన్. ౧౧౨౨
చం.అనుపమసద్గుణుండు నప♦రాజితుఁడుం బురుషోత్తముండు నీ
తనయుఁడు, వానికా కృపణ♦తఁ విలపించెద వార్య యిట్లు? దా
వసముల కేగు పెల్ల జన♦సభ్యుని దండ్రిని సత్యవాదిఁ జే
యస కవి? దానికై వగస ♦ న్యాయమె చెప్పము ధర్మమానసా? ౧౧౨౮
కం.పెట్టలు మోక్షముకొఱ్ఱ , తన్ను నడచు చుండు నట్టి♦ధర్మపథమునఁ
ముట్టలనుతుఁడును నడచెను, నెట్టి దోసంబు దీన ♦ నేటికి వగవన్? ౧౧౨౯
ఆ అప్రమాదాత్ముఁడగ్ని ♦ యట్లలభూతములజా, లములఁ గరుణ గలఁడు ♦ లక్ష్మణుండు
నుత్థుంబుస్నేహ ♦ మున్నవాఁ డమ్మహా,త్ముఁవకు నదియె లాభ♦మును ఘటించు.
కం.వనవాసంబున నుడిజుఁ, జనకజ సుఖశీల యెఱుఁగఁ ♦ జాలకయూ రాఁ
జనియె? నటు లెంచకు నీ,తనయుని ధన్యాత్ముఁ గొలుచు♦తమిఁ దోన చనెన్.
కం గ్లిష్టధ్వజ మెల్లెడలం, బ్రనరింపఁగఁ జేయు జగతిఁ ♦ బ్రభుఁ డగువిలస
న్మార్తి వ్రతనిత్యధర్మ,సమ్యా గ్నిని నుం డతని కేల ♦ పొనరుం గొదవల్ ౧౧౩౨
సీ. ఆనాముఁజిత్తాము♦హస్వీంబు లెంతయు, వ్యక్తంబు లగుటను ♦ వనజహితుఁడు
దనకిరణంబులఁ ♦ దాఁపంబుఁ గూర్చుఁడు, వానికిఁ గానన♦వాటులందు
యుష్ణోష్మ మై ♦ యొప్పుగఁ గస్మని,మందవాయువు సుఖ ♦ మంద వీచు
శేయనించుననగ్ను ♦ లనుకూర్చుఁడు మిహి,రాంశుఁడు కరముల ♦ నంటి మిగుల
తే. హగ్ల మొనగూర్చు, నాశం♦రామరారి
తనయు నధియింప మెచ్చి వి♦ధాత యొనని
కిచ్చె గిన్యాస్త్రము లా♦యుహీనసత్త్వుఁ
డుండు నట లెన్న యింటిలోపం ♦ దున్నయట్లు. ౧౧౩3
తే. వీనిశరములమార్గంబు♦లోపి నోచ,రించుమాగ్గురు ముట్ట వ♦శించుగార
లట్టివిక్రమశాలి సి♦ఘ్రట్రి; వాని,యాజ్ఞ నర్థింప కెటు లుండు ♦ నఖలధరణి

తే. బలము శౌర్యంబు కాంతిసం♦పదయు నెపుడు
వెలుఁగు నెవ్వానియందు నా♦వీరవరుఁడు
కాననావాసమునను౦డి ♦ క్రమ్మఱింగ
వచ్చి తూర్ణంబ పాలించు ♦ వసుధ యెల్ల. ౧౧౪౫

ఉ. భానునకుం బ్రభాకరుఁడు ♦ పావకపావకుఁ. డెల్ల శ్రీలకుం
దా నగు శ్రీ, ప్రభుండు ప్రభు♦నామకకోటికిఁ, గీర్తి కీర్తికిన్
మానుగ వేల్పువేలుపు, ఋ♦మాఋమ, భూతతతిం బ్రభూత మా,
వానికి లోప ముండు నొకో ♦ పట్టనమందున యేని కాననేన్? ౧౧౪౬

ఉ. శీలవతీమణీ! నుతుఁడు ♦ చెచ్చెరవచ్చి ధరాధరానుతా
శ్రీలను గూడి వేడ్క నభి♦షేకము మువ్వురితోడఁ గైకొనన్
జాలుగ బాష్పపూరములు ♦ జాఱి నవారిగ లోచనంబులన్
హాళిని లోకులెల్లరుఁ గ♦నంగలవార లపాస్త శోకులై. ౧౧౪౭

కం. భామహితుని నపరాజితు, స్వామిని గుశచీరధరుని ♦ బద్మాలయ నా
భూమినుత యనుగమించెను, రామునకును దుర్లభంబు♦గ్రాలునె యెందున్.

కం. భీనుధనుర్ధరహస్తము, డో మహిళా! ఖడ్గమార్గ♦ణోగ్రుఁడు నడువన్
దా మున్నుగ లక్ష్మణుఁ డా, రామునకును దుర్లభంబు ♦ గ్రాలునె యెందున్.

కం. ఒట్టగు శపథం బగు నీ, పట్టి యరణ్యంబునుండి ♦ వచ్చిన మరలన్
దొట్టినముదమునఁ జూచెదు, కట్టా శోకంబు మోహ♦గరిమయు విడుమీ. ౧౧౪౯

కం. శనీసనములఁ బడి యో, మానిని! నీతనయుఁడే న♦మస్కృతిఁ జేయన్
జానుగ నుదితాబ్జునివలె, గానం గల వేల నీకుఁ ♦ గాఱియపడఁగన్. ౧౧౫౦

కం. క్రమ్మఱి పురికిఁ స్వీచ్ఛి ను, ఖమ్ముగ నభిషిక్తుఁ డైన♦గాదిలిపుత్రున్
నెమ్మది నానందాశ్రులు, గ్రమ్మఁగఁ గనులారఁ జూడఁ ♦ గలవు సుశీలా. ౧౧౫౧

కం. శోకింపకు మమ్మా దుఃఖాకుల వీటు గాకు పుత్రు ♦ నందవు కీడుల్
వే కాంచెదు సహలక్ష్మణు, ఁ్రౌకన్యాసహితు రామ♦చంద్రుని నిచటన్. ౧౧౫౨

కం. ఇందఱి నూరార్వఁగ నీ,కుం దగ వగుఁ గాక నీవ ♦ కోమలి వగపుం
జెందఁగ ని న్నూరార్వఁగ, నిం దెవ్వరు గల రిదేమి ♦ యేడ్చెద వెట్టుల్. ౧౧౫౩

కం. రాము జపయిత్రి వై గుణ, ధామా! దుఃఖింప నీకుఁ ♦ దగునే చెపుమా
రామునికంటెను వే ఱొకఁ, డీమహి సన్మార్గవర్తి ♦ యేఁడీ లేఁడే. ౧౧౫౪

ఆ. వందమానుఁ డైన♦నందను సమమిత్రు, గాంచి కూర్మిపుత్రుఁ ♦ గన్నులారఁ
గారు[1] నందు నీరు ♦ గార్చు మబ్బన హర్ష, జలకణాళి విడువఁ ♦ గలవు నీవు. ౧౧౫౬

---

[1] కారు = వాపకాలము.

ఉ. వైళమ వచ్చి శ్వోచ్ఛరణ♦వారిజముల్ దనమెత్తచేతులన్
హాళిని బట్ట నీతనయుఁ ♦ డాతనిశీర్షముమీఁద నశ్రువుల్
శైలముమీఁదఁ గార్మ్మొయిలు♦లాగునఁ జాలుకొనంగఁ జేయుఁగాఁ
జాలెద వీన, యిప్పగిది♦ జాలిఁబడం బని యేమి చెప్పుమా. ౧౧౯౭

కం. ఈసరణినుడులచే నా, శ్వాసింప సుమిత్ర పెక్కు♦చందంబుల నా
కౌసల్య శోక మంతం, బాసెను శరదల్పవారి ♦ వారిద మనఁగన్. ౧౧౯౮

శ్రీరాముఁడు పౌరులను మరలి పోవఁ బ్రార్థించుట.

సీ. అక్కడ శ్రీరాముఁ ♦ డడవిమార్గముఁ బట్టి, చనుచుండ ననురక్తి ♦ జనము లెల్ల
రథము వెంబడిఁ బోవ ♦ రాజును సచివులు, వల దని వారింప ♦ వారు వినక
పోవుచు నుండిరి ♦ పురమునవారికి, నతులయశస్వి రా♦కాబ్జునట్టి
వాఁడు పౌరులుదన్ను♦'వలదయ్యవలదయ్య, మరలుమంచును వేఁడ♦మరలఁడయ్యెఁ
తే. దనదుజనకుని సత్యవా♦దిని నొనర్ప, నిట్లు పోవుచుఁ దనవెంట ♦ నేగుదెంచు
ప్రజల నెల్లరఁ దనకన్న♦ప్రజలయట్లు, స్నేహమునఁ జూచి యను రఘు♦శేఖుఁడు.
కం. నాయందలిమీ ప్రీతియు, నాయందలిగౌరనంబు ♦ నయగుణులారా
చేయుఁడు భరతునియెడ మీ, రాయదియే నాకుఁ గడుఁబ్రి♦యం బగుఁ జుండీ.
తే. అతఁడు కైకసుతుండు క♦ల్యాణచరితుఁ
డారఁ బ్రియము హితం బగు♦నవియ యెల్ల
మీకు ఘటియించు నెద మెర♦మెర విడుండు
ఏదఁడు మీమీగృహములకుఁ ♦ బోరులార. ౧౩౦౧
కం. వినుఁడు వయస్సున బాలుం, డును జ్ఞానమునందు వృద్ధుఁ♦డును మృదుగుణుఁడుఁ
ఘనవీర్యవంతుఁ డాతం, డనుభూపుభర్త మీకు ♦ నగు భయ మేలా. ౧౩౦౨
కం. రాజగుణలక్ష్మితుఁడు యువ, రాజగ నియమింపఁబడె భ♦రతుఁ డటుగానన్
రాజాజ్ఞ కార్య మగుఁగా, యోజింపుఁడు నాకు మీకు ♦ నున్నజనులకున్.[1] ౧౩౦౩
ఉ. నాకుఁ బ్రియంబు సేతయు మ♦నంబున మీకు రుచించు నేని యో
లోకులు! నే నరణ్యములలో♦ పరియించెడివేళఁ దండ్రికిఁ
స్తోకముఁ గుందు లేనిగతిఁ ♦ జూచికొనుం డని చెప్పుఁ జెప్ప ధ
ర్మైకరతాత్ము భూపతిగ♦ నందఱుఁ గోరిరి రాము నయ్యెడన్. ౧౩౦౪
కం. ఎంతెంత జనకతనయా, కాంతుఁడు ధర్మంబునుండి ♦ కదలఁడొ లిరుఁడై
యంతంత పౌరులును భూ, కాంతునిఁగా రామవిభునిఁ ♦ గాంక్షించి రెదన్.
కం. కన్నుల బాష్పము లురల, న్విన్ననిమోమునను వచ్చు♦నిఖిలజనములఁ
బ్రన్ననితనగుణముల నా, యన్న సలక్ష్మణుఁడు గట్టి ♦ యాకర్షించెన్. ౧౩౦౬

[1] ఉన్నజనులు = ఇతరజనులు.

కం జ్ఞానవయస్తేజముల న,నూనంబుగ వృద్ధు లైన♦యుర్వీజనముల్
మానక తల వడఁకెడివా, రీనెఱి వెను చిక్కి యనిరి♦యెలుఁ గెత్తి వ్యథన్.

ఉ. ఓరఘురాము మోసికొని♦యుర్గతిఁ బోయెఁజాతివాఁజులా
రా! రమణుఁ వివాసిగ న♦రణ్యముకై గొనిపోదు రే యిటు
ల్కా్రరజవంబుమాని మర♦లుం డిఁకఁ బోకుఁడు, దాఁటఁ డెన్ననీ
తారమణుండు పృష్ఠలపి♦తంబులు[1] మీ రిటు మీఱఁ జెల్లునే. ౧-౩౦౯

తే. కర్ణవంతము లయినమృ♦గంబులందు, గుట్టిము లై శ్రేష్ఠములు గదా ♦ కోర్కిఁగలిగి
యొన్నఁ డెవరిని వేఁడమ ♦ యిట్టిమేము, మిమ్ముఁ బ్రార్థించెదము వేగ♦క్రమ్మఱుండు.

కం.వీరుఁడు ధర్మైకసదా,చారుఁడు పూతుండు రామ♦చంద్రుం డతనిఁ
మీరలు పురికిని గొనిరా, కారణ్యతలాళి విడువ♦నరిగెద లేలా? ౧-౩౧౦

పౌరవృద్ధులు శ్రీరాముని బురికిఁ రాఁ బ్రార్థించుట.

చం.అని ప్రలపించునద్విజుల♦యార్తనినాదము లాలకించి గ్ర
క్కున తనభార్య దమ్ముఁడు ది♦గం దనతోడ రథంబుఁ గాల్పఁగ
జనియెను సన్నికృష్టపద♦చారములం దన వెన్క♦నున్నయా
జను లెయిదఁ, రథస్థుఁ డయి♦సాధ్యము గామి మరల్ప వారలన్. ౧-౩౧౧

కం. తేరిఁ డిగ్గియుఁ గాల్నడ, చారిత్రనవత్సలుండు♦చనఁగఁ గృపాయుఁ
జేరి యిటు లనిరి ద్విజు లో,శ్రీరామా యిట్లు సేయఁ♦జెల్లునె నీకున్. ౧-౩౧౨

సీ. బ్రహ్మణ్యుఁ డగునిన్ను ♦ బ్రాహ్మణ్య మిది యెల్ల, వెనుకొని వచ్చెడి♦గనఁగదయ్య
యరణులయందు స♦మారోపితంబు లై, యగ్నులు వచ్చె ద్వి♦జాంసములను
వాజపేయాధ్వర♦ప్రాస్తుతపత్రముల్, శరదభ్రగతి వచ్చు♦జాడఁ గనుము
ఛత్రహీనత నీవు ♦ సంతాప మిటు లేల, పొంప నెండకు దివ్య♦సుందరాంగ

తే. యస్మదీయంబు వాజపే♦యార్జితంబు, లయినగొడుగులు పట్టెద ♦ మయ్య వాని
చాయలను రమ్ము వేదాను♦సారిణి మతి, వనుల నీతోడఁ దిరుగంగ ♦ వాంఛపడితి.

కం.పాతివ్రత్యసురక్షిత, లాతరుణులు నిలుచువార ♦ లాలయములలోఁ
బూతాస్మత్పరమార్థము,లై తగు వేషములు నిల్పు ♦ నాత్మల మాకున్. ౧-౩౧౪

ఉ. మానఁగదయ్య నీహృదయ♦మార్గము, మామతినిశ్చయంబు ని
ట్లైనను గదయ్య, మామనవి♦యారయ కీవ యుపేక్ష సేయుచుఁ
దీనికి మేలిధర్మమును ♦ దేని నొనర్పఁగఁ జూచె? దీవ యి
ట్టైనను విప్రవాక్యమును ♦ నారయువా రెవ రింక ధారిణిన్? ౧-౩౧౫

[1]లపితంబులు = మాటలు.

కం.తల వణఁకాడఁగ వెలిగు,న్వలఁబోలిన నరల[1] నొప్పు♦వారము నిఁ జాఁ
గిలిపడి యీదుమ్మున ని, ర్మలశీలా! వేఁడెదము మ♦రల్పుము తేరిన్. ౧౨౧౬

కం.ఇం దరుదెంచినసద్ద్విజు, లెందఱో యజ్ఞముల కూని♦రెల్లను సిద్ధం
బందునకు నవి సమాప్తిం, బొందించుట నీవశంబ♦పుణ్యచరిత్రా. ౧౨౧౭

తే. జంగమాజంగమంబు లౌ♦సకలభూత
తతులు నీయందు భక్తిమం♦తములు నూవె
వేఁడుకొను చున్నభక్తుల♦విషయమునను
గరుణ చూపుము మదిఁ దేటి♦ఖలవిదారి. ౧౨౧౮

ఉ. వేరులు నేలఁ బాఁతికొన♦వెల్వడి నీబడి రా సమర్థతా
దూరము లై కుజంబు లవె♦తోయజలోచన! నిన్నుఁ జూచుచుఁ
బారులఁబోలె మమ్ము నెడఁ♦బాసెదవే రఘురామ యంచుఁ దా
మూరక గాలివేగమున♦హో రని యేడ్చుచు నున్న వక్కటా. ౧౨౧౯

తే. సర్వభూతానుకంపి వై♦జరగునిన్నుఁ, గదలమెదలక యూహార♦కలన లేక
చెట్లకొమ్మలయంద ని♦శ్చేష్టి తాండ,జాళి యీచించుచున్నవ♦ల్లదిగో గంఱె.

శ్రీరాముఁడు తమసానదీతీరముఁ జేరుట.

తే. అనుచు రాము మరల్ప నా♦యఖిలజనము, యాచన యొనర్ప శ్రీరాము♦నడ్డగింప
వచ్చెనో యనఁ దమస య♦న్వాహిని యట, నడ్డముగ వచ్చెవారల♦యరుగుతోవ.

ఉ. అంత సుమంత్రుఁ డచ్చట హ♦యంబులఁ దేరిని బాపి మార్గవి
శ్రాంతి దొలంగ సీమలఁ ♦ద్రాపియు మేపు నొసంగి మేని నా
ద్యంతముఁ దోమి కొంతనడి♦య ట్టిటు త్రిప్పుచు నుండ జానకీ
కాంతుఁడు సీతఁ జూచుచును♦గాదిలితమ్మునితోడ ని ట్లనున్. ౧౨౨౨

కం.మనకాననయాత్రానత,దినములలో నిదియ మొదటిదిన మరిగెడి నో
యనఘా చేరితి మడవియు, ననవాసం బెట్లో యనుచు♦వగవకు మన్నా.౧౨౨౩

కం.మన్యువున నెలవులకుఁ జను, వన్యమృగవిహంగమాది♦నర్గంబులచే
శూన్యాటవు లేడ్చెడి క్రియ, మాన్యగుణా! తోఁచు చున్న♦మార్గము కంసే.

ఉ. అక్కట మామకీనజన♦కానుపమోజ్జ్వలరాజధానిలో
మక్కువ నెంచుచుఁ మనల♦మానవతీపురుషాళి మిక్కిలిం
బొక్కుచు నుండుఁగా! సతత♦ముఁ భరతుం బినతమ్ము నిన్ను న
న్నక్కటికంబుతోడ వసు♦ధాధిపునిం బ్రజ ప్రేముడిం చెడిన్. ౧౨౨౫

చం.జనకుఁ దలంప దుఃఖ మగు♦సాధ్వి యశస్విని వృద్ధ యైనయా
జననిఁ దలంప గుండియలు♦ఝల్లు మనుఁ జుమి యంతకంతకుఁ

[1]నరలఁ – నరసినవెండ్రుకలచేతి.

గొనకొని యేడ్చి యేడ్చి కడు♦గోరముగాఁ గనుదోయి వాఁచఁగా
జనకులు చీఁకు లౌదు రొకొ ♦ సందియ మయ్యెఁ గదయ్య లక్ష్మణా. ೧೨೨೬

చం.కలఁడు గదా సుధీరతుఁడు ♦ కైకతనూజుఁడు తల్లిఁ దండ్రిఁ దా
నలమట పొందకుండ నట ♦ నాదర మారఁగ నూఱడింపఁగాఁ
దలఁచి మఱిక్ మఱిక్ భరతు♦ధర్మరతత్వదయార్ద్ర బుద్ధులక్
దలర నొకింతయేని తలి♦దండ్రులపట్ల నెడంద లక్ష్మణా. ೧೨೨೭

ఉ. మే లొనరించి తీవు నిటు ♦ మేకొని నాబడి వచ్చి యీయెడ
ణ్యాళిని సీతఁ గావఁగ స♦హాయుఁడ వౌటను, నేఁటిరేయి యిం
దే లలి వన్యమూలము ల♦నేకము లుండియు నీరుమాత్రముఁ
గ్రోలి యుపాస ముండెదను ♦ గోరిక యయ్యెడు నట్లు సేయఁగన్. ೧೨೨೮

కం.అనుచు సుమంత్రుం గనుఁగొని, యనఘు గుహ్యములఁ జూడు ♦ మవధానిత నాఁ
జని ప్రొద్దు గ్రుంక వాజుల,కును నీరును మేపు వెట్టి ♦ కొద లే కుండన్ ೧೨೨೯

ఉ. ఆరసి మ్రొక్కి సంధ్యకును ♦ నాతఁడు లక్ష్మణుతోడ నానదీ
తీరమునందు నాకులను ♦ దీర్పఁగ శయ్యను బ్రీతియుక్తు డై
చేరె రఘూద్వహుం డచటఁ ♦ జేడియతోఁ బినతమ్ముతోడుతఁ
గూరిమి; నన్నయున్ వదినె ♦ కూరుకు చెందిన యంత వారలన్ ೧೨೩೦

ఉ. చూపి సుమంత్రుతో ననియె ♦ శూరకులాగ్రణి లక్ష్మణుండు కం
లీ పడి యున్నవారు నవ♦నీరజనేత్రులు సౌఖ్యపాత్రు లం
చీపగిదిఁ రఘూత్తము న♦హీనగుణంబులు తెప్ప మూయ కె
న్నోపలుకాడు చుండఁగనె ♦ యుగ్రకరుం డుదయింప నున్నెడన్. ೧೨೩೧

తే. గోకులాకులతీర మై ♦ కొమరుమీఱు, నల్లతమసానదీతీర♦మందుఁ బౌర
జనులతోడుత నారాత్రి ♦ సంవసించె, నాలుఁ దమ్ముండుఁ గొలువ గు♦ణాకరుండు.

శ్రీరాముఁడు పౌరుల మోసగించి పోవుట.

ఉ. అంతట మేలుకాంచి యట ♦ నంతట సంతట నిద్దురం బధి
శ్రాంతిని గూరి యున్నజన♦సంఘములం గని కంటె లక్ష్మణా
యెంతయు వుట్టె నాన విడి ♦ యిండ్లసయిఁ మనమీఁది ప్రేమనీ
గుంతల మిట్టలం బడియుఁ ♦ గూర్కిరి చెట్లమొదళ్ల నీజనుల్. ೧೨೩೩

చం.వలవదు పూర్ణ్య, మేఁ బురికి ♦ వచ్చెదువాఁడను గాను, బొం డనం
దొలఁగరు వెంబడిం బడిరి ♦ నొక్కివచించితి నేని ప్రాణము
ల్దొలఁ గెడివారు నిక్క మిది ♦ లోకులు నిద్దుర గూరి యుండఁగా
మెలసి రథంబు నెక్కి వన♦మేదిని నిగ్భయ మార్గసీమలన్ ೧೨೩೪

తే. పోదమా వీరలెల్లరు♦నాదమఱచి, నిద్రగూరిరియిఁక నిట్లు♦నిద్రగొనరు [గొనఁగ
ప్రజల స్వకృతంపు దుఃఖంబుఁ ♦ బాపవలయు, నృపుఁడు; నాకయి వీరేల♦నెగులు

ఉ. మేలు త్వరం జనంగ నన ♦ మేకొన నావచనంబుఁ దమ్ముఁ డా
వేళ నుమంత్రుఁ జూచి పృథివీతనయాపతి పల్కుఁ దేరి గు
ట్లాలను బూన్పు మేలుకొని ♦ ఱం పొనరింపకమున్న యీ ప్రజల్
లీలగ దాఁటి పోవుదము ♦ లె మ్మన నాతఁడు నట్లు చేయుచున్ ౧౭౩౬

ఉ. ఆయిత మయ్యెఁ దేరు మహి♦తాత్మక నీవు సలక్ష్మణుండ వై
జాయను గూడి యెక్కు మనఁ ♦ జయ్యన నాతఁ డొనర్ప నట్ల య
త్యాయతవేగ మైనతమ♦సాపగ దాఁటఁగఁ దోలె సాది యం
దాయనఘుండు కాల్నడ మ♦హోసథముం గని చొచ్చి యయ్యెడన్ ౧౭౩౭

ఉ. పౌరుల మోసగింప నిటు ♦ పల్కు సుమంత్రునిఁ జూచి నీవొకం
డే రథ మెక్కి తూర్ణముగ ♦ నేగుమ యుత్తరదిక్కుగాఁ, గడుఁ
దూరమునందునుండి పెఱ♦తోవను గ్రమ్మఱు మెట్లు లైన నీ
పౌరులు మమ్ముఁ గన్గొనని♦భంగి నొనర్పు సుమంత్ర! నావుడున్ ౧౭౩౮

చం. పనివిని యట్ల చేసి రఘు♦నల్లభు నాతఁడు డాయ వారుఁ జ
య్యన రథ మెక్క సారథి ప్ర♦యాణశుభైకనిమిత్త దర్శనం
బుసకయి యుత్తరంబుగను ♦ ముందుగఁ దేరిని ద్రిప్పి పిమ్మటఁ
వనులకు నేగుమార్గమున ♦ వాజులఁ దోలె జనంబు మీఱఁగన్. ౧౭౩౯

పౌరులు రాముని గానక దుఃఖించుట.

ఉ. ఆవఱువాత లేచి జను♦లంవఱు రాముని గాన కార్తిచే
దేవుపు నొంది మూర్ఛలను♦ద్రెళ్లుచుఁ గన్నుల నీరు గాఱఁగా
నీవల నావలన్ వెసకి ♦ యెందును వారలజాడ లేమి దుఃఖా
విలచిత్తు లై రఘువ♦రా! యని యూర్చుచు వెచ్చ నూర్చుచున్ ౧౭౪౦

ఉ. నిద్దుర పాడిగాను, దల ♦ నెక్కొని యిట్టులు చేసె నయ్యయో,
బుద్ధి పరాకు చెందె, నెటు ♦ పోదము, గాఁపగ రాఁ డెటన్, మహా
పద్దశ సంభవించె, నిజ♦భక్తుల నెల్లర వీడి కానకున్
బద్దుగ నేగె నొంటి నిఁక ♦ బ్రాణవరో మన కెల్ల నియ్యెడన్. ౧౭౪౧

కం. ఎట్టులు చూడఁగఁ గల్గునొ, యట్టి పృథూరస్కునిన్ మ♦హాభుజు రాము
నెట్టుకొని యెట్టివనియేఁ, బట్టుగ నెఱవేర్చుసట్టి ♦ పార్థివపట్టిన్. ౧౭౪౨

కం. తనకన్నబిడ్డలను దయ, జనకుఁడు రక్షించురీతి ♦ సంరక్షించున్
మనల సదా యిపు డేటికిఁ, జనియెనొ యిందఱను వీడి ♦ సాహసమతి యై.

ఉ. రాముఁడు లేకయున్న మన♦ప్రాణము లుండిన నేమి పోయెఁ బో
నే మటు గానఁ బ్రాణముల ♦ నియ్యెడఁ బాచుకొనంగ మేలు కా

దే మన కెల్ల, నొండె నిఁక ♦ మృత్యుముఖాభిముఖంబుగా నుద
గ్రీమున బోవు టొప్పు, నెది ♦ చేయుట యుత్తమభంగి చెప్పుఁడా. ౧౨౪౪
కం.ఱండిగ నున్న విటం గడు, నెండినకట్టియలు వీని ♦ నెల్లను జితగా
మండించి దానిలోఁ బడి, దండధరుం జూడఁ జనఁగఁ ♦ దగుఁ దగు మనకున్.
కం.ఆనెయ్యం బాతియ్యం, బానీతియు నీను లేమి ♦ యామృదువాక్యం
బానిస్తులగుణసంపద, యేసరులం గందు మింక ♦ నే మనుకొనఁగన్. ౧౨౪౬
ఉ. డొరికిఁ బోవ వృద్ధులును ♦ నోపనివారును స్త్రీలు బాలు ర
. య్యారె రఘూద్వహుం డెచట? ♦ నాదటఁ గ్రమ్మతి వచ్చెనే? యనఁ
వారల కెల్ల రాము వన♦వాటికి సాగఁగ నంపి వచ్చు చు
న్నార మటంచుఁ జెప్ప నగు♦నా? మతి యే మని చెప్పశక్య మా. ౧౨౪౮
కం.రాముని తోడుత వచ్చియు, రాముని దోడ్కొనక చనిన♦ప్రజఁ గని వృద్ధ
స్త్రీమాణవకోపేతం, బా మననగరంబు మిగుల ♦ నడలదె యార్తిన్. ౧౨౪౯
కం.రాముని తోడుత వచ్చియుఁ, బ్రేమంబున నింతవట్టు ♦ వెండియు నగరం
బీమెయి నే మోములతో, నే మని చొర మనసు లోర్చు ♦ నె ట్లని చింతన్.
కం.క్రీవులఁ బాసినగోవుల,నూపునఁ గనుబొహ లెత్తి ♦ రోదనసహితా
లాపములఁ బెక్కు తెఱఁగుల, వాపోయిరి యెల్ల జనులు ♦ వల నెఱుఁగమిచేన్.
కం. తేరి తెరువునను గొండొక,దూరము చని దానిజాడ ♦ తోఁపమి ననలన్
బారులు నిర్భాగ్యుల మం,చూరిక తముఁ దిట్టుకొనుచు ♦ నుస్తలపడుచున్. ౧౨౫౧
కం.ఏమి యిది యేమి గతి యిం, కెమి యొనర్పంగ వచ్చు ♦ నిందఱి దైవం
బే మోసము చేసెఁ గదే, యీమాడ్కి నటంచు నేడ్చు ♦ చేగిరి పురికిన్.౧౨౫౨

పౌరు లయోధ్య మరలఁ జేయుట.

ఉ. పాడతినట్లు దోఁపఁ దమ♦ఫట్టన మంతయు రాముఁ డున్న యీ
పీ డఱుభాస్పదం బగుచు ♦ వీక్షఁడెఁ గంటిరె, పక్షిరాజు నెం
టాడి ఫణీ వెలార్పఁగ జ♦లాశయమో శశిలేనిమిన్నొ నీ
రూడినకంధియో యనఁగ ♦ నొప్పు దొఱంగె నటంచుఁ జింతచేన్ ౧౨౫3
తే.కనులు శాఁచఁగ నేడ్చుచుఁ ♦ గదిసి తమ్ము, దమజనంబులుఁ బెఱవారుఁ ♦ దద్దగనఁగ
వారి గుర్తింప లేరైరి ♦ వనటకలిమి, బాష్పవిప్లుతనేత్రులై ♦ వ్రాలి పడుచు.
ఉ. రాముని వెంట నంటి యిటు ♦ గ్రమ్మతి వారలు వీగ్గులట్టులై
శ్రామములందుఁ జొచ్చి నిజ♦దారసుతావృతు లౌచు దీనతన్
మోములఁ జేతు లూనుచు ము♦మ్మూర్ఛను హో యని బిగ్గ యేడ్చి రిం
కేమి తెఱంగొ యేమిగతి ♦ యెక్కడ కేగుద మంచు నంతటన్ ౧౨౫౫

ఉ. క్రొత్తగ మిత్రు లబ్బుటకుఁ ♦ గూర్పరు మోదముఁ, గ్రొత్తవస్తువుల్
హత్తియు హర్ష మూన రట ♦ నంగడు లుంపరు వైశ్యు లెవ్వరున్
గ్రొత్తగ నత్త లిండులకుఁ ♦ గోడలు రా చురిపెంబు గాన రెం
దత్తఱిఁ బ్రొయ్యి రాఁజ నిడ ♦ రార్తిఁ బురిఁ గృహమేధు లెవ్వరున్. ౧౨౫౬

కం. వలుధనములు లభియించియు, నలరరు చిరనష్టవిత్త ♦ మంది మురియరుగా
దొలిచూలుఁ గొడుకుఁ గాంచియుఁ, దలఁపున నేన్మదముగనదు ♦ తల్లియుఁబురిలోన్.

పౌరు లయోధ్యకుఁ బోవ స్త్రీలు వారిని నిందించుట.

కం. ఇంటింట నేడ్చువాలుం, గంటులు తమపతులు రాఁగఁ ♦ గని యిండులకుఁ
గెంటసము లాడి రార్తిని, గంటులు పడ నంకుశమునఁ ♦ గరి నడుచుక్రియన్.

ఉ. రామునితోడఁ బోయియును ♦ రాజశిఖామణిఁ దోడితేక యి
ట్లే మని వచ్చినార లొకొ ♦ యిండ్లకుఁ గ్రమ్మఁతి, యిండు లేటికో
యేమిటి కాలుబిడ్డలు న ♦ హీనసుఖంబులు విత్త మేటికిఁ
రామునిఁ గన్నులారఁగఁ గ ♦ నఁ సుకృతాత్ములు గానివారికిన్. ౧౨౫౯

ఉ. ఒక్కఁడ లక్ష్మణుండు సుజ ♦ నోత్తముఁ డీజగమందు భక్తి మై
మక్కువ రామచంద్రుని కు ♦ మాతనయాన్వితుఁ గొల్వఁ గానకై
చిక్కఁగ నేగె, నాయడవిఁ ♦ జారుఫునీసరసీవరంబులం
దక్కమలాతుఁ డాడ నహ ♦ హా యవి యేసుకృతంబుఁ జేసెనో. ౧౨౬౦

కం. కాంతారకసంతానము, కాంతానూపములు నదులుఁ ♦ గటకప్రష్ఠా
క్రాంతధరాధరములు న, త్యంతము శోభిల్లఁ జేయు ♦ నా శ్రీరామున్. ౧౨౬౧

కం. కాననము లేని శైలము, లేనిఁ బ్రియాతిథినిబోలి ♦ యే తెంచిననీ
తానాథుని నర్చింపక, మానఁగ నెటు లోపు నవి స ♦ మర్చావిధులన్. ౧౨౬౨

కం. నెరయంగ మొకరితేటులు, వరకునుమాపీడము లయి ♦ పలుమంజరులన్
సరసం బయి వనవిటపులు, దరిసింపఁగఁ గలవు రాము ♦ ధన్యము లగుచున్.

కం. కాలంబు గాక యుండియు, బాళిని బూవులును బండ్లుఁ ♦ బరమాదృతిమై
శైలంబు లొసఁగు సీతా, బాలాహృదయేశ్వరుండు ♦ పజ్జల డాయన్. ౧౨౬౪

కం. సెలయేఱుల నిర్మలతర, జలపూరము చిత్రముగను ♦ జూలు గొన మహా
చలములు సలుపును దమతమ, పొలిమేరలు చేరఁ బురుష ♦ పుంగవుఁ డాస్థన్.

కం. ఎండకు సొటసొట లాడుచు, దండను దమకాలినొవ్వఁ ♦ దలఁగింపఁగ వా
రుండఁగఁ గొమ్మల వీచుచు, దండిగ రమ్మియింపఁ జేయు ♦ ధరణీరుహముల్.

←→ పురస్త్రీలు శ్రీరాముఁ దలంచి దుఃఖించుట. ←→

ఉ. ఎచ్చట రామచంద్రుఁడు మహిష్మగుణోత్కరసాంద్రుఁ డుండునో
యచ్చట భీతి లేదు చుఁడి ♦ యచ్చట లేదు పరాభవంబు నా
సచ్చరితుండు దూరముగ ♦ సశ్వసనుఁ డైచనకుండు మున్న పెం
పచ్చుపడంగ లెండు పదఁ♦డా చని యుండ నసింత మర్మిలిన్. ౧౨౬౭

ఉ. ఆతఁడ జీవకోటికిఁ బ♦రాయణ మాతఁడ ప్రాప్య మాటచేఁ
బ్రీతిని నమ్మవత్తు సద♦రీణగతిం బదసేవఁ గొల్వఁగాఁ
జేతము లుల్లసిల్లెడిని ♦ సీతను భక్తిని గొల్తు మేము, మీ
రాతరుణార్క తేజుఁ బ్రియ ♦ మార భజింపుఁడు లెండు పోవఁగన్. ౧౨౬౮

కం. మీయోగక్షేమంబుల, నాయనఘుం డరయుచుండ ♦ నవనిజ యరయఁ
మాయోగక్షేమంబుల; నేయడలును లేదు వారి♦నే కొలువంగన్. ౧౨౬౯

సీ. అప్రశస్తంబు నై ♦ యమనోహరంబు నై, యవలక్షణంబు నై♦యాత్మనాశ
కం బయి మిగుల ను♦త్కంఠఁ గల్గించు నీ,కొంపపై నెన్నఁడు ♦ కూర్మిసేయుఁ
గైకేయి రాజ్యంబు ♦ గావింప ధర్మజ్ఞ,న్యము దిక్కు లేని దౌ ♦ నగర మింక
నెక్కడి బ్రతుకుపా ♦ టెక్కడిబిడ్డలు, నెక్కడిధనము ల ♦ దేటిమాట

తే. భాగ్య సంప్రాప్తి కై తప♦ట్టి విడిచె, మగని నెడఁబాసె నట్టిదు♦ర్మార్గురాలు
వంశపాంసని యింక నె♦వ్వాని నేమి,చేయ కుండెడి మన మేమి ♦ చేయఁగలము.

కం. కైకేయి బ్రతికి యుండఁగ, నాకెకడం గూలివాండ్ర ♦ మగుచును బ్రదుకక్
మా కోర్వదు మది నిక్కం, బీకొడుకులమీఁద శపథ ♦ మిడితిమి చుండీ. ౧౨౭౧

ఉ. రాజకుమారునిం గనిక♦రం బనుమాట యొకింత లేక దు
ర్యోజనఁ జేసి కాఱడవిఁ ♦ ద్రోసినదుర్మతి దుష్టశీల న
య్యో జగజేంతఁ గొల్చి యెవఁ♦డో సుఖ మందెడివాఁ, డనాయకం
బై జనహీన మై నగర ♦ మంతయుఁ బా డయిపోవు నీపయిన్. ౧౨౭౨

ఉ. రాముఁడు గాసకుం జనుట ♦ రా జిఁకఁ జచ్చును, మీఁద నేడ్చి యీ
భూమిని; జీర్ణపుణ్య! లిది ♦ బుద్ధిఁ దలంచి విషంబుఁ గ్రోలుటో
రాముని వెన్నఁడిం జనుటొ ♦ క్రచ్చఱ నీనగరంబువార్త పే
రేమి వినంగ రాని మహి ♦ కేనియుఁ బోవుటొ నిశ్చయింపుఁడీ. ౧౨౭౩

చం. అలుకక మోసమై దశెర♦ధావనినాథుఁడు రాముఁ డమ్ముతో
జలజదళాక్షితో వనికి ♦ సాగఁగ నంపి దయావిహీనుఁ డై
మలఁగక మిమ్ము మమ్ము దెస♦మాలినవారిని బోయవానిముం
గలఁ బశుజాల ముంచుగతిఁ ♦ గైకయిపట్టికి నప్పగించెడిన్. ౧౨౭౪

సీ. నిండుఁజందురుఁబోలు ♦ నెమ్మోముగలవాఁడు, నహితపాళికిఁ గాలుఁ ♦ డైనవాఁడు
గూఢజత్రులకళ్ళి ♦ రూఢి కెక్కినవాఁడు, నుత్తమాజానుబా♦హువులవాఁడు
కమలంబులనుబోలు♦కందోయి గలవాఁడు, తాన మున్నుగఁ బల్క♦నూనువాఁడు
కష్మనిపల్కులు ♦ నెమ్మి నాడెడివాఁడు, మాఱు లేనిపరాక్ర♦మంబువాఁడు
తే. సౌమ్యుఁ డగువాఁడు, మఱి జగ♦జ్జాలమునకు
నమృతకరునట్లు చూడఁ బ్రి♦యంబు నైన
వాఁడు, పురుహోత్తముఁడు ఘోర♦వనచయంబు
శోభితముఁ జేయ కుండునే ♦ సుకృతరతుఁడు ౧౨౫౫

కం. రాముండు సత్యభాషా,ధాముఁడు దానాభి రాజి♦తద్విపగమనుం
డామహనీయుఁడు నిజతను,ధామంబున వెలుఁగఁ జేయుఁ ♦ దద్వన మెల్లన్.
కం. ఈకరణిఁ బురమునం గల,యాకరిణీయాన లెల్ల ♦ నలమటపడ న
స్తోకంబుగ మృత్యుభయ,వ్యాకులల ట్లంతఁ బంక♦జాప్తుఁడు గ్రుంకెన్. ౧౨౫౬
ఉ. వేలుప రగ్నిహోత్రముల ♦ విప్రులు, వేదపురాణసత్కథల్
బాళిఁ బఠింప రెవ్వరును ♦ బాఢతమంబు పురంబు ముంపఁగా
జాలి మునింగి దిక్కు చెడి ♦ సంతస మింతయు లేక శూన్యపా
ణ్యాళియు నై గ్రహోడుపహి♦తాభ్రముభంగి నయోధ్య చెన్నఱెన్. ౧౨౫౭
చం. తమతమముద్దుబిడ్డలను ♦ దమ్ములు నన్నలఁ బాసినట్లుగాఁ
గమలదళాక్షు లాపురిని ♦ గాదిలిరాముని కంగలార్పఁగా
శమకరగీతనృత్యములు ♦ చారుతరోత్సవముల్ దొలంగి సం
శమితజలార్ణనంబుగతి ♦ జానతి పట్టన మొప్పె నయ్యెడన్. ౧౨౫౮

శ్రీరాముఁడు కోసలదేశంబు దాఁటి పోవుట.

సీ. అక్కడ శ్రీరాముఁ ♦ డాకొఱ శేయిని, గడుదవ్వు చని రేప♦కడను వార్చి
యావిషయం బెల్ల ♦ నలితరించుమ దూర,మంచలియూరులు ♦ సుందరంపుఁ
దోఁటలు, వి త్తెడు♦దుక్కి మళ్లను జూచు,చును సత్వరంబుగఁ ♦ జనుచు నుండి
యును మెల్లగాఁ జను♦నొప్పు దోఁపఁగ నట, వఱి లెడిగ్రామసం♦వాసజనులు
తే. తత్కుమారులఁ గనుఁగొని ♦ దశరథుండు, ఛీఛిఛీ యాఁడుదానికిఁ ♦ జెవ్వి నిచ్చెఁ
గామవశుఁ డయి యయ్యయో ♦ కైక యెంత,పాప పాపానుబంధిని ♦ భ్రష్టరాలు.
ఉ. ఎంతటిమానసహీన, యది ♦ యెంతటికూళ, య టెట్టిపాపపు
శ్చింతకురాలొ, యీయనసుఁ ♦ జిన్నినుతుం గరుణాలవాలు స
చ్చాంతు జితేంద్రియుఁ ♦ ననికి ♦ సాగఁగ నంపె, మహానుభావ యీ
కాంత విదేహపుత్రి యగు ♦ కాఱడవిం బడు నట్టి దుఃఖముల్. ౧౨౫౧

కం.అయ్యో దశరథుఁ డెంతటి,నెయ్యంబును లేనివాఁడొ ♦ నిజపుత్రకుపై
నియ్యనఘు లోకహితునిఁ, డయ్యక ఘోరాటవులఁ బ♦డం ద్యజియించెన్.

కం.ఈరీతి నాడ నయ్యా,యూరులవా రాలకించు ♦ చొయ్యనఁ గడచెఁ
వీరుఁడు కోసల♦దేశం, బారఘుకులుఁ డంతఁ జేరి ♦ యాపగ నొండున్ ౧౨౪౩

కం.వేదశ్రుతి యనుదానిని, మోదంబున దక్షిణాభి♦ముఖుఁ డై చనుచున్
భూపయితునుతుఁడు గోమతి, సాదరమతిఁ గాంచి దానిఁ ♦ జయ్యన దాఁటెన్.

కం.శారీకీరీమత్తమ,యూరీకలహంసకలక♦లోద్భటరుచిరో
దార యగుస్యందికానది,తీరంబును దాఁటి విభుఁడు ♦ దేవికి ననియెన్. ౧౨౪౫

తే. కమలలోచన! యీనది ♦ గరసు[1]గాఁగ, మను చొసంగెను నిక్ష్వాకు♦మనుజపతికిఁ
దక్కినది యెల్లఁ గరదు లై ♦ ధరణినాథు, లేలుచుందురు సంప్రీతి ♦ యెసక మెసఁగ.

చం.అని తనసూతుఁ జూచి యను ♦ హంసకలస్వరలక్ష్మితోడ నో
యనఘ సుమంత్ర! యెన్నఁటికి ♦ నబ్బునొ నే సరయూతటంబునఁ
గొనబగుతోఁటలందు జన♦కుండును దల్లియుఁ దోడ రా ముదం
బున మృగయావిహారరతిఁ ♦ బోఁడిమిగాఁ జరియించువుణ్యముల్. ౧౨౪౬

తే. భువనములయందుఁ రాజర్షి ♦పుంగవులును వేడుకకు నయి, పితృకార్య♦వేళలందు
సజ్జనులు, విలుకాఁడు ల♦క్ష్యంబుపొంచె, వేఁట చనుదురు నాకంత♦వేడ్క లేదు.

తే.కోసలేంద్రుఁడు రాజుల♦గుణములిట్లు, మనసునకుఁ దెచ్చికొనుచు ను♦మంత్రుఁ జూచి
హర్ష మొప్పార ముచ్చట ♦ లాడుకొనుచు, నేగెఁ గోసలదేశంబు♦నెల్ల దాఁటి.

కం.మును పురజనసమ్మర్దము,నను మ్రొక్కఁగ వలను పడమి ♦ నవసారసలో
చనుఁడు పురిదిక్కు మొగ మై, వినయోక్తుల మ్రొక్కి యిట్లు ♦ వేఁడె నయోధ్యన్

ఉ. ఓరఘువంశ పాలితపురోత్తమమా! నిను గ్రామదేవతా
వారము నీయెడఁ వెలసి ♦ వర్తిలు వేల్పుల నెల్లఁ గ్రమ్మఱిం
దీరిచి తండ్రిశుశ్రూషను వ♦నీస్థలిఁ గ్రుమ్మరి తల్లిదండ్రులం
గూరిమిఁ గూడి వెండిఁ గనుఁ♦గొందును నన్ను ననుగ్రహింపుమా. ౧౨౪౯

కం.అని యిట్లు పలికి జేగుఱు,గనుఁగవలఁ బాష్పవారి ♦ కాఱఁగఁ గుడిచే
తిని నెత్తి యచట మూఁగిన,జనపదజనములను జూచి ♦ సమ్మతిఁ బలికెన్. ౧౨౫౨

సీ. అవధూత్తులార! మీ ♦ రనుకంపయును నను,క్రోశంబుఁ దగురీతిఁ ♦ గూర్చుకతన
నాపయి, మీ కిట్లు ♦ పాపీయ మూచిర, దుఃఖంబు ఘటియిల్లె ♦ ద్రోవ వసమె
పొండు మీమీ కార్య♦ముల సవరింపఁగ, స్వార్థసిద్ధికి నేను ♦ సరుగువాఁడ
నని పల్క, వారు మ♦హాత్ముని రాముని, వలగొని యేడ్చు చా ♦ వలను గనుచు

[1]గరసు = ఎల్ల.

ఆ. నిలిచి యచట నచట ♦ జలజాతముఁ జూచుచుఁ, బోవు చుండఁ దృష్టి ♦ పొంద కెదల
వారి కెల్ల మఱుఁగు♦పడి చను చుండె ని,శాముఖంబునందు ♦ సవితవోలె. ౧౯౩

సీ. చనుచు నీకీర్తిఁ గొ♦సల్యాతనూజుండు, పుణ్యభూతధనధాన్య♦పుంజిత మయి
దానశీలప్రజా♦మానిత మగుచును, లలితసౌభాగ్యసం♦కలిత మగుచు
నకుతోభయంబు నై ♦ యధికరమ్యంబు నై, సైత్యయూపోత్కర♦సాంద్ర మగుచు
గున్న మామిడితోఁట♦చెన్నుల మీఱుచు, సంపన్నవరజలా♦శయము నగుచుఁ

తే. బుష్టతుష్టజనాకీర్ణ♦పురము లగుచు, నాలమందలవందలు ♦ లీల నెగడ
బ్రహ్మఘోషంబు లొప్పారఁ ♦ బార్థివేంద్ర,లక్షణీయంబు నగుకోస♦లంబు శుభము

కం.కనుచును నడుమను నడుమను, గన నగునుద్యానవాటిఁ ♦ గడచుచు భూభృ
జ్జనభోజ్యము రాజ్యము విడి, చనియెను ధీరోత్తముండు ♦ చని యచ్చోటన్ ౧౯౪

శ్రీరాముఁడు గంగానదిఁ గాంచుట.

లయగ్రాహి. అంగుగ దినేశకుల♦పుంగవుఁడు మోద మల
రంగను గనుంగొ నె న♦భంగతరభంగో
త్తుంగను శివాంబుచయ♦రంగను మహోబుధిని
షంగను శుభాశ్రమచ♦యాంగను సురీవ్యా
సంగనుతసుందరవి♦హంగకులరాజితత
రంగకజలాశయవి♦భంగను నరౌఘో
త్తుంగభనభీహనన♦చంగను నభంగురశు
భాంగను దరంగముఖ♦రంగ నలగంగన్ ౧౯౫

కం.ఖేలాలోలామరవర,బాలాతతి కేళిశైల♦పాళీశతమున్
లీలావనమాలాచయ, హేలాభర మొప్ప నయన♦హిత మగుదానిన్ ౧౯౬

సీ. అంబుచయూఘాత♦కాట్టహాసోగ్రయై, భాసురఫేనసు♦హాసిని యయి
యొక్కచో వాఁకయై ♦ యొకచోట నుడి గల్గి, పెరచోట స్తిమితగం♦భీర యగుచు
నొండుచో వడిగ ను♦ద్దండతఁ బాఱు చో,గ్గొటను గంభీరని♦ర్ఘోష యగుచు
నొక్కొక్కచో భైర♦వోగ్రనిస్వన యయి, దేవసంఘాప్లుత♦దీర్ఘయగుచు

ఆ. నమరకమల యగుచు ♦ విమలకువల యయి, పఱపుటినుకతిప్ప ♦ లొఱపు చూపఁ
దెల్లయినుము గల్గి ♦ దివ్యసారసహంస, చక్రవాకనాద♦సంకుల యయి ౧౯౮

సీ. ఒకచోటఁ దీరజా♦తోర్వీజపంక్తులు, లలిత మాహారవ♦ల్లరులు గాఁగ
నొక్కచో నవవిక♦చోత్పలచ్ఛన్నయై, యొక్కచోఁ గుముదషం♦డోజ్జ్వల యయి
యొక్కచో వివిధపు♦ష్పోత్తరజోధ్వ స్త, యై సమదాకృతి ♦ యమరు చుండ
నొకచో మయిల లేని♦యొఱపుటద్దముభాతి, నిగనిగ లాడుచు ♦ నిర్మల యయి

తే. దిగ్గజంబులు వసకరుల్ ♦ దేవతోప, వాహ్యములు రొద సేసెఁ♦ననులు మెలయ
భూమ్యంతర్గతనక్రత్న♦భూషిత యగు,ప్రమదయటు లొప్పి కన్నుల♦పండువుగను

సీ. లసమానఫలపుష్ప♦కిసలయాన్విత సుయి, పొదలఁ బత్తుల నొప్పు♦పొదలదాని
శింశుమారభుజంగ♦సేవిత యవుదాని, హరిపాదసంయుత ♦మైనదాని
పాపహీనాత్మను ♦ పావనినాదిని, భవజటాజూటవి♦భ్రష్ట యగుచు
నంభోధిఁ గలయుచు ♦ గంభీర యవుదాని, నభిపట్టపుదేవి ♦ యయినదాని

తే. సారసక్రౌంచకారండ♦వారిభటులఁ, జాలు వగుదాని గంగను ♦ జక్రు లలరఁ
జేరి కనుఁగొని యట శృంగి♦బేరపురము, జేరఁ జనె రామచంద్రుఁడు ♦శీఘ్రగతిని.

శ్రీరాముఁడు గంగాతీరంబుఁ జేరుట.

కం.రంగన్మారంగమాలా,సంగతి రంగారె గంగ ♦ సరసత సూతా!
రం గగు మన కిప్పుడు ని,ర్వంగను నట నిలుపు రథము ♦ వల సగుచోటన్. ౧౩౦౧

కం.అల్లదిగో దావుడనె యొక, పుల్లకుసుమవిసరవిటప♦పూగంబులచే
మొల్ల మగుగారిచెట్టిక, మొల్లగఁ గొనిపొమ్ము తేరు ♦ మెలఁగుచ మచటన్.

ఉ. అచ్చట గంగ లెస్స గన ♦ నెం సురదానవమానవాళిచే
మచ్చిక సంచరించు మృగ♦సుంజులపక్షులచే రహింపఁగా
మెచ్చుగ నన్న లక్ష్మ ణుడు ♦ మేలొన సూచుఁడు దోలె వాజులన్
జెచ్చెర నింగుతీతిరుప్రఁ ♦ జేరఁగ ముప్పిరు సిగ్గ రిచ్చుటన్. ౧౩౦౩

కం.ఆనల సుమంత్రుఁడును దన,గానిఁ బో పిఱిచి మేపు ♦ నమరుచి యుర్వీ
జానిరిళచ్ఛాయాశ్రీయుఁ, డై విభుకడ కరిగఁ దాఁ గృ♦తాంజలి యగుచున్ ౧౩౦౪

ఉ. అప్పుడు రామచంద్రునకుఁ ♦ బ్రాణసమానుఁడు సీపతిజ్ఞా...
గొప్పబలంగ మొప్పెసఁగు♦గుంటికతీర్థ్యుఁడు బోయనాయకుఁ
డిప్పుగిరిన్ రఘూద్వహుఁడు ♦ వృక్షముసీడను నుంట నింటఁ దాఁ
దెప్పున నెచ్చె వృద్ధహిత♦బోధసచివాదికబంధుయుక్తుఁ డై. ౧౩౦౫

గుహుఁడు శ్రీరాము దర్శించుట.

కం చనుదెంచుగుహుని దన్వినఁ, గని సహలక్ష్మణుఁడు సీత♦కాంతుఁడు హర్షం
బునఁ బొంగి యతనిఁ గలియఁగఁ, గని రాముని వేష మతఁడు ♦ కడుదుఃఖితుఁ డై

ఉ. క్రుచ్చి కపుంగిటం బలుకుఁ ♦ గూరిమితోఁ జన యోధ్య యొట్లులో
నిచ్చ నలంపు మియ్యదియు ♦ నీ కటు లంచును దేనిఁ జేయుదుఁ
సచ్చరితా! నచింపుము, నశింప లభింపఁగ నిట్టిసత్ప్రియుం
డిచ్చకు నిచ్చునయ్యతిథి ♦ యేసుకృతంబు లొనర్చినాఁడనో. ౧౩౦౬

కం.అని వివిధము లగునన్నము,లును రుచిమత్పానకంబు♦లును సర్వ్యంబుల్
గొనివచ్చి సమర్పించియు, వినయశతశోభిస్కుఁడై యుచు ♦ వెండియు ననియెన్.

తే. స్వాగతము నీకు శ్రీరామ♦చంద్ర దేవ, నిఖిలధారిణీశరాయంబు ♦ నీవ చుమ్ము
నీయకింకరులము మేము ♦ నిర్గలాగ్ర, మమ్ముఁ బనిగొమ్ము నెమ్మి రా♦జ్యమ్ము నేల.

ఆ. భక్ష్యభోజ్యలేహ్య♦పానీయములు నివె, పండుకొనఁగ నివిగొఁ ♦ బొన్పు లశ్వ
ములకు భూతనంబు ♦ వలసిన వెల్ల న,నుగ్రహించి వెనఁ బ♦రిగ్రహింపు. ౧౩౧౦

ఉ. అచ్చపుభక్తినాతఁ డిటు ♦ లాడిన రాముఁడు పల్కు మిత్రమా!
నచ్చె భవత్కృతంబులు స♦పర్యలు, తుష్టుఁడ నైతి గాల్నడక్
నచ్చుట నెయ్యపున్నుడులు ♦ హాకొనుటన్, మిను మింత యేల యే
యొచ్చెము లేదటంచు బిగి ♦ నొత్తి కవుంగిటఁ జీరబాహులన్ ౧౩౧౧

తే. అనియె నాభాగ్యకశమునఁ♦గనుటగల్గె,బంధుయుతు నిన్ను నారోగ్య♦వంతునిఁబుడు
నెచ్చెలీ! లెస్సలా మన♦నిఖిలహితులు, ధనము రాష్ట్రము కుశలిరఁ♦బరగు నయ్య.

చం నిఖిలము నానిచిన్నతుగ ♦ నెయ్యము మెమపకూర్చు జెంతేయుక్
సఖుఁడ యెఱుంగుమక్, మిగుల ♦ సంతస మయ్యెను, గాని నీముదిం
బ్రకృతగాఁ దలంప, కిది ♦ భావ్యముగా దొకకేనియుం గొనక్
సుకుమార నెల్లఁ బోసి నిఁక ♦ నీచ్చెడి నాకిని యేల చెప్పుమా ౧౩౧౩

కం చీమముఁ గృష్ణాజినము, వానిక ధరియించి నమరు ♦ ఫలమూలము లా
హారముగా మునినై సం,చారము చేయంగ నేను ♦ జనియుట హితుఁడా. ౧౩౧౪

కం మావులకు గర్భితమొక్కఁడ, కాశలయుక్ నీస్ప దానిఁ ♦ గల్పించుటచే
వేవిధముల బూజల నను, భావించినయట్లు తలఁతుఁ ♦ బరమపవిత్రా. ౧౩౧౫

కం.ఈవారుపములు దశరథ,భూవిభునకు మిక్కిలిప్రియ♦ములు గావున నీ
వీవాజులు వన్నుట న, వ్వీవించినయట్ల ముపమముఁ ♦ జెందుము సఖుఁడా. ౧౩౧౬

చం అనఁ దగువారిఁ బంచె గుహుఁ ♦ డశ్వవిముగ్గిముఁ గాఁగ నీళ్లు మే
పును ఘటియింప నేయఁ గడుఁ ♦ బ్రొద్దు పొలంతిఁ బగ, నంత రాముఁడుక్
సనయత వాచ్చి లక్ష్మణుఁడు ♦ జాహ్నవిలోమము చేసి సీతతో
సళఘుఁడు గ్రోలి యిర్వురును ♦ హాయిగ నేలఁ బరుండి రంతటన్ ౧౩౧౭

ఉ. అన్నకుఁ బాదసేవ లగిసి ♦ యాచ్చి తఱిం జని వృక్షమూల మం
దున్నెడ లక్ష్మణుఁడు, వలగుఁ♦బాఱుఁడు సుముంత్రుఁడు గూడి యున్నఁగా
భిన్నతి ముచ్చటించుచుఁ బ్ర♦భాతసమ్మత రాత్రుఁడు నై
కన్ను మగుచ్చ కానిశకు ♦ గామను సుఁడొ రాముచందమ్ముకిన్. ౧౩౧౮

క.ధీమంతుండు యశస్వి ద,యామండనుఁడుఁ మహోత్సుఁ ♦ డవీదితకష్టం
డామహిపసుతుఁడు సుఖ యూ,భూమిం బన్నుండ రేయి ♦ పోయెఁ మెల్లన్.

ఉ. అన్ననిమిత్త మై వగ యు♦ధార్థపుభక్తియుఁ గల్గులక్ష్మణుఁ
సన్నుతశీలుఁ గన్గొని భృ♦శం బగుశోకముతో గుహుండు నో
యన్న! త్వదర్థ మై యడె శ♦యం బుపకల్పిత మయ్యె, దాన సౌ
ఖ్యోన్నతి నిద్రపొమ్ము త్రుము ♦ మూడఁగ, నీ వితు లుండ నేటికిన్. ౧౩-౩౦

ఉ. మానితరాజపుత్ర! సుకు♦మారుఁడ వీ విట నున్నవారలో
కానలయుంద త్రిమ్మరెడి♦కర్కశదేహులు గాన జానకీ
జానిని బాగుగాకత ని♦శాసమయంబున నప్రమత్తు లై
పూనికఁ గాచు చుండుదుము ♦ పొమ్ము శయింపు యథాసుఖంబుగన్. ౧౩-౩౧

ఉ. ఏమన రాము కంకెఁ గ్రియుఁ ♦ డెవ్వఁడు నెందును లేఁడు నాకు నీ
భూమిని సత్య మిద్ది యన♦పోహము సత్యము మైఁ బ్రమాణ మా
నీమహితాత్మసత్కృపఁగ♦దే మహనీయయశంబు ధర్మముఁ
శ్రీమహితార్థముం బడయు♦శ్రేయముఁ గందు సుమిత్రనందనా? ౧౩-౩౨

ఉ. భ్రాతులు నేను నల్గుఁడల ♦ సజ్యశరాసములుఁ ధరించి సం
ప్రీతిఁగ మూర్ఖమామకసు♦హృ త్తుయునిఁ సహాదాము నప్రమా
దాతతరీతిఁ గాతుఁ జతు♦రంగబలంబు లెగిర్చి నేసియుఁ
ఖ్యాలిగ నాయిటుంగని దొ♦రకొండును లేఁడు సనాంగనంబునన్ ౧౩-౩౩

ఉ. జేంకకు మున్న లక్ష్మణుఁడు ♦ చోలి నసుఁ గుహుఁ లేమ ఫలియేఁ
శంకయు నేని ధర్మమతి ♦ సర్వవిధంబుల నీవు గానఁగా
బంకజనేత్రుఁ డైనరఘు♦నాథ్యుఁడు సీతయు గొన్నినేల్లపుఁ
గొంకక పవ్వళింపఁగను ♦ మూర్ఖఁగ నాకది యెట్లు సాధ్య మగు? ౧౩-౩౪

శ్రీరామనవవాసనమిత్తక మైనగమనఖమును లక్ష్మణుఁడు గుహునితోఁ జెప్పుట.

ఉ. కంటికి నిద్రవచ్చునె, సు♦ఖం బగునే బ్రదు కైన, మానసం
బంటునే భోగముల్, ప్రియహి♦తా! దితిజామరకోటి నేనియుఁ
గెంటఁగఁ జాలు గంటుకొన ♦ నేలిక నట్టిమహోత్సుఁ డిందు వా
ల్గంటియుఁ దాను జీర్ణకృ♦త్తిశయ్యఁ బరుండి యుండఁగన్. ౧౩-౩౫

చం.తపమునఁ గ్లేశపాటున వె♦తం గని యొక్కని నాత్తతుల్య నా
యపరిమితప్రతావుని వ♦నాంతరవీథులఁ ద్రోచి యాజి దాఁ

గృపణతఁ బెద్దకాలము మఁహిఁ మని యుండుట గల్ల మిత్రమా!
విపుల యనాథ నై చెడెదఁ ♦ వేగమ సత్యము చూమ చుండుమీ. ౧౩౨౬
కం.ఏడిచి యేడిచి హో యని, చేడెలు గాసిల్లి సొమ్ము♦సిలిపడ ధరపై
నేడుపురోద లే కానృపు,వీ డెల్లను నుండఁ గాదె ♦ విగతధ్వని నైయె. ౧౩౨౭
కం.వనితామణి కౌసల్యయు, జననాథాగ్రణియు నాదు♦జననియు నీచే
యినినైన నెల్ల వారును, మని యుండుదురా య టంచు ♦ మది శంకింతున్.
కం.మనిన మనవచ్చుఁ జుమి నా,జనయిత్రి మనంబు నిల్పి ♦ శత్రుఘ్నునిపై
మన నేర దనుచు నగచెద, జననుత వీనునవ రాము♦జనని ఋణంబున్. ౧౩౨౯
కం.అనురక్తజనాకీర్ణయు, ననఘజననసుఖావలోక♦నాహ్లాదద యౌ
ఘుననగరి రాజఁ గూర్చి వ్య,సనసంకులఁయగుచుఁ జెడును ♦ సత్యము హితుఁడా.
ఆ. తనదుపెద్దకొమకు ♦ జననుతచారిత్రుఁ, బ్రియు మహానుభావు ♦ నయగుణాఢ్యు
రాము సోకుమార్య♦ధాముఁ జూడక రాజు, మేనితోడ నెట్లు ♦ మెలఁగువాఁడు.
కం.పతి నృపతి గతించుట గని, సతి యగుకౌసల్య బిడ్డ ♦ సత్వరముగ, నా
పలిగతిఁ గని నాజననియుఁ, బతితోడిలోక మనుచుఁ ♦ ప్రాణము విడుమన్.
శా.మించెఁ మించె గతించె నస్వీమును భూ♦మీనాథుఁ డీధామునఁ దా
నెంచెఁ రాజుగఁ జేయఁ, జేయకయ ము♦న్నే యిట్లు, నన్వేళఁ దా
మంచుం జేరి భజించి యానృపతిని♦ర్వాణంబునం జొనర్పఁగో
దంచత్కార్యము లెల్లఁ గీర్చెరకు సి♦ద్ధార్థుల్ తనూసంభవుల్. ౧౩౩౩
నీ. అక్కటా తండ్రికి ♦ నెన్నిస్వీకృతహేతుకములు, భరితశత్రుఘ్నులు ♦ పరఁగఁ గీర్చి
రమ్యచత్వరములు ♦ రమణీయపథములఁ, బ్రాసాదహర్మ్యాది♦భవనములను
వారముఖ్యుల రథ♦వారణవాజుల, నన్యతౌర్యత్రిక♦నాదములను
హృష్టపుష్టప్రజా♦బృందసంబులను సర్వ,కళ్యాణసంపూర్ణ♦కలనములను
తే. నిష్కుటారామచయముల ♦ నిత్యనవస,మాజసుహాసులు నొప్పువే♦లోజ నాదు
తండ్రి యేలెడియారాజ♦ధానియందు, సంచరింపను వారలు ♦ సమ్మదమున.
ఉ. అంతకు జీవయుక్తుఁ డయి ♦ యూఁపు మెలంగుచు నుంక మేము ని
శ్చింత మరణ్యవాసమును ♦ జేసి ప్రతిజ్ఞను దీర్చి యాపయిఁ
గాంతుమొకో యయోధ్య, మతి ♦ గాదిలితండ్రిపదాబ్జ మొయ్య ద
ర్శింతుమె మిత్రమా! యనుచుఁ ♦ జెప్పుచు నుండ గతించె రేయియున్. ౧౩౩౫
కం.గురుసౌహృదమున లక్ష్మణుఁ, డురుశోకమునం దపించు ♦ చుండఁగ గుహుఁడున్
బడిమాత్తిఁ గార్చె నశ్రులు, జ్వరపీడిత మగుమతంగ♦జంబును బోలెన్. ౧౩౩౬

శ్రీరాముఁడు గంగను దాఁటఁ బ్రయత్నించుట.

ఉ. లాలితమూర్తి లేచి శుభలక్ష్మణు లక్ష్మణుఁ జూచి తమ్ముఁడా
మోలి గతించె రేయి యరుణోదయవేళయు డాసె వింటి వే
మేలికలస్వనంబులను ♦ మే ల్కొలిపెం బికకేకిలోక ప
క్ష్యాళి, దరింపఁగాఁ జనుద మా వడిఁ బాతెడిజాహ్నవీనదిన్. ౧౩౭

చం. అనుడు సుమంత్రునిఁ గుహుఁడు ♦ నాతఁడు మీరలు వింటిరే కదా
యనఘునిదేశమంచుఁ దన ♦ యన్నకడ్డ నిలువక, గుహుండు చ
య్యనఁ దనమంత్రులం బిలిచి ♦ యంప ఱిత్రచయాదియుక్తనా
తను సపుకట్టుఁడీ దృఢము ♦ వర్ణ్యము నావికవంతముఁ వెసన్. ౧౩౮

చం. అనవుడు వారు గూర్చి తెలి ♦ యంబఱుపం దము నేలువానికిఁ
విసయముతోడ మ్రొక్కి రఘు ♦ వీరునకుఁ గుహుఁ డాడు దేన! నా
నను సపుకట్టు టయ్యెఁ బిడ ♦ పం బని యెయ్యది? గంగ దాఁటఁగాఁ
జను నిఁక దీన పన్న రఘు ♦ స్తోముఁ డెంతయు సంతసిల్లుచున్ ౧౩౯

కం. కృతకాముఁడ నైతిని నా, హితుఁడా! యీనవస్తుతతుల ♦ నెక్కింపుము నా
నతఁ డట్ల చేయ వీరులు, ధృతఖడ్గకలాపచాప ♦ దీపితతనులై ౧౪౦

కం రాముఁడును లక్ష్మణుఁడు సీ, తాపతిహితాయుక్తి గంగ ♦ దాయఁగఁ గని నా
కేమి సెలవింకఁ జెపుమా, స్వామింబుధ ననుసుమంత్రుఁ ♦ బ్రియమునఁ గనుచున్ ౧౪౧

చం శరకుడికేలు నాతని య ♦ నాయతి నంటి సుమంత్ర! యింక వే
చరుము కృపాలుపాలికిని ♦ జాగరిగృహ్వకుఁ బాఁతఁ బోకుమీ
చరుడపము కాల్నఁ జనికి ♦ స్వంచనముఁ విడి, పుడ్విసానా
ర్థిని గనుస్రుక్కుఁ జంక్రిని నగిస్థిరభక్తిని గాచి యుండుమీ ౧౪౨

కం. ఇందాఁక మమ్ము గూర్చిని, స్వందనమునఁ దెచ్చి మేలు ♦ సలిపితి కడు నా
నందించితి నీకఁ బురికిం, బొందుగఁ జనుమా శేతాంగ ♦ ముం గొని సరగన్ ౧౪౩

సుమంత్రుఁడు తన్నరిణ్యమునకుఁ దోడ్కొని పోవ శ్రీరాము వేఁడుకొనుట.

చం అన విని నాతఁ డిట్టు లను ♦ నక్కట లోకములోన నొక్కఁడేఁ
దనయది సస్తుతింపఁడు గదా భవదీయుఁడసీనివాసముఁ
మనముస బ్రహ్మచర్యమును ♦ మార్గన మార్జనవేదపారముల్
గనుఁగొనువాఁడ నిష్ఫలమఁ కా నిఁక నీ వరుగంగఁ గానకున్. ౧౪౪

కం ప్రకృతులుట్టులు నమ్ము, నీకరణిఁ నీవు శమ్ము ♦ డిల్లాలును దుఃఖాకుల రగుటను భువి న, వ్యాకులుఁ డై కడచి బ్రదుకు ♦ వాఁ డెన్నఁడొకో. ౧౪౫

ఉ. తమ్ముఁడు భార్యయుం గొలువ ♦ దండక నీవు వసించి మూఁడులో
కమ్ములు గెల్చినంతప్రథఁ ♦ గాంతు మహోగ్రశక్త! నీవు మమ్ము ఛ
ద్మమ్మున నిట్లు గూల్చితి గ♦దా! యెటు లేగి దురాత్మురాలు పా
పమ్ముల కిక్క కైకవశ♦పాటున నుందుము దుఃఖ మందుచున్. ౧౩౪౬

చం. అని తనప్రాణతుల్యుఁ డగు♦నామహనీయునిఁ గూర్చి బిగ్గ రో
దన మొనరించి హా యనుచు ♦ ధారగ నశ్రులు గాఁగ గొంతకుం
బనిమెయి నిబ్బరించుకొని ♦ మార్జనముం బొనరింప నీట న
య్యసఘునిఁ గాంచి రామవిభుఁ ♦ డాదట నెయ్యము మీఱ నిట్లనున్. ౧౩౪౭

శ్రీరాముఁడు సుమంత్రుని సమాధాన పఱుచుట.

కం. అయ్యా నినుఁ బోలినకడు, నెయ్యుఁడు రఘువులకు నెందు♦నేఁ గలఁడే, మా
యయ్య యెటు గుంద కుండునొ, యయ్యనువు ఘటింప నీక ♦ యగును హితాత్మా.

ఉ. ఇంతగఁ జెప్పఁగా నలసె ♦ వృద్ధు మదీయవియోగదుఃఖల
న్వింతుఁడు కామభారచలి♦తాత్ముఁడు గావుటఁ జేసి, యాధరా
కాంతుఁడు కైక ప్రీతి కయి ♦ కార్యము నెయ్యది చెప్ప దాని నా
వంతఁ దిరస్కరింప వల ♦ దయ్య ఘటింతువు గాక ప్రీతితోన్. ౧౩౪౯

తే. ఏతదర్థంబు గాదొకో ♦ నృపతినయులు, రాజ్యపరిపాలనము నేఁక ♦ రాగగరిమ
నెట్టిపనియుందునేఁ దమ♦పట్టిపట్టి;పట్టు సాధింపఁ జూచెన ♦ రెట్టు లైన. ౧౩౫౦

ఆ. ఎట్టు లైన నతిను ♦ కేయప్రియంబును, నుదిలిపాటు లేక ♦ యుండునట్టు
లప్రమాదవృత్తి ♦ నరయుచు నుండుమా, యదియ నాకుకోర్కి ♦ యసఘుశీల్ల.

కం. అర్ధరణీశుఁడు మిక్కి-లి,నృద్ధుండును నార్యశీలుఁ ♦ డెఱుఁగఁడు దుఃఖం
బిద్ధజితేంద్రియుఁ డతనికి, శ్రద్ధగ నామాఱు పలికి ♦ నాప్తుంగినతుల్ ౧౩౫౨

మ. అనుమిా నావచనంబుగాఁ బతి కయోధ్యం బాయఁగా నయ్యెఁగా
వనవాసం బొనరింపఁగా వలసెఁగా ♦ బాధల్ పడ న్వచ్చెఁగా
యని నేఁ జింతిల, లక్ష్మణుండు మదిలో ♦ నాగ్రిం గొనం, డుర్వరా
తనయారత్నము దుఃఖముం గొనదు, తత్థ్యం బింత భూమీశ్వరా. ౧౩౫౩

కం. ఈ రే డబ్బంబులు సం, చారిముఁ గానించి వనుఁడు ♦ జయ్యన రా, నీ
ధారణికన్యను లక్ష్మణు, గారామునఁ జూడఁ గలవు ♦ గ్రమ్మఱఁ దండ్రీ. ౧౩౫౪

కం. అని చెప్పము జనకునకున్, జననికిఁ గైకకును దక్కు♦జనయిత్రులకున్
గొనకొని మఱి మఱి చెప్పము, యనఘ కిశోర మడిగినాఁడ ♦ నందఱి సనుచున్.

ఆ. అవల నేను సీత ♦ యాయ్యుండు లక్ష్మణుం, డిమలసూక్తులఁ ♦ దండంబఁ గుశల
మడిగినార మనుచు ♦ సంస్రులపై నాలి, మ్రొక్కినార మనుచు♦నొక్కి యనుము.

చం.పిలువఁగఁ బంచి కైకసుతు ♦ వేగ యయోధ్యాపతి యౌవరాజ్యముఁ
నిలుపుము వానియందు; నన్ను♦నిం గవుఁగింటను జేర్చి రాజ్యసం
కలితునిఁ జేయు మక్కలిత♦గాధశరార్తి దొలంగు నంచు న
ర్గిలి పలియింపు తండ్రికిని ♦ ప్రీతి చెలంగెడునట్లు మిత్రమా! ౧౩౫౭

సీ. భరతుండు పుణ్యుఁడ ♦ కగుడంచి సంతోట, ననుము నాహూటగా ♦ నతనితోడఁ
నంప్రియం బేలేదు ♦ దగవు నెర్తింతువో, తల్లుల కారీతిఁ ♦ దగవు సలుపు
నీతల్లి కైక మూ♦పాతకు మిన్నగా, నలనుమిత్రా దేవిఁ ♦ దలఁపు మనుము
నాతల్లిఁ గౌసల్య ♦ పయికీతిఁ బ్రోవు వి,శేషంబుగా నని ♦ చెప్ప వయ్య

ఆ. అప్ప చెప్పినట్లు ♦ యూపరాజ్యంబును, బూను నీవు రెండు♦భువనములను
నుండువారి సౌఖ్య ♦ మొండింపఁ జాలెవ,వని నేలు మనుము ♦ న్యాయ్యముగను.

సుమంత్రుఁడు శ్రీరాము విడిచి పోలేక పరితపించుట.

ఉ. పౌ మ్మనుచుఁ బల్కి పల్వు రసు♦పుంగవుమాటల నాలకించి దుఃఖ
మ్మున నిట్లు పల్కఁ బడు♦ఫూ! యుపచారము కాదు, దేన! నె
య్యమ్మునఁ జెప్పవాఁడ భయ ♦ మందక, భక్తుఁడకా యటంచు స్నే
హమ్మున నఁ డెమింపుము, వ♦యోకర! నామనవిఁ గ్రహింపుమీ. ౧౩౫౯

తే. కడుపుదురాత్మురాలను గ్రాఁచు♦పడఁతిఁ బోలి, తాపకీనపిడోగాడ్డి ♦ దన్నతించు
నాయయోధ్యకు నిన్నిలఁ♦బొమ్మఁ బెట్టి, రెట్లుచనువాఁడ నాగతి ♦ యేమి తండ్రి!

కం.మును రామాయుక్ష్మునుగుర్తి,మును మిసిసపుర్రం బు సడు ♦ మొగిఁ దద్దినం
బును మిసిన లీలు మొగమ్ము, మునుఁ గొడు గన్నసాపుశోక♦మునను మహాత్మా! ౧౩౬౧

కం ఈగిన్నరధమ్ము మనుఁ గొని, పోయులు సూతాపశేష♦బోధత నేనా
వారిము మాశవీరిముఁగా, వారిక్ కని చనుఁగొనిరుఁ♦బనుపు లగు టపుడే. ౧౩౬౨

ఉ. దూరినినాసి నైనసినుఁ ♦ దోయజపత్రా! తలంచి లోకులుఁ
మూరినభక్తుఁడా బల్లటిలి ♦ పుట్టును నీమును బొసిఁగుఁ గిఁ
దారినుభావనాగతి ♦ దగాలుగా నిను నెంచి నీకుభా
కాసముఁ జూపు చుండెదను ♦ కన్నులఁ గట్టినవట్లు రాఘవా. ౧౩౬3

ఉ. నీవును నంటివే కన యఁ♦నిందితశీల! భరద్వాసవే
శాలిలోకశోకము వి♦లాపవిధంబును నన్ను నారభం
బీవిధఁ జూచి వెండియును ♦ నేడ్చెడివారలు నాఁ లంతకు
న్నోవిధముల్, సహింప నగు♦నే ననుబోటికి దానిఁ జూచినన్. ౧౩౬౪

సీ. అక్కటా! మాతల్లి ♦ యయ్య నాపుత్రకుం,డేడినా నే నిను♦వాఁడ నేను
మేనమామింటికి ♦ నేను దోడ్కొనిపోయి, నిడిచిన నీ వింక ♦ నడల వలదు

తల్లిరో యందునా ♦ తగ వెటికింగియు నెట్లు, లనృతంబు రోయక ♦ యూడువాఁడ
నసృత మాఁడఁగ నేల ♦ యనెదవా నే నెట్లు, పాపపుసత్యంబుఁ ♦ బలుకువాఁడ
తే. నిన్ను నీదేవి లక్ష్మణు ♦ నీరజాక్షు
నెమ్మి వహియించుహయములు ♦ నేఁ డ వెట్లు
మన్ని యోగంబునను దాము ♦ మరల నేర్చు?
రమ్యగుణసాంద్ర దయఁ జూడు ♦ రామచంద్ర. ౧౩౬౫

కం సాధ్యంబు గాదు మరలి య,యోధ్యకుఁ బోవంగ నాకు ♦ నూరక, నా కా
రాధ్యుఁడవు పరపి కరుణా,నిధ్యాన మనుజ్ఞ నిమ్ము ♦ నీతో వత్తున్. ౧౩౬౬

ఆ. కాదు కూడ దనుచుఁ ♦ గరుణమాలుచు నాదు,ప్రార్థనంబు వ్యర్థ♦పఱిచె డేని
రథముతోడనేను ♦ బ్రజ్వలదగ్నికి, మే నొసంగువాఁడఁ ♦ జూ నిజంబు. ౧౩౬౭

కం వసముల నీదుతపంబున,కును విఘ్నముఁ గూర్పఁ గలవు ♦ క్రూరపుజంతుల్
గొనకొని వానిని రథమున, వినిహతములు చేయువాఁడ ♦ వివరింపు మెదన్.

కం. నీరథముఁ గడపుసౌఖ్యము, గూరెడిభాగ్యంబు లేదు ♦ గోమలగాత్రా
ఘోరారణ్యముల నీ,తో రా నుచు నౌదు నన్నుఁ ♦ ద్రోవకు తండ్రీ. ౧౩౬౯

కం వస్తుతి నీభయదార,ణ్యస్థుల నీ పజ్జ నుండ ♦ నాశ గొలిపెడిక్
జుమ్మీ యట్లే కానీ, ర మ్మని యొకమాట యనవె ♦ రాజీవాక్షీ. ౧౩౭౦

కం.మిట్టిగుఁడ బల్లంబుల నీ,గుట్టంబులు నిను గహించి♦కొని పోయి శ్రమం
బిట్టింక నీకుఁ గొలుచుదు, నిట్టియలం బరమగతికి ♦ నేగెడు రామా. ౧౩౭౧

కం తలఁగక నీశుశ్రూషను, నలతోఁ జేయుచు వసింతు ♦ దండక నీతో
మలయుచు నయోధ్యి యేటికి, నిలింపతల మైన నేల ♦ నినుఁ గొలువంగన్.

కం దురితాత్ములు సురసగరముఁ, జొరఁజాలనియట్లు లెమ్ము ♦ చొరఁగా నేర్తున్
ధరణీశసుత యయోధ్యా,పుర మే నొంటిగను గోలు♦పోయియు నిన్నున్. ౧౩౭౩

ఉ. ఉట్టిట లూఁగెడిక్ హృదయ ♦ మొండుతలంపున నాఁడఁ జేసి, యీ
గుట్టములక్ శతాంగమునఁ ♦ గూరిచి నే రథచోదకుండ నై
చిట్టినచీఁద కీవు గడ♦చేయఁగఁ గానఁ జతుర్దశాబ్దముల్
పట్టెలు వాఱి భూమి యద్రు♦క్ మిముఁ దోడ్కొనిపోవ నూరికిన్. ౧౩౭౪

కం.నీసంగాతంబున నన,వాసంబున నేండ్లు నాల్గు♦పది యొకత్రుటి యీ
నీసంగతిఁ బాసిన త్రుటి, గాసిం బడఁ జేయు నొక్క♦కల్పము వోలెన్. ౧౩౭౫

కం.భక్తుఁడ భృత్యుఁడ నీ కను,రక్తుఁడ మత్సాన్వమిసుతచ♦రణయుగసేనా
సక్తుఁడ దృఢశక్తుఁడ నో,భక్తాపనకేల పన్నుఁ ♦ బొయఁగఁ దగవే. ౧౩౭౬

కం.పౌనఃపున్యంబుగ నిటు, దీనాలాపములఁ దన్ను ♦ ధృతి చెడి వేఁడం
గా నిజసారథి కనియెఁ, మానుగభృత్యానుకంపి ♦ మహిజావిభుఁడున్. ౧౩౭౭

సీ. పరమభక్తుఁడ వీవు ♦ భర్తృవత్సల! నేను, నిజ మింత యెఱుఁగనని♦నిష్ఠురుఁడనె?
యేనిమిత్తము పురి ♦ కేగు మంటిని నిన్ను, వివరింతు నయ్యది ♦ వినఁగదయ్య
నీయరుగుట చూచి ♦ పోయెఁ బో రాముఁ డంచును నమ్మునాపిన్న♦జనని కైక
నావనిపోక కా♦నందించి ధర్మజ్ఞుఁ, దండ్రిఁ గల్లరి యని ♦ తలఁప కుండు

తే. భరతుఁ డేలెడిరాజ్యంబుఁ♦బడయనలయుఁ,గైక యనినాదుముఖ్యసం♦కల్పమయ్య
రాజునకు నాకుఁ బ్రియముగ♦రథముతోడ, నగరికిని జని చెప్పుమా♦నాదునుడులు.

రామలక్ష్మణులు జడలు ధరించుట.

సీ. అని యూఱడించి యి♦ట్లను గుహుఁ గనుఁగొని,జనయుతం బిచ్చోటఁ♦జనదునిలువ
నాశ్రమవాసి నై ♦ యర్వింధంబుగ, మునిజనభూషణం ♦ బనఁగఁ దగిన
నరనియమంబున ♦ వర్తిలి తండ్రికిఁ, గరము హితంబుగ ♦ ధరణిసుతకు
సౌమిత్రికిని హిత♦కాముఁడ నై జడల్, దాల్చెద మట్టిపాల్ ♦ త్వరగఁ దెమ్ము

తే. నాఁగ నతఁ డట్లుసేయ సౌం♦దర్యధాముఁ, డైనరాముండు తనకును ♦ ననుజునకును
జడలు గావించె నిబ్భంగి ♦ జటిలుఁ డయ్యె, దీర్ఘబాహుండు గుణనిధి ♦ దేవనిభుఁడు.

కం.నారలవసనంబులు నిల, జీరాడెఁగనిపొదజడలు ♦ చెలు వొసఁగంగా
శ్రీరామలక్ష్మణులు చె,న్నారిరి సాధ్వీన్మనీంద్రు♦లట్లుల యంతన్. ౧౩౮౦

కం.వసిగొని యీనల నైఖా,నసమార్చిస్తుంపి నగుచు ♦ నళినాప్తుఁడు దా
నెస సహలక్ష్మణుఁ డైన గుహుఁ, డుఁ గని యి ట్లనియెఁ బ్రీతి ♦ నెప్పలు టేలన్.

కం.జలకోశదుర్గజనపద,ములట్లుల నస్రమాడ♦మున వర్ధిలుమా
చెలి! యేమఱకుము తనవా,రలను దురాక్షితమము♦రాజ్యం బరియన్. ౧౩౮౨

సీ. అని యూన తిచ్చి స♦రాగ్రణి నడిఁ జని, జానకీ సౌమిత్రి♦సహితుఁ డగుచు
గంగాతటంబునఁ ♦ గిన్నోని నానను, సది వేగ తరియింప ♦ మదిని గోరి
యన్న లక్ష్మణ నీవు ♦ మున్ను నావికఁ బట్టి, కదలకుండఁగ దానిఁ ♦ బదిలపఱిచి
యీమనస్వినిని మెల్ల ♦ నెక్కించి యనుపదం,బున నీవు నెక్కుమీ ♦ పొ మ్మటన్న

తే. నాత్మవంతుండులక్ష్మణుం ♦ డట్ల సీత,మున్న యెక్కించి తా నెక్కి♦యున్నఁజూచి
సరసిజాక్షుండు నెక్క ని♦షాదనీత, జ్ఞాతులనుజూచి నడపుఁడీ ♦ నావ యనుడు.

ఆ. రామచంద్రుఁ డంత ♦ బ్రాహ్మణక్షత్రియో,గ్యంబు మంత్రవరము ♦ నాత్మహితము
పొంచె జపముఁ జేసి ♦ భూమిజాలక్ష్మణ,యుక్తి నాచమించి ♦ యల్లసించి ౧౩౮౪

చం.నబలు నిషాదనాథు గుహు ♦ సారథిసత్తము నాసుమంత్రునిఁ
నిబిడదయాతిరేకమున ♦ నిల్వఁ డటంచు ననుజ్ఞ యిచ్చి నౌ

శబరులఁ దీవరింప దృఢ♦స్మారసమాహితకర్ణధార మై
సొబగుగ నేగె నోడ రయ♦సుందరమై స్ఫుటహంతాంబుపూర మై. ౧౩౮౫

సీతాదేవి గంగను ప్రార్థించుట.

తే. ఏటినడుమంతరంబున ♦ కేగియచటఁ, దోయజాతాక్షి తనకేలు ♦ దోయిలించి
మ్రొక్కి భాగీరథీదేవి♦దిక్కుఁ జూచి, భక్తిపూర్వకముగఁ జల్వొఁ ♦ ప్రార్థనంబు.

క॥అమ్మా భాగీరథి! నెఱయ్యున్మున నీదాశరథి వ♦నాంతరవాసం
బిమ్ముగఁ దీపుము సట్టుగ, సప్తఋషిం పవమ్మ ♦ సాగరుకొమ్మా! ౧౩౮౭

క॥ఈరే డబ్బంబులు వనిఁ, దీరిచి తాఁ డమ్ముతోడ ♦ జేవీ నాతో
వారక నిను మఱి గానఁగఁ, జేఁగఁ గనవమ్మ చంద్ర♦శేఖరుకొమ్మా! ౧౩౮౮

క॥క్షేమముగ మరలిరప్పుము, నేమంబుగ సర్వకామ♦నిచయముచేరన్
వ్యోమఘనీ నినుఁ బూజా,స్తోమంబుల ముదితఁ జేయు♦దుం గడుభక్తిన్. ౧౩౮౯

సీ. దేవి! నీ వసఁగను ♦ గేవలనదిపొకో, త్రివథగా ఖ్యాతిని ♦ దేజరిల్లి
బ్రహ్మలోకంబునఁ ♦ బరఁగుచు నీలోక,మంచుఁ గంధీశుని♦ల్లాల వగుచు
డొలితశ్లోకపవిత్రస్నాతకపుంజ మై, యలరుని న్నెట్లుకొం♦డాడ నేర్తుఁ
గరముల మోడ్చెదఁ ♦ గాకుత్థ్సతిలకుండు, గ్రమ్మఱి యే తెంచి ♦ ప్రాప్తరాజ్యుఁ

తే. డగుడు నీప్రీతిగాఁగ బ్రా♦హ్మణుల కిచ్చు,దాన మూర్వీలు గోవులు ♦ మానితాన్న
వస్త్రములు నీకు వేసురా♦భాండములును,గరుణఁజూడుము పూని గం♦గాభవాని.

క॥నీతీరంబుల నుండెడి,పూతక్షేత్రములఁ దీర్థ♦ముల దేవతలన్
నీతముగాఁ బూజించెదఁ, బ్రీతిం గను గంగ కలుష♦విసరవిభంగా. ౧౩౯౧

క॥తనసత్ముునితో నాతో, సనఘుఁడు శ్రీరామచంద్రుఁ ♦ డామోదమునన్
వనవాసముఁ దీరిచి మఱి, చనుదేరఁగఁ గుశలిగాఁ బ్ర♦సాదింపు దయన్. ౧౩౯౨

క॥అని వేఁడుచు నుండఁగ భూ,తనయ వడిన్ నావ గంగ♦దక్షిణతటముఁ
జనుడు నట డిగ్గి రంతటఁ, దనసత్ముునిఁ బల్కు దశర♦థప్రభవుండున్. ౧౩౯౩

శా॥ సౌమిత్రీ! యిఁక నేమఱిం దగదు ర♦మ్మా ప్రక్రియన్, నిర్జనం
బే మానుష్యసమేత మేనియును నే♦ర్చిన్ మున్నుగా నీవు పో
మ్మా మార్గమ్మును జూచికొంచు, బఱి నీ♦త్మాపుత్రి యే తెంచు, నే
నో మీయిద్దఱఁ గాచుచున్ వెనుక వ్రై ♦ యుర్వీజకున్ వచ్చెదన్. ౧౩౯౪

క॥కానవినిర్గానుష్యపు,గానన మిది కాన మసము ♦ కడు హెచ్చరికన్
బూని పరస్పరరక్షను, మానక కావించుటయె స♦మంజసవిధ మౌ. ౧౩౯౫

క॥కడచిన కార్యము చక్కం,బడుట యరిది కానఁ గడవఁ♦బడుటకు మున్నే
కడుకొని యవధానుల మై, జడనేమియు లేక రక్ష♦సులుపఁగ వలయున్. ౧౩౯౬

మ. జనసస్మర్ద మొకింత గానక మనో♦జ్ఞంబుల్ మహారామము
ల్లోన బాహ్యోత్రము లేమి లేకయును గం♦పుల్ గుండ్లు ముం ద్రోప్పి భీ
జనకం బైనయరణ్యదేశ మిదె కం♦జాతాక్షి వైదేహియు
స్వనవానశ్రమ మింకిటం దెలిసెడిన్ ♦ నా లక్ష్మణుం డాచటన్ ೧3೯೭

కం. మున్నుగ జనుడును నాతని, వెన్నంబె ఱుమాతనూజ ♦ వెలఁదికిఁ బిఱుఁదన్
నన్నుతవీర్యుఁడు రాముఁడు, క్రన్నన చను చుండె వారిఁ ♦ గాచుచుఁ గడఁకన్.

కం. గంగాపరపారము నరు, గంగాఁగని తెప్ప స్రాల్ప♦కయ కడుద వ్వే
గంగా వారు సుమంత్రుఁ డ, భంగవ్యధఁ జెందె గళిత♦బాష్పుం డగుచున్. ೧3೯೯

కం. ఆలోకపాలనిభులు స, మాలోకితచారుసస్య♦మహితాననుఁ ల్లె
యాలోకబాంధవుఁడు మం, దాలోకుం డగుడు నిలిచి ♦ యస్వస్థమునన్. ೧೪೦೦

చం. నళినదళాక్షు లొండొకవ♦నస్పతినీడను జేరి యిర్వురున్
దొలుత వరాహబుశ్యములఁ ♦ దొడ్డరురుం బృషతంబు నా మృగం
బుల వధియించి నాల్గిటి, బు♦భుక్షితు లౌట భుజించి రంద, ఆ
య్యలఘుపరాక్రముల్ తరణి ♦ యస్తమితుండుగ వార్చి రయ్యెడన్. ೧೪೦೧

శ్రీరాముఁడు తల్లిదండ్రులఁ దలంచి దుర్లక్షించుట.

సీ. జానకీనాథుండు ♦ సౌమిత్రిఁ గనుఁగొని, పల్లెల దాటివె♦ల్పలిపొలంబు
నందు వసించుట ♦ యాసుమంత్రుండును, నెడఁబాయఁ దొలిచేయి♦యిడియకాదె
కావునఁ గడిచిన♦కార్యంబు దలపోసి,కొనుచు విచారంబు ♦ గొనకు మయ్య
నిద్దురఁ జాలించి ♦ నెఱిజాగరూకత, నీచేయి మొనలుగ ♦ నిద్దఱమును

తే. సీత రక్షింపనలయును ♦ రాతురులను,లాసక్షేమంబు మనయంద ♦ నిలిచెఁ గాదె
మనము తెచ్చినయాకుల♦మహిని బఱిచి,పండుకొనఁదగుశిలయొండు♦చిండుగాఁగ.

కం. అని సుఖశయ్యాయోగ్యం, జనభుఁడు కూర్చుండి నేల ♦ నవరిజసకుఁ దా
విన నిం పగుశుభకథలం, జనవున వినిపించుచోఁ బ్ర♦సంగనశేషునన్. ೧೪೦3

సీ. అన్న లక్ష్మణ! ధ్రువం ♦ బమ్మహారాజేంద్రుఁ, డడలుచు నాసుతుం ♦ డడవి కేగెఁ
గా యని పడియుండుఁ ♦ గైకయుఁ దనకోర్కి, తుద దాఁ కెఁగాయని♦తుష్టి నొందుఁ
గాదె యామెయుఁ దన♦గాదిలిపుత్రుండు, క్రమ్మఱుడును రాజ్య♦కారణమున
సమ్మహారాజు స్వ♦ర్గమ్ముఁ దీయదు గదా, యేమి సేయఁగలాఁడు ♦ వృద్ధు డైక

తే. నలపుపలత్రాళ్లఁ జిక్కి న♦వాఁడు దిక్కు, మాలినాఁ డేను దూర మీ♦లీల వచ్చు
కతనఁ దెరువేమి తెలియ కే♦వెతలఁబడునో, యేమి సేయుదుఁదమ్ముఁడా♦యిప్పుడేను.

కం. నేర్చి చెడ నాకు వ్యసనా, శ్చర్యము మతివిభ్రమంబు ♦ జనపతి కగుట
ధర్మార్థంబులకంటెను, ధర్మజ్ఞ కామ మెంచె♦ద బలితముగన్. ೧೪೦೫

ఉ. కావన దేని లక్ష్మణ నికారముమై నెటుసంటిమూఁడోఁ
గాదిలిపుత్రునిఁ మనసుఁ ♦ గన్గొని నగ్గిలువానిఁ శ్రాయపుం
బైదలిమాటఁబట్టి యిటు ♦ పాయనొకో ననుఁ దండ్రి పాసి న;
ఖ్టేది గనంగఁ జాలుఁ గుసు♦మేషశరాహతచిత్తుఁ డేయెశన్. ౧౪౦౬.

కం.జాయాయుక్తుం డాకై, కేయూసుతుఁ డొకఁడె సుఖతఁ ♦ గెరలెడి నారా
మాయురె కోసలు లేలెడు, నాయతధరణీస్థలమున ♦ కధ్యక్షుం డై. ౧౪౦౭

ఆ. తండ్రి ముసలివాఁడు ♦ దారుణాటవులందు, నే నసించి మిడుకు ♦ చిట్టు లుంట
నేకముఖముగాఁగ ♦ నేలఁడే రాజ్యంబు, నెల్లఁ గైకతనయుఁ ♦ డేమి చెప్ప. ౧౪౦౮

కం.సార్థక మగుధర్మంబును, నర్థంబును విడిచి కామ ♦ మనువర్తించుఁ
వ్యర్థుం డెవ్వం డాతఁ డ,నర్థంబులు దశరథువలె ♦ ననుఁగూఁగించున్. ౧౪౦౯

కం.తనినాథుని వధియింపఁగ, ననునీగతిఁ గాననమున ♦ నవయం జేయఁ
ఘనరాజ్యమెల్లఁ గూర్పఁగఁ, దనసుతునకుఁ గైక మనకు ♦ దాపుర మయ్యెన్.

తే. అతులసౌభాగ్యమదమోహి♦తాత్మయగుచు, నాపయినికోపమునఁ జేసి♦పాపబుద్ధి
యెంత బాధించునో కదే ♦ శాంతలైన, నాదుతల్లినినీతల్లి♦నయముఁవిడీచి. ౧౪౧౧

కం.నాకయి జనని సుమిత్రయుఁ, జీకాకుపడంగ నేల ♦ చెపుమా వేగఁ
వే కానఁగఁ జను మాయమ, నీకడ నుండియు యయోధ్య ♦ కీవు కుమారా!

కం.ది క్కేదినకొన్యాకు, ది క్కగుమీ నీవు నండ్రి ♦ ధృతిఁ గానల కే
నొక్కండఁ జనుదుఁ దోడ్కొని, యిక్కడ మలెమ్మణను దడ వీ ♦ కేలా యనుజా!

కం.యుద్రక్రియాచరణరత, శ్రాగ్రగలిం గైక సగఁ బ♦రాభవమును సో
పద్రసగతిఁ గావించును, భద్రము నాతల్లి యనుచు ♦ భరతున కనుమా ౧౪౧౪

కం.నాతల్లియుఁ దొలిబొమున, నేశల్లినిఁ బుత్రకునిని ♦ నెడఁబాపెనొ యా
హేతువునఁ జూవె యిటులా,పూతచరిత్రకును దుఃఖ♦ములు ప్రాప్తించెన్. ౧౪౧౫

కం.కని పెంచి పెద్దఁ జేసెను, మనిచెను బహుకష్టములను ♦ మలయుచు నన్నా
జనని యిటు ఫలము వేళకు, గొనకొని విడిచితెని నేటి♦కొడుకను ఛీఛీ. ౧౪౧౬

తే. కన్నతల్లికి దరిలేని♦గడుసుదుఃఖ, మిడితిఁ గంటివె నే నెట్టి♦కొడుక నయ్య
పుడమిలోపల నాయట్టి♦పుత్రకునిని, గనక యుండెడిఁ గాక యే♦జనని యేని.

చం.అటమట మయ్యె నాజనన ♦ మంతయు లక్ష్మణ! యేమి చెప్ప, స
చ్చటఁ దలికిఁ ముపం బిడును ♦ శారిక కీరముఁగాంచి యల్లదే
కుటిలవిరోధిపాదమున ♦ గొబ్బునఁ గా టిడు పంచుఁ బల్కియే;
గటగట యంతమాత్రమును ♦ గానయితిం గద మానవుండ నై. ౧౪౧౮

చ. ఎలమి మనంబ యేమి సుఖ♦యించె నను న్గని పుత్రు, సౌఖ్యముల్
కలుగక యున్న మానెడిని ♦ గాక యదో యెటువంటిదుఃఖముల్
గలిగెను నానిమిత్తముగఁ ♦ గల్గియు నేమిఫలంబు చెప్పుమీ
యిలపయి నిట్టిపుత్రకుఁ, జ♦కృష్టవిహీన మనంబ చూడఁగన్. ౧౪౯

ఆ. అడలు చుండుదాని ♦ కల్పభాగ్యకు గొడ్డు,రాలిఁబోలి యున్న♦యమలమతికిఁ
గొడుకుగాఁగఁ బుట్టి ♦ కూర్చిన మే లేది, పలుకనయ్య నీవ ♦ లలితచరిత.౧౪౭౨

కం.నిర్భాగ్యురాలు గన నను, గర్భంబుసఁ దాల్చి కనిన♦కౌసల్య మహా
దుర్భరతరశోకప్రా,పుర్భావంబున నలంగి ♦ దూపిలు చుండున్. ౧౪౭౧

ఉ. ఏనొకరుండనే పుణమి ♦ నెల్లి సయోధ్యను శాతబాణసం
తానవిదారితంబుగ నొ♦నర్పఁగఁ జాలనె? కారణంబు లే
కేను బరాక్రమింపఁ దగు♦నే? పరలోకభయంబు ధర్మభీ
జ్ఞానము మాన్పెఁ నన్ను ని♦నాధ్యమె పట్టము కట్టుకొంటయున్. ౧౪౭౨

తోటకము. అని పెక్కు తోఱంగుల ♦ సత్రయుతా
ననుఁ డ్డై విజనంపున♦నంబున నా
యనభూతాత్మకుఁ డోడిచి ♦ యానిశ యం
దొసరక్ మునిపోలికి ♦ నున్న యెడన్. ౧౪౭3

తోదకము. అలలు చలింపని♦యంబుధినా మంటలపెను పాఱ ధ♦రంజయునట్లుల్
నిలిపి నిలాపము ♦ నిప్పెఱ నుండక్,లలివచసంబుల ♦ లక్ష్మణుఁ డాడెన్.

లక్ష్మణుఁడు శ్రీరాము నూరార్చుట.

ఉత్సాహము. నిక్క మింత రామచంద్ర ♦ నీవు వీడి వచ్చుటన్
దిక్కుమాలి యీయయోధ్య ♦ తేజు మాసి యుండెఁకిన్
జుక్కతోడు లేనిరీయి♦ రొప్పనక్ ; వ్యథామతిన్
స్రుక్కఁ దగునె నేను సీత ♦ స్రుక్కమే నినుం గనన్. ౧౪౭౫

మత్తకోకిలము. నిన్నుఁ బాసి ధరాతనూజయు ♦ నేను నొక్కముహూర్తమే
ని న్నిలం గలవారమే తమ♦నీటిఁ బాసినచేపలా
ట్లున్న! యాజనకాత్మజా జేటికి ♦ నంబ యేటికిఁ దమ్ముఁడే
నిన్నుఁ బాసిన స్వర్గ మేటికి ♦ నిక్క మియ్యది రాఘవా. ౧౪౭౬

కం.అనుచు మును పున్నవృక్షం,బునక్రిందను సెజ్జఁ గూర్పఁ ♦ బొరి సుఖముగ నా
సనములు గొని రంతట ద,మ్మునిమాటల రామవిభుఁడు ♦ మోదంబు గనెన్.
కం.గిరిసానుగోచరము కే,సరియుగ్మము మాడ్కి రామ♦సౌమిత్రులు లో
చరసంభ్రమములు పాయుచు, గురుశౌర్యులు నిర్జనవనిఁ ♦ గొఅలిరి చేయిన్.

శ్రీరాముఁడు భరద్వాజాశ్రమంబునకుఁ బోవుట.

కం.అంతట నిర్మలనళినీ,కాంతునిబింబంబు దోఁప ♦ గంగాయమునో
పాంతపుదేశము భీకర,కాంతార మదృష్టపూర్వ♦కత్రువిషయముల్ ౧౪౨౯

కం.కనుఁగొనుచు యధాశ్రేయము,గను వివిధధరారుహాళిఁ ♦ గాంచుచు దివసం
బున నర్ధమండలసమయ,మున లక్ష్మణుఁ జూచి పురుష♦ముఖ్యుఁడు పలుకున్.

కం అల్లదె ప్రయాగచుట్టును, బెల్లుగ దవానధ్వజంబు♦విధమున భూమిం
బుల్లాసంబుగఁ గడురా,జిల్లెడి మునియుచట నెలవు ♦ చేకొనఁ బోలున్. ౧౪౩౧

కం.గంగాయమునాతటినీ,సంగమమునఁ జేరితిమి ని♦జం బదె వింటే
భంగానోన్యవిఘట్టన,ఁ బొంగారు రవంబు వినఁగఁ ♦ బోలెడి నిటకున్. ౧౪౩౨

కం.నాజితవన్యపదార్థము,చే జీవిక సడపువారు ♦ చీల్చినకట్టల్
భూజవిశేషములు భర,ద్వాజాశ్రమమందుఁ గంటె ♦ తమ్ముఁడ యనుచున్.౧౪౩౩

ఆ. అంత నపరకుభృదు♦పాంతదేశంబున, లంబమానరశ్మి♦బింబుఁ డగుచు
నరుణకిరణుఁ డమర ♦ నాధన్వి లరిగిరి, యమున గంగఁ గలియు♦నట్టిచోట౧౪౩౪

కం. వెలయుభరద్వాజాశ్రమ,తలముం జేరంగ వెఱఁ ♦ దృష్టగసత్తుల్
బలియురు ముహూర్తమాత్రం, బెలమిం జని చొచ్చి రాశ్ర♦మేలక మెల్లన్.

సీ. ఆయాశ్రమస్థలి ♦ వటు చేరి జానకీ,సహితుఁ లై తపసిద♦ర్శనము సేయఁ
గోరి యనను వేఁచి ♦ దూరంబునందున, నిలిచి తచ్ఛాత్రులఁ♦బలన వార్తఁ
బుచ్చి లోఁజొచ్చి స♦మ్మోక్తశిష్యాగ్రు, సంశ్రితశ్రమతుంనిఁ బ్ర♦శిస్తచరితు
నేకాగ్రచిర్ము ని♦స్తోకతపోలబ్ధ,చయు మహామునిని ♦ సన్నిధిఁ గని

తే యగ్నిహోత్రవిధానంబు ♦ నాంత మగుఁబు, నొయ్య లక్ష్మణజానకీ♦యుక్తుఁ డగుచు
నళినలోచనుఁ డభివాద♦నం బొనర్చి, పేరుకొనుచును వనవీరు ♦ వెండి పలుకు.

సీ. దశరథ సుతులము ♦ వశిచంద్ర! శ్రీరాము,లక్ష్మణులము నామ♦ లలన జనక
నందన కల్యాణి ♦ నా వెంటఁ జనుదెంచె, నిర్గమాన్వేత♦ యయి ♦ నిశ్చలుండు
నాచిన్నదమ్ముఁడు ♦ స న్ననుగమనించెఁ, దండ్రి కానలకు న♦న్దగలు మనినఁ
దండ్రియాదేశంబు ♦ దలఁ దాల్చి వనభూమి, కేతెంచితిమి మునీ♦న్ద్ర నండఁ

తే. గాయలును గూర లశనంబు♦గాఁగ ధర్మ్యగలిని జరియించువారము ♦ హితమనీష
యనుడు గోవును నర్ఘ్యంబు♦నంబువులను, నన్నరసముల ఫలముల♦మ్రోలి నొనఁగె.

కం.మునిమృగపక్షిసమేతుం, డనఘుని శ్రీరామచంద్రు ♦ నర్చించి మహా
ఘనుఁడు భరద్వాజుఁడు రా,మునికుశలప్రశ్న మడుగ ♦ ముదితుం డగుచున్

కం వా రిచ్చినయర్ఘ్యల రఘు,వీరుఁడు గైకొని సుఖోప♦విష్టుం డయినన్
గూరిమిని భరద్వాజుం, డారాముని కనియె ధైర్య ♦ మగువాక్యములన్. ౧౪౩౯

ఉ. ఎన్నిదినాల కేను నిను ♦ నిచ్చటఁ గంటిని రామ, నీకు నీ
బన్నముఁ, దండ్రి తేర కిటు ♦ పంపుటయున్, ననిఁ జేకు టీకథల్
మున్నుగ వింటిఁ, బుణ్యతలు♦ముక్ విజయంబు మహోపగోరుసం
పన్నము కన్న మియ్యది, ని♦వాసముఁ గైకొను మిందు నెన్నదిన్. ౧౪౪౦

సీ. అనుచు భరద్వాజుఁ ♦ డాడ నాతనిఁ గని, యనియె శ్రీరాముఁడు ♦ మునివరేణ్య
కడునుదర్శుఁడ నందుఁ ♦ గనుఁగొన నత్తు రా,నన్నపోయలు మఱి ♦ జానపదులు
మాజానకిని నన్ను ♦ మఱి మఱి గావున, నిచ్చట నిల్వంగ ♦ నిచ్చగింప
సుకుమారి జానకి ♦ సుఖముగావర్తింప, నేకాంతతల మొండు ♦ నెఱుఁగఁ జెపుము

తే. యచటికిని బోవువార మం ♦ చనిన లోక,వీరు నిటకు దశక్రోశ♦మూరమునను
గంధమాదననిభ ముఖ్♦కపిసమేత,వాటి సుఖదస్థలము చిత్ర♦కూట మమరు.

తే. రామ తచ్చిత్రకూటప♦ర్వతముశిఖర,వితతు లెందాఁకఁ గనఁబడుఁ ♦ పృథివి నంత
దాఁకఁ గలప్రాణకోటుల♦తలఁదులందుఁ,గలుషముండదు పుణ్యంబ♦నలుపఁ బడును.

తే. అందు మూఁకులకొలఁదు లేం ♦ డ్లసఖులీలు, రైనఋషితల్లజులు పెక్కు ♦ రాచరించి
ఘోరతపమును దినమును ♦ గూడఁ జనిరి, సహకపాలశిరస్సు లై ♦ జగము లెన్న.

కం. అని విజన మగుటచే నీ, కొందవిందు మువం బటందు ♦ సూహించెద; నీ
వెనుదొప్పున సట నే నిట, సవయుత నాతోడ నేని ♦ చను నిలుచంగన్. ౧౪౪౫

కం. అనుచు భరద్వాజుం డా,యనఘాంభోధి నద్వితీయు ♦ నానుజు నుపచా
రినియతి సంతుష్టుఁగఁ జే,సెను వసుఁ డా రాముండు కథలు ♦ చెప్పుచు నుండన్

తే. సంజ కెంజాయ లపరది♦శాతలంబు, నావరించెను బరపడి ♦ యనుజుతోడ
సీతతోడఁ దదాశ్రమ♦సీమ విభుఁడు, సప్తలి వసించి వ్యధ పాయ ♦ సౌఖ్యముగను

కం. వేవిధ మేర్కొని పగలునఁ, బోవిభవుం డాకడ♦పుణ్యతలమునఁ
రే వుచ్చితి హోయిగ సిఁకఁ, బోసఁగ నెలవిచ్చెనరె ప్ర♦భూతపుఁగరుణన్. ౧౪౪౭

సీ. అనుము భరద్వాజుఁ ♦ డాదిపూతాత్ముతోఁ డ, నను బోయి రిమ్ము పుణ్యప్రభావ
చిత్రకూటంబు ని♦చిత్రమృదురమ్యా,స్థలసుషుమయుత మగు♦స్థలము వెండి
నానాసగోపేత♦మానితకిన్నరో,రగసేవితము మయూ♦రనటకలిత
మిభరాజసేవిత ♦ మెంతయుఁ బుణ్యంబు, రమణీయ మగుఁ గాన ♦ రామ పొమ్ము

ఆ. సీఘ్ర మగిన నెలవు ♦ నిక్కంబ యచ్చటఁ, గనుఁగొనంగఁ గలవు ♦ కరికులములును
మృగసమూహములును ♦ శ్రీఘ్రవిలోలంబు, లగుచుఁ దిరుగు చుండ ♦ నంబుజాక్ష.

కం. చుమలుం జమలుం దిరిగెడు,కమలుల్ నిర్ఝరచయంబు ♦ గంచరతతులుల్
దరులుల్ పొకపికనాదిత,తరులుల్ నీసలికి పార్శ్వ ♦ దములగు ననుఘన్. ౧౪౪౯

ఉ. బల్లునఁ దెల్లవాఱుటయుఁ ♦ నార్థివపుత్రులు నిండుఁ బ్రీతి సం
ఛిల్లుగ మ్రొక్కి మాని కప♦నీధ్రముచాయను బోవఁ బూనఁగా
సల్లలితోక్తి వారలకు ♦ స్వస్త్యయనంబు ఘటించి సత్యవా
గ్వల్లభుఁ డేగె వెంట సుత♦చక్రముతోఁ జనుతండ్రిపోలికన్. ౧౪౫౯

భరద్వాజముని రామునకుఁ జిత్రకూటమార్గముఁ దెలుపుట.

సీ. మునిఁ గని మునీ♦రాజేంద్రుఁ డిట్లను, జాహ్నవీసూర్యజా♦సంగమంబుఁ
జేరి యమ్మీఁదఁ బ♦శ్చిమముఖ మై పాఱు,యమునతటం బట ♦ ననుసరించి
చని చని యానది ♦ సత్వరంబుగఁ బాఱు,కడ రాకపోకలఁ ♦ గరము వాడఁ
బడుట తూర్ణం బైన♦ బాటను గని యందుఁ, దెప్పఁ గట్టికొని మీ ♦ రొప్పమీఱి
తే. యమున నట దాఁటి యచ్చోట ♦ శ్యానుఁ డనెడి
పెద్దయుతిచెట్టు బహుతరు♦సృష్ట మగుచు
సిద్ధసేవిత మగుచానిఁ ♦ జేరి మేలి
దీనస లొసంగ మ్రొక్కింపు♦తీవఁబోఁడి. ౧౪౫౧

చం. నిలిచిన నిల్వఁ డంపుఁ, దమి ♦ నొక్కొనె నేనియుఁ బోవ నేగుఁ డా
వల, నట కొక్కఁ డోసెమున ♦ వర్తిలు నీలనసంబు వెండి రే
గులు వెదపుల్ మనోజ్ఞము ల♦గుఁ, బహు వారము లేగినాఁడ, నీ
చెలువపుఁ ద్రోన మూర్ధ్వసము ♦ చిచ్చుభయంబును లేదు రమ్యమౌ. ౧౪౫౨

చం. అని ముని జాడఁ దెల్పి యన♦భూస్థిక! నిల్తునె యన్న రాముఁడుఁ
వినయము మీఱి లెస్స యస ♦ నిర్మలశీలుఁడు పోన లక్ష్మణుం
గనుఁగొని మానినాస్యనను♦కంపకుఁ బాత్రుల మూటఁ దమ్ముఁడా!
మసము సుపుఙ్ఞ్యి లంచు నర♦మండినుఁ డాపుచుఁ బోయి యావలన్. ౧౪౫౩

కం. సీతానతి ముమ్మగ యము,నాతటముం బట్టి పోయి ♦ నది నడిఁ జనుచో
టాతరణికులులు గని చిం,తాతత్పరు లైరి యెట్లు ♦ దాఁటుద మనుచున్. ౧౪౫౪

ఉ. కట్టెలు గ్రోవుఁ దెచ్చి, యెస♦కంబుగఁ దెప్ప బిగించి రాపయిన్
గట్టిని యెండుబొంగులును ♦ గట్టి, యుశీరము నైచి, మీఁదటన్
నెట్టన ప్రబ్బనీ వెలను ♦ నేరెడుకొమ్మలఁ గూర్చి, సీతకున్
దిట్టము సత్సుఖాసనము ♦ గీర్చె సుమిత్రతనూజుఁ డంతటన్. ౧౪౫౫

కం. ఇందిరమాఁడ్కి సచింత్యను, సుందరి దరలజ్జపూన♦నుదతిని సీతన్
ముందుగ రాముం డుపుపము,నం దెక్కఁగఁ జేసి పిదప ♦ నవనిజ ప్రక్కన్ ౧౪౫౬

కం. ఆమెపరిష్కారంబులు, నామెసనసనములును నాయు♦ధాపళి మఱియున్
రాముండు కరినకాజము, లామహితప్లవమునందు ♦ నారోపించెన్. ౧౪౫౭

సీ. కదలక యుండఁగఁ ♦ గాకుత్థ్సు లాతెప్పఁ, బదిలంబుగాఁ జక్కఁ ♦ బట్టుకొనుచు
సీత నెక్కించి నిఁర్భీతిఁ దరించుచోఁ, గాళింది మధ్యభా♦గంబుఁ జేరఁ
గరములు ముకుళించి ♦ ధరణీతనూభవ, యీవాఁక హేవాక ♦ ననియె నిట్లు
నిన్నుఁ దరించుచు ♦ నున్న వారము దేవి, నాపతివ్రతము సాం♦తంబుఁ జేసి

ఆ. సౌఖ్యముగను వెండి ♦ చనుదేర దయఁ గన,వమ్మ మరలి పురికి ♦ నరిగినపుడు
గవులు వేయుఁ గల్లు♦ఘటములు వందయు, నిచ్చుదాన నీకు ♦ మెచ్చు గదుర.

కం. అని మ్రొక్కు చుండఁ దెప్పయుఁ, జనె దక్షిణతటమునకును ♦ సరసకుజానం
దనమునకు నంత వారలు, జనకజ నట డించి వదలి ♦ చయ్యనఁ దెప్పన్. ౧౮౫౯

సీతారామలక్ష్మణులు శ్యామవటంబుఁ జేరుట.

కం. యమునాతీరవనంబులఁ, గ్రమముగఁ గనుఁగొనుచు నరిగి ♦ కస్రుహరితప
త్రముల బహుశీతలం బగు,వివిధశ్యామాఖ్యవటము ♦ వీరులు డాయన్. ౧౮౬౦

కం. న్యగ్రోధముఁ గని జానకి, వ్యగ్రత నిట్లనియె భూజ♦పం శ్రోత్తమ! న
మ్యగ్రతి నాపతి నియమస,మగ్రతఁ గనఁ జేయుమా న♦మస్కృతిఁ గొనుమా.

కం. నాయత్తలఁ గౌసల్య న,మేయచరిత వినుతగుణ ను♦మిత్రను మరలన్
వ్యాయతముదమునఁ గనఁ గుజ,నాయక దయఁ జూడు ననుఁ ♦ నానతిఁ గొనుచున్.

సీ. అని వలగొన్నధ♦రాత్మజఁ గనుఁగొని, సౌమిత్రితో రామ♦చంద్రుఁ డనియె
నీవు మున్నగ సీత ♦ నెమ్మిఁ దోడ్కొని భర,తాగ్రజా!చనుము నే ♦ సాయుధుండ
నగుచు వెంబడి వత్తు ♦ నరుగుఁ జోసను సీత, లలితపుష్పం బైన ♦ఫలము నైనఁ
గోరె నేనియు నీవు ♦ గొనివచ్చి యిమ్ము నా, నట్ల కా కని యుతఁ ♦ డరుగు చుండ

తే. మత్తమాతంగయుగళంబు♦మధ్యమునను, జను కరేణుకభంగిని ♦ జనకతనయ
వార లిరువురనడుమను ♦ వఱలుప్రీతిఁ, జనుచు నుండెను వింతలఁ ♦ గనుచు నచట.

ఉ. ఎన్నఁడు మున్ను చూడనిమ♦హిష్ఠవినోదకరంబు వృక్షమే
గ్రొన్నన యేనియుం గుసుమ♦కుంజమ యేనియుఁ గానరాఁగ నా
చిన్నది దానిపేరు రఘు♦శేఖర యెయ్యది? రామచంద్ర! యీ
గ్రొన్నన నేమి యందు? రని ♦ కూరిమిఁ బ్రశ్న మొనర్చు వల్లభున్. ౧౮౬౪

ఉ. నల్లనొ! యెంతవింత ఛద♦నం బది, యీకునుమంబు సొం పహో,
పల్లవ ముల్లముం గరఁచె ♦ బాపురె యీనునుమోకతీవి నా
నల్లలనామనంబుఁ గని ♦ యంతన యంతన తత్పదార్థముల్
పెల్లుగఁ దెచ్చి యిచ్చు నవ♦లీల సుమిత్రసుతుండు భక్తిమై. ౧౮౬౫

తే. వింత యిసుమయి జలము ల♦త్యంతహృద్య
హంససారసరవము లై ♦ యమలమైన

యమునఁ గ్రోశంబు చని కని ♦ యచట హరిణ
మాంసమునఁ బూటఁ గడపి రా♦మహీపసుతులు. ౧౪౬౬

తే. కేకికేకలుఁ గ్రోతులకిచ కిచలును, హస్తిహుంకారములుఁ బర్వ ♦ యామునోప
వనమునందు ధరాత్మజ ♦ వలచుచోట, నేటియొడ్డున నిలిచి ర♦హీనబలులు.

శ్రీరాముఁడు సీతకుఁ జిత్రకూటంబునందలి చిత్రములం జూపుట.

సీ. ఆ రేయి యంతయు ♦ నచ్చోట గడపి వే,వినఁ రాముఁ డవనుప్పు ♦ వనుజు[1] మ్రొల్ల
మేల్కొల్పి యనియె సౌ♦మిత్రి! వించు వన్య,శుకపికశారికా♦నుందరస్వ
నము లింకఁ బయనింప ♦ సమయంబు నా నిద్ర, మత్తును గాసియు ♦ నొత్తి సైచి
లేచె నందఱు నిట్లు ♦ లేచి యాయేటినీ,రముల స్నానాదికా♦ర్యములఁ దీర్చి

తే. చిత్రకూటంబునకు ముని♦సింహదిష్ట
మార్గమునఁ బోవు చుండఁగ ♦ మానవేంద్రుఁ
డాసరోజాక్షిఁ గనుఁగొని ♦ యచటి చిత్ర
ములను నెల్లను దెలుపుచుఁ ♦ బోవు చుండె. ౧౪౬౭

ఉ. అల్లదె కంటె జానకి! ప♦లాశ మహీరుహకాననంబు లు
త్ఫుల్లసుమాంచితంబు లయి ♦ పోణిమి దీప్తము లైనయట్లు రా
జిల్లుచు నున్న వెల్లయెడ♦స్వీయమనోహరసూసపంక్తులఁ
బెల్లుగ మాలికావితతి ♦ వేడ్క ధరించినభంగి నామనిన్. ౧౪౬౮

కం.కనుమీ పూచినజీడులు, జనములఁ జేరంగనీక ♦ సరసఁ ఫలప
త్రనిచయభరమున వంగెను, మనుగడ నేఁ గంటి నిట్టి♦ మ్రాఁకులు గలుగన్.

తే. తేనెటీఁగలు గూర్చిన♦ తేనె పెరలు, రెండుతూముల తేనెతో ♦ నిండి వ్రేలి
యామచున్న వియ వెఱుఁగు♦ హోగ్రముఁబను,గొండ కొండను ననుజ! క♦ర్ణోమ్ముమాని.

కం.అల్లవిగో! నత్యూహము, లుల్లసితమనోజ్ఞకాన♦నోద్దేశములఁ
బల్లవనుమతల్పంబులఁ, గొల్లగఁ గూయంగ మాఱు ♦ కూసెఁ నెమిళుల్.౧౪౭౨

ఉ. వారణయూథరాజితము ♦ వల్లుశకుంతనితాంతకూజితో
దారము చిత్రకూట మదె ♦ తమ్ముఁడ కంటివె తన్నగంబునఁ
జారుసమప్రదేశమున ♦ సారధరారుహవారమండితం
బై రహి మీఱు పుణ్యతల♦మందు వసింపుద మన్న లక్ష్మణా. ౧౪౭౩

సీ. అని పల్కి శ్రీరాముఁ ♦ డనుజుండు సీతయుఁ, దనతోడ రాఁ జని ♦ ఘనముదమున
నానావిహంగమ♦నాదసంకులమును, బహుఫలమూలసం♦పన్నమగుచు
సరసోదకంబును ♦ జారుతరంబును, మధుజలద్రుమ♦మండితంబు
వరతపోధనగణ♦వాసస్థలంబు నౌ,చిత్రకూటనగంబుఁ ♦ జేరి యిచట

[1] దీనివలన లక్ష్మణుఁడు ౧౪ సంవత్సరములు నిద్రలేకుండినవాఁడు కాఁడని యెఱుఁగఁబడుచున్నది.

తే. మనకు సుఖజీవనం బగు ♦ మంజులంబు, బహుఫలమూలయుక్తంబు♦ప్రమదకరము
వివిధపుష్పితవల్లి కా♦వటపియుతము, నగుచు నున్నది లక్ష్మణా ♦ వగతలంబు.

కం.పరమతపోవిభవులు ముని,వరు లీశైలంబునందు ♦ వాసము గొని నా
రిరవుగ మనమును సీతితి,ధర మంద వసింప వచ్చుఁ ♦ దలఁగని ప్రీతిన్. ౧౪౭౫

శ్రీరాముఁడు వాల్మీకిమహర్షిని సందర్శించుట.

కం.అని రాముఁడు లక్ష్మణుతో, జనకతనూజాతతోడ ♦ సద్భక్తి వెసం
జనియె మహాత్ముని వాల్మీకిఁ, గన ముని కభివాదనంబుఁ ♦ గావించె నొగిన్.౧౪౭౬

ఉ. అయనఘుండు వారలకు ♦ హార్షమునం దగుపూజ సల్పి వి
చ్చేయుఁ డటంచు స్వాగతము ♦ సేమము ప్రశ్నె యొనర్ప రాముఁడున్
న్యాయముఁ దప్పకుండఁ దమ♦నామములుం దమరాక హేతు వ
ర్థాయతభక్తిఁ దెల్పి ముని♦యాజ్ఞను గాంచి వచించెఁ దమ్ముతోన్. ౧౪౭౭

కం.గట్టివి వరదారువులం, గట్టుమ యొకకూకుటిల్లు ♦ కడురమ్యముగా
దిట్టమ్ముగ నన నాతఁడు, కట్టెఁ గుటీరం బొకండు ♦ ఘోరరిపుతతులన్. ౧౪౭౮

రామలక్ష్మణులు చిత్రకూటంబునం బర్ణశాల నిర్మించుట.

సీ. గాలికి వానకుఁ ♦ గంప మొందనిదాని, బాహ్యాంతరణముల ♦ బర్హ మగుచు
భద్ర మై యొప్పెడు♦పర్ణశాలను గాంచి, శుభ్రశ్రమాణుఁ డై ♦చూచు చున్న
యే కాగ్రు లక్ష్మణు ♦ నెలమిఁ గాంచి వచించె, శ్రీరామచంద్రుఁ డా♦ర్ద్రింప వయ్య
జింకమాంసంబును ♦ జేయంగఁ దగుఁ బూజ, శాలకు ధరవాస్తు♦శమన విధియుఁ

తే. బెక్కు నా ల్లిల బ్రతుకఁ న♦భీష్ట మైన,వారలకుఁ గరణీయ మా♦వశ్యకముగఁ
గాన హరిణంబు నొక్కటిఁ ♦ గానఁ జంపి, తెమ్ము స్మరియించుకొమ్ము వి♦ధిప్రవృత్తి.

చం.అనవుడు నాతఁ డట్టులె ర♦యంబునఁ జల్పఁగ వెండి పల్కుఁ గ్ర
న్నన హరిణామిషంబుఁ బచ♦నం బొనరింపు ధ్రువంబు మూర్తమున్
దినము నటన్న లక్ష్మణుఁడు ♦ తెప్పునఁ గృష్ణమృగంబుమాంస మ
గ్నిని బచనంబు సేసి కల♦నెత్తురు పోయెడిదాఁక, నిట్లనున్. ౧౪౮౦

కం.పరిపూర్ణాంగంబులతోఁ, బరిపక్వం బగుట రామ♦భద్రా! కంటే
హరిణము తొల్లిటిభంగిన, కర మొప్పెను దీర్పు దేవ♦కార్యముఁ గుశలా.౧౪౮౧

సీ. అనవుడు శ్రీరాముఁ ♦ డంబువులను దోఁగి, నియతి జపించి యా♦నిఖలవిధులఁ
దీర్చి దేవగణాళిఁ ♦ దృప్తిగాఁ బూజింప, నందటు నిలు సొచ్చి ♦ రంత ముదితుఁ
డయి వైశ్వదేవబ♦లియు రౌద్రవైష్ణవం,బులు వాస్తుదోషముల్ ♦ పోవఁ ద్రోయు
పుణ్యాహవాచనం♦బును శాంతిజపము లో,నగుమంగళక్రియ ♦ లాచరించి

తే. యాపగాజలంబుల స్నాన ♦ మాడి పిదప, గ్రూరభూతవ్రశాంతి పొ♦ల్పార బలుల
నిచ్చె శ్రీరామచంద్రుండు ♦ హితము చెలఁగ, శాస్త్రనిగదితరీతిఁ బ్ర♦శస్తగతిని.

తే. ఆశ్రమంబున కనుపూవ ♦ మైన వేది, చైత్యములు నాయతనములుఁ ♦ జక్కఁ దీర్చి
వన్యమాల్యఫలాదులఁ ♦ బర్వమాంస,ములను దీర్థంబులను వేఁ♦కలితములను

తే. జపములను దర్భచితతుల ♦ సమిధలను య,థావిధిగ జానకీయుక్తిఁ ♦ బూవనం బొ
నర్చి శాలాప్రవేశంబు ♦ నడపి దేవ,సభను హరివోలె శ్రీరామ♦చంద్రుఁ డొప్పె.

శా. నానాపక్షిమృగాకులంబు సునసో♦నన్యద్రుమభ్రాజితం
బై నాగేంద్రమృగానునాదితము నై ♦ హారిప్రతీరాఢ్య సా
కాన మాల్యవతీతటంబునను జో♦కఁ జానకీ శాఖులన్
సానందంబుగఁ గ్రీడ నల్పిరి ప్రవా♦సాయాససంవిస్మృతిన్. ౧౫౫౩

సుమంత్రుఁడు మరల నయోధ్యకుఁ బోవుట.

సీ. దుఃఖార్తులై సుమం♦త్రుండుగుహుఁడుఁ గాముఁ, గనుచూపుమేరదా♦కను దదీయ
కథ ముచ్చటించుచుఁ♦గనుఁగొనుచుండి యా,నల నింటికేగి రా♦యలఘుమతులు
చని ప్రయాగమునందు♦మునిభరద్వాజుని,తోడ నుండుటయు సం♦తోస మార
నాగిరిగమనంబు ♦ నానిమాదాఖిలు, చారులనలసను ♦ జక్క నెఱిఁగి

ఆ. గుహునిచేఁ సనుజ్ఞఁ ♦ గొని సుమంత్రుం డయో,ధ్యాపురంబునకు ర♦థంబుఁ దోలు
కొనుచు నరిగె వనటఁ ♦ గోపులగంధన,నాపగానగరము ♦ లరసి కొనుచు. ౧౫౫౬

మ. చనుచుఁ మూఁడవజాము వేళ గతహా♦ర్దిం బొట నిశ్శబ్ద మై
కన శూన్యంబుగఁ దోఁచు చున్నపురముం ♦ గన్నీటితోఁ జొచ్చి దు
ర్మనుఁ డై వాజులు వారణంబులు ప్రజల్ ♦ రాజుల్ గన లోక భూ
తనయావల్లభశోకహవ్యవహద♦గ్ధం బైనచందంబునన్. ౧౫౫౭

ఉ. తోఁచుచు నున్నదంచుఁ బుడి♦దోరముఁ జేరుచు లోనఁ జొచ్చి లోఁ
గ్రాఁచుచు నున్నదుఃఖమునఁ ♦ గ్రన్నన పోవ సుమంత్రుఁ డార్తుఁ డై
బూఁచి పురీజనంబు రఘు♦పుంగవుఁ డేఁడి యటంచు నాతనిఁ
వాఁచినయట్లు దుఃఖమున ♦ వాఁచినమోముల నడ్డగించినన్ ౧౫౫౮

కం. గంగాతీరమునఁ రఘు,పుంగవుచే నాజ్ఞ గొంటిఁ ♦ బోయిరి వారుఁ
గంగాతరణమొనర్చి య,నంగా హా రామ యని జ♦నంబులు వనటన్ ౧౫౫౯

సుమంత్రునిరోధము జూచి పౌరులు దుఃఖించుట.

ఉ. హా యనువారు భూపతన♦యా యనువార లిఁ కేటిజీవ మి
స్సీ యనువారు గుంపు లయి ♦ చేసెడి దే మిఁక జచ్చినారమే
హా యనువారు దాననవ♦పుణ్యసమాజవివాహవేళలం
దాయనఘాత్ము నింకఁ గన ♦ నౌ నెటు లం చనువారు నై రటన్. ౧౫౬౦

సీ. ఆరామచంద్రుమో ♦ మాదటఁ గన కున్న,మన కేది సుఖకర ♦ మనఘులార
యాలోకహితుమో ♦మునాలోకనము లేక,యగుస్రియం బీక నెద్ది♦యార్యులార
యానళినాతు డా♦యంగ లేకయ యున్నఁ, బొరి సుఖావహా మెద్ది ♦ పుణ్యులార
మన తండ్రినలెఁ బ్రో చు♦ననఘుఁడు పెడఁబాయ, ది క్కేది మన కింక ♦ దీనులార

తే. యెంత నిర్భాగ్యులమొ కదా♦చింతసేయ, నట్టిధర్మాత్ముఁ డటువంటి♦యనఘమూర్తి
యట్టి హృదయాళుఁడట్టిద♦యాపరుండు, విడిచిపోయిన మని యిట్లు♦మిడుకుచుఁడ

కం.ఏది సుఖంబు నొసంగునొ, యేది యెసఁగో ప్రియము జనుల ♦ కెల్లను క్షేమం
బేదియొ కూర్చెడు నని సీ,తాదయితుఁడు మనలఁ బ్రోచెఁ ♦ దండ్రియపోలెన్.

కం.వాతాయనగతసరసీ,జాతాయతలోచనలు న♦సహ్యం బగుదుఃఖాతురతం బలవించిరి, సీతానాయకునిఁ గూర్చి ♦ చిత్తం బగలన్. ౧౫౯-3

కం.సారథి పిహితాన్యం డై, తేరిం దోలుకొని చనియెఁ ♦ దెప్పున భూపా
గారమునకు సట డిగ్గి ము,హూరయమున సర్వజనస♦మాకుల మగుచున్ ౧౫౯-౪

సీ. దిట్టంబు లగునేము♦తోట్టికట్టులు దాటి, యరుగ సౌధవిమాన♦వాగ్యరాజ
మందిరాగ్రంబుల ♦ మందయానలు నిల్చి, రామశూన్యం బైన♦రథముఁ జూచి
విపులహాహాకార♦వికృతస్వరంబుల, నొండొరుఁ గనుఁగొని ♦ యుల్ల మెరియ
నాయతవిమలనే♦త్రాంతంబు లం దుండి, కాల్వలు వాఅంగఁ ♦ గంటినీరు

తే. పొక్కుచును నేడ్వఁ బ్రాసాద♦ములను నంత, టంతటను నిల్చి దశరథు♦నింతు లెల్ల
మహిపసాన్నిధ్యమునఁ జేసి ♦ మందమంద,ముగను నీరీతి నేడ్చిరి ♦ మొగములుబ్బ.

ఉ. రామునితోడ నేగి యిటు ♦ రామునిఁ గానలపాలు సేసి తా
నే మని కోసలాత్మజకు ♦ నీతఁడు చెప్పెడి వాఁడొ, యెట్టు లిం
కేము మనంగ సాధ్య మొకొ ♦ యీగతి నామెయు రాముఁ బాసి మే
నోమెడి నట్టి దుష్కర మ♦దెో యెటు లోర్చు దురంతతాపమున్. ౧౫౯-౬

సుమంత్రుఁడు దశరథుఁ జూచుట.

సీ. అనుచు రాచపడంతు ♦ లాడు చుండఁగ విను, చమితశోకహతాశ♦నార్చిఁగ్రాఁగు
చున్నదో యన నొప్పు ♦ చున్న రాజగృహంబు,నం దెనిమిదవక♦ట్ట్యను సదీన
మానను నాతురు ♦ మహితపుత్రవ్యథా,మ్లానుఁ బాండరగృహ♦మధ్యమునను
గాంచి నమస్కృతిఁ ♦ గావించి శ్రీరాము, వాక్యంబు లెల్లను ♦ వరుసఁ జెప్ప

తే. మానియై విని విభ్రాంత♦మాననమున, నేలపైఁ బడి మూర్ఛిల్ల ♦ నేలఁజేఁడు
భావువుల నెత్తి హో యని ♦ భామ లెల్ల, రోదనముసేయ సాగిరి ♦ క్రూరగతిని.

సీ. కౌసల్యయు సుమిత్ర ♦ బొనటగా నాథు, నెత్తి యిట్లనియె భూ♦మీశ! యీతఁ
డఘటనఘటనాస♦మర్థనిదూత శా,ఆడవులయందుండి' ♦ యరుగు దెంచె
నింత యన్యాయంబు ♦ నేఁ జేసితిని గదా, యని యేల లజ్జించె ♦ దధిప యిపుడు
లే లెమ్ము పుణ్యంబు♦చాల సీకు లభించు, నేడ్చిన ఫలమింక ♦ నేమి గలుగు

తే. నెవ్వతెకు నీవు జడిసి సీ♦తేశువార్త, యైన నడుగవో యట్టినీ♦ప్రాణదయిత
కైక యిట లేదు సత్యంబు ♦ గాన దిటను, దెచ్చుకొని మాట లాడంగ♦వచ్చు నీకు.

మ. అని కౌసల్య సతాంతదుఃఖమున మూ♦ర్ఛాక్రాంత యై నేల వ్రా
లిన శుద్ధాంతసరోజపత్రనయన ♦ ల్వీక్షించి హాహారవం
బున నేఁడం గని చుట్టుప్రక్క♦గలపూ♦వుంబోండ్లు మృద్ధాళి యా
వనవంతుల్ విలపించి రంతిపురి మ్రో♦వక హల్లకల్లోల మై. ౧౪౯

దశరథుఁడు సుమంత్రుని రామలక్ష్మణుల వృత్తాంత మడుగుట.

ఉ. అంతట మూర్ఛ్ దేఱి మను♦జాగ్రణి యాత్మసుతాగ్రగణ్యవృ
త్తాంత మెఱుంగఁ గోరుమతిఁ ♦ దాల్చిన నూతుఁడు కేలు మోడ్చి య
త్యంతవిషాదచిత్తుఁ బరి♦తప్తు నవగ్రహ మైనరోగ మా
దంతిని బోలువాని వసు♦ధాపతి డాసిన నంత నాజియున్ ౧౫౦

కం.ధూళిని బ్రుంగిన మేనును, గాలువ లై పాఱు బాష్ప♦కణములు మున్నే
వ్రాలినతలయును నార్తిం, దూలినమో మైన నూతు♦తోడం బలికెన్. ౧౫౧

సీ. అత్యంతసుఖ యయి ♦ యలరు ధర్మాత్ముఁ డే,చెట్టు మొదళ్ల వ♦సించె నయ్య
రాచబిడ్డఁడు శీతు♦నోచితుం డతికోమ,లుండు నేనేలపైఁ ♦ బండె నయ్య
యెవ్వనిబడి నేఁగు ♦ నిఖరధభటతతి, వాఁ డేవనంబున ♦ వనరె నయ్య
లేలిహానమృగావ♦లీనిషేవితకాన,నమునఁ గొండిక లెట్లు ♦ నవసి రయ్య

ఆ. బొల ముద్దరాలు ♦ పరమపతివ్రత, యన్నె పున్నె మెఱుఁగ♦నట్టిసీత
వెంట నంటఁ బుత్రు ♦ లొంటి మై కాల్నడ, నరదము డిగియెట్టు ♦ లరిగి రయ్య.

కం.కన్నారఁ గాంచినాఁడవు, మన్నందనయుగ్మ మడవి ♦ మందర మశ్వల్
పన్నుగఁ జొచ్చినగతిఁ జొరఁ,గ నీవే ధన్యతముఁడు ♦ కావె సుమంత్రా ౧౫౩

ఉ. ఏ మనె రామచంద్రుఁడు మ ♦ ఱే మనె నయ్య సుమిత్రపట్టియున్
భూమితనూజ యే మనియెఁ ♦ బొ మ్మను వేళను నిన్నుఁ జెప్పుమా
యామహనీయుఁ డుండుతల ♦ మాతఁడు దేని భుజించె నెట్లు? లే
నీమెయిఁ దాల్చువాఁడ విని ♦ యేనియు సాధులలో యయాతినాన్. ౧౫౪

కం.అని తన్ను నృపతి యడిగిన, విని కంతగతోరుబాష్ప♦వికలరవుం జై
వనరుచుఁ బలుకులు దడఁబడ, ననియె సుమంత్రుండు రఘుకు♦లాగ్రణితోడన్.

సుమంత్రుఁడు దశరథునకు రామవాక్యంబులఁ దెల్పుట.

సీ. నామాఱు విదితాత్ము♦నాతండ్రి మ్రొక్కుమీ,సదములఁ బడి మ్రొట్ట♦మొదటసూత
వారికి వారికి ♦ వల సగుఁగీతిగా, నాకుఁగా సభివాద♦నములు సేసి
శుద్ధాంతికాంతల ♦ సుఖమెకా మీ కెల్ల, ననుచు నామాటగా ♦ నడుగ వయ్య
మాతల్లిఁ గౌనల్య ♦ మతిగాంచి కుశలాభి,వాదనంబులు సల్పి ♦ వలుకు మిట్టు
అ. లెల్లకార్యములను ♦ నేమఱి కోయస్మ! ధర్మనిత్య వగుమ ♦ తగినవేళ
నగ్న్యగారపరత ♦ నలయకు; పతిపాద,ములను గొలుము దేవుఁ ♦ గొలుచునట్లు.
ఉ. మానముపొంతఁ బోక, యభి♦మానము దూరముఁ జేసి తోనిక
న్యూనకుఁ గైకకుఁ ♦ మనసు ♦ నొవ్వక యుండెడుమైఁ జరింపు, త
త్సూనుఁడు నేలతేఁ డనుచుఁ ♦ జూడుమఁ; రాజులు వృద్ధు లట్
నానుడి నీ వెఱుంగవె? మ♦నంబున నిల్పుము రాజధర్మముల్. ౧౫౦౭

చం. భరతుఁడు వచ్చినం గుశల♦వార్తలు మర్వచనంబుగాఁగ నీ
వరయుమ; యెల్లతల్లు లెడ ♦ న్యాయపుపృ త్తిన నంచరింపుమీ
ధరణిపతిత్వ మూని ముది♦తండ్రిని జిక్కులఁద్రోయఁ బోకుమీ
వరనృపభూరిభోగముల ♦ వ్రాలుము తండ్రి వచించుపద్ధతిన్. ౧౫౦౮

చం. అని వచియింపు మంచు నయ♦నాంబులు రాలఁగ వెండిఁ బల్కు నీ
జననిగఁ జూడ నయ్య యను♦జా! సుతగర్భిని నాదుతల్లి, నం
చును గనునీరు నించెఁ గడు♦శోకమునన్ ధరణీశ! ఫుల్లకో
కనదదళాక్షుఁ డామహిజ♦కాంతుఁడు రాముఁడు మోము వ్రాల్చుచున్. ౧౫౦౯

సుమంత్రుఁడు దశరథునకు లక్ష్మణువాక్యంబులఁ దెలుపుట.

సీ. సౌమిత్రియో రోష♦సంభ్రమంబున రోఁజు,చును నిట్టు లనియెను ♦ వినుము దేవ
యేయపరాధంబుఁ ♦ జేయఁ గాసలఁ ద్రోచెఁ, రాజపుత్రాగ్రణి ♦ రామచంద్రు
మీరాజు చెప్పమా ♦ తేరకు మా కిట్లు, వ్యసనంబు గలుగంగ ♦ వలచుకైక
తుచ్ఛ శాసనమును ♦ దొడ్డగాఁ దలఁ దాల్చి, చేయఁగారానట్టి♦చెనఁటిసేతఁ
అ. జేసెఁ గార్యబుద్ధి ♦ వాసిగ వరదాన,లాభముననొ రాజ్య♦లోభముననొ
యేమి హేతు వైన ♦ రామునిఁ బాయుట, నిష్కృతియును లేని♦దుష్కృతంబ.
కం. దైవప్రేరణమున నిటు, గావించె నటంచు ననెదె ♦ కలుగఁగ వలదా
దైవమునకుఁ గారణ మొకఁ, డావిధ మే దైన నున్న ♦ నాడుము వినెదన్? ౧౫౧౧
కం. ఆలోచింపక మతి లే, కీలోకవిరుద్ధకార్య ♦ మిటు చేసెను భూ
పాలుం డనియెదె దానికె, జాలిం గొనియెనము దాన ♦ జనపతి యేడ్చున్.

కం. రాముఁడె భ్రాతయు భర్తయు, రాముఁడె ప్రియబంధువరుఁడు ♦ రాముఁడె చుమ్మీ
రాముఁడె నాజనకుండును, భూమిపు నెడ లేదు జనక♦బుద్ధి సుమంత్రా. ౧౫౧౦౩

ఆ. సర్వలోకహితుని ♦ సర్వలోకప్రియు, ననఘు ధర్మరతు జ♦నాభిరాము
రాము విడిచి యెట్లు ♦ రంజింపఁ జేసెదు, ధరణి నెల్ల ననుము ♦ దశరథునకు.

కం. ఇంతటిలోకవిరుద్ధపు,వింతలఁ బచరించు నీవు ♦ విశ్వంభరకుఁ
గాంతుఁడ వెట్లగు దనుచు ను,మంతా నామాటగాఁగ ♦ మహిపున కనుమా.

తే. అనియె; జానకియో యూర్పు♦లొనర సోకు, సోకినట్టులు దిగ్భ్రమఁ♦జూచుచుండెఁ
గాని దుఃఖం బెఱుఁగని♦కమలనయన, యేడ్చు చుండె మహారాజ ♦ యేమి యనక.

కం. కనునీరు దొరఁగుచుండెడు,పెనిమిటిముఖపంకజంబు ♦ వీక్షించుచు వా
డినమోముఁదమ్మితో ననుఁ, గనుచు మహిజ బాప్పవారిఁ ♦ గార్చుచు నుండెన్.

కం. సౌమిత్రి బాహుపాలితుఁ, డై మో మశ్రులను దడియ ♦ నంజలితోడఁ
రాముండు నిలిచి యుండెను, భూమిజ నను రథముఁ గనుచుఁ ♦ బొక్కుచు నిలిచెన్.

చం. అనుడు నృపేంద్రుఁ డిట్లనియె ♦ నావలిశేషకథాంశ మింక వా
ల్మీనుము సుమంత్ర! యన్న రఘు♦కుంజరు లంత జడల్ ధరించి గ్ర
క్కునఁ గుశచీరధారు లయి ♦ గంగను దాఁటి ప్రయాగవంకగాఁ
జనిరి, సుమిత్రపట్టి రఘు♦చంద్రముఁ గాచుచు మున్నుగాఁ జనెన్. ౧౫౧౦౯

కం. ఆతని వెంబడిఁ జనె భూ,జాతయుఁ దన వెనక రామ♦చంద్రుఁడు రాఁగన్
క్ష్మాతలధన! యింతయుఁ గని, చేతము దుఃఖార్ణవమునఁ ♦ జిడిముడివడఁగన్

కం. మావ్రులు మరలింపఁగ సీ,తావిభువేర్పాటు చూచి ♦ తత ముష్ణాశ్రుల్
లావ్రుగఁ గాఱఁగ మరలన, భూవల్లభ! యవియు శోక♦పూర్ణము లగుచున్.

తే. ఇరువురకు రాజపుత్రుల ♦ కేను మ్రొక్కి
నగపు సహియించి గుహునితో ♦ వచ్చి యుంటిఁ
బెక్కుదినములు నే నంద ♦ పిలువ నంపఁ
డా రఘూద్వహుఁ డనియెడి♦యాశఁ జేసి. ౧౫౧౩

సుమంత్రుఁడు తాను వచ్చుమార్గమునఁ జూచిననిశేషంబులఁ జెప్పుట.

చం. మలమల మాఁడి యుండె సుమ♦మంజులకుట్మలకోరకావళుల్
సలసలఁ గ్రాగు చుండెను గొ♦లంకులు నేఱులుఁ బల్వలంబులుఁ,
గలగల లాడు చుండెను న♦గంబుల నాకులు నెండి వ్యర్థ లై,
విలవిల పోవు చుండెఁ బృథి♦వీధవ! చిత్తము ద్రోవ వచ్చుచోన్. ౧౫౧౩

కం. మెదలవు కాకోదరములు, కదలవు వన్యేభములును ♦ భూతుకమృగముల్
రొద లైన వినఁగ రా దట, నదమలగుణశీల! రామ♦చంద్రభృశార్తిన్. ౧౫౧౪

సీ. లీనపుష్కరపత్ర ♦ లీనమీనవిహంగ, తప్తపద్మమృణాళ ♦ తతులఁ గంటిఁ
బూర్వంబునట్టులు ♦ పొరి జలజప్రసూ, నము లేని స్థలజసు ♦ మములు గాని
కమ్మవాసన లించు ♦ కయు నీవు తోఁటలు, శూన్యంబు లైనవి ♦ మాన్యచరిత
యెక్కడివిహగంబు ♦ లక్కడనే సోలి, పడి యుంట నవియును ♦ బాడు దోఁచె

ఆ. నేమి చెప్పవాఁడ ♦ నీయూర నొకనిక్కే, దేటమొగము లేదు ♦ మాటిమాటి
కూర్పు పుచ్చువార ♦ లుర్వీజధవ లేమి, నిలువుగుండెతోడ ♦ నిలిచి చూచి.

సుమంత్రుఁడు పౌరులదుఃఖమును దశరథునకుఁ జెప్పుట.

ఉ. రాముఁడు లేనిస్యందనము ♦ రాఁ గని పౌరులు దుస్సహవ్యథో
ద్దామత రాజమార్గమునఁ ♦ దల్లడ మందిరి, కాంత లన్నతో
భూమిప! సౌధవీధులను ♦ బొక్కుచు హా యని యేడ్చి, రింక నే
నేమి వచించువాఁడ ధర ♦ణీశ్వర! దుస్సహలోకశోకమున్. ౧౫౯

కం. విమలాయతనేత్రంబులఁ, బ్రమదలు కన్నీటితోఁ బ ♦రస్పరవీక్షా
క్రమ మేది యేడ్చు చుండిరి, శమియింప వశంబు గాని ♦ సంతాపమునన్. ౧౫౭

కం. వీరలు నీపగవారలు, వీర లుదాసీనజనులు ♦ వీరలు హితు లం
చోరాజ! నెఱుఁగ నైతిని, వారక జను లెల్లవారు ♦ వనరుచు నుంటన్. ౧౫౮

కం. సంతోషరహితలోకయు, సంతప్తహృదయద్విపార్త ♦ శబ్దార్దితయుఁ
జింతానిశ్వాసయు భూ, కాంతా! కౌసల్య యనఁగఁ ♦ గ్రాలెం బురియున్. ౧౫౯

కం. ఈగీతి సూతుఁ డాడిన, శ్లోకరమణుం డాలకించి ♦ గాఢవ్యసనో
దారత దారితమతి యై, కూరినగద్గదిక మంత్రి ♦ కుంజరు ననియెన్. ౧౬౦

సుమంత్రునితో దశరథుఁడు వనమ్ను రాముఁ డుండుచోటికిఁ దీసికొని పొమ్మని చెప్పుట.

సీ. పాపాభిజనభావ ♦ బాలిశ కైకేయి, వినియుక్తి మై నవి ♦ వేక నగుచు
మంత్రకుశలు లైన ♦ మంత్రులు నృద్ధులు, హితులు ధీయుతపౌరు ♦ లింద ఱింద
మసల నొక్కరితోడ ♦ మంతనంబుండక, స్త్రీ మోహమునఁ జేసి ♦ చేసినాఁడ
నేమిదో మునిఁగి పో ♦యినయట్లు నాహసం, బిది భవితవ్య మై ♦ యేఱుపడియెఁ

ఆ. గులవినాశమునకుఁ ♦ గూడె యదృచ్ఛమై, యిట్టిఘోరదుఃఖ; ♦ మేను నీకుఁ
గొంచెమేని మేలు ♦ గూర్చియయుండినఁ, బొమ్ము తోడుకొంచుఁ ♦ బుత్రుకడకు.

కం. ఇప్పటికిని నాయానలి, తప్పక చెల్లెడినయేని ♦ తనయునిఁ దెమ్మా
చెప్పన రాముఁడు లేమిని, ముప్పొదవెడి బ్రతుక లేను ♦ మూర్తం బేనిన్. ౧౬౩

ఉ. దూరము పోవు నేము యల ♦తోయజమిత్రకులోద్వహుండు నా
లేని బన్ని న న్నటకుఁ ♦ దెప్పనఁ దోడ్కొని పొమ్ము సారథీ!

యూరమణీయమూర్తి విమ♦లాయతకీర్తి జగజ్జనాళిహృ
ద్వారిజవర్తిఁ గాంచఁగల♦వాఁడ ధరఁ మని యుండఁగల్గినన్. ౧౫33

ఉ. ఆనగుముద్దునెమ్మొగము ♦ నామణికుండలమండితంబు లౌ
వీనులు నాప్రఫుల్లదర♦విందవిశాలవిలోచనంబు లా
జానుసుదీర్ఘబాహువులుఁ ♦ జారుతరం బగువృత్తదంతముల్
గానకయున్న సంయమనిఁ ♦గానఁగఁ బోక ధ్రువంబు సారఫీ. ౧౫3౪

తే. ఇంతకంటెను దుఃఖ మిం ♦ కేది గలుగు, నిట్టిదురవస్థలో నున్న♦యట్టినేను
గన్నులారఁగ రఘురాముఁ ♦ గానలైతి,నేనియు సుమంత్ర! ది క్కేది ♦ యింకనాకు.

కం.హారామా రామానుజ, హారమణీమణి ధరాత్మ♦జా దుస్సహదు
స్సారవ్యథ ది క్కఱిన, ట్లీరీతిని జచ్చునన్ను ♦ నెఱుఁగర మీరల్. ౧౫3౬

సీ. అని తేఁడు ముని దుఃఖాంబుధిఁ గౌసల్య,దిక్కు మొగం బయి ♦ దేవి రామ
శోకమహాభోగ ♦ మై కంజనేత్రవ,ధూరత్నవిశ్లేష♦పారగంబు
నై శ్వాసితోర్మిమ♦హావర్త మై బాష్ప, ఫేనజలావిలా♦భీల మగుచు
హస్తవిక్షేపమీ♦నౌఘ మై క్రందితో,దీర్ణరవంబు ప్ర♦కీర్ణ కేశ

తే. శైవలంబును గేకయ♦క్షోతలేంద్ర,పుత్రికాబడబాముఖ♦మును సుదశ్రు
వేగజము మంథరావాక్య♦వికటనక్ర,భీకరము పాపినీవర♦వేల మగుచు. ౧౫3౮

కం.రామప్రవ్రజ్యాయత, మౌమహిమ తారణమునందు ♦ నబలా యిపు డా
రాముఁడు దోడ్పడ కుండిన, నే మునుఁగుదు; దాఁట లేన ♦ యీదుఃఖాబ్ధిన్.

చం.అనుజసమేతరాముఁ గన ♦ నాశ జనించియుఁ గాన లేన యో
వనితరొ యింతకంటెఁ బెనుఁ♦బాపము గల్గునె యంచు మూర్ఛిలం
దనయునిమిత్త మై హృదయ♦నాథునిఁ గూర్చియు నిబ్బడింపఁగా
పనమున దుఃఖ మామహిళ ♦ మానసిథీతి వణంకి వెండియున్. ౧౫3౯

ఉ. భూతము సోకిన ట్లసుఖు ♦ పోయినయ ట్లయి రామమాత యా
సూతునిఁ జూచి యి ట్లనియె ♦ సూతకులాగ్రణి! నన్ను రాముఁడుఁ
సీతయు లక్ష్మణుం డెచటఁ ♦ జేరిరొ యచ్చట వీడు పుణ్య మా;
ఖ్యాతచరిత్రుల న్విడిచి ♦ కాయము నిల్వదు పో నిమేషమున్. ౧౫౪౦

చం.మరలుపవయ్య తేరు గుణ♦మండను లుండెడిదండకాటవిఁ
సరగున నన్ను వీడు మిఁక ♦ నాసుతులం గదియంగ లేనిచో
నరుగుట నిశ్చయంబు యము♦నాలయసీమకు నంచు నేర్చినఁ
గరుణము దోఁప నారమణిఁ ♦ గాంచి సుమంత్రుఁడు పల్కు మ్రొక్కుచున్.

సుమంత్రుఁడు కౌసల్య నూరార్చుట.

కం.విడువుము శోకము మోహము, విడువుము దుఃఖభ్రమంబు ♦ విడి పరితాపం
బడవులలో దేవీ! నీ,కొడుకు చరించెడిని నీదు♦కోడలితోడన్. ౧౫౪౨

కం.సౌమిత్రియు ధర్మరతిఁ, భామారత్నంబ! రాము♦పదపంకజముల్
నేమములను విజితేంద్రియుఁ, డై మహితపరంబు నొంప ♦ నర్చనసేయున్.౧౫౪౩

ఉ. రామునిమీఁద మానసము ♦ రాజముఖీమణి సీత నిల్పి తా
ధామమునందుఁబోలె జన♦తారహితాటవి నైజభంగియా
ట్లామెత నొంది భీతియు ర♦నంతయుఁ గానక ధీరయట్లు లెం
తో ముద మారఁగాఁ దిరుగు ♦ చున్నది కాన దొకింతదైన్యమున్. ౧౫౪౪

కం.ప్రమదావనాంతరములం, బ్రమదామణి మున్నుతిరుగు♦భాతిని జనశో
న్యము లగు నడవులయందును, రమియించుచు నున్న దమ్మ ♦ రాగము మీఱన్.

కం.బాలికవలె బాలేందుక,శాలాలితనిటల యగుని♦లాసుత నిజహృ
త్పాలాధీనాత్మక జన,జాలచ్యుత వనులలోను♦సతి రమియించెన్. ౧౫౪౬

కం.తదధీనం బయి ప్రాణము, మది తద్గత మగుచు నుంట ♦ మహిజ కయోధ్యా
పద మడవి రాము లేమి, స్తదితరాక్షికి వన మయోధ్య ♦ నాథుం డుంటన్. ౧౫౪౭

ఉ. రాముని లక్ష్మణుఁ జనక♦రాజతనూభవ శ్రోత నున్నయా
గ్రామములం బురంబులఁ ద♦రంగిణులఁ ద్రుమపాళిఁ గాంచి వే
రేమియొ వీని? కెందుఁ జను ♦ నియ్యవి? యే మది? యంచుఁ బ్రశ్నలఁ
గోమలి సేయుచుం జనియెఁ ♦ గూర దొకింతయు శోక మాన్మలోన్. ౧౫౪౮

తే. మనపురంబున కొకక్రోశ♦మాత్ర మున్న,యాటతోఁటను గ్రీడించు♦సరుసమునను
నడవిఁ దిరుగుచు నున్న దా♦యసులచిత్త, యామెకై నీవె దుఃఖింప ♦ నగునటమ్మ.

సీ. ఇప్పుడు జ్ఞప్తి నా♦ కిం తియ కైకేయిఁ,గూర్చి తటాలునఁ ♦ గోమలాంగి
యేమేమొ పల్కె న♦ వెల్ల దోఁపన యిప్ప, డని ప్రమాదంబున ♦ జనకతనయ
పలికినపలుకులు♦ పలుకఁ బూనియును ద,త్పస్తానమును ద్రిప్పి ♦ ప్రసుపకరము
లైనవాక్యంబుల ♦ ననియె మధురముగ, దారి గానిని గాని ♦ ఘోరవాత

తే. వేగమునఁ గాని యెండల♦వేఁడి నేని, సంభ్రమున నేనిఁ జంద్రాంశు♦సదృశకాంతి
వికృతినొందద యింతేని ♦ విడువు చింత, తల్లి నీపాదమాన త♦థ్యంబు సుమ్ము.

కం.అంభోజపత్రనిభము ను,ద్ధాంభోనిధితనయతుల్య ♦ మయి రాజిలునా
కుంభినిసుతముఖముకురము,బృంభము రవ యేని వికృతిఁ ♦ జెందదు తల్లీ. ౧౫౫౧

కం.లాక్షారసనిభపదములు, లాక్షారసహీనములయి ♦ లలితనుకాంతిఁ
సాక్షాత్కమలముకుళములై, లక్ష్మింపఁగ నిప్పుడును ని♦లాసంభవకున్. ౧౫౫౨

ఉ. సొమ్ములమీఁదిప్రేమమున ♦ సుందరి జానకి నూపురమ్ములన్
సమ్మతిఁ దాల్చియే హృదయ♦నాథునితో సరిగాఁగ నేగువే
గమ్మునఁ బోవఁ బాదములు ♦ ఘల్ ఘలు ఘల్లన హేలవోలె మో
దమ్మున నేగఁ గంటిఁ జుమి ♦ తల్లి యిఁ కేటికి నీకుఁ జింతిలన్. ౧౫౫3

కం.శ్రీరాముబాహుదుర్గం, బొరఁగఁ దా నాశ్రయించి ♦ యడవిని బులులన్
గౌరుల సింగంబులఁ గన్నారఁగఁ గాంచియును భీతి ♦ నందదు సుమ్మా. ౧౫౫౪

కం.వారికిఁగా మనకేనియు, భూరమణుంగూర్చియైనఁ ♦ బొగలకు మమ్మా
వీరిచరిత్రము స్థిర మై, ధారిణి సత్కీర్తితోడఁ ♦ దరలక నిలుచున్. ౧౫౫౫

చం.జనకునియజ్ఞఁ బూని తన♦సత్యము లోకములో రహింపఁగా
మునిజను లేగుమార్గమున ♦ మోదముతో ఫలపత్రభోజి యై
యనఘుఁడు నిత్యకీర్తిఁ గను ♦ నార్తిని గూరకు మన్న నామెయుం
దనయుఁ దలంచి యేడ్చెను ను♦తా సుకుమార కుమార రాఘవా. ౧౫౫౬

కౌసల్య దశరథునితో నతనిదుశ్చేష్టగుతించి చెప్పుకొని యేడ్చుట.

చం.అని విలపించుచుఁ సుదతి ♦ యాశ్మవిభుం గని పల్కు భూమిపా!
తనరెడిఁ గాక నీ కిల నఁదాన్యుఁడు కారుణికుండు సత్యవా
గ్ధనుఁడు ప్రియైకవాది యని ♦ గాఢయశంబు; సుఖప్రసృష్టు లా
వనమునఁ బుత్రకుల్ సృపతి♦వర్యతనూజయుఁ గుందు రెట్లొకో. ౧౫౫౭

కం.చలికిఁ వేఁడికి గాలికి, వలిగొనక తపింప కెట్లు ♦ నడిఁ బడక వసీ
స్థలిఁ దరుణి శ్యామ సుఖయుత, మలయఁ సుకుమారి సుఖత ♦ మైథిలి చెపుమా.

ఉ. పప్పును నూరుగాయలును ♦ బచ్చడులుం దననోటి కింపుగా
నొప్పగ నంజుకొంచు మృదు ♦ వోగిరముఁ భుజియించుసీత హా
యుప్పను లేక చప్పిడివి ♦ యుర్విని రాలినగడ్డిగింజ లే
చొప్పనఁ దా మెసంగెడినొ ♦ చూడుము దేవ! భవత్కృతంబులన్. ౧౫౫౯

కం.గీతంబుల మంగళరవ,జాతంబుల వీను లలర ♦ సతతము విను నా
సీత యెటు వ్యాఘ్రహార్య,హతభీకరరవంబు ♦ నాలించెడినో. ౧౫౬0

ఉ. ఎక్కడఁ బవ్వళించెనొ సు♦రేశ్వరకేతనసన్నిభుండు దా
నక్కట నానుతుండు పరి♦భూభవమహాభుజ మొప్ప దిండుగా
ది క్కిల లేనివానిపగి♦దిఁ నునుఁబచ్చిక మ్రోపాన్పుగా,
ది క్కెవఁ డుండు తండ్రియ ము♦దిం గలుమించి వ్యధాబ్ధిఁ ద్రోయఁగన్? ౧౫౬౧

ఉ. ఎన్నఁడు చూడఁ గల్గునొ క♦దే వికచాంబుజపత్రనేత్రముఁ
సన్నవపద్మసౌరభల♦సచ్ఛ్వసనంబును బద్మనేత్రముఁ

బ్రహ్మనిర్వేలుముంగురుల♦రమ్యముసై దరహాసభాసమా
పున్నమచందురుం దెగడు♦పుత్రునిముద్దు మొగంబు నే నీకన్. ౧౫౬-౨

తే. ఇంత లయ్యును నాగుండె♦యింత లింత,లగుచుఁ బెటలక యుండుట ♦యరసిచూడ
వజ్రసారమయంబు గా♦వచ్చు నిక్క, మట్లు గాకున్న వే తున్క ♦లగుచుఁ బోదె.

కం.నాకొడుకును నాకోడలి, నాకుం గావలయువారి ♦ నట్టడవుల న
స్తోకసుఖార్హులఁ ద్రోచితి, వేకాలమునందు భర్త ♦ యిట్టిఁడుఁ గలఁడే? ౧౫౬-౪

సీ. పదునేనవేఁట నా♦పట్టి కానలనుండి, వచ్చెనే భరతుండు ♦ వసుధ నేలు
చుంట రాజ్యమునకు ♦ నుల్లసింపఁడుగాన, భరతుఁ డిచ్చిన నొడఁ♦బాటుగొనఁడు
శ్రాద్ధంబునకు యోగ్యు♦బ్రాహ్మణుఁ బిలువక, ధనలోభమునఁజేసి ♦ ధరణిసురులు
తమవారలకు భోజ♦నము పెట్టి యోగ్యుల, మిారిష్టపంక్తి కే♦తేరుఁ డనిన

ఆ. నట్టివారియింట ♦ నమృతమేనియు వెండి, నుగుణవంతుఁ డైన♦సూరి యమర
సన్నిభుండు ద్విజుఁడు ♦ సమ్మతింపఁడు గ్రోల, నాఁగ వినమె మనము ♦ నాథ జగతి.

కం మును ము న్గుడిచినవారలు, జనవర! బ్రాహ్మణులె యైన ♦ సమ్మతిఁ గుడువఁ
గొనరు తిరస్కృతవిప్రులు, వినుఁ శ్వంగచ్ఛేన మైన♦పృషభములట్లుల్. ౧౫౬-౬

కం.మును తమ్ముఁ డనుభవించిన, ధనమును రాజ్యంబుఁ బిడపఁ ♦ దా నెటులు గొనుఁ
భునమతి వరిష్ఠుఁ డగునా,తనయుఁడు జ్యేష్ఠుండు నగుట ♦ ధరణిప! చెపుమా.

కం.పరజంతుభుక్తశేషము,గురుబల మగువ్యాఘ్రు మెందుఁ ♦ గోరదు తినఁగాఁ
బురుషవ్యాఘ్రుం బేటికిఁ,బరభుక్తముఁ గోరు నేవ♦పడక మహీశా. ౧౫౬-౮

తే. యాతయామంబు లైనట్టి♦యాజ్యకుశహ,విస్సులును బురోడాశంబు♦ వెండి యూప
ఖాదిరంబుల నెవఁడైనఁ ♦ గ్రమ్మఱంగ, వాడుకొనునొక్కొ వెనుక స♦ంబులందు.

కం. హృతసార మైనసురవలె, జ్యుతసోమముసవముఠీతి ♦ నుర్వీధవ! నా
సుతుఁ డేల యన్యభుక్తము, క్షితినిం గాంక్షించు; నంత ♦ చెడి బ్రతికె నొక్కో?

కం.ఇంతటియవమతి సీతా,కాంతుఁడు సహియించు నెట్లు ♦ కలదే నిజవా
లాంతముఁ ద్రొక్కిన వ్యాఘ్రము, శాంతతమై నోర్చియుంట ♦ జగతిం జెపుమా.

చం.భువనము లెల్ల నొక్కటయి ♦ పూనినయేనియు నాతనూభవుఁ,
లవమును భీతి గొల్పఁగ వ♦లంతులు గావు మహారణంబునఁ,
భువిని నధర్మవర్తులను ♦ బూన్పఁగ ధర్మపథంబుఁ దద్విధిఁ
దవిలినమానసంబునను ♦ దా నిటు సైఁచెడిఁ గాక దుఃఖముల్. ౧౫౬-౨

చం.కలితనువర్ణపుంఖశిత ♦ కాండములఁ దహియించుఁ జాలెడిఁ
జలనిధి నేని భూతముల♦సంఘము నేని యుగాంతకాలున

ట్టుల యటువంటిసింహబలుఁ♦డఁ వృషభాక్షుఁడు గండుమీనుచేఁ
బొలిసెడిచేఁపపిల్ల యనఁ ♦ బోయె హతుం డయి తండ్రిచేతనే. ౧౫౨౩

ఉ. ఈవును ధర్మవేదివి న♦రేశ్వర! చెప్పుమ కన్నపుత్రునిఁ
నీ విటు గానలఁ నవయ ♦ నెట్టితిగా, యిది రాచవారు భూ
మీవిబుధార్యవర్యులును ♦ మెచ్చు సనాతనధర్మశాస్త్ర మెం
దే విధియించెనో విహిత♦కృత్యముగాఁ దెకతేర కక్కటా? ౧౫౨౪

కం.పతి మొదటిదిక్కు సతికిఁ, సుతుఁడు ద్వితీయుండు, ననుఁగుఁ♦జుట్టం బాపై
గతి యయ్యెడుఁ బరికింపఁగ, గతి యన్యము లేదు సుమ్ము ♦ కాంతకు నధిపా!

చం.నవతికి నీవు దక్కి ననుఁ ♦ జూఁగఱగొట్టుట నీవు గల్గియుఁ
ధవ్రుఁడవు లేనివాఁడ, వీఁక ♦ నానుతునిఁ వనిఁ ద్రోచి తీవ,నా
కెవరును లేరు చుట్టములు ♦ నేఁగెదఁ గానల కన్నచో మగం
డవు మని యుంటఁబోల, దిటు ♦ నాశము చేసితి నన్ను నన్నిటన్. ౧౫౨౬

చం. హత మయి పోయె నీవలన ♦ జ్ఞాతుల,మీవును మంత్రు లెల్లరుఁ
హతు లీఁక, నేను నానుతుఁడు ♦ నాశన మైతిమి, పౌరు లందఱుఁ
హతుల, నికాంతసమ్మదము♦నఁ ధర నీప్రియురాలు నీనుతుం
డతులితభోగయుక్తు లయి ♦ హాయిగ నేలుచు నుండు రిం కిటన్. ౧౫౨౨

చం.అనుచుఁ గఠోరభంగిఁ దను ♦ నాడిన భూపతి వించు శోకవే
దనను సహింపలేక పడి ♦ తాలిమి దూలి ధరాతలంబునఁ
వనిత నిజంబ పల్కెఁడి, న♦ననన్యకృతంబు మహాఘ మేమి నే
నొనరిచినాఁడనో యనుచు ♦ నుల్లమునం దలపోత మున్గుచున్ ౧౫౨౭

దశరథుఁడు కౌసల్యను శమింప వేఁడుట.

కం.సోలుచు మూర్ఛను ధరపై, వ్రాలుచుఁ గౌసల్య మోము ♦ బరికించుచుఁ జిం
తాలులితమానసంబున, నాలోచన సేయఁ బ్రాక్కృ♦తాఘము దోఁచెన్.

చం. తెలియమి శబ్దవేధు లగు♦తీవ్రశరంబులఁ జేసినట్టియా
కలుషము బుద్ధిఁ దోఁచినను ♦ గాతరుఁ డై ద్విగుణంబుగా మునిఁ
బొలియఁగఁ జేతకుం దనదు♦పుత్రునిపోకకు నుమ్మలించు చం
జలి ఘటియించుచుఁ సతిప్ర♦సాదముకై♦తల వాంచి యిట్లనున్. ౧౫౨౯

చం.కరుణ దొఱంగ వెన్నఁడును ♦ గానిజనంబుల మీఁద నేని, నఁ
గరుణ శమింపు దేవి! కమ♦గానక చేసితిఁ దప్ప నీయెడఁ,
గరములు మోడ్తు ధర్మరత ♦ కాంతలకుఁ బతి నిర్గుణుండయేఁ
గరము లసద్గుణం డయినఁ ♦ గాని సమశీలుడైవతం బగున్. ౧౫౩౧

చం నిరుపమధర్మతత్పరవు ♦ నిత్యము లోకులు నేయు మంచిసె
బ్బరల నెఱుంగు దీవు, గుణ♦భాగ్యవు, పుంటిని నుప్పొం బెట్టెదే
పరితపియించు న న్నిటులు ♦ పల్కి? సుదుఃఖిత వయ్యి శాంతమున్
గరుణం దలంప రాదె? ననుఁ ♦ గర్కశవాక్యము లాడఁ బాడియే? ౧౫౮౨

తే అనుచు దీనోక్తిఁ బ్రార్థించు♦నధిపుఁ జూచి
భయము సంభ్రమ మొనరంగఁ ♦ బ్రాణనాథు
నంజలిని బద్మ మన శిర♦మందుఁ దాల్చి
నారి కన్నీరు గార్చి ప్ర♦ణాళిఁ బోలి ౧౫౮౩

చం.పలికె హృదీశుఁ బ్రాణధవ ♦ పాదములం బడి వేఁడుదాన నీ
జెలువను వేఁడికోలు దగు♦నే? ననుఁ జంపఁగ నీకు న్యాయమే?
యలుకక తన్ను వేఁడుకొనఁ♦నట్లు నిజేశ్వరు బాధపెట్టు నా
కలికి యిహంబునుం బరము ♦ గానదు, దుర్గతి నొందఁ గల్గెడున్. ౧౫౮౪

చం.తెలియనిదానఁగాను జగ♦తీవర! సత్యరతుండ వంచు ని
శ్చలపరధర్మమూర్తి వని ♦ సత్యముఁ జెప్పెద విన్ము, నాసతుఁ
దలఁచుకొలంది యే మన ని♦కాంతము భగ్ననిమండుఁ గడ్పులో
బలితపుఁబుత్రశోకమునఁ ♦ బల్కితి, నన్ను శమింపఁగాఁ దగున్. ౧౫౮౫

కం శోకంబున ధైర్యము చెడు, శోకంబున నాశ మొందు ♦ శ్రుత మఖిలంబున్
శోకంబున సర్వము చెడు, శోకము సరిపోలు వైరి ♦ చొప్పడఁ డెందున్.౧౫౮౬

ఆ. పగఱుచేతితోడ ♦ బాఁదినదెబ్బలు, సైఁప వచ్చుఁగాని ♦ సైఁపరాదు
స్వల్పమైనఁ గాని ♦ యూకస్థికంబుగ, దాపరించు శోక♦తాపవహ్ని. ౧౫౮౭

కం.ఏనునిశ లేగె రాముఁడు, కాననవాసంబుచేయఁ ♦ గడఁగినది మొదల్
మానవవర! శోకంబున, నే నేఁడులు గడచినట్లు ♦ లేర్పడె నాకున్. ౧౫౮౮

కం.చింతింపకొలఁది శోకం, బంతంతకుఁ బెరుఁగ సాగు ♦ నభివృద్ధి నదీ
కాంతుఁడు తటినీవేగా, క్రాంతుం డయి కాంచురీతి ♦ గతి యేమి యొకో.

తే అనుచుఁ గౌసల్య యూరార్పఁ ♦ నస్తమించె, దివసనాథుఁడు రేగ్రమ్మె ♦ నవనివిభుఁడు
సతిహితోక్తుల వినియును ♦ శాంతి లేక, కన్ను గూర్కొనువగపునఁ ♦ గలఁకపడుచు

ఉ. మూఁకతమాత్ర, మంత నృప♦ముఖ్యుఁడు మేల్కని యాత్మదోషమున్
గూరిచి చింత వేఁడివెలుఁ♦గుఁ గ్రసియించెడిరాహుపోలికన్
ఘోరముగాఁగఁ బైకొనుడుఁ ♦ గోడలినిం గొడుకుం దలంచి యా
త్మారమణేంద్రుఁ డాఁ♦వనిశ♦ నదురే ధవళాక్షి కిట్లనున్. ౧౫౯౧

←→పశరభుఁడు తాను జంపిన మునిబాలకువృత్తాంతముఁ గౌసల్యకుఁ జెప్పుట←→

కం.మే లైనను గీడైనను, శీలవతీ! మనుజుఁ డెద్ది ♦ సేయుఁ బరులకుఁ
వాలాయంబుగ నది ఫల,కాలంబునఁ గుడుచు వేఱు ♦ గలుగదు చెలువా!

కం.వ్యాపారారంభమునం, బ్రాపించునొ దాన శుభము ♦ పాపఫలంబే
ప్రాపించునొ యని చూడని,యాపురుషుఁడు బాలిశుండ ♦ యగును గుణాఢ్యా.

చం.ఫలములు పూలకొల్దు లని ♦ బాలిశుఁ డొక్కఁడు మావితోఁటలఁ
దళిన మొనర్చి, యచ్చోటను ♦ నాటుచు మోదుగుచెట్లు, వానినిఁ
జలములు పోసి యక్కఱఁ ♦ సాఁకి, ఫలాగమవేళఁ జింతచేఁ
దలరు; విచారశూన్యులకృ♦తంబులఁ గల్గుఫలంబు లిట్టి వౌ. ౧౫౯

కం ఈదృగ్విధకర్మములకు, నీదృగ్విధ ఫలము లనుచు ♦ నెఱుఁగక యెవఁడో
నాదటఁ బను లొనరించిన, మోదుగుపెంపరినిబోలి ♦ ముచ్చిరుఁ జుమ్మీ.

కం.అట్టుల యాస్రవణంబును, గొట్టి పలాశముల నాటి ♦ కొనను ఫలంబుల్
పుట్టఁగ రాముని బాసెడు, నట్టుగ మతి లేని యేను ♦ నడలెవఁ గంటే. ౧౫౬

కం.పిన్నటనాఁటను జాపము, విన్ననువునఁ దాల్చి శబ్ద♦వేధిఖ్యాతిఁ
జెన్నలరుచుఁ గావించితి, ముక్కొనకపాపంబు నేను ♦ మూఢుఁడ నగుచున్.

కం.బాలుఁడు విషముఁ ద్రింగిన,పోలిక మోహమునఁ బాప♦మును జేయారఁ
బోలాఖ్యీ! కావించితి, వాలాయము దాని ఫలము ♦ వలసెం గుడువన్. ౧౫౮

ఉ. పాముఁ డొక్కరుండు సుమ♦భాస్వరతం గని కింశుకంబులఁ
గోమునఁ బెంచినట్లు సుమ♦కోమల! నేనును భావ్యనర్థముఁ
గామదిఁ గానలేక యిటు ♦ నాశన మాటకు శబ్దవేధ్యజం
బౌమహితాఘముం జలుపు ♦ టయ్యెను, దత్కథ విన్ము చెప్పెదన్. ౧౫౯

చం.అకృతవివాహ వప్పటికి ♦ నబ్జముఖీ! యువరాజ నేనునుఁ,
బ్రకటితరీతి నయ్యెడను ♦ వానలకాలము దాపరించె ద
ర్పకమద కామసంభ్రమవి♦వర్ధన మై, మహిసారముఁ సహా
స్రకరుఁడు వీల్చి ప్రేల్చుచు ర♦సాస్థలి దక్షిణదిక్కుఁ జేరినన్. ౧౬౦౦

ఆ. వేఁడి మాయ మయ్యె ♦ వెలసెనుమేఘముల్, స్నిగ్ధకాంతితోడ ♦ నీట బలిసి
కప్పకూత లెగసె ♦ నొప్పుగ సారంగ, బర్హినినద చయము ♦ పర్వెమింట. ౧౬౦౧

తే. జడికి తెక్కలపైవైపు ♦ తడియు చుండ, స్నాన మొనరించి నట్టు లై ♦ శకునవిహతి
గాలివానకు నూఁగున♦గ్రములు గలుగు, చెట్లకొమ్మల నెక్కెట్లొ ♦ చేరెనవుడు.

కం బోరున కురుసిన కురిసెడి, ధారలచేఁ దొప్పదోఁగి ♦ దంతులచే వాఁ
పూరంబుల గిరి నిశ్చల,వారిధివలెఁ దోఁచెనపుడు ♦ వారిజనయనా. ౧౬౦౩

క౦. గైరికధాతుమిళితగా ,రారుణవర్ణముల శుద్ధ ♦ మౌ సెలయేళుల్
వారక ప్రవహించెను గా౦,తా రానలభస్మయుతపృ♦దాకులభ౦గిన్. ౧౬౦౪

తే. వానకాలంబునందు నో♦వనజనేత్ర, యాకులారుణతోయంబు ♦ లగుచు నేఱు
లొడ్డులను బొర్లి పాఱుచు ♦ నుండె; నేను, గన్రుతర మైనయానుఖ♦కాలమునను

సీ. బాణినై కోదండ♦పాణినై తే రెక్కి, వేఁటపైఁ దగిలిన♦వేడ్కకతన
సరయూతటంబున ♦ సారంగమహిషాది,ఘాతుకమృగములఁ ♦ గడకఁ జంప
రేవుమాటున నొక్క ♦ రేపూఁట నొంటిగ, నుండితి విస్మితచా♦పుండ నగుచు
నప్పు డాలించితిఁ ♦ జప్పు డేనుఁగుజల, మానురవంబును♦బోనిదానిఁ

తే. గటికిచీఁకటికతమునఁ ♦ గనుల కెద్ది, చూడరాకున్న శబ్దంబు♦జాడపట్టి
గజమకా నెంచి యేసితిఁ ♦ గాండ మొండు, సర్పసన్నిభ మాధ్వని♦చక్కటికిని.

క౦. ఘనశరము పడినచోటన, విన వచ్చెఁ హా యటంచు ♦ విశదం బగుచుఁ
మనుజస్వర మచ్చట నొక,ముని నాశితబాణపాత♦మున నేలఁ బడెన్. ౧౬౦౭

సీ. పడి యిటు లనియెఁ ద♦పస్వి నౌనాయట్టి,వానిపై బాణంబు♦పడుట యెట్లు
నరులు మిట్టాడని♦నడు రేయి నీటికై , వచ్చితి నేటి కె♦వ్వం డొ నన్ను
వధియించెఁగా యిట్లు ♦ వానికి నే నేమి, యెగ్గు చేసితి నొక్కొ ♦ యెన్నఁ డైనఁ
బరహింసనము మాని ♦ పరఁగుచు ఋషి నయి, యాకులు నలము లా♦హారముగను

ఆ. బొట్టపోసికొనుచుఁ ♦ బూని జటాభార,ములను నారచీర♦ములను గట్టి
యడవిలోన నుండు♦నట్టినే నేడ నీ,క్రూరబాణమునను ♦ గూలు టేఁడ. ౧౬౦౮

ఉ. ఎవ్వఁడు నన్నుఁ జంపి యిటు ♦ లేపరమార్థముఁ బొందఁ బోవునో .
యెవ్వని కేమి యెగ్గు ఘటి♦యించితినో , గురుతల్పగుంబలెఁ
బ్రువ్వఁగఁ దిట్ట కుండుదురె ♦ భూజను లాతని నిష్ఫలంబు గా
కెవ్వఁడిఁ కేమి వాఱుగొను ♦ నిట్టియసత్కృఁజేత డైనమా. ౧౬౦౯

సీ. అక్కటా! నామృతి ♦ కడలను గాని నేఁ,జనకాలముగఁ బ్రోది♦నేరు చున్న
వృద్ధదంపతులఁ దం♦డ్రినిఁ దల్లిఁ గలఁచిన, గుండెలు ఝల్లనుఁ; ♦ గూలువారు
నాచావు విని నంత ♦ నాగురుల్ ది క్కేది, యింక నేగతిఁ జరి♦యింపఁ గలరు
అవివేకి బాలిశుం ♦ డైనయెవ్వఁడొ యొక్క,శరమున మువ్వుర ♦ సంహరించె

తే. ననుచుఁ గరుణోక్తు లాడిన ♦ నాలకించి,నంత విరవిర పోయె నా♦యవయవములు
పరమదుఃఖితుఁడైననేఁ ♦ బట్టియున్న,ధనువు బాణంబుఁ దమయంత♦ధరణిఁ బడియె.

ఉ. ఉల్లము ఝల్లనంగ సర♦యూతటసీమకుఁ బోయి కంటి నేఁ
బెల్లుగ నెత్తుటం దడిసి ♦ విద్ధఘటోదకుఁ డై ధరిత్రి మే
నెల్లను ధూళి బ్రుంగి సుమ♦తీ!యవకీర్ణజటాభరంబుతో
మల్లడిగొంచుఁ బొర్లుచును ♦ మార్గణవేదనఁ గుందుతాపసున్. ౧౬౧౧

కం.కంటిని గనినంతన నెఱ,మంటలు గన్నులను గ్రమ్మ ♦ మాణవకుఁడు నఁ
గెంటసము లాడె వాలుం,గంటీ యిట్లనుచు నేమి♦గా వచియింతున్. ౧౬౧౨

సీ. అడవులఁ బడియుండు♦నట్టినే నీ కేమి,యపకృతిఁ జేసితి ♦ నయ్య రాజ
గురువులు నను డప్పి ♦ గొని నీరు దెమ్మన్న, వచ్చి నీచేతను ♦ జచ్చినాఁడ
నను నొక్క బాణంఁబు♦ననుఁ గొట్టి దానన, యంధులు నృద్ధులు ♦ నైననాదు
జననిని జనకుని ♦ సంహరించితి వీవు, దప్పిచేఁ బెదవులు ♦ దడిపికొనుచు

తే. నెపుడు వచ్చునో కొడు కంచు ♦ నెదురు చూచు
చున్న వారలు సహీయింప ♦ నోర్తు రెట్లు?
లిలను బడియుండు న న్నెట్లు ♦ లెఱుఁగుఁ దండ్రి?
శ్రుతము నాతపమును ఫల♦శూన్య మయ్యె. ౧౬౧౩

ఉ. కన్నులు లేవు రోయఁ, గొడు♦కా యని యేఁచ్చుచు నుందు రింట నా
యున్నవిధం బెఱుంగ, కెవ♦రో నచియించెడివారు వారి, కా
పన్ను లెఱింగి రేని నడు♦వంగను నేరనివారు వార లే
తెన్నున నన్ను రోసెదరు ♦ ద్రిమ్మరి త్రిమ్మరి గుట్టగుట్టయున్. ౧౬౧౪

ఆ. నడువ లేనివాఁడు ♦ నాగతి యెఱిఁగియు, నేమి సేయఁ గలఁడు ♦ వృద్ధుఁ డకట
గాలిఁ గూలుచెట్టుఁ ♦ జాలునే కావంగ, నుర్వీఁ గూలుచున్న♦యెండుమ్రాని.

చం.అరుగుము నీవ రాఘవ! ర♦యంబునఁ దండ్రి వసించుచోటి కీ
వరుగకయున్న శాప మిడు ♦ నాగ్రహ మెత్తి దవంబు కాన నాఁ
బరుషత నిన్ను నీక్షణము ♦ భస్మము సేయుఁ, దదాశ్రమంబుఁ బో
దెరు విటు కాలిత్రోవ యదె ♦ లెప్పున శాంతుని జేయు తండ్రినిన్. ౧౬౧౬

కం నీ వతని వేఁడుకొన్నను, నీవలనం గినుక గొనఁడు ♦ నీశర మింకన్
భూవర దీయుము యునుఱు న,దీవేగం బిసుకతిన్నె ♦ తీరునఁ గోసెన్. ౧౬౧౭

కం.అనవుడు బాణముఁ దీయమిఁ, దనువేదన దుస్సహంబు ♦ దానిం దీయన్
దనువు దొఱఁగు న టంచును, వనటం బడుసన్ను దీసు♦బాలుం డనియెన్.

చం.అడలకు మయ్య తీయ భవ♦దాశుగ మిప్పుడు బ్రహ్మహత్య వ
చ్చెడు నని, తచ్ఛయంబు మదిఁ ♦ జేర్పకు, నేను ద్విజుండఁగాను జూ;
పొడమితి శూద్రకాంతకును ♦ భూమిప వైశ్యున; కంచు వేదనన్
బుడమిని బొర్లి సొమ్మసిలెఁ ♦ బోఱఁడు[1] పల్కఁగలేక తూలుచున్. ౧౬౧౯

ఆ. నెఱఁకు నాటి యున్న♦కఱకు బాణమువానిఁ, బలుక లేనివాని ♦ వణఁకువానిఁ
బొరలువానిఁ జేష్ట ♦ పోలిసినవాని మేఁ, ముడుఁచువానిఁ గాంచి♦ములికిఁ బెఱుక

కం.ఆతండు నన్నుఁ గనుచున్, భీతుండై ప్రాణములను ♦ విడిచెన్ నే నా
పూతచరిత్రకునిన్ సర,యూతీరశయానుఁ గాసి ♦ నూఱ్చెడివానిన్ ౧౬౨౦

---

[1]పోఱఁడు = బాలుఁడు.

క॥ జలములఁ దడిసినమేనిం, గలవానిని జూచి చూచి ♦ కళవళపడుచుఁ
విలపించితి విలపించితిఁ, జెలియా! నా కెట్టియఘము ♦ చేపడె ననుచున్..౧౬-౨౨

క॥ అని చెప్పి మునికుమారుని, మనమునఁ దలపోసి యేడ్చి ♦ మానిని కనియెఁ
జనపతి మునిపతిఁ గానఁగఁ, జనుటయె సేమంబొ కాక ♦ చనమియ మేలో ౧౬-౨౩

క॥ పొరపాటున నాకెంతటి,దురితము ప్రాపించె ననుచు ♦ దురపిల్లుచు నేఁ
బరమోదక మాఘటిఁ గొని, యరిగితి వినియున్నత్రోవ ♦ నాశ్రమమునకున్.

చం॥ నడువఁగ లేనివారి, నయ♦నంబులు గాననివారి, నృద్ధు లై
వడఁకెడిమేనివారి, హత♦పక్షఖగంబులఁ బోలువారలన్,
బడుగుల, నింత నే పయిన ♦ బాలుఁడు రాఁడు జలంబుఁ గొంచు నం
చడలెడివారి, మత్కృతని♦రాశులఁ, గంటిని యత్నహీనులన్. ౧౬-౨౫

క॥ మునిపుత్రునిఁ జంపినపె,న్వనట్ వ్యాకులత నొంద ♦ స్వాంతము వెఱచే
తను గుండెలదుర నాశ్రమ,మును డాసెడికొలఁది వగపు ♦ ముమ్మర మయ్యెన్.

తే॥ కాలిచప్పుడు వా రింత ♦ యాలకించి, యెంతసే పాయెరా తండ్రి ♦ యిదిగొ నున్న
యేటిసీటికి నీ వేగి ♦ యింతతడవు, తడయఁగాఁ జెల్లునా నీకుఁ ♦ గొడుకుఁగుట్టి.

ఉ॥ నాలుక లెండ మాకు నిట ♦ నాయన! నీటికిఁ బోయి యాటలన్
గాలముఁ బుచ్చు చుంటి గద ♦ కాలవిళంబన మైన రాఁపుగా
బాలుఁ డటంచుఁ బెన్వగవు♦పాటునఁ దూలెడి నీమతల్లియున్
నీళులు దెమ్ము, యెన్నఁడిది ♦ నేరవు, నేఁడ యి దేమి పుత్రకా! ౧౬-౨౮

ఉ॥ తప్పగ నెంచఁ బోకుము సు♦తా! నిను నేనొ త్వదీయమాతయే
దప్పులు పట్టి యుండినను ♦ ధన్యుఁడ వీవు తపోధనుండ! మా
తెప్పయు నీవ మాగతియు ♦ దృష్టియు నీవ యటంచుఁ బ్రాణ మే
మెప్పుడు నీపయి న్నిలుప ♦ నేటికిఁ బల్క వయో కుమారకా! ౧౬-౨౯

ఆ॥ కనులు లేనిమాకుఁ ♦ గనులు నీ వనుచును, దిక్కు లేనిమాకు ♦ దిక్కు నీవ
యనుచు నమ్మి యుండ ♦ నగుసయ్య నీ కిట్లు, మ మ్ముపేక్ష సేయ ♦ మహితచరిత.

ఆ॥ అనుచు నీరెలుంగు♦నను దొట్రుపాటునఁ, బలుకు చున్నయట్టి♦పరమమునిని
జేరఁ బోయి చెనఁటి♦సేత భీతిల్లుచు, నల్లనల్ల నిట్టు ♦ లంటి నేను. ౧౬-౩౧

ఉ॥ పుత్రుఁడఁగాను మీకు, మునీ♦పుంగవ! పంక్తిరథుండఁ బేరునన్,
క్షత్రియుఁడన్, మహోఘమును ♦ సజ్జనగర్హితమైననీచచా
రిత్రము నల్వి పొందితిని ♦ శే సరయూతటభూమి వేటకై
గాత్రము డాఁచి హస్తమునఁ ♦ గార్ముకముం గొని వేచి యుండఁగన్ ౧౬-౩౨

చం.బుడబుడ మన్న నాదము త♦పోధన! నీళుల వింటి, నాదుస
స్వడి నది కుండ ముంచెడిర♦నం బని యెంచక దంతి నీళ్లు ద్రా
వెడినులి వన్నభ్రాంతి వెస ♦ వ్రేసి శరంబున డాసి యొమ్మునక్
బెడిదపుటమ్ము నాట ధర ♦ వ్రీలినమాని నొకండుఁ జూచితిన్. ౧౬-33

కం.అనఘాత్మలార! వనగజ,మును జంపఁగ నీట బొణ♦ముకు విడిచిన మీ
తనయుని నది వధియించెను, వినిపించె నతండు తనదు♦వృత్తాంతంబున్. ౧౬-3౪

ఉ. ఆతనిమాటచొప్పునన ♦ యాశుగముం బెటుకంగ నాతఁడుఁ
హా తలిదండ్రులార! ముది♦యంధకులార! యటంచుఁ గూలె నే
నాతనిబోధపద్ధతి మ♦హాత్ములకుల్లార! కనంగ నచ్చితిన్
బాతకి వీని మీమనసు♦వచ్చినరీతి నొనర్పుఁ డింకటన్. ౧౬-3౫

కం.మీసుతు నజ్ఞానంబున, నే సంపితి నిమిషమునను ♦ నిజ మిది నేనో
దోసిని ననుఁ గరుణింతురొ, శాసింతురొ యిచ్చకొలఁది ♦ సలుపుఁ డటన్నన్.

ఉ. పాపభయంబుచే వగపు♦పాటున నా యనిశట్టి కర్కశా
లాపము వీనులం బడఁ బ్ర♦లాపము సేయుచు నున్న బొప్పథా
రాపరిగాహ మారఁగ భ♦రంపడి యూర్చుచుఁ బల్లటిల్లుచున్
దాపున నున్న నన్ను ముని♦తల్లజుఁ డిట్లని పల్కె నార్తుఁ డై. ౧౬-3౭

శా.వానప్రస్థునిఁ జంపి తొత్రియుఁడై ని♦ర్వేం జాలు? నా నగ్రియే
స్థానభ్రష్టత మిక్కిలిం గనఁడె నన్య♦జ్ఞాపూర్వకముం జేసిన
ట్లౌనా! బ్రదుకంగఁ గంటి వితు ప♦శ్చాత్తాప సూరంగ సం
వే నీపాపముఁ జెప్పుటన్; శిరము కా♦దే బోదె వ్రేవక్క లై. ౧౬-3౮

చం.ఎఱిఁగి యెఱింగియుఁ ముని న♦హీనతపోధను బ్రహ్మవాదినిఁ
గఱకుశరంబునం దనుపఁ♦గాఁ దల మూడెడి నేఁడున్నక్కలై
మఱకునఁ జేయుటం గలిగె ♦ మన్నడ నొంప, నెఱింగి చేసినన్
నెఱి రఘువంశమే చెడదె ♦ నీ వస నెంతటివాఁడ వోనృపా. ౧౬-3౯

ఉ. ఎచ్చట మాసుతుండు పడి♦యెన్ నృప! తోడ్కొని పొమ్ము మమ్ము నీ
నచ్చటికిం, దనూజ రుధి♦రార్ద్రశరీరుఁ బ్రక్షిణించుటన్ ధ్రి
చచ్చి ధరాస్థలిన్ యమవ♦శంగతుఁ డై పడియున్న పుత్త్ర లో
నిచ్చ జనించెఁ జూడ నన ♦ నేఁ గొనిపోయితి వారి నిష్టతన్. ౧౬-౪౦

ఋషి తనపుత్త్రునక్కై విలపించుట.

ఆ. కాలధర్మ మొంది ♦ కూలిననిజపుత్త్రుఁ, దదవి తఁచి చూచి ♦ తండ్రి యనియె
నేల పుత్త్ర! తండ్రి ♦ యే లెంచియుండిన, గండ మిడవు నీకుఁ ♦ దగునె యిట్లు.

ఉ. అయ్యయొ నాతనూజ! పలుఁకాడ విదేమిర, కోప మేలరా,
యియ్యెడ నేల్పపైఁ బడిన ♦ దేటికిరా, యొకమాట చెప్పరా,
నెయ్యము నాపయిం గలుగ♦నేరవ యేనియుఁ దల్లిఁ జూడరా,
తియ్యనిపల్కు పల్కర, మ♦దిఁ వగ పాయఁగఁ గొఁగిలింపరా. ౧౬౪-౨

కం క్రమమారఁగఁ గడుహృదయం,గమముగ శాస్త్రాది సకల♦కళల నపరరా
త్రములందు నెనఁడు చదువఁగ, నమలమతీ యింక వీను♦లారఁగ విందున్.౧౬౪౩

కం.ఎవఁ డింక స్నాన మొనరిచి, సవరగ సంధ్యాగ్ని హోత్ర♦సముపాసనముల్
సువిహితముగ నొనరుచు నఁ, బ్రవిమలమతి భీతుఁ గొల్చుఁ ♦బట్టీ! చెపుమా.

చం.తిరుగఁగ లేనివారి, నొక♦దిక్కు నెఱుంగనివారి, నిత్యక
ర్మరతికి శక్తి లేని మము ♦ రాగమునం బలుకందమూలముల్
వరమతి సత్ప్రియాతిథికి♦భాతిని మా కిడి నిండుఁ బ్రీతితో
నరసెడువార లెవ్వ రిఁక ♦ హా తపసయా! చన నీకు న్యాయమా. ౧౬౪౪

తే. కడుపుదుఃఖంబునను గడుఁ ♦ గ్రాఁగు చున్న,నీచుతల్లిని గృపణను ♦ నిండుమునలిఁ
గనులు గాననిదాని నే♦కరణిఁ జెపుమ, నాయనా! యింక భరియింప♦నాకువశమె?

ఉ. పోకుము కాలుపీటికిని ♦ బుత్ర! యిదే భవదీయమాతతో
వేకువ యైన వచ్చెదను ♦ వెంబడి, నిల్వుము నేను జెప్పెదఁ
మాఁ గమరుఁ సహింపుము యు♦మా! గురులఁ మముఁ దోడి తేరఁగా
జేకుతెఁ గాలయాపసము ♦ శిక్షకుఁ బాత్రుఁడు గా డటంచునున్. ౧౬౪౭

చ. నిలువఁగ నెట్టు లౌ దనయ ♦ ని న్నెడఁ బాసి వ్యధాభరంబునఁ
నలఁగుచు దిక్కు లేకిటు న♦నంబులు నుగ్గఁగ, నాదుమన్వులఁ
గలితసుహోయశోనుఁడు గత♦కల్మషుఁ డాశమనుండు బాలి ని
న్నలుగఁడు కూర్మిఁ గూరిమి యుభ♦యం బొసఁగుఁ మముఁ జూచి సంతటన్.౧౬౪౮

సీ. అఘము నీచేసిన♦యది లేదు పాపి యౌ,నన్ను నాయకుఁడు నిన్నుఁ ♦ జంపెఁ బుత్ర!
దాన నానత్యస♦త్తపముల బలమున, శస్త్రయోధులగతిఁ ♦ జనుము కలన
వెనుకంజ పెట్టక ♦ మునుపోయునను గూలు,శూరులలోకంబుఁ ♦ జేర వయ్య
సగరదిలీపులు ♦ శైబ్యనహుషధుంధు,మారులు జనమేజ♦యారిజేత

ఆ. యరిగినట్టిగతికి ♦ నరుగుము పుత్రక! యేది గతియొ మునుల ♦ కెల్ల సాధు
వులకు భూమిదులకుఁ ♦ గలుగు నేగతి యట్టి,గతికి నీవు చనుము ♦ హితచరిత్ర!

తే. ఏకపత్నీవ్రతస్థు ల♦నేకగోస,హస్రదాతలు గుర్వర్చి♦నాభిరతులు
యోగసంపరిత్యక్తదే♦హులును జనిరి,యట్టివరలోకములకు నీ ♦ వరుగు నత్స!

ఆ. ఊర్ధ్వలోకలాభ ♦ ముల్లంబునను నిల్పి, గంగ సూర్యతనయ ♦ గలియుచోట
నగ్నియందొ నీళ్ల♦యందునొ తమమేని, విడుచువారిగతికిఁ ♦ గొడుక! పొమ్ము.

కం మానసంశసంభవులకుఁ, లేవు సుమీ యధమగతులు ♦ నీ కెట్టు లగుఁ
నీవధకుఁ గారణం బగు,నావానికిఁ గలుగుఁ గాక ♦ యవి నానుఁ గ్రా! ౧౬౫౨

కం.అని పనవి పనవి యేడ్చుచు, మునివరుఁ డుదకంబు లిచ్చె ♦ మొగిఁ బుత్రునకుఁ
మునినుతుఁడు దివ్యరూపం,బున శక్రునితోడ నిల్చి ♦ పుష్కరవీథిన్ ౧౬౫3

కం.గురులకు ని ట్లనియెను మీ,పరిచారము సేత నాకుఁ ♦ బరలోకసుఖో
త్కరములు ఘటిల్లెఁ గావునఁ, బరితపియింపకుఁడు మీరు ♦ బ్రహ్మవిధిజ్ఞుల్.

తే. ఎచ్చెదరు మీరు న చ్చేర♦భవ్యులార, సత్వరంబుగ నంచు భా♦స్వరవిమాన
మునను దివ్యశరీరంబు♦నను దివంబుఁ, జేరఁ బోయె మునీంద్రకు♦మారకుండు.

తే. తనయుఁ డీభంగి దివ మేగఁ♦ దాపసుండు, నెలఁతతోఁగూడి యతనికి ♦ నీళ్లు విడిచి
కరములు మొగిడ్చితనయంటి♦కమునననున్న,ననున్నవచియించెదుఃఖసం♦తప్తుఁడగుచు

ఋషి దశరథు శపించుట.

ఉ. భూమిప! యేకపుత్రకు న♦పుత్రకుఁ జేసితి గాదె నన్ను, నిం
కేమిభయంబు చా వనఁగ ♦ మృత్యువు గూర్పుము నన్ను నిప్పుడే
ధీమహితుఁ శుచిఁ సుతునిఁ ♦ దేరకుఁ జంపితి జ్ఞానహీనతఁ
హామిక దీఱ ని న్నిఁ ♦ డంకరదుఃఖము గల్గఁ దిట్టెదన్. ౧౬౫2

కం.నాకిప్పు డిట్టిపుత్రక్ష♦శోకంబును గూర్చుకతన ♦ సుతశోకమునఁ
భూకాంతుఁడ! నీవిటు లే, యేకాంతము వనరి వనరి ♦ యీ ల్గెదు వింకే. ౧౬౫౪

కం.తెలియక చేసినకతమున, గలుగదు సుమి బ్రహ్మహత్య ♦ ఋత్రియ! నీకుఁ
గలిగెడు దాతకు దక్షిణ,ఫల మన శీఘ్రుంబ యిట్టి♦థంగియు నీకున్. ౧౬౫౫

ఆ. ఇట్లు నాకు శాప♦మిచ్చి పల్లెఱఁగుల, నగచి పుత్రకునకు ♦ వార లిరువు
రంతఁ జితను బేర్చ ♦ నగ్నిఁ జొచ్చి దివంబుఁ, జేరఁ జనిరి యేమి ♦ చెప్ప నింక.

తే. శబ్దవేధిశరంబున ♦ సంయమీంద్రుబిడ్డ నేయుట బాణంబుఁ ♦ బెఱుకుటయును
బాల్యమునఁ జేసినట్టియా♦పప మిపుడు, స్మృతికి వచ్చెను దేవిరో! ♦ చింత కతన.

కం.ఆకలుమముఫల మీవిధిఁ, జేకూరె నపథ్యభుక్తి ♦ చేసినయేనిఁ
బైకొన కున్నే రోగము, హాకౌసల్యా! యిఁ కేమి ♦ యనఁ గలవాఁడన్. ౧౬౬౧

తే. ఆయుదారులవాక్యంబు ♦ లంబుజాక్షి
యిపుడు సరిదాఁకెఁ బుత్రశో♦కేధితార్తిఁ
బ్రాణములు నేను విడుచుట ♦ ప్రాప్తమయ్యె
నరులు మరులును మిక్కుట ♦ మయ్యెఁ దన్వి. ౧౬౬3

కం.కన్నులు గవు రాకున్నవి, నిన్నుం గనలేను మాని♦నీమణి నన్నున్
దిన్నగ స్పృశియింపు మ టం, చన్నరపతి యేడ్చు చిట్టు♦లనె వెఱి సతికిన్.

ఉ. రాముని కేను జేసినది ♦ రాజముఖీ! విను నాకుఁ జెల్లు, నా
రాముఁడు నాకుఁ జేసినది ♦ రామున కే సరి, యెట్టు లంటివా
భూమిని నెట్టిదుశ్చరితుఁ ♦ బుత్రునిఁ బొయువి వేకి యుండునే?
యీమెయిఁ బొమ్మ టన్న సుతుఁ ♦ డొవ్వఁడు వండ్రిని స్రేపఁ జాలెఁడిన్? ౧౬౬౫

కం.యమపురి కేగినవారలు, తమవారిని జూడ నశమె ♦ తపోధికాన
ఱీమ జీవించియు యుండఁగఁ, గమలాతుని రామచంద్రుఁ ♦ గనఁ గాంక్షింతున్.

ఉ. రాముకరంబు సోకికను ♦ రాముముఖాబ్జముఁ జూడఁ గల్గిన
భానురొ యంతకాలయము♦పజ్జరఁ బోవిక దక్కనచ్చు జు
మ్మా మది సంభ్రమించె, స్ఫలి ♦ మాఱుపడెఁ నిముఁ గాన నేరనే,
నేమ మిఁ కెల్లు గల్గుఁ, దవ్వి ♦ నేసెన రిద్దిగొఁ గాలకింకరుల్. ౧౬౬౭

కం.ఎన్నఁగ నింపగు దుఃఖం, బున్నే నా కెందు మఱణ ♦ మొండెడి వేళ
గన్నారఁ గాన నైతిని,నన్నుతయతి రామచంద్రు ♦ సద్గుణసాంద్రున్. ౧౬౬౮

ఉ. ఆతనిఁ జూడకుండెడు మ♦హాన్యథఁ బ్రాణము శోషగిల్లెఁ దీ
వ్రాతపతాపవృద్ధికిని ♦ నల్పజలంబులయట్లు, లెవ్వరా
పూతచరిత్రుచారుముఖ♦ముం బదునేనయేఁటఁ గ్రన్నఱిక్
జూతురొ వారు నిర్దయులు♦మా సుకతీమ.ఓ! కారు మానవుల్. ౧౬౬౯

ఉ. ఆనళినాయతేక్షణము ♦ లాసమణీయతతోన్నసంబు నా
జానగుకన్నుబొమ్మలు ల♦ళాటభళాళ్య మెసంగుచెక్కులుక్
శ్రీనుతశారదేందురుచి ♦ చిందెడిగాముముఖారవిందముక్
మానిని ధన్య లెోజనులు ♦ మానుగఁ గాంతురు వెండి వచ్చినన్. ౧౬౭౦

కం.నరవాసము నెఱి వేటిచి, చను డెంచినపు ఖ్య రాము♦చంద్రుని ఋజుమా
ర్గరయుక్ భుక్తినిఁ గనుగితిఁ, గనుఁగొందుము పుణ్యతములు ♦ కౌతుక మమరిన్.

ఆ. కానరావు కనులు ♦ వీనులు వినరావు, చిత్తమోహమునను ♦ జెలియ యెడఁద
టుకలైనయట్లు ♦ తోఁచుచు నున్నది,యింద్రియములు లేవొ♦యేమొయెఱుఁగ

ఆ. చమురు లేనిదివ్వె♦చవులచంచలంబునఁ, బుత్రనాశమునను ♦ జిగురుఁబోఁడి
యింద్రియంబు లెల్ల ♦ ని ట్టట్టు వికలంబు, లయ్యె నేమి చెప్ప ♦ నగునె యింక.

లే. ఏటి వేగంబు కూలంబు ♦ నెల్ల నురిలఁ
ద్రోయు చందంబునను నిస్సు ♦ తోయజాక్షి

తనయశోకంబువేగంబు ♦ నను నవాధు
వనటఁ గూల్చుచు నున్నది ♦ యనుచు మతియు. ౧౬౭౮

ఉ. హాయను, నాదుముద్దుఁదన♦యీ యను, నెక్కడ కేగి తీవు రా
రా యను, నీవ దిక్కు గద♦రా యను, నన్ను భృశార్తి ముంపఁ జ
న్నే యను, నొంటి వీడఁ దగు♦నే యను, మద్దశఁ జూచియైనఁ బో
రా యను, నిట్లు నీకుఁ దగు♦రా యను నయ్యయొ పుత్రకా! యనున్. ౧౬౭౯

కం. హా రామ! మహాబాహూ! హా రాకాచంద్రవదన ♦ హా ప్రియపుత్రా!
హా రక్షక! యెట కేగితి, రారా యీయాస మణఁప♦రా పుణ్య మగున్. ౧౬౮౬

దశరథుఁడు మృతుఁ డగుట.

శా. కౌసల్యా! నినుఁ గూడ నేఁ జెఱిచితిం ♦ గాంతా సుమిత్రా! నినున్
గాసిం బెట్టితి, నాదుదాయ వగుకై♦కా! మత్కులోన్మూలినీ!
యీసం తాపము నీవ పెట్టితివి చం♦డీ! యంచు వాపోవుచున్
జేసెం గాలము మధ్యరాత్రమునఁ దా ♦ సీ తేఱుఁ జింతించుచున్. ౧౬౭౭

సీ. వేగుఁబోకట వంది♦విశ్రుతగాయకుల్, సూతులు వే శ్యాజి ♦ చొచ్చి నగరు
మంగళాశీర్వచో♦మానితస్తవములు, ప్రాసాద మం దెల్లఁ ♦ బరఁగఁ జేయఁ
బాణివాదకు లంతఁ♦బఱ తెంచి శమనేర్పు, మెయిఁ గరతాళముల్♦మిగులఁగొలుప
నారనంబున నృపా♦లాలయగతపంజ, రస్థశాఖాస్థప♦త్రరథచయము

తే. మేలుగొని కలకల మని♦లీలఁ గూయ, వ్యాహృతంబులు పుణ్యశ♦బ్దంబు లొలయ
వేణువీణారనంబులు ♦ విస్తరిల్ల, నిలయ మెల్లను రవమున♦నిండి యుండె. ౧౬౮౮

సీ. ఆనలఁ గల్యనే♦వానిచక్షణకాము, నీవగ్నిధరవాళి ♦ నిర్మలహరి
చందనసంపృక్త♦సలిలముల్ కాంచన, ఘటముల మజ్జన♦కార్యములకు
నినిచి మంజుప్రాశ♦నీయాను లేపన, దర్పణాభరణవ♦స్త్రనుమములను
గన్యకల్ సిద్ధంబు ♦ గావించికొని సర్వ, లక్షణసంపన్న♦లలితవిధుల

తే. నుండ నుదయంబుసకు మున్న♦యుచితరీతి; వేవినను రాక యున్నఁ బృ♦థ్వీవరుండు
కారణం బేమి యనుచు శం♦కావిలోల, మతుల నుండఁగఁ జెంగట♦మలయునతులు

ఉ. మెల్లగఁ జేరి యానృపతి ♦ మేల్కొలుపం బయిఁ జేయి నైచి య
ల్లల్ల నయంబు దోఁప దను ♦ నంటియు నిస్తురలక్షణంబు భూ
వల్లభునందుఁ గాన కెటు♦వైచిన కాలును గేలు నట్టులే
చల్లగ నుంట, వ్రేలిడిన ♦ శ్వాసము నాసికయందు లేమిచేన్ ౧౬౮౦

కం. గుండియు లదరఁగ మిఁ గని యా, యండజనయనాళి కంప ♦ మందుచు హృన్నా
థుండు మనుట సందియపడి, యుండెను బ్రత్యాసగాత్మ♦ణోత్కర మనఁగన్.

కం.వడఁకుచుఁ బార్థివుఁ గనుచుం, దడఁబడఁ బాదములఁ జేక్క ♦ దర్శించి మదిం
దొడరినశంకయె నిజ మని, మిడుకుచుఁ గోసలసుతాసమీపం బరుగన్ ౧౬౨౨

దశరథమృతికై యంతఃపుర స్త్రీ లేడ్చుట.

సీ. పుత్రశోకంబునఁ ♦ బొగలుచుఁ గౌసల్య,యును సుమిత్రయు జేని♦యొద్దఁ బచ్చి
నట్టులు వెల్లని♦యాస్యంబుతోఁ దిమి,రావృతతారక♦లట్లు తేజ
మాసి బొంది నునుఱు♦మాత్రతోఁ బడి నిద్రఁ, జెందియుండఁగ వారి♦స్థితిని నృపతి
మృతిని గనుంగొని ♦ మెలఁతలు గొల్లున, హతయూథపతివశా♦తతులభంగి

తే. నొక్కపెట్ట యార్తిఁ జింప ♦ నుల్ల మదర, లేచి కౌసల్యయు సుమిత్ర ♦ చూచి విభుని
దాఁకి గతజీవుఁడగుట స♦త్యం బెఱిఁగి, ధరణిఁ బ్రెల్లిరి ప్రాణనా♦థా! యటంచు.

ఉ. నేలను ధూళి సోలిపడి ♦ నింగినినుండి ధరాతలంబునఁ
రాలినచుక్కయట్లు రుచి ♦ వాసిలి కోసలకన్య యుండినఁ
జాలఁగఁ దక్కుచేడియలు ♦ సంభ్రమపాటున రోదనధ్వనుల్
గోలున నింపఁగైకయును ♦ లోనగుకాంతలు పల్లటిల్లఁగన్. ౧౬౨౪

కం.చుట్టంబు లెల్లవారును, జుట్టుకొని ధరాతలేంద్ర♦సుదతుల్ చేతుల్
పట్టుకొని పెక్కువిధముల, బిట్టుగను బ్రలాపములను ♦ బెరసిరి యంతన్. ౧౬౨౫

ఉ. శాంతదవానలం బనఁగ ♦ శేంబరహీనమహార్ణవం బనఁ
గాంతవిహీనభాస్కరుని♦కైవడి నున్నమృతుం బతిఁ వ్యథా
క్రాంత మనంబునం గనులఁ ♦ గాల్వలు కట్టఁగ బాష్పవారి భూ
కాంతుశిరంబు స్వాంకమునఁ ♦ గ్రాలఁగ రామునితల్లి క్షితోన్. ౧౬౨౬

ఉ. ఓసి దురాత్మురాల! యిఁక ♦ నుల్లము చల్లనగా నకంటకం
బౌసిరి యెల్లరాజ్యమును ♦ హాయిగఁ గైవసపెట్టుకొమ్ము, నీ
గాసి సహింపఁ జాల కిటు ♦ కాంతుఁడు స్వర్గము జేరె రాముఁ డా
యాసము నొందెడిఁ వనుల ♦ హా నెఱవేఱెఁగ నీదుకోరికల్. ౧౬౨౭

కం.చోరభయసహిత మైనమ,హారణ్యమునందు నొంటి ♦ యరిగెడిసతినా
నేరీతి నుండఁగల నీ,యూరం బతినుతుల విడిచి ♦ యూపిరితోడన్? ౧౬౨౮

కం.తనపాలిదైవతం బగు,తనమగని నిష్కపించి బ్రతుకఁ ♦ దమకము సేయఁ
వనజాక్షి యెవతె ధర్మం,బును విడిచిన క్రైక దక్క ♦ భూనలయమునన్. ౧౬౨౯

కం.పిసినారి దోష మెఱుఁగునె, పిసఁ గింపాకంబుఁ దినెడి♦వీఁడిరీతిఁ
బస గలరఘువంశంబును, మసిఁ గలిపె గయాళి క్రైక ♦ మంధరకొఱకై. ౧౬౩౦

కం.చెవఁటినుడి నాలు చెప్పిన, జనపతి విని రామచంద్ర ♦ సతితో వనికిఁ
బనిచె నటంచును వినినఁ, జనకుఁడు నాయట్టు లెంత♦సంకటపడునో. ౧౬౩౧

కం ఇక్కడ జనపతి యిూల్లుట, దిక్కడ వైభవ్యమునను ♦ దీనత్వమునన్
క్రుక్కుచునేనుండుట తా, నక్కడ నాతనయుఁ డెఱుఁగఁ ♦ డకట! వనిలోనన్.

ఉ. ఏ మనుకొందు నట్టడవి ♦ నెన్నఁడు దుఃఖ మెఱుంగనట్టి యా
కోమలి మైథిలాత్మభవ ♦ క్రూరమృగేంద్రతరక్షుభుక్ష్ణా
ఖామృగసూకరాహిపృథు♦గండకభీషణరావభీత యై
రాముని నాశ్రయించుచు భ♦రం బగుకష్టము లెల్ల నోర్చెడిన్. ౧౬౯౩

చం.కనుఁగొన నల్పపుత్రకుఁడు ♦ కానఁడు పెక్కురనైన, వృద్ధుఁడున్
జనకుఁడు దుస్సహార్తిఁ బడి ♦ సంపరితప్తుఁడు నై నశించు,నే
నును సతి నౌట నున్నతము ♦ నూల్కొని యీవిభుతోడ నిప్పుడే
చనియెదఁ గాలుస్రోలికిఁ గృ♦శానుశిఖాపరిదగ్ధగాత్ర నై. ౧౬౯౪

చం.అని పలవించు చుండ వ్యవ♦హారవిదుల్ చనుదెంచి తత్సతిన్
సనయత నూఱడించి యల♦క్ష్మోపతిగాత్రము నూనెకాఁగులో
నునిచి యనంతరక్రియల ♦ నొప్పుగఁ దీర్చిరి రాజకార్యముల్;
తనయుఁ డొకండు లేమి నట ♦ ధర్మవిదుల్ నృపుఁ గావఁ బంచుచున్. ౧౬౯౫

శా.తైలద్రోణిని నుంప భూరమణు శు♦ద్ధాంతాంగనల్ చూచి భూ
పాలా! పోయితె యంచు నార్తరవలై ♦ బాహుప్లవయం బెత్తుచున్
వాలాయంబుగ నెత్తి మోఁదికొనుచున్ ♦ బాష్పాంబులీనాస్య లై
వ్రాలం జొచ్చిరి హా పతీ చనితివే ♦ ప్రాణేశ యం చుర్వికై. ౧౬౯౬

సీ.సత్యసంధుఁడు రామ♦చంద్రుఁడు ప్రియవాది, వాసె నీవును మమ్ము♦ బాయఁదగునె?
చెనఁటికైకయి వేఱు ♦ చేసెను శ్రీరాముఁ, బితృహంత్రి కడ నెట్లు ♦ వచ్చు నిలువ
విధవల మగుచును ♦ విభుఁ డగు నీకు మా, కెల్ల ది క్కన్న నీ♦ తేఱుఁ డొకఁడె
యట్టిధన్యుండు రా♦జ్యశ్రీలఁ బెడఁబాసెఁ, జనితివి నీవును ♦ స్వర్గపురికి

ఆ. మగని నిన్నుఁ జంపె ♦ సుగుణి రామునిఁ బాపె, వీరు లక్ష్మణునిని ♦ విడిచి పెట్టె
ముద్దుఁగోడ లైన♦ముగ్ధ సీతఁదొలంచెఁ, ద్రుంప దింక నెవరి ♦ దుష్టకైక? ౧౬౯౮

కం.కైక యనుమాటలం బడి, యేకరణిని నిలువఁ గలమె ♦ యిచ్చట నని దుఃఖాకులచిత్తంబుల న,స్తోకంబుగఁ బొరలి పొరలి ♦ దూపిల్లంగన్. ౧౬౯౯

కం పతి లేనిసతిని దారా,పతి లేనిత్రియామఁ బోలి ♦ పట్టనము ధరా
పతిలేమిని దేజోవ,ర్జితమై శోభిల్ల కుండెఁ ♦ జింతాయుత మై. ౧౬౯౯

మాలిని. కలయుఁగ జను లెందుం ♦ గార్పుఁగన్ బాప్పవారిన్
గులతరుణులు హాహా♦ఘోషముల్ నించు చుండన్

లలి నలుకులు మ్రుగ్గు ♦ ల్గానరా కెట్టియింటఁ
బొలుపు దొఱఁగి యుండెం ♦ బ్రోలు గుర్తింపకుండన్ ౧౭౦౦

కలితాంతము. భూమీశ్వరుఁడేఁచుఁ♦బొంది విడఁ,భామాజన మార్తిని♦వ్రాలనిలఁ
శ్రీమద్రవి యస్తముఁ♦జేరఁ జనెఁ,భూమిం బెనుఁజీకటి♦పొల్పసఁగెన్.

కం.నుహృదాప్తులు చేరియు న,న్నుహిపతినుతు లేమిఁ జూచి ♦ మానిరి తనువుఁ
దహనము సేయక యాతని,గృహమందున యుంచి రతనిఁ ♦ గృతమతు లగుచున్.

మానిని. తామరసాప్తుఁడు లేనినభం బనఁ ♦ దారలు లేనిత్రియామ యనం
గా మహితాత్ముఁడు భూపతి లేమిని ♦ గద్గదకంఠసమాకులితా
యామసుహాపధచత్వరసంఘము ♦ నై పురి యొప్ప నసుల్ సతుల్ఁ
స్తోమము లై చెఱఁదిట్టుచు నుండిరి ♦ ద్రోహ మొనర్చినకైకయినిఁ. ౧౭౦౩

సీ. తరువాత వఱువాతఁ ♦ దరణి దూర్పునఁ దోఁప, రాజకర్తలు ద్విజ♦రాజనరులు
గౌతమమార్కండ్య♦కాత్యాయనులును మా,ర్కండేయజాబాలి♦కాశ్యపులును
వామదేవుండును ♦ వల నొప్ప సభ దీరి, మంత్రియుక్తంబుగ ♦ మానవేంద్రు
వరపురోధ వసిష్ఠు ♦ వంకఁ గనుంగొని, శ్లాఘాపతి స్వర్గంబుఁ ♦ జనుట కతన

తే. రేయినూత్నోష్ణవిధముగఁ♦బోయెనునకు,రాజుపరిలోకగతుఁడయ్యె♦రాముఁ డనుజు
తోడఁగానకుఁ జనియె♦ శత్రుఘ్ను యుక్తి, రాజగృహమున భరితుఁడై♦గ్రాలువాఁడు

కం ఘను లగురాసుతులం డ,స్వని నైనను రాజుఁ జేయ♦నలయుం బురి కో
యనఘ! యరాజక మొనవిన, జనములు రాష్ట్రములు మిగుల ♦ సంకటపడవే.

అరాజకత్వదోషవర్ణనము.

కం ధారిణి యరాజకము గా, వారిధిచయంబు దివ్య♦వాహ్యారాధిక్
వారక చపలాగర్జో,దారంబుగ సృష్టి నిడదు ♦ తగునెమ్మెయములున్ ౧౭౦౬

కం.ధారిణి యరాజకము గా, గారున బీజములు నాటి ♦ కాఁపుజనంబుల్
సైరు లొనర్పరు ఫలసం,వారగ్రహణంబు నస్మ ♦ వల నెది లేమిన్. ౧౭౦౭

కం.ధారిణి యరాజకముగా, బూరుషనశేవస్థ లగుచుఁ ♦ గ్రూరులరు పుత్రుల్
దార; లరాజకమునలే, వారిఁ నిశ్శులు లేర ♦ యాండ్రు మగలకున్ ౧౭౦౮

కం.అత్యాహిత మిటు మూడిన, సత్యం బెట నుండు నెందు ♦ శౌచం బుండున్
క్షిత్యధిపతి యొకఁ డుండుట, యత్యావశ్యకముగా మ♦హార్షిప్రవరా. ౧౭౦౯

కం ధారిణి యరాజకముగా, జూగుతరోద్యానములు స్ర♦శస్తపుఁబణ్యా
గారంబులు గలుగవు సభ, చేసు మానవులు నుపులు ♦ స్తిమితత లేమిన్ ౧౭౧౦

కం.ధారిణి యరాజకముగా, ధారిణిసురు లధ్వరములఁ ♦ దలఁపరు సలుపఁ
గూరినవిఘ్నభయమున ను,దారులు ధను లయ్య నిడరు ♦ దక్షిణ లెందున్.

కం.ధారిణి యరాజకముగా, రారాజన్నర్తకనట ♦ రాష్ట్రసమృద్ధి
స్ఫారోత్సవయాత్రాసం,చారంబులు గనఁగ రావు ♦ సమ్మద మారన్. ౧౭౧౨
కం.ధారిణి యరాజకముగా, బేరులు లాభంబు గనరు ♦ బేహారములం
దీపువఁ దగవులు తగునధి,కారులు లేకుంటఁ గొనుటఁ ♦ గడు లంచములన్.
కం.ధారిణి యరాజకముగాఁ, బొరులు స్వేచ్ఛానుసృత్తి ♦ బహుపరమ్యకథా
ఘోరణి వెలయరు పలుసిం,గారంబులు చేసికొనరు ♦ కంజాతాక్షుల్. ౧౭౧౪
కం ధారిణి యరాజకముగాఁ, గూరిమిఁ గైసేత లొప్పఁ ♦ గొమిరెలుఁ గొమరుల్
సారారామంబులను బ,చారములఁ సౌఖ్యపడరు ♦ సాయాహ్నములన్.[1]౧౭౧౫
కం.ధారిణి యరాజకము గా, స్వారిం జనఁ బోరు సతులు ♦ వల్లభయుత లై
తేసులపై వరసునునో, వారావచయంబుగొఱకు ♦ వనభూములకున్.[2] ౧౭౧౬
కం ధారిణీ యరాజకముగా, భూరిధనుల్ గోపజనులు ♦ ప్రొద్దు మఱిఁగినఁ
ద్వారములు తెఱచి నిర్భం, గూరరు చోరులభయాన ♦ గుండియ లద్రుష్టన్.[3]
కం.ధారిణి యరాజకము గా, వారణరత్నములు మట్టి ♦ వర్షాంచితముల్
తీవుగ ఘంటానాదము, లారఁగ ఘంటాపథముల ♦ సలవడదు చనన్. ౧౭౧౮
కం.ధారిణి యరాజకముగా, నారాచాభ్యాసమున వి♦సంబడు పటుమూ
ర్వీరానము విన రా దెట, వీరులకుం జిత్తి మొక్క♦విధమున లేమిన్. ౧౭౧౯
కం ధారిణి యరాజకముగా, దూరవిషయగాము లగుచుఁ ♦ దోరపునస్సుల్
బేరంబునఁ గొని యరిగెడు, నూరుభవుల్ సుఖతఁ జేర ♦ సూళ్లిను బల్లెల్.
కం.ధారిణి యరాజకముగా, ధీరత యతి యొంటిగాఁగఁ ♦ దిరుగెడు పండ్ల
దారి రవి గ్రుంకుచోటన, కోరిం డట నన్న దాత ♦ గొఱలమి నొకఁడున్.
కం.ధారిణి యరాజకము గా, మూరదు యోగంబు క్షేమ♦మును; సైన్యంబుల్
ఘోరారాతులచేతను, ధీరుఁడు ఏతి లేమి మొరలఁ ♦ దెగటాటి చనున్. ౧౭౨౨
కం.ధారిణి యరాజకము గా, నారతరాసందమునను ♦ జనములు పురిలో
వారణ ఘోటకరథయా,నాసూళ్లులు నగుచు నిచ్చ ♦ నరుగరు హానీ? ౧౭౨౩
కం.ధారిణి యరాజకము గాఁ, బొరంగత మగుచు శాస్త్ర ♦ పటలిక్ జన మి
చ్ఛారతి వనముల నుపవన,తీరంబుల వాదములను ♦ దేఱదు మహిమన్. ౧౭౨౪
కం.ధారిణి యరాజకము గా, నారయఁగా దేవతార్చ♦నార్థము సుమనో
హారోపహారములఁ దమిఁ, బొరులును సదక్షిణముగఁ ♦ బరఁగింప రెటన్.
కం ధారిణి యరాజికము గా, సారాగరుచందనాది♦చర్చ్చలను వసం
తారంభసృక్కములవలె, భూరమణకుమారు లెందుఁ ♦ బొలయరు సుఖు ల్లై.

---

1. 2స్త్రీపురుషు సుఖసంచారము లిప్పటికిన్న మిన్నగాఁ బూర్వ ముండెనని యెగ్గడుచున్నది. 3పూర్వమున జనులు చోరభయములేక తలుపులు తెఱచియుంచి నిద్రించుచుండిరి. చోరులవలనఁ గలుగు నష్టి గ్రామాధికారులు కట్టుగట్లు రాజ్ఞ. ఇప్పటికు రక్షకభటులే . . . . .

కం. నీళ్లులు లేనిప్రవంతులు, వల్లితతృణాళి లేని ♦ సారవనంబుల్
వల్లవులు లేనియూళ్లులు, వల్లభపాలనము లేని ♦ వసుధయు సమముల్. ౧౭౨
కం. కనకం బేరికిఁ గేతనమును, ననలునకుం బొగయుఁ జిహ్న ♦ మగు నారీతిఁ
మనకును ధ్వజ మగుభూపతి, మనలోకము విడిచి చనె న♦మర్త్యులపురికిన్.
కం. ధారిణి యరాజకము గా, నేరికి నెది సొంత మనుచు ♦ నెన్నఁగ రా దెం
దూరక జనులొక రొకరిఁ, వారక మ్రింగుదురు మత్స్య♦వర్గముభంగిన్.
తే. ఛిన్నమర్యాద లగుచు నా♦స్థిక్య మూని, నృపతిచే మున్ను శిక్షితులు♦నీచజనులు
రాజు లేమిని జంకక ♦ తేజ మెఱసి, స్వప్రభావంబు వాఁగెడు♦వారు గారె. ౧౭౩౦
కం. పన్నఁగ నిత్యము మేనికిఁ, గన్నులవలెఁ జూచి రాజు ♦ త్కృజనములకుఁ
సన్నుతధర్మము సత్యము,ల న్నిలుపుం జెడక బలక♦ళాయుతుఁ డగుచున్.
కం. రాజే సత్యము ధర్మము, రాజే సత్కులజులకును ♦ బ్రధితకులంబుఁ
రాజే తల్లియుఁ దండ్రియు, రాజే హితపథ్యకరుఁడు ♦ ప్రజలకు నెల్లన్. ౧౭౩
కం. దండధరవిత్తనాథా,ఖండలవరుణులను మీఱు ♦ గడిమిని భూపా
ఖండలుఁడు మహితసృ ష్టి ను,నుండితుఁడయి జగము లెల్ల ♦ మన్నింపంగన్.
కం. సాధువులు నసాధువులఁ, ద్కృోధవుఁ డిల విభజనంబు ♦ సలుపనిచో న
య్యా! ధారిణివలయమ్ము స,మేధితతనుమున మునింగి ♦ చిడుకఁ దె చెపుమా.
కం. జీవితుఁ డై యుండఁగనే, భూవిభుఁడు త్వదీయవాక్య♦మును మీఱుము పా
వావారము వేలనువలె, నీవేలను జెప్ప నేల ♦ హితసంకల్పా. ౧౭౩౫
కం. నృపతి యొకఁ డుండఁ డేనియు, విపినమగుఁ రాష్ట్ర మిదియు ♦ విదితము నీకుఁ
నృపుఁగా దశరథునుతు నీ, విపు డొనరించుటయె తగు ము♦నీంద్రప్రవరా! ౧౭౩౬

మంత్రిపురోహితులు భరతునకు దూతల నంపుట.

చం. అనుడు వసిష్ఠుఁ డా యనఘు ♦ లాడినవాక్యము లెల్ల నాదటఁ
విని భరతుండుఁ దమ్ముఁడును ♦ నెమ్మని రాజగృహంబునందు సౌ
ఖ్యనితతి నున్నవారు జన♦నాశ్వములం గొని దూత లిప్పుడే
చని వడిఁ దోడి తేవలయు ♦ నాగెడు నెయ్యది వారులేసిచోన్. ౧౭౩౭
సీ. అగుఁగాక నన్న సి♦ద్ధార్థ విజయుఁ జయం,తాశోకనందనా♦ఖ్యాతదూత
లను గాంచి మునిపల్కె ♦ వినుఁడు కర్తవ్యంబు, జవనాశ్వముల నెక్కి♦చనుఁడు వేగ
రాజగృహాఖ్యపు♦రంబును జేరంగ, నందుఁ గించిచ్ఛోక ♦ మొంద కీరు
భరతునిఁ గనుఁగొని ♦ గరిమ నాయాజ్ఞగాఁ, బలుకుఁడీ శోకంబు ♦ నళుకు లేక
తే. హేమ మడిగిరి మంత్రివ♦సిష్ఠ లేదొ, ముఖ్య మైనట్టిపని యుంట♦మూర్ఖమైనఁ
దడవు సేయక రమ్మని♦నుడివినా ర,టంచుఁ జెప్పుఁడు మఱి యేమి♦యనఁగ నలదు.

ఉ. చెప్పకుఁ డీవ లాతనికి ♦ సీతవిభుండు ప్రవాసి యౌట, మీ
యప్ప దివంబుఁ జేరె నని ♦ యైనను, తేనికిఁ గైకపట్టి కిం
పా ప్పగువస్త్రభూషణము ♦ లుత్తను మైనవి కొంచు నేగుఁడీ
తెప్పున, నన్న వారికి వి♦ధించి యొసంగినదారిబ♦ట్టెముల్ ౧౨౩౯

సీ. కైకొని వారు స్వా♦గారంబులకు నేగి, సమ్మతాశ్వములను ♦ సరగ నెక్కి
పయన మై వలసిన♦వస్తువు ల్గొని వసి,ష్ఠున కెఱిఁగించి చ♦య్యనను జనుచుఁ
నపరతాలాఖ్య మా♦నద్రికిఁ బడమర,యును బ్రలంబాద్రికి ♦ నుత్తరంబు
నగుచు నీ రెంటిమ♦ధ్యమునఁ బాఱెడిమాలి,నీనదిబడి నేగి ♦ నెఱిగ హస్తి

తే. నాపురముపొంత జాహ్నవీ♦నదిని దాఁటి
యవలఁ బశ్చిమముఖముగ ♦ నరిగి జంగ
లంబుత్రోవను బాంచాల♦కంబుఁ జొచ్చి
కొలఁకులను నదులను గనుం♦గొనుచు వారు ౧౨౪౦

సీ. చని చని కార్యవ♦శంబున ద్రుతగతిఁ, దతజనాకుల శర♦దండ యనెడి
తటినిఁ దరించుచుఁ ♦ దత్పశ్చిమతటస్థ,సతోపయాచన♦మ్మొజ మెఱిఁగి
చని కుళింగపురంబుఁ ♦ గని యభికాళి మఁ,గ్రామంబు దాఁటి త♦త్ప్రాంతలసిత
బోధిభవన మను♦భూధరంబును జేరి, యాజిపూర్వమహీధ♦వానుభూతి

తే. మిత్తుమతిఁ గాంచి యందు దో♦సెడుజలంబుఁ
గ్రోలి తప మున్నపుణ్యవి♦ప్రాళిఁ గాంచి
యంత బాహ్లికదేశమ♦ధ్యంబుఁదూఱి
పోయి యనల సుదామాఖ్య♦భూమిధరము ౧౨౪౨

సీ. విష్ణుపదంబును ♦ వీక్షించుచు విపాశ, శాల్మలీతరువును ♦ జారువాపి
కానదీపల్వల♦కన్యతటాకాళిఁ, దిలకించుచును మృగ♦ద్విపమృగేంద్ర
శార్దూలభీకర♦సత్త్వాళి దృష్టించి, చని చని యానల ♦ శ్రాంతతురగు
లైనదూతలు దూర♦యానంబు నడచి శీ,ఘ్రంబునఁ గని గిరి♦వ్రజపురంబు

తే. భగ్గకును బ్రియ మొదవింప ♦ భర్తృవంశ,సుప్రతిష్ఠకుఁ గుల మోమ ♦ సుమతు లైన
దూత లల్లంతలోయి సం♦ప్రీతిఁబురిని, జొచ్చి నిశి యెల్ల నొకచోటఁ ♦ బుచ్చిరంద.

భరతుఁడు దుస్స్వప్నముఁ గని పరితపించుట.

కం. ఏరాత్రియందు దూతలు, చేరిరి తత్పురము నానిశీథినియందే
క్రూరస్వప్నము కైకకు,మారుండును గాంచి మిగుల ♦ మల్లడిగొనియెన్. ౧౨౪౩

కం. వేకువన లేచి తత్సృతి, వ్యాకులుఁ డైయున్న నిష్ట♦శాదులు మిత్రుల్
శోక మణంపఁగ సభలో, నోకల నెన్నేని యుబును♦పోకకుఁ బోనన్ ౧౨౪౪

కం.కొందఱు కథలు వచించుచుఁ, గొందఱు హాస్యంబు లాడి ♦ కొందఱు నాట్యా
దిం దిలకింపఁగఁ జేసియుఁ, గొందఱు వాద్యముల నెఱపి ♦ కొఱ గా కున్నన్

చం.ప్రియసఖుఁ డొద్దకుం జని సుహృజ్జను లందఱుఁ జుట్టి కొల్వ నే
ల యెడ మువంబుఁ గాన? వని ♦ లాలన వేఁడిన నాతఁ డిట్లనున్
నయమున మిత్రుఁడా! వినుము ♦ నాయతిదీనత కారణంబు ని
శ్చయ మిది భీషణంపుఁగల ♦ సంకట మెట్టిడి నేమి సేయుదున్. ౧౭౪

సీ. కలలోన మాతండ్రి ♦ మలినుఁ డై ముక్తకేశుం డయి శైలమ్ము♦నుండి పేఁడ
మడువులోఁ గూలిన♦చూడ్కిని దా నందుఁ, గప్పగంతులతోడఁ ♦ గడఁగి నవ్వ
కొనుచు దోసిటిలోనఁ ♦ గొని తైల మానిన,కరణిఁ దిలోదన♦గ్రాసయుక్తిఁ
దలక్రిందుగా నుండి♦తైలంబు మెయి నిండఁ, బూసితా నాతైల♦మున నను మునుఁగఁ

తే.గంటి శుష్కించి పోయె సా♦గరము లెల్లఁ
గువలయాప్తుండు ధరణిపైఁ ♦ గూలఁబడియెఁ
జిమ్మచీఁకటి ముంచె జ♦గమ్ము నెల్లఁ
బట్టపేనుఁగుదంతంబు ♦ భగ్నపడియె. ౧౭౭

ఆ. అగ్నిచల్లపడియె ♦ ననని బ్రద్దలు వాఱె, నెండిపోయెఁ జెట్టు ♦ లెల్లయెడలఁ
బొగయు చుండె శైల♦ములు; నల్లయినుపపీ,రంబుమీఁద నల్ల♦డంబు గలుగు

తే. అంబరము దాల్చి కూర్చున్న♦యాజి దన్నుఁ, గృష్ణపింగళ లంగనల్ ♦ గేలి నవ్వ
చుండ నెఱ్ఱనిపూవుల♦దండ లమర, సఖుఁ డరిధమున దఱి ణా♦శకును జనియె.౧౭౯

తే. రక్షవాసిని యొక్కఁ డ♦రాజుఁ జూచి, నవ్వుచుండెను; వికృతాన♦నంబు గలుగు
రాక్షసియొకఁ డు నాతండ్రి♦బ్రసభమునను, లాగుచుండఁగఁ గంటి నీ♦లాగు కలను

కం.ఈరాత్రి యిట్టిభయదా,కారంపుఁగలఁ గంటి దీనఁ ♦ గాకుత్థ్సునకో
శ్రీరామునకో నాకో, యీసియ లక్ష్మణునకో ల♦యంబు ఘటిల్లున్. ౧౮౧

కం ఖరియున్నవాహనంబులు, నరుఁ డెన్నఁ డేగుఁ గలను ♦ నాతిచిరముగాఁ
బరఁగును నాతని చితిపై, నను వగుధూమములు దీన ♦ నుల్లం బగలెన్. ౧౮౨

చం.తడఁబడె మాట, కుత్తుకయుఁ ♦ బర్దయు నెండెఁడిఁ, జిత్త మన్నఁగో
సుడివడఁ జొచ్చె, నెట్టిగడు♦నుందనపున్నుడి వింట గల్గునో,
యుడుకుట మానసంబు మొగ ♦ మొప్పదు మీయెడఁ బ్రీతిఁ బల్క, నీ
యెడ భయకారణం బెఱుఁగ ♦ నెత్తినభీతిని దల్లడిల్లెదన్. ౧౮౩

కం.ఏలొకో నాస్వరయోగము, దూలె న్నాకాంతి మాసె ♦ దూపిలె నెదయుఁ
వాలాయము కారణ మే,మో లనమును దోప దయ్యె ♦ నుల్లంబునకున్.౧౮౪

కం మును పెన్నఁ డెఱుంగని
యీ, పెనుఁజెడుకల వివిధగతులఁ ♦ బీడించుటచేఁ
ననుఁగుంజెలికాఁడా! నా,జనకున కేమో యటంచు ♦ సంతాపింతున్. ౧౭౫౫

కం.అని తనస్వప్న చరిత్రము, వినిపించుచు మిత్రులకును ♦ వేదుఱు గొనుచుఁ
జనకునిఁ దలఁచుచుఁ జింతా,వననిధి మునుఁగుచు నతండు ♦ వర్తిలు చుండన్.

రాజమాతలు భరతునితో సంభాషించుట.

సీ. తత్సమయమున దూ♦తలు వచ్చి నృపుచేత, నృపపుత్రుచేత న♦ర్చితులు నగుచు
ఋషితపతిపాదముల్ ♦ చే నంటి భరతునిఁ, గని యిట్టు లనిరి యో♦ర్వకళత్ర
మీసేమ మడిగిరి ♦ మీపురోహితమంత్రు, లెల్లరుఁ బయనింపు ♦ మింక వేగ
యాత్యయికంబు కా♦ర్యంబు నీయొనరింపఁ,దగిన దున్నది యట ♦ నగలు వస్త్ర
తే.ముల నొసంగిరి నీకయి ♦ తోలుత నిమ్ము, వీన వింశతికోటులు ♦ పృథ్వీపతికి
మేనమామకుఁ బదికోట్లు ♦ నా నతండు, వానిఁ గైకొని యి ట్లని ♦ వారి నడిగె.

సీ. మాతండ్రి దశరథ♦మహిపతి కుశలియే, సౌఖ్యమా శ్రీరామ♦చంద్రునకును
నారోగ్యవంతుఁ డే ♦ యనఘుఁడు సౌమిత్రి, సేమమే మౌనిన♦సిష్ఠునకును
భద్రమే శ్రీరామ♦భద్రునిమాతకు, నార్య ధర్మజ్ఞ♦ కైకనిరత
కౌమోదమే కదా ♦ యతి ధర్మ మతియైన, లక్ష్మణజననికి ♦ లలితశీల
తే. కాస్మకామ సదాచండి ♦ యతులకోప, శీలయును బ్రాజ్ఞమానిని ♦ చెనఁటి నాదు
తల్లి యాయోగ్య యుక్త క♦దా మ తోమి, పలికె మీతోడ మీరిట♦నచ్చునపుడు.

చం.అనుడును దూత లెంతో విన♦యంబున నాడిరి మీర లిష్ట కో
రినమునవారికిఁ సుఖమె ♦ శ్రీసతి పద్మ వరించుఁ గాత ని
న్ననఘు గుణాఢ్య! యేల యిఁక ♦ నాలము, వే పయనింపు మన్న నే
జనపలికిఁ వచించి యిదె ♦ చయ్యన వచ్చెద నంచుఁ బల్కుచున్ ౧౭౫౯

చం.భరతుఁడు తాతఁ గన్గొని పృ♦పా! జపకుం గసఁ బోయి వచ్చెదఁ
దారపడు చున్నవార లిదె ♦ దూతలు మీ రెవు డిచ్చయించినఁ
సరగున నప్పె నత్తు నన ♦ సమ్మతిఁ జెంది యతండు నాయనా!
గురులఁ బురోధ మంత్రులను ♦ గూరిమి సేయుమాట లాడుమీ. ౧౭౬౦

కం రామునకును లక్ష్మణునకు, ధీమహితద్విజుల కెల్లఁ ♦ దెలుపుము కుశలం
బీమహితకంబఖిన్నమ,స్తోమము వారలకు నెల్ల ♦ సొంపుగ నిమ్మా. ౧౭౬౧

తే. అనుచుఁ గాంచననిష్క♦మాస్రయుగము, బదియునాఁ గ్నార్ల వాజుల♦భరతునకును
గంబళాజినవిత్తంబు ♦ లింబు మీఱి, నొసఁగె సత్కృతి మున్నుగ ♦ నుల్ల మలర.

ఉ. పాసటగాఁగ నశ్వపతి ♦ పంపె నమాత్యుల సద్గుణాఢ్యవి
శ్వాసులఁ ద్రోవఁ దోడుగ వె♦సం దనయల్లునకుఁ యుధాజితుం

డాన నిరావదుద్భవము ♦ లైంద్రశిరంబుల దంతుల్ జవో
ద్ధాసిఖరంబులన్ భయద♦దంష్ట్రము లొప్పెనుఁ బ్రోదికుక్కలన్. 1284-3

భరతుఁ డయోధ్యకుఁ బ్రయాణం బగుట.

ఉ. ఇచ్చినవానిఁ గైకొనియు ♦ నేమిముదం బెద లేక స్వప్నయా
వచ్చరితంబు దూత లిడు♦వావిరితీవరపాటు నెంతయే
నిచ్చ మెలంగఁగా భరతుఁ ♦ డేగఁ గడంగినయంతఁ దాతయున్
సచ్చరితుండు మామయును ♦ సమ్మతి వీడ్కొలుపన్, రథంబులన్ 1284-4

ఉ. తమ్ముఁడుఁ దాను నెక్కి సుర♦ధామము వెల్వడుసిద్ధుపోల్కి వే
గమ్మున నూరు వీడి బల♦కాండము గొల్వఁగ మండలోరుచ
క్రమ్ముల నొప్పు తేర్లు తుర♦గమ్ములు గోవులు నుష్ట్రసంఘముల్
సమ్మతిఁ గొంచు భృత్యజన♦సంతతి వెంబడి రా మహోర్వరన్. 1284-5

సీ. రాజగృహమునుండి ♦ ప్రాఙ్ముఖుం డై కొంత, చని సుదామాఖ్యంబు♦ధునిని దజీసి
యతివిశాలం బగు♦ప్లోదిని దరియించి, పశ్చిమముఖ మయి ♦ పాఱునని శ
తద్రు వేలాధాన♦తటమున లంఘించి, యపరపర్వతముల ♦ నాశ్రయించి
ఘనశిలావహానది ♦ ననఘుఁడు దాఁటుచు, నాగ్నేయమున వ్యాస♦యానురంజ

తే. కంబు నగుపురమును శల్య♦కర్తనంబుఁ
జూచి నైత్యరధంబున♦సొంపు మెచ్చి
గంగయు సరస్వతియునాఁగ ♦ రంగుమీఱు
జోడునదులను గాంచి యూ♦సూర్యకులుఁడు 1284-6

సీ. వీరమత్స్యోత్తర♦భారుండవనిఁ జొచ్చి, కొండలనడుమను♦గొమరు మీఱు
నలకుళింగంబు నా♦నల యమునాతీర,మున బలంబులుఁ దాను ♦ ముదము మీఱ
విడిసి సేవలు దీర్చి ♦ కడిగి గుట్టింబులఁ, దాము మజ్జన మాడి ♦ దప్పి తీఱ
జలములు గ్రోలి యూ♦నల నీరములు లేమి, జలము లానదియంద ♦ సంగ్రహించి

తే. ఘోరవనములలోఁ జొచ్చి ♦ కుంజరంబు,మీఁద రాకొమరుండు దా♦మింటఁ జనెడి
గాలిపోలిక వానిని ♦ లీల దాఁటి, చేరె భాగీరథీనదీ♦తీరభూమి. 1284-8

తే. అంశుధానాఖ్యదేశంబు♦నందుఁ శ్రాగ్వ,టాఖ్యపురిని భాగీరథి ♦ నధిగమించి
యవలఁ గుటికోష్టికానది ♦ యవల ధర్మ, వర్ధనాఖ్యపురంబును ♦ వరుసఁ గాంచి.

సీ. తోరణపశ్చిమ♦ధారిణి నుండి జం,బూప్రస్థనామక♦పురముఁ జేరి
రమ్యవరూథ మ♦గ్రమంబు దరి వసీ,స్థలి నిల్చి తూర్పుగఁ ♦ జనుచు నుజ్జి
హానంబునం బ్రియ♦కారామమును డాసి, యచ్చట జవనంబు ♦ లశ్వములను
రథమునకును గట్టి ♦ రాజకుమారుండు, వానిని మెల్ల రాఁ ♦ బలికి తూర్ణ

ఆ. ముగను ద్రోవ నడచి ♦ మొగి సర్వతీర్థంబు,నందు నొక్క రేయి ♦ యనఘుఁ డుండి
యొప్పుగాఁగఁగదలి ♦ యుత్తానికాదివా,హినులఁ గుటికహస్తి♦పృష్ఠమున ౧౭౬

సీ. దాఁటి లౌహిత్యప♦త్తననమీపమునఁ గ,పీవతీఁ దరియించి ♦ వీరవర్యుఁ
డేకసాలంబున ♦ నెసఁగుస్థాణుమతిని, వినతంబుననుఁ గోమ♦తిని గమించి
యధ్వపరిశ్రాంతి ♦ యణఁగఁ గళింగపు,రంబున సాలవ♦నంబునందు
నొక్కింత నిలిచి రే ♦ తక్కఁక యది దాఁటి, యరుణోదయంబున ♦ భరతుఁ డాత్త

తే. పురము మనునిర్మితం బయి ♦ సిరుల మీఱు,నయ్యయోధ్యను గనుఁగొ నె♦నవనినాథ
తనయుఁ డిట్టులునస్తరా♦త్రములు నడచి,తనదుపురమును జూచి సూ♦తునకునని యెం.

భరతుఁ డయోధ్యాదుస్థితికి వగచుట.

ఉ. సారథి! కంటివే నృపతి♦సత్తమపాలిత మూచు యబ్ధిసం
వారములఁ శమాదిగుణ♦భానురపాళుల వేదపారగో
దారచయంబులఁ వెలసి ♦ తద్దయుఁ దెల్లనినుద్ద బోలుచుఁ
దూరపుదృష్టి కీపురము ♦ దోఁచి ముదంబు ఘటింప దేల్లోకో. ౧౭౭

కం.మున్నెప్పుడుఁ గలకల మని, యున్నలపురుషులరవంబు ♦ లతిదూరమునఁ
జెన్నుగ వినఁబడు నిపు డా,సన్నంబున కరిగి వినము ♦ సారథి యేలా? ౧౭౮

కం.కేళీలీలాలోలజ,నాళులు సాయంతనముల ♦ నారామములఁ
హాళిమెయి నుండి వేకున, నేలా చన రింక్షకడకు ♦ నియ్యెడ సూతా ౧౭౯

శా.నాకుం జూడఁగ సారథీ! పుర మరణ్యప్రాయ మై తోఁచెడిఁ,
శాకల్ పోకలు నేయ రెవ్వరుఁ బురిఁ ♦ యానంబులం దేని, నా
నాకుంభీంద్రతురంగమంబులపయి ♦ న్వాస్వంబున న్లోకు ల
స్తోకక్రీడలు సల్ప రెవ్వ, రెదయుఁ ♦ దోలాయితం బయ్యెడిన్. ౧౭౭

ఉ. మస్తశుకీపికంబులను ♦ మంజులరంజకకంఠళంబులఁ
హస్తిన కేళి కారతి స♦మాగతనుందరబృందసంగతిఁ
జిత్త మిగుర్పఁ జేయుసర♦సీసుమనుందిరకందరంబులఁ
సత్త నెసంగుతోఁట లివి ♦ సారథి! యేగతి పట్టుఁ జూచి తే. ౧౭౭

కం.రా లెడునాకులతోడను, ప్రీ లెసుశాఖాచయముల ♦ వృక్షంబు లయో
గోలున నేడ్చెడి రీతిని, లీలాచ్యుతిఁ దోఁచె సూత ♦ లీలావనులన్. ౧౭౮

కం.కనరా రొక్కఁడుఁ దోఁపుల, వినరాదు విహంగరుతము ♦ వీనుల కింపై
చనుదేర దగురుచందన,ఘనధూపమిళత్సమీరుఁ♦కమ్మనిశావుల్. ౧౭౯

కం.భేరీమృదంగవీణా,చానునినాదములు తొల్లి♦చందంబున నే
లా రావు వినఁగ శకునము, లారయ మే ల్గావు హృదయ ♦ మాకులతఁ గనెన్.

చం.ధ్రువ మిది యెట్టులుఁ శుభము ♦ దుర్లభ మౌను మదీయబంధులం
దవశతఁ జెందెడిఁ హృదయ ♦ మారటపాటున నంచుఁ దత్పురిఁ
జవమున వైజయంత మను♦సత్పథఁ గాంచినదా్వారసీమఁ జొ
చ్చి విజయ మడ్గుదర్శకులు ♦ చెచ్చెర రా వెనువెంట నేగుచున్ ౧౭౭

చం.పరిపరిరీతులఁ మనము ♦ బ్రద్దలు వాఱఁగ సూతుతో ననుఁ
గురుఁడు వసిష్ఠుఁ డేమిటి కొ♦ఱో పిలిపించె నకారణంబుగఁ
దొర తొర రస్తుటంచు ననుఁ ♦ దోఁచె నెదో యశుభంబు గల్గెనిఁ
విరవిర వోయె మేను గడు♦విహ్వలభావము గాంచెఁ జిత్తమున్. ౧౭౮

చం.నృపతివినాశకాలమున ♦ నేవి ఘటిల్లు నటంచు వింటినో
యిపు డవి యెల్లఁ దోఁచెడిని ♦ నిచ్చట సారథి! పెంట లూడ్చుటో,
విపులసుధూపధూమములు ♦ వెల్వడుటో, పచనంబు సేయుటో,
సపరికరంబుగా బలులు ♦ సల్పుటయో, కన మిాగృహంబులన్. ౧౭౯

కం.గేస్తులభవనము లెల్ల న,వాస్తశ్రీకంబు లయ్యెఁ ♦ బ్రభ చెడిరి జనుల్
సిస్తుగఁ బూలవిపణులను, రస్తులు గన రా వొకండుఁ♦ గ్రయ్యం బగుచున్.౧౭౯-౩

చం.అలుకవు, రంగవల్లుల జ♦నావళు లుంపవు, దేవతాగృహం
బుల రమణీయ మాల్యములఁ ♦ బూస్పవు, మానిసి మోమునుఁ జూడఁగా
నలవడ దందుఁ బాడిడిన♦యట్టులు దోఁచెను, గుర్లు దొల్లిమ
ట్టుల లసియింప వేలొకొ క♦డుం బరితాపము పుట్టె సారథీ. ౧౭౯౩

కం.కోన రన్తుకు వైశ్యులు చిం,తను మునిఁగినవార లయి యఁ♦ఛాపూర్వముగఁ
గన రారు వాడుమోములఁ, బని చెడి యున్నారి లేమి ♦ భంగియె సూతా.

ఉ. కోవెలలందుఁ జైత్యముల ♦ గూరిన పెంపుడుపుల్గులుఁ వ్యర్థా
భావములఁ శిరంబు లర ♦ న్రాల్చి తొరంగఁడిబొమ్మవారితో
వావిరిపల్లటిల్లెడిని ♦ వారిజనేత్రలు పూరుషుల్ దురం
తావిలవృత్తినార్తివడ ♦ నయ్యెఁ కథం బది యేమొ దైవమా, ౧౭౯౫

ఉ. మాటికి సూతుతో నిటులు ♦ మాటలు చెప్పుచుఁ బోయి శూన్యశ్రీం
గాటకవేశ్మరథ్యముల ♦ గాఢరజోరుణయంత్రదేహళీ
వాటకవాటసూటుపుల ♦ వర్తిలుచప్పనికాశ మైనయ
వ్వీటిని జూచి దుఃఖమున ♦ విహ్వలుఁ డై తల వాంచి వేగి నై. ౧౭౯౬

భరతుఁడు కైకేయింటికిఁ బోవుట,

కం.జనకునిమేడకుఁ జని యట, జనకుఁడు గనవామి సతఁడు ♦ చయ్యనఁ జనుడుఁ
జననీగృహంబులోనికిఁ, దనఁ బ్రోసితసుతునిఁ జూచి ♦ తతమోదమునన్. ౧౭౯౭

కం.కనకాసనంబుఁ దటుకున, జనయిత్రియు డిగినఁ జూచి ♦ చరణంబులకున్
వినతుం డయినన్ భరతుం, దనయంకముఁ జేర్చి శిరముఁ ♦ దా మూర్కొనుచున్.
శా.ఎన్నాళ్లాయెనొ యీవు వీడి తనయా ♦ యెంతేఁ బథశ్రాంతిచే
నున్నావోకద? మేనమామ సుఖుఁ డై ♦ యున్నాఁడుగా? యందు నీ
విన్నాళ్లట్టులు ద్రోచి? తక్కడ ముదం ♦ బేపారెనా నీకు? నా
యన్నా కన్నులఁ గట్టు చుండితివిగా ♦ యత్యంతముల్ నా కిటన్. ౧౭౮
కం.అని యడిగిన నిజజననికి, ననియెన్ భరతుండు నేటి ♦ కాఱునొకండున్
జనె నమ్మ రేలు మామస,దనమును నే విడిచి లెస్స ♦ తాతయు మామన్.౧౭౯
కం.వా రిడిరి ధనము లెల్ల న,వారిగ నవియెల్ల మెల్ల♦వచ్చుచు నుండన్
దారిన్ ము న్నే వచ్చితిఁ, దీరక సందేశహారులు ♦ తీవరపెట్టన్. ౧౮౧
చం.అడిగినవాని నీవు చెపు♦మా జననీ! కనకాంచితంబు నీ
పడుగొనుపాన్పు శూన్య మయి ♦ భాసిల కున్నది, రాచవారలున్
మిడికెడ రేల దీనత? న♦నింద్యచరిత్రుఁడు తండ్రి యింద యె
వ్వడు భవదీయగేహమునఁ ♦ బొల్చును నేఁ డిట లేఁ డ దేమొకో? ౧౮౨
కైకేయి భరతునకు దశరథుఁడు మరణించుట దెలుపుట
చం.జనకునిఁ జూడఁ గోరి యిటు ♦ చయ్యన వచ్చితి నిందు మ్రొక్కఁగా,
వినయము మీఱ నాయనకు ♦ వే నచియింపుము, పెద్దభార్యయిం
టను గలఁడే? యటం చడుగ ♦ నందనుతో నచియించె ఘోరవా
ర్తను బ్రియబుద్ధిఁ గైక నిజ♦రాజ్యమహాశ్రేను మోహితాత్మ యై. ౧౮౩
ఆ. యజ్ఞశీలుఁ డనఘుఁ ♦ డవనీధవుండు మ,హాత్ముఁ డధిక తేజుఁ ♦ డార్యసుగతి
యెల్లభూతములకు ♦ నెయ్యుఁ డగతి నీదు,తండ్రి యట్టిగతికిఁ ♦ జనయ యరిగెఁ.
చం.అని వచియింపఁగా భరతుఁ ♦ డార్తిని హా యని నేలఁ ద్రెల్లి చ
చ్చినగతి నుండి లేచి తన♦చేతుల నెత్తి విలాపయుక్తుఁ డై
పనరుచు దిగ్భ్రమం గొనుచు ♦ వ్రాలుచుఁ జూడుము సన్ను నాయనా!
యను నెట కేగితో యను ద♦యామతి న న్గనరాదొకో యనున్. ౧౮౫
ఉ. శారదరాత్రి యందు సమ♦నారసశత్రువుచేసభంబున
ట్లీరమణీయశయ్య మునుఁ♦ పెంతయుఁ గాంతి వహించు, నేఁడయో
యీరమణుండు లేమి జల♦జారివిహీనసభంబుపోలికన్
నీరము లెండి నట్టిపెను♦నీరధిచందముగాఁగఁ ద్రోచెడున్. ౧౮౬
కం.అనుచును వదనముఁ జేలం,బునఁ గప్పి కుఠారకృత్త♦భూజం బన భూ
మిని వ్రాలి యేడ్వఁ గరి నా, నినుఁ డన నెల యసఁగ నొప్పు♦నింద్రసమానున్.

కం.తనయునిఁ దనకరములఁ మెల్లన లేనఁగఁ బట్టి యెత్తి ♦ లాలించి జేడిం
గొని శాఱనీసుదుమచుచుఁ, జనవు మెఱయఁ గైక యనియె ♦ శాంతమనమునన్.
కం. లే లెమ్ము రాజ! యేలా, యీలీల వగచె దిట్లు ♦ లిల వ్రాలి నినుఁ
బోలిననుమతులు వగతురె, కాలంబును మీఱి బ్రతుకఁ♦గా నరువళమే. ౧౭౯౯
చం.చదివితి వెల్లవేదములు ♦ సభ్యనునస్మృతవర్తనంబులఁ
బొదలితి, దానయజ్ఞ విధిఁ ♦ బొల్చు నజస్రము మందరంబునఁ
మెదలురవిప్రభంబలెను ♦ నీమతి, యేమ్చుట లాభ మేమొ నీ
మదిఁ బరికింపుమా యనుడు ♦ త్రొంఁ బడి పొర్లుచు నెట్టకే ననున్. ౧౮౦౦
ఉ. రాముని యీవరాజ్యమున ♦ రాజిలఁ జేయునొ, కాక యజ్ఞమే
శ్రీమహితుండు తండ్రి యొనఁ♦రించునొ, యంచును నాశ వచ్చితిఁ
భూమిధవుం గనుంగొ నెడి♦పుణ్యము లేమిని గోర్కు లెల్లఁ గ
ట్టా మొద లాతిపోయెను, నె♦డందయు ప్రీలెడిఁ దున్క తున్కలై. ౧౮౦౧
ఉ. ఏ మయి యుండెఁ తండ్రి కిట ♦ నే నరుదేరకమున్నె బిడ్డఁగా?
నామయ మెద్ది? ధన్యులు గ♦దా పితృ కార్యము లెల్లఁ దీర్చి రా
రాముఁడు లక్ష్మణుండును, ధ♦రాపతి నేఁ జనుదేర మూర్ధముం
బ్రేమను మూర్కొనండె తన♦మేన నొకింతయుఁ బ్రాణ ముండినన్. ౧౮౦౨
కం.ధూళిని బ్రుంగిననామెయిఁ, జాలఁగ ననురక్తిఁ దుడిచి ♦ స్వకరంబుల నఁ
లాలించునాతఁ డెవఁ డిఁక, నాలీలాస్పర్శ మిడెడి♦హస్తం బేదీ. ౧౮౦3
ఉ. ఎవ్వఁడు నాకు భ్రాత, పిత ♦ యెవ్వఁడు, చుట్టము నెవ్వఁ, డెప్డు నే
నెవ్వనికింకరుండనొ యఁ♦హీనగుణాకరుఁ డైనరాముకై
చివ్వున వార్తఁ బంపు మిఁక ♦ జ్యేష్ఠుఁడె తండ్రి వివేకశాలి, కే
నవ్విభుఁడే మదీయగతి ♦ యీటను వ్రాలెఁ దత్పదద్వయిన్. ౧౮౦౪
కం.ప్రాకటధర్మజ్ఞుఁడు స,త్త్వైకరతుం డమలచరితుఁ ♦ డాజనకుఁడు తా
నాకంబున కేగెడిచో, నా కేమని చెప్పు మనెనొ ♦ న్యాయ్యహితోక్తుల్.౧౮౦౫
కం జనకుఁడు కడపట నాకై,యని నట్టిహితంబు వినఁగ ♦ నాశపడెద నం
చును భరతుఁడు పలికిన నా,తనికి యథాతత్త్వముగను ♦ దరుణి వచించెన్ ౧౮౦౬.
కం.రామా యని సీతా యని, సౌమిత్రీ యనుచు మిగుల ♦ సంతాపముతో
భూమీశుఁ డేడ్చు చేడ్చుచుఁ, దా మేనిం బాసి విబుధ♦ధామముఁ జేరెన్ ౧౮౦౭
చం.అవిరళపాశపీడితమ♦హాకరి నాఁగఁ దపించి చచ్చుచో
భువిజను లెవ్వ రాభువన♦పూజ్యుని రాము నసీతు లక్ష్మణ్

సవురుగ వెండి రాఁ గనఁగఁ ♦ జాలుదు రట్టిర ధన్య లంచుఁ దా
నివి కడమాట లాడె ,నుఱి ♦ యింతకు నాడఁ డొకం డటం చనన్. ౧౪౦౪

కం.విని రెండవయప్రియముం, దనజనని వచింప మిగులఁ ♦ దహతహపడుచున్
మనమున విషణ్ణవదనం,బున భరతుం డనియె జననిఁ♦మోముం గనుచున్.౧౪౦౫

కం.అమ్మా రఘురాముఁడు దా, నమ్మహిళారత్న మైన♦యవనీసుతతోఁ
దమ్మునితో నెట కేగెనొ, యమ్మెయిఁ జన హేతు వేమొ ♦ యాడుము తెలియన్.

కం.అని యడిగినఁ గైకేయియు, విన నప్రియ మైనవార్తఁ ♦ బ్రియ మనుబుద్ధిన్
దనయునకుఁ జెప్పఁ దొడఁగెను, దనచేసినయట్టిపని య♦ధాతత్త్వముగన్. ౧౪౧౧

కైకేయి భరతునకు శ్రీరాముఁ డరణ్యమునకుఁ బోవుటఁ దెలుపుట.

ఉ. నారలు గట్టి దండకవ♦నంబున కేగెను బుత్ర! రాముఁ డా
ధారిణికన్యతోడఁ బిన♦తమ్ముఁడు గొల్వ న టంచుఁ బల్కినన్
దారుణవార్తకున్ భయవి♦దారితమానసుఁడై స్వవంశశీ
లోరుమహత్త్వ మెంచుచును ♦ సోదరసద్గుణశంక నిట్లనున్. ౧౪౧౭

ఉ. కోరఁడుగా ధరామరుని♦కూర్చినవిత్తము లెవ్వి యేనియున్?
గ్రూరత దోషహీను ధని♦కున్ నిఱు వేదను నొంప లేదుగా?
కోరఁడుగా పరాంగనల♦కూటమి? శ్రీరఘురామచంద్రునిన్
గారణ మేమి భ్రూణహ♦నుని♦కైవడిఁ ద్రోయఁగ దండకాటవిన్? ౧౪౧౩

కం.అనవుడుఁ బండితమానిని,యును జపలయు నైన కైక ♦ యున్నది యున్న
ట్టనుఁ గామినీస్వభావం,బునఁ దనచేఁతకును దానె ♦ పొంగుచు మదిలోన్.౧౪౧౪

ఉ. రాముఁడు గొంచెమే గొనఁడు ♦ బ్రాహ్మణవిత్త మొకప్ప డేనియున్
గాముకుఁ డై పరాంగనలఁ ♦ గన్నులనైనఁ గనంచు, వేదనే
శ్రీమహితాఢ్యు నేనియు వి♦శిష్టుని నొంపఁడు; నీదుతండ్రినిన్
రాముని గాన కంప నిను♦రా జొనరింపఁగ నేన కోరితిన్. ౧౪౧౫

కం.తసమాటను నిల్చియె నీ,జనకుఁడు వని కనిచె రాము ♦ సహజన్మునితోఁ
జనకజతోఁ బిమ్మటఁ బ్రియ,తనయుం గనలేమి వనటఁ ♦ దా మరణించెన్.౧౪౧౬

ఉ. నీవొఱ కింతకార్యమును ♦ నే ఘటియించితిఁ బుత్ర! మానుమీ
శోకము నీకుఁ గా నెదుట♦మూఁడెద రెల్లపురోహితాదు ల
స్తోకధరావిభూతి వర♦శూరకులాగ్రణి నిన్నుఁ బూన్పఁగాఁ
జేకొన వయ్య ధైర్యమును ♦ సిద్ధము గ మ్మభిషేక మందఁగన్. ౧౪౧౭

కం.ఈనగరం బీరాజ్యం, బీనానాకోశచయము ♦ లెల్లను నీ వౌ
భూనాథునినంస్కారము,గా నీయభిషేకవిధియుఁ ♦ గావింత్రు ద్విజుల్. ౧౪౧౮

భరతుఁడు కైకేయిని దూషించుట.

చం.అనవుడుఁ దండ్రిచావుఁ దన♦యన్నయుఁ దమ్ముఁడు గాన కేగుటల్
విని భరతుండు శోకమున ♦ వేఁగుచు ని ట్లనుఁ దల్లితోడ నా
జనకునిఁ దండ్రివంటిరఘు♦చంద్రముఁ రామునిఁ బాసి యేడ్చు నీ
యనదకు హీనభాగ్యునకు ♦ హా సిరి యేటికి రాజ్య మేటికిన్. ౧౪౧౯

ఉ. చండి! ధరాపతి న్గడపి ♦ సద్గుణసాంద్రుని రామచంద్రునిన్
దండక మానిఁ జేసి భృశ♦దారుణదుఃఖముమీఁద దుఃఖముల్
బుండున నుప్ప నిడ్డగతిఁ ♦ బూని ఘటించితి నాకు; నాన్యపా
ఖండలుఁ డయ్యె చిచ్చు నొడిఁ♦గట్టెఁ గదే నినుఁ బొంది మూఢుఁడై. ౧౪౨౦

ఉ. ఎక్కడ దాపరం బయితి♦వే చెనఁటీ! యిటు లొంపఁ గూల్వఁగా?
సక్కట కాళరాత్రిగతి ♦ నాధరణీశుని నీవ చంపితే?
మ్రుక్కడి! యీకులంబునను ♦ మోహమునన్ సుఖ మెల్లఁ గూల్చితే?
దిక్కతి చచ్చెఁ దండ్రి కడు♦దీనత నిన్ను వివాహ మాడుటన్. ౧౪౨౧

మ.అనఘున్ సత్యరతాత్ము నాజనకు నే♦లా చంప? నాయన్న స
జ్జనసస్తూన్యు నరణ్యభూములకుఁ బు♦చ్చం గారణం బేమి? యిం
కను గౌసల్య సుమిత్రయుం గడుపుదుఃఖం బెట్టు సైరింతురే?
మనుఁబే దుష్కర మింక వార లిట న♦స్మన్నాథ వౌనీవరిన్. ౧౪౨౨

మ. తతధర్మాత్ముఁ డనుత్తమవ్రతుఁడు శ్ర♦ద్ధాభక్తియుక్తంబుగా
సతమున్ రాముఁడు గన్నతల్లిగతి నిన్ ♦ సంభావనం దన్పఁడే?
నతసల్లోకయు దీర్ఘదర్శినియు నౌ ♦ నా తల్లి కౌసల్య స
మ్మతిఁ దోఁబుట్టినదానిరీతి నిను స♦మ్మానింపదే ప్రేముడిన్? ౧౪౨౩

ఉ. ఆమహనీయపుత్రకుఁ గృ♦తాస్త్రకు నారలు గట్టఁ జేయుచున్
భీమనుహాటవీస్థలుల ♦ నెట్టియు దుర్భగురాల! కొంచెమే
నీమదిఁ గుందఁ జాలవ య♦నింద్యచరిత్రుని శూరు సత్పథున్
రాముఁ బ్రవాసిఁ జేసియు దు♦రాత్మిక యేమిఫలంబుఁ గాంచెదే. ౧౪౨౪

కం.రామునియెడ నే నెట్టిఁడ,నై మెలఁగుట నీ వెఱుంగ♦వైతివి లుబ్ధా!
యీమహితానర్థము ధర, కీమాడ్కిం దెచ్చి పెట్టి ♦ తీవు కులఘ్నీ. ౧౪౨౫

ఉ. శూరకులాగ్రగణ్యులును ♦ శుద్ధమనస్కులు రామలక్ష్మణుల్
దూరగు లైన నేబలము♦తో ధర నేలఁ గలాఁడ నింక? న
మ్మేరునగంబుపొంతఁ గల♦మేరువనం బన వారిప్రాపుచే
ధారణి నేలు చుండె వసు♦ధాపతి యాజి యనన్యభేద్యుఁ డై. ౧౪౨౬

తే. భూవిక్రమశాలు లా♦వారిచేతఁ, దాల్పఁబడయోగ్య మైనయీ♦ధరణిభరము
నన్నుమోఁటికి శక్యమే ♦ యెన్నిచూడ, నెద్దుబరువును లేఁగ దా ♦ నెట్లు మోయు.

ఉ. ఓపుమఁ గాక బుద్ధిబల♦యోగబలంబులచేత ధారణిం
బ్రోఁ పొనరింప, న ట్లయినఁ ♦ బుత్రకగర్ధిని వైననీదుబల్
పాపపుఁగోర్కిఁ దీర్పఁగను ♦ బాల్పడ నోపుదునే? దురంతహృ
త్తాపముచేత మాఁడు మిఁకఁ ♦ దథ్యము నీ కిది శిక్ష రాఘవా. ౧౮౨౮

ఉ. రాముఁడు నిన్నుఁ దల్లివలెఁ ♦ బ్రత్యయబుద్ధిని జూచుచుంటచే
నేమియుఁ జేయ నిన్ను మది ♦ నీయకొనం జుమి, గాకయున్న నీ
బూమెలమారి! దూరముగఁ ♦ బుచ్చి నుఱంపనె, యిట్టిబుద్ధి నీ
కే మని పుట్టెనే, చెనఁటి ♦ హేయచరిత్ర నువంశపాంసనీ. ౧౮౨౯

ఉ. మాకులమందు జ్యేష్ఠుఁడ ఱు♦మాభర మెల్ల భరింప సోదరుల్
ప్రాకటభక్తిచే జనకు♦భంగిని నాతనిఁ గొల్చు టొప్పు, న
స్తోకపుధర్మ మీ తెఱఁగు ♦ దోఁపదొ నీ, కిది యెల్లరాజులుఁ
జేకొనుచుండ్రు, మాయెడ వి♦శేషముగాఁ గొనియాడఁగాఁబడున్. ౧౮౩౦

తే. అట్టి ధర్మైకరతుల ♦ యనఘవంశ,సాధుచారిత్రశోభుల ♦ శస్తచరిత
యుతుల మనియెడిపొగ రిప్ప ♦ ముగ్ధ్వీ గలసె,నీదుసంబంధమునఁ జేసి ♦ నీచురాల.

కం.నీపుట్టినయింటను గో,త్రాపాలురలోన జ్యేష్ఠు ♦ ధరణీపతిఁగాఁ
జేసట్ట రె? నీతల నే,లా పుట్టెనె యిట్టిచెనఁటి♦యాశేయ మసతీ? ౧౮౩౨

కం.ననుఁ జంపఁ జాలునంతటి,ఘనతరదుఃఖంబు నీవు ♦ గలిగించితి గా
వున నీయిష్టముఁ దీర్చెడి,పనికిఁ నేఁ బూనఁ జాలఁ ♦ బాపచరిత్రా. ౧౮౩౩

కం ఇష్టముఁ దీర్పని గాక య,నిష్టంబును గూర్ప నిట్టినీ కిప్పుడె యా
శిష్టుని స్వజనప్రియు నో,దుష్టాత్మిక మరలఁ జేయుఁదుం బురమునకున్. ౧౮౩౪

కం.కొనివచ్చుచె కా దిట కా,యనలప్రభు నేను మస్థి♦రాంతఃకరణం
బున దాసుఁడ నై కొలిచెద, జనపతిఁగాఁ జేసి యతని ♦ సమ్మద మారిన్. ౧౮౩౫

కం ఇటు భరతుఁడు కటకటఁ బడి, కుటిలాత్మికఁ గైకఁ దిట్టి ♦ కుతిలపడంగాఁ
బటుతరదుఃఖంబున నా,ర్భటు లొనరించెఁ గంపరస్థ♦పారీంద్ర మనన్. ౧౮౩౬

కం.అని పరుసము లాడియు నె,మ్మనమున సంతంత రేఁగు♦మన్యూద్ధతి ని
ట్లనియెను భరతుఁడు గైకం, గనుఁగొని రోషమున మేనఁ ♦ గంపం బెత్తన్. ౧౮౩౭

కం.ఛీ పో యీరాజ్యము విడి, పాపచరిత్రా నృశంస ♦ బాలిశ యిటు ధ
ర్మాపాయము ఘటియించితి, వాపోవుము నేను దెగిన♦వాఁడ న టంచున్.౧౮౩౮

కం.భూరమణుఁడొ పుణ్యుఁడు సీ,తారమణుఁడొ తిట్టి రేమె ♦ తత్పూర్వము నీ
కారణమున సురపురికిఁ మ,హారణ్యానులకు వార ♦ లరుగఁగ నొకటన్. ౧౮౩౯

కం.కైకేయీ కూల్చుటచే, నీకులమును భ్రూణహత్య ♦ యేఁప నిను నధో
లోకమున కరుగు నీకుం, జేకుఱదు సలోకసుఖము ♦ సిద్ధము పతితోన్. ౧౮౪౦

మ. తిర మాక్రూరపుఁజెత్తికోలు గలయీ♦దృగ్గోరపాపక్రియా
చరణాసక్తను నిన్నుఁ గాంచినజగ♦జ్జాతప్రియుం డైన శ్రీ
ధరణీజాపతి చెంత లేమి భయ ము♦త్పాదిల్లెఁగా కక్కటా
ధరణీరాజ్యము నాకుఁ గల్గుటలు మి♦థ్యల్ దుష్టకష్టాత్మికా. ౧౮౪౧

కం.మన్నిగొని నాదుజనకుని, నన్నం గానలకు నెట్టి ♦ యపయశమునఁ నా
కు న్నెఱిఁ దలఁగట్టితివే, యెన్నయమున జగతి శిరము ♦ నెత్తి చరింతున్. ౧౮౪౨

ఉ. తల్లివి గావు నీవు, చెడు♦దాయవు నాకు, నృశంస కాముకా
చెల్లదు వల్క, నీమొగముఁ ♦ జెల్లదు చూడఁగ భర్తృభూతినీ!
చెల్లరె రాముమాతయు సు♦శీల సుమిత్రయు లోనుగాఁగ నా
తల్లులు దుఃఖముం గనిరి ♦ తథ్యము నీ విటు దాపరించుటన్. ౧౮౪౩

చం.అతులితధర్మశీలుఁ డగు♦నశ్వపతిప్రభుపుత్రి వీవు గా
వతనికులంబుఁ గూల్ప నుద♦యంబయినట్టిపిశాచి వేలనన్
సతతసుధర్మనిష్ఠుఁ డగు♦సత్యపరాక్రము రాముఁ గానఁ ద్రో
చితివి దివంబుఁ జేర్చితివి ♦ శీఘ్రమ తద్వ్యధ నాదుతండ్రిసిన్. ౧౮౪౪

కం.లోకాప్రియ! నీకృతి నే, లోకములకుఁ జెడినవాఁడ ♦ లుబ్ధా! భవద
స్తోకాఘము న న్నంటుట, రాకాసీ! తల్లి నగిన ♦ రా వె కలుషముల్. ౧౮౪౫

తే. సన్నుతాచార యైనకౌ♦నల్య నకట, సుతవియుక్తను జేసి యే♦గతిని బడయ
నీవు గోరితివే సిరి ♦ యెట్టిఘోర,నరకమునఁ బడుదానవో ♦ దురితశీల. ౧౮౪౬

ఆ. బంధుసంశ్రయుండు ♦ పరమ ధర్మిష్ఠుండు, పెద్దవాఁడు తండ్రి♦యుద్దివాఁడు
గోనలాత్మజాత♦కోమరుఁ డన్నియతుని, నెఱుఁగ వటువె క్రూర♦హేయచరిత.

కం.కన నంగప్రత్యంగజుఁ,డును హృదయాబ్జాతజాతుఁ♦డును నగుపుత్రుం
డెనసిన ప్రేమను దల్లికి, ఘనతరుఁ డగు వానిసాటి ♦ గా రేబంధుల్. ౧౮౪౮

సీ. ము న్నొక్కనాఁ డిల ♦ దున్నుచుఁ దననుతుల్, నాఁగటిమ్రోఁకుల♦వ్రేఁగు కతన
మెఱసలు వ్రేలఁగ వ్రాచి ♦ పుడమిఁ గూలినమే ట్ట,మధ్యాహ్నమునను ధ♦ర్మజ్ఞసురభి
పుత్రశోకంబున ♦ బోరనయేడ్చిన, నశ్రువుల్ క్రిందుగ ♦ నరుగు చున్న
పురుహూతుఁడై బడఁ ♦ బుణ్యగంధము లైన,కన్నీళ్లు సురభివి♦గాఁ దలంచి

ఆ. శిరము మీఁది కెత్తి ♦ పరికించి నభమున, నిలిచి యేడ్చు చున్న ♦ నిర్జరగవి
యొద్ద కేగి మిగుల ♦ నుద్విగ్నుఁ డగుచును, మోడ్పుఁ గేలఁ బలికె ♦ మొదవుతోడ.

కం.మాలో మెదలుచు జగముల, మేలుం దలపోయునీకు ♦ మిడుకఁగ భయ మే
లీల ఘటియిల్లె మాచేఁ, గ్రాలదుగా నెందుభయవి♦కారము గోవా! ౧౪౫౦

చం.నురపతి యిట్లు పల్కినను ♦ జూచి సుపర్వులధేను విట్లనుఁ
హరి హరి మీనిమిత్తమున ♦ నాపద లే దెపు డేని, దుష్టినిర్
వరఁజెడిపుత్త్రులం గన న♦వారితశోకము వచ్చెఁ, గంటివే
ఖరకరతప్తదీనతను♦కార్శ్యయుతంబుల నాదుబిడ్డలన్. ౧౪౫౧

కం బడుగు లయి యాడిగిలఁబడఁ, గడు ముక్కులు మూసి మేను♦గాల్చుచుఁ గోల
బొడుచుచుఁ దోఁకలు విఱుచుచు, బడియల మోఁదుచును గాసి♦పఱిచిరి కాపుల్.

కం.పొడుముట నాకడపున నీ,యిడుములఁ బడు చుంటఁ జూచి ♦ యేమియుఁ జేయఁ
వడి చాలమి నిటు వగచెదఁ, గొడుకుంబలె నిష్టతముఁడు ♦ కోమలి కున్నే.

కం.వేలకొలందులు బిడ్డలు, భూలోకమునందు నుండిఁ ♦ బొగలెడినురభిఁ
బాలోమీపతి గని వని,తాళికి సుతచయమె పరమ ♦ మంచుఁ దలంచెన్. ౧౪౫౪

చం.అసమశుభప్రవృత్తము న♦మస్తజగంబులఁ బ్రోచుకోర్కియుఁ
లసితసమృద్ధియుఁ నిరత♦లాలితసద్గుణ చక్రవాళ మీ
డ్యసహజశీలముం గలస♦హస్రసుతాఢ్యము కామధేనువే
వ్యసనము నొంద రాము నెడఁ♦బాసినకోసలకన్య నే మనన్. ౧౪౫౫

తే. ఏకసుత సాధ్వి కౌసల్య ♦ హీనబుద్ధి, నైననీచే వివత్స యై ♦ యడల కున్నె
యట్టిపాపంబుచేత నో♦గట్టివాయి, యుభయలోకంబులను దుఃఖ ♦ మొందె దీవు

మ. చని మాయన్న ను దోడితెచ్చి, ధరణీ♦సామ్రాజ్యధౌరేయుఁగా
వినయం బారఁగఁ జేసి, తత్పదములం ♦ బెంపార సేవించి, యీ
జనకానంతరకార్యముల్ సలిపి, నే ♦ సత్కీర్తియుం బుణ్యవ
ర్ధనముం గూర్చెదఁ జూచు చుండు జలధా♦రాపూర్ణనేత్రాంత వై. ౧౪౫౭

కం.పిలుచుకొని వచ్చి రాముని, నిలుపుదు రాజ్యంబునందు ♦ నిజముగ మఱి నేఁ
దలఁగక చొచ్చెద మునిజన,నిలయం బగుకాననంబు ♦ నీవు కనంగన్. ౧౪౫౮

కం.కన్నులలోలుకుల మొదలెడి,కన్నీళ్లులతోడుత♦ సకలజనులు భృశా
పన్నులు కన నీచేసిన,యన్నీ చపుఁజేత శెక్య ♦ మౌనే సైఁపన్. ౧౪౫౯

కం.ఈయెడ నిప్పుల దూఁకుము, హో యని దండకను జొరుమ ♦ యురిపోతను వే
పాయుము ప్రాణము వే ఱొక,ప్రాయశ్చిత్తంబు లేదు ♦ పాపిని నీకున్. ౧౪౬౦

చం.అడవుల కంచినట్టియతులాఘము వాయఁగ రానుచంద్రునిఁ
గడువడిఁ ద్రోడి తెచ్చి జన కాండము లెంతయు సంతసింపఁగాఁ
బుడమికి రాజఁ జేసి కడుఁ బుణ్యుఁడ నయ్యెద, నంచు నేలపైఁ
బడి సృణిచోదితేభ మనఁ బా మన రోఁజుచు నుండెఁ గృద్ధుఁడై. ౧౪౬

చం.భరతుఁడు రక్తనేత్రుఁ డయి పాఱఁగ వైచి విభూషణంబులఁ
బరిశిఖిలాంబరుం డగుచు వ్రాలె మహాక్షయమందు వ్రాలు నా
సురపతికేతువో యనఁగఁ జొక్కి యటుండియు వెండి లేచి ని
ష్ఠుర గతి దీన మాతదెసఁ జూచి యమాత్యులతోడ ని ట్లనున్. ౧౪౭

ఉ. కోరినవాఁడఁ గాను సిదిఁ గుత్సితయోజన సేయఁ దల్లినిం
బ్రేరణ సేయ, భూమిపస మిశ్రిత మానభిషేకవార్త నఁ
జేరదు దూరదేశమునఁ జిన్నసహోదరుతోడ నుండుటఁ
ధారిణికన్య రాఘవులు దండక కేగు చెటుంగ నేమియున్. ౧౪౩

కం.అని పెద్దయెలుంగున రో,షన మొనరించుటయును విని ధ్వనిసడి గొని యి
ట్లనియె సుమిత్రకుఁ గోసల,తనయామణి వింటె క్రైక ధామమునందున్ ౧౪౪

భరతుఁడు కౌసల్యఁ జూడఁ బోవుట.

ఉ. వచ్చినవాఁడు చూడ ఖల నర్తన క్రైకసుతుండు దీర్ఘగృ
ష్ణచ్ఛరితుండు వానిఁ గనఁ గా మదిగొల్పెడు సంచు దీన యై
వచ్చుట కుద్యమించెను విషణ్ణత గార్శ్యము దోఁప బ్రాణముల్
వచ్చునొ పోవునో యనన వస్థను దత్సుతుఁ డున్న చోటికిన్. ౧౪౫

తే. భరతశత్రుఘ్ను లంత నా సుమనాధ్వి, యున్న యింటికిఁ బోయి తా రుల్లమగల
శోకవేగంబునను ధరి సోలి యున్న,యంబ నాలింగనము చేసి యడల సతియు

చం.భరతునిఁ జూచి యిట్టు లనుఁ బ్రాజ్య మకంటకరాజ్య మెల్ల నో
భరతుఁడ! నీకు నీవలచు భంగి లభించెఁగదా ఋణంబులో
ఖరతరకార్యశీల యగు క్రైకతంబున; నింక ఱొమ్ముపైఁ
గర మిడి నిద్రపొండు కృత కార్యధురీణులు రీవు తల్లియున్. ౧౪౬

ఉ. కట్టఁగఁ బంచి నాసుతునిఁ గర్కశచీరములఁ వనంబులఁ
నెట్టఁగ నేమి వారుకొనె నీజనయిత్రి నృశంసతామతిఁ,
గట్టిడి పంపకున్నె ననుఁ గాఱడవిం బడ, నట్లు లైన నా
పట్టి హిరణ్యనాభు నెడఁ బాయక కూడి సుఖించి యుండుదున్. ౧౪౭

ఉ. అంవుము పోవుదాన వసుధాధిపునగ్ను లతో సుమిత్రతో
నింపుగ రాముఁడున్న యెడ కేఁపుడ నాతఁడ సంస్కరించుఁ బా

లింపుము నీవ మాతృకమ♦లీమనతార్తిశతాన్యవిత్తగో
సంపదిభాశ్వపూర్ణము ర♦సాస్థలి నీసరి లేనిరాజ నై. ౧౪౯

భరతుఁడు కౌసల్యతో శపథంబులు సేయుట.

కం అని పరుసంబులు పలికిన, విని పుండున నూది గ్రుచ్చు♦విధమైనను దుఃఖనిహతిని ద్రెల్లె భరతుఁడు, ననితామణిపాదములను♦ వాలినమూర్ఛన్. ౧౪౨౦

శా.ఒల్లంబోయి యొకింతతేఱి వినయం♦ బొప్పారఁ జేమోడ్పుతోఁ
దల్లీ! యేటికి నింత లాడెదవు? గ్రొ♦త్తా నీకు శ్రీరాముపైఁ
బె ల్లానాస్థిరభక్తి? నే నెఱుఁగ నే♦వృత్తాంత మేపాపముఁ
గల్లల్ గావిని, యంత ద్రోహినొకొ య♦స్మం గాసలం ద్రోయఁగన్. ౧౪౨౧

ఉ. రామునిపోక కొప్పినదు♦రాత్ముఁడు శాస్త్రములబ్ధ మైనప్ర
జ్ఞామహిమంబుఁ బాయుత, నృ♦శంసజనంబులఁ గొల్చుఁ గాత, దు
శ్శ్యామమి మేహసర్జన మ♦శీతకరాభిముఖంబు సేయునా
పామరుఁ డేగుదుర్గతుల♦పా లయి పోవుత ధర్మతత్పరా. ౧౪౨౨

ఉ. హోమిక సుస్థధేనువు ని♦జాంఘ్రితలంబులఁ దన్ను వానికిఁ
బ్రేమ యొసంగి నట్ల ఘన♦కృత్యము లెల్లను జేయఁ బంచి తా
నేమియు నీయ కూరకయ♦ భృత్యునిఁ బంచెడివాని కేగతుల్
రామునిపోక కొప్పినదు♦రాత్మున కాగతు లబ్బుఁ దల్లిరో. ౧౪౨౩

ఉ. ప్రేమను భూతజాలముల♦ బిడ్డలఁబోలెను సాఁకు సట్టియా
భూమిపుపట్ల ద్రోహమతిఁ♦ బూనెడివానికి, షష్ఠభాగముఁ
నేమపుఁబన్ను లాగి యవ♦నిం దయఁ బ్రోవనిజోని, కేగతుల్
రామునిపోక కొప్పినదు♦రాత్మున కాగతు లబ్బుఁ దల్లిరో. ౧౪౨౪

ఉ. సామముతోడ మున్న తన♦సత్రమునం దొగి నర్హ్యశ్రీణఁ
గామము దీర నింత యొసఁ♦గం గలవాఁడ నటంచుఁ బల్కి తా
నామఖ మైన వంచనము♦ లాడెడియాతఁడు పోవుదుర్గతిఁ
రామునిపోక కొప్పినదు♦రాత్ముఁడు పోవుట గల్గుఁ దల్లిరో. ౧౪౨౫

ఉ. సామజయూథకప్రకర♦సంకులశత్రుసమాకులోగ్రసం
గ్రామమునందుఁ బాఱెడిధ♦రాపతికిఁ, గురుదిష్టతత్త్వమున్
సోమరి యై మది న్నఱచు♦శుంఠున కేగతి గల్గు నందునో
రామునిపోక కొప్పినదు♦రాత్మున కాగతి గల్గుఁ దల్లిరో. ౧౪౨౬

ఉ. సోమరవిప్రభావిభవు♦ సుందరవిగ్రహు సింహశౌర్యు నా
స్వామిని సింహసంహననుఁ♦ సామజవిక్రము వ్యూఢబాహువున్

రాము డృఢాంసు రా జగుమ॥రాజులు చుండఁగ భద్రపీఠపై
రామునిపోక గొప్పినదు॥రాత్ముఁడు చూడమి కల్గుఁగావుతన్. ౧౪౭౭

కం.దూరీకృతకరుణుండై, వార కజతిలోదనములఁ ॥ బరమాన్నముఁ దా
నూరక తినుఖలుగతి యూ,శ్రీరామునిపోక గొప్ప ॥ చెనఁటికిఁ గలుగన్. ౧౪౭౮

ఉ. కామసవృత్తిఁ బెద్దలను ॥ ధార్ష్ట్యమునం గనువాని, కావు ను
ద్దామపుఁగ్రొవ్వునం దనప॥పంబునఁ దాఁకెడివాని, గొజ్జపై
నామున నిందఁ జెప్పకుటి॥లాత్మునకుఁ గతి యెద్ది గల్గునో
రామునిపోక గొప్పినదు॥రాత్మున కాగతి గల్గుఁ దల్లిరో. ౧౪౭౯

ఉ. తా మది విశ్వసించినహి॥తప్రవరుం జెఱుపంగఁ బూను నా
పామరుఁ డాత్మనమ్మకము॥బల్మి రహస్యముఁ జెప్ప దానికిఁ
భూమిజనాళికిం దెలుపు॥పూరుషుఁ డేగతిఁ బోవు నందురో
రామునిపోక గొప్పినదు॥రాత్మకుఁ డాగతిఁ బోవుఁ దల్లిరో. ౧౪౮౦

సీ. మేలునకును మఱు ॥ మేలు సేయనివాఁడు, మేలు మఱచిన యట్టి॥బాలిశుండు
సజ్జనావళిచేత ॥ సంపరిత్యక్తుండు, సిగ్గు దలంపని ॥ చెన్నఁటీఁడు
లోకమునకుఁ బగ॥గైై కలంగనివాఁడు, పెంట్లము బిడ్డలు ॥ భృత్యజనులుఁ
దనరియు గృహమునఁ॥దానొక్కఁడే మంచి,యన్నంబుఁ దినియెడి॥యఘరుతుండు

ఆ. తనసమానురాలి ॥ దారను గైకోక, సంతు లేక చచ్చు॥జనుఁడు ధర్మ్య
మైనక్రియలు లేని॥యతఁ డేగుగతు లగు,రాముపోక గొప్ప॥రాత్మునకు. ౧౪౮౧

సీ. రామచంద్రుని న్యాయ॥రణ్యవాసము నస్మ,తించిన యట్టియ॥కించనుండు
తనయాలికడుపునఁ ॥ దనయాలిఁ గానక, యలమటించుచును న॥ర్థాయు వగుచుఁ
బరలోక మేగెడు॥వాఁ డగుఁ గావుత, వృద్ధుల బాలుర ॥ నృపతి సతుల
వధియింపఁ గలిగెడి॥పాపంబు భృత్యుల, విడిచినపాపంబుఁ ॥ గుమువఁ గలఁడు

ఆ. కల్లు లక్క యుప్ప ॥ గరళంబు లోహంబు, పలల మమ్మి పోమ్య॥వర్గములను
త్రోచువానిగతికిఁ॥బోవును శ్రీరాము, కాన కరుగు చెఱుఁగు॥కలుమబుద్ధి. ౧౪౮౩

కం.ఘోరాజి డాయఁ బాఱెడి,భీరువు చేపడినఁ జంపు॥విధమునఁ దల్లీ
మారణ మొనరింపఁగ నగు, శ్రీరామునిపోక గొప్ప॥చెనఁటిని నిపుడే. ౧౪౮౩

సీ. కేలఁ గపాలంబు ॥ గ్రాలఁ జింపులు గట్టి, వేదుఱుపోలిక ॥ బిచ్చ మెత్తి
తిరుగుచు ధరణిని ॥ ద్రిమ్మటకాఁ డగు; నఱపానంబుల ॥ నతివలందుఁ
దగు లగు మతి పత॥తంబుఁ గామక్రోధ,వశుఁ డగు రాముని॥పట్ల వంచ
కుండు ధర్మపుబుద్ధి ॥ గూలుఁ గావుత వాని, కెప్డధర్మపుబుద్ధి ॥ యెసఁగుఁ గాత

ఆ. వాఁడపాత్రములను ♦ వర్షించు ధన మెల్ల, వానినంచితంబు ♦ లైనధనము
లన్ని దొంగపాల♦యగుత శ్రీరాముల,పట్ల ద్రోహ మెంచు♦పాపమతికి. ౧౩౮౪

కం.రవి యుదయించెడివేళల, రవి గ్రుంకెడివేళ నిద్దు♦రం గొనుజడుఁ డే
యవిధింబడు జనకను తా,ధవుద్రోహియు నట్టియవిధిఁ ♦ దప్పకపడెడున్. ౧౩౮౫

ఉ. పాప మ దెద్ది గల్గు గురు♦భార్యను బట్టినసీచబుద్ధి, కే
పాపము గల్గు నిండ్లకును ♦ వహ్నిఁ దగిల్చినయట్టికూళ, కే
పాపము మిత్రవంచనను ♦ బాటిలు, నాఘనపాప మెందు సీ
తాపతిఁ గైకేవంబున వ్య♦థంబడఁ జేసినయట్టిద్రోహికిన్. ౧౩౮౬

కం.దేవతలయుఁ బితరులయుం, బావనమతి జనకులయును ♦ బరిచర్యకుఁ గాఁ
డేవాఁ డాపాపము సీ,తావిభునెడ ద్రోహమెంచు♦తన్న రున కగున్. ౧౩౮౭

తే పెక్కుబిడ్డలవాఁడును ♦ జేదవాఁడు, జ్వరముచే బాధపడువాఁడు ♦ సంతతంబు
బహుళకష్టంబులకుఁ జిక్కి♦వగచువాఁడు,నగును రాముని వనవాస♦మనుమతింప.

ఆ. చేతు లొగ్గినతులు ♦ నేయుచు నాశను, గనులు మోఁది కెత్తి ♦ కనుచు దీనుఁ
డగుచు వేఁడువాని♦యాసను వృథ సేయు,సమ్మ రాముపోక ♦ ననుమతించి. ౧౩౮౯

చం.అనుపమసత్యధర్మగరతు ♦ లైనమహాత్ములతోడి చెల్మి స
జ్జనసుతకీర్తియుఁ జుజన♦స్త్రియ లీక్షణమంద పాయుతఁ
జనునికి శ్రద్ధమీఱఁ బరి♦చర్య లొనర్పఁ గనర్థకారుఁ డౌ
జననిరో రాముఁ గానలకు ♦ సాగఁగఁ జేసినపాపజాతియున్. ౧౩౯౦

ఉ. మాయలమారియుఁ గడుసు♦మాటలమారియు దోషకారియుఁ
న్యాయముఁ దప్పి తోనికి వ♦ణంకెడివాఁడును లోభి యయ్యెడుఁ
జాయను ముట్టునీళ్లదిన♦సంబున నొద్దన యుండి క్రీడలఁ
డాయనిదుష్టుఁ డౌత రఘు♦నందనుపోకకు నొస్సనాతఁడున్. ౧౩౯౧

కం.ధరధర్మదారఁ గూడక, పరదారలఁ గూడుతయుక్త♦వరధర్తరతి
స్థిరుఁ డౌత రాము నడవుల, కరుగఁ ఘటియించినట్టి ♦ యా బాలిశుఁడున్. ౧౩౯౩

ఉ. కూడును నీళ్లు నీక తన♦కుం గలబిడ్డలఁ బంపువిప్రుఁడుఁ,
డోడనె చచ్చుబిడ్డలను ♦ దోరముగాఁ గనుబ్రాహ్మణుండు, లే
దూడలయాలపాల్వీదుకు♦దుష్టుఁడు, బ్రాహ్మణదత్తహర్తయుఁ,
గోడును రామచంద్రునకుఁ ♦ గూర్చినవాఁ డగుఁ జుమ్మి తల్లిరో. ౧౩౯౪

కం.జలదూషకవిషదాయక, కలుషంబులు రెండు గలుగుఁ ♦ గావుత జననీ
పలుగాకి యెవఁడు రాముని, బలుగాసిం బెట్టెవిపిన♦వాసముకతనన్. ౧౩౯౫

ఉ. నీరముఁ గోర డప్పి జన♦నీ! గృహమందున కల్గి మంచినీ
రార నొసంగ కేవియొ యు♦పాయములం జను మన్న వంచకుం
డారసి యుప్పునీరముల ♦ నాతని కిచ్చునతండు వోవృత
న్నారక మేగు నీమప్రియా♦నందనుపోకడ గొప్ప నాతఁడున్. ౧౪౯౫

తే తగవులను దాను మధ్యస్థుఁ ♦ డగుచుఁ జెలిమి
నందు నొకనికి జయ మొందు♦నట్లు తెలుపు
వానిగతి యగు జానకీ♦జానియెడల
నఘము నెంచినవారల♦యరుగుగతియు. ౧౪౯౬

కౌసల్య భరతు నూరార్చుట.

చం.ఇటు పతిహీనయుఁ సుతవి♦హీనయు నై దురపిల్లుతల్లినిఁ
బటుశపథాళి నూఱడఁగఁ ♦ బల్కి యు దుర్లభము పేర్మి నేల పైఁ
దటుకున వ్రాల నాయమయుఁ ♦ దత్సుతుఁ గాంచి వచించెఁ దండ్రి! యెం
తటిశపథంబు లాడితివి ♦ దారుణతాపముగల్గె ని న్ననన్. ౧౪౯౭

కం.నాదుతనూజవియోగము, చేతను దపియించునాదు♦చిత్తము నీవా
గ్దాతంబులఁ బీడించియు, నాతనయా యునుఱు నిలిపి♦నాఁడవు నాకున్. ౧౪౯౮

ఉ. తమ్ముఁడు లక్ష్మణుండు బలెఁ ♦ దద్ద యదృష్టము నీవునుఁ గుధ
ర్మమ్మున బొయ వన్నయెడ ♦ రాజిలు పుత్రిక! సత్యసంధతఁ
నెన్నది సజ్జనుల్ చనెడి♦నిస్తులలోకముఁ బొందు, మంచు నం
కమ్మున నిల్పి కట్టుకొని ♦ కౌతియ హో యని యేడ్చె దీన యై. ౧౪౯౯

కం ఇమ్మెయిని శోక మోహభ,రమ్మున మూర్ఛలను నేల ♦ వ్రాలుచుఁ గదుదీ
ర్ఘ మ్ముష్ణమ్ముగ రోఁజుచు, నున్మలికము నొంద రేయి♦యుం గడఁ గాంచెన్.

భరతుఁడు దండ్రిశవంబును జూచి యేడ్చుట.

కం.వేకువ యగుచు వసిష్ఠుఁడు, క్రొకొయిసుతుఁ గాంచి పల్కు ♦ గాఢప్రేమన్
శోకింపకు మన్నా నీ, వీకరణిఁ ఫలము గలదె ♦ యేడ్చుచు నుండన్. ౧౪౧౧

మ. అవనీనాథతనూజ! నీజనకునం♦యానక్రియల్ దీర్పఁగాఁ
దవు నాకార్యము నిర్వహింపు మున నా♦శుండుఁ ధృతిం బూని శా
స్త్రవిధిఁ దండ్రికి నౌర్ధ్వదైహికములం ♦ జల్పంగఁ దా నెంచి భూ
ధవనిద్రాగతతుల్యకాయము సుపీ♦తత్వీట్చయోదాత్తమున్. ౧౪౦౨

కం.నానారత్నపరిష్కృత, మానుజ్జ్వలహేమశయన♦మం దిడి కైకే
యీనందనుఁ డతిదుర్లభుఁ, డై నానాగతుల నేడ్చె ♦ నారటపడుచున్. ౧౪౦౩

శా.రాజేంద్రా! యటు విప్రవాసి నగునే ♦ రాకుండు ముఁ ధర్మని
ష్ఠాజుష్టాత్ముఁడు రామచంద్రుఁడు మహా♦శౌర్యుండు సౌమిత్రియుఁ
వ్యాజం బేమియు లేక కాననకు నీ ♦ వాదిత్యలోకంబుఁ బో
నోజఁ బాపురె యెంతసేసి తిట న♦య్యో తండ్రి యెట్లోర్చెదన్. ౧౯౦౪

కం.నిరుపమనిర్మలచరితుఁడు, ధరణీతనయావిభుండు ♦ తలఁగి చనుటకుఁ
బరిపరివిధముల నేడ్వఁగఁ, బరికింపవు నన్ను నిచటి♦వారి మహీశా. ౧౯౦౫

కం.రాముఁడు వనులకుఁ జన వ్య,ర్థమునకు నీవు పోవఁ ♦ దగుగతి యోగ
క్షేమంబుల నిఁక నెవ్వరు, భూమీశ్వర కూర్చువారు ♦ భూజనములకున్.౧౯౦౬

కం.రాజ వగునీవు లేమిని, రాజిల్ల దనాథ మగుచు ♦ రాష్ట్రంబు నిశా
రాజు రహింపని రాతిరి,యోజను రాణింప దీయ♦యోధ్య మహాత్మా. ౧౯౦౭

భరతుఁడు దశరథున కుత్తరక్రియలు సలుపుట.

సీ. అని పలవింపఁగాఁ ♦ గని భరతునితోడఁ, బలుకు వసిష్ఠుఁ డోభవ్యచరిత
ప్రేతకార్యములు తం♦డ్రికిఁ జల్ప వనిఁబూను, మీవిచారము మాను♦మీ వటన్న
నగుఁగాక యని యాతఁ ♦ డాచార్యఋత్విక్పు,రోహితాదుల వేగ ♦ రూఢి వెలయ
నుగట్టుఁ డనబహి♦ష్కులి నున్ననృపునగ్ని,లను యథావిధిఁ దెచ్చి ♦ రనఘు లైన
తే. యాజకులు ఋత్విజులు నంత♦నవనిపాలు,శవము శిబికను నిల్పి బా♦ష్పంబు లురల
మోయఁ బరిచారకులు చల్ల ♦ మున్ను వెండి,పైఁడి; చేలలు పళ్ళచు♦బాటలందు

సీ. జనములు కొందఱు ♦ చన మఱికొందఱు, చందనాగరువులు ♦ సరళపద్మ
కము గుగ్గిలంబు ధూ♦పము వేయుచును బోవ, గంధాది బహువిధ♦కాష్ఠములను
బేర్చినచితమీఁదఁ ♦ జేర్చి భూమీశుని, ఋత్విజుల్ మంత్రస♦మేతముగను
భరతునిచే నగ్నిఁ ♦ బ్రజ్వలింపఁగఁ జేసి, సామమంత్రంబులు ♦ చదువు చుండ
తే. నృపతికాంతలు పల్లకీ ♦ లెక్కి వృద్ధ,యుక్తముగఁ బురి వెడలి వా ♦ రున్నచోటి
కరిగి సవ్యాపసవ్యంబు♦గాఁగఁ జుట్టి, రధిపుఁ గౌసల్య లోనగు♦నబ్జముఖులు ౧౯౦౯

కం.మించినవగ వారలు దుఃఖించినఁ దద్రవము మూఁడఁ ♦ గీ డొక్కటిగాఁ
గ్రాంచీసహస్ర మాక్రో,శించినగతి నెగసెఁ గరుణ♦చేష్టాయుక్తిన్. ౧౯౧౦

ఉ. వారక యేప్పుచుఁ సతులు ♦ పల్లకుల సరయూతటంబునఁ
జేరి పురోధలుఁ పచివ♦శేఖరులుఁ మఱి తారుఁ బుత్రుతో
నీరము వీడి యశ్రుయుత♦నేత్రములం బురిఁ జేరి పండుచుఁ
ధారిణి ఘస్రములు పది యథా♦విధిఁ బుచ్చిరి సూతకంబుతోన్. ౧౯౧౧

సీ. పదునొకొండవనాఁడ ♦ భరతుఁ డాశౌచంబు, దీర్చి పండ్రెండవ♦దినమునందు
శ్రాద్ధకర్మము లెల్ల ♦ జరపి బ్రాహ్మ.ఖలకు , సమితధనాన్నర♦త్నములు మేలి

చేలలు నిర్ఝర♦శ్వేతబాస్తికములు, గోవులు నూఱుల♦కొలఁది గాఁగ
దాసదాసీయాన♦ధామవితతు లెల్ల, దానంబు లిచ్చెను ♦ దండ్రిగుఱితి

తే. మఱి త్రయోదశేదినమున ♦ మహిపతనయుఁ, డస్థిసంచయనార్థమై♦యరుగుదెంచి
రోధనధ్వను లెసఁగని♦రుద్ధబాష్ప,కంఠుఁడై చితిమూలంబుఁ ♦ గదిసి యేడ్చె.

కం.న న్న ప్పగించితివి మా,యన్న యయినరామచంద్రు♦హస్తమునకు నా
సన్నుతుఁడు కాన కరుగుట, నన్ను నిరాశ్రయుఁడుగా నొ♦నర్చి తె తండ్రీ.౧౯౧౩

కం.కొడుకొక్కఁడ వానిని గా,ఱడవులఁ ద్రోయుటను నవద♦యై యేడ్చెడునీ.
పడఁతిని గౌసల్యను నిటు, విడి యెచటికి నేగి తయ్య ♦ ప్రియహితచరితా.౧౯౧౪

కం.అని కాలుట నెట్టన యై, పెనుబూదిని నిండి యున్న♦పితృస్థితలం
బును గని జనకునిఁ బలఁచుచుఁ, బనవి పనవి యేడ్చె నేలఁ ♦ బడియెఁ మూర్ఛన్.

ఆ. ప్రక్కనున్నవారు ♦ పట్టి యెత్తియుఁ గట్టు, నడలు నజ్ఞిధ్వజము ♦ సరణిఁబడియె
నాకపతితుఁ డగుయ♦యాతిని డాసెడి, ఋషులభంగిసచివు♦లెల్లఁగదియ. ౧౯౧౬

సీ. భరతుండు నేలపైఁ ♦ బడిన శత్రుఘ్నుండు, జనకుఁగూఁగంబు♦లను స్మరించి
సంతాపభరమున ♦ సంజ్ఞావిహీనుఁ డై, యుస్సత్తుపోలికి ♦ నుండి వెండి
తలపోసి తలపోసి ♦ తండ్రిగుణంబుల, నిట్లని విలపించె ♦ నెద గలంగ
మంథరాప్రభవ మ♦మంథరకైకయీ,గ్రాహసంకులము వ♦రప్రదాన

తే. మయగురుత్వోద్భమైసగ్గ♦మహితశోక,సాగరంబున మమ్ముంచి♦చనితెతండ్రి!
బాలు సుకుమారు సంతత♦లాలితాత్మ, భరతు విడనాడ నీ కెట్లు ♦ నచ్చె మనసు.

సీ. ఎవ్వనో మ మ్మింక ♦ నేవి కోరిన నిచ్చి, బుజ్జగించెడివారు ♦ పుణ్యశీల
మాకోరుభోజ్యముల్ ♦ మాకోరుపానంబు, లింకఁ గొమ్మని యెవ్వఁ ♦ డిచ్చు దండ్రి
మంచిచేలంబులు ♦ మంచిభూషణములు, పిలిచి మా కీయంగఁ ♦ దలఁచు నెవఁడు
తగినబుద్ధులు సెప్పి ♦ తగవులు బోధించి, మమ్ము నెవ్వఁడు దిద్దు ♦ మహితచరిత

ఆ తోడను జేర్చి మమ్ముఁ♦బుడికి ముద్దాడుచు, గారవించు నింకఁ ♦ గరుణ నెవఁడు
నిన్ను విడిచి చెడక ♦ నిలిచిన ధారిణి, ప్రళయవేళ నైన ♦ భంగపడదు. ౧౯౧౮

కం.ఇది కావలయునె పుత్రక, యిది కావలయునె యటంచు ♦ నీరీతి మముఁ
ముదమున బలవంతం బుగ, నెది గోరిన నిచ్చువార ♦ లెవ్వరొ యింకన్. ౧౯౧౯

చం.జనకుఁడు స్వర్గ మేగెనఁట ♦ సత్యచరిత్రుఁడు రామచంద్రుఁడుఁ
వనములదారిఁ బట్టి నఁట ♦ వచ్చునె నిల్వఁగ మేనఁ బ్రాణముల్
ననముల నైనఁ జొచ్చెదను ♦ వహ్నుల నైనఁ జొరంగఁబాతెదఁ
గని కని యీయయోధ్యఁ జొరఁ♦గా మది గొల్పదు వారు లేమినిన్. ౧౯౨౦

సీ. అనుచు సోదరు లిటు ♦ లడలుచు ధరణిపైఁ, గొమ్ములు విఱిగిన♦కోడి లనఁగఁ
బడినఁ దోవచ్చిన♦వారును విలపింపఁ, జేరి వేదాంతి వ♦సిష్ఠమౌని
భరతునిఁ గనుఁగొని ♦ జరిగెడిఁ బదియుమూఁ,డవనాఁడు వృథ కాల♦యాపనంబు
చనునె శేషాస్థిసం♦చయనంబు సాంతంబు, గావలదే యది ♦ గాక మఱియు

తే. నాఁకలియు దప్పి శోకమో♦హములు జరయు
మరణ మనియెడి నిరుమూఁటి ♦ మర్త్యుఁ డెనఁడు
పరిహరింపఁగ శక్తుఁడు? ♦ భరత! తగునె
యపరిహార్యంబునకు శోక? ♦ మనుచు నుండ. ౧౯-౧౧

కం అంత సుమంత్రుఁడు తదనుజ, చెంతకుఁ జని లేవ నెత్తి ♦ చెప్పె నతనికిఁ
జింతాహరమగుభూతభ,వాంతయథార్థ మెల్ల ♦ నంతటఁ గొమరుల్ ౧౯-౧౨

ఉ. వానకు నెండకుఁ సుడియు♦వాసవుఁ బెక్కెము లట్లు లొప్పుచుఁ
మానక కాఱుబొమ్మలు ♦ మార్డితులైనను వారి మంత్రులఁ
దీనతఁ దక్కుకర్జములఁ ♦ దీర్పుఁ డటంచును వేగిరించి య
న్యూనముగా సమస్తము క్రి♦యోత్కరముఁ ముగియింప నందఱున్ ౧౯-౧౩

శత్రుఘ్నుఁడు భరతు నూరార్చి మంథరను దన్నుట.

కం ఇండులకుఁ బోన శత్రు,ఘ్నుం డట రఘురాముఁ జూచు♦కోరిక నపుడే
దండకకుఁ బోవుతలఁ బెన,నిండినభరతునకు ననియె ♦ నిర్వేదమునన్. ౧౯-౧౪

కం.గతిచెడి వగచెడి భూత,ప్రతతుల కన్నింటి కెపుడు ♦ ప్రభు వెవ్వఁ డగుఁ
గతి యాతండే మనకును, గతి యంచును జెప్ప వలెనె ♦ కలుషవిహీనా. ౧౯-౧౫

సీ. మన కన నేల స♦మస్తభూతాళికిఁ, బట్టుఁగొ మ్మగు రాము♦భద్రుఁ డఫిక
సత్వవంతుం డయ్యుఁ ♦ జాలనిపోలికి, నాఁడుది పొమ్మని♦నంత వనికిఁ
బోయె నౌరౌర ప్ర♦భూతపరాక్రము,వంతుఁ డాలక్ష్మణు♦నంతవాఁడు
జనకు నటుండుమం ♦ చనక రాముఁడు నని, కరుఁగఁ దా నెట్లొకో ♦ యనుమలించె

తే.నాఁడు దాడించు నట్లొల్ల ♦ నాడి తప్పఁ,బ్రోవలను బోవువానిని ♦ దొలుతఁ దాన
నీత్యనీతుల నారసి ♦ నిగ్రహింపఁ, దగఁదె? జనకుం డటంచును ♦ దలఁపఁ దగునె?

మ. అని శత్రుఘ్నుఁడు పల్కఁ దూర్పునఁ బ్రతీ♦హారంబునఁ మేనఁ జం
దనముం బూసి సుమాళిఁ దాల్చి నృపవ♦స్త్రంబుల్ మణీహేమమం
డనముల్ మేఖల మధ్యమం దమరఁ ద్రా♦టం గట్టఁబడ్డట్లు క్రో
తినిబోలెం జనుదేర మంథరయు న♦ర్థిఁ దానిఁ దద్దాస్థ్రీతుల్. ౧౯-౨౭

ఉ. పట్టి దయావిహీనఁ గడ♦పార్థివనందనుఁ మ్రోల నిల్పి యీ
కట్టిడిచేతఁ బుట్టెఁ జుమి ♦ కష్టము లన్ని యరణ్యదేశముఁ

మెట్టుట రామచంద్రుఁ, డన♦నీపతి స్వర్గముఁ బోక, యిచ్చ నీ
కెట్టులొ యట్లు సేయు మన ♦ నెంతయు మండి సుమిత్రపట్టియున్. ౧౯-౩౪

ఉ. అంతకు మూల మాచెడుగ ♦ యన్నుడి వీనుల సోఁకినంత నే
కాంతము సంతపించి యటఁ ♦ గల్గినవారల నెల్లఁ గాంచి భూ
కాంతుని మత్సహోదరులఁ ♦ గాతియ పెట్టినయీనృశంసు దు
శ్చింతన నిప్పుడే కుడువఁ ♦ జేసెదఁ జూడుఁడు తత్ఫలం బనన్. ౧౯-౩౯

కం. వారు సభాజనవృత యగు, క్రూరచరిత్రకను నల్ల ♦ కుబ్జ నొగి బలా
త్కారమునఁ బట్ట నది తడ, గారము మార్కొన నేడ్వఁ ♦ గని నృపసుతుఁడున్.

చం. కినుకను బట్టి నేలఁ బడి ♦ కీ ర్కనఁ దాఁచిన నద్దురాత్మ హో
యనుచును నేడ్చుచుండ సర♦యంబుగ నీడ్చెను నేల దానినిఁ
గని యట నున్న దాసులును ♦ గాఢతరాగ్రహయుక్తుఁ డైనయా
తనిఁ గని మూల కొక్క తెగ ♦ దాఁగఁగఁ బోవుచుఁ గంపితాంగు లై ౧౯-౩౮

ఉ. ఒండొరుఁ జూచి యండఱు స♦ముద్యత నీతనిబాట చూడఁగాఁ
జెండెడి మూలముట్టుగను ♦ జెచ్చెర నిందఱఁ, గోసలాత్మజఁ
నిండుమతిఁ దయారతను ♦ నిర్మలధర్మచరిత్రఁ గావు మీ
గండ మటంచు వేఁడఁ దగుఁ♦గా యని పాఱిరి యామెయొద్దకున్. ౧౯-౩౯

చం. మనుజవరేణ్యనందనుఁడు ♦ మంధర మొఱ్ఱో యనంగ భూమిమీఁ
దను బడఁ దాఁచి యీడ్చుడును ♦ దానిధరించినసొమ్ములుఁ నవే
శనమును శారదాంబరము♦చా డ్పొనరించెను, గూర్మిదాసికిఁ
గనుకనిఁ గైక యడ్డ మరు♦గఁ వెస నాపెను దిట్టెఁగుబ్జ డై. ౧౯-౩౩

ఉ. తిట్టియు దారుణోక్తులను ♦ దిమ్ముచెడఁ నడిఁ దన్నఁబోయినఁ
దొట్టినభీతిఁ గైకయు సు♦తుఁ శరణంబుఁ జొరంగ నాతఁడుం
బిట్టలుక స్వహింసించినను♦మిత్రసుతుం గని సైఁప వయ్య యీ
కట్టిఁడి; నెల్లప్రాణులను ♦ గాంత లవధ్యలు గారె తమ్ముఁడా. ౧౯-౩౮

చం. అనఘుఁడు మాతృభూతకుఁడ ♦ నంచును రాముఁడు నామొగంబునుం
గనుఁగొనఁ దన్న భీతి యెసఁ ♦ గల్గనయేనియు నీదురాత్మఁ గై
కను బలి వెట్టనే యిలకుఁ ♦ గాతరఁ గుబ్జను జంప నల్కయై
త్తున నతఁ డేల పల్కు మన♦తో మొగమిచ్చి ధ్రువంబు చూడుమా. ౧౯-౩౫

తే. అనుచు భరతునిమాటల ♦ నాలకించి, తోన కుబ్జను ఫిడిచె శ♦త్రుఘ్నుఁ డదియుఁ
గాళ్లపై బడియేడ్వంగఁ ♦ గైక దేర్చి, నురులఁ జిక్కినక్రొంచినా ♦ నొరలుచాని.

రాజకర్తలు భరతునిఁ బట్టాభిషేకము చేసికొనఁ బ్రార్థించుట.

సీ. పదియునాలవనాఁటి♦యుదయంబునను రాజ,కర్తలు భరతునిఁ ♦ గాంచి యనిరి
పరమగురెం డైన♦నరపతి తనజ్యేష్ఠ,తనయు రాముని లక్ష్మ♦ణుని వివాసి
తులఁ జేసి స్వర్గంబుఁ ♦ దొడన కానేగె, రాజవు మా కీవు♦రాజతనయ
క మ్మిప్పుడైనయో♦గమ్మున నీయరా, జకరాజ్య మిందాక ♦ వికలపడదు
తే. వలయునభిషేకసద్వస్తు♦వులను గూర్చి, పౌరులును మంత్రులును వేచి♦నారు వీర
పితృపితామహపాలితం♦బతుల రాజ్య,మెల్ల వహియించి మ మ్మెల్ల ♦ నేలు మనిన.

కం. అర్థిని నభిషేకపునుప,దార్థములఁ బ్రదక్షిణించి ♦ తతభక్తిని ద
న్నర్థించునెల్ల వారికిఁ, బార్థివనుతుఁ డిట్లు పలికెఁ ♦ బరమప్రీతిన్. ౧౯౩

సీ. లోకులారా విండు ♦ మాకులమునయందు, జ్యేష్ఠుఁ డర్హుండు రా♦జ్యేందిరకును
న న్నిట్లు పల్కంగ ♦ న్యాయమా మీకెల్ల, మాయన్న రాముని ♦ మహిపుఁ జేసి
సేన పసించెదఁ ♦ గాననంబులలోన, నీరీడువర్షంబు ♦ లిది నిజంబు
మాయన్న శ్రీరాము ♦ మగలించి దెచ్చెద, సంతనకట్టుఁడు ♦ సకల సైన్య
తే. ములను గూర్చుఁడు కొంపోదు ♦ మున్నుగాఁగ, నెల్లయభిషేకవస్తువు♦లెల్లవారు
రండు పట్టాభిషేక మ♦రణ్యమునన, రామునకుఁ జేయువాఁడను ♦ రాగ మెసఁగ.

కం. సవనాగ్నిరీతిఁ దెచ్చెద, నవనీపతిఁగాఁగఁ జేసి ♦ యభిషేకమహో
త్సవమున స్మ్రోతనయాధవు, నవనీజనులార! నిశ్చ♦యం బిది సుండీ. ౧౯౪౦

ఉ. పేరునమాత్రఁ దల్లి యగు♦వేతఁడి కైక సకామఁ జేయఁగాఁ
గోరఁ జుఁడీ, ధరాభరముఁ ♦ గూర్చి మహగ్రజునిందు నేన కాం
తారని వాసి నయ్యెదఁ,బ♦ధంబులఁ దీర్పఁగ మిట్టుపల్లముల్
భూరికశిల్పివర్గములఁ ♦ బుచ్చుఁడు పంపుఁడు దుర్గవేష్టనన్. ౧౯౪౧

చం. అన విని వార లెల్లఁ బ్రమ♦దాశ్రుతరంగితలోచనంబు ల
మనుజవరేణ్యపుత్రుఁ గని ♦ మానితవాక్కులఁ బల్కి, రన్నకు
గొనకొని రాజ్య మీయ మదిఁ ♦ గూర్చుతలం పది లెస్స,దాన నీ
కనయముఁ గూర్చుఁగాక నిర♦పాయినిగై సిరి సంప్రమోదముల్. ౧౯౪౨

కం. నరవర! నీయాజ్ఞప్తిని, వరశిల్పుల మార్గవిదులఁ ♦ బంచితి మిపుడే
గురుభక్తుల ననుచును ని,ర్భరముదమున వారు చనిరి ♦ పనులం దీర్పన్. ౧౯౪౩

పౌరులు వనమార్గంబును బక్కఁబఱుచుట.

సీ. అంత స్థలజ్ఞులు ♦ యంత్రకుల్ ఖనకులు, సూత్రకర్త చణులు ♦ శూరవరులుఁ
గమ్మరి వడ్రంగి ♦ గమ్మటీండ్రును గూలి,వాండ్రును మేదర♦వాండ్రు బోవి

త్రవ్వువారును బేలు♦దార్లును మార్గన,ర్శకులును లోనుగాఁ ♦ జతురు లైన
పనివాండ్రు మున్నుగాఁ ♦ జనిరి సముద్రంబు, పున్నమ రే పొంగి ♦ పొరలురీతి
తే. గాసిఁ బడుదు మొయినక ప్ర♦యాసమునక, రామచంద్రునిఁజూచెడి♦ప్రమదమునను
దమకుఁ దామబయల్ దేఱి♦తరలిచనిరి, మూఁగియెల్లరుఁ దమకొఱ♦ముట్లుగొనుచు.
ఉ. ముండ్లును రాలుఁ జెట్లు మును♦ముట్టుగ నూడ్చుచుఁ,ద్రోవ కడ్డ మౌ
గండ్లను బూడ్చి లేనియెడ ♦ త్కాజసమూహము నాటి,గండ్రగొ
డ్డండ్లను గత్తులం బొవల ♦ డాకమెయిక్ విదళించి చక్కఁగా
బండ్లును బోవున ట్లడవి♦బాటలు తీర్చుచుఁ బోవఁ గొండఱున్. ౧౯౪౫
సీ. కొందఱు చొరరాని♦కుటిలకాననములఁ, దగులంగఁ బెట్టిరి ♦ ధగధగ మనఁ
గొందఱు మట్టంబు ♦ నొందించి రున్నత,స్థలులఁ బల్లంబుల ♦ సత్వరముగఁ
గొందఱు పెఁప పెద్ద♦గుంటలు పూడ్చిరి, వంతెనల్ గట్టిరి ♦ వలయుచోట
రాగొట్టు నేలల ♦ బాగుగఁ జదిపిరి, చెఱువుకట్టలఁ గొన్ని ♦ నఱికి రందుఁ
తే. గొంద ఱిరిగట్టివాఁగులు ♦ గొండవంక, లచిరముగఁ జేసి రంబుధి ♦ ననుక రించు
పెనుజలాశయముల నీరు ♦ గననిచోట, మడుఁగులను ద్రవ్వి రెల్లరు ♦ గడియలోన.
సీ. గారపూఁతలతో ని♦గారపుఁగుట్టిమ,తలములు పొసఁగించి ♦ కొలఁకులందుఁ
బూలచెట్లను మఱి ♦ మేలిస్వనంబుల,పక్షుల ధ్వజములఁ ♦ బరఁగఁ జేసి
విమదలపట్టుల ♦ వివిధసుమంబులఁ, గైసేసి చందన♦గంధవారిఁ
జల్లఁగనాసేన ♦ చనుద్రోవ సురపథ,మోయన శోభిల్లె ♦ నొప్పమెఱసి
తే. యజ్ఞ మేరకు నధికారు♦లచటనచట, రుచిరతలముల భరతుని ♦ కుచిత మైన
సన్నివేశాళిఁ గూర్చిప్ర♦శస్తకార, సాగసు చేసిరి మఱి పెక్కు♦తెగల వాని.
సీ. ము న్నిసుమును దుమ్ము ♦ మొనసినత్రోవలే, యెసఁగెను బరిఖల♦నిండ్రకీల
ప్రాసరవీథులఁ ♦ బ్రాసాదపంక్తులఁ, గస్రుసౌధములఁ బ్రా♦కారములను
ధ్వజముల నంబర♦తలముల నొరసెడి,నరవిమానకపోత♦పాలికలను
నన్యమైసురరాజ♦నగరంబు దొరయుచు, నాజాహ్నవీతీర ♦ మమరెఁ ద్రోవ
తే. చంద్రతారాసముత్కర♦సహిత మైన, తారకాపథనిభ మయి♦తనరె సపుడు
శిల్పనరనిర్మితం బయి♦చెలువు మీఱి,యంతనాందీముఖము రేయి♦యందు నెలమి.
సీ. సూతులు మాగధుల్ ♦ స్తోత్రపారంబుల, శ్వశ్రేయసోక్తులఁ ♦ జదువు చుండ
యానదుందుభులు కో♦ణాభిహతంబులై, మొరయ శంఖంబుల♦న్మ్రోతలెసఁగ
భరతుండు మేల్కని ♦ పరమపుణ్యుఁడయి, నరపతి నేఁ గాను ♦ నా కివేల
చాలింపుఁ డని చెప్పి ♦ శత్రుఘ్నుఁ గనుఁగొని, కంటివే తమ్ముఁడా ♦ క్షీణ యెంత
తే. జగములకు నెల్ల నపకృతి ♦ సలిపెనన్నఁ, బ్రబలదుఃఖంబులకు నెల్లఁ♦బాత్రుఁ జేసి.
దశరథుం డేగె నదిఁ గర్ణ♦ధారహీన,తరి యనఁ ♦ రాజ్యలక్ష్మియుఁ ♦ దల్లడిల్లె.

కం.మన కెల్లరకును దిక్కగు,ననఘుని శ్రీరాము వనికి ♦ న్యాయేతర మై
పనిచెను నాతల్లియ యే, మని యేఁజెప్పెద నయ్య యిట్టి ♦ యాగడమునకున్.౮౯౫౦

సీ. అని యేఁక్ష్వ శుద్ధాంత♦జనములు పలవించు, చుండ వసిష్ఠుఁ డ♦త్యుత్తమార్ఘ
రత్నమయం బయి ♦ రాజిల్లుకొల్వుకూ,టంబును శిష్యగ♦ణంబు గొల్వఁ
జొచ్చి కాంచనమయ♦సుఖదపీఠంబున, నాసీనుఁడై నేవ♦కాళిఁ జూచి
ద్విజుల నమాత్యులఁ♦బెద్దలఁ బిలుఁ డాత్మ,యికమొండు గలదు భూ♦మీశసుతుల

తే. భరతశత్రుఘ్నులను హిత♦నరుల విజయు, నలసుమంత్రునితోడుత ♦ ననఁగ వారు
పిలువ హలహలశబ్దంబు ♦ బలికి వచ్చి, రంద ఱీశ్వరధాదివా♦హనము లెక్కి.

కం.వచ్చెడిభరతునిఁ గనుచు వి,యచ్చరవిభు నాకవాసు ♦ లట్టుల యెదు రై
వచ్చి దశేస్యంఁగను ము,పచ్చపుమతిఁ గొలుచునట్లు ♦ లంకఱుఁ గొలువన్.

కం.తిమినాగనంకృతం బగు, స్తిమితోదకరత్నశంఖ♦సిక తాహ్రద మ
ట్లమరె సభ భరతుచేఁ బూ,ర్వము దశరథుఁచేతఁ బోలె ♦ రాణ దలిర్పన్.౮౯౫౩

వసిష్ఠుఁడు భరతునిఁ బట్టాభిషేకము చేసికొమ్మని చెప్పుట.

సీ. ఆర్యజనాకీర్ణ ♦ మైనయాసభలోన, నర్హాసనంబుల ♦ నందఱికును
నియమించి కూర్చుండ ♦ నయమున వచియించి, భరతుఁ డున్నంత స♦భాస్థలంబు
వస్త్రాంగరాగస్ర♦భావిభాసిత మయి, శారదసంపూర్ణ♦చంద్రకలిత
యామినియును బోల ♦ నలరి వసిష్ఠుండు, లేచి యెల్లరఁ బొఁ♦జూచి కైక

తే. తనయతో నిట్లు వచియించె ♦ ధర్మవిదుఁడు, మృదుప్రగా వాక్సనీతండ్రి♦పృథివి యేలి
ధర్మపద్ధతి బహుశ్ర♦ధాస్యవతిని, ధరణి నెల్లను నీకిచ్చి ♦ యరిగె దివికి. ౮౯౫౪

తే. సత్యధృతిరామచంద్రుండు ♦ సత్పురుషుల,ధర్మపద్ధతిఁ దలపోసి ♦ తండ్రియాజ్ఞ
నడుప నడవికిఁ జనియెను ♦ నళినవైరి, వెన్నెలను బాయ లేనట్టి♦విధము దోప.

చం.జనకసహోదరప్రదము ♦ శ్లాఘ్యుల మెల్ల నకంటకంబుగాఁ
గొనుము నిజాభిషేకమును ♦ గొబ్బునఁ గైకొను మంత్రులెల్లరున్
ఘనముదితాత్మ లీధరణి ♦ నాల్గుదెఱంగుల నున్న జోండ్లు నీ
కొనరిన రక్షిఁ గూర్తురు స♦ముత్సుకు లై బహుళంపుఁగానికన్. ౮౯౫౬

చం.అన విని భూరిశోకమున ♦ నాత్త నిజాన్వయధర్మ మెంచుచున్
ఘను రఘురాముని దలఁచి ♦ గద్గదపాటున నక్కమారుఁ డి
ట్లని కలహంసనాదమున ♦ నాగురువర్యుని గర్వలాడె ఛీ
యని గురు వంచు నింఘసభ ♦ యంచును గొంకక యూరటంబునన్. ౮౯౫౮

చం.గురుకులవాసి యై శ్రుతు ల♦కుంఠితరీతిని నభ్యసించి యె
ల్లరు మతి మంతుఁ డంచనఁ♦ బెలంగెడి ధర్మరతాత్మరాజ్యమే

పురుషుఁడు నావలెం గొనఁగఁ ♦ బూనును? బంక్తిరథేంద్రుపట్టి నై
గురుఁ డగురామచంద్రుసిరిఁ ♦ గోరఁగ నంతటిపాపజాతినే? ౧౯౫౮

కం. పుట్టియు దశరథుకడుపున, నెట్టులు నే నపహరింతు ♦ నీరాజ్యము, నా
యట్టులె రాజ్యము రాముని, దిట్టగుటను మీర చెప్పుఁ♦డీ ధర్మగతిన్. ౧౯౫౯

ఉ. ఓజమునన్ బలీపనవహ♦పోషముఁ డైనరఘూత్తముండు దా
నాజివిధాన రాజ్యరమ ♦ నందఁగ నస్తుఁడు పెద్ద యాట చే
భూజనశేస్తధర్మగుణ♦పూతుఁడు గావుట శ్రేష్ఠుఁ డాట నే
మోజనచేత నన్ను ధర ♦ నూను మ టంటివి చెప్పుమా మునీ? ౧౯౬౦

కం. జ్యేష్ఠుఁడు ప్రాయంబునఁ గడు, శ్రేష్ఠుఁడు గుణములను నట్టి♦సీతేశురమన్
నిష్ఠురతం గాంక్షింపఁ గ,నిష్ఠుఁడ నై యంత నేను ♦ నీచాత్ముఁడ నే? ౧౯౬౧

కం. కలుషాత్మక సేవిత మై, తలఁగక నిరయము ఘటించు ♦ దారుణపాపం
బిల నేను జలిపి యిక్ష్వా,కులవంశమ్మున కకీర్తిఁ ♦ గూర్తున కాదే. ౧౯౬౨

ఉ. కన్నది చేసినట్టియన♦కార్యము నాకు రుచింప దేమి, మా
యన్న వనాంతరస్థునకు ♦ నంజలి చేసెద నింద యుండి, వి
ద్వన్నుత! యాతఁ డేలఁగల♦వాఁడు సుమీ భువనత్రయంబు, నేఁ
గ్రన్నన రాముఁ ద్రోసిన జనఁ♦గా మదిఁ బూనితి మాట లేటికిన్. ౧౯౬౩

కం. అన విని యెల్లసదస్యులుఁ, గనులను బ్రమదాశ్రు లురల ♦ స్తోత్రనయానా
ఘనిపై నిలిపిరి చిత్తం, బనంతర మిటు ననఁ దొడఁగె ♦ నానృపసుతుఁడున్. ౧౯౬౪

మ. వినుఁడీ సభ్యులు! రామచంద్రుఁ బురికిన్ ♦ విచ్చేయఁగా వేఁడువాఁ
డను నే నేగతి నైన, నాతఁడును రాఁ♦డా నేను సౌమిత్రిమా
డ్కిని ఘోరాటవిలో వసించెదను జుం♦డీ, రండు నాతోడ మీ
రును, నెల్లైన రఘూత్తముండు చనుదేఁ♦కుం జేయుదుం దద్విధిన్. ౧౯౬౫

ఉ. పంచితి మున్నె యెల్లపని♦వాండ్రను ద్రోవలు చక్కఁ జేయఁగా,
నెంచితిఁ బోవఁ దూర్ణముగ ♦ నే నని చెంత సుమంత్రుఁ జూచి నీ
వంచితరీతి మై మనబ♦లావళి సిద్ధపడంగ మాత్ర నా
యంచినయల్ల చేయు మన ♦ నాతఁడు నర్థిలి నట్ల సేయఁగన్. ౧౯౬౬

శా. సేనానాయకులుం బురీజనములున్ ♦ శ్రీరాముఁ దోడ్తేర భూ
మీనాథాత్మభవుండు దాను జనఁగా ♦ మేకొంట విన్నంతలో
నానందంబున నింట నింటఁ దమి యో♦ధాబ్జాక్షులున్ భర్తలన్
వే నిండారుప్రయత్నముల్ సలుపఁగాఁ ♦ బ్రేరించి రాయాత్రకున్. ౧౯౬౭

ఉ. కొందఱు ఘోటకంబులను ♦ గొందఱు కోడెలబండ్ల వెండియుం
గొందఱు స్యందనంబులను ♦ గొబ్బున సిద్ధపడంగ గైకయూ
నందనుఁడుఁ నుమంత్రుఁ గని ♦ నాయరదంబును సజ్జితంబుగాఁ
బొందుగఁ జేయు మన్న విని ♦ పొంగుచు నాతఁ డొనర్చె నాగతిన్. ఎ-ఐ-ఎ

ఉ. భరతుం డంత నుమంత్రుఁ జూచి ధ్వజినీ♦వారంబుతో సాగుమీ
త్వరితతో రాముని దోడితేర మిగులఁ ♦ వాంఛింతు నా నాతఁడుఁ
బురుసం దెల్పె బలప్రధాననగరీ♦వాస్తవ్యమిత్రాళికిఁ
బురవిప్రాదికజాతు లుత్సుఖరస♦ద్వాహోదులం బోవఁగన్. ఎ-ఐ-ఐ

భరతుండు శ్రీరాముఁ దోడితేరఁ బ్రయాణ మగుట.

సీ. అఖల వేవినఁ గైక♦యాజ్ఞాభవుం డుష్ట్ర,చుయ్యంచనము నెక్కి ♦ మంత్రిగురులు
దుమ్ము గాఁ జనఁగ న♦త్యున్నతనాగముల్, నడుచు వెస్సంటుచు♦ననఘహాస్త్ర
మాయుధీయులు నొక్క♦యలుబదివేల్రగు, నూఱువేల్ గుఱ్ఱముల్ ♦ మీఁది రాఁగ
నైక నుమిత్రయుఁ ♦ గౌసల్యతోఁడరా,యూనంబులను హస్త ♦ మూఁ జనియెఁ
తే. జానకీనాథు లక్ష్మణ♦సహితుఁ గనఁగ
నుత్సుకత వారికథ లెల్ల ♦ నుల్లసిల్ల
నొండొరులు చెప్పికొనియె జ♦నోత్కరంబు
లెలమి నున్నాఁడొ శ్రీరాముఁ ♦ డేమొ యనుచు. ఎ-ఐ-ఐ

సీ. ఎన్నఁడొకో యంచు♦భృన్నీలు స్థిరసత్త్వ, నాజానుబాహు మ♦హోన్నతిష్ఠు
లోకసంఘాతైక♦శోకనాశనదక్షుఁ, గాంచుట చూతనిఁ ♦ గనుటమాత్ర
చాలుఁ గా మన మన♦స్తాపంబు లెల్లను, విరియింపఁ జేకటిఁ ♦ దరణియట్ల
టుంచు సీరీతి భా♦షించుచుఁ బౌరులు, సీతేశుకథ లెల్ల ♦ జెప్పికొనుచుఁ
తే. గోమటులు రత్నకారులుఁ ♦ గుస్మరులును, గమ్మరులు గమసాలులుఁ♦గంబళకులు
గొందవోడివారు బేల్దార్ల♦గములు నెమిలి,వినసకట్లువాండ్రును ♦ బెజ్జగాండ్రు.
తే. సాలెలును అంపగాండ్రును♦జోకులుఁ దల,యంటువాండ్రు నోడల్ పట్టు♦నట్టివారుఁ
గుట్రపుంబనివారును ♦ గొల్లవారు, వెజ్జు లీడిగవాండ్రును ♦ బెస్తవాండ్రు. ఎ-ఐ-ఎ
కం. భోడెలతో సట్టువలును, బొడబులును వారివారి♦వాహనముల్పై
వేడుక శుద్ధాంబరముల,తోడ విశేషసము లాది♦తోఁ జని రంతన్. ఎ-ఐ-ఐ
చం. చని చని కొంతదూఁగ మిటు ♦ నాశ్వసనాగసయూనపాళు లై
భవములు రామమిత్రగుహ♦సంపరిపాలితశృంగిబేరముం
గనుఁగొనె జాహ్నవీతటిని ♦ గొతుక మారఁగ రమ్యదేశమం
దునఁ విడిసెం జమూతతియుఁ ♦ దూర్ణము యచ్చట నిల్వఁ బ్రీతులై ఎ-ఐ-ఎ

మ. భరతుం డంతట వారిఁ గాంచి తరియింపంగ వచ్చు రే పిన్నడిఁ
వరగంగోదకపాళిఁ దండ్రికి నివాపం బే నిటుం గూర్చెదఁ
సరగఁ మీరలు స్వోచితస్థలములఁ । సంప్రీతి నిల్వుండు నా
నరుసం బొరఁగ వారు నిల్చిరి యథా । ర్హస్థానసంస్థాయు లై. ౧౯౭౫

→ గుహుఁడు భరతురాకఁ గని సందేహించుట. ←

ఉ. అంత నిషాదనేత గుహుఁ । డాధ్వజినీచయ మెల్లఁ గాంచి యే
కాంతరయంబునం దనహి । తాళుల నెల్లరఁ జూచి కంటిరే
యంతము గానరాదు మతి । నైన గణింపఁగ నట్టిసేన యీ
పొంతలఁ జేరె సాగరము । పోలికిఁ జూడ్కికి వ్రేగు గొల్పుచిన్. ౧౯౭౬
తే. ఖలుఁడు దుర్బుద్ధి భరతుండు । బలము లెల్లఁ, గొలువ వచ్చె నిజం బదె । కోవిదార
కేతనమ్ము రథమ్మున । రీతి మెఱసె, వీనిబొటలు చూడంగ । వేఱు దోఁచె. ౧౯౭౭
ఉ. కట్టునో చంపునో మనలఁ । గైకతనూజుఁడు తండ్రిచేత దా
నెట్టఁగఁ జేసి రామవిభు । నిర్జనభూమిఁ దదీయసంపదఁ
నెట్టన క్రూరుఁడై కొనియు । నేఁ డిదె కంటిరే సేనతోడ లోఁ
బుట్టినకీఁక రాముఁ బొరి । పుచ్చఁగఁ బోయెడు నొండెఁ జూడఁగన్. ౧౯౭౮
ఉ. రాముఁడు నాదుభర్త రఘు । రాముఁడు నాచెలి గాన నెట్టులే
నోమెద రామచంద్రుని, ర । థోర్ధ్వతి మీరలు గాంగతీరమున్
దీమస మూఁడఁ గావుఁడు వి । నిద్రత సేనలతోడ నావలం
దామిష మూలపక్వసుఫ । లాదుల నింపుఁడు పెంపు మీఱఁగన్. ౧౯౭౯
కం. నావల నేమాటిని గొని, నావకు నావకును నూఁ । అంతబలాఢ్యుల్
కైవర్తకు లుండుఁడు నది, రేవుల నన్నిటను మీఁ గ । రీణశ్రద్ధన్. ౧౯౮౦
కం. రాముఁ డెడఁ బ్రీతుఁ డేనియు, సేమంబున దాఁటుఁ గాక । చిటపట పడినన్
భూమీశనందనుఁడు దా, నేమాడ్కిం జనునొ చూప । నే యొకచేయిన్. ౧౯౮౧

→ గుహుఁడు భరతునిఁ జూడ వచ్చుట. ←

చం. అని మధుమాంసభక్ష్యము లు । పాయనముం గొని వేగ వచ్చువీ
రుని గుహుఁగాంచి సూతుఁడు ని । మూఢజవంబున నేగి కైకయీ
తనయునిఁ గాంచి రాఘవహి । తప్రవరుండు గుహుండు వచ్చె నీ
యనకు సువేద్యముల్ సకల । మైనపథంబులు దండకాటవిన్. ౧౯౮౨
చం. దరిసెన మి మ్మవశ్యముగ । దాశరథీ మన రామలక్ష్మణుల్
ధరణిజయుం జరించెడిత । లంబు నెఱుంగు నిజంబు నాఁగ నా

భరతుఁడు తోడి తెమ్మనుడు ♦ బంధుజనాన్వితు బోయనాయకుఁ
బరువడిఁ దోడితేర నృప♦వక్యుఁడు సత్కృతిఁ దన్ప నాతఁడున్. ౧౯౮౩

మ. రమణీయం బగుదేశ మియ్యది వరా♦రామంబునా నొప్పెడిఁ
నుముదం బొరఁగ నిందు నిల్వఁ దగదే ♦ చూడంగ మీయిల్లె కా
కమలాక్షా! మము మోసగింపఁ దగునా ♦ కారా దొరో యుష్మదా
గమవార్తఁ మునుమున్న పంప, నిట వేఁడ్కఁ నిల్వఁ బ్రార్థించెదన్. ౧౯౮౪

కం.కలవు ఫలమూలములు కొ,ల్లలుగా వివిధంబు లగుప♦లములు నిషాదుల్
వలనుగ శుష్కార్ద్రంబులు, వలసినయంతయును దేర ♦ వలతు లధీశా. ౧౯౮౫

కం.కావున నీసేనలతో, నీవును నేఁ డింద యుండి ♦ నిశ గడపి యిటఁ
వేవినఁ జనంగ నగు ధా,త్రీవర నాప్రార్థనంబు ♦ దీర్పు మటన్నన్. ౧౯౮౬

సీ. భరతుండు సంప్రీతిఁ ♦ బల్కు మద్గురుసఖా! యింతసేన నొకండ ♦ వెలమి గౌర
వింప నెంచితివి నీ♦వివిధకామంబులు, నిత్య మభ్యుదయ మై ♦ నెగడుఁ గాక
యన్నరసము కంటె ♦ నాదరణరసంబు, మేలు నీపల్కుల ♦ మెచ్చు వచ్చె
గంగ దాఁటఁగరాదు ♦ గహన మీదేశంబు, మాకు భరద్వాజ♦మౌనియాశ్ర
ఆ. మంబు దెరువు దెల్పు♦మా యన గుఁహు డనుఁ, బ్రకట శౌర్యఁ డైన♦రామభద్రు
నందు దుష్టబుద్ధిఁ ♦ జెంద వేనియు దాశ,వీరవరులఁ బుత్తు ♦ వెంట వత్తు.౧౯౮౭

గుహుఁడు భరతునుద్దేశంబు సంజేహించి యడుగుట.

ఉ.కారణ మేమి యిట్టు బలఁ♦గంబులతోఁ జన రాముమీఁదికిఁ?
దోరపుసందియంబు మదిఁ ♦ దోఁచె,ననఁ మినువోలె నిర్గలుం
డౌరమణుండు పల్కఁ నక♦టా నను నీవు నచించినట్టియా
క్రూరపుఁగాల మెన్నఁటికిఁ ♦ గూడకయుండెడుఁ గాక మిత్రమా. ౧౯౮౮

మ.అనుమానింపకు మయ్య నాయెడల మా♦యన్నఁ రఘూత్తంసునిఁ
జనకాభుఁ రఘురాముఁ దోడుకొని రా ♦ సన్నాహినై పోయెదఁ
జనునే నీమది వేఱుగాఁ దలఁపఁ? నే ♦ సత్యంబ యంటిం జుమీ,
యనుడుఁ నిర్భరసంప్రమోదభరితుం ♦ డై బోయతోఁ డిట్లనున్. ౧౯౮౯

ఉ. ధన్యుఁడ వీవ యోభరత ♦ ధారిణిలోఁ గన రాము నిన్నుఁ బోల్
మాన్యు లయత్న లబ్ధ మగు♦త్కోతలమెల్లఁ బరిత్యజింప సౌ
జన్యము వేర్తిఁ జూచెదు య♦శంబు ధ్రువంబు జగంబునందుఁ బ
ర్జన్యనిభుఁ రఘూత్తమునిఁ ♦ గ్రమ్మఱుపం దమి గొంటి గావునన్. ౧౯౯౦

మ. అని నల్లాపము లాడు చుండ రవి డా♦యం బోయె నస్తాద్రి యా
మినియుఁ వర్ధిలె సేన దీర్పఁ గుహుఁడుఁ♦ మిత్రాన్వయుం డర్థిఁ ద

మ్మునితోఁ గ్రమ్మఱఁ బోయె శయ్యకు గుణాంభోరాశి యుగ్గర్భభా
గ్యనిధేనుం డగుధర్మమూర్తి పొగిలెం ♦ గాకుత్థ్సచింతాన్యధన్.
కం.వనసహ్నితప్తపృషు,బును గోటరవహ్ని లోనఁ ♦ బొగిలి పొగిలి కా
ల్చినవిధమున సంతాపం, బనఘాత్ముకుహృదయ మంత♦కంతకు నేర్చెఁ్. ౧౯౫౫
కం.రవికిరణతప్తహిమగిరి, యవిరళముగ మంచుఁ గార్చు♦నట్టివిధమునన్
బ్రవితతశోకానలసం,భవ మగుచెమ్మటలు గార్చె ♦ భరతుఁడు మేనన్. ౧౯౫౬
సీ. ధ్యాననిద్రరశీలా♦తతులవినిశ్వాస,ధాతువులను దైన్య♦తరుచయముల
దుఃఖసారంగసం♦దోహములను బ్రమో,హానంతమృగములు ♦ నసహనీయ
సంతాపకీదకౌ♦షధుల సమాక్రాంత,మగుశోకగిరితల♦మందుఁ బడిన
భరతుండు దీర్ఘని♦శ్వాసముల్ పుచ్చుచు, దుర్మనుం డై దిక్కు♦ దోఁప కేడ్చు
అ. చుండె శమము లేక ♦ యెల్లఁ బోవుచు భ్రష్ట,యూథ మైనవృషభ♦మో యనంగ
గుహుఁడు వథనిఁ జూచి♦కుతిలపాటున నూఱి,డించుచుండె రాము♦నెంచుకొనుచు.

సుశ్రుతుఁడు భరతునకు లక్ష్మణుని వృత్తాంతము దెలుపుట.

తే. ఆదల నిషాదపతియు మ♦హానుభావుఁ, డైనలక్ష్మణుఁ గూర్చి యి♦ట్లాడఁ దొడఁగె
శరశరాసనకరవాల♦కరు వినిద్రు, భ్రాతృశుశ్రూషపరు నిట్లు ♦ పలికినాఁడ. ౧౯౫౭
తే. తండ్రి! నీకొఱకై సుఖ♦నంబు మేలి,శయన ముపకల్పితం బయ్యె ♦ సౌఖ్య మమర
నందుఁ జనినిద్రుంపు స్ర♦యూప మఱఁగ, విశ్వసింపుము నామాట ♦ విభుఁడ వీవు.
ఉ. మానిషగాఢపుస్ప! సుకు♦మారుఁడ వీ విట నున్న ఏ లలో
కావలయంప స్త్రీమ్మరెసి♦కర్కశచేష్టలు గాన జానకీ
జానిని జాగరూకత ని♦శాసమయంబున నప్రమత్తతన్
బూనికఁ గాచుచుండుదము ♦ పొమ్ము శయింపు యథాసుఖంబుగన్. ౧౯౫౯
ఉ. ఏమన రామకంఠుఁ బ్రియుఁ ♦ డోర్వఁడు నెందును లేఁడు నాకు నీ
భూమిని సత్య మిద్ది యన♦పోహము సత్యము ప్రీఁ బ్రమాణ మో
నీమహితాత్మసత్కృపఁ గ♦దే మహనీయ యశంబు ధర్మముల్
శ్రీమహితార్థము ల్బడయు♦శ్రేయము గందు సుమిత్రసంకనా ౧౯౬౦
ఉ. ప్రాణములు నేమ సల్లడల ♦ సజ్యశరాసనముల్ ధరించి సం
ప్రీతిగఁ గూర్మి మామకసు♦హృత్తమునిఁ్ సహదారు నప్రమా
దానగరక్షణ్ నాతుఁ జొసు♦రంగబలంబులు రాఁడు దాఁకి; వి
ఖ్యాతిగ నాదెసుంగని దొ♦కంటను లేదు సనాంతరంబునన్. ౧౯౬౧
ఉ. జంకకు మన్న లక్ష్మణుఁడు ♦ సన్నుత ధర్మపథంబు నెంచి ని
శ్శంకమనీష మాకుఁ గడు♦జాలి నచింఁ దొఱంగి,నట్లగూ

పంకజనేత్రుఁ డైనరఘు♦వర్యుఁడు సీతయు గొడ్డునేలపైఁ
బొంకక పవ్వళింపఁ గను♦కూర్కుట నే? నది యెట్లు సాధ్య మా? ౨౦౦౦

ఉ. కంటికి నిద్ర వచ్చునె? సు♦ఖం బగునే బ్రదుకైన? మానసం
బంటునె భోగముల్? ప్రియహి♦తా! దితిజామరకోటి నేనియున్
గెంటఁగఁ జాలుఁ గంటుగొనఁ♦గేలిగ నట్టిమహత్తుఁ డిందు వా
ల్లంటియుఁ దాను జీర్ణతృణ♦కల్పితశయ్యఁ బరుండి యుండఁగన్. ౨౦౦౧

చం.తపమునఁ గ్లేశపాటున వె♦తం గని యొక్కని నాశ్రితుల్యు నా
యపరిమితప్రతాపుని వ♦నాంతరవీథులఁ ద్రోచి యూచి దాఁ
గృపణతఁ బెద్దకాలము మ♦హిన్ మని యుండుట కల్ల; మిత్రమా!
విపుల యనాథయై చెడెము♦ వేగమ సత్యము చూచు చుండుమీ. ౨౦౦౨

కం.ఏడిచి యేడిచి హాయని, చేడెలు గాసిల్లిసొమ్మ♦సిలి పడ ధరపై
నేడుపురోద లే కానృపు,పీ డెల్లను నుండుఁ గాదె ♦ విగతధ్వని యై. ౨౦౦౩

కం.నవిశామణి కౌసల్యయు, జననాథాగ్రణియు నాదు♦జననియు నీరే
ఖని నైన నెల్లవారును, మని యుండుదురా యటంచు ♦ మది శంకింతున్.౨౦౦౪

కం.మనిన మనవచ్చుఁ జుమి నా,జనయిత్రి మనంబు నిల్పి ♦ శత్రుఘ్నునిపై
మన నేరదు దుఃఖంబున, జననుత వీరసుపు రాము♦జనని ఋణంబున్. ౨౦౦౫

శా.మించెఁ మించె గతించె సర్వమును భూ♦మీనాథుఁ డీరామునిఁ
గ్రించుం డై ధరణీశుఁ జేయకయె తాఁ ♦ గీడొందు నిక్కంబు, దా
మంచుం జేరి భజించి యానృపతి ని♦ర్యాణంబునం బైత్యకో
దంచత్కార్యము లెల్లఁ దీర్చెనరు సి♦ద్ధార్థుల్ దదాత్మోద్భవుల్. ౨౦౦౬

సీ. అక్కటా తండ్రికి ♦ నౌర్ధ్వదైహికములు, భరతశత్రుఘ్నులు ♦ పరఁగఁ దీర్చి
రమ్యచత్వరముల ♦ రమణీయపథములఁ, బ్రాసాదహర్మ్యాది♦భవనములను
వారముఖ్యలచేత ♦ వారణవాజుల, నవ్యతౌర్యత్రిక♦నాదములను
హృష్టపుష్టప్రజా♦బృందంబులను సర్వ,కల్యాణసంపూర్ణ♦కలనములను

తే. నిష్కటారామచయముల ♦ నిత్యనరస,మ్మాజమహముల నొప్పి పే♦రోజ నాదు
తండ్రి యే లెడియారాజ♦ధానియందు, సంచరింతురు వారలు♦సమ్మదమున. ౨౦౦౮

కం.తనప్రలినఁ దీర్చి క్షేమం,బున వర్తిలురాముతోడఁ ♦ బురికిఁ మరలఁ
జనఁ గలమే మేమును నా,యనుఁగుఁ జెలీ యంతపుణ్య♦మా మాకు నికన్.౨౦౦౯

కం.అని యీరీతి సుమిత్రా,తనయుండు మహత్తుఁ డార్తిఁ ♦ దరలుచుఁ బరిదే
వన మొనరించుచు నుండఁగఁ, జనియెఁ రే యెల్ల ♦ నేమి సంభాషింతున్.౨౦౦౯

కం.ఖరకఠినుఁడు దోఁప జడల, ధరియింపఁగఁ జేసి యన్న ♦ దమ్ముల నేనే
తరియింపఁ జేసితిని నీ,సురతటినిఁ సీతతోడ ♦ సుఖ మేపారన్. ౨౦౧౦

కం.కుంజరయూథపతుల్యులు, రొంజక జడలను ధరించి ♦ కొని వల్కలముల్
రంజిలుచుఁ గట్టి భూసుత,యుం జనుదేరంగఁ జనిరి ♦ యు గ్రాయుధు లై. ౨౦౧౧

గుహునిపల్కులు విని భరతుండు దుఃఖించుట.

సీ. అనవుడుఁ గైకేయీ♦తనయుఁ డాయప్రియ,ముల విని యాధ్యానా♦మున మునింగి
సింహాసంహాననుఁ డ♦ఖీణబలాఢ్యుండు, సుకుమారమూర్తి యు♦న్నురు మటంచుఁ
బొక్కి మూర్ఛిల వ్రాలెఁ ♦ బొడునఁ దోత్రంబునఁ, బడియెడియేనుఁగు♦పగిది నంత
సరసన యుండెడి♦శత్రుఘ్నుఁ డాతనిఁ,గౌఁగిటఁ బట్టి దుఃఖమునఁ బొగిలె

తే. భర్గ్యశోకార్దితలు నుప♦వాసకృశలు
భరతుతల్లులు నందఱు ♦ సరగ వచ్చి
పుడమిఁ బడియున్నసద్గుణిఁ ♦ గొడుకుఁ జూచి
యేడ్వఁగాఁ, గ్రుచ్చి కౌనల్య ♦ హితము దోఁప ౨౦౧౨

కం.కడుపారఁ గన్నబిడ్డను, గడుఁ బ్రేమ గలట్టితల్లి ♦ కౌఁగిటఁ గొనున
ట్లుడికెడిభరతుఁ దపోవతి, యడలుచు ని ట్లనియె శోక ♦ మారట పెట్టన్. ౨౦౧౩

చం.తనువున వ్యాధి లేదు గద ♦ తండ్రి! నచింపు, భవద్వశంబ యీ
యనఘకులంబు జీవితము ♦ ప్రాణము లన్నను నీవ మాకు, నీ
జనకుఁడు స్వర్గ మేగ రఘు♦చంద్రుఁడు కాననకుఁ బోవ దీన నై
నినుఁ గని కాదె ప్రాణములు ♦ నిల్పినదానను మేనఁ బుత్రకా. ౨౦౧౪

ఉ. అక్కట యేకపుత్ర నయి ♦ యూరట మొందెడినాదుపుత్రకుం
డొక్కట నాలితోడ విపి♦నోర్వికి నేగెడిచోట వింటి వే
మొక్కొ సుమిత్రపట్టియెడ ♦ నొండుప్రియేతరవార్తఁ దండ్రి! నీ
విక్కరణిం దపింప నిను ♦ నెవ్వరు దేర్చెడివారు నాయనా! ౨౦౧౫

కం.అని యేడ్వనొక్కమూర్ఖం,బునకుం దెలి యొంది మిగులఁ ♦ బొగులుచుఁ గౌస
ల్యను నూరార్చుచు గుహునిం, గని భరతుం డిట్టు లనియెఁ ♦ గళవళపడుచున్.

భరతుఁడు గుహుని సీతారాముల నిద్రాహారవిషయంబు లడుగుట.

సీ. మాయన్న యానాఁటి♦రేయి దా నెక్కడ, నవనిపై బవళించె ♦ నయ్య చెపుమ
వరసుకుమారి మా♦వదినె యెచ్చటఁ బండె, నుండె నెచ్చట లక్ష్మ♦ణుండు నఖుఁడ
దేని భుజించిరి ♦ దేనిపై శయనించి, రంతయుఁ జెప్పుమా ♦ యనిన గుహుఁడు
రాముని చరిత స♦ర్వంబును జెప్పంగఁ, గడఁగెను బహువిధ♦కశ్మలము

ఆ. లతులభక్ష్యములను ♦ నన్న పానాదులఁ, గొనుచు నేను బోవఁ ♦ గూర్మి మీఱి
నాదరించెఁగాని ♦ యంటఁ డొక్కటియును, ఋత్రధర్మ మాత్మ ♦ సంస్మరించి. ౨౦౧౭
కం.ఇచ్చుట యుచితము మాకుం, బుచ్చుకొనుట తగ దటంచుఁ ♦ బుణ్యాత్ముఁడు దా
మచ్చిక వచించి మరలం, బుచ్చెను నాయిడినవస్తు ♦ వుల నెల్ల నృపా. ౨౦౧౮
ఉ. ఆనల లక్ష్మణుండు విమ♦లాంబువులం గొని తేర సీతతోఁ
స్నాని యుపాస ముండె మఱి ♦ దక్కిననీరము నీయఁ దమ్ముఁడుఁ
దా వెను మువ్వ రంతట య♦థావిధి స్నానముతోడ సాంధ్యపూ
జావిధిఁ దీర్చ లక్ష్మణుఁడు ♦ చయ్యన దర్భలశయ్యఁ గూర్చినన్. ౨౦౧౯
కం.ఆపడకయందు రాముఁడు, త్రిస్థాపుత్రీయుక్తి నుండ ♦ సౌమిత్రియుఁ ద
చ్ఛ్రీపాదంబులఁ గడగియు, దాపున నిలఁబడక కొంత ♦ దవ్వుగఁ జనియెన్.

శ్రీరాముఁడు పరుండినస్థలమును గుహుఁడు భరతునకుఁ జూపుట.

కం.ఆరేయి రాముఁడును సీ,తారమణియుఁ బండినట్టి♦దర్భ లివే యా
గారతరువ్రమూలం బిదె, కూరిమిఁ గను మిందు నిద్రఁ ♦ గూరిరి వారల్. ౨౦౨౧
ఉ. సారతలాంగుళిత్రముల ♦ శాతకలంబకదంబపూర్ణతూ
ణీరములక మహోధనువు ♦ నిర్భరవృత్తి ధరించి చుట్టు సం
చారము జేసి కాచె రఘు♦సత్తము లక్ష్మణుఁ డెల్ల రేయి య
వ్వీరుని వెంట నంటితిని ♦ విల్లును బాణము లూని నేనునున్. ౨౦౨౨
కం.కునుకక తెప్పఁ వ్రాల్పక, వెనుకొని యాత్మీయు లెల్ల ♦ భృతశాస్త్రుఖులై
చనుదెంచిరి నావెంటన, యనఘూ కాచితిమి యిట్టు ♦ లాహారినిభునిన్. ౨౦౨౩
కం.అని గుహుఁడు పల్క సర్వం,బును విని భరతుండు మంత్రి♦ముఖ్యులతోడన్
జని యింగుదిమూలము రా,మునిశయ్యను జూచి యనియె ♦ మనుఁగుచుఁ జింతన్.

రాముఁడు పరుండినస్థలముం జూచి భరతుఁడు పరితపించుట.

ఉ. కంటిరె తల్లులార! రఘు♦కాంతుఁడు నాఁటిత్రియామ నిందు నీ
కంటకదగ్ధశయ్యపయిఁ ♦ గన్ను మొగిడ్చి శయించె, నల్ల దే
కంటిరె నల్లి యున్న యది ♦ కాయమురాపిడిగుర్తు లల్ల వే
యంటినఁ గందుమే నఁట కు♦శాస్తరణం బఁట! యేమి చెప్పుదున్. ౨౦౨౫
చం.అతులయశస్వి యై దశర♦థావనినాథతనూజుఁ డై జగ
త్ప్రనితమతి యై కులీనుఁ డయి ♦ దుర్భరవిక్రమశాలి యై జగ
త్పతి యగురాముఁ డాయజిన♦తల్పవరంబులఁ బండు నాథుఁ డీ
ఖీతిఁ గుశతల్పసీమ నెటు ♦ చేర్చెనొ మే నెటు నిద్రఁ గూరెనో. ౨౦౨౬

సీ. ప్రాసాదతతుల నుఁప్పరిగల విహరించు,నట్టిజే డుండెనే ♦ చెట్టునీడ
హైమతలాళి నుఁద్యానంబులం దుండు,ఘనుఁడు చరించెనే ♦ కటికినేల
మలయానిలము వీవఁ ♦ దలిరుఁబాన్పులఁ బండు,ధన్యుఁడు కూర్కెనే ♦ దర్భశయ్య
మంగళధ్వనులు చెఁలంగ మేల్కొనునృప,వరుఁడు మేల్కొనియెనే ♦ వాశితములఁ

తే. బ్రోదిచిలుకలపలుకుల ♦ మోదమునను,వినెడుపతి యెట్లు వినియెనో♦వికటసత్త్వ
పరుషరవముల వేనవేల్ ♦ప్రజలు గొల్వ,నుండునతఁ డెట్లు లుండెనో♦యెంటినిచట.

సీ. మొరసురాసేలయే ♦ వర్షహైమరాజత,ప్రాసాద మాయెనా ♦ రామ నీకుఁ
గఱుకుదర్భలప్రోవు ♦ నెఱిమించుమెత్తని,పానుపు లాయెనా ♦ భ్రాత నీకు
గారవృక్షముకొమ్మ♦లా రాణఁ బట్టున,నల్లినచేందువా ♦ యన్న నీకు
హోనుగాలియే ♦ యువిదలు వీచెడి,వింజామరలగాలి ♦ విభుఁడ నీకు

తే. వందిమాగధనుతిగీత♦వాద్యరవము, పరుషశాకనిదానమే ♦ పరమపురుష
కనకభూషణరాజిని♦స్వనము లకట, ఝిల్లికాగణరావమా ♦ శ్రీయుతాంగ.

కం.మతి మోస మయ్యెఁ గా కీ,ర్తి నిట్టిది సత్య మొండు ♦ చెలఁగునె, కలమే
నతిమోహపడితి నారఘు,పతి యేడఁ గటికి నేలఁ ♦ బండుట యేడన్? ౩౦౯

కం.తలఁపఁగఁ గాలముకొంచెను,బలిమము దైవంబు గాదు ♦ పరికింపఁగ నీ
యిల దాశరథిని రాముని, ఖలునట్టులు నిద్దురింపఁ♦గాఁ జేసెఁ గదా. ౩౦౩౦

కం.జనకునినుత యఁట దశరథ,జనపతికోడ లఁట రాము♦సతి యఁట ప్రియద
ర్శన యఁట యూసీతయు, వని నేలను బండె నింత♦పాపము గలదే. ౩౦౩౧

కం.ఇది మాయన్న పసుండిన,యది శయనము కఠినధరణి ♦ నటు నిటు పొర్లఁ
జెదరి నలంగెను బూరియు, మృదుతనునకు దర్భ శయ్య ♦ యే మనవచ్చున్. ౩౦౩౨

ఉ. జానకియుత్తమం బయిన♦శయ్య యిదే,యిట నామె సొమ్ములఁ
మేన ధరించియే బడలి ♦ నిద్దుర పొందె నటంచుఁ దోఁచెడిఁ
మానుగ నిందు నందు నవె ♦ మంజులకాంచనసూత్ర్యకేణువుల్
కానఁగ నయ్యెడిఁ, విధిని♦కారము నే మనవచ్చు దైవమా. ౩౦౩౩

ఉ. భామినియుత్తరీయ మిటఁ ♦ బట్టుకొనెం గనుఁగొంటిరే కుశ
స్తోమమునఁ దుకూలమున♦సూత్ర్యుఁదంతువు లిందు రాజిలెఁ,
నామదినాథ్వి యూసతికి ♦ నాథునిశయ్యయె సౌఖ్యదాయి యీ
నేమెయి నున్న నద్ది వగ ♦ పేది శయించుట సీత యియ్యెడన్. ౩౦౩౪

చం.కటకట యెంతపాపుఁడను ♦ గష్టపుజీవిని నానిమిత్తమై
కుటిలత రాఘవుండు దన♦కోమలితో నిటువంటిశయ్యపైఁ

గటికిధరిత్రి దర్భలను ♦ గన్ను మొగుడ్చుట గ్గల్లె దిక్కు లే
నటు వెత యింతకన్నఁ గల♦దా తలపోయఁగఁ గడ్డు భగ్నమౌన్. —౨౦3౫

ఉ. పుట్టును సార్వభౌమకుల♦ము న్వెలిఁగించుచు, లోకసమ్మతిం
బట్టుగ సర్వలోకహిత♦భావమునం జరియించె నీతికిఁ
బుట్టయి, యట్టినుండరుఁడు ♦ పద్మదళాతుఁడు రక్తలోచనుం
డిట్టికఠోరతల్పముప♦యిం బవళింపఁగఁ గల్లె నే మనన్. —౨౦3౬

కం.ధన్యుఁడు మహానుభావుఁడు, మాన్యుఁడు సౌమిత్రియే సు♦మా కష్టదశా
వన్యస్థలి నన్నను సౌ,జన్యమునఁ బెంట నంపె ♦ సమయజ్ఞుం డై. —౨౦3౭

ఆ. ధన్యురాలు సీత ♦ తనపతితోడుత, వనికి నేగెఁ గుతుక ♦ మునను సరగ
మనకుచేష్టఁదలఁప ♦ మనల రాముండు ప్ర,సాదదృష్టిఁ గనుట ♦ సంశయంబు.

ఆ. దశరథుండు విబుధ♦ధామంబుఁ జేరుట, రామవిభుఁడు గహన♦రాజిఁ బడుట
నారకాటి లేమి ♦ నల్లాడునావిక,పోలె ధరణితలము ♦ జాలిఁ బడియె. —౨౦3౯

సీ. వనవాసి యైనను ♦ వనజాతనేత్రుని, బావమరఱిత మాటఁ ♦ బత్తనంబుఁ
గొనఁ గోరఁ డెవ్వఁడుఁ ♦ గోరఁ జాలు న దెట్లు, ప్రాకారములు గాచు♦వారు లేక.
యేనుఁగుల్ గుఱ్ఱంబు♦ లేర్పాటు లేకయుఁ, దెఱచినగవఁకులు ♦ దెఱచి యుండ
దిక్కు లే కెదలను ♦ దక్కి మోదంబులు, ప్రజ లున్న యూపాడు♦పట్టనంబుఁ

ఆ. బగతుఁ డెవ్వఁ డైన ♦ భక్ష్యంబు విషమిశ్రి,తంబుఁ దినెడిజడుఁడు ♦ ధరణిఁ గలఁడె
మన్నిమిన్న మకట ♦ యిన్ని త్రిప్పలు వచ్చెఁ, బాచితంబుఁ జెప్పు♦వాఁడ వినుఁడు.

ఉ. పండెడ నింతనుండి తృణ♦పర్ణచయంబున నొండె భూమి♦పై
నొండె, ధరించెఁ జడల ♦ నూనెడ నారల నెల్ల వేళలఁ,
బండుతిఁ గందమూలములఁ ♦ బ్రాణము నిల్పెదఁ, దక్కు కాలమే
నుండెద హాయిగా ననిని ♦ నోరిమి నన్నవ్రతిజ్ఞఁ దీర్చెదన్. —౨౦౮౧

ఉ. ఏలెడుఁ గాక రామవిభుఁ ♦ డీయిల లక్ష్మణుతోడ, నన్నకై
వాలినభక్తిఁ గాననని♦వాసముఁ జేయుచు నాకుఁ దో డగుఁ
బాళిని బిన్న తమ్ముఁ, డట ♦ బ్రాహ్మణముఖ్యు లయోధ్యలోన సీ
తాలలనేశుఁ బట్టము యు♦థావిధిఁ గట్టి సుఖింత్రుగా కెవన్. —౨౦౮౨

ఉ. దేవతలార! మ్రొక్కెదను ♦ దీర్ఘుఁడు నాయభికాంక్షితంబు నే
నావిభు రామచంద్రచర♦ణంబుల వ్రాలి యనేకరీతులఁ
వావిరివేఁడుకొందు, రఘు♦వర్యుఁడు నామతిఁ బోవఁ డేని నే
నే వని నుందు నందు, సతఁ ♦ డేటికి నన్ను నుపేక్ష సేసెడున్! —౨౦౮3

మ. అనుచుఁ వేఁగుచు నుండ వేగుటయు నా♦క్షౌధీశసూనుండు త
మ్ముని శత్రుఘ్ననిఁ జీరి రేయి గనులఁ ♦ మోడ్వంగనఁ రామచిం
తనచే; నాగుహుఁ దోడితెమ్ము తటినిఁ ♦ దాఁటించుఁ గా కెల్లవా
రిని నా జాగరణంబ నా కనుచు నీ♦రీతిం బ్రసంగించుచోన్. ౨౧౪౪

ఉ. వచ్చి గుహుండు గే ల్మొగిచి ♦ స్వస్థత రేయి నదీతటంబునం
బుచ్చితివే సుఖంబొకొ చ♦మూతతి కంచును స్నే హయుక్తి వా
క్కుచ్చిన నేమ మెల్లరకుఁ ♦ గూరిము నీదుసపర్య లెల్ల మా
యిచ్చకు నెక్కె, గంగఁ దరి♦యింపఁగఁ జేయుము మమ్ము నెల్లరిన్. ౨౧౪౫

కం.అని తీవరించి పలికిన, విని గుహుఁడుఁ నగరి కేగి ♦ వే వేగమ త
జ్జనములఁ గని లేలెం డిఁకఁ, బనిగొని నావలను బూన్పుఁ ♦ బదఁడీ మీరల్.౨౧౪౬

భరతుండు గంగానది దాఁటుట.

తే. సేన దాఁటింప వలయును ♦ శీఘ్ర మనఁగ, వారు రాజాజ్ఞ దలఁదాల్చి♦పంచశతము
నావలను దీర్చి పెద్దఘం♦టలు గవాక్ష, ములు పతాకలు కంబళ♦ములునుగలిగి

తే. స్వ స్తికం బనుపేరఁ బ్ర♦శస్తిఁగాంచు,గొప్పనావల నిల్పిన ♦ గురులు విప్ర
జనులు మున్ను గఁ దల్లులు♦సకలసతులు, నెక్కి రందఱుఁ గుతుకంబు♦లెదకు నెక్క

తే. అన్ని నావలలోన మే ♦ లగుచుఁ బొండు,కంబళంబులు పఱిచిన♦క్రమ్మఱుంటి
కానినాపంబు చెన్నగు♦దాని గుహుఁడు, తేరి రాజకుమారులు♦దీవరముగ

సీ. ఆరోహణ మొనర్ప ♦ నావల శకటముల్, వస్తువు లన్ని యుఁ ♦ బడవలందు
నెక్కింప నవ్వేళ ♦ నే మున్న నే మున్న, యని యేట దిగియెడి♦యట్టివారి
తమనివాసంబుల ♦ దహియించుసవ్వారి, నాపాత్ర యిది యిద్ది ♦ నాది యనెడి
వారి పెన్నులివు ద్యో♦షధ మంచె బెస్తలు, గాలిచాఁపల నెత్తఁ ♦ గదలి చనియె

ఆ. సతులతోడఁ గొన్ని ♦ శకటాళితోఁ గొన్ని, హరులతోడఁగొన్ని ♦ యానయుగ్య
తతులతోడఁ గొన్ని ♦ తరు లేగి వింతగ, దించె గంగయవలి♦తీరమునను. ౨౧౫౦

కం.జంగమధరణీధరము ల,నంగఁ బతాకములతోడ ♦ నాగము లరిగెఁ
రంగుగ బరికాండ్రురతో, గంగానది నీదికొనుచుఁ ♦ గమనీయగతిన్. ౨౧౫౧

ఉ. కొందఱు దాఁటి రీదుచును ♦ గొందఱు తెప్పలమీఁదఁ బోవుచుం
గొందఱు మ్రాఁకు లండఁగొని ♦ కొందఱు కుండలపైఁ బరుండియుఁ
గొందఱు యానపాత్రములఁ ♦ గొందఱు కోలములం దరించి రా
యందఱు వారి వారి కను ♦ వైన తెఱంగులఁ బెక్కు రీతులన్. ౨౧౫౨

భరతుఁడు భరద్వాజమహర్షిని సందర్శింపఁ బోవుట.

ఉ. అ మ్మెయి నేగి యందఱు ప్ర♦యాగ వనమ్మును మైత్ర మైనమా
ర్గమ్మునఁ జేరి రంత నుచి♦తస్థలమం దొగి నెల్లవారి సౌ

ఖ్యమ్ముగ నుండఁ బంచి మను♦జాధిపుఁ డాత్మపురోహితాళితో
సమ్మతిఁ బాదచారి యయి ♦ చయ్యనఁ బోయె ఋషిప్రకాండమున్ ౨౦౫3
తే. జ్ఞానవృద్ధుఁ డపోవృద్ధు ♦ జంభదమన,వరపురోధ భరద్వాజుఁ ♦ బ్రవయుఁ జూడఁ
బోవుచో మహానివర్యుప్ర♦భూతరమ్యనగవిరాజిత మైనవ♦నమ్ముఁ గనియె. ౨౦౫౮
చం.కని యొకకోనునంద జన♦కాండము నిల్వఁగఁ బంచి, శస్త్రముల్
ధనువును వీడి, మేనఁ బరి♦ధానము మీఁదికి నుత్తరీయముం
బూనరఁ, బురోహితాగ్రుఁ డయి ♦ పోవ వసిష్ఠునిఁ జూచినంత నా
సనమునునుండి డిగ్గి తన♦చ్ఛాత్రుల వర్ష్య మొసంగఁ బంచుచున్. ౨౦౫౯
సీ. మునిభరద్వాజుండు ♦ ఘను వసిష్ఠునిఁ జేరి, యాతనిపిఱుఁదన ♦ యరుగుదెంచి
తన కభివాదనం♦బును ఘటించినవాని, దశరథనుతుఁ డని ♦ తలఁచి మదిని
నానుపూర్వ్యంబుగ ♦ నర్ఘ్యపాద్యంబుల, ఫలముల నొసఁగి నీ♦బలములకును
గోశమిత్రాళికిఁ, ♦ గుశలమఁకా యని, ప్రశ్నించి దశరథు♦పా యెఱింగి
తే. యుండుటను దాని నడుగక ♦ యుండె నంత
భరతుఁడు వసిష్ఠుఁడును మునిఁ ♦ బఱిహరిణ
వృష్ఠదేహోగ్నులకు నెల్ల ♦ వేఱు వేఱఁ
గుశల మడిగిన నాయన ♦ కుశల మనుచు. ౨౦౫౬

←→ భరద్వాజుఁడు భరతునిరాకకుఁ గారణ మడుగుట. ←→

చం భరతునిఁ జూచి రాఘవుని♦పైఁ గలరక్తిని బల్కు, నేలుచున్
ధరణిని నీవు వచ్చినని♦దాసముఁ జెప్పము, నీదుచర్యలఁ
దురితము దోఁచె, రామవిభుఁ ♦ దొయ్యలితో ననుజాతుతోడుతఁ
జిరవనవాసిఁ జేసె గద ♦ స్త్రీవశుఁ డై నినుఁ గన్నయాతఁడున్. ౨౦౫౭
ఉ. పొమ్మనినంత మా ఱనక ♦ పోయెఁ గదా పదునాలుగేండ్లు దా
సమ్మతిఁ గాన నుండఁగఁ బ్ర♦శస్తచరిత్రుఁ డపాపశీలికిఁ
దమ్మున కెగ్గుగూర్చి వసు♦ధాతల మెల్ల నకంటకంబుగా
నెమ్మది నేల నెంచితివె ♦ నిర్దయవృత్తిని గైకనందనా! ౨౦౫౮
కం.పాపార్జితంబు నింతటి,తీపా నీ? కనిన నతఁడు ♦ దీనుం డై బా
ష్పాపూర్ణనేత్రుఁ డై య,త్తాపనుఁ గని యిట్టు లనియెఁ ♦ దడఁబడఁ బల్కుల్.
చం.అకట మహానుభావ! నినుఁ♦నంతటివాఁడును నిట్టు లెంచ వీ
తకలుషు వ్యర్థజీవిని గ♦దా? యొకపాపము లేదు నాయెడ;
వికటకఠోరవాక్కులను ♦ వీనులఁ గ్రుచ్చుట మేలె? కైకపు
త్రకుఁ డనునింద దప్ప నొక♦తప్పును గల్గదు సుమ్ము నాయెడన్. ౨౦౬౦

ఆ. నేను లేనివేళ నిష్ఠుర మై నాదు,జనని సల్పినట్టి♦చెనఁటిచేత
నామశంబు గాదు♦ నాయిష్టమును గాదు, దాన శంతసంబుఁ♦ బూన నెడను.

ఉ. పోవుచు నున్నవాఁడ రఘు♦పుంగవుఁ దోడ్కొనిరా నయోధ్యకున్
భావనశీల! యీయనఘు♦పాదయుగంబులమీఁద వ్రాలి న
ద్భావమునన్ క్షమింపు మని♦ ప్రార్థన సేయఁగఁ బూనినాఁడ; నీ
తావిభుఁ డిప్పు డెచ్చట యు♦థానుఖవృత్తిఁ జరించుఁ జెప్పుమా ౨౦౬-౨

చం.స్థిరకృప నన్న నంతట వ♦సిష్ఠుఁడు లోనగువారు వేఁడినన్
భరతునిఁ జూచి మాని యిటు♦ పల్కెను రాఘవవంశ్య! నీకు నీ
గురుహితవృత్తియున్ దమము♦ నోవిదసాధ్వనుయాయితల్ దగున్
బరఁగును నిత్యకీర్తివసు♦ భాసురతేజ జగత్త్రయంబునన్. ౨౦౬-3

చం.ఎఱుఁగనివాఁడఁ గాను ఫర♦ణీశ్వరనందన! నీమనంబు, నే
నెఱిఁగియు నీకుఁ గీర్తి ఘటి♦యింపఁగ బుద్ధి దృఢీకరింపఁగా
బిఱుసవ నాడినాఁడఁ; బృథి♦వీజయుఁ దమ్ముఁడుఁ గొల్వ రాముఁడున్
వఱలెడిఁ జిత్రకూటగిరి♦వర్యమునన్, నిజ మే నెఱుంగుదున్. ౨౦౬-౪

కం.ఈపూఁట నిందు నిల్వుము, నీపరిజనమంత్రిజనులు♦ నీవుఁ బ్రియమునన్
రేపాఁటి షోవఁ జను నీ,తావతిఁ గనఁ గామితార్థ♦దానప్రవణా. ౨౦౬-౫

కం.అనవుడు నట్టులకా యని, జనపాలతనూజుఁ డాని♦శ నిలిచె నటన్
మునియాతిథ్యార్థము ప్రా,ర్థన మొనరుప నాతఁ డాభ♦రద్వాజు ననున్. ౨౦౬-౬

కం.ఇచ్చితిరి పాద్య మర్ఘ్యం, బిచ్చితి రాతిథ్య మడవి♦ నెసఁగెడిదానన్
సచ్చరితా! తుష్టుఁడ నన, మచ్చిక నగ వంకురింప♦ మాని వచించెన్. ౨౦౬-౭

ఉ. ఏమియొ కొంచె మిచ్చుటనె♦ తృప్తి నహించితి, వే నెఱుంగుదున్;
భూమిప! నీకు సేనకును♦ భోజన మీయఁగ వేడ్క యయ్యెడున్
నామతి నీవు పోవుట ఘ♦నంబు ముదం బిడు నాకు, వాహినీ
స్తోమము దూరమం దిడితి♦ తోడ్కొని రా వది యేల నావుడున్. ౨౦౬-౮

చం.మునివర! మీభయంబునఁ జ♦మూనివహంబులఁ దేను, రాజ్యలో
జనపతిపుత్రులేని జే♦నంబునఁ దాజ్యముచేత మే లగున్
మునివిషయంబు,లశ్వకరి♦ముఖ్యబలాంగము లాశ్రమోటజా
వనిరుహపాళిఁ దీర్చు నని♦ వచ్చితి నొంటరిగాఁగ, నం చనన్. ౨౦౬-౯

కం.వలదు తడ వింక సేనలఁ, బిలిపింపు మటంచు మాని♦ ప్రియమునఁ బలుకన్
బలఁగం బంతయు రా రఘు,కులముఖ్యుఁడు పనిచె నంతఁ♦ గుతుకము మీఱన్

భరద్వాజుండు భరతునకు విందుపెట్టుట.

సీ. ఋషినరేణ్యుండగ్ని♦గృహమునఁ జొచ్చిము,మ్మాఱు వార్చియు ముఖ♦మార్జనంబు
నిరుమాఱు సల్పి భూ♦వరున కాతిథ్యార్థ, మయి విశ్వకర్మ నా♦హ్వానఁ మొనరఁ
జేసి యాతిథ్యంబుఁ ♦ జేసెద సేనకు,విశ్వకర్మయుఁ ద్వష్ట ♦ వేగ వచ్చి
గృహసంవిధానంబు ♦ నిష్పచ సేయుఁడు, శక్రాదిదిక్పతుల్ ♦ సకలవస్తు

తే. తతుల నరయుఁడు ప్రాక్కు-ప్ర♦త్యక్కు-లందు, మింట నేలను గలిగిన♦ మేటినదులం
గొన్ని యిట్టుజలంబులఁ ♦ గొన్ని సురను, గొన్నిమై రేయముల నిటఁ♦గూర్చుఁగాక.

సీ. దేవగంధర్వవి♦శ్వావసుహూహూఁడు, హాహుండు నుభయవి♦ధాప్సరసలు
విశ్వాచియు ఘృతాచి ♦ వినుత యలంబుస, నాగదంతయు హేమ♦నగనివాస
హేమయు మిశ్రకే♦శీడ్యనామ్నియు మొదల్,బ్రహ్మేంద్రులనుగొల్చు♦పద్మముఖులు
తుంబురుఁ డాదిగాఁ ♦ దో డొప్ప మేళంబు, తో రండు ధనదుని ♦ తోషణదమ

తే. వస్త్రభూషణసత్పత్ర♦వంత మంగ
నాఫలము నైన చైత్రవ♦నంబ రమ్ము
చంద్రుఁ డొసఁగుత భక్ష్యభో♦జ్యములు లేహ్య
చోష్యములు వివిధాన్నముల్ ♦ చొప్పు చెడక. ౩౦౭-౨.

కం.పలుతెగ లగుపూవులచేఁ, జెలువగుమాల్యములు సురయు ♦ సిద్ధరసముతోఁ
దులితము లగుపేయంబులుఁ, గలిగింపఁగ నలయు శశి స♦కలమాంసంబుల్.

చం.అనుచు సమాధియుక్తుఁ డయి ♦ యమ్మని శిక్ష స్వరంబు తప్పకా
ష్ఠను గరముల్ మొగిడ్చి జప♦తత్పరుఁ డౌచును బ్రాఙ్ముఖుండునై
వినుతి యొనర్ప దేవతల ♦ వేఱుగ వేఱుగఁ బేరువాడి చ
య్యన మలయాద్రిదర్దురను♦ఖానిల మయ్యెడ వీచె హాయిగన్. ౩౦౭౪

కం.కురిసెను బువ్వులవానలు, మొరసెను దుందుభులు దిశల♦ముఖముల నెందున్
బెరసెను దివ్యామోదము, నెరసెను నచ్చరలపిండు♦నృత్యము లంతన్. ౩౦౭౫

ఉ. అచ్చరమచ్చకంటుల ల♦యాన్వితహారినుఖావహంబు నా
నచ్చపువీణనాదముల♦యం గెఱిఁగించెను వారికాకలన్
మెచ్చులు గొల్పునారవము ♦ నిచ్చినయంతన సేన లెల్ల నిం
పెచ్చఁగఁ గాంచి రచ్చటను ♦ హృద్యము నాగృహసంవిధానమున్. ౩౦౭౬

తే. ఉర్వి సమతను గనె నైదు♦యోజనములు, నీలవైడూర్యసన్నిభ♦స్నిగ్ధశాద్వ
లంబులొప్పారె నందు చి♦ల్వంబు వెలఁగ,మాదిఫలములు పసనలు♦మాపిడులును.

కం. వెలసెను నట నుసిరికలును, ఫలయుక్తినిజైత్రవనము ♦ పఱి తెంచె నద్దుల్
విలసితతటగతతరుసం,కలితంబులు నగుచు నటకుఁ ♦ గ్రన్నన వచ్చెన్. ౩౦౭౮

సీ. చదరపుటింట్లుఁ గుం♦జరవాజిశాలలుఁ దోరణంబులు, హర్మ్య♦వారములును
సితమేఘనిభములు ♦ భృతతోరణంబులు, శుక్లమాల్యాకృతుల్ ♦ సురనువాస
నాన్వితంబులు చతు♦ర్వ్రముల్ విశా,లంబులు శయనాస♦నంబులు మఱి
యానముల్ దివ్యర♦సాంచితాన్నంబులు, వస్త్రముల్ నిర్మల♦భాజనములు

తే. నైనరాజగృహంబులు ♦ నమరి యుండె
స్నానభోజనవసతులు ♦ శయనగృహము
లొప్పె భరతుండు తప్పవ♦నోత్తమంబుఁ
జొచ్చె మునియాజ్ఞ మునిశక్తి ♦ మెచ్చుకొనుచు. ౨౦౭౯

చం. అనుచరమంత్రియుక్తిని నృ♦పాసనముఁ వ్యజనంబు ఛత్రముఁ
గని యటఁ గైకయీసుతుఁడు ♦ గాఢతరం బగుభక్తి వానికిఁ
జనుచుఁ బ్రదక్షిణంబు రఘు♦చంద్రుఁ దలంచుచుఁ జామరంబుఁ గై
కొని సచివాసనంబునను ♦ గూరిమి మీఱఁగఁ గూరుచుండినన్. ౨౦౮౦

తే. మంత్రులుఁ బురోహితులును గ్ర♦మంబుగాఁగఁ
గూరుచుండఁగ నారాచ♦కోమరు వెనుక
సైన్యపతియుఁ బ్రశాస్తయు ♦ సరస నుండి
రంత దివ్యప్రభావమ♦హర్షి మహిమ. ౨౦౮౧

ఆ. ఆముహూర్త మంద ♦ యచ్చటఁ బాయస,కర్దమితము లేర్లు ♦ కైకతనయు
డాపునందుఁ బాఱె ♦ నాపగాతటములఁ, బొండుమృద్విలిప్త♦వసతు లమరె.

కం. నురకంజాతులు దివ్యా,భరణవిభూషితలు బ్రహ్మ♦పనుపున నపుడే
యిరువదివేవురు వచ్చిరి, యరు దందుచు నుండఁ జూచు♦నట్టిజనంబుల్. ౨౦౮౩

కం. పవడంబులచే నవర,త్నవితానముచేతఁ గాంచ♦నంబున సొబ గా
వివిధాలంకృతు లొప్పఁగ, నవలా లేలెంచి రర్థ♦నాథునియాజ్ఞన్. ౨౦౮౪

తే. మనుజ నెవ్వీరు సోకిన♦మాత్రలోన, వెట్టి పట్టినయటు లగు ♦ వికలమతిని
నట్టియచ్చర లరుదెంచి ♦ రమరవనము,నుండి యిరువదివేవు ర♦త్యుత్తనమున.

కం. తుంబురునారదగోపులు, డంబున నీరేజహితు వి♦డంబించెడివా
రింబుగఁ బొడిరి మునియా,జ్ఞం బృథివీనాథతనయు♦నన్నిధియందున్. ౨౦౮౬

తే. మిత్రకేశి యలంబుసా♦మానేత్ర, పుండరీకయు వామన ♦ పోడిమిగను
భరతుముంగల నాడిరి ♦ పలుతెగ లగు,చైత్రరథవనసుమము ల♦చ్చటికి వచ్చె.

కం. మారేడులు మార్దంగికు, లై రావులు నర్తకులుగ ♦ నై తాండ్రలు నిం
పారంగఁ దాళధరులై, యా రేయిముదంబుఁ గూర్చె ♦ నమ్మునిముదలన్. ౨౦౮౮

తే. తాలతిలకంబులును నక్త♦మాలకములు, సరళములుఁ గుబ్జ లగుచును ♦ సంచరింప
స్త్రీలరూపంబులం గొని ♦ శింశుపలును, నుసిరికలును జంబూద్రుమ♦వినరములును

తే. మాలతీమల్లికాజాతి♦మంజులతలు, నమ్మహామునినిర్మిని♦యాశ్రమమున
శ్రవ్యేతర మైనసూక్తుల ♦ శ్రవణపర్వ,ముగనుభాషించి సుందర♦మూర్తులొప్ప

మ. మదిరాపాయులు! రండు త్రాగుఁ డిదిగో ♦ మద్యంబు, నాఁకొన్నవా
రిదిగోఁ బాయస మారఁ గ్రోలుఁ, డివె ♦ స్వేచ్ఛ్ మాంసముల్ మెక్కుఁడీ,
పదఁడీ యంచును నొక్కనొక్కనికి శం♦పాదేహా లెన్నండ్రు స
మ్మద మారం దలయంటి న ల్గిడుచు నం♦భఃపూరముల్ పోయుచున్ ౨౦౯౧

చం. జిలుఁగుమడుంగు లిచ్చుచును ♦ సీవిరులం గొని ప్రక్క నిల్చుచున్
గలికి సురన్ సుపాత్రములఁ ♦ గస్తురఁ గ్రోలఁగ నిచ్చి యిచ్చి యి
చ్చెలువున సంచరింప మునిశిక్షితవాహనపుల్ గబాళ్వెజా
ళులకును మేపు వెట్టిరి య♦లోభగతిన్ ఖరభద్రజాతికిన్. ౨౦౯౨

కం. పేలలతో సారాయము, వాలాయము గలిపి చెఱుకు♦పా లిడిరి మహీ
పాలకసేనావాహన,జాలంబుల కెల్ల వెక్క♦సం బగుదాకన్. ౨౦౯3

ఉ. కట్టరు రౌతు లశ్వములఁ ♦ గట్టరు మావిటివాండ్రు దంతుల
బొట్టలు నిండ మెక్కి పడి ♦ పొర్లుచు గుస్త లెఱుంగఁ జాలమిన్
దొట్టినసప్తకామములఁ ♦ దోగముగాఁ దని వొందిరి నెండి కే
ల్పట్టి వియచ్చరాంగనలు ♦ బల్విడి వెంబడి రాఁగ సైనికుల్. ౨౦౯౪

ఉ. పోమిఁక దండకాటవికిఁ ♦ బోమ యయోధ్యకు నందు మియ్యెడఁ
జేమము గల్గుఁ గాత నృప♦శేఖరుఁ డారఘురామమూర్తికిఁ
జేమము గల్గుఁ గాక యల♦కేకయరాజతనూజపట్టికిఁ
బోమిఁక వార లెట్లయినఁ ♦ బోదుము గాకని కూఁతపెట్టఁగన్. ౨౦౯౫

సీ. ఆడెడివారును ♦ బాడెడివారును, గూడెడివారును ♦ వీడువారు
నవ్వువారును మదిఁ ♦ గ్రొవ్వువారును బరు,వెత్తువారును బూవు ♦ లెత్తువారు
నయి యెల్లసైనికుల్ ♦ నాక మియ్యది పొ మ్మటంచుగర్జింపఁ బ్ర♦హ్వారితమతిఁ
దిని యుండియును నన్న♦మును మఱి తినఁగోరి,యును గడ్పు లేమికి ♦ నుమ్మలింత్రు

తే. చేటులును బరిచారికల్ ♦ చేడియలును
నూతనాంబరములఁ దాల్చి ♦ రాతతముగ
మునికృతాన్నంబు దక్క నశ్వనముఁగోన
రాజవేయరు ప్రాయ్యు లా♦రాజభటులు. ౨౦౯౬

కం. మావులు ఖరములు లొట్టెలు, గోవులు మృగసంతతులును ♦ గుంజరములు నా
నావికిరంబులు నాపో, కావటిల♦ముదముఁగాంచె ♦ నాసమయమునన్. ౨౦౯౭

కం.తల మాసిన మెయి మాసిన, వలువలుమాసినవరుండు ♦ పరికింపఁగ నం
బులముల్ల లేఁ డొకఁడును నా,కలిగొన్న యతండు లేఁడు ♦ కలికంబునకున్.

కం.వలుదెగ లగుపలనిచయము, బలుతెగ లగుఫలచయములు ♦ బహుకుసుమగణో
త్కలితధ్వజములు బంగరు, తెలె లొప్పెను వేనవేలు ♦ దివ్యము లగుచున్.

సీ. వనపార్శ్వములఁ బొలు ♦ పరిరుచిమంతంబు, లమలశోభనవులు చ ♦ న్నవియఁబిదికె
మ్మెరేయపాయస♦మాంసకూపంబులు, పెక్కులైయొప్పె న♦ల్లిక్కులండుఁ
గుక్కుటంబులయుఁ గే♦కులయు జింకలయును, వండినమాంసముల్ ♦ నిండియున్న
బంగారుపాత్రముల్ ♦ రంగారుచెఱుకుపాల్, బొవులు స్నానసం♦భావ్యము లగు

ఆ. సురభికుంకుములును ♦ గున్నిపిండులు నుష్ణ,జలము లమరె మేలి♦గొలఁకులందు
దంతధావనార్హ♦కాంతకుర్చాకృతు, లైనపుడక లెసఁగె ♦ నన్నికడల. ౨౧౦౦

కం.ఆవులమావులమెత్తలు, దేవులు కమలోత్పలసుమ♦బృందంబులు నై
పావనజలములు గిలనఁ, బొవులు మడుఁగులును శస్త్ర♦నిర్గము పీటల్ ౨౧౦౧

కం.మంచంబులు బంగారపు,గంచములు రసాలరసము ♦ గల డిగ్గియలుఁ
మంచిలసంగము లేలా,సంచయములుఁ గస్తు బెరుఁగు ♦ జానగుకడవల్. ౨౧౦౨

కం ముచ్చెలును బొవుకోళ్లును, నచ్చపుఁగిఱుచెప్పు లొప్పె ♦ నద్దము లమరెఁ
మె చ్చిపుకాటుకబరణులు, నిచ్చలొలఁది దువ్వెనలును ♦ నెన్నియొ యుండెన్.

కం.తూర్ణంబుగ భక్షితములు, భిన్నంబులు గావుటకును ♦ జిత్రౌషధసూ
ర్ణీంబు లయినజలములుఁ, బూర్ణంబులు నైనస్థలులుఁ ♦ బొలుపారె సటన్. ౨౧౦౪

కం.కలఁబోలుచు సడ్డుశ్మ్మె, చెలువం బగుమూనిసర్య్ ♦ చేసినవిందుఁ
దిలకించి యూజనంబులు, వలుకఁ దనము గానివింత ♦ పాటుం గాంచెన్. ౨౧౦౫

కం.నందనమున నన్నృ తాంధో,బృందంబులహూఁక్రి నెలమి ♦ వెలయుచు మునిసం
క్రందనుననమునఁ దజ్జను, లందఱు విహరింప రేయి ♦ యంతయుఁ బోయెన్.

కం.గంధర్వులు బృందాంక,సింధురయూనలును నదులుఁ ♦ జిక్కి సవి తపో
బంధురుఁ డగుముని యూజ్ఞ వ,సుంధర విడి దివికిఁ జనియె ♦ సురచయములతోన్.

ఉ. త్రావినమత్తు మెక్కి నిఁపు ♦ దార్థము నిక్కు మెయిఁ ధరించున
ప్పావులతావి మేనఁ గడుఁ ♦ బూసినగంధమురీవి దివ్యభూ
షావిభవంబు వస్త్రములు ♦ సంచయముల్ పొలుపార సైనికుల్
రే విలసిల్లినట్టులె స♦లీలగ నుండిరి సర్వ మెంచుచున్. ౨౧౦౮

కం.భరతుం డీగతి రాలిరి, పరివారముతోడఁ గడపి ♦ వసువాతఁ జనెఁ
డరిసింప భరద్వాజుని, బరమర్షియు సతనిఁ జూచి ♦ పరమప్రీతిన్. ౨౧౦౯

ఉ. రాతిరి మావనంబునను ♦ రాజకుమారక! నీకు సౌఖ్యముం
బ్రీతియుఁ గూడెనయ్యా? చెపుఁ♦మీ భవదీయుల కాతిథేయముఁ
జేతము తెప్పు రంజిలఁగఁ ♦ జేసె నొకో? యన నమ్రుఁడౌ మ భూ
శేత నిజాశ్రమంబు విడి ♦ నిర్గతుఁ డౌమునితోడ ని ట్లనున్. ౩౧౧౦

భరతుఁడు భరద్వాజర్షిని రామాశ్రమంబునకుఁ ద్రోవ యడుగుట.

ఉ. సన్నుతశీల! రాత్రి సుఖ♦సంపద జేలిరి యెల్లవారు, భో
గోన్నతి నిట్టి దట్టి దని ♦ యోపి వచింపఁగ నావశంబె, సం
పన్నము సర్వముఁ, సచివ♦వ్యయులకుఁ జనపాళికిఁ నుశా
ల్యన్నము లాదిగా శుభప♦దార్థములం దని పయ్యె మాకునున్. ౩౧౧౧

కం. అన్నను గనుతమకంబున, నున్నాఁడను సెల వొసంగు ♦ మోమునివర్యా!
విన్నపమునాలకించి ప్ర,సన్నుఁడ నై మైత్రిసృష్టి ♦ సాగింపు ననున్. ౩౧౧౨

ఉ. ఎక్కడ నున్నవాఁడొకొ ము♦నీశ్వర రాముఁడు, మూర్ధ మెట్టియో?
యిక్కడ కెంతదూర? మిపు ♦ డేగఁగఁ గోరెద, వన్న మూని యీ
ప్రక్కన యోజనస్వయము♦పై నఱయోజన మేగఁ గానలో
జక్కఁగ నిర్జనం బయిన♦చాయ, నటఁ నయనాభిరామ మై ౩౧౧౩

సీ. చిత్రకూటం బనఁ ♦ జెలువారు నగ మొండు, దానికి నుత్తర♦తలమునందు
సుందరతరులతా♦బృందకందిలనది, యందాకినీనది ♦ యందగించు
నానదీనికటంబు♦నం దుండుఁ జిత్రకూ,టం బను శైలంబు ♦ ఁ బంబుమీఱి
యాశైలంటి నడుమను ♦ నాశ్రమంబునఁ దండ్రి'నీయన్న పసియించు♦నిక్కమిదియు

ఆ. నిట్లు దక్షిణముగ ♦ నేగును చ వ్వేగ, సవ్యనక్షిణముగఁ ♦ జను నొకొండు
బాట దానియందు ♦ బ్రాఁగంబు నఁటఁపు మ,చ్చోటఁగనెదు రాము♦సుగుణధాము.

సీ. ఇట్లు భరద్వాజుఁ ♦ డేగుమార్గంబును, దెలుపఁగ దశరథు♦దేవు లెల్లఁ
దమయూనములు డిగ్గి ♦ తద్విప్రవరుఁ జుట్టి, కొలిచిరి కౌసల్య ♦ పలుకవాఱు
చిక్కి నమేనితోఁ ♦ బ్రక్క సుమిత్ర రా, మునిపాదయుగళికి ♦ మ్రొక్కి నిలువ
వ్యర్థకామయు లోక♦సర్గవిగర్హ్యు, క్రై మ్రొక్కిడి బుమి♦లోకపతికి

ఆ. సిగ్గుచేత భరతు♦చెంగట నిలిచిన, భరతుఁ జూచి యిట్లు ♦ పలికెఁ దపసి
దివసనాథవంశ్య ♦ తెలుపవే మాతల్లు, లెచ్చ రనిన నాతఁ ♦ డిట్టు లనియె ౩౧౧౪

భరతుఁడు భరద్వాజునకుఁ దనతల్లుల నెఱిఁగించుట.

ఉ. పుట్టెడుశోకభారమునఁ ♦ బొక్కు చుపాసముచేఁ గృశించుచుఁ
బట్టుగ ధర్మదేవత య♦నం గనుపట్టిసాధ్వి యాజికిం

బట్టపుదేవి, యీమెయ సు♦మా పురుషోత్తము సింహవిక్రముం
బట్టిగఁ గాంచె నయ్యదితి ♦ మాధవుఁ గాంచినపోల్కి రామునిన్. ౨౧౧౬

ఉ. అల్లదె యీమె వామభుజ ♦ మల్లన నూది దురంతవేదనఁ
మల్లడిగొం చరణ్యమున ♦ మ్లానసుమం బగుగన్నెరో యనఁ
బెల్లనపాటి తోఁచుసతి ♦ విశ్రుతశీల సుమిత్ర, తత్సుతుల్
సల్ల లితప్రచారు లగుఁ♦లక్ష్మణుఁడుం బినతమ్ముఁ డీతఁడున్. ౨౧౧౭

ఉ. ఏ పెఁ మహాపరాధము ము♦నీశ్వర! ప్రాణముమీఁదఁ దెచ్చె ని
ష్పాపుల కన్నదమ్ములకుఁ ♦ బార్థివు స్వర్గతుఁ జేసె నట్టి దౌ
పాపిని మూఢచిత్త ఖల ♦ భామిని నిష్ఠురశీల శౌర్యసం
ప్రాపితభోగ దుస్సుభగ♦మానిని క్షేమయి యిచ్చియే సుమీ. ౨౧౧౮

తే. ఆర్యదూషిణి యైనయ♦నార్య యదయ, పాపనిశ్చేయ నాదుసం♦తాపమునకు
మూలకారణ మైనట్టి♦మూగ్ధురాలు, నన్నుఁగన్నదిగా నెంచు ♦ సన్నుతాఢ్య!

కం అని భామ్మగద్గదధ్వనిఁ, దనపలుకులు తొట్రుపడఁగ ♦ దర్వీకరరీ
తిని రోఁజుచుఁ గను లెఱ్ఱఁగ, బనవెడునాతనికి మోని♦పతి యిట్లనియెన్. ౨౧౨౦

కం.నీతల్లి నేల దూతెదు, భ్యాతయశా! రామవిభుని♦గహననివాసం
బాతతముఖదం బగుఁ జు,మ్మా తపనుల కమరులకును ♦ మనుజనుజులకున్. ౨౧–౨౧

భరతుఁడు చిత్రకూటంబునకుఁ బ్రయాణ మగుట.

కం.పయనింపుఁ డనిన మ్రొక్కుచు, హయగజరథవివిధవాహ♦నాదులతోడన్
రయమునఁ జనఁ బోచ్చెను యమి,నియమితమార్గమునఁ బుణ్య♦నిష్ఠుం డంతన్.

కం.హాటకభూషోపేంచిత, ఘనోటకము ల్యంవసములు ♦ గురుజనమున నే
ర్పాటుగఁ దీరిచి జనతా,కోటులు పయనించె నెక్కి ♦ కుతుకముతోడన్. ౨౧౨౩

కం.కంబరకత్యోష్ట్రాజిత,కుంజరకన్యకలు నీరుఁ♦గుల్ గంటలు మ్రోఁ
గం జనె జడికారుస ఘుస,ఘుంజంబులు గట్ట లొలయఁ ♦ బోయెడికీలిన్. ౨౧౨౪

కం.చినచిన్నని పెనపెన్దవి, కన నివిధము లైన మహోక్ష♦కలితంబులు వా
హనములు పోవం దొడఁగెను, జనియె భటావళియుఁ బాద♦సంచారమునన్.

కం కను చెప్పుడు కోఁటలి నా,యిన తేజుల సుతుల నడిపి♦యెలమిని దమవా
హనములఁ గొసల్యాదులు, చనిరి మహాసన్నుదమున ♦ సత్వర లగుచున్. ౨౧౨౬

కం.భరతుఁడు తడుగాఁకా–మృత, కిరణనిభం బయినపల్ల♦కిని నెక్కి చనెన్
బరివారంబులు గొలువఁగ, నడిగెను బెనుమేఘ మన మ♦హానీకినియున్. ౨౧౨౭

కం.చని చని దక్షిణపుండెస, వనచయముల దాఁటి గంగ♦పరివేలను జొ
చ్చెను ద్రస్తపక్షిమృగ మయి, పెను పగువన మొక్కఁ డచట ♦ వీరవరుండున్.

సీ. అపుడాపగా మగునమ్మహాసేనరాశకుఁ, గలగుండుపడుచు నక్కానలోని
వనగజంబులు పర్వపాతె నాత్రోక్కుల, హల్లకల్లోలంబు లగుచు బుఱ
రుపృషతంబులు గిరిసదీవనరాజి, నెక్కడఁ జూచినఁ బిక్కటిల్లె
వాహినీపతిఁ బోలు వాహిని వ్యాప్తి, మన భూమి నెంతయు నాక్రమించెఁ

ఆ. జటులజవము లైన సైంధవంబులచేత, గంధసింధురముల గణముచేత
బంధురంబు నైన వాహిని నడుచు చోఁ, గానరాదు ధీర్ఘకాల మిలయు ౩౧౯

ఆ. ఇట్లు పోయి పోయి యెంతయు దవ్వుగ.వాహనములు డయ్య వాసవాభుఁ
డచొటు చేరి పలికె నసఘు వసిష్ఠమా,నీంద్రు జూచి కంఠీరవస్వనంబు.

కం.మనకు భరద్వాజుఁడు వ,ల్కినదేశం బిదిగఁ గోచె గిరి యది యగుఁబో
ఘనచిత్రకూట మీవా,హిని మందాకినియు కంటిరే దూరమునన్. ౩౧౩౧

భరతుఁడు శత్రుఘ్నునకుఁ జిత్రకూటవనంబు వర్ణించి చెప్పుట.

కం.అసితజలదాభశోభా,లసితం బగునన మటంచు లక్ష్మణనుజుకా
దెనఁ గన్గొని గిరిసానుల,వసఁ జెఱుచు మదద్రితుల్య వారణగణముల్. ౩౧౩౨

ఉ. సామజముల్ చనంగ రభసంబున రా ల్పొడి యయ్యె, వృక్షముల్
కోమలసూనరాజులను ఘను మ్మన రాల్చెను, నూష్మకాత్యయ
శ్యామలవారివాహములు నంబువులం దొరఁగించుభంగి నై;
యామరకిన్నరోత్కరసమాచరితం బగుదేశ మల్లదే. ౩౧౩౩

చం.మకరనివాససాగరము మాడ్కి రహించె మృగాకులంబు గో
త్రకటకదేశముం గనితె తమ్ముఁడ తోలఁగ సైనికుల్ భయా
ధికగతిఁ బాఱఁ బొర్చె నలుదిక్కులవాతవిధూతశారద
ప్రకటవలాహకావళి నభస్థలిఁ బోలె మృగోత్కరంబులున్. ౩౧౩౪

కం.నల్లనిమేఘం బన రుచి, మొల్లమి గలకురుల నెగయ ముడి వైచి భటుల్
పెల్లుగ బూవుల ముడిచిరి, యల్లదిగో దాక్షిణాత్యు లనఁగాఁ గంటే. ౩౧౩౫

కం.జనవర్జిత మీశైలము, జనతాసంకీర్ణ మగుచు సంశోభించెఁ
బసపురి యయోధ్యరీతిని, గనులకుఁ బండువుగ నిపుడు కాంచితె దీనిన్.

కం.గిట్టలతాఁకున ధూళులు, బుట్టి నభోమండలంబుఁ బొరిఁగప్పినఁ దా
నెట్టన గాలియుఁ జెఱరం, గొట్టిడి హ్వాంబు నాకుఁ గూర్చెడిభంగిన్. ౩౧౩౭

ఉ. రామునిఁ గాంచుకొఱకుభరంబున నెవ్వడిఁ బోవుసైనిక
స్తోమముఁ గంటె తేరుగమితోరవునాదున కుల్కిపాటు నీ
భూమిధరంబువందలి ప్రభూతమనోజ్ఞమయూరపాళు లెం
తే మున మెప్పుఁ గూర్చెఁ గని తే యవె సానువులందుఁ దమ్ముఁడా ౩౧౩౮

ఉ. కన్నులశంపు వయ్యెఁ గనఁగా నిది కేవలనాకరుల్య మై
యున్నది, తాపసాశ్రమము ♦ లుండెడు నిం దని తోఁచెఁ, బుష్పసం
ఛన్నము లట్లు బిందుమృగ♦సంతతు లయ్యవె, రామునాశ్రమం
బున్నెడ నోయఁ బంప సగు ♦ నొయ్యనఁ గొండొకనాథుసైన్యమున్. ౨౧౩౯

చం. అన విని యొంప లేగి వసి ♦ నక్కడ నక్కడ రోసి యొక్క చోఁ
గని పొగ లేఁగు చుంటఁ జని ♦ కైకయిపట్టికిఁ జెప్పి రిద్ధిగో
గన మదె ధూమముం, గలుగఁగ♦గా నెటు నేర్చు జనంబు లేనిచో
టను బొగ, గాన నయ్యెడ దృ♦ష్టంబుగ నుందురు రాపలక్ష్మణుల్. ౨౧౪౦

ఉ. వారలు గాఁగ యున్న రఘు♦వర్యునితో సరి యైనమానులే
వారక యుండు రం దనిన ♦ వారిలమాటలు నాలకించి య
వ్వీరలతోడ ని ట్లనియె ♦ వాహినితోడుత నింద నిల్వుఁడీ
మీరలు; నే సుమంత్రుఁడను ♦ మేటిగురుండను బోదుఁ చవన్. ౨౧౪౧

ఉ. వ్యగ్రత సేన లందు నిలు♦వన్, భరతుండును దాఁ జనుస్నుఁ
మూగ్రమునందు దృష్టి నిడి ♦ యూదటఁ బోవుచు రాము నంచ మో
దాగ్రముఁ జేసి చిహ్నమును ♦ హర్షవికస్వరుఁ డయ్యె రాఘున
స్త్రాగ్రసరుఁ వెసం గనులఁ♦పండువుగాఁ గినుఁగొండెం సం చెడన్. ౨౧౪౨

→← రాముఁడు సీతకుఁ జిత్రకూటంబున వినోదములఁ జూపుట. ←→

ఉ. అక్కమ రామచంద్రుఁడు ధ♦రాత్మజతోఁ బరకాంత మద్రిస్సి
మక్కువ నుండియుం గుధర♦మంజులతోఁ గనఁ గ్రొత్తలై
పెక్కుననొందుప్రీతి నిడ ♦ వేకువఁ గార్యము లెల్లఁ దీర్చి తా
నొక్కెడ సీతకుం దనకు ♦ నుల్లము హల్లము నొంప నేలమున్ ౨౧౪౩

చం. హరిహయుఁ డాపులోమసుకు♦మార్తులు జేసినభంగి చూపుచుఁ
ధరణిజ కిట్లు పల్కె వని♦తా! కను నీగిరిసొంపుఁ జూచినఁ
బర మగురాజ్యముఁ విడిచి ♦ పచ్చుట యుఁ సుహృత్తాళిఁ బాయుటఁ
మెరమెరఁ గూర్పఁజాలదు సు♦మీ యిసుమంతయుఁ బశ్చాత్తాపినో. ౨౧౪౪

ఉ. అంబుజనేత్ర! యల్లదిగొ ♦ నంబరచుంబినితంబలోలగో
లంబకచంబకీరమృద♦లాలితశేషము లొప్పఁ గంటివే,
యింబుగఁ గొన్ని పచ్చ నయి ♦ యింద్రనటిస్ఫటికప్రవాళవీ
తాంబరకైశికద్యుతులు ♦ నై మఱి యొప్పుచున్నయు రాశిలెం జెలీ ౨౧౪౫

కం. క్రూరతఁ బాసి సినంగులు, ఘోరపు జెబ్బులలు దిరుగఁ ♦ గూటములందుఁ
జారువిహాగతతులతోఁ ♦ నది, రహించెన్. ౨౧౪౬

కం.సాలతినిశ్శ్రీయూళాం,కోలాన్యశ్రీతమాల♦కుజతిందుకనృ
హాళీయుత మై సుమఫల,జాలచ్ఛాయలనునొప్పు ♦ చందముఁ గంటే. ౨౧౪౭

ఉ. కీరమునోజవాణి! యుదె ♦ కిన్నరదంపతు లేకచిత్తతఁ
హారివిహారలీలల న♦గాగ్రముపఁ రమియించు చున్నవా
రారయ రోమహర్షణము ♦ నయ్యో; నిజాంబరఖండపాళులఁ
భూరుహశాఖలందు నిడి ♦ పొంపిరిపోవుముదంబు పెంపునన్. ౨౧౪౮

శా.క్రీడాదేశములం జరించెదరు వా♦రే చూడు విద్యాధరుల్
పీడాలంకృతమస్తకల్? సకియ యు♦ద్యేదించి భూభాగముఁ
గూడంబాఱుజలప్రపాతములఁ గ♦న్గో దేవి మత్తోత్కట
వ్యాడవ్యూహకటప్రనన్నదఝరీ♦వ్యాపారమేపారెడిన్. ౨౧౪౯

కం.కనఁ గనఁ గనులకు విందుం, బొనరించెడిపెక్కుదెగల♦పూవులసలపుల్
గొని గుహ వెడలెడితెమ్మెర, జనకసుతా! యెవనిమదికి ♦ సమ్మద మిడదో. ౨౧౫౦

ఉ. నీవును లక్ష్మణుండుఁ దరు♦ణీమణి! కొల్వఁగ నెన్ని యేండ్లు నే
సీవనసీమ నున్న మది ♦ కించుకయుఁ వ్యథ లేదు, చారునా
నావిధవుమ్రపక్వఫల♦నన్యతుకాదిశకుంతసంఘసం
భావితచిత్రకూటమును ♦ బాయక నేఁ జరియింతుఁ బ్రీతితోన్. ౨౧౫౧

కం జనకునిబూణంబుఁ దీర్చుట, యనుజనకుం బ్రియముఁ గూర్చు ♦ టనుఫలయుగ్మం
బొనరెను జుమ్మీ యీనా,నవనవాసముచేత ఫుల్ల♦నవజపకళాశ్రీ! ౨౧౫౨

తే. కలికి! యీచిత్రకూటవ♦గంబునందుఁ, జారుమానసవాక్కాయ♦సంయతములు
వివిధభావంబు లెల్లను ♦ వేఱ్ఱి నరిసి,కొనుచుఁ గ్రీడింతువే నన్నుఁ ♦ గూడి ప్రీతి. ౨౧౫౩

కం.ఈవనవాసవ్రతమును, జేపీ! మాపెద్దలెల్లఁ ♦ దెలిపిరి యపన
ర్గానహా మని సంసృతిపా,శానచ్ఛేదనకు మటంచు ♦ నాదరియింతిన్. ౨౧౫౪

తే. పందలకొలంది చాపతా ♦ లందు నిందు, నెందు సల్లగఁ జొల్లగ ♦ నెఱ్ఱనగను
బెక్కురంగుల నొప్పారు♦విధముఁ గంటె,నారనారససంకాశ♦వారువదన! ౨౧౫౫

తే. రేల నీరాలఁ దమడాలు ♦ లీలఁ గ్రాల, వేలకొలఁది మహౌషధుల్ ♦ వెలయుచుండు
స్వప్రభాలక్ష్మి దెసలందు ♦ సఖిలు చుండఁ, గొండ నెల్లెడ శిఖిశిఖా♦కోటు లనఁగ. ౨౧౫౬

కం.కొన్నిగృహంబులడంబునఁ, గొన్నియు నెలతోఁట లల్లు ♦ కొండొకచోటఁ
జెన్నారు సేకశిల నై, కన్నులపండువుగఁ జూడు ♦ త్కోధరతలముల్. ౨౧౫౭

తే. భూమిఁ బెకలించుకొని వచ్చు♦పోల్కిఁ జిత్ర,కూటమొప్పారెఁ బున్నాగ♦కుసుమభూర్జ
పత్రములుమీఁదఁబరచుదు♦ప్పటులుగాఁగఁ, గాముకులతమ్మిపాన్పులు♦గ్రాలెనవిగొ. ౨౧౫౮

తే. కాముకులమేనిరాపులఁ ♦ గందిసలఁగి, యున్న తొమరచండల ♦ యొప్పుఁ గనుమి
వారు బహువిధఫలముల ♦ నారగించి, విత్తనంబుల మొల్తెల ♦ విడిచినారు.౧౧౫
తే. వివిధమూలఫలోదక ♦ విశ్రుతంబు, చిత్రకూటంబు నెలువారు ♦ చెన్ను గనితె
నళిని వసోకసారయం, దమునురమణి! యుత్తరకురుహర్షులను మించి ♦ యున్న దౌర.
కం. వసవాసకాల మెల్లను, వనితా! లక్ష్మణుఁడు నీవు ♦ వరమతిఁ గొలువన్
గొనబుగ నిచ్చటఁ బుచ్చుచుఁ, జనువాఁడను బిదప రాజ్య ♦ సంపదఁ బూనన్.

శ్రీరాముఁడు సీతకు మందాకినీనది నిర్ణించి చెప్పుట.

కం అని గిరిని చాటి మందా, కినిఁ జూపి విచిత్రపులిన ♦ కీర్తితఁ జారు
స్వనసారసహంసాన్వితఁ, గనకసళినలసితసదిని ♦ గాంచితె ముదితా! ౧౧౬
కం. చాయతరపుష్ప ఫలనం, భారంబులచేత వెలుఁగు ♦ పలుతెగ లగునా
తీరభవభూజములను గు, బేరసరసియల్లు వెలసెఁ ♦ బ్రేయసి నదియున్. ౧౧౭
కం. జంతువులు నీరు ద్రావెనొ, గాంతా! యచ్చోటఁ గంటిఁ ♦ గలుషిత మయ్యున్
గాంతంబై జల మమరెను, వింతఁబడం గకుచు మదికి ♦ వేడ్క ఘటిల్లెన్. ౧౧౮
ఉ. కాలము దప్పకుండ ఋషి ♦ కాండము లందు జటాజనంబులం
దాలిచి దోఁగుచుండెడి ♦ దారుణనిష్ఠలు గొంద ఱుల్లదే
బాలిక! యూర్ధ్వబాహుస్రులు ♦ భాస్కరుఁ గొల్చెద రందుఁ గంటె వా
తూలచలద్దుమాగ్రములఁ ♦ దూల సుమాళి సటించెఁ గొండయున్ ౧౧౯
సీ. ఒకచోట జలవాటి ♦ యుష్ణకుముద్కాస్థ, లాభికాంతి నెసంగె ♦ హోరిగాత్రి
యొకక్రేన హితభావ ♦ ప్రకటమనోజ్ఞై, నతరాజి రాజిల్లెఁ ♦ దతనితంబ
యొకవంక మధుపాంగ ♦ పకరాంకశోభావార, ముష్యాల లూఁగెడి ♦ నుష్ణలాక్షి
యొకప్రక్కఁ దమి నిక్క ♦ నునిన సిద్ధజనాళి, నయ్యాళి తిరిగెడి ♦ వసజపాణి
తే. గాలికిని బూలు తటములు ♦ రాలఁ గొన్ని
జలములను దేలెడిసి గొన్ని ♦ జలదవేణి!
వల్లువచనంబులను జక్ర ♦ వాకతతులు
పూలపానుపు లెక్కెడి ♦ లీలఁ దరణి. ౧౨౬
కంజలనా! యీమందాకిని, నలువారెడిచిత్రకూట ♦ నగమున గనినన్
దెలి! నిన్నుఁ జూచుకంటెను, నలపురమును గనుటకంటె ♦ హర్షం బిడెడిన్.
తే. దమళీమాన్వితు లగుచును ♦ దనుముఁ జల్పు, భూతకలుషులుసిద్ధులు ♦ దోఁగుకతన
నిర్మలం బగుమందాకి ♦ నీజలములు, జలకమాడుము ననుఁగూడి ♦ తలిరుఁబోఁడి.
కం. వెలితో నాడెడువడువున, జలకేళులు నన్నుఁ గూడి ♦ సలుపుము నీటన్
వెలిచమ్మలుఁ గెంపమ్మలుఁ, గలికి! మునుఁగ నీదుసొబగుఁ ♦ గని పెనులజ్జన్. ౧౨౯

కం వనమృగములె పురజనములు, ఘనపర్వత మాయయోధ్య◆గా నీనదినిఁ
మనసరయువుగాఁ దలఁచుచు, వనజాక్షీ! సంతసమున ◆ వర్తింపు మిటన్. ౩౧౭౦

కం నామాటను జనదాఁటని,సౌమిత్రి భజింప, నీవు ◆ జానకి! సతి వై
నామతి ననువర్తింపఁగ, నీమహిం నింతకును సౌఖ్య ◆ మితరము గలదే. ౩౧౭౧

కం.ఇన్నుందాకిని మునుఁగుచు, ముమ్మాఱును సమధుమూల◆ములఁ దిని నీతో
సమ్మతి నుండెద నే రా, జ్యమ్మైన నయోధ్యయైన ◆ నభిలాషపడన్. ౩౧౭౨

కం.కరటిఘటాశాలినియును, గిరికేసరికీశపీత◆కమలయు సుమనో
భరవృష్టియు నగునీనది, వరుణీ! యెన్నటికి ముదము ◆ దనరింప దొకో. ౩౧౭౩

కం.అని రామామణికిని నా,యినకులుఁడు సుసంగతోక్తి ◆ నిం పెనయుఁగ నా
ఘనిఁ జూపుచు శుభనయనాం,జననిభ మగుచిత్రకూట◆సానువునందున్. ౩౧౭౪

కం.ఇది పూతం బిది స్వాదువు, నిదతీ! యిది తప్త మనుచు ◆ సొంపుగఁ బలమ్ము[1]
మవవతికిఁ జూపుశతి మి, న్నదియుఁగ నాదంబు రేణు◆కాండం బెగసెన్. ౩౧౭౫

శా.ఆనాదంబున కుల్కి తద్గహనస◆త్త్వాళుల్ శకుంతాదులుఁ
నానాయూథములుం గలంగి దెసల ◆ న్గగ్గోలుగాఁ బాఱినఁ
ద్రోనాగ్గుం డది గాంచి లక్ష్మణునితోఁ ◆ గంటే ధరా రేణునం
తానంబుల్ దివిఁ దాఁకె భీషణమహా◆నాదంబు పెంపారెడిన్. ౩౧౭౬

కం.కరులో కాసరమో కే,సరి భీతినిమృగములో ◆ దిశాంతములకు న
త్వరముగఁ బాఱెడి వేటకు, నరపతి యరుదెంచెనో, క◆నఁగ శ్వాపదమో.

చం.కనుఁగొన నొక్క పిట్టయినఁ ◆ గానఁగ రా దిట, దీనితత్త్వముఁ
గనుఁగొని రమ్ము టన్నఁ జని ◆ గ్రక్కునఁ బుప్పితసాల మెక్కి తూ
ర్పును గని వెండి యుస్తరము ◆ బోలిచి చూడఁగ నందు ఘోర మై
తనరెస వచ్చు చున్న యొక◆దారుణసైన్యముఁ గాంచె దవ్వులన్. ౩౧౭౮

చం.ఘనరథనాగవాజిభట◆కాండవిరాజితభూరివాహినిఁ
గని, యట నుండి రాముఁ గని ◆ గ్రక్కున నారుపు వహ్ని, నీశరా
సనమును నెక్కు పెట్టు,మిఁక ◆ జానకినిఁ గుహ నుండఁ బంపుమీ,
మునుకొని తాల్పుమీ కవచ◆ముం, బెను మోసము నచ్చె నన్న యా! ౩౧౭౯

లక్ష్మణుఁడు శ్రీరామునితో భరతుండు సేనతో వచ్చుట దెలుపుట.

కం.అనవుడు లక్ష్మణుతో నో,యసఖా! కనుఁగొమ్ము లెన్న ◆ యావాహిని యె
వ్వనిదో నావుము సైన్యము, గనుఁగవనె దహింపఁ చున్లు ◆ కని మండి యనెన్.

చం.ఘనతరరాజ్యసంపదలు ◆ గైకొని తా నభిషిక్తుఁ డై పురిఁ
మనల వధింప వచ్చెను జు◆మా భరతుం డలకైకపట్టి, యీ

[1] పలము = మాంసము.

ఘనరథమందు నున్నతప్ర♦కాండము గ్రాలెడిఁ గోవిదారకే
తన మడె చూడవన్న! మదిఁ ♦ దక్కుము సందియ మాతఁడే చుమా. ౩౧౧౧

ఉ. కౌతులు మావటింద్రు వెస♦రా నిటఁ బొచ్చికి తాల్చి యాయుధ
వ్రాతము నశ్వనాగముల♦పై వడిగా, మన మిట్లు చాపముల్
శాతశరంబులుం గొనుచు ♦ త్రోధర మెక్కుటలో యిందఁ యుండుటో
నీతులఁ వేది? చిక్కెడిని ♦ నేఁ డనిలో భరతుండు భూపతీ. ౩౧౧౨

ఉ. నీకును నాకు సీతకును ♦ నిష్ఠురకష్టముఁ గూర్చె, శాశ్వత
శ్రీకి నినుం దొలంచె, మఱిఁ ♦ జేర్చెనికారవిధంబు నట్టియా
కైకకతనూజుఁ డారిపుఁడు ♦ క్రమ్మఱఁ బైపడి వచ్చెఁ గంటివే
భీకరబాణపాతముల ♦ బీరము నీ యొనరించి త్రుంచెడన్. ౩౧౧౩

చం.భరతునిఁ ద్రుంచుటందు నొక♦పాపము లే దని నాకుఁ దోఁచె, ధు
ర్భరితుని మున్ను కీడులను ♦ జల్పినవానిఁ బరిత్యజించినం
దొరయ దధర్మ మందుము ఘ♦నుల్, వినుఁ త్యక్తనుధర్ముఁ డీతఁ డా
సరణిఁ జరించె, నీయలుచుఁ ♦ జంపెద, నేలుము రాజ్య మంతయున్. ౩౧౧౪

చం.తనతనయుండు మచ్ఛరవి♦తానములన్ ధరఁ గూల నేడ్చుచున్
గనుఁగొనుఁగాక రాజ్యభర♦కామున కైకయి మత్తహస్తిభ
గ్నసగమునట్లు, సానుచరఁ ♦ గైక సబాంధవ వెండిఁ ద్రుంతు మే
దినియు నపాస్తపాప యయి ♦ తేజము నొందెడుఁ గాక నిశ్చయమున్. ౩౧౧౫

కం.ఎండినపొదరులమీఁదఁ బ్ర,చండహుతాశనునియట్ల♦సత్కారభవో
ద్దండక్రోధము శాత్రవ, కాండంబులమీఁద విడుతుఁ ♦ గాకుత్థ్సవరా! ౩౧౧౬

తే.చించి చెండాడి శాత్రవ♦సేన లెల్ల, ఘోరసునిశితనారాచ♦కోటిఁ బరపి
చిత్రకూటంబు రక్తపి♦శితసుసిక్తముగిను గావించువాఁడను ♦ జగము మెచ్చ.౩౧౧౭

తే. శరవినిర్భిన్నహృదయకుం♦జరతురంగ,మానవకళేబరముల న♦నూనమోద
మునను తినుఁగాక శ్వాపద♦ములును నిట్లు, చాపశరబుణముక్తిని ♦ జలుపువాఁడ.

భరతునిపైఁ గినిసినలక్ష్మణుని శ్రీరాముఁడు శాంతిపఱుచుట.

చం అనుచును క్రోధమూర్ఛితుఁడు ♦ నై రణయత్నము సేయు చున్నల
క్ష్మణుఁ బరిసాంత్వనోక్తులను ♦ శాంతిపడంగ నచించు రాముఁడున్
బని గలదే సుమిత్రసుత ♦ బాణముచే నసిచేత వింటిచే
తను గుచుచాపుఁడున్ సుమతి ♦ తానుగ రా భరతుండు సోదరా! ౩౧౧౮

చం.జనకునిసత్యముం జెఱిచి ♦ సమ్ముఖమం దిట నన్నుఁ జూడ వ
చ్చినభరతున్ ఎసీసి గత♦జీవితుఁ జేసియు లోకనింద్యుఁ

గనుము ధరాతలంబుఁ గొనఁ ♦ గార్యము లక్ష్మణ! యేమి చెప్పుమా?
మనమున నీకు నంతరుచి♦మంతము లే ధనముల్ మహామతీ? ౩౧౯౦

కం.హితబాంధవవర్గంబులు, మృలిఁజెందిన వారిధనము ♦ లేఁ గొన నొల్లన్;
మృతనష్టస్వము లే విష,కృతభక్ష్యములట్లు చూచు ♦ టివెఱుఁగ వొకో.౩౧౯౧

కం.భూమియు ధర్మం బర్థము, గామముఁ గాఁక్షింతు మీకుఁ♦గా రాజ్యంబే?
మీమేలునకే కోరెద, సౌమిత్రీ శస్త్ర మంటి ♦ శపథ మొనర్తున్. ౩౧౯౨

చం.జలధిపరీతభూనలయ♦సంపద లేఁ గొన నా కసాధ్యమే?
తలఁగి సధర్మమార్గమును ♦ దమ్ముఁడ! శక్రత నేనిఁ గోర, ని
స్తులితగుణాఢ్యుఁ డైనభర♦తుండును నీవును నీదుతమ్ముఁడున్
బొలుపుగ లేనినాఁడునుఖ♦ముఁ గ్షి నీఱుగఁ జేయుఁ గావుతన్. ౩౧౯౩

సీ. భ్రాతృనన్నులుఁ డైనఁ♦గ్రతియుంచి నిజసుఖ,ధర్మమెంచుము సయో♦ధ్యకును వచ్చి
నేను నీతో సీత♦తో నారణ్యమున గట్టిస్వవ్రతుండ నై ♦ వనికి రాక
యీలకించియు నాయఁ♦ బ్రాణంబుకంటెను, ప్రీతియుం జూట భా♦వించి నీతి
నాకంటి తేఁ ర్చియుం ♦ డగుచు స్నేహోక్రాంత,హృదయంబునను జూడ♦నేగుదెంచెఁ

ఆ. గాని యెండు గాదు ♦ కైకేయి గోపించి, యప్రియంబు లాడి ♦ యనఘజనకు
కరుణ వడిసి నాకుఁ ♦ గ్రమ్మఱ రాజ్యంబు, నీయ నచ్చె వించె ♦ యింత నిజము.

కం.భరతుండు మనలఁ జూడఁగ, నరుదెంచుట యోగ్యనిధన ♦ యగుఁ; నతఁ డంత♦
కరిణంబున సేనియుఁ గీ, డరయఁడు మనయందు నీకు ♦ నలుగం దగునే?౩౧౯౫

చం.వినుతగుణాఢ్య నీకు నొక♦విప్రియ మెన్నఁడు సల్పె నయ్య యీ
యసఘుఁడు? తేర తేరకు భ♦యంపడె దేటికి? నిట్టిమాట లే
సనిమొనె? సందియంబు దగు♦నా? యిఁక నాడకు మిట్టు లాతనిఁ
వినయము దప్పి పల్కినను ♦ విన్నది నన్ననినట్లు లెంచెదన్. ౩౧౯౬

ఉ. ఎంత విపక్షుఁ డైనఁ గలఁ♦డే తనతండ్రిని జంపుపుత్రుఁడున్
సొంతము ప్రాణతుల్యుఁ డగు♦సోదరుఁ జంపెఁ బ్రభుత్వయుం? గటా
యింతలు నీమనాలుకకు ♦ నేగతి నచ్చెను? రాజ్యకాంక్ష నీ
కంతఘనంబ యేని భర♦తా ధర వీనిఁ నిష్కటండునా? ౩౧౯౭

కం.ఊరకయ మాటమాత్రము, ధారిణి లక్ష్మణున కిమ్ము ♦ తమ్ముఁడ! యన నేఁ
గూరిమి వల్లే యనుఁ జుమి, కోరిక లే ఎతని కంత ♦ ద్రోహిస్థలిపై. ౩౧౯౮

ఆ. అనిన ధర్మశీలుఁ ♦ డైన రామునివాక్య,తతుల నాలకించి ♦ తద్ధితార్థి
లక్ష్మణుండు మిగుల ♦ లజ్జఁజేఁ దనలోనఁ, గ్రుంగి యిట్టు లనియెఁ ♦ గుతిలపడుచు.

తే. మిమ్ముఁ గనుఁగొన మనతండ్రి ♦ మేదినీవి,భుండు దశరథుఁ డరుదేరఁ ♦ బోలుసనిన
ప్రీతిని లక్ష్మణునిఁ జూచి ♦ లాలితోక్తి, భానవిముఁ డైనశ్రీరామ♦భద్రుఁ డనియె

సీ. మనలఁ జూడంగనే ♦ జనపతి వచ్చెనో, వనవాసమున మన♦పడెడిపాట్లు
మదిలోనఁ దలపోసి ♦ మనల నింటికిఁ దోడు,కొని పోవ వచ్చె నం♦చును దలంతు
మనకు నై కాకున్న ♦ మనుజేంద్రుఁ డీసుకు,మారి సుఖార్హుఁ ♦ డైతనూజఁ
దలఁచి యైనను మన♦తండ్రి దశరథుఁడు, వచ్చు సత్యంబ యూ♦హచ్చు చున్న

తే. పవనజవనంబులును గోత్ర♦వంతములును,జారుతరములు నైనయ♦శ్వములు రెండుఁ
దండ్రిశత్రుంజయం బను♦దంతి దండు,మున్ను నడ తెంచు చున్నవో♦యన్న!కంటె.

కం.కనఁబడ దెం దరసిన మన,జనకుని దివ్యంబు భువన♦జనపూజిత మై
తనరెడిశ్వేతచ్ఛత్రం, బనుమానం బయ్యె లక్ష్మ♦ణా! నామదికిన్. ౨౨౦౨

కం.నామాట వినుము లక్ష్మణ, భూమీజము డిగుము వేగ♦ముగ రమ్మన నా
సౌమిత్రి యట్ల యొనరిచి, రామునకుఁ మ్రొక్కి యొక్క♦ప్రక్కఁ గ నిలిచెన్.

చం.భరతుఁడు స్కందసంవడిని ♦ భ్రాతలయాశ్రమ మార్తి చెందునం
చుతర సైన్యసంఘము న♦గోత్తమసీమను ధర్మబుద్ధిమై
నిరవుగొనంగ నిల్పె,నటు ♦ లెంతయుఁ సైన్యము నాధ్యయోజనం
బిరవుగొనెం, బవంపడి మ♦హీశసుతుండు వినీతవేషుఁ డై. ౨౨౦౮

భరతుండు పాదచారి యై రామాశ్రమంబు వెదకుట.

ఉ. అన్నను జూడఁ గోరి గురు♦నానతిఁ గైకొని పాదచారి యై
తన్ను భజించి యున్నపిన♦తమ్మునిఁ గన్గొని యెల్లవార మీ
యున్నవనంబులోపల ర♦హిఘ్నాశ్రమం గాల్గుడ నారయంగఁ బో
లు న్నిఁలానసీజనులు ♦ లుబ్ధులుఁ గొల్వఁగఁ బొమ్ము సీ వటన్. ౨౨౦౫

చం.మనలను గొల్చి వచ్చు నస♦మానబలుండు గుహుండు బంధురా
జిని వెసఁ గూడి; మంత్రిజన♦శేఖరులుఁ గురుపౌరవర్గముల్
వెనుకొనువారు నన్ను నిట ♦ వేగమఁ హృదయంబు వారలఁ
గనుఁగొనుదాఁక శాంతి మదిఁ ♦ గల్గఁగ నేరదు చుమ్ము తమ్ముఁడా! ౨౨౦౬

కం.రాముని ద్రుమబలుఁ డగు,సౌమిత్రి మహానుభావ ♦ జనకాత్మజ నే
సేమముగఁ గాంచుదాఁకను, నామదికిని శాంతి లేదు ♦ నాసోదరుఁడా! ౨౨౦౭

కం.వనజదళ నేత్రుఁ డగురా,మునిపూర్ణసుధాంశుఁ డెగడు♦మోముంచమ్మిఁ
మనమారఁగఁ గన్నారఁగఁ, గనుదాఁకను నాకు శాంతి ♦ గలుగు నటయ్యా.

కం.భూమిపలక్షణయుతములు, రాముని చరణాంబుజములు ♦ రాగంబున నే
నామస్తకమునఁ దాల్పక, నామదికిని శాంతి లేదు ♦ నాసోదరుఁడా! ౨౨౦౯

కం.మనతండ్రిదాత లేలిన,ఘనరాజ్యభరంబుఁ బూని ♦ క్ష్మాపతి యగుచుఁ
మనయగ్రజుఁ డభిషేకము, గనుదాఁకను నాకు శాంతి♦గలుగను నటయ్యా.

కం.ఎంతటిధన్యుఁడొ సీతా,కాంతసుధాంశూపమాన♦కమనీయాస్యం
బెంతయు సంప్రీతిని నే,కాంతముఁ గను లక్ష్మణుండు ♦ కాకుత్స్థమణీ. ౨౨౧౧

కం.ధన్యాత్మిక సాధ్వీమూ,ర్ధన్య మహాభాగ జనక♦రాజాత్మజ రా
జన్యవరుం దనభర్త నవనస్యమతిం గొలిచి వెంట ♦ నంపెను గంటే. ౨౨౧౨

కం.నందనవనిని గుబేరుం, డందంబున నుండునట్లు ♦ లవనీశ్వరుఁ డీ
సుందరగిరివరకూటం,బం దుండెడి దీని భాగ్య ♦ మగునే పొగడన్ ౨౨౧౩

తే. వ్యాళపాళీనిచేవిత ♦ మైనవనము, గామచంద్రుండు భువనాభి♦రాముఁ డిందు
నధివసించుటఁ జేసి ధ♦న్యత్వ మంది, ఘనత గన డెట్టి రాముసాం♦గత్యమునను.

చం.అని వచియించి యాభరతుఁ ♦ డవ్వనసీమను బాడచారి యై
చనుచును వాగ్మిశేఖరుఁడు ♦ చారునుమాగ్రము లైనశైలసం
జనితనగాళిమధ్యమునఁ♦జక్కఁగఁ బోవ్రము సాల మొందు డా
సిన నట గోచరించె రఘు♦శేఖరునాశ్రమభూమిమూలముల్. ౨౨౧౪

కం.శ్రీరాముఁ డచట నుండఁగ ప్రకారము భరతుం డెఱింగి ♦ కడలీఁదునరుం
డారఁగఁ బొరమునఁ గనిన ట,పారమునమ్మును వహించె ♦ బంధుయుతుండై.

భరతుండు రామాశ్రమమును జూచుట.

చం.అనఘచరిత్ర లచ్చటిమ♦హాత్ములు రామునియాశ్రమం బదే
యనఁ దనతోడిసైన్యముల ♦ నచ్చట నిల్పి గుహుండు వెంట రా
జనె గురువత్సలుండును వె♦సన్ మునుముమ్మున వసిష్ఠుఁ బంచెఁ జ
య్యనఁ దనయెల్లతల్లులను ♦ నచ్చటికిం దొడితెచ్చి, నీగతిన్ ౨౨౧౬

కం.చనునెడ సీతాధవనఁ,గ్నగకాంక్షను భరతునకును♦సముఁడు సుమంత్రుం
డును దాపునుండ శత్రు,ఘ్నుని సౌమిత్రిఁ గాంచఁగ ♦ గోమునకున్ ౨౨౧౭

తే. తాపనాగారనిచయమ♦ధ్యంబుసందు
నున్నరామాశ్రమముఁ జూపు ♦ చుండనిచ్చి
నరుగుచును దూరమున నున్న♦ కుగ్గిభవుని
యాకుటిల్లును నటజంబు ♦ నాఁడఁ గనియె. ౨౨౧౮

కం. తెలిఱాను నటజమునకు ముం,దఱఁ బూజార్థంబు పుష్ప♦తతులుం జేక
ట్లలతిమిన మంటలు వే మఁగ, విలసిచినకట్టెకుప్ప♦ లిరుదెసఁ గాంచి ♦ వీరుఁడు చనుచున్.

తే. రామలక్ష్మణులందుసా♦శ్రమము తెరువు,గుఱుతు తెలియంగసంద♦గుర్తులుగను
జెట్లకొనఁగొమ్మలను కుశ♦చీరములను, గట్టియుంపుట గనుఁగొ నెఁ♦గ్రక్కసుతుఁడు.

కం.అడవుల మృగముల దుస్సల,పిడకలఁ జలికాఁచుకొనఁగ ♦ విడి కుప్పలుగా
నిడినవి చూచుచు సంతస,పడుచు నమాత్యునకుఁ జనదు♦భ్రాశకు సనియెన్.

కం.మనకు భరద్వాజుం డా,డినదేశం బిదిగఁ దోఁచెఁడిఁ నది మందా
కిని యిటకు ననతిదూరం,బున నుండఁగ నోపు సన్న♦పొలిచెడి నిచటన్. ౩౨౩

ఉ. ఎత్తునఁ గట్టియున్నయవి ♦ వృక్షములం గవె నారవేలికల్
చిహ్నముసందుఁ జూడ వన♦సీమలనుండి యకాలమందు న
త్యుత్తమశీలి లక్ష్మణుఁడు ♦ నొయ్యనఁ గ్రవ్వఁగఁజోట గుర్తుగా
నిత్తెఱఁ గాచరించె నని ♦ యెంచెనఁ దమ్ముఁడ! చూపు నియ్యెడన్. ౩౨౪

కం.దంతాతంతిరణంబుగ, దంతులు పోరాడికొనుచు ♦ దారుణభంగిఁ
దాంతి గన కాశ్రమంబున,ప్రాంతంబునఁ జనియె లోని ♦ కరుగఁగ రామిన్.

కం.పాయంప్రొద్దోమము,కై యేయగ్నులను ఋషులు ♦ కలకాలంబుఁ
బాయక రక్షింతురు త,ద్వ్యాయతధూమంబు నిబిడ ♦ మై తనరె నదో. ౩౨౬

కం పురుషవ్యాఘ్రుని రాముని, గురుతరసంస్కారకరుని ♦ గోవిదవర్యుఁ
బరమర్షిఁ బోలె నిం దే, నరుసంబునఁ గాంచువాఁడ ♦ సకలుషచరితా. ౩౨౭

కం.అని కొండొకదూరంబుం, జని మంచాకినిని గాంచి ♦ సహచరతతితోఁ
నను భరతుఁడు చింతాభర,విసరాసనుఁ డగుచు నీరు ♦ వెడలం గనుఁగొన్.

కం.క్ష్మీపతి వీరాసనసు,స్థితుఁడై రహిమీఱు పురుష♦సింహుఁడు సీతా
పతి నిర్దయనని నుండెడి, హతకుఁడ నాజన్మ మేల ♦ ప్రాణము లేలా. ౩౨౯

సీ. అక్కటా నాకయి ♦ యఖిలసౌఖ్యంబులఁ, బాసినవాఁడ నవనములఁ♦బాసి
జగతీశుఁ డౌరామ♦చంద్రుఁ డంచనియెఁడు,యడవికి జగ మెల్ల ♦ నాపరించె
రాముపాదంబుల ♦ న్నాలి సీతకు లక్ష్మణునకును మ్రొక్కెద ♦ మనసు దేటి
ననుచు వాపోన్నమ ♦ నరుగుదు నాలతా,గాశ్వేడ్గిచ్ఛదా♦ గ్యవృతఁ మయి

తే. విరివి యనుదాసిఁ గూలించి ♦ వేసిపోఁ దె, వలపు మనుదాని ప్రాణేశ♦క్రాయుధాభ
ధారసాధనశాస్త్ర♦భయదచాపఁ, బాణిచేతుల మోఁతగుఁ ♦ గ్రక్కుదాని ౩౩౦

తే. అర్కదర్శిప్రతీకాశ ♦ మగుచుఁ జూడ, దిగులు గొల్పునుఁ బాణుల ♦ దీప్తవదన
మగుచు శోభింప శరతతి ♦ యహరహంబుఁ, బోరఁ దలనాఁడఁ గొంకుఁ ♦ బొలుచుదాని

ఆ. పసిఁడియొఱలతోడఁ ♦ బసిమిఁ బొలుకరివాలసంవయుం♦చేత ♦ జాతిహావి
బిందుతతులచేత ♦ సుందరం బగుచర్మ,కవచంచేతఁ జేజు ♦ న్నలుదాని ౩౩౩

తే. కాంచనాభరణాదిస♦నుండఁ దొలఁగి, పోవఁ గోధాంగుళి త్రాణ ♦ యసులకాంతు
లమరుదానిని సింహాని♦హ్వాని సంగరం, బగిలఁజూచు నిస్సహ్యమై ♦ పరఁగుదాని

తే. ప్రాగుచదగ్ధనిమ్నమై ♦ ప్రజ్వలిల్లు, లోకం బగుచేచే ♦ నలినుఁడోహా
రంబు కపుచాపఁ బాణ్యా ♦ [illegible] నరులను గాంచె నా♦నరగుణుండు.

భరతుండు శ్రీరాముని దర్శించుట.

కం.నిండుతమిఁ గొంతవడి భర,తుం డారఁగఁ గాంచి లెలిసెఁ ♦ దోరింపుజటా
మండలితో నటజాసీ,నుం డగుశ్రీరాము నన్న ♦నుఁ ధీరగుణున్. ౨౨3౫

సీ. కృష్ణాజినం బుత్త♦రీయంబు గాఁ జీర,నల్కలంబులు గట్టు♦వస్త్రములుగఁ
బావకనిభుఁ డయి ♦ భాసిల్లు చాసీనుఁ, డగుమహాబాహుఁ గం♦జాయతాక్షుఁ
జతురబ్ధివలయిత♦క్ష్మామండలేశు సిం,హస్కంధు ధృగ్ని♦త్యానురక్తు
జావకీలక్ష్మణ♦సహితుఁ డై దర్భపం, స్తరణంబుమీఁదను♦జాను మీఁది

తే. శాశ్వతబ్రహ్మవైఖరి ♦ జాను మిగులు,రాముఁ గని పరు వెత్తి చే♦రంగఁ బోయి
చూచివంతన యేడ్చుచు ♦ శోకభాప్ప,వారి సందిగ్ధవచనుఁడై ♦ పలికె నిట్లు.

కం.ఉన్నతసింహాసనమున, సన్నుతిఁ జేయంగ జనులు ♦ నిభ నుండెడిమా
యన్నయె యిటువలె నడవుల, నున్నాఁ డారణ్యమృగఖ♦గోత్కరనృతుఁడై. ౨౨32

సీ. వెల లేని దుస్వలు♦వలను దాల్చెఁ మహా,మహుఁడె యీఁజింకచ♦ర్మము ధరించెఁ
బట్టనలంబున సౌఖ్య♦పడ యోగ్యుఁడగునుకు,మారుఁడాయడవుల ♦ మలయువాఁడు
వలపులు చల్లుపూ♦వులు దాల్చు సొబగుఁడా, తతజటాభారంబు ♦ దాల్చినాఁడు
చందనచర్చల ♦ నందంబు మీఱునా,యంగమా యీఘనాళి ♦ బ్రుంగిసదియు

ఆ. మన్నిమిత్త మకట ♦ యిన్నిదుఃఖంబులు, సౌఖ్యపరుఁడు రాము♦చంద్రునకును
సంభవించె జగతి ♦ సడి గన్నయీక్రూర,బ్రతు కదేల యేల♦ప్రాభవంబు. ౨౨3౮

కం.ఖన్నుతగతి విధియుక్తిగ, జేన్నంబులు నలిపి ధృగ్ని♦సంపన్నుఁడుగా
నున్నయతండా యడవుల, నిన్నె టి మెయిగాసి ధృగ్ని ♦ మెంచం గూర్పన్. ౨౨3౯

కం.ఖిన్నుండై యిటు లేడ్చుచు, స్విన్నముఖాంభోజుఁ డగుచుఁ ♦ జేరఁగఁ జన లే
కన్నను భరతుం డిలఁ బడి, నన్నా! యని యొండుపలుకు ♦ నన లే కేమిన్.

కం.కన్నులనీళ్లులు కందం,బు న్నెటి మాటంగఁ గొక♦పుప్రోడు రామున్
గన్నెత్తి చూచి పిలిచియు, నన్నా! యని వేఱుమాట ♦ నన లే డయ్యెన్.

తే. రోదనము సేయు చంత శ♦త్రుఘ్నుఁ డపస్న,పారము లగాలే దిప్పుడు ♦ బట్టియెత్తి
నీరజాక్షుండు వారి క♦న్నీరు దుడిచి, కొంగిలించును వారిల♦కలఁకఁ బాపె.

తే. ఆవలనుమంత్రిగురులు నె♦య్యపునడాయ,శుక్రగురుయుక్తులైనట్టి♦సూర్యచంద్ర
లనఁగ నొప్పిరి భ్రాతలు ♦ వననివాసి, జనములును గూడ దుఃఖించె ♦ గనుమవారి.

శ్రీరాముఁడు భరతునిఁ గుశలప్రశ్న సేయుట.

తే. జడలు ధరించి నారవ♦స్త్రములు గట్టి,పుడమిఁ బ్రొంజలి యగుచును ♦ బడినకల్ప
భానుపోలిక దుర్దర్శ ♦ దీనుఁ గృశుఁ వి,వర్ణ నెక్కొన్నభా నానా♦వాలు పట్టి.

తే. తనదు నెయ్యంపుటనుజు హ॥స్తముల నెత్తి
రాముఁ డక్కునఁ జేర్చి శి॥రంబు మూరు
కొనుచుఁ శుసతోడఁ గూర్చుండఁ॥ గూర్మి దిగిచి
కుశలసంభాషణముఁ జేసె॥ విశదఫణితి. ౨౨౫౫

ఉ. ఎక్కడ నున్న వాఁ డొకొ యి॥టీ విట వచ్చుటఁ జేసి తండ్రి? నీ
విక్కడ రావుగా జనకుఁ॥ డింటను జీవముతోడ నుండఁగా?
నక్కజ మెన్నినా ళ్లరిగె॥ నయ్య నినుం గని,గుస్తు చిక్క నై
తక్కట దుర్గమాటవుల॥కై యిటు రాఁ బని యేమి తమ్ముఁ డా? ౨౨౫౬

ఉ. నీ విటు రా నెఱిఁగి మస॥ నేర్చినవాఁ డొకొ తండ్రి, నాకముం
జోవఁగ లేదుగా? మిగులఁ॥ బూజ్యము రాజ్యము బాలకుండ వౌ
నీవ్రి ధరింప భ్రష్ట మయి॥ నెన్నుదిఁ బాయదుగా? మహత్తునిఁ
భూవిభుఁ దండ్రినిం దినముఁ॥ బూజలఁ దన్పుదు గాదె నాయనా? ౨౨౫౭

శ్రీరాముఁడు కుశలప్రశ్న వ్యాజంబున భరతునకు ధర్మోపదేశము సేయుట.

ఆ. సత్యసంగరుండు॥ సకలధర్మవిదుండు, రాజసత్తముండు॥ రాజనూయ
సైంధవాధ్వరముల॥ సలిపినపుణ్యుండు, కుశలి యయ్య తండ్రి॥ దశరథుండు.

కం.మనకులగురువు విశ్వ, జ్జనవర్యుఁడు బ్రాహ్మణుండు॥ సారద్యుతి యౌ
మునివర్యుండు వసిష్ఠుఁడు, మురుపటివలెఁ బూజితుండె॥ మొగి దాశరథీ.౨౨౫౯

కం.ఆమాఁడ్క విడిచి వచ్చిన, నామాత సుమిత్ర సాధు॥నందన నుభు లే?
నీమాత పూజ్య కైకయి, యామోదముతోడ నున్న॥ దయ్యా భరతా? ౨౨౫౦

కం.కులపుత్రుండును వినయము, గలవాఁడు బహుశ్రుతుండు॥ కార్యజ్ఞుఁడు ని
ర్మలమతి యససూయుం డయి, యలఘుమతీ నీపురోధ॥ యచ్చితుఁ డగునే.

ఉ. ఘనమతి యగ్నిహోత్రములఁ॥ గాఁగఁ బూనినవాఁడు, సత్క్రియా
వినయము వేగి, ధీయుతుఁడు॥ వెల్వల లోపల దుర్విచారహీని
మ్మనుగలవాఁడు, హోమములు॥ సల్పఁగలట్టివి సల్పినట్టివిఁ
వినిచెడివాఁడు, నై యుచిత॥వేళల నొప్పునె నీపురోధయున్? ౨౨౫౨

సీ. దేవతలను బిత్ర॥దేవతలను నెల్ల,జనసుల గురువుల॥ జనకసముల
వృద్ధుల వైద్యుల॥ విప్రుల సత్కృతిఁ, దన్పుదే? యర్థశాస్త్రప్రవీణ
నివ్వ్రస్త్రసంపన్ను॥ హితు సుధన్వాఖ్యు ను,పాధ్యాయుఁ బూజింతు॥వా సభక్తి?
శూరులే కులజు లే॥ శ్రుతవంతులే యాత్మ,సములె జితేంద్రియ॥శాలు లొకొ-

తే. యింగితజ్ఞులె నీమంత్రు॥లెల్లఁ దండ్రి? మంత్రమే జయమూలంబు॥ మహిపులకును
శాస్త్ర కోవిదు లైనట్టి,సచివనయులు, దాని రక్షింతురా ప్రమా॥ణంబు లేక?

కం. కావు గదా యెప్పుడుని, ద్రావకుఁడవు? మేలుకొనుదె ♦ తనుకాముఁడవా?
నీ వాలోచింతె ధన,ప్రావీణ్యము లేచి యవర♦రాత్రములందున్?

కం ఒక్కనితో నైనను మతి,పెక్కురతో నైనఁ జేయ♦వే కద మంత్రం?
బెక్కరణి నీదుమంత్రము,గ్రక్కున వెలువడదుగాదె♦రాష్ట్రమునందున్?

కం.నయత లఘుమూలము మహో,దయ మగుకార్యంబు నిశ్చి♦తం బగుడు మతిన్
రయమునఁ జేయుదె? కార్యము, హృయ మగంగతిఁ దడవు సేయఁ♦గాఁ దఱఁపవుగా?

కం. సామంతభూమిపాలురు, నీమంత్రితకార్యసమితి ♦ నెఱవేఱెడిమున్
దా మేమి యెఱుఁగ కుందురె? యీమీఁదనె యెఱుఁగు చుందు♦రా యెట్లపుడున్?

కం.సలుయుక్తులనో తర్కము,వలననొ మతి యెట్టు లైనఁ ♦ బరు లెవ్వరు నీ
వలననొ నీధీసచివుల,వలననొ యెఱుఁగరు గదయ్య ♦ వరమంత్రితమున్?

కం.చండిగ వెయిమూర్ఖులకును, బండితుఁ డొక్కండు మేలు ♦ భావింతె మదిన్?
గండంపుటర్థకష్టము, నిండినయెడ నతఁ డొసంగు ♦ నిశ్రేయసమున్.

ఉ. వేవు రదేల యొక్కఁ డది♦వేవురు మూర్ఖులు గొల్చు చుండిన
భూవిభు, వారిచేఁ గలుగఁ♦బోదు సహాయత, గాన నొక్కఁ మే
ధావియు శూరుఁడుం బనుల ♦ దక్షుఁడు నీతివిదుండు మంత్రిగా
స్థాపిభునేని భూమివిభు♦మాత్రునినే ధనవంతుఁ జేసెడిన్,

ఆ. గొప్పవారి నెల్ల ♦ గొప్పకార్యంబుల, మధ్యములను మధ్య♦మంపుఁబనుల
సధము లైనవారి ♦ నధమకృత్యంబుల, భృత్యజనుల ననుతె♦ వ్వేర్మిగొలఁది?

ఉ. ప్రేనుఁ గలారిఁ, బెక్కులుప♦రీతులఁ దేరినవారిఁ, బూర్వపు
భూమిపు లాదిగా మనలఁ ♦ బూనికఁ గొల్చెడివారి, సత్యవా
క్సీమతికర్మ ర్గులుగు♦నిర్మలులఁ, సచివాగ్రగణ్యులఁ
గా మదిఁ జూచి శ్రేష్ఠ మగు♦కార్యముల న్నియమింతె శ్రేష్ఠులన్.

తే. ఉగ్రచండంబుచేత నీ ♦ వుర్విజనులఁ, బీడితులఁ జేసి తేని మో♦మోడి నీదు
మంత్రివర్యులు నీపోవు♦మార్గములకుఁ, దలల నూఁచుచు నుందురా♦తగవు మాలి?

చం.ధనమును దుష్టమార్గమునఁ ♦ దా నొడఁగూర్చి ననంబుఁ బల్వఁ గో
రినఖలు యాజకుల్, ప్రసభ♦రీతి గ్రహింపఁగఁ గోరుకాముకుల్
వనితలు వీడనాడుగతి ♦ నాయన! తీవ్రగతిన్ ధనంబులన్
బెను పొనరించుననున్నఁ బ్రజ ♦ వీక్షణ సేయుదుగా యనాదృతిన్.

ఉ. లేరు గదయ్య నీకడ మ♦లీమసచిత్తులు, దుష్టనీతివి
ద్యారతు, లాత్మభృత్యజన♦తాపరిదూషకులున్, నృపాలభీ

దూరు, లసూయకుల్ చెనఁటి♦త్రోక్కుడుగూర్పరు లర్థతృష్ణ శ్రీఁ
గోరెడివారు? వీరిఁ బతి♦గూల్పఁడ యేనియుఁ జచ్చు వారిచేన్. ౨౨౬౫

తే. హృష్టుఁడునుశూరవరుఁడును♦ధృతియుతుండు,సత్కులుండునుమతిప్ర♦శస్తశుచియు
దక్షుఁడును ప్రీతి గలవాఁడు♦ దండనాథుఁ, డగుచు వఱలు నెనీ కిట్లు♦ నుగుణలోల! ౨౨౬౬

చం.బలయుతులా, పరాక్రమవి♦భాసితులా, రణకేళిదక్షులా,
తొలిఁ దమపౌరుషంబులను♦ దోఁపఁగఁ జేసినవారె, సైన్యము
ఖ్యులు? నటువంటివారలకుఁ♦ గూర్చె మునంబును బారితోషికం
బుల సతులన్ నృపాత్మభన♦ పోషిమి నీపయిఁ గూర్మి యొక్కఁగన్? ౨౨౬౭

ఉ. జీతము బత్తె మిచ్చెదవె♦ సేవకకోటికిఁ గ్లప్తకాలమం,
దాశతకాలయాపన మొ♦కప్పుడుఁ జేయవు గాదె? వేళకున్
వేతన మీయనట్టిపతి♦ని న్నినుకం గనుచుండు రాభటుల్
ప్రీతి దొలంగి లొట్టుడసు♦ పెక్కులుకీడులు పుట్టు దానిచేన్. ౨౨౬౮

కం కులజులు ప్రధానులును ని,శ్చలధర్మి న్నిన్నుఁ గంద్రి♦ సమయం బైనన్
గలసను నీకై ప్రాణం,బుల నీయఁ గడంగుదురె వ్ర♦భూతప్రీతిన్? ౨౨౬౯

కం మనజనపగమునఁ బుట్టిన,పనుజుం బండితు యధోక్త♦మార్గస్థిరు ద
క్షిణుఁ బ్రతిధాయుతు నీమా,తనుగా నొనరించె కార్య♦తత్పరమతివై. ౨౨౭౦

సీ. పరపక్షమున మంత్రి♦వరపురోహితయున,రాజసేనానికా♦రాగ్రహోధి
పతి లోనుగాఁ గల♦పగసెనమండ్రఁ దీ,ర్థాప్యులఁ బనపక్ష♦మందు మొదటి
మూవుర విడి పదు♦నేవురసృ త్తంబు, లరయఁ జూరులను ము♦వ్వురను బరుల
కును దమలోఁ దమ♦కును నెఱుంగఁగ రాని,యట్టుల నియమింతె♦ యమలచరిత

ఆ. పగతుఁ డగుటఁ జనుమఁ♦బడి మున్ను గర్వంబు, చెడియు మరలనిన్నుఁ♦ జేరె నేని
యబలుఁ డనుచు వాని♦ నవమానసృష్టిని, జూడకుండు వయ్య♦ నుగుణభూమ. ౨౨౭౩

కం.లోకాయతికుల విప్రుల, నేకాలమునందుఁ గొలువ♦వే కద? వార
స్తోకానర్థచయుల్ సుమి, స్ప్రకటవిపరీతమతులుఁ♦ బండితమానుల్. ౨౨౭౪

ఆ. విశ్వమానముఖ్య♦వివిధధర్మాగమ,విధుల దుర్బుధులును♦ వికటశుష్క
వాదరతులు గాన♦ వారితోఁ సాంగత్య, మెఱలి యుంట మేలు♦ పుడమిపతికి.

సీ. వరదృఢద్వారంబు♦ వారణఘోటక,రథసంకులం బయి♦ క్రాలుదాని
సంతతోత్సాహులు♦ సంజితేంద్రియు లార్య, లాత్తకర్మరతులు♦ నైనవిప్ర
రాజ్ఞ్యవైశ్యజనులచే♦ రాజిత మవుదాని, బహువిధప్రాసాద♦పటలి గలిగి
నైశ్యజనాప్తిని♦ హృశ్య మాదానిని, నిశ్యసంతుష్టిని♦ నెగడుదాని

తే. వీరు లగునవపూర్వులు ♦ విహితరీతిఁ, బాలనము సేసి నట్టియా♦పట్టనంబు
మనయయోధ్యను[1] సాగ్ధక♦మహితనామి,కగను బాలింతువే తండ్రి! ♦కరముఁ బ్రీతి.

సీ. నిలుకడ నెలవుల ♦ నెలకొన్న వారిచే, శతయజ్ఞకలితను♦స్థలులచేత
దేవాలయప్రపా♦పావనసరసుల, సంహృష్టనరపుణ్య♦సతులచేత
నొప్పుగా వరసమా♦జోత్సవంబులచేత, నాకృష్టపశుసమూ♦హములచేత
సంతతాహింసక♦జనసంఘములచేత, వాన నమ్మనిశాల్య♦వనులచేత

తే. సత్త్వములు లేక సహృదయ♦జనులచేత, భీతభయులైనపౌరుల ♦ వేలచేతఁ
గనకమణిశాస్యభాసిత♦ఖనులచేత, నొప్పు మనసీమ సుఖముగ ♦ నున్నదయ్య?

తే. దున్నియుల జీవనము చేయు♦చున్న వారి, పనువులను మేపుకొనుచును♦బ్రతుకువారి
పట్లఁ బ్రీతి నహింపుదే ♦ నగ్రగమున, బ్రదుకునీయూర్ధ్వగతులకు శు♦భంబు గలదె?

కం.ఇష్టంబుఁ గూర్చి వారి క,నిష్టంబును దీర్చి ప్రోతు♦వే? జనములు సం
తుష్టిని మన భూపతి విధి,దృష్టగతిం గాన వలయు ♦ నెవ్వరి నైనన్. ౨౨౭

కం.నీకాంతల మన్నింతువె? ప్రాకట రక్షీతలె హారు ♦ వారలవలుకుల్
చేకొన కుందె? రహస్యం, బేకాంతమునందు నైన ♦ నెఱిఁగింపవుగా? ౨౨౮

కం.నాగవనము రక్షింతువె? బాగుగ ధేనుకలు[2] గలవె ♦ పట్టఁగఁ గరులల్?
నాగాశ్వవశాశ్లకమున, నేగతి సంతుష్టి లేక ♦ యెసఁగుదువు కదా? ౨౨౯

కం.దినమునినంబును వఱువా,తను భూమీజనుల కెల్ల ♦ దర్శన మిడు దే?
యనుమానింతురు దేహం,బున కేమో నృపతి కనుచుఁ ♦ బొడచూపనిచోన్.

కం.పనినాంద్రను విచ్చలవిడిఁ, దనుఁ జేరఁగ నీయరాదు ♦ తఱచుగ వారిన్
గనుఁగొనక యుండరా దిం,దును మధ్యమనృపతి మేలు ♦ దొరలకుఁ బూనన్.

కం.ధనధాన్యతోయనాధన,వినిచయసంగతములే ప్ర♦వీరభటశరా
సనధరయుతములె శిల్పక, జనయుక్తము లౌనె దుర్గ♦చయములు భరతా? ౨౩౨

ఉ. ఆయము లున్నె దండిగ? వ్య♦యంబును స్వల్పను చేయుచుండు దే?
యేయెడ నీధనంబుఁ జన ♦ నీయవు గాదె యపాత్రులందు? నీ
వీయుదె యోధపాతిథిమ♦హీసురమిత్రులకు స్వనంబులన్?
జేయుదె దేవతాపితృల♦చేతలకై ధనసంపనాహ్యమున్? ౨౩౩

చం.అమలమనస్కుఁడుఁ శుచియు ♦ నార్యుఁడు నెయొకనుండు చోరక
ర్మమునను దూషితుం డయినఁ ♦ బ్రాజ్ఞుల నీ వెడుగంగఁబోక లో
భమున వధింతువా? ఖలుఁడు ♦ పట్టుపడంగ సకారణంబ చౌ
ర్యమునకు వానిచే ధనము ♦ లంది వధింపక వీడవే కదా? ౨౩౪

[1] ముద్గమున జయింప ససాగ్ర్యమైనది యయోధ్య. [2] ధేనుక = ధేనువు గలిగినది.

కం.ధనికునకునకును ధనహీనున,కును వ్యవహారంబు పొసఁగఁ ♦ గుటిలత మంత్రుల్
ధనికునినొక్కముపై నా,శ్రీను గొన కుండఁగఁ బరీక్షఁ♦లుపుదె వారిన్? ౨౨౫౫

కం.దోసమును జేయ కుండియు, శాసింపఁగఁ బడినయట్టి♦జనములయశ్రుల్
వాసి చెడఁ జేయు భోగై,కాసక్తు నృపాలుఁ బశుధ♦నాత్మజహీనున్. ౨౨౫౬

కం.బాలుర వృద్ధుల వైద్యుల, నోలిని వశ్యులుగఁ జేయు♦చుందువు కాదే
మేలిధనంబులఁ ద్రేమము,మై లలితోక్తులను మూఁడు♦మార్గంబులచేన్. ౨౨౫౭

కం.గురువృద్ధతాపసోర్వీ,సురచై త్యాతిథుల కెల్ల ♦ శుభసిద్ధార్థో
త్కర దేవతాళి కెల్లను, వరమతి వయి మ్రొక్కు చుందు♦వా కడుభక్తిన్? ౨౨౫౮

కం.అర్థముచే ధర్మంబును, నర్థము ధర్మంబుచేత ♦ నవి కామముచే
న్యర్థంబులు గాకుండ స,మర్థింతువె? సుఖము మరగి ♦ యవి చెఱుపవుగా?

కం.ఉభయంబున నర్థంబును, బదపడి ధర్మంబు ప్రొద్దు♦పడఁ గామం బ
య్యది యెఱిఁగి యనుష్ఠింతువె? మది చెడి కలయంగ నీకు♦మా యొండొంటిన్.

తే. సర్వశాస్త్రార్థ నిపుణు లౌ♦త్మోవిబుధులు, పౌరజానపదాళితోఁ ♦బ్రత్యహంబు
నీవుధరమీఁద సుఖ వయి♦నెగడుటకును,బ్రార్థనముఁ జేయుచున్నా రె♦రాజతనయ.

సీ. అనృతంబుపలుకుట ♦ నాస్తిక బుద్ధియు, ద్వీర్ఘసూత్రత క్రుధ ♦ ధీప్రమాద
మాలస్యమును జ్ఞాని♦పాళికి దర్శనం, బీయ కుండుట పంచ♦వృత్తియును
గార్యంబుపట్ల నో♦క్కండ యాలోచిం చు, ఱ్ఱివానికి నెదు♦రేగు చుంట
నిశ్చితకార్యంబు ♦ నెఱవేర్చమియు సన,గ్రహ్యులతోడ మం♦త్రంబు సేత

తే. మంత్రమును రక్ష సేయమి ♦ మంగళింబు, ర్తైనకార్యంబులందు స♦నాదరంబు
ననఁగఁ బరఁగెడిపదునాలు ♦ గైనరాజ,దోషములు లేక యుండె ని♦ర్దుష్టచరిత.

కం.పదియును నైదును నాఱై,నిది యేడును మూఁడు నైన♦నెఱిపర్గములన్
వనలక విద్యలమూఁటిని, మదిఁ దలఁతువె? యింద్రియముల ♦ మర్దించితివే?

తే. దైవమానుష్యసమము ♦ గ్దలఁతు వయ్య? ప్రకృతిమండల వింశతి♦వర్గములను
షడ్గుణంబుల యీనంబు ♦ సంధి విగ్రహంబు యాత్రయు దండవి♦ధంబుఁ దలఁతె?

కం.నలువురొ మువ్వురొ మంత్రులు, కలయఁగ నెమోజిం తె మంత్ర♦కార్యము లెల్లన్?
దెలిసికొని వారు వారలు,పలికెడివిధ మెల్ల నీవు ♦ భావింతె మదిన్?

కం.ఫలయుతములె నీచదువులు? ఫలయుతములె నీధనములు ♦ పను లన్నియునున్?
ఫలయుతమే నీదారయు? ఫలయుతమే నీశ్రుతంబు ♦ ప్రాజ్ఞతఁ సా?

కం.ధర్మార్థకామసహితము, శర్మద మాయువ్యకగము ♦ జనవరతనయా
నిర్మలమతి నాచెప్పిన,కర్మంబుల నెల్ల జపుఁ♦గా మదిఁ గొంఁటే.

కం మనతండ్రియు మనతాతలు, మును నడచినయట్ల నడుతె ♦ మునుకొని శుభవృ
త్తిని జరియించెదు గాదే, యనఘాత్మక ధర్మమార్గ ♦ మాచరితం బే? ౨౯౯

కం.విను మధురాహారంబులు, గొనవుగదా యొక్కరుండవె ♦ కూర్మిని నీమే
లును గోరుమిత్రవరులకు, ధనముల సంతుష్టి సేయు♦దా వలసినచోన్? ౩౦౯

కం.నరపాలుఁడు ధర్మంబునఁ, బరిపాలన సేసి ధరణిఁ ♦ బదపడి స్వర్గం
బరుగును గావున ధర్మము, ధరణీవరతనయ! విడువఁ ♦ దగ దే వేళన్. ౩౩౦౮

భరతుండు శ్రీరామునకు దశరథుండు మరణించుట చెప్పుట.

కం.ఆ వాక్కుల విని భరతుం, డావాసవనిభునిఁగాంచి ♦ యనె వినయమునన్
నానంటిధర్మహీనుఁడు, గావించునె రాజధర్మ♦కాంతము లెల్లన్. ౩౩౦౧

చం.కలదు గదా సనాతనము♦గా మనలో నొక ధర్మ, మగ్రజుం
డిల మని యుండఁ బిన్న వహి♦యింపఁగరాదు ధరాభరంబు, స
ల్లలితసమస్తవస్తుసువి♦లాస కయోధ్యకు నాదువెంబడిం
జెలువుగ నేగుదెంచి యభి♦షేకము గైకొను ముత్సవంబుగన్. ౩౩౦౨

కం.జనపలి నరుఁ డనువారిలె, యనుపమధర్మార్థసహిత ♦ మగునీవృ త్తం
బు నమానుష మని చెప్పఁట, ననఘా దేవుఁడ వటంచు ♦ నాత్మం దలఁతున్.

సీ. కేకయాత్మోపతి♦గృహమున నే నుండ; జానకీలక్ష్మణ♦సహితముగను
నడవులకును నీవు ♦ నడచినయంతనే, దుఃఖాభిభూతుఁ డై ♦ శూన్యముగను
మనతండ్రి స్వర్గంబుఁ ♦ జనె లెమ్ము తండ్రికి, నుదకంబు లిమ్ము మే ♦ ముభయులమును
గార్యంబులెల్ల ము♦న్నావించినారము, మీ రిరువురు సేయ ♦ మేకొనుండు

తే. ప్రియుఁడు నీవ్లను విడఁ దృప్తి ♦ ప్రేతములకు
గరముఁ బితృలోకమునను నశ్నియ్య మగును
దండ్రికిని నీవు ప్రియుఁడవు ♦ తద్ద గాన
లెమ్ము నీ వింకను నివాప ♦ మిమ్ము ప్రీతి. ౩౩౦౪

తరళము. నినుఁ దలంచియ యేడ్చుచుఁ ♦ మఖి ♦ నీదుదర్శనకాంక్షి గ్రొ,
నినుఁ దలంగకయున్నబుద్ధిని ♦ నేర కేమియుఁ ద్రిప్పఁగా,
నఘ! నీవిడనాడుటన్, భవ♦దార్తిపీడితుఁ జూచు, నీ
జనకుఁ డక్కట యస్తమించెను ♦ జాల నిన్నె స్మరించుచున్. ౩౩౦౫

పితృమరణంబు విని శ్రీరాముఁడు దుఃఖించుట.

చం.అని భరతుండు తండ్రి విల♦యంబును వాసవముక్తనగ్ర పా
తనమునుబోనివాక్యముల ♦ దారుణరీతిని విన్నఁ గానసం
బున బలుగండ్రగొడ్డటను ♦ మూలముమట్టుగఁ ద్రుంపఁ బ్రెళ్లుపు
వ్వనిచయభూమితం బయిన♦పాదపమో యన వ్రాలె రాముఁడున్. ౩౩౦౬

ఉ. కూలముఁ గూలఁ ద్రోచి నెత∗గూరిన నిద్దుర పోవుదంతినా
వ్రాలినఁ జూచి తమ్ములును ∗ వారిజలోచన సీతయుఁ వ్యథా
జ్వాలలఁ గ్రాఁగి రాఁతనకుఁ ∗ జల్లనినీటను దేహ మంతయుఁ
జాలఁగఁ దడిపి; రంత రఘు∗చంద్రుఁడు మూర్ఛ దొఱంగి దీనుఁ డై. ౨౩౦౭

ఉ. కన్నుల బాష్పపూర మెస∗గఁ భరితుం గని యిట్లుపల్కు నే
మున్నది నా కయోధ్య నిక ∗ నుత్తముఁడా జనకుండు లేమి, లో
కోన్నతుఁ డేలినట్టిది య∗యోధ్య యిఁకఁ భరియింప నెవ్వఁ డో
యన్న సమర్థుఁ, డాదిభుజ∗గాధిపుభారము నేది మోఁతెఱిన్? ౨౩౦౮

కం.ననుఁగూర్చి పనవి చచ్చిన,జనకుని సంస్కారవిధులు ∗ సలుపనిననుఁబోల్
తనయుఁడు దుర్జాతుం డా,ఘనమతికిం బుట్టి యేమి∗కార్యము చెపుమా. ౨౩౦౯

కం.భరతా! శత్రుఘ్నునితో, బొరి జనకునిప్రేతకృత్య∗ములు దీర్చితి వీ
వరయఁగ ధన్యుఁడు నా కా,పరమం బగుపుణ్య మబ్బు ∗ భాగ్యము లేదే. ౨౩౧౦

ఆ. దిక్కు లేక జనులు ∗ దీను లై చీకాకు,పడుచు నున్న పురికి ∗ వ్రతము పిదప
నైన నందుఁ దండ్రి ∗ లేనికారణమున, మరలి వచ్చుటకును ∗ మనను రాదు ౨౩౧౧

కం.వనవాసము సంపూర్ణము,గను జలిపి యయోధ్య కేను ∗ గ్రమ్మఱి నన్నుఁ
గని దిద్దెడివా రెవ్వరు, జనకుఁడు లోకాంతరంబుఁ ∗ జనుటను భరతా. ౨౩౧౨

కం.మును కృతసత్కార్యుని ననుఁ, దనతోడఁ గూర్చుండఁ బెట్టి ∗ తండ్రి సుధోక్తుల్
విన నాడు శ్రవణసుఖముగ, విన నేర్తునె యింక నెన్ని ∗ విధముల వానిన్. ౨౩౧౩

ఉ. హా యని భార్యదిక్కు మొగ∗మై తరుణీ! యిఁక నీకు మామలేఁ
డాయెనుగా, యిఁ కెవ్వరిని ∗ నాడెదు మాను యటంచు, లక్ష్మణా!
నాయస లేనివాఁడ వయి∗నాఁడవుగా, యని యగ్రపూరిపూ
ర్ణాయతలోచనుం డగుచు ∗ నార్ద్రుఁడవీయఁడు పల్లటిల్లఁగన్. ౨౩౧౪

కం ధరణీతనయాధిపు సతి,కరుణోక్తుల నాలపించి ∗ కాకుత్థ్సులు ని
ర్భరశోకముసం గుంగిరి, ధరణీశ్వరుఁ డులుఁచి తలఁచి ∗ తమిపుపులందున్. ౨౩౧౫

కం ఉన్నలికించురఘూత్తమ, వన్నులు చేర్చిరి సునాంత్వ∗తవాక్కులఁ గా
ర్య మ్మెఱిఁగి జనకుఁడును సనా,యమ్ము నొందించి నగెఁ ∗ ఫలమా యనుచున్.

ఉ. మాను గ్రంబుఁ జేరెనని∗మాట చెపిం బఁ నాప్తి బాసకీ
భామిని యన్నపేరమునఁ ∗ బ్రాణవిసర్గ మనఁగఁ జేఁ చ్చెదన్
రాముఁడు నామెఁ దెచ్చి ని∗సుసంబులు వాఁచఁగ నేడ్చి పాఱ్ఱుణ్
బ్రేముషిఁ బిల్చి తండ్రికిని ∗ నీళ్లిం డిం జనువాఁడఁ దమ్ముఁడా. ౨౩౧౮

ఉ. చీరము గారపిండియును ♦ జెచ్చెరఁ జేర్పుము, పోవ నిమ్ము ముం
దీరమణీమణిం, బిదప ♦ నేగుము నీ, వటువెన్క వచ్చెదన్,
దారుణ మైనకార్యముల ♦ ధర్మపథం బిది, యంచుఁ బోవుచో
వారల నందునున్న తగు♦వారలు దేర్చిరి సాంత్వవాక్కులన్. ౨౩౧౪

కం. దాంతుండును విదితాత్ముఁడు, శాంతుండును రామభక్తి♦సంపన్నుఁడు స
త్సాన్వితుఁడు నిత్యానుగ్ధి,మంతుండు సుమంత్రుఁ డల్ల♦మాటలఁ దేర్చెన్.

సీ. వారు దుర్లభంబునఁ ♦ బొదము ల్దడఁబడ, రమ్యపుష్పితవన♦రాజిరాజి
తంబు సుతీర్థ మై ♦ యిం పైనమందాకి,నీనది డాయుచు ♦ నిర్మలంబు
శివమును నై కడు♦శీఘ్రంబుననుఁ బాఱు, చారుతీర్థమున య♦శస్వినరులు
ధరణీశు మదిలోనఁ ♦ దలఁచుచు నివె నీకు, నివె నీకు ననుచును ♦ నిడిరి జలము

ఆ. లంత రాహుచంద్రుఁ ♦ డంజలి నుదకంబుఁ, దీసికొనుచు యామ్య♦దిశకుఁ దిరిగి
చుటులశోకభార♦సంతప్తుఁ డగుచును, జనకుఁ గూర్చి యిట్లు ♦ ననుచుఁ బలికె.

రామలక్ష్మణులు దండ్రికి నివాపంబు లిచ్చుట.

కం. నే నొసఁగెడువిమలం బగు,నీనీరమ్ము పితృలోక ♦ మేగిన నీకుఁ
మానుగ నక్షయసుఖసం,ధానచణం బగును గాతఁ ♦ దండ్రీ యచటన్. ౨౩౧౧

కం. అని మందాకినితీరం,బున రాముఁడు భ్రాతృయుక్త♦ముగను నివాపం
బును విడిచి యొండుకడకుం, జని యచ్చట నొక్కదర్భ♦సంస్తరసీమన్. ౨౩౧౨

తే. గారపిండియు రేఁగును ♦ గలిపి పిండ,ములనునిల్పి సీతేశుండు ♦ దలఁచి తండ్రిఁ
గన్నులను నీరు జడిగొని♦కాఱు చుండ, నిట్టు లనుఁ బిండములఁ జూపి♦నృపతిరాష్ట

కం పురుషున కన్నం బెది యా,పురుషుని దేవతకు నదియు ♦ భుక్తి యఁ బొటఁ
నరవర! భుజియింపుము కడుఁ, బెరిమఁ మా కిన్న మైన♦పిణ్యాకంబున్. ౨౩౧౪

సీ. అనుచుఁ గర్తవ్యక్రి♦యల నెల్లఁ దీరిచి, క్రమ్మఱి చనియుఁ బ♦ర్ణశాలము నెక్కి
యాకుటింటిని జేరి ♦ హా యని భరతల,క్ష్మణులను గ్రుచ్చి శో♦కంబు గదుర
విలపింప వారల ♦ విపులారవంబున, ధరణీధరము ప్రతి♦ధ్వనులు నీనె
నది విని భరతు సై♦న్యంబులు భీతిల్లి, భరతుండు శ్రీరామ♦భద్రుఁ జూచెఁ

తే. గావున నెపుట్టె నింతటి♦కలకలమ్ము, వినియెఁ గాఁబోలుఁ దమతండ్రి ♦ చనుట దివికి
ననుచు వారలు వారివా♦హనము లంద, వీడి పరు వెత్తి రాధ్వని♦జాడఁ బట్టి. ౨౩౧౫

పౌరులు శ్రీరామునిపర్ణశాలకుఁ బోవుట.

కం. కొందఱు గుట్టంబులపైఁ, గొందఱు నాగములమీఁదఁ ♦ గొందఱు తేర్లెఁ
గ్రందుగ సుకుమారులు చన, నందఱుఁ గాల్నడన పోయి ♦ రాస్థలమునకై.

కం. మొన్న నె విడిచిన రాముని, నెన్నాళ్లో యయిన యట్టు ♦ లేఁకారుచు వే
గోన్నతి నాశ్రమమున కా,యన్నలఁ దమ్ములను జూడ ♦ నరిగిరి లోకుల్. ౨౩౨

కం భ్రాతలసమాగమంబును, జేతర్గ ప్రీలిగను జూడఁ ♦ జెచ్చెరఁ జనఁగా
జాతఖురనేపురావ, వ్రాతము దలఁపించె జలధ♦రసమాగమమున్. ౨౩౮

కం గడబడ దడబడ నులివ్వుల, దొడిఁబడి యక్కానలోని♦దుంతలు దంతుల్
బెడిపపుఁబులులుం బొమ్ము, గడగడ కొం డదురఁ బాఱె ♦ గవయనృకంబుల్.

కం.చక్రంబులచక్రంబులు, చక్రాంగంబులును సార♦సంబులు సత్యో
హక్రౌంచంబులు మింట న,నక్రగతిం గూయఁ దొడఁగె ♦ నవలనిభీతిన్. ౨౩౩౦

కం.ఖగములు తారాపథమున, మృగములు మనుజులును నేల ♦ నెల్లెడఁ గ్రమ్మ
వగ నేలఁ గూరుచుండిన, సుగుణిమణిఁ రాము నచటఁ ♦ జూచెను జనముల్.

కం.తిట్టుచుఁ గైకను మంథర, బుట్టెడు బొమ్మలఁ గనులు ♦ పూరటిలంగా
నట్టిఁ గనుంగొని రాముని, గట్టా యని యెల్లఁ బారుఁ ♦ గాతియపడఁగన్. ౨౩౩౨

ఉ. వారలఁ జూచి రాపజన♦వర్యుఁడు తండ్రిని దల్లినిం బలెఁ
గూరిమిఁ గౌఁగిలించుకొనఁ ♦ గొందఱు రాముని గూర్చు గౌఁగిటం
బొరలు కొంద ఱాయసపు ♦ మాటికి మ్రొక్కిరి, బంధులఁ సుహృ
ద్వారము నాదరించెఁ దగు♦భంగుల రాముఁడు సాదరంబుగన్. ౨౩౩

కం.వారల యేడుపులివ్వ ల,వారితమై మిన్ను మన్ను ♦ వారక నిండఁ
గైరికగుహలు మృగంగ, న్భారసములట్లు లిచ్చెఁ ♦ బ్రతినిస్వసముల్. ౨౩౩౮

కౌసల్య సుమిత్రకు రాముల లక్ష్మణుల యేటినీటి దేవుఁ జూపి దుఃఖించుట.

కం అంతట దశరథధరణీ,కాంతుని రామునులు మున్ను♦గా భూతనయా
కాంతునిఁ గనఁగ నసిగ్గుం,డెం తే ముదముఁ దను వచ్చు♦నెడ మార్గమునన్. ౨౩౩౫

సీ. దేవు లెల్లరుఁ దిన్న♦తిన్ననినడకలు, మందాకినీకూల♦మందుఁ జనుచు
రామలక్ష్మణసీతా♦రాములతీర్థంబుఁ, గనుఁగొనఁ గౌసల్య ♦ కనుల వారి
ధారలు గురియంగ ♦ దనపజ్జ నచ్చుసు,మిత్రాదిసతులకు ♦ మ్రొక్క ననియెఁ
దమరాజ్యమునసుండి ♦ తఱుచుగఁ బుట్టంబడి, నట్టి యనాథులు ♦ ననఘచరితు

ఆ. లంబువులకుఁ గాను ♦ నరుగుదెంచెడి దేవు,చూడుఁ డిదియ యడుగు ♦ జూడలొప్పె
రాకపోకకలిమి ♦ రాపడి యున్నది, కంటివే సుమిత్ర ♦ కష్టపాటు. ౨౩౩౬

కం.నాకొడుకు నిమిత్తం బై, నీకొడు కిటనుండి దిసము ♦ నీళ్లిం బ్రీతిం
జేకొని పోవుఁ గదా య,స్మాకాతంత్ర్యతను దాన ♦ సుమహితచరితా! ౨౩౩౭

సీ. ఇది నీచకర్మంబ ♦ యీ హేతువున నీకు,పుత్రు గర్వింపదు ♦ భువనవితతి
యన్నసేవయె పర♦మార్థముం చతఁ డట్లు, చేయు నానుగుణికే ♦ చెల్లు నదియు
నాతనిఁజూకష్ట ♦ మంతయుఁ దీఱె దే, భరతుండు కోరిక ♦ పడసె నేని
యని యేగుచును దమ్ముఁ♦డాగ్రదగ్ధలమీఁద, జనకునకై రాము♦చంద్రుఁ డిడిన

తే. యట్టియింగుదిపిణ్యాక ♦ మతివ చూచి, తోడనుండెడి దశరథు♦చేడెలఁ గని
యనియెఁ గంటిరె జనకున♦కై రఘూత్తముండు సవిధిగఁ బెట్టిన♦పిండములను.

ఉ. దేవసమానుఁ డైనజగ♦తీపతివర్యుఁడు శక్రభోగనం
భావితుఁ డార్యమూర్తి పరి♦పాలితసాగరవేష్టితక్షుమం
డేవిధి గారపిండి తిను ♦ నియ్యవి రామునివంటిపుత్రుఁ డు
ర్వీవిభుఁ డైనతండ్రి కిడె ♦ వే ఱొకదుఃఖము భూమి నున్నదే. ౩౩౯

కం. అంగద! రాముఁడు దండ్రికి, నింగుదిపిణ్యాకపిండ ♦ మిడుటను గన్నా
రం గాంచియు నాడెంద మ,భంగురదుఃఖమున వేయి♦సతీయలు గాదే. ౩౩౦

కం. అన్నం బెది పురుషున కా,యన్నమె తద్దేవతలకు ♦ ననువేదోక్తిఁ
మున్ను విని యుంటి మిప్పుడు, కన్నారఁగ సత్య మనుచుఁ ♦ గనుఁగొను టయ్యెన్.

కౌసల్యాదులు శ్రీరాముని జూచుట.

చం. అని యిటు లార్తిఁ గూర సవ♦తాండ్రును దేర్చుచుఁ బోయి యాశ్రమం
బున దివి వీడినట్టిసుర♦పుంగవుఁ బోలెడిత్యక్తభోగు రా
మునిఁ గని గొల్లు మంచు వెత ♦ మున్ని రవంబుగ నేడ్వ రాముఁడుఁ
జనులపాదపద్మములఁ ♦ జయ్యన వ్రాలి నమస్కరించినన్. ౩౩౮

కం. వారు సుఖస్పర్శములగు,సారిమృదులపాణుల♦ నిజాంగుళుల♦ సీ
తారమణీశుని వీఁపుదు,మారిముఁ బోదుడిచి రంత ♦ మాతలఁ గనుచున్. ౩౩౩

సీ. సౌమిత్రి దుఃఖించి ♦ సాష్టాంగ మెఱఁగిన, నాతని రఘురాము ♦ సల్లచేయ
జానకి చనుదెంచి ♦ సంశ్లిష్టహృదయ యై, యత్తల కెల్లను ♦ నత్తు లురిల
మ్రొక్కి నిల్చుండిన ♦ నక్కటికంబునఁ, దల్లి కూతునుఁబోలెఁ, ♦ దద్ద గ్రుచ్చి
వనవాసకృశ దీన ♦ వామాక్షి వీక్షించి, కౌసల్య పల్కు ♦ సగద్గదముగఁ

ఆ. దండ్రి జనకరాజు ♦ దశరథేశుఁడు మామ, రామచంద్రవిభుఁడు ♦ ప్రాణధవుఁడు
నైనసీవు నిట్టి♦యడవులలో నెట్లు, దుఃఖపడెదవమ్మ ♦ తోయజాక్షి! ౩౩౪

ఉ. వాడినకల్ప, యెండ ధర ♦ వ్రాలి కృశించినతమ్మి, ధూళిచేఁ
గూడినజాతిరూపము, మొ♦గుల్గుమి మాటినచందురుండు నాఁ
జూడఁగ నీమొగంబు భృశ♦శోకభరారణిజాగ్ని కాల్చెడిఁ
రూడిగ నన్నుఁ గాష్ఠమును ♦ గూడుముగా శుచి గాల్చు కైవడిన్. ౩౩౫

సీ. అనుచు నీగతిఁ దల్లి ♦ యడలుచు నుండఁగ, జంభారి దేవతా♦చార్యునకును
మ్రొక్కినరీతిని ♦ మ్రొక్కి శ్రీరాముఁడు, శిష్టవినుతుఁడు వ♦సిష్ఠునకును
నాతనితోడుత ♦ నాసీనుఁ డైనను, భరతుండు నిజమంత్రి♦పౌరయుతము
గాఁగఁ గూర్చుండెఁ దాఁ♦గరములు మోడిచి,భరతుఁ డేమనిరామ♦భద్రమ్రొ క్కి-

ఆ. పలుకు విందమనుచుఁ ♦ బ్రజలు వీనులు విచ్చి,వినుచు నుండ రాముఁ ♦ డనుజులైన
భరతలక్ష్మణులును ♦ పౌరులతో సభ్య,యుక్తసననవహ్ని ♦ లొప్పుఁ గనిరి.

శ్రీరాముఁడు భరతునిరాకకుఁ గారణం బడుగుట.

కం గురుపత్నులుఁ డగుతమ్ముఁడు, భరతుఁడు తనుఁ జూడనచ్చు ♦ భావము సీతా
వరుఁ డెఱిఁగి కొఁగిలించుచు, సరసగతిని నడుగఁదొడఁగె ♦ సహలక్ష్మణుఁడై.

ఉ. ఏమిది నీవ మాకు వచి♦యింప వినఁ మన సయ్యో, నేల యీ
భూమికి నీవు నచ్చితివి ♦ పూనితివేల జటాజినంబు? నీ
వీమెయి నారచీరల వ♦హింపఁగ నేటికి? రాజ్య మిట్లు నీ
వే మని వీడి తన్ననని♦యెఁ భరతుం డిటు కేలుమోడ్పుతోన్. ౩౨౮

సీ. అన్న! చేయఁగరాని♦యట్టికార్యము జేసి, మిముఁ బాసి వెనుక భూ♦మీధవుండు
పుత్రశోకంబున ♦ గాత్రంబు దొఱఁగెను, నాయంబ ప్రేరింప ♦ నారి యనక
యీమాటఁ బాటించి ♦ చూస్థయశోహార, మగుమహాపాపంబు ♦ నాచరించి
రాజ్యఫలంబును ♦ బ్రాపింపమియ కాక, విధవ యై యేడ్చుచు ♦ విపులఘోర

తే. నిరయమునఁ బడు నాతల్లి ♦ నిష్ఠురాత్మ, యట్టియవవాదనిహతుండ ♦ నైనవన్ను
నీదుదానుఁ బ్రసాదింప ♦ నీకుఁ జెల్లు,మఘవుపోలిక రాజ్యంబు ♦ మరలఁ గొనుము.

కం.కలప్రకృతిజనములును విధ,నలు నగు మనతల్లు లెల్ల ♦ వచ్చిరి వీరే
కులభూషణ! నినుఁ గన ని,ష్కలుషాత్మక! మమ్ముఁ గరుణఁ ♦ గనుఁగొనఁ గదవే.

తే. పెద్దవాఁ డుండ రా జయి ♦ పిన్నతమ్ముఁ, డలరుటలు మనవంశమ♦ర్యాద యగునె?
భరణకర్తుఁడ వీవ యీ♦ధరణి నెల్ల, రాజ వై సల్పుమా హిత♦రంజనంబు.

కం.నైరవబాంధవుచేతను, శారదనిశవోలె నిన్ను ♦ జనపతిఁగా నీ
ధారిణి పొంది సనాథగ, సారసదళనేత్ర! వెలుఁగు ♦ జనహర్ష దయై. ౩౩౩

కం నీసోదరుఁడఁ శిష్యుఁడ, దాసుఁడ సచివాళితో య♦థా యోగ్యగతిఁ
నే సాష్టాంగనమస్కృతి,తో సాధుమతంస! వేఁడు♦దుఁ దయఁ గనుమీ. ౩౩౩

కం.పూజితమై శాశ్వతమై, రాజిలి పిత్ర్యంబునైన ♦ ప్రజప్రార్థనముఁ
భూజనవత్సల! మీఱఁ, బోజనసేయంగ నీకు ♦ యోగ్యం బగునే. ౩౩౪

శ్రీరాముఁడు భరతునితో నీవు నిర్దోషి వని చెప్పుట.

చం.అని కనుఁగొండు శోకజల ♦ మల్ల దొనంకఁగఁ బాదపీఠిపైఁ
దనశిరముఁ ఘటించి పడి ♦ తండ్రియు నూర్చుచు నున్నతమ్మునిఁ
గనుఁగొని లేవ నెత్తి తన♦కొఁగిటఁ గ్రుచ్చి యెదించెఁ దమ్ముఁడా!
చనునె భవాదృశుం డిటులు ♦ సల్పఁగ? నే మనువారు పామరుల్? ౩౩౫

కం.కులజుండవు సాత్త్వికుఁడవు, నలఘువ్రతరతుఁడవును మ♦హాతేజుఁడ వీ
విల కై యింతటిపాపము, బలపెట్టఁగ నైన నీకుఁ ♦ దర మెట్టులగున్? ౩౩౬

ఉ. కావునఁ గొంచెమైన నప॥కారము నీయెడ లే దెఱుంగుదుఁ
నీవును బాల్యహేతువున ॥ నీజననిం దగ దిట్లు చిట్ట, న
న్నా! విపరీతమా నుమతు ॥ లైనను దా రెద మెచ్చుదారపు
త్రానళిపట్ల స్వేచ్ఛమెయి ॥ నాదర ముంచుట కైకనందనా? ౩౩౭

కం కొడుకులు భార్యలు శిష్యులుఁ, బుడమిని నేగతిఁ జరింపఁ॥బోలు నటంచున్
నోడువుదురో సాధువు లా,వడువున నుతతండ్రిపట్ల ॥ వలదే మనకున్. ౩౩౮

కం.ధరణీభరణంబున నే,కరణిని నర్హుండొ నిలుపఁ ॥ గానల ననుఁ నా
కరణిం గృష్ణాజినములు, ధరియించి చరింపు మనఁగ ॥ దండ్రి తగండే? ౩౩౯

తే. ధర్మమార్గవిదుం డైన॥తండ్రియందు, మనము జను లెన్నఁగౌరవం ॥ బునిచినట్లు
ధర్మభృచ్ఛ్రేష్ఠ! మనకును ॥ దల్లి యందు, గౌరవం బుంచు మర్యాద॥గాదె చెపుమ? ౩౪౦

ఆ. ధర్మశీలుఁడైన॥శ్రీమతుఁ దండ్రియు, రాపు! పొమ్ము నీ వ॥రణ్యమునకు
ననుచు నాజ్ఞ సేయ ॥ నా మాజ్ఞ మీఱంగ, నాకు నర్హుఁడనె ॥ న్యాయ్యచరిత? ౩౪౧

తే. నీవు రాజ్య మయోధ్యలో॥నెమ్మిఁ దాల్చి,భూజనసత్కృలీఁబొందుము॥పూజ్యచరిత!
దండకారణ్యవాటి నే ॥ నుండువాఁడ, నల్కలాజినములు దాల్చి ॥ యల్కలేక. ౩౪౨

కం.లోక మెఱుంగఁగ జనకుం, డీకరణి విభాగపతిచి ॥ యేగెఁ దివికిఁ
నీ కిచ్చినభాగము నేఁ, జేకొన ధర్మంబె నీవ ॥ చెప్పుము భరతా! ౩౪౩

కం.లోకగురుఁడు ధర్మాత్ముఁడు, నీకుఁ బ్రమాణంబ కాదె ॥ నియతి జనకుఁడుఁ?
నీ కతఁ డిచ్చినభాగము, నీ కుపభోగింప కుంట ॥ నీతియు నగునే? ౩౪౪

కం.జనకప్రదభాగిం బీ,వనవాసము నాకు దీనిఁ ॥ బదునాల్గేఁడుల్
వనిఁ దీర్చుకొ గురుహిత మని, మనమునఁ దలపోయువాఁడ ॥ మానితచరితా! ౩౪౫

కం.నరలోక సత్కృతుఁడు సుర,నరసన్నిభుఁ డైనతండ్రి ॥ పలికిన యదియే
పరమార్థహితము లోకే,శ్వరభావం బైన నాకు ॥ సంతస మిడునే? ౩౪౬

↔ భరతుండు శ్రీరాముని రాజ్యంబు గ్రహింపఁ బ్రార్థించుట. ↔

కం.ఆనాఁటిరాత్రి యుగతల, మానవసింహులకు దుర్లభ॥మయ మై చనియెన్
భానుం డుదయించిన నది,లో నిమ్మను జపతపంబు॥లుం దీర్చి వెసన్. ౩౪౮

ఉ. రాముని గొల్చి యుండిరి న॥గరప్రజలల్ హితమంత్రియుక్తి, నా
స్థోమునందుఁ గొంతవడి ॥ చూపటునం దొకరుండు నేని యే
దేమియుఁ బల్కకుండె,మఱి ॥ జ్యేష్ఠునిఁ గన్గొని కైకపట్టియుం
బ్రేమయు భక్తిగౌరవముఁ ॥ బెంపుఁ గనంబడఁ బల్కె నీగతిన్. ౩౪౯

ఉ. చెప్పితి బుద్ధిఁ దల్లికిని ॥ జెన్నఁటిరీతిని నాకు దత్త మై
వి పుగుభాగ్యయుక్తపృథి॥వీస్థలి మీకు నొసంగువాఁడ నై
యిప్పనిఁ బూని వచ్చితి న॥హీనగుణాఢ్య! యకంటకంబు నౌ
నిప్పుడమిఁ గ్రహించి యవ॥నీశ్వర! నన్నుఁ గృతార్థుఁ జేయవే. ౩౫౦

ఆ. వానకాలమునఁ బ్ర♦వాహవేగంబునఁ, గట్టఁ దెంచుకొనుచు ♦ నట్టి వచ్చు
వెల్లినాఁపరాని♦విధమున నీరాజ్య, మీవు దక్క నితరుఁ ♦ డేల లేఁడు. ౨౩౨౦
కం.తురగమునడకను ఖరమును, గరుడునిగమనంబుభంగిఁ ♦ గాకము పోలఁ
దర మగునే? యట్టులు నీ,వరిమార్గము నెనయ నాకు ♦ వశమే దేవా? ౨౩౨౧
కం.పరతంత్రుఁ డగుచు రక్షణ,భర మెఱుఁగక యుండువాని ♦ బ్రదు కే సుఖ మూఁ,
బరరక్షోభరమును దన,శిరమునఁ గలవాఁడు కష్ట♦జీవియు సుమ్మీ. ౨౩౨౨
చ. పురుషుఁడు విత్త నద్ది పెను♦భూరుహమై మఱుగుజ్జువానికిఁ
నరగతి నెక్కఁ రానిగతి ♦ వర్ధిలుచు న్ననుఁబూత పూచియుఁ
బరమఫలాన్వితంబు నయి ♦ వాలక యుండినఁ జెట్టుఁ బెంచు న
ప్పరుషున కేమి సంతసము ♦ పుట్టఁగఁ జాలునొ యూహ సేయుమా. ౨౩౨౩
తే. రాపు మాకెల్లరకు నీవ ♦ రక్షకుఁడవు, నీదుభృత్యుల మగుమమ్ము ♦ నీవ యేలఁ
బూన వేనియుఁ బ్రాయశ్చ♦ముసకు నుపమ, యిదిమహాభుజ! తక్కిన♦దెఱుఁగుమీవ.
తే. రాజ్యసింహాసనస్థు న♦గాతిదమను, నిన్నుఁ గాంచెడివారలు ♦ నెమ్మితోడ
రాష్ట్రమునవారు సచివులు ♦ రాజవర్య, నిండుతేజున వెలుఁగుమా♦ర్తండు నట్లు.
కం.నిను ననుసరించి వచ్చుచు, మనుజర్షభ! సింధురములు ♦ మదమున గీఁకల్
నినుచును నంతఃపురగతి, వనితలు మోదమునఁ బొంగి♦పడెదరు తృప్తిన్. ౨౩౨౬
కం.అనవుడు రాముని భరతుఁడు, వినయంబున వేఁడుచున్న ♦ విధముం గని మే
లని శ్లాఘించెను నాగర,జనములు తద్వచనరచన ♦ సంతసపడుచున్. ౨౩౨౭
కం.విని దీనాలాపంబులఁ, దను నార్తిని వేఁడుచున్న ♦తమ్మునిఁ గని యిం
పెసయంగ ననునయించుచు, వినయతచిత్తుండు రామ♦విభుఁ డిట్లనియెన్. ౨౩౨౮

శ్రీరాముఁడు భరతునకు దుర్లభోపశాంతివాక్యంబులు చెప్పుట.

కం.తమ్ముఁడ! సరునకు స్వాతం,త్ర్యమ్మున్నఁ దె యెన్నఁడైనఁ ♦ దనయిచ్చును లో
కమ్మునఁ గ్రుమ్మర నైనమె, యిమ్మెయి నమ్మెయిని లాగి ♦ యులయించుఁ జుమీ.
కం.ధనములు నిధానాంతంబులు, వినువృద్ధమనర్థములును ♦ విలయాంతంబుల్
జనసము మరణాంతం బగు, నీ నరెఱిసంయోగములు వి♦యోగాంతంబుల్.
ఆ. పక్వఫలమునకును ♦ బడిపోవుటయె తక్క, వేఱుభయము లేని♦విధముగాఁగ
ధరణిఁ బుట్టినట్టి♦నరునకుఁ జావు ద,క్కంగ నొండుభయము♦గాన రాదు. ౨౩౩౧
కం.బలితపుఁగంబంబులు గల,నిలయము కాలక్రమమున ♦ నెఱిచెడురీతిఁ
బొలుపు చెఱఁ బురుషుఁడు ముదు,సలితనమునఁ జావుచేత ♦ సమయుం జుమ్మీ.
కం.కడచిన రే యంతటితోఁ, గడచనియెం గాక మరలఁ ♦ గ్రమ్మఱునే యె
క్కుడుజలములఁ గళవళపడు,కడలిఁ గలిసి నిండుయమున ♦ గ్రమ్మఱు నొక్కో.

చం.పవలును రేయి పోవుచును ♦ బ్రాణులయాయువు నాహరించెడిన్
రవియు నిదాఘువేళ స్వకి♦రంబుల వేఁడిమి నంబుజాలముం
దివియువిధాన, న ట్లగుట ♦ నీకయి యేడ్వ మి తీల యొడ్ల కై
తవిలినచింత నేఁ బ్రేదవు ♦ తమ్ముఁడ! యాయువు శాశ్వతం బొకో. ౩౩౪

కం పొడమిన మడియుట సిద్ధము, నడచినయే న్నిలిచియుండి♦నఁ వడి క్షీణిం
చెడి నీయాయువు; జన్మము, గడ తేఁ తెడిమార్గమేదొ ♦ కనుఁగొమ మనుజా. ౩౩౫

కం పురుషునితోఁ బుట్టును మృతి, పురుషునితోఁ గూడియుండుఁ ♦ బురుషునితోడఁ
దిరుగుచు నుండును దవ్వుగఁ, బురుషునితో నేగు మరలు ♦ బుద్ధిం గనుమీ. ౩౩౬

కం.ముడుతలు పడ నొడ లెల్లను, దడఁబడఁ బొదములు వెండి ♦ తల తెల్లపడన్
మిడికెడివేళను నీ వే,వమువున నినుఁ గాచికొనఁగ ♦ వలఁతివొ చెపుమా. ౩౩౭

కం ఇదె పుట్టి సూర్యుఁ డంచును, నదె సూర్యుం డస్తమించె ♦ నంచును లోకుల్
మునమునఁ జూతురు; తమతమ, బ్రదుకులు క్షీణంబు లగుట ♦ పరికింప రయో.

కం.ఋతు వొకటి పోయి క్రొత్తగ, ఋతు వరుదేరంగ హాన్ ♦ వృద్ధిం గను నీ
క్షితిజనసంఘం బది తన,బ్రతికెడికాలంబుఁ దినుట ♦ పరికింపదుగా. ౩౩౯

ఉ. కట్టెయుఁ గట్టె నేళ్లఁ బడి ♦ కంధిని జొచ్చి తటానఁ గూడి యు
న్నట్టుల యుండి పాయుగతి ♦ నాలును బిడ్డలు బంధు లర్థముల్
పట్టునఁ జేరియుం బివఁడ ♦ బాయుట కాలబలంబుచేత నే
యెట్టును బాసిపోక ధ్రువ ♦ మియ్యది నమ్ముము చింతయేటికిన్. ౩౪౦

ఉ. ఇచ్చగ జీవయుక్తు లగు♦నిష్టజనంబులతోడ నొక్కటన్
మచ్చికఁ గూడి యుంద మన ♦ మానక శోక్యము గాక యుండఁగాఁ
జచ్చెడివారి నాఁపుటకు ♦ సారవివేక! వశంబె ప్రాణి కీ
విచ్చఁ దలంపు మేటిసఖు ♦ లేటిసహోదరు, లేటిమట్టముల్? ౩౪౧

కం.త్రోవను నిలిచినయొకఁ డా,త్రోవన చనుపాంథజనము♦తోడన్ నేనున్
మీ వెంట వత్తు ననుఁ వహిఁ, బోవం వగుఁ బెద్దవారు ♦ పోయినత్రోవన్. ౩౪౨

కం.కావున నతిక్రమింపం,గా వశముఁ కట్టిలోవ ♦ గనుసించిన యీ
జీవులకై శోకించిన, నేవిధమున మేలు గలదె ♦ చెలఁకేఁగింప వయా. ౩౪౩

కం.వయను ప్రవాహము వంటిది, రయమునఁ జనుచుండుఁ గాని ♦ గ్రమ్మఱ దెపుటిన్
నియమింపవలయుఁ దనమది, నయముగ సుఖ మందఁ; బ్రజలు ♦ నవ్యసుఖాప్తుల్.

సీ. ధర్మాత్ముఁ డై యుండి ♦ తతశుభావహ మైన,జన్మంబు లన్నియు ♦ జరపినాఁడు
దక్షిణాదులచేత ♦ ధరణీసురాదిక,జనములనెల్లను ♦ వనిపినాఁడు

తనభృత్యవర్గంబు ♦ ధరణీజనంబుల, హితదానములచేత ♦ నేలినాఁడు
చేకొలందిగ నీవి ♦ చేసి యధేష్టంపు,భోగంబు లన్నియుఁ ♦ బొందినాఁడు
తే. సాధుకర్మంబు లెన్నియో ♦ చలిపినాఁడు, పెక్కు-కాలంబు ధరణి జీ♦వించినాఁడు
నాకలోకసుఖంబుల ♦ నందినాఁడు, తండ్రి కేటికి వగవ నా♦తండ్రి! చెపుము.
తే. జీర్ణమానుష దేహంబు ♦ క్షితిని విడిచి, బ్రహ్మలోకవిహారపా♦త్రంబు నైన
దివ్య దేహంబుఁ దాలిచి ♦ తేజరిల్లు,జనకునకు నేల దుఃఖింప ♦ సాధుశీల. ౨౩౯౬
కం.వావిరి యీగతినేడువఁ,బోవఁడు ప్రాజ్ఞుండు నిన్నుఁ ♦ బోలినశ్రుతిమ
త్తో.విదుఁ డగునే మునుకఁగ, నీవిధి శోకింపఁ గార్య ♦ మే మగుఁ దండ్రీ? ౨౩౯౭
కం.ఎట్టిదశయందుఁగానీ, దిట్టతనముగలిగియున్న ♦ ధీమంతుఁడు లోఁ
బుట్టినశోకభరంబునఁ, బుట్టఁగనీఁ డశ్రుబిందు♦వులు సయనములన్. ౨౩౯౮
ఉ. కావున స్వస్థచిత్తుఁ డవు ♦ గమ్ము విషాదము మాని యీరికిం
బోవుము రాజ్యభారమును ♦ బూనుము తండ్రి వచించినట్లు నే
నీవనవాస మోర్తుఁ బది♦యేఁడులు నాలుగు, తండ్రియాజ్ఞ నే
నే విఫలంబుసేత దగు♦నే? యది ధర్మమె నాదుబోటికిన్? ౨౩౯౯
కం.ఆతండె మనకుఁ దండ్రియు, నాతండే మనకుఁ జుట్ట ♦ మటుగావున నీ
కాతని సమ్మానించుట, ఖ్యాతికరము నాకు సదియె ♦ యగు సమ్మతమున్. ౨౪౦౦
కం.వరలోక మందఁగోరెదు,నరుఁడు వయోపరుఁడు గ్లగ్ర♦నైష్కికుఁ డైనఁ
బరిపాలితగురువాక్యుఁడు, ధరణిం గావలయుఁ జుమ్ము ♦ ధర్మార్థవిదా. ౨౪౦౧
కం.జనకునిసచ్ఛీలము నీ,మనమునఁ దలపోసి యతఁడు ♦ మాటను నిలుపఁ
గొనఁగానుము రాజ్యభారం,బును బూను మిటేల నన్నట ♦ మునుఁగఁగ భరతా.

భరతుఁడు శ్రీరామునితోఁ దనదుఃఖమునకుఁ గారణముఁ జెప్పుట.

తే. అనుడు శ్రీరాముఁ గనుఁగొని♦యనియెఁ భరతుఁ,డసఘునీఁ గంటినకుఁడిలా♦నరిదిచూవె
చెట్ట ని న్నేమి కాకియ ♦ పెట్ట లేదు, మీలు నినుఁ బొంగఁ జేయుంగఁ♦జాలు దార.
కం.ఎఱుక గల పెద్దలకు వా, రెఱుఁగనియవి చెప్ప నీవె ♦ యెఱుఁగనియట్టుల్
గుఱుకొని సందియ మడిగెదు,కొలఁ దీ కవ్వారి కెఱుక ♦ సూర్యేక్షివాంక్షన్.
చం.కనుఁగొననట్టినస్తువునఁ ♦ గల్గదు కామము, తద్విశేషంబునం
గనుగొనువస్తువం దయినఁ ♦ గల్గదు కామము జ్ఞానికిఁ, మృతిం
గనినమనుష్యమీఁదఁ బగ ♦ గల్గదు, తద్విధి నన్న వారిపై
జనవర! కాన నేనును వి♦షాదము గూరను తండ్రికై మదిన్. ౨౪౦౫
సీ. అడవికి దేటికి నా బ♦రావరజ్ఞుండె స్మ, దుఃఖపాళికి నింత ♦ దూలిపోడు
నీవు నాకైవడి ♦ నెగడితి వమరోప,మా! సత్త్వసంపన్నుఁ ♦ డగుమహాత్మ

సత్యసంగరుఁడవు ♦ సర్వజ్ఞమూర్తివి, సర్వదర్శివి కడుఁ♦జతురమతివి
ధృతియుతుండవు భవ♦స్థితివిదుండవు నీవ, సహాయింప రానట్టి♦సంకటముల
ఆ. ననుభవింపఁ దగునె ♦ యది దలపోసిన, మాకు సుఖము గలదె ♦ మాన్యచరిత
నిన్నుఁబోలువాఁడు ♦ నిష్కారణార్యాళి, నడల నెట్లు దుఃఖ♦పడక యుందు. ౨౪౦౬.
ఉ. నే నటు లింట లేనియెడ ♦ నీచచరిత్ర మదంబ నాకు నై
తా నిటు లోకగర్హితము ♦ దారుణపాపము నాచరించె, ని
ష్టేనియుఁ దల్లి యం చనక ♦ యింతలు నింతలు తుండె తుండెముల్
గా నఱకంగఁ జాలుదును ♦ గాని నిబద్ధుఁడ ధర్మరజ్జులన్. ౨౪౦౭

కం.పుట్టితి శుద్ధాన్వయమున,బుట్టినయూజికిని ధర్మ♦పుండెరువుల నే
నెట్టిన నేర్చితిఁ గని కని, యెట్టులు గర్హ్యం బధగ్గ ♦ మే నొనరింతున్. ౨౪౦౮

చం.ఘనుఁడు గురుండు వృద్ధుఁడును ♦ గార్యవిదుండును జచ్చెఁ గాన నా
జనకుఁడు నిండుగోష్ఠిఁ బరు♦షంబులు పల్కఁగరాదు గాక యే
మనుజుఁడు పూను నొక్కొ యొక♦మానినిప్రీతికి నగ్నిధర్మనా
శన మగునట్టిక్రూరకలు♦షం బొనరింపఁగ ధర్మవేది యై. ౨౪౦౯

ఉ. కూడు వినాశకాలమున♦కుఁ విపరీతపుబుద్ధి యంచు ని
ట్లాడెడు లోక మానుడి య♦ర్థార్థముఁ జేసె నృపాలుఁ డిప్డు చా
నోడక క్రోధమోహము ♦ నొప్పనికార్యముఁ జేసి, దాని కీ
వీడుగ సాధుసృష్టిఁ జరి♦యించి మరల్పుము తత్కృతాఘమున్. ౨౪౧౦

చం.జనకుఁడు కిల్బిషం బొకఁడు ♦ సల్పినయేనియు దానిపాపముఁ
జనకునిఁ బొందకుండఁ గృతి ♦ సల్పినపుత్రుఁడె పుత్రుఁడౌఁ జుమీ
జనకుఁడు పాపముం బొరయఁ ♦ జల్పినవాఁడును బుత్రుఁడౌనొకో?
జనకునిఁ గావుమీ యతఁడు ♦ సల్పినదానిని విస్తరింపుమీ. ౨౪౧౧

ఉ. ఎక్కడి కుత్తరధర్మ మిది ♦ యెక్కడి ఘోరమహాపనీష్ఠురం
బెక్కడిరాజ్యపాలస మి♦దేటి జటాధరధారణంబు నీ
కక్కట! యిట్టిచేత దగ♦వా! ననుఁ గైకను దండ్రి మిత్రులఁ
దక్కినపౌరబంధుజన♦తం గృప నేలఁగదన్న మ్రొక్కెదన్. ౨౪౧౨

భరతుఁడు శ్రీరామునితో వనవాసం బతని కర్హధర్మంబు గాదనుట.

ఆ. ప్రాజ్ఞలోకవర్య ♦ ప్రజలఁ బాలింపఁగ,దేన శక్య మగునొ ♦ మానవేంద్ర
పటలి కట్టిరాజ్య♦పట్టాభిషేకంబు, ప్రభుధర్మ మనిరి ♦ ప్రాజ్ఞ జనులు. ౨౪౧౩
సీ. ప్రత్యక్షు మగుప్రజా♦పాలనధర్మంబుఁ, బోకార్చి మిగులశో♦కాకులంబు
గాలాంతరఫలంబు ♦ కలితలక్షణహీన, మవివిశ్చితం బగు♦నట్టిధర్మ

మేకుత్రియుఁడు సల్పు ♦ నీవు కష్టోష్ణవ,ధర్మంబుఁ జలుపంగఁ ♦ దలఁచె దేని
నాలుగుజాతుల♦పాలనసేత క్లేశాత్మక మగుట న♦య్యది చరింపు

తే. మాశ్రమచతుష్టమున గృహ♦స్థాశ్రమంబు, శ్రేష్ఠ మగు నని కాదొకో♦శిష్టమతము
ధర్మతత్పర నీయట్టి♦ధార్మికుండు, దాని విడనాడఁ జూడంగ ♦ ధర్మమగునె? ౨౪౧౪

ఉ. పుట్టువుచేత స్థానమునఁ ♦ బోఁడిమివిద్యల నీకుఁ బిన్న నే
నెట్టులు నీవు గల్గియును ♦ నేలఁగఁ జాలుదు? ధీగుణంబుల
న్నట్టునఁ బిన్ననాఁట నినుఁ♦బాసి నిలంగను నేర ననన్నయా!
యెట్టులు రాజ్యభారము వ♦హింతునొ? పోవఁ జుమీ యయోధ్యకున్. ౨౪౧౫

సీ. పౌరపురోహిత♦బాంధవప్రవరులు, గల రిట నెల్లరుఁ ♦ గాన నిచటఁ
బట్టాభిషేకంబుఁ ♦ బటిమ నొనర్తుము, పదపడి ధారిణీ♦పాలనమున
కరుదె మ్మయోధ్యకు ♦ నరివరులను గెల్చి, వృత్రారిపోలె నీ♦వెల్ల రలర
మూఁడుఋణంబుల ♦ మునుముట్టఁ దీఱిచి, మిత్రకోటులకు న♦మిత్రులకును

ఆ. నిష్టకష్టములను ♦ నిడుచు మ మ్మెల్లరఁ, గాన వయ్య నిన్నుఁ ♦ గాంచి హితులు
దేలఁ బ్రీతిఁ బగఱు ♦ దిక్కా మొగంబుగా, రమ్యసుగుణభద్ర♦రామభద్ర. ౨౪౧౬

కం. నాతల్లి నిందవలనం, బూతగ నొనరించి తండ్రి ♦ పుణ్యాత్ముఁడుగాఁ
బాతకమునకుం బాపుము, భూతముల మహేశునట్లు ♦ ప్రోవుము మమ్మున్.

కం. నామాటలు పెడచెవి నిడి, యీమహి తారణ్యవాస ♦ మీకొనె దేనిఁ
రామా! మీబడిఁ గానన,సీమకు నివసింప వత్తు ♦ సిద్ధ మటన్నన్. ౨౪౧౮

ఉ. ఇంతయు నాలకించి పురి ♦ కేగఁగ నీకొనకున్న జానకిఁ
కాంతునిఁ జూచి నైగమని♦కాయము లశ్రుల నించి హా యటం
చెంతటి ధీరచిత్తుఁ డరి♦రే యని హవ్వము గాంచె దల్లులుఁ
వంతను బొంది హా యనుచు ♦ వ్రాలిరి మెచ్చిరి కైకపుత్రునిన్. ౨౪౧౯

శ్రీరాముఁడు భరతునితో నతఁడు రా జగుట ధ్వనియని చెప్పుట.

చం. భరతుఁడు వేఁడ నిట్లు జహ్ను♦భంగుల రాముఁడు పల్కఁ నాజికిఁ
బురుమతి కైకయాత్మజకుఁ ♦ బుట్టిన నీ కిది చెల్లుఁ, గైకయీ
పతిఁ యవేళఁ దాతకును ♦ బ్రాజ్యము రాజ్యము శుల్కమిచ్చి భూ
వరుఁ డగుతండ్రి యామెనుతుఁ ♦ బల్కముఁ గట్టఁగ బాస చేయుచున్. ౨౪౨౦

సీ. విబుధదానవయుద్ధ♦వేళ నీజనయిత్రి, పుడమితోసికిఁ దోడు♦పడినకతనఁ
బరమహ్లాదున ♦ వరములు రెండిచ్చె, నామెయు వానిన ♦ యడిగె నిప్పు
డిదియును దోషమే ♦ యింప నొక్కటి నీవు, రా జౌటయును నే న♦రణ్యములకుఁ
బోవుట మఱి యొండు ♦ భూనరుం డిని యిచ్చెఁ, గావునఁ దండ్రివా♦క్యంబుఁ బట్టి

ఆ. పదియునాలుగేండ్లు ♦ భ్రమియింప వనముల, వచ్చినాఁడఁ దోడ ♦ వసుధతనయ
లక్ష్మణుండు రాఁగ ♦ లలితపద్ధతిఁ దండ్రి, సత్యవచననిష్ఠుఁ ♦ జల్పుటకును ౨౪.౭౧

కం.నీవును దండ్రిని నిజముఁదిఁ,గావింపఁగవలదె? యట్లు ♦ గావున రాజ్య
శ్రీవిభవముఁ గైకొనుమీ, నావచనము వినఁగదయ్య ♦ నాకొఱకైనన్. ౨౪.౭౨

కం.జనకుని ఋణంబుఁ దీర్పము, జనయిత్రియు సంతసింపఁ ♦ జరియింపు గయుం
డనునతఁడు దొల్లి గయయం, దనియెఁ సుగీతములఁ బితరు♦లందఱు వినఁగన్.

కం.జనకుఁడు పున్నామనరక,మునఁ గూలక కానుఁ గాన ♦ మొగి నాతనికో
ర్కిని దీర్చినకృతుఁ జేయును, గనుకం బుత్రాఖ్యఁ బరఁగుఁ♦గా నుతుఁ డెందున్.

కం.కలుగుదురు గాక తనయులు, పలువురు గుణయుతులు వేద♦పారగు లని కో
ర్కులు జనములు గోరఁగఁ దగుఁ, గలుగఁడెయొకఁడైనఁ బోవ ♦ గయ కనునాశన్.

తే. రాజఋషు లందఱును నిట్లు ♦ రాజపుత్ర! తలఁచుచుందురు గావునఁ ♦ దండ్రి నీవు
నరకముననుండి కావుమీ ♦ ధరణిజనుల, ననుజతోఁగూడి పాలింపు♦ మురుగుఖురికి.

ఉ. రాజవు గమ్ము నీవు జన♦రాజికి, నే మృగపాళి కయ్యెదఁ
రాజను, దండకాటవికి ♦ గ్రక్కునఁ బోయెదఁ, బొమ్ము వీటికిఁ,
రాజిలుఁ గాక నీకు దిన♦రాజకరాతప మాఁప ఛత్రముఁ,
భూజవిశాలశాఖ లిటఁ ♦ బో ల్పగు నాకు సుఖప్రదంబు లై, ౨౪.౭౨

తే. తోడువడుచుండు నీకు శ♦త్రుఘ్నుఁ డచట
నిచట సౌమిత్రి నాకుఁ దా ♦ నెలమిఁ గూర్చు
మనము నలువురు తనయుల ♦ మనఘుచరిత
తండ్రి సత్యస్థుఁ జేయఁగఁ ♦ దలఁపవయ్య. ౨౪.౭౪

జాబాలి రామునితో నాస్తికవాక్యంబులు చెప్పుట.

కం.ఈలీల భరతు హితవా,గ్జాలంబులఁ దేర్చు రాముఁ ♦ గనుఁగొని యట భూ
మీలేఖోత్తముఁ డగు జా,బాలి యధర్మోక్తు లిట్లు ♦ పలికె హితేచ్ఛన్. ౨౪.౭౫

చం.అరయఁగ సర్వముం దెలిసి♦నట్టిమహామతి వీవు సీకుఁ బా
మరునకు యుక్తమైనమతి♦మాంద్య మడెట్టులు కల్గె? నేల యీ
కరమునిరర్థకంపుమతి ♦ గ్రక్కున నేగు మయోధ్య కింక నీ
భరతుఁడు గోరినట్లు జన♦పాలనశీలివి గమ్ము రాఘవా! ౨౪౩౦

ఉ. ఎక్కడితండ్రి? మానవున ♦ కెక్కడిబంధువు? లేటిమాట, దా
నొక్కనిచేఁ గనం దగుప్ర♦యోజన మెయ్యది? పుట్టువేళఁ దా
నొక్కఁడ పుట్టుఁ, జచ్చునెడ ♦ నొక్కఁడ చచ్చును, వెంట వచ్చు నే
యొక్కఁడునైన? నెట్లగుదు♦రో తనవారలు కన్నవారలున్? ౨౪౩౧

ఉ. ఎక్కడితల్లి తండ్రి? మతిహీనతమో యటు లంట, లేడు చూ
యొక్కని కొక్కఁ డెందుఁ, బెఱ యూరికిఁ బోవుచు బాట నిల్చి తా
నొక్కఁడ వేగినంత మఱి యొండు కడం జనుపాంథునట్లు దాఁ
నక్కుచుఁ దల్లిదండ్రిధన దారులఁ బోవును జీవి రాఘవా! ౨౪౩౨

కం. ఆవాసమాత్ర మియ్యవి, కావున వీనికిని బుధుఁడు కాంక్షయుఁ గనునే?
భూవరతనయా! ని న్నే, లా విపరీతంపుబుద్ధి యా వేశించెన్? ౨౪౩౩

చం జనకునిరాజ్యము న్విడిచి సంకటకారణకంటకావృతం
బును విషమంబు నైనచెడు పోకలఁ బోవఁగ నేల? సర్వభో
గనిచయపూర్ణ మౌపురికి గ్రక్కునఁ బొ మ్మభిమేకసద్విధిన్
గొనుము, యశోధ్చసౌఖ్యములఁ గూడుము, వేచె నయోధ్య నీకునై. ౨౪౩౪

ఆ. తండ్రి, యెనఁడు నీకుఁ దండ్రికి నీ వెవ్వఁడ? పతఁడు వేఱు వేఱు యధిప! నీవు
దీని నీ నెఱింగి మానుగ మే మెల్లఁ, జెప్పినట్లు చేయఁ జెల్లు నీకు. ౨౪౩౫

కం. జనకుండు బీజమాత్రము, జననీజఠరమున శుక్ల సంయుక్తం
బున నగుఁ బిండము దానిన్, జనియించును బ్రాణి దీన సందియ మున్నే.

ఉ. ఎచ్చటి కేగఁగా నలె మహీశ్వరుఁ డచ్చటి కేగె, నిద్ధియే
నిచ్చలు మర్త్యకోటులకు నిశ్చితసృష్టము, దీనిఁ జూడ కే
పిచ్చితనంబుపడ్డ నృపగఁ బెక్కు విధంబులఁ బల్కి దీవు, నీ
వెచ్చటఁ దండ్రి యెచ్చట? ని దేమిటి ప్రాజ్ఞులు విన్న నవ్వరే? ౨౪౩౭

కం ధర్మార్థంబునకొఱకై, కర్మంబులఁ జేయువాఁడు గాసికి వగతుఁ
గ్ష్మాపుఁ డిందును నందును న, శేషంబున వగచు; మేలు సౌఖ్యమె కోరన్. ౨౪౩౮

కం. అట్టక యని యాబ్దిక మని, కష్టము పడిచేయువారు కర్మము, గంటే
కష్టార్జితాన్నసష్టము, శిష్టవినుత! యన్నముఁ భుఁజించునె మృతుఁడున్? ౨౪౩౯

ఉ. ఒక్కఁడు కూడు దిన్న మఱి యొక్కనిపొట్టయు నిండు నంట హా!
యొక్కడి మాట, యట్లయిన నింటను శ్రాద్ధము బెట్టి రేనియున్
మక్కువ బాటసారికిని మార్గమునం దుపరింబు నిండునే?
టక్కులుగాక నిక్క మను టల్ మతిమంతులు విశ్వసింతురే? ౨౪౪౦

ఉ. చేయుము యాగములు, దపము సేయుము, దీక్ష వహింపు, దానముం
జేయు, మటంచు గ్రంథములఁ బెప్పిరి యన్యధనాపహారులై
ధీయుతు, లవ్వి నమ్మునె సుధీమణి, కానఁ బరంబు లేమి నీ
వీయెడ లబ్ధభోగముల నేల త్యజించెదు ధీరసత్తమా. ౨౪౪౧

తే. ధరణిఁ బ్రత్యక్షమగుదానిఁ♦దలఁగఁద్రోసి,కొనిపరోక్షంబు నమ్మునే♦చెనఁటి యైన?
భువనజననమ్మతంబు నా♦బుద్ధి వినుము, కట్టుకొన వయ్య పట్టంబుఁ♦గరుణమీఱి.

శ్రీరాముఁడు జాబాలిమతమును ఖండించుట.

మ. అని జాబాలి వచింప నాపలుకు న♦త్యాత్ముండు సీతేశుఁడుఁ
విని నిశ్చంచలచిత్తుఁ డై యనియెఁ నో♦విప్ర! మదర్థంబు నీ
వనునమ్మాటలు కార్యసన్నిభ మకా♦ర్యం బౌ, హితాకారమ
య్యు నపథ్యంబును, గాన వాని విన నె♦ట్లోర్తు జగద్గర్హ్యమున్. ౪౪౪3
తే. భిన్నచారిత్రదర్శనుల్ ♦ పేర్మి చెఱఁగ
స్ఖలితమర్యాదులును గల్మ♦షప్రవర్త
కులును నగుచును మానంబుఁ ♦ గోలుపోయి
సభలదూషితు లగుదురు ♦ సత్య మిదియు. ౪౪౪౪
కం.కులహీనుఁడు గులవంతుని, బలవను నజ్ఞాను శుచిని ♦ బాపిని శౌర్యా
గళితుని బూరుషమానిం, దెలియఁగఁ దగు వానివాని ♦ నెఱినడవఁడిచేన్. ౪౪౪౫
సీ. నిక్క మనార్యుఁ డై ♦ నెఱయార్యులపోలికి, శుచితావిహీనుఁ డై ♦ శుచివిధంబు
లక్షణ్యునట్లు ల♦క్షణ్యుఁడై దుష్టశీలుఁడయ్యును సాధుశీలుమాడ్కి
శ్రుతిహితకార్యనిగ్రితలోకసంకర, మగు సచ్ఛర్మము ధర్మ ♦ మనుమఁ జెప్ప
నాయట్టివాఁ డది ♦ న్యాయ్యుపుంచు గ్రహింపఁ, గార్యవిచక్షణుఁ ♦ డార్యుఁ డెవఁడు
తే. లోకముల దుష్టశీలుని ♦ లోకనింద్యు, ననుఁ జూడఁగ నేర్చు స♦న్నార్గదృష్టి?
నేన ప్రతిజ్ఞను గలిపి ము♦న్నీట ధర్మ, మెవని కెఱిఁగింతు? నాకు మే ♦ నెట్లు గాంతు?

శ్రీరాముఁడు జాబాలికి సత్య మవశ్యానుష్ఠేయం బని బోధించుట.

కం.రాజే నాస్తికుఁ డైనను, భూజనతతి యిచ్చకొలఁది ♦ పోకలఁ బోఁదే
రా జేపోకలఁ బోయిన, భూజనసంచయము పట్టి♦పోకలఁ బోవున్. ౪౪౪౭
కం.సత్యదయాసూపక మయి, నిత్యంబుగ రాజవృత్తి ♦ నెగడును గానన్
సత్యాస్థిక మీరాజ్యము, సత్యంబే కుదురు సర్వ♦జగముల కెపుడున్. ౪౪౪౮
కం.సత్యంబె శ్రేష్ఠ మని యా,దిత్యులు మునిపుంగవులును ♦ దెలుతురు సతమున్
సత్యంబుఁ బలుకువాఁడే, సత్యంబుగఁ బరిణపదముఁ ♦ జాలుం బొందన్. ౪౪౪౯
కం.పామునకు వెఱచినట్లులు, భూమిజనం బనృతవాది ♦ బొడగని వెఱచున్
శ్రీమద్ధర్మమె సత్యము, పో మునిఁ! స్వర్గమును సత్య♦మూలము సుమ్మీ. ౪౪౫౦
కం.సత్యమున నుండు లక్ష్మియు, సత్యంబే యీశ్వరుండు ♦ జగముల కెల్లన్
సత్యము మూలం బంతకు, సత్యంబునకంటె లేదు ♦ శాశ్వతపదమున్. ౪౪౫౧

కం.దానంబును వేదంబును, ధ్యానము హోమంబు నిష్ట ♦ తప మిష్టంబుల్
మానస సత్యాశ్రయములు, కాన నరుఁడు సత్యపరుఁడు ♦ గానలయుఁ జుమీ.

కం.ఒక్కఁడు లోకం బేలెడు, నొక్కఁడు నంశంబుఁ బ్రోచు ♦ నుండు నరకమం
దొక్కఁడు స్వర్గితుఁ డొక్కరుఁ, డిక్కరణిని భిన్నగతు ల ♦ వేలా చెపుమా?

తే. సత్యసంధుఁడ నగుచును ♦ జగతిఁ బరఁగి, బాస యొనరించి తప్పుట ♦ పాడి యగునె
కాన జనకనియోగంబుఁ ♦ గా దటంచు, నెట్టు నన నేర్చు నయ్య నా♦యట్టివాఁడు.

ఆ. లోభముననొ రాజ్య♦లాభంబుచేతనో, మోహముననొ బుద్ధి♦మోసముననొ
జనకు నెదుట ననిన♦సత్య మన్నేతుఁవు, నఱకఁజాల దేని♦కొఱకు నైన. ౨౪౫౫

కం.చలచేతస్కుఁడు సత్పథ,చలితుండును గల్ల లాడు♦జనుఁ డిట్లౌఁ గా
బులు యాగంబులు పితరులు, నిలింపులు గ్రహింప రన ము♦నీ! విన మొక్కో.

సీ. ప్రత్యగాత్మంబు ధ♦ర్మంబు సత్యాత్మంబుఁ, బ్రత్యక్షముగఁ జూచు♦వాఁడ నేను
సజ్జనాచరితంబు ♦ సత్యధర్మార్థంబు, నే జటాభారంబు ♦ నెఱిధరింతు
ధర్మలేశాన్వితా♦ధ్వగంబు లుబ్ధులు, పాలసుల్ క్రూరులు ♦ పాపరతులు
సేవింపఁ దగిన దు♦ర్గాచరంపుఁ గ్రియ,ధర్మంబు విడిచితిఁ ♦ దాపసేంద్ర

ఆ. వినసుసంపు నఘము ♦ మాటి కాలోచింప, జిహ్వాచేతఁ గల్లఁ ♦ జెప్ప చుండఁ
గాయమునను బాప♦కార్యంబుఁ గావింప, ముప్పిధమ్ములఁ బాప♦ములు లభించు.

కం.ధర కీర్తియశోలక్ష్మలు, పురుషుఁ స్వర్గ్యకనిష్ఠుఁ ♦ బొందును దమిచే
సురభూమి కరుగుఁ దోఁచఁగ, బురుషుఁడు సత్యంబు నెట్లు ♦ పోకార్వఁ దగున్.

సీ. ఎంత యాలోచించి ♦ యిది మే లటంచును, జక్కుమాటల నీవు ♦ నొక్కి యనిన
చెనటిధర్మం బట్లు ♦ చేయఁగ నోపుదుఁ? బొక్కితివేంద్రునిముందు ♦ బాస జేసి
భరతునిమిష్టమై♦గురువాక్య మే నెట్లు, తుంగలలోఁ ద్రొక్కి ♦ భంగపఱుతుఁ
బతి మున్ను నాయ♦న్న♦ప్రతిన క్రి క్రియ, హర్షించెఁ దా నేమి ♦ యాత్మ నెంచు

ఆ. నిపుడు మాటఁ దప్ప; ♦ విపినవీథులయందు, నియతభక్తిఁ గొంచు ♦ నిష్ఠఁ బూని
పూలఁ బండ్ల మూల♦జాలంబులను బిత్రు,దేవతామములకుఁ ♦ దృప్తి నిడుదు.

జాబాలికి శ్రీరాముఁడు కర్మం బనశ్యకర్తవ్యం బని చెప్పుట.

కం.సంతుష్టేంద్రియతను ధృత,చింతారతి లోకయాత్రఁ ♦ జేసెద శ్రద్ధా
వంతుఁడనై నిమ్ములమ,స్వాంతంబున నాధుకార్య♦సంగతి దనరన్. ౨౪౬౦

ఆ. కర్మభూమి దీనఁ ♦ గావింపవలయును, బుణ్యకర్మములను ♦ బురుషు లెపుడు
వాయు వగ్ని శశియు ♦ స్వకృతకర్మంబుల,ఫలముచేత వారి♦పదముఁ గనిరి. ౨౪౬౮

కం క్రతువులనూఁటి నొనరిచి,శతమన్యుఁడు స్వారపదము ♦ సంపాదించెన్
వితతోగ్రతపోనిష్ఠల, నతులితదిన మండఁ జాలి ♦ రఘులమహిమల్. ౨౪౬౯

చం.అనుచును వెండి యాతపసి♦నాస్తికవాక్యములన్ స్తరించి భీ
యని మదిలో నసహ్యపడి ♦ యాగ్రహ మెత్తి వచించె సత్యముల్
ఘనతరవిక్రమంబు ననుఁ♦గంపయు ధర్మము సాధువాద మా
ర్యనిచయదేవతాతిథిస♦మర్చయుఁ ద్రోవలు నాకవాటికిన్. ౨౮౬.౩

ఉ. కావున నింతయుం దెలిసి ♦ కాదె ధరామరు లైకకంర్యసం
భావన వారివారికుల♦సద్ధతిఁ దప్పక ధర్మకార్యముల్
వావిరి చేయువారు? నిను♦వంటియధర్మపథాస్థు నాస్తికున్
ఛీ విషసుష్ఠబుద్ధి దరిఁ ♦ జేర్చినతండ్రిని దూఱఁగాఁ దగున్. ౨౮౬.౪

ఆ. చోరునట్టివాఁడు ♦ నుమ్ము బుద్ధుఁడు నాస్తికుండనుం దథాగ♦తుండ నిజము
ప్రజకు శంక్యుఁ డైన♦వాఁడు నాస్తికుఁడౌట, యతని కెవరు విబుధుఁ♦డరుగరాదు.

శా.నీకుం బూర్వులు నీకు మిస్నలు మహా♦నిష్ఠాత్ములై కర్మముల్
సాకల్యంబుగఁ జేయ రే? యిహపర♦స్థాయజ్ఞయశ్రీకు లై
జోకన్ శాశ్వతమూర్తులై నెలుఁగరే ♦ శుద్ధాత్ము లల్లాటఁ దా
రేకాలంబున మంగళాత్మకమహా♦భీష్టక్రియల్ సల్ప రే? ౨౮౬.౬.

ఉ. దాసగుణప్రధానులు ని♦తాంతదయామతు లార్యనర్య సం
తానసమేతు లప్రతిహ♦తప్రభు లుత్తమధర్మమార్గస
మ్మానులు వీతపాపు లస♦మానచరిత్రులు కర్గనిష్ఠలం
బూనెడిమానినిత్తములు♦పో మునివేషక! లోకపూజితుల్. ౨౮౬.౭

చం.అనుచు సరోషభాషణము ♦ లాడుమహాత్ము నదీనసత్త్వుఁ గ
న్గొని మునివెండి యాస్తిక మ♦కుంఠితసత్యము నైనపల్కు సా
నునయముగా వచించె నుమ♦నోవరసన్నుత! కాను నాస్తికుం
డను, నన నాస్తికోక్తి, మఱి ♦ నాస్తి యటన్నది నాస్తి యెంతయున్. ౨౮౬.౮

జాబాలి శ్రీరామునితోఁ దన్ను క్షమింప వేఁడుట.

సీ. జానకీశ్వర! ధర్మసంకటవేళ య♦క్కుంచి స్థితం బూని ♦ కీడు దలఁగఁ
ద్రోచుట యెప్పది ♦ చూచి యే నిస్పృ డ,రాజకం బనునప♦ద్రవము దొడర
నాస్తికవాద మొ♦నర్చితి నంతియ, కాని నాస్తికుఁడ నే ♦ గాను వింటె
యన్యుఁ డెన్నఁ జేని ♦ నాస్తికవాదంబుఁ, జేయఁ దద్వాదంబుఁ ♦ జెఱుతు నేన

తే. ధర్మసంకటకాలోచి♦తంబు నుమ్ము, నాదుప్రకృతపు నాస్తిక♦వాద మిట్టి
ధర్మసంకటకాలంబు ♦ దాపరించె, నేని వెంకి నాస్తికతను ♦ బూనువాఁడ. ౨౮౬.౯

ఆ. కడఁగి నిన్నుఁ బుడికిఁ ♦ గ్రమ్మఱింపఁగఁగోరి, భరతుఁ డిట్లు జాలి♦పడుటకతన,
నీయనుగ్రహంబు ♦ నెఱిపొందుకోఁ జాలి♦యున్నై, యట్లు పలికినాఁడ ♦ నన్నఘు నైఁవు.

వసిష్ఠుఁడు శ్రీరామునితో జ్యేష్ఠుఁడు రాజ్యార్హుఁ డని పూర్వరాజవృత్తాంతముఁ జెప్పుట.

సీ. అనఁ గ్రుద్ధుఁ డైనరా॥మునితో వసిష్ఠుండు, పలుకు జాబాలియుఁ॥బార్థివేంద్ర!
జనులగతాగతం॥బును జక్క నెఱుఁగు ని, స్మరలింపఁ గోరి య॥మ్మాఁడుఁ బలికె
లోకేశ! వినుము ఇూ॥లోకసముత్ప త్తి, యఖిల మేకార్ణ॥మైనయపుడు
పుడమి నిర్మింపఁగఁ॥బడెఁ బరంబునను స్వ, యంభువు బ్రహ్మ॥ దేవాళితోడఁ

ఆ. గలిగె నీట మునుఁగు॥త్కౌతలంబును హరి, పోత్రి యగుచుఁ॥ దేల్చెఁ॥బుత్రయుక్తి
నవ్యయుండు నిత్యుఁ॥ డాకాశభవుఁ డల, బ్రహ్మ జగములెల్లఁ॥ బరఁగఁ జేసె.

సీ. ఆయనకు మరీచి॥ యతనికిఁ గశ్యపుఁ, డతనికి భాస్కరుఁ॥ డాతనికిని
ఘనుఁ డుప యించెను॥ మను వాతఁ డిక్ష్వాకుఁ, గనియె నయోధ్య నా॥తనికి నిచ్చె
మను వట్టు లగుట నా॥తని మూలపురుషుఁగా, నెంచు పూకులమున॥ కెల్ల నధిప
కుక్షి యాతనికి వి॥కుక్షి యాతనికిని, సతనిపుత్రుఁడు బాణుఁ॥ డతులబలుఁడు

తే. బాణపతి కనరణ్యుఁ డా॥క్షోణినాథు, పాలనంబునఁ దస్కర॥బాధగాని
కఱవు డామరములు గాని॥ కలుగవయ్యె, సత్యధర్మగరిష్ఠుఁ॥డై॥జరగుకతన. ౨౪౭

కం. ఆతనికిని బృథుభూపతి, జాతుం డై కీర్తిఁ గనెఁ ద్రి॥శంకుఁ డతనికిఁ
బ్రీతికరపుత్రుఁ డై దివి, కై తనమెయితోడఁ జనియెఁ॥ నతిసత్యరతిన్. ౨౪౨

కం. కలిగెం ద్రిశంకునకు ని, ర్మలచరితుఁడు సుతుఁడు ధుంధు॥మారఖ్యాతిఁ
వెలయుచు యువనాశ్వుం డన, బలియుఁడు మాంధాత యతని॥పట్టియ రామా.

కం. మాంధాతృతనయుఁ డయ్యె ను, సంధి యతనితనయులు ధ్రువ॥సంధియు దృఢవీ
ర్యాంధుఁడు ప్రసేనజితుఁడుఁ, బంధురకీర్తి ధ్రువసంధి॥ భరతుం గనియెన్. ౨౪౨

సీ. భరతుఁ డసితుఁ డాంచెఁ॥బగతురు హైహయుల్, తాలజంఘులుశూర॥తములువాని
నాహవంబున గెంట॥ సతఁడు స్వవాస్థిపు, చలిమిల ముని యయి॥ సంచరించె
సతనియిల్లాం ద్రిర్వు॥ రటఁ జూడి భరియించు, సవతికి విష మన్న॥మిడి యొసంగె
నటఁ గర్భవతి యై॥ యాసతి కాలింది, చ్యవనునిచెంతకుఁ॥ జని యెఱింగి

ఆ. నంత సతఁడు సదయుఁ॥డై వరకామ కి, ట్లనియె నీకుఁ బుత్రుఁ॥డఖిలలోక
విశ్రుతుండు నైరి॥విజయుఁడు సంశక, రుండు సాధునుతగు॥ణుండు పుట్టు.

కం. అని దీవించిన మ్రొక్కుచుఁ, జని యింటికిఁ బద్మ నేత్ర॥ సారసగర్భా
భుని సుతునిఁ గనె నరముతో, జనియించుటఁ జేసి యతఁడు॥ నగరుం డయ్యెన్.

కం. త్రవ్వించె సీరనిధి ము, న్నవ్విభుఁ డాతనితనూజు॥ డసమంజుఁడు దాఁ
గ్రొవ్వున శిశువులఁ జంపఁగ, నెవ్వగపడఁ గానలందు॥ నెట్టింపఁబడెన్. ౨౪౮

సీ. ఆయసమంజున ♦ కంశుమంతుఁడు పుట్టె, నతఁడు దిలీపుఁ డ♦న్నుతునిఁ గాంచె
నతఁడు భగీరథా♦ఖ్యమహీశుఁ గాంచెఁనా,యనపుత్రుఁడు కకుత్థ్సునఁ ♦ డార్యచరితుఁ
డతనిపేరన కాదె ♦ యన్వయజుల కెల్లఁ, గాకుత్థ్సు లనఁగఁ బ్ర♦ఖ్యాతి గలిగె
నతఁడు రఘువుఁ గాంచె ♦ నతఁడు కల్మాషపా,దుం డనఁ బురుషాద♦కుండు ననఁగ

తే. మఱియు సౌదాసుఁ డనఁగ నా♦మముల నొప్పు
నతనిఁ గాంచెను; శంఖణుఁ ♦ డతనిసుతుఁడు
దశములను గూడి జనకుని ♦ వలనఁ జెచ్చె
నతనికొడుకు సుదర్శనుఁ ♦ డనెడు జోడు. ౨౪౭

ఆ. ఆసుదర్శనునకు ♦ నగ్నివర్ణుఁడు తత్సు,తుండుగాఁగ శీఘ్ర♦గుండు నయ్యె
వానికొడుకు మరుఁడు ♦ వాఁడు ప్రశుత్రుకుఁ, గనియె నంబరీషుఁ ♦ గనియెనతఁడు.

కం.మహిపతి నహుషుం డతనికి, సహుషునకుం బుత్రుఁ డయ్యె ♦ నాభాగుం డా
మహి తాత్మున కిరువురు సుతు, లహార్యధృతు లజుఁడు నున్న♦తాఖ్యుఁడు నాఁగన్.

కం.ఆయజునకు దశరథపతి, దాయాదుం డయ్యె నతని♦తనయులలో నీ
వే యగ్రజాతుఁడవు రా,మా! య శ్లోట నిలనేలు♦మా తండ్రివలెన్. ౨౪౮

కం.అనఘా! యిక్ష్వాకులలో, దనయుఁడు జ్యేష్ఠుండు రాజ్య♦తంత్రముఁ దీర్ప
జనుఁ గులధర్మము విడువక, కొనుమీ రాష్ట్రంబు నేలు♦కొనుమీ ప్రజలన్.

వసిష్ఠుఁడు శ్రీరాముని రాజ్యంబుఁ గొను మని వేఁడుట.

మ. అనుచు న్వేండి వసిష్ఠుఁ డెంతయును న్యా♦యం బొర నిట్లాడు నో
జనపాలాగ్రణి రామ! పూరుషున కా♦చార్యుండునుం దల్లియున్
జనకుండు నగు లైరి మువ్వు రిల జ♦న్మం బిచ్చుటం దల్లియున్
జనకుండున్, మఱి జ్ఞానదాత యయి యా♦చార్యుండు, నవ్వారిలోన్. ౨౪౯

కం.తనువు నొసంగినజనని,జనకులకంటెను సుబుద్ధి♦సంపదఁ గూర్చున్
గనుటను నాచార్యుఁడె గురుఁ, డనుపెనుపుం గాంచి శ్రేష్ఠుఁ ♦ డయ్యెను రామా.

కం.ధరణీశతనయాధవ నీ,గురువునకున్ గురుఁడ నేను ♦ గురుఁడను నీకున్
వరమతి నానుడి వినినను, బరిగదు సన్మార్గగతికి ♦ భంగము తండ్రీ. ౨౫౦

కం.ధరణీసురులును వీ రే, పురజనులును వీరె ద్విజులు ♦ పుణ్యులు వీరే
పరిపాలింపుము వీరలఁ, బరిగదు సన్మార్గగతికి ♦ భంగము తండ్రీ! ౨౫౧

కం.వరధర్మశీల వృద్ధయు, గురుమతి నీతల్లి యామె ♦ గొలువవమి తగునా?
చరియింపు మాపెనుడి విని, పరిగదు సన్మార్గగతికి ♦ భంగము తండ్రీ! ౨౫౨

తే. సత్యధర్మపరాక్రమ ♦ జానకీశ, ప్రార్థనముచేయు చున్నట్టి♦భరతుపల్కు
బట్టి వర్తించు టాత్మాతి♦వర్తనంబు, గాదు నాపల్కు గైకొమ్ము ♦ కరుణ మీఱ.

శ్రీరాముఁడు వసిష్ఠునితో నాచార్యులకంటెఁ దల్లిదండ్రులు శ్రేష్ఠు లని చెప్పుట.

చం.అని విని రాముఁ డి ట్లనియె ♦ నార్యజనోత్తము! పుత్రలబ్ధికై
పనిగొని తల్లి దండ్రి పడు♦పాటులకుం బ్రతి సేయ సౌనె? యిం
పునఁ దలఁ జూచి నీల్గు,కడు♦పుం గని యన్నము, పోసి పెట్టి యెం
డను జలి గాలిఁ బ్రోతురు ది♦నంబును,వారలతుల్యు లే యెరుల్? ౨౪౯౦

కం.తనుఁ దాను గాచుకొనఁ జా,లనిపళ నేమఱక యెపుడు ♦ లాలించుచు న
ర్థన మొనరించుచు సత్ప్రియ,మును బల్కుదు రయ్య! వారు ♦ ముచ్చట మీఱన్.

ఉ. కావునఁ గన్న తండ్రి కొడు♦కా! యిటు సేయు మటంచు మున్ను దా
నావిధి నాజ్ఞ సేసెఁ గద ♦ న్యాయ్యమె యాతనిపల్క కల్ల యై
పోవఁగఁ జేయ? నాఁ గయిక♦పుత్త్రుఁడు సూతునిఁ జూచి సారథీ!
నీ విట నేలఁ గూర్పు కుశ♦నిర్మిత మాసనముఁ మదర్థ మై. ౨౪౯౧

ఉ. రాముఁడు పట్టనంబునకు ♦ రా మదిఁ బూనెఁదాఁక నింక శా
లాముఖుఁడందు నప్పిడి యి♦లాత్రినశుం డధమర్ణ[1]వాకిటఁ
మోమున గుడ్డ వైనుకొని ♦ ముట్టక కూడును నీల్గు నుండు న
ట్లేమియు ముట్ట కేను వసి♦యించెద, నిశ్చయ మిద్ది నావుడున్. ౨౪౯౩

సీ. ఆసుమంత్రుండు రా♦మాస్యంబుఁ జూచుచు, వేచియుండఁగ రఘు♦వీరుఁ డపుడు
శాన దర్భలతోడఁ ♦ దల్పంబుఁ గల్పించి,కొనియున్న నాతని ♦ కనియె రాముఁ
డన్న! యేయపకార♦ము నీకుఁ జేసితి, వాకిటి కడ్డంబు ♦ పండుటకును
నుత్తమర్ణుఁడు[2]విప్రు♦డొంటి వ్రక్కన పండుఁ,దనసొమ్ముమరలంగఁ♦గొనుటకొఱకుఁ

ఆ. దల కిరీట మూని ♦ ధరణిఁ బాలించెడి,ధరణిపతికి నిట్లు ♦ దగునటయ్య
లెమ్ము విడుము భరత ♦ యిస్తుహోన్నత్తమును, మరలి చనుము నాదు♦మాట వినుము.

కం.అన విని భరతుం డనుఁ బుర,జనులను వీక్షించి రాము♦చంద్రుని మ్రొ్రై
ననుఁ డేర్పరె మరలింపరె, యనఘుఁడు వా రెల్లఁ బలికి ♦ రాభరతునకున్.౨౪౯౫

ఉ. కంటిమి రామచంద్రుఁడిఁ ♦ గల్గినచందము, దవ్వచస్థ్సితుల్
వింటిమి లెస్సపల్కెఁడి వి♦వేకధనుం డల తండ్రివాక్యమం
దుంటయె యిష్ట మీసుకృతి ♦ కొంపవిధింబులు ప్రీతిఁ గూర్పు,వీ
దంట మరల్ప మాతరమె ♦ దాశరథీ! యన రామచంద్రుఁడున్. ౨౪౯౬

ఉ. ఆపలు కాలకించి భర♦తా యిటు లౌ హితు లౌచుధర్మమే
ధాపసు లైనవారినుడి ♦ దద్దయు నీమది వీరిపల్కులుఁ

---

[1]అధమర్ణుఁడు = అక్వలీసికొనినవాఁడు. [2]ఉత్తమర్ణుఁడు = అస్వాచ్చినవాఁడు.

నాపలుకుం దలంచి మఱి ♦ న్యాయ్యప్రధంబునఁ బొమ్ము, తేఁకే
లా పడియుండ, నన్నును జ♦లంబుల నంటుము దోషశాంతికై. ౨౪౯౭

కం.అన లేచి భరతుఁ డటునలె, వినయంబున జలము లంటి ♦ విశ్వజనంబుల్
విన ని ట్లనియె న్నిన్నుఁడీ, జనములు నాపల్కు సరస♦సమ్మతరీతిన్. ౨౪౯౮

ఉ. కోరినవాఁడఁగాను ధరఁ ♦ గూర్పు మటంచును దండ్రి, నెప్పుడున్
గోరినవాఁడఁగా నిటులు ♦ కుత్సితనృ త్రిఁ జరింపఁ గైకయిన్,
శ్రీరఘురాముఁ డీయడవిఁ ♦ జేరు టెఱుంగను, దండ్రివాక్యమే
తీరుపఁ గార్యమేని వని ♦ దేవరమాఱుగ నేన యుండెదన్. ౨౪౯౯

శ్రీరాముఁడు వనవాసానంతరము రాజ్యంబుఁ గొన నంగీకరించుట.

కవిరాజవిరాజితము.

అనవుడుఁ దధ్యహితోక్తికి విస్మితుఁ♦డై విభుఁడిట్లనుఁ బూరులతో
జనకుఁడు జీవితుఁ డై విధియించిన♦చందముఁ దప్పఁగ నొప్పునె యీ
తనికిని నాకును గావునఁ దద్విధి ♦ దప్పఁగ నేఁడిట నొల్లఁ జుఁడీ
వని విధిఁ దీర్పఁగఁజాలెడి నేనెటు♦భంగి భరం బిడ బాలునిపై. ౨౫౦౦

ఉ. న్యాయము పల్కుఁ గైక, వసు♦ధాధిపుఁడుం జరియించె ధర్మమం
దీయనఘుండు ధీరగుణుఁ ♦ డీడ్యుఁడు లోఁతుఁడు నృద్ధసేవనా
ర్యాయతభక్తియుక్తుఁ డని ♦ యాత్త నెఱుంగుదు, సత్యశీలి కై
కేయిప్రియాత్మసూతికిని ♦ క్షేమము కల్గెడు నెల్ల వేళలన్. ౨౫౦౧

చం.వనమున నాలుగుంబదియు♦వర్షము లుండి యనంతరంబు వ
ట్టనమున కేగుదెంచి ప్రక♦టంబుగఁ బట్టము నొంది యప్పు డీ
యనుజునితోడ నుందు నెటు ♦ లంబ వచించినపల్కుఁ దీర్తు నా
యనువునఁ బెద్దవాఁడ నని ♦ యాడినఁ దీర్పఁగ రాదె వీనికిన్. ౨౫౦౨

సీ. అనఁగ వంతిర్షిషు ♦ లైనసిద్ధర్షులు, నన్నదమ్ములపల్కు ♦ లాలకించి
యద్దిరా యిట్టిను♦హాత్ములఁ గన్నయా,దశరథుం డెంతటి♦ధన్యతముఁడొ
యని ప్రశంసించిరి ♦ యాత్మల దశకంపు,వధముఁ గోరుచు నున్న♦పరమమునులు
భరతునిఁ గన్గొని ♦ పల్కిరి నీతండ్రి, తరియింపఁ గోరెడి♦తలఁపు గల్గె

ఆ. నేని గ్రాహ్య మగును ♦ జానకీధవుపల్కు,నండ్రిఋణముఁ దీర్పఁ ♦ దగు నితనికిఁ
గైకఋణము దీఱఁ ♦ గాదె నీజనకుండు, స్వర్గలోకమునకుఁ ♦ జనుట భరత.

తే. అనుచుగంధర్వసిద్ధర్షు ♦ లరిగి రిచ్చ, హృష్టవదనాబ్జుఁ డగుచు సీ♦తేశుఁ డవుడు
మునులవాక్యంబులకుఁ జాల♦మోద మంది, వారి నెల్లరఁ బూజించె ♦ గౌరవమున.

తే. అందఱకు నమ్రతం బైన♦యగ్రజాతు,వాక్యముల విని భయమున ♦ వణకుమేన
హస్తములు రెండు జోడించి ♦ యధికవినయ,గరిమ నిట్లను జానకీ♦కాంతుఁ గనుచు.

చం.అతులపరంపరాగతని♦జాన్వయధర్మము శ్రుత్రధర్మముఁ
మతిఁ దలపోసి తీర్పఁ దగు ♦ మామకమాతృమనోరథంబు లీ
క్షితితల మే నొకండఁ దమి ♦ నేయఁ జుమీ భరియింప, భూప్రజా
వితతిమనంబు సంతసము♦పెట్టఁగ నైనను నేర నన్న యా. ౨౫౦౬

కం.మనచుట్టంబులు యోధులు, మనసుహృదులు మిత్రజనులు ♦ మానతివుటఁ
నిను నెదుచూచువారలు,జనవర!వానకును హలిక♦జనములమాడ్కిన్. ౨౫౦౭

శా.అన్నా! రాజ్యము నొల్ల నీవ కొనవే ♦ యర్హుండ వీ వంచు నా
పన్నుండై పడి పాదపద్మయుగళిం ♦ ప్రార్థింపఁగా రాముఁ డు
త్పన్నప్రేమను లేవ నెత్తి తనయు♦త్సంగంబునం జేర్చి భా
స్వన్నీలాబ్జతనుఁ మరాళరవుఁ గం♦జాతేక్షణుం బల్కెడున్. ౨౫౦౮

శ్రీరాముఁడు భరతుని సమాధానపఱుచుట.

చం.అహితభయప్రదానచరి♦తా! వినయాన్విత మిట్టిబుద్ధియుఁ
సహజముగా లభించినప్ర♦శస్తగుణుండవు నీకు లక్ష్యమే
మహిపరిపాలనంబు, మతి♦సుంతులు మంత్రులు మిత్రులుఁ సదా
విహితమె పల్కుచుండుదురు ♦ వీరిమతిఁ ఘటియింపు కార్యముల్. ౨౫౦౯

ఉ. పాయును గాక లక్ష్మి హిమ♦భానుమనోహరమండలంబునఁ,
బాయును గాక మంచు హిమ♦వన్నగరాజమునుండి, వేలనే
పాయును గాక సాగరము ♦ విశ్వము ముంపఁగ రామచంద్రుఁడుఁ
నాయన! తండ్రిసత్యనచ♦నంబును దప్పఁడు, మాట లేటికిన్. ౨౫౧౦

ఆ. కామ మైననేమి ♦ కడులోభ మగు నేమి, నీకుఁగాను గోరె ♦ నీదుతల్లి
తల్లి తల్లిగాఁదె ♦ తనయుఁ డాయపపల్కు, సేయ వలదె తక్కు♦చింత విడుము.

శ్రీరాముఁడు భరతునకుఁ దనపాదుక లొసంగుట.

సీ. అనుచు వదించిన ♦ యాదిత్యసమతేజు, నన్నను గనుఁగొని ♦ యనియె భరతుఁ
డన్న నీవింతటి♦యచలప్రతిజ్ఞుండ, వైన నేనే మందు ♦ నయ్య నిన్ను
నాయభాగ్యముగాక ♦ మాయు రే యింతైన, నీపది గరఁగదు ♦ నిర్దలాత్త
యూరక పో నొల్లఁ ♦ గూరిమి మోపుము, భర్తభూషితరత్న♦పాదుకలను

ఆ. నీచరణములను ♦ నెమ్మి నాశ్రీరామ,భద్రుఁ డట్ల యిచ్చె ♦ భరతునకును
వానిఁ దా గ్రహించి ♦ వనలినభక్తిని, హస్తయుగముమోడ్చి ♦ యన్న కనియె.

చం. వినుము పదునాలుగేండ్లు రఘువీర! జటాజినధారి వై ధృతిన్
దినములు లెక్కవెట్టుచును ♦ దిన్న ఫలంబుల, నూరి వెల్వలన్
గొని నియమంబుఁ, బాదుకల♦కున్ వినిపించుచు రాజ్యతంత్రముల్
పనియెన; సగ్నిఁ జొచ్చెదఁ జు♦మా మనుజేశపట నీవు రానిచోన్. ౨౫౧౩

కం. అనవుడు నట్టుల కాని,న్మని బాస యొనర్చి క్రుచ్చి ♦ యతనిన్ శత్రు
ఘ్నుని నూఱడఁ బల్కుచు ని, ట్లనియెన్ రాముండు కైక♦యాత్మజుతోడన్. ౨౫౧౪

కం. పోపింపుమి కైకను సం,తోషంబున; నాడె దేము ♦ దూషణ మామె
రోషముప నిన్ను సీతా,మోషయు నేనును శపింతు ♦ ముర్వీశసుతా! ౨౫౧౫

మ. అనుచుం గన్నుల నీరు గ్రమ్మఁ జని ర♦మ్మా నాయనా! యంచుఁ ద
మ్మునిఁ వీడ్కొలుపె, నతండు పట్టకరిరాణ్మార్గంబునం బాదుకల్
వినయం బారఁగ నిల్పి రాముననకు బో♦ళిన్ మ్రొక్కి, రాముండునున్
జనవారన్ సెలవిచ్చె నైగసుతచు♦న్యస్పోసునుంగ్రాళికిన్. ౨౫౧౬

కం. తను వీడ్కొనలే కేఁచెదు,తనతల్లుల కెల్లరకును ♦ దండవదభివా
దనములు ఘటించి చొచ్చెం, దనదుకుటీరంబు రోష♦నస్వరయుతుఁడై. ౨౫౧౭

భరతుఁ డయోధ్యకుఁ బ్ర యాణ మయి భరద్వాజాశ్రమంబుఁ జేరుట.

సీ. భరతుండు శ్రీరాము♦పాదుకల్ తలఁదాల్చి, తుష్టుఁడై రథము శ♦త్రుఘ్నుతోడ
నెక్కి పసిష్ఠుసు♦నీతుండు జాబాలి, వామదేవుండుఁ బౌ♦రుల్ గృహ్యమిఁ జనిరి
మంత్రియుక్తంబుగ ♦ నందాకినిఁ గనుమఁ, దూరపుముఖముగ ♦ దూర మరిగి
చిత్రకూటము ప్రద♦క్షిణముగ నరుగుచో, గైరికధాతుని♦కాయములను
ఆ. బార్శ్వములను గనుచు ♦ భరతుండు సేనతో, జిత్రకూటమునకుఁ ♦ జేయలంతి
నట్టనడ్డ తేజో ♦ డగుభరద్వాజుని, యాశ్రమంబుఁ గాంచె ♦ నమలమతిని. ౨౫౧౮

చం. అరదము డిగ్గి కాల్నడన ♦ యాయన డాయఁగ నేగి నమ్రుఁడై
చరణములందు వ్రాలుటయు ♦ నస్మృతమార నతండు నాయనా!
ఖరకరతేజ రామవిభుఁ ♦ గాంచిలివే? పను లెల్లఁ దీరెనే?
భరత! యటన్న నాతఁ డిటు ♦ పల్కుఁ దపోధనశీతభానువున్. ౨౫౧౯

ఉ. అన్నవు నీ వటంటి, వృథ ♦ యాఅడిపా లయినాఁడ నంటి, నన్
మన్నన చేయు మంటి, దయ ♦ మాలుట నీకును జన్నె యంటి, నే
గన్నుల నీరు పెట్టితిని ♦ గట్టిగఁ బట్టితిఁ బాదయుగ్మ, మే
నెన్నివిధాల వేఁడ మది ♦ నించుక త్రిప్పఁడ యేమి సేయుదున్. ౨౫౨౦

తే మాగురుండును గడుబతి♦మాలుకొనఁగ, రాముఁడనియెను మానిసు♦త్రాసునకును
జనకుఁ డాడినరీతిని ♦ వనములందుఁ, బదియు నాల్గేండ్లు వసియింతు ♦ బాస దీర్తు.

ఉ. ఆసృథచిత్తమాట విని ♦ యాముని యిట్లను శ్లేమయోగసం
పాదనచుంచువుల్ కనక♦పాదుక లిమ్ము యయోధ్య నేల నా
శ్రీనయితుంపు ప్రాజ్ఞుఁడు ♦ చెచ్చెరఁ బాఁపుగ లెక్కి వీని నెం
తే దయతోడ నిచ్చెను ము♦నీశ్వర! భూపరిపాలనార్థ మై. ౩౫౨

ఉ. హా మ్మన నిట్లు వచ్చితిని ♦ బోదు నయోధ్యకుఁ బాదుకాద్వయిన్
సమ్మతిఁ గొంచు నన్న విని ♦ సంయమి యిట్లను సాధుశీలనా
మ్మముల సన్నుతుండ వట ♦ ధన్యచరిత్ర భవన్చరిత్ర చి
త్రమ్మొకో? మిట్టనీళ్లు లరు♦దా కనఁ బల్లపునేల కేగుటల్? ౩౫౩

కం.సీవంటిసుతుఁడు గలుగఁగ, భూవిభుఁ డగుదశరథుండు ♦ భువి విడిచియుఁ దా
జీవించిన వాఁడే యనఁ, బోవనమతి భరతుఁ డెఱిఁగి ♦ వాచంయమికిన్. ౩౫౪

చం.తనపరివారము ల్గొలువ ♦ దాశరథుండు పురంబు బోవుచో
ననతనయం దరించి కని ♦ యింపు దొలంకక జాహ్నవీప్రవం
తిని, వెస దాని దాఁటి చని ♦ తీరమునంపలిశృంగిబేరవ
స్థనమును జొచ్చి యన్నయును ♦ దండ్రియు లేనియయోధ్యఁ గాంచుచున్.

కం.నారథితో ననియె నిరా,కార నిరానంద దీన ♦ గళితస్వర నై
సారమతి నగరి యుండెడి,తీరును గను మనుచుఁ బురము ♦ దీనతఁ జొచ్చెన్.

నిరానంద యైనయయోధ్యాపురి వర్ణనము.

మధురగతిరగడ.

పిల్లులు గూబలు ♦ పెల్లవుదానిని, మల్లడిగొను కరి♦మనుజులదానిని
శ్రీ లఱిఁ జిమ్మని♦చీఁక ట్లలమఁగఁ, గాలనిశాగతిఁ ♦ గ్రాలెడిదానిని
గ్రహపీడితశశి♦కాంతారీతిని, మహామతి తేజము ♦ మలిగినదానిని
నిగిరిన క్రౌఁగిన ♦ యించుకనీళ్లను, సెగలను బొగిలెడి♦చిఱువిహగములను
విలయముఁ గాంచుపి♦విధమత్స్యములను, సెలయే ఱనఁగను ♦ జెలఁగెడిదానిని
సనమున బంగరు♦చాయల మండుచు, హవిసున నణఁగిన♦యగ్నిని బోలుచుఁ
జెదరినగజములుఁ ♦ జిట్లినధ్వజములుఁ, బదరినవాజులుఁ ♦ బగిలిన తేరులుఁ
గలిగి విరోధులు ♦ కలఁచిన బొగ్గిలి, కలఁగినదం డనఁ♦గాఁ దగుదానిని
ఘోనము ధ్వానము ♦ పెల్లయి పెద్దతు,పానున గాలియుఁ ♦ బరిశాంతముగా
స్తిమితతఁ గాంచిన♦సింధుతరంగము,గుమి నా మ్రోఁతలు ♦ గూడనిదానిని
యజ్ఞాంతంబున ♦ యూజకయూథము, యజ్ఞాయుధములు ♦ నన్నియుఁ బాయఁగ
వీతరవం బగు♦వేదిని బోలుచు, నాతతజనహో♦న్యం బవుదానిని
లేఁబచ్చికఁ దల ♦ లీల్ వ్రాల్పక, యాఁబో తెఱచిన ♦ నటమట గొనియెడి

గోమండల మనఁ♦గూడినదానిని, శ్రీమంతం బయి ♦ స్నిగ్ధతరం బయి
తేజోయుత మయి ♦ దివ్యతరం బయి, రాజిలునుత్తమ♦రత్నశ్రేణులు
తీరఁగ రాలినఁ ♦ దేజము దూలిన,హారం బనఁ గొమ♦రాతినదానిని
బలిపినపుణ్యము ♦ క్షయ మయి పోవఁగ,నిలఁ బడుచుక్కను ♦ నెనసినదానిని
బంభరకోటులఁ ♦ బలుసూనంబుల, సంభరిత మయి వ♦సంతాంతంబునఁ
గారున నగ్గికిఁ ♦ గమరినతీఁగల,తీరునఁ గాంతులు ♦ దీతినదానిని
బేరము సారము ♦ పేరును లేమిని,ద్వారము తెఱవని♦పణ్యస్థలమై
మఱుఁగఁగఁ జక్కలు♦మబ్బున శశిశో, నెతిమాసినయూ♦నిశ నగుదానిని
నుత్తకడనలును ♦ నుత్తపిమతలును, గత్తరఁ గెడసిన♦కల్కందిర మన
దొరలెడికుండలుఁ ♦ దూలెడిగోడలు, జరగుచుఁ బొడఱు♦చలిపందిలి యన
వీరుని బెడిదపు♦వింటను నెక్కిడ, నారాచంబున ♦ నఱకఁగ వైసులు
బిగి చెడి నేలను ♦ ప్రీలినజ్యాలత,నగ వగ చెడి జిగి♦పాసినదానిని
నాహవశూరుం ♦ డశ్వాభరణ,వ్యూహంబులచేఁ ♦ బొలుపుగఁ దీర్చియుఁ
గలనికి నుపయో♦గము గా కుండుట, తోలఁచుకిశోర♦ము♦తోఁ బో ల్చానిని
గచ్ఛపమత్స్యని♦కాయంబులచే, నచ్ఛం బయి శు♦ష్కాంబుక మగుచును
గూలము దొరలఁగఁ ♦ గువలము వెడలఁగ, వాళి చెడినకూ♦పాళిని బోలుచు
వగపునఁ జర్చా♦భరణవిహీనుని, జిగిచెడుమే నన♦జెలఁగిన దానిని
జడికారున బహు♦జలధరసంతతి, విడువక క్రమ్మ ర♦విప్రభ నాఁగను
నొప్పుచు నున్నయ♦యోధ్యాపురిఁ గని, యప్పుడు భరతుం ♦ డలమటఁ జొచ్చెను.

భరతుఁడు మతల నయోధ్యఁ బ్రవేశించుట.

ఉ. స్యందనమంద యుండి తన♦సారథిఁ జూచి యయో పురంబునం
దెందును మున్పటట్లు కడు♦హృద్యము లౌశుభగీతవాద్యముల్
విందుగ వీనులం బడవు ♦ విశ్రుతచందనగంధిమాలికా
బృందసుగంధబంధురవ♦రిష్ఠసమీరము వీన దియ్యెడన్. ౨౫ ౬౮

ఉ. రాముఁడు లేమిఁ జూవె నగ♦రంబునఁ బల్లకి మోయుమోఁతలుఁ
సామజబృంహితంబులును ♦ సైంధవహేషలు స్యందనారవం
బేమియుఁ దోఁప దయ్యె నొక♦రేనియుఁ జందనపుష్పమాలికా
స్తోమముఁ దాల్ప రాత్మ బరి♦తోషము లేమి వయోవిజృంభితుల్. ౨౫ ౬౯

కం. హోళిం బురివెలుపల వా,హ్యాళిం జన రెనరుఁ బుష్ప♦హారవిభూషా
పాళి న్నెయిఁ దాలిచి జన,పాళిఁ రాముండు లేమిఁ ♦ బత్తనమందున్. ౨౫ ౭౦

కం. మాయన్న రాముతోడనె, యీయూరికళావిలాస ♦ మెల్లను జనె; ధా
రాయతికృతసితయామిని,యో యనఁ గస్పట్ట సీయ♦యోధ్యాపురియున్. ౨౫ ౭౧

కం. ఎన్నండు వచ్చునో మా,యన్న జనోత్సవముతోడ ♦ నందఱికును దా
నెన్నండు మోద మిడునో, పన్నుగ వేపంగిమబ్బు♦భాతిని సఖుఁడా. ౨౫౩

చం. యువయువతీజనానఘుల ♦ నొక్కరయెని మహోఽధంబునఁ
సవురుగఁ డాఁకుటీకుగను ♦ సంచరణం బొనరింప రించు హె
చ్చపువగ సింహహీనగుహ ♦ నర్కవిహీనదినంబు భూమిభృ
ద్భవనముఁ జొచ్చి సూర్యరహి♦తం బగు మి న్నస నున్నఁ బొక్కుచున్. ౨౫౩౩

భరతుఁడు సందిగ్రామముఁ జేరుట.

శా. అందుం దల్లుల నుండఁ బంచి గురుతో ♦ నాసప్తశాఖ్యం బనుఁ
నందిగ్రామమున స్థపించిన దురం♦తం బైనశోకంబునఁ
గ్రుందం బోవక తాళుకోఁ గలను జు♦మ్మా కావుపం బోయి నే
నందే శాఁపుర ముందు, నెల్లసును నా♦కాజ్ఞ ప్రీఁ గావింపుఁడీ. ౨౫౩౪

కం. భూమీశుఁ డరిగె దివికి, న్రాముఁడు నాగురుఁడు వనికి ♦ నవఁచెను నట నే
రామాగమనము వేచెద, రాముఁడె రాష్ట్రమున కెల్ల ♦ రాజు మహాత్మా. ౨౫౩౫

చం. అది విని మంత్రులు న్గురుఁడు ♦ నాశుభవాక్యము గారవించి త్వ
ద్దదితము శ్లాఘనీయము హి♦తంబు భవాదృశభ్రాతృవత్సలుం
డుదితయశుండు సన్నుతకు♦లోద్భవుఁడున్ నిజబంధులుబ్ధుఁ డి
య్యది ఘటియింతు నన్నఁ జరి♦తార్థక యెవ్వఁడు సన్మతింపఁడో. ౨౫౩౬

చం. అని తనయిచ్చచొప్పునన ♦ యూడఁగ మంత్రులు రాజ నారిధిం
గని ఘటియింపుమీ రథము ♦ గ్రక్కున నా నతఁ డట్లు సేయఁగా
జనముల కెల్ల మ్రొక్కి యను♦జాతుఁడు దోడన రాఁగ ముందుగా
జవ గురుఁ డాదిగా, సరిగ ♦ శక్రదిశాభిముఖంబుగా వెసన్. ౨౫౩౭

మ. దళము ల్మంత్రులు వారె రాఁగ దనుమూ♦ర్ధంబందుఁ బాదాన్వయిన్
వెలయుం జేసి నృపాలనందనుఁడు సం♦దిగ్రామముం జేరి మా
నిలలామంబును గాంచి యిల్లడిగ మా♦నీ! యుంచె మాయన్న య
స్థలిత్రప్రేమను రాజ్య మివ్వి శ్రీతయో♦గక్షేమముల్ పూనెడిన్. ౨౫౩౮

సీ. అని సచివాదులఁ ♦ గనుఁగొని మాయన్నచరణంబులకు ఛత్ర♦చామరములు
పట్టుఁడీ యివియ మా♦ప్రభుతగంక నహించు, నతులితకరుణ మా♦యన్న వీని
నాకు నిల్లడ యిచ్చె ♦ త్మీకన్యకాధనుం, డరుదెంచుదాఁక న♦త్యంతభక్తి
రక్షింతు వీనిని ♦ శాముండు చనుదేర, నర్పించి మరల రా♦జ్యంబుతోడ

తే. సతని భజియించి యుపకీర్తి ♦ నణఁచువాఁడ
నాయనకు రాజ్య మిచ్చుట ♦ యందఱికును

సంతసం బిమ్ము నదిమ్ము యశంబుఁ గూర్చు
మఱియు రాజ్యంబుకంటె న ట్లడుఁగు లెస్స. ౨౫౬౯
చం అని మునివేషయుక్తుఁ డగు నాభరతుం డలపాదుకాన్వయి
గనకపుసింహపీఠి నిడి కౌతుక మారఁగఁ గట్టి పట్టముల్
దినముదినంబు కార్యములఁ దెల్పుచు వానికిఁ దోల్మి, నన్నరా
కను మది వేచుచుం బ్రజ సుఖంపడ రాజ్యము సేయు చుండఁగన్. ౨౫౭౦

→ ఋషీశ్వరులు చిత్రకూటంబు విడిచి పోవుట. ←

సీ. అక్కడ శ్రీరాముఁ డనుజసమేతుఁ డై, చిత్రకూటమున వసించు చుండి
భరతుండు పోయిన పదపడి యచ్చటి,సంయమీంద్రులు తనచాయఁ జూచి
గుసగుస లాడుచుఁ గొంకుచుఁ జెప్పంగఁ,గనుబొమ్మ లార్చుచుఁ గనులు గీఱు
కొనుచును డాయుచు నటఁ బోయి యేమేమొ, స్రుంగుచు నీరీతి మిణుకు చున్న
తే. వీరిచంద మిదేమియో వింత దోఁచె, నంచు శంకించి యెఱిఁగెన నంచు నందుఁ
గులపతిని జూచి కేల్మోడ్చి జలజబాంధ,వాన్వవాయప్రదీప మి ట్లనియె నపుడు.
చం. మునివర! నాదునర్తనము ముప్పటియయ్యది కాదొ, కాక నా
యనుజుఁడు పాడి దప్పె నొ క్కటొ, పొరపాటుననేని ధారిణీ
తనయయు మత్సపర్యకయి తావక సేనలపట్టులన్ సతీ
జనహితవృత్తిఁ బాసెనొకొ సంభ్రమ మేటికి నొంద సంయముల్? ౨౫౭౩

→ వృద్ధఋషి తమకష్టంబుల శ్రీరామునితోఁ జెప్పుట. ←

సీ. అనుడు వయోవృద్ధుఁ డనుఁ దపోవృద్ధుఁడు, నైనయామని వేప మానుఁ డగుచుఁ
బరమకళ్యాణస్వభావజానకియేడ, నందులోఁ దపసులయందుఁ దప్పి
నడచుట యది యేడ నాయనా! నిన్గార్చి, యే సుమ్ము తాపసు లిట్టు లగుట
రాక్షసతతిచేత రాయిడిపడి యిట్టు, లందఱు గుసగుస లాడువారు
ఆ. రాక్షసేంద్రుఁ డైన రావణుతమ్ముఁడు, ఖరుఁడు నిర్జయుండు పురుషభోజి
గర్వి పాపి సుజిత కాశి నీ విట వచ్చి,నదియు మొనలు మమ్ము నుదిల పెట్టు.
ఉ. ఒల్లరు వారు నీయిచటి యున్కిని, మీ రిట వచ్చు టాదిగాఁ
బెల్లున మానికోటులకుఁ బీడ నొనర్చుచు నున్న వారు హృ
ద్బల్లనికాశు లై బహుళ దారుణభీషణరూపధారు లై
యెల్లెడఁ బెల్లుఁ రేఁగి మము హింస యొనర్చెద రేమి చెప్పుదున్. ౨౫౭౫
తే. అస్త్రశస్త్రంబు లైనప దాగ్ధములను
మీఁద వర్షించి ముసులను మోఁది చనిరి

పెలుచ దుష్టులు ఋషులముం♦గలను నిలిచి
ప్రాణములు దీసి చనిరి వి♦త్రాస మొదవ. ౩౫౪

ఉ. డాఁగి మఱుంగుతావులఁ ద♦టాలునఁ బైపడి కొన్ని చోటుల
జాఁగఱిగొంచు స్రుక్కులను ♦ నాశము సేయుచు హోమవహ్నులం
దోఁగఁగఁ జేయుచుం బగుల ♦ నూకుచుఁ బాత్ర లుపద్రవింపఁగా
వేఁగుచు నున్నవారము వి♦వేకనిధీ! యొకభంగి నియ్యెడన్. ౩౫౫

ఉ. చచ్చినవార లేమొ యిటఁ ♦ జచ్చిరి, చావక యున్నవార మే
నెచ్చటికైనఁ బోద మని ♦ యిందఱు న న్బురిగొల్ప వచ్చి నా
రిచ్చటి కెంతోదవ్వున న♦రేశ్వర! నిర్భరపత్రపుష్పసం
పచ్చతురంబు భాసిలుఁ జు♦మా ప్రతనాశ్రమ మొండు రమ్య మై. ౩౫౬

ఉ. చేరెడ మందు నిందఱము ♦ చేవ గలట్టిర యైన సీతతో
మీ రిట నుంట కానిపని ♦ మేమొనుడేనియు వెంట రాఁగ నే
తేరుఁడు మీర లాఖరుఁడు ♦ దేఁకువఁ బైపడకుండుమున్న, యా
క్రూరునితోడిపోరితము ♦ గో డిడు దక్కున కైన రాఘవా. ౩౫౭

ఉ. మానివరుం డిటుల్ పలుక ♦ మానవసింహము వారికిన్ సమా
ధానము లెన్ని చెప్పిన య♦ధామతిఁ బోయిరి వారు, రాముఁడున్
మానులఁ బెంటఁ గొందనుక ♦ మార్గము పోయియు సాగనంపి య
మ్మానివరేణ్యు మ్రొక్కి ముని♦మండలినానాతి వచ్చె నింటికిన్. ౩౫౮

సీతారామలక్ష్మణు లత్రిమునియాశ్రమంబుఁ జేరుట.

చం.తపసులు చన్న వెన్క వసు♦ధాపతి యించుక చింత సేయుచున్
నెపములు పెక్కు లున్నయవి ♦ నే నిట నిల్వఁగరాదు కియ్యెడన్
సపరిజనుండు మాతృజస♦ంయుతుఁ డాభరతుండు నన్గనెం
దపతపలాడెడిన్ మనము ♦ తప్పదు నయ్యది సంస్మరించినన్. ౩౫౯

కం.బంధురగుణుఁ డగుభరతుని,స్కంధావారంబు విడిసె ♦ సవిధాననిఁ ద
ద్గంధురవాజికరీషపు,గంధంబున నిలువ మేలు ♦ గా దిచ్చోటన్. ౩౬౦

ఉ. కావున దీనిఁ బాసి యెఱ♦గాఁ జనుఁ బో యుచితం బటంచు నా
మూవురు బైలుదేరి ముని♦ముఖ్యుని నత్రిని జేరి మ్రొక్కినన్
భావము పొంగఁ బుత్రకుల♦భంగిని వారల నాదరించి సం
భావన నాతిఁ జేయ మిడి ♦ భవ్యచరిత్ర పవిత్రవృద్ధయున్. ౩౬౧

మ. తనయిల్లా లనసూయ తాపసి మహా♦ధర్మాత్మ తక్ డాసినన్
జనకాధీశుతనూజఁ జూపి సతి! యీ♦నాగ్నీలలామంబు భూ

తనయూరర్మ్ము గాఁగవింపు మని ప్రీ♦తస్వాంతుఁ డై పల్క యా
యననూ యామహిమంబు వాఁ గొనియె రా♦మాధీశుతో నీగతిన్. ౩౫౩

చం. చిను కనుమాట లేక నర♦జీవచయంబు ప్రదగ్ధమైనచోఁ,
నసదుతపంబునఁ ఫలవి♦తానము మూలములుఁ దశాబ్దముల్
పెనుపడఁ జేసె గంగతటిఁ ♦ బెద్దతపంబునఁ దీవ్రనిష్ఠఁ గై
కొ నెఁ బదివేలయేఁడులు వి♦కుంఠితసర్వతపోంతరాయ మై. ౩౫౪

తే. దేవకార్యనిమిత్త మీ♦దేవి పదియు, రాతుపుల నెల్ల నేకరా♦త్రంబుఁ జేసె
స్నాత యయ్యెను వ్రతములు ♦ సౌమ్యశీల, తల్లివలెఁ బూజ్య నీకు నో♦ధన్యచరిత.

తే సర్వభూతనమస్కార్య ♦ సాధుకీర్తి
కోపసంత్యక్త నిజకర్మ♦కోటిచేతఁ
గనియె ననసూయ యనఁగఁ బొ♦గడ్త జనక
తనయ మ్రొక్కింపు మీవు తా♦త్పర్యయుక్తి. ౩౫౬

కం. అనవుడును రామచంద్రుఁడు, జనకసుతం గాంచి యనియె ♦ జానకి! వింటే
మునిపల్కులు వృద్ధతప,స్వినివే కాన్పించుకొనుము ♦ చేకుఱు శుభముల్. ౩౫౭

సీత కనసూయ హితోపదేశంబుఁ జేయుట.

సీ. పతిపలు కాలించి ♦ శ్రీతికన్య చని నృద్ధ, నొడ లెల్ల ముడుతలు ♦ పడినదానిఁ
బండుముదిమిచేతఁ ♦ బొండురం బగుతల, వెండ్రుకల్ జడ లయి♦వెలయుదాని
నోరుగాలిఁ జలించు ♦ చున్నయనంటి నా, మిగుల వణంకెడి♦మేనిదాని
ధాత్రిఁ బతివ్రతా♦ధర్మంబె రూపంబు, జేకొన్నవిధముగఁ ♦ జెలఁగుదానిఁ
తే. గాంచి జనకతనూభవ♦కరముభక్తిఁ, దనదుపేర్వాడి మ్రొక్కి హ♦స్తములుమోడ్చి
నిలిచి కుశలంబు లడుగ నా♦నిర్మలాత్మ,యమ్మహాభాగతోడ ని ♦ట్లనియెఁ బ్రీతి.

ఉ. ఎంతటిపుణ్యశీలవొ క♦చే జనకాత్మజ! సాధ్వీధర్మ మే
కాంతముఁ బూని, బంధులను ♦ గల్గిని సౌఖ్యముఁ బాసి, మాన మా
నంతయు లెక్క సేయక, న♦నావళికిఁ ♦ వ్రత మూని వచ్చునీ
కాంతునితోడ వచ్చితివి ♦ కామిను లిట్టిరు గల్గిరే భువిన్. ౩౫౯

కం. నగరిష్ఠుఁడొ విపినస్థుఁడొ, యగుణియొ నిర్ధనుఁడొ ఖలుఁడొ ♦ యతికాముకుఁడో
మగనాలికిఁ దనపతియే, సుగతికిఁ గారణ మతండ ♦ చూ డైనంబున్. ౩౬౦

చం. తనయొసరించినట్టినుకృ♦తంపుఁదపంబువిధాన జానకీ!
తను నిఖలస్థలంబులను ♦ దద్దయుఁ బ్రోచెడిప్రాణభర్తకం
టెను మతి మేటిచుట్టమును ♦ నే నెఱుఁగం జుమి, తాఁగ లైనయా
వనిత లెఱుంగలేరు మఱు♦వా! తగ వాఱడిపోక పోవుచున్. ౩౬౧

చం.తనపతి సప్త సేయుక ని♦తాంతల శాంతశరార్తి నిచ్చ మైఁ
జనియెడివారు, ప్రాణవిభు ♦ శాసన పెట్టెడివారు, దుర్యశం
బున నరిగ్నసంమ్యతిని ♦ బొల్పతి పోవుదు రమ్మ! యిందు నం
దును గుణకోషమూఢ లయి ♦ దుష్టగుణంబు సుఖంబుఁ గూర్చునే. ౩౫౬

కం.ఇలుఁబడి పాటించుచు మదిఁ, దలఁచుచు మేల్గొల్లు శుభముఁ ♦ దప్పనిసాధ్వీ
తిలకము సమస్తధర్మం,బులు చేసినవారిమాడ్కిఁ ♦ బొందుఁ ద్రిదివమున్. ౩౫౩

చం సునుతిని బుట్టినింటికిని ♦ బొచ్చినయింటికిఁ గీర్తిఁ దెచ్చునా
సునుహితసద్గుణశ్రకరి♦శోభిత సన్నుతశీల సాధ్వి యు
త్తమయశముం బడసి ని♦తాంతశుభంబును బొంది నాకసౌ
ఖ్యముఁ గనుఁగాన భర్తృహిత♦కారిణి వై చరియింపు మంగనా! ౩౫౪

కం.అని యనసూయయు ననసూ,యను దను వచియించినట్టి ♦ యప్పలుకులకుఁ
జనకతనూభవ యలరుచు, మనమున ని ట్లనియెఁ మంచ♦మధురవృదూక్తిన్.

సీత యనసూయవాక్యంబులకు మోదించుట.

కం.నీవంటితపశ్శాలిని, యీవిధముగ ననుట చిత్ర♦మే సాధ్వులకుఁ
సేవింపఁ బ్రాణనాథుఁడె, దైవం బనుమాట దెలియు♦దానను దల్లీ. ౩౫౬

ఉ. ఏపతి వృత్తహీనుఁడ డగు ♦ నేనియు భర్త యథేచబుద్ధిమై
నోపిక భక్తిఁ గొల్వఁ దగి♦యుండఁగ నేను జితేంద్రియుండు శ్లా
ఘాపరిపూతసద్గుణుఁడు ♦ కారుణికాగ్రణి ధర్మబుద్ధి మా
తాపితృవత్సలుండు సగు♦ధన్యుని రాముని గొల్చు టబ్రమే. ౩౫౭

ఉ. తుల్యవిలోకనుండు గుణ♦తోయధి రామవిభుండు తల్లిఁ గా
సల్యనుబోలె సన్యసృప♦నారసనేత్రలఁ జూచి భక్తి సా
కల్యము గా నదాటునను ♦ తొల్గొవిభుచూచినకాంత దోప సౌ
శీల్యము వ్రేగి మాశ్రమతి ♦ చేయు సహాంకృతిముక్తచిత్తుఁ డై. ౩౫౮

ఉ. హత్తిసగక్తి నేను విపి♦నాస్థలికిం జనుదెంచువేళ మా
యత్తయు, నావివాహసమ♦యంబున నంబయుఁ, జెప్పిసట్టివా
క్యో త్తమపాళి నాటినది ♦ యుల్ల మునం దిపు డీవు వానిసిఁ
గ్రొ త్తలు చేసి; తంగనల♦కుం బతిసేవయె సత్తపం బగున్. ౩౫౯

కం.పతిశుశ్రూషన కాదే, సతి సావిత్రియు వెలుంగు ♦ స్వర్గమునందుఁ
బతిశుశ్రూషను గాదే, యతివ భవద్ధస్తకలిత ♦ మయ్యె దివంబున్. ౩౬౦

కం.దివిదేవత యగురోహిణి,[1] యువతిజనశ్రేష్ఠ యొకము♦హూర్తం బేనిఁ
స్వవిభుం దాఁకొనఁ బతి వై, నవ్వులక చరియింపఁ గలుగు♦నా యొన్నండున్. ౩౬౧

---

[1]రోహిణి - ఈరోహిణి ౨౭ నక్షత్రములలోని రోహిణి కాదు.

చం స్థిరపతిభక్తిఁ జేసెడిప♦తివ్రత లిట్లు జగన్నుతంబుగా
ధరణిఁ జరించి యాత్మకృత♦ధర్మమునఁ దివిఁ బూజ్యమాన లై
పరఁగుదు రంచుఁ బల్కముని♦పత్ని నితాంతముదాన జానకిఁ
శిరమును మూరుకొంచుఁ దనుఁ ♦ జేరఁగఁ దీసి పచించె నీగతిన్. ౩౫౭

శా.అమ్మా! నీదుమనోజ్ఞవాక్కుల మహా♦ప్లావంబు సంధిల్లెఁ, గో
ర్కెమ్మా నీకు సభీష్ట మిద్ది సమకూ♦ర్చున్ మత్తపశ్శక్తి, నా
నమ్మాటల్ విని విస్మయంబు దరహా♦సాంకూరముల్ దోఁపఁగా
నవ్విశ్వానుత భవత్కృపం గొదవ లే♦దమ్మా యెదే న్నావుడున్. ౩౫౩

అనసూయ సీతాదేవి కంగరాగాదు లిచ్చుట.

సీ. ఆమాట లాలించి ♦ యధికతరప్రీతి, నాతపస్విని యిట్లు ♦ లనియె సతికి
నీమాల్యములు నస్త్ర ♦ మీమాయాభరణములు, నీయంగరాగంబు♦లీవిలేప
మెంతయు దివ్యంబు ♦ లిష్టంబు సంప్రీతిఁ, గొమ్మురో వీనిఁ గై♦కొమ్ము నీవు
వాడవు వీడవు ♦ నలపులు పోనవు, నీ కనుహరపమై ♦ నెఱిగ నుండు

తే. వీని ధరియించి తేనియ ♦ విద్రుమోష్మి! లసదనూనశోభాయుత♦లలితదేహ
వగుచు నలరించెదవు నీవు ♦ ప్రాణవిభుని, వెలఁది మంగళదేవత ♦ విష్ణునట్లు. ౩౫౪

కం.అని ప్రీతి నొసంగిన న,జ్జనకతనూజాత వాని ♦ సంతసమునఁ గై
కొని పూతభక్తితోఁ న,మ్మునిపత్నికి మ్రొక్కి నికట♦ముసఁ గూర్చుండెన్. ౩౫౫

కం ఇటు లంచునఁ గూర్చుండిన,కుటిలాలకఁ గాంచి యత్రి♦కోమలి విడిము
చ్చట లాడఁ దొడఁగుచును ము,చ్చటమీఱఁగ ననియె రామ♦చంద్రునిసతికిన్.

సీత యనసూయకుఁ దనస్వయంవరమునృత్తాంతముఁ జెప్పుట.

చం.ప్రరుచిరగాత్రుఁ డైనరఘు♦రాముఁడు విక్రమమూర ర్జి స్వయం
వరమునఁ బెండ్లి యాడె ననువార్తను వింటిని, గాని నే సవి
స్తరముగ నాలకింపఁ బ్రను♦దా! మది గొల్పెడుఁ దత్కథఁ వినఁ
జరగిన దంతయుం జెపుము ♦ సమ్మద మార నవాళకుంతలా. ౩౫౨

సీ. అనవుడు జానకి ♦ వినవమ్మ వినుతు నా,జనకుఁడు జనకుఁడు ♦ ఋత్రధర్మ
రతుఁడు విదేహాధి♦పతి యొక్కనాఁడు దాఁ, గ్రతు యొండు సేయంగఁ ♦ గడఁగి నేల
దున్నింప నాఁగటి♦తుదతాఁకునను భూమి, పెల్లగిల్లఁగ నేను ♦ వెడలి రాఁగ
భూపతి ముష్టివి♦శ్వేపతత్పరుఁడు ధా,త్రీపాంసుకుంఠిత♦దేహ నన్నుఁ

తే. గాంచి యబ్బురపడి కన్న♦కన్నెవోలె, స్నేహ మూరంగఁ దనయంక♦సీమఁ జేర్చి
మత్తనూభవ యిది యని ♦ మమత చేసె, గగనవాణియు నీమె నీ♦కవ్య యనియె.

చం.అన ముద మంది హర్షలసి♦తాననుఁడై తనజ్యేష్ఠపత్ని కి
చ్చినఁ దనకూఁతువోలె నను ♦ స్నేహము పేరిమిఁ బెంచు చుండఁగా

బనువడె భర్తృయోగసుల♦భం బగు ప్రాయము, దానిఁ జూచి ని
ర్ధని ధననష్టికైవలె ని♦తాంతము చింతఁ దపించుచు న్నదిన్. ౨౫౬

కం.కూఁతులఁ గనునాతఁడు కా,ర్కూఁతలు విను వియ్య మాడి ♦ కొలఁదులచేనో
లాఁతులచేనో తనతల,వ్రాఁతకొలఁది నింద్రు నంత♦వాఁడై యున్నన్. ౨౫౭

తే. ఇట్టిగుణధన్య కన్యఁ డై ♦ యెసఁగునట్టి
కాంతుఁ డెవ్వఁడు సజ్జనా♦గ్రణి లభించు
నంచుఁ జింతార్ణవమున మ♦గ్నాత్ముఁ డగుచు
దరిని గనఁ డయ్యె బ్లనహీను♦కరణిఁ దండ్రి. ౨౫౮

కం.నన్ను నయోనిజఁ గని యెం,దు న్నృపతిని మదనరూపుఁ ♦ దుల్యునిఁ గన కా
సన్నుతమతి దలఁచెను నా,ప్రన్ననితనయకు స్వయంవ♦రంబు ఘటింతున్ ౨౫౯

చం.అని తనకుఁ మహోధ్వరము♦నందుఁ బ్రచేతసుఁ డిచ్చియున్న యా
ధనువును నఱియాశుగని♦తాన మమానుషచాల్య మూటచే
జనపతు లెక్కఁ పెట్టఁ దను♦స్వప్నములందుఁ దలంపరానిదా
నిని దనపిల్వఁబంచుధర♦ణీవిభుకోటికిఁ జూపి యిట్లనున్. ౨౬౦

కం.ఈవింటిని మో పెట్టిన,యాపీరుఁడు నాదుపుత్రి ♦ కగు నాభుఁడు నా
త్మావల్లభతతి మ్రొక్కుచు, రావఁడి యది యెట్టలేమి ♦ గ్రక్కునఁ జనఁగన్. ౨౬౧

చం.అరుగఁగ శీఘ్ర కాలము మ♦హాత్ముఁడు గాధితనూభవుండు దా
శరథుల రామలక్ష్మణుల ♦ సన్నుతిమజ్జనకుండు సల్పున
ధ్వరమును జూడఁ దోడుకొని ♦ వచ్చి వచించె విదేహనాథుతో
స్మరసుకుమారు లీనృపకు♦మారకు లాజికుమారు లర్గిలిన్ ౨౬౨

కం.చూపుము నీదాఁచినశివ,చాపముఁ జెప్పించి రాము♦చంద్రున కనినన్
భూపాలుఁ డట్లు చేయఁగఁ, దాపసునుడి రామువిభుఁడు ♦ ధనువుం గదిసెన్. ౨౬౩

కం.చాపం బచలీల సమా,రోపం బొగరించి గుణ ము♦రుగతిం దివియన్
జూపఱు బెగ డొందఁగ నది, కోపతి రెం డయ్యె నశని♦ఘోషము నిండన్. ౨౬౪

ఉ. అంతట సత్యవాది జన♦కావనినాథుఁడు నన్ను రామభూ
కాంతున కీ జలంబుఁగొనఁ ♦ గైకొనఁ డయ్యెను దండ్రియిష్ట మా
వంత నెఱుంగరామి, నపు ♦ డాదట మజ్జనకుండు పంచె శ్రీ
కాంతుని మామగారి నటఁ ♦ గ్రచ్చఱఁ జోడ్కొనిరాఁగ దూతలన్. ౨౬౫

తే. జనకుఁ డంతట శ్రీరాము♦చంద్రునకును, నన్ను నొసఁగుచు నూర్మిళా♦నామధేయ
నాదుచెల్లెలి లక్ష్మణు♦నకు నొసంగె, నట్లు రాముని కనురక్త ♦ నైతి నమ్మ. ౨౬౬

అనసూయ సీతకు సాయంకాలము వర్ణించి చెప్పుట.

కం.అన మునిసతి శిరమున్ మూ,ర్కొని కౌఁగిటఁ గ్రుచ్చి యనియెఁ ♦ గోకిలవాణీ
విసఁ జిత్రము స్పష్టము తి,య్యన గా భాషించితివి స్వ♦యంవరచరితన్. ౩౫౯౦

ఉ. క్రుంకెను బ్రొద్దు, చీఁకటులు ♦ గూడెను, మేతకుఁ బన్న పుల్గులుం
దెంకులు చేరి కూసెడిని ♦ నిద్రకుఁగా, నభిషేకవారికై
పంకజనేత్ర! చన్నమున♦నర్ఘ్యలదే తడినార లూని పా
త్రాంకితహస్తులై మగిడి ♦ రద్దెసఁ జూడఁగవమ్మ జానకీ. ౩౫౯౧

ఆ. వీతిహోత్రుసందు ♦ విధియుక్తి ఋషులు హు
తంబు సేయ మారు♦తమున కెగరు
ధూమములను గంపె ♦ తొగ రెక్కి పావురాల్
మెడలజిగిన మెఱిసెఁ ♦ బుడమిపట్టి. ౩౫౯౨

కం.పలుచగ నాకులు గలకుజ,ములు సైతము దూరమంద ♦ పొలిచియుఁ జీక
ట్లలమఁగ నాకులు నిండిన,చెలువునఁ గన్పించె; దెసల♦చెలువు దొలంగెన్.

కం.అమ్మా! రేద్రిన్మరి స,న్నఘ్నిమ్ములు చరలాడఁ దొడఁగెఁ ♦ దపసులమృగజా
తమ్ములు వేద్యనతరణత,లమ్ముల శయనించెఁ గంపె ♦ లలితేందుముఖీ. ౩౫౯౩

ఉ. రాతిరి చాల నేగె, ను♦రాజముఖీ! గగనంబు తారకా
జాతముతో వెలిఁగెడిని ♦ జంద్రిక మేలిముసుంగుగా నదే
శీతకరుండు దోఁచె రఘు♦శేఖరు డాయఁగఁ బోఁగదమ్మ, సం
ప్రీతి జనించె నిన్నుఁ గన ♦ వేమరక ముచ్చట లాడుచుండఁగన్. ౩౫౯౪

ఉ. వారిజనేత్ర! నాయిడిన♦నస్త్రము లాదిగ నీవు దాల్పఁ గ
న్నారఁగఁ జూడఁ గోరెద, స♦పక్ష్మునందఁ ధరింపవమ్మ, నా
ధారి♦శికన్య యన్నియును ♦ దాల్చి నమస్కృతి చేసి రామునిం
జేరఁగఁ బోయెఁ దన్నుఁ గని ♦ చిన్నముఁ♦ముద మొందఁ నాతఁడున్. ౩౫౯౫

కం జరగినది చెప్పుచును నా,భరణంబులు వస్త్రమాల్య♦పటలియుఁ దనకున్
గరుణను ముసిసతి యిచ్చిన,సరణిని వినిపించె రామ♦చంద్రున కెలమిన్. ౩౫౯౬

ఉ. మానవదుర్లభం బయిన♦మానితసత్కృతిఁ జూచి జానకీ
జానియు లక్ష్మణుండు నరు♦సంబునఁ బొంగి తపోధనాధ్వ్యస
మ్లానన మంది కూర్చి రవి♦మండల మభ్ర మలంకరింప సం
ధ్యానియమాదికల్యవిధు ♦ లన్నియుఁ దీర్చి మునీంద్రకోటులన్. ౩౫౯౭

ఉ. మార్గము వేఁడ వారలు ప్ర♦మాథవనంబన! యెందుఁ బోవ దు
ర్మార్గచరిష్ణువుల్ వికట♦మూర్ఖరభోజులు క్రూరహింసం

సర్గులు రాఁగను లలరు ♦ మైలయు సోఁకఁ, బ్రమాద మూన, మా
వర్గమువారి మ్రింగుదురు ♦ వాసవసన్నిభ! దీని నాఁపవే. ౩౫౯

తే. అడవులకుఁ బోయి ఫలసంగ్ర♦హంబు సేయు
సంయములు పోయి వచ్చెడి♦జాడ యిదియ
యిదియ మీకును దగుఁ బ్రోన ♦ యేగ నయ్య
యనుచుఁ బ్రాంజలు లగుచు దీ♦ననలు పలుక. ౩౬౦౦

తే. సంయమీంద్రులు మంగళా♦శాసనములు, పలికి తన్నంపఁ దమ్ముండు ♦ జలజనయన
వెంటఁ జనుదేరఁ జొచ్చెను ♦ విపినభూమి, నభ్రమండలమును జల♦జాప్తలీల.[1]

అయోధ్యాకాండాంతపద్యములు.

క. రాంకారబీజమంత్రవ, రాంక సమస్తప్రశస్త♦హరిగుణచయా౭
లంకార సకలసులభా, శేంకానాస్తిక్యదుర్ధ♦జనతాదూరా. ౩౬౦౭

వనమంజరి. గురుజనవాక్యసమాచరణానమ ♦ కోపకామవిహీనధీ
పరమకృపాశ్రయ నిశ్చలచిత్తక ♦ భ్రాతృనత్సల కామదా
విరహితదుఃఖసుఖాంతరచేతన ♦ విశ్వసనుత భూధవా
నిరుపమధర్మవిధాయి దయామయ ♦ నిత్యహర్ష గుణోజ్జ్వలా. ౩౬౦౩

కమలవిలసితము.

భువనధిఖశరజ♦ముఖనయనాంక, స్రవిదితపురకృత♦ప్రథితచరిత్రా
దివిజమనుజనుత ♦ స్థిరతరచిత్తా, ధనవర భనహర ♦ దశరధపుత్రా. ౩౬౦౮

— గద్యము. —

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిం
దాయమాన మానసత్వ మహోన్నైభవ వావిలి
కొలను రామచంద్రరాయతనూభవ సుజనవిధేయ సుబ్బరాయి
నామధేయప్రణీతం బైన శ్రీమదాంధ్ర వాల్మీకిరామా
యణ మనునిర్వచన మహాకావ్యమునం
దయోధ్యాకాండము.

శ్రీ రా మా ర్పణ మ స్తు.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్లో. నమోస్తు రామాయ సలక్ష్మణాయ, నమోస్తు చేవైన్య జనకాత్మజాయై
నమోస్తు వాతాత్మభువే వరాయ, నమోస్తు నల్మీక భవాయ తస్మై.

---

[1] ఈయుపమానము రాఁబోవు కష్టమును సూచించును. మేఘ మడ్డుపడిన సూర్యునకుఁ గాంతి హీనతలేదు. చూచెడివారికి వెలుఁగు లేకపోవును. అట్లులే రాముని నిశ్చితము నహింపనది.

శ్రీ:.

శ్రీ సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమ:.

శ్రీ శారదాయైనమ:.

శ్రీమతే రామానుజాయ నమ:.

శ్రీమదాంధ్రవాల్మీకి రామాయణము.

ఆ ర ణ్య కా ం డ ము.

నారాయణ కరుణా
ధీనా దీనార్తిహరణ ధీమజ్జనర
క్షోనియమా యపవర్గవి
ధానమ్ము యొంటిమిట్టదశరథరామా. ౧

శ్రీరాముఁడు దండకారణ్యముఁ జొచ్చుట.

ఉ. ధీరుఁడు రామభూవరుఁడు ♦ తీవ్రపరాక్రమశాలి చొచ్చి దు
ష్పూరమహావనిన్, బహుళ♦ఘోరమృగావిలదండకాలవిన్,
హారివిహారి తాపసజ♦నాశ్రమమండల, మందుఁ గాంచె నా
నారమణీయభూమిరుహ♦నవ్యము భవ్యము భూతసేవ్యమున్. ౨

కం.చీరికుళే వ్యాప్తం బై, సారాగమకాంతిపూర♦సంపద మింటన్
భూరిద్యుతిదుర్ధర్షం, బౌరవిమండలముభాతి ♦ నమరెడుదానిన్. ౩

సీ. నానామృగాకీర్ణ ♦ మై నవ్యవిష్కర, కాంత మై యప్సర:♦కంజముఖుల
యూటలఁ బాటల ♦ నర్చావిధంబుల, హర్షసం బై విశా♦లాగ్నిశరణ
ములచేత స్రుగ్భాండ♦ములచేతఁ గృష్ణాజినములచే దర్భసం♦తతులచేత
నొప్పారి సమిధల ♦ నుపకకుంభంబుల, ఫలమూల♦తతుల రా♦జిలుచు స్వాదు

తే. ఫలసమాకృశవన్యస॥ల్లలితభూరి,ధారిణీరుహవారసం॥భార మగుచు
హోమబలిసత్కృతం బయి ॥ యుదితవేద,నాద మయి నీరజోజ్జ్వల॥నళిని యగుచు.

కం.ఫలమూలాశనులును దాం,తులుఁ జీరాజినధరులును ॥ ద్యుమణికృశానూ
జ్జ్వల తేజు లగుపురాణము,నులు నిలువ నీడ యయి మ॥నోహర మగుచున్. ౫

కం.బ్రహ్మభవనతుల్యం బై, బ్రహ్మర్షిసస్పృత మగుచు ॥ బ్రహ్మజ్ఞము లౌ
బ్రాహ్మణకదంబములచే, బ్రహ్మస్థలచేతఁ గడుశు॥భం బగుతలమున్. ౬

ఉ. దాపునఁ గాంచి యాదశరథ॥ప్రభవుండు తదాశ్రమంబుఁ దాఁ
జావము నెక్కు డించి చన ॥ సంయమివర్యులు దివ్యతత్త్వ మే
ధాపరిణితు లెంతయు ము॥దంబున వే యెదు రేగి కాంచి రా
ట్ప్రాపకుమారు రాముని య॥శస్విని జానకిఁ దమ్ము లక్ష్మణున్. ౭

మునులు తమ్ము రక్షింప శ్రీరామునిఁ బ్రార్థించుట.

ఉ. భానురసంభవత్కులమున॥బొంధవ తేజుని రామచంద్రునిఁ
శ్రీసహితుఁ సుమిత్రసుతు ॥ స్నేహయశస్విని జానకీసతిఁ
మానసరక్షిపూర్ణ బహు॥మానపురస్సరయుక్తి మంగళా
శాసనసంప్రయుక్తిని బ్ర॥శస్తమతు ల్భజియించి రాస్థమై. ౮

కం.ఆరామునిసంహననం, బౌరుషము సౌకుమార్య ॥ మా తేజంబుఁ
శ్రీరమణీయసువేషము, వారక కని యబ్రపడిరి ॥ వనసంవాసుల్. ౯

కం.జనకసుతామణినిఁ ల,క్ష్మణునిఁ శ్రీరామచంద్రు ॥ సర్వీబుషీశుల్
గనుఁగొని యచ్చెరుపాటున, ననిమేషత్వంబుఁ గనిరి ॥ యాఅనిత్ప్తిన్. ౧౦

చం అతిథిని నమ్మహాత్మని స॥మస్తచరాచరభూతరక్షణో
న్నతిఁ దమపర్ణశాలలకు ॥ మానులు దోడ్కొనిపోయి యాసన
స్థితు నొనరించి యాయనల॥తేజులు స్వాదు ఫలప్రసూనసం
హతుల నిజాశ్రమంబుల సు॥పర్వణచేసి మొగిడ్చి హస్తముల్ ౧౧

ఉ. ఈమునికోటి కింతటికి ॥ నీవె శరణ్యుఁడ వీవె ధర్తర
త్రామహితుండ వోనుతయ॥శా! గురువర్యుఁడుఁ బూజనీయుఁడుఁ
స్వామియు మాననీయుఁడును ॥ శాసకుఁడు న్నృపుఁ డీవ సమ్ము మ
ర్యాన్వయివి నీవ, నీవు వన॥ధారణినుండిన నూర నుండినన్. ౧౨

కం.ఇంద్రుచతుర్భాగము ధర,ణీంద్రుఁడు గొని ప్రజలఁ బ్రోచి ॥ నృపతనయా! ని
స్తంద్రత నతలోకుం డయి, సాంద్రసుఖము లనుభవించు ॥ సంతస మారన్. ౧౩

కం.కావున మే మెల్లరమును, నీవిషయమునందు నుంట ॥ నీచే నెపుడుఁ
గావంబడ నప్పాల మో,భూవరతనయాగ్రణీ! ప్ర॥భూతపుఁగసణన్. ౧౪

ఉ. నిర్భరతేజ! దండము ము॥నిప్రకరంబుల మైన మా కసం
దర్భపుఁజేత, యాగ్రహముఁ ॥ దాల్పఁగ లేము జితేంద్రియాప్తి, నీ

గర్భముఁ బోలె నీ కెపుడుఁ ♦ గావఁగ మమ్ముఁ గగు న్నహోత్త! ప్ర
దుర్భవదుత్కృపాపరతఁ ♦ దోయజనేత్ర! తిపోధనాశ్యులన్. ౧౫

కం. అని యీగతి సీతాపతి, ననుజయుతుం బూజ చేసి ♦ యమ్మును బ్రెల్లన్
వనభవనసుమఫలతతులను, గొన బగుమూలములఁ దన్వీఁ ♦ గూరఁగఁ బ్రీతిన్ ౧౬

తే. సిద్ధసాధననిష్ఠులు ♦ శిక్షసమాను, లన్య తాపసవర్యులు ♦ న్యాయసృత్తు
లీశ్వరుని రాము నర్చించి ♦ రెలమి మిగుల, వారువారు యథాన్యాయ ♦ పద్ధతులను.

సీ. అంగీకృతాతిథ్యుఁ ♦ డై రామచంద్రుండు, వేగుఁబోకటఁ గల్య ♦ విధులఁ దీర్చి
విశ్వమానులచేత ♦ వీడుకో ల్వడసి య, రణ్యంబునం బోయి ♦ పుణ్యమూర్తి
నానామృగాక్ష్ణి ♦ నానాతగుద్గ్ని, శ్వాస్థూలసూకర ♦ సైరిభాచ్ఛ
భల్లసమాక్రాంత ♦ ఋల్లీనినాదిత, నిష్కూజబహుశేకు ♦ నిష్ప్రవేక

తే. ధ్వస్తసృక్కపృతాగుల్మ ♦ వార వారి, హీనసలిలాశమారణ్య ♦ సృధివి దాని
నడుమఁగనియెసుమిత్రాగ్ర ♦ నందనుఁడును, జానకియు వెన్నడింపఁగ ♦ సంశసమున,

విరాధుండు సీత నెత్తికొని పోవుట.

సీ. ఆయెడ శైలశృం ♦ గాభ మహాస్వనుఁ, బురుషాదు గంభీం ♦ భూరినయను
వికటమహానక్తం ♦ విషమోదరు సుదీర్ఘ, విషపుబీభత్సైక ♦ వికృతరూపు
హస్తోగ్ర గ్రీవ్వ క్రూ ♦ న్నెత్తురు వడిసెడి, పులితోలు గట్టి త్రి ♦ భువనములను
మ్రింగెడునో యను ♦ భంగి నాస్యము విచ్చి, యంతకురీతి భూ ♦ తాళిధీతి

తే. కారణుం డయి నాల్గువ్యా ♦ గ్రములు రెంపు
పృకములును మూఁపుసింగముల్ ♦ పృషతదశము
హస్తిశిరమును శూలాగ్ర ♦ మందు గుదిగఁ
గ్రుచ్చి పెడబొబ్బ లిడుచున్న ♦ క్రూరుఁ గనియె. ౧౯

చం. అతఁడును రామలక్ష్మణుల ♦ నాజనకాత్మజఁ జూచి క్రుద్ధుఁడై
ఱీతితల మ్రోల్ల బెల్లనరఁ ♦ గేరి లయాంతకునట్లు భైరవా
తతనినదంబు నింపుచు న ♦ దాటున మీఁదికిఁ బాఱి జానకీ
సతిఁ గొనిపోయి యంకమునఁ ♦ జయ్యనఁ జేర్చి వచించె వారితోన్. ౨౦

ఉ. ఎవ్వరు మీర లీయడవి ♦ నిట్లు జటాజినధారు లై కడుం
గ్రొవ్వున ఖడ్గచాపశర ♦ కోటి ధరించి చరింప భార్యతో?
జెప్పని యేల మానుల? క ♦ సాధుచరిత్రకులార! చూడ మీ
సవ్వడి వేఱు, పాపులరు ♦ చావఁగలారు, మునీశదూషకుల్. ౨౧

చం. వినుఁడు విరాధనామకుఁడ ♦ వీరుఁడ సంభృతశస్త్రపాణి నై
మునిజనమాంసఖాది నయి ♦ మోదమునం జరియింతు నీవనిన్
మునుకొని పాపశీలుర మి ♦ ముం బొరిగొం చని నల్లఁ ద్రావి యీ
వసతను నాదు పెండ్లముగ ♦ వారక కైకొనువాఁడ నమ్ముఁడీ. ౨౨

కం.అనుచు విరాధుఁడు గావర,మునఁ బల్కినపల్కు విని ప్రభూతపుభీతిఁ
జనకసుత మోరుగాలికిఁ, బెనుపఱి కంపించుకదళీవిధమున వడఁకెన్. ౨౩

కం సీతాసతి సాధ్వసనుతి, వైతేయాధిపతియంకతలమున వణఁకఁ
బీతసవాజముఖరుచియై, సీతాపతి యనుజుతోఁ నఁచించెను వనటన్. ౨౪

ఉ. కంటివె లక్ష్మణా జనకుఁగాదిలిపుత్రిక నామభాగ్య వా
ల్గంటి నితాంతసౌఖ్యరత వ్రాలోవరనందిని భవ్యశీల లో
నంటినభీతిఁ గ్రూరవనుఁజాధమునంకమున న్వణంకెడిఁక,
బంటనలంకిన్న కెటుఁగంటిమహాపద వచ్చెఁ దమ్ముఁడా. ౨౫

ఉ. మీయది గోరి కానలకు నేగు మనె న్నను మధ్యమాంబ కై
కేయి ఫలించె నిస్ప డది తీప్రగలిం దనపట్టి రాజ్యముం
జేయుటమాన్చ గోరిక విశిష్టజనప్రియు నన్నుఁ గానలం
ద్రోయఁగ ద్వీపరిత్రిమనోవిభుఁ గోరుట దీనికే కదా. ౨౬

కం.జనకునిసురణముకంటెను, గన రాజ్యశ్రీహరణముకంటెను సీతా
వనజాక్షి నన్యఁ డంటుట, ఘనతర మగుదుఃఖమునకుఁ గారణ మయ్యెన్. ౨౭

కం.అని శోకబాష్పయుతలో, చనుఁదెఱఁగడిరామచంద్రునిమోమున్
గని క్రుద్ధుండై లక్ష్మణుఁ, డనియెఁ రోఁజుచును మాసుతాశనలీలన్. ౨౮

శా.గీర్వాణాధిపతేజ! భూతములకుం గీర్తింప నాథుండ వై
గర్వంబేటి యనాసునట్లు కడుదుఃఖం బంటె దేనన్న? కిం
కుర్వాణుండను నేను లేనె? యిదె మత్కోదండాస్త్రధారాహతిఁ
దుర్వారోద్యమబాహు కేలిని విరాధున్నిలపా ల్చేసెదన్. ౨౯

కం.ధరతున్నిపై బుట్టినదు,ర్భరకోపము నేడు వీనిపై శైలముపై
నురపలి వజ్రము విడిచిన,కరణిని నే విడుచువాఁడఁ గాకుత్థవరా. ౩౦

కం విస్ఫుటసద్భుజబలమే,గస్ఫురదిషునికర మితనిఁ గ్రక్కున వడిఁ
బ్రస్ఫోటంబుగ నాటుచుఁ, బ్రస్ఫీతజపంబుసం బరాసువుఁ జేయున్. ౩౧

కం అని బలియుండు సుమిత్రా,తనయుఁడు రాక్షసునిఁ జూచి దరహాసముతో
సనె నెన్నఁడ వోరీ యీ,వసమున నీ వేల తిరుగువాఁడవు సుఖివై. ౩౨

కం.అని యమరుగ నావిరాధుం, డనె వారలఁ జూచి యెవఁడ నని న న్నడుగం
గను జాలెడిమీ రెవ్వరు, చనియెద రెట కనిన రామచంద్రుం డనియెన్. ౩౩

కం. తెలియుమురా యిక్ష్వాకును,కులులము తత్త్రియులము వనగోచరులము ని
ర్మలవృత్తుల మెవఁడవు? శా,సలలోనఁ జరింపఁ గారణం బేమి? యనన్. ౩౪

వసంతమంజరి. విభుము నాజనకుండు జయుఁ డను♦పేరుఁ డంబ శతవ్రుదా
ఖ్య నిఖలావనిఁ గల్గుచనుజని♦కాయ మెల్ల విరాధుఁ డం
చును వచించును నన్నుఁ దపమున ♦ సూర్యవంశ్య! వరంబు నేఁ
గొనితి శస్త్రముచేత మరణముఁ ♦ గూర కుండఁగ బ్రహ్మచేన్. 3౫

కం.ఛేదనభేదనముల వ్యా,పాదింపఁగఁ బడక యుండఁ ♦ బడసితి నరమున్
బైదలిని విడిచి పాఱుఁడు, మేదిని బ్రదుకంగ నిష్ట ♦ మేనియు మీకున్. 3౬

రామలక్ష్మణులు విరాధుని వధించుట.

చం.అన విని కోపరక్తనయ♦నాంబుజుఁ డైన రఘురాముఁ డిట్లనున్
వనుజకులాధమా! ఖలగు♦ణా! యిటు మృత్యువు రోసె దీవు, న
న్నని మొనఁ దాఁకియుం జనెద♦వా మెయితోడ, నటం చధిజ్య మా
ధనువున శాతమార్గణక♦దంబముఁ గూర్చి సురారి నేయుచున్ 3౭

ఉ. వెండియు రుక్మపుంఖమయి ♦ విశ్రుతవాయుసుపర్ణవేగితో
చ్ఛండము నైనసప్తశిత♦సాయకపంక్తి బుధారివక్షము
ద్దండతఁ దూఱి యైవ నది ♦ దారితదానవదేహ శైల మై
దండిగ రక్తదిగ్ధ మయి ♦ ధారిణిఁ జొచ్చెఁ గృశానుతుల్యమై. 3౮

చం.శరజనితోగ్రవేదనను ♦ జానకి డించియుఁ గేల శూలమున్
సరభసవృత్తిఁ గొంచు రఘు♦సత్తమయుగ్మముఁ గిట్టి యార్భటుల్
పరఁగ లయాంతకుం డనఁగ ♦ వక్త్రము విచ్చుడు నన్నదమ్ములుం
గురిసిరి నిర్జరారిపయిఁ ♦ క్రూరకలంబకదంబవర్షమున్. 3౯

కం.ఆమార్గణసృష్టికి నగి, భీమవపుష్మంతుఁ డగుచుఁ ♦ బెంచిన మేనిన్
భూమిని రాలెను విశిఖ,స్తోమము పతి పఱపె వెండి ♦ తోరపుములుకుల్. ౪౦

ఉ. వారలు వేయుశాతశర♦వర్షముఁ గన్గొని నవ్వి రక్కసుం,
డూరక వారునుం గురిసి ♦ రుగ్రఖగంబులు, దాన నొచ్చి దే
వారి వరంబు పెంపునను ♦ బ్రాణము లెంతయుఁ జిక్కఁబట్టి యా
శూరుల వైచె వజ్రనిభ♦శూలమున న్నగనంబు వెల్గఁగన్. ౪౧

కం.మండుచు వచ్చెడిశూలము, గండున రెండంబకముల ♦ ఖండించెను గో
దండగురుఁ డశని మేరువు,గుం డన సది భూమి యద్రువఁ ♦ గూలె న్నేలన్. ౪౨

కం.శూలమును గూల్చి కృష్ణ,వ్యాలంబులఁ బోలుతమకృ♦పాణంబుల దో
ర్లీల వెలుఁగంగ నడిచిన♦, గాలాంతకలల్యుఁ డప్ర♦కంప్యులఁ గేలన్ ౪౩

తే. పట్టుకొని యెత్తుకొని మింటఁ ♦ బాఱి వాని
తలఁ దెఱుంగుచు రఘుపతి ♦ దమ్ము నసియె

నితనియిచ్చకొలందిని ♦ నేగ నిమ్ము
దనుజా డరిగిన దే ర్తోన ♦ మసకు నసఁగ. ౪౪

ఉ. మూఁపున వారి బాలకుల♦ముచ్చటఁ దఁల్చి వసంబుఁబట్టి పోఁ
దీఁపుర మద్ది గాంచి భయ♦తీవ్రత జానకి దుఃఖభారముఁ
నైఁపక యేడ్చి బిగ్గఱగ ♦ సత్యరతుఁ శుచి రాముఁ దమ్ము ని
ష్లేపఁగఁ గొంచుఁబోయెడిఁ గ♦దే నను జుండు దయావిహీనుఁ డై. ౪౫

కం.నను మ్రింగు నిచట బెబ్బులు,లును దోడేళ్ళులును జీఱుత♦లును వీడుము వా
రిని నన్నుఁ గొంచుఁ బొమ్మిఁక, దనుజోత్తము నీకు మ్రొక్కె♦దఁ దయఁ గనవే. ౪౬

చం ధరణిసు తార్తివాక్యముల ♦ దాశరథు ల్వని దైత్యుఁ జంపఁగాఁ
ద్వరిపడి రిందు లక్ష్మణుఁడు ♦ వామభుజంబును రామభద్రుఁ డా
శరకుడిచేయియు న్నఱిక ♦ సాంద్రనలాహకసన్నిభుండు శీ
కరపవిధారఁ బర్వితము♦కైకడిఁ గూలె ధరాతలంబునన్. ౪౭

కం.ఆఁకరమున మోచేతుల, మోఁకాళులఁ బాదములను ♦ ముట్టులఁ బైపై
గాఁకమెయిఁ గ్రుమ్మి గ్రుస్తుచు, వీఁకం బైకెగ్గి యెగ్గి♦విపుచుచు నేలన్ ౪౮

కం.నఱికినఁ గరవాలంబుల, గుఱుకొని శితబాణములను ♦ గ్రుచ్చిన నేలం
జఱచిన నెట్టును జూవని,కఱకుటసురఁ జూచి పలుకు ♦ గాదిలితమ్మున్ ౪౯

కం.భీతజనాభయదుఁడు శ్రీ,సీతాపతి సరములులముఁ♦ జేసి యసుర దా
శాతశరాసనుఁ జానఁడు, గోతిని బొగతంగి మృత్తికని ♦ గూలెడు ననినన్. ౫౦

తే. ఆవిరాధుఁడు రాముప ♦ ల్కాలకించి, యిట్లు ననుఁ శెక్రప్యా స♦ముద్ధతేజ
యేను నీచేతఁ జచ్చి ♦ నెఱుఁగ నైతి, బూర్వ మున్నమున నిన్నుఁ♦బురుషసింహా.

విరాధుఁడు శ్రీరామునకుఁ దనశాపమువిధంబు నెఱింగించుట.

సీ. కౌసల్యనందనా ♦ కరుణాత్మ శ్రీరామ, యెఱిఁగితిఁ దండ్రి మి ♦ మ్మిప్పు డేను
ఈమహాభాగ సీ♦తామహాదేవిని, లక్ష్మణు నీవని ♦ లలితయశుఁడ
తోలుత గంధర్వుండఁ♦దుంబురుఁ డనువాఁడఁ, గ్రమము దప్పిచరింప♦రంభఁ గూడి
శ్రీదుండు శపియించెఁ ♦ జేకొనుమీ రాక్ష,సాకృతి నని దాని ♦ కడలి నేను

తే. బలుకవే శాపమోక్షణ♦భంగి ననిన, దశరథసుతుండు రాముండు ♦ దర్పకలన
నెప్పుడు వధించు ని న్నని ♦ నప్పు డీవు,పొందెదవు తొంటిరూ పని ♦ మందలించె.

కం.శ్రీరఘురామా నీవయ,' దారుణశాపంబు దొలఁగె ♦ ధన్యుఁడ నైతిఁ
గూరిమి సేల విచ్చెదవే, చేరెద నాకంబు మీకు ♦ శ్రేయం బగుతన్. ౫౩

చం.ఇటు లోకసార్థమోజసము ♦ నేగి కనుంగొను మందు స్వప్రభా
పటలహసత్పతంగు శర♦భంగు శుభంబగు నీకు న న్మహా

నటమున నావటించి రఘు♦నర్య పదంపడి పొమ్ము, దీని ము
న్నటి పెదవారు ధర్త్త మని ♦ పల్కిరి చచ్చినపోకుమూఁకకున్. ౫౪
కం ఏవాఁడు గుంత నిడఁబడు, నావాఁడు సనాతనంబు ♦ లగులోకములం
దే వఱలు; సైపలేను మ,హావేదనఁ బ్రాణ మెగసి ♦ యరిగెడు ననినన్. ౫౫
కం ఏనుఁగునకువలె లక్ష్మణ, దానవునకు గుంత యొకటి♦న్రవ్వ మటంచున్
దా నతనికంర సీమను, బూనికఁ బాదంబు నుంచె ♦ భూపవరుండున్. ౫౬
కం.సౌమిత్రి ఖనిత్రముఁ గొని,యామానవభోజిపార్శ్వ ♦ మం దొకబిల ము
ద్దామశ్వోకఁ న్రవ్వ బల,స్థేమంబున వాఁడు వాని ♦ దృఢగతిఁ ద్రోయన్ ౫౭
కం భైరవరవమునఁ గూలెను; శ్రీరాఘవు లతఁడు శస్త్ర♦బృందంబులచేఁ
గూరఁడు మృతి సని వానిఁ బ్ర,హారింబులఁ జంపి రాబి♦లాంతరసీమన్. ౫౮
ఉ. రాముఁడు లక్ష్మణుండును వి♦రాధుని నీగతిఁ జంపి హృష్టులై
మై మహితాశ్మసంతతులు ♦ నబ్బిల మెల్లను బూడ్చి, కాంచనో
ద్దామశరాసనంబులను ♦ దాలిచి, జానకిఁ జేరి చంద్ర భా
ధాములు మింటఁబోలె రుచి♦ధాములు వెల్గిరి కాననంబునన్. ౫౯

←→ సీతారామలక్ష్మణులు శరభంగాశ్రమముసకుఁ బోవుట. ←→

సీ. జానకి నూఱార్చి ♦ సౌమిత్రిఁ గని రాముఁ, డిచ్వని దుర్గమం ♦ బేగ మనకు
సాధ్యంబుగాదు కష్టము శరభంగుని, దర్శింపఁ బద మని ♦ తులి వేగ
మాశ్రమోపాంతంబు♦నందుఁ గనుంగొనె, దివ్యసూర్యానల♦తేజు గగన
యానరథోత్సంగు ♦ నమరచయానుగు, నుర్వి యంటక మింట ♦ నుండువాని
తే. సుప్రభాభరభూషణు ♦ శుద్ధవసను
హరిహయునిఁ దన్నుఁ దనుఁబోల్కి♦హోత్రవితతి
యర్థి భజియింప వెలిఁగెడు♦హరిని, బొండు
రాభ్రశశిబింబ సన్నిభ♦చ్ఛత్రవిభవు. ౬౦
తే. చారుసూపవతీకర♦సారసధృత,భర్తృదండమహాధన♦వ్యజనచామ
రావళీమృదులాందోళ♦నైకజనిత, మందమారుతచలితమి♦లిందడింభు. ౬౧
కం సురగంధర్వులు సిద్ధులు, పరమర్షులు గములు గట్టి ♦ పరమస్తుతులన్
గర మభినందింపింఁగ, సరసన వెలుఁగొందువానిఁ ♦ జక్కఁగఁగాంచెన్. ౬౨
చం.పరమవిభాఽవిభంగశర♦భంగునితోడుత ముచ్చటించు నా
సురపతిఁ గాంచి తమ్ముఁ గని ♦ చూచితె లక్ష్మణ! వింత జ్వాల
ద్వీరరుచిమంతుఁ దీవ్రకర♦వంతునివంతున నంతరిక్షసం
చరణచణంబు నైనయొక♦స్యందనమందు వెలుంగునాతనిన్. ౬౩

ఉ. ఎట్టిహయంబు లుండు నని ♦ యింద్రునకు న్మన మెల్ల విందుమో
యట్టివ యాకుపచ్చనిహ♦యంబులు మింట రహింపఁ గంటివే
చుట్టి శతాంగముం గొలుచు♦శూరులు భూరికృపాణపాణులున్
బిట్టలు శోణవస్త్రకులు ♦ దీర్ఘభుజుల్ యువకుల్ సకుండలుల్. ౬౪

ఉ. హారవిహారహారివిపు♦లాంచితవక్షులు శౌర్యదర్పదు
ర్వారులు వ్యాఘ్రముల్పగిదిఁ ♦ బ్రాయమునం గనఁ బంచవింశతి
స్థిరపముల్ సురావళికి ♦ పంతత మియ్యది ప్రాయ మూటచే
వీరలు దేవత, ల్నిలుఁడు ♦ వీరుఁడ నీవును సీత యిచ్చటన్. ౬౫

ఉ. వానివిధంబు నే నెఱిఁగి ♦ వచ్చెద నంచు మునీశునాశ్రమం
బావృవసూతి చేరఁ జన ♦ నాతనిరాకను గాంచి శక్రుఁ డ
మ్లానికి నేకతం బనియె ♦ మానవపాలుఁడు రాముఁ డిందు రా
ఖూనినవాఁడు నన్ననఁగఁ ♦ బోలదు నా కిపు డీతనిం గనన్. ౬౬

ఉ. ఈయన చేయఁగాఁ దగిన ♦ యెంతయుదుష్కర మైనకార్యముఁ
జేయఁగ నిమ్ము, ధన్యుఁడును ♦ జిష్ణుఁడు నై పొగ డొందఁ బిమ్మటఁ
దాయుదు ముచ్చటిఁతు నని ♦ దానవవైరి వచించి మింటికై
పోయె శతాంగయుక్తి, నిటు ♦ పోవుడు నాపురుహూతుఁ డావలన్. ౬౭

కం. నృపకులతిలకుఁడు రాముఁడు, చపలాయతనేత్రతోడ ♦ సహజస్నుతితో
నపరిచ్ఛదు సజ్వలనుం, దపసిం జేరంగఁ జనియెఁ ♦ దాత్పర్యమునన్. ౬౮

ఉ. చేరి మునీశుపాదములు ♦ శీఘ్రము మ్రోక నమస్కరింప న
వ్వారల నర్ఘ్యపీఠముల♦పై వసియింపఁగఁ బంచె మౌని, నీ
తారమణుండు శక్రుఁడు క♦తం బెది యిచ్చటి కేగుదేర నా
వారక సర్వముం దెలిపె ♦ వాసవురాకకుఁ గారణంబులన్. ౬౯

శరభంగుండు శ్రీరామునితో నింద్రునిరాకకుఁ గారణంబుఁ జెప్పుట.

సీ. దాశరథీ! నేను ♦ దపమున ఱుద్రదు,రాసదం బైనయా♦బ్రహ్మలోక
మును సమార్జించిలి ♦ ననుఁ గొనిపోవఁగ, వాసవుం డిచటికి ♦ వచ్చినాఁడు
అధికప్రియుండ వౌ♦నతిథివి దావున, కరుణించి యుండుట ♦ యుత్త నెఱిఁగి
నిన్ను దర్శింపక ♦ నే బ్రహ్మలోకంబుఁ, జనఁగ నా కేమియు ♦ మనసు రామి

ఆ. నిలిచినాఁడఁ, గలిగె ♦ నీదర్శనం బిక, దేవసేనితంబు ♦ ద్రిదివపదము
నరుగువాఁడ మత్స♦మార్జితాక్షయశుభ,లోకచయము గలదు ♦ లోకవంద్య. ౭౦

ఆ. స్వర్గలోకభవము♦బ్రహ్మలోకభవంబు, నైనసుకృత మెల్ల ♦ మాసనీయ
సీకు నొసఁగువాఁడ ♦ నెన్ని గ్రహింపుమీ, యనిన రాముఁ డనియె ♦ ననఘుమతికి.

చం.కొనెదను నేన నీసుకృత◆కోటుల నెల్లను, మేము నిల్వ నీ
నవమున వానయోగ్య మగు◆ప ట్టెది చెప్పు, మటన్నఁ బ్రాజ్ఞుఁ డి
ట్లనియె సుతీక్ష్ణనామకము◆హోత్రుఁడు మీ కెటఁగించు నాతిసిన్
గనఁ జనుఁ డీవనంబునన ◆ కల్గు నతండు ఘటించు శ్రేయమున్. ౭౨

ఉ. ఈకడ నుండి మీర లెదు◆రేగుఁడు పాఱుచు నున్న యల్లవం
దాకిని కందునందును గ◆నం దగుఁ బూవుల తెప్ప, లద్దియే
మీ కరుగంగ మార్గము, ని◆మేమము నిల్వుము తండ్రి! దేహముం
బోకడ పెట్టుదుం గుబస◆ముక్ ఫణిరాజము వీడునట్లుగన్. ౭౩

ఉ. దానిని నీవు చూచి మఱి ◆ తప్పు మటంచును వేఁడి మంత్రపూ
తానల మాజ్యధారల ర◆యంబునఁ బ్రజ్వలితంబుఁ జేసి య
ద్దానను మాంసరక్తసహి◆తంబుగ సస్థులతోడ భస్మ మై
మూనియు వహ్నినన్నిభకు◆మారకరూపముఁ దాల్చి క్రమ్మఱిన్. ౭౪

చం.అనలమునుండి వెల్వడి మ◆హర్షి సురాళిజగంబు దాఁటి చ
య్యనఁ జని బ్రహ్మలోకమున◆యందు సహానుచరుం బితామహుఁ
గనియె నతండు మౌనికిని ◆ గారవమారఁగ స్వాగతంబుఁ బ
ల్కెను, మునిశక్తికిన్ మగురుఁ ◆ గీర్తన చేసిరి విస్మయాత్ములై. ౭౫

మునీంద్రులు శ్రీరామునితోఁ దమకష్టంబులు దెల్పి శరణుఁ జొచ్చుట.

ఉ. మౌని దివంబుఁ జేర నతి◆మానుష తేజుని రామచంద్రు నై
ధానసవాలభల్యులును ◆ గాత్రశయానులు, లశయ్యనీరప
త్రానిలభోజనుల్, సురప◆థాలయులుఁ, మహిశయ్యు, లశ్మకు
ట్టానల తేజులుఁ, ఘనర◆సాంతరమగ్నులు, యోగలగ్నులున్. ౭౬

కం.వ్రతులును సంప్రక్షాళులు, సతతార్ద్రపటుల్ మరీచి◆చయపానులు ని
ర్జితసకలేంద్రియులును స◆మ్మతదంశోలూఖు లైన◆మౌనివరేణ్యుల్ ౭౭

కం.ధర్మజ్ఞు లచలచిత్తులు, ధర్మభృదగ్రీయుఁ బరమ◆ధర్మజ్ఞుని స
త్కర్మాచరణధురీణుని, నిర్మలు శ్రీరామచంద్రు◆నిఁ బలశాలిన్. ౭౮

ఉ. చేరి రఘూత్తమా మనుజ◆శేఖర వేల్పులలో బలారి నా
శ్రీరఘువంశ్యకోటులను ◆ శ్రేష్ఠుఁడ, వుర్వికి భర్త, వీవ నీ
భూరిశయంబు విక్రమము ◆ భూనుతముల్, పితృభక్తిసత్యవా
చారతి ధర్మనిష్ఠయును ◆ సంతత మొప్పును బుష్కలంబుగన్. ౭౯

కం.నిను ధర్మవత్సలు మహా◆త్ముని, ధర్మజ్ఞుని మఱుంగు ◆ మొగిఁ జొచ్చితి మో
జనకనుతాహృదయేశ్వర, వినుపర్థించెద మొకండు◆విషయము నాథా. ౮౦

ఉ. ఏ మొకమున్వి చేయ మది ♦ నెంచితి మిందుసక్తి తీమింపుమీ
భూమిధవుం డెవండు కర♦ముం గొని యాఅనపాలు పుత్త్రుల
ట్లామనుజాళీ బ్రోనఁడో మ♦హత్తరపాపము వాఁడు పొందెడిక్
రామ! య పౌట భూమిజన♦రక్షయె కార్యము నేలతేసికిన్. ౮౧

కం.తనప్రాణంబులుపగిదిని, జనప్రాణముకంటె నిష్ట♦తాపాత్రము లౌ
తనయులగతి మనుజులఁ బ్రో,చినపతి చిరకీర్తి బ్రహ్మ♦చేఁ బూజఁ గనున్. ౮౭

కం.ఫలమూలంబులు మెసవుచు, నలఘుతపముఁ జేయునామ♦హాత్ములు తపమం
దలినాలవభాగముఁ బ్రజ, నెలమిని రక్షింప తేని ♦ కిడుదురు గాదే. ౮3

శా.దీనార్తాననదక్ష! విన్న గలరీ♦తిఁ బ్రహ్మభూయిష్ఠ మీ
వానప్రస్థగణంబు భూరిమహిమన్ ♦ వాసిల్లి త్వన్నాథమే
యైరక్ మిక్కిలి బాధలం గనెడి రా♦మా దుష్టమాంసాశినం
తానం బేపఁగ మాకు నిష్ఠభయదా♦నం బీఁగదే ప్రేముడిన్. ౮౮

కం.రమ్మివిగో రాఘున కనుఁ,గొమ్ము వనంబునను నసుర♦కోటులచే నా
శమ్మును గన్నమునీంద్రుచ,యమ్ముల దేహమ్ములెమ్ము ♦ లంతటఁ గన నౌ. ౮౫

కం.పెంపఱి మందాకినితటిఁ, బంపాసదిఁ జిత్రకూట♦పర్వతమున వా
సింపఁగ బుషు లవ్వారిం, జ●పెను నొంచెను సురారి♦సంఘము లీశా. ౮౬

చం.మునిజనవిప్రకారము న♦మోఘబలా! సయిరింప లేమిచే
నిను శరణంబు జొచ్చితిమి ♦ నీవ శరణ్యుఁడ వాసురాళిచేఁ
బొనుఁగుపడఁగ నీకు, కృప ♦ భూమితలంబున నీవు తప్ప మా
కును గతిలేదు, మా వెతలు ♦ కూలఁగఁ జేయవె జానకీపతీ. ౮౭

శ్రీరాముఁడు మునుల కభయం బొసంగుట.

చం.అన రఘునాథుఁ డిట్లను మ♦హాత్ముల రీ రిటు నన్నుఁ బల్కఁగాఁ
జనునె? త్వదాజ్ఞ వర్తిలుదు ♦ సంయములార! యరణ్యసీమకుఁ
బనిగొని యాస్థకార్యముగఁ ♦ బోవుల నెల్ల నడంచి మీకు శో
భన మొనగూర్పు మజ్జనకు♦వాక్యము సాకుగ నేను వచ్చిలిన్. ౮౮

కం.కాన మహోత్సలనం బగుఁ, గాననవాసంబు మాకు ♦ గం డడఁతు ననిఁ
మానిజనశత్రువుల నిఁ, సానుజమద్బాహుశక్తి♦సంపదఁ గనుఁడీ. ౮౯

తే. ఇట్టు లభయం బొసంగి ముసీశ్వరులకు, సత్యనిరతుండు లక్ష్మణ♦సహితుఁ డగుచుఁ
జనె సుతీక్ష్ణాశ్రమంబున♦జాఁడబట్టి, యెల్లద్విజులును దనతోడ ♦ నేగుదేర. ౯౦

ఉ. ఒయ్యన దూర మేగి విపు♦లోదకవాహిని సంతరించె, దా
నయ్యెడ నంజనోన్నతపు♦నాభసుహృద్ధ్రయుఁ గాంచి సంతతా

తీయ్యఫలప్రతానసుమ♦సంతతి వింతలు గొల్వఁ గానలో
నయ్యమ శేంద్రవంద్యుఁడు శు♦భాశ్రమముం గనెఁ జిరమాల్యమున్. ౯౧

శ్రీరాముఁడు సుతీక్ష్ణాశ్రమంబుఁ జేరుట.

కం డాసి యటఁ దపసి ధూళి,ధూనరితేజటాకలాపు ♦ ధుతపాపుని సౌ
ఖ్యాసనయుక్తునిఁ గని యి, ట్లాసీతాహృదయనేత ♦ యూఁడెం బ్రీతిన్. ౯౨
ఉ. రాముఁడ నేను దాపసన♦రా యనఘూ భవదీయదర్శనో
ద్దామముదాన నచ్చిలి, యు♦ద్ధామతి నాదనృష్టిఁ జూడవే,
నా మునితల్లజుండు రఘు♦నందనుఁ గ్రుచ్చి కవుంగిలించి సీ
తామహిళేశ! నేమము ము♦దంబు గదాయని వెండి యి ట్లనున్. ౯౩
కం.నీవచ్చినకతమునఁ గడు,పావన మ్మై యర్హనాథ♦వంతిం బై భూ
మీపర యీయాశ్రమ మెం, తో వెలయుచు నున్న దివుఁడు ♦ దుర్భరతేజా! ౯౪
తే. దేహమును వీడి యోపీర ♦ దేవలోక, మేగ నొల్లక నీవచ్చు ♦ టెఱిఁగి యింద
వేచి యున్నాఁడ నీకొఱ♦కై చుమయ్య,నిచ్చి వీవిట మద్భాగ్య♦వశతఁ దండ్రి ౯౫
కం.వింటిని రాజ్యభ్రంశము,గొంటయు మునిహత్యఁ జిత్ర♦కూటంబున వా
ల్గంటియుఁ దమ్ముండును నీ, వుంటయుఁ గాకుత్థనర్య♦యుగ్రసుశౌర్యా! ౯౬
ఉ. రమ్మని పిల్వనచ్చె సుర♦రాజు ననుఁ సుకృతాప్తి దేవలో
కమ్ములు గెల్చినాఁడనఁట ♦ కారుణికాగ్రణి నీవు మత్ప్రసా
దమ్మున భార్యతో ననుఁగుఁ♦దమ్మునితోఁ విహరింపు వాని; నా
బమ్మను గశ్యపర్షి యనఁ ♦ బల్కెఁ మహర్షిని రామచంద్రుఁడున్. ౯౭
చం.కొనెదను నీన సీనుకృత♦కోటి స్వయమ్ముగ, మేము నిల్వనీ
ననమున వాసయోగ్య మగు♦పట్టెది! నీహితబుద్ధిశక్తులన్
వినిచెను గౌతమాన్వయుఁడు ♦ విశ్రుతుఁ డాశరభంగుఁ, డిన్న నా
మునిమధుహోత్రి ని ట్లనియె ♦ మోదరసాస్పృతుఁ ట్లరసూర్తిమున్. ౯౮
సీ. రామ యీయాశ్రమ♦భూమియే రమ్యంబు, గుణనంతమును ఋషి♦కోటు లిందుఁ
దపు మాచరించు సం♦తతఫలాదులు, దండిగా నుండు మా♦ర్తండతేజ
యకుతోభయం బైన♦యాశ్రమభూమి ని,చ్చావిహారంబులు ♦ సలుపుమెకము
పిండు మాత్రమ తపో♦విఘ్నంబుఁ గలిగిం చు, నది తక్క మఱి యేభ♦యంబు లేదు
ఆ. నిలు మటన్న ననియె ♦ నిర్మల తేజ యా,మృగచయంబుశాత♦ఖగకదంబ
ములను జంప నీకుఁ ♦ గలుగు మనోవ్యథ, గానఁ బెక్కునాళ్లు ♦ గాదు నిలువ. ౯౯
కం.అని యచట నిలిచి సాయం,తనసంధ్యక్ వార్చి మౌని♦దత్తాహారం .
బును గొని యాశే లక్ష్మణ,జనకసుతాయుక్తి రామ♦చంద్రుఁడు గడపెన్. ౧౦౦

ఉ. వేవిన లక్ష్మణుండు పృథివీజయుఁ డానను గమ్మకల్వపూఁ
దావులు గ్రాలునంబువులఁ ♦ దాన మొనర్చి హుతాశదైవపూ
జావిధిఁ దీర్చి పూర్వగిరి♦సానుతటంబున కేగుదెంచుచా
యావరుఁ గూర్చి మ్రొక్కి ముని ♦ నంజలిఁ జేర్చి వచించె నీగతిన్. ౧౦౧

మ. చెలువారఁ నుఖనృత్తి రే గడచె నీ♦చేఁ బూజలం బొందుటఁ
సెలవా మా కిఁకఁ, దీవరించిరి ముని♦శ్రేష్ఠుల్ స్వకీయాశ్రమం
బులకుఁ రండని దండకాలయులు, నేఁ ♦ బోవం దలంతుఁ ఋషీ
శులతోఁ, మమ్ము ననుగ్రహింపుము♦ తపశ్శుద్ధాంతరంగాంబుజా. ౧౦౨

చం. అనుచితమార్గనృత్తి నడు♦మంతరపున్నిరిఁ గన్నదుష్కలుం
డన రవి చేతులం గొఱవు ♦ లాని దహింపక మున్నె పోదుమే
యని చరణంబు లంటినఁ బ్రి♦యంబునఁ గాఁగిట నొత్తి యేగుఁడీ
జనకజ ఛాయవోలె నిను ♦ సంతతము న్భజియించి వెంట రాన్. ౧౦౩

ఉ. అచ్చపుఁబుణ్యు లీఋషులు ♦ హోయిగఁ బొమ్మ యరిష్టపద్ధతిఁ
విచ్చినతామరల్ మిగుల♦వేడుకఁ గూర్చుకొలంకులుఁ గిరుల్
నిచ్చలుఁ బూచునృత్తములు ♦ నెమ్ముల కేకలు నిర్ఝరాళి మీ
కెచ్చిన నిండుసమ్మదము ♦ నిచ్చును లక్ష్మణ! పోయి రావనా. ౧౦౪

చం. అనఘు మదాశ్రమంబునకు ♦ నాదట వెండియు మీరు రండటం
చును సెల వీయఁగా భువన♦సుందరి జానకి చాపదండముల్
సునిశితఖడ్గతూణములు ♦ శూరవరాగ్ర్యుల నన్న దమ్ములఁ
గొనుఁ డని యీయ వారలును ♦ గొంచు ధరించి ససజ్యచాపులై ౧౦౫

సీతాదేవి శ్రీరామునకు హితోపదేశంబు సేయుట.

కం. అంతట చనునెడఁ దమి రఘు,నందనువదనంబుఁ గాంచి ♦ నవలా ప్రేమా
స్పందితహృదయంబున మృదు,మందమధురవచనరచన ♦ మానుగ ననియెన్.

సీ. నీవనుష్ఠించెడి ♦ నిష్ఠాప్రకారంబు, కామజవ్యసనముల్ ♦కడకుఁ బాయ
వదలియు నొందఁగ ♦ వచ్చును గాదొకో, సూక్ష్మమార్గంబున ♦ శూరవర్య
కామజవ్యసనముల్ ♦గలవొక మూఁ డందుఁ, బ్రథమంబు మిథ్యాభి♦భాషణంబు
దానికంటెను బర♦దారాభిగమనంబు, పగ లేకయును హింస♦పఱుచుటయును

ఆ. గీడు; నీ వసత్య♦మాడిన యది లేద, యింక నాడఁబోవు ♦ కెపుడు లేదు;
తలఁచు సైనలేదు ♦ పలుక నేటికి నన్య,దారసంగమేచ్ఛ ♦ ధర్మనిరత. ౧౦౭

కం. లే దిప్పు డింకఁ గలుగం,బో దెప్పుడు వలపు పరుల♦పూఁబోఁడులపై
భూదయితా! నీమది నే, న్మోదించెద వాత్మ దార ♦ మోదముఁగూర్పన్. ౧౦౮

చం.నిరతము సత్యధర్మరతి ♦ నిశ్చలబుద్ధివి లక్ష్మణాగ్రజా!
గురునచనస్థితుండవు స♦కుంఠిత సత్యము ధర్మ మెల్లనున్
స్థిరముగ నిల్చె నీయెడ బ♦తీ! విజితేంద్రియు లైనవారికిన్
దూరమొను నన్ను, నే నెఱుఁగు♦దున్ భవదీయజితేంద్రియత్వమున్. ౧౦౯

సీ. పూతకవయది యగు ♦ మూర్ఖులు పగలేక, యితరుల ప్రాణంబు ♦ హింససేయు
కౌన్నర్థము రాము♦భద్రా దొరంకొంటి, వీ విస్తు మూనుల♦హేతువునను
దండకారణ్యవా♦సిప్రకృతి నసురుల, జంపఁ బ్రతిజ్ఞను ♦ జలిపి తీవు
యిది నిమిత్తంబుగా ♦ నిందు వచ్చితి వీవు, తమ్ముండు భోగిభో♦గండములను

తే. దాల్చి యిప్పుడు మీరందుఁ ♦ గరలు చుండఁ, దానకీసునుభంబు హి♦తంబుఁ గోరు
దాన నగుటను నామది ♦ దల్లడిల్లె, నాపవిన్నప మాలింపు ♦ నాథ కరుణ. ౧౧౦

ఉ. ఈరలపోక నాకు రుచి♦యింక, దదేల యటంటి రేని నే
గారణముల్ పచించెదను ♦ గాక్షుక భోగికృపాణపాణులై
వీరులు రీతి పోవు చలు♦వీచరులం గని యొక్క సీదియే
నారసము స్వీం గలరు ♦ నాగ యజే పగకారణం బగున్. ౧౧౧

క.గంధరహ భోంధవునకును, నింధనములపోల్కి ఘృత్రి♦యేశ్వరతతికిన్
బంధురశస్త్రసంభృతసం,బంధము వర్ధిల్లఁ జేయు ♦ బలతేజములన్. ౧౧౨

సీత శ్రీరాముఁకు శస్త్రసాంగత్యదోషమును దెలుపు నితిహాసము చెప్పుట.

సీ. ప్రాణేశ మున్నొక్క♦యడవి సత్యాత్ముండు, ధర్మరతుండైన♦తపసి గలఁడు
కాననఖగమృగ♦కాంక్షంబు లం దలి,కరుణయు నమితరా♦గంబుఁ గలఁడు
అతనినిఁపంబున ♦ కంశరాయముఁ గూర్చి, భటసహాపధరుఁ డయి ♦ కుటిలమతిని
వాసవుం డొకనాఁడు ♦ భాసమానకృపాణ, మిల్లడ యుంచి తా ♦ నేగి దివికి

తే. న్యాసరక్షణతత్పరుం ♦ డైనయమి, దాని ధరియించి చరియించుఁ ♦ గానలోన
ఫలములును మూలములఁ దెచ్చు♦ఫల్గునైన,విడిచి పోవఁడు దాని స♦వ్వెడఁగుఁదపసి.

చం.ప్రవిదిత మిట్టు లామని కృ♦పాణముఁ దోకొని పోవువాఁడుక
రతి జనియించె దానివయి ♦ రౌద్రము దానస కల్లె, నైజ మూ
మతి చెఱి క్రూరకర్ముఁ డయి ♦ మత్తత ధర్మనిధుల్ దొఱంగి దు
ర్గతి కతఁ డేగ, నెంతటిని♦కారమొ కంటివె శస్త్రసంగతిన్. ౧౧౪

తే. ఇదియు నొండు పురాతన♦వృత్త మధిప, శస్త్రసంయోగకారణ♦సంకలితము
ఆశ్రయింపుసంయోగము♦నట్టి దండ్రు, శస్త్రసంయోగమును జూడ ♦ సారబుద్ధి.

చం చనవున స్నేహభావమున ♦ సాకల్యలోచన నీవు నన్ సదా
కనుబహుమూనసృష్టి నిది ♦ కావని నిం దలఁపించిఁ జుమీ

మనమున నీవెఱుంగనిసు♦మార్గము నేర్పుట గా దడెంత చూ
చిన రుచియింప దోసుజన♦శేఖర నీ దగునెత్తికో లిటన్. ౧౧౬

చం.ధనువు ధరించి పోవుటయు ♦ దర్పమునం బగ యేమి లేక యా
దనుజుల దండకాశ్రితులఁ ♦ దారొక్కని చంపుట కాని కార్య మే
యనువున నెంతచూచిన ని♦రాగసులక్ నధియింపఁ బూనుటల్
జననుతశీల! నామదికి ♦ సంతస మీయ దొకింతయేనియున్. ౧౧౭

కం వీరులు మఱికాననసం,చారులు నగు క్షత్రియులకు ♦ సార్తన్రజర
క్షోరంభమునకుఁ గార్ముక,ధారణ మగుఁగాక ర్తృ♦వండము తగునే. ౧౧౮

కం.ఎక్కడిశస్త్రము కానన,మెక్కడ క్షాత్రం బదేడ ♦ నేటితపంబో
యిక్కార్యం బన్యోన్యము, మిక్కిలి వికటంబు చూడ♦మీ ప్రాణేశా. ౧౧౯

కం.ఏదేశపుధర్మంబుల, నాదేశమునందు నడప ♦ సర్గ్గను కాదే
కాదే వని మునిసృష్టిని, మోదించెడినీకు నడన ♦ మునిమార్గమునన్. ౧౨౦

తే. శస్త్రసంభృతి మతి కలు♦మత్వ మొందుఁ
గానఁ గానల శస్త్రసం♦గతిని విడుము;
క్షత్రధర్మంబు వహియింపఁ ♦ గార్య మగును
వెండియు నయోధ్యఁ జరియించు♦వేళ నీవు. ౧౨౧

మంజుభాషిణి. సిరియుఁ ధరిఁ విడిచి ♦ చేరి కాననఁ
జరియించునీ విపుడు ♦ సంయమింబలెఁ
దిరుగం దపోనియతి ♦ దేన మోచనముం
బరఁగించు నస్మత్కును ♦ వామగారికిన్. ౧౨౨

కం.ధర్మంబున సర్వం బగు, ధర్మంబున సుఖము గలుగు ♦ ధర్మముచే స
త్కర్మంబులు ఫలియించెడి, ధర్మకరా జగము ధర్మ♦నారంబె కదా. ౧౨౩

కం.సుఖమున సుఖము లభింపదు, సుఖరివ్రతములకు నియమ♦పద్ధతులకు ను
న్ముఖుఁడైయొనర్చి యించిన, సుఖలోత్తమ మైనధర్మ ♦ మలవడు నాధా. ౧౨౪

కం.మానితసౌమ్యుఁడవగు శుచి,ధీనియతుండవును నీకుఁ ♦ దెలియని దున్నే
ప్రాణేశ ముజ్జగంబుల, నే నెంతటిదాన నీకు ♦ నీతులు నేర్పన్. ౧౨౫

చం.విపినతలంబులం దిరుగు♦వేళ సహింపఁ జరింపరాదె, స్త్రీ
చపలత నాకుఁ దోఁచినది ♦ సజ్జనవందిత యూడితిఁ, ధరఁ
నిపుణుఁ డెనండు ధర్మములు ♦ నీ కుప దేశ మొనర్పఁ, దమ్ముఁడుఁ
నృపవర నీవు నారసి జ♦రింపుఁడు మీకు రుచించుచొప్పునన్. ౧౨౬

→← శ్రీరాముఁడు సీతకు నార్తరక్షణము పరమధర్మం బని చెప్పుట. ←→

చం.అతులితభర్తృభక్తి సతి ♦ యాడినపల్కులు వించు ధర్మసు
స్థితమతి రాముఁ డిట్లనియె ♦ దేవి తమిఁ భవదీయసత్కులో
చితముగ రాగతుల్యముగఁ ♦ జెప్పితి వియ్యెడ ధర్మబుద్ధి నా
మతిగతిఁ బల్కెద న్వినుము ♦ మానుగ నంతయు బోధ మయ్యెడిన్. ౧౨౭

శా.నీవే పల్కితి కాదె క్షత్రియులకు ♦ స్వీనార్తరక్షార్థ మై
దేవీ చాపముఁ దాల్ప నర్హమని, భీ♦తిఁ మానినాథు ల్మహా
భావుల్ దండకవారు తారకదవే ♦ బాధార్తి మై వచ్చి న
న్నీవే ది క్కని మర్వ్వ చొచ్చి, రిత వౌ♦నే వారిఁ బోషిం డనన్. ౧౨౮

చం.అడవులఁ గాయ కూర కడు♦పార భుజించి శరీరయాత్రలఁ
నడపుచు ధర్మపద్ధతి న♦నారతముఁ వ్రతులైన మానులఁ
విమునినివైర మెత్తి కడు♦నిష్ఠురవృత్తినఁ జించుచున్న యా
చెడుగుల మానుషాదులను ♦ జెప్ప మధర్మమె త్రుంపఁ బూనుటల్. ౧౨౯

కం దండక వసియించెడి,మునిదండంబులు మమ్ముఁ జేరి ♦♦తమదుఃఖంబుఁ
గొండలుగఁ జెప్పుకొని కా,వుం డనుచుఁ వేఁడ నేను ♦ బూవుంబోణీ. ౧౩౦

తే. అంస్రిశుత్రూషఁ జేర్చి సం♦యమునల లజ్జ,యయ్యె మీరలె ననుఁజూడ♦నరుగుదేరఁ
గరుణ శమియింపుఁ డెవ్వి మీ♦కాంక్షితంబు, లేమిచేయుమనోవచి♦యింపుఁడంటి.

ఉ. మానిని వార లెల్ల నొక♦మాటగ దండకలోఁ జరింపునా
మానవభోజు లెల్లపుడు ♦ మార్తురరీతిని హోమవేళలఁ
మానక బాధపెట్టుచును ♦ మారకు లై రెగి దిక్కటంచు మే
మూనిసభీతి నుండఁగ నృ♦పోత్తమ మానుకృతంబు పెంపునన్ ౧౩౨

ఉ. వచ్చితి, వీవ దిక్కు, జన♦పర్య తపంబున రాఁటసాధముల్
చచ్చి పడఁ శపింపఁ గల♦శక్తి సహించి చిరార్జితంబు నై
పెచ్చినమత్తపంబులు వ్య♦యింపఁగ నొల్లక వారిచేతిలోఁ
జచ్చుచు నున్న వార మతి♦శాంతి వహించి సహించి బాధలన్. ౧౩౩

కం.సులభంబు గాదు తపమును, జలుపుట దుష్కరము విష్ణు♦సంతతు లెపుడుఁ
గలిగెడుఁ గావున నసురలు, సాలయకపము స్రుంగఁ దిట్టఁ ♦ జూడుము మరలన్.

కం.భావింపుము మాస్థిలిఁ బ్రభ, గావింపుము మాతిపంబు ♦ కడఁ గనుగలి సం
భావింపుము తమ్మునితో, సీవే మహి కిచట దిక్కు ♦ నిర్గతకీర్తీ. ౧౩౪

కం.అన విని సర్వీముఁ దీర్పఁగ, ననఁబోణీ ప్రతిన చేసి♦నాఁడను జుమ్మీ
తనువునఁ బ్రాణము లుండఁగ,నని తప్పుట లేదు సత్య ♦ మతిహిత మగుటన్ ౧౩౫

కం.న న్నాశ్రయించి కీడుం, దెన్నిన నెన్నఁడునుబోని♦దీనుల నసురుల్
వన్నగఁ జంపిరి నీవే, యెన్నుమ యింతకు వికోథ♦హేతువు సుమతీ! ౧౩౭

కం.విడిచెదఁ బ్రాణము లైన, స్వీడిచెద నిన్నెన్నఁడ నమ్ము♦నిఁక విశ్వించెద నే
విడుతునె ప్రతిజ్ఞ సందుం, బుడమిసురలతోడఁ బల్కి♦ముగ్ధా యెపు డేనన్. ౧౩౮

కం.మునిజనకార్యము పరిపా,లన మే నొనరింపవలయు♦ లలనా వారల్
నను నడుగకయుండినన్;జనకసుతా ప్రతిన సల్పి♦ చనునే విమనస్. ౧౩౯

కం.స్నేహంబున మోహంబున, సోహార్దంబునను బోధ♦ సలిపితివి సరా
రోహా మెచ్చితి బుద్ధులు, స్నేహవిహీనులకు నొరులు♦ చెప్పుదు రిట వే. ౧౪౦

చం.అనఘ భవత్కులంబునకు♦ నంబుజపాణి భవచ్చరిత్రకిఁ
గన నసుహూప మర్హమగు♦కైవడిఁ బల్కితి నాకు నెప్పుడిఁ
వనిత సధర్మచారిణివి♦ ప్రాణచయంబునకంటె మిన్న వం
చును వచియించి లక్ష్మణుఁడు♦ సుందరియుం జనుదేర ధిస్వీ రైరి ౧౪౧

తే.[1]అగ్రవర్తి యై శ్రీరాముఁ♦డరుగుచుండె,నువిద తనుసుధ్య మధ్యమునం♦దుండె సీత
మహితకోదండదండసం♦భరణహస్తుఁ, డోలి వెన్నంటి లక్ష్మణుఁ♦ డొప్పుచుండె. ౧౪౨

మానిని. నారము లొనసారస్కరివ♦సౌరభవాసితభాసితకా
సారములుం జటినీతట్సైకత♦సంచరదంచితచక్రయుగీ
వారములుఁ గిరిసుందరికంనన♦పాతసుపూతరథీలహరీ
పూరములుఁ సుమమంజులకుంజక♦పుంజితగుంజదళంక్రములున్ ౧౪౩

కం.భీకరసూకరపృథుద,ర్వీకర కాసరకరాగ్ర♦విస్మృతహిమవ
చ్ఛీకరకరికేసరినిక,రాకరగహ్వరవిదారణ♦ మానటఁ గనుమున్ ౧౪౪

తే. అట్లు చని చని దవ్వుగ♦ నంబరంబు
లంబమానదివాకర♦బింబ మగుచు
డంబుమీఱఁగ నొకి యోజ♦నంబు చనరి
మింబు గూర్చెడియొకగంటా♦కంబు తుభము ౧౪౫

కం.అలినీమలినీకృతమున్, సలినీకలసీరజాత♦సన్యము ద్విజరా
జ్లలనాకలనానితమున్, బలదాననదీభవితాన♦ బోధనెటమున్. ౧౪౬

కం.కని మనుజహీన మయ్యును, ఘనతేజసంగీతజా♦నకిపురాకరవం
బును నందు హృదయసస్మర,జనకంబుగ నాలకించి♦ సౌమిత్రియుఁ దాన్. ౧౪౭

మాండకర్ణివృత్తాంతము ధర్మభృతుఁడు శ్రీరామునకుఁ జెప్పుట.

సీ. తనుతోడఁ జనుదెంచు♦నర్ఘభృతుం డెను,మునికడ నిమగ్నుఁగొని♦ యనఘశీల
యిది యేమి వింత మా♦ కెనఁ గొనకుం డన్యున్, దీనిచరిత్రంబుఁ♦ దెలియ విసఁగ

---

[1] ఇందఁ బ్రాచీపతి ప్రాణాత్మకుఁ డనఁబ

వక్తవ్య మేని గో ♦ప్యంబును గా దేనిఁ, జెప్పవే యేమి యీ ♦చిత్ర మనిన
జానకీనాయకు ♦సల్లాప మాలించి, సరసిస్మ లాంతంబు ♦ సర్వమిట్లు

ఆ. తపసి చెప్పఁ దొడఁగె ♦ ధర్మాత్మ విన నత్యు, మాండకర్ణి యనెడి ♦నండితపసి
గడుమఁదపముబలిమిఁ ♦ గల్పించె దీనిని, సార్వకాలికంబు ♦ చారుతరము. ౧౪౮

కం.పంచాస్పర మనఁబడు నిది, యంచిత మగుదీని జలము ♦నం దానఁ డహో
పంచేంద్రియ నిస్స్పృహుఁ డొన,రించెం బది వేలయేండ్లు ♦ దృఢయుతిఁ దపమున్. ౧౪౯

ఉ. నీరసమీరభక్షుఁ డయి ♦ నిష్ఠురమైనతపంబు సేయునా
ధీరు సమీరమిత్రముఖ ♦దేవత లెల్లరుఁ గాంచి భీతు లై
తా రొకచోటఁ జేర్కొని ప ♦దం బెది కోరెడినో యిటుండదే
తీరున విఘ్నముం గొలుపఁ ♦ దెర్విగు నంచుఁ దలంచి వంచనన్. ౧౫౦

కం.మొఱుఁగులతుఱఁగలి గికిఁకొను, తెఱఁగన్నులతేఱనపిండుఁ ♦ దెప్పనఁ బంకన్
మిఱుమిట్లు గొలుపుతేజునఁ, బఱిగొని రాతపసిదిటము ♦ బడఁతుక లేవుర్. ౧౫౧

కం.కృష్ణపరావరుఁ డగునా,శిష్టనయుఁడు సురలు కార్య ♦సిద్ధిం గన నా
కృష్టగుణుఁ డైన మరుశర,వృష్టికి నచ్చగలకృష్ట ♦ కెంతయు వణఁకెన్. ౧౫౨

కం.చేరినవారల దారల, గారాముఁగ జేసి లోనఁ ♦ గల్పించి గృహం
బారామములతో నీకా,సారము ర మించు యోగ ♦సారము ప్పోన్. ౧౫౩

కం.పావనయోగసమునసం,భావన దేనవిశేష ♦పరుఁ డై ముని దా
నావనజాతులతోడ ము,హోఽనసముస నుండునాద ♦ మదియ మహోత్సా. ౧౫౪

కం.పాటలగంధులయిం పగు,నాటలరవళియును భూష ♦ణాళీనముల్
పాటలనినదము లీగతి, వాటంబుగ వినఁబడుఁ ♦ దివాకరతేజా. ౧౫౫

చం.అనవుడు నీరజేక్షణుఁడు ♦ నబ్బుర మందుచుఁ దోడఁ దమ్ముఁడుఁ
జనకజరాఁగఁ జీరకుశ ♦సంస్కృతముఁ బహువిస్ప్రపూర్ణముఁ
గనుఁగొని యాశ్రమంబు ఋషి ♦కాండసమర్చితుఁ డై యరేఁ సుకేఁ
జనినతలంబె చొచ్చుచు ది ♦నంబులు పుచ్చె శరాసపాణి యై. ౧౫౬

సీ. ఒకచోటఁ బదుమూఁడు ♦ నొక్కచోఁ బది రెండు
నొకయెడ నాలు గిం ♦కొక్కకడను
నైదును నాఱును ♦ నాఱునొక్కఁ డెయొక
పాతి కెక్కువగ ము ♦ప్పాతికగను
మూఁడు నెన్మిది మాస ♦ములు రాముఁ డతిసుఖ
మారఁగాఁ గడపె నా ♦యాయిచోట
నా ప్రకారంబు ఋ ♦ష్యాశ్రమంబులయందు
జరిపెను బదియేండ్లు ♦ చాపగుణుఁడు

తే. మరల నల్లసుతీక్ష్ణాశ్రమంబునకును
వచ్చి యచ్చోట నామునివరుఁడు వేఁడఁ
గొంతకాలంబు నసియించె నంత నొక్క-
నాఁడు రఘువీరుఁ డామునినాథుతోడ. ౧౫౭

శ్రీరాముఁడగస్త్యాశ్రమంబునకుఁ బోవ సుతీక్ష్ణునిచే ననుజ్ఞ గొనుట.

ఉ. ఈవనమం దగస్త్యుఁడు మునీశ్వరుఁ డుండెడినంచు నిత్యముఁ
నే వినుచున్న వాఁడను మునిప్రవరా స్థల మే నెఱుంగ స
ద్భావుని యస్మునీశ్వరుపఁబంబుల గొల్వఁగఁ గోర్కి- పుట్టె నీ
తావరజాన్వితంబుగఁ, దదాశ్రమమార్గ మెఱుంగఁ బల్కవే. ౧౫౮

కం నావుము సుతీక్ష్ణుఁ డిట్లను, నీవిషయము నేన చెప్ప నెంచెదులోసఁ
నీవే ప్రస్తావించితి, భూవర! సంతోష మయ్యె బొమ్మచ్చటికిన్. ౧౫౯

చం.ఇట కొకనాఁ డయోజసము లేగితి వేనియు దక్షిణంబుగా
నట నొకరావితోఁపు గల దందు మిళించకబృందసుందర
స్ఫుటదరవిందతుందిలవి శుద్ధజలాశయముల్ ఫలావళీ
విటపమనోహరోరుపృథివీరుహముల్ జలపక్షిసంఘముల్ ౧౬౦

చం.కల వదియే రఘూత్తము యగస్తిసహోదరునాశ్రమం బటఁ
నిలువుము రేయి, వేగినను నీ వటఁపోదు జనుదక్షిణంబుగా
నలవసపాళిపార్శ్వమున నాముడయొక్కఁడు పోవ నందగ
స్థ్యాలపరమాశ్రమస్థలిని జూచెదు కన్నులపండు వై తగన్. ౧౬౧

కం.బహుపాదపసంవృతమై, మహితంబై సనతలంబు మాసగుచుండుఁ
మహికన్యానుశిలక్ష్మణ, సహితముగ రమింప నీకుఁ జను సౌఖ్యముగన్. ౧౬౨

కం.యతిహిత! నీ వతనిం గన, మది గల్గినయేని యిపుడ మంచిది చనఁగా
జతనం బొసఁగింపు మనఁ, బ్రీతిపలితనయుండు మానిసెలవుం గొనుచున్. ౧౬౩

తరలము.ముని వచించినతోడవచోప్రమ మువ్వుగొనఁ బనిఁ బోవుచుఁ
గనిరి త్రోవలక్రేవలఁ ఘనకంధరాకృతిబంధురం
బును ధరప్రచయంబునుఁ సుమపుష్పగుల్మవనంబులఁ
గొనబుమొగిలినవంకలుం గని మూర్చమేలికొలంకులన్. ౧౬౪

చం.అవి గని రాఘవుండు హృదయంబు ముదంబునఁ బల్లవింపఁగా
నవరజుతోడ ని ట్లనియె నన్న యగస్త్యనితమ్ము నాశ్రమం
బవు నిది నిక్క మీ మనకు నమ్మునిచెప్పినచిహ్నాలన్నియుఁ
బవుసుగ నున్న చీనని జూతెరంబు ముదాకరంబు నై. ౧౬౫

సీ. ఫలపుష్పకుట్మల♦భారాననతములై, తగులు గంటివె నేలఁ ♦ చాఁకు చుంటఁ
బరిష్వపిష్పలి♦ఫలముల వగ లైన,గంధంబుఁ గొని వచ్చె ♦ గంధవహుఁడు
యచ్చటనచ్చట ♦ వ్రచ్చినకిష్కిల్లు,గ్రొన్నలు పడియున్న ♦ బొలుపుఁ గంటె
వైమార్యకాంతులు ♦ నఖిల కోయఁగఁ బర్హ, దర్భల నడె చూడు ♦ ధరణిమీఁద
తే. నీలమేఘాగ్రనిభ మయి ♦ నెఱి నహించు, పానకామలధూమాగ్ర ♦ పటలిఁ గంటె
యడె వివిక్తంపు చేవుల♦యందు ద్విజులు, స్వార్థి తామలస్రుప్పోష♦హార మిడిరి.
తే. మనము వినిన యగస్త్యుని♦యనుజు నాశ్ర,మంబ యిదిపో యెఱఁగుఁ లో♦కంబుమేలు
పడఁగ ననురులవధియించి ♦ ప్రజలఁ జే ర్చి,నక్షిణంబున నతనికిఁ ♦ దమ్ము డితఁడు.

శ్రీరాముఁడు లక్ష్మణునకు వాతాపీల్వలులచరిత్రఁ జెప్పుట.

కం. వాతాపీల్వలు లనియెఁ,భ్రాతలు బ్రహ్మఘ్ను లిచటఁ ♦ బ్రబలిరి దేవా
రాతులు ముక్కొనక్కస్థుఁ, జాతిథిరామరులహింస♦సంపద నెలయన్ ౧౬౫
ఉ. శ్రాద్ధము నేఁడు రెండు ద్విజ♦హస్తములారి యటంచు నెంతయుఁ
శ్రద్ధ నటించి సంస్కృతేము♦నం బిలుచుఁ గృహమందు సర్వముఁ
సిద్ధ మటంచు మేషముగఁ ♦ జేసి నిజానుజుఁ ద్రుంచి యిల్వలుం
డద్ధరణీసురవ్రులకు ♦ నాపలలం బె భుజింపఁ బెట్టుచున్ ౧౬౬
తే. కుడిచి కూర్చుండి కడుపులు ♦ దడవుకొ నెడి,ధరణిసురులను గాంచి వా♦తాపిరమ్ము
టంచుఁ బిలుచును వాతాపి ♦ యంతలోన, వారిపొట్టలు వ్రచ్చి తా♦వచ్చు నెలికి.
కం. ఈవిధముగఁ గ్రవ్యాదుల,చే వేలకొలంది విప్ర♦శేఖరు లెల్లఁ
జావుం గూరి రగస్త్యుఁడు, దేనత లర్థింప వారిఁ ♦ దీర్చెఁ మహిమన్. ౧౬౧
మ. కలశీసూనునకుఁ నిమంత్రణము ప♦ల్కఁ వాఁ డల్మూని య
ట్టుల కానిం డని యేగి సర్వమును గు♦డ్పఁ మెక్కి హస్తోదకం
బుల సంపన్న మటంచు నీయఁ గొనె నా♦మోదంబుతో నంత ని
ల్వలుఁ డోతమ్ముఁడ యన్న భ్రాతపయి నే♦లా భ్రాంతి రక్షోధమా. ౧౬౨
కం. నాకడుపునఁ బడి వెడలఁగ, మీకా సాధ్యంబు? వాఁడు ♦ మేపాకృతితో
నాకుక్షిని బడి జీర్ణం, బై కాలునిపురముఁ జేరె ♦ నది యెఱుఁగవుగా. ౧౬౩
చం. అని చిఱునవ్వునం బలుక ♦ నాతఁడు భ్రాతృనధం బెఱింగి హు
మ్మని పటురోష వేగమున ♦ నమ్మునిముఖ్యుని హింస చేయఁ బూ
నిన ననలాభదృష్టులను ♦ నీఱుగఁ జేసె ఘటోద్భవుండు చ
య్యన నలమానిసోదరుని♦యాశ్రమ మియ్యది చుమ్ము లక్ష్మణా. ౧౬౪
చం. అనునెడఁ బ్రొద్దు గ్రుంకుసమ♦యం బగుడుం గృతనాంధ్యుఁడై మునీం
ద్రునిఁ గని మ్రొక్కి యాతఁ డిడు♦తోరపుమూలములఁ ఫలంబులం

గొని యట చేయి వుచ్చి రఘు♦కుంజరుఁ డిర్కుఁడు దోప మౌనితో
ననియె మహోగ్ర సీకృపను ♦ హాయిగఁ బుచ్చిలి మిందు రాతిరిన్. ౧౨౫

కం. మీయన్నను గనుఁగొనఁగా, బోయెద మాశ్చర్యమే తపోధన యనుడున్
జీయుం డటు లని మౌనతి, యాయమగ ముసు విన్న లోన ♦ నేగుచు వారల్. ౧౨౬

సీ. సంజాగంజాల♦పుంజమ్ముల్ మూఢపీ, కుంజముల్ బిల్వని♦కుంజములును
నాలంబు లుత్తాల♦తాలంబులును సుని, వారముల్ చిరిబిల్వ♦వారములును
సుందరిందుర ♦ భృంగమముల్ కుంకుమముల్, మధుపాత్రసుధుపూర్ణ♦మధుకములును
సుమనోహరామల♦సుమనోవరాకల్, నాగమతతులు పు♦న్నాగములును

తే. దిమిశపనసలు బహువిహం♦గసమూహ
కలకలాంచితములు నైన♦యొప్పుమహము
కరికరాకృష్టములు కపి♦కంపితములు
గనులరండువుగాఁగ ని♦ర్గొనసిరి వనిని. ౧౨౭

కం. తనవెనుకను గడుదాపుర, జనుదెంచెడి లక్ష్మణునకు ♦ జనవరుఁ డనియెన్
గనితివె స్నిగ్ధవళంబులు, ఘనశాంతప్తగదివ్యజాతిఁ ♦ గావున నిటకున్ ౧౨౮

శ్రీరాముఁ డగస్త్యాశ్రమంబుఁ జూచుట.

తే. అనతిదూరంబునందమ♦హోగ్రనాశ్రమంబు గల దందు నిజమహి♦మంబుపేర్మి
నవనియందు నగస్త్యవి♦ఖ్యాతిఁ గాంచి, నట్టి మౌనీశ్వరుం డుండు♦నార్య వినుత.

తే. ప్రాజ్యధూమాకులనభం♦బు ప్రాంతలోన
మృగకదంబంబు జీవమా♦లికాసంచరంబు
శాంతమృగయూథ యుతము ని♦తాంతరమ్య
విహగనాదిత మయి యది ♦ వెలసెఁ గంటె. ౧౩౦

కం. తపుఁజ్యం డీదిక్కును, గ్రాపించినమొదలు శాంతి♦పరుఁడై యసురుల్
లోపలఁ నటతిటఁ బాపఁ వెఱ, చూపులఁ జూచెదర కాని ♦ చూపరు సూడన్. ౧౩౧

తే ఇమ్మునీశ్వరుపేరట ♦ నెసఁగుఁ గాదె, దిక్కుదక్షిణ మితనిని♦దేశమునను
దీవ్రకరుని నిరోధంప♦ఁగవిరి వింధ్య శైల మిప్పటికిని నుండు♦ నేల యంటి. ౧౩౨

సీ. నీగ్లాయు నైనయూ♦దీస్థ లేజనియాత్రి,నము వినీశజనన♦మంచితంబు
పూజగదగ్నిహో♦త్ర మెలమి నేనించిన, మనకు శుభంబులు ♦ మొనయఁ గలవు
వనవాస క్లేశంబు♦గనము లీతనిఁ గొల్చి, యింప యుండుము మహా♦నందముగను
నిచట గంధర్వాది♦నిచయ మీమితభోజ, నర్యుపాసించును ♦ భక్తితోడ

తే. శకుఁడు కల్గెఁ గూళ నృ♦శంసకుండు, కామవృత్తుండు నిట బ్రదు♦కంగఁజాలఁ
డమరయుషతంగనా♦గాదులిచట, నలరు ధర్మైకరతి నియ♦తాశనములు. ౧౩౩

కం.ఈయెడ సిద్ధులు తమకును, కాయంబులు విడిచి సూర్య♦కల్పద్యుతి వై
హాయసయానములను నను, కాయంబులఁ దాల్చి దివికి ♦ గమనించిరయా. ౧౧౪

కం.ఇంచలిభూ తావళిచే, వందితు లయి దేవతలు గ్రుమ్మ♦వంబుగ నిడుదుర్
బృందారకయుక్తేశ్వరు, లందంబుగ రాజ్యభోగ ♦ మైశ్వర్యంబుల్. ౧౧౫

కం వచ్చిలి మాశ్రమమునకుఁ, బచ్చరితా నీవు మున్ను ♦ చని జానకి నే
నచ్చటలు విన్నవింపుము, చెచ్చెరఁ జను మన్న నట్ల ♦ చేయుచు నతఁడున్ ౧౧౬

శ్రీరాముఁడగస్త్యునకుఁ దనరాకఁ దెలుప లక్ష్మణుఁ బంపుట.

తే. ఆశ్రమపదంబునం జొచ్చి ♦ యచట నున్న, కలశసంభవుశిష్యునిఁ ♦ గాంచి పలికె
దశరథుని పెద్దకొడుకు సీ♦తాధవుండు, రాముచంద్రుండు చనుదెంచె ♦ రమణితోడ

కం మునినగ్నిహోత్రముగ; రా,మునితమ్ముఁడ లక్ష్మణుండ ♦ మునివర ననున్
వినవే హితుఁడఁ భక్తుఁడ, ననుకూలుఁడ నతనిఁ గొల్తు ♦ ననవరతంబున్. ౧౧౮

కం.సనయంబుగ జనుచునియా,జ్ఞను వనములఁ జొచ్చితిమి ప్ర♦శస్తచరిత్రుల్
మునివరుఁ గనుఁగొనఁ గోరిన, మనఘూహ్యక విన్నవింపు♦మా మారాకల్. ౧౧౯

చం అనవుడు వల్లె యందు నతఁ ♦ డగ్నిగృహంబును జొచ్చి యాత్తపో
ధనుఁ గని మ్రొక్కుచున్ వశిర♦ధ్ప్రభుపుత్త్రులు రామలక్ష్మణుల్
వనజదళాక్షి సీతయును ♦ నచ్చినవారలు నీదుసెన్నికి
మనవి యొనర్పుమీ యనిరి ♦ మానినరా! ముద లేది? నావుడున్. ౧౨౦

శ్రీసీతారామలక్ష్మణు లగస్త్యాశ్రమంబులోనికిఁ బోవుట.

ఉ. భాగ్యము! రామచంద్రుఁ డిట ♦ నచ్చెనె యిన్నినినాళ్ళకేని, యీ
యోగ్యచరిత్రురాకయి ♦ యుల్లమునం దొగిఁ గాచి యుంటి, న
మ్యగ్యుగ్రభక్తి వారలను ♦ నాదట సత్కృతిఁ జేసి మువ్వురిఁ
భోగ్యవిధిఁ జనంబునను ♦ బొమ్మిటఁ దోడ్కొని రమ్ము శిష్యుఁడా. ౧౨౧

ఉ. వారిని లోను రం డనక ♦ వల్వనిఁ గొనరించి తే లనఁ
గూరిమిభక్తి నాశిఁడుఁ ♦ గొబ్బున మ్రొక్కి ససంభ్రమంబుగిఁ
జేరి సుమిత్రపట్టి! రఘు♦శేఖుఁడ డెచ్చట నున్నవాఁడొ యే
తేరుఁడు మీర లన్న నహి♦దేవకుమారునితోడ నాతఁడున్ ౧౨౨

చం.వెలుపల వచ్చి యందు రఘు♦వీరుని జూచికిఁ జూపెఁ జూపినఁ
సలలితరీతి మానివచ♦నంబులు శిష్యుఁడు చెప్పి రాము న
ర్ఘలలితవిధిఁ బహూకృతునిఁ♦గా నొనరించిన వారు స్రోదిజిం
కల నలువంకలం గనుచుఁ ♦ గ్రన్నన లోనికిఁ బోవు చయ్యెడన్ ౧౨౩

సీ. వరమేష్ఠిస్థానంబు ♦ పావకశ్రీవిష్ణు, శక్రదివాకర♦స్థానములును
బద్మారిస్థానంబు ♦ భగునిస్థానంబును, ధనదు ధాతృ విధాత♦స్థానములును

సనిలునిష్ఠాన మ♦సంతునిష్ఠానంబు, గాయత్రిష్ఠానంబు ♦ గడచి పోవ
వసువులిష్ఠానంబు ♦ నరుణునిష్ఠానంబు, స్కందుని ధిష్ణ్యి♦ష్ఠానములును
తే. ననెసి పూజాప్రదేశముల్ ♦ గనుచుఁ బోవ, శిష్యపరివృతుండై ముని♦శేఖరుండు
దనకు నెదు రిదేఁగ ♦ నతఁజూ జూచి, కంటె నచ్చెడివాఁడె య♦గస్త్యమూని

→ సీతారామలక్ష్మణు లగస్త్యు డర్ఘ్యంబిచ్చుట. ←

కం కాఁబోలు సతని తేజము,చేఁ బరికించితి నటంచుఁ ♦ జేరి రవినిభుఁ
డాఁ బరమున వ్రాలిన మఱి, పూఁబోఁడిము లక్ష్మణుండఁ ♦ బూర్ణశ్రద్ధన్ ౧౯౫

తే. మ్రొక్కి నిలుచున్న నమ్మునీ♦శ్వరుఁ డెలమి
రాము నలిధిగ గ్రహియించి ♦ ప్రేమమునను
నర్ఘ్యపాద్యాదు లొసఁగుచు ♦ నర్చసలిపి
సేమ మారసి కూర్చుండఁ ♦ జెప్పి పిదప ౧౯౬

తే. ప్రథితచరితుండు నైశ్వే♦దేసంబు సలిపి, యగ్ని కిడి చక్కఁగావించి♦యతిథిపూజ
ధర్మవిధులు వానప్రస్థ♦ధర్మనిరతి, భోజనం బిడి తనరంగఁ ♦ బూర్ణతుష్టి ౧౯౭

తే తాను దొలుదొల్తఁ గూర్చుండి ♦ తగ్గవేది
యంజలి ఘటించి గూర్చున్న♦యమలధీర్ధ
గోవిదుని రాముఁ గనుఁగొని ♦ కూర్మిమీఱి
నిట్లు లనియెను ధర్మంబు ♦ లెఱుకపఱిఁగ. ౧౯౮

కం హోమంబు సలిపి యతిథికి, శ్రీమహితా యర్ఘ్యమిచ్చి ♦ సేవింపఁగ నా
నామెయిఁ జలుపనితపసి ని,జామిమమును గూటనాథీ♦యటు లట మెక్కొన్.

ఉ. రాజవు సర్వలోకనిక♦రంబుల కీవు మహోపగుంతవుఁ
భ్రాజితధర్మవర్తివి వి♦రాజితకీర్తివి మాన్యమూర్తివిఁ
బూజకుఁ బూజ్యయోగ్యుఁడవు ♦ భూనత పచ్చిల కూర్మిఁ బంచనై
యోజ దలిర్చు మాకు సుకృ♦తోన్నతి మింతకు నొండు గల్గునే. ౨౦౮

కం.అని ఫలమూలసుసుంబులు, తనివి కనఁ వారి కిచ్చి ♦ తదనంతర మా
జనకసుతాధవునకు ముని, ఘనచాపాటయశ రాదిఁ ♦ గనిపించి యనెన్. ౨౦౧

→ అగస్త్యుఁడు శ్రీరామునకు వైష్ణవాయుధంబులు సమర్పించుట. ←

సీ. ఈదివ్యసుహనీయ ♦ హేమమయఁపీఠమ్మి, తాసమధిష్ఠశో♦రాసనంబు
నిర్మిత మహావిశ్వ♦కర్మచే; సీశర,రాజ మమోఘంబు ♦ రవినికాశ
మబ్జజవహ్ని మీ♦యకయ్యసాయక,ములు శితబాణసం♦పూర్ణతూణ
లనఘ సువర్ణాంచి♦తాసియుఁ గోశంబుఁ, బొగారిదివ్యస్తములు ♦ భానుతేజ

ఆ. యీశరాసనమున ♦ నింద్రవిరోధుల, సంగరమునఁ జంపి ♦ శౌర్యధనవి
జయముఁ గొనియెఁ జుమ్ము♦శంములు నవ్వియ,యసియుఁ దరకసంబు♦లవియచామ.

ఆ. వఱుల జయము నీకు ♦ వజ్రి వజ్రంబును,[1] గొనినభంగి వీనిఁ ♦ గొను మటంచుఁ
దవ్వురాయుధముల ♦ దశరథసుతుఁగన్న,ముని కొసంగి యిట్లు ♦ లనియె మఱియు.

అగస్త్యుఁడు శ్రీరామునితో సల్లాపంబు లాడుట.

శా.రామా! లక్ష్మణ! ప్రీతిఁ జెందితిని మీ♦రిల్ భూమిజాయుక్తులై
ప్రేమ న్నన్నన నిందు వచ్చుటను, దా♦రిఁ గాసి పాలైతి, రీ
రామారణ్మముఁ జూడ వ్యక్తముగ ని♦శ్శ్రాంతిఁ మదిం గోరెకిఁ,
భూమిశ్యాలజ కోమలాంగి వ్యసనం♦బుం గాన దెప్పట్టునన్. ౨౦౪

ఉ. అట్టి కుమారి కష్టనిచ♦యంబుల కిల్లను నాటపట్టు లై
నట్టివనంబులఁ ♦ భవునిఁ♦యంచలినిట్టల మైనభక్తిచే
నిట్టులు నచ్చి దుష్కరము ♦ నీమె ఘటించెను, గాన నీమె కే
ష్టట్టు సుఖంబొ యట్లు చరి♦యింపుము సొంపుగ నిందు రాఘవా. ౨౦౫

కం సృష్టి మొదలొక్కొని జగమున, స్పష్టప్రథగ స్త్రీలు మగని ♦ సౌఖ్యదశం దా
రిష్టం డని రంజింతురు, కష్టంబులు సెచ్చెనేని ♦ కడ కీడ్తు రిలా. ౨౦౬

కం.మెఱపులచాంచల్యంబును, గఱకుఁదనంబునను నాఁడి♦గట్టులనిఱుసుఁ
నెఱనడి గరుడానిలముల,పటిపును దెఱఁగులకు నెందుఁ ♦ స్త్రీలగుణంబుల్. ౨౦౭

కం.ఈనీయిల్లాలియెడం, గానంగా రాదు దోష♦కణమేనియు ని
ర్మానవతి సతీజనస,న్మానిలయ యసుంధరీస♦మాన తలంపన్. ౨౦౮

కం ఈవైదేహియు లక్ష్మణుఁ, డీవును వసియింపఁ గలుగు♦నీ దేశము రా
మా! వితతాలంకృతమై, పావన మగు నన్న రామ♦భద్రుఁడు పలికెన్, ౨౦౯

కం.దారానుజయుక్తుఁడ నై, ఘోరాటవిఁ దిరుగునాదు♦గుణములు నీకుఁ
గూరిచె ముక మటు గాన ను,దారగుణా! నీకృపను ♦ ధన్యుఁడ నైలిన్. ౨౧౦

ఆ. నీటివలను గలిగి ♦ నిండార నడవులు, గలుగునాశ్రమంబుఁ ♦ గరుణ మీఱ
నానతీయ వయ్య ♦ యచ్చోటఁ గాలంబు, గడపు దీఱు దాఁకఁ ♦ గడపువాఁడ.

కం.ఇటు రాముఁ డడుగఁగా నొక,ప్కుటి యాలోచించి విగత♦కోషుఁడు పలికెన్
స్ఫుటధీరతిరోక్తులతోఁ, బటుతరగుణభవ్య నాస♦భద్రా! వినవిఁ.

కం బహుమూలఫలోదక మై, బహుమృగసంకీర్ణ మగుచుఁ ♦ బంచవటి యనన్
మహిత మగుతలము సౌఖ్యా,వహ మిట కామిడిలు రెండు ♦ నర్తిలు దన్నెన్. ౨౧౩

కం.చని యట నాశ్రమసంస్థా,పన మొనరించి యగస్తుమిత్రుఁ♦పట్టియు మీరున్
జనకునివాక్యము నడపుఁడు, చనుఁగుం బ్రేయయు నవోదయ♦సమయూద్గంముల్. ౨౧౪

[1] ఇంద్రుఁడు వజ్రాయుధమును వీనికి నిచ్చుట యనునది యగస్త్యుఁడు దాను కాఁదలఁచియుఁ బలికెఁగను.

కం. స్రవితిను దీరిచి ధరకుం, బట్టివై సుఖపడెదు రామ♦భద్రా మరలన్
క్షితిపతి యయాతివలెఁ దొలి,నుతుఁడగు నీచేఁ దరించి ♦ నుగతిం బఱతెన్.౧౧౩

కం. ఎఱిఁగితి నీవృత్తాంతము, గొఱలెడిదశరథనుహీశు♦కూరిమిచేతన్
గుఱుతొంది తపోబలంబున, పటుతయును నీలోనితలఁపు♦మార్గముఁ గంటిన్. ౧౧౪

కం. కావున మీ రిట నాతో, నావాసముఁ జేయుఁ డనుచు ♦ ననుమతి యిడియున్
బోనలయుఁ బంచవటి కని, నే వలసెం బెప్ప మీకు ♦ నీరజనేత్రా. ౧౧౫

శా. రామా! యయ్యది శ్లాఘనీయము, గడున్♦రమ్యంబు, గోదానదీ
శ్రీమన్నిష్ణగ దాపు, పంక్తు సుమనో♦బృందంబు కొల్లల్, ఖగ
స్తోమంబుల్ మృగముల్ మహోద్భుతముఁ గూ♦ర్చున్ నిచ్చ, లేకాంత, మొం
తే మోదంబు ఘటించు సీత, కిట కెం♦తే దూరముం గాదు సూ. ౧౧౬

కం. మీరును జానకితోఁ ద,ద్ధారిణి వసియించి కాచి ♦ తాపసజనముల్
బేరిమి విహరింపుఁడు చను,దారి నెఱింగింతు నీకుఁ ♦ దత్పులమునకున్. ౧౧౭

మ. అదిగోఁ జూడుమ యిప్పతోఁపు రఘురా♦మా! కాన నే; దాని కా
యువగాశం జనితేని మత్ప్రియట డా♦యుఁ మిమ్ము,నాపిన్గుటల్
బొదలున్ మిట్టుతలంబు నిర్వాణము, ద♦ద్భూమిం బరింపంగ నం
దొదవుం బర్వత మొండు, పంచవటి పౌ♦ల్పాప్తం జుమీ చేరునన్. ౧౧౮

తే. నావుడును ముని కభినాద♦నం బొనర్చి, సెలవుఁ గొని రణవీరులు ♦ సీతతోడ
నుద్ధృతాయుధహస్తులై ♦ యొయ్యఁ జనిరి, పంచవటికిని నిర్దిష్ట♦పథముఁ బట్టి.

శ్రీరాముఁడు జటాయువుం జూచుట.

సీ. అరుగుచో వారు మ♦హాకాయు గృధ్రేశు, భూరివిక్రము వట♦భూజసంస్థుఁ
గని దైత్యుఁ డని ♦ యెంచి కడిమి నీ వెవ్వఁడ, వన నాతఁ డనియె ♦ సత్యంతసౌమ్య
భంగిని మధురోక్తిఁ ♦ బరమసంప్రీతిని, నన్ను మీతండ్రికిఁ ♦ బరమసఖుఁడ
నా విని వార లా♦నందంబుతోఁ నాత్మ,జనకవయస్యుని ♦ సత్కరించి

ఆ. యేమి పే రటన్న ♦ నెలమి నాతఁడు దన,పూర్వనంశకథను ♦ బూర్ణముగను
జెప్పఁ దొడఁగె నిట్లు ♦ శ్రీరాముతోడుత, సర్వభూ ప్రజస్థ♦సహితముగను. ౧౨౧

సీ. భూతసృష్టికి బీజ♦భూతుఁ డైమును ప్రజా,పతు లనఁ గలిగిరి ♦ పరమయశులు
[illegible]రిలోఁ బ్రథముఁడు ♦ వఱలెఁ గర్దముఁ డన, విక్రముఁ డానని ♦ వెనుక శేష
[illegible]యుల్ పిన్గుట ♦ స్థాణుసంజ్ఞాత్మ,జును గ్రతువు పుల్స్త్యుఁ♦ డను గలిగిరి
యంత నుండు ప్రచేతుఁ ♦ డానలుఁ బులహుఁడు, వసు విశ్వవేతు ♦ లక్షయమతి

తే. కశ్యపుఁడు కడగొట్టుగాఁ ♦ గలిగి యందు
దక్షునకు నఁ బునదిగుపు ♦ తనయ లున్న

వింప నెనమండ్ర వారిలోఁ ♦ దొండ్లి యూఁదఁ
గశ్యపుఁడు వారి పేరులు ♦ కరుణ వినుము. ౨౨౩

తే. అదితి దితియును దనువును ♦ నతులచరిత!
కాళియును క్రోధవశ యను♦కలికి తామ్ర
మనువు ననలయు నందుపు ♦ మానవతుల
నాండ్రఁ గనుఁగొని కశ్యపుఁ ♦ డనియె నిట్లు. ౨౨౪

కం. మీరు త్రిలోకీరక్షణ,భూరిక్షము లైనవారిఁ ♦ బుత్రులఁ గనుఁడీ
పేరిమి మత్తుల్యుల నన, నారులు తోలిసల్వ రొప్పి♦సం దక్కసముల్. ౨౨౫

ఆ. సన్నుతింపరైరి ♦ సరవి ముప్పది మువ్వు, రైనసుతులఁ గనియె ♦ నదితి యందు
వార లైరి రుద్ర♦వసూశ్వినేయు లా,దిత్యు లనఁగఁ బరిఁగు ♦ దేనవములు. ౨౨౬

తే. దితికి దైత్యులు గలిగి రీ♦క్షితితలంబు, వారలదియ ససాగర♦నగము మున్ను
దనువునకును నశ్వగ్రీవుఁ ♦ డనఁగఁబుట్టెఁ, గాళికకు నరికుండును ♦ గాలకుండు.

సీ. కలిగిరి తామ్రకుఁ ♦ గ్రౌంచియు భాసియు, శ్యేనియు ధృతరాషి♦చెలఁగి శుకియుఁ
గన్యక లేవురు ♦ క్రౌంచి యులూకాళి, భాసి భాసంబులఁ ♦ బ్రసన మయ్యె
శ్యేనియు గృధ్రాళి ♦ శ్యేనంబులను గనె, ధృతరాష్ట్రిహంసల ♦ నుతగుణాఢ్య
కలహంసచక్రవా♦కంబుల శుకియును, నతఁ గాంచె, నతకు వి♦నత జనించెఁ

తే. క్రోధవశకును బదుగురు♦కూఁతు లైరి
సురస మృగమంద హరి శ్వేత ♦ సురభి భద్ర
మదయు మాతంగి శార్దూలి ♦ మఱియుఁ గద్రు
కయును మృగియును; మృగికి మృ♦గంబు లొదవె. ౨౨౮

సీ. మృగమందకును గల్గె ♦ ఋక్షముల్ సృమరముల్,చమరముల్ హరికిసిం♦హములుఁ [గపులు
భద్రమదకు రామ♦భద్ర యిరావతి, దానికి నైరావ♦తంబు గజము
మాతంగికిని బుట్టె♦మాతంగములువ్యాఘ్ర,ములునుగోలాంగూల♦ములునుగలిగె
శార్దూలికిని; దిగ్గజంబులు శ్వేతకు, సురభికి రోహిణి ♦ సురుచిరాంగ

తే. మఱియు గంధర్వి, నాలు సం♦భవము లయ్యె
రోహిణికిని, గంధర్వికి ♦ వాహవితతి;
సురస బహుభూషణముల నాగ♦నరులఁ గాంచెఁ
గద్రువకుఁ బన్నగంబులు ♦ గలిగె సయ్య.

సీ. మను వనుదానికి ♦ మనుజులు పుట్టిరి, బ్రాహ్మణ క్షత్రియ♦వైశ్యశూద్ర
లనువారు సర్వపు♦ణ్యఫలవృక్షంబుల, ననలాఖ్య మనియెను ♦ వినతయందు
శుకి సుతాసుతకును ♦ సుతు లరుణుండును, గరుడుండు నాఁగను ♦ గలిగి రయ్య
సురసతోఁబుట్టు వౌ♦సురతికిఁ గద్రువ,కును ఫణీశ్వరం♦బును సహిం♦చు

తే. వేయిపడగలశేషుండు ♦ వెలసెనందు, నమరసుతుఁడను సంపాలి ♦ కవరజుండ
నగను నన్నుజటాయు నఁటండ్రు శ్యేని, కాస్థజుఁడ నిష్టమేని సా♦యం బొనర్తు.

కం. కాంతారము దుర్గము దు,ర్దాంతము రక్షోనివేశంబు ♦ రామా! మృగయా
స్వాంతమున మీరు చన నే,కాంతంబుగ నున్నసీతఁ ♦ గడిమిం గాతున్. ౨౩౧

చం. అనుపమ జటాయువాక్యముల ♦ నంతయు నాలకించి యా
జనకసుతుం గవుఁగిటను ♦ నప్పుడే గ్రుచ్చుచు మైత్రిగాఢలఁ
దనుచును నప్పగించి వృధి♦వీసుత నాతనికిఁ సహాయుఁ జై
యనఁగలుఁడు తోడ రాఁగఁ జని ♦ రంతటఁ బంచవటిం గనుంగొనన్. ౨౩౨

కం. నడి గొని మండెడిజ్వాలా,వడుఁ, మిడుతలఁ దహించుగతి ♦ నమిత్రజనములఁ
బొడ యుడఁగించఁగ బొచ్చెం,దొడి తొడి రాముండు తమ్ము♦తోఁ బంచవటిన్. ౨౩౩

కం. నానావ్యాళమృగాయుత, మానావంచవటిఁ గాంచి ♦ యంబుజనేత్రుం
డానందితు సౌమిత్రుని, మానితమధురోక్తి ననియె ♦ మన ముప్పొంగిన. ౨౩౪

సీతారామలక్ష్మణులు పంచవటిఁ బ్రవేశించుట.

శా. అన్నా! పంచవటీప్రదేశ మిదిగో♦వ్యక్తం బైనదేశం బిదే
కన్నారం గన నీ సుపుష్పితలతా♦స్తోజాతజాతంబు లో
విన్నాణీ! పరికించి చెప్పు మిఁకఁ బృ♦థ్వీకన్యకుఁ నీకు నా
కు న్నిండార మునంబు నాశ్రమ మెటం♦ గూర్పంగ నౌ లక్ష్మణా. ౨౩౫

ఉ. నీటికి నవ్వుగాక రమణీయమనీహ్యమయంగమస్థలీ
వాటులు గల్గి మిట్టలును ♦ బల్లము లేక సమప్రదేశ మై
గాటముగాఁగఁ బూవులును ♦ గట్టియలుం గుశలుఁ ♦ సమీప మై
నే టగుసైకతం బయిన♦నిగ్గులదేశముఁ జూడుమీ యనన్. ౨౩౬

ఉ. అంజలి చేసి జానకిస♦మక్షమునం దిటు విన్నవించె భూ
రంజనశీల యియ్యెడఁ ది♦రంబుగ మీరు శతాబ్దముల్ ముదా
త్మం జరియింప మీకుఁ బర♦తంత్రుఁడ నే, నటుగాన మీరె నా
కుం జేనవా రనాజ్ఞయిఁ♦ గోరవ మీకు రుచింపస్థానమున్. ౨౩౭

చం. అనవుడు రాఘవుండును మ♦హాస్థుని లక్ష్మణుమూట కెంతయుఁ
దనరి ముదానఁ బోయి యుచి♦తం బగుదేశము రోసి, తమ్ముకే
ల్ని వనకేలఁ బట్టుకొని ♦ లీలమెయిఁ వచియించె నీష్టలం
బొజ! సమంబు పుష్పితల♦తాన్వితశాఖ మాశ్రమం బిందుఁ గూర్పుమీ. ౨౩౮

తే. అదిగో నాదిత్యసంకాశ ♦ మైనసురభి,గంధిద్యాళిగోమ రయి ♦ బంధురముగఁ
బర్ణశాలమైనట్టిపర్ణనికి, దాపురం బున్నయది నుమి♦త్రాతనూజ. ౨౩౯

కం సురుచిరపుష్పితతరు శై, వరసారసహంసచక్ర,వాకాస్పశ మై
పుమ్మి యనినగోదా,నది యిదె కమనీయ మగుచు ♦ నఱలెడిఁ గంటే. ౩౪౦

ఉ సుంపరకందరంబులను ♦ సొంపును నింపు రహింపఁ గేకికా
బృంద మనుంపనాదమున ♦ నెల్లిక నల్లఁగ బూచి కాచి యా
నందము కందళింపఁగ ఘ♦సంబులు భూమిరుహంబు లొప్పఁగా
దండపి పర్వశంబు లివె ♦ దవ్వును దాపును గాక యుండెఁడిన్. ౩౪౧

తే. పెక్కు తావులఁ బైఁడియు ♦ వెండి రాగి,ధాతువులచేత నొప్పధా♦త్రీతలములు
నన్నెల నలంకరించిన♦వారిణములు,చెన్ను మహియించు చున్నవో♦యన్న కంటె.

మత్తకోకిలము. సాలతాలతమాలతుంగర♦నాలజాలసమృద్ధకాకు
ద్రాలవంజుల నక్తమాలవి♦తానసిందుక చండనో
ద్దాలచంపకపారిజాతక♦దంబవింఢకపిత్థక
కోకిలకేసరజంఘకింశుక♦కూటపాటలకోటులన్ ౩౪౩

చం.గిరులు రహించె నీతలము ♦ స్ఫీర్తిశముక్ మృగపక్షిలోకమున్
దరమును బుణ్యదంబు నిటఁ ♦ దమ్ముఁడ పక్షివిభుండు బాస లై
పరఁగ వసింత మన్న వెసఁ ♦ బర్ణకుటీరము సద్విశాలముక్
ఖరకరవంశవర్ధనుఁడు ♦ గట్టె సుమిత్రతనూజుఁ డన్నకై. ౩౪౪

లక్ష్మణుఁడు పంచవటిఁ బర్ణశాల నిర్మించుట.

ఉ. నేలఁ బునాది క్రవ్వి కడు♦నేటుగ గోడలు పెట్టి బొంగుకం
బాలను నిల్పి వానివయి♦ప్రక్క వెదుళ్లను బర్చి జమ్మివా
సాలు గుదిర్చి నారలను ♦ జక్కఁ బిగించియు బోద తొల్లునఁ
జాలఁగఁ గప్పి దిమ్మెపను ♦ సారెకు దంచి సపాటగా మహిన్. ౩౪౫

సీ. గోదావరికిఁ బోయి ♦ క్రుంకి సత్వరుఁ డయి,పంక్తిఁ బూవులుఁ దెచ్చి♦బలి యొనర్చి
శాంతికార్యంబుల ♦ నాంతము ల్గావించి, యన్నకుఁ గాన్పించె ♦ నాశ్రమంబు
సీతాసమేతుఁ డై ♦ శ్రీరాముఁ డది చూచి, యానందరసభరి♦తాత్ముఁ డగుచుఁ
దమ్ముఁ జేరఁగఁ దీసి ♦ తనకౌఁగిటను గ్రుచ్చి, యనురాగ ముప్పొంగ ♦ ననియె నిట్లు

తే ఘనమతీ! భవత్కృతమహో♦కార్యమునకు, నీడుగాఁ బారితో♦షకం♦జేమియీయ
గలను గావున నర్థిలిఁ ♦ గొఁగిలించి,నాఁడ నీశక్తి కేమును♦వాఁడఁ గుట్టి. ౩౪౬

చం.అనఘ తలం పెఱుంగుదు న♦యజ్ఞ! కృతజ్ఞుఁడ విట్టి నిఁ దనూ
జునిఁగను గన్నతండ్రి యతి♦శుద్ధుఁడు ధర్మ్యుఁడు నాదుపాలికిఁ
విను మనియున్నవాఁడ యని ♦ నెమ్మి వచించి సుఖంబుగా వసిం
చెను నటఁ గొంతకాలము వి♦శిష్టుఁడు వేల్పు దివంబునం బలెన్. ౩౪౭

లక్ష్మణుఁడు హేమంతఋతువును వర్ణించి యన్నకుఁ జెప్పుట.

కం. కాంతానుజ యిటుఁ డైనో, కాంతసుఖము మీఱఁ నుండఁగా శారదవే
శాంతమున నిష్ప మగు హే, మంతము పొడసూపె సురుచిమంతం బగుచున్.

ఉ. ఆవల నొక్కవేకువ మహాత్ముఁడు రాముఁడు స్నాన మాడ గో
దావరికిం జనంగ ననితాయుతుఁ డైబడిఁ బాత్రహస్తుఁడై
పోవుచు లక్ష్మణుం డనియెఁ బొల్పయి యబ్దము దేన రాజిలుఁ
వావిరి నీ కభీష్ట మెది నచ్చెనుగా యలసీతు వియెఱిఁగి.[1] ౨౪౯

కం. బిఱు సెక్కి మేను ప్రజలకుఁ, గఱి కెక్కెను నీటి కనఁగాహ్యముగ నిలఁ
మెఱుఁ గెక్కెఁ బైరుపెచ్చులు, నఱిమఱి లే కాహ్వ డయ్యె హాస్యనహుండున్.

కం. పొంగళ్లను బొంగింతురు, ముంగడ దేవతలకు బిత్తృముఖ్యులకు బుధుల్
రంగారు క్రొత్తధాన్యము, లం గడు గతపాపు లగుచు లాలితచరితా. ౨౫౧

తే. నంజుమూఁకాభిరిక్షిని ధరణిపతులు
పరిమగోరిససంపన్నతరులు స్రాజ్య
కాము లయి జనపదులును గ్రాలు చుండ్రు
గాఁ దె యన్నియ్య యిమామంచు కాలమునను. ౨౫౨

కం. వఱీణదిశయందు జగ, చ్చక్షువు రాశించు చుండ శశ్వచ్ఛోభా
లక్ష్మణతిలకచ్యుతహరి, ణాక్షి యనఁగ నుత్తరదిశ యమరెడిఁ గంటే. ౨౫౩

తే. సహజముగ మంచుగడ్డల స్థాన మైన
వాఁడు హిమవంతుఁ డీతఁడి వేఁడి వెలుఁగు
మిగుల దూరగుఁ బోటను మీఁతె సార్థ
కాఖ్యుఁ డైన కాలసహిమనుంబు నగ్గలికను. ౨౫౪

సీ. మధ్యాహ్నముల జనుల్ మలయ సుఖంబుగా, నింపైన నునువెచ్చ యెండ లొప్పె
సలిలార్కంబుల్లై చాయల జిల్లను, జలములుగ్రాలె దుస్సహము లగుచు
మృగతృష్ణికాంబు లై మిహికాతృతంబు లై, వలిగాలి వీవఁగ వనము లెల్ల
మానననసంచారహీనంబులుగ ముద్ద, కట్లు కట్టినని జాంగములు గలుగు

తే. జనులతో దివసంబులు సాగు నిపుడు, కానఁగా రాని వెలిపడఁ కలను గలిగి
పుష్యనీతములయి మంచుబూఁజువాతి, యీఁదగాలిని రే లిప్డు నృద్ధిఁ జెందె.

కం. వావిరి నిజసౌభాగ్యం, బీవిధుఁ డర్కున కొసంగి హిమబిందువులన్
గావి గొని తేజ మతె నో, పూవిరిచే గ్రుస్తి యైన యద్దము పోల్కిన్. ౨౫౬

తే. నిండుపున్నమనాఁటి వెన్నెలలరేయి, యినముచే మలినం బయి యెలమినీయ
దెంకఁ గావిరివాతీన పృథివికన్య, మాడ్కి నుండియుఁ దత్కాంతిమహిమ లేదు.

---

[1] మానుములలో మార్గశీర్షము నేనని భగవద్గీత.

కం.సహజంబుగ శీతలుఁ డై, మిహిరకాయోగమున నిపుడు ♦ మిహిరకులేంద్రా
రహి ద్విగుణితశీతలుఁ డై, యహస్సుఖములందుఁ బఱచి♦మానిలుఁ డొప్పెన్. ౩౫౮

కం.యుగగోధూమవిరాజిత, మవుబొప్పచ్ఛన్నవిపిన ♦ మోర్వీదయమం
దవిరళక్రాంచీసారస,రనముల శోభిల్లఁ దొడఁగె ♦ రాఘవ కంటే. ౩౫౯

తే.కలితఖర్జూరనుమముల♦కాంతి గలిగి, ఫుల్లతండుల మగుశిరం♦బును నొకింత
వంచి యుపరంజిబంగరు♦వన్నె మెఱసి,యున్న నరిపైరుఁ గంటివే ♦ యుల్ల మలర

తే. మంచుతుంపర బెరసి వ్యా♦పించు చున్న
కిరణములతోడ సూర్యుండు ♦ కరము దవ్వు
నంచు నభ్యుదితుం డయి ♦ చందమాను
పోలె నున్నాఁడు గనుఁగొమ్ము ♦ పుణ్యశీల. ౩౬౧

తే. రామ పూర్వాహ్ణమునఁ బస ♦ యేమి లేక
హాయిగా మేను సోఁకి మ♦ధ్యాహ్న వేళఁ
గించిదాపాండురంబులు ♦ నించుకంత
యెఱుపు లై యున్నయవి చూడు ♦ మెండ లిపుడు. ౩౬౨

తే. ఇవముతుఁవర శాలుట ♦ నించుకంత, తడిసి యున్నట్టిపచ్చిక♦తావులందు
హేళియోరెండ వ్రాలిన♦లీఁగ గంటె, మంచుబొట్టులు వజ్రాల♦మాడ్కిఁదనరె.

తే. అవి యేసుఁగు పెనుఁపిడి ♦ బడియు మిగులఁ
జిల్లు మనియున్ననీటిని ♦ నల్ల యదిగొ
నంటియును ద్రాక్షకయ తోఁట ♦ మల్లముడుఁచు
కొనుచు నున్నది తిలకింపు ♦ కులవతంస. ౩౬౪

తే. నీటిపక్షులు గూర్చుండి ♦ నీటి నెంట
మునుఁగఁగా జంకు చున్నవి ♦ యనఘచరిత
దురమునను గోచలగువారు ♦ చొరఁగలేని
తీరు డులఁపించుచును వాని♦తెఱఁగు గంటె. ౩౬౫

కం.లో నీహారపుఁజీకటి, పైని యవశ్యాయతతము ♦ పటుగతిఁ గప్పం
గా నిద్రించెడివిధమునఁ, గాననము విప్పు మగుచుఁ ♦ గ్రాలెఁ ననన్నా. ౩౬౬

కం.ఆవిరిగ్రమ్మిననీటను, రావముచేఁ దెలియఁబడెడి ♦ రహి గ్రొగ్గురులన్
దూవరమంచునఁ దడిసిన,యావాలుకపంక్తి నేఁటి ♦ లలరెడిఁ గనుమా. ౩౬౭

కం.ఇవ మడె పయిపయి శాలుట, రవికరములు మృదువు లగుట ♦ రామా కంటే
వ్రవిమల మగుశిలమీఁదం, దవిలినసలిలములు శిలవి♦ధంబుగ నయ్యెన్. ౩౬౮

కం.ప్రాలేయధ్వస్తంబును, జాల జరాజర్జరితము ♦ జాఱెడి కింజ
ల్కాళియు బినశేషం బగు,నాళీకముతోడఁ గొలను♦నాణెముఁ బాసెన్. ౨౬౯

చం.కన నిటు పుండుపంటిచలి♦కాలమునఁ భరతుం డయోధ్యలో
ఘనతరదుఃఖవేదనను ♦ గ్రాఁగుచు, రాజ్యము మాని, భోగముల్
గొనక, తపస్వి యై, నిదురఁ ♦ గూరుమ నేలపయిఁ, మితాన్నముఁ
గొనుచును, నీపయిఁ గలుగు♦కూరిమి పెంపున నున్నవాఁడుగా. ౨౭౦

కం.ఇదియే వేళ కతండును, నిదురఁ మేలుకొని యేటి♦నీట మునుంగఁ
గదుకొని ప్రకృతులు గొలువఁగ, సదమలమతిఁ జనుచు నుండు♦సరయువుఁ జేరన్.

కం.గారాముసఁ బోఁగినసుకు,మారుఁడు భరతుండు సుఖము ♦ మరగిన యాతం
డేకీభ నపరనిశలఁ, సారసనయనుండు గ్రుంకు ♦ సరయువునందున్. ౨౭౨

సీ. మహనీయతరసుకు♦మారుండు పీరుండు, సురుచిరానువరుండు ♦ సుందరుండు
రాజితసర్వీధ♦గ్నుండు, ప్రాజ్ఞుండు, సత్ప్రముదాపాది ♦ సత్యవాది
నిర్దుష్టకార్యైక♦నిరతుండు భరతుండు, మిత్తారిమదశోషి ♦ మధురభాషి
యాజానుదీర్ఘు బా♦హోగుం డరాగుండు, హ్రీనిధేఁధుండు జి♦తేంద్రియుండు

ఆ. భక్తిమేదురుండు ♦ భవదీయసోదరుం, డఖలభోగరాసి ♦ యాసఁ బాసి
స్వర్గమును జయించె ♦ వనసీమఁ జరియించు,నిన్నుఁబోలి తపము♦నిష్ఠఁ దూలి.

చం మనుజులలోనఁ దండ్రిని గు♦మారుఁడు పోలఁడు పోలుఁ డల్లినే
యనియెడిలోకవార్త వృథ ♦ యై చనెఁ గైకయిపట్టియందు; నే
మన నుతశీలి యూజి పతి ♦ యై, గుణి యూభరతుండు పుత్రుఁ డై
చనియెడి కైక యట్టి ఖల♦శౌతమసస్విని యూటయె ట్లొకో. ౨౭౪

చం.అన విని కైక నేల దుర♦నాడఁగ? రాఘవవంశనాథుత
స్తనయుచరిత్రఁ జెప్పము ము♦ఖం బగు, నే వనవాసనిష్ఠపై
మనము దిటంబు చేసియును ♦ మాన్యుని నబ్భరతుం దలంచినఁ
వనటను మానసంబు కడు♦బాలిశవృత్తి భజించు లక్ష్మణా. ౨౭౫

కం ఆమధురభాషణంబులు, నామహిత సుగోక్తి హృద్య♦మై యమృతరస
స్తోమనిభం బయి యెపుడుఁ, నామనమున మఱపురాదు ♦ నాయన వింటే. ౨౭౬

కం.నిను భరతుని శత్రుఘ్నుని, జనకజ నేఁ గూడియుండు♦సమ్మద మెన్నం
డొనరు నొకో యని వగచుచుఁ, జనియెం గౌతమికి రామ♦చంద్రుం డాడన్. ౨౭౭

కం.చని సీతానుజయుతుఁ డై, యినమునిపితృదైవతముల ♦ నెల్లఁ గొలిచి యా
యనఘుఁడు గిరిజానందులు, తనుఁ గొలువఁగ నుండు హరువి♦ధంబున నుండెన్.

శూర్పణఖ శ్రీరాముని జూచుట.

ఉ. ఆహితలక్షణుండు వసుధాత్మజ లక్ష్మణు గూడి గౌతమీ
వాహినిఁ దాన మాడి నిజపర్ణకుటీరముఁ జేరి యందు ని
ష్టాహితకల్యకృత్యముల నన్నిటిఁ దీర్చి శాలలో వరా
రోహయుఁ దానుఁ దమ్ముఁడు నిరూఢమతిం జని యిట్టగోష్ఠి కై. ౨౭౯

కం. ఆసీనుం డయి లసదితి, హాసంబులఁ జెప్పు చుండ నాసౌమ్యుఁడు సీ
తాసహితుం డయి దివిఁ జి, త్రాసంగతుఁ డైన చంద్రు రాణఁ దనర్చెన్. ౨౮౦

కం. కతలు చెప్పు చున్న కాకుత్థ్సుఁడు దేవ,విభు నదాటుగాఁగ నిర్జరారి
యైనపంక్తివదనుఁ ననుజాత శూర్పణ,ఖాఖ్య నూచి చొచ్చె నాశ్రమంబు. ౨౮౧

సీ. హార్యక్షనిభవక్షు నరవిందపత్రాక్షు, సంతతోత్సాహు నా జానుబాహు
సలలితదీప్తాస్యు సజ్జనతోపాస్యు, నింద్రసమానుఁ గ జేంద్రయానుఁ
వర్ణితసుకుమారు బహుళజటాభారు, సమధిక ప్రియదర్శు శత్రుకర్శు
నిందీవరశ్యాము సౌందర్యజితకాము, భూపలక్షణయుక్తు భూరిశక్తు

తే. రాముఁ గనుఁగొని కుసుమనారాచశాత, బాణదారితచిత్తయై పాపశీల
రాక్షసాంగన యతనిఁ జేరంగ వచ్చె, మృత్యుముఖస్థ మోహంబు నిక్కమగ్ని. ౨౮౨

చం. నుముఖుని దుర్ముఖుఁ డి శుద్ధసుశీలుని భాసురు, యు
త్తమశుభరూపవేషుని నితాంతి పికా కలాప, సుస్వరుఁ
సమధిక భైరవస్వరు, వి శాలవిలోచను భీకరాక్షు, యా
భ్రమురవినీతకుంతలవి రాజితుఁ దామ్రశిరోజ, దక్షిణున్ ౨౮౩

తే. వామభాషిణి, తరుణుని బలితదేహ, దారుణాకార ప్రియుని నుద్దాఢభయద
వేష యిట్లనుఁ బంచశరేషుదగ్ధ, చిత్త యగుచును మోహంపుదత్తరమున. ౨౮౪

శ్రీరాముఁడు శూర్పణఖకుఁ దమవృత్తాంతముఁ జెప్పుట.

ఉ. ఎవ్వఁడ వీవు? చెప్పుము నీశ్వరవేషముఁ దాల్చి భార్యతో
నివ్వనభూమిఁ జాపసిశితేషుచయంబులఁ బూని రాక్షసుల్
క్రొవ్వుల సంచరించు నెడఁ గ్రమ్మరి నేల? నిమిత్త మేమి మీ
రివ్విధి నిందు నుండ? నన నిట్లనియెన్ ఋజుబుద్ధి రాముఁడున్. ౨౮౫

కం. రామున కనృతం బాడుట, యేమాత్మం బ్రాఁ గా దభీష్టం, బందుఁ
రామానికటమునఁ దప,శ్శ్రీసహితావస్థ నింకఁ జెప్పఁగ నేలా. ౨౮౬

సీ. ధరణీతలేంద్రుండు దశరథనాముండు, స్త్రీదశ తేజఁ డోకండు తేజస్వుల్లు
నారాజకోడకుఁ డనుఁ జన్నజడ నేను, రాముఁ డింపురు ధన్యు భూమిజనులు

నాతమ్ముఁ డీతండు ♦ నా వెంటఁ జనుదెంచె, లక్ష్మణాఖ్యాతుండు ♦ లలితగుణుఁడు
ఈతనిన్వి నాభార్య ♦ సీత యంచుఁను వేరఁ, దల్లిదండ్రుల మూర్ఖుఁ ♦ దప్ప నోడి
ఆ. భగ్నకాంక్షఁ జేసి ♦ భగ్నార్థ మైయిట, వచ్చినార మేము ♦ ననిత విఁకె
యింకఁ జెప్ప మెవతె ♦ వివు? నీవే చేది? తధ్యమాఁడు మెవరి♦దాన వీవు. ౨౮౭
తే. నీదునవనోజ్ఞ వేషంబు♦ నెఱకిఁ గనంగ, రక్క-సివిగాఁగఁ దోఁచెదు ♦ నిక్క- మనుమ
యిచ్చటికినీవు రాఁగతం♦ బేమి?యనిన, సత్యము వచింతు నో రామ;చంద్ర వినుము.

శూర్పణఖ శ్రీరాముని మోహించుట.

సీ. నేను శూర్పణఖ నా♦ నెగడినరాక్ష,తరుణి నేఁ జూపైనఁ ♦ దాల్పు నేర్పు
నీయరణ్యంబున ♦ నేకతఁ జరియింతు, సర్వభయంకర♦చరిత నగుచు
విన లేదె నీ వల♦విశ్రవసునిపుత్రు, రాక్షసనాయకు ♦ రావణాఖ్యు
నాతండె మాయన్న ♦ యధికనిద్రాళు వౌ,కుంభకర్ణుం డతి♦క్రూరబలుఁడు
తే. దనుజచేష్టితదూరుండు ♦ ధర్మచిత్తు, డగువిభీషణుఁ డను దోడు ♦ లమరరూప!
తోడఁబుట్టువు లాఖర♦దూషణులును, సతులసంగ్రామశూరు లో♦యందగాఁడ
ఉ. వారి నతిక్రమించి మది♦వచ్చినచొప్పు చరించుచుందు, నా
కారముసందు నీసమునిఁ ♦ గానమి నెందును నిన్ను నేను గ
న్నారఁగఁ గన్న దాది హృద♦యంబున నీవ మగండు గాఁగ నేఁ
గోరితి నిన్నుఁ జేరితి న♦కుంఠితవృ త్తిని బూరుషోత్తమా. ౨౯౦
ఉ. ఏ మనుకొంటివో నను మ♦హీశ! యమేయతరప్రభావల
క్ష్మీమిత సై్వరసంచరణ♦సిద్ధబలాన్విత; నామగండవై
హామిక సౌఖ్యముల్ పడయు♦మా, యిది యేమిటిసీత రోత, నీ
కీమదిరాక్షి యర్హ యగు♦నే వికృతాంగి విరూప యిస్సినీ. ౨౯౧
శా. ఏనే నీ కనురూపభార్యను జుమీ ♦ యిల్లాలిఁగాఁ గొమ్ము న
న్నీనీసీతఁ గరాళ దుష్టనిశ-హేయ- మనుష్యాంగన-
నే నీతమ్మునితోడ మ్రింగెద నిదే ♦ నీ వేను శైలాటవీ
నానాకందరనుందరోర్వుల మగం♦డా! వేఱ్ఱి గ్రీడింతమా. ౨౯౨
కం. అనవుడుఁ జిఱున వ్వొలయఁగ, దనుజాంగన కసమబాణ♦తాడితకును వా
క్యనిపుణుఁడు మృదులవాక్యం,బున విస్పష్టార్థయుక్త♦ముగ నిట్లనియెన్. ౨౯౩
ఉ. ఆడితి దీనిఁ బెండ్లి, ప్రియు♦రా లిది నా, కెటు వీడ నేరుతుఁ
జూడుము నిన్నువంటి పెను♦సుందరికిఁ సవతాలిపోరు నా
వీడనిదుఃఖకారణము ♦ వీనిఁ గనుంగొను శీలవంతు, నా
తోడుఁ, బ్రియావలోకను, ను♦దుగ్ధర తేజుని, లక్ష్మణాఖ్యునిన్. ౨౯౪

ఉ. వీఁ డనభార్యలేఁ, డతులపీరవసుండును, జూణ, ప్రాయపుం
బోఁడిమి గల్గుసుందరుఁ, డపూర్వి, సతీమణిలాలసుండు, పూఁ
బోఁడి! భవత్సురూపమును బోల్పఁగ నీకసతిత్వయోగ్యుఁడో[1]
వాఁడె, భజింపు వీని నసపత్నత నెండ సుమేరురీతిగన్. ౨౯౫

కం.అను రామునిపల్కులు విని, దనుజాంగన కాపమోహితస్వాంతమునన్
జని కని లక్ష్మణుతో ని, ట్లనియెఁ నృధాకాలయాపనాసహమతి యై. ౨౯౬

కం.నీచక్కఁదనమునకు సరి,యీచెలువను నేనె, నీకు నాలయ్యెద, న
న్నోన్నె చెలువుఁడ! క్రైకొమ్మీ, వే చనుదమె వనుల గిరుల విహరింపంగన్. ౨౯౭

చం.అన విని లక్ష్మణుండు పరిహాసముగా ననుఁ నేను బాసిసీఁ
డను, ననుఁ బెండ్లియాడి యకటా చెలి బాసిన వీవు నాదె నా
యనువునఁనబ్జవర్ణిని మహాత్మున కన్నకు నేను బంట నై
మనుట యెఱుంగవో యిటులు మాటలు చెప్పుదె నీ వెఱింగినన్. ౨౯౮

తే. ఆసమృద్ధార్థనకునసిద్ధార్థరాల,ముదిత నమలవర్ణిని వీవ ముద్దు లొలుకు
భార్యవు కనిష్ఠురాల వై బ్రదుకు చుందు, వింత తలఁపవ నిన్నునే నే మటందు.

తే. ఈవిరూపఁ గరాళను నీయసతిని, నిర్ణతోదరి వృద్ధను నెట్టి నిన్ను
భార్యఁ గైకొను నిటువంటిపరమరూప, విడిచి మానవి నెవ్వఁడే వేడ్క సేయు.[2]

కం.అని లక్ష్మణుండు పలికిన, విని యది పరిహాస మగుట వెఱలి యెఱుఁగకే
చని పర్ణకుటీరములో, జనకసుతాయుతున కనియె స్మరమర్దిత యై. 3౦౧

తే. ఈవిరూపను నసతిని నీకరాళ, నిర్ణతోదరిఁ జేపట్టి నీవు నన్ను
గారవింపవ మ్రింగి యీగరితనివుడు, సవతిపోరాటములు లేక సౌఖ్యపడుదు.

తరలము. అని కురంగకిశోరలోచన నాయలాతనిభాషి హా
వ్మనుచు రోహిణిమీఁదఁ బొమ్మని మహాత్తరోల్క యనంగ రాఁ
గని మహాబలశాలి రాముఁడు గ్రక్కునం బిగఁబట్టి కిం
కను సుమిత్రతనూజతో ననుఁ గంటె లక్ష్మణ రక్కసిన్. 3౦3

కం నీచులతో నెప్పుడుఁ బరిహాచక మాడంగఁ గూడ దక్కట యిదె నీ
తాచపలాక్షియు స్వస్థత, నేచందంబుననొ కాంచె నెటు లోర్వి నగున్. 3౦౪

లక్ష్మణుఁడు శూర్పణఖముక్కు చెవులను గోయుట.

తే. ఈమహోదరి నసతిని నీవిరూప
నీమదోన్మత్త రాకాసి నిపుణ పట్టి
చేయుము విరూప నన్న నమేయబలుఁడు
కోపమున దానిముకు చెవుల్ గోసె నసిని. 3౦౫

---

[1]నీకపతిత్వయోగ్యుఁడో :- (1) నీకు + అపతిత్వయోగ్యుఁడు. (2) నీక +పతిత్వయోగ్యుఁడు.

[2]౨౯౫ - ౨౯౭ - ఈ ౩ ప్రశ్నములను రెండర్థములు గలవు.

ఉ. ముక్కును వీరు లీకరణి ♦ మొక్కలు వోయిన మొత్తుకొంచుఁ బే
రుక్కునఁ గారుమబ్బు వలె ♦ హోయని కానయు మాఱుమ్రోయ నా
రక్కసి బొబ్బ వెట్టుచును ♦ ర్తము గాఱి వికారరూప యై
యక్కనుతోడ నేడ్చుచు వ♦నాంతరవీథులఁ బాఱి గ్రక్కునన్. ౩౦౬

తే. చని జనస్థానమందు రా♦క్షసపరీతుఁ, డైనసోదరు ఖరుఁ గని ♦ యార్తనాద
మసర దివినుండిపడియెడి♦పిడుగుపగిది, నేలఁ బడి పెద్ద యేలుఁగున ♦ నేడ్చుచుండె.

కం. తడియుఁగ నెత్తుట దేహము, పుడమిం బడి వికృతరూప♦మున నేడ్చెడున
ప్పటతుకఁ గని యా గ్రహమున, నుడుకుచు ఖరుఁ డిట్టు లనియె ♦ నుగ్రాకృతి యై.

ఖరుఁడు శూర్పణఖ వికృతవేషమును జూచి కోపించుట.

ఉ. ఎవ్వఁ డనాగసాచలమ♦హిష్ఠవిషోజ్జ్వలకృష్ణసర్పముఁ
గ్రొవ్వున వ్రేలితోఁ జెనకెఁ ♦ గ్రోలె నెనండు విషంబుఁ? గంరమం
దెవ్వఁడు చుట్టుకోఁ గలిగె ♦ హీనమనీమను గాలపాశ? మే
నెవ్వఁడి నేగి వాని యిదె ♦ నేలను గూల్చెద, నెత్రు వీల్చెదన్. ౩౦౯

కం. బలవిక్రమసంపన్నవు, వలచినచో వలచినట్లు ♦ వలచినవేషం
బులఁ దిరిగెద వీదుర్దశఁ, గలికీ యుత్థాయు వెవఁడు ♦ గలిగించె నొకో. ౩౧౦

కం సురవరగంధర్వాదులఁ, బరమస్పు నే నెనండు ♦ పరమాపకృతిఁ
దురుసుఁ జేయఁ దెగించిన, గురుసాహసుఁ డెవఁడు చెపుమ ♦ కూల్చెదవానిన్.

ఆ. సురలయందుఁ బాక♦సూదనుఁడును సహా
స్రాక్షుఁ డగుమహేంద్రు♦ డైన నాకు
నప్రియంబుఁ గూర్ప ♦ నడలెడి నా నెవ్వఁ
డొక్కొ నాకనిష్ట ♦ మెసరఁ జేయ. ౩౧౭

కం. నీరముల నున్న జీరము, సారస మా నెడువిధానఁ ♦ జయ్యన నిదె నా
నారాచంబులనాతని, ధారణిఁ బ♦డనైచి క్రావె♦దక ప్రాణంబుల్. ౩౧౩

ఉ. క్రూరరణాంగణంబునను ♦ గూలిచి వేసి సఫన రక్తముల్
ఘోరమదాశుగోత్కరము ♦ గ్రోలఁగఁ గోరుచు శాతబాణని
ర్ధాతమ్ముసంఘుఁ డియి ♦ దారుణగృధ్రపతత్రిజాలి కా
హారముగా నెనండొ యిటు ♦ లాఅడిపెట్ట నినుఁ సహోదరీ. ౩౧౪

ఉ. కావఁగ వాని దేవతలు ♦ గారు సమర్థులు, కారు కాఱుసుల్,
చావు నిజంబు వానికిని ♦ శాసనరాహతి సేవ చేతనే
వేఁడిదనైన వాని గుణు ♦ లెప్పుడఁ జెప్పము టన్న భ్రాతృవా
క్యానఁ? నాలకించి బహు♦వాక్యులు చెల్లి గొవంగ నిట్లనున్. ౩౧౫

→← శూర్పణఖ ఖరునకు సీతారామలక్ష్మణులవృత్తాంతముఁ జెప్పుట. ←→

చం.తరుణులు ప్రాప్తయూపులును ♦ దాపసవేషులు సౌకుమార్యభా
స్వరులు మహాబలుల్ విశద♦వారిజలోచనులుఁ మృగాజినాం
బరులును వన్యమూలఫల♦భక్షులు దాంతులు ధర్మలుఁ సహో
దరులును రామలక్ష్మణులు ♦ దాశరథుల్ సుమి వారు రాక్షసా. 3౧౬

కం.భూవల్లభచిహ్నాకింతు, లీవనగంధర్వనాయ♦కాభులు వారల్
దేవతలో మానవులో, భావింపఁగ రాదు తేజ ♦ పరికించినచోన్. 3౧౭

కం.వారలమధ్యంబున నొక, నారీమణిఁ గంటిఁ దరుణి ♦ నవ్యమనోజ్ఞా
కార సమస్తాభరణో, దార సుమధ్యమ సరోజ♦దళనేత్ర నటన్. 3౧౮

కం.ఆయువతినిమిత్తంబుగ, నాయిద్దఱు నొక్క టగుచు ♦ నదలిచి నన్నీ
చాయ ననాథసతింబలె, బాయనిదురవస్థలకును ♦ బాల్పఱిచి రయా. 3౧౯

కం.ఆకుటిలశీలరక్త మ,నీకవతులవారినురువు♦నెఱ్ఱురుఁ దమిచే
నాకంఠముఁ గ్రోలఁగ ని,మ్మా కోరితి నిదియె మొదటి♦యభిలాష సుమీ. 3౨౦

→← ఖరుండు పదునాల్వురురాక్షసుల శ్రీరామునిమీఁదికిఁ బంపుట. ←→

చం అన విని దానిమాటలకు ♦ నాగ్రహ మెత్తి ఖరుండు క్రూరులఁ
దనుజవరేణ్యులం బదియు♦నల్వుర నంతకతుల్యతేజులఁ
గని మనదండకాటవిని ♦ గామినితో మనుజుల్ శరాసనో
ద్ధురులు మృగాజినాంబరులు ♦ దార్కొని నిల్చిరి వారి నిర్వురిన్. 3౨౧

తే. మీరు చంపుఁడు మాయక్క ♦ మేలుపడియె, వారినెత్తురు ద్రాగంగ ♦ శూరులార
యప్పుకోరికి దీర్పంగ ♦ నరుగుఁడనిన, వీరు లరిగిరి యాసతి ♦ వెంట రాఁగ 3౨౨

శా.వాతోత్థిప్తపతాకనోత్కరంబుపగిదిఁ ♦ వా రేగి యాభ్రాతలఁ
సీతాయుక్తుల నాశ్రమస్థలసమా♦సీనప్రభావంతులఁ
దైతేయాంగన చూపఁ జూచి రలసీ♦తానాథుఁ డారాక్షసా
న్వీతఁ శూర్పణఖం గనుంగొని యను ♦ న్దీప్తాస్యుఁ డౌలక్ష్మణున్. 3౨౩

ఉ. ఇంచుక నిల్వు మీ విచట ♦ నీయెలనాఁగను గాచి వీరలం
ద్రుంచెద నన్న పల్లె యనఁ♦దూర్ణము సజ్యశరాసనుండు నై
కాంచనపుంఖబాణములఁ ♦ గైకొని కంజవిలోచనుండు దు
ర్వంచకరాక్షసాధముల♦వంకఁ గనుంగొని పల్కెసీగతిన్. 3౨౪

సీ. రామలక్ష్మణు లను♦భ్రాతల మే మల,దశరథసుతులము ♦ దండకాట
వి ని సీతతోఁ గూడ ♦ విహరింప వచ్చిన,వారము ఫలమూల♦వారభక్షు

కులము తాపసులము ♦ లలి ధర్మరతులము, దాంతుల మే మిటు♦దండకమని
నిచ్చ వసింతు మి♦చ్చేల మాపై మీరు, వచ్చుట మి మ్మఘు♦వర్తనులను
తే॥ మునులయాదేశమునఁ జేసి ♦ యనిని గిట్టి, స్రచ్చి వధియింప వచ్చిన♦వార మేము
ధైర్యవంతుల రేనియుఁ ♦ దలఁగకుండు, బ్రతుకుపై నాశ గలిగినఁ♦ బాఱి పొండు.
కం॥ అన నాపదునల్వురు కిం,కను రామున కిట్టు లనిరి ♦ కరముల వెలుఁగన్
సునిశితశూలాయుధములు, విను రామా మేము వచ్చు♦నృత్తాంతంబున్. ౩౨౬
ఉ॥ కోపముఁ బుట్టఁ జేసితి వ♦కుంఠపరాక్రమవంతుఁ డైనమా
భూపతికిన్ ఖరేంద్రునకుఁ ♦ బోయెద రెం దిఁకమీఁద మేనితో
నీపదునల్వురం గదిసి ♦ యెక్కటి నిర్వురఁ గాన నేర్తువే
యేపున సంగరస్థలిని ♦ నేర్తెఱి మాఱ్కొనుమాట! లేటికిన్. ౩౨౭

శ్రీరాముఁడు పదునల్వురు రాక్షసులఁ జంపుట.

మ॥ ఇవె యుద్యాహవవిముక్తఘోరపరిఘా♦హీనోజ్జ్వలచ్ఛూలముల్
దవుల్ వీర్యము విల్లుఁ బ్రాణములు బే♦లా వీడు దం చంద లో
క్కవడిం జిమ్మిన శూలసంఘముల లో♦కస్తుత్యుఁ డాయన్నిటిన్
రవలై నేలఁ దొరంగ నేసెను సువ♦ర్ణస్ఫారబాణావళిన్. ౩౨౮
ఉ॥ ఏసియు నంతఁ బోక మను♦జేంద్రవరుండు శిలాశితార్కభా
భాసురరుక్మపుంఖశిత♦బాణచతుర్దశ మూని వింటఁ గూ
రాసురసంహతిం గని బ♦లారి శితారముసట్లు వైవఁగా
దూసి యురంబులన్ ధరణిఁ ♦ దూతెఱ శరంబులు, రాక్షసాధముల్ ౩౨౯
తే॥ ఛిన్నమూలద్రుమంబుల♦చెలువు దోప,శోణితార్ద్రాంగులై గత♦ప్రాణులగుచుఁ
బడిరిపుక్షమిని వారల♦పాటు చూచి, భీతిగొని పాఱె నాచుప్ప♦నాతి మరలి. ౩౩౦
తే॥ పెద్దపెట్టున నఱచుచు ♦ భీషణముగ, నాజనస్థానమందు ఖ♦రామరారి
సన్నిధిని బడ నిర్వ్యాస♦ల్లకియన,నాయనర్థసమాగత ♦ కనియె నతఁడు. ౩౩౧
ఉ॥ ఏమిటి కేడ్చెదే మరల ♦ నెంతయుశూరుల రాక్షసేంద్రులన్
నీమత మాచరింప నటు ♦ నీబడిఁ బంచితిఁ గాదె? వారలో
మామకభక్తులున్ హితులు ♦ మాసరు కార్యముఁ జేయకుండ ధై
ర్యాములులున్ సురక్త లప♦రాజితు లాహవభూమి సోదరీ. ౩౩౨
కం॥ ఈయేడ్పునకుం గారణ, మేయది హానాథ యనుచు ♦ నిటు పొర్లెద వే
లా యాశీవిషభామిని, చాయను ధర వ్రాలి చెపుమ ♦ నందర్భంబున్. ౩౩౩
కం॥ దిక్కిన్ నే నుండఁగ నిల, దిక్కెవ్వరు లేనియట్లు ♦ దీనత నేలా
స్రుక్కెదు లే లెమ్మిక నా, కక్కడికథఁ దెలుపు విభువు ♦ మాత్మను భీతిన్. ౩౩౪

ఆ. అనిన గనులనీప ♦ హస్తతలంబులఁ, దుడిచికొనుచు లేచి ♦ తోడఁబుట్టు
జూచి యనియె నాదు♦సూపు దీర్పఁగ బసు, లలువ రసురవరుల ♦ బలుల నీవు

→ శూర్పణఖ ఖరుని రామునిమీఁదికి యుద్ధమునకుఁ బోవఁజ్రేరించుట. ←

చం.పనుచుట నిక్క, మాయసుర♦వర్యులు రామనిశాతశూర్పనో
పనికరిదారిశౌండు లయి ♦ న్రాలుగ నేల తృణంబులోన భీ
తిని గొని పర్వవాతిని ♦ దెప్పున నీరడ కేలు చెప్పుదుఁ
దనువుల గనప మిప్పటికి ♦ డాఁచి దొరైతయుఁ జూడుమూ ఖరా. 33౬

తే. ఘనతపవిద్యాసంకలిత మగుచు, నహిరశరకరిత్రాసోర్మి♦మాలి యయిన
భూరిదుఃఖాంబునిధిలోన♦ మీరు మునిగి, యున్నవిను న్నుద్ధరింపుమా♦యూఱడించి,

ఉ. నీ కయి కూలినట్టిజ♦నీచరమృత్యులయందు నాపయిఁ
నీ కొకయింతయేని భయ ♦ మిక్కమునా నుదీర గల్గ నేనియుఁ
నీకును రామునిం దొడరి ♦ నిల్వ బలంబు దిటంబు నున్న నే
దీ కనుఁగొందు వెల్వడుము ♦ చెప్పుము దండక కేగ నాఁతనిం. 33౭

కం.నాకుం బగవాఁ డగునా, నాకాస్పదుని నీవు చంపఁ ♦ నడఁగవయేనిఁ
బోకడపెట్టుదుఁ ప్రాణము, నీకడ నీ నిజము ♦ నిరవధ్యరూప నై. 33౮

కం.నీవును నీసైన్యముతో, నావీరుని నెమ్మోల సంగి♦రావని నిలుపఁ
లే వని నామదిఁ దోఁచెదు, నీ వెచ్చట నాఁడఁ జెచట ♦ నెఱి బలధృతులన్, 3౪౦

ఆ శూరమానీ వీవు ♦ చూచుండఁ వా కావు, బలము గల చటంచు ♦ భ్రాంతి పడెదు
రాక్షసుండ వయ్యు ♦ రాగాలక్ష్మము లను,మానవులను జంపఁ ♦ బూన లేవు. 3౪౧

ఉ. రామునితోఁ డీకొన దురంబున నుండు శక్తి నిన్నఁ
భీమబలంబుతోఁ వెడలు ♦ వేగ బలంబు దిటంబు చేనినీ
కీమహి తాటపీస్థలము ♦ నేటికిరా? కులపాంసనా! వెంట
బో మతకి యెయింపుచోటి కిటఁ ♦ బూర్ణచ్చు రాముఁడు జూఁగు చేసినన్. 3౪౨

ఉ. ఏ మదకుంటివో రఘుకు♦లేశ్వరు రాముని వానిలక్ష్మునిన్
నామకుపీనుఁగ నఱకి ♦ న న్నిటుచేసిన వీరు సంచు ను
ద్దామపిచండ చండికి ♦ దారిఁగ మ్రొప్పను మోఁదికొంచు దుఃఖా
మితతప్త మైన మను♦రాక్షపుఁ జిత్తము నాఁ నెలంతకుం. 3౪౩

→ ఖరుఁడు సేనతోఁ డ శ్రీరామునిమీఁదికి యుద్ధమునకుఁ బోవుట. ←

చం భవదవమానసంజనిత♦ భాస్వదుదాగ్రమాముఁ నమ్మృద్ధిమ
ల్లవణపయోధిభంగిని న♦లం బిరకఁ గా వణఁగింప, హీనమా

నవు నొకఁ డీణజీవితు మ♦నంబున రాముని లెక్క గొందునే
భువిఁ దనదుష్టచేష్టలనె ♦ పోయెడిఁ గాక స్వనామశేషుఁ డై 3౪౪

ఉ. ఏఁటిన కేల యే డ్చెద వి♦దే చని రాము సహానుజ్ఞ జేముం
గూడఁగఁ బంపువాఁడఁ జుమి ♦ క్రూరకఠోరకుఠారధార న
క్కీడరివేఁడినెత్తురులు ♦ కేలికొలందిని జల్లుకొమ్ము నీ
సూదు దొలంగ నన్న విని♦ శూర్పణఖాసతి హృష్టచిత్తయై. 3౪౫

కం. వెండియు మూర్ఖ్యంబున ఖరుఁ, గొండాడిన నతఁడు వేగి ♦ క్రూరతతో ను
చ్చండుని దళవాయిని బలు,గండని దూషణునిఁ జూచి ♦ కడువడిఁ బలికెన్. 3౪౬

సీ. పదునాల్గువేవుర ♦ బలభీమవేగుల, సమరానివర్తుల ♦ సాహసికుల
నీలజీమూతస♦న్నిభనగ్నదేహులఁ, గ్రూరుల హింసావి♦హారతుల
సింహవిక్రముల మ♦చ్చిల్లానునర్తుల, నుద్యోగసంతుల ♦ నుగ్రబలులఁ
గూర్పుమీ వేగమ ♦ కోదండశరఖడ్గ, వివిధనాధనముల ♦ వెలయునట్టి

తే. మద్రథంబును గొనిరమ్ము ♦ మహితతేజ
చనుదు మున్నుగఁ బౌలస్త్య♦సంతతులకుఁ
జావు గూడఁగ శ్రీరామ♦చంద్రునకును
జయము వెలయఁగఁ బేర్కొందు ♦ జగములందు.[1] 3౪౮

చం. అన విని దూషణుండు స్రళ♦యార్క-నిభంబు మహోరథంబుఁ జ
య్యన శబళాశ్వయుక్తముగ ♦ నాతని మ్రోలను నిల్పఁ దప్త కాం
చనలసితంబు హేమనుయ♦చక్రము మత్స్యసుమద్రుమాద్రిప
క్షీనికరచంద్రసూర్యగముఁ ♦ గేతనఖడ్గకృపాణకింకిణీ
వినిచయయుక్తముఁ రథము ♦ వే ఖరుఁ డెక్కె సమర్వ చిత్తుఁ డై. 3౪౯

ఉ. అంతట దూషణుండును మ♦హాధ్వజనీయుతుఁ డై ఖరేంద్రుత
ల్పాంతముఁ జేరి నిల్వ నతఁ ♦ డాజ్ఞ యొసంగెఁ జనంగ నంత దు
ర్దాంతజవంబునం గదలె ♦ రానము దిక్కులఁ బిక్కటిల్ల సం
భ్రాంతము లాచు సత్త్వములు ♦ బమ్మెరపోవఁగ సొమ్మసిల్లఁగన్. 3౫౯

ఉ. భానురథోలమున్గరకృ♦పాణపరశ్వధఖడ్గవజ్రహో
రాసిక పట్టిసాళిపరి♦ఘాటిక కార్ముకబాణహస్తు లై
వేసము బీతు గొల్పఁ బృథి♦వీతల మెల్ల వణంక రాక్షసుల్
రోసముతోడ వెల్వడిరి ♦ రూక్షమతుల్ పదునాల్గువేవురున్. 3౫౦

కం. ఖరుచిత్త మెఱిఁగి సారథి, సరభసముగఁ దేరు దోలె ♦ సైన్యము వెంటన్
ధరణీయు దిశలు విదిక్కులు, నెర వయ్యెం దద్రథాంగ♦నిబిడధ్వనిచేన్. 3౫౧

---

[1] పౌలస్త్య సంతతులకుఁ జావుగూడఁగ, శ్రీరామచంద్రునకు జయముఁ వెలయఁగ ననియు గ్రహింప వలయుఁ. సరస్వతి ముందుగా వానినోరి న ట్లాడించుచున్నది.

చం.గురుతరకోపయుక్తుఁ డయి ♦ క్రూరచరిత్రుఁడు నిర్దయారి భీ
కరఖరకంఠరావమున ♦ గాఢమహోపవనేరితంబు స్ర
స్తర చయసృష్టి హేతుజల♦దంబు మఱొండుఘనంబు పోష్ఠిన
క్కరణిని సారథిం బొడిచె ♦ గ్రక్కునఁ దోలుము తోలు మం చొగిన్. 3౫౨

ఖరునకు దుశ్శకునంబు లగుట.

ఉ. ఈనెఱి రాక్షసావళి స♦మీకసముత్సుకితాత్మ నా జన
స్థానము వీడ గార్ధభము♦చాయను మేఘము గ్రక్కతోయ మూ
వానను బెల్లుగాఁ గురిసె ♦ వామ్యచయంబు యసృచ్ఛఁ బుష్పసం
తానచిత్రప్రదేశమున ♦ దబ్బునజాతిపడెఁ సమస్థలిన్. 3౫౩
ఉ. శ్యామము లోహితాంత మయి ♦ యప్పుడు సూర్యు సలాతచక్రమై
భీమతరంబు నై పరిధి ♦ వేగమ చుట్టును, గ్రద్ద లొక్కపు
న్నేనసమిద్ధదండమున ♦ నెన్నది నొక్కొని యుండె, విస్ఫురో
ద్దామము లై చెలంగె భయ♦దంబుగ నందుఁ బలాదనస్వములన్. 3౫౪
ఉ. నక్కలు గూయఁ జొచ్చె దిన♦నాథు డెసం గని, వైలపాళిపెఁ
బ్రక్కలఁబోలి నెత్తుఁపుల♦వర్షపుధారలు గాఁ బ్రబ్బిపిం,
డొక్కటఁ జిమ్మచీఁకటులు ♦ నుర్వీయు దిక్కులు దోఁపకుండఁగా
రెక్కొనె, వేళగామి దన♦రెఁ ఋతజాగ్రపటూభనంధ్యయున్. 3౫౫
కం.ఖరునకు నభిముఖ మగుచును, ఖరతరరవనములను నినిచెఁ ♦ గంకవృకాదుల్
పరుసపుమంటలు గ్రక్కుమఁ, బరఁగించెను నఱుడు లెల్ల ♦ భయదస్వనముల్. 3౫౬
సీ. పర్వంబు గాకయు ♦ భానుస్వర్భానువు, పట్టె దినేశుని♦పజ్జఁ గ్రమ్మె
నొకపరిభూకార♦వికటకబంధంబు, తివ్వునఁ బెనుగాలి ♦ తోసె నెదుట
దేజంబు చెడియె సం♦భోజబంధువు నిశ, గామియుఁ దారకల్ ♦ గ్రహచయంబు
ద్యోతలంబునను ఖ♦ద్యోతకాంతిని దోఁచె, సంలీనపృథురోమ♦సంఘు మగుచు
ఆ. శుష్కకంజ మగుచుఁ ♦ జొప్పఱ్ఱె గొలఁకులు, భూజతతులు విగత♦పుష్పములును
ఫలయుతంబు లగుచుఁ ♦ బొడఱ్ఱె గెందూళు, లలమె గాలిలేక ♦ యభిముఖముగ.
కం.శారీతతి కూచీవీ,చీరవముల సించె నపుడు ♦ చెలఁగెను భయదా
కారములను నిర్ఘాతో,ల్కారభసజ్యోతిరనిల♦కాండము లంతన్. 3౫౮
చం.వడఁకె వసుంధరాస్థలి స♦పర్వతకానన మై యవార్య మై
యెడమభుజంబు బిట్టద రె ♦ నెంతయు గర్జల నింప బోయినఁ
జడిమ గొనెం గళం బసుర♦నాథునకుం గనుదీరు గాఁ జె నొ
వ్వడరె లలాటమందు జడుఁ ♦ డాఁగఁడు యాత్రను వీనిఁ జూచియున్. 3౫౯

కం.భీతిన్వద మైనమహో,త్పాతంబుల నన్ని జెపలఁ ♦ బరికించియుఁగా
దైతేయభర్తరథో,త్పాతంబును గాంచి మగుచు ♦ బలగర్వముతన్. ౩౬.౦

కం ప్రకటముగఁ దోఁచునీయవ,శకునంబులు కేను జంక ♦ సైనికులారా
వికలుఁ డగుఁ బితికి వీనికి, నకుటిలభుజబలుఁడు వీని ♦ నాశ్రయుఁ గొనుమే. ౩౬.౧

కం. కారల నైసను మచ్ఛర,ధారిల ధరఁ గూల్చు దండి ♦ డండింతుఁ జుఁడీ
యీరాఘవుల వధింపక, క్రూరాహవమందు వెనుక♦కుఁ మరలుదు నీ. ౩౬.౨

ఉ. కోరిక దీర నాభగిని ♦ క్రోలెడిఁ గావుత వారిగర్భముల్
ఘోరసమీకమందు మును ♦ గూరదు నాకుఁ బరాభవంబు లీ
మేరకు మీర సాతులు సు♦మీ యసృగ్జలంబు వచింప నింద్రునిఁ
జోర జయించినాఁడ నట ♦ పొల్లుపసుష్యులచేతఁ జిక్కునే. ౩౬.౩

మ.అని గర్జింపఁగఁ దన్ని నాడమున ర♦క్షోధీశు లానందవా
ర్ధిని దేలాడిరి కాలపాశముల బం♦ధీభూతులై యున్నవ
ర్ణనకాంతోన్నత దేవసిద్ధఋషిరా♦జవ్రాతగంధర్వ లో
యన్ననో బ్రాహ్మణలోకసంగతజనే♦భ్యస్సన్నిధి యందుఁ మఱిన్. ౩౬.౪

మాలిని. జయతు జయతు రామ ♦ సంయుగే సర్వజైత్యా
స్త్రయగుణహితచర్యా ♦ వాశరా స్మంచు మింటఁ
రయమునఁ జను బేరిఁ ♦ రాక్షసక్రూరసేనా
చయములఁ గని రింతఁ ♦ సంభ్రమోత్సాహ మొప్పన్. ౩౬.౫

సీ. ఖరుఁడు శతాంగవే♦గంబున సైన్యంబుఁ, బలమిశ్రితి చను సమా♦శ్వాలును శ్యేన
గామి పృషద్గ్రీవ ♦ కాలకాస్యు యజ్ఞశత్రు సర్వాహ్య దు♦ర్జయులు మేఘ
మాలి పురుష మహా♦మాలి నిహంగము,ద్ధురాశనులు యశో♦ఘాస్థ లతుల
వీరుండు సంకర♦వీరాగ్రుఁ డనఁ గను, భన్నిధ్వజానీ♦బడిని జనిరి

తే. యంత దూషణుఁ గొల్చి స్థూ♦లాక్షుఁడును బ్ర
మాథియు మహాకపాలుండు ♦ మఱి త్రిశిరుఁడు
ననఁగ నల్వురు చనిరి యు♦ద్ధాభికాంక్ష
నిజపదోద్ధూతరజములు ♦ నిశ ఘటింప. ౩౬.౬

కం.ఖరకరనిశాకరులఁ బో, బురుషాదిఁ జనుగ్రహచయంబు♦పోలిక నక్రో
వరసైన్యము సరగం జనె, ఖరకరికులమణులఁ చాఁకఁ ♦ గిలహాప్రియ మై. ౩౬.౭

రాముఁడు లక్ష్మణునకు యుద్ధకథనంబులఁ జూపుట

ఉ. ఆతరుణంబునఁ ♦ రఘుకు♦లాగ్రణి యెల్లెడ నారదోక్తు ని
ర్ఘాతము లెల్లఁ జూపి పిన♦శమ్మున కిట్లనుఁ గంపె ♦ స్ఫుర

భూతభయావహం బగుచు ♦ భూతనిశాచరనాశసూచకో
త్పాతము లెల్లెడం బ్రబలెఁ ♦ దప్పదు ముప్పు ఘటిల్లుఁ జూడఁగన్. 3౬౮

కం.చావఁగలవారిమోములు, వే విన్నఁదనంబుఁ జెందు ♦ విగ్రహమందుఁ
నీవనము సవ్రభ మై, శ్రీ వెలసి ప్రసన్నమగుచుఁ ♦ జెల్వారెఁ జుమీ. 3౬౯

సీ. గర్దభారుణములై ♦ ఖరనిస్వరంబులై, రక్షఃకారంబులై ♦ క్రాలెఁగంకు
చదల మేఘుంబులు ♦ చలియించు చున్నవి, మచ్ఛాపములు సధూ♦ముంబులగుచు
జ్వలియించె శరములు ♦ వనరాజిఁ గలవిహం,గంబులు నులివుచం♦చంబుఁ జూడఁ
బ్రాణగొడ్డం బైన♦భయ ముప్పతిలు వేగ, శత్రువుల్ చొప్పుకు ♦ జయము మనకుఁ
తే. గల్గు గడుఘోర మైనసం♦గ్రామ మొదవు
నదరెడిని మతి మతి కుడి♦హస్త మిపుడు
రాక్షసాళిభయంకరా♦రావములును
భేరికాభాంకృతులు నవె ♦ వినఁగ నయ్యె. 320

కం.ఆపద రాఁగల దని మది,లోవలఁ దోవఁగఁ బనీషి ♦ లోలుఁడు గాకా
యాపన దొలఁగునుపాయము, వే పూర్వమ చేసికొనును ♦ వినుఁ బ్రశ్నల్. 32౧

{ శ్రీరాముఁడు సీతాలక్ష్మణుల గుహ నుంఁచ నునిచి
యుగ్రసన్నద్ధుఁ డగుట. }

కం.తావున శరచాపంబుల, వావిరి ధరియించి నీవు ♦ వైదేహిఁ బ్రభూ
తావనికుహనిబిరీస,గ్రావాంతరదరికిఁ బొమ్ము ♦ కపులము లెన్నిన్. 32౨

కం.బదు లాడితి వేనియు నా,పదములపైఁ నాన సుమ్ము ♦ బాసంతుఁ దివుక్
గదసప్రియ! శూరుఁడ వం, చెద నెఱుఁగుదుఁ గలవు పీరి♦నెల్ల వధింపన్. 323

కం.అం దొకయింతయు నామది, సందేహము లేదకైన ♦ స్వయముగ రక్షో
బృందంబుఁ జంపఁగోరెద, ముందుగ నీ వనుగు సుమ్ము ♦ మునుకొని త్వరమై. 32౪

కం.శరచాపంబులు దాలిచి, ధరణీసుతతోఁ సుమిత్ర♦తనయుం డరుగన్
నరి వెల్లిరిగా వారని, వరముదంబునను రామ♦భద్రుఁడు గడఁకన్. 32౫

చం.అనలనికాశభూరికవ♦చావృతుఁడై పెనుఁజీకటిం బొగిన్
గొననిక్ష్వాకునట్లు రుచిఁ ♦ గూరి యుగ్రనిశాతబాణముల్
ధనువును గేలఁ బూని గుణ♦దారుణరావము దిగ్వితానకై
దన మొనరింప నిల్చె వసు♦ధాపరిపుత్రుఁ డుదీర్ణగాత్రుఁడై. 32౬

సీ. అప్పుడు గంధర్వ ♦ లాదిగా దేవతల్, చారణుల్ గుంపులై ♦ సమరకర్మ
నాసక్తిఁ జనుదెంచి ♦ యంబరమ్మున నిల్చి, ఋషులండొరులతోడ ♦ నిట్లు లనిరి

స్వ స్తి గో బ్రాహ్మణే భ్యోస్తు యే త్రిభువనా, నా మభిసంగతా ♦ భీమయామి
నీచరా ణా మౌలస్త్య నిచయూ ణ రణే రామ,చంద్రమహీశ్వరో ♦ జయతు జయతు
తే. చక్ర పాణి ర్యథా రణే ♦ సర్వదైత్యే, పుంగవా న్మంచు మఱి ధర్మ♦బుద్ధి నృపతి
వీరుఁ డొకరుఁడు పదునాల్గు♦వేలు చెనఁటి,సోకు లెట్లగునో యని♦చూతమనుచు
కం.కౌతూహలమున నుండిరి, జాతోగ్రరుషాపినాకి♦సమ వేషం బా
భూతాధికభీత్యానహ,సీతాపతిరూపుఁ గాంచి ♦ చేష్పడె జగముల్. 32

ఖరసైన్యము రామునిం జూచుట.

సీ. అంత గంభీరని♦స్వ్రాణవయు ఘోరవ, ర్మాయుధధ్వజయునౌ ♦ నసురసేన
చటులహుంకారంబు ♦ చాపటంకారంబు, భేరిభాంకారంబు ♦ భీమరధిక
వరులధిక్కారంబు ♦ పదదభక్కారంబు,తోఁపఁ దో తెంచుడుఁ ♦ దుములముగను
నారవంబునకుఁ గాం♦తారమందలిజంతు,నికరంబు భీతల్లి ♦ నిఖలదిశల
తే. బఱచి పఱచి నిశ్శబ్దంపుఁ♦బట్టుఁ జేరి, తిరిగి చూచెను రాక్షస♦వరులసేన
రానుచంద్రునిఁ గదియ సం♦గ్రామకేళి,పండితుఁడు దాని నల్గడ ♦ పాఱఁ జూచి.
శా.వింట బాణముఁ గూర్చి యొడ్చి పలభు♦గ్వీరానుపాలీమరు
ల్లుంటాకుండు గఁ దెచ్చికొంచుఁ గినుక[1] ♦ లోలాక్షుఁడై కల్పపు
న్మంటల్ గ్రక్కుకృశానుచండమగుచు ♦ న్దాఁకొధ్వరాలంభ ము
క్కంటింబోలి దిదృక్షు భీకరతరా♦కారంబునం గ్రాలినన్. 33
కం.భీమరణోషం డగురఘు,భూమణు వేషంబు జూచి ♦ భూతములు మహా
ఘోమంబునఁ బఱచెను సం,తోషము చెఱి భూరిభీతిఁ ♦ గ్రొక్కటపడుచున్.
కం.ధ్వజకోదండాభరణ,వ్రజజాజ్వలదగ్ని తుల్య♦వర్మాన్వితమై
రజనీచరసైన్యము పం,కజహితజనివేళ జలద♦గణ మన నొప్పెన్. 35

ఖరుఁడు సేనతోడ శ్రీరాముఁ దాఁకుట.

కం.క్రుద్ధు రిపుభూతి రణస,న్నద్ధు నవష్టబ్ధచాపు ♦ నరపతితనయున్
బద్ధాంగుళిత్రుఁ గని ఖరుఁ, డిద్ధగతిన్ సూత పఱపు♦మీ యటు కనియెన్. 3౩3
ఉ. ఆతనిఁ జుట్టి రాత్రిచరు ♦ లార్భటి నించి రతండు తారకో
పేతకుజాకృతిన్ వెలిఁగి ♦ భీమశితేషుపరంపరల్ వెస
వ్యాతతరీతి వైచె నృపు ♦ నందఱుఁ బట్టిసశూలముద్గర
వ్రాతపరశ్వధాను లని♦వారణ సైచిరి వారిజాక్షుపై. 36
కం.కాండములతోడ మదవే,తండంబులతోడ ఘనర♦థంబులతోడన్
మెండుగఁ బైపడి రసురులు, చండాంశుకులానతంసుఁ ♦ జేక్కొడంగన్. 3౩౫

[1] సహజముగ కాంతుఁడు కాపునఁ దూరముననున్న వస్తువు మీఁదఁగప్పుకొన్నట్టులు కోపము గార్యార్థమై తెచ్చుకొనెను.

కం. ధారాధరసంఘము జల, ధారాపూరములచేత ♦ ధరణీధరముల్
బోరన ముంచెడిగతి శర, వారంబులు రాముమీఁద ♦ వర్షించి రొగిన్. 3౮౬

కం. పారావారము తటినీ, పూరము లోఁగొనెడిరీతిఁ ♦ బురుషోత్తముఁ డా
క్రూరతరనాధనంబుల, నారాచవితానముల ♦ణంబున నణఁచెన్. 3౮౭

ఉ. ధీరత దీప్తనఙ్రనిహ♦తిక్ న్యథఁ గూరనిభూరిశైలమో
నా రఘువీరుఁ డుగ్రముగ ♦ నాటినసాధనకోటి నింతయున్
గారణఁ బొందఁ డయ్యె మెయిఁ ♦ గాఁకొడిరక్తముతో దినాంతమే
ఘోరుచయాన్వృతార్కుఁడన ♦ నొప్పె నవీనవిలాసభాసి యై. 3౮౮

ఉ. అక్కట రామచంద్రు నుగు♦గొంబుధి నొక్కనిఁ జుట్టు ముట్టియీ
మ్రుక్కడిసోఁకుమూఁక లిటు ♦ మోఁదెడినే యని దేవతల్ ఋషుల్
మిక్కిలి పొక్కి, రంత మితి♦మీఱినకిన్క రఘూత్తముండు దా
గ్రక్కున మండలీకృతసు♦కార్ముకుఁ డై విశిఖోత్కరంబులన్. 3౮౯

శ్రీరాముఁడు ఖరుసేనను నుఱుమాడుట.

ఉ. నూఱులు వేలు దుర్విషమ♦నూతననూర్యజదండతుల్యముల్
తేజి గనంగ రాక పటు♦తీవ్రత వైచిన రాక్షసాళుల
దూఱి కృతాంతపాశగతి ♦ దోఁపఁగ వారల మేను న్రచ్చి న[1]
ల్లేఱులఁ దోఁగి యభ్ర పవ ♦ మేగె జ్వలద్దహనార్చు లోయనన్. 3౯౦

ఉ. ఎన్నఁగరానిబాణముల ♦ నేసియుఁ గోసియు వ్రచ్చి క్రుచ్చియున్
బన్నుగ శత్రుసంఘముల♦బాహులఁ గాళుల నూరులం దలల్
క్రొన్నగలన్ ధ్వజాగ్రములఁ ♦ గుప్పలు కుప్పలు వెట్టెఁ గ్రోధసం
ఛన్నహృదంతరాళుఁ డయి ♦ శత్రులు తత్తఱి మంద రాముఁడున్. 3౯౧

సీ. కాంచనభూషణో♦దంచితహాయముల, నాదులతోడుతఁ ♦ జమరి చమరి
మావటివాండ్రతో ♦ మత్తగజంబుల, నంత లంతలు దును♦మాడి యాడి
రథికసారథులతో ♦ రథనికరంబులఁ, గఱుకుటంపరలచే ♦ నఱికి నఱికి
పటుతరగర్వదు♦ర్భరభటచ్ఛటలను, గూర బ్రద్దలువోలెఁ ♦ గోసి కోసి
తే. మండలీకృతచండకో♦దండదండ, సర్వతోముఖనిర్గళ♦చ్ఛుటులవిశిఖ
ఖరగభస్తిఖరాంశుని♦కరణి వెలుఁగ, ననురతతిభీతిఁ గూపెట్టె ♦ సంగలార్చె. 3౯౨

కం. శుమ్మం బగునని దవశో, చిమ్మెఁ శునిచేతఁబోలెఁ ♦ జిత్రంబుగ నా
పుమ్మరనేత్రునిచే నా, ముమ్మరపరపాళి యూఁచ♦ముట్టుగఁ గూలన్. 3౯3

ఉ. వారలలోనఁ గొంద ఱని♦వారణవారణవిక్రమక్రముల్
శూరులు మండలాగ్రసృగ♦శూలపరశ్వధహస్తు లై బలో

---

[1] నల్లేఱు = నెత్తుటిప్రవాహము.

దారుని రాము నైచిన ని♦తాంతశితాశుగసంహతిఁ వెసఁ
వారలనాధనంబులను ♦ వారిశరంబులఁ ద్రుంచె నొక్కటన్. ౩౯౪

కం.శరములు కరములు శిరములు, శరాసనములు గూలి యమర♦శత్రులు చావఁ
బరికించి తక్కినసురో,త్కరము వెఱచి పఱినఁదొడఁగె ♦ ఖరుమాటునకున్.

సుగంధి. మానవేంద్రముక్తశాత♦మార్గణాసహిస్రము వై
వైనతేయపక్షజాత♦వాతధూతభూజసం
తానరీతి భీతయూతు♦ధానకోటి యోటమై
దీనవృత్తి బాఱఁ బొచ్చె ♦ దేవనారి డాయఁగన్. ౩౯౬

సీ. వారల కెల్లను ♦ ధిరతఁ గల్పించి, భీషణరోషుఁ డై ♦ దూషణుండు
కాకుత్థ్సులకుఁ బై ♦ గవిసినతోడన, మునుపటివారును ♦ మూఁగి తోడరి
నాలతాలశిలాది♦నాధనంబులతోడఁ, బైవడఁ బొచ్చిరఁ ♦ బార్థివుండు
ఘోరతరాకృతిఁ ♦ గురియించె శరసృష్టి, యనురులు పిఱుఁవోవ ♦ కని యొనర్ప

తే. రోమహర్షణమయ్యె సం♦గ్రాసు మప్పు, డంతఁ బోవక యసురు ల♦త్యంతరోష
మొనర దెసలందుఁ జీకట్లు ♦ గదుర నొక్క, పెట్ట వైపడి రామునిఁ ♦ జుట్టు ముట్టి.

స్రగ్ధర. ఘోరప్రాణాసిఖడ్గ♦కుటిలశరతతు ♦ ల్లుప్పగా మీఁద గుప్పఁ
జ్యారావోద్భిన్నశత్రూ♦చ్చయహృదయపుటీ♦సద్మ మై కంఠరావో
దారుం డై శత్రుఘా♦తోగ్రముగ భయదగాం♦ధర్వనారాచ మేసెఁ
నీరంధ్రం బై దిశాళుల్ ♦ నిశితఖగతతిఁ♦నిండ నీతేఱుఁ డంతన్. ౩౯౮

శా.ఆగాంధర్వమహాస్త్రసంజనితనా♦నాకారసంఘోరాస్త్రసం
పూగాంధీకృత మయ్యె వ్యోమము, దివిం ♦ బూషుండు మోహాంశుఁ డై
సాగఁ, సేనయుఁ దూలి స్రాలి పడి నా♦శం బంది తుగ్రోన్మత్తులై
ప్రేగుల్ ద్రవ్వినఁ బోలి కూలి తము లై ♦ బీభత్స మై పాడయ్యెన్. ౩౯౯

కం.శరనికరాచ్ఛాదితసం బురు, శరసంధానంబు మోఁప♦శరగమనంబుల్
పరికింప రాశలు కర,చరణనికృంతనము దక్క ♦ స్వవ్యూహమునన్. ౪౦౦

కం.ఆలోకశౌంధవుండు గు,రాలోకుఁడుఁ గాఁగ దెసల ♦ నలమఁగ నిరులా
భీలపుగతి ర్యుపతిశరి,జాలమ్ములు గ్రక్కుచున్న ♦చందముతోఁచెన్. ౪౦౧

కం.తగులుట నొగులుట చచ్చుట, పగతురు ప్రోవులుగ నేలఁ ♦ బడుటయుఁ జూడఁ
యుగపన్నిరు వెఱసెను గిఱి,వెగ డంచరి మింటఁ జూచు♦వేల్పులు మానుల్. ౪౦౨

సీ. ఉష్ణీషములతోడి♦యుత్తమాంగంబులు, నవనిపైఁ బడి దొర♦లాడు చుండ
నంగదకటకస♦మన్వితబాహువుల్, కట్టలు కట్ట లై ♦ క్రాలు చుండ
త్క్రౌంచవాహస్కంధాళి♦కరణిఁ గృ త్స్నంబు లై, కుఱువులు ధరనిండఁ ♦ బఱచి యుండ
వివిధవిభూషణా♦న్వితజానుసంఘముల్, ఖండఖండంబు లై ♦ కదిమి యుండ

తే. చండవేదండరథహయ♦చ్ఛత్రచామ,రధ్వజవ్యజనంబులు ♦ రవరవలుగఁ
బుడమి నిండారి నిశ్శేష♦భూతజాత,భీతిజాతక మయ్యె దృ♦గ్భీమముగను. ౪౦౩

కవిరాజవిరాజితము.

విఱిగిన తేరులు గూలిన శూరులు ♦ ప్రీలిన కేతువులుఁ గొడుగుల్
తెఱచిననోరులు పాఱెడివీరులు ♦ ద్రెళ్లిన గౌరులు బొగ్గులూరుల్
తఱిగిన చేతులు తున్నిన మూఁతులు ♦ తా నెడిభీతులు మిక్కుటమై
తెఱఁ గటి రాక్షససైన్యము సర్వము ♦ దీఱుచు నుండఁగ దూషణుఁడున్. ౪౦౪

దూషణుఁడు శ్రీరామునితో యుద్ధముఁ జేసి చచ్చుట.

ఆ. ఐదువేల కఱకు♦టసురుల రామన,ధ్వాక్ష నుంప వార ♦ లళినితుల్య
శూలఖడ్గబాణ♦జాలవ్యాప్తము మున్ను,గాఁగఁ గవిభుఁ జూచి ♦ కడిమి మెఱసి ౪౦౫

మ. శరవర్షంబున వారిసాధనములం ♦ జక్కాడి వర్షంబు పైఁ
దొరఁగం బొల్చుసృషంబుభంగి రఘునా♦థుం డొప్పి సక్రోధుఁ డై
శరధారాప్లుతి దూషణాస్త్రిశముగా ♦ సైన్యంబు వైన్యంబు నొం
ద రణోర్విం జెల రేఁగి కాల్గొనిచం♦చం బొరఁగా ముంచినన్. ౪౦౬

కం.రోషంబున శాత్రవచయ,దూషణుఁ డగుదూషణుండు ♦ దోర్బలలీలా
భీషణుఁడై వజ్రనికా,శేషువులం బఱపుటయును ♦ నినకులుఁ డలుకన్. ౪౦౭

చం.తురమునఁ జాపముం దునిమి ♦ క్రూరచతుస్త్రింశమార్గణాహతిఁ
హరులను నాల్గిటిం జదిపి ♦ యూనలఁ గూలఁగ నేసి సూతుకం
ధరమును నర్ధచంద్రమున ♦ ధాత్రి శరత్రిక మూని దూషణుఁ
బరువడి వక్షముం జొరఁగఁ ♦ బార్థివవర్యుఁడు వైన ధైర్యుఁడున్ ౪౦౮

ఉ. కాంచనపట్టవేష్టితము ♦ చ్ఛ్రోధరశృంగనిభంబు దేవతా
సంచయమర్దనక్షమము ♦ శంకువిదీర్ణము వైరిరాడ్వధూ
వంచితముక్ మహోశనిశ♦తారనమంబు వినోధిపట్టన
ప్రాంచితగోపుపోద్దళన♦బంధుర మాపరిఘుంబు గ్రాలఁగన్. ౪౦౯

కం.ఉక్కుమిగిలి సరిభసముగ, నక్కరణిని మీఁదఁ బడఁగ ♦ సరుదేరఁగఁ దా
గ్రక్కున నిరుశరములఁ దొడి, రక్కసునిరుకేలు నఱకె ♦ రాముండు వడిన్. ౪౧౦

కం.కరయుగముత్తోడ నాయస,పరిఘము ధరఁ గూలె వాస♦వధ్వజ మనఁగఁ
గరములు దెగ నసురుఁడు నడె, ధరణిని నిస్తారదంత♦వంతి యనంగన్. ౪౧౧

ఆ. అసురు నిహతుఁ జూచి ♦ యక్షులభూతంబులు, మేలు మే లటంచు ♦ మెచ్చె రాము
నంతలోన దూష♦ణాంతకు పై రోష,వినకు లగుచు నసుర♦వీరసరులు ౪౧౨

కం.స్థూలాక్షుఁడు పట్టినముఁ, శూలంబు మహోకపాలసురవైరియు నా
భీలపరశువుఁ బ్రమాథియుఁ, గేలం ద్రిప్పుచును వేగ ♦ గిట్టి కవియుఁగన్. ౪౧౩

ఏ. మైథిలీపతి శిత♦మార్గణపంక్తిను,హోకపాలశిరంబు ♦ సవనిఁ గూల్చి
మహితబాణముఁ బ్ర♦మాథిని వధియించి,స్థూలాక్షుకనుల బా♦ణాళిఁ గూరి
పంచసహస్రా♦త్రించరివరులను, బంచసహస్రరో♦షముల నొకట
ఖండింపఁగా దూష♦ణుండు ససైన్యుఁ డై, రూపఱిపోక ఖ♦రుండు చూచి

ఆ. కినుక గదురఁ నీచ♦మనుజునిచేఁ జచ్చె, దూషణుండు సేన♦తోడ మీరు
చని వధింపుఁ డతని♦నను చు మోహులఁ బంపి, తాను జనియె రాముఁ♦దాఁకుమతిని.

కాలకాస్మకాది సేనాపతులు పన్నిద్దఱు శ్రీరామునిచేఁ జచ్చుట.

సీ. కాలకాస్మక మేఘ♦మాలి మహామాలి, దుష్టాయ యజ్ఞశ♦త్రులు విహంగ
ముండును రుధిరాశ♦నుండు సర్పాస్యుండు, స్థిరపృథుగ్రీవుండు ♦ శ్యేనగామి
విశ్రుతబలి కర♦వీరాక్షుఁడును బరు,షుఁ డనువారు పం♦డ్రెండుమంది
దళవాయు లొక్కఁట ♦ దాశరథిని దాఁకి, విశిఖచయంబుల♦నృష్టి గురియ

ఆ. వారిబాణములను ♦ వారించి రాముండు, వజ్రతుల్య బాణ♦వర్షమునను
దరులఁబోలె నఱికి ♦ ధరణికి బలియిచ్చె, నిర్దరారివరుల ♦ నిమిషమునను. ౪౧౪

కం.కర్ణాకారేషుల నా,కర్ణాంతము లాగి నూటి ♦ ఖలశతకంబున్
దూర్ణము వేయింటను సము,దీర్ణబలుం డగుచు నేసెఁ ♦ దెగ వేవు రనిన్. ౪౧౬

ఉ. కూలిన చాపదండములు ♦ గుప్పలు రాలిన భూషణంబులున్
వ్రాలిన యొక్కియంబులును ♦ బ్రద్దలువాతినసన్నదనంబులున్
జాలుగఁ గాఱురక్తములు ♦ చా లిక నన్నవిధంబు దోఁపఁగాఁ
గాలునివంటయి ల్లనఁగఁ ♦ గ్రాలె రణానని రక్తపంక మై. ౪౧౭

అ. రక్తసిక్త లగుచు ♦ ముక్తకేశంబుల,తోడ ధరణిఁ బడిన♦దుష్టదివిజ
వైరిచయము కేశ♦వర్గంబుతో నిల, కుశసమేతవేది♦కోమరు దాల్చె. ౪౧౮

కం.పదునాలుగువేవుర దు, ర్మదుల మహాక్రూరకర్మ♦రాక్షసవరులన్
బదికుఁడు నెక్కటినరుఁ డగు, సదమలమతి రామమూర్తి♦చంపెం గడిమిన్. ౪౧౯

కం దురమునకుం బూనినయా,యిరువాఁగున నప్పు డొప్పి ♦ రిల జీనముతో
ఖరుఁడు త్రిశిరుండు శాత్రవ,హరుఁ డగురాముండుఁ దక్కి♦నంతయుఁ దీఱెన్.

త్రిశిరుఁడు శ్రీరామునితోఁ బోరి చచ్చుట.

చం ఖరుఁ డది చూచి రామునకుఁ ♦ గట్టెదు రై చనఁ బూన వాహినీ
వరుఁడు త్రిశీర్షుఁ డడ్డపడి ♦ వాసవమర్దన నేను గల్గఁగాఁ

బరుపయి నీవు పోవు టిది ♦ భాగ్య మె? రాముని గీముఁ బట్టి మ
చ్చరములఁ ద్రుంచి నైతు నిము♦నంబున, భూత నొనర్తు వింటిపై. ౪౭౧

చం.అతనికి నేనొ నా కతఁడొ ♦ యంతకుఁ డయ్యెడు, నిల్చి చూడుమీ
హతుఁడుగ రాముండుం జనుదు ♦ నంత నిజాలయముఁ ముదాన, నే
మృతుఁడుగ నైన నీ వతని ♦ మేటిగణంబులఁ గిట్టి పట్టి యు
ద్ధతి నడఁగింపు, మన్న నతఁ ♦ డట్లగుఁ గావుతఁ బొ మ్మటం చనన్. ౪౭౨

చం.చనియెఁ ద్రిశృంగపర్వతము♦చాడ్పున స్యందన మెక్కి రాముపై
సునిశితబాణజాలముల ♦ జోరున వర్షముఁ బోలె వైచి క్రం
దున జలసిక్త మైనపెను♦దుందుభి నాఁ ద్రిశిరుండు గర్జలఁ
నినిచిన, విల్లు ద్రిప్పుచును ♦ నిష్ఠురబాణము లూని రాముఁడున్ ౪౭౩

చం.త్రిశిరుని వైచె నాతఁడును ♦ దీవ్రలరాగ్రహనృ ల్లి రేగినఁ
దశరథు నాత్మ సూతికిని ♦ నాకవిరోధికి నద్భు తావహం
బశ్రుతతీవ్రతం దగె మృ♦గాధిపదంతిరణం బనంగ, నా
త్రిశిరుఁడు భల్లకత్రయ మ♦రీణగతిఁ నృఘ్నశాలభాగమున్ ౪౭౪

ఉ. క్రుచ్చినఁ గోప మెత్తి రఘు♦కుంజరుఁ డి ట్లను రాక్షసాధమా
మెచ్చిలి నిన్ను శూరుఁడవు ♦ మెత్తనిపూవులువోలె బాణముల్
గ్రుచ్చిలి నాలలాటమునఁ ♦ గొమ్మిడె మచ్ఛరపాళి యంచుఁ బెం
పచ్చుపడంగ వానియురు♦మందు శరంబులు నాలుగుం బదిన్ ౪౭౫

ఉ. నాటఁగ వైచి గుట్టముల ♦ నాల్గిట సూతుని నెన్నిదింట నొ
క్కేటునఁ డెక్కెముం దునిమి ♦ పృథ్వికి దాఁటునిశాటువట్టి మా
స్ఫోటముఁ గాఁగఁ దీవ్రశర♦పూగము వైచిన వీతచేష్టుఁ డై
పో టతి చచ్చి నేలఁ బడెఁ ♦ బూర్వనికృత్తనిజోత్తమాంగుఁ డై. ౪౭౬

ఉ. ఆతనిపాటుఁ గన్గొని ఖ♦రాత్మజసేవకరాక్షసుల్ మహా
భీతిని బాఱి రెల్లయెడ ♦ బెబ్బులిఁ జూచిన లేళ్లు పోలె నా
భీతుల నెల్లఁ ద్రిప్పికొని ♦ పేరిలుకఁ ఖరుఁ డిందు రాహుస
ట్లతతలీల నాదశర♦థాధిపనందను మార్కొనం జనెన్. ౪౭౭

ఖరుఁడు శ్రీరామునితోఁ రణం బొనర్చుట.

సీ. అని దూషణత్రిశీ♦ర్షాదుల గతిఁ జూచి, గుండె ఝల్లనఁగ ఖ♦రుం డి దేమి
విక్రమం బవుర దో♦ర్వీ ర్యసంపదలు, బదునాల్గువేవురఁ ♦ బ్రధితబలులఁ
ద్రిశిరుని దూషణుఁ ♦ ద్రిక్కక ఖండించె, రాముఁ డొక్కఁ డి నేమి♦భీనుబలము!
కానిమ్ము చూచెదఁ ♦ గాక యం చింద్రుని, నముని మార్కొనిచం♦డంబు దోడ -

తే. గవిసి యాశీవిషోపమ♦కాండములను, గుప్పఁగూరలుగా వైచి ♦ గుణము మీటు
చక్రశక్రశక్రకాదిసా♦మర్థ్య మెల్లఁ, బ్రకటితంబుగఁ జలి పెను ♦ రణము ఖరుఁడు.
మ. సకలాశాపరిపూరణంబుగ మహా♦శస్త్రాస్త్రసంతానముల్
భ్రుకుటీభంగముతోడ రాముపయిఁ జొ♦ప్పం గప్ప నీ కేసిన
వికలత్వం బొకయింత లేక నిజదో♦ర్విక్రాంతి దీపింప సా
యకముల్ దుర్విషహాస్ఫులింగచటుల♦వ్యాపారముల్ గ్రక్కునన్ ౪౭౯
శా. ఆకాశం బవకాశశూన్యముగ నే♦యఁ బాణజాలాసృతుం
డై కానంబడఁ డయ్యె సూర్యుఁ డటు ల♦న్యోన్యప్రభూతార్థు లై
హ్లోకాంతుం డసురాధినేత పెనఁగఁ ♦ శాతాశుగాళిఁ ఖరుం
డాకాసఖ్యతనూజు నొంచె సృణి మ♦త్తానేకపంబుంబలెన్. ౪౩౦
ఉ. నొంచి యుగాననానలశమ♦నుం దలఁపించుచు నిల్చి ఘోరరా
త్రించరకోటిఁ గోడఁ గడుఁ♦దీవ్రత నీతఁడు పోరి పోరి తా
నించుక డెయ్యఁడే యనుచు ♦ నెంచె, మృగేంద్రపరాక్రముఁ ఖరుఁ
గాంచె నరేంద్రుఁ డల్పపుమృ♦గంబును సింహము చూచుకైవడిన్. ౪౩౧
కం. క్రించుఁడు భాస్కరసన్నిభ,కాంచనరథతలముసందుఁ ♦ గాండాసనముం
జంచద్గతిఁ ద్రిప్పుచుఁ బొ,శాంచితకరశమనుభంగి ♦ నవనిపుఁ గదిసెన్. ౪౩౨

ఖరుఁడు శ్రీరాముకవచంబు భేదించుట.

చం. వనదహనంబు డాయుశిల♦భం బన రామునిఁ దాఁకి విల్లు చ
య్యనఁ గరలాఘవంబు మెఱ♦యఁ దృష్ఠముష్టితలంబు న్రయ్యఁగా
సునిశితబాణముల్ వఱపి ♦ సూర్యనికాశకలంబహస్తకం
బున రఘువీరుకంకటము ♦ భూమిపయిం బడ నేసెఁ గ్రీవ్రఁ డై. ౪౩౩
చం. కవచము నేలఁ గూల్చి లయ♦కాలభయంకరగర్జలట్టియా
రవముల నించుచుఁ శితశ♦రంబు లసంఖ్యముగాఁగఁ గప్ప భూ
ధవుఁడు ఖరాసురారి శర♦తాడితుఁ డై గతధూమవహ్నినా
మివ్రుల వెలిఁగె భీషణస♦మీకతలంబున రోషదీప్తుఁ డై. ౪౩౪
ఉ. కోపము రూపముం గొనిన♦కోపున నాతనిహారు మాపఁగా
నేపున ననన్యచాపము ము♦నీశ్వరదత్తము నైష్ణనంబు సీ
తాపతి పూని రోపముల ♦ దారుణగీతి ఖరధ్వజంబు ధా
త్రీపతితంబుఁ జేయు సది ♦ ద్రెళ్లి సురాజ్ఞను సూర్యుఁ డోయనన్. ౪౩౫
ఉ. సంగరమున్కోవిదుఁడు ♦ శాతశరంబుల రామచంద్రుమ
ర్మాంగము లోలి దూఁటఁ బ్రద♦గ్రాగ్రచతుష్కము నైచి రక్తసి

క్తాంగునిఁ జేయ, మూర్ధమును ♦ నాయతబాహు లురంబు నాటఁగా
లింగునఁ గ్రుచ్చెఁ దా నొకట ♦ రెంటను మూఁటను రాముఁ డాఖరున్. ౪౩౬

చం.ఉఱక విభుండు వెండియుఁ ద్ర♦యోదశబాణములూని వైరి పెం
పుఱఁగ నొకంటఁ గాఁడియు హ♦యంబుల నాల్గిట సూతు నొక్కటన్
బిఱుసన మూఁటిచే నొగయు ♦ వేగమ యక్షము రెంటఁ ద్రుంచి క్ర
చ్చఱ నవలీల బాణయుత♦చాపముఁ ద్రెంచెను ద్వాదశేంబునన్. ౪౩౭

కం.పతి వెండియుఁ బదుమూఁకన, శితశరమున ఖరుని మేను ♦ చీల్చిన నతఁడున్
హతసారథి హతహయుఁ డై, క్షితికిని లంఘించె గదను ♦ గేలం గొనుచున్. ౪౩౮

కం.అద్భుత మగుకౌసల్యా,ప్రోద్భవుచారిత్రమునకుఁ ♦ బుష్కరవీధిన్
ముద్భాసంబునఁ బొదలుచు, సద్భావముతోడఁ బూజ ♦ సలిపిరి వేల్పుల్. ౪౩౯

ఖరుని శ్రీరాముఁడు నిందించుట.

చం.గద గొని నిల్చియున్న ఖరుఁ ♦ గాంచి ధరాతనయాధవుం డనున్
మృదువుగ హృద్వ్రణంబులగు♦నిష్ఠురవాక్కుల రాక్షనాథమా!
గొదకొని తేరులున్ హయులుఁ ♦ గుంజరముల్ పొలుపార గల్వ వై
యదయత లోకదూష్య మగు♦నాటఁడిచేఁతలు చేసి తిస్సిరో. ౪౪౦

కం.పాపముఁ గూర్చుచు జనులకుఁ, బాపంబులఁ జేయువాఁడు ♦ పరమేశ్వరుఁ డో!
బ్రోసించుఁ గీడుఁ దప్పక, పాపాత్మా! నీవిధంబుఁ ♦ బలుకఁగ నేలా. ౪౪౧

చం.భువనవిరుద్ధ మైనపనిఁ ♦బూని యొనర్చుచు దుష్టచిత్తుఁ డై
పోవుచు సంచరించుఖలుఁ♦పోం గనఁగింపఁగఁ జూతు రెల్లరున్
భవనసమాగతోగ్రఫణి♦భంగిని; ధూప్త స్వలోభకామసం
భవకలుషంబులం జెడును ♦ బ్రాహ్మణి దా నడగంట్లచేబలెన్. ౪౪౨

ఉ. ఏమిఫలంబుఁ బొందెదవొ ♦ హీననిశాటుఁడ! దండకాటవీ
భూమిఁ జరించుసాధుముని♦పుంగవులన్ వరధర్మనిష్ఠులన్
హోమికఁ జంపి చంపి; కలు♦షాత్ములసంపద శీర్ణమూల మౌ
భూమిరుహంబుభంగి నిల♦బోవదు దీర్ఘముగా దురాత్మకా. ౪౪౩

కం.ఋతువులు సమకూరినచో, క్షితిజము తగుపూలు పూచు♦చెలువున నరుఁ డు
ద్ధతిఁ జేసినయఘములపల, మతఁడ యనశ్యంబు నొందు ♦నయ్యయివేళన్. ౪౪౪

కం.విసమును గూడినయన్నము, గ్రసియించినవానిపగిదిఁ ♦ గలుషఫలము లౌ
దోసఁగులు పాపాత్ముం డెటు, వెసఁగుడుచుం; బాపఫలము ♦ వృథ పో దెప్పుడున్.

ఆ. పాప మాచరించు♦పాపాత్ములకు భువ,నాహితార్థ మైన♦యట్టిఖలుల
సంహరించుటకును.♦ జననాథుచే నాజ్ఞ, బొంది వచ్చినాఁడఁ ♦ బొలసుదిండి.౪౪౬

ఉ. పాములు పుట్టలోనికిని ♦ బాతెదుభంగి మదీయమార్గణ
స్తోమము నిశేరమునఁ ♦ దూఱి నినున్ సహసైన్యమిత్రుఁగా
నీమురుదంపినట్టిన్ర శ♦నిష్ఠుల వెంబడిఁ గాపు పుచ్చుగా
నీమెయి కండఁగర్వమును ♦ నేఁ డిటఁ జూపర చూతు రాఁకునా. ౪౪౭

చం. నిరయము నొంద యుగ్ధ ధరి♦ణీస్థలి మామక తీవ్రమార్గణో
త్కరములఁ గూలియున్న నిను ♦ గాధముదాన విమానసుస్థితుల్
దురునున నీవధించిన నృ♦తుల్ గనుఁగొందును, శాటిపండున
ప్పరు భవచ్ఛిరంబుఁ బుక ♦ వైచెద నీబల మెంతొ చూపుమా. ౪౪౮

చం. అని తను నాడు రామనుఁ♦జాధిపుఁ గన్గొని కోపరక్తలో
చనుఁ డయి నవ్వి రాఁకసుఁడు ♦ చప్పడిమూఁకను జంపినంతనే
కనుఁగవ కానలేక కడు♦గర్వమునన్ నిను నీవ మెచ్చుకో
ఘనత లభించు నే? బిరు వి♦కత్థనముల్ బలియుండు పల్కనే? ౪౪౯

సీ. పౌరుషశాలి యయ్యా♦బలవంతుఁ డేయెడఁ, దాఁ జెప్పనే స్వకృ♦త్యములఁ బొగడి
నీచు లౌధాటిఁ♦నేతలు నీయట్లు, రజ్జు లాడెదరు ని♦ర్థకముగఁ
దనమహాకుల ప్రనూ♦తత్వంబుఁ జాటుచు, నసవసరంబుగ ♦ మనుజుఁ డెవఁడు
మృత్యుశాలంబున ♦ మేలొనుఁ బొగడుకో? దర్భాగ్రమున నున్న ♦ దహనుమాడ్కి

తే. నిట్టు నిను నీవ పొగడుకోఁ♦బట్టి తెలిసె, నీలఘుత్వంబు; గదఁగొని ♦ కేల నిలుస
ధాటుచిత మప్రకంప్యమా ♦ ధరణిధరము, చొప్పమైనున్న ననిన్నటఁ ♦ జూడఁ జొక్కా.

ఆ. పాశహస్తుఁ డైన♦భాస్కరసూనుఁడు, జగము లన్ని బారి♦సమరుమాడ్కి
నీగదానిహతిని ♦ నిప్పుడ నినుఁ జంపఁ, జాలువాఁడఁ జూము ♦ స్తవ్యహీన. ౪౫౧

ఉ. ని స్ననఁ బూనుకొన్నను న♦నేకము లున్నవి, పల్కనొల్ల, నా
సన్నదినాంత మయ్యె, రవి ♦ జాజ్వల యుగ్ధవిధూత మబ్బెడిన్
జన్నసురారిపాళులకుఁ ♦ జయ్యనఁ ద్వద్వధ్ఞ నశ్రమార్జనం
బున్నది చేయఁగాఁగలుగు♦నత్తమకార్యము, మాట లేటికిన్? ౪౫౨

శ్రీరాముఁడు ఖరునిగదను ఖండించుట.

చం. అని గదఁ గేలఁ ద్రిప్పి మను♦జాధిపుఁ బిచ్చనుబోలె వైచినఁ
ఘనతరవృక్షగుల్మముల ♦ నాశ మొనర్చుచుఁ గిట్టి రాఁగ మిం
టన రఘురాఘవేంద్రుఁడు ఘ♦నన్నదరప్రకరంబునన్ వడిన్
దనుకలుగాఁగఁ గూల్చె ధృ♦తిఁ దోరపుమంత్రబలంబునంబలెన్. ౪౫౩

ఉ. కూలిచి దిగ్భ్రమఁ బెగసు♦కూళను ధర్ధరితాత్ముఁ డిట్లనున్
బ్రేలితి వేమియో బలము♦పెంపును జూపితి వింతమాత్రకే

బాలిశ! రజ్జు లాడితివి ♦ బాణవిదారిత మైథరాస్థలిఁ
దూలినసీగదం గనుము ♦ తూర్ణను రమ్ము పచఃప్రగల్భుఁడా. ౫౫

కం.కూలిన రాక్షసులకు బా,ష్పాళిని మార్జిన మొనస్తుఁనని యూఁకినసీ
యాలాపము లసృతము లై, యిఁకలోనన వెలసెఁ గంఠ ♦ హీనచరిత్రా ౫౬

కం.గరుటామంతుం డమృతము, హరియించినరీతి నీదు ♦ ప్రాణము లినిగో
హరియింప నాశరంబులు, నురుఁగుల నెత్తుటిని గ్రోల ♦ నుపలెఁపు మహీయున్. ౫౭

ఉ. ధూళిని బ్రుంగ మేను నిజ♦దోర్యుగ ముర్విని జాఁచి చుల్లభా
లోలవిశాలనేత్ర నవి♦లోలతఁ గౌఁగిటఁ జేర్చుచాడ్పునఁ
నేలను గ్రుచ్చి దీర్ఘ మగునిస్తరవోయెవ, నంతి యొమ్ములఁ
గే లిడి నిద్రవోయెదరు ♦ కీర్తితపుణ్యులు సంయమిశ్వరుల్. ౫౮

సీ. రాక్షసా! మచ్ఛర♦ప్రకరంబులను జన,స్థాన మిప్పుడు హా♦స్థాన మైన
నిర్భయతను ముని♦సికులుంబములు సంచ,రించు నీపండికఁ ♦ గొంచ కెదను
భయపెట్టురక్కెసల్ ♦ భయముపాటున సలు,పెసలఁ బాఁతెదరు చూ ♦ దిక్కు లేక
కన్నీళ్లఁ దడిసిన♦విన్ననిమోములు, నీ కనుహవ లౌ♦నీదుభార్య

ఆ. లిట్టిమగని నిన్నుఁ ♦ గట్టికొంటను నిస్సు, తెలిసి శోకరసము♦తెఱఁగుఁ గామ
సౌఖ్యములకుఁ బాసి ♦ చని నిరర్థకజీవ, లగుదు రింక రాక్ష♦సాపశదుఁడ. ౫౯

ఉ. ఓరి నృశంస నీవ విను ♦ మోరిదురితాత్మక విప్రకంటకా
క్రూరమనీష మీవలనఁ ♦ గూరినభీతిని మానిపుంగవుల్
దారు హవిస్సు నగ్ని నిడు♦దాఁకను సంశయలోలచిత్తు లై
సారెకుఁ గంప మొందెదరు ♦ సాగు నొకో యిఁక నట్టిచేతలున్. ౬౦

కం.అన విని ఖరతరవచనం,బున ఖరుఁ డిట్లనియెఁ బ్రాణ♦ములు వోయెడివే
ళను గూడ గర్వపడియెదు, మనుజాధమ! నీ వదెట్టి♦మానిసి వొకో. ౬౧

ఉ. కాలము దీతినాతఁ డెఱుఁగఁ గలఁడే యిది పల్కవచ్చు నీ
లీల వచింపరా దనెడి♦లీలలు, కార్య మకార్యముఁ మదిఁ
జాలు నొకో తలంప మతి♦సత్త్వము వాసి మడింద్రియప్రభల్
దూలుటఁ జేసి; నీవిధము ♦ దోఁచెడి నట్టులు గాఁగ రామఁుఁడా. ౬౨

చం.అని కలయంగ నాల్గుదెస ♦ లారసి దవ్వున నున్న పెన్నగం
బును మొద లంటఁ బీఁకి కను♦బొమ్మలు నాట్యము లాడ తివ్వు తి
వ్వున వడిఁ ద్రిప్పి నెత్తురులు ♦ పుట్ట రదంబుల మోవి నొత్తి యే
పున గుఱి చూచి చచ్చితివి ♦ పో మనుజాధమ యంచ నైనినన్. ౬౩

←→ ఖరుఁడు శ్రీరాముచే హతుం డగుట. ←→

ఉ. వచ్చెడు దానిఁ జూచి రఘు♦నర్యుఁడు శాతకలంబకంబులన్
బిచ్చెలు పిచ్చె లై పడఁగఁ ♦ వ్రేల్మిడిఁ ద్రుంచి యలంతిఁ బోఁడ యీ
కుచ్చితుఁ డంచు దీవ్ర మగు♦క్రోధముఁ దాలిచి మేనఁ జెన్మటల్
పిచ్చిల రక్తనేత్రుఁ డయి ♦ భీకరమార్గణసంచయంబులన్ ౪౬౩

ఉ. చిల్లులు వోవ మీను వెసఁ ♦ జేసిన నెత్తురు గొండనంకనాఁ
బెల్లుగఁ దొర్ల వేదనను ♦ బెల్కుఁటి తాళఁగలేక మత్తు సం
ధిల్లఁ గృతాస్త్రుఁ డై బడఁగఁ ♦ దేకున ఖిన్నుఁడ రాఁగ నెత్రు చి
ప్పిల్లెడు మేనివానిఁ గని ♦ వెన్కఁడు గుంచి జవైకగామి యై. ౪౬౪

ఉ. కాంతిని బ్రహ్మకండమున♦కంటె ఘనం బగు పానకాభదు
ద్దాంతశరంబు శక్రసము ♦ గ్రక్కునవైనఁగఁ బిడ్డువోలె నా
శాంతము మాఱు మ్రోయఁ జని ♦ నాఖరువక్షము గాఁడఁ గూలె నా
ద్యంతము వగ్గుఁ జూచుఁ ద్రిపు♦రాంతక దగ్ధఖలాంధకుం డనన్. ౪౬౫

కం ఘోరమున నమురి పవిధా,రావిహతిని నృత్రబలుల♦రమణను శ్రీసీ
తానాథునిమార్గణమున, మానసభుగ్వీశుఁడు గూలె ♦ మహిం భస్మితుఁ డై. ౪౬౬

←→ మహర్షులు శ్రీరాముని బ్రశంసించుట. ←→

ఉ. అంతట గుంపుగూడి ముది♦తాత్ములు రాజఋషుల్ మునుల్ ధరా
కాంతునిఁ జేరి యిట్లనిరి ♦ గౌరవ మూర మహాత్మ నిన్ను నీ
ప్రాంతముఁ జేరఁ బంప శర♦భంగునిఁ జూడఁగ వచ్చె నాఁడు పా
కాంతకుఁ డామహర్షులు ను♦పాయమునన్ నినుఁ జేర్చి రీయెడన్. ౪౬౭

శా త్రుంపింపం గలుషాత్మకంబు ననుర♦స్తోమంబు ని న్నిందు ర
ప్పింపం గల్గెను, దీరె మాపనులు, నీ♦వే చెన్నుచున్ హోయి రా
ణింపన్ మానులు దండకాటవిని దం♦డ్రీ! యింక ధర్మంబు దీ
పింపన్ నిచ్చలు సంచరించెదరు ని♦ర్భీతిన్ స్వధర్మంబులన్. ౪౬౮

కం.అను నీఁగోనన చారణ,జనయుతముగ దేవతలును ♦ జననాథుని పై
ఘనపుష్పవృష్టి గురిసిరి, వినువీథిని నిండె దుందు♦భిధ్వానంబుల్. ౪౬౯

శా.ఓరా యేమిపరాక్రమం, బరిరే యే ♦ మాదాఢ్యసత్త్వంబు, ల
య్యారే యాపదునాల్గువేలు మనుజా♦దానీకముల్ దాఁక నీ
శ్రీరాముండు పదాతి యై యొకఁడ త్రుం♦చెన్ వానినిన్ భీకరా
కారుం డై ఘటికాత్రయంబునను సా♦హస్రద్విష్ము ల్వోఁ జూడఁగన్. ౪౭౦

సీతాలక్ష్మణులు శ్రీరాముఁ జేర వచ్చుట.

కం.అని కొండాడుచుఁ దను తమ,మనుకులకుం జనిరి లోని♦మనికిత మాఱఁ
గన వచ్చినసుర; లంతం, జనుదెంచెను లక్ష్మణుండు♦ జానకితోడన్. ౪౭౧

కం.విజయి యయి యచటిమూని, ప్రజములు పూజింపఁ దోడ♦ రా లక్ష్మణుఁడుఁ
గజగమనంబునఁ జనియెను, నిజితపరాక్రముఁడు స్వాశ్ర♦మానసిఁ జేరన్. ౪౭౨

కం.అంతట నాతని శత్రుని,హంతను బరమప్తులకు సు♦ఖావహు హర్షా
క్రాంతయయి భర్త జగతీ,కాంతుని వైదేహి గాంచి♦ కౌగిటఁ గ్రుచ్చెన్. ౪౭3

కం.ఉక్కునఁ బేరెక్కినయా,రక్కసులం ద్రుంచి మానిఁ♦రాజసుతుం డై
చెక్కు చెమర్పనిరాముని, నక్కువలహితాస్య ముటియు♦ నక్కునఁ నొత్తెన్. ౪౭౪

అకంపనుఁడు రావణునకు ఖరాదివధవృత్తాంతముఁ జెప్పుట.

సీ. అట నకంపనుఁ డను♦ననురుండు వడి జన,స్థానంబునందుండి♦ తిరలి పోయి
లంకాపురముఁ జొచ్చి♦ లంకేశ్వరునిఁ గాంచి, రాజ! జనస్థాన♦రాక్షసాళి
ఖరుఁ డాదిగాఁగ సం♦గ్రామవీథిని జంపఁ,బడియె నెట్లైట్లో నేఁ♦ గ్రౌర్యమున నపు
దక్కించుకొని యాయి♦నతమ్ము డెల్పఁగ, వచ్చితి నన దశ♦వదనుఁ డనరి

తే. కనులు నిప్పులు రాల నా♦తనికి ననియె, నెవఁడురా యోరి మిక్కిలి♦ప్రాజ్ఞవైన
నాజస్థానమును గూల్చి♦నాఁడు నేఁడ, దెట్టిలోకంబునందు వాఁ♦డింక బ్రతుకు

ఉ నాకపకార మేదియు నొ♦నర్చి సుఖంపఁడ లేరు నిక్కమా
నాకపదంపపాణులును♦ యక్షవిష్ణులు, దండి దండితుఁ
వీకినఁ చేయుదుఁ దహను♦వేడిమి దగ్ధ మొనర్చు మృత్యువుఁ
బోక వధించెనం బవన♦సూర్యులఁ గట్టఁగ గాలఁ బెట్టఁడన్.

చం.అనిన నకంపనుండు భయ♦మంది విభూ! యభయం బొసంగఁ దే
నిని నిజముఁ వచింతు నన♦నీ కభయం బిడినాఁడఁ జెప్పుమీ
మనముసఁ గొంక కల్ల నన♦మాననభోజననాథుతో నకం
పనుఁ డనియెం గరద్వయము♦ భక్తిభయంబుల మోడ్చి యాగతిన్. ౪౭౭

ఉ. మానితవృత్తబాహుఁ డన♦మానబలుండు నృపాంసుఁ డిందుతు
ల్యాననబింబుఁడుఁ దశర♦థాత్మజుఁ డుత్తమకీర్తి భాణకీ
లానలమూర్తి రాముఁ డప♦రాజితవిక్రముఁ డాతఁడే జన
స్థానము బాడు చేసెను వె♦నఁ ఖరదూషణసంయుతంబుగన్. ౪౭౮

కం.అన విని వెనుఁబొ మన న,ద్దనుజవరుఁడు రోఁజుచుఁ♦ యథాస్థితి చెపుమా
చనుదెంచెనొ యింద్రానుర,జనయుతుఁ డై యటకు రాము♦చంద్రుం డనికిన్.౪౭౯

అకంపనుఁడు రావణునకు శ్రీరాముపరాక్రమంబు వర్ణించిచెప్పుట.

క. తెలుపుమ యన రావణుతోఁ , బలికె నకంపనుఁడు రామభద్రుని తేజో
బలవిక్రమవిధ మంతయుఁ, గలది గలట్టుగను వీతగర్వం డగుచున్. ౪౮౦

తే. విల్లు పట్టెడివారిలో నెల్ల మేటి, బహుళదివ్యాస్త్రసుగుణసంపన్నవర్యుఁ
డాహవమునఁ బురందరునంతవాఁడు, రామనామాఁడు దివ్యపరాక్రముండు.

ఉ. ఆతనిసోదరుండు తనయన్నకుఁ దుల్యుఁడు శక్తి, దుందుభి
స్ఫీతరవుండు రక్తనరసీరుహనేత్రుఁడు లక్ష్మణుండు కం
జాతముఖుండు, నన్నకును సంతతముం గడుఁగూర్చు నగ్నికి
న్వాతముగీతి, వారివలనం జెడియెఁ మనపట్టు దండకన్. ౪౮౨

ఉ. రా రనిఁ దోడు దేవతలు రాఁడు బలారియు, రాముఁ డొక్కఁడే
క్రూరనిశాతబాణములఁ గూల్చెను రాక్షసకోటి నెల్ల, బం
గారపుఁబింజతూపులు తెగఁ విడి వెల్వడి పంచవక్త్రయు
క్తోరగపంక్తి లాచుననుఁ రోత్తములఁ గబళించె నాజిలోన్. ౪౮3

కం. ఏమే తెఱఁగుల దిగులున, నేమే తెరువులను బోవు నెల్లపగఱి క
య్యాయి తెఱంగుల మతి నా, యాయిపథంబులను దోఁచు నని రాముండున్.

కం. ఈ నెఱఁ బా డయ్యె జన, స్థానం బన నాలకించి దశవదనుఁడు రో
షానలమున నన నరిగెద, నే నిదె మానవులఁ బట్టి హింసింపంగన్. ౪౮౫

చం. అనిన నకంపనుం డనియె నాసృపువిశ్రుతవిక్రమంబులఁ
విను మనుఁజేంద్ర! కింక గొనెనేని యసాధ్యుఁడు, నిండువెల్లినేఁ
ఘనతరబాణపంక్తి నరికట్టు, సశారము సగ్రహంబు నౌ
ఘనపదముఁ శరంబులఁ బగల్చుఁ జుమీ రఘురాముఁ డుద్ధతిన్. ౪౮౬

శా. శ్రీమంతుం డతఁ డుద్ధరింపఁ గలఁ డుర్వీఁ, లీలఁ గూపారవే
లామర్యాద నడంచి యంబునిధి కీలాలంబులఁ వే జగ
త్తోమం బెల్లను ముంపఁ జాలు గుపశక్తుం, డంబురాశిస్థయం
బామూలంబు హరించు, మారుతమునే నాఁకట్టు బాణంబులన్. ౪౮౭

చం. ఘనతరవిక్రమంబునను గాధమహాయశుఁ డాతఁ డెల్లలో
కనికరముఁ హరించియును గ్రమ్మఱి సృష్టి యొనర్పఁ జాలు, నా
మనుజమృగేంద్రుఁ డీప్రజల మానుగ నట్టులె చేయు, నీకు నా
మనుజవరుం డసాధ్యుఁ డని మన్నత మియ్యది పంక్తికంధరా! ౪౮౮

ఉ. ఈ యొకఁ డంచుఁ బల్క నది యేటికి లోకమునందుఁ గల్గుర
క్షోవరలోక మంతయును గూడియు నాతని డాయలేదు పా

పావహకర్తుండు డివి♦జాలయముం జొర నేరనట్లు; లా
భూవిభుఁ జంపుయుక్తిఁ బరి♦పూర్ణునంబున విన్ను చెప్పెదన్. ౪౯౯

అకంపనుఁడు రావణునితో సీతాపహరణము శ్రీరామవధోపాయంబుగఁ జెప్పుట.

ఉ. ఏ మని చెప్పువాఁడ ననుఁ♦జేంద్ర! రఘూత్తముభార్య సీత నా
భామ త్రిలోకసుందరి యి♦భప్రతిమాననయాన యీవనో
ద్దామ నితంబినీమణి యు♦దంచితరత్నవిభూషితాంగి, యా
సామజవైరిమధ్యకును ♦ సాటి జగంబున లేదు భూమిపా. ౪౯౦

కం.సురలను గంధర్వుల న,చ్చరలను నాశరుల నైన ♦ జానకి నెనయం
దరుణీమణి లే దనఁగా, నరసతుల వచింప నేల ♦ నమదమ చేంద్రా. ౪౯౧

కం.ఆమెను సీవిటఁ దెచ్చినఁ, గామి రఘూత్తముఁడు చచ్చుఁ ♦ గాంతావిరహో
ద్దామానలమునఁ బడి యన, నామాటల నాలకించి ♦ యసుచేంద్రుఁ డనున్.

రావణుఁడు మారీచుం జూడఁ బోవుట.

శా.కానీ నేవఱువాత నేగి ధరణీ♦కన్యామణిం దెత్తు మో
దానఁ నీ విఁకఁ బొమ్ము టం చనిపి దై♦త్యస్వామి సూర్యాభతే
జోనిస్తుల్యము రాసభాంచితము నై ♦ శుభ్రంబు నౌ తేరిపైఁ
దా నొక్క-ండుగ సూతయుక్తుఁ డయి య♦ధ్యాసీనుఁడై వెళ్వడెన్. ౪౯౩

కం వినువీధిఁ జనెను నాస్యం,బన మయ్యెడఁ దోఁచె మేఘ♦తతిమధ్యమునఁ
గొనబారుచంద్రమండల, మన నటు చని తాటకేయు♦నాశ్రమమందున్ ౪౯౪

తే. అనతరించిన మారీచుఁ ♦ డరుగుదెంచి, భవ్యము లగునమానుష♦భక్ష్యభోజ్య
ములసుదృప్తునిఁగాఁ జేసి ♦ పూజ సలిపి, యగ్ర్యపాద్యాదు లర్పించి♦యనియె నిట్లు.

కం.సేమంబే యసుచేశ్వర, సేమంబే రాక్షసులకుఁ ♦ జెచ్చెర నీ విం
దీమెయి నరుదెంచుటచే, నేమో కల దనుచు శంక ♦ యెద జనియించెన్. ౪౯౬

ఉ. ఆనుడు లాలకించి యసు♦రాధిపుఁ డిట్లనుఁ దండ్రి! రాముఁ డ-
మానవుఁ డొక్కరుం డసుఱు♦మాలిచి రక్షకకోటులఁ జన
స్థానము బాడు చేసె రణ♦శౌండత, నాతనిభార్యఁ దెచ్చుచో
మానుగ నాకుఁ దో డగుము ♦ మానుతు నాపగఁ దద్విధంబుగన్. ౪౯౭

మారీచుఁడు రావణునకు శ్రీరామునితోడివిరోధంబు వల దని చెప్పుట.

కం.నావుడు మారీచుం డను, నేవాఁ డొకొ నీకుఁ దెల్పె ♦ హితశత్రుం డై
యీవైదేహినిగూరిచి, యేవాఁ డొకొ నీదుచేటు ♦ నెదురుం జూచున్. ౪౯౮

ఉ. నీకు హితుండు గాఁడు ధర♦ణీసుతఁ దెమ్మనినట్టివాఁడు, ము
ల్లోకము లేలువానికిని ♦ లోలత శృంగము భంగ మొందఁగాఁ
జేకొనఁ జేయ నెవ్వఁడు? ప్ర♦సిద్ధవిషోరగదంష్ట్ర బీకఁగా
నీ కెవఁడో వచించె? నిటు ♦ నిద్రితు నిఁ దలఁ దన్నె నెవ్వఁడో? ౪౯౯

చం. సురవరవైరి భూనుతవి♦శుద్ధకులాభిజనాగ్రహస్త మై
యురుతరశౌర్యదాన మయి ♦ యుగ్రభుజార్గళసద్విషాణ మై
పరజనభీకరం బగుచు ♦ వాలెడురాఘవగంధహస్తి నిఁ
దురమునఁ దేఱిచూచుటకు ♦ నూల్కొన కిప్పుడు రాఁడసోత్తమా. ౫౦౦

మ. కలహాంతస్థితిసంధివాలమును ర♦క్షఃకాండసత్త్వోపహా
బలసంస్కారకలంబసన్నఖము శా♦తాసిస్పృగద్దంష్ట్రముఁ
బలితం బైనసృసింహమూర్తి నిదురఁ ♦ మా న్నాటు మై నుండఁగాఁ
జేలముం బూనుచు నీవు లేఁ దగునే ♦ చర్చింపు లంకేశ్వరా. ౫౦౧

కరచాపావహారము భుజా♦టోపాధికపంకమును బ♦టుశరోర్మికిముఁ
దీపితరోషు మగునీ, తాపతిపా తాళమందుఁ ♦ దగదు పడంగన్. ౫౦౨

కంఠీమయింపుము లంకేశ్వర, శమముస లంకకును బొమ్ము ♦ స్వసరులతోడఁ
రమియింపుము ననసీమను, రమియించుత భార్యతోడి ♦ రాముఁడు ప్రీతిన్, ౫౦౩

శరణమచును మారీచుం డిటు, తను బోధింపఁగను విబుధ♦దమనుఁడు వల్లే
యనుచును లంకాపురికిని, జని తనమందిరముఁ జొచ్చె ♦ సంతుష్టుం డై. ౫౦౪

శూర్పణఖ లంక కేగి రావణుఁ జూచుట.

సీ. ఈరేపు వేవుర ♦ క్రూరరాక్షసనరుల్, ఖరుఁడు మారణుఁడు త్రిశిరుఁడు లోను
గా నొక్కరాముచేఁ ♦ గదనతలంబున, మడిసిరి గనుఁగొని ♦ లోలికొనుచు
భూరిరాక్షసుల వా♦పోవు చనఁ జూచి,మ్మరి పైనరాముని♦క్రమము గాంచి
యుద్విగ్న యగుచును ♦ నుగుఁబిడి జనె దశ,కంధరస్థితము లం♦కాపురంబుఁ

తే. గదియు నరిగి విమానాగ్ర♦గతుని గ్రీడ
తేజు సురపరివృతసుర♦రాజుఁ బోలి
సచివయుతుఁ డగువాని ఘ♦స్మరనిభంబు
కాంచనాసనము యథా♦కామతముగ ౫౦౫

తే. జాతసూపవేదీక్షణా♦జ్వల్యమాన, జాతవేదునిగతి నొప్పు♦చకల చేత
భూతగంధర్వతాపస♦జాతముల కభయ్యుఁ డగువాని శుచునిఁ♦నాటివాని ౫౦౬

కం. అసురనరవిషమసంయుగ,రస నతులితశనిశితకులిశ♦ప్రహరణకలిత
ల్లసితవ్రణ సురకరిసర,భసవంతకృతకకిణకలిత♦పటువక్షతలున్ ౫౦౭

కం.ఇరువది నిడుకరములు పది,శిరములు వింజామరములు ♦ శ్వేతచ్ఛత్రం
బురువిపులోరము భూపతి, వరలక్షణములను గలుగు♦వానిని వీరుఁ ౫౦౪

తే. స్నిగ్ధవైడూర్యసంకాశు ♦ నిగనిగత్సు, వర్ణ మణికుండలుని మహా♦వదను శుక్ల
దశను విష్ణుచక్రాది[1] సా♦ధనశతాన్య,శస్త్రతాడితు నాహత♦సకలదేవు ౫౦౫

కం.అక్షోభ్యార్ణననిచయ,ప్రక్షోభణు సకలభూరి♦వసుధాధరసం
ప్రక్షేప్తను సురవరబల,విక్షేపకు రాక్షసైక♦విభు భీప్రదునిన్. ౫౧౦

తే. అన్యదారాభిమర్శను ♦ నఖిలదివ్య,శస్త్రయోక్తను దాపస♦సప్తతంతు
విఘ్నకరు భోగవతి సర్ప♦విభుని వాసు,కిని బరాజితుఁ జేసి ప్ర♦భనమునందు౫౧౧

కం.తక్షకుని నొడిచి తచ్ఛిన,జేక్షణ హరియించి హరిస♦గేంద్రమునందుఁ
యక్షపతి గెలిచి వుప్పక, మాక్షణమునఁ దెచ్చినట్టి♦యతిశౌరివరున్. ౫౧౨

కం నందనచైత్రరథంబుల, సుందరనుగునళిని గినుపు ♦ చొప్పడనాశం
బందించినబలి నుదయం, బందెడిరివిశేషులఁ గేల ♦ నాఁగెడు బలియున్. ౫౧౩

సీ. హా యన లోకముల్ ♦ హాయనదశేసహస్రకము తపంబును ♦ జలిపి మున్ను
పరమేష్ఠిఁ గూరిచి ♦ శిరములు దెగఁగోసి, యర్పించి పూజించి ♦ యతనిచేత
దైతేయదేవగం♦ధర్వపిశాచప,తంగోరగములచే♦తను మనుష్య
జాతితిరములచే ♦ సంగ్రామమున మృతి, లేకుండ వరములఁ ♦ జేకొనుచును

ఆ. హోమములను జెఱిచి ♦ సోమంబు హరియించి, ప్రాప్తయజ్ఞములను ♦ బాడుచేయు
బ్రహ్మహంత దుష్టు ♦ బౌణకర్కశు దయా, హీను నహితరతుని ♦ నింద్రవైరి.

ఉ. రావణు సర్వభూతచయ♦రావణు నిర్జరలోకలోకవి
ద్రావణు నట్టహాసకృత♦దైవతకంజముఖాళిగర్భవి
స్రావణు భూరిదోశ్ఛాయప♦రాక్రమభంజితగాఢదంతకై
రావణు లోకపీడనప♦రాయణఁ గుత్సితధీతురాయణున్. ౫౧౪

కం.రాక్షసకులవర్ధనుఁ బ్ర,త్యక్షలయాంతకుని భూమ♦ణాలంకృతునిన్
వీక్షించి నిజభ్రాతను, రాక్షసి శూర్పణఖ భయభ♦రంబునఁ బలికెన్ ౫౧౫

శూర్పణఖ రావణు నిందించుట.

ఉ. మంతురు లాలకింప నవ♦మానముపాటును దుఃఖపాటు మ
ర్త్యాంతకుఁ డట్టిచూడఁగ దు♦రాగ్రహ మెట్టి స్రమశ్ల! దుర్మదా!
సంతతకామభోగముల ♦ జాల్మఁడ వౌచునిరంకుశుండ వై
చెంతల నిన్ను మ్రింగ వెసఁ ♦ జేరినమిట్టిని గానలేవుగా. ౫౧౬

చం.సతతము గ్రామ్యభోగముల ♦ సక్తుఁడు రక్తుఁడుఁ గామమృత్యుఁ జో
క్షీతిపతెనిన్ ♦ స్మశానపుశి♦ఖంబలె లోకులు గౌరవింతురే?

---

[1]విష్ణుచక్రము = ఇది సుదర్శనము గాదు. ఈపేరిటి యాయుధము విశ్వామిత్రుఁడు రామున కుపదేశించిన శస్త్రాస్త్రములలో నొకటి.

మతిచెడి రాజ్యకార్యములఁ ♦ మానుగఁ దాన యొనర్పనట్టిభూ
పతి సహకార్యజాలుఁ డయి ♦ పా డయి పోవు స్వరాజ్యయుక్తుఁ డై. ౪౧౪

ఉ. చారుల నేరి నుంపక వి♦చారవిదూరతఁ బౌరకోటికిఁ
సారెకు దర్శనం బిడక ♦ చాటున మాటున నుండి కార్యపుం
భారములందు నెవ్వరివొ ♦ మాటల నమ్ముచు నవ్వతంత్రుఁ డౌ
క్ష్మారమణేంద్రుఁ బంకమును ♦ సామజరీతి నరుల్ ద్యజింపరే. ౪౧౫

చం. తమతమ పెత్తనంబు చెడఁ ♦ దారు స్వతంత్రులు గాక ధారిణీ
రమణులు వేరిచేతఁ దమ♦రాష్ట్రము నేలఁగఁ జేయఁ జూతురో
క్రమమున వారిచేత జల♦రాశి నగంబులపోల్కి మున్ని రూ
పము చెడిపోవు చుండుదురు ♦ ప్రాభవముల్ మును మున్నె నాశిలన్. ౪౧౦

ఉ. నీ కపకారము న్నెఱుప ♦ నిచ్చలు సందులు రోయు చుండి నా
నాకనివాసదానవగ♦ణంబులు చూరవిచారదూరతఁ
బ్రాకటబుద్ధిచంచలతఁ ♦ గ్రాలెడు నీ వెటు లింక రాజ వై
యీకరణిఁ మనంగఁ గల ♦ వీయిలఁ బ్రాణముతోడ నేనియున్. ౪౧౧

కం. పో దింతకుఁ బసితనముఁ, రా దేమియుఁ దెలివి నీకు ♦ రాక్షస మతియుఁ
లే దెఱుక వలయుపట్లఁ, భూవయితుఁడ వగుచు నెట్లు ♦ పొలు పొందెద వో.

కం. వేగుల బండారంబుల, బా గగునీతులను నెవఁడు ♦ పరతంత్రుం డౌ
నాగబ్బితనపునున్నీఁ, డో గర్దభకి ప్రకృతి జనుల ♦ కుద్రియ మున్మా. ౪౧౩

కం. దూరస్థపువిషయంబుల, జారులచే నెఱుఁగుఁ గాన ♦ క్ష్మారమణునకుఁ
దూరపుఁజూపరి యనుపే, రారయ సార్థకము; లేద ♦ యది నీయందున్. ౪౧౪

కం. ఈ నెతిగ సచివవర్గము, మానక సేవింప సుఖము ♦ మరగుట నేచం
దాన నెఱిఁగెదు స్వజనవి, తానజనస్థానలయము ♦ ద్వైద్వైరులచేన్. ౪౧౫

కం. పదునాలుగు వేవుర రణ, పదమున ఖరదూషణాది♦బంధుయుతముగా
సదమదముచేసెఁ ద్రిజగ, ద్విదితంబుగ రాముఁ డొకఁడ ♦ వింటిబలమునన్. ౪౧౬

ఆ. నీసహోదరాళి ♦ నిగ్గుల మొనరించె, ఋషుల కెల్ల నభయ ♦ మిచ్చి కాచె
నిశ్చయంబుఁ జేసె ♦ నీవండకాటవి, సాంద్రబలుఁడు రాము♦చంద్రుఁ డిపుడు.

చం. పిసినివి, వేగువారలకు ♦ వేతన మీయవు, లెస్స మత్తుచే
వసపడి కార్యతంత్రముల ♦ వారికి వీరికి మందబుద్ధి వై
యసమతి మీఁ దెఱుంగవు, భ♦యంబు స్వదేశమునందుఁ బుట్ట నీ
విసిరో యెఱుంగ విందనుక ♦ నేమని ని న్నవచ్చు రావణా! ౪౧౮

ఉ. కొంచెపుజీత మిచ్చునృపుఁ ♦ గ్రూరుని మత్తుని గర్వితుఁ శఠుఁ
ముంచినవేళ నాపదలు ♦ మోటుకొనం డొకభృత్యుఁడేనిఁ, గో
పించు చకారణంబ యతిభీష్టత నామికఁ దన్నుఁ దాన భూ
పించు నసభ్యు భూపతిని ♦ నేనకులుఁ స్వజనంబె చంపెడిన్. ౫౯

చం. తెలివిగఁ గార్యతంత్రములు ♦ దీర్పక యాపదలందు శంకచేఁ
జలితుఁడు గానిభూపతికి ♦ సంపద లెల్లను వేగ రూపఱిం
బలుచనిగడ్డిపోచకు స♦మానుఁడు వాఁ డయి దుఃఖ మొందఁగాఁ
జులకనఁ జూతు రెల్లరును ♦ శోకముఁ బొందరు వానిభంగికిన్. ౫౩౦

మత్తకోకిలము. ఎండుకట్టెల మంటిపెళ్లల ♦ నేనియుఁ మఱి దుమ్ముచే
నొండుకార్యము కల్గుఁ గాని స♦మూహ చేయఁగ రాజుగా
నుండి భ్రష్టత నొందినట్టిన♦రోత్తముం డొకగర్వకేఁ
ఖండితాహితసంచయా! కొఱ♦గాఁడు నిక్కము నమ్ముమీ. ౫౩౧

తే. కట్టివిడిచిన వస్త్రంబుఁ ♦ బెట్టి తీసి, నట్టిమాల్యంబుఁబోలుచు ♦ ననినివిభుఁడు
రాజపదమునుండి తా♦ భ్రష్టుఁ డైన, నాతఁ డెంతటివాఁడేఁ ని♦రర్థకుండు.

ఆ. అప్రమాదబుద్ధి♦యయి యన్ని యెఱుఁగుచు, నింద్రియముల గెలిచి♦కృతము దెలిసి
ధర్మశీలుఁ డైన♦ధారిణీనాథుండు, చిరముగా సుఖంబు ♦ సిరులతోడ. ౫౩౩

కం. నయనంబుల నిదురించియు, నయవృక్కులఁ మేలుకొని య♦నయ ముండి రుషా
దయలను వ్యక్తముఁ జేసెను, నయకార్యుని నృపతిఁ గొలుచు ♦ నఖిలజనంబుల్.

చం. వెనకిన లేదు నీయెడను ♦ వీఱిడి యిట్టిగుణంబు లొక్కటేఁ
గదనమునందు రక్కసుల♦కాలలయంబున దండకాటవిఁ
బదమున మూట నీవెఱుఁగఁ ♦ జాలవు చారులు లేరు, శత్రులఁ
బదిని నుపేక్ష చేసెదవు ♦ మానితసౌఖ్యరసావశాత్మతన్. ౫౩౫

తే. దేశకాలవిభేదంబుఁ ♦ దెలియలేవు, గుణము దోషంబు నెఱిఁగెడి♦కొలఁది లేదు
కాన నోరక్కసులతోడ♦కలిమిఁ బాసి, వ్యసనములు నొందెదవు చూడు♦వైభవిూవు.

చం. అని తనదోషజాలముల ♦ నాడిన రాక్షసలోకభర్త యా
ధనబలదర్పదర్పితుఁడు ♦ తద్ద విచారముఁ జేసి యిట్లనున్
గనుఁగవ జేవుఱింపఁగను ♦ గ్రక్కస మాడెడిచుప్పనాతితో
ననుజ! వచింపు సర్వమును ♦ నచ్చటివార్త లటంచు వెండియున్. ౫౩౮

ఉ. రాముఁ డనంగ నెవ్వఁడు ప♦రాక్రమ మెట్టిది రూప మెట్టి దా
రాముఁడు దండకాటవికి ♦ రా గత మేమి ఖరాదిరాక్షస

స్తోమము నేమియాయుధము ♦ తో వధియించెను జెప్ప మన్న నా
భామిని చెప్పఁగాఁ దొడఁగె ♦ భానుకు లేం ద్రుచరిత్ర మంతయున్. ౪3౮

శూర్పణఖ రావణుతో శ్రీరాముని వర్ణించి చెప్పుట.

సీ. నిడుదబాహాలువాఁడు ♦ వెడఁదకన్నులవాఁడు, వల్కకృష్ణాజినాంబరమువాఁడు
దర్పకసూపుఁడు ♦ దశరథతనయుఁడు, రాముఁడు భయదప♦రాక్రముండు
హేమపట్టావృత♦భీమచాపముఁ దాల్చి, చిమ్ము బాణముల స♦ర్పమ్ము లట్ల
కాండసంధానంబుఁ ♦ గాండవికర్షంబుఁ, గాండప్రయోగంబుఁ ♦ గాన నైతిఁ
ఆ. బండియున్న పైరు ♦ వడగండ్లవ్రేటున, నేలఁ బడెడిరీతిఁ ♦ గూలు చున్న
సేనమాత్రఁ గంటిఁ ♦ జెప్పదు నే మని, యతనిజవము బలము ♦ నస్త్రబలము.
కం ఖరదూషణసహితంబుగఁ, బరఁగినపదునాల్గువేలు ♦ పటురాక్షసులన్
సరి మూఁడుగడియలను దా, శరముల నుఱుమాడి నొకఁడ ♦ చరణస్థితుఁ డై.
ఆ. అభయ మొసఁగె దండ♦కాటవిమునులకు, స్త్రీనధంబు శంక♦చేసినట్టి
యస్మదాశ్రు చేత ♦ నెమ్మెయినో విడు,నంగఁ బడుట నోర్తు ♦ బ్రదికి యిటకు ౪౪౧
ఉ. వచ్చిరి, రాముతమ్ముఁ డని♦వాఁడ తేజుఁడు లక్ష్మణుండు దా
వచ్చు నసుంబు రామునకు ♦ వాలి సహాగుణసంపన్న సతం
బచ్చపుభక్తిఁ గొల్చును మ♦హాగ్రహశీలి యజయ్యుఁ డాజిలో
సచ్చరితుండు రాము నప♦సన్యభుజంబు బహిశ్చరానువున్. ౪౪3

శూర్పణఖ రావణుతో సీతను వర్ణించి చెప్పుట.

సీ. రాముని ప్రియదార ♦ రమణీయసంచార, యురుకీర్తికలిత రం♦భోగులలిత
చంపకసుమనాస♦ చంద్రికాచరహాస, సౌందర్యసదన రా♦కేందువదన
పతిహితమతిపూర్ణ ♦ భవ్యకాంచనవర్ణ, నీలకుంతలభార ♦ నీతిసార
హార్యక్షనిభమధ్య ♦ యఖిలలోకారాధ్య, సీతాభిధాన సు♦శ్రీనిధాన
ఆ. మచరలక్ష్మివోలె ♦ నావనలక్ష్మి నా, వెలుఁగు చున్నయదియు ♦ వేల్పువెలుఁదఁ
గిన్నరాంగనలను ♦ గీర్తితగంధర్వ,సతులఁ గంటి నిట్టి♦సతిని గాన. ౪౪౪
ఉ. కంటిని యక్షకాంతలను ♦ గంటిని గింపురుషాంబుజాక్షులన్
గంటిని దైత్యకామినులఁ ♦ గాని రఘూద్వహు దేవివంటి దై
కంటికిఁ బండు వౌకలువ♦కంటిని మూఁడుజగంబులందు నేఁ
గంటయు వింట లేదు గజ♦గామినిచంద మిఁ కేమి చెప్పుదున్. ౪౪౫
కం.ఎవ్వనికి సీత భార్యయొ, యెవ్వనిఁ గవుఁగింటఁ జేర్చు ♦ నింతి యెలమిచే
నవ్వాఁడు ముజ్జగంబుల, నవ్వాసవుకంటె నధికుఁ ♦ డై వర్ధిల్లున్. ౪౪౬

ఉ. ఆరమణీలలామ యస♦మాంచితరూప సుశీల యీవనో
దారవిహార నీకుఁ దగు♦దార సతీమణి కీవె యర్హ్యఁ డౌ
పూరుషుఁ డంచు నిద్దఱను ♦ బోలిచి చూచి ధరాత్మజాతఁ దో
తేరఁగ నందుఁ బోయితిని ♦ దేరకు ముక్కును గోలుపోయితిన్. ౫౮౬

కం.అట్టాడుచు నట నిట సతి,యట్టునకుం బోవ మోస ♦ మది గని తనక
న్నెట్టిగ లక్ష్మణుఁ డడయత, మొట్టో యని యఱవఁ గోసె ♦ ముక్కుం జెవులున్. ౫౮౭

కం.నీ వేగి కన్నులారఁగ, నావగకత్తియను బూర్ణ♦మాజ్ఞాస్యఁ గనఁ
బూవిలుతు వేల్పుదాసరి,వై విడవే బిగువు గిగువు ♦ నాతృణమందున్. ౫౮౮

ఉ. పమ్మినప్రేమ జానకిని ♦ భార్యగఁ గైకొన నిష్ట మేని లే
లె మ్మపసవ్యపాదమును ♦ లేవఁగ నెత్తు జయార్థ, మంచుఁ బో
పొ మ్మిపుడే, రఘూత్తములఁ ♦ బోర వధించి యనాధ సీతఁ దే
తెమ్ము, సుభోపభోగములఁ ♦ దేలుము తత్పతితోడ రావణా. ౫౮౯

ఉ. రామునిచేతఁ జచ్చినఖ♦రప్రముఖాసురకోటిచిందఁ నీ
కేమియుఁ బ్రేమ యుండిన న♦హీనముదంబుగ వారి కెల్ల నా
రాముని దోడివారలను ♦ రాక్షసరాజ! వధించి రమ్ము, నీ
కీమెయి సమ్మతం బయిన ♦ నేగుము నేఁ డటకుం దిరుండ వై. ౫౯౦

కం.రుచియించె నేనియును నా,వచనంబులు నీకు నసుర♦వల్లభ! వేవే
విచికిత్సాహీనుఁడ వై, విచికిలగంధిఁ గ్రహింప ♦ మెఱలుము మఱియున్. ౫౯౧

ఉ. నీబల మెంతమాత్రమొ ము♦నిప్రకరార్చన! మున్ను చూచి యా
పై బలవత్కృతంబుగ నృ♦పాలసుతల్ హరియించఁ బూనుమీ
దే బెబలువో లె దండకను ♦ దీఱినయాఖరదూషణాదిర
క్షోబలవీరులం దలఁచి ♦ చూచి ప్రతిక్రియ కైకఁ గుడంగుమీ. ౫౯౨

రావణుండు రహస్యంబుగ మారీచాశ్రమంబునకుఁ బోవుట.

సీ. అన రోమహర్షణం♦బైనశూర్పణఖవా,క్యంబుల విని రావ♦ణానురుండు
మంత్రులతోడుత ♦ మంతనం బుండి కా,ర్యంబుచందంబును ♦ నాత్మ నెఱిఁగి
వారికి సెల విచ్చి ♦ పనిచి తానును బోయి, యోజించి కార్యంబు ♦ లున్న తెఱఁగు
తనతలపోఁతవి♦ధంబునఁ గలమేలు, హానియు వానిబ♦లాబలములు

తే. నట్టె యోజించి యిద మిత్థ♦మనుచు నిశ్చ,యించి స్థిరబుద్ధి వాహన♦గృహముఁ జేరి
గూఢగతి సారథిని చేరు ♦ గూర్చుఁ బనుప, నతఁడు గ్రక్కున సమకట్టె♦స్యందనంబు.

సీ. కామసంచారంబుఁ ♦ గాంచనాంచితమును, ఖరపిశాచవదన♦ఖరయుతంబు
నంబుదధ్వానమూ ♦ నరద మంబుధి డాయ, ధవళాతపత్రంబు ♦ ధవళ మైన

వాలవ్యజనమును ♦ వాలఁగఁ గాంచన,కుండలంబులు తేజు♦ గురియ నెక్కి
స్నిగ్ధవైహార్యస♦న్నిభుఁడును వింశతి,కరుఁడును బంక్తికం♦ధరుఁడు నగుచు
తే. దర్శనీయపరిచ్ఛద♦తతుల వెలిఁగి, భయదదశశీర్ష శైలంబు♦పగిది నొప్పి
చంచలాబలాకసహిత♦శరద మనఁగఁ, గూ్రచరితుండు మునికంట♦కుండు చనియె.
సీ. శీతమంగళతోయ♦పూతసరిన్నుల, బహుపుష్పఫలనృత్త♦పటలిచేత
వేదీసమావృత♦విస్ఫుటాశ్రమముల, సాలతాలతమాల♦నాళికేర
కదళికాఢకిపూగ ♦ కమ్రవృక్షంబుల, నాగసుపర్ణగం♦ధర్వకిన్న
రాళులచేత న♦త్యంతమితాహారి,మునులచే జితకామ♦ఘనులచేత
తే. నజుల వైఖానసులచేత ♦ ననఘమాష,నంశజులచే మరీచప♦వాలఖిల్య
గణముచేతను సిద్ధచా♦రణులచేతఁ, జెలఁగు వేలాప్రదేశంబు ♦ జేరఁ జనియె. ౫౫౫
సీ. ఆటలఁ బాటలఁ ♦ బాటన వేలుపుఁ, బాటలాధర లెల్ల ♦ నీటు మెఱయ
నంచలుఁ గ్రొంచులు ♦ నంచితంబుగ స్వర,సంచయంబులఁ జెవుల్ ♦ నించు చుండ
హారసంభారముల్ ♦ హారివిశాలముల్, నీహారతుల్యముల్ ♦ నిర్మలములు
వరమనోహరగీత♦వాద్యప్రసంజుష్ట, దేవయానంబులు ♦ దేజరిల్ల
తే. నచ్చరలను గంధర్వవి♦యచ్చరులను, నిజతపోబలజితలోక♦నిచయఘనుల
మఱియు నిర్యాసరసమూల♦మహితచంద, నాగసుధారాహంబుల ♦ నంద మగుచు
తే. శ్రోణశృ ఫికరంబు లై♦క్రాలువనుల, నేత్రశృ ఫికరంబు లై♦నెగడుస్థలుల
శ్రవణశృ ఫికరంబు లై♦చాగుధ్వనుల, హృదయశృ ఫికరంబుగఁ ♦ బొదలుదాని
కం.ముక్తాప్రవాళనీరజ,సస్యము నిర్మలతటాక♦చంచల్లహరీ
యుక్తము మరీచగుల్మ,స్థ్యము నై విస్తీర్ణాస్య♦చనితాయుత మై ౫౫౮
కం.కరితురగస్యందనసం,భరితం బయి హృద్య మైన♦పట్టనవితతిన్
బరికించుచుఁ దమ్మెర లై, సురనగరసమాన మైన♦సుందరవేలన్. ౫౫౯
సీ. కనుఁగొని యటఁ గాంచె ♦ ఘనసన్ని భు బయి, శతయోజనాయత♦శాఖ లొప్పు
పెనుమట్టిదృక్షంబు ♦ మును వైన తేయుండు, కవణంబుగా గజ♦కచ్ఛపముల
గోళ్లలో నిటికి తా ♦ గొబ్బునఁ జని దాని,కొన్మను న్రాల భా♦రమ్ముచేత
బల్లున విఱిగిన ♦ వాలఖిల్యాదులు, తప మందుఁ జేయుట ♦ నయ దలంచి
తే. ముక్కు.నను దానిఁ గొని జన ♦ మెక్కుడుగను
జనుచుఁ ద్రోవనయొంటికా♦లను భుజించె
నామిషము నిషాదవిషయ ♦ మంత చెఱిచి
మునుల ముక్తుల నొనరించి ♦ ముదముఁ జెంది. ౫౬౦
కం.ద్విగుణీకృతవిక్రముఁ డయి, గగనంబున కెగసి యినుప♦కమ్ములకిటికీల్
పగిలిచి డులిచి మణీమయ, మగునింద్రగృహంబు సమ్మృత ♦ మతఁడు హరించెన్.

తే. అట్టితాపసగణజుష్ట ♦ మైనదాని, నరుణసోదరకృతచిహ్న ♦ మైనదాని
పేరున సుభద్ర మనఁగను ♦ వెలయుదాని, వటకుజంబును గని దాఁటి ♦ వనధి నసుర.

ఉ. అం దొకచోటఁ బావనవ♦నాంతరసీమ మితాశనుండు స
స్పందనిజేంద్రియుండు మృగ♦చర్మధరుండు జటాభరుండు నై
పొందుగ నార లూని తప♦ము బచరించుచు నున్న తాటకా
నందనుఁ జేరఁ బోవఁగ ఘ♦నంబు నమానుష మైనరీతిగన్. ౫౬-3

కం పూజించి పావనోదక,భోజనములఁ బ్రీతుఁ జేసి ♦ పొరి మఱి పలభు
గ్రాజుం గని సేమము కద, రాజా యీలోన నిట్లు ♦ రాఁ గత మేమీ. ౫౬-౪

రావణుఁడు మారీచుతో జనస్థానసన్నివేశాంతముఁ జెప్పుట.

కం.అనవుడు రావణుఁ డిట్లను, వినుతండ్రీ! నాదువాక్య♦విస్తరమును నేఁ
జనుదెంచితి నార్తుఁడ నై, కన నీయాస్తునకు నీవ ♦ గతివి మహాత్మా. ౫౬-౫

సీ. నీ వెఱుంగుదు రజ♦నీచరేశ్వర జన,స్థానంబునందు నా♦తమ్ముఁ డైన
ఖరుఁడు దూషణుఁడును ♦ గాదిలిచెలియలు, చుప్పనాతియు నలి♦శూరుఁ డైన
త్రిశిరుండు లోనగు♦తీవ్ర తేజులు చతు,ర్దశసహస్రాసురుల్ ♦ రమణ నాదు
నా దేశమునఁ జేసి ♦ యూవాస మొనరించి, బహుశఠ్యవర్తితులను ♦ బఱచు చుంట

ఆ. యట్టివార లిపుడు ♦ నెట్టన క్రుద్ధు లై, వివిధసాధనసము♦పేతు లగుచుఁ
గూడి యొక్క పెట్ట ♦ క్రూరతి రామునిఁ, జెఱచు నతఁడు కోప♦చిత్తుఁ డగుచు.

మ. పరుషం బాడక యొక్కఁడైని విశిఖ♦వ్యాపారకోవిండుఁ డై
సరిగం గూల్చెఁ జతుర్దశాసురసహ♦స్రంబుం త్రిశీర్షాదులన్
నరుఁడుం దాను బదాలి యై ఖరు బలిన్ ♦ శిక్షారినిన్ దూషణున్
వరుసన్ సూపము మాపెఁ, జల్పె నభయ♦వ్యాయామముల్ దండకన్ ౫౬-౭

కం జనకుఁడు వెడలం గొట్టిన, ననముల సతిఁ దోడిఁ జిక్కి ♦ వనరెడునృపపాం
సనుఁడు కుశీలుఁడు తీక్ష్ణుం, డనయుం డజితేంద్రియుఁడు ద♦యారహితుండున్.

కం.భూతాహితలో లాత్ముఁడు, వీతసుధర్ముండు మిగుల ♦ వీఱిడి పగకున్
హేతువు లేకయె నాయను,జాతకు ముకుసెనరులు కో సె ♦ స్సన్నపదమునన్. ౫౬-౯

రావణుఁడు మారీచుని దోడుపడ వేఁడుట.

ఉ. కావున వానిభార్య సుర♦కాంతనుబోనిసుహాప జానకిన్
నే వెసఁ దేరఁగాఁ జనెద ♦ నీవు సహాయుఁడు గమ్ము, తమ్ములున్
నీవును నాకు బాసటగ ♦ నిర్దిరకోటుల నైన నాజిలో
భావన సేయువాఁడఁ దృణ♦భంగి నిజం బిది రాక్షసోత్త మా. ౫౬-౧౦

ఉ. కావున నాకుఁ దోడ్పడుము ♦ కానను నీకు సముండు వీర్యనం
భావన నేని దర్పనదు ♦ పాయములందున యేని నాజిలో
నీ వొనరింప లేనియవి ♦ నిస్తులమాయలు లేవు లోకమం
దీవిషయం బెఱింగి కద ♦ యే నిటు వచ్చితి నిన్నుఁ జూడఁగన్. ౪౭౧

ఉ. ఏ నొవరింపఁగాఁ దగిన ♦ దెయ్యది యంటివ యేని విన్ము జాం
బూనదచిత్రబిందుమృగ ♦ మూర్తి ధరించి చరింప రాముఁడ౯
జానకి యున్న యాశ్రమము ♦ చక్కటి; భ్రాతలఁ బంపుఁ బట్టఁగా
మానిని, రాహు చంద్రుప్రభ ♦ మాడ్కి హరించెద నొంటి మైథిలిన్. ౪౭౨

కం. జాయావియోగకర్శితుఁ, డై యడలెడి రామచంద్రు ♦ నంత వధింతుఁ౯
హాయిగ సుఖియింతును మఱి, మాయయ్యా సలుపు మింత ♦ మాత్రం బనినన్.

శా. మారీచుండును రావణుం డనినరా ♦ మత్కోధవోదంతముం
దీర విన్నను గుండె ఝల్లు మనఁగా ♦ నిశ్చేష్టుఁ డై కంపి యై
నో రెండఁ గనుచూపు నిట్రగొన నెం ♦ డున్నావెఱఁగ నాకుచున్
ధీరత్వం బటి ప్రేతకల్పుఁ డయి దై ♦ తేయాధిపుం జూచుచున్. ౪౭౪

కం. రామపరాక్రమవిజ్ఞుం, డౌ మానవభోజి భీతి ♦ హతచ్ఛిత్తత నుం
త్రామారికిఁ దనకును గడు, సేమముగా నిట్లు పలికెఁ ♦ జేమోడుపుతోన్. ౪౭౫

మారీచుఁడు రావణునకు శ్రీరామునిబలపరాక్రమములు దెల్పుట.

కం. అనయము ప్రియవాక్యంబుల, ననియెడిజను లెందు సులభ ♦ లప్రియ మయ్యీ౯
గనఁ బథ్యమైనసూక్తిని, ననువాఁడును వినెడివాఁడు ♦ నరు దనుఁ జెంద్రా. ౪౭౬

ఉ. అమహనీయవిక్రము గు ♦ గాధికు రాముని బాశహస్తను
త్రామనమాను నీ కెఱుఁగ ♦ రాదు చలాత్ముఁడ! వేగు లేమిచే
రామున కాగ్రహంబు మది ♦ రాఁజక యుండెడిఁగాక యీజగ
త్తోనను యుద్ధసం బగుచుఁ ♦ దూలక యుండెడిఁగాక నాయనా ౪౭౭

సీ. నీప్రాణములు నిట్ట ♦ నిల్పువిఁ దీయఁగ, జన్మమెన్నఁడు గదా ♦ జనకతనయ
ధారిణిసుతనిమి ♦ త్తంబుగ నాకేమి, కలుగ కుండెడుఁగాక ♦ కష్టములును
గామనృత్తుఁడ వీవు ♦ గావుట నాభుండు, గాసి గాకున్నె లం ♦ కాపురంబు
స్వేచ్ఛందనృత్తిని ♦ జరియించు నినుఁ గూడి, పాడు గా కుందురా ♦ బంధుజనులు

ఆ. నిన్ను బోఁటికుమతి ♦ నిష్ఠురశీలుండు, పాపమంత్రితుండు ♦ ప్రభుతఁ గాంచి
తన్ను రాష్ట్రమెల్లఁ ♦ దనవారితోఁ గూడ, మూలముట్టు చెఱుచు ♦ మూర్ఖుఁ డగుచు.

ఉ. కాఁ డయ కాఁడు రాముఁ డిల ♦ క్షత్రియపాంసనుఁడుం గుశీలుఁడుఁ౯
గాఁ డయ లోభి ధర్మగుణ ♦ కాండవిహీనుఁడు గాఁడు తీక్ష్ణుఁడఁ౯

గాఁడు సమస్తభూతహిత♦కార్యవిదూరుఁడు గాఁడు కానకుఁ
రాఁ డయ తండ్రి నెట్టినను ♦ రావణ! నీ కెవ రట్లు చెప్పిరో. ౫౭౯

కం.తనజనకుఁడు కైకయిచే,తను వంచితుఁ డగుట గాంచి ♦ తండ్రిని బుజువా
దిని జేయఁ గైకప్రీతికి, జనకుని ప్రీతికిని వనికిఁ ♦ జనెఁ జ్యేతనుఖుఁ డై. ౫౮౦

కం.విను రఘురాముఁడు కర్కశుఁ,డును గాఁడు కళావిహీనుఁ♦డుం గాఁ డవశుం
డును గాఁడు నిక్క మింతయు, నసత్యము దుశ్శ్రుతము లేల ♦ యూడెదు తండ్రీ.౫౮౧

ఉ. రాముఁడు ధర్మమూర్తి యప♦రాజితసత్యపరాక్రముండు, సు
శ్రీముఁడు దేవతాతతికి ♦ రాణ విభుండు సమస్త మూజగ
త్సోమముపాలికిఁ, సుమతి ♦ సూర్యునికాంతి హరించునట్లు సో
ద్దామనుశీలగుప్త మను♦ధాసుతనా హరియింపఁ జూడఁగన్? ౫౮౨

కం.శరకీలామాలికలఁ, దరిఁ జేరఁగ రాని దాని ♦ ధనురింధనసం
భరితంబు సంప్రదీప్తము, వరరాఘవవహ్నిఁ బడఁగఁ ♦ బాఱఁగఁ దగునే. ౫౮౩

శా.చాపవ్యాదితదీప్తవక్త్రుని మహో♦స్త్రజ్వాలు సామర్థునిఁ
జాపోద్దీపితపాశధారిని విప♦క్షవ్రాతసంహారు సీ
తాపద్మాయతలోచనాహృదయనా♦థశ్రాద్ధదేవున్ సుఖ
వ్యాపారానువు లెల్లవీడి చన నే♦లా తండ్రి డాయఁ వెసన్. ౫౮౪

కం.జనకాత్మజసంబంధం,బున రాముం డప్రమేయ♦పురుతేజుం డ
య్యెను నట్టిరాముచాపము, తనుఁ గావఁగ నున్నసీతఁ ♦ దరమా తేరన్. ౫౮౫

కం.సింహోరస్కుం డగునర,సింహునిపత్నీ సత్య♦శీలాఢ్య వ్యవే
తాంహశ్చరితను రాక్షస,సింహా! డాయంగఁ బోకు♦ చెప్పితి హితమున్. ౫౮౬

కం.విను ప్రాణముకంటెను రా,మునకుం బ్రియహితను సీత ♦ మోహముచేతన్
వనవహ్నిశిఖను బట్టఁగఁ, జనుపోలిక నిగ్రహింపఁ ♦ జనకుము శుభ మా. ౫౮౭

కం.కొనసాగనియీకార్యము, పనిపూని సురారి! యేమి♦ఫలము గుడిచెదో
విను మతనికంటఁ బడితే, ననినంతటఁ దీఱు నీదు♦నాయుష్యంబున్. ౫౮౮

ఉ. రామునితోవిరోధమును ♦ రాక్షసనాయక! కొంటి వేని నీ
కామితరాజ్యభోగసుఖ♦కాండముఁ బ్రాణముఁ దక్కఁ బోదు, నీ
కేమియుఁ గొంతకాల మిల ♦ నింకను సౌఖ్యపడంగ నిష్టమే
రాముపునంబు నొచ్చుపని ♦ రావణ చేయకు మయ్య వేఁడెదన్. ౫౮౯

చం.చనుము పురంబు, ధర్మహిత♦సత్తము లైనవిభీషణాదులం
గనుము సభక్, మదిం దలఁచు♦కార్యమునందు గుణాగుణంబుల్

వినుము, బలాబలంబులను ♦ వెండియు స్వాస్థ్యబలప్రమాణ మొ
య్యన మది నిశ్చయింపుము, హి♦తాహిత మెంచి యొనర్పు కార్యమున్. ౫౯౮
కం. నాకుం దోఁచిన యది యిది, యాకోసలరాజపుత్ర ♦ నావావమందుఁ
నీకు నెఱి గాదు డాయఁగఁ, జేకొను నాబుద్ధి నీకుఁ ♦ జెలఁగు శుభంబుల్. ౫౯౯

మారీచుఁడు రావణుతో శ్రీరాముచేఁ దాను బడినపాట్లు దెలుపుట.

సీ. వినవయ్య దశకంఠ ♦ విపులాతలం బెల్ల, వేయిగజంబుల♦విపులబలముఁ
దాలిచి పర్వి♦తో♦త్తాలహాపంబున, నీలజీమూతస♦న్నిభశరీర
కాంతితో సంశ్లి♦కాంచనకుండల,ధారి నై పరిఘాయు♦ధంబుఁ బూని
లోకంబు భీతిమై ♦ నాకులపా టొంద, దండకాటవిఁ దపో♦ధనులమాంస
తే. ములను మెక్కుచుఁ దిరుగఁగ ♦ మునివరుండు
గాధిజుఁడు భీతి దశరథుఁ ♦ గాంచి యిపుడు
భయము ఘటియిల్లె మారీచు♦వలన నాకు
రామభద్రునిఁ బనుపవే ♦ క్రతువుఁ గాన. ౫౯౭
చం. అనవుడుఁ గౌశికోత్తులకు ♦ నానరపాలకుఁ డిట్లనుం దపో
ధన పసివాఁడు రాఘవుఁడు ♦ ద్వాదశవత్సరుఁ డస్త్రకౌశలం
బును గలుగండు కావునఁ జ♦మూసహితంబుగ నేన వచ్చి యా
దనుజులఁ ద్రుంచి మీకును ని♦తాంతము సంతస మారఁ జేసెదన్. ౫౯౩
శా. ఆమాట ల్విని కౌశికుం డనియె రా♦జా! రాముఁ డొక్కండు గా
కామాంనాశనవర్యునిం దలపడం♦గాఁ జాలఁ డెవ్వండు, స్వ
ర్ధామస్తోమము నీవు గామట ప్రసి♦ద్ధంబే కదా సైన్యముల్
నేమం బొరిఁగ నుండ ని మ్మివటనే ♦ శ్రీరాముఁ గొంపోయెదన్. ౫౯౪
కం. బొలుం డయ్యును నాతఁడు, చాలుఁ గాకునుల నొంప ♦ సమధికతేజో
లాలితుఁ డగుటను నీకుం, జాలశుభంబులు ఘటిల్లు ♦ త్కౌధవచంద్రా. ౫౯౫
కం. అనుచుఁ గామునిఁ దోడ్కొని, చని విశ్వామిత్ర మౌని ♦ సంతోషమునఁ
దనయాశ్రమమున నుండఁగఁ, బనిపూనెఁ గ సమమునకును ♦ వనదేశమునన్, ౫౯౬
ఉ. ఆయెడ రాముఁ డేకవస♦నాంచితుఁ డై, శిఖ యై, సరోజస
త్రాయతనేత్రుఁ డై, మెఱయు♦హాటకమాలిక లీల వ్రేలఁగా,
శ్రీయుతమూర్తి యై, ముఖము♦చెల్వమునందమునఁ జూటు చుండ లే
ఁబ్రాయము, విల్లు మీటుచును ♦ స్వదుస్థితిఁ గాన వెలుంగఁ జేయుచున్ ౫౯౭
కం. పొడతెంచు బాలచంద్రుని,నడువున శోభిల్ల లబ్ధ♦వరగర్వమునఁ
గడునడిఁ జనుదెంచిన న,య్యెడకుఁ మేఘాభ కాంతి ♦ యొసక మెసంగన్. ౫౯౮

చం.ఇటు చనుదెంచుమనన్నుఁ గని ♦ యింతయు భ్రాంతుఁడు గాక చాపముఁ
బటుగతి నెక్కు పెట్టఁ బసి♦బాలకుఁ డంచు నుపేక్ష జేసి యా
జటిలునివేదిచాయకు వె♦సం జనుడు న్ననుఁ జిమ్మె రాముఁడుఁ
జటులశరంబునం బడఁగ ♦ సంస్రమునఁ శతయోజనంబులన్. ౫౯౯

కం.ఊపిరితో ననుఁ విడుచుటఁ, గూపారమునందు శూర్పఁ ♦ గూలియు నెంతో
నేపునకుఁ దెలివిఁ గని లం,కాపురికిం జనితి జేఁడ ♦ గర్వం బూడన్. ౬౦౦

కం.బాలుఁడు నకృతాస్త్రుం డగు,గోలయె న న్నట్లు పఱిచెఁ ♦ గూలిచె సైన్యం
బాలమునకు నిపు డెత్తిన, నేలా వచియింప రాఁ♦నేశ్వర! ఫలమున్. ౬౦౧

ఉ కావున రాముసిం జెనకఁ ♦ గార్యము గా దని నీప్రయత్నముఁ
రావణ! యాఁపఁగా వలసె ♦ రామునితోఁ బగ గొంటివేనియుఁ
బోవదు రిత్త కయ్యమియు ♦ భూరితరాపద రాక్షసాళికిఁ
నీవ ఘటించి నట్ల యగు ♦ నిక్కము నమ్ముము పంక్తికంధరా. ౬౦౨

ఉ. క్రీడలు సొంపు పెంపుఁ దన♦రింపఁగ నిం పగునున్నసంబులఁ
గూడి చరించు నీయసుర♦కోటికిఁ దాపము కీడుఁ గూర్పఁగాఁ
జూడకు, భర్మహాస్యశత♦సుందరసౌధవితాన లంకయుం
బొ డయి పోఁ జూచెదవు ♦ మైథిలికై విను రాక్షసోత్తమా. ౬౦౩

ఉ. పాపముఁ జేయ కెంతయును ♦ బొవనరీతిఁ జరించు చుండియుఁ,
బాపులసంగతిం బరుల♦పాపములం జెడుఁ జుమ్ము సజ్జనుం;
డాపద నొందుఁ బన్నగిజ♦లాశయమందలిచేపపిండు, నీ
పాపమునఁ సుఖానుభన♦భవ్యులఁ జూచెదు నేలపాలుగాన్. ౬౦౪

కం.ఏపాప మెఱుఁగకున్నను, నీపాపముకతన దివ్య♦నిరుపమమణిభూ
షాపటలదివ్యచందన,లేపనయుతరాక్షసాన♦ళిం దెగఁ గనెదే. ౬౦౫

చం.అనిమొనఁ జావఁగా మిగిలి♦నట్టినిశాచరు లాస్థదారలం
గొనియునొ వీడియో దెసల♦కుం బరువెత్తఁగ దిక్కుమాలి లం
కను గలకొంప లెల్ల శర♦కాండహుతాశనహేతిపాళిచే
తను దెగఁగాలి నీ ఱగుట ♦ తప్పక చూచెదు నీవ రావణా. ౬౦౬

కం.పరదార వలచుకంటెం, బరికింపఁగ వేఱె భూరి♦పాపము గలదే?
సురవైరీ నీభార్యలు, తరుణులు పదివేలు లేరె ♦ తర్కింపు మదిన్. ౬౦౭

ఉ. కమ్ము స్వదారలోలుఁడవు ♦ కావుము నీదుకులంబు రాక్షసా
నెమ్మదిగా సుహృత్ప లగు♦నీప్రియభార్యలతోడఁ గూర్మి మి

త్రమ్ములతోడ నింకయుఁ జిరంబుగ సౌఖ్యము లందఁ గోరితే
నెమ్మెయి రామచంద్రునకు ♦ నె గ్గొనరింపకు చాటి చెప్పితిన్. ౬౦౪

మాలిని. వలదు వలదు సీతా ♦ వారిజాక్షిఁ గ్రహింపఁ
జెలిమికలిమి నీకుం ♦ జెప్పెదం, గా దటంచున్
బలిమిని గ్రహియింపఁ ♦ బంధుమిత్రాళితోడన్
గలవు కలనఁ గూల ♦ త్రొక్కొనుతానాథుచేతన్. ౬౦౫

మారీచుఁడు రావణుతోఁ దాను రామునిబారిఁ బడి
తప్పించుకొన్నవిధముఁ దెల్పుట.

శా. ఎట్టట్టో విడిపించె న న్నపుడు ధా ♦ త్రీశుండు సంగ్రామమం
దిట్టటాడక విన్న చెప్పెదను దవ్వై ♦ త్తంబు నూత్నంబు, నే
నట్టుల్ స్రుక్కియు రాముచేఁ బడి యిదే ♦ యారణ్యవీథిఁ బడిఁ
దిట్టల్ దైత్యులు జింకరూపముల నే ♦ తే నిద్ద త్రో నుద్ధతిన్ ౬౧౦

తే. దీప్తజిహ్వాయుఁ బెనుమేను ♦ ర్ఘీగ్రదంష్ట్ర
లమరు ఘోరమృగం బయి ♦ యగ్నిహోత్ర
గృహములను దీర్థములఁ దైత్య ♦ నృఢములను
గ్రుమ్మరితి మాంసభోజి నై ♦ క్రూరమతిని. ౬౧౧

తే. దండకారణ్యతాపస ♦ కాండములను
గూల నడిచియు రుధిరంబుఁ ♦ గ్రోలి వారి
మాంసముల మెక్కుచు నధర్మ ♦ మార్గపరత
నొడలు దెలియక మత్తెక్కి ♦ యొక్కనాఁడు. ౬౧౨

సీ. తాపసవేషంబుఁ ♦ దాల్చి మితాహార, యుక్తి భూతావనా ♦ సక్తిగల్గు
రాముభద్రుఁడు మహా ♦ వ్రత ధరాకన్యయు, మిత్రతేజుండు సౌ ♦ మిత్రి యుండు
చక్కటికిని బోయి ♦ చిక్కరా ముని యని, పూర్వవైరంబును ♦ బుద్ధిఁ దలఁచి
వాఁడికొమ్ములు వంచి ♦ వేఁడిమి దీపింప, బుద్ధిహీనుఁడ నై ♦ పొదువఁ బోవఁ
తే జాప మెక్కిడి నాయున్న ♦ చాయఁ జూచి, గరుడమారుతనిస్వన ♦ కలితవజ్ర
సన్నిభాశుగములమూఁటి ♦ నరగ విడువ, నటికితిని వాని వేగంబు ♦ నెఱుఁగుకతన.

కం. చావున నే బ్రతికితి నా, తోవచ్చినవారు వాఁడి ♦ తూపులు దాఁకఁ
బోవిడిచిరి ప్రాణంబుల, నేవానికి వశము రాము ♦ నెదిరియు బ్రదుకన్. ౬౧౪

చం. విదితబలాఢ్యుఁ డైనరఘు ♦ వీరుని బారికిఁ దప్పి యెట్టో
బ్రదికితి నాఁటఁ గోలె నిట ♦ రాక్షసనాయక! సన్న్యసించి ని

హృదయమున యోగయుక్తి ముని ♦ మాడ్కిఁ జరించుచు నున్నవాఁడ, నా
హృదయముపాటు నే మనుదు ♦ శ్రీరఘురాముని సంస్మరించినన్. ౬౧౫

కం. భూరిధనుస్సు మృగాజిన,చీరంబులు దాల్చి చెట్టు ♦ చెట్టున దళకం
తా! రాముఁడు గనఁబడెడి న,నారతముం బాశహస్తుఁ ♦ డగుయమువోల్కిన్.

ఉ. రాములు వేన వేలుగను ♦ రావణ! తోఁచెద రెల్ల వేళలన్
రామమయంబుగాఁగ విపి ♦ నంబు సమస్తము గోచరించెడిన్
రాముఁడు లేనిపట్టులను ♦ రాముఁడ కన్బడు,స్వప్నమందునున్
రామునిఁ గాంచి బొబ్బరిలి ♦ రాత్రుల నిద్దుర లేక కుందుదున్. ౬౧౭

కం రామునిపే రన విబుధవి,రామా! వెఱ చెప్ప నేల ♦ రత్నము రథముల్
రామ లని రాదిశేబ్ద,స్తోమము చెవిఁబడిన మనము ♦ నుడివడు భీతిన్. ౬౧౮

చం. వలవదు నీకు రాము నెడ ♦ వైరము, యుద్ధమునందు నమ్మహా
బలు నెనయంగ లేవు, రఘు ♦ వర్యుపరాక్రమ మే నెఱుంగుదుం,
బలి నముచిన్ వధింపఁగ స ♦ మర్థుఁడు, శక్తుఁడ వేని నీవ య
చ్చలమునఁ బోరు, కానియెడ ♦ సైరణ సేయము బంధుతామృతిన్. ౬౧౯

కం. నే వసుధఁ గొన్నిదినములు, జీవించుట యిష్టమేని ♦ చెప్పకు మయ్యా
రావణ! నాతో నాసీ,తావిభుకథఁ జాలుఁ జాలుఁ ♦ దలపై వచ్చున్. ౬౨౦

ఉ. పెక్కురుసాధువుల్ జగతిఁ ♦ బెద్దయు ధర్మరతాత్ము లయ్యునుం
దక్కినవారిదోషమునఁ ♦ దారు నశించెద, రట్లు నేను నీ
మ్రుక్కడి సేతలం జెడుట ♦ రూఢియ, నీబడి రాను నేను, నీ
యిక్కృతి నీ కభీష్ట మగు ♦ నట్లు జరింపుము, నన్ను వీడుమీ. ౬౨౧

కం. రాముఁడు నిస్తులసత్త్వో,ద్ధాముఁడు పటు తేజుఁ డధిక ♦ దర్పస్థైర్య
స్థేముఁడు రాక్షసలోకవి, రాముఁడు గా నేల నీకు ♦ రావణ చెలుపన్. ౬౨౨

ఉ హామికతోడ నాదశేర ♦ ధాత్మజులన్ మనచుప్పనాతి దా
నే మని డాసె? నంతఁ జన ♦ కీను మెయిం బెరరేచి నాఖరున్
స్తోమముతోడ వాఁడు చని ♦ దొమ్మి యొనర్చి గతించె రాముచే,
రాముఁడు చేసినట్టియప ♦ రాధ మ దేదియొ పల్కు రావణా. ౬౨౩

కం. చుట్టములహితముఁ గోరుచుఁ, బట్టుగ నాయాడుమేలు ♦ పలుకులు చేఁదై
తట్టిన రాముని చే నని, గిట్టెదు సహబంధుమిత్ర ♦ కీర్తిగ ననినన్. ౬౨౪

కం యుక్తంబు శుభమము నగు,తూ న్క్తిని గొనఁడయ్యెఁ దనకె ♦ శుభ మని మరణా
సక్తుం డౌషధములను వి,రక్తిని గ్రహియింపనట్లు ♦ రావణుఁ డాత్మన్. ౬౨౫

రావణుఁడు మారీచునిఁ బరుషంబు లాడి బలాత్కరించి తోడుపడ నంగీకరింపఁ జేయుట.

కం. ఈ యొప్పున నయహితవా, చాచతురత బోధ సేయు నచివాగ్రణి మా
రీచు విధిచోదితుఁడు ఋణ, దాచరపతి పరుషఘణితిఁ దా ని ట్లనియెన్. ౪-౨౬

శా. మారీచా! నిను నెవ్వఁ డీకథల సంభాషింపఁగాఁ గోరె? నో
రారం బ్రేలితి వేలరా చవుట బీజావాప మోనాఁగ వ్యా
హారంబుల్? మనుజుండు మూర్ఖుఁడును భీపాత్ముండు రాముండు; నా
యూరాజన్యు నెడాటవుంబనులు నీవా నేస్తు భేదింపఁగన్. ౪-౨౭

ఆ. ఆఁడుదానిమొఱుగు లాలించి రాజ్యంబుఁ, దల్లిఁ దండ్రి హితవి తానములను
విడిచి తత్క్షణంబ నడచు చరణ్యంబు, లందుఁ జొచ్చె నెంతమందుఁ డతఁడు.

కం. నీవ కన ఖరనిహంతకు, భూనరతనయునకుఁ బ్రాణములకుం బ్రియ యూ
ర్మీవైదేహి గ్రహించెద, నీవళమా త్రిప్ప నాదునిశ్చితబుద్ధిన్. ౪-౨౯

ఉ. వాసపుఁ డాదిగా విబుధవర్గము లైన మదుద్యమంబులఁ
వీసమునంతఁ ద్రిప్ప వన నీ వటరా ననుఁ జక్కదిద్దఁగా?
వాసి గుణంబు దోషము నుపాయ మపాయము చెప్పు మన్నఁ గా
దే సచివుండు చెప్పఁదగుఁ దెల్విగఁ గార్యవినిశ్చయంబునన్? ౪-౩౦

కం. ఇది యె ట్టని ప్రభు వడిగిన, బ్రదుకం గాంక్షించుమంత్రి బద్ధాంజలి యై
మదిఁ గలరీతి నణంకువ, విదితము సేయంగఁ దగును వెర వొనరంగన్. ౪-౩౧

కం. హితమును మృదుపూర్వము స, ప్రతికూలము శుభము నైనవాక్యముచేతఁ
బతికి వివరింపఁ దగు స, మ్మత మగుగతి మంత్రి వినయమండనయుక్తిన్. ౪-౩౨

కం. మానాస్థా డైనభూపతి, మానవివర్జితము లైనమహితశుభోక్తుల్
వీనులఁ బెట్టఁ డదెంతటి, మానిసి వచియించె నేని మారీచుండా. ౪-౩౩

ఆ. వాసవాగ్నిసోమభానుజవరుణుల, విక్రమాఢ్యములును విపులసౌమ్య
దండములుఁ బ్రసన్నతయుఁ దాల్చు భూపతి, యెల్లవేళఁ బూజ్యుఁ డింతనిజము.

ఉ. నీవును ధర్మముం దెలియ నేరక కేవల మోహితుండ వై
యేనియొ కాఱు లాడెదవు హీనమతీ! పనిపొంచె రాఁగ, ని
న్నీ విషయంబునం దడిగె నెవ్వఁడు కీడును మేలు? నీకృతిఁ
నీ వొనరింపు సాహ్య మని నే వచియింప ని చేల ప్రేలఁగన్? ౪-౩౫

సీ. వినుము నీసాయంబు విధము నచించెద, రజతబిందువులచే రమ్య మైన
బంగరుజింక వై రంగుగ రామాశ్ర, మముపొంత రాముని చుహిళ్ళె యెదుటఁ

దిరుగు చుండుము నీదు♦తీరుఁ గనుంగొని, విస్మయపడుచును ♦ విభునితోడఁ
బద్మాయతాక్షి నిట్ట ♦ బట్టి తెమ్మను నంత, దవ్వుగఁ గొనిపోయి ♦ దాశరథిని
తే. జానకీ లక్ష్మణా! యని ♦ చావుకూత
రామవాక్యానురూపంబు♦గా మహీజ
వినఁగ వేయుమ యద్దాన ♦ వికల యగుచు
మెలఁత రాముని జూడ సౌ♦మిత్రి బనుచు. ౬౩౬

కం. సౌమిత్రియు సౌహృదమున, రాముని నెమకంగఁ బోవు ♦ రాకొమరులు పో
రామునిరామ హరించెద, నామఘవుఁడు శచినిబోలె ♦ హాయిగ నేనున్. ౬౩౭

తే. ఇంతమాత్ర మొనర్చి నీ♦ వేగవయ్య, యిచ్చ మెయి నర్ధరాజ్యంబు ♦ నిచ్చువాఁడ
ముందు నీ వేగు కార్యసం♦పూర్తిపొందె, నిన్ను నెనుకొందు రథమున ♦ నిర్జరారి.

కం. వంచించి రాము సీత గ్ర♦హించి రణముమాట లేక ♦ యేగెద సుఖ నై
యించుక సేపున లంకకుఁ, గొంచెపుఁబని దీని నీవు ♦ గూర్పక యున్నన్. ౬౩౯

ఉ. కూరుచువాఁడ మృత్యువును ♦ గొబ్బున, నీ కిది సమ్మతంబయే
గోరిక సంఘటింపు, మటు ♦ గూడ దటంచును బ్రేలెదే బలా
త్కారమునన్ ఘటించెదవు ♦ తప్పదు, తెల్విని దెచ్చుకో, సుఖో
దారత నుందు రే బ్రతికి ♦ ధారిణిపవ్రతికూలభాషణుల్? ౬౪౦

కం. అట కేగ సందియము మృతి, యిటఁ బ్రేలుచు నున్న ధ్రువము ♦ మృత్యువు నాచే
నటు మేలో యిటు మేలో, పటుమతి యోజించి కార్య ♦ పరుఁడవు కమ్మా. ౬౪౧

మారీచుఁడు రావణు నిందించుట.

కం. అని రాజకరణి ముద లిడ, విని మారీచుండు పరుష♦వికటోక్తుల న
ద్దనుజాధిపునకు ననియెం, గనఁగాఁ బ్రతికూల మైన♦గతి నీగతిగన్. ౬౪౨

సీ. పుత్రభృత్యామాత్య♦మిత్రాన్వితంబుగాఁ, జేటు గూర్చెడి యిట్టి♦చెనఁటిపనిని
రావణా! యేపాపి♦రా నీకు బోధించె, సుఖముగా నీ వుంట ♦ చూడఁజేక
యేకుచ్చితుఁడొనీకు♦మృత్యువక్త్రముఁ జూపెఁ, బడుపొమ్మటంచు ను♦పా రుమునను
బలహీను లగుభన♦త్పరిపంథు లి ట్లీవు, బలవద్విరోధాన ♦ భంగపఁడఁగఁ
ఆ. దలఁపుఁ గూర్చినారు ♦ తెలియంగ లే వది, హితముఁ జెప్పసట్లు♦హీనుఁ జొవఁడొ
నీదుకూళ నేఁత ♦ నీవ నశింపఁగఁ, గోరుచున్నవాఁడు ♦ కుటలబుద్ధి. ౬౪౩

శా. లేరా నీకు సమాత్యవర్యు? లిటు తె♦ల్విం బాసి వర్తించు నిఁ
గారా దంచు వచింపరా? హితముఁ బ♦ల్కం జూడరే వారలే
లా రక్షోధిప? భూమి నింకఁ గల రే ♦ ప్రాణాన? దుర్మార్గసం
చారుఁ భూపతి దిద్దనట్టిసచివుల్ ♦ చాకున్నఁ గీడాఁ దుదిన్. ౬౪౪

కం.జగపతి ప్రసన్నుఁ డైనను, మొనయును ధర్మార్థకామ♦ములు సచివులకుఁ
దనుమఁ విపర్యయమునఁ బ్రజ, వనటం బడు మంత్రుల కవి ♦ వ్యర్థంబు లగున్.

తే. రాజమూలంబు విజయధ♦ర్మంబు లగుట, రక్షితవ్యుండు సర్వదా ♦ రాజవరుఁడు
క్రూరుఁడవినీతుఁడును బ్రతి♦కూలుఁ డైన,నృపతియొట్టులురాజ్యంబు♦నేలఁగలఁడు.

కం.క్రూరులు ప్రధాను లైనను, భూరమణునితోడఁ గూలి♦పోదురు తారుఁ
సారథి మందుం డైనను, వారువములు వానితోడఁ ♦ బడు గుంతలలోన్. ౪౪౭

ఉ. పెక్కురుసాధువుల్ జగతిఁ ♦ బెద్దయు ధర్మరతాత్ము లయ్యునుఁ
దక్కటివారిదోషమునఁ ♦ దారు నశింతురు బంధుయుక్తు లై
నిక్కిన భూవిరుద్ధమతి ♦ నిష్ఠురుఁ డై పతి రాజ్య మేలినఁ
నక్కలు గాచుమేక లన ♦ నాశము బొందెడువారు లోకులున్. ౪౪౮

ఉ. నాయెద నాకుఁ గాఁగ వ్యస♦నంబు జనింపదు నమ్ము కాకతా
లీయముగాఁగ వచ్చినబ♦లిష్ఠపుఁ జేటున, కీవు మూర్ఖతఁ
న్యాయముఁ దప్పి యింద్రియజ♦యంబు గణింపక దుర్మనీష న
త్యాయతసేనతోఁ జెడెద ♦ వంచుఁ దపించెదఁ ద్వన్నిమిత్తమై. ౪౪౯

కం.ననుఁ జంపి రామచంద్రుఁడు, నిను వెంటనె చంపుఁ జుమ్ము ♦ నిక్కము నీశ
స్తునిచేఁ దునుమంబడి యో,దనుజకులాధీశ నేను ♦ ధన్యుఁడ నగుదున్. ౪౫౦

ఉ. ఆరఘురాముకంటఁ బడి ♦ నప్పుడె చచ్చినవాఁడ నేను, నీ
వారమణిఁ హరించి హతుఁ ♦ డయ్యెదు నమ్ముము బాంధవాళితో,
వారిజనేత్ర నెత్తికొని ♦ వచ్చితి వేనియు నీ వ చేడ నీ
యూ రది యేడ రాఘవకు♦లోత్తము లెక్కడ నే న దెక్కడన్. ౪౫౧

వసంతతిలక. నీమేలు గోరి యిటు ♦ నేను హితంబుఁ బల్కఁ
నామాట నీ వెదస♦నాదృతిఁ జేసె దయ్యో
యే మందు రావణ ను♦పాధ్యవాక్యం
బేమాడ్కి మృత్యుగతుఁ ♦ డేర్పడ నాలకించున్. ౪౫౨

చం.అని యసురేశ్వరుం గని భ♦యంబునఁ బోడము లెమ్ము రావణా
ధనురసిబాణపాణి వసు♦ధాతనయాపతి మద్విధోద్యముఁ
గనుఁగొన నిట్టనిల్వ్విన ది♦గ్గాలునఁ జావఁ గలాఁడ, రామచం
ద్రుని ననిఁ దాఁకియుం ననుల♦తో మరలం గలవాఁడుఁ గల్గునే. ౪౫౩

తే. దండధరదండమున నిహ♦తుండ వైన, నీకు నాకును సరిపోయె ♦ నేస్త మిచటఁ
జేటుకాలంబునకుఁ దగు♦చెనఁటిబుద్ధి, జేసి చెడిపోవుని న్నేమి ♦ చేయుదమ్మ.

తే. నాయనా యిదె పోవుచు♦న్నాఁడ నీకు,స్వ స్తి యగుఁగాత మనినను ♦ సంప్రహృష్ట
చిత్తుఁ డై పల్కు-రాక్షస ♦ శేఖరుండు, దనదుకొఁగిటఁ జేర్చి యా♦తనిని దమిని.

శా.సైరా యిట్టులు మాటలాడ వలదా ♦ శౌండీర్యయుక్తంబుగా
నారం జూచిన మద్భచస్సరణిగా♦హా యిప్పు డై తీవు పో
మారీచుండవు పూర్వ మెన్నఁడవొ, మా♦మారీచుఁ డట్లాచు నే,
యారోహింపుము రత్నభూమితమదీ♦యస్యందనంబు-వెసన్. ౬౫౬

రావణమారీచులు పంచనటికిఁ బ్రయాణ మగుట.

ఉ. నచ్చెద నేను దోస, యట ♦ నచ్చి ధరాసుత మోసగించి నీ
యిచ్చను బొమ్ము, నేనును మ♦హీసుత యొంటిగ నుండ బల్మి మో
జిచ్చెర సంగ్రహించికొని ♦ చేరెద లంక, నటంచుఁ దద్రథం
బచ్చలపాది యెక్కి చనె ♦ నా శ్రమమండలి దాఁటి చయ్యనన్. ౬౫౭

చం.చని చని రాక్షసేశ్వరుఁడు ♦ శైలసరిద్వనభూరిరాష్ట్రవ
త్తననగరంబులం గడచి ♦ దండకలో రఘురామునాశ్రమం
బును గని తేమ డిగ్గి కర♦ముం దనకేలఁ గదించి మిత్రుతో
ననియె నరంటిచెట్లు గల♦యద్దియె రామునివాస మోసఖా. ౬౫౮

మారీచుఁడు మాయామృగం బగుట.

సీ. మనము వచ్చినయట్టి♦పనిని గా నిన్నన, ననఘుమణీంద్రశృం♦గాగ్రములును
దెలుపు నల్పును గల♦లలితముఖంబును, గెంపమ్మికలఁ్డా ♦ లంద మైన
యాస్యంబు నింద్రనీ♦లాభ శ్రవణములు, కించిత్కృష్ణన్నత♦గ్రీవ మొనరి
నీలదళాధరం ♦ బోలిఁ గుం దేందువ్రాభంబు నుదరంబు ♦ నబ్జకేస

తే. రములఁ బోలెడివీఁపు పా♦ర్శ్వము మధూక
కాంతి వైమార్యనిభఖుర♦గణము సుతను
జంఘలును గల్గి వాసన♦చాపతుల్య
మూర్ధ్వపుచ్ఛంబు మెఱుఁగుల♦యొప్పు గలిగి ౬౫౯

కం.నిమిషంబున మారీచుఁడు, రమణీయం బైనహరిణ♦రాజం బగుచుఁ
గ్రమముగఁ దిరుగుచు రామా,శ్రమముఁ్ వెలిఁగించె నాయ♦రణ్యమునంతన్.

ఉ. జానకి బేలుపుచ్చ దను♦జప్రవరుం డట లేఁజిగుర్లుక్
మానుగఁ ద్రుంచు, లేఁగవ♦నం జరియించు, గ్రసించు, వెండి రం
భానవగేవాకంబుల న♦మందగతిఁ్ విహరించుఁ, దన్ను న
బ్జానన చూడఁగల్గుతల♦మందు యథామతి సంచరించెడున్. ౬౬౧

కం.పఱచుఁ్ దవ్వులఁ గఱచుఁ్, గఱచుఁ్ మృగయూథములను ♦ గలయుఁ్ భ్రమనికిఁ్
వెఱచుం జను మరలుఁ్ వా,తెఱచుం బన్నుండు కొన్ని ♦ తెరువులయంతన్.

కం. ఆశ్రమముఁ జేర వచ్చుఁ, మైశ్రమము హరించునట్లు ♦ మహిఁ బచ్చికపై
విశ్రమ మొనరఁ బరుండు గ, తశ్రమ మైనట్లు లేచి ♦ తటుకునఁ బోవున్. ౬౬ 3

కం. పలురంగుల మెయిబిందులు, తళుకొత్తఁ చివాలటంచు ♦ దాఁటుఁ దోఁటఁ
నిలుచుం దరలుఁ మరలుం, దొలఁగుఁ మలఁగుఁ హారంగు ♦ దోరము గాఁగన్.

ఉ. మండలనుండి వచ్చు నవ♦మండలచిత్రగతిం జరించు నా
సుందరి చూడ నిట్టటులు ♦ చూచును నిట్లు చరింపఁ గానసం
బందలియన్యజంతుచయ ♦ మాదట డాసియు మూరుకొంచు వే
చిందఱవంద నై భయము♦చేఁ బఱచుఁ దశదిక్తటంబులన్. ౬౬ 4

కం. మృగవధరతుఁ డయ్యును నా, మృగలోచన మోసగింప ♦ స్పృశియించును ద
న్మృగముల మఱుఁ గిడుచును నై, జగుణముఁ దత్కాలమంద ♦ జానకి నెమ్మిన్.

జానకి మాయామృగంబును జూచుట.

కం. కుసుమావచయక్రీడా, లసమాన యశోకచూత♦లాలితసుమనో
విసరంబులఁ గోయుచు నా, యసమానమృగంబుఁ గాంచి ♦ యబ్బుర పోయెన్.

తే. హరిదంతోష్ఠి విస్తృత♦హసితనేత్ర
స్నేహపూర్వంబుగాఁ జూచెఁ ♦ జిత్రమృగము
మదిరలోచన తనుఁ జూచి ♦ ముదము గొనెడి
కొలఁది నదియును వింతవే♦డ్కల నొనర్చు. ౬౬ 5

తే. పసిఁడి వెండిజిగుల్ మీఱు♦స్రక్క లమరఁ, గాన వెలిఁగించుచిత్రమృ♦గంబుఁ గాంచి
రండు రం డని సతి పిల్చెఁ ♦ బ్రాణనాథు, సంభృతాయుధు లక్ష్మణు ♦ సత్వరముగ,

శా. చేర నచ్చి సుమిత్రపట్టి కని యా♦జింకం గడుఁ శంకచే
శ్రీరాముం గని యిట్లు వాకొనియె, మా♦రీచాసురుం డీతడా
కారం బూని మునీశపాళి మృగయా♦కాంక్షాగతోర్వీశులఁ
గ్రూరుం డై వధియించు నీయడవిఁ గా♦కుత్థాన్వయగ్రామణీ. ౬౬ 6

కం. మాయావి యల్లయసురుఁడె, మాయామృగరూప మెత్తి ♦ మలయును గంధ
ర్వాయతపురి యట్టిది యీ, కాయము నిక్కంబు గాదు ♦ కంజదళాక్షా.

సీత మాయామృగంబును బట్టి తెమ్మని కోరుట.

ఉ. కంటిమె వింటిమే కనక♦కాంతిమణీమయ మీమృగంబు, నా
కంటికిఁ జూడ మాయ యనఁ♦గా, శుచిహాసిని భర్తఁ జేరి వా
ల్గంటి మఱింది నాఁగి నిజ♦కాంతునితోఁ మృగచర్మమందు వో
నంటినమక్కువం బలికెఁ ♦ బ్రాణధవా! వినుమా గొల్పెదిన్. ౬౬ 7

ఉ. దాని మహోభుజా! లఘువి♦ధంబునఁ బట్టుము, కేలి కౌను, నీ
కానసమందుఁ జూడమె మృ♦గంబులభల్లుకికన్నరాళులఁ
వానరచామరంబులను ♦ వానికి నీమశోభగల్గెనే?
కానము దీనితుల్య మగు♦కాంతమృగంబు నిజంబు వల్లభా. ౬౨౩

ఉ. జింకలు లేవె లోకమునఁ ♦ జిత్రమృగంబుల నెన్ని చూడ, మీ
పొంకపువన్నెయుం జనవు♦పోణిని కంటిమె దేనియందు? న
ల్వంకల మేనికాంతులు ద♦శంబుగఁ జల్లుచుఁ గానలోన నే,
ణాంకునిఁబోలి యున్నది ప్రి♦యా! దయ దానిని బట్టి తేఁగదే. ౬౨౪

తే. ఓర రూపంబు బళిబళీ ♦ యారె లక్ష్మి, స్వరమునంపద బళిర ప్ర♦శస్త మనఘ
మద్భుతం బైనయీలేడి ♦ ప్రాణనాథ, లాగుచున్నది నామది ♦ బాగుగాను.

ఉ. జీవముతోడఁ బట్టుపడఁ ♦ జిత్రము గల్గునె దీనికంటె నొం
డావలఁ, గాననస్థితి స♦వ్యాప్తము చెందఁ బురంబుఁ జేర మో
దావహభూషణం బగుచు ♦ నంతిపురంబు నలంకరింపదే
భానననేసి చూడుము నృ♦పాలశిరోమణి! మద్వచస్థితుల్. ౬౨౬

కం.భరతునకుఁ మీకును నా, కరయుము మాయత్తలకును ♦ వ్యక్తంబుగ నీ
హరిణము విస్మయజనకము, పురుషోత్తమ దీనిభంగి ♦ బుద్ధిం గనుమీ. ౬౨౭

తే. ప్రాణములతోడ నియ్యది ♦ పట్టుపడక,పోయినను దీనిచర్మ ము♦మేయముదముఁ
గూర్చుఁ బచ్చికబ్బసిమీఁదఁ ♦ బర్చి దీనిఁ, గోర్కిచేసెద నీతోడఁ ♦ గూరుచుండ.

చం.అది యిది లేదు గాపలయు ♦ నంచుఁ బతిన్ వ్యథపెట్టు పెంతయుఁ
నుదతికిఁ గ్రూరమైనపని ♦ నుమ్ము, మదాశయ మిద్ది, యైన ని
య్యది తనమేనికాంతిఁ గడు♦నచ్చెరువుఁ ఘటియించె నా కనఁ
విదితపరాక్రముండు మృగ♦విస్మయకారణవర్ణశృంగముల్ ౬౨౯

కం.కాంచనరోమంబులు ర,త్నాంచితశృంగములు నీర♦జాప్తప్రభయుఁ
మించినసనక్షత్రంబుల,సంచును వెర గొల్ప మిగుల ♦ సమ్మదపరుఁ డై. ౬౩౦

శ్రీరాముఁడు లక్ష్మణునకు సమాధానముఁ జెప్పుట.

కం.సీతావాక్యము విని మృగ, రీతిం గని యాసపడుచు ♦ శ్రీరఘుపతి భూ
జాతావ్రచోదితుం డై, భ్రాంతం గని యిట్టు లనియెఁ ♦ బరమముదమునన్.౬౩౧

ఉ. కంటివె లక్ష్మణా! ధరణి♦కన్యకకుం గలజింకయాశ, మీ
నంటిమె యిట్టిరూపమును ♦ గల్లుమృగం, బిఁకఁ గల్ల నేర్చు నే,
వింటిమె నంకనంబునఁ గు♦బేరవనంబున నైన నుంట, మి
న్నంచెను దేజు హాటకన♦మంచితబిందుకబృందరమ్య మై. ౬౩౨

తే. రోమములు ప్రతిలోమానులోమమునను
గొనబు మీఁదెడి నావలించినను వెడలి
మేఘమున నుండి వెల్వడు మెఱుఁగువోలె
నగ్నిశిఖవోలు నాలుక ♦ యాననమున. ౬౮౩

తే. ఇంద్రనీలసమంబయి ♦ యెసఁగు మోము, శంఖముక్తానిభం బగు ♦ జఠరసీమ
మేలిసొంపర్యములదీవి ♦ మృగముఖీవి, యై నిమానసమును హరి♦యింప లేదొ.

కం. నానారత్నమయము జాం,బూనదశుభవర్ణకలిత♦ముక్తాపంబుక్
మానుగఁ గనఁ గరఁగదె యే,మానసమును గాల సీత♦మా టేమిటికిన్. ౬౮౪

సీ. ఆమిషార్థము విహా♦రార్థంబు మృగముల, ధానుష్కు లైనట్టి♦ధరణిపతులు
మృగయాభిరతిఁ ద్రుంత్రు♦పృథ్వీశ లేంద్రులు, ధాఁపువు ల్మణిహేమ♦ధననిచయము
లాఖేటమునఁ గాదె ♦ యూర్జింత్రు శుక్రసం,కల్పకల్పితావస్తు♦కాండము లన
వసుధేశ్వరునకు స♦ర్వంబును వనమునఁ, గలిగినదే కిదా ♦ లలితచరిత

తే. యర్థకాముకు లెట్టిప♦దార్థమందు, నాసచేతను వనచారు ♦ లగుచు దాని
సంగ్రహించెదరో యట్టి ♦ శాస్త్రవేత్త, లైనవిబుధులు డానినే ♦ యర్థ్యమంద్రు.

కం. ఈమృగపతిశాకాంచనమయ, మామహితాజినమునందు ♦ నవనీసుతయుక్
దా మేలుపడియె నాతో, సామిత్రీ! కూరుగుండె ♦ సస్మృహమారిన్. ౬౮౨

కం. మృదులతఁ బ్రసిద్ధిగాంచిన, కదళీప్రియకీప్రవేణి♦కాచర్మముక్
విదిత మగుమేషచర్మము, మదిఁ జూడుము దీనితో స♦మానం బగునే. ౬౮౨

కం. ధారిణి యీమృగరత్నము, తారాపథమందు నెలుఁగు♦నైనతహరిణం
బీరెండు నాకుఁ జూడఁగా రమణీయములు దక్కు ♦ గావు నిజముగన్. ౬౮౬

శ్రీరాముఁడు లక్ష్మణుతో మారీచుమాయయేని
మాయామృగం బవశ్యనధ్యం బని చెప్పుట.

ఉ. నీవు వచించినట్టు రజ♦నీచరమాయయ యేని దీని దు
ర్భావన మడఁగఁ జంపుటయె ♦ భవ్యము చూ, యిటు తాటకేయుఁడే
కావలుఁ డై ముసీశ్వరజి♦ఘాంసువు నై చరియించుచుఁ సృపా
లావళి రాఁగ వేఁటలకు ♦ నట్టె నధించును వారి వంచనన్. ౬౮౦

ఉ. ఏవున దీనిఁ జంపుటయె ♦ యెంతయుఁ గార్యము పూర్వ మిందు వా
తాపి యనంగ రక్కసుఁడు ♦ తాపసగర్భములందుఁ జొచ్చి యా
లోపలనుండి తేలువలె ♦ లూనతదీయపిండుఁడౌచు శీం
సాపరుఁ డై చరించు చవ♦సానమునం దొకనాఁ డగస్త్యుచేన్. ౬౮౧

కం.భక్షింపంబడి యాతఁడు, కుక్షి వెడలి భీవ నున్నఁ ♦ గుంభభవుం డా
రాక్షసునకు ననియెఁ హృన,యక్షోభముగాఁగ నగుచు ♦ నమరవిరోధీ! ౯౯౨
తే. నరకు నేయక బ్రాహ్మణ♦సంతతులను, నీదు తేజంబునను జంపి ♦ నిష్ఠురతను
బాపచరితుండవైతి వి♦ప్పాట నీవు, జీర్ణ మై పొమ్ము నాగర్భ♦సీమ ననియెఁ. ౯౯౩
కం.ఈతండును జూడఁగ నా, వాతాపిని బోలఁడా యవశ్యము ఘటసం
జాతునిచే నతఁ డీల్గిన,భ్రాతిని నాచే నితండు ♦ పైపడి చచ్చున్. ౯౯౪
కం.సన్నాహంబున జానకిఁ, బన్నుగ రక్షింపు మీవు ♦ పదిలంబుగ నీ
కన్నియపై నున్నవి మన,రున్ని ప్రయత్నములు కావు♦మా సతి శ్రద్ధన్. ౯౯౫
కం. ఈమృగమును వధియింపఁగ,నో మెలపునఁ బట్టుకొనఁగ♦నో నేఁ బోదుఁ
సౌమిత్రి! కంటె జానకి, యీమృగచర్మంబుఁ జూచు ♦ వ్యామోహంబున్. ౯౯౬
ఉ. కావున నొక్క-శాతతర♦కాండమునఁ బారిణంబుఁ ద్రుంచి నే
నావరచర్మముం గొని ర♦యంబున వచ్చెద,నంతదాఁక నీ
తావరవర్ణినిఁ మిగులఁ ♦ దత్పరతం గడు నప్రమాద మే
ధావిభవంబు మీఱఁగ స♦దా పరిరక్షఁ యొనర్పు తమ్ముఁడా. ౯౯౭
మత్తకోకిలము. దశుఁడుఁ దృఢసత్త్వుఁడుఁ మతి♦ధైర్యయుక్తుఁడు లక్ష్మణా!
పక్షీరాజు జటాయు వియ్యెడ ♦ బాసనై చరియింపఁగా
రక్షణంబు ఘటింపుమీ యుడు♦రాజబింబసమాస్యకుఁ
దీక్షఁ బూని ప్రమాద మేది ప్ర♦తిక్షణంబును శంకి నై. ౯౯౮

శ్రీరాముఁడు మాయమృగము వెంటఁ బోవుట.

కం.అని మున్వింపులవిలుఁ గొని, కనకక్ష్మాభృద్వరముఁ ♦ గనుదోనలును న
మ్మనుకులుఁడు కట్టుకొని వెస, జనె మాయామృగముఁ బట్టు,సంరంభమునన్.
ఉ. వింటిని గేలఁ బూని వెసు♦వెంటను వచ్చెడురాముఁ జూచి లో
డంటమలాడ గుండెలు త♦టాలునఁ గన్పడ కేగి వెండియుఁ
గంటికిఁ దోఁప దూరముగఁ ♦ గాంచి రఘూత్తముఁ డుగ్రవేగుఁ డై
వెంటనె కూడఁబాఱి నది ♦ వృక్షచయంబుల డాఁగుఁ దోఁచెడున్. ౨౦౦
సీ. చేపడె నిదె యని ♦ వే పట్టఁ బోయినఁ, జేంగున మెలపునఁ ♦ జొక్కలించు
గడుదవ్వు చనె నిది ♦ గడు సంచు నిలిచినఁ, దారసంబున నటఁ ♦ దారు చుండుఁ
బరువువాఱుచు దీనిఁ ♦ బట్టెద నని పాఱిఁ,బొదలలోపలఁ దూఱి♦యొదిఁగియుండుఁ
జిక్కెఁ బో యిది యని ♦ చే చాఁపఁ బోవఁ జి,వుక్కున నొక్కవైపు ♦ 'చిక్కకుఱుకుఁ
తే. దోఁచుఁ దోఁపకుండు♦దూరంబుచను డాయు, నెదురు వచ్చు మిగుల♦బెదరి చూచు
మాఱు మొగము పెట్టు ♦ మాటాడు తారాము, లేఁతగనవ్వు మేగు♦లీలఁ గిసుగు.

మాలి. కనఁగఁ గనఁగఁ గాంతుల్ ♦ గ్రక్కుచుఁ నిల్చు ధనుష్కో
టి గనుచుఁ గనుచుఁ బొలు ♦ న్దవ్వుగాఁ జిక్కకుండఁ
మునుఁగు వెలను బాణం♦బుం గనుఁ మింట నాడఁ
వనుల దరుల డాఁగుఁ ♦ వంచనఁ గాసి మ్రాఁగుఁన్. ౭౦౨

సీ. వెలుచేఁ బో యని విల్లు♦మఱుఁ గిడి డాయంగఁ,దిన్నతిన్నగ మునుఁ♦మున్నువోవు
జంపెదఁ గా కంచుఁ ♦ జూపంబుఁ దీసిన, బెదరినభంగిఁ గు♦ప్పించియెగయుఁ
దనవెంట వచ్చెడు♦జననాథుఁ జూడని,యట్టు లై పచ్చిక ♦ నాడుచుండు
రద్దు సేయక పొంచు♦రాములీలాగతి, నోరచూపులఁ జూచు ♦ నొంటికంట

ఆ. మఱుఁగుఁ జేరు బయల ♦ మెలయును మబ్బుల,నడిమిచందురుండు ♦ నాఁగ నిట్లు
తాన వచ్చి కొంత ♦ కానరాక యెకింత, నేఁగె దీసికొనుచు ♦ నెంతో వెవ్వ ౭౦౩

సీ. ఒకమాఱు పొదలలో ♦ నొదిగి నట్టులె యుండు, నంచునఁ జేరఁ ♦ వ్వలిగి యుండు
నొకసారి నేలపై ♦ నొయ్యనఁ బన్నుండుఁ, జే సాఁచునంతలోఁ ♦ జిక్కకుండు
నొకతూరి నాయాస♦వికలత నిలుచుండు, బడలె సం చేఁగఁ గ♦న్పడక యుండు
నొకపారి వింతవే♦డుకల నాడుచు నుండుఁ, బట్టఁ జూచినయంతఁ ♦ బొలు చుండు

ఆ. వికటహరిణ మిట్లు ♦ గికురించి నంచించి, యటమటించి మిగులఁ ♦ దటమటించి
మోసగించి మాయ♦ముంచి తా బేలించి, తచ్చనలను రాము ♦ డవ్వు లాగె.౭౦౪

కం.అంత రుషావినశేత సం,భ్రాంతుం డయి రామవిభుఁడు ♦ బడలిక నిలిచెన్
భ్రాంతమహాపృథుచ్ఛా,యాంతరమున హొదవ్వలమున ♦ నంతిట నదియున్ ౭౦౫

కం.జింకలమందలలోపలఁ, బొంకంబుగఁ గూడి మాడి ♦ పొదలుచుఁ దోఁచెన్
సంకటతలమున రాముఁడు, బింకంబునఁ బట్టఁ బోవఁ ♦ బెల్కుటి యుటికెన్.

ఉ. వెండియు వృక్షషండపద♦వీగత మై కనఁబడ్డ రామచం
ద్రుండు నితాంతరోషమునఁ ♦ ద్రుంచెద దీని నటంచుఁ బూని మా
ర్తండరుచిప్రచండభయ♦దద్రుహిణప్రవినిర్మి తాస్త్ర ము
ద్దండత నారిఁ గూర్చి మృగ♦దానవునిఁ గుఱి చూచి వైచినన్. ౭౦౭



శా.ఆనారాచము తాటకాతనయుమా♦యూదేహముం దూఱి వే
గానఁ వానిద యూహ్యదిం బగుల ఘ♦ట్కారంబుతోఁ జీల్చఁగా
నానాకీళవిరోధి తాటిపొడ వా♦యస్రాహతి న్నిట్టిపా
లై నేలం బడె భైరవారవముతో♦ నల్వాయు వీరీతిగన్ ౭౦౮

చం.మరణముఁ గూరుచుం దనదు♦మాయశరీరము వీడి యెట్టు లా
ధరణిసుతానుజ లక్ష్మణుని ♦ దవ్వుగఁ బంపును, రావణుండు నే

కరణి హరింపఁ గల్గు నల♦కంజదళాక్షి నటంచు యోజనా
పరుఁ డయి యర్ధభంగి రఘు♦వర్యు నెలుంగునుబోలు నెల్లనన్. ౭౦౯
కం.హాసీత లక్ష్మ ణా యని, మాసరగవ మార నఱచి ♦ మనుజాదుఁడు నై
జాసురరూపముతోడ ని,జాసువు ల్విడిచి యవని ♦ నాక్రమ పడెన్. ౭౧౦
తే. హేమమాలి మహాదంష్ట్ర ♦ హేమభూషుఁ, జిత్ర కేయూరమండితు ♦ శితకలంబ
నిహతు రాక్షసరూపు ని♦ర్నిద్రభయన,వేషు రక్తాంగు ఖ్యాతిల♦నేష్టమానుఁ ౭౧౧
మ. కని సౌమిత్రి వచించినట్టి యలవా♦క్యంబుల్ మదిం దోఁపఁగా
జనకాపత్యముపై మనం బరుగఁ గౌ♦సల్యా తృజుం డాత్మలో
ననుజుం డియ్యది తాటకాతనయుమూ♦యల్ పో యటం చెంచె మ
త్తునిశాతాస్త్రనిహన్యమానుఁ డితఁ డా♦దోషాటనాఢుండె యౌ. ౭౧౭
కం.హాసీతా లక్ష్మణ యని, యాసురనాథుండు బిగ్గ ♦ నఱచుచుఁ జచ్చెఁ
భూనుతయును సౌమిత్రియు, నేసందమువార లైరొ ♦ యెలుఁగుఁ వినుటన్.
కం.అని భీతి మేనఁ బులకలు, జనియింపఁగ నొండుమృగముఁ ♦ జంపినమాంసం
బును గొని యాశ్రమభూమికిఁ, జను చుండెను రాముఁ డెంతొ♦సత్వరుఁ డగుచున్.

సీత లక్ష్మణుని రామునకు సహాయుండుగఁ బొమ్మనుట.

ఉ. అక్కడ భర్తృకంఠరసదృ♦శార్తరవంబును నాలకించి య
మ్మక్క! యిదేమి లక్ష్మణ! ర♦యంబునఁ బర్విడు రాముఁ జూడ నా
కక్కట గుండె ఝల్లు మనెఁ ♦ బ్రాణము తత్తఱలాడఁ జొచ్చెఁ దా
నెక్కటి యెందుఁ జిక్కెనొ మ♦ఱేమి ఘటిల్లెనొ యేమి సేయుదున్. ౭౧౩
చం.అఱచుచు నున్నవాఁడు భవ♦దగ్రజుఁ డాతనిఁ గావఁ బోఁగదే
బిఱబిఱ, నాదుతమ్ముఁ డతి♦వీరుఁడు బాసట యౌ నటంచు నె
ల్తెఱఁగున నాసలం గొనెనొ ♦ ధీరుఁడు రాక్షసకోటి ముట్టఁ బె
ల్లుఱి హరిసంచయావృతము ♦ క్రోడవిధంబున నుగ్మలింపఁడే. ౭౧౪
కం.అని చెప్ప లక్ష్మణుండును, దనయగ్రజశాసనంబుఁ ♦ దలఁచి చనకఁ ని
ల్చినఁ గని కుపితాత్మిక యై, జనకతనూజాత యిట్లు ♦ సౌమిత్రి కనున్.

సీత లక్ష్మణునిఁ గోపించి పలుకుట.

శా.సౌమిత్రీ! భవదగ్రజాతునకుఁ గ♦ష్టం బైనయీకాలమం
దేమాత్రంబును సీవు దోడ్పడఁగ నూ♦హింపంగనుఁ లేమి సొ
రా మిత్రాకృతి సంచరించెడిమహా♦ప్రత్యర్థి వం చెంతు దు
ష్కామీ! రాముఁడు నీకు నేచెడుగులం ♦ గావించె నో నంచకా. ౭౧౮

చం.ఎఱిఁగితిలెమ్ము నీతెఱఁగు ♦ లెల్లను లక్ష్మణ! రామచంద్రుచాఁ
గఱి యభిలాష చేసెదవు ♦ కల్మషచిత్తుఁడ! నానిమిత్త మా
మొఱి చెవులారఁగా వినియు ♦ మోహము మై నడు గెత్తి పెట్ట కి
ట్లుఱుక తిరుండ వైతి, విటు ♦ లోర్వమెయిన్ సుజనుండు నిల్చునే! ౭౧౯

ఉ. అన్నకుఁ జేటు గూరుట ప్రియం బగు నీ కెవ స్నేహ మన్నపై
నున్న నిజంబు నీవు వనిఁ ♦ జొచ్చుట ముఖ్యము రాముకై కదా
యన్నిరఘూత్తమప్రాణమున ♦ కాపద వచ్చిన వేళ నేమిగా
న న్నిటఁ గాచి యుండెదు మ♦నంబున జేంకవ యెంత చెప్పినన్. ౭౨౦

కం.భీతహరిణాక్షి యీగతి, భీతహరిణిచందమునను ♦ బెగ్గిలి బాష్ప
వ్రాతములు దొరఁగఁ బలికిన, ట్లాతనయామణిని గాంచి ♦ సౌమిత్రి యనున్.

లక్ష్మణుఁడు సీతకు సమాధానముఁ జెప్పుట.

చం.వదినె! యి ట్టి కష్ట భయ♦పాటునఁ గుందెదు, నీమనోహరున్
ద్రిదశేమనుష్యయక్షఫణి♦దేవవిరోధిపిశాచనాయకుల్
కదనమునందుఁ దాఁకియు ము♦ఖాముఖి నిల్వఁ గలారె? వారికిన్
బ్రదుకులు దీపుగా వె? మఱి ♦ ప్రాణము లంతటిచేఁ దె యేరికిన్? ౭౨౨

చం.ఇటు తగు నన్న నీకు వచి♦యింపఁగ, రాముఁ డవధ్యుఁ డెందు, నె
క్కటి నిను వీడి నాకుఁ జనఁ ♦ గా లెటు లాఁకొడి, ముజ్జగంబు లో
క్కటఁ బయి నెత్తినేని స♦గ్గ్రతిపంథిమహోద్ధురంబునేఁ
దిటముగ రాముఁ డాశుగ తo♦తిం బరిమార్చునను దీర్చు నందఱిన్. ౭౨౩

కం.నమ్ముము నామాటను మది, నిస్తుళముం గనుము దేవి ♦ నీనాథుఁడు శీ
ఘ్రమ్మున మృగముం జంపి సు,ఖమ్ముగ నిట వచ్చు నేల ♦ కళవళపడఁగన్. ౭౨౪

కం.రామునిస్వరంబు గా దది, యేమూఁ మాపియొ రవంబు ♦ నెసఁగించెఁ జుమీ
యే మన గంధర్వనగర, మా మాడ్కిని కలుగఁ జేసె ♦ నాయసురుం డే. ౭౨౫

ఉ. ఇల్లడపెట్టి పోయె నిను ♦ నియ్యెడ రాఘవుఁ, డస్తుహాస్తుప
ల్కెల్లను బొల్లు చేసి యెటు ♦ లేగుదు, వైరము పూని యున్నవా
రల్లఖరుండు చచ్చినది♦యాదిగ రాక్షసు లెల్ల, వారలే
కల్లరనంబు నించెదరు ♦ భూతుకులె సతి యేల చింతిలన్. ౭౨౬

సీత లక్ష్మణుని నిష్ఠురంబులు పల్కుట.

కం.అని సౌమిత్రి వచించిన, జనకతనూజాగ్ర కోప♦సంరక్తవిలో
చనయై పరుషనివాక్కుల, ననియెఁ బ్రతీవాది యైన♦యాలక్ష్మణునిన్, ౭౨౭

ఉ. ఓరి దయావిహీన విన ♦ రోరినృశంస యనార్య వంచకా
యోరి సువంశపాంసన గు♦ణోన్నతుఁ డౌరఘురాముచేటు నీ
కారయ సమ్మతం బిది యు♦ధార్థము ను మ్మటుకానిచోటఁ గ
న్నారఁగఁ గీడు గాంచి యిటు ♦ లాడెదవా చెడుగా దిటంబుగన్. ౭౮

కం. కా దిట్టిది చిత్రము దా,యాదులు ప్రచ్ఛన్న వేషు ♦ లై నిత్యంబుఁ.
లో దయ మాలుచు నీవలె, నోదుర్మతి కీడు నేయ ♦ నులుకరు వింటే. ౭౯

శా. నీవే వచ్చితో కైకయీసుతనయుఁడే ♦ నిన్నంపెనో కాని మా
యా వేషం బిటు లూని నాకొఱక దు♦ష్టా! యెంటిమై నొంటివాఁ
డీ వాత్సల్యపయోధి రాముబడి ఘో♦రారణ్యముల్ సొచ్చి దు
ర్భావా వచ్చితి వీవుదోడ్పడఁగ స♦ద్భావంబునఁ వచ్చి తే. ౮౦

కం. నీకోరికయో మఱి యా,కైకేయీసుతనయుతలఁపో ♦ కడఁ గనుసటరా
యాకమలాక్షునిభార్యను, గైకొందునె యెండువాసిఁ ♦ గలలో నైనన్. ౮౧

కం. రాముండు లేకయుండిన, నీమేనఁ నిలుపుదాన♦నే ప్రాణంబుఁ
సౌమిత్రి! నీవ చూడఁగ, నే మరణించెదను గనుమ ♦ యీనిమిషమునన్. ౮౨

లక్ష్మణుఁడు సీతపైఁ గోపించి రామునొద్దకుఁ బోవుట.

చం. అని వినరానివాక్కు లిటు ♦ లాడిన జానకిఁ జూచి మేనియం
దొనర గగుప్పరోఁజి కరి♦యుగ్గము మోడ్చి జితేంద్రియుండు ప
ల్కెను బదులాడఁగా మనసు ♦ లే దిఁక,దైవత మీవు నాకు, ని
ట్లనుచితనిష్ఠురోక్తి జన♦కాత్మజ వింతలుగావు స్త్రీలకున్. ౮౩

చం ఇది సహజంబు లోకమున ♦ నింతుల కెల్ల, విముక్తధర్మదు
ర్వ్యాదయలు చంచలాత్మికలు ♦ నెంతయుఁ గ్రూరలు భేదకారిణుల్
ముదితలు, కొట్టు గాల్చి చెవి♦లోపలఁ గ్రుచ్చినయట్టు లయ్యెనో
మదవతి నీదుపల్కు రవ♦మాత్రమ యేని సహింప నేర్తునే. ౮౪

ఆ. సాక్షిభూతు లగుచు ♦ సర్వసంచరు, ల్వి నెడివారు గాక ♦ విశ్వమునను
న్యాయవాది నగుచు ♦ న్యాయంబుఁ బలికిన, నన్ను నీ♦నిన చె♦నంటిపల్కు ౮౫

కం. ఛీ పో పాడుగ నీ విపు,డే పాపిష్ఠంబు స్త్రీత్వ ♦ మిల సహజముగాఁ
గోపన గుపువాక్యస్థితు, నీపగిది న్ననున్ననంక♦యించినకతనన్. ౮౬

కం. పోయెద రామునికడ కిపు,డే యబలా! నీకు స్వస్తి ♦ యెసఁగుత దేవీ
యీయటవిదేవతావళి, పాయక రక్షించుఁగాక ♦ పద్మాక్షి నినున్. ౮౭

కం. నాకు నిమిత్తము లెంతయు, భీకరమై తోఁచె రామ♦వీరునితోనే
నీకడకు వచ్చి వైదే,హీ! కందునొ కనఁగలేనొ ♦ యిచ్చట నిన్నున్. ౮౮

చం.అనుచు సుమిత్రపట్టి దను ♦ నాడిన జానకి బాష్పపూరముల్
కనుఁగవఁ గాఱ నేడ్చుచును ♦ గర్ణకఠోరముగాఁగ బల్కఁ నే
దినెవ విషంబు, గౌతమిని ♦ దీఱెన, నే నురిపోతఁ జత్తు, వ
హ్నిని బడుదానఁ, గాక పరు♦షిన్ స్పృశియింతునె కాలిప్రేలనేన్. 23౯

కం.అని పల్కఁ బిగ్గ నేడ్చుచుఁ, దనయుచరము బాఁదుకొనుచుఁ ♦ దనహస్తములఁ
జనకజ యుండిన లక్ష్మణుఁ, డనునయములు పల్కఁ మాట ♦ లాడదు సతియుఁ.౭౪౦

కం.సౌమిత్రి యంతనించుక,కైమోడ్పున నతియొనర్చి ♦ కదలి పలుమఱుఁ
భూమిజఁ గనుచుం గుపితుఁడు, దామది గొల్పకయుఁ బోయెఁ ♦ ద్వరఁ జని నట్టుల్.

రావణుఁడు యతివేషము ధరించుట.

సీ. అది సందుగాఁ గొని ♦ పదిశిరంబులసోఁకుఁ, డాసీత డాయంగ ♦ నరుగ నెంచి
సన్న్యాసివేషంబు ♦ సరగన ధరియించి,శ్లేష్మకాషాయవ♦స్త్రంబుఁ గట్టి
వామభుజంబున ♦ వఱల యష్టి కమండ,లువులు ఛత్రముసిగ♦లును వహించి
పావలు దొడిగి య♦పద్ధాఖీ సోవరు, ల్విడిచి పోవఁగ రవి♦విధులు లేని
తే.సంధ్య నలమెడియురు లన ♦ శశివిహీన, రోహిణిని డాయుగ్రహమునఁ ♦ క్రూరబుద్ధిఁ
గదిసె నాతని రాకకు ♦ త్కోరుహములు, కదల వయ్యె సమీరంబు ♦ మెదల దయ్యె.

కం.వావిరి త్వరఁ బాఱెడిగో,దావరి మెల మెల్లనడిచెఁ ♦ దద్దయు భీతిఁ
రావణుఁ డభవ్యుఁడిటు స,ద్భావపుహసముఁ దృణావృ♦తము కూప మనన్ ౭౪౩

ఉ. తాలిచి ప్రాణవల్లభుఁడు ♦ దవ్వుగఁ బోవుటకై తపించున
బ్బాలను నూత్నచంద్రనిభ♦భాలను బార్వణశీతభానన
నీలసరోజలోచన వి♦నిర్మలపీతదుకూలఁ గాంచి దు
శ్శీలుఁడు కాలుసోవరుఁడు ♦ చిత్రను జేరెడిమాడ్కిఁ దోఁపఁగన్. ౭౪౪

ఆ. పక్షహీన భైన♦పన్నను బోలుమ మేనికాంతి దెసల ♦ మెఱుఁగువెట్ట
నాశ్రమాంతరమున ♦ నాసీన భైయున్న, యొంటిదానిఁ జంచ♦లోపమాంగి.

రావణుఁడు యతివేషంబున సీతయొద్దకు వచ్చుట.

కం.పంచశిరశ్చరావిష్టుఁడు, వంచసమెయి రావణుండు ♦ బ్రహ్మారవంబున్
నించుచుఁ జొం జని యా,చంచలలోచనకు వినయ♦సంగతిఁ బలికెన్. ౭౪౬

కం.రమణీ పీతసువాసిని, రమణీయసుగాత్రవస్త్ర ♦ రాజనిభాస్యా
కమలసుదామాలంకృత,కుంతలినిసలేఁ బెలిఁగ దీవు ♦ కలికి యెవతెవే. ౭౪౭

కం.ధరణివొ కీర్తివొ వెన్నుని,తమునివొ సైవ్వారవరి పుణ్య♦ధన్యనిసతివో
వాణీ సురమునివొ యో,కరిణిగమనా వదింపు ♦ కలహంపంబున్. ౭౪౮

సీ. నీరదంబులు శుచి♦స్నిగ్ధముల్ సమములు, కుట్మలశిఖరులే♦ కుందరదన
నేత్రముల్ రక్తాంత♦నిర్మలదీర్ఘముల్, నీల తారములె వి♦శాలనయన
చారుపీనంబు వి శా♦లంబు జఘనంబు, కరికరాకారముల్ ♦ కలికితొడలు
మిట్టలు వట్రువల్ ♦ మిగులసంహతములు, సంప్రవల్గితములే ♦ స్తనము లబల
తే. తాళఫలనిభములును గాం♦తములు పీన
రోర్ధ్వముఖములు స్నిగ్ధముల్ ♦ యువతి నీదు
విరివిచనుదోయి రత్నప్ర♦వేకభూష
ణాంచితమ్ము దివృత్తుహృ♦ద్వంచకమ్ము. ౨౪౯

కం. చారుస్మిత చారుపతీ, చారువిలోచన విలాస♦సాగర సుకచా
హారిక రాంతమితవల,గ్నా రమణీ సంహతోరు ♦ కఠినకుచాఢ్యా. ౨౫౦

కం. వారక శైవలినీవా♦,పూరము తీరంబుఁబోలెఁ ♦ బొలఁతుక నీవ్రక్
సారెకు నామనమును సరి,సీరుహలోచన హరించి ♦ చెలఁగెదు గదవే. ౨౫౧

ఉ. చూచితి దేవకాంతలను ♦ జూచితి యక్షసరోరుహాక్షులఁ
జూచితిఁ గిన్నరీమణులఁ ♦ జూడ్కికిఁ బండువు సేయువారలఁ;
జూచి యెఱుంగ నోసుదతి ♦ సుందరతావిభవంబునఁ మృగీ
లోచన నిన్నుఁబోలు నొక♦లోలవిలోచన భూతలంబునన్. ౨౫౨

కం. ఓకోమలి నీప్రాయము, నీకోమలతావిభూతి ♦ నీరూపం బా
లోకింప నిచట నడవిని, నేకాంతం బుంట వెట్టి ♦ యెఱ్ఱెడి నాకున్. ౨౫౩

ఉ. పొమ్ము లతాంగి యింటికిని ♦ భూరిభయంకరకామరూపు లై
త్రిస్మరుయామినీచరులు ♦ దీయక యిందుఁ జరింత్రు గాన నీ
విమ్మెయి నొంటి నుండఁ దగ♦వే తగ వే చను రమ్యహేమసౌ
ధమ్ముల నిమ్నటాళి నుది♦తం బగు నీకు నలంకరింపఁగన్. ౨౫౪

కం. వరమాల్యము వరభోజ్యము, నరవస్త్రము వరనరుండు ♦ వర మగు నీకున్
వరమేచకలోచన నా,పరిమాభిప్రాయ మిదియ ♦ పంకజనేత్రా ౨౫౫

ఉ. నిక్కపుదేవకన్య వని ♦ నే మది నమ్మితి రుద్రకాంతవో
నిక్కముగా మరుత్పతివొ ♦ నెమ్మి వచింపుము దేవకిన్నరుల్
మక్కువ నిందు రా రిదియు ♦ మానవభోజులవాస మీట, నీ
వెక్కడి దాన వెక్కటి చె♦లీ యిట నుండఁ గతంబుఁ జెప్పుమా. ౨౫౬

కం. పులులుం గ్రోతులు సింహం,బులుఁ జిఱుతలు నెలుఁగుబంట్లుఁ ♦ బురుకంకంబుల్
దళముగ నిందుఁ జరింపఁగఁ, గలికీ! నీ కెట్లు భయము♦గలుగదు చెపుమా. ౨౫౭

కం. మదయుతములు ఘోరంబులు, మదావళము లిందుఁ బెక్కు ♦ మలయుచు నుండఁ
మదిరాక్షీ మది భయమ్మును, బొందలక యెట్లున్నదాన♦వో కడె చెలువా. ౨౫౮

ఉ. ఎవ్వరిదాన వీవు మది♦రేఖణ! యెవ్వతె వీ విపేటికే
యివ్వని జన్వనీ! తిరిగె♦ దెక్కటి రక్కసమూఁక లెప్పుడున్
గ్రొవ్వున సంచరించు నిటఁ♦ గ్రూరతి, నావుడు విప్రవేషు నా
క్రోవ్వరిఁబోఁడి సత్కృతుల♦ గొబ్బునఁ బూజ లొనర్చి వెండియున్. ౭౫

సీత యతివేషంబున నున్నరావణు నత్కరించుట.

సీ. తరుణి పాత్రకుసుంభ♦ధారి యౌద్విజవేష,సహితు నపాయద♦గ్నునని వాని
ద్వేషింప దుస్సాధు♦ విప్రునిభంగిన, పూజించి యిట్లనుఁ♦ బుష్పగంధి
యిదిగొదర్భాసనం♦బిందుఁగూర్చుండుమీ,యిదె యర్ఘ్యమిదె పాద్య♦మిదిగో సిద్ధ
వనజాతఫలములు♦ త్వన్నిమిత్తం బివి, యూరగింపుము తని♦వార ననుచుఁ
ఆ. బలుకు చున్నయట్టి♦ప్రతిపూర్ణభాషిణి, నానఁ జేంద్రపత్ని♦ నవనితనయ
నాత్మవధముపొం♦చె♦ననురలో♦ కేశ్వరుం, డపహరింప మనసు♦నందుఁ బూనె. ౭౬

తరలము. వనికి వేఁటకుఁ జన్నభర్తయు♦ భ్రాతతోఁ జనుదెంచునా
యనుచు నాలుగుదిక్కులన్ జల♦జాయతాక్షి వసీదిశన్
గనియెఁ గాని రఘూత్తములో పొడ♦కట్టరైరి, యథాస్థితిన్
ననకుజంబులు దోఁచు చుండెను♦ భామచిత్తము కందఁగన్. ౭౭

సీత మాయాయతికిఁ దనవృత్తాంతముఁ జెప్పుట.

ఉ. తన్ను హరించుభావమున♦ దానవనాథుఁడు వ్రశ్న సేయఁగా
సన్నుతశీల వీఁ డతిథి♦ త్రైసురసగ్యుఁడు మద్విధంబు నే
నున్నటు చెప్పకుండినను♦ నుగ్రకుషి శేపియించునో యటం
చెన్నుచు మూర్ఖమాత్ర మెద♦ నిట్లని చెప్పఁదొడంగె వానికిన్. ౭౮

సీ. మిథిలాధినాథుఁ డై♦ ప్రథితమహోర్వీ డొ,జనకావనీశుని♦తనయ నేను
సీత యందురు నన్ను♦ శ్రీరాముభార్యను, సర్వకామసమృద్ధ♦జనసుఖములఁ
బదియు రెండేఁడు లి♦క్ష్వాకులయింటను, గడపితి నేదియుఁ♦ గడమ లేక
యంతటఁ బదియు మూఁ♦డవవత్సరంబున, రామాభిషేకకా♦ర్యంబు పొంచె
తే. రాజు మంత్రులతోడ మం♦త్రంబు సేసి, సర్వసంభారములఁ గూర్పుఁ♦ జతుర కైక
యనెడినృపుభార్యశేనహ్యాద♦యాధినాథుఁ,డైనమామామ నుకృతవ♦శాత్ము జేసి.
కం. నాపతి ప్రవ్రాజనమును, స్వాపత్యం బైనభరతు♦నభిషేకంబున్
భూపాలుని సత్యాత్ముని, నాపఁడతి వరద్వయంబు♦ నాకాంక్షించెన్. ౭౯
కం. తిన నన్నముఁ గొన నీరముఁ, గన నిద్దుర యేమియైనఁ♦ గానిమ్మా రా
ముని నీ వభిషేకించిన, జననాయక నాకు నుసుఱు♦ సరి యింతితోన్. ౭౯
కం. అని పలికెడి కైకేయికి, నసఘుఁడు మామామ సార్థ♦కార్థంబు లివే
లొను మని యెంతయు వేఁడిన, విన దాయిల్లాలు మగని♦విన్నప మేమిన్. ౭౯

కం. ప్రతిభటరహితుం డగునా, పతి కిరువదియేనుసమల ప్రాయం బపు డీ
తీతీఁ బుట్టువాదిగాఁ గన, హితగుణ నా కపుడు పదియు నెనిమిది యేఁడుల్.[1]

సీ. రాఘునాథుంబునఁ బ్రథితుండు జగతిని, సత్యవంతుఁడు గుణశాలి శుచియు
నీరజాతాయత నేత్రుండు నాజాను,బాహుండు భూతావళీహితాత్ముఁ
డట్టినాపెనిమిటి కాలిమచ్చట దీప్ప,నభిషేక మొనరింపఁ డయ్య దశర
థుండు కామాస్తుఁ డై వెండి తండ్రిని డాయ, వచ్చినరాముని బలికెఁ గైక

ఆ. వినుము రాము నీదుజనకునియానతి, భరతునందు రాజ్యభార మునిచి
వని వసింపు మీవు వర్షము ల్పదునాల్గు,జనకు సత్యవాది నలుపవయ్య. ౭౬౫

కం. అని కైకేయి వచియించిన, విని యకుతోభయుఁడునాదు విభుఁ డాపలుకుం
గొని నిశ్చలవ్రతుం డయి, చనుదెంచెఁ జనకు సత్యసంధునిఁ జేయన్. ౭౬౬

తే ఇచ్చునే కాని యొరులచేఁ బుచ్చుకొనఁడు, సత్య మాడున కాని యసత్య మాడఁ
డెట్టివేళల నివియు చూ డిట్ట మైన, రామచంద్రునివ్రతములు బ్రహ్మతేజ. ౭౭౦

సీ. రాముఁ వైమాత్రేయుఁ డై మించు లక్ష్మణ,నామాఁడు శూరతాధాముఁ డన్న
కును సహాయుం డగు ననిలోన విజితారి, యతివృద్ధవ్రతుఁడు ధర్మాత్ముఁ డతఁడు
మా వెంటఁ జనుదెంచెఁ బహితధనుష్పాణి,యగుచు రాముఁడు జటియగుచుఁదపసి
యాకృతిఁ గైకొని యనుజుతో నాతోడ, దండకాటవిఁ జొచ్చె దండితారి

లే. కైక నలనను రాజ్యంబు గరిమఁ బాసి, మేము మువ్వుర మివ్వనీభూమిఁ దిరుగు
చున్న వారము మూర్ఖ మిం దుందు వేని, వచ్చు నాభర్గ వన్యాలిఁ దెచ్చు విప్ర.

కం. తావక నామము గోత్రము, భూవిబుధా! కులము స్వస్థమును నిక్కముగా
నావిష్కృతి సేయు మి టీ,లా విహరించెదవు దండకాటవి నొంటిన్. ౭౭౭

కం. అని తన్నడిగినసీతా,ననజాక్షికి ననియె నుగ్రపర్ణుఁడు గనుగ
ట్టను జేంద్రుఁడు తీవ్రంబుగ, వినవే యోసీత నాచు నృత్తాంతంబున్ ౭౭౩

రావణుఁడు సీతకుఁ దనవృత్తాంతంబుఁ జెప్పి యామెను దుపుక్తలాపుట.

ఉ. ఎవ్వనిపేరు విన్న జగ మెల్లవణంకు సదేవదైత్యమై
యెవ్వఁడు రాక్షసానళుల కెల్లను నాయకుఁ డట్టివాఁడ నో
క్రొవ్విరిబోణి రావణుఁడఁ గోమలి ని న్నగనిసంతనుండియుఁ
బువ్వులుకానిలీలలకుఁ బోదు మనంబు స్వదారపాళివై. ౭౭౪

ఉ. ఎంతటినో పరాంగనలు నేపున నే హరియించి తెచ్చితిఁ
సుందరి! వారి కందఱికి సొంపుగ డేవిరి గమ్ము, నాయ
న్తందిర మాయహాంబునిధి యుధ్యమునఁ నగిమూర్ధ దేశమం
దుం దిర మైనలంక, యటఁ దోయజలోచన! నన్నుఁ బొందుమీ. ౭౭౫

[1] సీతాదేవికి భూమిమీఁద బుట్టినకాలము లాజనకుఁడు విచారించెను. ఆమె భూమిలో ఒ సంవత్సరము లుండెను.

ఉ. అక్కడి భర్మహర్మ్యముల ♦ నక్కడి సుందరనందనంబులం
దక్కడి సౌధవీథికల ♦ నక్కడి చారువిహారభూములఁ
జెక్కువమక్కువం జెలఁగి ♦ పెంపును సొంపు రహింప నుండె దే
నిక్కడి భీకరాటవుల ♦ వేల రుచించెడి నీకు మోహినీ ౨౭౬

కం. నాభార్యవైన నిను స, ర్వాభరణోజ్జేత లైన♦యబ్జాక్షులు శ్ర
ద్ధాభక్తుల భజియించెద, రో భామిని యేను వేవు ♦ రుత్తమకులజల్.[1] ౨౭౭

సీత రావణు నిష్ఠురంబులు పలుకుట.

కం. రావణుఁ డిటులనల్కిన సీ, తాననజాతాక్షి తీవ్ర♦తరరుషఁ జే ర
క్షోవిభుఁ దృణీకరించుచు, నీవిధమున మాఱు పలికె ♦ దృఢమానస యై ౨౭౮

కం. భూమీంద్ర మన నకంపుడు, భాఽసురపతి యుదధినాఁగ ♦ నక్షోభ్యుఁడు శ్రీ
రాముఁడు నాహృదయేశుఁడు, రామానువ్రతను నేను ♦ రాక్షసరాజా. ౨౭౯

కం. శ్రీనుహితలక్షణుఁడు వట, భూమిజపరిమండలుండు ♦ పురు తేజుఁడు స
త్యామితరక్తుఁడు రాముఁడు, రామానువ్రతను నేను ♦ రాక్షసరాజా. ౨౮౦

కం. రాముఁడు నరకేసరి సిం, హామితవిక్రాంతగామి ♦ హారితుల్యుఁడు దే
జోమేదురభుజవంతుఁడు, రామానువ్రతను నేను ♦ రాక్షసరాజా. ౨౮౧

కం. భూమీశకుమారుఁడు సము, సోమసమాననుఁడు సద్య♦శోభరితుండఁ
రాముఁడు జితేంద్రియుఁడు శ్రీ, రామానువ్రతను నేను ♦ రాక్షసరాజా. ౨౮౨

ఉ. చెన్నఁటినక్క వీవు, ననుఁ ♦ సింహి సుదుర్లభఁ గోరువాఁడవా
నన్ను ఖరాంశుదీధితిని♦నా స్పృశియింపఁగ నీకు శక్య మూ?
యిన్నెతి రామచంద్రహృద♦యేశ్వరిఁ గోరుట మందభాగ్యుఁడా
కన్నుల నిప్పె కాంచెదవు ♦ కాంచనపృక్షచయంబు రాక్షసా. ౨౮౩

ఉ. నిష్ఠురదుఃఖధాకుపిత♦నిర్భరవేగమృగేంద్రగూఢపా
ర్శ్వోష్ణకఠోరదంష్ట్రలను ♦ భీకఁగఁ బూనుట, ధారణీధర
శ్రేష్ఠము మందరంబు నఱ♦చే హరియింపఁగ నూనుటల్ సర
జ్యేష్ఠరిపూష్మమాశ్రసతి ♦ నీ వెఱఁ గోరుట యోడురాత్ముఁడా. ౨౮౪

చం. పటుతరకాలకూటవిష♦పానముఁ జేసియు సౌఖ్యరీతిఁ గో
రుట, శితసూచికాగ్రములఁ ♦ గ్రొవ్వున లోచనమార్జనంబు నే
యుట, పెనుబండ కంఠమున ♦ నుండఁగ నంబుధి దాఁట నెంచుటల్
చటులపరాక్రమప్రకట♦సప్తపరిపూత్తముభార్యఁ గోరుటల్. ౨౮౫

కం. కాలాయసశూలాగ్రము, పై లాఁగులు వేయఁగనుట ♦ ప్రజ్వలితాగ్నిఁ
జేలాగ్రంబున ముడుచుట, నాలుక నసి నాకు టగును ♦ నను నీకొనుటల్. ౨౮౬

---

[1] రావణవాక్యములు రండాదులు గ్రహింపవలను. కామోక్తిక నొకటి భక్తియుక్తిగ నొకటి.

కం ఖరకర హిమకరులను నీ, కరతలములఁ బట్టుకొనుట♦గాఁ దలఁపుము భీ
కరశరుఁడగు శ్రీరాముని, పరమప్రియ నన్నుఁ బట్ట ♦ భావించుటయున్. ౭౮౭

చం హరిశృగధూర్తకంబులకు ♦ నంబుధికుల్యలకుఁ బిహంగరా
డ్వరపికవర్ధనంబులకు ♦ వారణయూథక బర్హినుద్ధుల
బరమనురాగ్రకుంజలవి♦భాసితచందనపంకవారులం
బరఁగెడునంతరంబె రఘు♦వర్యునకుఁ బిను నీకు రావణా. ౭౮౮

కం. కాంచన సీసములకు రా, యంచకు గ్రద్దకును గల్గు♦నంతర మీ యా
నంచితగుణి రామునకు, న్వంచకుఁ డగునీకుఁ గలదు ♦ పరిశీలింపన్ ౭౮౯

ఉ కర్బురపుంఖసంకలిత♦కాండవిభాసితచాపహస్తుఁ డై
బర్బరపాణి రాఘవుఁడు ♦ వాసవతుల్యుఁడు నాకుఁ గల్గఁగా
దుగ్గల నంచు నీవు ననుఁ ♦ దోర్బలశక్తి హరించి తేనియుం
గర్బురనాథ మఱీకముఁ ♦ గల్గినయాజ్ఞను నొందు నీ కెటున్. ౭౯౦

కం. అని దృఢమతిఁ బలుసంబుల, ననియు వెఱక్ గాలిఁ గదలు♦నలఁతియురటిచెం
దున గడగడవడఁకఁగ న, ద్దనుజుఁడు భయపెట్టఁ బలుకుఁ ♦ దనకులబలముల్.

సీతకు రావణుఁడు తనస్వరూపముఁ జూపి భయోక్తు లాడుట.

చం. విపులలలాట దేశపరి♦వేష్టితభ్రూకుటి యై సురారి దు
ష్కృపితకఠోరవాక్యములఁ ♦ గోమలి కిట్లను నన్ను నేమిగాఁ
జపలమృగాక్షి చూచెదవు ♦ శంకరమిత్రసహోదరుండ యం
తఃపురుఁడు విమాత్మజుఁ డని ♦ దశ♦కంధరుఁడ రావణనామధేయుఁడన్. ౭౯౭

సీ ఎన్నఁడు గని భీతి ♦ మృత్యువుఁ గని నట్లు, పఱచు గంధర్వాహి♦పతగవితతు
లెన్నఁడు ననిఁ దాఁకి ♦ హేత్వంతరంబున, నరివాహనుం డోడి ♦ పరువు వాఱె
నెన్నఁడిభీతి స♦మృద్ధినున్నిజపురి, వీడి శ్రీమఁడు చేరె ♦ వెండికొండ
నెన్నఁడాతనికాము♦గేచ్ఛపుప్పాభ్యవి, మానంబు నొడిచె స్వ♦యాసముగను

తే. నట్టినామోముఁ జూచిన ♦ నడలి నడలి, నడఁకి తడఁబడి పఱతురు ♦ వాసవాది
విబుధులెన్నఁడుఁ గలఁచోట♦వెఱచిగాలి, వీవఁ డస్థాంభుఁ డగుఁజలి♦వెలుఁగుగాఁగ.

కం. ఎట నెట నే నిలిచినఁ జన, నట నట నల్లాడ దొక్క♦యూకేఁ జెల్లక్
బటురయము వదలి నదులును, గుటిలాలక పాఱి వెఱచి ♦ గుదినడి నిలుచున్.

సీ. క్రూరులై భీకరా♦కారులై వెలసిన, రాకాసిజనులచే ♦ జోకఁ గూడి
ప్రాగ్గమై ప్రాకారి♦కీర్ణ మై కాంచన, కక్ష్యావితతుల♦సంలక్ష్యముగుచు
వారణాదులమణి♦తోరణాదులఁ బొల్చి, తూర్యనినాదగాం♦భీర్య మగుచు
నుద్యానచరశోభి♦తోద్యానసర్వ ర్తు, సూనఫలావళీ♦స్ఫూర్తి మగుచు

తే. మత్పురము పొల్చు సాగర♦మధ్యమునను, శక్రపురితుల్య మగుచు ని♦ర్వీక్రవిభవ
మలర లంకాఖ్యపట్టన ♦ మలరుఁబోఁడి, కానఁగా రమ్ము కన్నుల♦కఱవు దీఱ. ౭౯౫

తే. అందు నాతోడ నీవు సా♦నంద వగుచు
మందగమనరొ క్రీడల ♦ నుండు వేని
డెందమునయందుఁ దలఁపఁగఁ ♦ గంటె మనుజ
సుందరీబృందముల నోసి♦కుందరదన. ౭౯౬

కం. మానుషసురసుఖములఁ జం,ద్రానన యట మరగి యసల ♦ నాస్థఁ దలఁతువే
మానవు గతాయు వగునొక,హీనుని దుర్బలుని భాగ్య♦హీనుని రామున్. ౭౯౭

మ. తనగారాబుకుమారు రాజ్యమున సం♦స్థాపించి నీమామ జ్యే
ష్ఠునిఁ దన్నుఁ న్నిరసింప హీనబలుఁ డై ♦ చొచ్చెఁ వనాంతంబుల్
జనునే సీకటువంటిదుర్బలుని రా♦జ్యభ్రష్టు నల్పాయుర్
వనచారి న్మనివేషుఁ గట్టుకొని యే♦ష్వం గానలో సుందరీ. ౭౯౮

ఉ. నీ కిది ధర్మ మూ నటవె ♦ నిష్ఠురశీలిని! పంచబాణబా
ణాకులితాంతరంగమున ♦ నాసమెయిం దమిఁ దాన వచ్చి ని
న్నోకమలాక్షి వేఁడికొను♦చున్ననిశాచరలోకనాథునిం
బ్రాకటలీల నేల కన♦మానముగాఁగఁ దృణీకరింపఁగన్. ౭౯౯

ఉ. భీరు! నిరాకరించి ననుఁ ♦ బిసుట వేఁగదు మాగుకాఁకలా
ధారిణి మున్ను దాఁ జరణ♦తాడితుఁ జేసి పులోమనుర్ వ్యథన్
గూరినయుర్వశీతరుణి♦కోపున, రాముఁడు యుర్ధభూమి నా
గోరికి సాటిరాఁడు, ననుఁ ♦ గూడుటకున్ వది సంశయించెదే. ౮౦౦

తే. నీయసృష్టంబు సండుట ♦ నీకజాక్షి
వచ్చినాఁడను ద్రోనంగ ♦ వలదు నన్నుఁ
బొందుమీ యనఁ గుర్వక్షి ♦ భూమిజాత
పరుషవాక్కులనశోకంసుఁ ♦ బలికె నొంటి. ౮౦౧

సీత రావణు నిందించుట.

ఉ. ఏమిర యక్షగుహ్యకగ♦ణేశ్వరుఁ డై మఱి భూతపంచ్యు డై
ధీమహితాత్ము డాధనద♦దేవుసుతమ్ముఁడ వౌచునా యథం
బీమెయిఁ జేయఁ బూనితి వి♦నీ యజితేంద్రియు బుద్ధిహీను నిఁ
భూమిపుఁ గాఁగఁ బొంది పొరి♦పోదు రవశ్యము సర్వరాక్షసుల్. ౮౦౨

కం. హరిహయసతిఁ బోలోమిని, హరియించియు నైన బ్రదుక ♦ నగుఁ గా కెల్లన్
వరబలుఁ డగురామునినుం,దరి నను హరియించి బ్రతుకఁ ♦ దరమా నీకున్. ౮౦౩

మత్తకోకిలము. దుష్టచిత్తుఁడ వజ్రహస్తుని♦తోయజాక్షిఁ బులోమజన్
భ్రష్టశీలుఁడ! యాపొగించి మ♦నంగనచ్చునా గాక యు

త్కృష్టతేజుఁడు రామచంద్రుని ♦ గూర్చి నీశ్వరిఁ ననుఁబోటి నీ
కష్టవాక్యము లాడి చేరెదు ♦ కాలునిఁ సుధఁ ద్రావినన్. ౮౦౪

కం. అని పలుకుసీతవాక్కులు, విని దశకంఠుండు కోపవినతుం డగుచుం
దనకరములఁ జఱచుచు ననె, వినవే నావిక్రమము వి♦వేకవిహీనా. ౮౦౫

ఉ. ఎత్తుదునో ధరాతలము ♦ నేపునఁ జేతులఁ బట్టి మింటికిఁ
మొత్తుదునో రణంబునను ♦ మొత్తులు పెట్టఁగ మృత్యుదేవతఁ
రుత్తుదునో హిమాచలము ♦ గూర్చుత బ్రహ్మలునాఁటి సూర్యునే
నొత్తుదునో శరంబుల మ♦హోవధినీరముఁ ద్రావి నైతునో. ౮౦౬

కం. వెంబరవిత్తా! కామసు,ఖంబులఁ గలిగించుచున్నఁ ♦ గామాకృతి నా
ధుం బరికింపుమ యని చూ,పెం బడఁతికిఁ దనదుహూపు ♦ భీతిం గొలుపన్. ౮౦౭

శా. మాయాభిక్షుకరూపము న్విడిచి దు♦ర్మార్గుండు పంక్త్యాస్య మా
స్వీయాకారము సూర్యకల్పదహనో♦ద్వేలంబు సంతప్తగాం
గేయోదంచితకుండలంబును గ్రుధా♦కీర్ణాక్షము న్దేచక
చ్ఛాయాభ్రప్రతిమానమూ శరశరా♦సస్ఫీతకాలాభమున్. ౮౦౮

కం. రక్తాంబరధరుఁ డై సం,రక్తాక్షుం డయి నిదాఘ♦రవితేజస్సం
సక్తకు నిట్లనియెం గ్రూ,రోక్తుల నై త్యేశ్వరుఁడు స♦మ్మజ్జ్వలితుఁ డై. ౮౦౯

రావణుఁడు సీతను బలాత్కారముగ నెత్తికొని పోవుట.

మ వినవే సీత భవత్సమానవిభునిఁ ♦ విశ్వైకవీరాఖ్యాతునిఁ
గనఁగాఁ గోరెదవేని న న్గలయుమీ ♦ కల్యాణి! శ్లాఘ్యుండ నే
ననురక్తుండను నీకు సప్రియముఁ జే♦యుం బోన నెన్నండు నా
మనుజు న్వీక్షము గూడు నన్నుదనుజు♦ మాంగళ్యసంధాత్రి నై. ౮౧౦

ఉ. ఏమని మోహ ముంచితివె ♦ యేమిగుణంబులఁ జూచి మెచ్చి తే
యోమతిహీనురాల! యొకఁ♦డుగ్గలిమాటను బట్టి రాజ్యముఁ
భామ సుహృజ్జనంబులను ♦ బాయుచు వ్యాళనిషేవితాటవిఁ
దీనుస మేది క్రుమ్మరెడి♦దీనునిఁ బండితమానినీమణీ.

కం. అని ప్రియవాదిని సత్ప్రియఁ, గనలున రావణుఁడు పల్కి♦ కామా
జనకడను బుధుఁడు రోహిణి, వినుపీడిని బట్టునట్లు ♦ వెస

కం సీతాశిరోజముల డా,చేతఁ బలచేతఁ దొడలు ♦ శీఘ్రగ
యాతతఖరయుత మగు తే, రాతలమునఁ దోఁపఁగా

కం. దారుణవిభీషికల నా,క్రూరుఁడు బెదరించి యెం
జేరిచె శతాంగమునఁ గమ,లారమణీమూపిణిన్

కం.నృశ్యప్రాయుని భృశతీక్ష్ణోత్యంతస్ఫురితదంష్ట్రు ♦ నద్రిసమానున్
దైత్యునిఁ గని వనదేవత, లత్యర్థభయంబునన్ వ♦నాళులఁ బాత్రెన్. ౮౧౫

కం.రావణగృహీత యార్తా,రావంబున నఱచె రాము ♦ రామా యని యా
శీవిషసతి యనఁ బారలెఁ,యూనితసణంచి యెగసె ♦ ననురుఁడు దివికిన్. ౮౧౬

కం.ఉప్పరవీథిని నీగతిఁ, దెప్పునఁ జనుతేరిమ్రోఁద ♦ దీవ్రాతుర యై
యప్పుడతి వేఁడు అనఁగా, నిప్పగిదిని నేఁచె భ్రాంతి♦హృదయయయ పోలెన్. ౮౧౭

సీత రామలక్ష్మణులఁ బేర్కొని యేడ్చుట.

కం.హా లక్ష్మణ గురుపర సే,వాలోలా యీరసమునఁ ♦ బాపాత్ముండ
యో లాభ్రున ననుఁ ద్రుచ్చిలి, వాలాయము చనెసి నెఱుఁగ♦వా భూరిభుజా.[1] ౮౧౮

కం.జీవితమును సుఖ మర్థము, గోవలధర్మార్థమగను ♦ గీప్సఱిచిననీ
వీవిధి నధర్మగతిఁ గొని,పోవఁగ నన్నుర కావ♦లో రఘురామా. ౮౧౯

కం.అవినీతు లైనదుర్జన,నినహింబుల కెప్పుడుఁ వి♦నేతుఁడ వయ్యున్
బొవరునఁ బాపముఁ జేసెసి,యవినీతు దశాస్యునేల ♦ యణఁపవు రామా. ౮౨౦

కం.పాపులఁ బావనులంబులు, ప్రాపింపవు తోడుతోన ♦ పరిపక్వము వై
ప్రాపించుఁ గాలగతి నో,చాపీ యసు రేంద్ర పండు♦వైపులమాడ్కిన్. ౮౨౧

కం.కాలోపహతునంబున, నీలీలం బాపకృతికి ♦ నే తెంచుటచే
బాలిశ! పొందెద వాయరి,కాలునిచే జీవితాంత♦కరదుఃఖంబున్. ౮౨౨

కం.అయ్యో యిప్పుడు కైకయి, నెయ్యురతోఁ గొర్కి దీర ♦ నెఱ సుఖియించుఁ
గుయ్యిడ హరియించుటచే, నియ్యధముఁడు ధర్మశీలు♦డిల్లాలి ననున్. ౮౨౩

ఉ. వేమఱు మ్రొక్కుదాన నట♦వీస్థలి నున్నఫలప్రసేకకో
ద్దామములార భూమిరుహ♦షండములార లతాఘటార యో
వ్యోమచరిష్ణులార యయ♦యో రఘురాముని గాంచి చయ్యనన్
రామ! హరించె సీత నిదె ♦ రావణుఁ డంచు వచింపరే దయన్. ౮౨౪

సుందరశృంగాన్వితమా, నందన మోమాల్యవంత ♦ ప్రస్రవణగిరీ
దారకారి యిదె నీ,సుందరి హరియించె రామ ♦ చూడుము యనుమా. ౮౨౫

నీ కిదె సారస, కాండసితగరుద్విలాస♦గౌతమి యాకో
డ నీవే,తండగమన త్రుచ్చిలించె ♦ దశముఖుఁ డనుమా. ౮౨౬

ధ♦వృక్షతలంబులయందు నుండునో
ట ♦ దండక వాసము చేయు చున్నవా
నాయకులార నమస్కరించెదన్
రామలి నాగతి యెల్లఁ జెప్పరే. ౮౨౭

---

[1] యీయండమునను తిలంభున మొదటఁ బిలిచెను.

కం.రామా నీప్రాణములకుఁ, బ్రేమాస్పద మైన యట్టి♦ప్రియను బరవశ్ యా
భూమిజ హరించె రావఁణుఁ, డోమఁగఁ జను మనుచుఁ జెప్పఁ♦గో గిరులారా. ౪౨

కం.నాపయి దయ నింతటివా,చాపుణ్యము గట్టుకొన్న ♦ సరగున రాముం
డేపున విడిపించును స్వ,స్థాపిత మైనను యముండు♦ దాఁచిన యేనిన్. ౪౩

సీత జటాయువుం జూచి పలవించుట.

కం.అని విలపించుచు సతి యొక,ఘనతరువున నున్న గృధ్ర♦కాంతు జటాయున్
గనుఁగొని దుఃఖభయంబుల, బెనఁగొనుమతి తోడఁ బిల్చెఁ♦ బెద్దయెలుఁగునన్.

ఉ. అయ్య జటాయువా! యిదె దు♦రాత్ముఁడు రావణుఁ డుగ్రకర్ముఁ డై
కుయ్యిడు చుండ నన్నుఁ గడుఁ♦గ్రూరత దిక్కెది లేనిదాని నా
నియ్యెడఁ గొంనుఁ బోయెడి న♦హీనబలున్ జితకాశిఁ గ్రూరు దు
ర్జయ్యు దురాత్ము నాయుధుని♦ సాధ్యము గా దెదిరింప నీ కినిన్. ౪౩

మస్తకోకిలము. అన్న! తండ్రి! జటాయువా! దురి♦తాత్ముఁ డీయనురుండు న
న్ని న్నెత్తిక్ హరియించి యేగెడి♦ నిట్టినాదురవస్థలన్
విన్నవింపఁగదయ్యో యిప్పుడ♦ వేగ మేగి సమస్త మా
యన్నదమ్ముల కోమహోత్మక♦ యార్త నన్ దయఁ బ్రోవుమా. ౪౩

జటాయువు రావణుని దూషించుట.

చం.కుఅకుఅకూగ్ చున్నవిహ♦గుంపు జటాయువు సీత నేయునా
మొఱ విని లేచి రావణుని♦ ముగ్ధ ధరాసుతఁ గాంచి రావణా
యెఱుఁగు సనాతనోల్లసన,హీనసుధర్మరతుండ సత్యధీ
గొఱలెడివాఁడ గృధ్రపతిఁ♦ గ్రూరబలుండను నే జటాయునన్. ౪౩

కం.రాముఁడు సర్వజగద్ధిత,ధీమహితుఁడు దాశరథి సు♦ధీమంతుఁడు సు
త్రామాప్రతితుల్యుఁడు భూ,స్తోమంబుల కెల్ల రాజు ♦ సురశత్రువుఁడా!

సీ. ఆలోకనాథుని♦ల్లాలి యశస్విని, సీతను హరియింపఁ ♦ జెల్లు నటర
ధర్మతత్పరుఁ డైన♦ధారిణీపతికిని, బరదారహరిణంబు♦ భావ్య మటగా
దానిలో విను రాజ♦దార ముఖ్యంబుగఁ, గాపాడఁ దగు సంత♦ నటర
పరిదారిమర్మన♦భావంబు నీచంబు, ధీరగర్హిత మూట♦ తెల్సూర చరిత

ఆ నీకు బుద్ధిగాదు♦ నీరజలోచనఁ, గొంచుఁ బోవ విడుఁవుచుఁ దలఁపు♦ ప్రాజ్ఞతకిఁ.
యాశ్మ దార రక్ష్య♦ యగురీతిఁ బరసతుల్,రక్ష్య స్త్రీ♦ త్వగతంబు

ఆ. ధర్మనిరతు లైన♦ధారిణీపాలురు, కాంక్షపడరు పైస్త్యపౌత్ర♦ విశదముగను.
లైనధర్మములకు♦ నర్థకామములకు, విను

కం.ధర్మార్థకామములకు సు,కర్మపరుం డైనరాజు ♦ ఘనతరనిధి యూ;
ధర్మ మును పుణ్య మును పా,పమును, యర్థిలి విను రాజమూల ♦ మై వర్తిల్లున్. ౫౩౭

కం పాపస్వభావ చపలా, యేపగిదిం గంటి వీవ♦హీనశ్రీలక్
ష్మీపాత్రుఁడు సురయానము, ల్రాపించినరీతి సాధు♦ బోధాచరణా. ౫౩౮

కం.పుట్టఁగ వచ్చినగుణములు, కష్టులతోఁ గాని పోవె ♦ కలుషాత్ములకుక్
కట్టిగఁ జెప్పినబుద్ధులు, పట్టునె మనమునకు నిలువఁ♦బడునే తిరి మై. ౫౩౯

ఉ. నీనగరంబునందొ మతి ♦ నీవిషయంబునయందొ జానకీ
జాని వియోధ మే మయినఁ ♦ జల్పెనురా? యిటు లేల రిత్తక
య్యానకుఁ గాలు ద్రవ్వి యన♦ఘాత్మునిరామునిపట్ల నేరముం
బూనితి చేయఁగా వినుము ♦ మోసము చేకుఱు నీకు దీనిచేన్. ౫౪౦

ఉ. దానవలోకనాథ యతి♦నర్పితుఁ డై యతినృత్తుఁ డై జన
స్థాననివాసి యీఖరుఁడు ♦ చచ్చెను శూర్పణఖానిమిత్త మై
పూని రఘుప్రవీరుఁ జెనకి ♦ పూరుషపుంగవు చేసినట్టికా
రానిది యెద్ది తత్పలిని ♦ రావణ నీ విటు మ్రుచ్చిలింపఁగన్. ౫౪౧

మాలిని. వలదు వలదు రక్షో♦వల్లభా నీవు సీతక్
బలిమిని గొనిపోవం ♦ బోప మాభూవరుండుక్
దెలిసినయెడ నిన్నుక్ ♦ దృష్టిచేనే దహించుక్
గులిశముఁబను నృత్యం ♦ గూల్చుజంభారిమాడ్కిన్. ౫౪౨

కం.కొంగున నాశీవిషము భు,జంగమముక్ ముడిచి మెడకు ♦ జముపాశముఁ జ
క్కంగ బిగించినయియు నెఱుఁ,గంగా జాలవు దురాత్మ ♦ కాఁగలకీడున్. ౫౪౩

కం.మోవఁగలఁ యంతభారమె, మోవం గలకొనఁగవలయు ♦ మొగిఁ రోగముఁ దే
కేవస్తు వెంత యఱుగునొ, యావస్తువు నంతె తినుట ♦ య్యగ్గము కుమతీ. ౫౪౪

కం. ఏకార్యంబునఁ జెడునో, లోకమున యశంబుకీర్తు♦లుక్ ధర్మంబుక్
జేకుఱునొ దేహఖేదం, బాకార్యము బుద్ధిమంతుఁ♦డఁగునే చేయన్. ౫౪౫

చం.అఱువది వేలయేం డ్లిపుడు ♦ ప్రాయమునక్ సురవైరి నాకు నే
యఱుగొఱ లేమ యేలితిని ♦ హాయిగఁ బైతృక మైనరాజ్య మీ
వుఱుదిగఁ బట్టియూఁ బఁగ ♦ నొప్పగువాఁడవు విల్లు తేరు మై
మఱువు శరంబులుం గొనుము ♦ మాసటి వై ముదుకొండ, సైననున్. ౫౪౬

ఉ జానకిసీక్ష హరించుకొని ♦ సాఖ్యముగాఁ జన లేవు చెప్పిలిక్
నేను గనంగ నీవ యవ♦నీతనయుక్ నన్నవనైగమార్థముక్

బూనిక న్యాయహేతువుల♦బోలికగా హరియింప నేర వో
దానవ! పౌరుషంబు గల♦దా నిలుమీ నిమిషంబు పోరఁగన్. ౨౪౭

కం.మున్ను ఖరానురువలె నీ, విన్నేలఁ దీర్ఘనిద్ర ♦ యేఁగెదు రాముం
డెన్నియెు మాఱులు దైత్యుల, మన్నిఁగొనినయట్లు పిలుకు♦మార్చు న్నిన్నున్:

కం.శూరులు రాజకుమారులు, దూరగతుల్ గాఁగఁ జూచి ♦ తోయ్యలి నబలన్
గూరినభీతిని బాతెద,వా రక్కస! కొనుచు ; నేమి♦వలఁతిని జేయన్. ౨౪౯

మ.వినరా నామెయిఁ బ్రాణము ల్గలుగఁ బృ♦థ్వీకన్యకన్ జానకిన్
వనజాతాయతపత్రనేత్రను రఘు♦స్వామిష్టఁ జిత్తేశ్వరిన్
గొనిపోనీ నిదె ప్రాణగొడ్డ మయినం♦గూర్తుం బ్రియం బొమహా
త్మునకున్ రాముని కాజికిన్ వెలయుదున్ ♦ దురాత్మవిక్రాంతిచేన్. ౨౫౦

ఉ. పోకుర పోకు నిల్వు నిలు♦పోఁ గల వెం దిఁకఁ బంక్తికంఠ నిన్
దీకొని విక్రమంబుకొలఁ♦దిన్ సమకూర్తు రణాతిథేయమున్
జోక గ్రహింపుమీ కనుమి♦శూరత నిన్నె రథంబునుండి యు
స్తోకజనంబునన్ ధరణిఁ♦ద్రోయుదు వృంతమునుండి పండనన్. ౨౫౧

జటాయురావణులయుద్ధము.

చం.అది విని పంక్తికంఠుఁడు దు♦రాగ్రహరోషవశాత్ము డౌచు ని
ర్వదికనుల న్నిఱుంగురులు♦రాల జటాయువుఁ దాఁకెఁ దాఁకినన్
జేవల మహాప్రవాతధృత♦సారథునాథునయు గ్మభంగిగన్
ఛదయుతమాల్యచందములు♦చందమునం గనుపట్టి రిద్దఱున్. ౨౫౨

ఉ. వారికి నద్భుతావహము ♦ వర్ధిలు చుండఁగఁ బంక్తికంఠుఁడున్
ఘోరనిశాతబాణములు ♦ కుప్పనఁగూరలు గృధ్రరాజుపై
వారక వృష్టిగాఁ గురియ ♦ వాని జటాయువు చండతుండశా
ఖోరుసఖాగ్రపాళులను ♦ నుర్వరఁ గూలిచి వేర్చి తీవ్రతన్.

ఉ. దానవుగాత్ర మెల్ల వ్రణి♦తంబుగ నోళ్లను గాళ్ల గీటి యెం
తే నొగు లొందఁజేయ నను♦రేశ్వరుఁడుఁ యమదండతుల్యశా
మానిశఘోరశాతవిశి♦ఖార్ణముల్ గుఱిగా జటాయువా!
వీనను జచ్చి తీ వనుచు ♦ వే వయిచెం బొగ నిండఁ బీయగ్ ..

ఉ. వానికి నీఁడఁబోక నుర♦స్థైర్యవిధిష్ఠ సభాప్పలోచన
జానకిఁ జూచి ధైర్యమయి♦నాహపికస్వము దోప ధీరకీ ము
క్తానిచయాన్వితంబు శిత♦కాండసమన్వితశైమ్యచాపముఁ
దా నిరుతుంటలై పడఁ బ♦తంగపులాగ్రణి త్రుంచి వైచినన్. ౨౫౫

ఉ. వే యొకవిల్లు వుచ్చికొని ♦ విక్రమవంతుఁడు రావణాసురుం
డాఅనికిన్క బాణనిచ♦యాధికవృష్టిని ముంప గూఁట నో
టాతినపక్షియో యన జ♦టాయువు కొండొకసేపు చిక్కియ్
మీఱినపట్టువేగమున ♦ మీఁటి శరంబులు విల్లు ద్రుంచుచున్ ౫౫౬

సీ. సురవైరిభుజశరా♦వరము పట్టుహతిఁ, దుత్తుము రై నేలఁ ♦ దొరఁగఁ జేసి
కాంచనోరశ్ఛదో♦దంచితదివ్యపి,ళాచాస్యఖరముల ♦ తుమను గూల్చి
కామగంబు త్రివేణు♦కలితంబు పావకార్చిష్క మహారథము ధ♦రిత్రి డొల్చి
చంద్రసన్నిభసిత ♦చ్ఛత్రంబు సగ్రాహి, సవ్యజనంబుగఁ ♦ జదుపు నేసి

తే. ముక్కునను సూతుతల పట్టి♦నొక్కిత్రుంప
భగ్నచాపుండు హతయంత ♦ పాతితార్వీ
డగుచు ధారిణిఁ ద్రెళ్లె ను♦రారినేత
యంకమున బిగ్గ గ్రహియించి ♦ యవనిసుతను. ౫౫౭

ఆ. భగ్నచాపుఁ డగుచు ♦ భగ్నవాహనుఁ డయి,నేలఁ ద్రెళ్లినట్టి♦నిర్జరారిఁ
గాంచి భూతకోటి ♦ ఖగరాజు మెచ్చెను, మేలు మే లటంచు ♦ మేలినుతుల. ౫౫౮

కం.ముదుకం డగుటను బడలిన,విదితబలుఁ గృధ్రరాజు ♦ వీక్షించి మహా
ముదమున మింటికి నెగ సెను, మదిరాయతనేత్రతోడ ♦ మనుజాశనుఁడున్. ౫౫౯

ఉ. పోవుచు నున్నయాయసుర♦పుంగవుఁ గాంచి జటాయు వంతఁ దెం
పావహిలంగ నడ్డ మయి ♦ యాతనితో నను వజ్రతుల్యబా
ణావళిదీపితుం డయిన♦యారఘునాయకుదేవి నీవు గొం
పోవుట రాఁ దసాన్వయము ♦ మూలముతోఁ జెడిపోక కే చుమీ. ౫౬౦

రావణుని జటాయువు పరుషోక్తు లాడుట.

మిత్రులతో బంధులతో, బుత్రులతో సచివసైన్య♦పూగంబులతోఁ
బ్రాణులతో గరళంబుఁ బ,విత్రం బని త్రాగెదే వి♦వేకవిహీనా. ౫౬౧

కం. రాఁ, గలముం దమమది,లోఁ గానఁగ లేక బుద్ధి♦లోపమున జడుల్
రేఁగి యశం బొనరిచి, తోఁగుదురు విపత్తునందుఁ ♦ దుది నీకరణిన్. ౫౬౨

కం.కాలుఁడు పాశి, నీమెడఁ, బోలం బిగియింప నెందుఁ ♦ బోయిన నీకే
లీల మృతి దప్ప మి నము, గాలం బెరతోడ మ్రింగు♦గతి నైతివిరా. ౫౬౩

చం.అలవి యెఱుంగ నేరికి ను♦హత్తులతోఁ బగఁగొంటి, వారు నీ
కలఁతలు గారు, నీ విటు ఎ♦శ్రమవాసిని సంగ్రహించుటన్
బలితపుఁగోప మెత్తి సహ♦బాంధవగాఁగ రణంబులో నినుం
బొలియఁగఁ జేయువారు, చెడి♦పోకము పోకుము రోరి రావణా. ౫౬౪

కం.భీరుత్వంబున సీకర,భోరువు హరియించి కోఁచ ♦ యుతికెవ విది లో
నారయ జగంబు దిట్టిడి,చోరునికర్మంబు గాక ♦ శూరునివిధమే. ౫౬౫

కం.శూరుఁడ వేనియు నిలువుము,రా రావణ మూర్త మొండు ♦ రణమున నీవ్ర
గూరెవవు పెద్దనిద్దుర, నారాముని చేత నీదు♦ననుజునిపోల్కిన్. ౫౬౬

కం.మరణం బాసన్నం బై,పొరసిన స్వవినాశమునకుఁ ♦ బొనరుచు నఘముం
బురుషుం డట్టియకార్యము, దురునున నీ విపుడు నేయఁ ♦ దొడఁగితి వసురా.

కం.పాపానుబంధకార్యం, బేపురుషుఁడు లోక మెల్ల ♦ నేలెడువాఁ డే
నాపరమేష్ఠియ యేనియుఁ, బాపాత్మా!చేయఁ బూనుఁ ♦ బ్రాభవ మఱిఁగన్?

చం.అని హితనీతివాక్యముల ♦ నాడి జవంబున వ్రాలి వీఁపుపైఁ
దననఖపాళి నాతని వి♦దారితగాత్రునిఁ జేసి వేగముం
బొనుఁగువడంగఁ జేసె మద♦ముం గొనిచేఁగ గజంబు మావటీ
డనుపమితాంకుశంబున ర♦యంబునఁ దాఁ గుదియించుకై వడిన్. ౫౬౯

కం.తనఖరనఖరంబులచేఁ, దనముఖవిశిఖమున దైత్య♦తలవెండ్రుకలఁ
ఘనబలుఁడు మెఱుక దైత్యుఁడు, కినుకఁ బెరవిఁ గొఱికికొనుచు ♦ గిట్టునఁ దిరిగెన్.

కం.తిరిగియు సవ్యాంకంబున, ధరణిసుతం బొదిని పాణి♦తలమున వ్రేసెఁ
గురువేగమున జటాయిని, నరుణజ్వ లది తప్పఁగొట్టి ♦ యభిముఖుఁ డగుచున్.

కం.వాయుకరంబులు పదియును, భూమిపయిం దొరఁగఁ దుండ♦మునఁ జిదుమఁ గర
స్తోమము వెంటనె పుట్ట వి,సామితదంష్ట్రాహతి లొదవు♦నట్లులు పుట్టెన్. ౫౭౨

ఉ. అంతటఁ బంక్తికంఠుఁడు దు♦రంతరుషానలదీప్తనేత్రుఁ డై
కాంతను వీడి ముష్టిపద♦ఘాతములం బతగాన్వయేంద్రు దు
ర్దాంతపరాక్రమం బడరఁ ♦ దాఁచిన నేచెను బోరు ఘోర మై
కొంతనడిఁ శకుంతపున♦కుం బలలాశనలోకభర్తకున్. ౫౭౩

రావణుఁడు జటాయువుజెక్కలు నఱుకుట.

కం.ఆయెడ శ్రీరామునకై, వ్యాయామము నేయు చున్న ♦పతగేంద్రునిపా
దాయతపక్షంబులు కొ,త్తేయకమున నసుర నఱకె ♦ క్షితిఁ గూలన్. ౫౭౪

కం.నఱికిన నేలఁ వ్రాలుచుఁ, గొఱ కొఱ మని కుత్తుకండుఁ ♦ గుట్టును ముండఁ
బిఱు మఱిచిన జటాయువునకుఁ, దెఱువ స్వబంధునకు బోలె ♦ దీనత నేఁడ్చెన్. ౫౭౫

తే. కాలజీమూతనిభుఁ డయి ♦ నేలఁ బడిన,పాండు రక్కు గ నె రావ♦ణుండు శాంత
దానదహనునిమాడ్కిని ♦ ధరణికన్య, రాఘవాశ్రమనికటోర్వి ♦ వ్రాలియున్న

సీత రామలక్ష్మణులఁగూర్చి యాక్రోశించుట.

ఉ. కంతగకాయు నాశకున ♦ కాంతునిఁ గోఁగిటఁ గ్రుచ్చి యాపికిఁ
కంది భృశార్తి బాష్పములు ♦ కాల్వలు గట్టఁగ నేడ్చి నిట్లు, ని
ష్కించన సౌఖ్యదుఃఖములఁ ♦ జూపు శరీరజఘాతణంబు లు
త్కంత దొలంగఁ బింగళప ♦ త్త్రిముఖాండజకంతరావముల్. ౮౭౭

ఉ. ఈమృగపక్షిసంతతియు ♦ నిప్పుడు పాఱెడి నిన్నుఁ గూర్చి యే
మామకదుర్దశం దెలుప ♦ క్రోధవ నీవిపుడే నెఱుంగ వా
రామ! భవత్పతీగతప ♦ రాభవ మింతకు నీవెఱుంగఁగా
లేమిని నాదుదుష్కృతము ♦ లేశముగా దని నిశ్చయించిలిన్. ౮౭౮

కం నన్నుం గావఁగఁ బూనుట, నిన్నీచునిచేత మడసె ♦ నీపుణ్యఫనుం
డిన్నీడోద్భవుఁ జూరా, మన్నిరృతి యదేల యితని ♦ మనఁగా నిచ్చున్. ౮౭౯

శా. రామా! కావఁగ రమ్ము లక్ష్మణ! వెసన్ ♦ రక్షింపుమా తండ్రి! ను
త్రామద్వేషి హరించి వే యరిగెఁగా ♦ ధాత్రీభవ న్నన్నటం
చీమాఁడ్కిఁ వినువారుగాక రఘునం ♦ శేశుల్ సమీపస్థిలై
దా మంటల్ లభియించెనేనియు మదా ♦ ర్తధ్వాన మం చేఁ వ్రేగిన్. ౮౮౦

చం కదుఁగొనిబాష్పవారి జడి ♦ కాఱు సమీపధరారుహంబు న
మ్మనవతి తీఁగెనాఁ బెనఁగ ♦ మానసభోజియు వీడు వీడు మం
చవలిచి బంకెన ల్వలికి ♦ యట్టె సతీమణి కేశపాశముల్
వదలక పట్టి యీడ్చి సము ♦ ద్వర్తి తనుఁ సిగఁ బట్టి యీడ్వఁగిన్. ౮౮౧

శా. రామా రామ రఘూత్తమా యని మహా ♦ రావంబు మై నేఁప నా
శ్యామారత్ననిభోజము ల్దిగిచె ర ♦ థ్యోధీశుఁ డవ్వేళ దు
ర్దైధ్వాంతసమావృతం బయి యమ ♦ ర్యాదంబు నై యుజగ
త్తోన బుల్ సచరాచరంబులు వగం ♦ దూలెఁ విషణ్ణంబు నై. ౮౮౨

ఉ. వీవఁడు ఁ గుతుం డవుడు ♦ వెఱ్ఱులఁ బొత్తెఁ దివాకరుండు రా
జీవభవుండు లఁ నెఱిఁగి ♦ సీతను రావణుఁ డేఁచు చుండుటల్
కావర మెత్తి, చక్కఁ జుడఁ ♦ గార్యము పో నగ్గనై, శోకమోదముల్
దేవఋషు ల్భుజించిరి ♦ తదీయ రావ.ఖచేటు చూచుచున్. ౮౮౩

రావణుఁడు సీత నెత్తుకొని పోవుట.

కం. రామా రామా యనుచును, నె ఱ్ఱిత్రీ యనుచు నేడ్చు ♦ జనకతనూజ
వ్యోమపథంబునఁ గొని యు, ద్దామజవంబునను బఱచె ♦ దశకంధరుఁడున్. ౮౮౪

ఉ. నీరదదేహుఁడైనరజ♦నీచరుచెంగట స్వర్ణవర్ణ క్రొ
క్కారుమెఱుంగునాఁ బొలిచె♦ గాలికిఁ బై నెగయఁ♦ సతీమణీ
భూరియయాంశుకాంచలము♦ పూర్వసుధాశనలోకభర్తయుఁ
మారుతమిత్రదీప్తగిరి♦మాడ్కి రహించెను చేటు దోఁపఁగన్. ౫౭౫

కం.తరుణీమణి ధరియించిన, పరిమళభరితేములు తామ్ర♦పంకజదళముల్
సురశాత్రవనాయకుపై, మరుదాహతిఁ దొరఁగి ధరణి♦మండలి డొల్లన్. ౫౭౬

కం.ఆకల్యాణిదుకూలం, బాకాశమునందు వెలిఁగె♦ హాటకరుచి న
స్తోకాతపమున రవిశో♦ణీకృతధారాధరంబు♦ నెఱిచూపట్టన్. ౫౭౭

కం.ఆసురనాథాంకగ యగు, నాసుందరి సునసవక్త్ర♦ మారామ్ముఁడు తో
వాసింపమి భాసిల్లదు, వాసి దఱుగఁ దూఁడులేని♦వనజం బనఁగన్. ౫౭౮

కం.నులలాటము కురుశాంతము, నలలిత మనర్ణము ఫుల్ల♦సారససమ మా
జలజాక్షీమోము పొలిచెను, బలదంబును వ్రచ్చి తోఁచు♦చందురుఁ డనఁగన్.

చం.సలలితశుక్లదంతమును♦ జంపకకుట్మలతుల్యనాసముల్
విలసితహాటకాభరణ♦విభ్రమముం బతదుత్పతత్పుళిం
తలమును బక్వబింబఫల♦సవ్యలతోష్ఠము రావణాంకగం
కలితసతీముఖంబు దివిఁ♦ గ్రాలె దినోదితచంద్రబింబ మై. ౫౮౦

కం.ఎంచఁగ నీలాంగాసుగు, నంచుసఁ గాంచనసువర్ణ♦ యనసీసుత దాఁ
గాంచనకాంచిక హరిసీ,లాంచిత యై నట్లు పొలిచె♦ సంబరిపీఠిన్. ౫౮౧

కం భానురతప్తనువర్ణో, ద్భాసితభూషామనోజ్ఞ♦ పంకజగౌర
శ్రీసీత మొగులుచెంగట, వాసించిన మెఱుఁగు వోలె♦ వర్తిలు చుండెన్. ౫౮౨

తే. పగడపుందీఁగె బోలిన♦పడతి సీత, సల్ల సగుమేనివాని నా♦ నల్లదింపిఁ
బంగరువుకట్యచేత ని♦బద్ధ మైన, వారణంబువిధంబున♦ వఱలుఁ జేసె. ౫౮3

కం.చంచలనేత్రాసంభృత, కాంచనభూషావితాన♦ఫుల్ ఫులసినదో
దంచితరాక్షసపతి రా,శించె నశేషపరిశిష్టము♦ సీతన వసుధన్. ౫౮౪

చం.జనకసుతాశిర స్సలిత♦చారుసుమంబులు నేల వ్రాలు చ
న్దనుజుఁడు పాఱు వేగమునఁ♦ దద్దయు నుల్లను బెట్టి కొన్ని యా
తనిమెయిఁ జుట్టుచుం దిరిగెఁ♦ దారక లోలి నుపర్వమందిరా
వనిధరనాథుఁ జుట్టి చెలు♦వంబుగఁ గ్రమ్మును చున్నరీతిగన్. ౫౮౫

కం.ధరణీతనయోదంచిత, సరరత్నవిభూషితంబు♦ సదకటకం బు
ర్వీర జాతి పడియె మధుగ, స్వరయుతముగ మెఱుఁగుదీగె♦చక్రనుపగిదిన్.

సీ. రావణుం డారాము రమణి మహో ల్కనాఁ, బ్రసభంబునను గొని ♦ పాఱు చుండ
నాసతియగ్ని వ ర్ణాభరణంబులు, దివినుండి చుక్కల ♦ ట్లననిరాలె
స్తనతలభ్రష్టచం ద్రద్యుతిహారాళి, యూకాశగంగనా ♦ నమరెఁ బడుచుఁ
బడఁతిని ఖగయుక్త పవనకంపితతరుల్, ధూతాగ్రముల భీతిఁ ♦ దొలఁగు మనియెఁ
ఆ. ద్రస్తమీనజలచ రంబులతో ధ్వస్త,నలినతతులతోడఁ ♦ గొలఁకు లెల్ల
నూర్పు నిలచియున్న ♦ యుష్మత్సఖునాఁగ, భూమినుతకుఁగాఁగఁ ♦ బొక్కు చుండె.
కం.కలయఁగ నెల్లెడ నెరయుచు, బలితపుసింగములు పులులు ♦ పఱులు మృగముల్
తలఁగనిరోసంబున ను, గ్మలినీడలజాడఁ బఱచె ♦ గను చుప్పరమున్. ౯౯
చం.ఉరలఁగ నిర్ధూతాశ్రుగణ ♦ ముచ్ఛ్వితశ్యేంగకరంబులఁ గుహాం
తరతలనిర్గతానిలన ♦ వంబునెపంబున నేడ్చె సర్వభూ
- ధరములు వంచనాపహృత ♦ ధారిణికన్యవిపద్దశాప్తికిఁ,
సరసిజమిత్రమండలము ♦ సాగెను దీనత వెల్ల వెల్ల నై. ౯౯
ఉ. ఎక్కడిధర్మ మింక నిల ♦ నెక్కడిసత్యము నార్జవం బయో
యెక్కడ నానృశంస్య మది ♦ యెక్కడ నిక్కుటిలుండు జానకిఁ
దిక్కటినట్లు వంచనను ♦ నిష్ఠురతం గొనిపోవ లోకమం
దొక్కఁడు నైనఁ గా దనఁ డ ♦ యో యని యేఁడిచె భూతసంఘముల్. ౯౦౦
కం.వ్రేలెడుమోములతో భయ,లోలత మృగశాబకములు ♦ లురదశ్రులతో
బాలామణి చనుమార్గము, వాలాయము చూచి చూచి ♦ వనరుచు నుండెన్.
చం.కనుఁగొనుచుఁ ధగాతలముఁ ♦ గన్మురవంబున రామ లక్ష్మణా
యని పలవించుచుఁ దెసల ♦ నడ్డము రారె మహాత్ము లెవ్వరే
నని తిలకించుచుం జనుమృ ♦ గాక్షిని గాంచి వణంకుమేనులో
ప్పున వనదేవతావితతి ♦ బోరన యేడ్చె మహాస్వనంబునన్. ౯౦౨
చం.పెరిగినతారహారములు ♦ బీటలు వాఱినయోష్ఠబింబముఁ,
గరఁగినచిత్రకంబుఁ గను ♦ కాటుక, వ్యాకులకుంతలంబులుఁ
బరఁగుసతీమణిఁ నిజవి ♦ నాశముపొందెఁ గ్రహించి రావణుం
డరుగ విపన్నవక్త్రయు భ ♦ యవ్యథితాత్మయు నౌచు సీతయున్. ౯౦౩
కం.రోదనరోషములను నెఱ,జాదుకొన న్నేత్రయుగళి ♦ జనభీకరు వ్యా
పాదరతాత్మకు మర్మవి, భేదనముగ నిట్టు లనియె ♦ బెట్టిదపునుడుల్. ౯౦౪

సీత రావణు నిందించుట.

ఉ. ఏమిర సిగ్గు లేదటర ♦ యేకత మే నటు లుండఁ జూచి నీ
వీమెయి మ్రుచ్చిలించుకొని ♦ యెత్తినభీతిని బాతిపోయె దే

నీమటుమాయయే కద వనిఁ మృగరూపముచేత నామనో
రామునిఁ దవ్వుగాఁ బనిచె ♦ రాక్షసవంశదవాగ్ని హోత్రుఁడా. ౯౦౪

ఆ. నాదుమామసఖుని ♦ నన్ను సంరక్షింప, మొనసి వచ్చినట్టి♦ముసలిగ్రద్దఁ
బెద్దపెనఁగి నీవు ♦ పిలుకుమార్చితి వౌర,యెంతశూరుఁ డవుర ♦ హీనచరిత. ౯౦౬

ఆ. పేరు చెప్పుకొనెడి♦బింక మేమియు లేక, కలనిలోన నన్ను ♦ గెలువ లేక
దుష్టరాక్షసుండ ♦ దొంగిలి పఱచెదే, యహహా యేమి నీమ♦హాబలంబు! ౯౦౭

ఉ. ఈదృశ మైనగర్వితత్వము♦హేయపుఁగార్యముఁ జేసి యన్య యూ
హైనలి దొంగిలించికొని ♦ పాతెదు భీతి దురాత్మ బాలిశా
లేవట రోరి సిగ్గు లన♦లేమ ఛీ నిను శూరమాని వ్యా
పారత తాత్మఁ గాంచి మగ♦వారు హసింతురు సుమ్ము నీచుఁడా, ౯౦౮

ఉ. ప్రేలితి కాఱుకూఁతలను ♦ బెద్ద బలంబును శౌర్య మంచు ఛీ
కాలుపనే దురాత్మ కల♦కాల మకీర్తియు వంశనాశము
బోలఁగఁ జేయుకార్యమును ♦ బూని తిసీ నిలు పోటుబంట నై
చాలు ముహూర్త మంతఁ జనఁ ♦ జాలుదె యీమెయితోడ నీగతిన్. ౯౦౯

తే. చావుపరువునఁ బరువెత్తి ♦ చనెడినిన్ను, ననునివల్లభుఁ డేమి చే♦యంగఁ గలుగు
నేది నిల్వుము క్షణమాత్ర ♦ మిందు నీదు, ఘోరకృత్యఫలంబును ♦ గుడువఁ జేయు.

కం.భూవరపుత్రులకంట, న్నీ విప్పుడు పడితివేని ♦ నీసైన్యములుఁ
నీవును ముహూర్త మైనను, జీవముతో నుండఁగలవె,♦ చెనఁటిపలాశీ. ౯౧౧

ఆ. కారుచిచ్చు రేఁగఁ ♦ గాననాంతరములఁ, బులుఁగు దానిఁ జేర ♦ జలములేని
యట్లు నీవు వాది♦యంబకములఁ దేఱి,చూడనైన లేవు ♦ సోకుఱేఁడ. ౯౧౨

మ. వినరా నీకు హితంబుఁ జెప్పెద ననున్♦వే వీడుమీ నానుడుల్
వినవేనిఁ భృశమత్సధర్షణరుషా♦వేశంబునఁ భూమిభృ
త్తనయుం డాత్మసహోదరాన్వితుఁ డనిఁ ♦ దర్పించి యర్పించు నీ
తనువుం గంకగృధ్రగృధ్రతతికిం ♦ దన్వీ గొన న్వీండుగన్. ౯౧౩

శా.ఏమోరోరిక నన్నడంచికొని నీ ♦ వెంతే వడిం బాతెదే
నామాట ల్వినుఁ నీప్రయత్న మది యె♦న్నం డైన సాగంగఁ బో
దోమాయావి మదీయ భర్త నవిజ♦య్యుఁ లోకనాథోపముఁ
రాముం బాసి చిరంబుగా బ్రదుక నే♦రఁ శాత్రవాధీన నై. ౯౧౪

కం.కృపణుఁడు మృతికాలంబున, విపరీతమ్ముల భుజించు♦విధమున నీవుఁ
బపలత నీసేమం బే, వ్యపగతమతి నెఱుఁగ లేవు ♦ పాపాత్ముండా. ౯౧౫

కం.పథ్యముచేఁ దగు నరునకుఁ, దథ్యము చానున్నవేళఁ ♦ దగులదు సుమి వై
తథ్యము నా నుడికిని నా,తిథ్యమునకు నిన్ను నీడ్చె ♦ దినకరసుతుఁడున్. ౯౧౬

ఉ. ఇంతటివాఁడకార్య మొక ♦ యింతయుఁ గొంకును జంకు లేక ని
శ్చింతతఁ జేయఁ బూనుటను ♦ జెచ్చెరఁ గాంచెదు హేమభూమిరు
ట్సుంతతి, నీఁదె దప్రచయ♦ స్తమ్ము వైశ్రవణిం, గలాఁడవుక్
స్వాంతమునందు నమ్ము మపి♦పత్రవనంబునఁ గ్రీడ సల్పుఁగన్. ౯౧౭

కం.సంతప్తహేమపుష్పా,క్రాంతము వైడూర్యదళము ♦ కాలాయసశా
కాంతదృఢకంటకచితము, నంతకశాల్మలిని గలవ ♦ యాలోకింపన్. ౯౧౮

ఉ. అల్పచరిత్ర యంతటిపు♦రాత్ముని వంచన చేసి మేనిలో
నిల్పుఁగ నేర్తువా యనుఁట ♦ నిర్ఘృణుఁడా విషపాయిభంగి నీ
కల్పము నేటితో ముగిసె ♦ గాలభటోత్కటపాశబద్ధునిక్
వేల్పులసూన! రాఘవుఁడు ♦ ని న్వధియించెడి నెందుఁ జొచ్చినన్. ౯౧౯

ఉ. భ్రాతయుఁ దోడు లేక ఖల ♦ రాక్షసులం బదునాల్గువేవురక్
జేతులతీట పోఁ దమురు ♦ నేసె నిమేషములోన రాముఁ డా
ఖ్యాతసుహోత్రవేది సుస♦మస్థుఁడు భార్యను మ్రుచ్చిలించుదు
ర్జాతుని నిన్ను సైఁచునె దు♦రంబున వ్రక్కలు చెక్క కుండునే. ౯౨౦

కరిబృంహితము. ఇట్లు పలుకుచుఁ బెక్కువిధముల ♦ నేడ్చి కరుణము దోఁపఁగాఁ
దిట్టుచును ఘనశోకభరమున ♦ దీన యయి స్మృతి దప్పుచుక్
గట్టిగను విలపించి పొరలుచుఁ ♦ గంప మొసరఁ దపించుచో
దిట్ట యయి యనుపాధముఁడు నృపు♦దేవిఁ గొని చనెఁ బాపియై.

సీత తపస్యాభరణంబులు కపులముందట వైచుట.

చం.అతఁ డటు పోవుచుండ నొకఁ ♦ డైనను గావఁగ రామిఁ బొక్కుచుక్
క్షితిసుత కాంచి భూమిధర♦శృంగచరత్కపిపంచకంబు నీ
క్షితిరుహచారు లేనియును ♦ జెప్పక యుందురె రాముతోడ నా
గతి యని కొంగునక్ ముడిచి ♦ కాంచనభూషలు వారి ముంగలన్. ౯౨౨

ఉ. వైచెను వైచు టాభలుఁ డ♦వారణసంభ్రమసాధ్వసాత్ముఁ డై
వే చనుచుంటఁ గన్గొనఁడు ♦ నృక్షచరావళి నిర్ని మేష మా
లోచనముల్ వహించుచు వి♦లోలవిశాలవిలోచనామణిక్
జూచెను రామ రామ యని ♦ శోకమునం బలవించు చుండఁగన్. ౯౨౩

ఉ. ఆసురభర్తయుం గమర♦యంబునఁ బంపను దాఁటి తీక్ష్ణనం
ప్లాసహితాహికన్యకఁ దొ♦డిక ధరియించినభంగి దోఁపఁ బృ

ధ్వనుత మృత్యుదేవి ననఁ ♦ దెంపున బల్మి గ్రహించి పర్వతా
లీసరసీనదీవనుల ♦ లీల నిరస్తశరంబుపోలికన్. ౯౨౪

ఆ. వడిగ దాఁటి నక్ర♦పారీనతిమితిమిం,గిలచయాన్వితంబు ♦ జలధి డాసి
తీఱెఁ బోనురారి ♦ దీనితోనన సిద్ధవితతి;హృష్టుఁ డగుచు ♦ వేగి యగుచు ౯౨౫

రావణుఁడు సీతతో లంకఁ బొక్కుట.

చం.తననగరంబు లంకను న♦తంద్రగతిం బొరఁబోఁటి రావణుం
డనయత సీత నుంచెఁ దన♦యంతిపురంబున దైత్యశిల్పి ము
స్మనువుగ శాంబరీనుదతి♦యట్టుల, యంతఁ బిశాచకాంతలఁ
గనుఁగొని మీరు హెచ్చరికఁ ♦ గావలి యుండుఁడు సీత కెప్పుడున్. ౯౨౬

ఉ. కాంతలఁ గాని పూరుషులఁ ♦ గాని యిటం బొరనీయ కుండుఁ, డే
కాంతము స్వర్ణరత్నవస♦నాదుల దేనిని సీత గోర నా
వంతయు నడ్డు చెప్ప కిడుఁ ♦ డానయుఁ గల్గినయేని మేనిపై
నింతి నెఱింగియే నెఱుఁగ♦కే బరుషంబులు పల్కఁబోకుఁడీ. ౯౨౭

కం.అని యిట్టు లాజ్ఞయిడి య, మ్మనుజాశనుఁ డంతిపురము ♦ మాని యిఁ కేమే
ననువగుఁ జేయఁగ నని నర,మున మోహితుఁ డగుచు నెంచి ♦ పురుబలయుతమున్

రావణుఁడు జనస్థానమునకుఁ గాపు పంచుట.

కం.అష్టసలాశినిఁ గనుఁగొని, స్పష్టంబుగ ననియె మీరు ♦ చనుఁడీ మీమీ
యిష్టాయుధములఁ గొనుచు న,వష్టంభముతోడ వేగ ♦ వని దండకకున్. ౯౨౯

సీ. అందు హతస్థాన ♦ మగుజనస్థానంబు,నందు నిల్వుఁడు మీర ♦ లంద ఱిరిగి
మున్ను ఖరాసురుం ♦ డున్నచో టది మీరు, సాధ్వసపడక రో♦షంబు చలము
పొడమ మారంగఁ ♦ బరికించు చుండుఁడు, మున్ను నే నుంచిన♦యన్నిశాట
నాథుల ఖరదూష♦ణప్రముఖులఁ జంపె, రాముండు దాన నై♦రంబు పుట్టె

తే. నైరనిర్యాతనమునకు ♦ వలను రోయు,వాఁడ ధైర్యంబుకంటెఁ గో♦పంబు మించె
జానకీనాథు రణమునఁ ♦ జంపి కాని, యాద మఱచి నే నిద్రింప ♦ నసురులార.

ఉ. కావునఁ బేద విస్తమును ♦ గాంచినయట్లు ఖరారిఁ జంపి సౌ
ఖ్యావహస్థితి నుందుఁ, జని ♦ యయ్యెడ కీరలు రాముపోకలఁ
దేవగ లప్రమాదగతిఁ ♦ ద్రిమ్మరి కాంచుచుఁ దన్విశేషవా
ర్తావళి నాకుఁ బుచ్చుఁడు, నృ♦పాత్మజులఁ వధియింపఁ బూనుఁడీ. ౯౩౦

కం.మీబలమును మీ శౌర్యం, బే బహుకరణములను జూచి ♦ యెఱుఁగుట మిమ్మే
యీబలితపుఁగార్యంబున, నౌ బొరకమునకుఁ బూన్చు ♦ టయ్యె నటంచున్.౯౩౧

ఉ. ఈనెఱి నింపు పెంప ననుఁ♦రేంద్రుఁడు పల్కిన రాక్షసాష్టకం
బానతిఁ జేసె, రావణుని♦యానతిఁ జేసి జవంబు మై జన
స్థాన మలక్ష్యదర్శనులు♦ దారుణభంగిని జొచ్చి, రీగతిఁ
జానకిఁ దెచ్చి రామునెడ♦ శాత్రవ మూని విమోహి మోదిలెన్. ౯౩౩

కం.వితతబలిష్ఠాదిత్యా,హితులను నెనమండ్రఁ బనిచి♦ యెఱిమిం గొనుచుఁ
జితదిక్పాలుఁడు తనలోఁ, గృతగృత్యుఁడ ననుచు బుద్ధిహీనతఁ దలఁచెన్. ౯౩౪

రావణుఁడు సీతకుఁ దనసౌధంబుఁ జూపుట.

కం. వెండియు సుముఖాండాసన, చండతరాశుగనికాంత♦సంతాడితుఁ డై
దండితసురరాజుఁడు వే,తండగమనసీతఁ దలఁచి♦ తటుకునఁ జనియెన్. ౯౩౫

చం.చని యట దైత్యనేత నిజ♦శాసితదైత్యసతీపరీత, లో
చనయుగళీగళత్సలిల♦జాత, నతాస్యవరాంబుజాత, భూ
ర్యనిలసమాహతోడుపని♦భాతిసమాకులధీసమేత, ద
ర్శనవిముఖీకృతాత్మముఖ♦సాగరజాతను, సీతఁ గన్గొనెన్ ౯౩౬

ఉ. త్రోచులు తన్నుఁ జుట్టుకొని ♦ తోసిన నివ్వెఱి జిచ్చపాటు దఁ
లోఁచఁగఁ జిక్కి స్రుక్కుమృగ♦లోకవిముక్తకురంగిఁ బోలుచుఁ
ద్రాఁచన దీర్ఘనిశ్శ్వసన♦రాజి నిగుడ్చుచు నున్నదానిఁ దాఁ
బూఁచి బలాత్కృతిఁ నగరు♦పోడిమిఁ జూపఁగఁ బట్టి లాగుచున్. ౯౩౭

కం.ముద్దియలు వేలకొలఁదులు, నిద్దపురతనములతోడ♦ నెఱి గలమేడల్
మిద్దెలు నగళులు వన్నెల, ముద్దులు గొలిపెడిశకుంత♦ములు గలయింటన్. ౯౩౮

కం.స్ఫాటికరాజతదాంతక,హాటకవైడూర్యనద్ర♦హారిస్తంభో
త్కూటము కాంచనతోరణ,కూటము సోపాన మెక్కి♦ సతి కనురుఁ డనున్.

సీ. ఇదె చూడవే సీత ♦ హేమదంతసమేత,పూతవాతాయన♦వ్రాతములను
నదె చూడవే భామ♦ హృదయంగమోద్దామ,ధామనిర్జితసోమ♦ధామములను
నటు చూడవే గోల ♦ హరికేళిలోల,జాలపాదాంగనా♦జాలములను
నిటు చూడవే చాన ♦ యింపుసొంపుల నీన, మానితనవనవో♦ద్యానములను

తే. జూచి లే యల్లకొలఁకుల♦సొంపుపెంపు, గొమరుఁజిలుకలపలుఁగుల♦గుంపుఱింపు
నెల్లపుష్పితపృథుఁబు ♦ లింపు నింపు, మగునహో యింకనైన నీ♦మంపు దింపు. ౯౪౦

చం.అని యిటు లాశ్చర్యభవ♦నావలిచందము మందయాన దాఁ
గనుఁగొనఁజేసి మోసపడఁ♦ గ్రమ్మఱి నిట్లను నన్నుఁ గొల్చుచుఁ
గొనకొని యెప్ప డుండుదురు♦ కోటులు ముప్పదిరెండు రాక్షసుల్
వనిత తలంపు మేఁ ప్రభుశ♦ వాలెద నిండఱి నేలుచుఁ సఖీ! ౯౪౧

కం.పరిచర్యల నొక్కొకపని, యరయఁగ నొక్కొక్క వేవు ♦ రసురవరేణ్యుల్
పరిగణనము సేయక బా,లుర ముదుకలఁ గలరు సుమ్ము ♦ లోలాక్షీ యిటన్. ౯౪౨

ఉ. ఈవరమందిరావళులు ♦ నీయసమానసుపూజ్యరాజ్య మిం
దీవరనేత్ర! నాయనుఁగు ♦ దేవులు వేలకొలంది వెండి నా
జీవనముఁ భవద్వశముఁ ♦ జేసెద, నిన్నిటి కీవ యిప్పుడే
దేవివి కమ్ము లెమ్ము పరి ♦ దేవన మేటికిఁ గొమ్ము నఁ బతిన్. ౯౪౩

ఉ. ఏల దురంతతాపమున ♦ నేడ్చెద విట్లు! మదీయవాక్యముల్
లాలన నాదరింపుము వి ♦ లాసిని! మే లగుమార్గ మిద్దియే
యాల మిఁ కేల యేమొ యడి ♦ యాసల నేటికి వేఁగె, దర్వమే
బాలిక! పుష్పచాపశర ♦ బాధితునిఁ ననుఁ ద్రోసి పుచ్చఁగన్? ౯౪౪

ఉ. ఏ మని యెంచితే కువల ♦ యేక్షణకో శతయోజనాయతం
బై మహితోగ్రరాక్షసస ♦ హస్రసమావృత మైన లంక? సు
గ్రీవసుముఖాసురానురులు ♦ దాయఁగ నైనను లేరు, నాకు సం
గ్రామునసందు యక్షసుర ♦ కాండములుఁ బరిరావు బల్మిచేన్. ౯౪౫

రాముఁడు రాముఁ డంచు నొక ♦ రాజ్యవిహీనుని దేబ జోగినిఁ
బేమలు నల్ప తేజుని న ♦ నేకవిధంబులఁగూర్చి యేడ్చె దో
భామిని! నీకు యోగ్యుఁ డగు ♦ భర్తను నేనె, సనుఁ భజింపుమీ
శ్యామరొ! యీవనంబు సత ♦ మా పిఱికీ ననుఁ గూడు హాయిగిన్. ౯౪౬

ఉ. ఏటికి రిస్తయాస సుద ♦ తీ రఘురాముని జూతు సంచు, ని
చ్చోటు మనస్సునే నయినఁ ♦ జొచ్చి నినుం గన వాని కానతీ?
త్రాటను గట్టఁగా వశమె ♦ తన్వి నభోగతవేగితానిరా
ఘాటసదాగతిన్, శిఖిశి ♦ ఖానిచయంబును బట్ట శక్యమే. ౯౪౭

ఉ. లోకమునందు లేఁడు విను ♦ లోలవిలోచన మామకీన బా
హాకులపాలిత న్నినుఁ బ ♦ రాక్రమవృత్తిని నన్ను గెల్చియున్
దోడొనిపోవువాఁడు, విబు ♦ ధుల్ సచరాచరభూతకోటులున్
నీకు సపర్యఁ జేయుఁ,దరు ♦ ణీ ననుఁ నేలుము రాజ్యభూతితోన్. ౯౪౮

కం.శంకాతంకం బేటికి, లంకారాజ్యంబు నెల్ల ♦ లలనా యభిమే
కాంకిత వై యేలుము నీ,కింకరుఁగా నన్నుఁ గొనుము ♦ క్రీడిలఁ దేలన్. ౯౪౯

కం.మును నీచేసినపాపము, వనవాసాయాసమున నివర్తించెను నీ
యెనరిచినపుణ్యఫలములు, కనకాంగీ నీవు పొందఁ ♦ గాలం బొదవెన్. ౯౫౦

కం ఈచందన మీసరములు, నీచామీకరవిభూష ♦ లిద్దఱి మిచటఁ
వాచాఽగోచరసుఖలీ,లాచతురతఁ బూసి ముడిచి ♦ బలిఁ దొడుగుద మే. ౫౫౧

మస్తకోకిలము. ఇంచుఁబోణిరొ పుష్పకాఖ్యవిమిశ్ర మైనవిమాన మ
భ్యంచదర్కవిభావికాసము ♦ యఱుఁ నగ్రజుఁ బోర ని
ర్జించి తెచ్చితి హృద్య మయ్యెడఁ ♦ జేరి యిద్దఱు మెంతయుఁ
జంచదిష్టసుఖోపభోగముఁ ♦ జాన! పొందుము నుందమా. ౫౫౨

కం.నదనము తామరసశ్రీ,సదనము నునుముద్దు గుల్కు ♦ చందము చెడె నీ
యదనున రోదనమున నీ,యదనద నెద వదలి నేలఁ♦మా నన్ను దయన్. ౫౫౩

కం ఈరీతి ననుఁ డాడఁగ, నారీమణి పైటకొంగు♦నం దనవదనం
బారఁగఁ గప్పుచుఁ గన్నుల, నీ రోడిక గట్టు చుండ ♦ నిన్వోఁ నుండెన్. ౫౫౪

చం అని గసి రావణుం డను ధ♦రాత్మజతో సతి! ధర్మలోపబు
ద్ధ్యుచితము సిగ్గు చాలు, వల ♦ దూరిక యేడ్వఁగ, ధర్మలోప మిం
ఓని వచియింపుమీ, కన బు♦ష్పశరులు దైనకృతానుబంధముఁ
మది గణియింప రోటు, నిను♦పగా పలుమాట లిఁ కేల మ్రాఁటలి. ౫౫౫

ఉ. జానకి త్వత్పదాంబుజర♦జస్థిలకాన్వితశీర్షయుక్తి జం
ద్రాసన వేఁడువాఁడను, ద♦యామతి నేలుము నీదువాసుఁ ఁ
సూనశ రార్తిఁ జిక్కి యిటు ♦ లేనన్యతరోక్తులు పల్కి-నాఁడ నో
మానిని! రావణుండు నొక ♦ మానవతిం బర మంటి మ్రొక్కి-నే. ౫౫౬

తోటకము. అని యిగతిఁ బల్కి ద♦శాస్యుఁడు దాఁ
జనకాత్మజ నాశ్రమ ♦ సంతసిలెఁ
వనితామణి నక్కను ♦ నా కీకఁ బో
యని యంతకపాశము♦శాశ్వకుఁ డైన. ౫౫౭

సీత రావణునకు బరుషోక్తు లాడుట

కం.పలలాశనుఁ డిటు పల్కి-న,ఫణికులు విని సీత దాఁ♦భరకర్పితి గ్రై
పులుపోఁచ యజ్ఞముగఁ దాఁ, బలికెఁ నిర్భీతి ననుర♦పాలకుతోఁడన్. ౫౫౮

సీ. సత్యసంధుఁడు పరి♦త్రాత నుష్టిరుఁడును, ధర్మసేతువు నగు♦జశరభునకుఁ
బుత్రుండు ప్రభునన♦పూజ్యుండు రాముండు, విశ్రుతనాముండు ♦ విపులసేన్యుఁ
డాయతబాహుఁ డ♦త్యంతధర్మాత్ముండు, ప్రాణవిభుండు దై♦వంబు నమ్ము
నిన్నుఁ జంపఁగ నున్న ♦ నిస్తులవీరుఁడు, సపాలలక్ష్మణుఁడు హరి♦స్కంధుఁ డాతఁ
డే డవని జనియించె నిక్ష్వాకు♦సన్వయమున, నేమియో ప్రేలెదవు రాము♦నెదుట నీవు
నన్నుఁ జెనకియ యుండిన ♦ నిన్ను నంద, ధరకు బలిపెట్టి యుండఁ♦డే♦ఖరునిమాడ్కి-.

ఉ. భీకరరూప మంచుఁ బటు♦భీమబలాఢ్య మ టంచు రాక్షసా
నీకము నెన్నె దీ విచట ♦ నిర్విష మూచును దాస్త్య మ్రోల ద
ర్వీకరరాజి యట్లు తల ♦ వ్రేలఁగ వైచి పడుక మదీశచా
మీకరపుంఖ బాణతతి ♦ మ్రింగఁగ వీచులు గంగయొ ట్లనన్. ౯౬౦

చం.వరమున దేవదైత్యుల క♦వధ్యుఁడ వైనను నాదుభర్త కాఁ
కరమును గల్గఁ జేసి బ్రదు♦కఁ వశమా రణసీమ నీకు, న
ధ్వరమున యూపబద్ధపశు♦భంగిని నీవు మనంగఁ జాల వా
శరవర! రామభీకరని♦శాతశరాళికి గోచరుండ వై. ౯౬౧

కం.రాక్షస! క్రోధోద్దీపిత,చక్షువులఁ నిన్ను రాము♦చంద్రవిభుండుఁ
వీక్షించిన దగ్ధుఁడ వై, నీక్షితిఁ దర్శనము కూల♦వే నీచమతీ. ౯౬౨

శా.ప్రాలేయాంశుకబింబముఁ వసుమతిం ♦ బాతంబుఁ గావించు, దో
ర్లీల న్నాశము నైనఁ జేయు జలధిం ♦ గ్రీడాగతిఁ శోషిలఁ
హేలారీతిని జేయఁ జాలుఘనుఁ డా♦నిస్తుల్యపీర్యుండు స్రో
యాలిఁ రక్షను బంది నుండి విడఁ జే♦యం జాలఁడే గక్కసా. ౯౬౩

కం.గతరముఁడవును గతాయువు, గతేంద్రియుఁడు గతబలుఁడవు ♦ కావుట ఫల నీ
కతమున వైధవ్యంబునఁ, గుతిలపుఁ లంక యేటి ♦ కో యిఁపోగరున్. ౯౬౪

కం నావతిపార్శ్వంబును నెడఁ, బొపుటచే నన్ను నబలఁ ♦ బాపాత్మా యీ
పాపంబు సుభోదక్కం, బేపాటియుఁ గాదు చూడు♦మీ నీ కెటులున్ ౯౬౫

ఉ. దైవబలంబుఁ గల్గు మహి♦తద్యుతిమంతుఁడు ధర్మ శీలి స
ద్భావుఁడు నిర్భయుండు విత♦త్ప్రతిమానవిహీనశౌర్యతఁ
గేవలుఁ డుగ్రసత్త్వసృగ♦కీర్ణనుఁ డోటవి నున్నవాఁడురా
రావణ బాణవర్షమునఁ ♦ గ్రక్కఁగఁ జేయు ధనద్బలోద్ధతుల్ ౯౬౬

కం.కాలవశులైన పురుషులు, కాలప్రేరణముఁ జేసి ♦ కార్యముఁలందుఁ
జాలఁ బ్రమాదము పడుదురు, మే లని దుష్కార్యములను ♦ మెలొంతు సుమీ.

కం.అట్టివినాశపుఁగాలము, పుట్టెం జుమి నీకు సనుర♦పుంజములకు సీఁ
గట్టికొని యున్నసతులకు, నిట్టు సనుఁ నీవు బల్మి ♦ నిటఁ దెచ్చుటచేన్. ౯౬౮

తే. క్రతువు మధ్యంబునందు స్రు♦గ్భాండమండి,తంబు బ్రాహ్మణమంత్రపూ♦తంబు వేది
మూలఁ డంటఁగ వశమె యూ♦లీల సతిని, రామపత్నిని సఁ జూడ♦రా దురాత్మ. ౯౬౯

ఆ. ధర్మనిత్యుఁడైన ♦ దశరథ సుతవర్యు, ధర్మపత్నిసాధ్వీ♦దరమె నీకు
రాక్షసాధముండ♦సూక్ష్మదుశ్చరితుండ,పాపి సన్నుఁ దాక♦బాలిశుండ! ౯౭౦

కం.అరవిందబృందముల నన,వరతము రాయంచతోడ ♦ వరక్రీళిత
త్పర యగుహంసాంగన లో,కరణిఁ దృణస్థంబు సీమ♦కాకిని గనెడిన్. ౯౭౧

చం.తనువు విసంజ్ఞ యియ్యది మ♦దంబునఁ గాక్షస వేని కట్టుమీ
కనలునఁ దిందు వేని తిను♦ శా దనుదానను గాను, నాకు నీ
తనువును జీవితం బయిన♦ దానవ! రక్ష్యము గాదు రోరి, నా
మన మిది మత్ప్రశంబ యన♦మానము పాల్పడ నొల్ల నమ్ముమీ. ౯౭౨

కం.అని పరుసంబుగ వాకొని, కనరున మతియేమి యనక♦ త్రొక్కినయట్టి
డిన నసుగుడు భయసంద,ర్శనముగ నిట్లనియెఁ గ్రోధ♦సందీప్తుండై. ౯౭౩

రావణుఁడు సీతమీఁద రాక్షసస్త్రీల కావలి యుంచుట.

మ.వినుఁ సీతా పదిరెండుమాసములలో♦ విశ్వాసపూర్వంబుగా
ననుఁ గామింపఁగఁ గోర వేనియును నం♦తం భ్రాతరాశార్థ మై
నిను నావంటలవారు తున్కలుగ ఖం♦డింపం గలా రంచు న
ద్దనుజుం డచ్చటికాపురక్తెల కనుక♦ ద్వైత్యాంగనల్ వింటిరా. ౯౭౪

ఉ. దింపుఁడు దీనిక్రొవ్వు కసి♦ దీఱఁగ నంచు వచింప వారు నై
లింపవిరోధిఁ జూచి ముకు♦ళింపఁ గరంబులు పాదపుట్టనో
త్కంపితభూమిభాగుఁ డయి♦ దానవనాథుఁడు దీని నిష్ఠ నా
పంపునఁ గొంచుఁ బొండు సుమ♦పల్లవపుష్పలతావికీర్ణ మై ౯౭౫

కం.మానిక మైనయశోకో,ద్యానమునకు నంద మీరి♦ యనవరతము ర
క్తొనియతి నుండి యీనన,జానన నరయుండు కడుర♦హస్యము గాఁగన్. ౯౭౬

తే. ఘోకదర్శనలార వి♦కారరూప,లార మాంసాస్రభోజన♦లార సతిని
బెడిసముల నొండె మెత్తని♦నుడుల నొండె,వశమునకుఁ దెండు వనగజ♦వధువునట్లు.

కం.అని చనిన నసురవనితలు, జనకసుతం దోడుకొనుచుఁ♦ జని రవవరతం
బును సర్వకాలఫలపు,ష్పనికరములు గలయశోక♦వనతలమునకున్. ౯౭౮

కం.పిడువనవగపున మిగులక, నుడివడుచును నాఁడుపులులు♦ చుట్టుకొనంగా
మిడికెడుహరిణి యనంగాఁ, బడఁతుక రాక్షసిగుమికి♦ వశపడి యుండెన్. ౯౭౯

కం.అమ్ముగున దుస్సహవ్యస,నమ్మున సంగ్రస్త యగుచు♦ నవయుచు దృఢపా
శమ్ములకట్టులఁ జిక్కి సు,ఖమ్మెఱుఁగనియాఁడుజింక♦కరణిని నుండెన్. ౯౮౦

కం.భీకంవికటేక్షణ ల,స్తోకము భయపెట్ట మగువ♦ దూలుచు నుండెన్
శోకమున దయితుఁ బాసిన, శ్రీకరు డైనతము నెపుడుఁ♦ జింతించు చెదన్. ౯౮౧

రాముఁడవశకునములఁ గని పరితపించుట.

ఉ. అక్కడఁ గామరూపి చల♦లాశి మృగాకృతిఁ బూని యున్నయా
టక్కరిఁ ద్రుంచి యాశ్రమము ♦ డాయుతిరం జనుదెంచుచోట వి

న్నక్క శివారుతంబు విని ♦ రాముఁడు దారుణ మీరవంబు నా
కెక్కుడుకీడుఁ దెల్పె, ననుఁ♦ రేంద్రులు బ్రింగరు కాదె జానకిన్. ౯౮౩

మ. ఖలమారీచుఁడు మన్మవానుకృతి బి♦గ్గం గూసె, నానాద మా
జలజాతాక్షియు లక్ష్మణుండు విని రా ♦ సంభ్రాంతు లై తత్సతీ
తిలకప్రేషితుఁ డై నుమిత్రనుతుఁ డెం♦తే వేగ నక్ రోయుచుఁ
జెలువం గానల చీడి వచ్చు నటపైఁ ♦ జే లేమి గా నున్నదో. ౯౮౩

ఉ. ఎక్కడిపైఁడిజింక, ననుఁ ♦ సీగతిఁ చాటకసూతి దూరముఁ
దక్కక తెచ్చి నాశ్రమము♦తాఁకునఁ జచ్చుచు సీత లక్ష్మణా
చిక్కితి నిం ద టంచఱచె ♦ సిద్ధము దీనను జూడ జానకిం
ద్రెక్కొన నున్నవారు రజ♦నీచరు లేపటుమాయచేతనేన్. ౯౮౪

సీ. కాన నేకత ముండు ♦ కలికికి నాతమ్ముఁ,గుట్టకు నేమంబు ♦ గోఱలుఁ గాక
తెగనివైరము గల్గె ♦ దితిజులతో జన,స్థానవాసంబు ని♦దానముగను
ఘోరనిమిత్తముల్ ♦ గొల్లలుగాఁ దోఁచె, నఱచుచు నున్నవి ♦ నఱిడు లెందు
నేకీడు మూఁడునో ♦ యెది కనఁ గల్గునో, యేమి సేయుదు వార ♦ లెట్లు లైరొ
తే. యనుచు దీనతఁ జనుచోట ♦ సఖలపక్షి
మృగవితానము సవ్యంబు ♦ నేగు చతుల
భీకరారావములు నింపఁ ♦ బృథ్విసుతను
దమ్ముఁ జింతించుచును బోయెఁ ♦ దడయ కెందు. ౯౮౫

రాముఁడు లక్ష్మణుం జూచి సీతఁ దలంచి దుఃఖించుట.

ఉ. పోవుచు నిట్లు లాశ్రమము ♦ పొంతకు వేగ నదూరమంద సీ
తావిభుఁ డేగుదెంచుతన♦తమ్ముని దీనతరాస్యుఁ గాంచి దుఃఖావిలచిత్తుఁ డై కదిసి ♦ యూతనిసవ్యకరంబుఁ బట్టి తా
నీవిధి నార్తి దోఁప నని♦యెం బరుషంబును మార్దనంబుగన్. ౯౮౬

శా. అయ్యో లక్ష్మణ యేమి చేసితివి సీ ♦ యూసీత నీ వొంటిగా
నయ్యాగణ్యతలంబున న్వదలి యే♦లా వచ్చి తిం దక్కటా
యయ్యన్నన్ మనుజాశనుల్ మెసవిరో ♦ హా కొంచునే పోయిరో
యయ్యా సందియ మింత లే దశుభమే ♦ యత్యంతముం గల్గెడిన్. ౯౮౭

శా. అన్నా! లక్ష్మణ! చూడఁగాఁ గల మొకో ♦ యన్నారి జీవంబుతో
నున్నన్ సేమముగాఁగఁ, గంటివె యదే ♦ యుగ్రంబుగాఁ గూసె నా
సన్నంబై వఱిడుల్ ఖగంబులు మహా♦సత్త్వంబులున్ సూర్యసం
పన్నాశాభిముఖంబు లై, శుభ మెటుల్ ♦ ప్రాపించు నోతమ్ముఁడా. ౯౮౮

కం.హరిణమువలెఁ దోఁచినయా,ఖరదైత్యుఁడు వాలకముననఁ ♦ గతుపవ్వ నన్నఁ
సరగఁ గొనియేఁగ నెట్లో, పొరిపుచ్చితి వాని మోస♦పోకలు దెలియన్. ౬౫౯

తరలము. అదరె వామవిలోచనంబు, స్ర♦హర్ష మేమియు లేదు నా
మదిని, నాశ్రమభూమి నిక్కము ♦ మానినీమణి లేదురా
సుపతినిఁ బరియించిరో తమ♦సూడు దీఱఁగ రక్కసుల్
ముదిత దా మరణించెనో వని♦లోనఁ ద్రోవయె తప్పెనో. ౬౬౦

ఉ. ఇమ్మున సౌఖ్యముల్ విడిచి ♦ యెంతయు నాపయిభక్తి దండకఁ
ద్రిమ్మరి రాజ్యహీనుఁడును ♦ దీనుఁడుఁ ద్రిమ్మటకాఁడు నైననా
కమ్మెయి దుర్దశాప్తిని స♦హాయముగాఁ జరియించుజానకిం
దమ్ముఁడ వీడి వచ్చితివి ♦ నాసతి యేగతిఁ బట్టఁ జెప్పుమా. ౬౬౧

ఉ. ప్రాణ సహాయురా లెవతెఁ ♦ బాసి ముహూర్తము యేని దేహసం
త్రాణపరాయణత్వమునఁ ♦ దాళఁగఁ జాల, ధరాపతిత్వపుఁ
ర్వాణపతిత్వముల్ కమల♦పాణి యెవర్తుక యొద్ద లేనిచోఁ
బోణిమిఁ గోర నట్టిపువ్వు♦బోణి ధరాత్మజ యేది లక్ష్మణా. ౬౬౨

ఉ. ప్రాణముకంటె నాకుఁ బ్రియ ♦ మైనమహీసుత సీత దండకఁ
బ్రాణముతోడ నున్నదియె ♦ పల్కవయా, పదునాలుగేఁడు ల
క్షీణముగా వనీస్థలి వ♦సింతు న టన్నమదుక్తి బంధురీ
వేణినెపానఁ గల్ల యయి ♦ పెంపఱఁ జేయదుగా కుమారికా. ౬౬౩

కం.సీతాకారణముగ నే, వీతాసుఁడ నైన నీవు ♦ వే పురి కరుగఁ
జేతము రంజిలఁ గామా,స్వీకృత యగుచు భరితుమాత ♦ విలసిల్లుఁ గదా. ౬౬౪

కం.సుతరాష్ట్రసహితఁ గైకను, మృతపుత్ర తపోవ్రతాఢ్య ♦ మృదుశీలిని స
న్నుతగుణ కౌసల్య యదే,గతిఁ బిఱ్ఱ మెటింగి కొలుచఁ♦గా నేర్చు సమో. ౬౬౫

కం.వచ్చెద నాశ్రమముకడకును, నచ్చరితా సీత ప్రాణ♦సహితయ యేనిఁ
జచ్చెద నిచ్చట లేదే, నచ్చిగురుంబోణి యాశ్ర♦మాంతరమందున్. ౬౬౬

కం.ముద్దులు గులికెడినవ్వున, ముద్దియ నాకెదుర వచ్చి ♦ మురిపంబున మేల్
సుద్దులు చెప్పన యేనియు, బిద్దెవ నాశ్రమము మ్రోలఁ ♦ బెక్కులిఁ కేలా. ౬౬౭

కం.వలుకుము లక్ష్మణ జానకి, గలదా ప్రాణంబుతోడఁ ♦ గడ తేఱినదా?
పలలాశులు భక్షించిరో, యెలనాఁగను నీవు చిత్త ♦ మేమఱి యుండన్. ౬౬౮

కం.బాలిక యవిదితదుఃఖ ను,శీల సలీల సుకుమారి ♦ సీతాసతి యా
గోల మదీయవియోగం, బేలాగునఁ దాళఁజాలు ♦ నెటు వగచెఁనో. ౬౬౯

కం.నీచుఁడు క్రూరాత్ముఁడు మా,రీచుఁడు వంచకుఁడు నాదురీతిని నిన్నున్
వాచాకుశలత నఱచిన, నోచెల! నీకును భయంబు ♦ నొదవెనె చెపుమా.౧౦౦౦

ఉ. మామకకంఠనిస్వనస♦మానవిరావము నాలకించి యా
భూమిజ భీతిఁ జెంది నినుఁ ♦ బొమ్మని నంతనె నానిమిత్త మై
యీమెయి వచ్చినాఁడవు మ♦హీజ మహాటవి నొంటి వీడి, దు
ష్టామిషభుగ్విశానమున ♦ కంతర మిచ్చితి సూడు దీర్ఘగన్. ౧౦౦౧

కం.ఖరవధమునకును వగచెడి, సుర్మనైసులు సందు గాంచి ♦ సుందరి నెట్లో
బరిమార్చి యుండ్రు నిక్కము, పరికింపవ చూవె యింత♦వట్టు కుమారా.౧౦౦౨

కం.మునిఁగితి దుఃఖసముద్రము,నను బడితిం జెడితిఁ గూలి♦నాఁడను నింకే
మనుదుం జేయుదు నీగతి, పొనరుట ప్రాప్తవ్య మంచు ♦ బుద్ధిం దలఁతున్.౧౦౦౩

మంజుభాషిణి. అనుచున్ విలాసవతి ♦ నాత్మ నెంచుచున్
జనియెం బిపాస తృధ ♦ జాలి గొల్ప మో
మును వాడఁగాఁ దొలఁగ ♦ ముష్క, స్వాశ్రమం
బున కింతిలేమి నటఁ ♦ బొక్కి యేడిచెన్. ౧౦౦౪

కం.తనయుటజమునకు నచ్చుచుఁ, దనుఁ జూడఁగ వచ్చియున్న♦తమ్మునిఁ గని యి
ట్లని ప్రశ్నించెను దెరువున, జనకసుతాధవుఁడు శోక♦సంతప్తుం డై. ౧౦౦౫

రాముఁడు లక్ష్మణుని సీతను విడిచి యేల వచ్చితి వని యడుగుట.

ఆ. ని న్నెద నమ్మికాదె హరి♦ణీనయన నని నొంటి వీడి యో
యన్న యి టేను వచ్చితిని ♦ న్యాయమె నీకు నరణ్యమధ్యమం
దన్నవలామిహిన్ విడిచి ♦ యాపదబాదర పాఱు తేర, నిన్
గన్నదియాది నామనము ♦ కాతరతన్ వహియించె లక్ష్మణా. ౧౦౦౬

కం.సీతావిరహితుఁడవు నీ, వే తేరుట దూరమంద ♦ యే గనినంతన్
జేతం బగలెను నదరెను, నాతమ్ముఁడ వామబాహు♦నయనంబు లయో. ౧౦౦౭

చం.అన భృశదుఃఖతప్తమతి ♦ యై యను లక్ష్మణుఁ డార్తిఁ దూలురా
మునకు స్వతంత్రత మతివి♦మోహముచే నిట రాను, గావరే
జనకజ లక్ష్మణా యనుచు ♦ శబ్ద మరణ్యమునందుఁ గల్గినన్
విని సతి భామ్ము పో మ్మనియె ♦ నీపయిఁ జెల్మిని భీతి నేఁచుచున్. ౧౦౦౮

కం.ఈరీతిఁ దీవరించిన, నారీతిలకంబుఁ గాంచి ♦ నయమున నెంతో
దూరము నమ్మిక పుట్టఁగ, ధీరగుణా నిన్నుఁ గూర్చి ♦ తెలిపితి మఱియున్.౧౦౦౯

చం.వదిన! యి టేటికమ్మ భయ♦పాటునఁ గుందెదు, రాక్షసాళిచేఁ
గదనమునందు రామునక ♦ కల్గు భయం? బది యేటిమాట యి

య్యది రఘురాముప ల్కనుచు ♦ నాత్మ స్ఫురింపదు, దైత్యుఁ డెవ్వఁడో
యుదను నెఱింగి యిట్లఱచె ♦ నంగన నెమ్మది నిమ్మళింపుమీ. ౧౦౧౦

కం. దేవతలనైనఁ గడిమిని, గావంగాఁ జాలు నట్టి♦కడిఁదిబలుండా
యీవిధమున నీచంబుగ, వా విడి ననుఁ గావుమనుచు ♦ వాపోవు 'సతీ? ౧౦౧౧

మ. ఎవఁడో యేమినిమిత్తమో యఱచెఁ ద♦ల్లి నమ్ము మాయన్న యా
రవముం బోలఁగఁ బాహి పాహి యని యా♦రావంబు వైస్వర్య మా
త్మ విలోకింపఁగ రాముకంర మని న♦మ్మ్ రాదు శాంతింపుమీ
తవునే నీకుఁ గుయోషిత్సాజనముచం♦దం బంది దుఃఖింపఁగన్. ౧౦౧౨

ఉ. పుట్టినవారిలో జగతిఁ ♦ బుట్టెడువారలలో గృహూత్తముఁ
గిట్టి రణంబునఁ గెలువ ♦ నేర్చెడువారలు కల్గ రమ్మ, లో
దొట్టినభీతిఁ బో నడిచి ♦ తోయజలోచన స్వస్థచిత్త వై
దిట్టవు గమ్మజయ్యుఁడు స♦తీ రఘురాముఁడు దేవకోటికిన్. ౧౦౧౩

కం. నావుడు నతిమోహితమతి, యై వసుధాకస్య యనియె ♦ నగ్రజుఁ డీర్ష్యన్
నీవు ననుఁ గోరి కల్మష, భావుఁడ వైతట్టికోర్కి♦పారముఁ గనునే. ౧౦౧౪

సీ. తెలిసెను లెమ్ము నీ♦తెఱఁ గెల్ల భరతుండు, నీవు సంకేతంబు ♦ నిశ్చయించి
కొని రాము వెనువెంటఁ ♦ జనుదెంచితివి నీవు, కాకున్నఁ దనయన్న ♦ కావు మనినఁ
బలుకరింపని యట్టి♦భ్రాతయుఁ గలుగునే, ప్రచ్ఛన్నచారి శా♦త్రవుఁడ వగుచు
నానిమిత్తంబుగా ♦ నానాథుఁ బెంబడి, వంతరాన్వేషి వై ♦ యరుగుదెంచి

ఆ. తనినఁ బెదవు లదుర ♦ నాగ్రహంబున రక్త, నేత్రకుండ నగుచు ♦ నిలువలేక
యాశ్రమంబునుండి ♦ యరుదెంచినాఁడ నో, యన్న యున్నవిధము ♦ నాడినాఁడ.

{ రాముఁడు లక్ష్మణుతో నతఁడు సీతను విడిచి వచ్చుట తగనిపని యని చెప్పుట. }

కం. అని లక్ష్మణుఁ డన దశరథ, తనయాగ్రణి శోకమోహ♦తాపార్దితుఁ డై
యను సీత విడిచి వచ్చుట, యనఘా సరిగానికార్య ♦ మన నేమి యికన్. ౧౦౧౬

ఉ. ఆడుది కింకచేఁ గఱకు ♦ లాడె నటంచును గోప మెత్తి నా
వాఁడిమగంటిమిఁ దనుజ♦వారణమందలి శక్తిమత్త్వముఁ
బోఁడిమి నీవెఱింగియును ♦ బొల్తుకఁ గానల వీడి వచ్చితే!
వేఁడియ కాని నీయెద వి♦వేకము లేదు గదయ్య తమ్ముఁడా. ౧౦౧౭

కం. అంగన నినుఁ బల్కిన దని, చంగునఁ గోపించి యిట్లు ♦ చనుదెంచుటయుఁ
సంగతమే? నాయాజ్ఞా, భంగముఁ గావించి తిదియుఁ ♦ బాఁకియె నీకున్: ౧౦౧౮

సీ. హరిణరూపంబున ♦ నాశ్రమంబుననుండి, ననుఁ గొని తెచ్చిన♦దనుజుఁ డిదిగో
నతులశరం బొండు ♦ నవలీల నే వైవ, దానితాఁకున మృగ♦తనువు విడిచి
కేయూరభూషణా♦లీయుత దేహుఁ డై, ప్రాణముల్ ద న్నెడ్డ ♦ పాసి పోన
నధఃపైఁ బడి యున్న♦వాఁడు దురాత్ముండు, దారుణం బైనమ♦ద్బాణభూత
ఆ. మార్వి లేక యాతఁ ♦ డూపిరి విడుచుచు, నెర్రి వినుటఁ జేసి ♦ యిచటి కీవు
నాతి విడిచి వచ్చి♦నాఁడవో యూపెను,రవము నించె నాదు♦రవముపోల్కి. ౧౦౧౯

రాముఁడు పర్ణశాలలో సీత లేమిఁ గని దుఃఖించుట.

కం.అని బిఱ బిఱఁ జనురామున,కును క్రీ డాకన్నుకదలెఁ♦గూలెం బదముల్
దనువు వణఁకంగఁ దొడఁగెను, గని యాయవలక్షణములఁ ♦ గళవళపడుచున్.

మం.కలదా యింకను సేమ మానుదతికిం ♦ గంజాక్షి నేఁ జూడఁగాఁ
గలనా యంచు నిజాశ్రమస్థలిని వే♦గన్భూర్తిమై బొచ్చి లో
గలనాదామణి లేమిఁ గాంచి భృశశో♦కభ్రాంతచిత్తాకృతిఁ
గలఁకం బొఱుచుఁ గే ల్విదుర్చుచును భూ♦కన్యామనోనాథుఁడున్ ౧౦౩౧

సీ. సీమంతినీమణి ♦ లేమిచే హేమంత,మునఁ బద్మిని యనంగఁ ♦ బొలుచుదాని
నేడుచు చున్నట్లు ♦ వాడినసుమములు, శకునాళి గల్గుశ♦కుములదానిఁ
గాంతిహీనంబుగఁ ♦ గ్లాంతమృగం బగు, చ్యుతవనదేవతా♦తతులదాని
విప్రకీర్ణాజిన♦విప్రవిద్ధబృసీక,కటకుశం బగుచును ♦ గ్రాలుదానిఁ
ఆ. బొడు పెట్టినట్లు ♦ ప్రభచెడి యున్నట్టి, స్వాశ్రమంబుఁ జొచ్చి ♦ యరసి చూచి
సీత లేమి దెలిసి ♦ చిత్త ముత్తలపడఁ, దలఁచి తలఁచి యే♦డ్చెఁ ♦ దరుణిఁ గూర్చి,

సీ. అపహరించిరో కదే ♦ యసురులు పగఁబట్టి, భూతుకమృగము లే ♦ కాంతఁ దినెనో
యే హేతువున నైన ♦ నెం దేని యరిగెనో, దాఁగియున్నదొ వినో♦దంబుపొంచె
ఘీరువుగానఁ గాం♦తారంబుఁ జేరెనో, ఫలపుష్పములఁ దేర ♦ వలచి చనెనో
స్నానార్థ మేగెనో ♦ సరసులపొంతకు, నంబువులకు నేటి ♦ కరిగె నొక్కొ
ఆ. యేమి సేయువాఁడ ♦ నెక్కడ వెదుకుదు, నెందుఁ జొత్తు నిందు ♦ నెవరి నడుగ
ననుచు రోసి రోసి ♦ యంబుజాతేక్షణఁ, గనులు వాఁచ♦నేడ్చె ♦ నినకులుండు.

ఉ. వేదుఱు గొన్నయట్లు, నెఱ♦వెంగలిరీతిని, బిచ్చి యె త్తెనాఁ
గాఁ, దలతిక్క♦యో యన, వి♦కారపుదృష్టి వెడంగుభంగిఁ, దా
మీఁదులు చూచు దుఃఖభర♦మేదురరక్తవిలోకనంబులఁ
మోఁదుకొనుఁ శిరంబుఁ దన♦ముంగయిచే నిఁక నేది ది క్కనున్. ౧౦౩౪

రాముఁడు సీతను వెదకుట.

చం.వరు విడుఁ జెట్టుచెట్టునకుఁ ♦ బొఱును బల్విడి గుట్టగుట్టకుఁ
బరగును బుట్టబుట్టకును ♦ సాగును దొంతర వాఁకవాఁకకుఁ

గరము విలాపయుక్తుఁ డగు ♦ గాఢతరార్తి మహోగ్రమున్ను నఁ
వరఁకులు పెట్ట నీకుఁ దగ ♦ వా మగువా యని యేడ్చు దీనుఁ డై. ౧౦౨౫

సీ. బింబమా! రుచిరక♦దంబమా! కంటివే, బింబోష్ఠిని గదంబ♦స్త్రియను బ్రియను
గీరమా! పక్వమా♦లూరమా! కంటివే, కీరవాణిని బిల్వ♦హారికుచను
సాలమా! మృగచక్ర♦వాళమా! కంటివే, సాలప్రియను గృష్ణ♦సారనయనఁ
గకుభమా! చెపుము వే♦గ యిభమా! కంటివే, కకుభోరుఁ గరిరాజ♦గమన రమణిఁ

తే. దిలకసూనమ! ప్రియసతిఁ ♦ దిలకనగమ!, నీవ యైనను గంటివె ♦ నెలఁతఁ జెపుము
యింబు మీఱఁగ జంబు! ని♦జంబు చెపుమ, జంబుసుస్నిగ్ధఁ గంటె వ♦నంబులోన.

కం. శోకాపహమ యశోకమ, శోకోపహతాత్ము నన్ను ♦శుభ మగుఁ ద్వన్నా
మాకలితునిఁ జేయఁ గదే, యాకలకంఠీవిధంబు ♦ నని నాతోడన్. ౧౦౨౭

సీ. తాళమా! యింత కాం♦తాళమా, చెప్పుమా, తాళఫలస్తని ♦ దార లేదె
చూతమా నీదయ ♦ చూత మానూతన,చూతపల్లనపాణిఁ ♦ జూడ లేదె
నీపమా! వృక్షవ♦నీపమా యియ్యెఁ, నీపసుమాధర ♦ నీవు కంటె
జంభమా! యింతటి♦జంభమా చెప్పుమా, ¡జంభపయోదరి♦జాడఁ గంటె

తే. పాటలాధరఁ గంటివే ♦ పాటలంబ, ననవయష్ఠను గంటివే ♦ నవవయష్ఠ
సరళభూజమ! కంటివే♦సరళహృదయ, మల్లికావల్లికా కంటె♦నల్లికాంగి. ౧౦౩౮

కం. కరిణీ! కరినాయోరువు, హరిణీ! హరిణాక్షి భృంగమా! భృంగకచ
హరివర! హరివరమధ్యను, గరిగమనఁ మీర లెందుఁ ♦ గానఁగ లేదే. ౧౦౩౯

సీ. మీ రైనఁ జెప్పరే ♦ మీలోన నున్నచే, మృగవిలోచన చారు♦మృగముఁగార
నీ వెఱుంగుదు చూడ ♦ నెలఁత యేగినజాడ, గజరాజ! గజరాజ♦గమనలీల
శాస్త్రులమా! సీకు ♦ జం కేల చెప్పుమా, యింతి యెం దరిగెనో ♦ యెఱుక కలదె
కలకంఠమా! నీకుఁ ♦ దెలిసి యుండఁగవచ్చుఁ, గలకంఠకంఠిని ♦ గాన లేదె

తే. హంసమా! నీవు కంటివే ♦ హంసయానఁ, గీరమా! నీవు కంటివే ♦ కీరవాణి
భ్రమరమా! నీవు కంటివే ♦ భ్రమరవేణిఁ, జెప్పరే మీరు కరుణించి ♦ ¡సీత లెఱుఁగు.

కవిరాజవిరాజితము.

నిలు నిలు మేగకు మోకలికీ! యెవ ♦ నిర్దయమే మరుపూములికీ!
యలుగఁగ నేటికి ప్రాణసఖీ! పరి♦యాచకమా యిది చంద్రముఖీ!
కులుకుచుఁ గుల్కుచుఁ బర్విడెదే కనుఁ♦గొంటిని లే జగిచీర యదే
పలుకవు కోపమ నీలకచా! ననుఁ ♦ బాలన సేయుము కుంభకుచా! ౧౦౩౧

చం. అడిగినవాని నిట్లడిగి ♦ యాడినమాటయె వెండి యాడి బ
ల్వడి మును పోయి చూచినత♦లంబులకే మఱిపోయి యాత్మలో

నడలుచు సోలి సొక్కుచును ♦ నారట మందుచు నార్తిఁ గుందు చా
యడవిని ధారిణీతనయ ♦ నంతట రోసియుఁ గాన కెయ్యెడన్. ౧౦౩-౭

సీత రాక్షసహత యైన గని యెంచి రాముఁడు పలవించుట

కం.వ్యాలోలచేతమున ని, ట్లాలోచించెను రఘూత్తమ♦మాగ్రణి యయ్యో
బాలామణి పలలాశన,జాలంబులచేతఁ జిక్కి♦సమయఁగఁ బోలున్. ౧౦33

కం.అంగనను బట్టి రక్కసు, లంగంబులఁ బంచికొంచు ♦ హర్షంబున ను
ప్పొంగుచు నుందురు నా లే,మిం గట్టా యెంతచెట్ట ♦ మ్రింగెను సీతన్. ౧౦3౪

సీ. చారుకుండల మబ్జ♦సఖ మైన నెమ్మోము, కాంతి వాసెనొ కదే ♦ యింత కయ్యొ
హోరిచంపకవర్ణ ♦ తారహారో దీర్ఘ, యఱవంగ నసురులు ♦ నఱకి రేమొ
పల్లవకోమల♦బాహువుల్ తెగఁద్రుంచి, కొఱకెవరో యింత♦వఱకుఁ బగఱు
చెఱకుతుంటనుబోలె ♦ వితిచి నెన్నడుమును, భక్షించు చున్నారొ ♦ పాపమతులు

ఆ. గుంపు విడిచి చనిన♦కువలయాక్షిని వన్య,సత్త్వచయము లెల్లఁ ♦ జంపువగిదిఁ
గానలోన నొంటి♦గా వీడి నే బోవ, నంబుజాక్షిఁ జంపి ♦ రసురశిఖలులు ౧౦3౫

కం.అన్నా! లక్ష్మణ నీకై,న న్ననలామిన్న ననిఁ గ♦నంబడియెనె యో
చిన్నారికన్నియా! నా,కన్నారఁగఁ జూడఁ గలనె ♦ కాంతా! నిన్నున్. ౧౦3౬

కం.విలపించుచు నిటు రాఘవు, డలఘుగతిఁ వనము వనము ♦ నరయుచు భ్రమచేఁ
బిలుచుచు నిలుచుచుఁ దొలఁగుచు, మలయుచు దూపిల్లెవెకలి♦మాడ్కిఁ[1]సతికై. ౧౦3౭

కం.దీనుం డై భయశోకా,ధీనుం డై యాశ్రమాంత♦దేశమునఁ బరి
ధ్యానుం డై ధృతవస్తువి,తానముఁ గని చేతు లెత్తి ♦ తన్వయు నేడ్చెన్. ౧౦3౮

శా.ఏరా లక్ష్మణ! సీత లేదు గదరా ♦ యెచ్చోటికిం బోయెనో
క్రూరం బైనమృగం బెదే మెసవెనో ♦ కొంపోయిరో యెవ్వరే
నీరేజేక్షణఁ బాసి నిల్వఁ గలనా ♦ నే నొక్కమూర్ఖంబు, క
న్నారిఁ నాచెలి! నిన్నుఁ జూడఁ గలనా ♦ హా మానినీరత్నమా! ౧౦3౯

కం.డాఁగిలొని చెల్లమాటున, దాఁగురుమూఁతాడి నన్నుఁ ♦ దపియింపింపం
గాఁ గాలమె యిది యోయెల,నాఁగా! పరిహాస మేల ♦ నన్నేలఁ గదే. ౧౦౪౦

కం.బాలామణి! నీచెలిమిని, గేళీరతి మరగి తిరుగు♦క్రీడామృగముల్
హేలావతి! నినుఁ బాయుట, వాలాయము నేడ్చు చున్న♦నడు వెఱుఁగుదువే.

శా.భామారత్నవియోగభారమున స్వ♦ర్గం బేగ నాతండ్రి యే
మేమీ రాముఁడ! యిందు వచ్చి తిటు లీ♦రేడేండ్లు దుర్గాటవీ
సీమావాసముఁ జేయు మం చనఁ నె? యి♦ప్పీ లీఱెనా కాల? మం
చీమాడ్కిన్ ననుఁ గల్లరీనిఁ బలుకుఁ ♦ స్వేచ్ఛావిహారుఁ శతున్. ౧౦౪౧

---

[1]వెకలియై యనక 'వెకలిమాడ్కిఁ' అనుటచే శ్రీరాముఁడు వెకలివలె నటించెనేకాని నిజముగా శోకపీడితుఁడు భ్రాంతచిత్తుఁడు కాలేదని యెఱుఁగవలయు.

ఉ. చక్కటి లేనిపూరుషుని ♦ సద్యశ మెల్లను బాయుభంగి నో
చక్కెరబొమ్మ! శోకమున ♦ సంతపియింపఁగ నేను దీనతన్
మక్కువలేక పోవఁ దగు♦నా సినుబోఁటికిఁ, నిన్ను బాసి నే
నెక్కడ కేగువాఁడ? నిఁక ♦ నేగతి మేను ధరింతు? సం చితుల్ ౧౧౪౩

కం.బిసరుహలోచన వెదకుచు, నసలున మునిఁగినగజంబు♦నట్టులు భృశదు
ర్వ్యసనమున మునుఁగునన్నకు, నసదృశహితసూక్తి నిట్టు ♦ లను లక్ష్మణుఁడున్.

లక్ష్మణుఁడు రామునకు సమాధానముఁ జెప్పుట.

ఉ. ఏమిటి కన్న! శోకమున ♦ నెంతయు వేఁగెద వీదరీరుఁరీ
భూముల లోవఁ ద్రోవలను ♦ బొల్పగుకానలఁ గోనల గుహా
సీమల భూమిజ వెదకఁ ♦ జేపడ కుండునె! ధీరవర్య లె
మ్మా మహిజాత కానఁ దిరు♦గాడఁ బ్రియంపము టీ వెఱుంగవే. ౧౧౪౫

మ జలకేళిఁ విహరింపఁగాఁ జనియెనో ♦ చంద్రాస్య ఫుల్లాబ్జసం
కులనీరాకరతీరమే తఱిసెనో ♦ కూలంకషల్ చూడఁగా.
వలపుంగైకొనెనో మఱుంగుపడెనో ♦ వామాక్షి హాసార్థ మై
తెలువుల్ చూత మటంచునే మనకు భీ♦తిం గొల్పనే డాఁగెనో. ౧౧౪౬

ఉ. ఎక్కడ కేగఁజాలు దర♦శేక్షణ వే జతసంబు చేసినన్
జిక్కకపోనె శోకమునఁ ♦ జిక్కకు మన్న నృధాన్యధామతిన్
దక్కు మ టన్న రాఘవుఁడు ♦ తమ్మునివాక్యము లాలకించి తా
గ్రక్కున లేచి వెండియును ♦ గాంతను రోయఁ దొడంగెఁ గానలన్. ౧౧౪౭

ఉ. కొండలు గుట్టలున్ సదులుఁ ♦ గోనలుఁ గానలు మేల్కొలంకులున్
వెండియు రోసి రోసి పృథి♦వీసుతఁ గానక భ్రాతతోడ నీ
దండక నెల్లఁ గాంచితిమి ♦ దండుగ యయ్యెను గాదె మత్తవే
తండనుయాన యెం దరిగఁ ♦ దమ్ముఁడ యే మిఁకఁ జేయ సం చనన్. ౧౧౪౮

కం.సౌమిత్రి యిట్టు లను శ్రీ,రామా పొంచెదవు మరల ♦ రాజీవాక్షిన్
వామనుఁడు మున్ను బలిమిని, భూమిని బలియొద్ద గొన్న♦పొలుపున ననినన్.

కం.వెతకితి మీసర్వంబును, వెతఁ యొక్కఁ కాక లేదు ♦ వెలఁదుక యెందున్
క్షితిధరము బహుళకందర, మతివను నిఁక నెందు నెమక ♦ నను వగు ననుచున్.

కం.వ్రాలుఁ మూర్ఛల నేలను, సోలుఁ దుఃఖమునఁ దూలు ♦ శోషిలి వ్రేలుఁ
బాలా! సీతా! సీతా!, యేలాగైతివె య టంచు ♦ నేడ్చుచుఁ బొరలున్. ౧౧౫౧

కం.తమ్ముం డూఱటగా వా,క్యమ్ముల నే వేయొ చెప్పఁ ♦ గైకొనఁ డెద శో
కమ్మున సీతా! యని కడు, నుమ్మలికం బందుఁ గుందు ♦ నుత్తలమందున్. ౧౧౫౨

కం.నీరజలోచనఁ గానక, నీరజలోచనుఁడు ధర్మనిరతుఁడు సుమనో
నారాచోపహతాత్ముం, డై రోదన మారఁ జేసె ♦ సతివా! యనుచున్. ౧౦౫౩

రాముఁ డున్మత్తునలె దుఃఖించుచు సీతను రోయుట.

ఉ. కన్నుల మ్రోల లేకయును ♦ గంజశరవ్యథ మ్రోల నున్నయా
కన్నియఁ గూర్చి దుర్వచము♦గా వ్యసనార్తిని బల్కు జానకీ!
క్రొన్ననలందు నీకుఁ గల♦కూరిమి పేరిమి బాఢపుప్పసం
పన్న మళోకశాఖఁ గొని ♦ మాటుగ డాఁగిలిలే యెఱింగితిన్. ౧౦౫౪

కం.కదలీచండనిభంబులు, కద లీలావతిరొ నీదు♦కమ్రోరువు లా
కదలీనంసృతములె యై, మదిరేక్షణ యవిగొఁ దోఁచె ♦ మఱుఁగిడ వశే మే. ౧౦౫౫

ఆ. కర్ణికారవనముఁ ♦ గర్ణాంతలోచన, నవ్వులాట కరిగి ♦ పువ్వుల కని
నన్ను నాలిగొనఁగ ♦ నాయమా యెూ బాఁ! నిన్ను గాన లేక ♦ నేను మిడుక.

కం. హేలనపర వగు లెఱుఁగుదు, హేలావతి యిదియు సమయ♦మే గేలి గొనఁ
బాలా గాసిలితిని నా, కేలా పరిహాస మిట్టి♦యెడరున నడవిన్. ౧౦౫౭

సీ. అన్న! లక్ష్మణ! సీత ♦ యున్న నో యని రాదె, మ్రింగిరో పరులు హా♦రించినారొ
కన్నీరు దొరఁగ మృ♦గంబులు రక్కసుల్, సీతను దిని రని ♦ చెప్పు చున్న
వెటు పోయి తే తన్వి ♦ యెం దున్నదాన వే, కైక కోరిక నీదు♦కతెనఁ దీరు
జానకితో వచ్చి ♦ జానకిఁ గోల్పోయి, యెు ట్లంతిపురిలోని ♦ కేగువాఁడ

తే. రిత్త యంబేద రాముఁడు ♦ సత్త లేదు, నిర్దయుం డని పలుక రే ♦ నిఖిలజనులు
కాంత లేకున్న సౌఖ్య మే♦కరిణిఁ గాంతు, లేబరము గాదె యిల్లాలు ♦ లేనిబ్రదుకు.

ఉ. క్రచ్చఱఁ దీర్చుచుఁ మన మ♦రణ్యనివాసము, నూరి కేగినఁ
వచ్చిరి కూఁతు రల్లుఁ డని ♦ వచ్చి మముం గన మైథిలుండు నిం
పెచ్చఁగ క్షేమమా యనిన ♦ నే మని యాతెనిమోముఁ జూతు, నా
సచ్చరితుం డెఱింగి తను♦జాతఁ దలంచి తపించి మూర్ఛిలున్. ౧౦౫౯

సీ. *నాకోడ లేదిరా ♦ నాయనా! యని నంత, మాయమ్మ కే మని ♦ మాఱు పలుక
రామ! జానకి యేది♦రా యంచు నమగు మీ,యమ్మ కే మనఁగ నో♦రాడు నాకు
ధారపోసితివ సీ♦తను గాన కని ముసి,ముసి నవ్వుకైక కే♦ముసి వచింతు
వదినె రాదాయె నే ♦ మిది యని ప్రశ్నించు,తమ్ముల కేమి యు♦త్తరము లిడుదు

తే. సీత రాదాయె రాముండు ♦ చేతఁగాక
యసురవాతను ద్రోచె ని♦ల్లాలి ననుచు
నెల్లిదము సేయుజనులనో ♦ రెల్లు మాయఁ
జెప్పుమా తమ్ముఁడా! యేమి ♦ చేయువాఁడ. ౧౦౬౦

కం. పోనీ భరతునివురి కే, రా నే పో స్వర్గ మేగ ♦ రా కెందుముఖీ
హీనుఁడ నై చనుటను నది, నానంబము శూన్య మగుచుఁ ♦ గాడుంబోలెన్. ౧౦౬౧

రాముఁడు లక్ష్మణుని నయోధ్యకుఁ బో మ్మనుట.

సీ. తమ్ముఁడా! నీ వింకఁ ♦ దడయకు మిచ్చటఁ, బొమ్మయోధ్యాపురం♦బునకు వేగ
బిగియార భరతునిఁ♦బ్రేమఁ గౌఁగిటఁ గ్రుచ్చి, యనుము నామాటగా♦నతనితోడఁ
జిరముగా రాజ్యంబుఁ ♦ జేయుమీ భరత! రా,మునియాజ్ఞ యిది యని ♦ యనుము
మాయమ్మ కైకకు ♦ మీయమ్మకును గోస,లాత్మజ కెఱఁగు నా♦యాజ్ఞ నీవు [నీవు
తే. అడిగితిని జాల ననుమ మా♦యమ్మతోడ
సీతపోకయు నాచావుఁ ♦ జెప్పవయ్య
యామె నెల్లవిధంబుల ♦ నరయు రయ్య
పోయిరా నాయనా! నీకుఁ ♦ బొదలు శుభము. ౧౦౬౨

కం. ననుఁ నీవు కాచి తిరుగం, బని లే దిఁక లక్ష్మణా! ♦ మాసుత లేదే
దనువునఁ బ్రాణము నిల్పఁగ, వినుఁ శక్యము గా దటంచు ♦ విహ్వలుఁ డైనన్.

కం. పెచ్చిలుతాపభరమ్మున, నచ్చపలాక్షిని దలంచి ♦ హావడి గొని యా
ముచ్చిరి ముచ్చిర లక్ష్మణుఁ, డుచ్చలితమనస్కుఁ డగుచు ♦ నుత్తలపడియెన్. ౧౦౬౪

ఆ. స్నేహమోహశోక♦నిస్తులసంతాప,భరము పేర్మిఁ దాను ♦ గరము కుంది
తనదుదుఃఖమునకుఁ♦బన యట్ల తపియించు, ననుజు తోడరాము♦డనియె మఱియు.

కం. శోకముపై శోకం బ,స్తోకము నాగుండె లవియఁ ♦ దూలించెడి; నీ
లోకంబున ననువంటిమ,హాకిల్బిషకారి గలఁడె ♦ యన్యుం డొకఁడున్. ౧౦౬౬

కం. తొలిబామునఁ బాపపుఁబను,లెలమిని నెన్నేనిఁ జేయ ♦ నీబామునఁ ద
త్ఫల మ్మై చేకూరెను ని,స్తులదుఃఖమునుమీఁద ఘోర♦దుఃఖం బిట్టుల్.

ఛం. అనుపమరాజ్యనాశము, హి♦తాప్తవియోగము, తండ్రిచావు, నా
జననిని బాసి వచ్చుటయు ♦ సర్వము దేహము నిర్దహింపఁగా
వనగతదేహకష్టమునె♦వంబున నన్నిటి విస్తరించితిఁ
వనితను బాయ నింధనవి♦వర్ధితవహ్నియ యయ్యెఁ గ్రమ్మఱిన్.

కం. అసురుం డెవ్వఁడొ జానకిఁ, బ్రసభంబునఁ దిగిచి పట్టి ♦ పాఱఁగ దివి సా
ధ్వసమున నపస్వరంబున, దెసమాలినభం♦గి నేడ్వ♦ దే కోమలియున్.

కం. లోహితచందనలిప్తము, లై హృద్యము లైననీర♦జాతీకుచముల్
లోహితధారలు గాఁ న,యో హతకుం డెవఁడొ వీడ ♦ నొప్పఱి కున్నే. ౧౦౭౦

కం. ఆమృదుమధురాలాపం, బామేచకకేశభార ♦ మాదుచిరం బై
గోముగొనుమోము రాహువు,చే మిడికెడుసోముపగిదిఁ ♦ జెన్నఱి కున్నే. ౧౦౭౧

సీ. శారదాభ్రవిహార◆హారికంధరఁ జీల్చి, నెత్తురు ద్రావిరో ◆ నీచమతులు.
నే నొంటి విడిపోవఁ ◆ గానలో రాక్షసుల్, హింసింపఁ గురరినా ◆ నేడ్వకున్నె
యిదియ గోదావరి ◆ యిది ప్రియురాలికి, నతులితప్రియ మిందు ◆ నరుగు దెంచు
దినము దినం బిట ◆ వనజాక్షి యుండునే, యుండదు రా దెప్పు ◆ డొంటి నటకు

ఆ. నీశిలాసనోజ్జ◆దేశంబునందు ను,దారశీల మున్ను ◆ దా వసించి
కాంతహాస నవ్వు ◆ గదుర నీతోఁ బలు,మాట లాడె నాస◆మక్షమందు. ౧౦౭౨

కం.పచ్చాస్య పద్మలోచన, పద్మములకు గౌతమికిని ◆ నచ్చె నొకో తా
సద్మంబు విడువ దెన్నఁడు, పద్మిని నేఁ డేకతంబ ◆ వచ్చు నె యిటకున్. ౧౦౭౩

కం.అసమశుమవిసరసరసము, భసలీకీవిహంగ◆భరితం బగునీ
కుసుమకుడుంగము డాసెనొ, పొసఁగదు సతి పితికి యెంటిఁ ◆ బూనుఁ నె రాఁగన్.

కం.నీకుఁ మ్రొక్కెద భువనకృ,త్కృతసత్యానృత్త్వ! ◆ యాదిత్య! రవీ!
నాకాంత యెందుఁ బోయెనొ, యేకతనుండేని కొంచు ◆ నేగెనొ చెపుమీ.

కం.పవనా! నీయెఱుఁగనియది, భువనాళిని లేదు పొలఁతి ◆ పోలిసెనొ లేదే
నెవఁ డైన హరించెనొ యీ,వనసీమలఁ జిక్కెనోటు ◆ తడయక చెపుమా. ౧౦౭౬

కం.అని యీగతిఁ గౌసల్యా,తనయుఁడు పలవింప భూరి◆ధైర్యాన్వితుఁ డి
ట్లనుఁ గాలోచితవాక్యం, బనఘుఁడు లక్ష్మ◆ణుఁడు రాము◆నారట మడఁపన్.౧౦౭౭

ఉ. శోకము మాన వన్న! వెత ◆ సాక్ష్మ◆ లపింపకు మన్న! ధైర్యముం
జేకొన వన్న! దీనతఁ గృ◆శింపకు మన్న! తలోదరీమణిం
బ్రాకటరీతి రోయుదము ◆ రాఁగద వన్న! మహాత్ము లెందు న
స్తోకము గుంద రన్న! కడు◆దుష్కరముల్ ఘటియించు వేళలన్. ౧౦౭౮

కం.అని యీగతిని సుమిత్రా,తనయుం డెన్నే నిశాల ◆ ధైర్యముఁ బలుకఁ
విన నొల్లక దుఃఖించుచు, జనకసుతాధవుఁడు మతియు ◆ సౌమిత్రి కనున్.౧౦౭౯

శా.బ్రహ్మా లక్ష్మణ! గౌతమీనదికి నా◆పూఁబోణి పో నోపుఁ బ
ద్మమ్ముల్ గోయఁగ నన్న లక్ష్మ◆ణుఁడు స్రో◆తస్తీరముం జేరి సీ
తమ్మా! యెవ్వదినా! యటం చఱచి ప్ర◆త్యాలాప మాలింపలే
కమ్మార్గంబున నెల్ల రోసి కమలా◆స్యం గాన కవ్వా ర్తయున్ ౧౦౮౦

కం.రామునకుఁ దెలిపి యిట్లను, నామహిళారత్నమున్న◆యడ పొడ గానక
భూమిజ పలుకదు పిలిచిన, నా మహిపసుతుండు దాన ◆ నదినిం గనుచున్

కం.తల్లీ! గోదావరి! నా,పల్లవపద సీత యిందు ◆ వచ్చెనె చెపుమా
పల్లకపాణి యె టేగెనొ, యెల్లాఁపి హరించె నొక్కొ◆యెవ్వం డైనన్. ౧౦౮౨

చం.అనవుడు భూతకోటి చెపు♦మా చెపుమా యని యెంతచెప్పినన్
మనుజవరుండు వేఁడి ననుఁ ♦ మౌనముఁ దాల్చె సురారిభీతి నా
ధ్వని; నది మాఱు పల్క దిఁకఁ♦దోయజలోచన యూఁక లేద; త
జ్జనకునకున్ మదంబకును ♦ జానకి యే దన నేమి చెప్పుదున్. ౧౦౮3

కం.ధారిణిఁ గోల్పడి వన్యా,హారంబులఁ గడుపు నించు♦నగచా ర్మ్లోల్
దూరంబుగ నెక్కెడియా,సారసదళనేత్ర యెందుఁ ♦ జనియెనొ వనిలోన్. ౧౦౮౪

కం.ఏ మనుబంధులు లేమిని, రామను బెడఁబాసి జోగ♦రంబుల స్రుక్కన్
యామవతు లింక బహుళా,యామవతుల్ గావె లక్ష్మ♦ణా! యే మనఁగన్.౧౦౮౫

తే. అహహా జానకి నా కివు ♦ డబ్బె నేని, యీజనస్థానమందాకి♦నీజలములఁ
బ్రస్రవణగిరిఁ గేల్దోఁ♦ రాజిలుఁగ, నేఁకటలు వాయఁ దిరుగనే♦ యింతితోడ.

అడవిమృగములు రామునకు సీతపోబడి సూచించుట.

సీ. కంటివే లక్ష్మణా! ♦ కాననమృగములు, సారె సారెకును నా♦చాయఁ జూచి
యేమియో చెప్పంగ ♦ నింగితం బెఱిఁగించు, చున్నవి యెఱుఁగునో♦ యువతిజాడ
మృగములారా! మీర ♦ లెఱుఁగుదు రే సీత,పోబడి యని బాష్ప♦ములు దొరంగ
శ్రీరాముఁ డడిగినఁ ♦ జివుకున నవి లేచి, దక్షిణముఖము లై ♦ తరలి మోర

ఆ. లాకసమున కెత్తి ♦ యామ్యదిక్కును బట్టి, వారి మోముఁ గనుచుఁ ♦ బఱువవాఱి
వాని బాసఁ దెలిసి ♦ వరమతి లక్ష్మణుం, డన్నతోడ నిట్లు ♦ లనియె నపుడు. ౧౦౮౭

సీ. సీత యే దనుచుఁ బ్ర♦శ్నించిన నినుఁ జూచి, దివి భువి దక్షిణ♦దిక్కుగాఁగఁ
గానిపించెడిని మృ♦గములు నైఋతిదిశ, పోదమా యూఁదెసఁ ♦ బోవు చోట
జానకి లభియించు♦నదుపాయ మబ్బఁ దే, నావుడు లె స్సని ♦ నళినసేత్రుఁ
డనుగతలక్ష్మణుం ♦ డై యరుగుచు నెల్ల, రోయుచుఁ బోవుచోఁ ♦ ద్రోనభోన

తే. నేలపైఁ బుష్పచయములు ♦ రాలి యున్న
నడువుఁ గనుఁగొని దుఃఖిత♦స్వాంతుఁ డగుచు
వానిదెసఁ జూపి రఘువంశ♦వర్ధనుండు
తమ్మునకు నిట్లు లనియె గ♦ద్గదిక దనర. ౧౦౮౮

కం ఈసుమములు వనమున నే, గోసి ధరాతనయ కీయఁ ♦ గోమలి ముడిచెన్
భాసురవేణిని శ్వసన,త్కౌసూర్యులు గాచి రిట్లు ♦ మత్ప్రీతికి నై. ౧౦౮౯

కం.అనుచు మహాభుజుఁ డగుల,క్ష్మణుతో వచియించి ధర్మ♦సద్భావుం డ
ల్లనఁ జని ప్రస్రవణాకుల,ఘనశైలేంద్రంబుఁ గాంచి ♦ కరుణోక్తి ననున్. ౧౦౯౦

తే. అబల సర్వాంగసుందరి ♦ యవనిభృద్వ్య,రా! మనోహర మగువన♦రాజిఁ జూడఁ
బడియెనాసీత నీచేత ♦ విమువఁబడుట, నొంటి నాచేత నడయాడు ♦ చుండ నిచట.[1]

[1] ఇంచుఁ జిల్లాలంకాములు గనుక. ప్రస్రవణముఁ బ్రత్యక్షర మిపవ్యమందే కలదు. పీఠిక చూడుఁడు.

కం.అనఁగఁ దనయట్ల పలికిన, వని తుద్రమృగంబుఁ గనరు♦పంచాస్య మనఁ
వనరుహనయనుం డాగిరిఁ, గనుఁగొని యి ట్లనియెం గెంపు♦ గదురం గనులన్.

కం.బంగారువన్నె గల నా,బంగరుబొమ్మను మృగాక్షిఁ ♦ బర్వతమా! చూ
పం గడఁగ వేని నాశం,బుం గావించెదను నెత్త♦ముల గిత్తములన్. ౧౦౯

కం.అని పర్వతమును రాముఁడు, జనకసుతం గూర్చి యడుగ ♦ శైలంబు ప్రతి
ధ్వనినెపమున బదు లిడి యా,వనితామణిఁ జూప కున్న ♦ వసుధాధవుఁ డన్.

కం.మంచితనంబున సతి న,ర్పించిన సరి కాకయున్నఁ ♦ బృథివీధర! కా
రించెద శరముల మసి గా,వించెద సన్నిప్పు వేరు♦వెల్లంకులలోన్. ౧౧౯

కం.చిగురుంబోణి తెఱంగును, దగువిధమునఁ జెప్ప కున్నఁ ♦ దమ్ముఁడ! నదినీ
రిగిరించెద ననని కినుకం, బెగఁబల్కుచుఁ జూడ నొక్క♦ఁడెన నేలపయిన్. ౧౧౮

రాముఁడు సీతాదేవిభూషణాదుల నేలపైఁ జూచుట.

చం.ఇట నట భీతి గొంచుఁ బరు♦వెత్తినజానకిపాదచిహ్నముల్
స్ఫుటముగ నామె వెనొక్కఁ డిడి♦సోకుల తోనివి పెద్దపాదముల్
త్రుటితధనూరధంబులును ♦ దూణియు నిందును నందు ప్రీతి యుం
డుట గని సంభ్రమించుచు న♦నుంగుసహోదరుతోఁ డనిట్లనున్. ౧౧౯౨

సీ. చూడుమీ లక్ష్మణ! ♦ సుదతి ధరించిన,భోమాలెపూసలు! ♦ సొన్ననగలు
మాల్యముల్ ధరరాలె♦మహినిండఁ బ్రీడిపూ,సలువోలె రక్తబిం♦దులు రహించెఁ
గావున నాసతిఁ ♦ గామరూపాసురుల్, ఖండించి ఖండించి ♦ ఖండములుగ
భక్షించి రని యెంతుఁ ♦ బడఁతికై యిద్దఱు, పిరివీకులాడుచు ♦ బిరుదు లగుట
తే. రాక్షసులు తమలోన సం♦గ్రామమునకుఁ
దొడరి యిట్లు రటంచును ♦ దోఁచె నాకుఁ
గాక యుండిన నిచ్చోటఁ ♦ గాత్మకాది
ఖండములు రాలుటకు నేమి♦కారణంబు. ౧౧౯౮

కం.కాంచనభూషాన్వితమై, చంచన్మణిమాక్తికాది♦సంగతమై రా
ణించెడివి ల్లేరిదొ యీ,సంచున నిట వితిగి పడిస♦చందం బెటులో. ౧౧౯౯

కం.తరుణార్కనిభము చామీ,కరకృతము విదూరజమణి♦ఖచితం బగుచున్
ధరణిపయిఁ దుక లగుచును,దొరఁగిన యది కవచ మెవరి♦దో యనఁ గలఁ.

ఆ. శతశలాక మైన♦ఛత్రంబు దివ్యమా,ల్యోపశోభితంబు ♦ నుర్వివిగాఢ
భగ్నదండ మగుచుఁ♦బడియున్న ది ట్లాట, కేమి హేతు వొక్కొ♦ యెఱి దొక్కొ,

కం.హేమతనుత్రాణంబులు, భీమాకృతు లురుతనువులు ♦ భీష్మశిశాచా
ద్దామాస్యంబులు ఖరములు, భూమండలిఁ దెరలె నెనరి ♦ వో యిని తలఁపన్.

సీ. దీప్తాగ్నినిభ మయ ♦ తేజరిల్లుధ్వజంబు, విఱిగినయదియు నే♦వీరునిదిరొ
యగ్రముల్ దునిఁగిన ♦ యక్షమాత్రస్వర్ణ,పుత్రిఖ బాణంబు లే♦పురుషునివిరొ
నించినబాణముల్ ♦ నించిన ట్లున్న వీ,దొనలను గంటివే ♦ తునిఁగి పడిరొ
నొకచేత పగ్గంబు ♦ లొకచేత సెలగోల, యెపఁగి సారథి చచ్చె ♦ నెవరివాఁడొ

ఆ. చెవులఁ గుండలములు ♦ శిరమునఁ బాగయుఁ, గొమరుమీఱ నేలఁ ♦ గూలినారు
చామరములు దాల్చు♦జను లిర్వ రిదెచూడు, మెనరివారొ వీరు ♦ హితచరిత్ర.

రాముఁడు దేవతలపైఁ గోపించి జగత్సంహారముఁ జేయఁ బూనుట.

ఉ. ఈవిధ మంతయుం గనఁగ ♦ నెవ్వఁడొ రాక్షసుఁడే యి టీవనిఁ
నావనితఁ హరించె నని ♦ నాకు నిజంబుగఁ దోఁచెఁ దమ్ముఁడా
యీవఱ కేమొ లే యనుచు ♦ నెంచితి నిం కిట జీవితాంతకం
బై విడరానినీడు దను♦జావళితో ఘటియిల్లె దీనిచేన్. ౧౧౦౪

కం హృతయొ మృతయొ సతి భ,ర్తృతయొ రాక్షసులచేత ♦ క్షితిసుత రక్ష
స్తతిచేతఁ జిక్కఁగా న,ర్హతధర్మం బైనఁ గావఁ ♦ జాలదు కంటే. ౧౧౦౫

కం.క్షితిసుత యపహృత వై భ,ర్తృతగా సౌమిత్రిసురులు ♦ కెలసము దీర్ప్ఁ
మతి గొనరు వీరె నా కప,కృతిఁ జేసియు శ్లేమముగను ♦ గెరలెడివారల్.౧౧౦౬

ఉ. భువనసంఘములను ♦ బుట్టింపఁ బొలియింప, శక్తి గలిగి కరుణ ♦ సాధు యైన
యట్టిపురుషు లక్ష్మణా! యెల్లవా రన,మానపఱుచు వారు ♦ జ్ఞాన మేది. ౧౧౦౭

కం.లోకహితయుక్తు సాధువు, ప్రాకటకరుణాత్ము దాంతు ♦ బలహీనునిఁగా
లోకంబు దలఁచు సత్యము, నాకథ యిపు డట్టి దయ్యె ♦ నాయన వింటే ౧౧౦౮

కం. *కుట్టినచోఁ దే లందురు, కుట్టకయే యుండె నేని ♦ కుమ్మరపురువం
చెట్టును లక్ష్యము సేయరు, కట్టిడిజను లిదియు జగము ♦ క్రమము కుమారా.

కం.నాయెడఁ గలసద్గుణతతు,లీయెడ దోషంబు లగుచు ♦ నేర్పడెఁ గద కా
నీ యసురభూతచయములు, పాయక కను మిప్పు డెట్టి♦పాటులు పడునో. ౧౧౧౦

కం.కఱి కటు మని తోలిమల్లపైఁ, గఱకుఁవెలుఁగు దోఁచి శీత♦కరుతేజంబుక్
బిఱబిఱ హరించు గతినే, బిఱుసున మృదుగుణము లణఁచి ♦ వెలిఁగెదఁ గనుమీ.

కం.రాక్షసపిశాచకోటుల, యక్షులగంధర్వతతుల ♦ నవనీజనులక్
వీక్షింపు మొక్కఁ జేనియు, నీక్షణమున సుఖముగాఁగ ♦ నెసఁగెడి నేమో.౧౧౧౨

చం.హతమరుసర్వ పావక మ♦హోప్రభ మై మథితాద్రిశృంగ మై
గతిరహితగ్రహంబు నయి ♦ స్కన్ననిశాకరబింబ మూచు శో
షితజలరాశిసంఘ మయి ♦ ఛిన్నలతాద్రుమగుల్మ మై జగ
త్తతి భీలియంగఁ జేసెద శి♦తప్రదరప్రకరప్రభాళులన్. ౧౧౧౩

మ. అదిగో జూడు మదభ్రభ్రుణనిచయ♦వ్యాప్తంబు నాకాశముల్
బ్రిదులం జేసెద వ్యోమచారులను సం♦పీడింతు ముల్లోకముల్
నుదతిం జెక్కు- చెమర్పఁ కుండ విబుధుల్ ♦ చూపంగఁ దా రొల్ల రే
విదితామోఘమదీయవిక్రమ మిదే ♦ వీక్షింత్రు గా కేడ్చుచున్. ౧౧౧౪

సీ. అతకుతలము నై ♦ హల్లకల్లోల మై, చెల్లాచెదరు నయి ♦ చెల్ల చెదరు
పచ్చముపాడు నై ♦ పంచబంగాళ మై, పాండవబీడు నై ♦ పగులు వాటి
మటి పటాపంచ మై ♦ మామకీనాకర్ణ,పూర్ణబాణావళీ♦పూర్ణభువన
మిపు డమర్యాద మై ♦ యేర్పడఁ గల దిదే, చూడుమీ లక్ష్మణ ♦ సాక్ష్య సోలి

ఆ. వ్రాలి తూలి వ్రేలి ♦ మాలి యీచేనతల్, యక్షరాక్షసాళి ♦ లదవడపడి
పటుతరాస్థదీయ♦బాణనిక్రుత్తు లౌ,వారు వీరె యోర్చు♦వారు నన్ను. ౧౧౧౫

కం.నాముద్దురాలి సీతను, సామంబునఁ దెచ్చి యీయఁ ♦ జాలక యున్నన్
సౌమిత్రీ! భువనత్రయి, యేమెయి గూపఱునొ చూడు♦మీ నాశక్తిన్. ౧౧౧౬

చం.అని కటముల్ చలింప భయ♦దానవరోషకషాయితాక్షుఁ డై
ఘనతరకార్ముకంబు వెసఁ ♦ గైకొని భీషణపన్నగోపమం
బనుపమతేజ మైనవిక♦టాశుగ మొండు గుణంబుఁ గూర్చి యి
ట్లను ననుజాతుతోడఁ బ్రళ♦యాగ్నివిధంబునఁ దేజరిల్లుచున్. ౧౧౧౭

కం.ఏవిధి జరయును మరణం, బేవిధిఁ గాలం బపృష్ట ♦ మెట్లనివార్యం
బావిధిఁ గోపస్ప్రష్టిని, నేవిధి నప్రతిహతుండ ♦ నే సౌమిత్రీ. ౧౧౧౮

కం.సల్లలితచరితస్మితముఖ, మెల్లగ నర్పించి రేని ♦ మే లగుఁ గాదే
నల్లల నుడికింతును జుమి, హల్లోహలముగ జగంబు ♦ లని రోషింపన్. ౧౧౧౯

లక్ష్మణుఁడు రాముని శాంతునిఁ జేయుట.

సీ. సీతాపహరణకర్మితుఁ దవ్యమానుని, సాంసర్గకాగ్నియో♦జను జగంబు
నిర్దగ్ధముగఁ జేయ ♦ నిష్ఠురుం డగువాని, సజ్యకోదండంబు♦చాయఁ జూచు
చున్నవానినివేడి♦యూర్పులూర్చెడువాని, బ్రళయరుద్రునియట్లు♦వెలుఁగువాని
నెన్నఁడుఁ గోపించి ♦ యెఱుఁగనివానిని, రాముఁ గన్గొని సుమి♦త్రాసుతుండు

ఆ. పెదవు లెండ ముఖము ♦ వెలవెలఁ బోసఁగ, నిట్లు లనియె భూత♦హితరతుండ
వెపుడు శాంతమతివి ♦ మృదువవు తగు నయ్య, కోప మెత్తి నైజ♦గుణము విడువ.

ఉ. ఇందునియందు లక్ష్మియు, న♦హీనతరప్రభ సూర్యసందునుఁ
దండడియోర్పు ధాత్రిని, స♦దాగతియందు సదాగతిత్వ, మ
స్కందగతిం దిరం బగుచు ♦ జే నగు; నిన్నియుఁ గీర్తితోడ నీ
యంద వసించు నిత్యముగ ♦ హోవడి పెట్టఁగఁ జన్నెలోకముల్? ౧౧౨౧

సీ. అపరాధ మెవ్వఁడో ♦ యాచరించిన నెల్ల,జగముల సమయింపఁ ♦ దగు నటన్న
యీభగ్న మైన తే ♦ రెవ్వనిదో యేల, యెవనిచే హత మయ్యె ♦ నెఱుకపడదు
తునిసినగొఱిజలు ♦ దొరలిన నేమి గై, నెత్తురుబొట్ల నీ ♦ నేల యొప్పె
సైన్యంబు పోరిన ♦ చందలఁబు లే దొంటి,కాని దురం బయి ♦ కానఁబడియెఁ

అ. గాన నొకనికై జ ♦ గంబుల నెల్లను, రూపు మాపఁ దగునె ♦ రూఢివృ త్తి
రాజు లైనవారు ♦ రాజిల్ల వలదె మా,ర్దవము శాంతి యుక్త ♦ దండ మొనరి. ౧౧౭౨

కం.నీ వఖలభూతములకుం, గేవలము శరణ్యుఁ డవును ♦ గీర్తిత పరమం
బై వఱలు గతియుఁ గాఁగ్గున, నేవాఁ డొకొ నీ విపత్తి ♦ కెలమిం గాంచున్. ౧౧౭౩

తే. సురలు గంధర్వదానవుల్ ♦ గిరులు నదులు, సీకు విప్రియ మొనరింప ♦ నేర వయ్య
ఋత్విజులు దీక్షితునిపట్ల ♦ నెగ్గు దలఁపఁ, జాలనివిధాన మోజింపు ♦ శాంతమతిని.

ఉ. కేల శరాసనంబుఁ గొని ♦ క్రేవల నే నడ తేరఁగాఁ దప
శ్శీలురఁ బాసటఁ నెమకు ♦ సీతను బర్వతకాననంబులఁ
శైలగుహాంతరంగిణుల ♦ సారసకైరవవాటికాళులం
దాలిమి దేవతాదిభవ ♦ నంబుల నెంతయు జాగరూకతన్. ౧౧౭౫

కం.అప్పటికిమంచితనమున, నప్పింపరయేని సీత ♦ నమరులు మీఁదం
దప్పక కాంక్షోచిత మగు,నప్పనిఁ గావింప న్యాయ ♦ మగుఁ బో నీకున్. ౧౧౭౬

మానిని. సామముచేతను శీలముచేతను ♦ సాధుమతీ! వినయాదులచే
భూమితనూభవ చేపడ కున్నను ♦ భూవరనందన! యాపయి సు
త్రామునకోరుసాధనసన్నిభ ♦ రాజతపుంఖశ రౌఘములఁ
నీమదివచ్చినచొప్పున లోకము ♦ నీఱుగఁ జేయుము యుక్త మగున్. ౧౧౭౭

కం.అని పాదంబుల వ్రాలుచు, వినయంబున మఱియు ననియె ♦ విపులతపమునఁ
ఘనసత్కర్మములను నినుఁ, గనె జనకుఁడుసుధనుసురలు ♦ గాంచినభంగిన్. ౧౧౭౮

కం.వరకేవలయుష్మద్గుణ,పరవశుఁ డై తండ్రి నిన్నుఁ ♦ బాయుటచేతఁ
సురలోక మరిగె ననుచుఁ, భరతుఁడు మన మెల్ల వినఁగఁ ♦ బలికెను గాదే. ౧౧౭౯

కం.కాకుత్స్థవర్య! నీ వే, శోకము సహియింపలేక ♦ స్రుక్కెద వేనిఁ
లోకమున నల్పసత్త్వులు, ప్రాకృతులా సైచువారు ♦ పటుదుఃఖంబుల్? ౧౧౮౦

కం.వలవంత నీ వె జగములఁ, బొలియింపఁగఁ జూచె దేని ♦ భూప్రజల కెవం
డలవడును గావ దిక్కఁ, వెలుగే చే స్తేయఁ గాచు ♦ వెర వెయ్యదియో. ౧౧౮౧

సీ. నహుషసూతి యయాతి ♦ నాకంబునొందియు,నవివేకి యయి దుఃఖ ♦ మొంద లేదె
మనపురోధఃసిద్ధ ♦ ముని సుతశతమును, గన నొక్కపరి వారు ♦ చనరె దివికి

భువనవందిత సర్వభూతధాత్రి ధరిత్రి, గడగడ లాడదే ♦ వడఁకు గదుర
భువనచక్రుమ్ములుఁ ♦ బూజ్యులు సూర్యజై,వాతృకుల్ గ్రహముల♦వాతఁ బడరె
తే. యెంతటిమహాత్ము లైన ము♦రేంద్రు లైన, దైవసంకల్పమును దారు ♦ దాటఁ గలరె
కష్ట మెఱుఁగక కాలంబుఁ ♦ గడిపినారె, ప్రాణులకు మేలు కీము స్వ♦భావ మధిప.
కం.హృత యైనను మృత యైనను, శ్రీతితనయ తవర్థ మీవు ♦ చిత్తం బగలఁ
వెత నొంద వలదు పామరు,గతి శోకము కార్యలాభ♦కరమే చెపుమా. ౧౧33
కం.నినుబోఁటి సత్యదర్శను, లనయము దుస్సహతరాస్త ♦ లంటిన యేనిఁ
మనమున నేనియు వగ గొన, రనఘా నిర్విణ్ణదర్శ♦నాభ్యులు గానన్. ౧౧3౪
కం.వరమతి నాలోచింపుము, సరి యగునే నీకు నిట్లు ♦ సంతాపింపఁ
గురుబుద్ధి శుభాశుభములు, పరికింతురు నైజమేధ♦బలమున విబుధుల్. ౧౧3౫
కం.కనరానిదోషగుణతతు,లను గలిగి యనిశ్చితపుష♦లంబును నోక
ర్మనిచయముల నొనరింపక, మనుజుం డిటుసౌఖ్యదుఃఖ♦మగ్నుం డగునే. ౧౧3౬
కం.ఈవిధమున రామా! ము, న్నీవే బోధించినాఁడ ♦ వీ విపుడు వగఁ
హోవడి పడియెద వేనియు, దేవగురుం డైన నీకుఁ ♦ దెలుపం గలఁడే. ౧౧3౭
కం.నీనిశ్చలమతి నురలకు, నేనియు దుర్లభము వగపు♦నెచ్చున యుష్మత్
జ్ఞానము ప్రసుప్త మైనను, మానక బోధింప వలసె ♦ మఱికువ దీఱున్. ౧౧3౮
కం.నో రెఱుఁగని నరులను నప,కారులు గానట్టినరుల ♦ గారింపకు నీ
శూరతఁ దలంపు భవదవ,కారిం గని పట్టి దండుఁ♦ గాఁ జేయు మనన్.౧౧3౯

రాముఁడు లక్ష్మణువాక్యంబుల శాంతుఁ డై సీతను దెవకుట.

శా.నారంభైనసుభాషితార్థముల నా♦సౌమిత్రి యన్నంతనే
సారగ్రాహి తవగ్రజుండును మహా♦సారంబుఁ గైకొంచుఁ గో
పారంభం బుపసంహరించి ధను ♦ వాధారంబుగా నిల్చి వ
త్సా! రామం గన నెందుఁ బోవ మెది నే♦యం బోలు భావింపుమా. ౧౧౪౦
ఉ దీపత రాముఁ డి ట్లనిన ♦ ధీరుఁడు లక్ష్మణుఁ డన్న! యీజన
స్థాన మనేకభూరిమృగ♦సంకులకందరశైలదుర్గసం
తానము కిన్నరాళిభవ♦నప్రచయాన్విత ముగ్ర రాక్షసా
ధీనము భూరిభూరుహత♦తిప్రవికీర్ణము గానఁ గోమలిన్ ౧౧౪౧
కం.ఇం దే రోయఁగఁ దగు నీ, చందంబునవాఁడు బుద్ధి♦సంపన్నుఁ డనిన్
మ్పందుం డగు నాపదలం, దెందేనియు గిరులు కదలు♦నే గాడ్పునకున్. ౧౧౪౨
కం.అని పలికిన రాముఁడు తన,యనుజుఁడు వెనువెంట రా వ♦నావని సర్వం
బును రోసెఁ గ్రోధవశత్వ, ధనువున శూరశరముఁ గూర్చి ♦ తాలిచి కేలన్.

రామలక్ష్మణులు జటాయువును జూచుట.

కం.ఇటు వెదకుచుఁ జనఁ జన న,చ్చట నొకచో భూరిశైల♦సంకాశుని నె
త్తుటఁ దోఁగియున్నపుణ్యుని, జటాయువు మహానుభావు ♦ శకునిప్రవరున్ ౧౧౪౪

కం.వీక్షించి పలుకు ననుజుని, శిక్షితపరిపంథి కంటె ♦ సీతను వీఁడే
భక్షించె నిజము గ్రద్దై, రాక్షసుఁ డే యున్న వాఁడు ♦ గ్రాలుచు సుఖ మై.౧౧౪౫

కం.వీనిని మద్ధ్యోశేషవి,తానంబులఁ జీల్చువాఁడఁ ♦ దడయక యని సీ
తానాయకుఁ డభిముఖుఁ డై, పూనఁగ శర మొండు వణఁకె ♦ భూతల మెల్లన్.

కం.నెత్తురు లాలలు గ్రక్కుచు, హత్తినమరణాంతబాధ ♦ నారటమున డ
గ్గుత్తికతోడ విహంగను,సత్తముఁ డి ట్లనియె రాము♦చంద్రునితోడన్. ౧౧౪౭

జటాయువు రామునకు సీతాపహరణవృత్తాంతము జెప్పుట.

కం.ఆయుష్మంతుఁడ! యోషధి, నోయన వని నెద్ది రోయు ♦ చున్నారో మీ
రాయంగన నాప్రాణం, బీయెఁడ రావణునిచేత ♦ హృత మిరెండున్. ౧౧౪౮

ఉ. సీవ్రను లక్ష్మణుండును వ♦నీక్షితి నొంటిగ వీడి చన్నయా
పానని సీత నెత్తికొని ♦ బల్మిని రావణుఁ డుప్పరంబునన్
బోవును నుండఁ జూచి యొక ♦ పూఁపున సడ్డము దాఁకి వానితో
లావునఁ బోరి తద్రథ మి♦లాస్థలిఁ గూల్చితి వాని డొల్చితిన్. ౧౧౪౯

కం.అదె నే విఱిచినచాపం, బదె తూఁటి మదీయపక్ష♦హతసారథి వాఁ
డదొ తేరు నేను డస్సిన, ముకుళిత నగుట నతఁడు ఖడ్గ♦మున నాతెక్కల్ ౧౧౫౦

కం.తెగ నఱికి తెఱచి గొనుచున్, గగనంబునఁ బఱచెఁ బంక్తి♦కంధుఁడు మున్నే
మగువకయి చంపె నీవుం, దగవే వెండియును జంప ♦ దశరథపుత్రా. ౧౧౫౧

జటాయుదుస్సంస్కారమునకు రాముఁడు దుఃఖించుట.

చం.అన విని బాష్పపూర్ణముఖుఁ ♦ డై ద్విగుణీకృతతాపసక్తుఁ డై
ధను వటు పాఱవైచి నృప♦తల్లజుఁ డాతనిఁ గౌఁగిలించి హా
యని వివశాత్ముఁ డై పడి స♦హానుజుఁ డై పలవించె నొంటివా
నిని వనిఁ గాలిత్రోవఁ బడి ♦ నిశ్వాసనంబులు పుచ్చుపుణ్యునిన్. ౧౧౫౨

ఉ. తమ్ముఁడ చూడుమీ యకట ♦ ధారుణిరాజ్యము వేఱుపాటు భీ
మమ్మగు కాననస్థలిని ♦ సంకటపాటు ధరాత్మజాత నిం
దిమ్మెయిఁ గోలుపాటు వివా♦గేశ్వరు త్రుంగుపాటు నాయభా
గ్యమ్మిటునంటివో కనితె ♦ కాల్పఁగ నోపుఁ గృశాను నేనియున్. ౧౧౫౩

కం.శోకోద్గార్తి తాప మాటఁగఁ, బొరావారంబుఁ జొరఁగఁ ♦ బ్రాణితి నేనిఁ
నీరము నాదొర్భాగ్యము,వేరిమి శోషిల్లు నేల ♦ బీటిక లెగయున్. ౧౧౫౪
కం.నాకంటెను నిర్భాగ్యుఁడు, లోకంబున లేఁడు పరివి♦లోకించినచో
నీకరణి దుస్తరం బగు,ప్రాకటదుర్వ్యసనవాగు♦రం జిక్కుటచేన్. ౧౧౫౫
కం.మనజనకునిమిత్రుం డీ,యనఘుఁడు ముదుకఁడు విహంగ♦మాధిపుఁ డయ్యో
వినిహతుఁ డై పడియెను ధా,త్రిని నాదురదృష్టనతత ♦ దీనతఁ గంటే. ౧౧౫౬
కం అని జనకస్నేహమ్మున, ననుజునితో లూనపక్షు ♦ నస్రసుసక్తు
ఁతనకేలఁ దడవి యేదీ, యనఘా! నాప్రాణతుల్య ♦ యని ధర న్రాలెన్. ౧౧౫౭

జటాయువు రామునకు సీతాపహ్రాంతము సవిస్తరంబుగఁ జెప్పుట.

ఉ. తెప్పిఱి లేచి లక్ష్మణుని♦దిక్కుఁ గనుంగొని కంటె తమ్ముఁడా
యిప్పరమోపకారి విహం♦గేంద్రుఁడు నాకయి పూని తెంపుపెం
పొప్పఁగఁ బోరి కూలి కొఱి♦యూపిరితోఁ బడినాఁడు, పల్కునన
చ్చొప్పును దోప, దెల్లఁ కడు♦సూక్ష్మ మటందును బక్షికిట్లనున్. ౧౧౫౮
శా.ఓదశకౌయ్యకులాధినాయక! జటా♦యూ! పల్క నేనేని సీ
తాదేవిఁ♦గుఱియించి నీవధముచం♦దంబుఁ ధరాకన్య నే
లా దైత్యుండు హరించె? నాతఁ డెద న♦ల్గం గారణం బేమి? మి
న్నా! దేవ్యాన్యము చంద్రతుల్య మెటు త♦త్కాలంబునం దుండెనో? ౧౧౫౯
ఉ. ఆమెయిఁ గొంచు నేగ దురి♦తాత్ముఁడు తన్ను ధరిత్రికన్య దా
నే మనుచుండెఁ? నప్పలుకు ♦ లేర్పడఁ జెప్పుమ, దైత్యుఁ డెట్టివాఁ
డేమెయివాఁడు? వానిపుర ♦ మెయ్యది? శౌర్యము దెంతమట్టు? తం
డ్రీ! మన మారఁగాఁ బలుక♦వే నతి నెట్లు హరించి యేగెనో? ౧౧౬౦
ఉ. ఈవిధి రాముఁ డాడ విహ♦గేంద్రుఁడు మెల్లన విచ్చి తెప్పలఁ
భూవిభు నల్లఁ జూచుచు న♦నుం గడు నీరెలుఁ గొప్ప రామ! మా
యావి సమీరదుర్దినస♦మాకులవిస్తృతమాయ గూఢుఁ డై
రావణుఁ డేగె మింటను ధ♦రాసుత బల్మి హరించి క్రూరుఁ డై. ౧౧౬౧
కం.ఔడిదపుసంగరమున నే, బడలిన ననుఁ గాంచి మీఁదఁ ♦ బడి తెక్కలఁ దా
నడిపమున నడిచి యసురుఁడు, కడువడి దక్షిణముఖంబు♦గాఁ బరువెత్తెన్.౧౧౬౨
కం.రామా! కన్నులు దిరిగెడి, నామనము వశంబు గాదు ♦ నాయన! ప్రాపుల్
దా మెడలెను ప్రాణంబులు, హేమాగము లవిగొ నభయ♦కృతకేళము లై.
ఉ. ఆయమశారి భూమితన♦యన్ హరియించినమూర్తముం గనన్
బోయినసొమ్ము స్వామి వెసఁ ♦ బొందుట తప్పదు, తత్తథాన లై

తేయుఁడు తన్ముహూర్తము మఁదిం దెలియుం, డది విందఁ యండ్రు, నీ
జాయ హరించి వాఁడు బడిఁశంబును మ్రింగినచేఁపయట్లు లౌ. ౧౧౬౪

కం.వ్యధపడకుము జనకజకై, ప్రథితగుణా! నీవు డ్రుంచి రాక్షసనాథుఁ
బ్రథనమున మరల సతిఁ గొని, పృథుయశ మొప్పారఁ బురికిఁ నేగెదు నెమ్మిన్

కం.అని తెలివి చెడక యింతయు, మనుజేంద్రునితోడఁ బలికిఁ మతియు వచింపఁ
జనునెడ మాంసము నెత్తురు, ఘనముగ వక్త్రంబునుండిఁ క్రక్కుచుఁ బైపై.

కం.ఓరనుఁడు విశ్రవునకుఁ, గౌరీవల్లభునిమిత్రుఁనకు సోదరుఁ డం
చీరీతిఁ జెప్పనాలో, నారవయూపిరియు నక్కఁటా వెడలి చనెన్. ౧౧౬౭

కం నుడువుము నుడువు మ టంచుం,బుడమివిభుఁడు కేలు ముడునఁ బులుఁగులఁ జేడుఁ
విడిచి తనువు దివికిం జని, నుడుకుచు రాముండు చూచుఁ చుండఁగ వెతచేన్.

కం.ఎఱు పొత్తఁ గనులఁ దుండము, దెఱచుచుఁ దల వ్రేలవైచి ఁ స్థిరఁ బాదంబుల్
విఱిగిన సాఁచి దేహము, తఱచు వణఁక నుసుఱు విడిచి ఁ ధరపైఁ ద్రెళ్లెన్.

జటాయుమృతికి రాముఁడు శోకించుట.

ఉ. ఆపడియున్నగృధ్రము జఁటాయువుఁ గన్గొని రాముఁ డాశ్రమం
తాపము దోఁప నిట్లు లనుఁ ఁ దమ్మున కీతఁ డనేకవర్షముల్
పాపపురక్షసావళికిఁ ఁ బట్టగుదండక నిర్భయంబుగా
నేపున నుండియుం దుదకుఁ ఁ నిచ్చటనే మృతుఁ డయ్యెఁ గంటివే. ౧౧౭౦

కం.బాలత్వం బాదిగ నిట, వేలకొలఁదియేఁడు లిచ్చ ఁ విహరించి తుదిన్
గూలి యిచటఁ బడియెఁ గదే, కాలము దాఁటంగ రాదుఁగా యెవ్వరికిన్. ౧౧౭౧

ఉ. కంటివె లక్ష్మణా! జనకఁకన్యకఁ గావఁగఁ గోరి దేవతా
కంటకుతోడ డీకొని యఁఖండవిహంగమ రాజ్య మాయుర్ఘ
రెంటిని బాసి నాకయి ధఁరిత్రిపయిం బడినాఁడు; ధాత్రిపైఁ
గంటిమే యెన్నఁ డిట్టియుపఁకారపరుఁ సముదారుఁ బుణ్యునిన్. ౧౧౭౨

కం.శూరులు శరణ్యులును హిత,చారులు సాధువులు ధర్మఁసత్పథవర్తుల్
ధారిణిఁ గల రెల్లయెడఁ, ధీరగుణా! యరసి చూడఁ ఁ దిర్యక్కులనేన్. ౧౧౭౩

కం.నాతండ్రియట్ల పూజ్యుఁడు, స్ఫీతయశుఁడు మాన్యుఁ డితఁడు ఁ ప్రియుఁడును జుమ్మీ
యీతనిపాటు గనుంగొన, సీతాహరణార్తి సమసెఁ ఁ జిత్తమునందున్. ౧౧౭౪

రాముఁడు జటాయువున కగ్నిసంస్కారాదులు చేయుట.

కం.సౌమిత్రీ! చితఁ బేర్పుము, యీమత్కార్యార్థనిహతు ఁ నీపతగేంద్రున్
నీమమున నగ్ని దరిచి య,గ్గామతి దహియింతు ననుచుఁ ఁ దదభిముఖుం డైన.

తే. ఏది గతి యజ్ఞశీలుర ♦ కేది యాహి, తాగ్నులకు నపరావర్తు ♦ లైనవారి
కుర్విదాతల కట్టియ ♦ నుత్తమగతి, కరుగు మత్సంస్కృతి మదాజ్ఞ ♦ నమితసత్త్వ.

కం. అని పులుఁగుతోనిఁ జిత్తై, నునిచి శిఖిం గొలిపి రఘుకు ♦ లోత్తముఁ డార్తిఁ
దనచుట్టమువలె దహనం, బును బొనరిని రోహిమాంస ♦ మునఁ బిండంబుల్.

సీ. ఘటియించి లేఁబచ్చి ♦ కను వాని నిల్పి ద్వి, జాతులు మానవ ♦ ప్రేతమునకు
స్వర్గసంప్రాప్తికై ♦ చదివెఁ బిపీలికం, బంధమంత్రముల జ ♦ పం బొనర్చి
గోదావరిన రాచ ♦ కొమరు లిద్దఱుఁ దోఁగి, గ్రద్దతోనికి నుద ♦ కంబు లీయ
మిగులదుష్కరమును ♦ మేలికీర్తికరంబు, కార్యంబుఁ గావించి ♦ కదనమునను

ఆ. మృతిని గాంచి యున్న ♦ గృధ్రరాజు మహర్షి, కల్పుఁ డైనయవని ♦ కాంతుచేత
సంస్కరణముఁ గాంచి ♦ చనె శుభపుణ్యలో, కముల కంతఁ బుణ్య ♦ కర్మనిధులు.

కం. మన సెల్ల నతనిపై నిడి, మనమునఁ దదాప్యకములను ♦ స్మరియించుచు భూ
తనయాధిగమనవాంఛను, వనసీమం జనిరి విష్ణు ♦ వాసవులక్రియన్. ౧౧౭౯

లక్ష్మణుఁ డయోముఖుని విరూపఁ జేయుట.

చం. పడమరదడ్డిణంబుగను ♦ బ్రార్థిసవ్యత్రకు లేగి కొంత యా
యడవికి మూఁడుకోసుల మ ♦ హాటవిఁ గ్రాంచముఁ జొచ్చి యందుఁ దా
రెఁడ నెఱ మార్గిశిరమున ♦ వృషిమునీడలఁ గూరుచుండుచుఁ
బడఁతుక గోయుచుం జనిరి ♦ వ్యాళమృగాండజబంధురాటవిన్. ౧౧౮౦

ఉ. దానిని దాఁటి తూఁపుగ ♦ మ తంగవనంబున మూఁడుకోసులఁ
గోన రసాతలాభ మయి ♦ ఘోరమృగం బయి శాశ్వతాంధ మా
దానిని డాయఁ బో నలఁతి ♦ దవ్వున భీకరమైత్య లీక్షణం
స్థానన ముక్తమూర్ధజ మృ ♦ గాదన లంబపిచండ వారలన్ ౧౧౮౧

చం. కనుఁగొని చేర నచ్చి మును ♦ గా జనులక్ష్మణు నాఁగి కేల నా
తని బిగిఁగౌఁగిలించి తమి ♦ దానవి యిట్లను నీకుఁ బెండ్లి మా
దును జనుదెమ్ము యాడుకొనఁ ♦ దూర్ణనుజీవితకాల పంతయుఁ
వనతటినీతటాళిఁ; బ్రియ ♦ నాథ! యయోముఖి యంద్రు నన్నులన్. ౧౧౮౨

కం. అనుడు మమిత్రాపుత్రుఁడు, కనలున ఖడ్గంబు దూసి ♦ ఘోణమున ముక్కుఁ
జనులుఁ వీనులు నఱికిన, వనితయు మొత్తాడు చరిగె ♦ వచ్చినదారిన్. ౧౧౮౩

కం. అది చనఁ జనుచో గహ్వర, పదమున సోదరులు రాముఁ ♦ బలికిం దమ్ముం
డెద చెదరె నెడమబాహువు, నదరెడి నశుభంబు గలుగు ♦ ననిత్రోచఁ జుమీ.

కం. అన్నా! నాపలుకులు విని, సన్నాహంబునను నుండు ♦ సంకట మెదొ రా
నున్నది వంచులకము సుఁ, డు న్నిశ్చయజయముఁ దెల్పు ♦ గూసెడి విం తే. ౧౧౮౫

చం.అనె నిటు వార లిర్వురు వ॥నాంతరపీథుల రోయుచుం జనన్
ఘనతరనిస్వనంబు వన॥కాండవిదారణపట్వమై నభం
బును నిబిరీసవాతపరి॥పూరితముం బచరించి పించినన్
విని యిది యేమటంచు నట॥వీస్థలి రోయుచుఁ గాంచి రొక్కెడన్. ౧౧౪౬

రామలక్ష్మణులు కబంధునిచేఁ జిక్కుట.

మ. గిరిసంకాశుని భూరివక్షుని శిరో॥గ్రీవావిహీనున్ మహా
ఖరరోమావృతు నీలమేఘనిభు మే॥ఘస్ఫూర్జథుగ్ఘోషు భీ
కరవక్షుస్థలలాటదేశగపిశం॥గగ్నారపక్ష్మాయతా
గ్నిరుచిస్ఫీతశుభేక్షణైకనయను॥స్దీప్యన్మహాదంష్ట్రునిన్. ౧౧౪౭

మ. అటపీతశ్వసృగద్విపాదికవిక॥ర్షాకర్షణోల్లాప్రలం
పటునిన్ యౌవనదీర్ఘబాహుయుగళున్॥మార్గస్థితున్ భీముఁ బ్ర
స్ఫుట ఘోరాస్యుఁ గబంధుఁ గాంచి తతియం॥బోవంగ నాద్రిత్యుఁడున్
బటుదోర్దర్ప మెలర్ప నాయువురన్॥బాహాయుగిం బట్టినన్. ౧౧౪౮

కం.ఖరతర తేజోయుతతను,ఛరులు భయంకరశరాస॥ధరులు కృపాణీ
కరులు మహాబలు లిద్దఱు, పరుచేతికిఁ జిక్కి॥కీడు॥పడి రవ్వేళన్. ౧౧౪౯

కం.ధీరుఁడు శూరుఁడు రాముఁడు, ధీరతఁ గోల్పడఁడ విగత॥ధృతి తమ్ముఁడు కా
మారమున[1] ధైర్య మూనమి,చే రామునితో విషణ్ణ॥చిత్తుం డగుచున్. ౧౧౫౦

శా.అన్నా! నాగతిఁ గంటె చిక్కితిని దే॥వారాలిచే వీనివా
త న్నన్నుం బడ వీడి పర్విడుము దొ॥ప వ్వీనయే నెట్లులేన్
జెన్నారన్ సతిఁ గాంచశక్తు వని తో॥చెన్, రాజ్యలక్ష్మీసుసం
పన్నత్వంబునఁ గ్రాలువేళ నను మ॥ర్వం బోకుమీ యెప్పుడున్. ౧౧౫౧

కం.అని సౌమిత్రి వచించిన, విని రాముఁడు నీవు నిట్టి॥విధమున నగినన్
జనునే యనుచుండఁగ స,స్దనుజుఁడు వారిలకు ననియె॥దారుణఫణితిన్. ౧౧౫౨

ఉ. ఎవ్వరు మీరు? చాపనిశి॥తేవ్వను లూని విపాణు లట్లు లి
ట్లివ్వని నేల క్రుమ్మరెద॥రెంతియు నాఁగొనునాదునోటిలో
నివ్విధిఁ గూల నేమిటికి॥నిచ్చటికిం జనుదెంచినారు? మీ
కెవ్వలన॥మసంగ వశ॥మే యిఁక, నిండెను నూఱుసర్వముల్. ౧౧౫3

కం.అని క్రో వ్వడర వచించెడి,దనుజుని పలు కాలకించి॥తమ్మునితో భూ
తసయావల్లభుఁ డను మో,ముప వెల్లదసంబు దోఁప॥మునుకొనువగచెన్.

కం.కష్టంబు మీఁదఁ గష్ట మ,నిష్టంబుగ దాపరించి॥యిటు మనుగడకే
రిష్టంబు గూర్చె వ్యసనం, బిష్టాంగన లభ్యపడక॥యే పోయెఁ గదా. ౧౧౫౫

[1] జన్మకాలమునుబట్టి రామలక్ష్మణులకు భేదము రెండుదినములే యైనను బాయసపరిమాణ భేదమును బట్టి లక్ష్మణుఁడు నిద్రాణుఁడని తెలియునగు.

కం.అన్నన్న! కాలశౌర్యం, బెన్నెతి నవ్యాహతంబొ ♦ యెఱిఁగితె భూమ్యు
త్పన్నప్రాణులపై నిను, నన్నున్ దుఃఖములచేత ♦ నసయుఁగఁ జేసెన్. ౧౧౯౬

చం.గురుతరధైర్యనంతులు న♦కూటబలుల్ కృతహస్తు లాజి దు
ర్ధరవరతేజు లయ్యు శిక♦తామయసేతువువోలె బీఱుపో
దురు నుమి కాలమో యనఘ ♦ తోష్ణడ కెంతయుఁ దప్పినచ్చినన్;
బరఁగునె దుష్కరం బగుచుఁ ♦ బ్రాణుల దైవము చంపఁ జూచినన్. ౧౧౯౭

కం.అని తనమది దిటపఱుచుచు, ననవంశవరేణ్యుఁ డుండ ♦ నిట్లనుఁ బలలా
శనుఁడు ననుఁ జూచి నివ్వెఱఁ, గన నేటికి మిమ్ము నోటి♦కడి విధిచేసెన్.౧౧౯౮

రామలక్ష్మణులు కబంధునిబాహువుల నఱికుట.

ఉ. ఈగతి నోఁకుఁ డాడఁగ న♦హీనపరాక్రముఁ డుగ్రవిక్రమో
ద్యోగముమై నిజాగ్రజుని♦తో ననుఁ లక్ష్మణుఁ డింక వీఁడు బ
ల్వేగమ నిన్నునన్ను బలి♦పెట్టకమున్న శితాసిధార ర
మ్మో గురుబాహుయుగ్మమును ♦ గూల్చుట మేలు వధింపరామిచేన్. ౧౧౯౯

కం.వీఁడు మహాబలముం గల,వాఁ డెంతయుభీమ మైన♦వపువుగలాఁడఁట
దూఁడరి మనలఁ ద్రిం●గెడు, వాఁడీమి జగమెల్ల గెలిచి ♦ వర్ధిలు చుంటన్.౧౨౦౦

కం.ప్రతికారశక్తిహీనుల, మృతిఁ గూర్చుట పాడిగాదు ♦ సృష్టవర్యులకుఁ
గ్రతుమధ్యానీతము బశు,తతిఁ గూల్చినభంగిఁ గుత్సి♦తంబు మహాత్మా. ౧౨౦౧

కం.అను లక్ష్మణువాక్యంబులు, విని ధనుజుఁడు వారి వాత ♦ వేసికొసంగెఁ
గను నింతలోన నానృప,తసయమఁబులఁ దేశకాల♦జ్ఞవిధిజ్ఞుల్ ౧౨౦౨

కం.రాముఁడు దక్షిణబాహువు, సౌమిత్రియు సవ్యభుజముఁ ♦ జటులాసిహతిన్[1]
భీమగతి నఱిక వాఁడును,భూమిం బడె దిగ్గరాది♦వుల్ ధ్వని నిండన్. ౧౨౦౩

లక్ష్మణుఁడు కబంధునకుఁ దమవృత్తాంతముఁ జెప్పుట.

కం.దీనుండ్డై దోర్యుగళవి,హీనుండై దనుజనర్యుఁ ♦ డొ ర్విరు మిాఁదల్
గానఁ బని యేమి యనఁగా, వానికి లక్ష్మణుఁడు పలికె ♦ స్వచరిత మెల్లన్. ౧౨౦౪

సీ. ఇక్ష్వాకుపంశభ♦వేంద్రుఁ డీయనఘుండు, రాముఁ డటందురు ♦ ప్రజలు దనుజ!
మాయన్న యితఁడు ల♦క్ష్మణుఁ డంద్రు నాపేరు, దేవప్రభావుండు ♦ దేవితోడ
దండకాటవిలోన ♦ నుండ సుఖంబుగ, నసురులు మాయచే ♦ నంబుజాక్షి
మ్రుచ్చిల నామెను ♦ రోయుచు నిట వచ్చి,నార; మెవ్వఁడ వీవు ♦ కారణం బ
తే. దేమియొ కబంధ మైనయా♦కృతి వహింప?
నురమునను నోరు జంఘుల♦యొప్పు లేదు

---

[1] రామస్య దక్షిణోబాహు' వన్నట్లు లక్ష్మణుఁ డెప్పుడు రామునకుఁ గుడిప్రక్కఁ నుండువాఁడు గనుక వారి కట్లు వాఁబమద్యొను.

పౌరులు చున్నాఁడ వన వాఁడు ♦ సురచయేంద్రు
వాక్యములు స్మరియించుచు ♦ నఖిల ప్రీతి. ౧౭౦౫

కబంధుఁడు రామలక్ష్మణులకుఁ దనవృత్తాంతముఁ జెప్పుట.

కం.శ్రీధర మిట్లను నో రఘు,సత్తమవరులార! మీకు ♦ స్వాగత మీ నా
హస్తినభాగ్యంబున మిము, నిస్తులతఁ బొడగంటిఁ జేతు ♦ లివి పోఁగంటిన్. ౧౭౦౬

ఆ. అవినయంబుచేత ♦ నబ్బె నీవికృతంపు,మూపు దాని యున్న ♦ మూపు నీకుఁ
జెప్పువాఁడ వినుము ♦ శ్రీరామచంద్ర! ని,ర్వక్రసుగుణసాంద్ర! ♦ రాఘవేంద్ర!

కం.సోమఖరధానువిబుధ,స్తోమవపకూన మైన ♦ సుందరరూపం
బే మును దాల్చి జగంబుల, రామా! విశ్రుతిని గంటి ♦ రమణీయతకున్. ౧౭౦౮

కం.ఆమిక నే నీహాశము,తో మునులుఁ గవానచరులు ♦ దూలఁగ భీతిఁ
బేమముఁ గో డాడించుచుఁ, దామసమతి స్థూలశిరునిఁ ♦ దలరఁగ జేయున్. ౧౭౦౯

కం.శాపాయుధుఁ డాసంయమి, కోపంబునఁ దిట్టె నన్నుఁ ♦ గుచ్చిత మగునీ
రూపంబున బెదరించెద,వా పాపీ! రూప మిదియె ♦ యగుత సతంబున్. ౧౭౧౦

కం.అని తిట్టిన శాపాంతం, బనఘా! కరుణింపవే య ♦ టంచును వేఁడఁ
వని రాముఁడు నీకరములు, దునిమి దహించినను గల్గు ♦ దొల్లిటిరూపున్.౧౭౧౧

కం.అని యాస తిచ్చె శ్రీయుత,వనుసంజాతుండ నేను ♦ దగ విగృతశరీ
రిని నగుటకు లక్ష్మణ! శ,క్రునికోపము కారణంబు ♦ గ్రొవ్వున నతనిన్ ౧౭౧౨

కం చా ర స్మని రిణమునకుం, జీకితి ఘోరంపుఁదపము ♦ జేసి విధాతం
గోరుట దీర్ఘాయుష్యం, బేరీ నాసము లటంచు ♦ నెంచి వెకలి నై. ౧౭౧౩

కం.ఆతఁడు శతధారధారా,పాతంబున శిరము గుదియఁ ♦ బడ వడుమునం
దాతతసక్థిని గడుపున, వీతదయుం డగుచు నణఁప ♦ వేడితిఁ జంపన్. ౧౭౧౪

కం.ఎంతయు వేఁడిన ననుఁ దా, నంతకుకడ కనువఁ డయ్యె ♦ నసృతమె భాపా
కాంతుని పలు కని సీతా, కాంతా! రెంటికిని జెడితిఁ ♦ గావర మూఁటన్. ౧౭౧౫

కం.ఎటు లయ్యా! నే బ్రదుకుదు, నిటు లాహారంబులేక ♦ యేగతిఁ దినుదున్
గటకట భగ్నముఖుండ వి,ఘటితశిరస్సక్షితలుఁడఁ ♦ గరుణింపు మనన్. ౧౭౧౬

కం సురపతి యామఁడ నిదు పగు,కరములు వదనంబు దంష్ట్రి ♦ కలు జఠరమునన్
గరుణించె దాన ద్విపకే,సరిశార్దూలాదిసత్త్వ ♦ సంతతిఁ దినుదున్. ౧౭౧౭

కం.రాముఁడు లక్ష్మణయుతుఁ డై, నీమహితకరాళి నిశిత ♦ నిస్త్రింశహతిన్
భూమిఁ బడ నడుప నిర్జర,ధామము నీ కబ్బె ననిబు ♦ ధప్రభు వరిగెన్. ౧౭౧౮

ఉ. అమునిమాట సమ్మి విగృ ♦ తాకృతి వేగమ పాయఁ గోరి నే
నేమృగ మేపదార్థమును ♦ దృష్టిపథంబునఁ బడ్డఁ బట్టినన్

రాముఁడు చిక్కఁడే యని భువం బగునాళను వేదియేని నీ
యామడలోనఁ దోఁచిన రయంబునఁ బట్టుదు నోటఁ బెట్టుదున్. ౧౨౧౯
కం.ఆమాంసివరుఁడు చెప్పిన,రాముఁడ వీవే మహోగ్ర! రణతలమునఁని
న్నీ మెయి వధియింపఁగ లే, దేమగపంతంబువార లేనియు రామా! ౧౨౨౦
మ. మతిసాచివ్య మొనర్చు, మిత్రవరు సంపాదింతు, న న్నగ్ని సం
స్కృతుఁ గావింపుఁ డట న్న రాముఁ డనియెన్ స్వేచ్ఛన్ జనస్థానమం
దితఁడు న్నేనుఁ జరింప రావణుఁడు నాయిల్లాలి గిల్కొండె; దు
ర్మతిపేరొక్కటి మే మెఱుంగుదుము, శౌర్యం బేని భూభంబు నేన్ ౧౨౨౧
చం.అతనినివాస మైనఁ దెలియంబడ, దాతని నీ వెఱింగినన్
మతి చెడి కాననాన దెసమాలి చరించెడిమమ్ముఁ దీవ్రదుః
ఖితుల హితప్రవర్తనులఁ జేవలసత్కృపఁ జూచి చెప్పవే
స్థితి గతి యిట్టి దంచు నటనేయక వీర! మహోపకారి వై. ౧౨౨౨
కం కుంజరము లప్పు డప్పుడు,భంజించిన శుష్కకాష్ఠపటలంబులు ప్రో
వుం జేర్చి బిలమునను ని,న్నుం జతన మొనర్తు నీదునుడిమ్మిఁ గాల్పన్. ౧౨౨౩
కం.ఎవ్వఁడు హరించె జానకి, నెవ్వలనం దాఁచినాఁడొ కృపచే మా కా
నవ్వడి తెలిపి శుభమునన్, నివ్వటిల నొనర్పవయ్య నీ వెఱిఁగిన నాన్.౧౨౨౪
ఉ. తీఁపురముల్ ఘటించి కొని తెచ్చినయీవికృతంపుఁగూపుతో
దోఁపుడుపోయితిం దెలివి తోయజలోచన సీతగాథయున్
దోఁపదయిప్డు నాతనువుఁ దూర్ణను కాల్చిన దాఁపరీని యా
దాఁపటికంబు నంతయును దాఁపక నీకు నెఱుంగఁ జేసెదన్. ౧౨౨౫
కం.అవటమున నన్ను వెస నిడి, సవిత పరిశ్రాంతహయత జాటక మున్నే
సవిధగ దహియింపుము మఱి, యవనిసుతాహార్తిఁ దెలియు నతని వచింతున్.
ఉ. వాని నెఱుంగఁగాఁ గలుగువాఁ డొకరుండు గలండు, వానితో
మానుగ న్యాయమార్గమున మైత్రి యొనర్పుము, కారణాంతరం
బైనఁ జరించె వాఁడు భువనావళి నెల్ల, నతండు ధాత్రిపై
గాననిచోటు గల్గ, దుపకారము నీ కొనరించు నావుడున్. ౧౨౨౮

కబంధుఁడు స్వస్వరూపంబు నొందుట.

చం.తొ ఱటను వాని దేహమును దోఁపి సుమిత్రసుతుండు మండుపె
ద్దో ఱవులు దెచ్చి కాష్ఠమునఁ గూరిచి వహ్నుల నూలుకొల్పఁగా
నెఱచిని నేతిముద్దకును నీ డగు దేహముఁ గాల్ప నగ్నియున్
జుఱుకరి గాక మందుఁ డయి చూఁడుచు నుండఁగ వారు చూడఁగన్. ౧౨౩౫

ఉ. మండెడుమంటనుండి యుసఁమానవినిర్మలచేలుఁ డుజ్జ్వల
న్మండనమండితుండు, ఖపఁధంబున కుద్గమనం బొనర్చి శ్వే
తాండజయుక్తమైనసురఁయానమునఁ దిశ లెల్ల వెల్గఁగా
నుండి కబంధుఁ డిట్లనియె ♦ నుర్వీజఁగాంచు తెఱంగు రాముతోన్. ౧౨౯

మ అనఘా! రాము జగంబునందు మడుపాఁయజ్ఞల్ క్రియాళీవిమ
ర్శనముం జేయుదు రందు దుష్ప్రతిసమాఁక్రాంతుల్ సమాపస్థు లౌ
జనులఁ, బోసి ఘటింత్రు మైత్రి నిపుడో ♦ జాయానిమిత్తంబు నీ
వనుజాస్వీతుఁడ వౌచు నీచదశఁచే ♦ నాయాసపా టొందవే? ౧౩౦

కబంధుఁడు రామునకు సుగ్రీవునితో మైత్రి చేసికొనఁ జెప్పుట.

ఉ. కాన భవత్సమాసదశుఁ ♦ గాంచి ఘటించుట మేలు మైత్రి, కా
దేనియు నీచుకార్యము తుఁదిం గను లెట్టులో తోఁపదయ్యె రా
మా! నగచారి క్రుద్ధుఁ డయి ♦ యన్నసురాధిపసూతి వాలి రా
జ్యానకుఁ గాఁగఁ దాఁసఁగ వనాటచతుష్కసహాయుఁడై వెతన్. ౧౩౧

ఉ. పావనబుద్ధియుఁ గాకగిరిఁ ♦ బంచతటిం జరియించుఁ, బేరుసు
గ్రీవుఁడు, వీర్యవంతుఁడు సఁరీణచరిత్రుఁడు సత్యవాది ప్ర
జ్ఞావిభవుండు ధీరుఁడు ప్రఁశస్తపరాక్రమశాలి వానితో
నీవు పొనర్పు నెయ్యమును ♦ నీప్రియుఁగాలిని రోయ బాస లౌ. ౧౩౨

కం.ఏలా దుఃఖించెదు సర,పాలా! యెవ్వరికి నైన ♦ భవితవ్య మిలన్
దూలం బుచ్చఁగ శక్యమే, కాలము దూరలక్రమంబు♦గా యెవ్వరికిన్. ౧౩౩

కం.గమనింపు మచటి కిష్కువ, యమలమతీ! యిచటనుండి ♦ యతిజవమున నే
హము సుగ్రీవునితోఁ జే,యుము వాఁడు మహాబలుం డఁనుత్తమగుణుఁడున్.

ఉ. వంచన యింతలేక, యొక♦వానరుఁ డెయ్యది చేయనోపు నం
చెంచక, చెల్మి సేయుము కఁపీశునితోడుత వహ్నిసాక్షిగా;
నంచితవీర్యవంతుఁడు, సఁహాయతఁ గోరినవాఁడు, మేలు గా
వించుఁ గృతజ్ఞుఁ, డెల్లకపిఁవీరుల కేలిక, కామరూపియున్. ౧౩౪

కం మీ రాతనివాంఛితమును, దీరుపఁ గల రతనికోర్కిఁ ♦ దెప్పన మీరల్
దీరిచినఁ దీర్పకున్న న,వారిణ మీకార్య మతఁడు, ♦ వలనుగఁ గూర్చున్.

సీ. అతఁడు ఋశ్యమూకయాత్తసంజనితుండు, జలజాప్త నౌరస♦సంభవుండు
పంపాసరోవర♦ప్రాంతదేశంబున, నగ్రజుఁ డగువాలి ♦ కాత్తఁ దలఁకి
చరియించుచున్నాఁడు ♦ సకలాయుధంబుల, నంటి ప్రతినచేసి ♦ యతనితోడ
నెయ్యం బొనర్పము ♦ నిర్జరారులయిక్క, లతఁ డెఱుంగనియవి ♦ యవని లేవు

తే. తరణికిరణాళి ప్రసరించు ధరణిలోనఁ, గలనదీనదపర్వత కాననముల
రోయఁ గపులను బంచి నీ జాయ వెదక, వార్తఁ దెప్పించు నమ్ముము కీర్తిపూత.

కం. నీదువియోగముకతమున, ఖేదంబునఁ గుందు చున్న క్షితిసుత సవ్యా
పాదుఁ డగురావణునిప్రా, సాదంబున నుండువార్త శక్తుఁడు దెలియన్. ౧౨౩౮

కం. ఆరావణునినిశాంతము, నారసి పాతాలలోక మందుండినయేఁ
మేరువుకొన నుండిన నీ, తారమణిం దెచ్చుఁ జంపి దైత్యచయంబున్. ౧౨౩౯

కబంధుఁడు రామునకుఁ బంపామార్గంబుఁ జెప్పుట.

సీ. అనుచు సీతాప్రాప్త్యుపాయంబు వచియించి, పల్కఁ వెండియును గబంధుఁడిచట
నుండి ప్రతీచిగా నొప్పు చుండువనాళి, ఫలపుష్పసముదాయకలిత మగుచు
మా రేళ్లు నే రేళ్లు మంచిగన్నేరులు, గోఁగులుఁ బనసలు రేఁగుచెట్లు
రావులుఁ మావులుఁ గ్రోవులు ముంతమా,మిడులు వారిజములుఁ గడప లాది

తే. గాఁగ ధరణీరుహంబులు గలవు పెక్కు,
చెట్లు లెక్కియొ ఫలములు గొట్టి నేలఁ
ద్రోచియో మీరు మెసవుచుఁ ద్రోవఁ బోవ
నవులఁ బుష్పితతరువనం బలరు చుండు. ౧౨౪౦

కం. నందననుందర మై ని,ష్యందమధురసంబు సగుచు నఖిలర్తుఫలా
స్పందితవిటపియుతం బై, పొం దగువన ముగ్గురకురు భూముల కనర్ఘై. ౧౨౪౧

కం. ధారాధర ధరణీధర, వారంబులఁ బోలి పక్వఫలభారసతం
బై రమ్యవిటపయుత మై, శ్రీరంజిలు నచట నచట పృథుచయంబుల్ ౧౨౪౨

కం. ఆచెట్లు లెక్కియో యిలఁ, ద్రోచియొ ఫలములను నీకుఁ దోరము గూర్చున్
నీచిన్నతమ్ముఁ డటపై, వే చనినం గొండకొండ విపినముఁ గనుచున్. ౧౨౪౩

కబంధుఁడు రామునకుఁ బంపాసరస్సు వర్ణించి చెప్పుట.

మానిని. సారసరాజమరాళకదంబగకారుచారువంబులు, నైవలవ
న్నీరములుక్, సికతాతలరాజిత నిర్మలగాఢసమానను లౌ
తీరములుక్, నవసారసకైరవదివ్యసుగంధిసుమంచుమవాఃపూ
రములుక్, విలసిల్లఁగఁ బంప యపూర్వముదావహ మై యెసఁగున్.

ఆ. వధముఁ దెలియనట్టి వనచారిపశులు, ముదము మీఱఁ దిరుగు నదరు బెదరు
గొనక నరులు తమ్ముఁ గూడ నచ్చిన నైన; నేతిముద్ద లట్లు భాతి మెఱయు.

ఉ. మీరలు గండుమీలుఁ జొఱమీలును రొయ్యలుఁ గొల్లచేప ల
వ్వారిగ బొమ్మడాయలును వాలుగలుక్ మఱి ముంట్లులేని వో .
వారిచరంబు లెన్నియొ నివాసము చేయు సరోవరంబునక్
గోరిన వెల్లనుం గొనుఁడు; నిచ్చుచు వానిని దమ్ముఁ డమ్ములన్ ౧౨౪౬.

తే. ఒలిచి చర్మంబు మొక్కలు ♦ డులిచి నాఁచి
యినుపకాఁడలకును గ్రుచ్చి ♦ యనలమందుఁ
బక్వ మొనరించి చిక్కనివాని ముండ్లు
దీసి సద్భక్తి నీకయి ♦ తెచ్చి యిచ్చు. ౧౨౪౭

చం. తనివి సనఁ బుజించి నవ♦తామరసామలగంధ మైనుఖో
జ్జనకనుశీతలం బగుచు ♦ స్ఫాటికరౌప్యనిర్మలంబు నై
యనిశము మోదహేతు వగు♦నక్కమలాకరవారిఁ గ్రోలుమీ
యనుజుఁడు పద్మపత్రపుటి♦యం దొగిఁ దేరఁగ హాయి మీఱఁగన్. ౧౨౪౮

కం. వాలుమెకంబులు నీరము, గ్రోలుతమిఁ జూప్పుకొనుచుఁ ♦ గోడెల రీతిఁ
వాలాయము వచ్చుట నర, పాలా! కానంగఁ గలవు ♦ పంపతటమునన్. ౧౨౪౯

కం. నుమనోభరరంజిత మగు,కమనీయకుజాళి శీత♦కాండము సంధ్యా
సమయమునఁ జరించారము గొని, యమలమతీ! యుల్ల మలర ♦ నటఁ గనెదు నుమీ.

కబంధుఁడు రామునితో శబరికి దర్శన మిమ్మని చెప్పుట.

సీ. విరిదమ్మిగలువలు ♦ వరసుమనశ్చిత,నక్షమాలతిలక♦నవ్యతరులు
సంతసం బిడు మీకు ♦ జనము లాపూవులు, ధరియింప రెవ్వరుఁ ♦ దరణికులుఁడ
వాడవు తోడిమెల ♦ నూఁత వెన్నండును, నచట మతంగసం♦యమివరుండు
తప మొనరింప నా♦తనిశిష్యగణములు, వన్యముల్ దేరంగ ♦ జనిని దిరుగ

తే. నమ్మహాత్ములచెమ్మట ♦ లవని వ్రాల, వాన జనియించె నవి గాన ♦ వసుమతీశ!
యట్టినమహిమంబుఁ గాంచె న♦య్యనఘు లచటు, వీడి చన వారివరవ్రుడు♦వీడ దధిప!

కం. చిరజీవిని శ్రమణీమణి, వరధర్మచరిత్ర శబరి ♦ స్వర్గముఁ జేరుఁ
దరిసించి దేవసము నన,వరతంబు సమస్తభూత ♦ వందితు నిన్నున్. ౧౨౫౨

ఉ. ఆమహి నాగపాళి చేర♦లాడుచు నుండియు నమ్మతంగు తే
జోమహిమాన నాశ్రమము♦నూరెలఁ జేరఁ దొకఁటముఁ, దత్సనో
భూమికిఁ బశ్చిమంబునను ♦ బొల్చును గుహ్యతరాశ్రమోర్వి, యం
చామహిళావతంసము ని♦రంతరముం దప మాచరించెడిన్. ౧౨౫౩

కం. బృందారకవననిభ మై, నందనసంకాశ మగుచు ♦ నవ్యగరుత్త
ద్బృందాకుల మగునావని, నందింపఁగలాఁడ వీవు ♦ నానాగతులన్, ౧౨౫౪

సీ. ఆమెను గనుఁగొని ♦ యరుగుమీ యానలఁ, బంపాసరోవర♦ప్రాంతమునకు
నచ్చట సుమభార♦హారిశైలము భుశ్యమూకంబు పొలుచు న♦నేకపముల
సమ్మర్దమునఁ జేసి ♦ సౌఖ్యంబుగాఁ గొండ, నెక్కంగ,రా దది ♦ నిక్కువంబు
ఆమలపై నిద్ర ♦ నందువాఁ డేసామ్ము, గలలోనఁ గాంచు మే ♦ ల్కానినయంత

తే. దానిఁ బడయును; బొపు లా♦ధరణిధరము
పైకిఁజనరాదు; చని నిద్ర ♦ గైకొనినను
రాక్షసులు వారిఁ బ్రహరింత్రు ♦ రామచంద్ర!
బ్రహ్మనిర్మిత మియ్యది ♦ పార్థివేంద్ర! ౧౭౫౫

తే. మనికి గొనుచు మతంగాశ్ర♦మంబునందుఁ
బంపయొడ్డునఁ జేరలాడు♦వారణముల
పోతములు గీఁక లిడిసను ♦ భూమిధరము
మీఁదఁ జక్కఁగ వినవచ్చు ♦ మిహిరవంశ్య. ౧౭౫౬

కం. జలధరవర్ణంబులునై, బలితము లగుకరులు మదము♦బలముతఁ జమలోఁ
గలహించి తోఁగి నెత్తుటఁ, దొలఁగి చనుఁ వేఱు వేఱు♦త్రోవల నచటన్. ౧౭౫౭

కం. విమలం బై శీతం బగు, కమలాకరవారిఁ ద్రావి ♦ కాననగజముల్
తమిమీఱి నచ్చటయథే, చ్ఛముగా విహరించు సౌఖ్య♦సమ్మదమతులన్. ౧౭౫౮

సీ. ఎలుఁగులఁ బులులను ♦ నింద్రనీలచ్ఛాయ, మృగములఁ గన శోక ♦ మెడలు నీకు
నాపర్వశమున మ♦హాగుహ యొక్కటి, యుశ్వీశ యొప్పారు♦చుండు నదియు
రాతి పెన్మాఁతచేఁ ♦ గ్రాలెడు నద్దాని, బొరఁగఁ బూనుట సుఖ♦కరము గాదు
తద్గుహకును దూర్పు♦ద్వారంబుకడ నొండు, నుంచి చల్లనిసీటి♦మడుఁగు గలదు

తే. ఆజలాశయతీరంబు ♦ తేజరిల్లు, హరిశఫలమూలయుత మయి ♦ హరిణనికర
యుక్తి నాగుహ సుగ్రీవు♦ డుండు నయ్య, వానరచమూప్రయుతుఁడయి ♦ వాలిభీతి.

కం. ఎపుడేనియు గిరిశిఖరము, నుపరితలమునందు నిలుచు ♦ చుండు న టంచున్
విపులాధీశులకును విశ, దపడఁ వచియించి మింటఁ ♦ దరలుచు నిలువన్. ౧౭౬౦

కం. హొ మ్మని సెలవిచ్చిన వాఁ, డు మ్ముదమునఁ బోయి రాముఁ♦డు దమ్ముఁడు శీ
ఘ్రమ్మునఁ బడమటిదెస గో, త్రమ్ములు మధుమధురఫలయు♦తమ్ములు వనముల్

కం. తరువులు గనుచుం జని భూ, ధరముసమీపమున నాఁటి♦తమిఁ బుచ్చి తమో
హరుఁ డుదయించిన నిర్మల, తంవారిమనోజ్ఞ పంప♦తటముం గనుచున్. ౧౭౬౨

కం. వరుణదిశాతీరంబున, నరిసి యచట శబరి రమ్య ♦ మగునాశ్రమముఁ
బరికించి చేరఁ జనఁ, త్తరుణియు నెస లేచి మోడ్చి ♦ తనహస్తంబుల్. ౧౭౬3

రామలక్ష్మణులు శబరిం జూచుట.

కం. వారలపదములు సోఁకఁగ, సారమతిఁ ద్రొక్కి పాద్య♦జల మిడి తగుస
త్కారము లెల్ల యథావిధిఁ, దీరిచి నిలుచున్న రామ♦దేవుం డనియెన్. ౧౭౬౪

సీ. నీతపోవ్రతములు ♦ నిర్విఘ్నితంబు లై, సాగుచున్నవి గదా ♦ సాధుశీల!
యాగ్రహమునయందు[1] ♦ నాహారమునయందు, నియమంబు గలదుగా ♦ నిర్మలాత్మ

[1] ఆగ్రహము = బట్టులు

నీనియమంబులు ♦ నెఱవేఱు చున్నవే, మనసు నిమ్మళ మయి ♦ యొనరు నమ్మ
గురుపరిచర్యలు ♦ కొనసాగు చున్నవే, సఫలంబులా యవి ♦ చారుచరిత

ఆ. యనుచు రాముఁ డడుగ ♦ నత్తపోధనురాలు, సిద్ధసమ్మత యగు♦సిద్ధురాలు
కౌసలేయుఁ జూచి ♦ ఘనభక్తియుక్తి ని, ట్లనియెఁ దన తెఱఁగు ♦ వినయమునను.

సీ. ఇపుడెకా ఫలియించెఁ ♦ హితగురుశుశ్రూష, నిన్నుఁ జూచుటఁ జేసి♦నిర్మలాత్మ
యిపుడెకా సిద్ధించెఁ ♦ దపములు వ్రతములు, నీదర్శనంబున ♦ నీరజాక్ష
యిపుడెకా నాజన్మ ♦ మెల్ల సార్థక మయ్యెఁ, గనులార నినుఁ జూడఁ ♦ గౌసలేయ
యిఁకనెకా స్వర్గంబు[1] ♦ నే నేగఁ గందును, దివుట నిఁ బూజింప ♦ దేవవర్య

ఆ. నీవయార్ద్రదృష్టి ♦ నిహతపాతక నైతి, నరివిదారి! యక్ష♦యంబు లైన
పదము లందుదానఁ ♦ బరమభవ్యచరిత్ర, యఘులతాలవిత్ర ♦ యసితగాత్ర.

ఉ. శ్రీరఘురామ! నేఁ బరిచ♦రించుచు నుండినమద్గుహోత్తముల్
సారతపోధనుల్ చనుచు ♦ స్వర్గముఁ జేరఁగ మీరు చిత్రకూ
టోరుధరంబునం దునికి♦యుం బినతమ్ముఁడు నీవు నీయెడఁ
జేరఁగ వత్తు రంచును వి♦శిష్టగతిఁ బుముఁ జూచినంతటన్ ౧౭౬౭

చం. ఒఱవెడు నవ్యయం బగున♦నుత్తమలోకము లంచుఁ జెప్ప స
మ్మద మెసఁ గ్రన్న నీకొఱకు ♦ మంచివి మంచివి యేఱి కోరి పె
క్కు దెగల వన్యసంతతులఁ ♦ గూరిచి యుంచినదాన; నన్న ని
ర్వ్యవలితవైరి జ్ఞానపద♦పీపరిణద్ధ దృఢాత్మమానసన్ ౧౭౬౮

చం. శ్రమణిని గాంచి యిట్లనియె ♦ రాముఁడు త్వన్గురుసమ్భావముఁ
శ్రమణిలో యాదనుప్రభవు♦నన్నిధి వింటిని, గన్నులాఁ దా
శ్రమముచిశ్రముల్ గనఁగఁ ♦ జాలఁ గుతూహల మయ్యె వానికిఁ
గ్రమముగఁ గానిపింపు మది ♦ గెల్లిసయేని య టన్న నామెయున్. ౧౭౬౯

శబరి రామలక్ష్మణులకు మతంగాశ్రమసందర్శన వింతలు చూపుట.

సీ. ఇదె ఘనాఘనతుల్య♦మృగపక్షిసంకీర్ణ, మైనమతంగవ♦నాంతరంబు
ఇచ్చోటఁ దమమంత్ర♦భృశశక్తిఁ దీర్థముల్, కల్పించి మాగురుల్ ♦ గ్రాలినారు
పడమటివేది మ♦త్సాన్వయులు వనఁగుచేఁతులఁ బూలఁ బూజలు ♦ సలిపినారు
వారితపఃప్రభా♦నంబున వేదులు, నీఁడును వెలిఁగించె ♦ నిఖలదిశల

ఆ. నిత్యహోమములను ♦ నిర్గతసత్త్వ లై, ఫడువలేమిఁ జింత♦నంబు సేయ
సప్తనాగరములు ♦ చనుఁదెంచె నిచటికిఁ, జూడవయ్య రామ ♦ సుగుణధామ.

ఉ. తానము లాడి వల్కలపరి♦ధానము లీద్రుమశాఖలం దిడఁ
మానవనాథ! యీఆ పవి ♦ నాగురువర్యతపంబు పెంపునఁ

---

[1] స్వర్గము — వైకుంఠము. శ్లో. విద్వేషాదపి గోవిందం దమఘోషాత్తిజ స్వరఁ।
శిశుపాలో గత స్స్వర్గం కింపున స్తత్పరాయణ: ॥ అత్రిస్మృతి.

స్నానత నొంద కున్నవి సుమంబులు చూడుము దేవపూజయం
దానియమాఘ్న్య లుంచినవి ♦ యాదర మాత్ర సుశీలతానిధీ. ౧౭౭౧
కం.వింటివి వినఁదగుదానిని, గంటివి వన మెల్ల నింకఁ ♦ గాయము విడి నే
దంట లగునాదుగురువులఁ, గంటకుఁ జన నాన తిమ్ము ♦ కాకుత్థ్స యనన్. ౧౭౭౨
కం.అచ్చెలువపలుకులను విని, మెచ్చుచు శ్రీరామవిభుఁడు ♦ మెలఁతకు ననియెన్
వచ్చెను నీదుసపర్యలు, సచ్చరిత! యథాసుఖంబు ♦ చను కోర్కి మెయిన్. ౧౭౭౩
ఉ. ఆజనకాత్మజేశుఁ డిటు ♦ లజ్జ యిడన్ ముదిబోయచేడె కృ
ష్ణాజినచేల యాయతజటాస్పిత యోగసమిద్ధనహ్నులం
దోజమెయిం గళేబరము ♦ నొప్పగ వీడి లసత్పరిష్కియా
రాజితదివ్యదేహ యయి ♦ క్రచ్చఱఁ జేరె మునీంద్రసన్నిధిన్. ౧౭౭౪

రామలక్ష్మణులు పంపాతీరంబుఁ జేరుట

కం.ఆసతి యీగతిఁ బరగతి, దాసిన నేకాగ్రచిత్తుఁ ♦ దమ్ముని హితునిన్
వాసవనిభుఁ డగురాముఁడు, మాసరముదమునను బల్కె ♦ మానినివిషయ మై.
శా.ఏమీ వారలసత్ప్రభావము! ల వెం♦లే నక్కజం బయ్యెడిన్
సౌమిత్రీ! మృగముల్ పులుల్ చనవు హెచ్చ♦ నమ్మికం గ్రుమ్మరెన్
నీమం బొరిఁగఁ బైత్రతర్పణము మా♦నిశ్రేష్ఠసంసృష్టత
న్నామునుద్రాంబులఁ దీర్చినారము శుభో♦దర్కంబుగా నీయెడన్. ౧౭౭౬
ఉ. హోనడి దీఱె, సౌఖ్య మిఁక ♦ నబ్బెఁగ, చిత్తము తుష్టి చెందె, సు
గ్రీవుఁడు సంచరించెడి గిరిం గడుదూరము లేదు, పంపకై
పోవలదా యిఁకన్ మనము ♦ పొల్చుఁ గదా యట బుష్యమూక మన్
గ్రావము, సూర్యపుత్రుఁ డటఁ ♦ గ్రాలుఁ గవీంద్రచతుష్కయుక్తుఁ డై. ౧౭౭౭
ఉ. పోదము లెమ్ము పద్మహిత♦పుత్రునిఁ గానఁగ వేగ, వానిచేఁ
గాదె ధరాతనూజ వెస♦కం దగుకార్యము తీరు, నన్న సే
తాదయితుఁ డచించు విను తద్విషయంబునయంద నామనం
బాదటఁ దీవరించెఁ బద♦మా యని వారలు చేరి పంపనున్. ౧౭౭౮
సీ. సానాలతాకీర్ణ♦నన్యభూరుహపూర్ణి,పానీయవాహినీ♦భవ్య మగుచు
నివ్యందమకరంద♦నీరంధ్రదరవింద,కహ్లారవితతి రి♦క్తంబు నగుచుఁ
బుండరీకవితాన♦పురుకైరవాదీన,లలితరోచులచే వ♦ళక్షు మగుచు
ఏవగణనాతీత♦కువలయసంజాత, నిబిడకాంతులచేత ♦ నీల మగుచుఁ
తే. గుధముఁబోలిన యాపంప♦కొలఁకుఁ గాంచి
నియమసముదారజనసమ♦స్పీత మైన

దానిమహిమకు మిగులఁ జో♦ద్యంబు నొంది
కనులపండువుగా దానిఁ ♦ గనుచు నరిగి ౧౭౬౯

తే. దానికిని నాతిదూరాన ♦ మానసీయు, మగుమతంగసరసమున ♦ నాధరాధి
పతికుమారులు దోఁగి త♦త్సాంతరమ్య,వనములను దిలకించుచుఁ ♦ జనుచు నుండ.

తే. లలితలతికావిరాజిత♦తిలకబీజ, పూరికరవీరకుందభా♦సీరసస్థ
పర్ణకేతకనిచుళాస్రు♦వణవిభాసి,త మయి భూమితప్రమద నాఁ ♦ దనరుదాని

తే. కీరకోయష్టికాస్థన♦హారిపక్షి,గణవిశాతివనమును ♦ గనుచు నెలమి
నరిగి మఱి పంపఁ జేరి సీ♦తాధినేత, దమ్మునకు నిట్లు లనియెఁ రా♦గమ్ము దొలఁక.

కం.ఈపంపాతీరంబున, నేపారెడుబుష్యమూక♦పృథివీధర మం
దాపుణ్యుఁడు సుగ్రీవుం, డీపట్ల వసించుచుండు ♦నిష్టులతోడన్. ౧౭౭౩

కం.దీనుఁడ నై రాజ్యశ్రీ,హీనుఁడ నై సీతఁ బాసి ♦ యెటు మనవచ్చున్
గాన దివాకరతనయునిఁ, గానఁగ నీ వరుగ వలయు♦ కార్యము పొంచెన్.౧౭౭౪

కం.అని లక్ష్మణసహితుం డై, యినకులచంద్రుఁడు విషాద♦భృశతాపితుఁ డై
తనయనుఁగుదమ్ముతోఁ బరి,పను దృష్టిమనోహరైక♦భాగముఁ జేరెన్. ౧౭౭౫

మానిని. ఈవిధ దుఃఖకరంబులఁ గానల ♦ నెల్లను దాఁటి క్రమంబుగ వి
ఘ్నానలిఁ బ్రాయుఁగఁ జేయుచు దవ్వు ప్ర♦యాణము చేసి మనోజ్ఞకా
నావిధపక్షిసమాకులఁ బంపను ♦ నన్యజలాశయస్థను నా
భూవరనందనయుగ్మము గాంచి య♦పూర్వముదంబున నుల్లసిలెన్. ౧౭౭౬

ఆరణ్యకాండాంతపద్యములు.

కం.రామా! గుణధామా! రిపు,భీమా! సౌందర్యకామ! ♦ విశ్రుతతేజ
స్సోమా! శుభనామా! రుచి, సీమా! లసదాంటిమిట్ట♦సీతారామా! ౧౭౭౭

చం.అయగతి వంచనీయ దుర♦వాప్తపదార్థరసైకచేతనో
చ్చయసువిహార యింద్రియవ♦శంగత దేహిభృశార్తిమోక్షణా
న్యయశయ యాజవంజవని♦బద్ధనదైకగతీ మహామతీ
జయజయ ధర్మభృద్వర ప్ర♦శస్తసమస్తగుణైకమందిరా. ౧౭౭౮

మందాక్రాంత. ధీరా! యూర్ధ్వేశ శుచినముచి♦ద్వేషిదిక్సాంఖ్యపద్యో[1]
దారారణ్యప్రథితచరితో♦ద్దామ వాత్సల్యసీమా
క్రూరారాత్రిక్రథనకలిత♦క్రూరకోపా యపాపా
వారాశీడ్లాకమలసగుపా ♦ భక్తహృత్పద్మనద్మా. ౧౭౭౯

---

[1] ఏది దిప్పలలో నూర్ధ్వము లోమ్మొవను, యూర్ధ్వన్యాసు లా, శుచి = అగ్నిదిక్కు రెండవది, నముచిద్వేషి దిక్కు = పడమర దిక్కు చిది. ౧౭౭౯ పద్యము.

— గద్యము. —

ఇది శ్రీముద్రాముచంద్రచరణారవిందమిళిం
దాయమాన మానసత్వ మహావైభవ వావిలి
కొలను రామచంద్రరాయతనూభవ సుజనవిధేయ సుబ్బరాయి
నామధేయప్రణీతం బైనశ్రీమదాంధ్రవాల్మీకిరామా
యణ మనునిర్వచనమహాకావ్యంబునందు
నారణ్యకాండము.

శ్రీ రామార్పణ మస్తు.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్లో. నమోస్తు రామాయ సలక్ష్మణాయ, నమోస్తు దేవ్యై జనకాత్మజాయై
నమోస్తు వాతాత్మభువే వరాయ, నమోస్తు వల్మీక భవాయ తస్మై.

శ్రీఃశ్రీ సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచన్ద్ర పరబ్రహ్మణేనమఃశ్రీ శారదాయైనమఃశ్రీమతే రామానుజాయ నమఃశ్రీమదాంధ్రవాల్మీకిరామాయణము.

కిష్కింధాకాండము.

చరణాంభోజవికసిత
వాచంయమిహృదయకమల ♦ వారితశమలా!
భూచరభూచరవినుత న
నేచరవరపరమమిత్ర ♦ నీరదగాత్రా! ౧

రాముఁడు పంపాతీరంబున సీతావిరహంబునఁ దపించుట.

కం.రాజీవేందీవరరుచిరాజీనివిరాజమాన♦గమణీయ శ్రీ
యోజితసరసిం గని రవి,తేజుఁడు లక్ష్మణునితోడ ♦ దీనత ననరెన్. ౨

కం.పంపాలోకనసమ్మద, కంపితసర్వేంద్రియుండు ♦ కంజాతశరాఽఽ
కంపితహృదయుఁడు రాఘవుఁ, డింపుగ లక్ష్మణునితోడ ♦ నిట్లని పలికెన్. ౩

కం.విరిదమ్ములుఁ జెంగల్వలు, సురుచిరనైహార్యవిమల♦శోభనజలముల్
పరిసరవివిధద్రుమములుఁ, బరఁగెడి సౌమిత్రి కంఁటె ♦ పంపతెఱుంగున్. ౪

కం.కొండలు శిఖరంబులతో, నుండుగతిం గొమ్మ లెసఁగు♦నుర్వీజంబుల్
మెండుకొనఁ బంపచూట్టును, గొండాడఁగఁ దగినవనులు ♦ గొఱలెడిఁ గంటే. ౫

కం.భరతునిదుఃఖంబున సతి,హరణంబున శోకతప్తుఁ ♦ డై ననరెడి నన్
గురుతరనుస్నహపీడా,భరమున మాధవ్రుఁడు ముంచి ♦ బాధించె నయో. ౬

కం.శోకార్తుఁడ నగునాకును, నీకాసారంబు మిగుల♦నీం పొనగూర్చెఁ
బ్రాకటవిచిత్రవన మై, శీకరశీతోదకంబు ♦ చిత్రసుమం బై. ౭

కం.ఉరగానుచరిత మయ్యును, సరసి మృగశకుంతనికర♦సంకుల మయ్యుఁ
నరసీరుహనీలాబ్జో,త్కరసంఛన్నంబు నయ్యుఁ ♦ దతహర్ష మిడెన్. ౮

కం.రమణీయనీలపీతము, లమలినశౌద్వలము లవిగొ ♦ నతులితశోభఁ
ద్రుమసుమనమర్పితము లై, కమనీయము లయ్యె రత్న♦కంబళము లసన్. ౯

కం.నుమధురసమృష్టములు కొన,కొమలు విరాజిల్లుతరులఁ ♦ గనుమవిలసిశా
గ్రము లగులతాళు లాస్యం,తము గొఁగిటఁ గ్రుచ్చినట్లు ♦ తనరెడిఁ గంటే. ౧౦

సీ. పరిమళభరితుఁ డై ♦ నరసుఖానిలుఁ డయి, ప్రచురమత్తకో డయి ♦ ప్రసవఫలమ
నోహరుం డయి వసం♦తుండు చెన్నారెడిఁ, దోయదజాలంబు ♦ తోయములను
గురియుభంగిని♦బుష్ప♦తరువులు సుమముల,వర్షించు చున్నచై♦భవముఁ గంటె
కఱకురానేలలఁ ♦ గాసనద్రుమము లు, రాలిచెఁ బూవులు ♦ గాలి విసర

తే. రాలురాలినపూవుల ♦ లీల బెగసి, యాడెఁగరువలికొమరుండు ♦ చూడ నయ్య
యలరు లలరినకొమ్మల ♦ ననిలుఁ డూఁది, స్థానచలితాళిమిషను గీ♦తంబు నెఱపె. ౧౨

కం.పరభృతలలితరవంబుల, నరుసంబుగఁ దరులకొమల ♦ నాడించు నటుల్
గిరికందరమును నెడలుచు, వరగానము సేయునట్లు ♦ పవనుం డొప్పెన్. ౧౩

కం.కరువలి బెట్టుగ వీచిన, బెరయఁగ నొండొంటితోడ ♦ విరిసినకొమ్మల్
సురుచిరగతి మాలిక లనఁ, బరిషవిలెం గంటె వృక్ష♦వారములందున్. ౧౪

కం.చంచలశీతలుఁ డగుచును, మందానిలుఁ డిపుడు పుణ్య♦మహితామోదం
బెందును వెలయఁగ బడలిక, కుంద సుఖస్పర్శుఁ డగుచుఁ ♦ గొమరుగ వీచెన్.౧౫

కం. తేనియ వలపులు వెలసెడి,కాననముల మధమిళింద♦కద్రూరవసం
తానమిమంబున ద్రుమములు, గానము లొనరించె నాడఁ ♦ గరువలి వేర్మిన్. ౧౬

కం.నెత్తములఁ బుట్టి పూవుల,గుత్తులచే నిండియున్న♦కొమ రగుచెట్టుల్
హత్తఁగ నొక్కటిగ మహీ,భృత్తతి పెనుపూలరాసి♦విధమునఁ దోఁచెన్. ౧౭

కం సుమసంఛన్నశిఖరములు, సమీరణోత్తేపగాఢ♦సంచలితములుఁ
భ్రమరావతంసితంబులు, ద్రుమములు గానం బొనర్ప ♦ దొరఁగొన నయ్యెన్. ౧౮

కం.నిలు వెల్లఁ బూచి గోఁగులు, లలిమెయి నపరంజితొడవు♦లం దాలిచి పై
వలెవాటుగఁ బైఁడిజరీ,వలువలు ధరియించుజనుల♦వడువున నమరెన్. ౧౯

కం.వింతశకుంతరవంబుల, నెంతయు నాక్రాంత మగుచు ♦ నెసఁగి వసంతం
బంతస్తాపముఁ గూర్చెఁ, గాంతాహీనునకు నాకుఁ ♦ గడు దుస్సహ మై. ౨౦

కం.భామావియోగదుఃఖో,ద్దాముఁడ నగుననున్ను మిగులఁ ♦ దపియింపించెఁ
కాముఁడు; జయఘోషంబున, వేమఱు కోవెలలు ననున్ఁ ♦ బిలిచెడిఁ దుష్టిన్. ౨౧

కం.రవ్యవననిర్ఝరంబుల, సవ్యగ్ర్హాభృష్టంబు లగుచుఁ ♦ జారురవంబుల్
సౌమ్యగతి నించి నాకు వ, శౌమ్యత్పరితాప మిడియె ♦ జలకుక్కుటముల్. ౭౧

కం.తమ్ముఁడ మన మాశ్రమదే, శమ్మున మున్నుండ నిట్టి♦చానరనమ్ముల్
క్రమ్మిన జానకి విని కడు, నమ్మదమున నన్నుఁ బిలిచి ♦ సంతోషించెన్. ౭౨

కం.నానామంజులరవము ల, నూనంబుగ బహుళనీడ♦జోత్కరములు త
మ్మాన లతికాకుడుంగవి, తానంబుల వ్రాలు నవ్వి♦ధంబును గనుమో. ౭౩

కం.కమ్మనియెలుఁగులు నించుచుఁ, బమ్మినతమి జాతిపురుష♦పటులతోడన్
సమ్మదమునఁ గ్రీడించె ఖ, గమ్ములు భృ,మరమ్ములు బహు♦కాంతులు గాఁగన్. ౭౪

కం.పాదపములు నత్యూహచ, యోదితరవముల వనప్రి♦యోత్తమకలస
న్నాదంబుల నామది నుమ, కోదండానలము మిగుల ♦ గుర్వొనరించెన్. ౭౫

తే. నెఱి నశోకగుళుచ్ఛము ♦ ల్నిప్పులుగను, మట్పదధ్వని మంటల♦చప్పుడుగను
దొగయుఁ జిగురులు కీలల♦పగటుఁ చాల్ప, నిగిగొ నామనిచిచ్చు న♦న్నేర్చె నిపుడు.

మత్తకోకిలము. రామనోహరకోకిలారన ♦ మీసుపుష్పితకాననం
బై పహిం జెలు పొనసంగము ♦ హాస్యరం బిల సీతకున్
వామలోచన మంజుభాషిణి ♦ బంధరాంకఁ బొసి యిం
కేమికార్య మనుంగుఁదమ్ముఁడ ♦ యేను జీవముఁ దాల్చియుం. ౭౮

మత్తకోకిలము. ఏవి పూచినపూవుఁదీరము ♦ లెల్లెడం గన నౌచు నా
యీచకోరవిలోచనం గను♦లాఁడ గానమిఁ బుష్పనా
రాచజాతపసంతవర్గిత♦రాగకారణశోకకు
త్కాచితాస్తుఁడ నై కృశించెద ♦ నయ్యొ యెట్లు సహింతునో. ౭౯

మత్తకోకిలము. కానరాక విదేహకన్యక ♦ న్రాలఁజేసెను శోకముఁ
గానవచ్చి వసంతుఁడుఁ శ్రమ♦కాంబిందుల సూర్చెఁ
మానినీ మణిఁ బొసివేదన ♦ మాఁడుచుండఁగ నీవసం
తాసలుం డెటువంటిక్రూరుఁడొ ♦ యయ్యొ నన్ను దహించెడిన్. ౮౦

చం.పవనము వీచినఁ రెపరె♦పఁ స్ఫటికంపుగవాక్షములు సలెఁ
మివులఁ బురుల్ లసింపఁగ నె♦మ్మిల్లు నటించెడిఁ దమ్ము లొంటులుఁ
దవిలి భజింపఁ జుట్టుకొని ♦ తద్దయు మత్తున సొక్కుచుఁ బనో
భవపరివీడితాత్మ నసుఁ ♦ బంచశరార్తి మతింత వేఁ మహిన్. ౮౧

ఉ. ఆడెడినెమ్మిఁ జూచి కెల♦వార మయూరియుఁ దాను నొయ్యఁగా
వీడనియన్నథార్తి సడి ♦ వేటులపంచల తెక్క లార్చుచుం

గూడఁగఁ బోవుచుఁ మృదుల♦కూజితములఁ వెలయంగ బర్హి నా
జాడను జూచె న న్నగెడి♦చందముగాఁ గనుఁగొంటె లక్ష్మణా. 3౫

కం. కానల శిఖావలము ప్రియ,మానిని నసురుండు కొనుచు ♦ మఱుఁగండు సుమీ
కావఁ గదా యిది ప్రియతో, మానుగ వేడుకలఁ గ్రీడ ♦ మరగెను దమిచేన్.3౬

ఉ. ఓర మొఱంతకాలమహి♦మాతిశయంబు శకుంతజాతులఁ
భాషిణి జన్మముండియును ♦ దద్దయు రాగభరంబునం బతిఁ
జేరియ నిల్చె నాశిఖిని ♦ సీతయు రక్కసుచేతఁ జిక్కఁ దేఁ
గూరిమి లోలనేత్ర ననుఁ ♦ గూడఁగ రాఁదె ససంభ్రమాత్మ యై. 33

మత్తకోకిలము. అట్టి నాప్రియురాలి జానకి ♦ హారికుంతలఁ బాసి నే
నెట్టు లక్ష్మణ సంతరింతునొ ♦ యీవసంతముఁ గంటివే
తొట్టుతేనెల మేలిపూవుల♦తో వనంబులు నిండి యి
ప్పట్టువఁ సుమపాళి నాయెడ ♦ వ్యర్థమయ్యెడి నయ్యయో. 3౮

మాలిని. ఎంతయుఁ గాంతలు దొంతర లారియు ♦ నీకుసుమంబులు తేటిగములఁ
రంతులు సేయుచు వెన్కొన ధారిణి ♦ రాలెడి నాయెడ వ్యర్థము లై;
శాంతికలారవముల్ నిగిడించుచుఁ ♦ గామము నా కెసఁగింపఁ బత
త్సంతతి సల్పెడి నొక్కొ పరస్పర♦సల్లపనంబులు పిల్పులచేన్. 3౯

కం. ఎచ్చట నా ప్రియ యున్నదొ, యిచ్చట నీపుష్పసమయ ♦ మమరిన నిక్కం
బచ్చపలాక్షీయ నావలె, ముచ్చిరుఁ గందర్పశర్ప♦మూర్ఛిత యగుచున్. 3౰

ఉ. జానకి యున్నచోటను వ♦సంతము కల్గదు, నన్నుఁ బాసి యా
చాన సహించు నెట్టు లది ♦ జీవనగు నేనియుఁ, గల్గెఁ బో యదో
దానవకోటి చుట్టుకొని ♦ తర్జనముల్ పలుకంగఁ బూర్ణచం
ద్రానన యేమి సేయఁగల ♦ దార్తిని వెల్వోలఁ బాఱుమోమునన్. 3౨

కం. శ్యామ మృదుపూర్వవచనో,ద్దామ మనోజ్ఞాభిరూప్య♦ధామ దళచ్ఛ్రీ
ధామదళనేత్ర యుద్యత్కామ యగుచు సురభివేళఁ ♦ గాయము విడదే. 3౩

కం ఇట్టులు నామదిఁ దోఁచెడిఁ, బట్టుగ నీవేళ జనక♦భవ కోమిరెయుఁ దా
నెట్టన మగనా లగుటను, నెట్టును మద్విరహమును స♦హింపదు తాల్మిన్. 3౪

కం.తమ్ముఁడ సీతారమణి మ,న మ్మెప్పుడు నిలిచియుండు ♦ నాయందే నా
కమ్మదిరాక్షీమణియం, దిమ్ముగ భావంబు నిలుచు ♦ నెల్లపుడుఁ దమిన్. ౪౦

ఉ. ఈసుమసౌరభానిలుఁ డ♦హీననుఖావహశీతలుండు నై
భాసిలు చుండియుఁ సకియ ♦ పజ్జను లేమిని నగ్ని కల్పుఁ డై

గాసిలఁ జేయఁబొచ్చె ననుఁ ♦ గామినిఁ గూడి చరించువేళ నెం
తే సుఖమందు నేఁ డిటు ద♦హింపఁగఁ జూచెడి నేమి పాపమో. ౪౧

ఉ. ఈబలుగాకి కాకి మును♦ పేము సుఖంబుగ నుండఁ బేరిమిఁ
జూపుచు మింటిపైఁ జెవులు ♦ చూఁడెడిభంగిని గూయుచుండు, ని
ష్ఠో వుపవ్రజోణి లేమి ముద ♦ మూరఁగ నెక్క విదుర్పఁజోడ శా
ఖాపటలంబులం గునియఁగాఁ ♦ గడఁగెఁ ముదమారఁ దమ్ముఁడా. ౪౨

కం.మహిళాపిశాచయోగమును నీ,విహగము సూచించె నాఁడు ♦ వెండియు ననలా
మిహిరాయోగము సమ్మో దా,నహరుతముల నిప్పు డెఱుకఁ ♦పతిఁ జెడి నెమ్మిన్. ౪౩

కం.విరులం గొనలఁ బెలసెడి,తరులం గూర్చుండి పక్షి ♦తతి రమ్యముగాఁ
దెరలఁ ధైర్యము కామము, పెరుఁగఁ గావించె వించె ♦ వివిధరుతంబుల్. ౪౪

కం.లలిఁ బవనక్షిప్తంబుం, తిలకపు మంజరిని వెన్కొ ♦నెఁ షట్పదమా
పలలితకామమదోద్ధత,జలజాక్షిం ప్రియను మగని ♦చందము దోఁపన్. ౪౫

కం.పేర నశోకం బయ్యు న,వారిగఁ గామిజనశోక ♦వర్ధన మిది యూ
హారుతధుతగుచ్ఛంబుల,సారెకు నను భయముపఱుచు ♦చందము నొందెన్. ౪౬

కం.పూవులు నిండం బూసిన,మావులు గనుఁగొంఁ బ్రభ ♦మస్తయమతు లా
పావనవి లేపనకసం,భావిత మానవులఁబోలి ♦ భాసిలె రుచులన్. ౪౭

సీ. పంపావనంబుల ♦ సాంద్రార నట నటఁ, గిన్నరుల్ దిరిగెడ ♦ రన్న లీలఁ
ప్రతిష్ఠలించినబాల ♦భాస్కరుఁ బోలిన,కోకనదంబుల ♦కోమరుఁ గంటె
యాహ్లోపకర మగు ♦కర్పూరబల్లక,మాంససారసరాజి ♦ తాంబుఁ గంటె
తరుణార్క-నిభమట్ల ♦పచ్చ దాహతకేస, రాబ్జావృతజలాశ ♦యంబుఁ గంటె

ఆ. చక్రవాక యుతము ♦ చారుననీ పరి,ధానరంజితంబు ♦ దప్పికలిమిఁ
జేరియున్న లేళ్ల ♦గౌరులపిండు నై, పంప యింపుసొంపు ♦ పెంప వెలసె. ౪౮

కం.కరువలితాఁకున రేఁగిన,తరఁగలచేఁ దాడితములు ♦తామరపూవుల్
నరసత నుయ్యెల లూఁగెడు, సరణిఁ రహిమీఱెఁ గంటె ♦ సౌమిత్రి యటన్. ౪౯

కం.శతపత్రపత్రలోచన, శతపత్రప్రియను ఫుల్ల ♦సారసగంధిఁ
జీతికన్యకఁ గనలేమిని, బ్రతుకఁగ నే నొల్ల నేల ♦ బరువుగ ననుజా. ౫౦

కం.బొరా కామునికుటిలత, దూరగతం బ్రాణతుల్య ♦ దుర్లభ భద్రఁ
జానుతరభద్రవాదిని, స్మారగతిం దెచ్చె నిపుడు ♦ స్మరణంబుసకున్. ౫౧

కం పూచినతరువులకలిమిని, నేచి వసంతుండు నన్ను ♦ నేఁపఁడె యేఁ జే
నేచందంబున నైనను, నేచుదు సౌమిత్రి కాము ♦నిఁ సహాయింపన్. ౫౨

కం.రమణీసంగతి నెయ్యవి, రమణీయము లగుచు నాకు ♦ రాగముఁ గూర్చెఁ
రమణి నెడఁబాయ నవియే, రమణీయతఁ బాసి కడు వి♦రాగముఁ గూర్చెన్. ౫౩
కం.తామరమొగ్గల రేకుల, నామోదముతోడఁ గందు♦నా యన నవి నా
భామినిదృక్కోకంబుల,తో మాదిరి గొనుట వానిఁ ♦ దోషం బేయున్. ౫౪
తే.పద్మకేసరస్పృష్టుఁ డై ♦ వనుమతీరు,హాంతరవినిస్పృతుండు నై ♦ యదిగొ వాయు
వంగనామణినిశ్వాస♦భంగినొంది,యసమగతి వీచెడినిమనో♦హరుఁడునగుచు. ౫౫
కం.పంపాదక్షిణతటమున, నిం పగునెత్తములఁ గంటి♦వే సౌమిత్రీ
పెంపార విరియుగోఁగుల,సాం పగుకాంచములఁ బరమ♦శోభాఢ్యములన్. ౫౬.
చం.పురుతరధాతురాగచయ♦భూషితుఁ డీగిరిరాజు కంటె ము
త్కరముగ వాయువేగసువి♦ఘట్టితసాంద్రరజంబుఁ జిత్రనై
ఖరులను రేపు చుండెడిని ♦ గమ్రసువుష్పిత పత్రహీననుం
దరవరకింశుకంబులను ♦ దద్దయు సానులు ప్రజ్వరిల్లెడిన్. ౫౭
సీ. మాలతీ కరవీర ♦ మాధవీ మల్లికా, నల్లికావేల్లిత ♦ నరతలములు
సిందువారక బృంద♦కుందవాసంతికా, సంతానగుల్మనీ ♦ చాగతటులు
వంజుళ మంజుళ ♦ వకుల చంపక నీప, చిరిబిల్వ కేతకీ ♦ పరిణములును
నారంగ మధురంగ ♦ నాగరంగ కురంట, పాటలాస్ఫూర్జ ♦ ఘంటాలయంబులును
తే. శింశుపోద్దాల కేతక♦కింశుకములఁ, జందనస్పందనార్జక♦సంతతులను
గురువక శిరీష లినిశ కేసర సువర్ణ,శాబరాగములను గంటి ♦ నానుపూలను. ౫౮
కం.పూచినశిఖలను గలలతి,కాచయములు మట్టుకొనఁగఁ ♦ గడఁకు సంపఁ
బూచినద్రుమములు సాంద్రను,కీచుల నిగిడించు చూచెఁ ♦ క్రీడం గొన్నల్. ౫౯
కం.కరువలి కాడెడువిటపో,త్కరములతో నెలమిఁ దమ్ము ♦ గదియఁగ రాఁగిన్
దరువులు వాని మదిఁదగిన,నరతరుణులువోలె లతలు ♦ పరిరంభించెన్. ౬౦
కం.తరువుం దరువుఁ ధరణీ,ధరముఁ ధరముఁ నసంబు ♦ తత వసముం గా
మరుతుఁ డనేక రసజ్ఞత, నరుసించెడినరునిమాడ్కి ♦ నరిగెడుఁ గంటే. ౬౧
కం.పెల్లుగవిరిసినపూవుల,మొల్లము నై మధురగంధ♦ములు గొన్నితరుల్
సల్లలితకుట్మలంబుల, మొల్లమిచే వెలిఁగె నీల♦ములు గొన్నితరుల్. ౬౨
కం.అదె రాగమత్తమధుకర, మిది రమ్యం బిదియె స్వాదు ♦ విదియో యిపుడే
కద విరిసిన దని యెంచుచు, ముదమున ఝంకృతులఁ గుసుమ♦ములఁ దావఁ దవిలెన్.
కం.మాటుగొని భూరుహముల న,దాటున వెలివచ్చి తేనె ♦ దవిలినరక్తిఁ
జాటుగ మతియొక భూరుహ,కూటముఁ జేరంగఁ దేటి ♦ గొబ్బునఁ జనియెన్.౬౪

కం.తఱిచుగఁ దమకుం దా మిల, నెఱసిన యొఱపైనవిరుల ♦ నెఱిగలనేలల్
తెఱకొనును హాయిగా నిటఁ,బఱవనివ్రూఁబఱపు లగుచు ♦ భాసిలెఁ గంటే. ౬౫

కం.పలుపలువన్నెలయలరులు, గలయఁగ సానువుల రాలి ♦ కమనీయము లై
విలసించెఁ బసిమిజేవుఱు, వెలిపాన్పులలీలఁ గంటి ♦ వే సౌమిత్రీ. ౬౬

కం.కుసుమసమయంబునఁ ద్రుమ, విసరంబుల సుమచయంబు ♦ విరివిం గంటే
కుసుమోత్థంసిత తరువులు, పసమీఱెఁ గనన్న యెట్టి ♦ ప్రక్కలఁ గనినన్. ౬౭

కం.సాటికి ననోన్యస్థంబును, బోటికివలెఁ బూచి లెస్స ♦ భూజములుం బరీ
పాటిగఁ దేటులమ్రోఁతలు, మాటికి నొండొంటి గేలి ♦ మాటలఁ జీరెన్. ౬౮

కం.ఈకారండవనశకునము, ప్రాకటశుభవారి మునిఁగి ♦ రమణీయఁ దానుఁ
నా కతనుతాప మొదవ ని,తి కేళిం గూడెఁ గఁబే సౌమిత్రీ. ౬౯

కం.మందాకినితటినికి సీ,యంబంబు మనోజ్ఞభంగి ♦ యలనడుట జగం
బందు మనోరమగుణముల, నెందును విఖ్యాతిఁ గాంచె ♦ హృష్టిప్రద మై. ౭౦

కం కనులారఁ గనుచు నాసతి, మనసారఁగ సిందు నుండ ♦ మరగితి హేనిఁ
బిను స్వర్గ మాయయోధ్యయు, మనమున స్మరియింపఁజాల ♦ మాన్యచరిత్రా.

ఆ.వా.నిసూటలేల ♦ పసుమతిసుతతోడ, డంబుమీఱు శాద్వ ♦ లంబులందు
నే రమింపఁ గలుగ ♦ నేటికిఁ జింతింతు, నుబునుపోక కైన ♦ నున్నవాని. ౭౨

కం.గిపుపులు మొగడుఁ దలిరుల, సవు రగునాకులను మిగుల ♦ సంపన్నము లై
ఘని మీఱుతరులవనములు, రవరవలఁ వేదు తెత్తె ♦ రా నా కనఘూ. ౭౩

కం.జక్కనలు బెగ్గురులు జల,కుక్కుటములుఁ గ్రౌంచములును ♦ గూజద్ద్విజముల్
పెక్కులుజింకలుఁ బందులు, మిక్కుటమగుపంఁ గంటె ♦ మిక్కిలి వెలిఁగెన్. ౭౪

కం.సామోదద్విజచయములు, శ్యామామణిఁ జంద్రముఖిని ♦ సారసనేత్ర
నామనమునకుం దెచ్చియుఁ, గామము నాలోనఁ గొలఁది ♦ గడవం జేసెన్. ౭౫

కం.హారిణీచయసంగతముల, హారిణంబుల సానుభాము ♦ లండుం గనుమీ
హారిణీశాబకనయనా,విరహీకృతు ననున్ను దీను ♦ వీక్షింపవనా. ౭౬

కం.మత్తద్విజనంఘంబులు, నెత్తమ్ములమొత్తములను ♦ నమ్మదిఁ దిరుగఁ
హత్తినతమి నట నిట నా,చిత్తముతహతాల నేమి ♦ చెప్పుదు ననుజా. ౭౭

కం.కాంతాసహితుఁడ నై యీ,కాంతసుకాంతారమున ని ♦ కామము దీరఁ
జంతాచ్యుతిఁ జరియించిన,యంతఁ గదా నాకు స్వస్తి ♦ యగు సౌమిత్రీ. ౭౮

కం.పావనపంపావనములఁ, బావనపోతముల నేను ♦ బావని సీతా
భావినితో సేవించిన, జీవము మెయి నిలుచు నొంట ♦ నేమము గలఁడే. ౭౯

కం.పంపోపవనసమీరము, సొంపుగ బినసూనకుముద ♦ సుమనురభితముఁ
లంపటము దీఱఁగా సే,వింపంగల వారు పో భు ♦ విఁ ధన్యతముల్. ౮౦

కం.ఆనీ జేజవిలోచన, యానవయోవనవిలాస ♦ యీరాకాచం
ద్రానన యేగతి విరహో,ధీనత వివశాత్మ యగుచు ♦ ధృతి మన నోపున్. ౪౧

చం.అనఘుఁడు సత్యవాది మహి♦తాత్ముఁడు ధర్మరతైకశీలుఁ డా
జనకుఁడు గోష్ఠి మాకుశల♦సంపద ప్రశ్నము చేసి యుల్లుఁడా!
తనయకు సేయుమా? యనిన ♦ దానికి నే మని చెప్పవాఁడ మా
నిని నెవఁడో హరించెను వ♦నీస్థలి నంచు వచించువాఁడనే. ౪౨

కం.ననుఁ గన్నతండ్రి వన్నిక, వనములఁ బడు పో మ్మ టన్న ♦ వనజాక్షియు న
న్ననుగమనం బొవరిచె న,జ్జననుతమార్గమున నట్టి♦సతిగతి యేమో. ౪౩

తే. రాజ్యహీనునిఁ గృపణు ని♦ర్భాగ్యతతుని
వెంటనంటియు నడవుల ♦ జంట విడక
యున్ను రన కరుదెంచిన♦యువతిఁ బాసి
యేమి గని మేనఁ బ్రాణంబు ♦ లేను నిలుప. ౪౪

సీ. కందునా నేఁ గొమ్మ ♦ ఘ మ్మనుకమ్మని,యద్దంపునిద్దంపు♦ముద్దుమోము
విందునా వీనుల♦విందుగాఁ దులలేని,యెలనవ్వు హాస్యంపుఁ♦గలికిపలుకు
ఉందునా తాఁ గుంది♦నొంద న ట్లంగజ,బాధితు ననుఁ జేఱఁ♦బలుక మరల
మందునా నే నిఁక ♦ మందయానను బొంది, డెంద మానందానఁ ♦ గందఁజింప

తే. నేవిరా సేయువాఁడ నే ♦ నేగఁ బురికిఁ, దల్లికౌసల్య మృదుభావ ♦ తనయ! రామ!
యేది నాకోడ లం చన ♦ నే మటంచుఁ, జెప్పు మనెదవురా నన్ను ♦ శిష్టవినుత.

కం.చనుమా లక్ష్మణ పురికిని, గనుమా సౌభ్రాత్రరతునిఁ ♦ గైకతనూజ్
మనుమాట కల్ల నే నిఁక, ననుమానము లేదు జనకు♦నాత్మజ లేమిన్. ౪౬

కం.అని యనవలోఁ బరిదే,వనముం గావించుచున్న♦వలనుం గని యి
ట్లను నమయోచితహితగతి, సనయోక్తుల లక్ష్మణుండు ♦ సంతాప మణిన్. ౪౭

లక్ష్మణుఁడు రామునకు ధైర్యోక్తులు చెప్పుట.

కం.అన్నా ధైర్యము పూనుము, చన్నే నినుఁబోటి ధీర♦సత్తముఁడును నా
పన్నతఁ గుందఁగ వగవకు, మన్నా నామనవి వినఁగ♦దన్నా యన్నా! ౪౮

ఉ. ఇట్టిది గాదె లోకమున ♦ నిష్టజనంబులఁ బాసినంతటఁ
బుట్టెడి దీవ్రదుఃఖ మని ♦ బుద్ధిని లెస్స యెఱింగి యాత్మలోఁ
జుట్టములందు స్నేహమును ♦ జొన్పకు, స్నేహబలంబునం గదా
నెట్టన వత్తి మండఁగను♦నేర్చెడి నీళుల నాని యుండియున్. ౪౯

ఉ. ఆర్త యొకింతయేఁ దెలియ♦వచ్చినపిమ్మట ధారిణీసుతా
హర్త తనంతటం జెలియ ♦ నర్పణ సేయును నీకుఁ, జేయఁడే

ధూర్తత భోగిలోకమునఁ ♦ దూతిన జానకితోడ మాంసభు
గ్భర్త హరిప్రసూజఠర♦భాగముఁ జొచ్చినఁ జించి చెండెదనే. ౯౦
కం.పత్నికి సై ధీజనతా,రత్నమ జగవకుము ధృతిని ♦ గ్రాలుము సతి నే
యత్నమునను సాధింతము, యత్నింపక చెడిన కార్య ♦ మగుటయుఁ గలదే. ౯౧
శా.ఉత్సాహంబునకంచె లేదు బల మా♦యుత్సాహమే శక్తి యా
సోత్సాహుం డగువాని కియ్యఁదని లే ♦ దొక్కండు దుస్సాధ్యమ్
సోత్సాహుం డగువానికార్యములఁ బ్ర♦త్యూహంబు లే దెందు నే
నుత్సాహం బొకఁ డూనువిశ్వ కనఁగ నౌ ♦ నుర్వీసుతశ్రీ రాఘవా. ౯౨
కం.వెనుకకు నెట్టము శోకము, కొనియాడకు కామవృత్తిఁ ♦ గోవిదుని మహా
త్ముని సుకృతాత్ముని రామా, నిను నీవ యెఱుంగ కున్న ♦ నేనే మందున్. ౯3
చం.అనవుడు బోధితాత్ముఁ డయి ♦ యాయనఘుండును శోకమోహముల్
మనమున మాని ధీరత సఁమంచితనీతి వెసఁ ర్యురీదరీ
వనములఁ జూచుచుఁ సమద♦వారణగామి చనఁ సుమిత్రనం
దనుఁడును నప్రమత్తుఁ డయి ♦ ధర్మబలంబులఁ గాచుచుం జనెన్. ౯౪
←→ సుగ్రీవుఁడు రామలక్ష్మణులఁ జూచి భయపడుట. ←→
ఉ. ఈవహి ఋశ్యమూకకుధ♦రేంద్రసమీపతలంబునందు నా
భూవరనందనుల్ దిరుగ ♦ భూరితరాద్భుతనర్మనీయులఁ
దేవసమానవిక్రములఁ ♦ దేఁకువ గన్గొని కొండమీఁదిను
గ్రీవుఁడు చేష్టలం దొఱఁగి ♦ కీష్పుఁడ జొచ్చెను భీతచిత్తుఁ డై. ౯౫
స్రగ్ధరి. కనుఁగొనినంతనె ♦ స్త్రోవరసుతులఁ
వనచరవర్యులు ♦ వారనివెఱచేఁ
జనిరి వనాటని♦శాంతము సుఖదం
బను నగునాశ్రమ♦ముఁ బడిఁ దటియన్. ౯౬
కం.వీరుల గురుతరభద్రా,కారుల సోదరులఁ జూప♦కాండికృపాణీ
ధారుల రాఘవులను బల,సారుల రవిసూతి చూచి ♦ శంకితుఁ డగుమన్. ౯౭
చం.తడతటలాడ గుండియలు ♦ దద్దయు దిక్కుల నెల్లఁ జూచుచుఁ
దటుకున నిప్ప ద్రొక్కినవి♦ధంబుగఁ దత్తఱి బొద మొక్కఁ జోఁ
ద్రుటియును నిల్వ కాకలుష♦దూరులఁ జూచుచు వీడి స్వస్థలం
బటమట నందు నిల్వక భ♦యార్దితుఁ డై భృశశోకతప్తుఁ డై. ౯౮
సీ. ఉండినచోటన ♦ యుండుట మేలో ప,లాయనం బౌట యత్యంతశుభమొ
యని తలపోసి తా ♦ ననుచరయుతుఁ డయి, సచివుల కనియె నీ♦చందమునను

గంటిరే వారల ♦ ఘనశుభాకారుల, వీరులఁ గాసార♦తీరమునను
వా రెవ్వరో కాని ♦ వంచనామతిఁ జేసి, నారచీరలు దాల్చి♦నారు గాక
తే. వాలికిని నాకు విడువని♦వైర ముంట, వాలివంపున వచ్చిన♦వారు వారు
కపటమునిరూపముల నటు♦గాక యున్నఁ, దాపసుల కేల శరచాప♦ధారణములు.
చం.అనవుడు వార లావరశే♦రాసనహస్తులఁ జూచి గుండె ఝ
ల్లన శిఖరంబునుండి శిఖ♦రాంతర మల్లలనాడ దూఁకుచుఁ
వనగతజీవజంతులు ఘ♦నంబుగ బెగ్గిలి పాఱి దుర్గభూ
జనితకుజాళి ద్రెళ్లఁ జెయి♦జాఱినపాదరసంబు నట్లు లై. ౧౦౦
కం.ఒక్కఁడు పోయినత్రోవ మ,ఱొక్కఁడు చన కెల్లవార ♦ లుఱుకుచు నడిమై
నొక్కండ కొండుఁబ్రక్కన, యొక్కటి యై సూర్యపుత్ర♦నోద్దను నిలువన్. ౧౦౧
←→ హనుమంతుఁడు సుగ్రీవుని భయకారణ మడుగుట. ←→
ఉ. తామరసాప్తసంభవుని ♦ దాయుచు వాయునుతుండు పల్కఁ నీ
కేమిటి కయ్య యీవెఱ పి♦టేటికిఁ బాతెదు వాలిభీతిచే
నీమల ఋశ్యమూకము గ♦దే యిట వాలిభయంబు నున్నె? శా
ఖామృగసాథ! వాలియును ♦ గానఁగరాఁ డిటు లేల తోత్రిలన్. ౧౦౨
ఉ. క్రూరునిఁ బాపకర్మ నల♦క్రోతులజేనిని గాన నెందు నీ
భీరుత కేమి హేతువు, క♦పిత్వ మహో చరితార్థ మయ్యె నేఁ
డారయ లేవు పూర్ణముగ ♦ హా లఘుచిత్తత, సర్వభూతసం
వారము నెట్లు ప్రోచు నృప♦వర్యుఁడు జ్ఞానమతీంగితచ్యుతిన్? ౧౦౩
కం.మతివిజ్ఞానేంగితసం,చ్యుతి లేక యొనర్పవయ్య ♦ సుగ్రీవ క్రియా
తతి యనుచు శుభము పల్కిన,హితు మారుతి శుభతరోక్తి♦నిననుతుఁ డనియెన్.
మ. హనుమా! భీతి జనింప కుండెడిని యా♦యజ్ఞాతపత్రాశులన్
గనదాజానుదీర్ఘబాహుల మహా♦కాండాసికోదండులన్
వినుతో త్తేజుల దేవపుత్రనిభులన్ ♦ వీక్షించిన, వాలియే
పనుపన్ వారిట కేగుదెంచి రనుచున్ ♦ భావించితిన్ నామదిన్. ౧౦౪
ఉ. మేదిని రాజు లెల్ల బహు♦మిత్రులు, వారల విశ్వసింపఁగాఁ
గా దెద గూఢచారుల ని♦కారవిధంబునఁ బంత్రు, కానివా
రాద దొలంగి యున్నసమ♦యంబున రంధ్రము రోసి తారు ప్రా
మాదికబుద్ధి పొందక ప్ర♦మాపణముఁ ఘటియింత్రు వారికిన్. ౧౦౫
ఉ. వాలి యుపాయశాలి నిర♦పాయకశీలియు దీర్ఘ దర్శి భూ
పాలకులెల్ల రట్ల కద ♦ వైరులఁ ద్రుంతురు, తచ్చరిత్రము

ల్లే లగుఁబో యెఱుంగ నెటు ♦ లేనియుఁ బ్రాకృతు నందుఁ బంచి, యీ
వేళను నీవు ప్రాకృతుని♦వేషముఁ గైకొని వారి డాయఁగన్. ౧౦౭

→ సుగ్రీవుఁడు హనుమంతుని రామలక్ష్మణులయొద్దకుఁ బంపుట. ←

కం.పొమ్మా వ్యాభాషణకూ,పమ్ముల నింగితము భేద♦భంగులఁ దద్భా
వమ్మునిజమ్మును శుద్ధియు, నమ్మకముగఁ దెలిసి యంజ♦నాసుత రమ్మా. ౧౦౮
చం.పలుకులనేర్పు పెంపునను ♦ భావసుబోధకనేత్రవక్త్రచే
ష్టల నెద వారు నమ్మఁగఁ బ్ర♦శంస యొనర్చి మదాభిముఖ్య మై
వెలయఁగఁ జేయు మిట్టు లట♦పిష్ఠలి చాపశరాసిధారు లై
కలయఁగ సంచరించుటకుఁ ♦ గారణ మే మని ప్రశ్న సేయుమీ. ౧౦౯
ఉ. వారలు నిర్గలాత్ము లని ♦ వాయుసుతా! మది నీకుఁ దోఁచినఁ
జారెకు వెండియుం బలుకు♦చంకములం బరికింపు వారివ్యా
పారములందు సత్యము న♦బద్ధము నావుడు నట్లుగాక యం
చారఘువీరు లున్నెడ మ♦హాత్ముఁడు వాయుజుఁ డేగ నెంచుచున్. ౧౧౦

→ హనుమంతుఁడు భిక్షువేషంబున రామలక్ష్మణుల యొద్దకుఁ బోవుట. ←

ఉ. వంచకబుద్ధిచేతఁ గపి♦నవ్యుఁడు వానరరూపు మాని య
భ్యంచితభిక్షురూపమున ♦ నగ్గిరినుండి నృపాలు రందు వ
ర్తించుచు నున్నచోటికిని ♦ దెప్పున దాఁటియుఁ జేరఁబోయి ని
శ్చంచలసృ ష్టి మై వినయ♦సంపద వారల కర్థి మ్రొక్కుచున్. ౧౧౧
కం.సుమనోజ్ఞము సౌమ్యము నగు,వివిధలోక్తుల ముచ్చటించి ♦ విధిహితగతి భూ
రమణులఁ దనుపుచు ని ట్లను, స్వ్యసుతంబును సూర్యతనయ♦సమ్మతసూక్తిన్. ౧౧౨
సీ. ఎవ్వారల య్యా! మీ ♦ రివ్వనదేశంబు,నకు వచ్చుటకుఁ గార♦ణం బ దేమొ
రాజర్షి దేవతా♦ప్రతిమానులరు ముని,రాజవేషులరు సు♦వ్రతుల రరయ
వరవర్ణులరు సరో♦వరతీరకుజముల, నొప్పుగాఁ జూచుచు ♦ నున్నవారు
మిముఁజూచి వనిలోని♦మృగములు పక్షులు, కనుకని పఱచెడిఁ ♦ గడుభయమున
తే. మీతనూశోభ సీనని♦పూతజలము, మెఱుఁగు పెట్టినయట్టులు ♦ నెఱివహించె
ధీరులరు తప్తహాటక♦దేహులరును, మంచిప్రాయంపువారలు ♦ మాన్యులార!
సీ. హార్యక్షవీక్షణుల్ ♦ హార్యక్షవిక్రముల్, హరిచాపనిభచాప♦హస్తులరును
శ్రీమంతులరు వృష♦శ్రేష్ఠవిక్రములరు, హస్తిహస్తాభభు♦జాన్వితులరు
సుందరాకారులు ♦ బృందారకాభులు, శత్రుసంహారణ♦క్షములు మీరు
పొరిఁబొరి నిశ్వాస♦ములు పుచ్చుచున్నారు, భయపెట్టుచున్నారు ♦ పక్షిగణము

తే. భద్రసింహాసనార్హులు ♦ ప్రాజ్ఞులార! నారచీరంబులను గట్టి ♦ వీరులార!
జడల ధరియించి యీరీతి ♦ జటులఁబోలి, తిరుగ నేటికిఁ జెప్పరే ♦ కరుణమీఱ.

కం. అనుపమ తేజంబున గిరి, వనులం నెలిఁగించు చున్న ♦ వా రనోన్యత్వం
బును నములు విపులవక్షులు, ఘన బాహార్గళులు దివ్య ♦ కాంతిస్ఫీతుల్. ౧౧౫

కం. ఆకాశంబును విడి యల్ల వోకగ భూతలముఁ జూచి ♦ పోవచ్చినయా
లోకహితశీతకిరణుల, రీకను దోఁచెదరు చెప్ప ♦ రే మీ రెవరో. ౧౧౬

కం. పరిఘోపమానములు సుం, దరములు నాజానువులును ♦ దగవృత్తంబుల్
వరభూషార్హంబులు మీ, కరములు సువిభూషితములు ♦ గావేమిటికో. ౧౧౭

కం. సవనంబు ససాగరమున్, దినిజాలయ మింధ్యశైల ♦ దీపితమగు నీ
యవని సమస్తము నేలఁగఁ, దవువారలు నివువు రిట్టి ♦ దశ గనఁ లేరా? ౧౧౮

కం. చిత్రంబులు శ్లక్ష్ణంబులుఁ, జిత్రవిలేపములు హేమ ♦ చిత్రిత మగునా
సుత్రామపనికి సమములు, గోత్ర నదృష్టంబు లిట్టి ♦ కోదండంబుల్. ౧౧౯

కం. తూణంబులు శత్రుజన, ప్రాణాంతకనిశ్వసన్న ♦ హాహిస్థాయ
ఘ్రాణంబులఁ బూర్ణంబులు, నాణెంబులు భద్రదర్శ ♦ నంబులు చూడన్. ౧౨౦

కం. కడునిడుదలు కడుఁబఱపులు, బెడిసంబులు నుదిరిపసిఁడి ♦ బెనుపరుఁగును మీ
యడిదంబులు కుప్పసమున్, విడిచినవిసదారు లనఁగ ♦ వెలసెడి నారా. ౧౨౧

ఉ. ఈవిధి నింతపల్కిన న ♦ ఁటికి మాఱు వచింప రయ్యె? ను
గ్రీవుఁడు నా నొకానొక హ ♦ రిప్రభు వృత్తమధర్మశీలి సం
భావితవీరలోకుఁడును ♦ భ్రాతృనిరాకృతుఁ డై మహాస్యశ
స్త్రావలయంబునం దిరుగుఁ గా ♦ తరభావముతోడ దీనుఁ డై. ౧౨౨

సీ. మీతోడి చెలిమిని ♦ మేకోన నాతఁడు, పనుప మీయొద్దకు ♦ వచ్చినాఁడ
నాతనిసచివుండ ♦ వాతతనూజుండ, హనుమంతుఁ డనుపేరి ♦ యగచరుండఁ
గామరూపధరుండఁ ♦ గామసంచారుండ, హరితనూజహితంబు ♦ నాశ్మ గోరి
మస్కరియాకృతి ♦ మాఱు వేషముఁ దాల్చి, ఋశ్యమూకమునుండి ♦ యిటకు వచ్చు

ఆ. టయ్యె ననివచించి ♦ యతఁడు మూర్ఛ కుండిన, నతనినుడికిఁ జిత్త ♦ మలరు చుండఁ
దనదు చెంత నున్న ♦ తమ్మునిఁ గనుఁగొని, కోసలేయుఁ డనియె ♦ గారవమున. ౧౨౩

రాముఁడు లక్ష్మణుతో హనుమంతునిఁ బ్రశంసించి చెప్పుట.

కం. ఘనమతి యగుసుగ్రీవుని, యనుగుఁ బ్రెగ్గడయ యీతఁ ♦ డనఘా మన మె
వ్వనిఁ దలఁచు చుంటి మాగవి, తనయుఁడె తా నిట్లు మనల ♦ దాయఁగ వచ్చెన్.

సీ. నెయ్యంబుఁ దియ్యంబు ♦ నేర్పు దీపింప నీ, వాక్యజ్ఞునకుఁ బ్రతి ♦ వచన మిమ్ము
ఋగ్వేదమును జక్క ♦ నెఱుఁగనివాఁడు య, జుర్వేదధారణా ♦ శూన్యబుద్ధి

సామవేదమునఁ బ్రాఁజ్ఞత్వంబు లేనివాఁ, డీగీతిభాషింప ♦ నేరఁ డెవుడు
వ్యాకృతి యుంతయు ♦ వల్లించె నిజముగ, నెన్ని మాఱులో యీతఁ ♦ డింతనేపు
ఆ. మాట లాడ నొక్క♦మాట యేనియు నప,శబ్దితంబు గాదు ♦ చతురులనొ
ముఖమునఁనొ లలాట♦మున బొమఁలందునో, దోషమొక్కఁ డైనఁ ♦ దోఁప డెందు.
చం.కొతుకులు లేక విస్తరము♦ గూడక శంకకు సందునీక యు
ద్రుత మవిళంబితంబు నయి ♦ తొస్సులు పోవ కురోగ్గశైకసు
స్థిత మధ్య మధ్యమస్వరము♦ చే నలఁగారెడి వీనివాక్కు సం
స్కృతమును సక్రమంబు శుభ ♦ మెంతయు హృద్యము నై రహించెడిన్. ౧౨౬
తే. అవఘ యీతనిత్రిస్థల♦వ్యంజనస్థ, మైనచిత్రనచోగతి ♦ యాగ్రహమునఁ
జంపఁ గత్తిని బై కెత్తు♦శత్రు నైన, నెలమిఁ బొందింపఁ జాలక ♦ యేల పోవు ౧౨౭
కం.భూతలనాథుం డీసృశ,దూతను గడియింపఁ డేని ♦ తొడఁగినపని యే
రీతిని గడ గనఁ గాంచును? ఖ్యాతిం గను నెట్లు సిద్ధ♦కార్యుఁడుం డై? ౧౨౮
కం.ఏతాదృగ్గుణగణసము, పేతుం డగుదూత నిలుచు ♦ నెన్నికకడ నా
భూతలపతికార్యంబులు, దూతముఖంబున నె తీరు ♦ ధ్రువ మని యన్నన్. ౧౨౯

లక్ష్మణుఁడు హనుమంతునితోఁ దమవృత్తాంతముఁ జెప్పుట.

మ. అల వాక్యజ్ఞుఁడు లక్ష్మణుండు వెస వా♦క్యజ్ఞ హనూమానునిఁ
బలికెం బండితవర్య సూర్యజు ప్రభా♦వంబుఁ గుణా మేయతఁ
దెలియఁ వింటిమి యాతనిఁ వెదకుచుఁ ♦ ధీవర్య మే మిందు రా
గలిగెం జుమ్ము, త్వదుక్తకీశపతివా♦క్యం బేము హర్షంబునన్ ౧౩౦
కం నీవు వచించినవిధముగఁ, గావింపంగల మ టన్న ♦ గాలికొడుకు సు
గ్రీవునిజయంబుఁ గోరుచు, వావిరి సఖ్యంబుఁ గూర్ప ♦ వారికి నెంచెన్. ౧౩౧
చం.పనివడి సూర్యపుత్రుఁ గన♦వచ్చిన వార మ టన్నమాటకుఁ
హనుమయుఁ బొంగి సంతసము♦నఁ రవిపుత్రుఁ డలంచి యింక నా
తనిపని యెల్లఁ జక్కఁబడుఁ ♦ దథ్యను యిట్టిరు కార్య మూని యా
తనిఁ గనఁగోరువార లఁట ♦ తప్పని యాతని రాజ్యలబ్ధియున్. ౧౩౨
చం.అని తలపోసి యాప్లవగుఁ ♦ డాజగతీపతిఁ జూచి ఘోర మా
వనులను బంపతీరమున ♦ భ్రాతయు నీవును గ్రుమ్మరంగ నే
లన రఘురామచోదితుఁడు ♦ నై హనుమంతున కాసుమిత్రసం
దనుఁ డనియెఁ రఘూత్తముక♦ధం దెలియఁ మొసలింటినుండియున్. ౧౩౩
సీ. ద్యుతిమంతుఁడును మహా♦మతిమంతుడును నగు,దశరథుం డనుపేరి♦ధరణివిభుఁడు
ధర్మనత్సలుఁడు స్వ♦ధర్మంబునను జతు,ర్వర్ణపాలన మనా♦రతము సలిపె

బగతుఁ డేరికిఁ గాక ♦ పగ యొక్కఁడును లేక, భూతాళి మాఁటఁ♦ధాత యగుచు
నియతిఁ దప్పకయ యు♦గ్నిష్టోమముఖుమహో,క్రతు లాప్తదక్షిణల్ ♦ గాఁగఁ జలిపె
తే. నతనికొడుకులలోపల ♦ నగ్రజుండు, రామనాముండు వినుతప♦రాక్రముండు
సర్వభూతశరణ్యుండు ♦ జనకవాక్య,పారగుఁడు రాజచిహ్నసం♦పన్నుఁ డితఁడు.

మ. ధరణీరాజ్యముఁ గోలుపోయి వనికై ♦ తర్లంగ వెన్నంటితిఁ
ధరణీకన్యక భార్య సీతయు దినాం♦తంబందు మార్గంబునిఁ
బర మూకాంతులభంగి వెనొ్కనియె నీ♦ప్రాజ్ఞానుజాతుండ త
ద్వరధీపద్మణరాజికిఁ నశుఁడ నై ♦ దాస్యంబుఁ గావించెదన్. ౧౩౫

ఉ. వేరున లక్ష్మణుండఁ గృత♦విజ్ఞు సుభూస్థ మహోస్థ భూతర
క్షోరతు రాజ్యహీను ప్రియ♦కాంతను సీతను గామరూపి కాం
తారమునం దెవండొ యొక♦దానవుఁ డోడక మ్రుచ్చిలింప మే
మూరమణీలలామ గహ♦నానఘులఁ వెదకంగ నొక్కఁ డిన్. ౧౩౬

లక్ష్మణుఁడు హనుమంతునితో రాముఁడు సుగ్రీవ సాచివ్యము గోరి యుండుట చెప్పుట.

కం. శాపముకతమున దానవ,రూపముఁ గనినట్టివనుఁడు ♦ రూఢిగ మాతో
భూపుత్రిజాడఁ దెలియఁగ, నోపెడి సుగ్రీవుఁ డనుప♦నొకోవిభుఁడున్. ౧౩౭
కం. అని చెప్పి యతఁడు స్వర్గము, జనియెఁ యథాసుఖముగా ని♦జం బిది నీకుఁ
వినిచితి మాయిపురకును, దినకరతనయుండొ యింక ♦ దిక్కు కపీంద్రా. ౧౩౮
కం. లోకాధినాథుఁ డై మును, ప్రకటబహూపిత్తదాన♦పటిపసంబున సు
శ్లోకుం డగురాముండు ది,వాకరసుతు శరణుఁ జొచ్చె ♦ వాయుతనూజా. ౧౩౯
కం. దీనశరణ్యుఁడు ధర్మవి,తానైకసువత్సలుండు ♦ దశరథుఁ డాభూ
జానిసుతుండు శరణ్యుఁడు, వానరపతి శరణుఁ జొచ్చె ♦ వాయుతనూజా. ౧౪౦
కం. లోకంబుల కన్నింటికిఁ, బ్రాకటశరణంబునుఁ శ♦రణ్యుం డగునీ
కాకుత్థ్సుఁడు మద్గురువు ది,వాకరసుతు శరణుఁ జొరఁగ ♦ వచ్చెం జుమ్మీ. ౧౪౧
కం. ఎవనిప్రసాదంబున నీ,కువలయమున జనము లెల్లఁ ♦ గొఱలు సుఖతే నా
యవనీవిభుఁ డగురాముఁడు, సవినయముగఁ గీశపతిప్ర♦సాదముఁ గోరెన్. ౧౪౨
ఉ. మానితసర్వసద్గుణస♦మంచితు లోధరణీవరాగ్రణుల్
మానుగ వేనిచేత బహు♦మానము గౌరవ మందు చుండి రా
దానవరేణ్యుఁ డాదశర♦థప్రభుపుత్రుఁడు లోకవిశ్రుతుం
డీనయశీలుఁ డిప్పుడు క♦పీశ్వరునిఁ శరణంబుఁ జొచ్చెడిన్. ౧౪౩

కం.శోకాభిభూతుఁ డగుసు,శ్లోకుఁడు సుగ్రీవు శరణుఁ ♦ జొచ్చెను గరుణా
లోకనముల నతఁ డీతనిఁ, జేకొను టర్హం బటంచుఁ ♦ జెప్పుచు జాలిన్. ౧౪౯

ఉ. కన్నుల బాష్పపూరములు ♦ గార్చెడి లక్ష్మణుతోడ వాయుజుం
డిన్నెటి యీజి తేంద్రియత ♦ యీమతినైభవ మిట్టిశీలసం
పన్నత గల్గుమిమ్ముఁ దన♦భాగ్యమునన్ రవిజుండు గన్గొనెన్
సన్నుతశీలురార! హరి♦సత్తమునృత్తము నాలకింపుఁడీ. ౧౫౫

ఉ. అన్నగువాలి సూడు గొని ♦ హానడి పెట్టి పురంబు వెల్వడఁ
దన్ని తదీయభార్యను న♦ధర్మమునన్ హరియించఁ గాన నా
పన్నతఁ గుందె మీ కిపు డ♦వశ్యము సాయముఁ జేయు జానకిం
బన్నుగ దోయుకార్యమున ♦ మాదృశకేశసహాయసంపదన్. ౧౫౬

కం అని తేనె లొలుకుపలుకులు, హనుమయు రాఘవునిఁ జూచి ♦ యనియెన్ మరలన్
జనుదెండీ సుగ్రీవునిఁ, గనుఁగొన నన లక్ష్మణుండు ♦ కపిపుంగవునిన్. ౧౫౭

చం.అలరుమనంబుతోడుత స♦మర్హవిధిం గొనియాడి రాముతోఁ
బలికె మరుత్తనూభవుఁడు ♦ భవ్యమనస్కుఁడు సత్య మాడెడిన్
గలదు వనాటనాధునకుఁ ♦ గార్యము నీ వొనరింపఁ గానఁ బే
రెలమిని బొందు మింకఁ గృత♦కృత్యుఁడ వైతివి నీవు రాఘవా. ౧౫౮

ఉ. మోముప్రసన్నభావమును ♦ మోదమునం బలుకాడుభంగులన్
సామము మీఱి వ్యక్తముగఁ ♦ జల్పుప్రసంగముభంగిఁ జూడఁగా
నేమియు మోస మీకపికు♦లేశ్వరునందుఁ గనంగరాదు రా
మా! మన మిప్ప డందుఁ బద♦మా హనుమంతుఁడు గోరునట్లుగన్. ౧౫౯

చం.అనవుడు రామచంద్రుఁడు త♦ధాస్తన మారుతి భీతుసూపుఁ జ
య్యన విడి నైజరూపమును ♦ నయ్యినవంశ్యుల సంసదేశమం
దునిచి ప్రహృష్టుఁడున్ సుమతి♦యుగ్రజవుంపు యశస్వి సూర్యనం
దనుఁడు చరించుచున్నెడ కు♦దారగతిం జని డించె వారలన్. ౧౬౦

హనుమంతుఁడు రామలక్ష్మణులను సుగ్రీవుకడకుఁ దీసికొని పోవుట.

ఉ. ఆయెడ వారి డించి దివ♦సాధిపనందనుఁ జేరి సూర్యజా!
యీయనఘుండు రాముఁడు సు♦మీ మతిమంతుఁడు నిన్ను డాయ మి
త్రాయితతేజుఁ డీతనుఁగుఁ♦దమ్ముడు లక్ష్మణుతోడ నచ్చె వి
న్నాయతసత్యశౌర్యుఁడు మ♦హాత్ముఁడు సూర్యకులప్రజాతుఁడున్. ౧౬౧

కం.రాముఁడు తేజోజితసు,త్రాముఁడు దశరథసుతుండు ♦ ధర్మమతిన్ ని
స్సీముఁడు పితృవాక్కరణో,ద్దాముఁడు సతితోడ విపిన♦ధరఁ దిరుగు నెడన్. ౧౬౨

కం.రావణ హృతనిజదారుఁడు, పావనతర రాజసూయ♦వరమఖముఖదీ
క్షావిధిని శతసహస్రము,గోవుల దక్షిణల నిచ్చి ♦ గురుమతితోడన్. ౧౫3
కం తపమున సత్యబలంబున, విపులాచక్రంబు నేలి ♦ విపులయశుం డా
నృపతితనూజుం డీయెడఁ, గపివర! నీశరణుఁ జొరఁగ ♦ గమకించెఁ జుమీ. ౧౫౪
ఆ. పూజనీయతములు ♦ పురుషోత్తములు రామ,లక్ష్మణులు కవీంద్ర ♦ లలితయశులు
నీదు చెలిమిఁ గోరి ♦ నేఁ డిట వచ్చిరి, చేరఁ జనుము పూజ ♦ సేయు మనిన. ౧౫౫

సుగ్రీవుఁడు రామలక్ష్మణులతో సంభాషించుట.

కం.పావనివాక్యంబుల సుగ్రీవుఁడు రాఘవులవలని♦కెరలెడిభీతిన్
బో విడిచి సంతసంబునఁ, బావన మగుమనుజరూపు ♦ పరఁగఁగ వచ్చెన్. ౧౫౬
కం.వచ్చి రఘూత్తములకుఁ దా,నచ్చపుమతి నర్చ లిచ్చి ♦ యనురాగము పెం
పెచ్చఁగ రామునిఁ గనుఁగొని, యచ్చండకరాత్మజాతుఁ ♦ డను నీరీతిన్. ౧౫౭
కం వీరుల రని ధర్మగుణో,దారుల రని సర్వభూత♦తతవాత్సల్యో
దారుల రని చెప్పెను సా,మీరి యథార్థంబు భవద♦మేయగుణాళుల్. ౧౫౮
ఉ. మానవలోకపాలకకు♦మారకులార! మహాత్ములార! యీ
వానరతోడ సఖ్యమును ♦ వారక మీరు ఘటింప నెంచిన
మానుగ నింతకంటె బహు♦మానము నుత్తమలాభ మెందు న
న్నానునె? నేనె ధన్యుఁడను ♦ నొక్కటి చెప్పెద విన్ము రాఘవా! ౧౫౯

రాముఁడు సుగ్రీవునితో సఖ్య మొనర్చుట.

కం.నాతోడ నెయ్య మూనఁగ, శ్రోతలవర! నీకు నిండు♦సమ్మత మేనిన్
జేతను జెయి వైవుము నా,చేతిని నిదె సాచినాఁడ ♦ స్థిరమార్యాదన్. ౧౬౦
ఆ.ఆవచనము విని రాముఁడు, భావంబున నలరి తనదు♦పాణితలము సు
గ్రీవుకరంబున నిడి సం,భావించెను హృద్యమైత్రి ♦ బరిరంభించెన్. ౧౬౧
కం.భీకరరూపం బంతట, నాకచరవరుండు హనుమ ♦ వీడి సమిధలన్
సాకొత్కపిరూపంబున, నాఁకొన మొడఁగూర్చి నగ్ని ♦ నందు రగిల్చెన్. ౧౬౨
కం గనగన మండెడినహ్నికి, వనసుమముల నర్చ లిచ్చి ♦ వారినడుమఁ బా
వని నిలుప రామరవిజులు, నినుపారుతమిం బ్రదక్షి♦ణించిరి యర్థిన్. ౧౬3
కం.నేస్తం బిటు ఘటియించి మ,నస్తాపముఁ బాసి వారు ♦ నందితమతు లై
శస్తశుభాలోకనముల, సిస్తుగ నొండొరులఁ గనుచుఁ ♦ జెందరు తృప్తిన్. ౧౬౪
చం.కపివునఁ బడ్డయట్లు రఘు♦కాంతుఁడు వానరకాంతుఁ డిట్లు పె
న్నుఱ వగుసంతసంబుమెయి ♦ నొండొరులన్ మెయిపుల్కజాదుకో

నెఱమతిఁ జూచు చుండఁ గపి♦నేత రఘూత్తముతోడ ని ట్లనుఁ
దొఱసితి నీదుచెల్మి మన♦దుఃఖసుఖంబులు పొందె నైక్యమున్. ౧౬-౫౬

కం.అని బహుపర్ణం బగునొక,ఘనపుష్పితశాఖ వితిచి ♦ కపికులపతి యు
ర్వీని వైచి రాముతో నా,య్యనఁ గూర్చుండె దాని♦యం దమలమతిన్. ౧౬౬

కం.హనుమంతుండును నొకచం,దనశాఖం దేర రాము♦తమ్ముఁడు ప్రీతిఁ
ననయముగ నందుఁ గూర్చుం,డెను సప్పుడు రాముతో వి♦నీతుం డగుచున్.౧౬౭

నుగ్రీవుఁడు రాముని తోఁ దనకు వాలి చేసినయపకారముఁ జెప్పుట.

ఉ. నీరజమిత్రనందనుఁడు ♦ నెమ్మిఁ దలిర్పఁగ నిట్లు పల్కు నీ
తారమణా! మదగ్రజుఁడు ♦ దారుణవిక్రముఁ డైనవాలి న
న్నీరస మెత్తి రాజ్యమున ♦ కెంతయుఁ బాపి, హరించి మత్ప్రతిఁ,
గ్రూరత నెట్టఁ గొండలను ♦ గుట్టల నిట్టులు ప్రాణభీతి మై ౧౬౮

కం.అల్లాడుచు నున్నాఁడను, జల్లనికరుణార్ద్రదృష్టి ♦ జనకసుతాహృ
ద్వల్లభ! వాలిభయం బెవఁ, బొల్లునడిం ప్రాణదాన♦మును నా కిమ్మా. ౧౬౯

కం.అనవుడు ధర్మజ్ఞుండును, ఘనధర్మసుతత్వలుండు ♦ కాకుత్థ్సుం డా
ననమున నెలన ఫాల్గులయఁగ, వనచరనాథునకుఁ బ్రీతి ♦ వఱలఁగఁ బలికెన్.

రాముఁడు నుగ్రీవునితో వాలిం బంపఁ బ్రతిజ్ఞఁ జేయుట.

కం.ఉపకారఫలము మిత్రము, కపినాయక నేను జక్కఁ♦గా నెఱుఁగుదు నీ
చపలాక్షిని హరియించిన,విపరీతచరిత్రుఁ డ్రుంతు ♦ వెఱవకు వాలిన్. ౧౭౧

తే. కంకపత్రప్రతిచ్ఛన్న♦కంబు లైన,మచ్ఛరంబు లమోఘముల్ ♦ మహితశితము
ఖములు ఋజుసర్వముల్ ద్రుంచుఁ♦గష్టచరితు,గాఢరోష భుజంగమ♦గణము లట్లు.

మ. ఇదిగో జూడుము వాలి నేల వాతుఁ డ్డై ♦ యీ ఘోరబాణంబులఁ
మద మేపఁగ వికీర్ణ పర్వత మనఁ ♦ న్వాలంగఁ గన్నార నా
ముదితుం డై హరినూతి పల్కు రఘురా♦ముఁ నీప్రసాదంబునఁ
మదిరాక్షీమణి పూజ్యరాజ్యరమ సం♦ప్రాప్తింప మోదిల్లెదన్. ౧౭౩

కం.ఎటు నాపగతుని వాలిని,దటుకున వధియింప వచ్చుఁ ♦ దత్పద్ధతి వే
చటులాంబక యెనరిచి నా,పటుసంకటములను బాపి ♦ పాలింపు మనన్ ౧౭౪

కం.సరసిజసువర్ణవైశ్వా,నరసమములు జానకీవ♦నాటేశసిశా
చరనాథులడాకన్నులు, సరవిం జలియించెఁ దత్ప్ర♦సంగము జరుగన్. ౧౭౫

నుగ్రీవుఁడు రాముని తో సీతను దాను గొనివచ్చు నట్లు చెప్పుట.

సీ. వెండియు నిట్లనుఁ ♦ జండాశునందనుం, డారామచంద్రుతో ♦ హార్ద్రమనసు
మత్సచివాగ్రణి ♦ మారుతపుత్రుండు, తెలిపె మీ కడవి కే♦ తెంచినట్టి

హేతువు మైథిలి ♦ సీతతోఁ దమ్ముఁడొ, సౌమిత్రితో నన♦స్థలులయందుఁ
గ్రుమ్మర నీజాయఁ ♦ గూళనిశాటుఁడు, చెంత మీరలు లేని♦యంతరంబు
తే. నెఱిఁగి మారియించి పోవుచు ♦ గృధ్రనేత
నాజటాయువు వధియించి ♦ యరిగె ననుచు
ననఘు భార్యావియోగజ ♦ మైనదుఃఖ
మేను బాపెద వగవ నీ ♦ కేల యింక. ౧౭౬.

కం.శిష్ట యగునాతలోదరిఁ, గష్టాత్ముఁ డతండు దాఁచుఁ ♦ గా కెయ్యడనేఁ
నష్టామ్నాయశ్రుతి యన, స్పష్టంబుగ నామెఁ దెత్తు ♦ వగవకు మయ్యా! ౧౭౭

కం.ఉండిన రసాతలంబున, నుండిన నాకాశమునను ♦ నుగ్గలిఁ దెత్తున్
బండాంశుసంశదీపక, ఖండేందునిటాల నీకుఁ♦గా నర్పింతున్. ౧౭౮

ఉ. నమ్ముము నాదుసత్యవచ♦నమ్మును రాఘవదానవార్యనీ
కమ్ములు నొక్క లౌచు నెన♦కమ్మునఁ బూనియు భూతనూజ జీ
ర్ణమ్మును జేసికోఁ గలవె ♦ రామ! విషాన్వితభక్ష్య మెందు జీ
ర్ణమ్మగునయ్య భక్షకుల ♦ నాశముఁ జేసెడిఁ గాక తూర్ణమున్. ౧౭౯

చం విడువుము దుఃఖముఁ వినుత♦వీర్య! భవత్సతి నేను దెచ్చెదఁ
దొడితొడిఁ బంక్తికంఠుఁ డొక♦తొయ్యలి లక్ష్మణ! రామ! రామ! యం
చడలున విస్వరంబున ని♦జాంకతలంబున నేడ్చు చుండఁగా
విడినడి పాఱె మింట, నల♦బిత్తరి సీతయ, నేఁ జెఱింగితిన్. ౧౮౦

కం.దర్వీకరభామినివలె, నుర్వీవర! మిగులఁ గంప ♦ మొందెడిభామఁ
బర్విషుదశేముఖునొడిలో, నుర్వీధరగతుల మేను ♦ నున్ననలువురున్ ౧౮౧

నుగ్రీవుఁడు రాముసకు సీతాదేవి నైచినభూషణంబులఁ జూపుట.

ఉ. కంటిమి మచ్చెకంటియును ♦ గాంచి మముం దనయుత్తరీయమం
దంటఁగఁ గట్టి భూషణచ♦యంబులఁ బాఱఁగ వైచె నేను, న
న్నింటిని దాఁచినాఁడ నవ♦నీధరకందరమందు, నీదువా
ల్లంటివొ యేమొ చూడు మవి ♦ గ్రన్నన తేరఁగఁ బంతు నావుడున్. ౧౮౨

కం.ఏలా! కాలవిలంబన, మీలీలం దేరఁ బనుప ♦ వే మిత్రమ నా
హేలితనూజుఁడు చని భూ,పాలిం గొని తెచ్చె నివిగొ ♦ నని కనఁబఱిచెన్. ౧౮౩

ఉ. చీరచెఱంగు భూషలును ♦ జేతను గైకొని శోకవారి నీ
హారము సారనారి నస ♦ నఘులు గస్పఁగ రుద్ధదృష్టి యై
హా రమణీ ప్రియా! యనుచు ♦ నారటపాటున నూర్చె నాయలం
కారము లొప్పు నొత్తి కిను♦కం బిలవన్నగ మూర్ఛనట్లుగన్. ౧౮౪

కం ఘనమూర్ఛ వ్రాలి తమ్మునిఁ, గని క్రూరుఁడు రాక్షసుండు ♦ గ్రహియించి చనన్
దనమేనిపరిష్కారము,లను ధారిణి వైచి సీత ♦ లక్ష్మణ! చనియెన్. ౫౪౫

కం.వీనిని బచ్చికపట్టుల, జానకి పడ్డనైచె నిజము ♦ సకలవిభూషల్
మానుగను జెక్కుచెదరి క,నూనములయిరొల్లియట్ల ♦ యుస్సని కనుమా! ౫౪౬

చం అనవుడు లక్ష్మణుండును ని♦జాగ్రజుతోడుత నిట్లు పల్కు నో
యసఖ! యెఱుంగఁజాల వని♦తాంగదముల్, గుటితింపలేన యా
గొన బగుకుండలంబులను ♦ గోమలి కేను దినంబుఁ బాదవం
దన మొనరించుచుం గనుట ♦ నాతివ యందియ లే నెఱుంగుదున్. ౫౪౭

రాముఁడు సుగ్రీవుని రావణవృత్తాంతము నడుగుట.

ఉ. అంచు వచింపఁ బెంపుగొనుఁ♦నారటపాటున సూర్యనందనుఁ
గాంచి హితుండ! ప్రాణములఁ♦కంటెఁ బ్రియం బ్రియురాలి నెందు వీ
క్షించితి వయ్య రాక్షసుని♦చేపడి పోనఁగ? దుఃఖదాత యా
వంచకుఁ డెందు నుండుఁ? బరి♦వారయుతంబుగఁ గూల్తు నాతనిన్. ౫౪౮

ఉ. జానకి మ్రుచ్చిలించి, పెను♦సంకటముం గలిగించి, దోష మ
న్యూనముగాఁగఁ బెంచి, తన♦యుద్ధతిఁ దానుగ నాత్మమృత్యు దే
వీనిలయారరార్థళము ♦ వీకునఁ బాయఁగఁ దట్టిసట్టి యా
దానవుపొంకు లోకము న♦దానపముక్ ఘటియింతుఁ జెప్పుమా. ౫౪౯

కం.చెప్పుము వనమునఁ దస్కరు,చొప్పున బలవంతముగను ♦ సుగ్రీవా! నా
కప్పురగంధిని మ్రుచ్చిలు,నప్పాలసు బట్టి యిపుడ ♦ హతుఁ గావింతున్. ౫౫౦

సుగ్రీవుఁడు రాముసకు ధైర్యముఁ జెప్పుట.

ము అన సుగ్రీవుఁడు బొప్పరుగ్గళుఁ డై ♦ యయ్యా! నిజం బేను న
ద్దనుజాధీశునివాసముక్ బలముఁ న♦త్సాసుర్యముఁ శక్తి దో
నిని నానీచునిదుష్కులం బెఱుఁగఁ,గా♦నీ యైన నే మాయె నీ
వనితారత్న మెలేని ని న్గలయు శో♦నల్ చేసెదక్ నమ్ముమా. ౫౫౧

ము. వినుమీ నాదుప్రతిజ్ఞ నీ♦యనుఁగు చే♦విక్ రోసి యెం దున్న నా
దనుజక్ బాంధవపుత్రమిత్రయుతు యు♦గ్రధ్వోణి భంజించి నీ
మన ముల్లాసముమీఱఁ బొసుమము సం♦భావించి నీస్రేయసిక్
నినుఁ గూడక్ ఘటియింతు శీఘ్రమునఁ దం♦డ్రీ నమ్ము నావాక్యముల్. ౫౫౨

చం.అడలకు మయ్య, తెంపు విడ♦నాడకు మయ్య, దిటంబు తేజముక్
విడువకు మయ్య, పెంపు సెడ ♦ వేపనఁ గుందకు మయ్య, దేవ! యీ

వడువునఁ గుందువారలె భ॥వద్విధు లైనమహాత్ము? లయ్యె నీ
వెడఁద నెఱుంగవే వగపె ॥ హేతువు లాఘునవృత్తి కెయ్యెడన్. ౧౯౩
ఉ. చేడియఁ గోలుపోయి పెనుఁ॥జిక్కుల నేనును జిక్కి స్రుక్కనే?
యేడుచు చున్నవాఁడనె? మ॥హీశ్వర ధైర్యముఁ బాసినాఁడనే?
మూఁడుఁడఁ గ్రోఁతి నే నయిన ॥ ముట్టియ కై వగనఁ, సునీతులఁ
బ్రోడవు ధైర్యవంతుఁడవు ॥ పోలునె నీ కిటు లోమహాత్మా! ౧౯౪
సీ. దొరఁగెడికన్నీరు ॥ తోరంపుధృతిచేత, నరికట్టి మరలింప ॥ నశ్రమయ్య
స్తోష్వవంతుఁడు వ్యన॥స్థాపకం బైన, ధైర్యంబు విడనాఁడఁ ॥ దగు నటయ్య
వ్యసనార్థనష్టులఁ ॥ బ్రోణార్థి వెఱు నిజ, బుద్ధిమై ధీరుఁడు ॥ పొలుచు నయ్య
యెప్పుడు వగచు ధీ॥హీనుఁడు శోకాబ్ధి, బరువోఁ నీట నా ॥ సురుఁగు నయ్య
తే. హస్తములు మోడ్చి వేఁడెద ॥ ననఘచరిత
నెయ్య మెద నెంచి నన్ను మ॥న్నింప వయ్య
యింతయును వగపున కెడ ॥ మీకు మయ్య
పౌరుషం బూఁత గొనవయ్య ॥ సూరివర్య. ౧౯౫
ఉ. శోకపరాయణాత్మునకు ॥ సూర్యకులాగ్రణి లేవు సౌఖ్యముల్
శోకఖిలీనచిత్తునకు ॥ లోప మగుఁ ఘన తేజ మంతయుఁ
శోకభరాభిపన్ననకుఁ ॥ జొప్పడు జీవితసంశయంబునుఁ
శోకము నుజ్జగింపు రిపు॥సూదన! కేవలధైర్య మూనుమీ. ౧౯౬
ఉ. స్నేహముచే హితం బిటులు ॥ చెప్పఁ గడంగితిఁ గాని రామ సం
దేహము లేదు నీకు నుప॥దేశము చేయఁగ నెంతవాఁడ, నా
స్నేహము గౌరవించి యిటు ॥ చెప్పినవాక్యము లాదరించి యీ
మోహముఁ బాపుమీ యిదియ ॥ మోక్షపఁ జేయుము రాజసంనతా! ౧౯౭
ఉ. నెయ్యమునఁ దియ్యమునఁ బెలుచ ॥ సీరిజబాంధవసూనుఁ డాడినఁ
గ్రయ్యలనెయ్య రై విడక ॥ కాఱడవినశత్రులం జెఱంగునఁ
జయ్యన నొయ్యవం దుడిచి ॥ సాజపుఁజిత్తముఁ దోడఁ గ్రోలినా
జియ్యను నయ్యినాన్వయుఁడు ॥ చేరఁగ దీసి ప్రియంబు నెక్కొనన్ ౧౯౮
ఉ. క్రుచ్చి కవుంగిటం బలికెఁ ॥ సూరివిమీఱి వయస్యుఁ డైనయా
యచ్చపుమేలు కోరుసుగు॥గాఁచికుఁ డెయ్యది చేయ నర్హమాఁ
బొచ్చెము లేక తీఱములఁ ॥ బూనిక నీవును నిస్పు ఱట్టు లో
నెచ్చెలి యుక్తకార్యమును ॥ నెన్ని నొనర్చిలి నన్నుఁ దేర్చుటన్. ౧౯౯
ఉ. అక్కఱ వేళ నాదుకొనుఁ॥నట్టిరు బంధువు లన్న మిత్రమా!
యెక్కడ వాకు లభ్యపడు ॥ నిట్టిహితాత్ముఁడు చుట్ట మందులో

నిక్కరణిం విపద్దశల ♦ హీనత నొందినవేళ, నక్కటా
నిక్కపుఁజుట్ట మీవు, మది ♦ నిశ్చలతం గనె నీదువాక్కులన్. ౨౦౩
ఉ. చేయము యత్న మింక సర♦సీరుహనేత్రను దుష్టబుద్ధి వై
తేయుని రౌద్రకర్తసనిఁ ♦ దెప్పన రోయఁగ, నిప్పు డేమి నన్
జేయు మటంచుఁ బల్కెదవు ♦ చెప్పుము జంకకు, వాసకాసుతం
దాయిత మైనమేలిమిడి ♦ యట్లు దలంపుము నన్ను మిగ్రమా. ౨౦౪
కం విపులాభిమానమున నే, నిపు డాడినభాషణంబు ♦ లెల్లను నీవో
కపివర! యేమో లే యని, యపకర్తింపకుము తథ్య♦మని నమ్ము మెలమన్. ౨౦౫
కం.ఆడ నసత్యముఁ బూన్పం, బోదుటఁ గీ దింక నెన్నఁ ♦ డైనను హితుఁడా
వీడుము శంకను శపథం, బాడెద సత్యంబుమీఁద ♦ నను లాలించుమ్రా. ౨౦౬
కం.హిత మగురాముని వాక్యము, ప్రతినయు నాలించి కీశ♦పతియుఁ సచివుల్
వితతముసంబును గొని గీ,గసెలం దలపోసికొనిరి ♦ కపిపృపవర్యుల్ ౨౦౭
కం ఏకాంతంబునఁ దమయ,స్తోకసుఖవ్యథలు, నంత ♦ సూర్యతనూజుం
డేకాంత మలరి తనపని, చేకూరె నిజం బటంచుఁ ♦ దలఁపులోనన్ ౨౦౮

సుగ్రీవుఁడు రామునితోఁ జెలిమిని గొనియాడుట.

సీ సౌమిత్రి వినుచుండ ♦ జానకీపానితోఁ, బలికె నిట్లని కపి♦పరిపృచ్ఛుండు
నిర్జరతతి కైన ♦ నే ననుగ్రాహ్యుండ, నైతి నీయట్టిను♦ హానుభావుఁ
డొదవుట మిగ్రుడై ♦ యొకయింత దలఁచిన, నీమసాయంబున ♦ నిశ్చరాధి
పత్యమేనియుఁ గందుఁ ♦ బలుక నేటికి నాదు,రాజ్యంబుమాటను ♦ బ్రభువరుండ
ఆ. రాఘవాన్వవాయ♦రత్నంబుతోఁ జెలి, మొప్పు మొనసుకతన ♦ నీఁదు నేను
బంధుకోటులకును ♦ బ్రాణమిత్రులకును, రాజ్యసుఖమునఁ ♦ బుణ్యమేల ౨౦౯
ఉ. నీకును రూపమిత్రుఁడను ♦ నే ననఁ నీవ క్రమిక్రమంబుగా
నాకిను తా! యెఱింగెదవు ♦ నామది గోల్పను నాగుణంబులం
బ్రాకటలీల జెప్పుకొనఁ ♦ గాదనిగర్వ్యపుఁ బ్రాణసఖ్యమున్
స్తోకపుఁబ్రీతి నిశ్చలము ♦ సూ ధృఢ మొనరించుమ యంచుఁ బల్కినన్. ౨౧౦
కం.సాధువు లగుస్నేహితులమ, హోధరమును నెండి పైఁడి ♦ యూభరణంబుల్
సాధువు లగువారలు వి,ర్వాధమునఁ బాయఁబుద్ధు ♦ ధాంతు రియుం. ౨౧౧
కం.అలిధనికుఁడొ నీఁకు వేవచెయి, తతమఁ బ్రతుఁడో సుహృత్పరస్పరుఁడో నిం
దితదోషుఁడొ నిర్దోషియె, హితుఁ డొక్కఁడె పరమసఖుఁడు ♦ హీనగుణాఢ్యా. ౨౧౨
కం.ధనములు పోయినఁ గానీ, ఘనసుఖములు నాశ మైనఁ ♦ గానీ తనుఁ-
దనువే పోయినఁ గానీ, తనమిత్రుని కార్యమునను ♦ దగు వర్తింపన్ ౨౧౩

కం.అని ప్రియము లాడుసుగ్రీ,వునివచనము లాలకించి ♦ పురుహూతవిభా
ఖని యగుసుమిత్రతనయుఁడు, వినుచుండఁగ నొ సటంచు ♦ విభుఁడుం బలికెన్.

సీ. అంత సూర్యాత్మజం ♦ డననీరుహాముశాఖ, నప్పటినుండి యు♦న్నట్టిరామ
లక్ష్మణులను గని ♦ లలితశాఖార్థంబు, నలుదిక్కు లొయ్యనఁ ♦ గలయఁ జూచి
యనతిదూరంబున ♦ నలరుచుఁ నిండి, యాకులు మిక్కిలి ♦ లేక సమద
షట్పదాంచిత మైన♦సాలశాఖ నొకండు, గొనివచ్చి వైఁ గాఁ ♦ గునలయేశ్వ

ఆ. రుండు గూరుచుండ ♦ నొండట్టిశాఖను, హనుమ దెచ్చి లక్ష్మ♦ణునకు వైచె
నంద తిట్లు తతసు♦ఖాసీను లై యుండ, భానుకులస కనియెఁ ♦ భానుజుండు. ౨౧౨

ఉ. వేరము మై పదగ్రజుఁడు ♦ వీడు ననుఁ వెడలంగఁ గొట్టి నా
దార హరింపఁగాఁ దలను ♦ దాఁపఁగఁ బ్రాణభయార్తి ఋశ్యమూ
కోరుధరాధరాన శిటు ♦ లుండెద సంకటపాటునఁ జగ
ద్భావిభయావనోది! ననుఁ ♦ బాలస సేయు మనాథు దీనునిన్. ౨౧౩

చం.అన విని పిన్ననవ్వు దొలఁ♦కాడఁగ నిట్లను రామభద్రుఁ డో
యన్నఘుఁడ మేలు సేయుట వ♦యస్యునిచిహ్నము, శత్రులక్షణం
బనఁ బఱుఁ గీడుసేఁత, భవ♦దబ్జముఖ్ హరియించి నట్టి మూ
ర్ఖుని వధియింతుఁ జూడు మిది♦గో నిపుడే మదిఁ గుంద నేటికిన్. ౨౧౪

చం.అతులమహాజనంబులు మ♦హాద్యుతిమంతము లుగ్రరూపసం
గతములు హేమపుంఖములు ♦ స్కందననోద్భవముల్ హరిస్వరు
ప్రతిమము లుగ్రరుష్టఫణి♦భంగిని శాతతరాగ్రముల్ సుచి
ధృతియుత! నాశరంబులు న♦ధింగును వాలిని భీతి మానుచిా. ౨౧౫

కం.పవిధారాహతిఁ గూలిన,యనగనీధర మనఁగ వాలి ♦ యఘమతి ప్రేర్ల్క
దివనాధిపసందన హ,ర్షవికాసము దోఁప జూచి ♦ సంతసమొందెన్. ౨౧౬

కం.అను రామునివచనంబులు,విని సుగ్రీవుండు హర్ష♦వికసితముఖుఁ డై
వనజాతు మేలు మే లని, సనయంబుగఁ బ్రీతిమోద బ్ర♦శంసించి మఱిన్. ౨౧౭

కం.దేవా శోకార్తులకును, నీవే గతి యగుట శోక♦నిహతుఁడ నగుటఁ
నీవు చెలి వౌట నేఁ బరి,దేవన మొనరింతు నిట్లు ♦ దేవరు దోషన్. ౨౧౮

ఉ. చానకసాక్షికంబుగను ♦ బాణిని బాణిని నైచి మైత్రి సం
భావనఁ బ్రాణదానమును ♦ స్పష్టముగాఁగ నొసంగుటఁ ధృతిఁ
దేవర ప్రాణమిత్ర మని ♦ నెన్నుది నమ్మి యదీయచిత్తముం
బానకుభంగి నెల్లపుడు ♦ మాఁ చ్చెడి దుఃఖముఁ జెప్పఁ బూనితిన్. ౨౧౯

కం.అని యింతనట్టు పలికియుఁ,గనుఁదమ్ముల వెల్లివిరియఁ♦గా బాష్పంబుల్
పెనుడగ్గుత్తిక పడి యా,ననచరపతి పలుక లేఁడ ♦ వాక్యం బొకఁడున్. ౨౭౦

కం.ధీరుఁడు సుగ్రీవుఁడు త,ద్వారిని వారించి తుడిచి ♦ బాష్పములు మహో
దారధృతి నూఱ్చుచును రఘు,వీరునితో నిట్టు లనియె ♦ వెండి నిజకథన్. ౨౭౧

రామునితో సుగ్రీవుఁడు వాలి దన్నుఁ బరిభవించినవిధంబుఁ జెప్పుట.

సీ. రామ యీవాలి తా ♦ రాజయి యేలఁగ, యువరాజ నై నేను ♦ నుంట నాఁడు
పెలుచ నుచ్చానచం♦బలు గూమణములాడి,క్రూరుఁ డై వెడల నన్ ♦ ద్రోచినాఁడు
నాప్రాణములకంటె ♦ నాకతిప్రియ మైన,యిల్లాలినిన్ హరి♦యించినాఁడు
నాప్రియమిత్రుల ♦ నాదుసంబంధుల, జెఱనాలలందు దాఁ ♦ జేర్చినాఁడు

తే. విడక నాప్రాణములఁగన్ను♦వేసినాఁడు, చంపఁగా నన్నుఁ బెక్కు-రఁ ♦బంపినాఁడు.
చెనఁటి యుక్తుల నెన్ని యో ♦ చేసినాఁడు, చెప్ప శక్యంబె యాతఁడు ♦ చేయుకీడు

ఉ. ఆతఁడు పంపఁ బంప మఱి ♦ యంచఱి నేనును జంపఁ జంప ని
ట్లోతరణీశ్వనంశ్య చను♦మన్నది కాలము, దాన నే కదా
యీతరుచారిసుగ్గమును ♦ నేనును మిమ్ములఁ జూచినంతనే
భీతిని దత్తఱిల్లితిమి ♦ భీతి నెవండు కలంగ కుండెడున్. ౨౭౩

కం. కేవల మీహానుమత్ప్రము,ఖాననిరుహచరులు తగుస♦హాయులుగా నే
జీనించి యున్నవాఁడను, దేవా పలుకష్టములను ♦ దేవురుపడుచున్. ౨౭౪

కం.నే నిలునఁ దారు నిలుతురు, నే నడచినఁ దారుఁగూడ♦నే నడచెద రీ
మానితచరిత్ర లిటు నా, ప్రాణముఁ గాచెదరు చూవె ♦ బంధువతంసా. ౨౭౫

ఉ. ఏ లతివిస్తరంబు జగ♦దీశ్వర చెప్పెన సంగ్రహంబుగా
వాలినవిక్రమంబు గల♦వాఁడు పరాక్రమహీన వాలి రి
ప్పోళులపాలి కీలి వాతుఁ♦డై ధరఁ గూలినఁ గాక నాదు దుఃఖా
ళి యడంగునే కుడుపు ♦ హాయి యెనర్చునె నిద్ర వచ్చునే. ౨౭౬

కం.అలమిన నావనటలకుం, బలికితిఁ గడపలను దుఃఖ♦పాటున రామా
యిల దుఃఖితుఁ డో సుఖ యో,చెలికానికి నెవుడు దిక్కు ♦ చెలికాఁడె సుమీ. ౨౭౭

ఉ. అంతయు నాలకించి వసు♦ధాధిపుఁ డి ట్లను వాలితోడ నీ
కింతవిరోధ మె ట్లొదవె ♦ నెల్ల వచింపుమ యాలకించి నే
నంత బలాబలంబులను ♦ నారసి కార్యము చక్కఁ దెట్టెదన్
జింతిలఁబోకు ధైర్యమును ♦ జేకొని పల్కు-మ యానుపూర్విగన్. ౨౭౮

ఉ. నీయవమానపాటుకథ ♦ నే విని నంతన నామనంబునన్
బాయనితీవ్ర మూకినుక ♦ ప్రజ్వరిలెన్ జలదాగమంబునం

దాయతవేగ మాజలము♦నట్టులు చిత్తము కంపమొందె నీ
దాయయ నాదుదాయ యని ♦ తథ్యము నమ్ముము వానరేశ్వరా. ౨౯

కం.విలు మోపెట్టకమున్నే,యెలమిని నీవార్త వెలుపు♦మీ గుణలతికన్
వెలలినచో నాబాణం, బిలఁ గూలె నటంచు నమ్ము♦మీ నీవైరిన్. ౩౦

కం.అని రామవిభుఁడు పలికిన, నినజుఁడు నిజసచివయుక్తి ♦ హృష్టుం డగుచున్
దనకును దనయన్నకు నొ,వినవైరిముకథ దొడంగె ♦ పినిపింపంగన్. ౩౧

సుగ్రీవుఁడు రామునితో వాలికిఁ దనకు విరోధము సచ్చినకారణముఁ జెప్పుట.

సీ. మహితగుణుం డైన♦మాతండ్రికిని వాలి, జ్యేష్ఠసుతుఁడు నేఁ ♦ బిన్నవాఁడఁ
దండ్రికి నాకును ♦ దద్ద ప్రేమాస్పదం బై, వర్తిల్లు వాలి, పూ♦ర్వంబునందు
మాతండ్రి గడచిన ♦ మంత్రులుఁ బౌరులు, బ్రాహ్మణస్తోమముగఁ ♦ బట్టభద్రుఁ
జేసిరి వాలిని ♦ భాసుర మగుకపి,రాజ్యంబునందు నో♦రామభద్ర

తే. నిజకులాగతరాజ్యంబు ♦ నిపుణముగను, నియతిఁ బాలింప వాలి నే ♦ హితమునుబుద్ధి
వినయ మేపారఁగా బంటు♦విధము దోఁప, నేనుఱక కొల్చు చుండితి ♦ నెల్లవేళ.

ఉ. ఈవిధిఁ గొంతకాలము న♦రేశ్వర నాగినయంతనీమోద మా
యావి యనంగ దుందుభికి ♦ నన్న మయుం డనువాసిపుత్రుఁడా
వావిరి వైర మొక్కయెడ♦నాగసమిత్తము కల్గి వాలిపై
జేసెను బాతుదంచెను నిశీథముపట్ట జను లెల్లఁ గూర్మిఁగనన్. ౩౩

కం.కిష్కింధాద్వారమునక్, నిష్కంపితవృత్తి నతఁడు ♦ నిలిచి ధ్వనింపన్
బుష్కరిధర మన దపరో, చిష్కనునిఁబోలె వాలి ♦ చిటమటపడుచున్ ౩౪

ఉ. నిద్దురవీడి మండుచు ధ్వ♦నిన్ విని దిగ్గన లేచి రోషి యై
యద్దిర పాన్పు దూఁకి సర♦మంబుగ నాగనిమోదఁ బోవఁగా
ముద్దియ లేనునుఁ వినతి ♦ మ్రొక్కుచుఁ గా దిది వేళ నిల్వు మం
చొద్దికఁ జెప్పఁగా వినక ♦ హుంకృతి త్రోసి చనెన్ రయంబునన్. ౩౫

ఉ. ఒంటిగఁ బోవువానిఁ గని ♦ యుల్లమునం గల భక్తివేర్మి వె
న్కొంటిని, దవ్వునం గల న♦నుం బయివచ్చెడి వాలిఁ జూచి లో
నంటినభీతి సోకుఁడు జ♦వాతిశయంబునఁ బాఱఁజొచ్చిరన్
ఝంటను దోఁచుచున్న యు♦నీలజనైక వెలుంగు దోప్పునన్ ౩౬

ఉ. వెన్నడి మేము పోయితిమి ♦ వీపుఁడు దానవుఁ డంత నెల్లరీ
చిన్నము దుర్గమున్ బిలము ♦ నిస్సిగతముం గని యందుఁ బొచ్చె మా

యన్నయుఁ బోవఁ బూని యిటు ♦ లాడె ననుం గని రాకు మింక నిం
దు న్నిలు మీనిశాచరునిఁ ♦ ద్రుంచి వెసం జనుదెంతు నావ్రతమున్ ౩౩౫
ఉ. ఎంతయు వేడుకొంటి సెల ♦ విన్నని తోఁ జనుదేర నాత్మఁ జా
వంతయు నొప్పఁడయ్యెఁ, దన ♦ యంగ్రులపై శపథంబు సేసె, నే
నంత బిలింబువాకిట నృ ♦ పా నిలుచుండఁగ వాలి చొచ్చె దు
ర్దాంతపరాక్రమంబునఁ గ్రు ♦ ధామతి నాతనితోడఁ బోరఁగన్. ౩౩౬
ము. ఒకయేఁడాది నరేంద్ర యే నటుల శ్వ ♦ భ్రోపాంతమం దుండితిఁ;
వికటంబై బిలమందునుండి వెడలెఁ ♦ నెత్తుర్ సఫేనంబుగాఁ
బ్రకటంబై వినవచ్చె రాక్షసులగ ♦ ర్జల్ యుద్ధనిర్ఘాతముల్
వికలారావము వాలి చేయునటు ప్ర ♦ ధ్వీనాథ నచ్చోఁ ధ్వనుల్. ౩౩౭
కం. ఏపు చెడి వాలి వైక్యుని, చేపడి నురణించె ననుచుఁ ♦ జింతించి మన
స్తాపార్తిమలి నయి బిల, మేపాటిదొ కొండ మూసి ♦ యెట్లేఁ బోగలిగెన్. ౩౩౮
తే. ఉదకకృత్యంబుఁ దీర్చినే ♦ నొయ్యఁ బురికి, నచ్చి యనాథలి కథ సెలి ♦ పుచ్చ నెలి
నెట్టకేలకు సచివు లె ♦ ట్టట్లొ గర్హ్య, మంతయు నెఱిఁగి రా ♦ జ్యంబుఁ జంపుఁడు
కం. నిలిపిరి; న్యాయము దప్పక, యిల నేలుచు నుంటి; నిట్లు ♦ నిశ్చింతమహా
బలుఁ డగువాలియు నచ్చెం, గలఁకను నభిమిష్ట సన ♦ గన్గొనినిన్ ౩౩౯
శా. ఏరా దుర్మతి నీవు తమ్ముఁడ నటం ♦ చే నెంచి కాఁ దే బిల
ద్వారం బం దటు నిన్ను నిల్పితి? బలి ♦ ప్రత్యర్థిఁ బోరం బోరుస
న్నారీతిం డిగనాడి రంగ్రము మహో ♦ హార్యఁ బుచ్చే వెల్వలఁ
నే రాకుండఁగ మూసి పచ్చి యిచటన్ ♦ శ్రీభోగలోలుండ నై ౩౪౩
కం. ఉన్నాఁడవు తమ్ముఁడవే? చెన్నటి యని నన్నుఁ దిట్టి ♦ నెచ్చెలు మరలా
సన్నసచివాళి నందఱఁ, గన్నఱపడఁ బట్టి ద్రోచె ♦ ఘోరాశాలన్ ౩౪౪
కం. అన్నెఱి రేఁగెడియతనిఁ, బన్నుగ నే నిగ్రహింప ♦ భీలు ముండియు మా
యన్న గదా యని భక్తిని, బున్నెంబుఁ దలంపఁ బ్రకృతి ♦ములపై వచ్చెన్. ౩౪౫
ఉ. ఉక్కున రాక్షసాధముని ♦ నుక్కడఁగించి పురంబుఁ జేరు నా
యుక్కరి కే నెదు ర్చనుచు ♦ నుక్కిన మేది నమస్కరింపఁ దా
నొక్కఁడు మంచిమా టనఁడ ♦ యయ్యుఁ బ్రతిని మూతి బిగించికొంచు నా
దిక్కును జక్కఁ జూడఁడు మ ♦ దిం గోనఁ డింత ప్రసాదబుద్ధియున్. ౩౪౬
కం. వెండియు పురాగ్రహంబున, మండెడుకపిమంత్రిలేదు ♦ మనుచితభాషా
కాండముల విన్నవించితి, దండముగొఱఁ బడితి నిన్ను ♦ నెంచుటకొఱకే. ౩౪౭

సీ. మాయదృష్టంబున ♦ దాయ మాయావిని, మడియించి వచ్చితే ♦ మహితశౌర్య
దిక్కు లేనట్టి యీ♦దేశంబునకు నాకు, దిక్కు నీవే కదే ♦ ధీరచరిత
బహుశోకాకము చంద్ర♦భానురచ్ఛత్రంబు, నేను బట్టెదఁ గొమ్ము ♦ నిర్గలాత్మ
యొక్కయేఁడాది నే ♦ నుంటి బిలద్వార,మం దార్తితోడ నో ♦ యవనినాథ
తే. యంత నెత్తును వెల్లువ ♦ లంత కంత, కెక్కుడై పాఱి సాగె నా♦రక్కసులర
వంబు వినవచ్చెఁగాని నీ♦ధ్వని యొకింత,యైన వినకుంటి దుఃఖాబ్ధి ♦ నడలు చుంటి.
తే. కొండ నొక్కటి గొనివచ్చి ♦ గుహాముఖంబు,నందుఁ బడ్డనైచి శోకంబు♦నంది కుంది
డెందము కలంగియు నలంగి ♦ యందు నిలక,పురముఁ జేరితి నిక్కంబు ♦ పురుషవర్య.
కం.వనట ముఖంబునఁ దోఁపఁగఁ, జనుదెంచిన నన్నుఁ జూచి ♦ సచివులు రాజ్యం
బును ననుఁ బూంచిరి వలదో, యని నే వాదాడఁ గరుణ ♦ నరయుము దేవా.౨౫౦
ఉ. రాజవు నీవ కమ్ము,యువ♦రాజుగ నుండెద మున్నువోలె నే,
రాజును లేమి రాజ్యము స♦రాజక మానని మంత్రిసత్తముల్
యోజన చేసి న న్ని♦యుక్తునిఁ జేసిరి, నేను గోర నీ
రాజితనంబు, సి♦ క్రమ్మఱఁ గొమ్ము, ననుఁ జేమింపుమీ. ౨౫౧
శా.అ♦ తమ్ముఁడ నేను, మొడల ద్రో♦హం బేమియే నెంచ,నన్
న్నింపం♦గను, వ్రాలెఁ బగములక్ ♦ హస్తంబులక్ మోడ్చు,నాఁ
ద్రిక్ ♦ విడనాడఁ డింతయుఁ ధి♦క్కారంబు మానండు న
న్నెన్నం జెప్పఁగరాని వన్ని యనె ధా♦త్రీశా యతం డావలన్. ౨౫౨
చం.ప్రకృతుల మంత్రివర్గము స♦భక్తి జేకొనూరిచి నన్నుఁ జూపి వా
రికి నిటు పల్కు, నొక్క-నడు♦చేయి సిశాటుఁడు యుద్ధకాంక్ష మై
వికటముగాఁగ నన్బిలువ ♦ వేగమ నే నిఁలు వీడి పోవ నీ
నికృతిరలుండు నా వెనుక♦నే చనుదెంచుట మీ రెఱుంగరే. ౨౫౩
కం.మాయిరువురఁ గనుఁగొని యూ,మాయావియు భీతిఁ బఱచె ♦ మానక యాచై
తేయుని వెన్నడి పఱిచితి, నీయఘశీలుండు వెంట ♦ నే తెంచెఁ జుఁడీ. ౨౫౪
ఉ. అట్టులు పర్వు పాఱి గహ♦నాంతరభూవివరంబులోని కా
దిట్టఁడు చొచ్చె, నేనును మ♦దిం బగ డింపక పోవఁ బూని యీ
కట్టడితోడ నే నసురఁ ♦ గాలునిఁ గూరిచి వచ్చుదాఁక ని
ప్పట్టున నిల్వు, మేను మన♦ప్రస్తమముం జొర నొల్ల శాత్రవున్ ౨౫౫
కం.పొరిగొనక యంచు బిలముఖ,ధరణిని నీతనిని నిలిపి ♦ తడయక నేనుఁ
బరభసముఁగ జొచ్చి బిలం, బరసితి నరసితిని దుష్టుఁ ♦ హోనాయసురన్. ౨౫౬

కం.ఏఁ డొక్కటి చనె నంతట, వాఁడును గనఁబడియె నాహ♦నంబున వానిఁ
వాఁడిమి గలబంధులతోఁ, బోఁడిమి చెడఁ ద్రుంచి మరలి ♦ పురి కరుదేరన్ ౨౫౭

కం.శ్రోనఁ గనవేర నైతెని, భూవివరము శైలపిహిత♦భూతం బగుటన్
వావిరి సుగ్రీవా సుగ్రీవా యని యఱవ నఱవఁ ♦ గి మ్మనఁ డొకఁడున్. ౨౫౮

కం.వెడలఁగఁ ద్రోవయుఁ గానమి, విడివచ్చిన యతనియెల్లు ♦ వినరామని నేఁ
బడునడలు నేమిచెప్పుదుఁ, గడుపునఁ జేపెట్టి కలఁచు♦కైవడి నయ్యెన్. ౨౫౯

కం.ఇట్టడలుచు బిలముఖమున,గుట్టను బదభూతములను ♦ గూలిచి నే నె
ట్టెట్టో వచ్చితి; సిరికై, యెట్టిమహాఘుంబు జేసె ♦ నితఁ డెఱిఁగితిరే. ౨౬౦

కం.అన్న గదా యని యెంచక, యన్నీచుం డెంతసేయ ♦ నెత్తెను; వీఁడుఁ
మన్ననకుం బాత్రుఁడె? యని, నన్నే కాంశుకముతోడ ♦ నగరము వెడలన్ ౨౬౧

కం.కొట్టెను నాభార్యను జే,పట్టెను నేఁ బ్రాణభీతి ♦ బహుభూములలో
నెట్టిన తిరిగియుఁ దుద కీ,గుట్ట నతఁడు చేరరామిఁ ♦ గొనితి నెలవుగన్. ౨౬౨

కం.అపరాధము చేయకయును, విపరీతపుఁగష్టములను ♦ వేఁగెదఁ గంటే
కృప సర్వీభూతరక్షిక, కృపణుని రక్షించి యతులకీర్తిం గనుమీ.

చం.అనవుడు రామచంద్రుఁ డిటు ♦ లాడెను మిత్రవ, చిత్త మానుమీ
నునిశితమచ్ఛరంబులను ♦ నూడు దొలంచెద, నెంతదాఁక నా
యనుపమపాపచారుఁడు మ♦దత్తులకుం గనఁ గాకయుండు నం
దనుక సుఖించుఁగాక పర♦దారరతాభిరతిన్ విమూఢుఁ డై.

కం.నాదుఃఖమువంటిదొకా, నీదుఃఖం బంచు లెస్స ♦ నెఱుఁగుదు నేనుఁ
నీదుఃఖం బడఁగించెద,మోదింపుము నిచ్చఁ గీశ♦ముఖ్యా యనిసన్. ౨౬౫

సుగ్రీవుఁడు రాముసకు వాలిబలపరాక్రమంబులఁ దెలుపుట.

ఉ. హర్షవికాసభానురము♦ఖాంబుజుఁ డంబుజమిత్రసూతి రా
జర్షభుఁ బల్కునిస్తులయ♦శో నిజ మియ్యది లోకపాళి సా
మర్షభవద్విముక్తశిత♦మార్గణకోటి యుగాంతభాస్కరో
ద్ధర్షకరాళిపో లెఁ ద్రుటిఁ ♦ గాల్చి యొనర్చును బూదిప్రోవుగన్. ౨౬౬

ఉ. ఐనను వాలిపౌరుషమ♦హాద్భుతవిక్రమధైర్యసంపదల్
మానక యేకచిత్తమున ♦ మానవపాలక యాలకించి యా
పైనయశీల యెయ్యది యు♦పాయము యయ్యది సేయ నయ్య, స్వ్య
స్థానగంబు లెత్తి భుజ♦విక్షితుఁ డన్నకాయ లాడెడిన్. ౨౬౭

ఉ. తూరుపువార్ధినుండి యల♦తోయధిదిక్కునవారిరాశికిఁ
సారబలుండు దక్షిణపు♦సంద్రమునుండి యుత్తరా[illegible]

చారపరుండు నిత్యమును ♦ సారసమిత్రుఁడు రాకమున్న తా
వారువ పోయి వచ్చును జ♦వంబున ను స్గని యూర్వ కింతయున్. ౨౬౮
క.తనబలముం బ్రకటింపఁగ, ఘనతర వనతరుచయంబుఁ ♦ గరదండమునన్
దునుకలుగాఁ బడ నడుచును, ననఘోత్తక చెప్పఁ జిట్ట ♦ లాతనిబలముల్. ౨౬౯

→← సుగ్రీవుఁడు రామునకు దుందుభివృత్తాంతముఁ జెప్పుట. ←→

సీ. దుందుభినామండు ♦ దుంతసోఁకుఁ డొకండు, కైలాసశిఖరని♦కాశ తేజుఁ
డమర సహస్రనా♦గాధిక బల ముగ్ర,నరదానబలమున ♦ వార్ధి జూచి
తోయధినాథ నా♦ యుద్ధమునకు వ,చ్చెదవె యం చనఁగను ♦ జేటుకాల
మటు మూఁడి పలికెడు♦నాతని కనె నబ్ధి, యసుఁరేంద్ర నీతోడ ♦ ననియె నర్ప
ఆ. నెంతవాఁడ నేను ♦ నీశ్వరుమామ శై,లాధినేత తాప♦నాశ్రయుండు
బహుఝరీదరీవి♦భాసితుఁ డగుహిమ,వంతుఁ డతఁడు నీకు ♦ వంతు వచ్చు. ౨౭౦
౧.అనువతని భీతునిం గా, దనుజుఁడు దలపోసి చనియెఁ ♦ దద్వ వడి శరా
సముత్కశరముభంగిని, ఘనుఁ హిమవంతునిఁ గనంగఁ ♦ గలహాప్రియుఁ డై ౨౭౧
శనశృంగాగ్రంబుల్ద్ద్రొనుగండోపలము లెల్లఁ ♦ బృథివిం ద్రెళ్లం
లించిన గిరి ఎత,ఘనఁ రూపముతోడ శృంగ♦గత మై పలికెన్, ౨౭౨
ను నేఁ యేఁచెద వు ని♦త్యం బెంతో ధర్మండవే
ంబుల' కాశ్రయుండ నను దు♦ర్మోహాత్మ డై యాతఁడుఁ
ము భీతుఁడవ యేని యుద్ధమును గా♦వింపంగ లే వేని నా
కని చేయంగల వీరుఁ జెప్పు మన సీ♦హారాతి యమ్మాటకున్ ౨౭౩
ము. చెలఁగుఁ వాలి యనంగ వానరుఁడు కి♦ష్కింధాధి మహాధీరుఁడుఁ
బలియుఁ డాతఁడు శక్రతుల్యుఁడు మహా♦ప్రాజ్ఞుండు ప్లవోత్తమా
మ్మెలమిఁ ద్వంద్వరణంబు నీ కొసఁగు యు♦ద్ధేచ్ఛాను నమ్కుండ వేఁ
జేలమూర్ధం గనఁ బొమ్ము వాని నిపుడే ♦ సర్వంబు చక్కఁబడున్. ౨౭౪
క.నముచికి వాసవుపోలిక, నసురారి నీ కొసంగు ♦ నాహవశిక్షా
నముచినిసూదననుతుఁ డని, హిమశైలము కోపయుక్తి ♦ నిటు లాడుటయున్.

→← గుందుభి వాలిమీఁదికి యుద్ధంబునకు నచ్చుట. ←→

క బంధురవిక్రమాఢ్యుఁ డగు♦పాపపురాక్షసుఁ డంత రోషఁ
ద్వాంధతఁ బొదఘట్టనల ♦ నల్లలనాడ ధరిత్రి యేగి కి
ష్కింధకుఁ గాసనాకృతిని ♦ జీరె నిశాతవిషాణధారల
స్థింఘుభంగి సృష్టములఁ ♦ జీల్చెను ద్వారకవాటదేశమున్. ౨౭౬

కం.జేజీకాకునఁ బఱపెఁగు లన, విడివడి రక్కసుఁడు కర్ణ♦భేదనముగ దం
దడి దుందుభి దుందుభివలె, నెడనెడ ధ్వనియించుచుఁ ర♦హించుచు నున్నన్.

కం.అంతఃపురగతుఁ డగుపా, కాంతకసుతుఁ డాలకించి ♦ యూనాదు నిశా
కాంతుఁడు తారలతోఁబలె, బంతులతో వచ్చి యసుర ♦ కిట్లు వచించెన్. ౨౭౮

ఉ. దుందుభి వీపు నే నెఱుఁగుఁడుఁ ♦ గనుజోత్తము యేల యిూగలిఁ
మందమతిఁ ధ్వనించెదవు ♦ నానగరంబున ద్వారసీమఁ, బొ
మ్మెందులకేని భూమిపయి ♦ నింకను నూపిరితోఁడి నుండఁగా
డెందము గల్గినే ననఁ గ♦డిందిబలాఘ్యుఁడు దైత్యుఁ డిట్లనున్. ౨౭౯

ఉ. గోలల మున్ను దంభములు ♦ గొట్టినయంతనె మేలు వచ్చెనే
వాలినవిక్రమంబు గల♦వాఁడవయే నరుఁడెమ్ము పోరికిఁ
వాలి భవద్భుజాబలము ♦ నాఁ డెఱుఁగం దగు నట్లు కాదయేఁ
దాళెద వేగుదాఁకఁ బ్రియ♦దారులతో రమియింపు మంతకున్. ౨౮౦

ఉ. పొమ్ము భవద్గృహమ్మునకుఁ ♦ బొంపిరివోవఁగ మిత్ర కోటికై
యిమ్ము ధనమ్ము దానముగ ♦ నెల్లయనుంగుజనాళికాఁగిలిఁ
గొమ్ము, విలాసినీజనులఁ ♦ గూడుము, చూడుము పట్ను మెల్ల, రా
జ్యమ్మున సీసముఁ నిలుపు ♦ మావల రమ్ము మవం బణంచెదన్."

కం.మత్తుఁ బ్రమత్తుని సుప్తు న,నాత్తాయుధు నిన్నుఁ బోలె ♦ సనఘాయుధి
హత్తుని నిత్తిం గూర్చిన, హత్తును జుమి భ్రూణహత్య ♦ యగచరవర్యా! ౨౮౨

చం.అన విని మందహాసరుచి♦రాననుఁ డైనిజదారఁ దారఁ ద
క్కినమృగలోచనావళుల ♦ గేహముఁ జేరఁగఁ బంచి రక్కసుం
గని యనురోత్తమా పితికి♦కండ యెసంగద యేని మత్తుగఁ
ననుఁ దలఁపంగఁ బోకుము ర♦ణంబున కియ్యది వీరపాణ సూ. ౨౮౩

కం.సరికింపు మనుచు జనకుఁడు, సురనాథుఁ డొసంగిపట్టి ♦ సుందరకాన్త
స్వరమాలిక మెయిఁ దాలిచి, సరభసముఁగ దాఁకె రాక్ష♦సస్త్రీసహసున్. ౨౮౪

ఉ. పైపడి వాని బిట్టిదిమి ♦ పౌరుషమారఁగ వాని శృంగముల్
చేపడ ఆివ్వుఆివ్వునను ♦ జెచ్చెర నాతనిఁ ద్రిప్పి హీనుఁ జే
లోపడ నేల మోఁదుటయు ♦ లొల్లిగ వీనుల నెత్రు గాఱఁగా
బైపయి వాఁడు డ్రిల్లియు న♦పారబలంబున లేచె ధీరుఁ డై. ౨౮౫

కం.మోఁకాళుల మోఁచేతుల, మ్రోఁకులఁ బెనుశిలల వాలి ♦ మహిషాసురునిఁ
ఫీఁకమెయిఁ దాఁచె దానికి, సోఁకుఁడు జంకక యెదిర్చె ♦ సురపతిసుతునిన్. ౨౮౬

తే. ఒండొరుల గెల్చుకోరికి ♦ యుద్ధమాడ, నంతకంతకుఁ గపిబల ♦ మతిశయిల్లె
సైంధవద్వేషిదనుజని♦సత్త్వమెల్లఁ, దోడుతోడుత క్షీణించెఁ ♦ దోయజాక్ష.

మతంగుఁడు వాలిని శపించుట.

సీ. హీనబలుండొట ♦ యెఱిఁగి యవ్వాలి యుఁ, బిడికిటిపోటులఁ ♦ బీచ మడఁచి
దనుజకళేబరం♦బును గేలఁ బై కెత్తి, వెస యోజనంబున ♦ విసరి వైచె
విబుధారినోట స్ర♦వించునెత్తురు మతం,గాశ్రమమునఁ బడె ♦ ననిలుకతన
నది గని మూని మ♦హాగ్రహయుక్తుఁ డై, పరమదురాత్ముండు ♦ బాలిశుండు
ఆ. జ్ఞానహీనుఁ డెవ్వఁ ♦ డీనెత్రు నాపయి, వైచె దుష్టబుద్ధి ♦ పాపి యనుచు
వెలికి వచ్చి చూచె ♦ నిల గతాసుం డయి, పర్వతంబులోలెఁ ♦ బడినవాని ౨౮౮
కం.మహిపాసురుఁ గని యెవఁ డీ,నహీ జేసె నటంచుఁ జూచి ♦ స్వతపశ్శక్తిఁ
మహిజాటుఁడు బలమదధూ,ర్వహుఁ డై పొనరించినట్టి♦పని యంచు మదిన్ ౨౮౯
ం. తెలిసి యది విసరి చిమ్మిన,బలియుని వాలినిగుఱించి ♦ పటురోషమునఁ
లబుద్ధి యనురతనువుం, బిలిమిని నిట వైచి యాశ్ర♦మస్థలితరువుల్ ౨౯౦
ి యిల నెల్ల నల్ల యు, నెఱుచియుఁ బడవైచి వనిని ♦ హేయంబుగఁ దాఁ
చెఱపనచేట యు,నుఱు పాయుం గాక దీనిఁ ♦ జొచ్చినమాత్రన్. ౨౯౧
సూగము మా,మకమహితాశ్రమము దీని ♦ మర్కటపతి యో
ణమే, ప్రకటంబుగ యమునిమంది♦రంబుం జేరున్. ౨౯౨
ఱకి నైగవారలు జ♦వంబున దీనిని బాసి పొండు, పో
రేనియు రేఁగి సూర్యుఁ డుద♦యించినపిమ్మట నిందుఁ గ్రోతి నఁ
గానఁగఁ గల్గునేనియు ని♦కారము గాదు శపించితిం జుఁడీ
మానక వేనవే లగుస♦మల్ శిల లై పడియుండ నియ్యెడన్. ౨౯౩
కం.బిడ్డవలె నేను సాఁకిన,దొడ్డవనంబందుఁ గపులు ♦ దుడుకుతనమునఁ
గడ్డలుఁ బండ్లును నాకులు, మడ్డితనంబునను రూపు♦మాపఁగఁ జన్నే. ౨౯౪
కం.అని యిట్లు మూని తిట్టిన, వనచరవర్గంబు వెఱచి ♦ వాలిని డాయఁ
జన ని ట్లను నాతండుం, బని యేమీ యిట్లు మీరు ♦ పరువున రాఁగన్. ౨౯౫
కం.హరిమతంగాశ్రమసం,చారవనేచారులార ♦ సౌఖ్యము లే దే
గారణ మే మన వాలికి, వారలు మునిశాపవిధము ♦ వాక్రుచ్చుట యున్. ౨౯౬
చం.అది విని వాలి భీతి ముని♦యంతికముం జని కేలు మోడ్చి యో
సదయ క్షమింపుమీ యనుచు ♦ సారెకు వేఁడినఁ గన్కఁ బాయకే
సదనములోని కేగె, మునిశాపభయంబున నేగి యార్తుఁ డై
యది మొద లిందు రాఁడు కన♦నైనను నోడును వాలి యీగిరిన్. ౨౯౭

కం.ఆతఁ డిటఁజొరఁగ రామని, ఖ్యాతయశా తెలిసియుండు♦కారణమున ని
ర్భీతిఁ జరియింతు నిం దఁదె, ద్రై తేయుని యస్థి రాశి ♦ ధరమున కెనయై ౨౯౮

కం.నేలఁ బడి యున్న యది పర, కాల! మహాసాలనప్త♦కంబును గంటే
వ్రాలినకొమ్మలు నిండఁగఁ, బాలించి కనంగఁ గానఁబడదు మహోత్సా. ౨౯౯

కం.ఈమహితసాలముల ను, త్రామనుతుం డొక్క టొకటి ♦ తనభుజశక్తిన్
వేమఱు నిష్పత్రంబుగ, నామిక ఘటియించు నిసు ♦ హాయుం డగుచున్. ౩౦౦

కం.చెప్పితిఁ జుమి యాకపివరు, గొప్పభుజాబలము విధముఁ ♦ గొనగొని నీ కే
చొప్పున నాతనిఁ జంపఁగఁ, జొప్పడునోచెప్పు మన్న ♦ సుగ్రీవునితోన్ ౩౦౧

కం.ఎలనగవున లక్ష్మణుఁ డనుఁ, గలితయశా యేమిసేయఁ♦గా నింద్రసుతున్
బొలియింపఁ జాలు రఘుకుల, తిలకుం డని నమ్మె దనినఁ ♦ దీవ్రాంశుజుఁడున్. ౩౦౨

ఉ. భద్రగుణాపురంధరుని♦పట్టి బలంబున నేడుసాలముల్
ఛిద్రము లొందఁ జేసె నవ♦లీలగ వేమఱు నొక్క టొక్కటిన్
రౌద్రశరాన నొక్కటను ♦ రాముఁడు వీసను నొండు ద్రుంప న
ట్లుద్రబలుం డటంచు హరి♦సూనునిఁ జంపు ఘటించు నమ్మెదన్.

కం.వెండియు లక్ష్మణ రాముఁడు, కొం డనఁదగు ననుర♦మ్ము♦గూఁడును
బెండుగ నిరునూర్ధనువులు, చండగతిం జిక్కి నమ్మఁ♦జాలుదు ననుచు

కం.పలికియుఁ దనలోఁ గొండొక, దలపోసి వచించె నిట్లు ♦ దశరథసుతుఁ
బలవంతుఁడు భువి విశ్రుత, బలపౌరుష శాలి వాలి ♦ ప్రథనములండున్

ఉ. దుర్జయుఁ డార్యనర్య గురు♦దోర్బలనిస్తులశౌర్యశాలి సం
భర్జితశూరలోకుఁడు ను♦పర్వులచేత నసాధ్య మంచు సం
వర్జిత మైనకార్యముల ♦ వాలి ఘటించె న టాటచేఁ గదా
యూర్జితభీతి నియ్యెడ ర♦ఘూత్తమ డాఁగి చరింతు నెప్పుడున్. ౩౦౫

ఉ. వానియజయ్యవిక్రమము ♦ వానియధృష్యపుబాహుయంబునుఁ
వానియుదగ్రరోషమును ♦ వానిమహోజవసత్త్వసంపదల్
మానవనాథ యెంచి యను♦మానముతో వెను వెంట నీమహా
వానరు లోలి రాఁగ నెడఁ♦బాయఁగ నొల్లను బుష్యమూకమున్. ౩౦౬

కం.మిత్రుని సుజనశ్లాఘా, పాత్రుని నినుఁబోల్ మహానుభావునిఁ గనుటన్
మిత్రజనవత్సలా! హిమ, గోత్రము ప్రాపబ్బినట్లు ♦ కుందు దొఱఁగితిన్. ౩౦౭

ఉ. నీదుసమగ్రధైర్యమును ♦ నీదుసహోపము నీదుప్రజ్ఞయున్
నీ దగుమాటచందమును ♦ నీదుగభీరత యిన్ని చూచినన్

బూదిముయుంగు ని వ్వనఁగఁ ♦ బోలెద వైనను యుద్ధమేదినిఁ
నీమపరాక్రమంబు నృప ♦ నేఁ గనులాఁగఁ గాన నెన్నఁడున్. 3౦౯

చం ఆతిబలశాలి వాలిసుమ♦హాద్భుతకర్మము లెన్నో నేను జూ
చితి, నటు లోట పెన్దిగులు ♦ చెందెద నంచు వచింప రాముఁడుఁ
స్మితలసితాననాబ్జుఁ డయి ♦ నెచ్చెలి కిట్లను నాబలంబు నీ
మతి నిటు నమ్మవేని కను♦మా నిను నమ్మఁగ నే నొర్చెదన్. 3౧౦

రాముఁడు దుందుభి కళేబరమును బాదముఁన జిమ్ముట.

తే.అనుచు సుగ్రీవు నూరార్చి ♦ దివపకులుఁడు,దుందుభిశరీరమునుఁ జిమ్మెఁ♦దూలవోలెఁ
గాలియుంగుటమున నవ♦లీలగాఁగ,యోజనంబులు పది దాఁటి ♦ యుర్వీ గూల.

చం.అది గని సూర్యసూతి మను♦జాధిపమౌళి వచించు రాఘువా
యిది మును వాలి చిమ్మినవు ♦ డెంతయు మాంసయుతంబు నూత్నమ
య్యదియును గాక వాలి రిపు♦మందు శ్రమంపడి యుండె మహోఁడుఁ
గొదకెవ నిన్ను నమ్మ రిపు♦కింజర నేఁ డిది శుష్క మూటచేన్. 3౧౨

ఱు పచ్చిది యెండిన, దిప్పుడు మీయిగ్వీరం ద♦హీనబలమునఁ
బెనుఁగొ నమ్మికఁ, జెప్పఁగ లే నయ్య నిజము ♦ చెప్పితి నీకునన్. 3౧౩

యీశరాసము, తూపొక్కటి గూర్చి తిగిచి ♦ తోరపుశక్తిఁ
దొక్కసాలం, బేపునఁ బడ నడిచి తేసి ♦ యెక్కువ నీవే. 3౧౪

నిన్నుఁ బరీక్షింపుగ నే నోరి నాదు♦ప్రత్యయముసకుఁ
గమ్మిది నిం కేది విహ్వర్మిమ్ము గాంక్షింపఁ జుమ్మి ♦ రాజసుతనా. 3౧౫

ఈకరకరనిభచాపము, వీకున సజ్యంబుఁ జేసి ♦ వికటకలంబం
బొకణాంతము లాగి ఒ,నైకగతిఁ విడు మనశ్య ♦ మగ మిలఁ గూలున్. 3౧౬

కం.బలితపుఁదేజున రవివలె, నిలఁ గలధరణీధరములు ♦ హిమనంతుసలెఁ
నలుగాళ్లఁ సింగము వలె, నలినాక్షునీవె మిన్న ♦నరసంఘములన్. 3౧౭

రాముఁడు సాలస్తకంబు భేదించుట.

చం ఆనవుము రామచంద్రుఁడు ది♦నాధిపసంచను నమ్మఁజేయఁగా
ఘనతరకాస్తకంబు వెసఁ ♦ గ్రక్కొని కాంచనపుంఖమార్గిణం
బును దొడి సాలముం గుఱిచి ♦ పోవిడిచెఁ గుణ ఘూర్ణటంకృతి
స్వనము కలంబపఙ్జర♦పంబు దిగంతములందు నిండఁగన్. 3౧౮

కం.ఆసాయక ముసువడిఁ జని,యాసాలము లేదు ♦ నటకి యగి మగలంగా
దూసి చని భూమిఁ బొచ్చియుఁ,దా సరిగున వెకలి చేఁకొ ♦ వనస్థానంబున్.3౧౯

కం.సాలమ్ము లేడు చొచ్చిదపు,వాలమ్మున బిఱుసు దఱిఁగి ♦ వ్రాలఁగఁ గడు నా
భీలమ్ముగ నది గని కపి,జాలమ్ములతోఁడు బాణ♦జవగరిమకు నై 3౨౦

కం.అచ్చెరుపడి మెడఁ గ్రుచ్చిన,యచ్చపుహారములు వ్రేల ♦ నవనిని దలచే
నచ్చరితుఁ డంటి మ్రొక్కుచుఁ; బొచ్చెము లే నట్టిప్రీతిఁ ♦ బునరుత్థితుఁ డై 3౨౧

చం॥కరములు మోడ్చి పల్కు మహిం♦కాంతునితోడ భవచ్ఛరావళిఁ
హరిహయయుక్త మైనయమృ♦తాశన కాండము దైత్యఖండముఁ
బొరిగొనఁ జాలు దీవు, ఋణ♦భూమిని వాలియు గీలి లెక్కయే,
వసుణబలాదితుల్యు హిత♦వత్సలు ని న్గనఁ దీతె దుఃఖముల్. 3౨౨

కం సాఅంబుల నేడిటి గురు,శైలంబు రసాతలంబు ♦ శర మొక్కంటఁ
జీలిచి వైచిన నిన్నును, సోలంబున నెదురు నెన్నవే ♦ డార్తశరణ్యా. 3౨౩

ఉ అంజలి మోడ్చి వేఁడెద మ♦హోగ్రక రాఘవవంశదీప నా
సెంజిలిఁ బాపుమీ యహితు ♦ నిగ్గయు సోదరహంపు వాలి వీఁ
కం జేయుఁ గూర్పు నాకొ అకుఁ♦గా నని దీనత వేఁడ సూన్యపు
త్రుం జేనవారిఁ గాఁగిటను ♦ గ్రుచ్చి నచించెను భ్రాతృనవమ్ములిన్. 3౨౪

←→ సుగ్రీవుఁడు తోలిసారి వాలిమీఁదికి యుద్ధమునకుఁ బోవుట. ←→

కం.పోదము పద కిష్కింధకు,లే దిఁక నాలంబు హాళహాళిం జని మును నీ
సోదరు సోదరహింసకు, మోదంబునఁ బిలుము యుద్ధ♦మునకుఁ రవిజా. 3౨౫

చం.అని రఘురామలక్ష్మణులు ♦ నానగచారిగణంబుతోఁడఁ జ
య్యనఁ జని వృక్షజాలముల ♦ నావృత మైనమలుంగుఁదావునఁ
బనముగ నిల్చి రంతఁ గపి♦నర్యుఁడు మున్నుగఁ బోయి గర్జలఁ
నినిచి నభంబు పూరటిల ♦ నిగ్గురు వాలిని బిల్చె దొమ్మికిన్. 3౨౬

కం.ఆనినడమ్ము విని బలరిపు,సూనుం డస్తాద్రిఁ దోఁచు♦సూర్యునిపగిదిఁ
దా నరుగుదెంచెఁ జిన్నకు, మానినికోపమున వేగి ♦ మండుచు సరగన్. 3౨౭

ఆ. అంత ఘోరతుములు ♦ మైనకయ్యము సాగె, నన్నదమ్ములకు భ♦యావహముగ
నంబరంబునఁ బ్రళ♦యాంగారకగ్రహ,ములకుఁ బోలె నలుకు ♦ కలఁక లేక. 3౨౮

కం.పిడుగులఁ గేరడ మాడెడి,పిఱికిళ్లను దలములం బ్ర♦భీకరగతి వా
రడుచుచు నుడుగక పోరిరి, పిడిగుద్దులకయ్య మిట్లు ♦ పెరుఁగుచు నుండన్ 3౨౯

ఉ. చే విలు దాల్చి రాఘవుఁడు ♦ చెచ్చెర సజ్యముఁ జేసి యశ్వినీ
జేనితనూజలట్లు లయి ♦ తేజమునందు నుహాపశౌర్యసం
భావసలందుఁ దుల్యు లయి ♦ భాసిలువారలఁ గాని వీఁడు సు
గ్రీవుఁడు వీఁడ వాలి యని ♦ కీనయు భేద మెఱుంగఁ రాలమిన్. 3౩౦

ఉ. అంతక రాశుగంబు లులి♦తాత్ముఁడు రాముఁడు వీడఁ డయ్యెఁ, దా
నింతటిలోన నింద్రసుతు♦నేటులు నొచ్చి దినేశసూతి యం
తంతల నున్న రాముడెన♦ నైనను జూడక పాతిపోయె స
క్లాంతిగ రక్షసిక్కు డయి♦ గాటపుఁగింకను వాలి తోలఁగన్. 330

చం.పరువిడి ఋశ్యమూకగిరి♦భాగవనాంతముఁ జేరెఁ జేరినఁ
హరిహయపుత్రుఁ డందుఁ బొర♦ నాత్మఁ దలంకుచు శాపభీతిమై
బురురుమఁ బల్కి ఛీ బ్రతికి♦ పోయితి పోర యటంచు గ్రక్కునఁ
మరలి పురంబుఁ జేరె, నట♦ మానవపాలుఁడు లక్ష్మణుండునున్ 33౧

వాలిని జంపమికి సుగ్రీవుఁడు రాముని నిష్ఠుర మాడుట.

కం.హనుమయుఁ దోఁ దోఁతేరఁగ, వనచరపతి దీనుఁ డగుచు♦ నర్థిలు నెలవుం
జని యెదుర నిలువ వారలఁ, గని సిగ్గున మోము వాంచి♦ కపిపరుఁ డనియెన్.333

ఉ. నన్నఁగ నీపరాక్రమము♦ నా కటు చూపియు వాలిఁ బ్వోఁ బో
పొమ్ము రణమ్ము సేయ నని♦ భూవర నన్ బెరలేచి నైరిచే
నిన్నెయిఁ జంపఁ జేయఁ దలఁ♦పెట్టుట కేమి కతంబు? యెమి లో
భమ్మును బొందెనో సగతు♦వాతను న న్నకఁ ద్రోసి రాఘవా? 334

ఉ. చంపుము వాలి నంచు నిను♦ సత్త్వనిధానా యటు వేఁడినన్ను నో
పింపను వాలి నంచు మును♦పె ట్లెఱిఁగించితిఁ గాదొ యిట్లు లే
నింపుగ నెప్పటట్ల యిట♦ నే పడియుండెనె? యేటికయ్య నన్
బంపుట చావుఁ దెబ్బలకుఁ♦ బొ మ్మొసరించుటకా మహామతీ? 335

రాముఁడు సుగ్రీవునితోఁ దాను వాలిం జంపమికిఁ గారణము చెల్పుట.

కం.అని కరుణంబుగ దీనతఁ, బనపురవిజ ననియె రామ♦భద్రుం డోనా
యన యేటికిఁ గోపించెదు, వినుమీ నీ దివ్యశరము♦ విడువనికతమున్. 336

కం.ఆహవమున భయసునఁ బొడువునఁ, జూపున వేషమున నడక♦నాంపునఁ గాంతా
లాపంబుల స్వపమున ధృతి, యాపింపఁగఁ దుల్య లిసువు♦రుఁ బో రనఘా. 337

కం.కావున మీయిరుప్రులలో, నేవాఁడో యింద్రతనయుఁ♦ డెఱుఁగఁగలేమిఁ
జీవాంతకభోగాశుగ, మే విడువన చుమ్మి నిక్క♦ మియ్యెడ హితుఁడా. 338

ఉ. ఎప్పుడు రిక్త వోపదు క♦పీశ్వర మత్కరముక్తసాయకం
బిప్పుడు మీపయిఁ విడువ♦ నెవ్వరిఁ ద్రుంచునొ మూలనాశనం
బుప్పతిలంగ ని స్సగుఁ♦ నొప్పమి పుట్టును గాదె యంచు నే
నప్పుడు బోణముఁ♦ విడువ♦నైతి శమింపుము మిత్రరత్నమా. 339

కం.అరయమి లాఘనమున మ,చ్చరమున నినుఁ గూల్తునేని ♦ జగములన్నెల్ల
హరింపరఁ శాశ్వతముగ నా,గురుమూహ్యము పిల్లతనము ♦ కుదురుగ నిలుచున్. ౩౪౦

కం.దత్తాభయఘాతంబు మ,హత్తరపాపం బటంచు ♦ సంగరు ప్రాయ
శ్చిత్తంబు లేదు చానికిఁ, జిత్తంబునఁ దలంపు మింత ♦ స్నిగ్ధజనాఢ్యా. ౩౪౧

కం.సౌమిత్రి నేను సీతా,భానయు నీచేలిలోసి ♦ వారము సీవే
లీమహితవసంబున మా, కోమహితగుణాఢ్య దిక్క ♦ ప్రాణము మాగ్గన్.

ఉ. నమ్ముము నన్ను మిత్రమను ♦నంబున సందియ మందఁబోకుమీ
పొమ్ము మఱొక్కమాటు సుర♦పుంగవపుత్రునితోడఁ బోరఁగా
నిమ్మరి యేదియో గుఱుతు ♦ నే నెఱుఁగంగ ధరింపు మేన, మా
ర్తిమ్మున మచ్చకాభిహతి ♦ ధారణిఁ గూలఁగఁ జూచె దాతనిన్. ౩౪౩

కం పెల్లుగను బూచియున్నది, యల్లదె గజపుష్పలతిక ♦ యది సౌమిత్రీ
తెల్లముగా నీ వానర,ల్లభుకంఠమున నేర ♦ నైన్రుము యిపుడే. ౩౪౪

కం.అనవుడు సౌమిత్రియు చా,నిని గొని చనుదెంచి నైరి ♦ నీరజహితపు
త్రునిమెఱ విపరీతంబుగ, ఘనలాశాయుర్నూర్యకరణిఁ వెలుఁగనన్. ౩౪౫

తే. సంజవేళ బలాకనం♦చయముతోడ, నొప్పు మబ్బువిధంబున ♦ నొప్పి యతఁడు
రామవాక్యంబునను భృ♦శాజులంగఁ,జనియెఁ గిష్కింధకును రాఘ♦వేంద్రుతోడ.

రాముఁడు సుగ్రీవాదులతోడఁ గిష్కింధయొద్దకుఁ బోవుట.

సీ. మిత్రసుతుండు,ను♦మిగ్రాసుతుండును, గనకు మున్నున్నుగాఁ ♦ జనుచు నుండ
నలసీలవాయుసం♦చనలారనావుక,వానరుల్ వెన్నంటి ♦ వచ్చుచుండఁ
గాంచనభూమీశ♦ఘనశరాసనమును, సర్కాభబాణంబు ♦ లమరఁ గేల
సట సటఁ బుప్పొ♦రాలంబికుజాళి, నిగ్గులోదకిగ్రసం♦సికరమునను

తే. సుందరము లైనకందరి♦బృందములను, మంజుసమంజుల♦కుంజములను
వికిరినికరసమాకులో♦ద్గీఫములను, వాటములు నెసగిరికూట♦వాటములను.౩౪౬

కం.మొగిపులతో నైనార్యపు,జగియాకులతోడఁ దమ్మి♦సెంగల్వలతో
పగ మీఱెకిలియకకులతోఁ, జగు తోఁడములు నొప్పి ♦ కొలఁకులు♦దాఁటుల గనుచున్

కం.కారండవకాండంబులు, నారా ములు నంసములు ♦ జలపక్కటసం
వారములుఁ జక్రవాకము, లారఁగ ధ్వనిచేయఁ గని జ♦లాశయతటులన్ ౩౪౮

కం.గుట్టల మెట్టల మదిలోఁ, బట్టుపడిగు లింత లేక ♦ తమఁ బిచ్చికిను
న్బట్టుల మేయుము లేఁతలు, నెట్టన నిహరింపఁ గనుచు ♦ నిండుముదమునన్ ౩౪౯

చం.ననముస జంగమాద్రు లస ♦ వారిధరాభము లైతి రాకముల్
గొనకొని వే కలంచుచును ♦ గూలములం దమ తెల్లకొమ్మలా

దునియలు గాఁగఁ ద్రోయుచును ♦ దుమ్ములు నెత్తినఁ జేల్లుకొంచు నొం
టిని విహరించుచుండెడి య♦నేకపరత్నము లుండఁ జూచుచున్ 3౫౯

క.చనుచు హూటూహూటినడకలఁ, గని ద్రుమషండంబు వనముఁ ♦ గాకుత్సుం డ
ఱ్ఱునిపట్టి కిట్టులనియెం, దనమది కవ్వని మహోద్భ♦తంబు ఘటింపన్ 3౫౯

ఉ. ఉప్పర వీదిఁ గార్మ్ముగులు♦నొప్పున మిక్కిలి కారుఁగొంచు నా
చొప్పున నెల్లెడఁ నిగిడి ♦ సుందర మైనయనంటిచెట్టులుఁ
దొప్పలుదోర త్రై కడుఁ గు♦తూహలముఁ సమకూర్చె మిత్రమా
చెప్పఁగదయ్య యే మిది వి♦చిత్రము నాకుతుఁబు దీరఁగన్. 3౫౩

క.అని యడిగిన నడమచునే, యినజుం డి ట్లనియెఁ గన్మ♦హిష్ఠారామం
బునకథ యిది శ్రీమనాశన, మనఘమునినవనంబు సత్క్ష♦లాంబుయుతంబున్. 3౫౪

ఉ. సప్తజనాఖ్యు త్రైనమని♦స్తత్తము లేడ్వు రధశ్శిరస్కులుఁ
బప్పులు నేడునాళ్లఁ బవ♦నంబును మెక్కుచు నంబుశాయు త్రై
సప్తశతంబు లేండ్లిచటఁ ♦ జల్పి మహోగ్రత ముగ్రనిష్ఠఁ దే
వవ్రతాయద్యుతుల్ చనిరి ♦ స్వర్గిదముఁ జేర శరీరయుక్తు త్రై. 3౫౫

క.వారలమహిమను ద్రుప్రా, కారానృత మిన్వీనంబుఁ ♦ గాసఁగనే బృం
దారకవనుజచయంబులు, నేరవు సుమ్మీ మృషాల ♦ నిర్భరభీతిన్. 3౫౬

క.చొర విందుఁ బఱుపులేఁ నన,చరములునేఁ జొచ్చె నేని ♦ సంభ్రమమతిచేఁ
దిరుగుచు నుండెడు సందే, నరనరి వెలి రా వ వెన్ని ♦నాళ్లకు నైనన్. 3౫౭

క.భూమణిశింజితముం బరి,తోమణకరగీతవాద్య♦తూర్యంబులు న
ద్భూషణములతో శాత్రవ,శోషణ వినవచ్చు దివ్య♦సురభియు వీచున్. 3౫౮

క.త్రైతాగ్నులు వెలిఁగెడి సట, వాతచయోద్భూతధూమ♦వారము కుజసం
జాతాగ్రంబుల సదిగొం గ,పోతాంగారుణముచిం బ్ర♦భూతం బయ్యెన్. 3౫౯

క.ధూమచయాన్వితమస్తక,సీమల నేతద్వనీవి♦శిష్టాననిజ
స్తోమంబులు ధారాధిర,ధామయుతవిదూరజాత♦ధరములఁ బోలెన్. 3౬౦

ఛం.అనుజనితోడ సమ్మునుల ♦ కంజలి సేయుము ధర్మశీల యి
మ్మునులకు మ్రొక్కువారలకు ♦ మూఁడ దొకింతియు జేయరోగ మిం
చన ననుజుండఁ దానును స♦మంచితభక్తి నమస్కరించి చ
య్యన సది దాటి ద స్వర్గప్ర♦యాణము పోయి యటం గనుం గొనెన్ 3౬౧

తే. వాలిపాలితకిష్కింధ ♦ భద్రస్థాక్తి, యిట్లు రామానుజాగచ♦రేశయుక్తి
నుదితసమున్నగ్రతేజం డ♦నూనశక్తి, మరలఁ జనుదెంచె శత్రుసం♦హారణరక్తి. 3౬౨

క.ఈనీతి నెల్లగును భూ,కారితనూజాతపన్న♦నాంతికమున దు
స్తారణ్యతలముసఁ భూ,మీసుహపాలీపినద్ధ♦మేదిని నిలువన్. 3౬3

→ రాముఁడు సుగ్రీవునకు భయము పాయ నుత్సాహోక్తులు చెప్పుట. ←

ఫీ. అంత సుగ్రీవుఁ డత్యంతరోషంబున, నలుగడ లట్టెత్తి ♦ కలయఁ జూచి
ర్ధుయధూతరఃపుర♦స్సరవారిధరగర్జలను బోలుగర్జలు ♦ నినిచి బాల
తరణితుల్యుఁడు ప్రియా♦దపహు రాముని ఁజూచి, హరివాగురావృత♦యరిత్రరక్షి
తంబు కిష్కింధప♦త్తన మిద్ది యే సుమ్ము, వచ్చితిమిందు నో♦వాసవాభ

తే. మున్ను వాలిని జంపెద ♦ నన్నప్రతిన
నఫలముగఁ జేయ నిదియ చూ ♦ సమయ మయ్యె
లతికలకు వసంతాదికా♦లంబుగతి
ననిన రఘురాముఁ డిట్లను ♦ నర్కజునకు. ౩౬౪

ఫీ. సౌమిత్రి నీకంఠ♦సీమను గూర్చిన,గజపుష్పచిహ్నంబు♦కతన నీవు
చుక్కచాలుల నొప్పు♦సూర్యుచే భాసిల్లు,విపరీతగగనంబు♦విధముగాఁగ
వెలిఁగెదు వాలిచేఁ ♦ గలుగునీభయ మెల్ల, బాణ మొక్కంటన ♦ పాపువాఁడఁ
గానింపుము భ్రాతృ♦కంటకు నవ్వాలి, నంతతో నా డంత ♦ మందుఁ జుమ్ము

తే. నుడు లి వేటికి నాకంటఁ ♦ బడ్డియు వాఁడు, మరల జీవంబుతోడుత ♦ మరలెనేని
యుప్పు డేమైన దూషింపు♦మనఘుచరిత, యంతకును గర్హ్యసేత న్యా♦యంబుగాదు.

కం. కన్నారఁ జూచితివిగా, మున్నాసాలంబు లొక్క♦మొగినే డిలపై
మన్నారాచంబునఁ బడ, నన్నెఱఁ దలపోయు వాలి ♦ హతుఁ డోట కిటన్. ౩౬౬.

కం. ఎన్నివివత్తుల మునుఁగుచు,నున్నత వరధర్మలోప ♦ మొల్లమిఁ గల్లక్
ము న్నన్నఁ డాడ నిక నే, నెన్నం డాడంగఁ బోవ ♦ నిది నిజ మనఘా. ౩౬౭

చం విడువుము సంభ్రమంబు నెఱి♦వేచ్చెద నాదుప్రతిజ్ఞ వానచే
మడుగులను నస్యవంతముగ ♦ మానుగనిం ద్రుఁ డొకర్చుభంగి, లో
జేడియకు మెట్టిగర్జ బల♦శాసనసూనుఁడు విన్నమాత్రనే
యుడుకుచుఁ బోర్కిక్ నడచు♦నో యెయినరింపుము యట్టిగర్జలన్. ౩౬౮

ఉ. క్రచ్చఱి ధైర్యశాలి జిత♦కాశి పరాక్రమనాశి వాలి ము
న్నొచ్చినవాఁడు గాఁడు త్వద♦నూనబలంబున నట్లు గావునన్
నచ్చు నవశ్యమిందు, నన♦వారిజనేత్రలగోష్ఠి నున్నచో
హెచ్చును గాదె దుగ్ధద మ♦ట్టివివేకికి వానరోత్తమా. ౩౬౯

కం. శూరులు వైరికృత తిర,స్కారంబును సైఁపలేరు ♦ స్వబలము హీర్కి
నారీజన సన్నిధి నీక, వారిదురాగ్రహముఁ జెప్ప♦వలయు నె చెప్పుమా. ౩౭౦

→ సుగ్రీవుఁడు వాలిని రణంబునకుఁ బిల్చుటకై సింహనాదముఁ జేయుట. ←

కం. ఇటు పలికిన రామునిప్ర,స్ఫుటవాక్యము లాలకించి ♦ సుగ్రీవుఁడు ది
క్పటలస్ఫోటముగా గళ,రటనము స్ఫూర్జధ్వనిభంబు ♦ రహి నెఁగించెన్. ౩౭౧

ఉ. గుండె లగల్చుకీశపరు♦క్రూరవిరావము నాలకించి గో
కాండ మరాజకావనిని ♦ గర్వితశత్రుభటుల్ పట్టరాగ వే
తండసుయూన లార్తిని య♦ద్గాయధ లై పరువెత్తినట్లుగా
రెం డొకతోనఁ బోవక గ♦ర్దిష్టజసంబుసఁ బాఱె దిగ్భ్రమన్. 322

కం.సంగరభగ్నము లైనతు,రంగంబులగలిని బఱచె ♦ రయమున మృగముల్
నింగి విడి పడియె ధరణిఁ బ,తంగంబులు క్షీణపుణ్య♦తక గ్రహము లసన్. 323

కం జీమూతభయదగర్జో,ద్దామగభీర్భటుని రవిజు♦ధ్వానం బెసఁగెన్
భీమానిలహతిచంచలి, తామితకల్లోలవార్ధి ♦ కాన్మేడిత మై. 324

యుద్ధమునకుఁ బోవుచాలిని దార యడ్డగించుట.

తే. సర్వభూతప్రకంపన♦శక్త మైన,తరణిసంభవుగర్జ శు♦బ్ధాంతనిభుఁడు
వాలి వినినంత మన మెల్లఁ ♦ దూలిపోయె, దుస్సహం బైనవికినుక స్ర♦ దుర్భవించె.

తే. అధికగోమహరీతస♦ర్వాంగుఁ డగుట, సంజకెంజాయ లీ నెడ♦శక్రసుతుఁడు
సోపరాగసహస్రాంశు♦గోజ నవుసు, కానఁబడిగొను దేజోవి♦హీనుఁ డగుచు.

తే. వికటదంష్ట్రాకరాళుఁడు ♦ ప్రకటకోప,భారమునఁ బ్రజ్వలద్వహ్ని♦భాతి వెలిఁగి
నలినములు వీఁకి నైన మృ♦ణాళయుక్త మైనమడుఁ గిన నుండె వి♦హీనకాంతి.

చం.చటులమహారవంబు తన♦జానుల నించుక సోఁకినంతనే
పటపట సంఘ్లు గీటుచును ♦ బాదతలాహతి భూమి బ్రద్ధ లై
స్ఫుటితము గాఁగ వాలి చనఁ ♦ దోయజలోచన తార యడ్డ మై
స్ఫుటతరసౌమ్యగంబు మదిఁ ♦ గొంపిరిపోనఁగఁ గౌఁగిలించుచున్. 327

కం.కల్యాణోదర్కంబుగఁ, గల్యాశి వచించె ధీతి ♦ ఘనసంభ్రాంతిన్
గల్యంబుగ రే ముడిచిన,మాల్యముఁబలె విడు డురస♦ఫూగతరుషమునన్. 328

కం.అరుణోదయ మైనను నీ, వరుగంగా వచ్చుఁగాని ♦ యనిక్రే యిపుడే
యరుగవు నీ కనుపానము, నరికిని గౌరవము కల్గ ♦ నరయము బుద్ధిన్. 329

చం కదనము సేయ నిష్ట చనఁ ♦ గాన్యముగా, దిటు లంటకుం గతం
బిది యని చెప్పెదన్ రవిజు ♦ డింతకు ముష్ణ భనవ్యలోక్తిఁ
బసపస మయ్యుఁ బాఱకయును ♦ సన్నవిహీనత, నింతిలోఁ బ్రీ
కోచుకక నిన్ను యుద్ధమున♦కుఁ ధృతిఁ జొరుట శంక తోఁచెఁ గాన్. 330

కం.ఆరోప్యవిధముఁ జూడఁగఁ, బే రొప్యబలంబు చూము ♦ పెనుజతనము సా
ధారణముగఁ దోఁపదు పెనుఁ,గాఱణ మెది యేని గిలుగఁ♦గా నోపుఁ జుమీ

కం.ప్రా పెన్వేఁడు లీకయు యి, ల్లప్పుడఁ జీనుదేఁ పనుగు ♦ నెంతు బలిశపుం
గ్రొవ్వు దొలంకొనక యుండిన, నాపగిదిఁ గళిసనాద ♦ మడఁగించెఁ డిసే. 331

కం తెలివియు నేంపు సతనికిఁ, గలిగినయవి పుట్టుతోన ♦ కానఁ బరీక్షో౨
తులశుద్ధునితోఁ బొంతఁ గా, కలఁతుల మది నమ్మి యాఁతఁ ♦ డరుదే డనికిన్. ౩౮౪

సీ. ఆకథ యంతయుఁ ♦ బ్రాఁజేశ మున్నచే, పసతుంగదునిచేత♦వినినదాన
నతఁ డరణ్యంబున ♦ కరిగి తా నచ్చుచు, వేగులు చెప్పఁగా ♦ వినియె నంట
విను మయోధ్యాధిపు♦తనయులు వీరులు, రాఘవుల్ సమరిచు♦ర్జయులు వారు
రామలక్ష్మణులు చు♦రానవం బగుబుశ్యమూకంబు సీదుత♦మ్మునికిఁ గోడు

తే. పడఁగ వచ్చినవా రంట ♦ వారిలోన, నాముఁ డహితసమూహాని రాముఁ డతుల
విలయసమయప్రతాముఁడు ♦ వినుతకీర్తి,ధాముఁ డుచితానుచి ♦ ళ్ళసీముఁ డధిప. ౩౮౫

ఉ. సాధులవాసవృక్షము, ప్రశస్తమహాగతి చూర్ణకోటికిఁ,
బాధితపాళి కాశ్రయము ♦ బంధుజనోత్కికి నేకపాత్ర, వ
రాధితశాస్త్రలోకికవ♦ర్తనిపచ్ఛుభశీలి, సల్లభా
భూధర మెల్లధాతులకుఁ♦బోలె గుణం ♦ క్లృప్త [illegible] ౩౮౬

కం జనకుని సూనృతివాదిని, నొనరింపఁగ ♦ [illegible] ♦ ముగ్ధలనిలో
సని చూడ్కి యుతోఁడి మహో,ద్యనిఁ బోఁడి [illegible] ♦ మోసము ౩౮౭

కం నీనేన మెఱపొడుపఁగ, నే నాడెనఁగా నాను ♦ నిపుణ [illegible]
బూనకు నామాట [illegible],మీ నాఁడు [illegible] చాలు ♦ ౩౮౮

ఉ వీనఁడు ధన్య నాము నెడ ♦ వేనములరిము సుగ్రు మో
దారిని నాకుఁ దోఁచినఁదు ♦ పాయముఁ జెప్పఁ వినుండు
నేరిమి సఖ్య మగ్ని ఘటి♦యించుము, రుంగిటు [illegible]
గానిపిసూను సిల్పము, [illegible] ౩౮౯

కం నామనవి వినుము సీతా,రామలతోఁడి ♦ భాగ్యము సీకుఁ
ధీమహితుఁడు సీతమ్మని♦ మచ్చిరకిం [illegible] ♦ ౩౯౦

ఉ. ఒక్కఁడె సీకుఁ గమ్ముఁగు, ♦ [illegible] చానిసుల్య నిం
దొక్కనిఁ జూపుమి♦ గసవిని♦ యుండెని, సీమిసంకవాఁ
డొక్కఁడ కాఁ, బనుసు సిట ♦ నుం [illegible] నుస్నఁ, జూఁపుమా
కక్కసపుంగనంఁ♦బొలఁతి♦గాదు సు [illegible] ౩౯౧

ఉ. తమ్ముఁడు గాఁడె నీ కతఁడు ♦ దా [illegible] నాఁ డొక్కఁ గి
ర్భిమ్మునఁ గాఁ పుట్టితిరి ♦ బం [illegible] సీకు సలుపు నా
నమ్మక మట్ల లాఁటఁ ద్వనఁ♦ [illegible] ౩౯౨

ఉ. నీహితురాల నే ననుచు ♦ నెమ్మది నమ్మిన వేని నాపయిన్
స్నేహముకల్మి నాప్రియము♦ చేతియు నీకు నభీష్ట మేని యా
ద్రోహము మాను, తమ్ము నెడఁ ♦ దోరపునెయ్యముఁ జూపుమీ, వృథా౭
పోహము గాదు, నీకు నిది ♦ యొక్కటె మార్గము లేఁడి కేదియున్. ౩౯౩

మత్తకోకిలము. ఆలకింపుము ప్రాణవల్లభ ♦ యాగ్రహంబును మానుమీ
కేలి నోడ్డుచు విన్నవించెదఁ గీర్తి యుక్తముఁ బథ్యముఁ
మేలు గాదు విరోధ మూన న♦మేయవిక్రముతోడ దం
భోళిసాధనతేజుతో రఘు♦ముఖ్యుతోడ నెమింపుమీ. ౩౯౪

కం.విధువదన తారహిత మీ, విధమున నెంతయు వచింప ♦ వీనుల నిడఁ డా
బుధపతితనయుం డోరా, విధి మూఁడిన మర్త్యుఁ డేల ♦ వినుఁ బ్రిహితోక్తుల్.౩౯౫

వాలి తారకు సూధానము జెప్పి యుద్ధమునకుఁ బోవుట.

ఉదార మేఘో, దక నఖస్ఫు తతార ♦ తతనీతికథా
లాడఁ బరి శే, రార్ తృజుఁడు కినుక ♦ నంగన కనియెన్. ౩౯౬
ముఖ యి టాడఁ డి నే? తమ్ముఁడా హాఁడు? ని
భమాఁ ఱుఁ డగు ♦ సింహోర్భటుల్ చేసి స్రో
యుద్ధమునకుఁ ా బిల్వ విద్వేషి యై
ంసు? శూరుఁ ♦ తీ పోకో ప్రాణముల్? ౩౯౭
జి టొరిమున వెన ♦ యిడని♦దుర్జనులకుఁ
ను రిభవము సహో ♦ భవ్యము మృతియో ౩౯౮

కం.తానకె శూరుం డనఁ మానక గర్జిం ననికి ♦ మహితారభటిన్
నే సఁకె హీనుఁడ నఁకె నీనీ సెరింప నెఁ ♦ వచ్చెనె వ్రాతల్. ౩౯౯

కం.రాముఁడు నోకపకారము, ఘటియించు నతఁడు ♦ భయపడకుము ధ
ర్మామితరతుఁడు కృతజ్ఞుఁ, డెమ్మాత్మారిణముగ ♦ రక్షింపించు ననున్. ౪౦౦

చం.మరలుఁడు మానినీచయము ♦ పతీమణి నీవు, నావయిన్
దిర మగుభ క్తిసంపదను ♦ దెట్టిభయ మే నెఱుంగుదున్
తురమున కేగి నీపుఁ ♦ దో మణించి వచ్చెదం
దరుణిరో ప్రాణముల్ గొనను ♦ నొంచెదఁ గాశ్యపుష్టులన్ ౪౦౧

ఉ. క్షీణపరాక్రముం డతఁడు ♦ నే నెడఁ బాసిన నేర, నా
ప్రాణము మీఁద నొట్టిడుదు ♦ భామి జయంబుఁ గోరి నా
జాణ ప్రదక్షిణించియు భృ♦శవ్యధ [illegible] ర్చి ప్రార్థనీ
పాణిజు మంత్రపంతరుగ ♦ [illegible] స్త్రీయుఁ [illegible] ౪౦౨

తే. అంతిపురమున కరిగె నా♦యంబుజాక్షి, యూరెలుంగునఁ జెప్పుచుఁ ♦ దూర యిట్లు
మరలి గృహమున కేగఁగ ♦ హరివిభుండు, నిస్తులాగ్రహమునఁ బురి ♦ నిర్గమించి.

వాలి సుగ్రీవుల ద్వితీయయుద్ధము.

సీ. నిబిడరోషంబున ♦ నిట్టూర్పు విడుచుచు, శత్రుదగ్ధనకాంక్ష ♦ నకలదిశలు
కలయంగఁ బరికించి ♦ కనియె దీప్తానిల,ధాము నవష్టబ్ధ ♦ హేమపింగ
ళుని సూర్యపుత్రునిఁ ♦ గని సముత్సాహి యై, చేల చక్కఁబిగించి ♦ చాలఁ గినుక
ముష్టి పై కెత్తి స♦మ్ముఖముగఁ జనఁ దన, కెదు రేగుదెంచెడి♦ హేమమాలి
ఆ. వాలి నంశుమాలి♦పరతనూజుఁడు గాంచి, యెదురనడిచె నదరు ♦ బెదసు లేక
తనకు నభిముఖముగఁ ♦ జనుదెంచుతమ్మునిఁ, గాంచి యీసు పెంది ♦ కడకఁ బలికె.

మ. ఇదిగో సన్నిహితాంగుళీకలిత మా♦నీముష్టినిం జూడరా
భిదురంబో యన నీపయిం బడుచు ని♦ర్భేదించు ని న్నిప్పుడే
చెదరంబొఱికు మన్ననాతఁ డిదె ము♦ష్టిం జూడుమీ నీతలం
జిదియం గొట్టిన నొక్కపోటునన యు♦ద్భీణప్రతాపోన్నతిన్. ౪౦౫

చం. అనవుడుఁ గ్రుద్ధుఁ డై కదిసి ♦ యట్టి ప్రగాఢపుముష్టిఁ గొట్టినన్
దనువుసఁ గొండనంకవలెఁ ♦ దద్దయు నెత్తురు గాఱి సూర్యజుం
డును నొకసాలముం గొని క♦డున్వడి దిర్దిరఁ ద్రిప్పి మోఁదె నా
ఘనబలశాలి వాలి తను♦కంపము పెంపున విహ్వలింపఁగన్. ౪౦౬

కం. గురుభారసమాక్రాంతము, తరణి మహావాతనిహతిఁ ♦ దరలెడిమాడ్కిన్
హరిసుతగురుసాలహతిన్, హరిహయనందనుఁడు వణఁకె ♦ సతివికలుం డై. ౪౦౭

చం. అనిలసుపర్ణవేగులు మ♦హాబలశాలులు వాలిసూర్యజుల్
ఘనతరవర్ధమానదృఢ♦కాయ లజయ్యు లమిత్రమర్దనుల్
గొనగొని బీఱుపోక వెఱ♦గూడక యోటమి లేక యంబరం
బున రవిచంద్రబింబముల♦పొల్పున నొప్పిరి యుద్ధధారిణిన్. ౪౦౮

కం. గురుబలవీర్యయుతుం డగు,హరిహయసుతుశౌర్య మంత♦కంతకు హెచ్చెన్
హరితనయుశౌర్యసారము, దరతరమ పటుత్వ మెడలి ♦ తఱుఁగం జొచ్చెన్. ౪౦౯

తే. పాకశాసనసుతుచేత ♦ భగ్నదర్పుఁ, డయ్యుఁ బరిభూతవిక్రముఁ ♦ డయ్యు రోష
మునను దెలఁకేగి లాఘవం♦బునను భాస్క,రాత్మజుఁడు పోరుచుండె న♦నంతశక్తి.

కం. సామర్షణవేగిత ము,ష్టాముష్టిఁ గరాకరిఁ ♦ సంగర తరువులఁ
హేమాహేమిం ల్వోరిరి, కామముగఁ బదాపదిఁ ♦ నఖానఖిఁ దిరు లై. ౪౧౧

ఉ. ఒండొరులఁ వెసం గదిసి ♦ యుగ్రతఁ దాఁతురు వ్రేటుకోటిచే
నొండొరులం బడం దిగిచి ♦ యుర్విని నొంతును గాఢముష్టిచే

నొండొరులఁ ముఖాముఖి స♦ముద్ధతిఁ దాఁకుదు రిద్ధపీర్యులై
భండన మిట్లు వారలకు ♦ వర్తిలె వాసవసూత్రయుద్ధ మై. ౪౧౨

కం.బల మతి క్రమక్రమంబుగ, బలరిపుసుతుఁజేత ఘాత♦పడి సుగ్రీవుం
డలసి పరికించు మతి మతి, సలుదిక్కు లు నేలఁ జూచు ♦ నలిగులి యగుచున్. ౪౧౩

రాముఁడు వాలిని నేలఁ గూల్చుట.

ఉ. భూరితరార్తిఁ జొక్కు రవి♦పుత్రుని దుస్థితిఁ జూచి యుగ్రతే
జోధనుఁడయ్యమూర్తి యరి♦సూదనదత్తుఁడు రామచంద్రుఁడుక్
ఘోరశరంబు వాలివధ♦కుం దగుదానిని దీసి సంధివ్వటం
కారము మీఱి వింటను న♦ఖండజవంబునఁ గూర్చె దిక్షుఁడై. ౪౧౪

కం.ఆజ్యాతిలఘోషణమున, ద్యోజ్యాస్థలిఁ దిరుగు వనఖ♦గోత్కరమృగముల్
ప్రాజ్యభయాధీనములై, త్యాజ్యముగ నిజాయనాళి ♦ యటనిం గూలెన్. ౪౧౫

కం.దంభోళిభయదరవసం,రంభంబునఁ బిగుసు నా ని♦రస్తశరం బా
జంభారితసూభవభుజ,జృంభణ మడఁగంగ వాస్♦సీమం నాఁటెన్. ౪౧౬

కం.ఆశరమిటు నిజవక్షో,దేశంబున నాట రాక♦తిథి నియమందుక్
నాశితశక్రధ్వజ మనఁ,గా శతమఖసుతుఁడు గూలె ♦ గతసత్త్వుం డై. ౪౧౭

ఉ. ఘోరకుఠారధారి ధరిఁ ♦ గూలినవృక్షముఁబల్లు వాలి త
త్ఘోరశరాహతిఁ బసుధఁ ♦ గూలుటయుఁ బడిఁ జోద్యపాట్టుగా,
ధారిణి తేజఁ బాసెఁ గము♦దప్రియహీనజనభంబుమాడ్కి; నా
వీరుఁడు నేల వ్రాలియను ♦ వీడఁడు తేజము విక్రమానువల్. ౪౧౮

కం.వాసవదత్తం బగుత,ద్భాసురమణిఖచితకనక♦దామనరము తే
జోఽనుపరాక్రమలక్ష్ములు, వాసవి నెమ్మేన నిలిపి ♦ భాసిఁ జేసెన్. ౪౧౯

తే. మేలికాంచనమాలిక ♦ మేన వెలుఁగ, వాలివిక్రమశాలి యా♦వేళ వెలిఁగె
సంజకెంజాయ రంజిలు♦జలధరంబు,తోడ నీడను నొప్పి యే♦జాడఁ జూడ. ౪౨౦

కం.భర్మాంచితమాలికతో, మర్మోద్ఘాటంబు సేయు♦నుహితశరముతో
నిర్మల మగుదేహముతో, స్వర్గాహిపసుతుండు మూఁడు♦నన్నెల నొప్పెన్. ౪౨౧

తే. వీరునకు వాలి కహితసం♦హారునకును, స్వర్గమార్గప్రభావన♦శాలి యైన
రామకార్ముకమున్నా♦రాచవరము, పరమగతికారణం బయ్యెఁ ♦ బ్రథనమునను.

సీ. విగతార్చి యైనట్టి♦వీతిహోత్రుఁడువోలెఁ, గల్పాంతపతితభా♦స్కరుఁడువోలె
సుకృతంబు సమసిన ♦ సురలోకమునను౦డి, యవనిపైఁ బడినయ♦యాతివోలె
నామ హేంద్రునిమాడ్కి ♦ సతిదురాధర్షుని, శక్రునిఁబోలె స♦సహ్యబలుని
వారివిపులోరస్కు ♦ వారివిశాలాక్షుని, నీప్తనవను మహ♦దీర్ఘబాహుఁ

ఆ. దన్నుఁ గూల్చి పట్టి వర్పితు మెచ్చుచు, నతనిఁ జూడఁ గోరి ♦ యల్లనల్ల
దెపలు చూచు వాలి ♦ దృఢపరాక్రమకీలి, దాసె రామవిభుఁడు ♦ తిమ్ముతోడ.

వాలి రాముని దూషించుట.

కం. ఇటు తను డాసినరాముని, బటుతరవిక్రము సుమిత్ర♦పట్టిం గని ప్ర
స్ఫుటధర్మయుతము మృదువును, గటువును నగురీతిఁ గీశ♦కాంతుఁడు పలికెన్. ౪౨౪

శా. రామా నీవు సదేంద్రపుత్రుఁడవు శౌ♦ర్యజ్ఞానసంవేదివిన్
స్థేమశ్రీనిధివిం గులీనుఁడవు స♦త్తేజుండవుం గీర్తికిన్
ధామీభూతుఁడ విట్టివాఁడ వయి యు♦ర్వ్యక్షోణిలో నేను మా
ర్కోమై యుండఁగ నన్నుఁ ద్రుంప గుణ మే♦మో దాని భావింపుమా. ౪౨౫

కం. రాముఁడు కరుణాజ్ఞానో, ద్భాముఁడు జనహితరతుండు ♦ తతకారుణ్యశ్రీ
ధాముఁడు సమయజ్ఞుఁడు నని, నీనుహితతయశెంబు భూత♦నికరము పొగడున్. ౪౨౬

చం దమము శమంబు నోరిమియు ♦ ధైర్యము స్థైర్యము సత్యముం బరా
క్రమమును వెండి దండ మప♦రాధులయందున యివ్వి రాఘవా
సమచితసద్గుణంబులు ర♦నాపతులం దని నేను నమ్మి జ
న్యమునకుఁ దార వచ్చినను ♦ నాఁడఁగ వచ్చిలి నిందుఁ జచ్చితిన్. ౪౨౭

ఉ. రాముఁడు సత్కులుండు గుణ♦రమ్యుఁడు నే నొరుతోడఁ బోరుచో
నే మని వచ్చు నాపయికి ♦ నే మని న న్వధియించు నంచు నే
నీమెయి నెంచి నీమొగ మ♦ పెట్టదొ నేఁగనియుండమిం జుమీ
యీమెయిఁ బోరి డాసితిని ♦ నియ్యెడఁ బ్రాణము ధారవోసితిన్. ౪౨౮

ఉ. వచ్చిక కప్పి యున్న పెను♦బొదిని బోలెడువాని, బూచిలోఁ
జిచ్చును బోలువాని. నృప♦ శేఖరధర్మసువేషధారి సా
నచ్చపుఁ బాపచాయసిఁ, గ♦ టా నిను మాయలమారి పంచు నే
నిచ్చఁ దలంప నైతి మతి♦హీనతచే నిటు లైతి రాఘవా. ౪౨౯

ఉ. నీమొగ మే నెఱుంగ, వినుఁ నీ ♦ కపకారము పట్టమందు నే
సీమను నేని యెప్పుడును ♦ జేసినవాఁడను గాను, గాలిలోఁ
గామము దీర నెయ్యెదయి ♦ కాయలఁ గూరిలు మెక్కు చుండుశా
ఖామృగ మేను, ప న్దునుమఁ ♦ గాదగ మే మొగుతోడఁ బోరఁగన్. ౪౩౦

ఉ. రాజసదన్వయంబున ధ♦రిత్రి జనియించి యధీశవేదుఁ డై
తేజున మీఁతి సంధియము ♦ దీరఁగ నెల్ల నెఱింగి యున్నఁ డీ
యోజను ధర్మవేషమును ♦ నొప్పగఁ దాల్చి యధర్మవృత్తుఁడై
భూజనతాఽహితంబుగను ♦ బూనునొ క్రూరపుఁజర్య సల్పఁగన్. ౪౩౧

తే. రాజకులమునఁ బుట్టితి ♦ రాను నీవు, ధర్మనంతుండ వనుకీర్తిఁ ♦ దనరినాఁడ
విట్టిక్రూరచరిత్రుండ ♦ వేటి కయ్య, పెద్దమానిసివలెఁ బెంపు ♦ పెరుఁగఁదిరుగ. ౪౩౨

కం. సామము దానము శౌర్యో, ద్దామత సత్యంబు ఓ మియు ♦ ధర్మము ధృతియుఁ
రామ యపరాధిపండము, భూమీధవగుణము లండ్రు ♦ బుద్ధిమదగ్ర్యుల్. ౪౩౩

కం. ననచరులము ఫలమూలము, లను దిని జీవించుమృగము ♦ లము మే మనఁగా
విను నీవో పురుషుండవు, మనుజనరుండవును బుద్ధి ♦ మాలితి వింటే. ౪౩౪

కం ఇలయో పసిఁడియొ వెండియొ, కలహింపఁగఁ గారణములు ♦ గా? నాదు ననీ
ఫలమూలంబులపై నా, సలు గొంటివె? వాని కొక్కొ ♦ చంపితి నన్నున్? ౪౩౫

కం. విను వయము దుర్వినయమును, ననుగ్రహము నిగ్రహంబు ♦ నను నివి వరుసఁ
గన నగుఁజూ సజ్జనచం, ద్రనభూమీపతులయం ద ♦ సంకీర్ణము లై. ౪౩౬

ఉ. రాజులు స్వేచ్ఛ వచ్చినటు ♦ రాదు చరింపఁగ, నీవొ యింద్రియో
ద్వేజకవృత్తిఁ గామ మెది ♦ వేళను ముఖ్యముగాఁగఁ గోపి వై
రాజచరిత్రసంకరము ♦ గ్రాలఁగఁ జాపపరాయణుండ వై
యాజికిఁ గాలు ద్రవ్వి మరి ♦ యూదఁ దలంపవు ధర్మహీనతన్. ౪౩౭

తే. అర్థ మార్జించుటందు మ ♦ ర్యాద లేదు, శ్రేష్ఠ యను మాట లేదు ధ ♦ ర్మంబునందుఁ
గామవృత్తుండ వగుచు ని ♦ గ్రహము లేని, యింద్రియము లీడ్చినట్లుల్ల ♦ నేగె దీవు.

కం. అపరాధము చేయనినను, విపరీతగతిఁ నధించి ♦ వికటశరమునఁ
నృపకుల ! యే మని చెప్పెదొ, యపవాదము లోవ సజ్జ ♦ నావళిపభలోన్. ౪౩౯

ఉ. చోరుఁడు ప్రాణిహింసకుఁడు ♦ సూచకుఁడుఁ గురుతల్పగుండు భూ
మీరమణఘ్నుఁడుం బిసిని ♦ మిత్రభిరామకులఁ వధించునా
క్రూరుఁడు నాస్తికాధముఁడు ♦ గోఘ్నుఁడు సగ్రజుకంటె మున్నుగా
దారగ్రహించుతమ్ముఁడును ♦ దథ్యము నారకవాసు లింబఱున్. ౪౪౦

కం. నినుఁబోల్ సుజనులు నాతో, లును గప్పురు తాఁక రెముక ♦ లును మాంసంబుఁ
దినరు మఱి వెండ్రుకల నే, చనికిం గొన రేల నన్నుఁ ♦ బరిమార్చితివో. ౪౪౧

తే. ఐదుగోళులజంతువు ♦ లందు రాను! యాఘనయు నేదుఁబంది తాఁ ♦ బేలు నుడుము
చెన్నుపిల్లియు వనునివి ♦ యనుమనిసిఘ్నులు, కపనిపతులకుఁ దగును భ ♦ క్ష్యంబు లగుచు.

కం. నాయెమ్ములు నాచర్మము, నేఁ కుమగఁ బరిత్యజింతు ♦ రెందు మనీషుల
నాయెఱుఁగుదు రెవ్వరు, నాశ్రయమె నీ కిట్టిసంచ ♦ కఖము జంపన్. ౪౪౩

తే. అకట సర్వజ్ఞ యగుతారా ♦ యాఁడినట్టి
సత్యవాక్యంబు హిత మల ♦ క్ష్యంబు చేసి

తెలివి మాలుట వచ్చి తత్ఫలము నిదిగో
ననుభవించుము నున్నాఁడ ♦ నగ్గకులుఁడ. ౪౪౪

తే. నీవు నాథుఁడుగా నవ♦నీశలంబు, పొలుచు చుంకు ననాథగా ♦ భూపనర్థి
క్రించుఁ డగుఘూర్ణపతి దాప♦రించి నట్టి,పరమశుభశీలుఁ బన్న ♦ ప్రమకవోలె. ౪౪౫

తే. నికృతిపరుఁడవు శఠుఁడవు ♦ నీచమతివి, దంభవిజితేంద్రియుండవు ♦ దశగ్రుండొ
పరమశీలుండు సుమహాను♦భావుఁ డతని,కడుపు చెడ నెట్లుపుట్టితి ♦ కతినశీల? ౪౪౬

తే. ఛిన్నచారిత్రకక్ష్యంబు ♦ శీలవినుత, స్థగమార్గాతివర్తియుఁ ♦ ద్వ్యక్షధర్మి
సృణియు నగురామహస్తిచే ♦ జిక్కి నేఁడు, కాలుఁజూడంగ వలసె♦ను♦త్కర్షనశత. ౪౪౭

తే. పెద్ద లెల్ల ఛీ ఛీ యనఁ♦బెంపు దొలఁగు,నిట్టియశుభ మయోగ్యంపుఁ♦గృతినొనర్చి
యేమి మొగమున సుజనుల♦యెదుటఁ బడెద, వేమి యందు నచించెద ♦ విట్టిపనికి. ౪౪౮

కం.మగతనమును నెఱపితి కద, తగవులకుం దిగని చూయు♦దాసీసుద్ధిపై
బగ గొన్నవిరోధులయెడ, మగతన మది లేద యెట్టి♦నుగవాఁడ వొకో. ౪౪౯

కం.నాకంటి కెదుటఁ బడి నీ,వే కలహము చేసి యుంటి♦వేనియుఁ ద్రుటిలోఁ
బోకలమారీ! నీకుం, జేకూర్పనె దుంతకొతు♦చే గౌరవమున్. ౪౫౦

కం.కనుచాటగునీచే మృతిఁ, గనవలసెఁ నేను శౌర్య♦కలితుఁడ నయ్యున్
దనివారఁ ద్రాని నిర్దిం,చిన ద్రాగుబోతు పాము♦చే జచ్చినటుల్. ౪౫౧

ఉ. నీకథ నా కొకింతయును ♦ నీ వెఱిఁగింపవు గాక మున్ను, నీ
వేకతనఁ దినేశసుతు♦నిష్టము సల్పఁగ న స్వధించితో
యాకపటాత్ము రావణుని ♦ నాజిని గొట్టి గళంబు కట్టి పె
న్వీకున నిందుఁ దేనె? పృథి♦వీసుతఁ దోడ్కొని రానె పూఁటలోన్? ౪౫౨

కం.పాతాళంబున దాఁచిన, శ్వేతనయఁ సాగరమున ♦ మఱుఁగుపఱిచినఁ
శ్వేతాశ్వతరిం బూర్వము, శ్రీతురగగ్రీవునట్లు ♦ చెచ్చెరఁ దేనే. ౪౫౩

ఉ. ఏ విబుధాలయంబుఁ జన ♦ నెంతయు నర్హుఁడు రాజ్య మేల సు
గ్రీవుఁడు దాయ గాన ననుఁ ♦ మృత్యువు గూర్చుట యొప్పఁగాక నీ
వీనికటంపుఁబుద్ధిని ♦ హింసితుఁ జేసితి విట్టిసేఁత లెలా
స్థానక! యుష్మదార్యనుఁగాఁ దగ దుగ్ర మహార్థ మూటఁజేసి. ౪౫౪

కం.పుట్టినవారికి నెప్పుడొ, గిట్టుట సహజంబు దాని♦కిఁ జనుపను నీ
కట్టిడిచేఁతకు నుస్తర, మెట్లు వచించెదవొ చూడుఁ♦మీ యుక్తి యెదేన్. ౪౫౫

కం అని నో రెండఁగ శరహతిఁ, దను వెల్లను నెరియ శాఖ ♦ తాళ్చఁగ లేఁకన్
గనుఁగొనుమ రాము నూరక, వనచరపతి యుండె విగత♦వరతేజం బ్రై. ౪౫౬

రాముఁడు వాలిదూషణములకు సమాధానముఁ జెప్పుట.

సీ. ధర్మార్థయుక్తము హి॥తంబును బరుషంబు, గా నిచేతనుఁ డయి ♦ కసి వచింపఁ
గాంతిఁ బాసినదిన॥కాంతునిపోలిక, సంబుధుల్ లేనిమే॥ఘంబరీతిఁ
జల్లారి యున్నవై॥శ్వానరుచందాన, సనసిపైఁ బడిపయో॥యగచ రేంద్ర
ధర్మార్థగుణసహి॥తముగ రాముఁడు పల్కు, ధర్మార్థకామవి॥ధంబ రొండె

తే. లౌకికాచార మొండెఁ బ॥లంబు లేక, బాల్యమున నన్ను దూషిం ♦ పఁ బలము గలదె
యడుగ వాచార్యసృష్ట॥ధార్యపరులఁ, బలుక నేటికిఁ గ్రోలిచా॥పల్యమునను?

సీ. శైలకాననవన॥సహిత నిధాయుర్వి, యిక్ష్వాకులదిగ నీ ♦ వెఱిఁగికొనుము
ఇందలిమనుజులు ♦ మృగములుఁ బక్షులు, బాలింప దూలింప ♦ వారె విభులు
ధర్మకామార్థత॥త్త్వజ్ఞుండు బుజశీలి, నిగ్రహానుగ్రహ॥నిపుణశక్తి
భరతుండు ధర్మలా॥భరతుండు దీనిని, బాలించు చున్నాఁడు ♦ వాలి నేఁడు

తే. సత్యము నయంబు వినయంబు ♦ శౌర్యమెసఁగ, పాలుపాల నసించునో ♦ కాలదేశ
వేది యతఁడి తదాజ్ఞచే ♦ విశ్వమునను, ధర్మరక్షణవాంఛ ని♦ స్తంద్రరీతి రశిర

కం. నేనును నుఱికొంటలు భూ, జానులు చరియింతు; మెఱయఁ ♦ సలుపఁగఁ జాలుఁ
బోసిని ధర్మంబరకును, నానిశ్చలధర్మశీలుఁ ♦ డనని భరింపన్? రశిగ

కం. మేము స్వధర్మము తప్పక, భూమిం గలధర్మహీన॥పురుషుల భరితా
ధ్వానుహీనమును దండించెద, మెచ్చి దోషంబు దీని ♦ నెఱుఁగం జెప్పుమా. ౪౬౦

ఉ. నీవును ధర్మముఁ॥ విడిచి ♦ నిష్ఠురకర్మకఠోరశాలి వై
యేవఱుఁగానిశత్రు నె ♦ యెంతయు ముఖ్యముగాఁగ జూచుచుఁ
భూవిభుసీఁదఁ దప్పిలివి ♦ పోలునె నీ కిది? నీచరిత్రముఁ
భావన సేయలేక గరు॥పంబున నన్యుల నేల దూఱఁగన్. ౪౬౧

చం. జనకుఁడు నన్న విద్యలను ♦ సమ్మతిఁ జెప్పినవాఁడు మున్నుఁ గా
వనచరపీఠ! ధర్మపథ॥వర్తులకుం దమతండ్రులే సుమీ
యనుజుఁడు సద్గుణాంచితుఁడు ♦ నెంతనశిష్యుఁడు నాప్తపుత్రుఁడఁ
దనయనియట్టివారు; వర॥ధర్మము నెన్ని ప్రమాణ మింతకున్ ౪౬౨

చం. తరుచర! ధర్మసూక్ష్ముని॥ధానము రాఁటకుఁగాఁ బ్రమోదినీ
వసులకు నీయఁగా, హృదయ॥వాస్తు పరీక్షచ యగాచగాఁదగున్
పరమగుభాతుధర్మములను ♦ బొగడుగఁ దాఁ దెలియంగఁ జాలు, నీ
తరమె యధావిధిం దెలియు ♦ ధర్ముశరీరము మాంసముద్దగిన? ౪౬౩

కం. వినుఁ నీవు చులుఁడవు నీ, కినుఁ మూఢులు చులమతులు ♦ ప్రకృతులు మిత్రుల్
జనుపాంధునితోఁ జేరిన, జనుపాంధుఁడు పోలెఁ గరఁగఁ ♦ జాలుఁడ తగవున్?

కం. నాపల్కుమాటలను, విను,మా పల్కెద స్పష్టముగను ♦ మదిఁ గేవలముగ్
గోపంబుచేతనే యభి,శాపంబులు పల్కి టట్లు ♦ జనకుము సన్నున్. ౪౬-౫

చం. నినుఁ బొరిగొన్న కారణము ♦ నే నచియించెద విన్ను సన్నినా
తసవరధర్మముగ్ విడిచి ♦ తమ్ముఁడు జీవముతోఁ నుండ నా
యనఘునిభార్య నీస్నుష రు♦పాంగనఁ గూడితి వీవు కామ్య
స్త్రీని దురితంపుబుద్ధితిని ♦ దీనిని గా వనె దేని చెప్పుమా. ౪౬-౬

కం. పోవిడిచి ధర్మమార్గము, గేవలదుష్కామి నగుచుఁ ♦ గపులుచును స్వకీ
యానుజునిసతిఁ బట్టుట, నీవిధి నంపిం పలసె ♦ నియ్యెడ నిన్నునే ౪౬-౭

కం. ధర్మంబు విడిచి జనహిత,కర్మాచారంబులకును ♦ గడవ స్వగుచుఁ
నిర్మర్యాదం దిరిగెడి,దుర్మదునకు నంత మొకఁడె ♦ పుట్టి న్ని మగునన్. ౪౬-౮

ఉ. పుట్టితి ఋక్షరాయుండ నయి ♦ గూడితియోనిధనాభికాము మ్మై
నెట్టనకీర్తి గన్నయన♦నీపతివంశమువంగు నట్టిదా
పట్టిసి ధర్మమెంచ కతి♦పాపముఁ జేసిన కామ్యకాంత్మ ని
న్నెట్టులు నూచి చూచి సహి♦ యింతు శపింపుము నీవ చెప్పుమా. ౪౬-౯

కం. తనసుతతోఁ జెలియలితోఁ, దనతమ్మునిభార్యతోఁడఁ ♦ దగులుకుమతికిఁ
వనచరవర! సఫ రొయొక్కఁ డె, వినియుమితం బయ్యె దండ♦విధిశాస్త్రములన్. ౪౭౦

కం భరతుండు రాజు మేమో, ధరణిపునాదేశమునను ♦ ధర్మతయలఁ
ధరఁ దిరిగి యరసి యుచితపు,సరణిఁ శిక్షింతు పూర్వజన♦సమ్మతిగానన్. ౪౭౧

కం దుర్వినశిక్షయు ధర్మో,పార్జనమును జేయు మండు ♦ భరతుఁడు మేముఁ
వర్జితతన్మార్గుల మై, కర్జంబు నుపేక్షసేఁగ ♦ కార్యం బగునే? ౪౭౨

ఉ. పావనమైత్రి నామదికి ♦ వానరనాయక! లక్ష్మణుండు ను
శ్రీవుఁడు నొక్కరూప సుమి ♦ శ్రీమహి దాలుఁ తత్ఫలంబు లా
నీవనశౌర్యశాలి ఘటి♦యింపఁగఁ జాలును నాకు మేలు, నే
నేవిధి నేమి హేతువున ♦ నీతనిసఖ్య ముపేక్ష సేయుదున్? ౪౭౩

కం. వనచరవర్యులసన్నిధిఁ, బూనరించితి నేను బ్రతినఁ ♦ బుచ్చినపమునఁ
ఘనబల! బాస యొనర్చియుఁ, జనునే నాయట్టివాఁడు ♦ చలియింపంగన్. ౪౭౪

సీ. నీవు పాలించున♦నీ శైలధారిణి, లైయ్యెకు లైనమా ♦ నగును గాదె
దుష్టశిక్షణమును ♦ శిష్టపాలనమును, బృథ్వీపతులకు నెందు ♦ విధియ కాదె
యనుజునిభార్యాగ్ర♦హములాఁడఁ గొని వాసఁ, గట్టుస్త్రీముత్ఁడ ♦ నెట్ట లేదె
తమ్మునిభార్యను ♦ దగిలినవానికి, శిక్ష చెఱం బసి ♦ చెప్పఁ బడఁదె

ఆ. యతనితోడ నేను ♦ నగ్నిసాక్షికముగఁ, జెలిమి సేసి హితము ♦ సేయుటకును
బ్రతిన సేయ లేదె ♦ పల్కి బొంకఁగఁ జన్నె, యే చపత్యమిందు ♦ నెఱుఁగఁ జెపుము.

కం.సన్నుతధనోపేతము, లిన్నివమహాకారణముల ♦ నృశుచ రేంద్రా
నిన్ను నధింపుఁ బొర్లం, బన్నెతీఁ దలపోయుమా మహాబలశాలీ! ౪౭౬

కం.ధర్మ మెఱింగినమిత్రుఁడు, ధర్మచరిత్రునకు నెపుఁడుఁ ♦ దగు సాయపడన్
ధర్మజ్ఞుఁడ విది నీఖల,కర్మమునకుఁ బొంచితంబు ♦ గాఁ దలఁపు పుదిన్. ౪౭౭

కం.చారిత్రనత్సలంబులు, సూరిజనాంగీకృతములు ♦ సుజనాచరితో
దారము లగుమనుసూక్తులు, పీర! ప్రమాణములు నాకు ♦ వినుమా వానిన్. ౪౭౮

రాముఁడు వాలికి ధర్మశాస్త్రవాక్యంబులు చెప్పుట.

కం.జనములు పాపముఁ జేసిన, జననాథులచేతఁ దాము ♦ శాసితు లగుచున్
ఘనసుకృతాత్ములరీతిని, జనుచుందురు నాకవిభుని ♦ సదనంబునకున్. ౪౭౯

కం.చోరుఁడు చౌర్యముఁ జేసిన, భూరమణుని చేత శిక్షఁ ♦ బొందిసయెఁ గాదే
నారఁ బ్రవిముక్తుఁ డగుచునొ, వీరమణీ! పాపమునను ♦ విముఁబడెఁడిన్. ౪౮౦

కం.దోసముఁ జేసినవారిని, శాసింపఁగ నేరనట్టి ♦ జడమతి జేఁ డా
దోసమును దాను బొందును, వాసనసుత ధర్మవిధము ♦ నచ్చెనె తెలియన్? ౪౮౧

కం స్పీతయశుం డగుమామాం,ధాతయు శ్రమణుం డొకండు ♦ ధర్మము చెడ నీ
రీతిని పాప మొనర్చిన, నాతని దండింపఁ డాభ ♦ యంకరలీలన్? ౪౮౨

ఉ. ఎన్నఁగలోలుసంద నసు ♦ ధేశ్వరు లారయలేక ధర్మముఁ
మన్నిలి కొంద ఱుండియును ♦ న్యాయవిమర్శనవేళ నిండుజా
గ్రత్తు వహించి పాపజన ♦ కాండములం దగురీతి దండనం
బత్తఁగఁ జేసి పావనిచ ♦ యంబు శమింపఁగఁ జేయ రే కపీ. ౪౮౩

కం.కానఁ బరిశాప మందకు, మానిత మీవధము ధర్మ ♦ మార్గముఁ దగుఁగన్
దీనఁ మాకు స్వతంత్రత, వానరవర! లేదు శాస్త్ర ♦ బద్ధులు మగుటన్. ౪౮౪

చం.అదియును గాక యొండొకమ ♦ హత్తరహేతువు విన్ము దాన నీ
మది గలసందియంబు నతి ♦ మన్యువు పాయును నీ వెఱుంగమిన్
బదరుచుఁ గాఱు లాడుట ల ♦ నంబును నాయెడఁ గిన్క యేనియున్
గొదుకును గాని లేదు కపి ♦ కుంజర నమ్ముము నాదువాక్యముల్. ౪౮౫

సీ. వలపన్ని యుడు లొడ్డి ♦ నది త్రవ్వి యోవంబు, లేర్పాటు గావించి ♦ యెన్నొ యెన్ని
యేనివిధంబుల ♦ నేమృగంబుల నైన, నెదు రుండి యేని మా ♦ టిముచు నేని
భయపడి పఱియున్నఁ ♦ బరువు వాఱుచు నున్న, నమ్మి నిల్చియయున్న ♦ నిమ్ముగాను
మా స్థాగంబున నున్న ♦ మాంసాభిలాషులు, మానవుల్ చంపుట ♦ గాన యొక్క

తే. పాప మయ్యెడఁ గలిగెనే ♦ పరమధర్మకోవిదులు వేఁట పో గాఁగో ♦ క్రోఁతి వీవు
నేను క్షత్రియుఁడను గాన ♦ నీవు రణము, సలిపినను జల్ప కున్నను ♦ జంప వచ్చు.

ఉ. చాల వ్రణామయాస్తనకు ♦ శస్త్రచికిత్సకునట్లు ధారిణీ
పాలుఁడు దుర్లభం బయిన ♦ బంధురధర్మము జీవరక్షఁ భ
ద్రాళియుఁ గూర్చు లోకులకు ♦ నారసి వా రది యెల్ల కుండినఁ
బాలన సేయఁగాఁ బ్రభువు ♦ పాల్పడి యుండుట వానరోత్తమా. ౪౮౭

ఉ. కావునఁ జంపరాదు క్షితి ♦ కాంతునిఁ, దిట్టఁగ రాదు, విప్రియం
బేవిధి నాడ రాదు, పరి ♦ హేలనముం బచరింప రాదు, త
ద్భావివిభుఁ డొండు చెప్పఁ బనిఁ ♦ బూని తిరస్కృతు లాడ రా, దిలఁ
దేవతలే నరాకృతిని ♦ ద్రిన్మరు చుందురు ధర్మరక్షకై. ౪౮౮

ఉ. కేవలరోష మూని పరి ♦ కింపక యింతయు ధర్మసూక్ష్ముఁ
వావిరి నన్నుఁ దిట్టితివి ♦ నాల్కకు వచ్చినయట్లు క్రోలితా
జా! విను తాతదండ్రులప్ర ♦ శస్తవుధర్మము వీడ నైతి, వా
తీవిరి పాయ నన్ను నిఁక ♦ దిట్టెదె తిట్టుము మెచ్చు మెచ్చినన్. ౪౮౯

చం. అనుచును రామభద్రుఁ డిటు ♦ లాడినవాక్యము లాలకించి యా
వనచరవల్లభుండు నృప ♦ వల్లభుదోషము లేమిఁ జూచి తా
మనమునఁ జాలఁ గుందఁ గొఱ ♦ మాలినకాఱులు ప్రేలితిం గదా
యనఘు నటంచు, ధర్మవిధి ♦ యందు సునిశ్చితుఁ డౌచు నిట్లనున్. ౪౯౦

వాలి రామునివాక్యంబుల సమాధానపడి తన్ను క్షమింప వేఁడుట.

శా. రామా! నీ నిపు డాడినంతయు యథా ♦ర్థం బయ్యె సందేహ మం
దేమాత్రంబును లేదు మాదృశులు నె ♦ హీనాళులే నిన్నుఁబోల్
ధీమత్పుణ్యుల మాకు పల్కఁగను శ ♦ క్తిస్ఫీతు? లజ్ఞాని నై
యేమేమో యనినాఁడ మ్రొక్కెదను దం ♦ డ్రీ! నన్ను మన్నింపవే. ౪౯౧

ఉ. నీ వనఁ గేవలుండవె వి ♦ సీతుఁడవ్రం బరమార్థతత్త్వధీ
కోవిదతల్లజుండవు న ♦ కుంఠితకారణకార్యసిద్ధుల
నీవరబుద్ధి యెప్పుడు సు ♦ నిశ్చయముం గడుసుప్రసన్నముల
దేవర! నన్ను బోఁటులె మ ♦ తిఁ నినుఁ దప్పులు పట్ట నేర్పరుల్? ౪౯౨

కం. ధర్మముల నేమి చేయ క, ధర్మములం జేసి యన్నొ ♦ ధర్మేతరదు
ష్కర్ముఁడ నైతిని నన్నుఁ, శ్రేర్మవ! ధర్మోక్తిఁ గరుణ ♦ శమియింపఁ గదే. ౪౯౩

ఉ. క్రుంగ నెడంద నేనిటులు ♦ కూలుటకుం, బ్రియదార తారకై
యంగద లేదు, బాంధవుల ♦ కై రవయేనియు నంగలార్పఁ, హే

మాంగదు నాదుముద్దుసుతు ♦ నంగదు లోనఁ దలంచినంత నా
కుం గలదుఃఖపాటు రఘు♦కుంజర యే మని చెప్పఁ జాలుదున్. ౪౯౪

వాలి యంగదుని రామునకు నప్పగించుట.

ఉ. ఒక్కఁడె నాకుఁ బుత్రుఁడు, గుణోత్కర్షుఁడు డాఁకఁడు, నేఁ డెంతయో
మక్కువ లాలనంబులను ♦ మానుగఁ బెంచితి, నిప్పు డిట్లు నే
దిక్కఁటి నేల వ్రాలఁ గని ♦ దీనతఁ బోయితె తండ్రి యంచుఁ దా
ల్రుక్కునొ పీతనీరసర♦సుంబలె నంచును దల్లడిల్లెడున్ ౪౯౫

చం. మరగినవాఁడు నాచనపు ♦ మానఁ డొకప్పుడు నాదుపొమ్ము, నా
కరయఁగ నొక్కఁడే తనయుఁ ♦ డాతఁడు బాలుఁడు, దాఁకుదప్పులన్
నెరనెరఁగ దానుగా నెఱుఁగఁ♦డేరఁ, డిఁ కేఁగఁ బట్టి పోఁపునో,
ధరణిప నీవ దిక్కు, వినుఁ ♦ తల్లియుఁ దండ్రియు నీవ వానికిన్ ౪౯౬

కం. ఉంపుము సమానుఁ డాగం, బింపుగ సంగదునియందు ♦ నిసతసయినిస్తో
త్రంపుము పాల స్తంపుము, పంపుము కార్యముల నీవ ♦ పసుమగుణాఢ్యా! ౪౯౭

కం. భరతునిపై లక్ష్మణుపై, బరఁగించెదు నెట్టిప్రీతి ♦ భద్రగుణా! భా
స్కరసుతుపై నంగదుపై, బరఁగింపఁగనయ్య యట్టి♦పరమప్రీతిన్. ౪౯౮

ఉ. భానుశశీ తార సుత♦పస్వినీ నాయెసరించిపట్టి యీ
దోసముచేతఁ దాను గృత♦దోషయ భానుజవట్ల, దాని నై
యీనున భానునంగనుఁడు ♦ హీనతఁ జూచుచు సానమానఁగా
నాసలఁ జేయకుండఁగ ద♦యాపరతఁ నియమింపు మాతనిన్. ౪౯౯

ఉ. మీకు నణంగి మ్రొమ్మనుచు ♦ మీ హృదయంబు నెఱింగి కొల్చినఁ
మీకరుణాబలంబునను ♦ మేదిని యేలుట చెప్పనేల? యీ
నాకపదంబు నైన సము♦ద్గత నేయఁగఁ జాలి యుండు, నో
శ్రీకర! పంకజాక్ష! యిగి ♦ సిద్ధము సత్యము నే నెఱుంగుదున్. ౪౦౦

చం. వలనదు పోకు పోకు మని ♦ వాగ్యుఁడు నాముఁ డటంచుఁ దారి దా
బలుగఁటిలాలఁ వచించినను ♦ బాయక నీవెలసఁ రిఘూత్తమా
కలవను నాప నాశ గొని ♦ కాఁ దివాకరసూతితోడ నే
పెలుచన యిచ్ఛయుం బ్రభవ ♦ వే చనుఁదెంచితి జానకీశ్వరా! ౪౦౧

కం. అని మ్రొక్కి యూరి కుండిన, విని రఘుకులదీపకుండు ♦ విశ్రుతధైర్యం
బున నెనఁగఁ గూర్మిఁ బలికెను నా, వనచరనాయకుని శాంతి♦పటుచుచుఁ బలుకున్.

రాముఁడు నాలిని సమాధానపఱుచుట.

సీ. భగవకు మయ్యా యో♦వనచరాధీశ్వర!, యీవిషయంబున ♦ నించు కేని
మానిమ్మిత్తంబుగ ♦ నైనఁ జింతింపకు, నాశ్మకు నై యేని ♦ యడల వలదు
నీ వకృత్యంబున ♦ నిష్ఠుఁడ వౌటఁ బ్రాయశ్చిత్త మేను జే♦యంగ వలసెఁ
గారణం బున్నను ♦ గార్యంబు గలుగును, గారణం బీవ య♦కార్యపరత
తే. నేను గార్యంబు నిన్ను దం♦డించుకతన, దండితుండయి దండ్యుండు ♦ దండనీతి
దండనము సేయునట్టిమూ♦తంపు నిరయ,పథమునను బోరు నిర్దిర♦పతితనూజ.

ఉ. చేసితి వీ సకార్యమును ♦ జేసితి నేను సమస్తదండముల్
బాసితి వీవు పాపమును ♦ బాధవినిర్గలశుద్ధహృపముల్
భాసురభగ్నసప్తధని ♦ బాయక పొండవ వింక దీని కా
యాసము నీను రోసమును ♦ నందకుమీ, విధి దాఁట శక్యమే. ౫౦౪

కం.అంగదునిఁగూర్చి నీమది, నంగద వహియింపఁ బోకు♦మా నీకొమరుం
డంగుగ నీ కిష్టులలో యా,భంగియ రవిజునకు నాకుఁ ♦ బరమప్రీతిన్. ౫౦౫

చం.అనవుడు ధర్మమార్గచరి♦తాగ్రణి రాఘునినాథువాక్యముల్
విని మదిఁ గొంకుఁ బాసి హరి♦వీరుఁడు పల్కు మహానుభావ! త్వ
త్సునిశితమార్గణాగ్ని నసుఁ ♦ జూడఁజుటఁ జెల్వి దొఱంగి లిట్టిదిన్
సను ఱెమ్మియింపవయ్య రఘు♦నందన! యింద్రసమానవిక్రమా. ౫౦౬

వాలిస్మృతి విని తార కిష్కింధ వెడలి వచ్చుట

కం.అని ప్రత్యుత్తర మేమియు, నన లే కానృపుసహోతు ♦ నగుసూక్తులకున్
బెను పగుమూర్ఛయుఁ గ్రస్తుఁగ, వనచరనాథుండనేలఁ ♦ బడియుండె వ్యథిన్.
కం.పెల్లుగశిలాప్రహతిఁ బడి, ప్రాణ్లను గడు నొచ్చి భూ♦తలశయనుఁ డైన
త్రెస్సట నమగులపటినయు, న్నగఁ బడియుండె వాలి ♦ శరవేదనచేన్. ౫౦౮
సీ. అక్కడ రామబా♦ణాహతిఁ బనభగ్న, పాలియుట విని సహా♦స్రోగ్ర యగుచుఁ
దార దుస్సహశోక♦భారంబునను భయ,వేగానఁ గిష్కిం♦ధ వెడలి వచ్చె
సంగదపరివార ♦ మగుకీశవర్గంబు, చాపపాణిని రామ♦చంద్రుఁ జూచి
బెదరి సల్లిక్కులు ♦ చెదరి పాటు వేగ, హతయూథపంబు మృ♦గాళివోలె
తే. వారలను రామబాణాను♦బద్ధు లట్లు,పఱచువారలఁ గని తార ♦ పలికె నిట్లు
లన్నఁ జంపించెఁ బిన్న రా♦జ్యంబు కొఱకు, నేల మీ కీభయంబు హ♦రీంద్రులార!
కం.ఇన్నాళ్లు మీర లెల్లను, నన్నెలింపాధిసాధు♦నాశ్మజు నిశ్శం
బు న్నెఱిఁగిలసి భజించియుఁ, జన్నీ యిపు ఁట్లు పఱిచ ♦ శ్రేయగుహలకునన్. ౫౧౧

వానరులు తారకు వాలిపాటు దెలుపుట.

చం.అను సతివాక్యములన్ విని వ॥నౌకసు లెల్ల సయుక్తికంబుగా
నని రిటు జీవపుత్ర! యిటు ॥ లర్హముగా దరుదేరఁ, బొమ్ము, నీ
తనయునిఁ గాచుకొ, మ్మకట ॥ దండధరుం డిటు రామరూపి యై
వనచరనాథు దూరతల॥పాతిశరంబులఁ గూల్చె దేవెరీ! ౩౧౧

కం.గుండ్రాల నడిచి చెట్టులఁ, దీండ్రంబుగ మోఁది వాలి ॥ దేఁకువతోడఁ
గోండ్రిల్లుచుండ రాముఁడు, వేండ్రపుఁబవినిభశరములు ॥ వేయుచుఁ గూల్చెన్.

కం.వానవసన్నిభతేజుఁడు, వాసవి యటు గూలఁ జూచి ॥ వారనిభృశసం
త్రాసమున నెల్లకోఁతులు, దూసిరి పురముఖముగాఁగఁ ॥ దొట్రిలఁబడుచున్.

కం.గవఁకుల నెల్లెడఁ గా పిడు, మవధానమునం జరింపు ॥ మంగదు సదై వ్
భవమున నభిషేకించిన, సవురుగ భజియించు నెల్ల॥శాఖామృగముల్. ౩౧౪

ఉ. ఓరుచిరాననా! యిచట ॥ నుండుట నీకు నభీష్ట మేని చే
కూరుఁ బ్రమాద, మెట్లనినఁ ॥ గ్రోఁతులు భార్యలు లేనివారలుఁ
దారలు గల్గియుం బరుల॥దారలఁ గోరెడివారు వచ్చి యీ
యూరను నిండు వారు మును ॥ పూ ర్వ్వెడలింపఁగఁబడ్డవారితోన్. ౩౧౫

కం.వారికిని నూరివారికి, వారనికలహంబు లెపుడు ॥ వర్తిలు ననుచుఁ
వారికిఁ దోఁచినగతి నను,వారికి నల్పాంతరగత॥వానరతతికిన్. ౩౧౬

తే. చారుహాసిని వచియించెఁ ॥ గారియంబు
నరసి తనకును బ్రతిరూప ॥ మైనభంగి
వాడువాజిన మొగముతో ॥ వఱిద కట్ట
బొమ్మలు చేలచెఱఁగునఁ ॥ బాపికొనుచు. ౩౧౭

ఉ. అక్కట యట్టిభర్త మహి॥తాత్ముఁడు వానరసింహమూర్తియే
దక్కక నాకుఁ బోయె నఁట ॥ ధారణిరాజ్య మిఁ కేల? నాకు నిం
కెక్కడిపుత్రకుండు? తను ॥ వేటి? కివా నను నుద్ధరించెడిఁ?
జక్కఁగఁ బోయెదఁ నృపతి॥సాయకవిద్ధవాంఘ్రిమూలమున్. ౩౧౮

తార వాలిం జేరఁ బోవుట.

సీ. అని విలపించుచు ॥ హస్తతలంబున, మొగిఁ దల తల ఱొమ్ము ॥ మోఁదికొనుచుఁ
జనుదెంచి దానవ॥సంహతిసమవర్తి, సమరానివర్తిని ॥ స్వరుసమూహా
ముల వానవుఁడు శైల॥ములఁబోలెఁ గొండల,మీటువానిని గాలి ॥ మీఱుజవముఁ
గలవాని మేఘూఘ॥కంఠారవమువాని, నమరనాయకవిక్ర॥మాభిరాము

తే. శూరపాతితు శూరుని ♦ వైరినినద, మణఁచుభీమగళారవు ♦ నంత నంతఁ
జూచి సంధులు ప్రిదులంగ ♦ స్రుక్కిపడుచుఁ, జేరఁ జనుదెంచె వానర♦వీరుకడకు.

ఉ. ఓలిని వృష్టిపిష్టుటను ♦ నొప్పలు మేఘముఁబోలువాసి, శా
స్త్రాలము మాంసహేతువున ♦ రూక్షముఁగా వధియింప నేల్పైఁ
గూలినసింహమో యనఁగఁ ♦ గూలినవానిని, నాగకారణ
వ్యాలవిరోధినిర్గధిత♦హారిసవేదిక చైత్యసన్నిభున్. ౫౨౦

కం. వాలి ననుత్తమచాపము, ప్రాలంబము గొనినరాము ♦ రామానుజు భూ
పాలురచెంగట నిలిచిన, వాలిసహోదరునిఁ గాంచె ♦ వరశుభమతియున్. ౫౨౧

ఉ. వారి నతిక్రమించి నిజ♦వల్లభుఁ జేరి శరైకవిద్ధుఁ డై
ధారిణిఁ గూలియున్నపతిఁ ♦ దన్వి గనుంగొని దుస్సహార్తిదు
ర్భారమునఁ ధరం బడి భ♦రం బగునిద్రను మేలుకొన్నయ
న్నారినిభోలె లేచి ప్రియ♦నాథ! మనోహర! యంచు నేడ్చుచున్. ౫౨౨

ఉ. దారుణమృత్యుపాశములఁ ♦ దద్దయు సంది తుఁ డైనపెన్నిటిఁ
సారెకుఁ జూచి యేడ్చునది♦నఁ సుకుమారుఁ గుమారు నంగదుఁ
సారసమిత్రనూతి గని ♦ సైపఁగరానిమహార్తి దుఃఖకూ
పారమునందు మున్గెఁ బయి♦పై నరుదేరఁగ వేఁడిబాష్పముల్. ౫౨౩

తారావిలాపము.

ఉ. దారుణబాణతాడితు మ♦హద్విదాభు మహేంద్రతుల్యునిఁ
దార భృశార్తిభారపరి♦తప్తమనోంబుజయై హృదీశునిఁ
జేరి కవుంగిటం బొదివి ♦ చెట్టు సమూలముగాఁగఁ ద్రెల్లిన
ట్లారమణాంగయష్టిపయి ♦ హా యని వ్రాలె విలాపయుక్త యై. ౫౨౪

సీ. ఏపాటిరణముల ♦ నేపారునీ కిట్టిపాటబ్బెనే నేఁడు ♦ ప్రాణనాథ
యసపశాధిని నేను ♦ హా యని పలవింప, బదులు మా టాడవే ♦ ప్రాణనాథ
నాదోష మే మొకో ♦ నాయకా! న న్నిట్లు, పాసి పోవఁగ నీకుఁ ♦ ప్రాణనాథ
యేమాత్రమైన నీ ♦ కెదు రాడి యెఱుఁగ నా,పాపమా కోపమా ♦ ప్రాణనాథ

తే. ప్లవగనాయక లే లెమ్ము ♦ పరమతల్ప,మందు శయనింపు, భూపతు ♦ లెందునేని
కటికి తాలను బండుట ♦ గలిగె నొక్కొ, యెట్టు లే నోర్చుదాన నీ ♦ విట్టులున్న.

కం. ఎంతప్రియ మొకొ్క ధరణీ,కాంతపయి నీకు ధరణి♦కాంతా! యిటు నేఁ
జెంతన యుండఁగఁ జచ్చియు, నింతయుఁ గవుఁగిలిని విడువ ♦ విది యర్వంబే ౫౨౬

కం. సురపురి తెరువున ధర్మ,స్థిరగతి! కిష్కింధఁబోలు ♦ శ్రీపురి నీకుం
దొరకెనొకో కా దేనియుఁ, బరమశుభాస్పదము దీనిఁ ♦ బాయఁగఁ దలఁ తే. ౫౨౭

సీ. ఇంక నెవ్వరిఁ గూడి ♦ యెలమి మై విహరింతు, నారామతలములఁ ♦ బ్రాణనాథ
మధుగంధిసుమముల ♦ మన్నించి నా కింక, నిచ్చువా రెవ్వరు ♦ హృదయనాథ
ప్రాణేశ్వరీ యని ♦ పరమసంప్రీతిని, బిలుతు రిం కెవ్వరు ♦ లలితరూప
యెప్పుడు వచ్చునా ♦ హృదయేశుఁ డని తమి, నెదు రెవ్వరికిఁ జూతు ♦ విదితయశుఁడ

ఆ. నాదునాశ లెల్ల ♦ నాశకం బయ్యెనే, సంతసంబులెల్ల ♦ సమసె నయ్యో
దేవ నిన్నుఁ బాసి ♦ దిక్కు లేని నైన,మూలయింట నేను ♦ మూల్గ నలసె. ౫౨౮

సీ. *ముగిసెనా నేటితో ♦ జగిమిఁ బాఱు సొగసారి, నీతోడవిహరించు♦నీటు లెల్లఁ
దీఱెనా నేటితోఁ ♦ దియ్యనిముదిపంపుఁ,బలుకులు నీతోడఁ ♦ బలుకు లెల్లఁ
గ్రుంగెనా నేటితోఁ ♦ రంగారుసీఁగపు,భంగికై మదిలోనఁ ♦ బొంగు లెల్ల
సమసెనా నేటితోఁ ♦ సరినెలంతలచేత, నల నొప్పఁ గనుగౌర♦నంబు లెల్ల

ఆ. నెవ్వరీము నాకు ♦ సంతులలో ననఁ, బొగరు పడుదు నిట్లు ♦ లగు మొకుంగ
నాదుగవ్వ మడఁప ♦ నానాథ సీకిట్టి,పాటు గూర్చి నేమొ ♦ పాపబ్రహ్మ. ౫౨౯

సీ. *నాసుఖదుఃఖముల్ ♦ నానాథ! తనవిగా, నెంచిపాలించెద ♦ రెవ్వ రింక
పస్మనోగతములు ♦ మన సిచ్చి మచ్చిక, నెవ్వనితో నచి♦యింతు నింక
నెవ్వరిఁ గనుఁగొని ♦ యెల్లవారును నన్ను, నిచ్చమన్నించెద ♦ రింకమీఁద
నెవ్వనిప్రాపు నే ♦ నెద నొప్పి నిశ్చయ, స్థ మ్మై విహరింతు ♦ నింకమీఁద

ఆ. నెవనిసుఖముకొఱకు ♦ నెలఁతలై జీవింతు, నేసుఖముఁ గోరి ♦ యింక నుందు
నెన్నో యిచ్ఛయించి ♦ యే వేవియో యుండఁ, గాటితోడ నెల్ల ♦ నేల గలసె. ౫౩౦

కం నీయట్టిచిఱుఁదనమున, బాయుమ నీగురుకళత్రమై ♦ బుడి యుండఁ
జేయుటునుక లై పోఁదు, నాయుగాహృదయం బిడ్డిన ♦ నాశము కాదో. ౫౩౧

కం.తమ్మునిఁ బుట్టి వెలఁదిగా, నమ్మని మిడ్డించి వాని♦పొలఁతిని బలనం
తమ్ముగ నేలితి దానిన్,ల మ్మెట్టు గుమువంగ వలసె ♦ లాలితరూపా. ౫౩౨

కం.నీమేలు గోరి ప్లవగ,స్వామీ! హితమాడలేదఁ ♦ జానులనిజి తో
వ్యామోహంబున నన్నే, చీ మాటాడకు మటంచుఁ ♦ బొక్కోట్టితిగా. ౫౩౩

ఉ. మానినిరూప! యాపనస♦మంచితదట్టుల దేవకాంతలఁ
మానద! తావకీనలస♦మాసనమోహరకాంతిఁ జేష్ట సా
ధీనలఁ జేసికొంచు సుమ♦తీ! తమి నేలవె? యిన్నినాళ్ళి నఁ
వానరనాథ! యేలి తగ♦వా యిట నొంటిగ డించి పోవఁగన్. ౫౩౪

ఉ. వారిణసత్త్వ పో నిలుదు ♦ వల్లని నే భితిమాలు చుండినఁ
నోరసి నాతరంబె ♦ళ్ళ చము నోకినయట్లుగా ఒలా

త్కారముగాఁగ నీడ్చిసవి♦ళంబునఁ బోరికి వచ్చి నప్పుడే
యారసి జీవితాంతకర ♦ మంచు నెఱింగితి నీకుఁ గాలముస్. ౫౩౫

ఉ. మానసమందు దుఃఖ మును♦నిట్లాట యెఱుంగను, దైన్య మెట్టిదో
యేను దలంప నిందనుక ♦ నిట్టి దటంచును నీదు సన్ననఁ,
దీనత నెల్లకాల మిఁకఁ ♦ నీఱనిదుఃఖముచేఁ గృశించుమఁ
వానరనాథ! యెల్లు నిగ్ర♦హాత్వీము దిక్కఱి నీ సహించెనన్. ౫౩౬

ఉ. రార కుమార! నీజనకు ♦ రన్యగుఁగాకరు ధర్మనిష్ఠఁ గ
న్నారఁగఁ జూడరా యిపుడె ♦ హా యిదె చూడ కనుంటి, యింక నీ
కోరినయేని నీదుజన♦కుం గనుభాగ్యము లేగ వచ్చు, నీ
వేరిని నాయనా యనుము ♦ నింకను నెల్వున్నా కుమారకా. ౫౩౭

ఉ. చూడుము వీఁడె యంగదుఁడు ♦ నుగ్రసుతుల్ గ్రహణి! సౌమ్య మెన్నఁడఁ
వీడినవాఁడుకాఁ డతఁడు♦వేళల గోమునఁ జెంప చెల్లె, వా
యోడెడి నీదుముష్ణ, యయ♦యో కడుఁగోపిని బిన్నతండ్రి నే
జాడను గొల్చువాఁడొ, కపి♦సన్యను! యేగతిఁ బట్టి పోవుకో? ౫౩౮

చం.అని పతిమీఁద న్నాలి స్నే♦గాధిప! యీతఁడె నీనుతుండు నీ
కను లొకయింత విచ్చి కన♦గాఁ బడఁ దే? యిటు లేల యేఁప్వ నా
యన! యని తేర్పరాఁదె? శిర ♦ మాగత మూర్ఛాన రాదె? దూరముం
జనియెన యొక్కమాట కడ♦సారికిఁ జెప్పఁగ రాదె బుద్ధిగన్. ౫౩౯

చం కటకట నిన్నుఁ జంపి ఘన♦కార్యము చేసెను రామభద్రుఁ, డి
చ్చట దిననాథసూతియెడఁ ♦ జల్పినబాసను నీర్చి యప్డు వ్ర
స్ఫుటముగ నీఁగె; సూర్యసుత! ♦ నూఁకు దొలంగఁగ నన్నఁ జంపి తిం
కిట రుమతోడ రాజ్యరమ ♦ యేలుము నీతి తోఁబుంగి హాయిగన్. ౫౪౦

కం.వల్లభ యిదె నీవెక్కురు,వల్లభ లిట నేడ్చువారు ♦ వల్లభ యనుచున్
బల్లెత్తి మాట యొక్కటి, వల్లాపింపంగ రాదె ♦ చతురమనీషా! ౫౪౧

చం.అనవుడు వానరీచయము ♦ లంగదుఁ గ్రుచ్చి హృదీకొఁగూర్చి యి
ట్లనియెఁ గపీంద్ర! ముద్దునుతు ♦ నంగదునిన్ గుణసన్నికృష్టుఁ జ
య్యన విడనాడి పోవఁ దగు♦నా పరదేశము సివు పోవుచో
వనచరనాథ! నీకు నిది ♦ ధార్యము గాదు తలంచి చూడుమా. ౫౪౨

సీ. వీర! పుత్రుని నన్ను ♦ విడిచి దీర్ఘప్రవా,సంబు పోవఁగ నీకుఁ ♦ జన్నె చెప్పుమ
యటు పోవఁ దప్పెమి ♦ యాచరించిలి మొక్కొ, నేనైన నుతుఁడైన ♦ నిర్మలాత్మ

నేఁ బ్రమాదంబున ♦ నేరంబె చేసిన, క్షమియింపవే నన్నుఁ ♦ జారుశీల
నీచరణంబుల ♦ నే ని దెవ్వారలెదఁ, గడుఁజింపవే నన్నుఁ ♦ గపివతంస
తే. యనుచుఁ గరుణంబుగాఁ దక్కి♦ననచరీత
యంబుతోఁ దార యేడ్చుచు ♦ నటమటించి
పరిసునుతశీల తనప్రాణ♦భర్తదాపు
సంప వ్రాయోపవేశంబు ♦ నందఁ దలఁచె. ౪౪౩

హనుమంతుఁడు తార నూరార్చుట.

కం. తారాషధమును బొయుచుఁ, దార ధరాస్థలిని రాలు♦తద్విధమున నా
తారాధిపతుల్యానన, తారి ధరక్ వ్రాల హనుమ ♦ తరుణికి ననియెన్. ౪౪౪
ఉ. మానిని యేల యేడ్చెదవు ♦ మానుము, దేహి కెఱింగి యేని య
జ్ఞానముచేత నే నతఁడు ♦ నల్పనకర్మమె హేతుభూత మై
మానక మేలుగీళ్లను స♦మంచితరీతిని నాతిరిక్త మ
న్యానముగాఁగఁ గూర్చు జను ♦ నొక్కట నాపరలోకసీమకున్. ౪౪౫
చం. మగునరొ నీటిబుగ్గకు స♦మానము దేహము లెల్లవారికిఁ
బగవఁగ నీకు నీవ తగు♦పద్ధతి, యన్యుల కేల యేడ్చెదో?
తగఁ గడుదీన వీ వితరు♦దైన్యము కై యనుకంప మండెదే?
జగమున నెవ్వఁ డెవ్వనికిఁ ♦ జారుమతీ! పలవింపఁ జెల్లెడిన్? ౪౪౬
ఉ. బాలకుఁ డంగదుండు పరి♦పాలకురాలవు నీవ వానికిఁ,
బాలిక జీవపుత్రకవు ♦ భావిశుభార్థము లెల్లఁ గూర్చఁగాఁ
జాలుదు నింతమాత్రమును ♦ స్వాంతమునం దలపోత మాని యి
ట్లేల శరీశముఁ విడువ ♦ నెంచెదు? దుఃఖము తెల్విఁ బాపనే? ౪౪౭
ఉ. భూతలమందు భూతములు ♦ పుట్టుట గిట్టుట రెం డనిత్యముల్
పూతమనీషిణీ! యెఱుఁగ♦వో, యిటు గావున నార్ద్వదైహికం
బై తగు సచ్ఛుభంబులనె ♦ యర్థము నేయఁగ, నైహికక్రియా
జాతము నేయ రాసు పర♦సౌఖ్యముఁ గూర్పఁగ నెంచువారికిన్. ౪౪౮
చం. హరినరకోటి నేలెను స♦హస్రములం బ్రయుతార్బుదంబులం
బరమమతిఁ స్వకీయులను ♦ మన్నెను బెక్కువిధాల, ధర్మత
త్పరుఁ డయి శాస్త్రసృష్టశుభ♦తత్త్వవిధిజ్ఞత సామదానశౌం
తిరతిఁ జెలంగి వీడెను శ్రీ♦తిం గపినాథుఁడు దుఃఖ మేటికిన్. ౪౪౯
కం. అంగదునకుఁ గపిభల్లుక,వుంగవులకుఁ గీశరాజ్య♦మునకుఁ నీ వో
యంగన! దిక్కీఁక నీపై,సంగతిగా నిలిచినదియ ♦ సకలభరంబున్. ౪౫౦

కం.మానుము శోకము మెల్లగ, మానిని! నీసాయమునను ♦ మానితగతి నీ
సూనుఁడు రాజ్యము సేయ మ,హోనందము నందఁ గలుగు ♦ నడలకు మిట్టల్.
కం.ఏమినిమిత్తము సంతతి, భూమిపయిం గనఁగఁ గోరుఁ ♦ బురుషుఁడు నేఁ బో
భామా! యది ఘటియిల్లెను, భూమిపునకుఁ జేయుఁగాక ♦ పుత్త్రుఁ క్రియలన్.
కం.తీరిచి కపిపతికిని సం,స్కారము సుతు రాజ్యమునను ♦ స్థాపించి వేఁక
దూరంబుఁ జేసె దనవుడుఁ, దార హనూమంతునకును ♦ ఁ ని ట్లయెన్. ౪౪3

తార హనుమంతునకుఁ బ్రత్యుత్తర మిచ్చుట.

కం.వినుమీ యంగదసన్నిభ,తనయశతముకంటె శౌర్య♦నుఁడై సమరా
వనిఁ దెల్లిననావల్లభు,తనువు కవుఁగిలింత వరము ♦ తథ్యము కీశా! ౪౪౪
ఉ. ఎవ్వఁ డె నయ్య నేను బ్లవ♦గేశ్వరుసంస్కరణంబు దీర్పఁగా?
నెవ్వఁ డె నయ్య సంగదుఁ గ♦పీశ్వరరాజ్యమునందు నిల్పఁగా?
నవ్విధు లెల్లఁ దీర్పఁగ స♦మర్థుఁడు చూ సతండ్రి యింక, నే
రవ్వయు నాకు నేమిటికిఁ ♦ బ్రాణధనం డరుగంగ స్వర్గమున్. ౪౪౪
తే. అంగదునివిషయంబున నాగ్రహింపఁ
యేను యోజింపఁ దగి లేదు
కొడుకునకుఁ దండ్రియే ప్రియార్థి బంధు
వరయ జనయిత్రి గా ప్రభ్యోరినతంస. ౪౪౬
కం.పరమునఁ నే నిహమున నే ,హం సంశ్రయముకంటె ♦ నత్యుత్తమముఁ
బరికింప లేదు నే నిఁక, వ నానుభిముఖనిహతుశయ్య ♦ నగుఁ బండ ననన్.

వాలి సు[illegible] శ్రీతోఁ దాను జేసినయపకారము ఎఱవు మని చెప్పుట.

కం.అంతట గుట్టునుఱున ? [illegible]కాంతుఁడు శ్వాసంబు మెల్ల♦గాఁ బుచుచ్చుఁ దాఁ
జెంతను గనె నంగదుఁ దను,పాంతంబునఁ బ్రాప్తవిజయు ♦ నరాకృత్తళవున్.
సీ. కని స్పష్టమైనవా♦క్కున స్నేహపూర్వంబు,గా నిట్టు లను దివా♦కరతనూజ
సుగ్రీన! నీపయి ♦ సూడు చాటితి నని, యనఘ దూషింపకు ♦ మయ్య నన్ను
భావిఫలం బట్లు ♦ పట్టి యూడిచి బలా,త్కారంబుగను దెల్వి ♦ తలఁగఁ జేసె
మనచిద్దఱిమునొక్క♦మాటుగాసాభ్రాత్ర,మునఁగూడిసుఖియింప♦మొనయదయ్యో
తే. దమ్ముఁడా! దైవకృత మది ♦ దప్పఁ జేయ, మనకు శక్యమె నీ నింక ♦ మనఁగఁ జాల
నీవనేచరరాజ్యంబు ♦ నెలమి నీవు, కొమ్ము పాలించుచుండుమీ ♦ నిస్పృహముగ.
కం.జీవితమును రాజ్యంబును, శ్రీవైభవముఁ ధరిత్రి ♦ త్రిజగద్వినుతం
బై వఱలినసత్కీర్తియుఁ, బో విడి చినవాఁడ నుగుణ♦భూషణ దివికిన్. ౪౬౦

వాలి సుగ్రీవునకు సంగదు నప్పగించుట.

ఉ. స్నేహగసస్థయందు నెది ♦ యేనియు దుష్కర మేను జెప్పినన్
దొ? శ్రీవు సేయఁ దగు ♦ త్తోవర! కంటివె బాలుఁ బ్రాజ్ఞునిన్
మ్మో? గాప్పచయ♦సూహితవక్తుని సౌఖ్యపాత్రు స
మ్మోడిముఁ నే నెపుడు ♦ ముద్దుగఁ బెంచిన చిన్ని బాలకున్. ౫౬౧

తే. అంగదుని నా ప్రాణములకు, మిన్న యగువాని నన్న! నీ కన్నకొడుకు
నట్లు సాకఁ గ ♦ సష్టప్రవశేల, దాతవును ద్రాత వీవె నా♦తనయునకును.

చం. భయపడునట్టిచోట ♦ బాపుము వానికి, విక్రమంబునన్
రయగతి నీకుఁ దుల్యుఁడ ♦ రంబున రాక్షసపాళిఁ ద్రుంప దు
ర్జయుఁ డయి నీదుముంగట ♦ కాలుఁ జుమీ, యనుగూపకర్షసం
చయములు వీఁడు సల్పు, రణ ♦ మందు బంకఁ డొకించు కేనియున్. ౫౬౩

సీ. అనఘ సుషేణుని♦తనయ యుగాత్ ♦ కార్థనిశ్చయ నిష్ఠి♦తాత్మ సుమ్ము
జాత్వాలికజ్ఞాన♦మందుఁ బండితుఁడాల ♦ మిని మే ♦ పలికినట్టి
పని యవశ్యము సల్ప♦వలయును గొంకకి ♦ టికి నీ♦యింతి చెప్పి
నట్టిదేదియుఁ దప్ప ♦ దయ్య యిం కొక్క ♦ దిఁ ♦ బదిలపఱుపు

తే. రాముకార్య మవశ్యక♦ర్తవ్య మె ♦ పుడు, శంకయొ ♦ సుము లేక ♦ సలుపు మీవు
చేయకుంట యధర్మంపుఁ♦జే ♦ తయుఁడయ్యు, నవమ ♦ తనుచుని♦న్న పుడ చంపు

ఉ. నే మరణించి సంతెట ♦ నేచరవల్లభ! శ్రీదొఱం
దామము దివ్య మిద్ద యిది ♦ దాల్చి వధింపుము ♦ శత్రులన్
శ్రీమహితం బుదార మయి ♦ చెల్వగుకాంచనమా ♦ యిద్ది, నా
నావిహీరాత్మజుండును గ్ర♦హోద్ధతచంద్రుఁడువోలె ♦ వ్రేఁ డై. ౫౬౫

కం. తనయగ్రజవచనంబుల, ఘనతరశాంతంబుఁ దాల్చి ♦ కాంచనమాలన్
గొనిదొ ననుజ్ఞాతుం డై, తనుజాతునిఁ జూచి వాలి ♦ తగ వీటు పలెక్కన్. ౫౬౬

వాలి యంగదునకు నీతి దెల్పు ట.

తే. దేశకాలంబు లెఱిఁగి వ♦ర్తింపు కొడుక, ఱును వహించి ♦ ప్రియాప్రియ♦సంగతులను
సౌఖ్యదుఃఖంబులోర్చి♦త్సమయములను, వలనుమీఱఁ ♦ గ నుగ్రీవు♦వశుఁడవగుము

కం నాపల్లు నీవు చనవుం, జూపుచు వర్తించి నట్లు ♦ సుగ్రీవు ♦ నెడం
జూపి చరించిన నానలె, జేపట్టుచు లాలనంబు ♦ నేయఁ ♦ డు నిన్నున్. ౫౬౮

కం ఈతనియహితులతోడను, నీతనిశత్రులమిత్ర♦బృందమ ♦ తోడఁ
రీతిచెడి మైత్రి నేయుకు, మీతనికార్యములు నేయు ♦ మెం ♦ తయు దాంతిన్. ౫౬౯

కం. చేయకుము యతిస్నేహము, చేయకు మస్నేహ మెపుడు ♦ చెడు గీరెండ్ఱ
బాయ కెన జాగకూకత, నాయన! మధ్యస్థపథము♦నఁ వర్తిలుమా. ౪౭౦

వాలి మరణించుట.

కం. అని చెప్పి గ్రుడ్లు గిరగిర, మని త్రిస్పుచు తీవ్రబాణ♦హతిఁ బీడితుఁ డై
గనఁబడ భీకరరవములు, ననచలోఁ కేశుఁ డపుడు ♦ ప్రాణము విడిచెన్. ౪౭౧
తే. అగచరసమూహ మెల్ల ♦ హా యనుచు నేడ్చెఁ
జూడఁ గిష్కింధ గన్పట్టె ♦ శూన్య మగుచుఁ
బర్వతోద్యానగహనముల్ ♦ భీతి దప్పి
పాఁడు పడినట్లు దోఁచెఁ ద♦త్ప్రభువు వోన. ౪౭౨
సీ. ఎవనివేగంబున ♦ నెడలి కాననములఁ, బుష్పాఫుసంబంధ♦భూరుహములు
వెనువెంటఁ జనుదెంచు ♦ ఘనుఁ డట్లు చేయంగఁ,జాలుఁగా డెనఁడింకి ♦ సత్త్వగరిమ
గోలభగంధర్వ♦కుంజరుతో నొక్క,పదుసేనునగ్గముల్ ♦ పగలు చేయి
యనక యుద్ధము చేసి ♦ యవిసీతు పోరుశ,వర్షంబుననుఁ నేల♦పాలు చేసి
ఆ. మాకు నెల్ల దిగులు ♦ మానిచి రక్షించె, నట్టివీరుఁ డేఁడి ♦ యకట యిపుడు
చూడలేముగా దె ♦ శూరకులాగ్రణి, నింక నొక్కసారి♦యేని యనుచు. ౪౭౩
కం. గోపతి యాల్గిన గోవులు, ప్రాపతి హార్యక్షకలిత♦భయదాటవిలో
నేపతినవిధము దోఁపఁగ, వాపోయిరి క్రోతు లెల్ల ♦ వనచరపతికిన్. ౪౭౪
కం. మృతపతివదనముఁ జూచుచు, వితతవ్యసనాబ్ధి మునిఁగి ♦ విలపించుచుఁ ద
త్పతిఁ గ్రుచ్చి పడియెఁ దారయు, హతనృపుముఁ గోడ స్త్రీలు♦నాశ్రితలతనాన్. ౪౭౫

వాలిమరణంబునకుఁ దార యేడ్చుట.

కం ఇటు స్త్రీలి శాలిముఖమునఁ, గుటిలాలక ముఖముఁ జేర్చి ♦ కులిలపడుచుఁ దా
నిటు లను నానుడి విన కీ,కటికిశిలల మేను చేర్పఁ ♦ గలిగితె నాథా! ౪౭౬
కం. నీ కెంతటిప్రియురాలో, నాకంటెను భూమిదేవి ♦ నగచర దానిక
నాకనులయెదుట నాఁకో, మాకలనం దేర్చి మాట♦లాడవు నాతోఁ. ౪౭౭
తే. ఆర్య! సుగ్రీవునకు మయ్య ♦ నౌర పిధియు, మీఁ దు హసిక్రియ ♦ పృథ్వియందు
శూరవరుఁ డన నాసూర్య♦సుతుఁ డెగాక,బలియు రెవ్వగు నినుఁ దాఁకి♦ బ్రదికినారు. ౪౭౮
కం. వానరగోలాంగూలవి, తానము నీ నంగదుండు ♦ సద్దయు నేడ్వ
వీనుల నిడ వేటికి మా,దీనాలాపంబు లిదియుఁ ♦ డెఱఁగవే నీకున్. ౪౭౯
తే. మున్ను నీచేతఁ బగ తెందు ♦ మన్ని గొనిరో, యట్టి దగుమీకశేయనంబు♦నంద నీవు
యుద్ధసల్పియ! కూలితే ♦ శుద్ధవంశ్య,నాథ! యెం దేగితివి నన్ను♦నాథఁ జేసి. ౪౮౦

కం.నూరు లగువారు కన్యల, శూరుల కొసఁగంగ రాదు ♦ చూచితివె మహా
శూరునిభార్యను నేగతి, వారక హత నైతి నింద్య♦వైధవ్యమునన్. ౪౮౧

ఉ. మానము న్యూన మయ్యెఁ, బర♦మం బగుసద్గతి రిత్త యయ్యె, నెం
తేనిఁ నగాధదుఃఖజల♦ధిం బరిమగ్నఁగ నైతి, రాయి యే
మో నిజ మీఁతెఱంగ, యిటు ♦ మోహనగాత్రుఁడు భర్త చావఁగాఁ
గానఁగఁ గల్గియుం జెడదు ♦ ఖండము లై శతధావిభిన్నమై. ౪౮౨

కం.నా నెయ్యుఁడు నా ప్రైనము, నానాథుఁడు నాహితుండు ♦ నావల్లభుఁడుఁ
నానిధి యేకచరాగ్రణి, హా నన్ను ననాథఁ జేసి ♦ నాకం బరిగెన్. ౪౮౩

ఆ. తనయు లెంద ఱున్న ♦ ధాన్యసంపదలున్న, ధనము పూర్ణముగను ♦ దనరియున్న
మగఁడు లేనియట్టి♦మగువను గని జనుల్, విధవ యండ్రుగాదె ♦ వెలితిదోఁప.

కం.ఆరుద్రపురుగుడాలున, భారుచిరం బైనమృదువు♦పాన్పునఁబోలెఁ
నీరుధిరమండలంబున, వీరవరా! నీవు పండ ♦ విధి యేర్పడెనే. ౪౮౫

కం. నెత్తురులు గాఁఁ బైపయి, మెత్తినగతి దుమ్ము గ్రమ్మ ♦ మెఱుఁగు చెడిన నీ
మొత్తనియిత్తను వెటువలె, నిత్తఱి నేఁ గాఁగిలింతు ♦ వృకోదరేంద్రా! ౪౮౬

కం.ధన్యుఁడు హో సుగ్రీవుఁ డ,నన్యవిదిత మైనవైర ♦ మారాఘవరా
జన్యునియొండుశరంబున, శూన్యముఁ గావించుకొనియె ♦ సువిహితభంగిన్. ౪౮౭

కం.తనువుఁ దొఱంగినననిన్నుం, గనుఁగొను టొక్కండెగాక ♦ గాథంబుగ ఱో
మ్మున నాటినశరముకత,మ్మునఁ గాఁగిలఁ జేర్ప వలను♦మొనయవ యయ్యో. ౪౮౮

చం.అని యిటు తార యేడ్వఁ గుధ♦రాంతరకందరలీనసర్పభం
గిని సురరాజపుత్రతను♦కీలితబాణముఁ బాప నీలుఁడుఁ
ఘనశర మస్ప డస్తగిరి♦నాయకకూటనిరుద్ధుఁ డైనయా
దినకరు వీడి వచ్చుఘన♦తేజ మనఁ మహితారుణద్యుతిన్. ౪౮౯

తే. ఆఏనాట్ప్రకాండదే♦హంబునుండి, వెల్లువలు వాఁజె నెత్తురుల్ ♦ కొల్లలుగను
బర్వితాగ్రంబునందుండి ♦ పాఱుచున్న, తామ్రగైరికసంపృక్త♦ధార లసఁగ. ౪౯౦

కం.శరవాతి ధరణిం గూలిన,తరుచిరపతి ప్రాణనాథు♦తనువునధూళిఁ
దరుణీమణి సయనోదక,ముచిచే మార్జనము చేసె ♦ సర్వాంగములన్. ౪౯౧

తే. అంగదునిఁ జేరఁ దీసి యా♦యబల యనియెఁ, గంటివే పుత్ర నీతండ్రిఁ♦గన్ను లారఁ
బాపకర్మంబుచే నైన♦వైరమెల్ల, నేటితో మేనితోఁ బాసె ♦ నేలఁ గూలి ౪౯౨

చం.ఇదె కడసారిరా కొదుక ♦ యిప్పుడె తండ్రికి నీవు మ్రొక్కు మీ
యుదయదివాకరాభతనుఁ ♦ డొక్కఁడ కాలునివీటి కేగు నా

వదలనిభక్తి నాతఁడును ♦ వాలిపదంబుల వ్రాలి తండ్రి! యం
గదుఁడను నేను మ్రొక్కెదను ♦ గైకొనవే యని మ్రొక్కఁ, దారయున్. ౪౯ 3

ఉ. నాయక! చూడ వేల? ప్రియ♦నందనుఁ డీగతి నీకు మ్రొక్కఁ దీ
వ్యాయువు గమ్ము పుత్రక య ♦ టంచును దీవన లాడ వేల? నా
ధా! యిటు నేనుఁ బుత్రుఁడు మృ♦గాధిపహింసిత మైనగోసతిక్
బాయఁగ లేనిధేనువు స♦వత్సము నా సడలంగఁ గానవో. ౪౯ ౪

తే. చటులసంగ్రామయజ్ఞంబు ♦ సలిపి నీవు, జానకీనాథనాయక♦జలములుందు
నవభృథస్నాన మొప్పమే ♦ యీచరింప, బల్మి నగునన్ను పిడనాకి ♦ ప్రాణనాథ!

కం. ఏదీ ఋణమున నీకై, మోదించి బలాసునారి ♦ ము న్ని చ్చినయా
గాదిలిపసిండిహారము, లేదే నీయురమునందు ♦ లీల రహింపన్. ౪౯ ౬

కం. అస్తంగతుఁ డగుసూర్యు ప్ర,శస్తమహాశోభరత్న ♦సానువు విడ దా
సిస్తున రాజ్యశ్రీ నిను, నస్తగితుఁ విడువ దయ్యె ♦ నేఁ శ్రాణోశా. ౪౯ ౭

మత్తకోకిలము. అక్కటా హిత మెంత చెప్పిన ♦ నాలకింపకపోయి తే
నొక్కిచెప్పియు నడ్డగింప ని♦న్ను సమర్థను గానుగా
దిక్కుమాలిన దానన్నైతిని ♦ దేవ! నే నుతుతోడ, న
న్నొక్కట ని నిఁ గూడి వల్లభ ♦ యుజ్జగించెను లక్ష్మియున్ ౪౯ ౮

←→ సుగ్రీవుఁడు వాలికై దుఃఖించుట. ←→

ఉ. అంగదుతోడ నిట్లు కడు ♦ సంగన సంగన సంగలార్ప నా
భంగి గతానుఁ డౌచుఁ దన♦భ్రాత ధరాస్థలి యున్న రీతి నా
రం గని సూర్యనందనుఁడు ♦ గ్రమ్మెడు బాష్పజలంబుతోడ వం
తం గడుఁగూరె నింతకును ♦ దాన కదా కత మంచు నెంచుచున్. ౪౯ ౯

ఉ. ఆసతిమోముఁ జూచి హృద♦యంబు కలంగిన మెల్ల మెల్లగా
వాసరనాథనందనుఁడు ♦ భానురసర్వసమాన బాణబా
ణాసనపాణి రాముని ని♦జాశ్రితసంయుతుఁ జూచు దీర్ఘని
శ్వాసము నించుచుం గదియ ♦ వచ్చి రఘూత్తముఁ గాంచి యిట్లనున్. ౬౦

మత్తకోకిలము. ఈవు పల్కినబాస దీరె న♦రేంద్రచంద్రము యుగ్మపి
త్రోవిభుశ్వము నాకు నబ్బెను ♦ గాని రాజ్యసుఖంబుఁ బొ
జీవితంబునఁ గల్గునాశ న♦శించె ననున్ను జూచింపుమా
భూవరా! మన నొల్ల నిం కిటఁ ♦ బోదు నన్నకుఁ దోడుగన్. ౬౦ ౭

సీ. మాయన్న దేవేరి ♦ మహితశోకంబును, బురమునవారల♦పొక్కచంద
మంతటివాఁడు మా♦యన్న నాకారణం,బునఁ శ్రాణములువాసి ♦ భూమిఁ బడుట

బాలుఁ డంగదుఁడును ♦ బ్రతుకునొ బ్రదుకఁడొ, యనుసందియంబిన్ని ♦ యరసిచూడ
రాఘవా నామది ♦ రాజ్యభోగములందు, నాస చేయదు చూ య ♦ ధార్థముగను

తే. రోమమునఁ గ్రోధమున నతి ♦ నూఁకువిప్ర
ధర్మమున నగ్రజునిమృతి ♦ ధరణినాథ
మున్ను నాకు సభీష్ట మై ♦ మొసఁగె గాని
యిపుడు దుస్సహ తాపంబు ♦ పెంచె నదిని. ౬౦౨

మత్తకోకిలము. అన్నఁ జంపి సురాధిపత్యము ♦ నైనఁ బొందఁగఁ గోర ము
న్నున్న యట్టుల ఋశ్యమూకత ♦ టోర్వి నుండు స్వస్థ త్రిమై
నిన్నుఁ జంప యథేచ్ఛ మేగుము ♦ నీ వ టన్న మహాత్ముఁ
డ్ల న్నెఱిం దగునట్టివానికిఁ ♦ గ్రౌర్య మిట్టిది నా కగున్. ౬౦౩

ఉ. సోదరుఁ డన్నఁ గేవలుఁడె ♦ శూరనశంస మనుష్యముండు వ్యా
పాదితుఁ జేసినాఁడ నటు ♦ నంటిసుహృత్తుని; రాజ్యలాభస
మ్మోదము భ్రాతృనిష్ఠన ♦ ముం బరిపంఁగఁ గల్గుదుర్లభ మిం
దేది ఘనంబొ యంచు గణి ♦ యింపను గామపురస్కృతుండ నై. ౬౦౪

ఉ. చంపఁగ నొల్లఁ డయ్యె ననుఁ ♦ సంగరభూమిని శక్తిగల్గి తాఁ
బెంపును శ్లాఘ్యుఁ దలఁచి ♦ బీరము గల్గినవాఁడు గాఁ, నేఁ
డెంపరి నైదురాత్మతను ♦ ద్రెళ్లఁగఁ జేసితి నీతిరీతిఁ జిం
తింపక యట్టివానిని వ్య ♦ తిక్రమ మొగ్గితి బాలిశుండ నై. ౬౦౫

చం. బలితపుఁ జెట్టుకొమ్మ సను ♦ బాఁదిన నేలను వ్రాలి మూర్ఛ మే
విలవిల తన్నుకొం చడల ♦ వీరుఁడు నన్నని యూఁఅడించుచుఁ
బోలుపకు మింక నిట్టు లని ♦ సాంత్వనవాక్యము లాడి పుచ్చె, నా
యలఘుగుణాన్వితుం గినిసి ♦ యంతకుఁ జేర్చితి నింద కోర్చితిన్. ౬౦౬

తే. భ్రాతృభావంబు మతి యార్య ♦ భావ మధిక, ధర్మమును రక్షితంబు లీ ♦ ధన్యచేతఁ
గ్రోధమునుగామమును మతి ♦ క్రోతిగుణము, దృష్టనుయ్యెను నాయందు ♦ శిష్టచర్య

సీ. అతుల మచింతనీ ♦ యంబును బరిహార్యం, నీయంబు స్వనవేక్షణీయ మయి య
సీస్పనీయం బైన ♦ నిస్తులపాపంబు, విశ్వోపాపునిఁ జంపి ♦ వృత్రు నెరి
యొండిగట్టుకొన్న య ♦ స్వమ్మున భ్రాత నిర్జించి నే నిట్టు లా ♦ ర్జించినాఁడ
నింద్రునియఘము మ ♦ హీజలద్రుమనని, తలు పంచికొనిరయ్య ♦ తమకుఁ దార

తే. క్రోతికిల్బిషమును బంచు ♦ కొను నెనండు, పాపశీలుఁడ నీమఁడఁ ♦ బరమగర్హి
తుండ లోకాపకారకా ♦ ర్యుండ; వాన, నీళ్లు పల్లంబునకు నేగి ♦ నిలుచు నట్లు ౬౦౭

ఉ. ఘోరతరార్తి ముంచె ననుఁ ♦ గోవిద వర్య; యధర్మసంయుతం
బౌరఁగ వంశినాశకర ♦ మౌ నకృతంబు ఘటించి పౌరస

త్కారము యీవరాజ్యమును ♦ గైకొన నగ్నుఁడఁ గా నటన్నచో
గౌరవయుక్త రాజ్యరమ ♦ కా తగువాఁడను ధర్మశత్పరా? ౬౦౯

తే. భ్రాతృనధవాలమును దాప ♦ భరశిరోవి, పాణహస్తాళులును నగు ♦ చటులకళ్ళ
షేభ మిటు సంప్రనృష్టమై ♦ యేటిగట్టుఁ, బోలె ననుఁ గూల్చు చున్నది ♦ పుణ్యచరిత! ౬౧౦

తే స్వర్ణమును జక్కఁ గ్రాఁచ వి ♦ వర్ణ మగుచు, నుసటువిడనాడుభంగినా ♦ మదిని గలుగు
సాధుసృ ష్ట మీపాపసం ♦ సర్గమునకు, రోయుచు నివర్త మయ్యెఁ బూ ♦ రుమవ రేణ్య! ౬౧౧

తే. మత్కృతం బైనఘోరక ♦ ల్మషముకతన, దుస్సహం బైనయంగదు ♦ దుఃఖమునకు
వీరవరు లైనకానన ♦ చారు లెల్ల, సగముస్రాణా ననున్నారు ♦ చారుశీల. ౬౧౨

కం.కలుగరె సుతు లందఱికును, గలఁడే సుజనుండు సుమతి ♦ కడువశ్యం డై
యిల సంగదుఁ బోల్తనయుఁడు, కలడే సోదరునిఁ గూర్చుఁ ♦ గల దేశంబున్. ౬౧౩

కం బ్రదికినచోఁ దాశేయుఁడు, బ్రదుకును దారయును ♦ వానిపరిపాలనకై
బ్రదుకనిచోఁ దనతనయుఁడు, బ్రదుకదు తారయును నిక్కు ♦ నం బది రామా! ౬౧౪

తే. అన్నతోఁ బుత్రులతో నెయ్య ♦ మలరుసాంకె, దీపితాగ్నుల విడిచెద ♦ జేవ మేను
వీరె యున్నారు వానర ♦ వీరు లెల్ల, సీత రోయఁగఁ దద్వార్తఁ ♦ జెప్ప నీకు. ౬౧౫

ఉ. నే మరణింప నీదుపని ♦ నిల్వఁగఁ బోవదు నే నెఱుంగుదుఁ
రామ వలంతి పీవు సుక ♦ రంబుగ సర్వముఁ జక్కఁ జేసికో
నే మని వంశనాశకుఁడ ♦ నీమెయిఁ బ్రాణములఁ భరింతు? న
య్యో మహితాగసుండను ర ♦ ఘూత్తమ నాకు ననుజ్ఞ యీయవే. ౬౧౬

తే. అనుచుఁ బల్కకపీశువా ♦ క్యముల వినుచు
శత్రుమర్దనచణరామ ♦ చంద్రుఁ డపుడు
కన్నులను బొప్పపూరముల్ ♦ కాఱుచుండ
నార్తుఁ డయ్యె ముహూర్త మ ♦ య్యనఘునట్లు. ౬౧౭

రాముఁడు తార నూఱార్చి బోవుట.

చం.ఱుమ ఱుమఁబోలువాఁడు త్రిజ ♦ గత్పరిరక్షణకర్త రాముఁ డా
సమయమునం గనం జనియె ♦ నారెకుఁ ద న్ననుదాని శోకసం
భ్రమపరిమగ్నఁ దారను స ♦ మాశ్వసనేచ్ఛను మంత్రిముఖ్యులుఁ
విమలవిలోచనం గదిసి ♦ వేర్పడఁ జేసిరి వాలినిఁ సతిన్. ౬౧౮

కం.ఆపన్నదళవిలోచన, యాపద్దళాయతాక్షు ♦ నాభీలమహా
చాపశరపాణి మార్తం, డోపమసహజప్రభాస ♦ ముజ్జ్వలగాత్రున్. ౬౧౯

తే. సాధువర్తను రాజల ♦ క్షణసమేతుఁ, బురుషనత్తముని నదృష్ట ♦ పూర్వుఁ జూచి
చారుశీలవతీమణి ♦ న్వింతపందు, నితఁడ యీరామభద్రుఁ డం ♦ చెంచికొనుచు

క.హరిహయతుల్యు దురాసదుఁ, బరమ మహోత్కుని రామ♦భద్రుని డాయ
దరుణి వ్యసనాభిపీడిత, పరివిహ్వల యగుచుఁ జనియెఁ ♦ బరమజవమునన్. ౬౨౧
తే. మేటిగుఱికాని రాముని ♦ మెలఁత మిన్న, శోకసంభ్రాంతభావ వి♦శుద్ధసత్త్వ
దృఢమనస్విని గనుఁగొని ♦ యిట్టు లనియె, భర్తృవధజాతపరితాప♦భరముపేర్మి.

తార దన్నుఁ జంపు మని రామునిఁ జూచి ప్రలాపించుట.

సీ. అప్రమేయుఁడవు దు♦రాసదుండవు నీవు, విజితేంద్రియుఁడవును ♦ విశ్రుతైక
ఘనధార్మికుఁడవు న♦తుల్యకీర్తివిని వి,చక్షణుఁడవు చ్యు♦తుమకు సాటి
శ్రుతజోపమాత్ముండ ♦ వతుల బాణాసన,బాణపాణివి మహా♦బలుఁడ వనఘ
యుత్తమసంహాన♦నోపేతుఁడవు మర్త్య,విగ్రహోభ్యుదయము ♦ విడిచి దివ్య

తే. విగ్రహోభ్యుదయంబున ♦ వెలసె దీవు
సతిని జంపిన యాయొంటు♦బొణమునఁ నె
నన్నుఁ ద్రుంపుము రామ! నా♦నాథుఁ గందు
వాలి సుఖియింపఁ డయ్య న ♦ న్వడలి యెందు. ౬౨౩

ఉ. ఆర్యనరేణ్య యాసరసి♦జాక్షుఁడు నాకమునం దలంక్రియా
కార్యవిచక్షణల్ కునుమ♦కాండవి రాజితశేఖరిల్ మహా
వార్యగతిన్ భజించినను ♦ స్త్రీలఁడు హాయిగ నన్నుఁ గానమిన్
భార్యను భర్తనుం గలుపు♦భవ్యయశంబునఁ బోఁగ దే నృపా. ౬౨౪

ఉ. నాకమునన్ వసించియును ♦ నాపతి న న్నెడఁబాసి యుండుటన్
శోకము విన్నఁబాటు గొని ♦ స్రుక్కుమ నుండు నిజంబు దేన నీ
వేకరణిన్ మనోహరన♦నేంద్రతటంబున సీతఁ బాసి య
స్తోకము గుందితో యటులె♦ చూడుమ యన్యుల కైనవేదనల్. ౬౨౫

ఉ. ప్రాయపుఁబూరునుండు తన♦ప్రాణసఖిం బెడఁబాయఁ గల్గునా
యీయత మైనదుఃఖభర ♦ మంతయు నీవు నెఱుంగుదే కదా
యీయెడ వాలి న న్విడిచి ♦ యెంత తపించెడి నొక్కొ రాఘవా!
ప్రేయము తచ్ఛరంబునన ♦ వేగమ నేఁ జని కాంతు నల్లభున్. ౬౨౬

ఉ స్త్రీవధ పాతకం బనుచుఁ ♦ జింతిలఁ బోకు మహానుభావ! నే
నావిభునాత్మ నన్నమతి ♦ నన్ వధియింపు దయార్ద్రబుద్ధివై
నావిభుఁ జంపినట్లు, రఘు♦నాయక! వేదము శాస్త్రసంఘముల్
వావిరి మ్రొయ్యు భర్తకును ♦ భార్యయ యాత్మ య టంచుఁ జూడుమా. ౬౨౭

ఉ. కూరిమి భార్య భర్తకును ♦ గూరిచి దానము సేతకన్న లే
దారయ నొయిండుదాన మని ♦ యందురు జ్ఞానులు, నన్ను నాప్రియున్

గూరిచి తేని ధర్మ మెవఁ ♦ గూఁగిచి పుణ్యము యబ్బు, నన్ను సం
హారము చేసినట్టియఘ ♦ మంటదు నిన్ను నృపాలకాగ్రణీ! ౬-౨౮

ఉ. ది క్కెద లేనిదాన, సతి♦దీనను, భర్తయఁ బాసిపోయె, నీ
వొక్కశరంబు పైపెడిచి ♦ యూపిరిఁ బాపుము, నీకు మ్రొక్కెదన్,
దిక్కరితుల్యగామి వట♦ధీయుతుఁడం గాంచనమాలి వాలి నే
నక్కట వీడి నిల్వఁ గల♦నా చిరకాలము జీవయుక్త నై. ౬-౨౯

రాముఁడు తారా నాశ్వాసించుట.

కం.అని పనవులారఁ గనుఁగొని, యనియె రఘూ♦త్తముఁడు దుఃఖ ♦ మాఱఁగ నిట్టుల్
చనునె వికత్థపుమతి నీ, కనభూ♦స్థిక! వీరభార్య♦నై పహిం చింపన్. ౬-౩౦

తే. నిఖిలజగములు ధాతచే ♦ నిర్ణితములు, తరుణి! సుఖదుఃఖ యోగముల్ ♦ధాతచేతఁ
గలుగు చుండును గాన దుఃఖంబు సుఖము, బ్రహ్మచేసినయది యని♦పలుకు జనము.

ఉ. ధాత వధించినట్టులు గ♦దా సకలంబును నర్తిలుక్, నశేం
బే తరుణీ! విధాతృకృతి ♦ నింతయు మీఱఁగ, వీరహత్తు లీ
రీతిని దుఃఖ మందుదురె ♦ ప్రీతి నహించెదు యీసరాజ్యను
స్ఫీతునిఁ బుత్రుఁ గాంచి యనఁ ♦ జెల్వ నువేష దొఱంగె దుఃఖమున్. ౬-౩౨

కం.హోరు మని యేడ్చునంటదుఁ, దారను సుగ్రీవుఁ గాంచి ♦ తత్సమశోకుం
డౌరసుపతి లక్ష్మణుతో, వారిం సాంత్వించె నాంత్వ♦నచనంబులచేన్. ౬-౩౩

కం చచ్చినవారికి నేడ్చిన, వచ్చు నె నిశ్చేయసంబు ♦ వారికిఁ జెపుఁడా?
యిచ్చు ననంతరకార్యము, గ్రచ్చఱ సలుపంగఁ దగుఁప ♦ గార్యము గాదే. ౬-౩౪

కం చాలును లోకముతోపా, టీలీలను భ్రేతమునకు ♦ నేడ్చుట నేహా
గాలంబు మీఱి యానల, జాలదు రెద్దాని మీరు ♦ సలుపఁగఁ జెపుఁడా. ౬-౩౫

కం నియతియె లోకనిదానము, నియతి క్రియాసాధనంబు ♦ నిక్కము చుండీ
నియతియె భూతావళులను, నియమింపఁగఁ గారణము ప♦నిచడులారా! ౬-౩౬

ఉ. ఒక్కఁడు దేనినేఁ జేలుప ♦ నోపఁడు కర్తగఁ, జేయఁ గార్యముఁ
జక్కఁగ నెన్నఁ డేనియును ♦ జాలఁడు చూ పెరలేప నెప్పనిఁ
నిక్కముపో స్వభావమున ♦ నిత్యము లోకము వర్తిలుం జుఁడీ
తక్కక, తత్స్వభావము ని♦తంబును గాలపరాయణం బగున్. ౬-౩౭

కం.కాలము దాఁటదు కాలము, గాలమున కపక్రియంబు ♦ గలుగదు చుండీ
కాలము స్వభావమునఁ నే, క్రాలెడి స్వనియమము నగ్గి ♦ కడనడ యెపుచున్. ౬-౩౮

కం.కాలం బెఱుఁగదు చుట్టము, గాలమునకుఁ గారణంబు ♦ గలుగదు కడిమిఁ
గాలము చిక్కదు మిత్రులు, కాలమునకు లెస సకెమి ♦ గా దాత్మీయులకున్. ౬-౩౯

తే. కాలపరిణామమునఁ గల్గు ♦ గార్యజాత
మనుచు మతిమంతుఁ డుండఁగ ♦ నర్హమెపుడు
ధర్మ మర్థంబు కామంబు ♦ తనకుఁ దాన
కలుగుఁ గాలక్రమంబునఁ ♦ దొలఁగ దెట్లు. ౬౪౦

తే. అట్లు కావున వాలి ము ♦ న్నాచరించి,నట్టిధర్మార్థకామఫ♦లాళిఁ జెంద
నరిగె నిట నుండి నాకంబు ♦ నతుల మైన,తనదుపరిశుద్ధధామంబుఁ ♦ గనుచు నిట్లు.

కం.తనధర్మగుణముబలిమిని, మును విజితం బైనస్వర్గ♦మును గైకొనఁగాఁ
జనె డాఁపక ప్రాణంబులఁ, జనునే యిటువంటిశౌర్య♦శాలికి వగవన్. ౬౪౨

కం ఈపౌరుషైకధనియుం, బ్రాపించె ననుత్తమంపుఁ♦బద మిఁక నేలా
తాపంబునఁ బడ మీరలు, వే పూనుఁడు కాలయోగ్య♦విధికృత్యములన్. ౬౪౩

లక్ష్మణుఁడు సుగ్రీవునితో వాలి సంస్కరింపఁ బ్రయత్నింపఁ జెప్పుట.

కం.రామవిభుఁ డిట్లు లాడఁగ, సౌమిత్రియు దుఃఖభార♦జలధినిమగ్నుం
డై మిహిరతనయుఁ గని హిత, సామోక్తులు నిట్లు లనియె ♦ సమయార్హముగన్.

సీ. లే లెమ్ము సుగ్రీవ ♦ వాలికి నిఁకఁ బ్రేత, కార్యంబుఁ దీర్పఁగఁ ♦ గడఁగరాదె
తారాంగదులఁ గూడి ♦ దహనకార్యము దీర్పు, మెండుగందపుఁజెక్క♦లిందుఁ దేర
నాజ్ఞ సేయుము చూడుఁ♦మంగదుం డెట్టులు, దీనుఁ డ్డొయున్నాఁడొ ♦ తేర్పు మతని
పత్రమాల్యంబులు ♦ వలసినఘృతశైల,గంధముల్ దేర సం♦గదునిఁ బంపు

తే. నగర మెల్లను నీయధీ♦నంబు సుమ్ము, విడువుమా బాలిశత్వంబు ♦ వీరవర్య
తారుఁడా లెమ్ము శిబికను ♦ ద్వరితముగను,ద్వరయు మేలందురిటువంటి♦తరుణమందు.

కం.జత కూర్పుము నహనార్హుల, ద్రుతగతిని సమర్థు లైన♦తోరపుబలులన్
వెత మాను మనుచు వానర,పతితో వచియించి రాము♦పజ్ఞకుఁ జనియెన్.

సీ. అంతఁ దారుఁడు సుమి♦త్రా తృజు నాజ్ఞ సం,భ్రాంతుఁ డై గుహఁ జొచ్చి♦పటుజవమున
భద్రాసనయుతంబు ♦ పక్షికర్తాంచితం, బగకర్ణభూషితం ♦ బమలచిత్ర
పత్తినమేతంబు ♦ వరజాలవాతాయ,నాన్వితంబును జిత్ర♦హారగతము
విశ్వకర్మకృతంబు ♦ విమలసిద్ధవిమాన,సన్నిభంబును దారు♦శైలసంయు

తే. తంబు కృత్రిమకందరి♦తంబు రక్త,చందనవిలిప్తమును బుష్ప♦బృందపద్మ
హారసంఛన్నమును నుద♦యార్కవర్ణ,మైనశిబికను గొనివచ్చి ♦ యందు నిలిపి.

తే. దానిఁ గనుఁగొని రాముండు ♦ తమ్ముతోఁ జ,నిట్టు లను వేగ వాలిని ♦ నిందుఁ నుంపఁ
బనుపుమీ ప్రేతకార్యంబు ♦ పరఁగ వేగ, మాచరింపుమ యన,దాని ♦ నాలకించి.

కం.వాలినదుఃఖంబున నిల, వ్రాలుచు నంగదుఁడు దివస♦రాజసుతుండున్
వాలిని శిబికను జేర్చి సు,మాలిని నత్రములు నగల ♦ నర్పించి వెసన్.

ఉ. ఇండు సమస్తదానములు ♦ నిర్ధమణీవసనాదు లాదిగాఁ
బొండు వనేచరుల్ శిబిక ♦పూర్వ మతుల్యసమృద్ధభూమిభృ
న్దండము తార్ధ్వదైహిక ము♦దారత సల్పెడిరీతి లోటు లే
కుండ నొనర్పుఁ డంచుఁ బ్లన♦గోత్తముఁ డానతి యిచ్చె నంతటన్. ౬౫౦

కం. తారుఁడు లోనగువారు కు,మారకు నంగదునిఁ జుట్టి ♦ మహితాక్రోశో
దారరవంబుల నేగి ర,పారన్యధ వాలి శిబిక♦పజ్జను గుము లై. ౬౫౧

కం. తారాసతి మొదలుగఁగల,నారులు వీరా య టన్న ♦ నాదంబులతో
సారెకు నాక్రోశించుచు, న్వీరాట్సుతుశిబికపజ్జఁ ♦ జనిరి మహార్తిన్. ౬౫౨

తే. వానరీనాదములచేత ♦ వనులు గిరులు
మాఱు మ్రోయుచు నవి యేడ్చు♦మాడ్కి నుండె
నిర్జనం బగునొకయేటి♦నీటియొడ్డు
నందుఁ జితిఁ జేర్చి రిసుక న♦నాటు లపుడు. ౬౫౩

తే. వాహకులు డించి యచ్చట♦వాలిశవము,జరగిరేకాంతమున కార్తి♦భరితు లగుచుఁ
దార శిబికాశ్రయితుఁ గపి♦వీరు డాసి, యంకమునఁ బతిశిర ముంచి ♦ యడలె నిట్లు.

శిబికయం దున్నవాలిఁ జూచి తార యేడ్చుట.

సీ. హా వానరేంద్ర! మ♦హారాజ! హృదయేశ! హా మహాశూర! మ♦హార్హ దేవ!
నన్ను మన్నించు నా♦మన్నన యే మాయెఁ, గన్నెత్తి నన్నేల ♦ కాన వీవు
ఇందఱు నీకయి ♦ వందురుచున్నారు, గూడవే వారల ♦ సుందరాంగ
విగతాను వయ్యెను ♦ వీర నీ నెమ్మోము, కళకళ లాడుచుఁ ♦ గాంతి దేఁదెఁ
ఆ. గ్రుంకుచున్న సూర్యు♦కొమరారుకాంతిని, బ్రదికి యున్న వాని♦పగిది గాఁగ
నొప్పుచున్న దయ్యొ ♦ యెప్పుడు చూతునో, కపికులేంద్ర నిన్నుఁ ♦ గఱవు దీఱ.

కం. ఆరణ్యతలమునం దొక,నారాచముచేత నీదు♦నారులకును ము
త్తోరాణఁ దొలఁచి కాలుం,డే రామాకృతిని గొంచు ♦ నేగెడు నిన్నున్. ౬౫౬

కం. నీకు సదా వల్లభ లై, నీకుర్తికిఁ బాత్ర లైన♦నీప్రియురాం డ్ర
యెయ్యా! కాలినడన దివ్వగ, నీకడ కిరుదెంచు టెఱుఁగ♦నేర న దేలా. ౬౫౭

సీ. ఈరాజముఖు లెల్ల ♦ నీరమణులె కదా, పలుకరింప నదేల ♦ వానరేంద్ర
నీతమ్ముఁ డదె యేల ♦ నెన సూరఁ బలుకవు, బోలు నే నీకిది ♦ పురుషవర్య
వీరె మహారాజ! ♦ తారుఁడు లోనగు,సచివులు మంత్రంబు ♦ నలుప రాదె
పురజనుల్ వీరె నిఁ♦బొరిఁ జుట్టి యున్నారు, సెల విమ్ము తగురీతి ♦ లలితరూప

తే. వీర లందఱు పోయిన ♦ వేడ్క మీఱి, మనము చెల రేగి యుత్కట♦మదనవృత్తి
రమ్యవననీమలను విహా♦రంబు సలుపు,చుంద మో నాథ! యేల నీ ♦ వూరకుండ.

అంగదుఁడు వాలిని సంస్కరించుట.

కం.అనుమ విలపించుతారను, ఏనజాతులు పట్టి ♦ లేప వనరుమ సుగ్రీ
వునితోడ నంగదుండును, దనజనకుని జీవను జేర్చి ♦ తగ వగురీతిన్ ౬౫౯
కం.చిరముగఁ బ్రవాసి యగుచును, బరలోకం బేగుకీశ♦పరిసృప్తుని కిడెఁ
గరుణముగ నేడ్చు చగ్నిని, హరినుగుఁడు ప్రవణి ణించె ♦ నపసవ్యముగన్ . ౬౬౦
తే. శక్రతనయుని నీరీతి ♦ సంస్కరించి,విధిహితంబుగ నుదకముల్ ♦ విడుచుకొఱకు
శీతజల మైనశుభనదిఁ ♦ జేరి భానుపుత్రతారలు నంగద♦పూర్వికముగ ౬౬౧
కం.వాలికి నుదకంబుల నిడి, రీలీల సమాసశోకుఁ ♦ డిప్పోకుజుఁడుక్
హేళిజుతోఁ ప్రేతక్రియ,లోలిక్ జరిపించెఁ జిత్ర ♦ ముత్సాహపడఁగిన్. ౬౬౨
కం విగ్రహమునఁ గూలినలన,యగ్రజునకు దహనకార్య ♦ మంతయుఁ దీరన్
న్యగ్రసనస్కుం డై యా,యుగ్రాంశుసుతుండు రాము♦నొద్దకు వచ్చెన్. ౬౬3

హనుమంతుఁడు రాముని సుగ్రీవునకుఁ బట్టాభిషేకం బొనర్ప వేఁడుట.

కం.క్లిన్నాంశుకు బహుదుఃఖవి,పన్నున్ సుగ్రీవు సచివ♦పటలి భ్రంజించెన్
బన్నుగ నిందఁటు గొల్వఁగఁ, జెన్నార్చిన్ సృష్టుఁడు మునుల♦చే బ్రహ్మవలెన్.౬౬౪
ఉ. అంతటఁ గాంచనాగ్రినిభుఁ ♦ డంచితబాలనిభానవనుం
జెంతయు భక్తి కేల్మొగిచి ♦ యిట్లను మారుతి రాఘవచంద్రుతోఁ
జింతలు దీఱి యీవ్లవగ ♦ శేఖరుఁ డెట్లును జెంపరానిభూ
కాంతత నొందె నీకరుణ♦కల్గిన రాఘవవంశవర్ధనా! ౬౬౫
కం.నీ వనుమతించినను సు,గ్రీవుఁడు కిష్కింధఁ జేరి ♦ కీశావళితోఁ
గావించును గార్యంబులు, దేవా! నున్నాటుఁ డగుచు ♦ దివ్యౌషధులన్. ౬౬౬
ఉ. హారిమణీపరీమళసు♦మాదుల మీ రట కేగుఁ డించిన్క
నారపుభక్తిఁ బూజలను ♦ సల్పు, నచేఁ గుహా రండు పోవ సుం
దీరు కృతాభిషేకునిఁగ ♦ నీతనిఁ జేసి కపీంద్రకోటికిక్
గూరుపుఁడీ ముపుం డనుచఁ ♦ గోవిదవర్యుఁడు పల్కుఁ బ్రీతుఁడై. ౬౬౭

రాముఁడు సుగ్రీవుని పట్టాభిషేకంబున కనుమతి యిచ్చుట.

చం జనకునియాజ్ఞ జేసి చొరిఁ ♦ జాలను బట్టము నేని పల్లెకే
హనుమ! చతుర్దశాబ్దములు ♦ హాయిగ నర్కజుఁ డూరు చేరి చ
య్యన సభిషేకముం గొని య♦ధ్వానమపద్ధతిఁ గీశరాజ్యముం
బొనరుచుఁ గాత మంచు రఘు♦పుంగవుఁ డర్కజుతోఁడ ని ట్లనున్. ౬౬౮
కం.ఈయంగదు యువరాజుఁగఁ, జేయుము నీతోఁ సముండు ♦ చేవను మతియున్
మీయన్న పెట్టకొను కితఁ, జేయనువున యీవరాజ్య ♦ మీతనికిఁ దగున్ ౬౬౯

సీ. సలిలాగమం బైన♦శ్రావణమాసంబు, తొలుతటియది వాన♦నెలలయందు
వార్షికసంజ్ఞను♦వర్షిల్లు మాసచ,తుష్కంబు వచ్చెను♦ద్యోగమునకు
నిది వేళ గాదు నీ♦వేగుము పురి కేను, సౌమ్యుఁ్రతోడ నీ♦శ్లేగుహాను
వసియింతు నిచ్చట♦వల నొప్పి యున్నది, గాలి రవ్యంబు వి♦శాల మిదియుఁ
తే. గుముదసారనయుతములు♦ కొలఁకులెల్లఁ, గార్తికము సచ్చు నెడ దశ♦కంఠవధకు
యత్నమును జేయు మీవు నీ♦వరిగి పురికి, రాజ నగుము సుహృ్ద్గతి♦ రంజిలంగ

సుగ్రీవపట్టాభిషేకము.

సీ. అనెమరామునిచేత♦ నభ్యనుజ్ఞాతుఁ డై, కిష్కింధ కేగి సు♦గ్రీవుఁ డపుడు
వానరకోట్లభి♦వాదనం బొనరించి, బలసి వెన్నంటఁగఁ♦ బొరు లెల్ల
సాఁగిలఁబడి నమ♦స్కారంబు లొనరింప, వారి నోదార్చి♦ హరినచన
పర్వతిఁ దేర్చి స్వ♦భ్రాతృసంతఃపురం, బును జొచ్చి తారకుఁ♦ గొక్కు మాన్చి
తే. వెలికిఁ జను దేర వానర♦వీరు లెల్ల, నాది తేయబలంబు బ♦లారిఁబోలె
హోళి నభిషేక మొనరింప♦ హేళిసుతుఁడు, దివ్య తేజోయుతుం డయి♦ తేజరిల్లె.
సీ. తపనీయభూషిత♦ధవళాతపత్రంబు, స్వర్ణదండాంచిత♦చామరములు
సర్వరత్నంబులు♦ సద్భూషధంబులు, సత్కీర్తికృత్కి♦సాలకుసుమ
తతులు ధాన్యంబులు♦ సితనవ్య లేపనం,బులు సుగంధులు స్థల♦జలజములును
నగుసుమసంతతు♦ లగరుచందనదివ్య,గంధము లష్టతల్♦ కాంచనంబు
తే. వ్యాఘ్రచర్మంబు నేయియు♦ నడవిపంది,తోలు చెప్పులు గసగసల్♦ మేలిపెరుగు
తేనె సమకూర్పుసుశిల♦తోను రోచ,నంబు నుత్తమ మగులేప♦నంబుఁ గొనుచు
సీ. పదునాఱుకన్యలు♦ పరమహర్షమున రా, భట్కృయణీస్త్ర♦పటలిచేత
ద్విజుల సంతర్పించి♦ విధివిహితంబుగ, దగ్ధపరిస్తీర్ణ♦తలమునందు
జాతవేదుని నిల్పి♦ పూతమంత్రంబుల, హోమంబుఁ గావించి♦ యుచితభంగి
మంత్రవేదులు చిత్ర♦మాల్యోపశోభిత,ప్రాసాదతలమున♦ రమ్యభద్ర
తే. పీఠిఁ బ్రాఙ్ముఖముగఁ గపి♦వీరనర్య్య, నిలిపి, బహుళనదీనద♦నీరములను
సాగరాంబులఁ గొనివచ్చి♦ స్వర్ణకుంభ,ములను నింపించి బంగారు♦కలశములను.
తే. వృషభశృంగంబులను ముంచి♦ విధిహితముఁ
మైందుఁడును ద్వివిదుఁడు గంధ♦మాదనుండు
గజుఁడు గవయ గవాక్షులు♦ గాడ్పుపట్టి
జాంబవన్నళశరభులు♦ సస్మదమున. ౬౨౮
కం.ఋభునాయకు వసుసంఘం, బభిషేక మొసర్చురీతి♦ నతిపరిమళస
ద్విభవం బగునీటను గపి,విభు నభిషేకించి రవుడు♦ వెలసినకీర్తిన్. ౬౨౯

కం.పొంగుచు సుగ్రీవుండును, నంగదునిఁ రాముచెప్పి♦నట్టుల యువ రా
జంగా నొనరించినఁ గపి,పుంగవులును మే లటంచుఁ ♦ బొగడిరి తుష్టిన్. ౬౭౬

కం.రాముని లక్ష్మణు మెచ్చిరి, ధామములఁ బ్రకాశతులు ♦ ధ్వజతతులఁ శై
లాభ్యుగము లెత్తఁ దేజ,స్సోన్నుంబున నగరి మెల్ల ♦ శోభిల్లెఁ గడున్. ౬౭౭

కం అభిషేకవార్త తులిత,స్వభునకు నెతిఁగించి యాత్మ♦సతి రుమశోనుఁ
స్వభిమతసుఖములఁ దేలుచు, విభవమున రహించె శక్రు♦విధమునఁ గపియున్. ౬౭౮

రామలక్ష్మణులు ప్రస్రవణగిరిగుహఁ జేరుట.

సీ. రామచంద్రుం డంత ♦ సౌమిత్రితోఁ గూడి, వ్యాఘ్రహార్యక్షుర♦వాన్వితంబు
తవిధగుల్మల♦తాగూఢమును బహు,శ్లోకసంజాత♦సంకులంబు
వానరగోపుచ్ఛ♦వారభల్లూకబి,డాలసేవితమును ♦ నీల మేఘ
రాశినిభంబును ♦ రమ్యజలాశ్రయం, బైనప్రస్రవణా ద్రి ♦ కరిగి యతని

తే. కనియె నీగుహఁ గంటివే ♦ యతివిశాల
మగుచు రమ్యంబు మితవాయు ♦ వగుచు వెలసి
వానకా ల్లెల్లఁ గడవఁగఁ ♦ బ్రమద మొప్ప
నుండుటయె యిందు లక్ష్మణా! ♦ యుక్త మగును. ౬౭౯

సీ. ఈగిరిశృంగంబు ♦ పృథ్వీశనందన, తెల్లన యెఱ్ఱన ♦ నల్ల నైన
రాలచే ధాతువ♦ర్ణంబుచే లహరీద,రీపాళిచేఁ బెక్కు♦సృక్కితతుల
చే మయూరవిహగ♦స్తోమనాదంబుచే, సిందువారకదంబ♦కుందగుల్మ
మాలతీసర్జార్జు♦నాళీసుమాళిచే, హృదయంగమంబు నై ♦ యెసఁగెఁ గంటె

తే. చారుచిత్రలతావృత ♦ మై రహించె
రమ్య మై యున్న వెంచు గో♦రంటచెట్లు
గుహయు నున్నత మగుచును ♦ గొమరు మీఱె
యుక్త మగునెల విది మన ♦ ముండుటకును. ౬౮౦

కం.కమలాకర మది గంటివె, కమలాకరచారుఫుల్ల♦కమలాకర మై
విపులం బయి మనకుఁ గా, సమీపతలవర్తి యగుచు ♦ సంతస మిడెడిన్. ౬౮౧

ఉ, తూరుపు నుత్తరంబు గుహ ♦ దోఁచెడి వాటపుఁబల్ల మై సుఖం
బారెడి జల్లు కొట్టమిని ♦ నావెనుప్రక్క-ను మిట్టు గావునఁ
మారుతముఁ మితంబ యగు ♦ నాయన దొడ్డది చూఁపఱాయి యెం
తో రహి గూర్చె భిన్న మగు♦తోరపుఁగాటుకకుప్పఁబోలుచున్. ౬౮౨

సీ. ఉత్తరంబున మఱి ♦ యొయ్యనశృంగముఁ జూడు, భిన్నాంజనచయంబు♦పేర్మిఁ గనుచు
నాగఫణపలఁబోలి ♦ వ్యాప్త మై యున్నది, నక్షీణంబున నొండు♦ధవళశిఖర

మొప్పెడిఁ గైలాస ♦ మోయన ముందటఁ, బ్రాచీనవాహిని ♦ పాతె నదిగొ
నడు సొకింతయు లేక ♦ యలత్రికూటంబున, జాహ్నవీనదికిని ♦ నాటి యగుచు
తే. నాలతాలతమాలత♦కోలజాల,తిలకకృతమాలహింతాల♦లలితవకుళ
చారువానీరపన్నక♦సరళవేణు,పాదపంబులఁ జెలఁ గెడి♦భంగిఁ గంటె ౬౮౩
కం.అట నట నానాకృతు లై, విటపితతుల్ తీరమందు ♦ వెలసెడిఁ గంటే
స్ఫుటచసనాభరణాన్విత,కుటిలాలకచండమునను ♦ గొమ రొప్పంగన్. ౬౮౪
చం.విమలవిహంగమప్రకర♦విశ్రుతనాదము నై పరస్పరా
సమసమరక్తచక్రచయ♦సంపరిశోభిత మై మనోహరో
ద్గ్రుచులినస్థలం బయి ని♦తాంతము సారసమానసాలయ
భ్రమరయుతింబు నై నదియు ♦ భాసిలె నవ్వు నెలంతయో యనన్. ౬౮౫
సీ. ఒక చోట హృనయంగ♦మోత్పలంబులకూట, మొకబోట రక్తాబ్జ♦నికరఘూట
మొక్కిన కైరవ♦ముకుళసంఘముచేవ, యొక్కిన్నఁ బ్లనములు♦యొప్పుతేవ
యొకవంక నెమిళుల♦ప్రకటకేకలబింక, మొకతెంకిఁ గొంచల ♦ నొనరుపొంక
మొకప్రక్కఁ జంచన♦ప్రకరంబు రుచినిక్క,నొకయిక్క మీ నుల♦యునుకు లెక్కఁ
తే. జూచి తే యీతరంగిణి ♦ సొంపుమీఱె,నౌర! యెంతమనోహర ♦ మైన దిదియు
నిందె మనము వసింత మా♦నందముగను,జిరముదూరంబుగాదు కి♦ష్కింధ యిటకు.
కం విన నయ్యె గీతవాద్య,ధ్వనులుఁ నర్దన్వనగమృ♦దంగరవంబుల్
కని రుమను రాజ్యరమయును, మనమున హర్షించుఁ గాదె ♦ మర్కటవిభుఁడున్.
కం అని యూ ప్రస్రవణాద్రిని, నినకులుఁడు వసించె నందు ♦ నెల్లసుఖంబుల్
పొనరియుమువసుం గాసఁడు,తనస్రాణపదంపుభార్య♦దలఁచుచు నార్తిన్. ౬౮౮
కం.తూరుపుమలఁ బుట్టెడినీ,హారకరుం జూచి చూచి ♦ వ్యథితాత్ముం డై
హారిశయనంబు గలిగియుఁ, గూరుకుఁ గొనఁ డొక్క నాఁడు ♦ కునలయపతియున్.
కం పొంగి చనుదెంచుశోకము,నం గాతెడిబాష్పములను ♦ నవసెడిశ్రీరా
ముం గనుచుఁ దుల్యదుఃఖుం, డంగద శమియింప నిట్లు ♦ లస్నం దేర్చున్. ౬౯౦

లక్ష్మణుఁడు రాము ననునయించుట.

కం.అన్నా! యీగతి దుఃఖివి,పన్నతఁ గృశియింప నీకు ♦ భావ్యం బగునే
పన్నుగ నీవెఱుఁగవె దుఃఖోన్నతిఁ గార్యములు నాశ♦మొందు నటంచున్. ౬౯౧
ఉ. నీవు క్రియాపరుండ వవ♦నీధవ దైవపరాయణుండవుఁ
నీ వతిధర్మశీలుఁడవు ♦ నిస్తులపద్ధ్యవసాయి వాస్తికుం
డీవు మహోత్స కూళ నసు♦రేశ్వరు సంగరరంగమందు బా
హావిభవం బెలర్పఁ దును♦మాడఁగ నేర్తువె ధైర్యహీనతన్? ౬౯౨

ఉ. చేయుము శోకవేగమును ♦ జెచ్చెర నాశము మూలముట్టుగా,
జేయుము సుస్థిరంబు ధృతిఁ ♦ జేకొనుచుఁ వ్యవసాయ మెట్టులుఁ,
జేయుము ధ్వంసముఁ సకల ♦ సేనకపుత్రకమిత్రయుక్తఁడై
తేయుని, న్యాయమే యిటులు ♦ దీఱనిసంతఁగాఁ గుందు చుండఁగనే? ౬౯౩

కం. ఆతతగరివనజలధిస, మేతం బగుభూతధాత్రి ♦ నేనియుఁ దలక్రిం
దైతరఁగఁ జేయ నేర్తువు, వైతెయుఁ జేటిలెక్క ♦ దర్పస్థానా. ౬౯౪

ఉ. ఏచ్చేను వానకాల, మిఁక ♦ నచ్చు సదే శరదాగమంబు, లో
నెచ్చినతాల్మి వీచి సహి ♦ యింపుము, పిమ్మట రానిదాసురుఁ
గ్రొచ్చెదు గాక బంధుహిత ♦ కోలులుతోఁ, దగువేళ నిన్ను నే
నెచ్చరికింతు నాహవునికి ♦ నేఁడైఁ రేఁచెడి సహ్నినో యనన్. ౬౯౫

కం. అని లక్ష్మణుండు పల్కినఁ, దనకు హితము శుభము నైన ♦ తద్వాక్యంబుల్
మనమున నిల్పి సుహృత్తముఁ, దన నెయ్యునిఁ జూచి యనియె ♦ ధరణీశుఁ డిటుల్.

ఉ. తమ్ముఁడ నీవు భక్తియు హిత ♦ మ్మును నెయ్యము సత్యశౌర్యద
ర్పమ్ము లెసంగఁ బల్కుటను ♦ బొసితిఁ గార్యవినాశకారిదుఃఖమ్మును విక్రమమ్ముఁ గొని ♦ కాచెద నీవచియించినట్లు కా
లమ్మునక్కై, ప్రసన్నతఁ జె ♦ లంగెడుదాఁక సదీకపీశ్వరుల్. ౬౯౮

కం. వీరుం డగుపురుషుం డుప, కారికి మఱుమే లెఱుఁగని ♦ కావించుఁ బ్రతీ
కారముఁ జేయక మఱిచెఁ, క్రూరుఁడు నొప్పించు సుజన ♦ కోటులమనమున్. ౬౯౯

చం. అన విని లక్ష్మణుండు జన ♦ కాత్మభవాపతితోడ రామ! నీ
వనినటు సర్వ మొప్పెడి న ♦ నాటచయోధికుఁ డర్సనేఁ దాఁ
బనిఁగొని చేయు సాయమున ♦ వానలు నిల్చెడిదాఁక నోరుపుఁ
గొని యిట నుండు మీ నెలలు ♦ గూల్చువుగా రిపుకోటి నావలన్. ౬౯౯

వర్షర్తు వర్ణనము.

కం. అన విని తమ్మునిఁ గనుఁగొని, చనుదెంచెను గంటె వృష్టి ♦ సమయము మబ్బుల్
పెనుఁగొండలట్లు నభము, ఘనముగ వ్యాపించె నిగ్గు ♦ గవియఁగ ధరణిన్. ౭౦౦

కం. దివి దినకరకరిముల నగ్గనరసముల నెల్ల నద్రావి ♦ నైపుణి మెఱయఁ
నవమాసగర్భ యగుచును, సవరుగఁ బ్రసవించెడిఁ ర ♦ సాయన మిట్టుల్. ౭౦౧

కం. వనధరణిశ్రేణులచే, వినువీధికి నెక్కిపోయి ♦ వేఁడిమెలుంగుఁ
నునుఁగుటజార్జునసుమములఁ, గొనబోర నలంకరింపఁ ♦ గూడెడిఁ గంటే. ౭౦౨

తే సంజకెంజాయ యెడ నెఱ ♦ ంజిలుంగఁ
తతము పాంథర మిగుచు నం ♦ తములయందు

స్నిగ్ధములు నైనమబ్బు ల◌ ♦ చింపిచేల
ములను గట్టినపుండునా ♦ వెలసె నభము. ౭౦౩

తే. మందమారుతనిశ్వాస♦బృంద మగుచు, సాంధ్యరాగపటీరర♦జనముఁ గనుచు
నభ్ర మాపాండురం బగు♦నభ్రయుక్తిఁ, గామపరిపీడితునిభంగిఁ ♦ గ్రాలెఁ గంపె.

తే. ఘర్షసంతప్త యై నవ♦కొండములను, దొప్పదోఁగుచు నార్తి దో♦దూయమాన
యైనజనకాత్మభవ యన ♦ నవని బొప్ప,పూరములు రాల్చెఁ గంటివే ♦ ధీరచరిత.

కం.జలదోదరముక్తంబులు, సులలితకహ్లారనికర♦సుఖశీతలముల్
లలిఁ గైతకపరిమళములు, చెలువుగ జుట్టంగ వచ్చుఁ ♦ జేరలకొలఁదుల్. ౭౦౬

కం. కేతకధూళీలిప్తం, బాతతఫుల్లార్జునంబు ♦ నయి యొగిరి ని
స్తూతారిభాస్క రాత్మజు,భాతిని ధారాభిషిక్త♦పటిమం గ్రాలెన్. ౭౦౭

కం.జలదము కృష్ణాజినముగ, జలధారలు దోఁచు చుండ ♦ జన్నిదములుగా
వలిగాలి నిండ గుహాల◌, మల లొప్పెను శ్రుతులు చదువు♦మనుజులమాడ్కిన్.

కం.ఒఱ పగుకడానిబంగరు, మెఱుఁగుల నెఱితుఱఁగలింత ♦ మించినమించుం
గొఱడాలఁ గొట్ట దూఁకట, మొఱి యిడువటు వనఁగ నభము ♦ మొగసెడి వింటిం.

తే. అకట లక్ష్మణ! నీలమే♦ఘాశ్రితంబు, కార్మెఱుం గెట్లు చలియించెఁ ♦ గంటి వయ్య
రావణునియంకమందు ధ♦రాతనూజ, వ్యసనభరమున వణఁకెడి♦వడువు దోఁప.

తే. నీలఘనములచే నవ♦లిప్త లగుచు, దిశలు నష్ట గ్రహోర్జదీ♦ధితులతోడ
నంగనాయుతులకు హిత ♦ లయి విభాగ,మేర్పరింపఁగరాక తా ♦ మెసఁగె నిపుడు.

తే. ప్రకటవర్షాగమమున కు♦త్సుకము లగుచు, నచ్చటచ్చట నావిరి ♦ వచ్చు చుండఁ
గామసందీపనంబుగఁ ♦ గ్రాలు చున్న,కొండమల్లెలు చటీయలఁ ♦ గొమరు మీఱి.

ఉ. దుమ్ములు మాసె, మారుతము ♦ దోలఁ దొడంగెను జల్లగా, మెయిన్
జెమ్మట లూఱుటల్ సమసె ♦ నిల్చెను వీవనతోడి బోలి, దూ
రమ్ముగ నేగియున్నప్రజ ♦ గ్రచ్చుఁ జేరెడి స్వాలయంబులన్,
నిమ్మళమార భూపతులు ♦ నిల్చిరి యాత్రలు వోక యూరులన్. ౭౧౩

ఉ. మానసవాసలాలసస♦మంచితహంసలు దాఁగె నెందునో
మానుగఁ జక్రవాకములు ♦ మంజులరీతిఁ బ్రియాప్తి రాజిలెన్
బూనిక నేకధారగను ♦ బోరున పాములు వ్రేలునట్లుగా
వానలు రేఁగ సాగ వికి ♦ బాటలలోఁ బయనింప బండ్లపై. ౭౧౪

చం.అనఘ! క్వచిత్పకాశ మయి ♦ యభ్ర మదే క్వచిదప్రకాశ మై
కనఁగఁ గ్వచిత్క్వచిత్కుధర♦కాండనిరుద్ధము నై తరంగచా

లనరహితాబ్ధిపోలికఁ జెలంగెను ; సర్జకదంబపుష్పమే
ళన మయి శైలధాతుతతు♦లఁ నిబిడారుణ మై నదీతతుల్ ౭౧౫

తే. కేకికేకానుయాతముల్ ♦ ప్రాకటముగఁ, గ్రొత్తనీళ్లను వహియించి♦రోకు మీఱి
దూఁకుచును బొబ్బ చున్నవి ♦ తోర మైన, వేగమునఁ గంటివే నువి♦వేకభన్య.

తే. సారతరరసయుత మయి ♦ మట్పదములఁ, బోలు నేరేడుపండ్లను ♦ గాలికతన
నవని వ్రాలినపలువన్నె♦లగువివక్ష,చూతఫలముల భుజియింత్రు♦ చూవె జనులు.

తే. ప్రకట మైనబలాకమా♦లికలతోడ, మించుఁడెక్కెంబుతోఁ గొండ♦మేల్మిఁ దాల్చి
రణతలంబున నున్న వా♦రణములట్లు, గర్జ లిడు చున్న వవిగొ మే♦ఘంబులెల్ల.

కం.యువసము జడిఁ దని యొందఁగ, లివ గొనుచును నెమిలిపిండు ♦ లీల నటింపఁ
దవ వర్షింపఁగ మబ్బులు, నవురుగ నపరాహ్ణవేళ ♦ జా నయ్యె వనుల్. ౭౧౯

కం.సలిలాతిభార మొదవఁగ, జలధరములు గర్జ లిడుచు ♦ నబలాకము గా
బలితపుగిరిశిఖరంబుల, నిలిచి నిలిచి లేచి పోవు ♦ నెఱిఁగనుఁగొంటే. ౭౨౦

తే. గర్భధృతికిని మేఘాభి♦కామ మగుచు, దండ కేగెడుకొక్కెర♦పిండు మింటఁ
గట్టఁబడి మారుతాహతిఁ ♦ గదలు చున్న,వెల్లదామరసరమన ♦ వెలసెఁ గంటె.

ఉ. పెల్లుగ నింద్రకోపముల♦పిల్లలు రాలఁగ నిందు నందు భూ
జిల్లెడిలేఁతపచ్చికల♦సీమలసొంపున ధాత్రి శోభిలెఁ
మొల్లపుకెఱ్ఱిపట్టునను ♦ మొగ్గ కసీదను గుట్ట గాంతి రా
జిల్లెడిచిల్కజెక్క జిగి♦చీరను దాల్చినకాంతయో యనన్. ౭౨౨

కం.క్రన్న నది కడలిఁ బాఱెను, బన్నుగఁ గొక్కెరలు మేఘ♦పటలముఁ దారెన్
వెన్నుఁడు నిద్దురఁ గూరెను, జెన్నగుకాముకయుఁ బ్రియుని♦చెంతం జేరెన్.౭౨౩

కం.చెలఁగె నెమిళ్లులయాటలు, కలిగెఁ గదంబముల విరులఁ ♦ గ్రాలెడికొమ్మల్
వెలిఁగె మహి సస్యవనముల, మెలఁగె సమప్రీతి నాలు ♦ మే లగుకోడెల్. ౭౨౪

ఉ. ఆడెను, జింత వాఁడఁ, దొలఁ♦కాడెను, బాడెను, జంచలత్వముఁ
వీడెను, జాలు గూడె సర♦విఁ, వడి నూడసిఁబాడె నయ్యెడఁ
వేడుక నెమ్ములుం విరహి♦ణీనిచయమ్ములు, సద్వనమ్ములుఁ
జోడుగజమ్ములుం, గపులు, ♦ బోరని వానలు నెల్లవాఁకలున్. ౭౨౫

ఉ. ఎత్తినవేడ్కతోడ సెల♦యేఱులపొంతలఁ గ్రుంతలఁ మదం
బెత్తినహత్తిమొత్తములు ♦ నెంతయుఁ గేదఁగిపూలవాసనల్
కుత్తుకబంటి గ్రోలి గిరి♦కూటపతజ్ఞుర్మ్రోత కుల్కుచుఁ
మత్తనటచ్ఛిఖావలస♦మాజమతో ధ్వని నించు దిక్కులన్. ౭౨౬

ఉ. ఇమ్ముగఁ బూవుఁ దేనియల ♦ నిచ్చకొలందిని ద్రావుచుఁ నిమే
షమ్మున మత్తు గాంచు నళి♦సంఘము లిప్పుడు వర్షధారవే
గమ్మునఁ దాడిత మ్మయి ది♦గాలన గాడ్పడుచుం గదంబపుం
గొమ్మల క్రేలు చున్నయవి ♦ గోల్పడి యెల్లమదంబుఁ జూచితే. ౭౨

కం.చిప్పిల్ల రసము చల్లని,నిప్పులపొడిచాయ విరిసి ♦ నేరెడుపండుల్
కప్పఁగఁ దేటులదాఁటులు, కప్పినగతి జంబుతరులఁ ♦ గ్రాలెడిఁ గొమ్మల్. ౭౩

కం.సౌదామనీప్రకాశము, మేదురగంభీరరవము ♦ మేఘొనఁగ సమి
స్తోడిని నుద్యద్గజముల,మాదిరిఁ గనుపట్టెఁ గనితె ♦ మబ్బులు మింటన్. ౭౪

ఉ. శైలవనానుసారి యయి ♦ సత్పథమం దొకనాఁగ మేగుచో
నోలిఁ బిఱుంద నొండుస్తని♦తోదయ మూటయు నాలకించి తా
హాళిని యుద్ధకామ మయి ♦ యచ్చటఁ జీరె నొకండు దంతి యం
చాలము సేయఁగా మరలె ♦ నాద్విరదంబును జూడు లక్ష్మణా! ౭౫

కం.ఆడెడిభంగిని గొన్నియుఁ, బాడెడిగతిఁ గొన్ని మత్తు♦భరమునఁ గొన్నిఁ
జూడఁగఁ బలు తెగల వనుల్, వేడుక శిఖమధుపకరుల♦వృత్తుల నొప్పెన్. ౭౬

కం.లలితకదంబార్జునకం,దళరుచిరము నూత్నవారి♦తతపూర్ణంబుఁ
గలితమనశిఖావలన్,త్యలసిత మయి పానశాల ♦ యన వని యొప్పెన్. ౭౭

తే. శక్రదత్తంబు లగుచును ♦ స్వచ్ఛము లయి
ముత్తెములఁబోలుబిందువుల్ ♦ మోదమునను
బత్రపుటాగ్నములను బి♦పాసఁ గ్రోలు
బహుళపర్ణచ్ఛదము చక్ర♦వాక సమితి. ౭౮

తే. భ్రమరతంత్రీలతామధు♦రస్వనంబు, కప్పలొండొంటి మించెడి♦కంరతాళ
మంబుదమృదంగనాదంబు ♦ లింబుమొఱఁగానసంబుల సంగీత♦కంబు వెలసె.

తే. కొన్ని నెమిళులు పాడంగఁ♦గొన్నియూడఁగొన్నినిలువంగఁ జెట్టుల♦కోమలకొనలఁ
గొన్ని వ్యాలంబబర్బూ♦పోష్ణతములు,గా వనంబుల సంగీత♦కంబు వెలసె. ౭౯

కం.మబ్బులయుఱుములఁ గప్పలు, నిబ్బర మగుదీర్ఘకాల♦నిద్రను విడి వే
రుబ్బున నానాధ్వనుల లా,గుబ్బటిలఁ వానధార♦కుఁ మోదించెన్. ౭౯

చం.కులుకుమెఱుంగుజేక్కవ ల♦కుంరమదంబునఁ గ్రాల, నుగ్గు నొ
డ్డులను నతిక్రమించుచుఁ గ♦డుఁ మద మెత్తఁగఁ బుష్పముల్ ఫలం
బుల నుపహారముల్ గొనుచుఁ ♦ బోయెడిఁబో తటినీనవోఢలుఁ
గెలవునఁ దూర్ణయానములఁ ♦ గేరుచుఁ బ్రాణవిభుం గనుంగొనన్. ౮౨

తే. కాలుకొండలతో బద్ధమూలము లయి, కాలుకొండలమాడ్కిని ♦ నీలమేఘ
పటలసంసక్తములు నవవారిపూర్ణ,జలదములు నీలకాంతుల ♦ జూనుమీఱె. ౭౩౮

తే. ఉబ్బి కేకలు వైచుమ♦యూరతతులు, శక్రకోపసమన్విత♦శాద్వలములు
హరివాసన లీను నీ♦పార్థనములు,గ్రాలువనులందుఁ జరియించెఁ ♦ గరులు కెరలి.

చం.నిరవధికాంబుధారలను ♦ నీటు దొలంగిన కేసరంబుల
నురుచి దొఱంగి యున్నబిస♦సూనములఁ మధుపాళి వాసి ని
ర్భరరుచి రేద్ధకేసరభు♦రంబు కదంబకదంబకాళిఁ జె
ల్చెరఁ జని వ్రాలె, హీనదశ ♦ చేకుఱు మైత్రిఁ దలంత్రె చంచలుల్. ౭౪౦

ఉ. ఎంతయు భూరిసమ్మదగ♦జేంద్రము హృష్టిలసద్గవీంద్రముఁ
శ్రాంతమృగేంద్రముఁ రుచిర♦సంపదుదంచితభూధ్రేంద్రముఁ
దొంతులు మేఘబృందముల♦తోఁ బరిఖేలితనిర్జరేంద్రముఁ
శాంతనరేంద్రముం గనితె ♦ సాదృతి లక్ష్మణ వానకాలమున్. ౭౪౧

కం జలనిధిఘోషంబు దిసం,తులు గొట్టుచు గగనతలము♦తో రాయుచు నే
ల్లలఁ గొలఁకుల బావులఁ జె,ర్వుల నేకముఁ జేసె మేఘ♦వ్రాతము గంటే. ౭౪౨

ఉ. జోరున నేకధారగ వ♦సుంధరఁ బర్వఁగఁ జిమ్మచీఁకటుల్
దోరపువర్షముల్ గురియఁ ♦ దో డయి గాలియు జివ్వు జివ్వునఁ
గ్రూరత వీవఁగా నదులు ♦ కూలము లుర్లఁగఁ బొంగి యెవ్వియో
చారులఁ దప్పుత్రోవల ని♦శాంతరయంబునఁ బాఱె నియ్యెడన్. ౭౪౩

చం.ధర జనశాభిషిక్తు లగు♦ధారిణినాయకు లాత్తవైభవం
బరుదుగఁ జూపురీతి నమ్మ♦శాశననాయకదత్త మై మహో
మరుదుపనీత మైనఘన♦మండలిచే నభిషిక్త మూచు భూ
ధరతతి గానిపించెడిఁ గ♦దా నిజరూపము శ్రీయుతంబుగన్ ౭౪౪

ఉ. రిక్కలతోడి మిన్ను ఘన♦బృందముచేత ముసుంగుఁ గాంచె, నే
ప్రక్కన నున్నవాఁడొ కన♦రాఁడు దివాకరుఁ, డీధరిత్రియుం
బెక్కువ నీటఁ దృప్తిఁ గొనెఁ ♦ బేరినచీఁకటి ముంచె సర్వమున్
దిక్కులు తెల్వి మాసె నెది ♦ దిక్కొ యెఱుంగఁగరాదు లక్ష్మణా! ౭౪౫

చం.తర మిడి వారిధారలను ♦ ధ్వాతము లై ధరణీధ్రకూటముల్
కరము విరాజితంబు లయి ♦ క్రాలెడి వ్రేలెడిమేలిముత్తెపుఁ
సరములపోణిమిం దనరు ♦ శైలతటాగ్రపతత్పపాతకో
త్కరములతోడఁ గంటివె ము♦దంబు ఘటించెను భోగికైవడిన్. ౭౪౬

ఉ. కొండలనుండి జాఱుచెడఁ ♦ గొండలు గుండులు ద్రోన కడ్డ మై
యుండిన వానిఁ దాఁకి వడి ♦ యొప్పఱునిర్ఝరపాళు లియ్యెఱ్ఱ
దండిగఁ జింది ప్రక్కలను ♦ నవ్యము లయ్యె గుహాళులఁ బినం
బండువుగాఁగఁ బొడుశిఖి♦మండలిపాలిటిహారవల్లు లై. ౭౭౭

ఆ. మదనకదనములను ♦ మదవతుల్ సురపురి, ననఁగఁ బెనఁగఁ బెడిఁగి ♦ హారవల్లి
సంఘ ముర్విఁ దెరలు ♦ చందంబు దోఁపఁగఁ, దోయధార లురలెఁ ♦ దోరముగను.

కం.వికిరంబులు డాఁగుటచే, ముకులించెడి నీరజాత♦ములపంక్తులచే
వికసించెడిజోజులచే, సెకవేలుపు క్రుంకు టాత్తఁ ♦ జింతింపఁ దగెన్. ౭౭౯

కం.త్రోవ యిది డొంక యిది యని, భావింపఁగ రామి నడఁగఁ ♦ బగ యెలగోల్ సే
నావిసరము వెనుదీయఁగ, భూవల్లభదండయాత్ర ♦ పొనుపడెఁ జుమ్మీ. ౭౮౦

కం.అనఘా యీభాగ్రవదం,బున సామామ్నాయపఠన♦మునకుఁ విప్రుల్
ఘనమతు లుపక్రమించెద, రినకుల! యధ్వయనసమయ ♦ మిది యగు కతనన్.

కం.గృహకృత్యంబులఁ బో నిడి, మహితపదార్థములఁగూర్చి ♦ మనభరతుం డ
స్పృహ నాపాఢి మొదల్ వ్రత,సహితుండయి యుండు నయ్యె ♦ శ్రద్ధాయుక్తిన్.

కం.పురి నుండి వచ్చునన్నం, బరికించి యయోధ్యజనము ♦ పరఁగించినదు
ర్భరరవముం బురిడించుచు, సరయూనది వేగ పాఱు ♦ సరవం బగుచున్. ౭౮౩

ఉ. భావుకమైన యిట్టియెడ ♦ బాధితమైరి సదారుఁ డౌచు సు
గ్రీవుఁడు రాజ్యభోగములఁ ♦ గ్రీడలు సల్పుచు నుండుఁ గాదె, నే
నో విగతాత్మదారుఁడ స♦ముజ్ఝితరాజ్యుఁడ నై నదీతట
స్థావలెఁ గూలిపోయెదఁ గ్ర♦మంబుగ సైపఁగ రానియార్తిచేన్. ౭౮౪

కం.ఈకారు దుర్గమం బ,స్తోకంబు మదీయహృదయ♦శోకానలముఁ
భీకరసత్త్వుఁడు రావణుఁ, డేకైవడిఁ బొర మొందుఁ ♦ గృత్యము మనకున్. ౭౮౫

ఉ. ఏమి యొనర్చు వాఁడ ధర♦ణీశ్వర చెప్పు మటంచు వేఁడ శా
ఖామృగనేత మార్గము ల♦గమ్యము లంచును నెన్నినాళ్లకో
ప్రేముడి భార్యఁ గూడె నని ♦ పెద్దయుఁ బో మనకార్య మంచు నే
నేమియుఁ బల్క నైతి, నతఁ♦డే చనుదెంచెడి యుక్తవేళకున్. ౭౮౬

కం.ఉపకార మెఱుఁగువాఁ డా,కపివర్యుఁడు గాన వేతుఁ ♦ గాలంబునకై
విపులమహానదులయుఁ ద,త్ప్రపినాథు ననుగ్రహంబుఁ ♦ గాంచెడిదాఁకన్. ౭౮౭

కం.పీరుం డగుపురుషుం డుప, కారికి మఱుమే లెఱఁగని ♦ కావించుఁ బ్రతీ
కారముఁ జేయక మఱచెడి, క్రూరుఁడు నొప్పించు నుజన♦కోటులమనమున్.

చం.అన విని లక్ష్మణుండు జస♦త్కాత్మభవాపతితోడ రామ! నీ
వని నటు సర్వ మొప్పెడి వ♦నాటచయాధిపుఁ డర్వవేళఁ దాఁ
బసిఁగొని చేయుసాయమును ♦ వానలు నిల్చెడిదాఁక నోరుపుఁ
గొని యిట నుండు మంత రిపుఁ ♦ గూల్వఁగ నౌ నని పల్క నంతటన్. ౭౫౯

కామపరతంత్రుఁడగు సుగ్రీవుని హనుమంతుఁడు బోధించుట.

కం.తోలఁగఁగ మెఱుఁగులు మబ్బులు, చెలఁగఁగ హంసారవంబు ♦ శ్రీమంతంబై
మెలఁగఁగ వెన్నెల దిక్కుల, వెలుఁగఁగ వినువీది మిగుల♦విమలం బగుచున్.

సీ. కని మహాభోగభా♦గ్యసమృద్ధుఁ గామైక, పరతంత్రు సజ్జన♦భవ్యమార్గ
దూరగు ధర్మార్థ♦దూరమానసు విని, వృత్తకార్యునిఁ బ్రమ♦దోత్తమాభి
రతనిరతుని మనో♦రథజాలసంప్రాప్తి, దేవగల్ హాయిఁ జ♦రించువాని
దారతోఁదారతో ♦ హారిసదోదార,ఖేలావిలోలుఁ డై ♦ క్రాలువాని

తే. నంపనంబున బృందార♦కేందుముఖులు, బృందములు గట్టికొలువ ♦ సానందుఁ డైన
వాసవునిఁబోలి విహరించు♦వాని సచివ,వారవిన్య స్తనృపకార్య♦భారుఁ డగుచు

ఉ. పన్నుగ రాజ్యతంత్రముల♦పట్ల విమర్శము లేనివాని, ను
త్పన్నధరాధిపత్యగురు♦శంకు, నిదేశవిహీను, సర్వదో
త్పన్నమనోజసౌఖ్యరతు ♦ వానరనాయకు, డాసి తత్త్వనం
పన్నుఁడు కాలవేది హిత♦పథ్యయథార్థనయోక్తి సూరియున్. ౭౬౭

కం.సామమృదుభాషణుం డగు,సామీరి వచించె వినయ♦సంపదను యశ
శ్శ్రీమహు లొదవెఁ గపిస్వా,మీ! మిత్రులకార్య మొకఁడె♦మిగిలెం జుమ్మీ. ౭౬౩

కం.కాలమెఱుంగుచుఁ దన్మ,త్కాలంబున మిత్రులందుఁ ♦ దగుప్రగతి భూ
పాలుఁడు వర్తింప యశో,జాలము రాజ్యంబు కీర్తి ♦ శౌర్యము పెరుఁగున్. ౭౬౪

కం.వండంబును మిత్రమ్మా, త్కాండంబును గోశబలము ♦ క్ష్మాపతి యీనా
ల్గుండిన లెస్సగ రాజ్య మ,ఖండసమృద్ధిం దనర్చుఁ ♦ గపిలోకపరా! ౭౬౫

తే. వృత్తసంపన్నుఁడవు నీవు ♦ చిత్త మెపుడు
తతనిరత్యయపథమును ♦ దగిలి యుండు
వేగ హితకార్యమును నెఱి♦వేర్చుపొంచె
యత్నమును జేయఁ దగు నీకు ♦ నగచరేంద్ర. ౭౬౬

కం.తనపనుల నెల్ల వదలియుఁ, దనమిత్రునికార్యమునకుఁ ♦ దత ముత్సాహం
బును గొని చరించునాతఁడు, కనఁ డెప్పు డనర్థకంబుఁ ♦ గపికులతిలకా! ౭౬౭

కం.కాలాతిక్రమణంబుగఁ, జాలఁగ మిత్రార్థమునకు ♦ సమకట్టి నరుం
జీలీల నెంతగాసికిఁ, బా లైనను మిత్రకార్య♦పరుఁ డన రతనిన్. ౭౬౮

హనుమంతుఁడు సుగ్రీవునితో సీతను వెదకింపు మని చెప్పుట.

ఉ. నీవున మిత్రకార్యము స♦కాలమునంద యొసర్పు మీవు, స
ద్భావ! విదేహజ నెమకఁ ♦ బంపుము, కాలము మీఱె మున్నె, ప్ర
జ్ఞావిభవుండు త్వద్వశుఁడు ♦ స్త్రోవతి సత్వరుఁ డయ్యుఁ గాలముఁ
బోవుట తా నెఱింగియును ♦ బూనఁడు చూ నిను హెచ్చరింపఁగన్. ౭౬౯

ఆ. నీదువంశ మిలను ♦ నిలిపెను జిరకాల,మైత్రి కర్హుఁ డైన♦మాననీయుఁ
డప్రమేయమహిముఁ ♦ డతులితసుగుణి యా,రాజచంద్రుఁ డైన♦రాఘవిభుఁడు.

కం.ఆతండు నీకు మున్నుగ, ఖ్యాతంబుగ మేలు చేసె ♦ నతనికి నీవుఁ
బ్రీతిం గూర్పఁగ వలదే, వే తరుచరవరులఁ బంప♦వే సమకూడన్. ౭౭౧

కం.కాలాతిక్రమదోషము, గ్రాలదు పరు లెచ్చరింప♦కయ మును చేయఁ
గాలాతిక్రమదోషము, గ్రాలెడిఁ బరులెచ్చరింపఁ ♦ గార్యము సేయన్. ౭౭౨

కం.ఉపకారము లేకున్నను, నృపతీ! యుపకృతి నొనగ్ప ♦ నీతియ నీకుఁ
విపులశ్రీరాజ్యంబులఁ, గృప సేసినరాము నెడ నిఁ ♦ కే మని చెప్పన్. ౭౭౩

కం.ధృతియుతుఁడవు బలినుతుఁడవు, హితచరితుఁడ వీవు వాన♦రేశ్వర యేలా
క్షితిపతికార్యముఁ దీర్పఁగఁ, దతవాసరకోటిఁ బంపఁ ♦ దడసితి విట్టుల్. ౭౭౪

ఉ. నీ విట బాస నై చనక ♦ నిల్చిసయంతనె రాముకార్యముఁ
బోవునె రిత్త యై? నిశిత♦భూరిశరావళిచే మనుష్యభు
గ్దైవతపన్నగావళులఁ ♦ దర్జనమాత్రన పిల్కమార్పుఁగాఁ
జేవ గలండు, నీప్రతిన ♦ చేయుట యెట్టిదొ చూడఁ దాఁకొడిన్. ౭౭౫

కం.ప్రాణంబునకును జేంకక, రాణఁ మేల్ చేసె నీకు ♦ రాముఁడు నీవుఁ
రాణువతోఁ జని యాతని, రాణిని నెమకింపు నంబ♦రంబున ధరణిన్. ౭౭౬

చం.అనిమిషదైత్యమారుతఖ♦గాహిగణంబులు కూడియేని రా
మునకు రవంతయేని భయ♦ముం గలిగింపఁగ లే వనంగ నే
మని వచియింప రాఘసచ♦యంబును, నీ కుపకారి యైనయా
ఘనునకు మాఱుమే ల్నలుపఁ♦గా గమకింపుము వానరేశ్వరా. ౭౭౭

కం.మంటను వింటను జలముల, మంటల బలితలమునందు ♦ మహితజనమునఁ
గుంటు వడక కపు లెల్లరు, దంటలు చన నీ వనుజ్ఞ ♦ దయచేసితివేన్. ౭౭౮

కం.పాటించి యెట్టికార్యము, బాటవమునఁ దీర్ప నేరు♦పరు లీవారల్
కోటికొలందులు ధరణిరు,హోటులు గల రేమి సేయ ♦ సగు ముద లిడుమా. ౭౭౯

ఉ. నావుడుఁ గాలయోగ్యపవ♦నప్రభవాలపనంబు లెల్లను
గ్రీవుఁడు చక్కఁగా విని హ♦రిధ్వజినీపతి నీలుఁ జూచి నా
నావనచారియూథపులు ♦ నాదుననుజ్ఞ పడేనునాళ్లలో
రావలయున్ ససైన్యముగఁ ♦ బ్రాణముఁ దీయుదు రాక తక్కినన్. ౭౮౦

కం.అని చాటింపుము తా రా,తనయుండును నీవు వేగ ♦ తగుపద్ధతులన్
బనిపూనుఁడు కార్యంబున, కని సుగ్రీవుండు చొచ్చె ♦ నంతిపురంబున్. ౭౮౧

శరత్కాలంబున రాముఁడు సీతావిరహంబునఁ దపించుట.

చం.వెలియఁగ వానలున్, నభము ♦ వెల్లన నెల్లెడఁ దోఁపఁ, జంద్రమం
డలము విశుద్ధమై తనర ♦ నవ్యశరత్ప్రజనీలలామ ని
ర్మలశశికాంతిచందనము ♦ రమ్యముగాఁగ నలందఁ, గ్రోతిఱే
డలఘుసుఖంబుఁ జెంద, సమ♦యంబు నతీతము నొందఁ, జూచుచున్. ౭౮౨

కం.తొలఁగఁగ మెఱుఁగులు మబ్బులు, చెలఁగఁగ హంసారవంబు ♦ శ్రీమంతం బై
మెలఁగఁగ వెన్నెలదిక్కుల, వెలుఁగఁగ వినువీదిమిగుల ♦ విమలం బగుచున్.౭౮౩

కం.మానితశైలాగ్రసమా,సీనుండై రామవిభుఁడు ♦ సీతాతరుణిన్
మానసమునఁ దలపోయుచు, నూనినశోకమున నిట్లు ♦ నుపశాపించెన్. ౭౮౪

కం.పరసారసారవారవ, వరసారససారమధుర♦వంబు చెలంగన్
సరసంబుగ నాశ్రమమున, సురమించును నేఁడు నాకు ♦ సుఖ మిడు టెట్లో.౭౮౫

కం.కుసుమితతరువిసరంబుల, లసదష్టాపదవినిర్మ♦లంబుల శుభ మా
నసమాననములఁ గనుచుం, గుసుమాంగి య దెట్టు లడలు♦నో నే లేమిన్. ౭౮౬

కం.కలభాషిణి మును పలుకఁగఁ, గలహంసరవంబుపోల్కిఁ ♦ గని యెఱుఁగుదు నే
లలితసకలాంగి నిపు డే,చెలువునఁ దెలియంగలాఁడ ♦ సీతారమణిన్. ౭౮౭

కం.మక్కువ నొక్కటఁ దిరిగెడి,జక్కవకవరవళి విన్న ♦ జలజాక్షి యయో
యెక్కెవడిఁ దపియించునొ, దిక్కతి ననుఁ బాసి మిగుల ♦ దీనత నొంటిన్.౭౮౮

ఉ. ఆవనజాతపాణి మతి ♦ యాయనిమేషవిలోలనేత్ర హా
యావరపల్లికాలలిత ♦ యాయమ్మ తాసమకీరవాణి లే
కీవనజాకరంబులును ♦ నీతటినీవరతీరదేశ మిం
దీవనకాననోత్కరము ♦ లిం పొదవింపవు సంచరింపఁగన్. ౭౮౯

కం.శారదగుణనారాచ,స్ఫారుఁడు కాముఁడు విదోగ♦జాతార్తను సీ
తారమణిని సుకుమారిని, గారింపక యున్నెమృత్యు♦కారణ మగుచున్. ౭౯౦

కం.చాతకము నీటికై వురు,హూతునకుం మొఱలు పెట్టు♦నోజను గాన
ల్యాతనయుఁడు విలపించెను, సీతావనజాక్షికై వి♦శేషవ్యథచేన్. ౭౯౧

కం.ఏకాంతవిసంజ్ఞం డై, యేకాంతమనంబుతోడ ♦ నేకాకృతి సీ
తాకాంతకు దురపిల్ల ని,లాకాంతునిఁ జూచి సత్ప్ర♦లగ్రహణాస్థన్. 2౯-1

లక్ష్మణుఁడు రామునిదుఃఖముఁ బాపుట.

ఉ. వింతపథంబులం దరిగి ♦ వేగమ వచ్చి సుమిత్రపుత్రుఁ డ
త్యంతవిషణ్ణచిత్తుఁ డయి ♦ యన్నయిదే మిటు నీదుభూరివి
క్రాంతి పరాభవంబు గొనఁ ♦ గామవశాత్ముఁడ వౌట యర్హమే?
చింతలఁ గుందె దయ్యె ధృతి♦చేఁ బని దీర్పఁగ నర్హ మా నెడన్. 2౯-2

చం.మన మిపు డాచరింపఁగ స♦మంజసకార్యము నెంచి, ధీప్రసా
దనమును గాంచి, కాలమువి♦ధంబుఁ దలంచి, స్మరించి వానఁ దే
ద్రుని పెనుఁబ్రాపు, దేవతల♦నుఁ భజియించుట లోగ్రహించి, దు
ర్జనగణదూర! ధైర్యమునఁ ♦ గ్రాలుము, వ్రాలుము విక్రమంబునన్. 2౯-3

కం.శ్రీనిలయ! త్వత్సనాథ మ,హీనందన సులభ యగుచు ♦ యితరులకును నై
శానరకీలలలోఁ బడి, మానవుఁ డెవ్వండు వీర! ♦ మనఁగాఁ జాలున్. 2౯-4

చం.అని హితముం బ్రియంబును న♦యంబును ధర్మము సామ మొప్పఁగా
ననియెఁడితమ్మువాక్యముల ♦ నాదట రాఘవుఁ డాలకించి సా
యన! భవదీయసూక్తి హిత ♦ మౌను దురానద కార్యచింతనం
బును దగుఁ దత్ప్రయత్నమును ♦ బూనఁగ నొప్పు నటంచుఁ బల్కుచున్. 2౯-5

శరత్ప్రవర్ణనము.

సీ. పదపడి రాముండు ♦ పత్మపలాశాక్షుఁ, దలఁచి లక్ష్మణుతోడఁ ♦ బలికె సార్తి
వేగంటి ధారిణి ♦ విపులధారలచేతఁ, దన్ని పైపులు స్రోచి ♦ ధన్యుఁ డయ్యె
ద్రుమభూమిధరపురో♦గమఘనంబులు మ్రోఁగి, వర్షించి బడలికఁ ♦ బాపుకొనఁడి
కారుమబ్బులు దెసల్ ♦ కాటుక పట్టించి, విమదద్విపము లట్లి ♦ వేగ మేదె

ఆ. నంబుగర్భములు మ♦హావేగములు కుట,జార్జునాతిపరిమ♦ళాన్వితములు
జృంభితములు నైన ♦ యెలగోలుగాలులు, విసరి విసరి వీచి ♦ విరతి నొందె. 2౯-6

కం.వారిధరవారముల మద, వారణసంతానములయు ♦ బర్హితులయుఁ
వీరవర! కొండవంకల, యూరావ మ్మొక్కమాఱు ♦ యణఁగెను వింటే. 2౯-7

కం.ఓలిని వారిదధారల,జాలున నిర్మలము లైన ♦ శైలంబులప్ర
స్థాళులు విచిత్రకాంతుల,చే లిచ్ఛము లైనరీతిఁ ♦ జెలఁగెడి నౌరా. 2౯-8

కం.ప్రీశావతి నవసంగమ,వేళను జఘనములఁ జూపు ♦ విధమునఁ శర
త్కాలంకమయుఁ సైకత,పాళుల మెలమెల్లఁ జూపు ♦ భంగులు కంటే. ౮00

కం. శారదిశాఖాతతులం, దారాగణతరణికుముద♦ధవకిరణములన్
వారణసత్తమముల నిజ,సారద్యుతిఁ బంచి యమరె ♦ శారద యనుజా. ౪౦౧

కం. శారదగుణాత్తయును నా,నారుచిరద్యుతియు నైన♦నవ్యశ్రీ బా
లారుణకరబోధిత మగు,నీరేజాకరమునందు ♦ నెఱ నెఱిఁగాంచెన్. ౪౦౨

కం. ఘనసారవృషసుమవా,సన లై మత్తాళిబృంద♦ఝంకారము లై
గొనబుగ మదవారణముల,కును దర్పము రేఁపె గాడ్పు♦కొదమలు వనిలోన్.

సీ. జంట జంటలు గాఁగ ♦శైవాలినీపులి,నావళియందుండి ♦ యరుగుదెంచి
కొలఁకులఁ గ్రీడింపఁ ♦ గుతుకంబు గొని తమ,తెక్కలు విచ్చుచు ♦ జేసి యూడి
పుప్పొళ్లు బుక్కాము♦పొళ్లుగా మెయినిండ, నెలమిసి నొండొంటి♦నెదురుకొనుచుఁ
జక్రవాకంబులుఁ ♦ జక్రాంగకంబులుఁ, గేళిఁ దేలుచు నున్న♦లీలఁ గంటె

ఆ. మదము దొట్టఁ దిరుగు ♦ మాతంగములయందుఁ, గ్రొవ్వి తిరుగులాడు♦కోడెలందు
నీగు తేటి పాఱు ♦ నిమ్ననాతతులందు, బుతువులక్ష్మిదోఁచె ♦ నెన్నొగతుల.౪౦౪

ఆ. చూచి మబ్బులేని♦చుక్కదారిని దమ, పించియములనగలు ♦ విడిచి ప్రియలఁ
దలఁగి కాంతి దొఱఁగి ♦ ధ్యానముల్ సేసెడి, నెమ్మిసిండు వనుల ♦ నెమ్మి జాఱి.

చం. గరగరజోళువాపసిఁడి♦గౌరపుఁగాంతులు నిండ దిక్కులన్
నెరవిరినిండువ్రేకనను ♦ నేలకు వంగినకొమ్మ లెల్లెడన్
గరమును నేత్రసర్వముగఁ ♦ గ్రాలఁగ ఘు మ్మని కమ్మవాసనల్
నెరయఁగఁ జేయుమంకెనల ♦ నీటు వహించె వనాళి లియ్యెడన్. ౪౦౬

మ. కరిణీసంతతి వెంట నంట నళినీ♦కాండప్రియంబుల్ కరుల్
వరనూనోత్థితముల్ మహావనతటీ♦వాహ్యాళిసంసక్తముల్
గురుదానోత్కటముల్ మహామదరసా♦లోలంబు లై మందసం
చరణస్ఫీతము లయ్యెఁ గాననములన్ ♦ సామిత్రి కంటే కదా. ౪౦౭

చం. చెలఁగెఁ నభం బదే చికిలిఁ♦జేసినవాలులడాలునన్, నదీ
జలములు సన్నగిల్లె నెల♦జే వ్వీన మెక్కుమెలంతనడ్మనా
జలరుహశీతవాతముల♦సంచరణం బొనరెన్, దిశాతతుల్
కళకళలాడుచున్నవి ప్ర♦గాఢపుఁజీఁకటి తమ్ముఁ బాసినన్. ౪౦౮

ఉ. వేఁడి వెలుంగుకాఁకలకు ♦ బీటలు వాఱఁ దొడంగెఁ బంకముల్
మాఁడినయట్లుగా ధరణి ♦ మాటికి రేఁగెను సాంద్రధూళి, మ
న్నీఁడులు వైరకోపముల ♦ నీఁగఁగ నొండొరులన్ జయింపఁగాఁ
బోఁడిమి పండెయాత్రఁ జనఁ ♦ బూనఁగఁ గాల మి చయ్య లక్ష్మణా. ౪౦౯

ఉ. పొంకముగా శరత్సుగుణ♦పుంజనుతుష్టశరీరశోభ ని
శ్శంకముగాఁగఁ గ్రుమ్మరుచు ♦ సాంద్రముపంబునఁ బోతరించి పెఁ
హుంకృతు లొప్పఁ గొమ్ము లొక♦డొరగ వ్రాలుచుచుఁ ఖణి ల్లనఁ
బంకెలు వైచి చివ్వకును ♦ అక్కెడిఁ గాళ్లు వృషాళి మందలన్. ౪౧౦

చం.నలినశరప్రపీడితమ♦నంబునఁ దీవ్రగతానురాగ మై
కులచయసంయుతం బగుచుఁ ♦ గూరిమి మీఱఁగ మందయాన మై
సలలితభంగిఁ దోఁపఁగ వ♦శాచయ మాత్తమదుఁ నిజేశ్వరుఁ
దలఁగక వెంట నంటెడిని ♦ దమ్ముఁడ చూచితె కాననంబులన్. ౪౧౧

కం.తొడవు లగుమేలిపురుల, విడిచి నదీతీరమునకు ♦ వెడలఁగ హంసల్
వడి గద్దించిన మరలెడి,వడువున దైన్యమునఁ జనెడి♦బగ్గులఁ గంటే. ౪౧౨

కం.జక్కవల నీకుకోళ్లను, జక్కఁగ దిగు లొంద నెఱిచి ♦ సామజములు అం
పెక్కఁగ నలినాలంకృత, మక్కొలఁకుం గలఁచి కలఁచి ♦ యంబులు గ్రోలెన్.

కం.అస లుడిగి విమలజలములు, నిసుమును వెలుఁగఁ గ నధేను♦బృందం బగుసా
రసరావరణితతటినీ,రసముల సారసచయంబు ♦ రమణం గ్రుంకెన్. ౪౧౪

చం.ఎడపక దూఁకు చున్న సెల♦యేళ్ళుల చప్పుడు, వృద్ధి గొంచుఁ దా
ముడుగక మ్రోయు చుండెడిమ♦యూరరవంబులు, గాలిమ్రోఁతలున్,
ముడుఁగక కట్టిజిట్టి యని ♦ మోఁగెడుకప్పలనాదుఱంపులున్
బొడ వడఁగెఁ ముపంబు చెడ ♦ భూరివలాహకగర్జతోడుతన్. ౪౧౫

కం.పెక్కులవన్నెలపాములు, బక్కటిలి నవోదితాబ్ద♦పరిలీనము లై
డొక్కలు మాఁడఁగ నాఁకట, బొక్కలు వెలువడి చరించు ♦ బసు బసు మంచున్.

కం.చంచచ్చంద్రకరస్ప,ర్శాంచిత ముద్వికచతార♦కాన్వితయూరా
మించఁగ రాగము సంధ్య త్య,జించెడి నంబరముఁ దాన ♦ చెలువుగఁ గంటే.౪౧౭

కం.ఉదితశశిరమ్యముఖ తమి, విదితోడువ్యక్తచారు♦వినులాంబక కౌ
ముదకౌముదీవసన యయి, యిడె రే వెలిచీరఁ దాల్చు♦నింతిం బోలెన్. ౪౧౮

ఉ. పండినయెన్నుజొంపములు ♦ భాసిల ముక్కుల నారసావళుల్
దండిముదంబునఁ మొగులు♦దారిని మారుతవేగధూతముల్
నిండుజవంబునం బఱచె ♦ నిర్మలశీలక! పెక్కువన్నెపూ
దండలు గూర్చి నింగి యను♦తామరసాక్షి ధరించినట్లు లై. ౪౧౯

ఉ. నిద్దురగొన్నహంస మయి ♦ నిర్మలకైరవవారయుక్త మై
యద్దిర పే రగాధపుజ♦లాశయమందలినీర మొప్పెడిఁ

రద్దు వడంగ మేఘములు ♦ రాకనిశాకరుతోడఁ జుక్కలఁ
ముద్దులు మూటఁగట్టునభ♦ముం దలఁపించుచు నూర్మిళాధవా. ౮౭౦

ఉ. రాణ దలిర్పఁగా లలిత♦రాజమరాళకులంబు చుట్టు నొ
డ్డాణముతీవిఁ దాల్పఁ, బ్రక♦టస్ఫుటనీలసరోజపద్మముల్
పోణిమి మీఱుపేరులను ♦ బోలఁగ, నూతులు భూషితాంగ లౌ
నేణవిలోచనామణుల♦యింపు వహింపఁగఁ గంటె లక్ష్మణా. ౮౭౧

సీ. గోపాలబాలురు ♦ కొమరొప్ప వాయింపఁ, బిల్లఁగ్రోవులఁ బుట్టు♦ప్రియరవంబు
రెపరెప మని వీచు♦రేపటిపూఁటల,యెలగాలి జనియించు♦హితనదంబు
వ్రేండ్లపూవుంబోండ్లు♦పెరుఁగుచిల్కగఁబుట్టు,ఘుంఘుమమనియెడి♦కొమరుటులివు
చియ్యపట్టినకోడె ♦ లొయ్యన నసగూఁట, సారెకు నినుచు హుం♦భారవంబు

తే. లేఁగలను విడుకాలంబు♦గాఁగ నవియు, నాఁకొనుటను నంబే యని ♦ యఱచునాదు
చేలకును జెట్లకును జను♦హాలికులని,నాద మిప్పుడు తఱి చగు ♦ నగరములను.

చం.సలలితవేణికాకుసుమ♦సంచయభూరివిభాసమాన మై
పలుచనికోమలంపునునుఁ♦బయ్యెర కొయ్యన సంచలించుచుఁ
బలిపపుఁబట్టుబుట్టపుబె♦ణంగు వహించిన తెల్లుపూవులఁ
గులుకుమెఱుంగుకూలముల♦కోమలికంబును గంటె తమ్ముఁడా, ౮౭౩

చం.ప్రకటవనప్రచండమధు♦పానకళాభృళశౌండహృద్యహా
ర్షకభసలీప్రకాండయుత♦సమ్మదతాండవితద్విరేఫముల్
మకమలరేణుగౌరతను♦శోభ వహించి మదంబుపోఁక గొం
చక పననానుయాత్ర సదె ♦ సల్పుచు నున్నవి చూడు లక్ష్మణా. ౮౭౪

ఉ. తేటెను వారిపూరములు ♦ దెల్వి వహించెను గైరవావళుల్
దేటెను గొంచపిండునకుఁ ♦ దీయనినాదము, పక్వసుస్థితిఁ
మీఱెను శాలికాననులు ♦ మెల్లన వీవఁ దొడంగె వాయువుల్
జాఱుట వానకాల మిదె ♦ చంద్రుఁడు సాంద్రరుచిఁ వెలింగెడిన్. ౮౭౫

తే. మేల్మి మీనోపవర్షిత♦మేఘుల లయి, యఱసగతు లయ్యె వాహినీ♦జలజవదన
లతులరతులను బ్రియులతో♦వసఁగి పెనఁగి, వేగ వసివాళ్లు వడిచను♦వెలఁదులనఁగ.

కం.జక్కవలఁ శైవాలపుఁ, బెక్కువలఁ తెల్లుపూవు♦వెలిచేలములఁ
మిక్కిలి నదిముఖములు సొం,పెక్కెను సతిముఖములట్లు ♦ భృతపత్త్రములై. ౮౭౭

కం.వనముల వికసితభూరా,సనముల మధుపానమత్త♦షట్చరణమహా
స్వనముల నుద్యతభూరా,సనదండుఁడు మరుఁడు సలుపు ♦ సంచారములన్. ౮౭౮

తే. తతము జగతికి జీవన♦దాన మొసఁగి, యేళ్లు చెఱువులుఁ గొలఁకులు ♦ నెల్ల నించి
భూమిఁ లైరులఁ బంటలఁ ♦ బొసఁగఁ జేసి, యంబుధరములు నష్టంబు ♦ లయ్యెనిపుడు.
తే. నుప్రసన్నోదకంబుల♦శోభతోడ, నింబుమీఱిన కుఱరీర♦వంబుతోడ
హాళిఁ దిరిగెడిజక్కవ♦చాలితోడ, సరసు లెల్లను దోఁచెను ♦ సరసముగను. ౪౩౦
కం.కొండలచఱులఁ శ్యామా,దండము బంధూకకోవి♦దారాసనముల్
దండిగ వాసన లీనుచు, నుండెడియేడాకులరఁటు ♦ లొప్పెడిఁ గంజే. ౪౩౧
కం.పులినతలంబులఁ గురరుల,విలసనముల సారసముల ♦ విహరణకేళుల్
సులలితరథాంగదంపతి,కలకలనాదములు వెలసెఁ ♦ గడురమ్యముల్లై. ౪౩౨
కం.పరిపంథు లైననృపతులు, పరస్పరజయాభిలాషఁ ♦ బయనించుటచే
పౌరి యత్నముఁ జేయ నిదే, తరుణము సౌమిత్రి యింకఁ ♦ దడయం జనునే.

సుగ్రీవుఁడు సమయ మతిక్రమించినందునకు రాముఁడు విచార పడుట.

ఉ. వాసరనాథపుత్రుఁ డిట ♦ వచ్చినవాఁడును గాఁడు, యత్నమే
జేసినజాడ లేదు, గడ♦చెఁ శీతనర్షము లాఁచుఁ బ్రాకృష
మాసచతుష్క,మక్కట సు♦మాశముననఁ ననుఁ గూడి యాడునీ
తాసతిఁ బాసి శోకమునఁ ♦ బత్తఱలాడెడినాకు లక్ష్మణా! ౪౩౪
ఆ. చక్రవాకి భర్త♦సంగతిఁ బాయక, చనెడిరీతి విషమ♦వనమునకును
నాటతోఁట కరుగు♦న ట్లరుదెంచెను, భర్తృహితసమేత ♦ బాల సీత. ౪౩౫
ఆ. ఆలు లేనివాఁడు ♦ నార్తిఁ గుందెడువాఁడుఁ, బుడమినెల్లఁ గోలు♦పడినవాఁడు
నకటా! ప్రవాసి ♦ యంచు నాపై దయ, రాదు తండ్రి! కీశ♦రాజునకును. ౪౩౬
ఉ. పోయెను రాజ్యమెల్లఁ, బరి♦భూతి గనెఁ జనుజేంద్రుచేత, నీ
వా యను దిక్కు లేదు, కడు♦వందిరి యేడ్చుచు నున్నవాఁడు తా
జాయకుఁ గాఁగఁ గామి యయి ♦ సమ్మతి నాశరణంబు నొందఁ, నం
చాయగచారి నాయెడ న♦నాదరబుద్ధి వహించెఁ దమ్ముఁడా. ౪౩౭
కం.తనకార్యము నెఱవేఱుట, మనతో నే మనుచు యునతి♦మార్గణకార్యం
బును దలఁపఁడు తనసమయం,బును మఱచె సకాలమునను ♦ భూజచరుండున్.

రాముఁడు లక్ష్మణునిఁ గిష్కింధకుఁ బోయి రమ్మనుట.

కం.పొమ్మా కిష్కింధకుఁ గనుఁ,గొమ్మా యామూర్ఖ భోగ♦కుటిలితమతి నీ
విమ్మాడ్కి ననుమ నావచ,నమ్ముగ సౌమిత్రి ప్లవగ♦నాథునితోడన్. ౪౩౯
తే. అర్థులై యాశ్రయించిన♦యర్థులకును
మున్నె యుపకార మొనరించి♦యున్నవారి

కాడియును బాస తప్పుచు ♦ నాశ చెఱుచు
వాఁడె పురుషాధముం డండ్రు ♦ ప్రాజ్ఞజనులు. ౪౪౦

తే. పాపమో పుణ్యమో మున్ను ♦ పలికినట్టి
పలుకు దప్పక సత్యంబు♦పఱఁ మూని
నడచునవ్వీరుఁడే చుమీ ♦ పుడమియందు
దండియశ మొందుఁ బురుషోత్త♦ముండునాఁగ. ౪౪౧

కం.తనపనులు చక్కఁబఱిచిన,తనమిత్రుల మఱచునాకృ♦తఘ్నుఁడు చావఁ
బిను మాతని పీనుంగును, గననైనను గనవు శునక♦కంకశివాదుల్. ౪౪౨

కం. అని చెప్ప మతీఁడు నిజముగ, ఘనతరమత్కనక పృష్ఠ♦గాఢవికృష్ట
స్తనితార్భటవిద్యున్నిచ,యనిభశరాసనముఁ జూడ ♦ నాసం జేసెన్. ౪౪౩

కం.ముడివడ్డబొమలతో నే, నుడికెడుచిత్తంబుతోడ ♦ నుగ్రతఁ దివియఁ
బిడుగులు క్రక్కెడునల్లియ, బెడిదపుటులి వతఁడు గోరె ♦ వెండియు వినఁగన్.

కం.ఎఱిఁగి యెఱింగియు మది నా, నెఱినెఱియఁ బాణశక్తి ♦ నీబాసట దా
నుఱఁడు గదే మనసమయము, మఱచెం దనపనులు దీరి ♦ మరగుట సుఖముల్.

కం.తనచెలిమి వాలివధ మేఁ, బనిపూనుట యేల యేమి♦బాస యొనర్చెఁ
మనకు జడికారు చనఁ జ,ల్పను సర్వము మఱచెఁ దనదు♦పని నెఱవేఱున్. ౪౪౬

కం.వానలు వెలిసినతోడనె, నే నిట కరుదెంచువాఁడ ♦ నిక్కం బనియెఁ
వానలెల్ నాలుగుఁ జనెఁ, దా నెఱుఁగఁడు సై్వరకేళి♦తత్పరుఁ డగుచున్.౪౪౭

కం.ఇష్టజనగోష్ఠి దీరుచు, నిష్టంబుకొలంది త్రావి ♦ యెఱుఁగఁడు మనయీ
కష్టము దయఁ దలఁపఁడుగా, శిష్టనుతా! దుఃఖమునను ♦ జేడ్పడు నాపై. ౪౪౮

ఉ. కావున లక్ష్మణా! చనుము ♦ గాఢమదాగ్రహతుల్యరీతి సు
గ్రీవునితోడ ని ట్లనుము ♦ కీశపతీ! మును వాలిచన్న యా
త్రోవను గంప మొల్వ దల♦దున్శ్చ్యవనాత్మజమార్గ మీవునుం
బోవకు వానరా! సమయ♦ముం దలపోయు మిఁ కేని నీమదిన్. ౪౪౯

కం.వాలిని నొక్కని శరమునఁ, దూలం బుచ్చితిని మున్ను ♦ ద్రోహమతిఁ స
త్యాలాపము గమనింపని,బాలిశు నినుఁ ద్రుంతుఁ జుమ్ము ♦ బంధుయుతముగన్.

ఉ. వానరరాజ, నీపలుకు♦బాసను మీఱకుమీ, సనాతనం
బైనసుధర్మపద్ధతిని ♦ నాఱడి పెట్టకుమీ, త్వదగ్రజుం
గానఁగఁ బోకుమీ నిశిత♦కాండములన్ ధరఁ ద్రెళ్లి, యంచుఁ దీ
వ్రానల తేజ నానుడిగ ♦ నాడుమ యెయ్యది యుక్త మంతియున్. ౪౫౦

కం. దేవనిభుఁ డిట్లు భృశరో,షావిష్టుం డగుచుఁ బలుక ♦ ననుజుండును సు
గ్రీవు నెడ నదేవిధముగ, వావిరికోపంబుఁ దాల్చి ♦ వరబలనిలయున్ ౨౩

లక్ష్మణుఁడు రామునితో సుగ్రీవునిఁ దాను వధించెద నని చెప్పుట.

ఉ. కామముపేర్మి దీనుఁ డగు♦కంజదళాతునిఁ జూచి పల్కు నౌ
రా మది నాధుసృత్తముఁ ది♦గస్కృతి చేసి సుహృత్త్వలాభజా
తామితభోగసౌఖ్యముల ♦ నాత్మ గణింపఁడు, రాజ్యసౌఖ్యముల్
భూమిప నాశ మొందినను ♦ బుద్ధి స్మరించును నిన్ను నయ్యెడన్. ౨౩

కం. తుచ్ఛగ్రామ్యసుఖంబుల, నిచ్ఛించుచు మతి దొఱఁగి ♦ కృత మెంచనియా
పుచ్ఛి కఁటె రాజ్యసంపద, మచ్ఛరముల వాలి చనిన♦మార్గము చనుతన్. ౨౪

ఉ. కోపము నాఁపఁజాల రఘు♦కుంజర! త్రుంచెద నే నసూనృతా
లాపునిఁ గీశనాయకు ని♦లాసుత రోసెడిఁ గాక యంగదుం
డేపున నన్న నాత్తభయ♦దేషు శరాసనహస్తు శత్రుసం
తాపనదక్షు ఘోరసము♦దాయదురాగ్రహు రాఘవుం డనున్. ౨౫

రాముఁడు లక్ష్మణుని శాంతిపఱిచి కిష్కింధకుఁ బంపుట.

చం. తలఁచునె నిన్నునంటిగుణ♦ధన్యుఁడు నింతటిపాపకార్యముం
జలుపఁగ? మానవన్న, మన♦సఖ్యముఁ బూర్వపున్నృత్తభంగియున్
దలఁచి యథాప్రకారముగఁ ♦ బద్దయుఁ బ్రీతిఁ జరింపు లక్ష్మణా!
కలుషము సద్వివేకమునఁ ♦ గ్రాఁచుఘనుండు నరోత్తమాఖ్యుఁ డౌ. ౨౬

చం. ఇది మది నుంపఁబోకు, ప్లవ♦గేశ్వరుతోఁ బరుసంబు మానుచున్
మృదు వగువాక్యపద్ధతిని ♦ హెచ్చరికింపుము, క్ష్మప్తకాల మ
య్యది తనవిస్తరించుట యు♦టంచును శాత్రవవీరహంత స
ద్ధృది వచియింప నాతఁడు ని♦వృత్తనిజాశయుఁ డౌచుఁ వేగి యై. ౨౭

కం. వాసవచాపనిభం బగు,భానురకోదండ మూని ♦ ప్రతిలయకాలుం
డై సౌమిత్రి సళ్ళంగో,ద్భాసితమందరనగంబు♦పగిది రహించెన్. ౨౮

ఉ. అన్న వచించినట్లు తన♦యాడఁగయుక్తము లైనమాటలున్
దన్నుఁ గపీశుఁ డాడెడివి♦ధంబును గీప్సతితుల్యబుద్ధిసం
పన్నుఁడు లోఁ దలంచుచును ♦ బాదతలాహతిపాతితాశ్వక
ర్ణోన్నతసాలతాలమహి♦జోత్కరుఁ డై శిల లెల్ల నుగ్గుగన్. ౨౯

కం. సామజముం దలఁపించుచుఁ, గామక్రోధభవరామ♦ఘనకోపాగ్ని
స్తోమావృతుఁ డయి భయదం, బౌమారుత మునఁగఁ జనియె ♦ నతిత్వర్ణముగన్.

కం.పుట్టినపనితోందరచేఁ, దట్టినయుద్రేకమునను ♦ దనకుడిపదముం
బెట్టుచు దవుదవ్వుగఁ దా, నిట్టలవున్వేగమునఁ జ♦నెం బురిచాయన్. ౪౬౧
కం.దట్టంపుగిరులనడుమను, బట్టనమును గీశ రాజ♦పాలితముం దా
నెట్టయెదుటఁ గని కపిపై, బుట్టినకోపమున నధర♦పుట మదరంగన్ ౪౬౨

లక్ష్మణునిఁ జూచి క్రోతులు భయపడి పరువెత్తుట.

సీ. పురబహిశ్చరుల వా♦నరవర్యులను గాంచె, వారు నామానవ♦వర్యుఁ గాంచి
కరముల గిరిశృంగ♦తరువులఁ గొనదాన, బహ్వింధనంబుల ♦ జ్వలనుఁ డనఁగ
ద్విగుణితాగ్రహుఁడుగాఁ♦దేఱిచూడఁగ లేక, లయకాలుఁడోయని♦భయముగదుర
గుంపు లై కపులు ది♦క్కులవెంటఁ బాఱుచు, సుగ్రీవభవనంబుఁ ♦ జొచ్చి వేగ
తే. సాగ్రహుం డయి లక్ష్మణుఁ ♦ డరుగుదెంచు
విధముఁ దెలుపఁగఁ దారతో ♦ వివిధగతులఁ
గామి యై కేళిఁ దేలుచుఁ ♦ గపికులేంద్రుఁ
డంతిపురి నుంట వినఁడు వా ♦ రాడునుడులు. ౪౬౩

సీ. సచివసందిష్టు లై ♦ శాఖామృగాగ్రణు, లద్రినాగాబ్ధిభు ♦ లైనహరు
దశనాగవిక్రములు ♦ దశగుణోత్తరబలుల్, సామజాయుతసత్త్వ♦సంగతులును
వికృతదగ్ధనులును ♦ ద్వీపిపరాక్రములు, ద్రుమహస్తు లగుచును ♦ దుర్గములను
భ్రాకారములయందుఁ ♦ బరిఖలక్రేవల, విక్రమోదగ్రు లై ♦ వెలసి రంత
ఆ. నన్ను పడెడిబాధ ♦ యగచరనాథుప్ర,మాదపాటుఁ దలఁచి ♦ మనమునందుఁ
దీవ్రకోప మెసఁగ ♦ దీర్ఘోష్ణముగ నూర్పు, సెడల జేవుఱింప ♦ వీక్షణములు. ౪౬౪
తే. ధూమయుతపావకుం డనఁ ♦ దూపుములికి, జిహ్వగాఁ జాపదండంబు ♦ శీర్షముగను
దనదు తేజంబు విషముగఁ♦దనరురామ,సోదరుఁడు పంచవదనమా♦నురగ మనఁగ.

సుగ్రీవునకుఁ దనయాగమనవార్త దెలుపు మని
లక్ష్మణుఁ డంగదుఁ బంచుట.

చం.ప్రలయకృశానుతుల్యుఁ డనఁ ♦ ప్రజ్వలుఁ డై భుజగేంద్రుఁ డోయనఁ
గలితమహోగ్రహంబునను ♦ గ్రాలెడునాతనిఁ జేర నంగదుం
డలమినసాధ్వసంబునను ♦ నారటపాటున రాఁగ నాతనిఁ
వలనుగఁ జూచి పల్కెఁ జని ♦ వత్స పచింపుము పిన్నతండ్రికిన్. ౪౬౬
మ. మదదుర్వారమదుఁ డైనలక్ష్మణుఁ డిదే ♦ మాటాడ నీతోడఁ దా
మదిలో నగ్రజదుఃఖపాటునకు సం♦భ్రాంతుండు సంతప్తుఁ డై
కదిసెఁ ద్వారతలంబు నీ కతనివా♦క్యం బైన నాలింపఁగా
నెదలోఁ గల్గిన నాచరింపు పనచా♦రీ! యుక్త మామార్గమున్. ౪౬౭

కం.అని వచియించి జవంబునఁ, జనుదెమ్మన శోకయుక్తిఁ ♦ జని జనకునకుఁ
జననికి రుమకును మ్రొక్కుచు, వినిపించె నుదంత మెల్ల ♦ విశదతరోక్తిన్. ౮౬౮
కం.మదనవిమోహితచిత్తుఁడు, మదమత్తుఁడు ఘనసుషుప్తి♦మదితుం డయి యం
గదుమూటలు వినఁ డిసజుఁడు,మదమత్తుల కెచట కెక్కు♦మనవుల్ గినవుల్.౮౬౯
కం.చండోగ్రుని భుని నృపుఁ గని, గుండెలు పగులంగ భీతిఁ ♦ గ్రోతులతుటుముల్
దండను గిచ కిచ మని రవ, మొండొండ నిగిడ్చెఁ గరుణ ♦ యుదయింపంగన్.

సుగ్రీవసకు మంత్రులు హితము బోధించుట.

సీ. ఆమహారణమున ♦ కల్లన మేల్కాని, వ్యాకులహారభూ♦షాకులుండు
మదవిహ్వలారుణ♦మహితలోచనుఁడు తా,రాశ్మజావాక్యంబు ♦ లాలకించె
సంగదునుడి విని ♦ యతనితో నచ్చిన, దారవర్యులుఁ జను♦వారుఁ గీశ
పతి కిష్టసచివులు ♦ ప్లక్షప్రభావాభ్యు, లర్థ ధర్మంబుల ♦ నైకగతులఁ
ఆ. బలుక వచ్చియున్న ♦ పార్థివసుతుఁ గూర్చి, వృషునిమాడ్కి సముప♦విష్టుఁ డైన
ప్లవగనాథు♦నోడఁ ♦ బ్రస్తావన మొనరించి, హితము దోఁప నతఁ ♦ కిట్టులనిరి.౮౭౧
కం.భ్రాతలు రాజ్యసుఖశ్రీ,దాతలు నీమిత్రవరులు ♦ చాశరధులు భూ
మీతలభరభరణాస్తులు, నాతతసత్యాత్తులుఁ మ♦హాభాగవరుల్. ౮౭౨
కం.ఆయువురందు నొక్కఁడు, దాయఁగ లక్ష్మణుఁడు చాప♦ధరుఁ డై రాఁగా
నాయతిబలుఁ గని భీతిని, గూయిడు చున్నవియు వింటె ♦ క్రోతులు తోడా.
కం.తనయన్న పనుప నేదో,సనిపడి నీతోడఁ గార్య♦పద్ధతిఁ బలుకఁ
జనుదెంచి నీకుఁ జెప్పఁగఁ, బనిచెం దా రేయుఁ గినుకఁ ♦ బదటముపడుచున్.
కం.చూడ్కు లన కపుల మాడ్చెఁడి,మాడ్కిని నున్నాఁడు సుతుల ♦ మఱి బంధువులఁ
దోడ్కొని చని పదములఁ బడి,వేడ్కొనుమీ యతని కోప♦వేగము దీరన్. ౮౭౫
తే. రాజ ధర్మాత్ముఁ డైనశ్రీ♦రామవిభుఁడు, చెప్పి నట్టులు చేయుము ♦ చిత్త మునిచి
నీవు పలికిన వాక్యంబు ♦ నిలిపికొనుము, సత్యవాది వ టన్న ప్ర♦శస్తిఁ గనుము.

లక్ష్మణుఁడు వచ్చినవార్త విని సుగ్రీవుఁడు భయపడుట.

కం.అని చెప్పఁ గినుక దశరథ,తనయుఁడు నిలుచున్నవాఁడు ♦ తనవాకిట సం
చనునంగదునుడి విని యా,సనమునఁ జలియించు చనియె ♦ సచివులతోడన్.
ఉ. ఆడను గీడుమాట, యెదు ♦ రాడను వారికిఁ, జ్యేష్ఠ నేయఁగాఁ
జూడను,రామచంద్రునను♦జుం డిటు లేటికిఁ గోప మూనెనో?
యూడిరొ రంధ్రముల్ వెదకు♦నట్టివిరోధులు లేనిపోనివిఁ
గీడొనరింప నాకు రసు♦కేసరితోడ, నిఁ కేమి చేయుచున్. ౮౭౮

కం.తొలువొలుత యథాస్థితిగాఁ, దెలియం దగు నతనిబుద్ధిఁతీరు వతండుఁ
జలుపనిట నిశ్చయించిన, యలవిధముఁ హితులచేత ♦ నతిసిపుణముగన్. ౮౭౯
కం భయపడను లక్ష్మణునకుఁ,భయపడ నొకయింత రామ♦భద్రున కైనఁ
బ్రియమిత్రుఁడు హేతువు లే,కయె కుపితుం డగుట కేను ♦ గళవళపడెదన్.౮౮౦
కం.సులభము మిత్రులఁ జేర్చుట, కలసిన మఱి మైత్రి చెడిక ♦ కాపాడుటయే
బలితపుఁగష్టము మది చం,చల మగుటను బ్రీతి చెడును ♦ స్వల్పంబునకేన్. ౮౮౧
కం.రామునిఁడు నా కొనరించిన,యామేలున కేమి సేయ ♦ నగుఁ బ్రతికృతిగా
నామదిఁ దానిం దలఁచిన, నేమో భయ మొసవె నెద్ది ♦ యీ డగుఁ జేయన్.

హనుమంతుఁడు సుగ్రీవునకు హిత ముపదేశించుట.

కం.అనవుడు సుగ్రీవునిఁ గని, హనుమంతుం డనియె వింత ♦ యీ నీ వా
ఘను నొనరించిన మేలును, మనమున విస్మృతిని గనమి ♦ మార్తండసుతా! ౮౮౩
సీ. ఆరాఘవేంద్రుండు ♦ వీరవరేణ్యుండు, శక్రాభవిక్రము ♦ డుడుపు లేక
శ్వాత్ప్రియార్థము గాఁదె ♦ వధియించె వాలిని, బ్రణయకోపం బూని ♦ పార్థివుండు
పనిచె నిజానుజు ♦ ఘనబలు లక్ష్మణు, నీవు మత్తుండ వై ♦ యెఱుఁగ లేక
కాలంబు దాఁటుట ♦ లీలమై నుండిన, నతఁ డెచ్చరింపఁగ ♦ నరుగుదెంచె
తే. విచ్చేఁ గపురంపుటనఁటులు ♦ హెచ్చె మింట
నిర్మల గ్రహనక్షత్ర ♦నికరములును
విచ్చు మొగ్గయ్యె మేఘముల్ ♦ విశదకాంతు
లలమె దిక్కులఁ గొలఁకుల ♦ నాపగలను. ౮౮౪
తే. జైత్రయాత్రకు నిది తగు♦సమయ మగుట, వారలను గానఁ బోకున్కి ♦ వారు నిన్ను
మత్తునిఁగ నెంచి రదియ ని♦మిత్తమూని, వచ్చె నిచటికి సౌమిత్రి ♦ వానఁ జేంద్ర!
కం.హృతదారుఁడు దుఃఖార్తుం, డతులప్రహర్తుండు రాముఁ ♦ డనుచుట ననుజుం
డతిపరుషము లాడినచో, హిత మని సహియింపఁ దగుఁ గ♦పీశ్వర నీకున్. ౮౮౬
కం.అపరాధివి వారియెడం, గపినాయక! దోషహరణ♦కరణక్షమ మా
నుపమ మఱి యెద్ది లే దిఁక, నిపు డంజలిఁ జేర్చి మ్రొక్కు♦మీ సౌమిత్రిన్.
కం.భూనాథనియుక్తులు నయి, మానవపతిమేలు గోరు♦మంత్రులు హితముఁ
మానక నచింప నర్హము, గానఁ జుమీ భయము విడిచి ♦ కల తెఱఁ గంటిన్.
కం.కోపించి రాఘవుం డురు,చాపంబును గేలఁ గొనిన ♦ ననురాసుర మై
దీపించు జగము నంతయు, స్థాపింపఁ గలండు తనవ♦శం బయి పరఁగన్. ౮౮౯
కం.తలఁచుచుఁ బూర్వోపకృతిం, దలఁగక మఱుమేలు సేయఁ ♦ దలకొనునీ వా
లలితాత్మునిఁ వేఁడినచో, నలుగంగా నెట్లు నేర్చు ♦ నాతఁడు మరలన్. ౮౯౦

చం. తరలుము పుత్రమిత్రసహి॥తంబుగ, నాతనిఁ జేరఁబోయి నీ
కరములు మోడ్చి మ్రొక్కు, సతి ॥ కాంతువశంబున నిల్చునట్లుగా
హరివర! నిల్వ నీదుసమ॥యంబును దప్పక తద్వశుండ వై
యరమర మేల నానుడి హి॥తార్థముగాఁగఁ బరిగ్రహింపుమా. ౮౯

తే. రామరామానుజాజ్ఞ శా॥ఖామృగేంద్ర, తలఁగిచనఁ జిత్తమం దేనిఁ ॥ దలఁపవలదు
నీమన మెఱుంగుఁ గాదె సు॥గ్రీవునిభుని,సానుజునిరాము మానుష॥మైనబలము.

లక్ష్మణుఁ డంగదునితో సుగ్రీవునంత॥పురంబుఁ జొచ్చుట.

సీ. అచట నంగదుచేత ॥ నాహూతుఁ డై సుమి,త్రాత్మజుఁ డరిగె గు॥హాంతరమున
భూరివిక్రము లైన॥ద్వారపాలురు లేచి, ప్రాంజలు లై నిల్వఁ॥బడిరి గాని
కుపితుఁ డై రోఁజెఁకి॥న్న పసుతు డాయంగ, సాధ్వసనశేమునఁ ॥ జనఁ డొకండు
రత్నమయం బయి ॥ రమణీయ మై దివ్య, మై పుష్పితారామ ॥ మగుచు హర్మ్య

తే. సౌధసంబోధ మగుచును ॥ సర్వకామ, ఫలుల సుమముల రాజిలి ॥ లలితదేవ
యుఁగంధర్వపుత్రకీ॥శాళిచేత, దివ్యమాలాదిధరులచేఁ ॥ దేజరిలుచు. ౯౩

తే. చందనాగరుపద్మాళి॥సంతతులను, సారమై రేయుమధురిస॥పూరములను
నధికవాసిత మైనమ॥హాపథముల, మేలిసెలయేళ్లఁ గాంచె సౌ॥మిత్రియచట.

సీ. అంగదుగృహము మైం॥దాలయంబును గజ,ద్విపవిదగవాతుల॥వీళ్లు గవయ
శరభవిడ్వ్యాఘ్రాలి॥సంపాతిసూర్యాక్ష,వాయుతనూజుల॥వాసములును
పీరిబొహుసుబొహు,తారసుషేణుల,నలనీలకుముదుల॥నిలయములును,
జాంబవంతుం డుండు॥శాలయు దధివక్త్ర,సదనంబును సునేత్రు॥సక్తతలము

తే. మఱి నుపాటలునసిందిమి॥మందిరంబు, పాండురాభ్ర ప్రకాశేముల్ ॥ ప్రకటధాన్య
ధనసతీజననిబిడిముల్ ॥ ఘనజపుండు, శోభనఁ గనుఁగొంచు వరిగె స॥కోమమతిని.

ఉ. పాండురనాలసంసృతము ॥ బౌధసురాసవముక్ మనోజ్ఞ మా
ఖండల గేహసన్నిభము ॥ కాంతి గిరీశగిరిప్రతీపముక్
దండిగ సర్వకామఫల॥ధారిణిజోత్కరరాజితంబు నా
ఖండలదత్తదివ్యసగ॥కల్పితసౌఖ్యము దీప్తిమంతమున్. ౯౬

తే. దివ్యమాల్యానృతంబు దే॥వీప్యమాన,తప్తకాంచనతో రణో॥ద్భాసితంబు
నాయుధీయాన్వితద్వార॥మైనసూర్య,తనయమందిర దేశంబుఁ ॥ గనుచు వేగ.

కం. బలియుండు నిరంకుశగతి, నిలయము, జొరఁబోఁతి పద్ధి॥నీకాంతుఁడు ద్యో
తలముం జొచ్చెడిక్రియఁ గ,ష్కిల నేఁటి సరగఁగడచి॥చనుచు సుమతియున్ ౯౯

తే. హైమరాజతపర్యంక॥దామములను, సురుచిరవరాసనాళి నా॥స్తరణములను
రమ్యతర మైనయంతిపు॥రంబుఁ జొచ్చి, తతివయోరూపగర్విక॥సతులఁ గనియె.

కం.సమగీతపదాక్షరము, విమలమనోజ్ఞస్వరంబు ♦ వీణారవముల్
రమణీయభూషణోత్కము,రమణుల హారిణుల వినియె ♦ రాఘవుఁడు కనెన్. ౯౦౦
కం.ఆపోవనివారు నభూ,షాపరిలిప్తాంగకులు న♦చారుతరపటి
దీపితమాలోరస్కులు, రూపింపఁగ లేరు వాన♦రునిసేవకులన్. ౯౦౧
కం.రాజితమణిమయనూపుర, కూజితములు మేఖలలయ.కుంచితరవముల్
రాజకుమారుఁడు విని ల,జ్జాజుష్టమనస్కుఁడయ్యె ♦ సౌధమునందున్. ౯౦౨
కం.ఆనాదము విని కుపితుఁడు, జ్యానాద మొనర్చి నిండ ♦ సకలదిశలు వే
వే నడచి యువతిరహిత,స్థానంబున నిలిచె రామ♦తాపార్దితుఁ డై. ౯౦౩
కం.అమర్షోద్ధవమును విని, హైమాసనమందు వణఁకె ♦ నగచరపతియున్
సౌమిత్రి వచ్చెరా యని, మోమును వెల వెల్లఁ బాఱ ♦ ముంచినభీతిన్. ౯౦౪

లక్ష్మణుని సమాధానపఱుప సుగ్రీవుఁడు తారను బంచుట.

శా.తారేయుం డటు వచ్చి తత్ బిలువఁ జెం♦తం గ్రాలు తారాసతిన్
నీరేజాప్తసుతుండు గాంచి యనియెన్ ♦ నీరేజపత్రేక్షణా!
శ్రీరామానుజుఁ డెంతయున్ మృదుల మా♦చిత్తంబువాఁ డెప్పుడున్
భూరిక్రోధశతాత్ముఁ డై యిపుడు రా♦ బూనంగ నేహేతువో. ౯౦౫
కం.కారణము లేక సాధువు, పూరుషనస్తముఁడు కోప♦మును బూనం డే
నేరముఁ గావించిలిమో, యూరసి నా కెఱుఁగఁ జెప్ప♦మా బుద్ధిమతీ! ౯౦౬
కం.కాదేని నీవ వే చని, భూదయితకుమారుఁ గాంచి ♦ పురుసాంత్వో క్తిన్
సాదరమతిగాఁ జేసి ప్ర,సాదంబును బడయుమీవి♦శాలసునేత్రా? ౯౦౭
కం.పరిశుద్ధమనస్కుఁడు నినుఁ, దరుణీ! కని కోపగింపఁ ♦ దలఁపఁడు శాంతిం
బొరయు,మహాత్ములు లెప్పుడు, గరితలయెడ దారుణంబు ♦ గావింపరుగా. ౯౦౮
కం.మునునీవు సాంత్వోచనం,బున నతనిఁ బ్రసన్నచిత్తు ♦ మొగిఁ జేయుము నేఁ
జనుదెంతు వెనుక మృగలో,చన! యీసితకమలనయను ♦ సందర్శింపన్. ౯౦౯

తార లక్ష్మణునితో సంభాషించుట.

కం.అనిన మదవిహ్వలాక్షియుఁ, జనె నడుగున నడుగు నిడుచు ♦ సౌమిత్రిని డా
యను లంబమానదత్నిఁ,శనయై సమితాంగయష్టి ♦ సహాలక్షణ యై. ౯౧౦
కం.చనుదెంచు వానరేంద్రుని,వనితఁ గని మహాత్ముఁ డతఁడ♦వాఙ్ముఖుఁ డై స్త్రీ
జనసన్నికర్షమునఁ దాఁ, గనలు శమింపఁగ నుదాస♦గతి వర్తిల్లెన్. ౯౧౧
తే. పానవశమున సిగ్గుచ ♦ బాయఁ దట్టి
జనవరశతనూజసృష్టిప్ర♦పాదమునకు

జనవు మెఱయు మహోగ్రంబు ♦ సాంత్వపూర్వి
మయినవాక్కులఁ దారి యి ♦ ట్లనియె నపుడు. ౯౧౨

ఉ. స్త్రోవరసంచనా! కినియఁ ♦ గారణ మెయ్యది? యుష్మ దాజ్ఞ దాఁ
గావర మెత్తి యెవ్వఁ డిటఁ ♦ గా దని చేయక యుండునాఁ, డశం
కావిలవృత్తి శుష్మ-మహిం ♦ జాసృశకానన మేర్చునహ్నికీ
లావలి దూఁక నెవ్వఁడొకొ ♦ యాసపడుఁ శెలభంబురీతిగన్. ౯౧౩

కం. చంచలనయనామణి నిర్వంచనముగ సాంత్వపూర్వి ♦ వాక్కులఁ దనుఁ బ్ర
శ్నించిన ననియెం బ్రణయో, నంచిత మగుసూక్తి రాము ♦ తమ్ముఁడు సతికిన్. ౯౧౪

లక్ష్మణుఁడు తారతో సుగ్రీవుఁడు సమయాతి క్రమణంబుఁ జలుపుట చెప్పుట.

శా. ఏమీ భర్తృహితాత్తురాల! మది నిం ♦ తే నీవు యోజింపవా?
కామోద్రేకిత సర్వధర్మవిధులుం ♦ గానండు, కావింపఁడుఁ
భూమీపాలనముఁ, గణింపఁడు మముఁ ♦ భూరివ్యథాయుక్తులఁ,
సామాత్యుం డయి నీమగండు సతి! పా ♦ నం బెప్డు సేవించెడిన్. ౯౧౫

కం. నాలుగునెలలను గడు విడి, గోలా! నీమగఁడు లెస్స ♦ గ్రోలుచు మదిరఁ
గాలము చనుటను గేళిం, దేలుచు నెఱుఁగండు నీవు ♦ డెలుఁపఁగ రాదే. ౯౧౬

కం. పానంబును గొనియాడరు, మానిని! ధర్మార్థసిద్ధి ♦ మదిఁ గలసుమతుల్
పానంబు చెఱుచు నర్థము, పానంబే ధర్మకామ ♦ భంగముఁ గూర్చున్. ౯౧౭

కం. ఉపకారి కొనర్పనిఁ బ్ర, త్యుపకారము ధర్మలోప ♦ మొనఁగెడి నర్థం
బపగత మగుఁ గామము చెడుఁ, జపలాక్షీ! సుగుణమిత్ర ♦ సంచ్యుతిచేతన్. ౯౧౮

తే. అర్థకామవరిష్ఠుని ♦ నమలచరితు, సత్యధర్మపరాయణు ♦ సఖుని విడిచి
ధర్మహాని ఘటించెను ♦ దక్కినట్టి, రెండు విడనాడి సీదును ♦ గండు తార! ౯౧౯

తే. కార్యతత్త్వజ్ఞురాల! శా ♦ ఖామృగేంద్ర, విభుఁడు కార్యంబు నిట్లు గా ♦ పించినాఁడు
కాన మాకిఁక జేయ నే ♦ కార్య మెద్ది, చెప్పుమీనీవ చక్క ♦ యోజించి యిపుడు.

తే. అనిన నతనిధర్మార్థస ♦ మాధియుక్త, మతులసమధురస్వభావ మైన ♦ట్టిపలుకుఁ
దార యాలించి వారల ♦ కార్యమ్ము, దెలిసి పతికార్యవిశ్వాస ♦ కలితఁ బలికె.

తార లక్ష్మణుని సమాధానపఱుచుట.

ఉ. కోపము సంహరింపు నర ♦ కుంజర! కా దిది కోపకాలముఁ
గోపము సేయ నౌనె యను ♦ కూలచరిత్రుల నాత్త బంధులఁ?
మీపనియందు శ్రద్ధ గల ♦ నిర్మలచిత్తు ప్రమాదపాటు సం
తాపశతీర్ణవైరి! తగ ♦ దా ఱమియింపఁగ నిన్ను బోఁటికిన్. ౯౨౧

కం.బలనంతుఁ డైనసుజనుఁడు, బలహీనులమీఁదఁ గోపపడునె కుమారా!
యిల శాంతిసత్త్వ ములకుం, దల పగునీబోంట కినియఁ ♦ దలఁచునె యకటా.
కం ఎఱుఁగుదు రామునికోపము, నెఱుఁగును కాలంబు చనుట ♦ యిఁకారిలమే లే
నెఱుఁగుదుఁ బయి మాకార్యము, నెఱుఁగుదు నే సర్వ మాశ్చ ♦ నెఱుఁగుదుఁనైనన్.
కం. తెలియుదుఁ గామబలంబునఁ, గలుగునుదివికారమాపఁగా రా దనుచుఁ
దెలియుదు సుగ్రీవుఁ డే,జలజాక్షులతోడఁ గాపు♦లక్ష్మీ డగుటయున్. ౯౩౫
తే. ఆగ్రహమునకునశే మైనఁయట్లు నీదు,బుద్ధి చిక్కఁదు స్మరతంత్ర♦ములకు నన్ను!
కామరతుఁ డైనసుజనుఁడు♦గాఁ డను నయ్య, దేశ కాలార్థసార్థముల్ ♦ధీరహృదయ!
కం.ననుఁ గూఁడి కామవృత్తుం,బున లజ్జాహీనుఁ డయ్యెఁ ♦ బుటుపాగ్రజ! నీ
యనుజుని వానరవల్లభు, నసహా! క్షమియింపుమీ ద♦యాలంబగుణా. ౯౩౭
చం నిరఘుతపోభికామలు వి♦నిగ్రహబద్ధులు సేయమహస్సులే
పగఁగుచుఁ గామతంత్రు లయి ♦ బంధురమోహవశోన్మ్ఖులైనచో
గురుచపలస్వభావుఁ డగు♦లోకతి యహో గురుసౌఖ్యనృ త్తిమే
బరఁగుచు నుంట చిత్రమె కృ♦పాగుణభూషణ! నీవ చెప్పుమా. ౯౩౮
కం.అనుచు మహోన్నపువాక్కులు, వనితామణి పల్కి వెండి ♦ నసజాక్షునితోఁ
నను మదవిహ్వల లీలఁగఁ, దనపెనిమిటికిఁ హితంబు ♦ దలకొనురీతిన్. ౯౩౯
కం.జేతనము సేసెను మున్నే,క్షితినాథసనూజ నీదు♦కెలసముఁ దీర్పఁ
రతిపతివిధేయుఁ డయ్యెను, క్షితిరుహచరవల్లభుండు ♦ కినియఁగ నేలా. ౯౩౦
కం బలయతులు కామహరులు, పలువురు కోటానఁగోట్లు ♦ పర్వతవాసుల్
బలిముఖులు వీరె వచ్చిరి, సలిలాశ్రయచరులు కార్య♦సాధనశక్తుల్. ౯౩౧
ఉ అంతిపురంబులోపలఁ బ♦రాంగన లుండుగ, చూడ చోఁ, మిఁ
స్వాంతముఁ గోడ నిల్చి తిటఁ ♦ జా లీక రమ్ము సుశీలరక్షణం
బెంతయుఁ జేసి తీ విటు, ల♦హీనగుణా విను మైత్రిచేత స
త్సాన్వయంతులు నాశ్మమిత్రజన♦దారలఁ జూడుట దోషమూ? యనన్. ౯౩౨

లక్ష్మణుఁడు సుగ్రీవునిఁ జూచి నిష్ఠురంబు లాడుట.

ఉ. చేనినిభుండు తన్ను నుద♦తీమణి పిల్చుటఁ జేసి కార్యపుం
దీవరపాటుచేతఁ జని ♦ దివ్యమహోభరణోజ్జ్వలాంగునిఁ
దేవధవాభిదుర్దయుని ♦ దివ్యసుమాంబరు దివ్యహారు సు
గ్రీవు సతీసమావృతునిఁ ♦ గీర్తిపరున్ మృదుతల్పసంయుతున్. ౯౩౩
కం.కని జేవుఱింపఁ గన్నులు, కనలున లయకాలునట్లు ♦ గ్రాలంగ రుమా
వనితాయుతుఁ డాధాస్క,రతనయుఁడు గనె విపులనేత్రు ♦ దశరథపుత్రున్. ౯౩౪

సీ. అప్రతిహతతేజు ♦ నాగ్రహావిష్టు స,మాగతుఁ బురుషసిం♦హంబు కోపి
నిశ్శ్వసమాను ప♦హ్నిప్రభాదీప్తుని, భ్రాతృశోకనుతప్తు ♦ బలవదగ్ర్య
నారఁ గనుంగొని ♦ వ్యధి తేంద్రియుం డయి, తతపరిష్కృతహారి♦ధ్వజమువోలె
హేమాసనమునుండి ♦ యిలసయి దుముకంగ, శశివెంటఁ జనెడిన♦క్షత్రచయము
తే. లట్ల రుమయును దక్కిన♦యంబుజాక్షు, లొకటఁ బీరములను డిగ్గ ♦ నుఱికి రంతఁ
గేలు జోడించి వడఁకుచుఁ ♦ గీశపరుఁడు, కల్పనృపుముపోలికఁ ♦ గ్రాలుచుండె.

కం. తారావృతశశిపోలిక, నారసనే త్రాసమూహ♦సంవృతుని వనీ
చారిని రుమాద్వితీయుని, సూరాగ్రిహయుక్తి మనుజ♦కుంజరుఁ డనియెన్. ౯౩౬

కం. నిజనరియుఁ గృతజ్ఞుండును, విజితేంద్రియుఁ డధికకరుణ ♦ వెలసెడిసత్త్వ
భిజనయితుం డైనమహీ,భుజుఁ డని నిగా లోకమునను ♦ బూజ్యుం డెందున్.

కం మే లొనరించినవారికి, మే లొనరింపఁగను బ్రతిన ♦ మేకొని గర్వం
బేలికముం గావించెడి, బాలిశుకంటెఁ ♦ బలుండు ♦ పలుకు మెనండో. ౯౩౮

ఉ. మావునపల్ల బొంకినను ♦ మావులు నూఁకిటిఁ జంపుపాప మా,
నావునపల్ల బొంకినను ♦ నాలను వేయిటిఁ జంపుపాప మా,
భూపముఁ దప్పి పూరుషుని ♦ పట్టమునం దనృతంబుఁ బల్కినన్
వావిరి తన్ను నాశ్రజన♦వర్గము జంపును మూలముట్టుగన్. ౯౩౯

కం.మును మే లొనరించినహిత,జనములకుఁ ♦ మరల మేలు ♦ సలుపం దలపో
యని నీచుండు కృతఘ్నుఁడు, వినుమా వధ్యుండు భూత♦వితతికి నెల్లన్. ౯౪౦

కం.వినుమా కృతఘ్నుఁ గనుఁగొని, కినుకను వచియించె మున్ను ♦ కీశపతీ భూ
జనవందితుఁడు స్వయంభువు, మనమున నిపు డైన నెఱుఁగు♦మా ధర్మవిధిన్ ౯౪౧

కం ధరణీసుతునిం జంపిన, సురఁ ద్రాగిన మ్రుచ్చిలింప ♦ సువ్రతము చెడఁ
బరఁగును బ్రాయశ్చి♦త్తము, ధర నిష్కృతి లేదు సూ కృ♦తఘ్నున కెందున్. ౯౪౨

తే. తొలుత రాఘునిచేఁ గృతా♦గ్దుండ వగుచు, మాఱు నేయనికతమున ♦ మానహీన
కుటిలుఁడవునీవు మఱికృత♦ఘ్నుఁడవు నీ వనార్యుఁడవు నీవు కల్లరి ♦ వగచకేంద్ర!

ఉ. చెప్పుము నీవె రాఘవుని♦చేతఁ గృతాగ్దుఁడ వై వ్రతిక్రియం
దప్పక నీవు చేయఁగ మ♦నంబునఁ గల్గిన సీత రోయఁగాఁ
దెప్పునఁ బూన వేల? సుద♦తీరతసక్తునిఁ గల్లరీని నిఁ
గప్పయెలుంగుపామ వని ♦ కానకపోయెను రాముఁ డక్కటా. ౯౪౪

ఉ. ఏపరి దీనవాక్యముల ♦ నేడ్చిన ని న్నని జాలిచే సయో
పాప మటంచు నాశ్ర గొని ♦ పాపరతా! దురితాత్త! నిన్ను సం

ప్రాపితరాజ్యుఁ జేసె రఘు♦భర్త మహాత్ముఁడు, మే ల్దలంపఁగా
నోపవయేని ని న్నిపుడ ♦ యుగ్రతఁ బంపును వాలిఁ జేరఁగన్. ౬౪౫

కం.అలవాలి చనినమార్గము, కలుషాత్మక మూఁత వడదు ♦ కాన సమయముఁ
దలఁపుము సత్యము పట్టుము, తలఁపకుమీ యన్నతోడఁ ♦ దరలఁగ నీవున్. ౬౪౬

కం పవిసన్ని కాశములు రా ఘవచాపవిముక్తశాత♦కాండములఁ నీ
నవివేకి! కననికతన వి,భ్రమములనే మరగి రాము♦సనిఁ దలఁపవుపో. ౬౪౭

తార లక్ష్మణుని శాంతి పఱుచుట.

కం.అని కొఱవిఁ జూడినట్లుగ, ఘనకోపమునఁ నచించు♦కాకుత్థ్సవరుఁ
గనుఁగొని యి ట్లనుఁ దారా,ననజాయతనేత్ర సాంత్వ♦వచనరచనలన్. ౬౪౮

చం ఇటు సరిగాదు నీకు నచి♦యింపఁగ లక్ష్మణ, వాసరేంద్రుఁ డీ
కటుతరభాషణంబు వినఁ♦గాఁ దగఁడుఁ, మఱి యందునుఁ సము
త్కటరుష నీదునా వెడలఁ, ♦ గాఁ డకృతజ్ఞుఁడు, కాఁడు క్రూరుఁడుఁ,
గుటిలుఁడు గాఁడు, కాఁడు హత♦కుండు హరీశుఁ డసత్యవాదియున్. ౬౪౯

ఉ. సారబలాఢ్య! యన్యులకు ♦ సాధ్యము గానిమహారణంబునఁ
సారసనేత్రు రాముని ప్ర♦సాదమునఁ స్థిరకీర్తి రాజ్యముఁ
జారుసుఖంబులుఁ రుమను ♦ సంపదలఁ ననుఁ బొందినాఁడు, మి
మ్మూనిక మెచ్చెడిఁ మఱువు ♦ నొందఁడు మీయెనరించుసాయమున్. ౬౫౦

కం.కడుచుఃఖపడుట మీదయఁ, గడుసుఖముల నిపుడు గాంచి ♦ కాసఁడు గడువ్
నడిచన విశ్వాసిత్రుని,వడవున నీకీశవిభుఁడు ♦ వాస్తవ మనఘా. ౬౫౧

కం కాసనశుఁడు ఘృతాచీ,భాపనికిం జిక్కి యేండ్లు ♦ పది చన ముని వి
శ్వాసిత్రుఁడు ధన్యాత్ముఁడు, దా మది నొకదిన మటంచుఁ ♦ దలఁపఁగ లేదే. ౬౫౨

శం.భీమతపోవిభవుఁడు వి,శ్వాసిత్రునియంతవాఁడె ♦ స్మరవశుఁ డగుచుఁ
నేమవుఁగాల మెఱుంగిఁడె, రామానుజ! ధీమి చెప్పుఁ ♦ బ్రాకృతజనులన్. ౬౫౩

చం జననర! దేహధర్మ మటి ♦ సాధ్యము గాదు విడంగ, దానిపై
మన సిడ శ్రాంతుఁ డై తనివి♦మాలక కాల మెఱుంగఁ డయ్యె స
జ్జననుతశీల! దోష మిది ♦ సైపుము,నిక్క మెఱుంగ లేక నా
యన! జడునట్లు నీవు కిని♦యం దగునా?విను మింకఁ జెప్పెదన్. ౬౫౪

కం నినుబోటి సహ్యోయుక్తులు, మనమునఁ జక్కనివిమర్శ♦మాలి తటుకునఁ
గినుకకు లోపమదురె? రవి,తనయునిపైఁ గినుక మాను ♦ ధర్మజ్ఞపరా! ౬౫౫

కం ననుఁగాని రుమను గానీ, ధనధాన్యవసువులు గాని ♦ తనకపిరాజ్యం
బును గాని విడుచు రాముని,పని కీతం డనుమఁ దలఁతుఁ ♦ బరమనయూఢ్యా.

సుగ్రీవుఁడు కపిసేనల రప్పించినవార్త తార లక్ష్మణునకుఁ దెలుపుట.

సీ. ఆహావంబున రావణానురు వధియించి, రోహిణితోడఁ జం॥ద్రునివిధాన
జనకజతోడ రా॥మునిఁ గూర్చు సుగ్రీవుఁ, డింతటిశంక నీ ॥ కేల చెపుమ?
నూఱువేల్‌కోటులు ॥ నూఱువేల్ ముప్పది,యూ ఱయుతంబులు ॥ నసురవరులు
గల రయ్య లంకను ॥ గలన వారల నెల్లఁ, జంపక రావణుఁ ॥ జంపరాదు

ఆ. తోడులేని యొక్క॥తోయజాప్తతనూజ, చేతఁ జచ్చు నెట్లు ॥ ఖ్యాతబలుఁడు
దళెముఖుం డ టంచుఁ ॥ దర్శ్వి మెఱిఁగిన,వాలి చెప్పె దానిఁ ॥ బలుకుదాన. ౬౫౭

కం.మీ కనిఁ దోడ్పడుపాంచె న,నేకోనిచయంబు లిటకు ॥ నరుదేరఁగ ము
న్నే కావించె నిదేశం, బీకపివీరుండు గపుల ॥ నేగెడి నేఁడే. ౬౫౮

కం.వారల నెల్లరఁ దోడ్కొని, శ్రీరామార్థంబు సిద్ధి ॥ సేయఁగఁ దా నే
తేరఁ దలంచి కపీశుఁడు, ధీరవరా! యటకు బయలు॥దేఱఁడు సుమ్మీ. ౬౫౯

కం.గోలాంగూలశతంబులు, వాలినవిక్రములు ఋక్ష॥వరులుం గ్రోతుల్
చాలఁగఁ గోట్లకొలందులు, హాళి నినుం గొల్చువార ॥ లయ్యా! యిపుడే ౬౬౦

ఉ. మానుము కోప మోపురుష॥మండన! నీదు మొగంబుతీరు జ్వా
లానలతుల్యనేత్రముల ॥ నారసి యీకపిరాజు నంగనల్
మాననిభీతిఁ జేష్పడిరి ॥ మాకును దొల్లిటిశంక చొప్పడెఁ
వానరనాథుపట్ల విను॥వాసము గూర్పుము ప్రీతిఁ దేర్పు మీ. ౬౬౧

సుగ్రీవుఁడు లక్ష్మణుని సమాధానపఱుచుట.

చం.అనిన మృదుస్వభావుఁ డగు॥నారఘువంశవిభూషణుండు త
ద్వచితసదర్థసూక్తిఁ గొని ॥ దారుణకోపము మాని, సూర్యనం
దనుఁడును గ్లిన్నవక్త్ర మనఁ ॥ దన్నృపసూనుభయంబు వీడి కాం
చనమయచిత్రమాల్యము వె॥సం ద్యజియించి పదంబు పాయుచున్. ౬౬౨

కం.వినయమునఁ బల్కు లక్ష్మణ, మునుపోయినకీశ రాజ్య॥మును శ్రీకీర్తుల్
జననుత రాముని దయచే,తన మరల లభించె నాకుఁ ॥ దధ్యము సుమ్మీ. ౬౬౩

ఉ. అంతటివిక్రమాఢ్యునకు ॥ నంతటినైజఘనక్రియాదిశా
క్రాంతసుకీర్తి కేఁడు ప్రతి॥కారము నేయఁగ నోపువాఁడు? భూ
కాంతుఁడు సీత నొందు, నల॥కావలురావఁగఁ ద్రుంచి వైచు, నా
వంతయు శంక లే దయిన ॥ నయ్యెద నేను సహాయమాత్రుఁడన్. ౬౬౪

కం.ధరణీసుహృముల నేడిటి, ధరణిని ధరణీధరంబు ॥ దారితములుగా
శరమున నొక్కటఁ జేసిన, పరబలునకు వేఱుతోడు॥పా టది యేలా? ౬౬౫

కం.ఱంకించి ధనువు మీటిన, ధంకృతి గిరిసహిత మై వఱడంకును ధరయున్
బింకముతి యట్టిమేటికి, నింకొక్కఁడు సాయపడఁగ ♦ నేలా చెపుమా. ౯౬
కం.వైరి యగురావణానురు, భూరిచమూతతులతోడఁ ♦ బొరి గొనఁ జనునా
శ్రీరాముని వెంబడి గో,త్రారమణకుమార! యిదిగొ ♦ రా సిద్ధుండన్. ౯౭
తే. ప్రణయకారణముననొ వి♦శ్వాసముననొ, యీభవద్దానుఁ డొకవేళ ♦ నించుకంత
తప్పినడచినయేఁ ♦ తమి♦తవ్యుఁ డగును, గలఁడెయొకఁ డైన నపరాధి♦గానివాఁడు.

లక్ష్మణుఁడు సుగ్రీవునిఁ బ్రశంసించుట.

సీ. అని శచియించుమ♦హాత్ము సుగ్రీవునిఁ, గని యిట్టు లనియె ల♦క్ష్మణుఁడు ప్రీతి
వినయనంతుఁడవు నీ ♦ వనఘు ది క్కొట మా,యన్న సనాథుఁ డై ♦ యమరె నయ్య
నీపరిశుద్ధ్యంబు ♦ నీదునార్జవమును, నీప్రభావంబు ని♦న్నింటిఁ జూడ
లలితవానరరాజ్య♦లక్ష్మిని భోగింప, సగ్గొండ వీవు కీ♦శాగ్రగణ్య
ఆ. నీదుసాహ్యముసను ♦ నిర్దరారాతిని, రామవిభుఁడు చంపు ♦ రణమునందు
ధర్మకలితగుణ కృ♦తజ్ఞ జిత్వరవర్య, యుక్త మయ్య నీదు♦సూక్తి మిత్ర. ౯౯
కం.ఘనసామర్థ్యము గలిగియుఁ, దనదోష మెఱిఁగి యెవఁడు ♦ దానిం బలుకున్
వినయంబున మాయన్నయు, నినతనయా! నీవొకండు ♦ నిద్దఱు తక్కన్. ౧౦౦
చం సముఁడవు రామభద్రునకు ♦ శౌర్యపరాక్రమసాహసంబులం,
దమరెను దైవతంత్రమున ♦ నచ్చపునెయ్యము మీకు, లెమ్ము పో
దము, తరుణీవియోగజని♦తవ్యథఁ గుందెడి రాముఁ దేర్పు మా
విమనునిపల్కు-లఁ విని క♦పిప్రభు! దూతితి నిన్ను సైఁపుమీ. ౧౦౧

సుగ్రీవుఁడు హనుమంతునితో వానరులనిమిత్తమై మరల దూతలఁ బంపు మని చెప్పుట.

సీ. అని లక్ష్మణుఁడు పల్క ♦ నినజుఁడు తనచెంత, నిలుచున్న హనుమతోఁ ♦ బలికెనిట్లు
హిమవంతమునను మ♦హేంద్రవింధ్యంబులఁ, గైలాసమందర ♦ శైలములను
దరుణార్కవర్ణభా♦సురముల నాగరాం,తాద్రులఁ బశ్చిమా♦శాద్రులందు
సంధ్యాభ్రసన్నిభ♦జలజాప్తనిలయంబు,నందుఁ జరించు వ♦నౌకసులను
తే ఒన్న తాశ్వత్థనంబున♦ప్లవగవరుల, నంజనాంబుదసంకాశ♦కుంజరాభు
లయినయంజనపర్వత♦హారివరులను, స్వర్ణవర్ణమనశ్శిలా♦వాసకపుల. ౧౦౨
కం.మేరువున ధూమ్రగిరిని మ,హారుణమున హరిశాన♦నాంతరసీమ
మై రేయపాయు లగుదు,ర్వారమహాబ్ధుల ఘోర♦వానరపతులన్. ౧౦౩
తే. మనులయాశ్రమసీమల ♦ ననములందు, భూమి నెల్లెడ నుండెడి♦భీమబలుల
వానరుల నెల్లఁ బిలిపింపు ♦ వానరేంద్ర, సామదానాదివిధులను ♦ జోగు వలదు.

కం.దూతలఁ బంచితి మున్నా,హూతికి నై భూరిజవుల ♦ నుర్వవిడిం గీ
శాతతగణములఁ బంపుము, జాతత్వరులుగను జేయ ♦ సచివా వారిన్. ౬౨౫

కం.కామాస్తకపీంద్రుల, సోమరు లైనట్టిదీర్ఘ♦సూత్రుల మునుము
న్నామహితశాసనంబున, నామీరీ పిలువఁ బంపు ♦ చయ్యనఁ గపులన్. ౬౨౬

కం.వలిముఖుఁ డెవఁ డీయాజ్ఞను, బలుచన గావించి రాఁడొ ♦ పదిదినములలో
నలనృపశాసనదూషకు,తలఁ దీయించెదను వాయు♦తనయా చుమ్మా. ౬౨౭

సీ. వేగ పంపుము నూర్ల ♦ వేలు కోట్లుగ నిడ్డ, క్రోఁతుల దిక్కు ది♦క్కునకు నీవు
మేఘపర్వతనిభుల్ ♦ మేఘపథం బెల్లఁ, గప్పుచుఁ జనువారు♦గాక యిపుడ
తావు లెఱింగిన♦తరుచరుల్ కపు లుండు,తలములకును బోయి ♦ పిలువనిమ్ము
యనవుడు హనుమయు ♦ నఖలదిక్కులకును, బనిచె నాఋణమంద ♦ ప్లవగవరుల

తే. వారు విహగోడుపథమున ♦ భూరివేగ,మునను జని సింధుకందర♦వనములందుఁ
గలుగుక్రోఁతులకును రాము♦కార్యవిధముఁ, దెలిపి పనుపంగ వారును♦దీవరముగ.

వానరసేనలు కిష్కింధకు వచ్చుట.

కం.లయకాలసన్నిభం బగు, భయదపుసుగ్రీవునాజ్ఞ ♦ బ్లవగవరేణ్యుల్
రయమునఁ జనుదెంచిరి ది,క్చ్రయములు ప్రచ్ఛాదితముగ ♦ సమరోత్సుకులై ౬౨౯

సీ. అంజనగిరినుండి ♦ యంజనసన్నిభుల్, మూఁడుకోటులు కీశ♦ముఖ్యనరులు
నస్తాచలమునుండి ♦ హాటకదేహులు, పదికోట్లు వచ్చిరి ♦ ప్లవగపతులు
గిరిశాలయమునుండి ♦ హరికేసరద్యుతుల్, వేకోట్లు వచ్చిరి ♦ వీర్యధనులు
వలిమలఫలమూల♦ముల మెక్కు క్రోఁతులు, వేవేలకోటులు ♦ వేగ వచ్చె

తే. వింజమలనుండి యొకకోటి♦వేలకపులు, కదలి వచ్చిరి భీషణాం♦గారకాభు
లరుగుదెంచి రసంఖ్యాక ♦ హరులు తీర,వారినిధితీరగులు నాళి♦కేరభుజులు. ౬౩౦

కం.హరిమండలముఁ ద్రింగెడి,సరిణిని జనుదెంచె శైల♦సరిసవనీకం
దరకాననచరులం బగు,హరిమండల మప్పు రాఘు♦వార్థం బగుచున్. ౬౩౧

ఉ. కాననచారులం బిలువఁ♦గా మునుపోయిన వానరాళి యెం
దేని మహేశ్వరుండు ఘటి♦యించె మహోధ్వరిముఁ మనోహరం
బై నెగడంగ నట్టిశిశి♦రాచలసీమ మహోద్రుమంబునుఁ
మానుగఁ గాంచె నల్లనవ♦నంబున నాజ్యపయోన్న సంగతిన్ ౬౩౨

ఉ. నానినవేఁడ బుట్టినమ♦నఃప్రమదాకరకందమూలసం
తానము సత్ఫలంబులు సు♦ధారుచిమంతము లై రహించు న
వ్వానిని నెవ్వఁడేని యొక ♦ పారి మెసంగిన మాస మాఁకలిం
బూనఁడు, కీశు లట్టిఫల♦మూలములుఁ రుచిరప్రసూనముల్. ౬౩౩

కం.ఇనసుతునకుఁ బ్రీతిగఁ గై,కొని పుడమిం గలుగునట్టి♦క్రోఁతుల నెల్లన్
వినయమునము చేసి వెసం, జనుదెంచిరి మున్నుగాఁగ ♦ సరిచన గడువున్. ౯౮౪

కం.ఇటు వచ్చి కానుకల ముం,గట నుంచి కపీంద్ర యెల్ల♦కపులకు గిరిని
ష్కుటసింధువాసులకుఁ బ్ర,స్ఫుటముగ మీయాజ్ఞ దెలుపఁ ♦ బొలుపుగ వారున్

కం.చనుదెంచిరి కిష్కింధకు, నన సుగ్రీవుండు మిగుల ♦ హర్షంబున నా
వనచరులకానికల్ గొని, చనుఁడీ యని సెల వొసంగె ♦ స్వభవనములకున్.

లక్ష్మణసుగ్రీవులు సేనతోడ రాముని యొద్దకుఁ బోవుట.

సీ. వారికి సెల విచ్చి ♦ వానరపతి తాను, నృపతి గృహాస్థలం ♦ చెంచుకొనియె
సౌమిత్రి యంత భా♦స్కరపుత్రుఁ గని రాము, గనఁబోవఁదగునొకో♦యనఁగనాతఁ
డగుఁగాక కలదె మీ♦యాజ్ఞ ప్తి కన్యధా,త్వం బని తారాది♦వనితలకును
సెల విచ్చి మీరును ♦ శీఘ్రమ రండని, వానరవరులకు ♦ నాన తిడిన

ఆ. నంగనాదర్శనఘ్నులఁ ♦ హస్తములను, మోడ్చి యందుండఁ బల్లకి ♦ మోయువారి
నాదుశిబికను గొనిరండు ♦ కాపు జాగు, సేయ నన వారు నట్లుల ♦ చేయుటయును.

కం.ఎక్కుము లక్ష్మణ యని యతఁ, డెక్కిన సుగ్రీవుఁ డెక్కి ♦ యిరుగడలందుఁ
జక్కనిచామరములు సెం,పెక్కిన శ్వేతాతపత్ర ♦ మెలమిం గూర్పన్. ౯౮౫

ఉ. భేరులు మ్రోయ శంఖముల♦బిట్టులివుల్ పరఁగంగఁ గీశవ
ర్జారవముల్ చెలంగఁ గపి♦రాజ్యరమావిభవాభిరాముఁ డై
శూరులు శస్త్రపాణులును ♦ జుట్టును జేరి భజింప నేగి ధా
త్రీరమణుండు పొల్చు నెడ ♦ దిగ్గి సలక్ష్మణుఁ డై సభక్తి మై. ౯౮౬

కం.రాముని డాయఁగఁ జని కర,తామరసంబుల మొగుడ్పఁ ♦ దక్కినక్రోఁతుల్
భూమీశు మ్రోల నటువలెఁ, జేమోడ్పనభయముభక్తి ♦ చెలఁగఁగ నిలువన్.

కం.నాళీకముకుళరాజిత,నాళీకాకరముమాడ్కి ♦ నవ్యం బగుకీ
శాళీసైన్యముఁ గని భూ,పాలుం డిససుతునియెడఁ గృ♦పాళుం డయ్యెన్. ౯౮౭

రాముఁడు సుగ్రీవునకు నీతిఁ దెలుపుట.

కం.తనపదములఁ ద్రాలినయా,యినతనయుని లేవ నెత్తి ♦ యెలమిని గవుఁగిం
టను జేరిచి కూర్చుండుమ, యని యతఁ డాసీనుఁ డగుడు ♦ నర్మిలి ననియెన్. ౯౮౮

తే. ధర్మ మర్థంబు కామంబు ♦ దగినరీతి, విభజనము సల్పి యుచితంపు♦వేళఁ దెలిసి
హాని సేవించు చుండునా♦ప్రాజ్ఞతముఁడు, ప్లవగనాయక రాజునాఁ♦బ్రభ వహించు.

తే. ధర్మమార్గంబు విడిచి య♦ర్థంబు మఱచి
సర్వదా కామమంద యా♦సక్తి గలుగు

సతీడు వృషుంబుకొనకొమ్మ♦యందుఁ గూర్కి
నేలఁ బడి మేలుకొనువానిఁ ♦ బోలు చుండు. ౯౯౫

కం.శత్రువులఁ వధియించుచు, మిత్రుల సమకూర్చుకొనుచు ♦ మెలఁకువతోడఁ
ధాత్రిఁ ద్రివర్గఫలమునకుఁ, బాత్రుం డగురాజు ధర్మ♦పథనిర్గి యగున్. ౯౯౬

కం.ఖద్యోతనందనా యిది, యుద్యోగము సేయ మనకు ♦ నుచితసమయ మా
సద్యస్సభఁగూర్పుము సచి,వాద్యులతో మంత్ర మిప్పు ♦ డాలోచింపన్. ౯౯౭

నుగ్రీవుఁడు రామునితోఁ దాను వానరసేనల సిద్ధపఱుచుట తెలుపుట.

చం.అనవుడు నాతఁ డిట్లను మ♦హత్తక నష్టమహావిభూతియుఁ
వనచరరాజ్యలక్ష్మియు ఘ♦నం బగుకీర్తియుఁ గంటి నీదు నీ
యనుజుని సత్ప్రసాదమున ♦ నవ్యయభంగిని వెండి మాఱుమేల్
పొనరుప నెంచఁ డెవ్వఁ డల♦పూరుషుఁడే సతతంబు నిందుఁ డా. ౯౯౮

సీ. రాజేంద్ర! భూమిచ♦క్రంబునఁ గలిగిన, ప్లవగగోలాంగూల♦భల్లుకముల
బలియురఁ బిలువంగఁ ♦ బంచితి దేవగం,ధర్వపుత్రులు ఘోర♦దర్శనులును
గామరూపధరులు ♦ కాంతారమార్గవి, జ్ఞానులు తమతమ ♦ సేన లొప్ప
నూఱులు నూఱువేల్ ♦ నూఱులఱులు మఱి, యయుతముల్ శంకువు♦లర్బదములు.

తే. ఖర్వమధ్యాంతములును సా♦గరపరార్ధ
ములును వచ్చుచు నున్నారు ♦ బలిముఖేంద్రు
లల మహేంద్రపరాక్రముల్ ♦ హాటకాద్రి
మందరాభులు వింధ్యాద్రి♦మందిరులును. ౯౯౯

కం.కావలు సహబాంధవు నా,రావణు వధియించి యుగ్ర♦రణమున యుష్మ
ద్దేవిని గొనితెచ్చియు నో,దేవా! యర్పించువారు ♦ దేవర కింకన్. ౧౦౦౦

తే. అనిన నాతని యుద్యోగ ♦ మంతఁ దెలిసి, కుట్మలిత హస్తుఁ గాఁగిటఁ♦గ్రుచ్చి మోద
గరిమ వికసితమేచక♦కంజతుల్య,దర్శనీయుఁడు భాస్కరా♦త్మజున కనియె. ౧౦౦౧

రాముఁడు సుగ్రీవునిఁ బ్రశంసించుట.

ఉ. చిత్ర మటయ్య భాస్కరుఁడుఁ ♦ చీఁకటులం దివి నాపు మాపుటల్
వృత్రవిరోధి లోకులకు ♦ వృష్టులచేత ముదంబుఁ గూర్చుటల్
ధాత్రిని శీతలంబుగ సు♦ధాకరుచేయుటయుఁ ♦ భవాదృశుల్
మిత్రులకుం బ్రతిక్రియగ ♦ మేలొనరించుట సౌమ్యభూషణా! ౧౦౦౨

కం.మిత్రతనూభవ నినుఁ బో,లి,మిత్రవరుఁడు మిత్రతతికి ♦ మే ల్సేయుటయుఁ
బ్రత్రమె నేనిఁక వెల్లయుదు, జైత్రుఁడ నై కలన నీదు♦సాహాయ్యముఖన్.౧౦౦౩

కం మతి నే తెస్స మొఱుంగుదు, సతతప్రియవాది వనుచు ♦ సఖ నీవే స
మ్మతుఁడు సుహృన్నిత్రుఁడవును, బ్రతతయశా! నాకుఁదోడు♦వడు మివ్వేళన్.

ఉ. నాదయితన్ హరించెఁ దన♦నాశముపొందెను రావణుం డను
ల్లోదుఁడు వంచనన్ శచిని ♦ నర్కతనూభవ ముఖ్ హరించి న
ట్లాదితిజాధముఖ్ శితశ♦రావళిఁ ద్రుంచెద నాపులోమునిఁ
బూదితొఁ జేసినట్టిబల♦పూదనుపోలికి నంచు నుండఁగన్. ౧౦౦౪

వానరసేనలు రాముని కడకు వచ్చుట.

సీ ఇంతలో నాకాశ ♦ మంతయుఁ బెనుధూళి, నావృత మయ్యెఁ దీ♦వ్రాంశుకిరణ
జాలంబు తేజంబు ♦ పమసి కుంఠిత మయ్యె, దిక్కులు రజమున ♦ నిక్కు చెడియె
శైలకాననసదీ♦సహితవసుంధర, గడగడ మని కడు♦వడఁకఁ జొచ్చె
ధరసన్నిభము తీక్ష్ణ♦దంష్ట్రము దుర్దాంత,బల మసంఖ్యం బగు♦ప్లవగసేన

ఆ. మహిని నిండె నిమిష♦మాత్రమునం దొప్పి, రద్రిసాగరాప♦గాలయులును
గామరూపధరులు ♦ గర్కశ దేహులు, జలదరవులు గహన♦చరులు కపులు.

కం.తరుణారుణవర్ణులు సిత,కిరణాచ్ఛులు నీరజాత♦కేసరదీప్తుల్
హరులు పదివేలకోటులు, సరభసముగఁ గొలువ వచ్చె ♦ శతబలి యటకున్.

కం భీషణరోషుఁడు శాత్రవ,దూషణుఁ డగుతారతండ్రి ♦ తోఁ తెంచెను సం
తోషంబుతోఁ సుషేణుఁడ, శేషము పదివేలకోట్ల♦సేన భజింపన్. ౧౦౦౭

సీ. కోటిసహస్రముల్ ♦ స్రోతులతో రుమ,తండ్రి యే తెంచెను ♦ దారుఁ డపుడు
కమలకింజల్క♦సం♦కాశుండు తరుణార్క,వదనుండు ప్రాజ్ఞుండు ♦ వరతరస్వి
హనుమంతుతండ్రి స♦హస్ర మనీకముల్, భజియింపఁ గేసరి ♦ వచ్చె వేగ
శిక్షితభీమవి♦సక్తవాతుండు, కోటివేల్ కపులతోఁ ♦ గొలువ వచ్చె

తే. రెండుకోటులు సేవింప♦ఋక్షవరులు, ధూతపరిపంథి యరుదెంచె♦ధూమ్రుఁడటకుఁ
బనసుఁడునుమూఁడుకోటులు♦ప్లవగవరులు,బలియఁబొడచూపె వానర♦ప్రభునిమ్రోల

కం.నీలాంజనచయకాయుఁడు, నీలుఁడు పదికోటు లగువ♦నేచరములతో
శైలాటు శైదుకోటులు, వాలఁగ గవయుండు నటకు ♦ వచ్చినయంతన్. ౧౦౧౯

ఉ. కోటిసహస్రసంఖ్య గల♦స్రోతులతోడ దరీముఖుండునున్
గోటులుమూఁటితో గజుఁ డ♦కుంఠితతేజులు కోటికోటివేల్
పాటిగఁ గొల్వ నశ్విజులు ♦ బాఢబలుల్ ద్వివిదుండు మైందుఁడున్
గోటి దశాచ్ఛనేవితుఁడు ♦ గొబ్బున వచ్చెను జాంబవంతుఁడున్. ౧౦౧౩

కం.వింతబలుల్ శతకోటులు, చెంతలఁ గొలువంగఁ గపులు ♦ శీఘ్రు గతి రుమ
ణ్వంతుండు వచ్చె వానర,కాంతునిదేశమున భూమి♦కాంతునిఁ గొలువన్.౧౦౧౪

ఆ. కోట్లునూఱువేలు ♦ క్రోతులు గొలువంగ, గంధమాదనుండు ♦ కదలి వచ్చె
నైదుకోట్లుగొలువ ♦ హరివరుల్ తారుండు, తారకావిభావి♦హరి వచ్చె. ౧౦౧౨
కం.చనుదెంచెను దా రేయుఁడు, జనకనిభవరాక్రముండు ♦ చయ్యన నటకున్
దనుఁ బద్మసహస్రంబులు, వనచరశతశంకువులును ♦ నలనుగఁ గొలువన్. ౧౦౧౩
కం.వీరుఁ డగునింద్రజానుఁడు, కూరిమిఁ దనుఁ బదునొకొండు♦కోటులు ననసం
చారులు గొలువఁగ వచ్చెను, సారతరజవంబు మెఱయ ♦ జనపతి కడకున్.౧౦౧౪
కం.కుంభినిపుత్రవిణా,రంభుఁడు రంభుండు వచ్చె ♦ రవితేజుఁడు వి
స్రంభాస్ఫులు దోర్విభవో, త్తంభులు లక్షాయుతము ల♦దంభతఁ గొలువన్. ౧౦౧౫
కం.దుర్ముఖుఁ డనుస్లనగుండు న,హోర్ముఖమార్తాండతేజుఁ ♦ డరుదెంచెను బ
ర్హిర్ముఖవంశజకీశులు, కూర్మిని దనుభక్తి రెండు♦కోటులు గొలువన్. ౧౦౧౬
కం.కైలాసశిఖరిశిఖరో,త్తాలాకారులు బలిష్ఠ♦తరుచరకోటుల్
వేలు దనుఁ గొలుచుచుండఁగ,గాలితనూజాతుఁ డటకుఁ ♦ గ్రచ్చఱ వచ్చెన్.౧౦౧౭
చం.నలుఁ డరుదెంచె వీరులు వ♦నాటవరుల్ శతలక్షకోట్లు దఁ
గొలువఁగఁ, గొల్వఁగా దధిము♦ఖుండును వే పదికోట్లు కీశనా
థులు చనుదెంచె, వహ్నికుము♦దుండును దారుణరంహుఁ డైనదో
ర్బలి యలరంహుఁ డుగ్రశర♦భ్రప్రముఖప్లవగోత్కరంబులున్. ౧౦౧౮
కం.వచ్చెను వెండియు శైలస,ముచ్చయముల నదుల వనుల ♦ నుండెడివారల్
వచ్చిరి వారలసంఖ్యల, నిచ్చలముగఁ జెప్పవచ్చు♦నే యెవ్వరికిన్. ౧౦౧౯
ఉ. మ్రొక్కిడి పోవువారుఁ గపి♦ముఖ్యులు కొందఱు కేలుమోడ్పులన్
బ్రక్కల నిల్చువారును ప్ల♦వంగచయంబులు గర్వ లాశేలన్
బిక్కటిలంగ నించుచును ♦ బెంపు రహింపఁగ దూఁకులాడుచున్
గ్రిక్కఱియన్ ఘనావృతహ♦రిం దలఁపించె హరీంద్రుఁ డయ్యెడన్. ౧౦౨౦
తే. బాహువిక్రమశాలు లా♦ప్లవగవరులు
కిలకిలారావములతోడఁ ♦ గెరలి వచ్చి
తమ్ము నెఱిఁగించుకొనుచును ♦ దరణిజునకు
శిరము వ్రాలిచి మ్రొక్కుచు ♦ నరిగి రంత. ౧౦౨౧
కం.ఉచితం బగుపద్ధతి సం, కుచితాంబరముఖ్యు లగుచుఁ ♦ గొందఱు కీశుల్
రచితాంజలు లై నిలిచిరి, ఖచరాత్మజునొద్ద వినయ♦గరిమ రహింపన్. ౧౦౨౨
కం.వారల నెల్లర రఘుపతి, కారఁగ నెఱిఁగించి వారి ♦ నారసి తగుశై
లారణ్యంబుల మీఱరి,వారంబుల నరసికొంచు ♦ వర్తిలుఁ జనుచున్. ౧౦౨౩

సుగ్రీవుఁడు రామునకుఁ దనసేనల నివేదించుట.

సీ. ముపలఁ గావించి రా॥మునిఁ జూచి సుగ్రీవుఁ, డనియె మద్విషయస్థు ॥ లైనకపులు
కామరూపులు మద॥సామజతుల్యులు, విక్రమవంతు ల॥వక్రగతులు
దైత్యసంకాశులు ॥ దారుణాకారులు, సంజితక్లములు ప్ర॥శస్తబలులు
ఖ్యాతపరాక్రముల్ ॥ వ్యవసాయపరులు భూ,మ్యంబుచారులు గహ॥నాలయులును

ఆ. గోట్లకొలఁది వచ్చి ॥ కూడి యున్నా రిదె, నీదుకింకరులను ॥ నెమ్మిఁ గనుము
స్వామికార్యపరులు ॥ జవ దాఁట రాజ్ఞను, నీదుపనుపు సేయ ॥ నేర్పు గలరు.

చం.ఇది భవదీయసేన, చరి॥యించు భవద్వశ మాచు నింక, నె
య్యది యుచితంబు నేయ నది ॥ యానతి యి, మ్మిటనున్నకోతుల్
విదితము నాకుఁ బూనినప॥నిఁ నెఱవేర్ప సమర్థు, లైన నీ
మదిఁ దలపోసి యుక్తమగు॥మార్గమునం బనిఁ గొమ్ము వీరిచేన్. ౧౦౨౫

కం.అనవుడు రాఘవుఁ డిట్లను, ననజునిఁ గౌఁగిటను గ్రుచ్చి ॥ పృథ్వీసుత దా
మని యున్నదొ లేదో యిం,దనుకను దశకంఠపీఁట॥దగుఁ దెలియంగన్. ౧౦౨౬

ఉ. రాపణువాసదేశము, ధ॥రానుత యుండెడిభంగి, మున్ను సు
గ్రీవ! యెఱుంగవచ్చినను ॥ గేరుచు నావలికార్యభంగుల
నీవును దోడ్పడఁ గరగ ॥ నే విధియించెవ, దీనిఁ దీర్పఁగా
నీవె సమగ్రశక్తుఁడవు ॥ నేరము నేనును నాదుతమ్ముఁడున్. ౧౦౨౭

ఉ. ఇంతకుఁ గార్య మెల్ల ఘటి॥యింపఁగ మా కిట నీవె దిక్కు, వృ
త్తాంత మెఱుంగు దంతయు, యథాక్రమ మూరఁగఁ బంపు మీవ, వి
క్రాంతుఁడ వర్థవేదివి స॥కాలవిదుండ! ద్వితీయమిత్రుఁడుఁ
స్వాంతమునందు మాహితము ॥ వాంఛ యొనర్చెద వే నెఱుంగుదున్. ౧౦౨౮

తూర్పున సీతను వెదక సుగ్రీవుఁడు వినతునిఁ బంచుట.

చం.అనవుడు రామలక్ష్మణస॥మక్షమునంద గిరీంద్రతుల్యునిఁ
ఘననిభఘోషునిఁ వినతుఁ ॥ గ్రచ్చఱఁ బిల్చి వచించె దేశకా
లనయయుతుండ వెల్లపను॥లఁ విహితాహితతత్త్వవేదివిఁ
వనచరనాథ! సోమరవి॥వంశ్యులు లక్షలు గొల్చు చుండఁగన్. ౧౦౨౯

ఉ. తూరుపుదిక్కు నీ నరయఁ ॥ దూర్ణమ యేగుము రావణాసురా
గారము భూమిపుత్రికయి ॥ కాననశైలనదీనదంబుల
వారక రోయుమీ సరయు॥వాహిని గంగను గౌశికిఁ మనో
హారిణి సింధు సూర్యజను ॥ యామునభూధరముఁ సరస్వతిన్. ౧౦౩౦

సీ. మహిధరవనయుత♦మహి కాలమహి బ్రహ్మ,మాల విదేహముల్ ♦ మాళవంబు
కాశీకాపురము మా♦గధమహాగ్రామముల్, కోశకారులఫురి ♦ కోసలంబు
నిన్నియు వెనకుండి ♦ యింటీచరాత్మని, దశరథస్నుషు రాము♦దయిత సీత
జలధిలోపల నున్న♦శైలపత్తనములు, మొగి మందరస్థు లౌ♦ముక్కిడులును

ఆ. నోష్ఠకర్ణికులును ♦ నుగ్రలోహాముఖులు, నేకపాదకులు స♦హీనజవులు
భూరిబలులు నరులు ♦ పురుషాశకులు గర్ణ,చూడు లుండుస్థలులు ♦ చూడ వలయు.

ఆ. సరవిగాఁ గిరాత♦చయములు కనకాంగ,వారములును ద్వీప♦వాసు లైన
యామచిమానభూములు ♦ నంతర్జలాటులు, నరపృదాకులుండు♦ధరణు లరసి. ౧౦౩౨

చం.చని యటఁ బ్రస్థితంబులను ♦ సారపునౌకల లంఘనంబులక్
గనఁ దగునేమఖండములఁ ♦ గ్రౌంచయవాఖ్యము[1] స్వర్ణకోష్యకం
బనఁబడుద్వీపముల్ గడచి ♦ యానలుఁ బుష్కరచుంబిశృంగకం
బును శిశిరాఖ్యశైలమును ♦ భూరిగుహావనవాటి రోయుఁడీ. ౧౦౩౩

సీ. అది దాఁట రక్షజ♦లాన్వితంబు నగాధ, మతిశీఘ్రగమనంబు ♦ నైనశోణ
నదము వర్తిల్లును ♦ నుదధికి నన్వరి, సచ్చటిరమ్యతీ♦స్థాదికముల
నైదేహితోడి గా♦మణు మీరు నెనకుండు, పృథ్వితిప్రభసముల్ ♦ బహుళరమ్య
వాహినుల్ తోఁటలు ♦ వాహిపీశాంతర,ద్వీపముల్ దప్పక ♦ వెదకవలయు

తే. నచట నంబుధిలోన మ♦హోగ్రమునులు, చిరబుభుక్షితు లసురులు ♦ సరసిజాత
భవునరిఁబున ఛాయలఁ ♦ బట్టుచుండ్రు, దాని గీర్ష్టభమునన ♦ దాఁటి పోయి

ఉ. లోహితవారియుక్త మగు♦లోహితవారిధిఁ జూచుచుం గపి
వ్రాహములారు మీ రిటిగ ♦ భూరితిరం బగుకూటశైలిక్
లోవానుణీక్షము విషమ♦లోచనశైలనిభంబుఁ బశ్చిరా
ట్లోహము చేఁశిల్పివర♦కీలితముం గనుఁ డందు రాక్షసుల్ ౧౦౩౪

సీ. మందేహనామకుల్ ♦ మహితభీమాకృతుల్, వివిధమహాపులు పృథి♦వీధరాళి
శృంగాగ్రతలముల ♦ స్రేలామచును బ్రహ్మ, తేజంబునను బ్రతి♦దినము భాస్క
రోదయవేళల ♦ నుదకంబులను వాసు, వినిహతు లై నుతి ♦ స్రేలుచుండు
రచ్చట ధవళాభ్ర ♦ మనుకరించుమ నున్న,శీరోవ మనెడికూ♦పార మొప్పు

తే. నదియు నూర్ధ్వుల చూకీక♦హారివితతి,సమభిలంకృత మైనట్లు ♦ సరస మగును
బరమదుర్ధర్ష మది యందుఁ ♦ బ్రార్థివేంద్ర,తరుణి రోయుఁడు రావణా♦సురునితోడ.

చం.విమలపయోధిమధ్యమున ♦ విశ్రుత మై ఋషభాఖ్యపర్వతం
బమరు సితప్రభాలసిత ♦ మైనవదివ్యనుగంధ యుక్త మా
నుమముల నొప్పు హేమమయ♦నుందరభూరుహపూర్ణ మై యటన్
శ్రమహరదర్శనీయసుస♦రస్సు రహించు సుదర్శనం బనన్. ౧౦౩౮

[1] దిని నిపుణు జావాయుండ.

తే. రజతకేసరరంజిత♦రాజతాబ్జ, మైనయాకొలనక్ రాజ♦హంసతతులు
పోలెఁ గిన్నరచారణ♦బుధగణంబు, లచ్చరలుఁ గేళిఁ దేలంగ ♦ నరుగుదెంత్రు.

శా.ఆక్షీరాంబుధి దాటినం గలదు భూ♦శాత్యంతభీత్యావహం
బక్షీణోర్వికుహాస్రధాజనితఘోఁ♦టాస్యస్ఫురద్వహ్నిసం
లక్షీభూతము నౌజలాబ్ధి లయవే♦శక్ సర్వలోకంబు లా
సాక్షాద్బాడబవహ్నివాతఁ బడి భ♦స్మంబౌ సమూలంబుగన్. ౧౦౩

కం ఎంతసమర్థము లగుజల,జంతులు బడబాగ్నిఁ జూచి ♦ సాధ్వసవేగా
క్రాంతము లయి కూపెట్టఁగఁ, జెంతల వినవచ్చు బ్లవగ♦శేఖరులారా. ౧౦౪౦

చం.అలజలసాగరంబునకు ♦ నావలఁ బోఁ బదుమూఁడు యోజనం
బులు గలజాతిహావశిల ♦ పొల్చు సువర్ణనగంబు దానిపై
లలితశశిప్రకాశుని ని♦లాధరుఁ బద్మదళాక్షు వేశిరం
బులఫణిరాజు నీలపట♦మోదితుఁ జూడుఁడు మీ రనంతునిన్. ౧౦౪౧

ఆ. ఆసుహోత్మనకును ♦ నపసుచుఁ గేతు వై, కనకతాల కేతు ♦ వొనరి యుండుఁ
ద్రిశిర మదియు శైల♦శృంగస్థితంబు పూ,ర్వానధిగను దేవ♦తాళి నిలిపె. ౧౦౪౨

సీ. అటమీఁదఁ గనకమ♦యం బగునుదయాద్రి, కొమరారుఁ దచ్ఛైల♦కోటియందు
నాకస మొరయుచు ♦ హాటకమయ మయి, శతయోజనవిస్తర్ది ♦ జానుమీఱు
నాలతాలతమాల♦జాలకకర్ణికా,రమ్ములు సూర్యతే♦జమ్ము లగుచుఁ
బుష్పసంతమ్ము లై ♦ పొలుపారు నయ్యెడ, యోజనవిస్తార ♦ ముచ్చశృంబు

తే. యోజనదశంబు గలశృంగ ♦ మొప్పు చుండు
సౌమనస మనఁబడు నందు ♦ వామనుండు
మును త్రివిక్రముఁ డగువేళ ♦ ననిచి పదము
గొలిపె రెండవయది మేరు♦కూటమునను. ౧౦౪౩

కం.దినపతి జంబూద్వీపం,బునయుత్తరభాగమునను ♦ మొగిఁ దిరుగుచుఁ ద
ద్ధన్యశైలశృంగగతుఁ డై, కనవచ్చుఁ దక్షిణంపుఁ♦గడవారలకున్. ౧౦౪౪

తే. అందు భాసిల్లు చుండుదు ♦ రర్కవర్ణు, లమితతేజులు వాల ఖి♦ల్యాఖ్యమునులు
కర్కశవ్రతు లైనవై♦ఖానసులును, దాని ప్రక్కనియదియ సు♦దర్శనంబు. ౧౦౪౫

తే. ఇక్షుహాద్వీపమునయందు ♦ నెల్లప్రాణి,సంఘములకును నేత్రతే♦జంబుఁ గూర్చు
భూరితేజంబు వెలుఁగుఁదత్పూర్వకుధర,వనగుహాశృంగములరోయ♦వలయుసతిని.

కం.అరుణాంశుద్యుతిచామీ,కరకుధరమహాప్రభాని♦కాయము తనపై
బరఁగుటను పూర్వసంధ్యయుఁ, గరము విరాజిల్లు రక్త♦కాంతులచేతన్. ౧౦౪౬

చం ధరణికి లోకపాలికిని ♦ ద్వారిముగాఁగను ద్రొక్కఁ జేయుటఁ
సరసిజసంభవుండు, మతి ♦ నారసమిత్రప్రచారపద్ధతిఁ
బరఁగుట, నాద్య మాఁచు నది ♦ ప్రస్తుత మయ్యెను బూర్వదిక్కునా
నరయుఁడు సీత నందు గహ♦నాంతరనిష్ఠురకందరంబులన్. ౧౦౪౮

ఉ. ఆయుదయాననీధరము♦నావల దేవత లుండుచోటు, స్రో
లేయకరార్కదీప్తి లట ♦ లేశముఁ బొమ్మి నిగ్గు నిండు, నా
చాయ సగమ్య మందనుక ♦ సాధ్యము పోవఁగఁ గాన మీర లా
మాయెడ నోక్తదేశముల♦యందును రోయుఁడు భూమికన్యకన్. ౧౦౪౯

చం.చని యుదయాద్రిదాఁక మహి♦జాతను రావణువాసదేశముఁ
గని నెలలోన నియ్యెడకుఁ ♦ గ్రమ్మఱుఁడీ యటమున్ను రాక సం
క్రినయెడ మీరు వధ్యులరు ♦ క్లిష్టగతింపుఁడు సిద్ధశాస్త్య లై
జనకజ నెట్టులేని కని ♦ చయ్యన రండు సుఖంపుఁ డావలన్. ౧౦౫౦

సుగ్రీవుఁడు హనుమదాదులను దక్షిణదిక్కున రోయఁ బనుపుట.

సీ. పురుహూతదిశ రోయ ♦ హరివీరులను బంచి, దక్షిణదిశ రోయ ♦ దక్షులైన
యగ్నిసంభవు నీలు ♦ హనుమంతు సారస,సంభవతనయుని ♦ జాంబవంతు
గజుని సుహోత్రుని ♦ గవయు శరారిని, శరగుల్మని సుషేణు ♦ వరబలాఢ్యు
ఋషభుగవాక్షుని ♦ ఋభుభిషగ్దాతుల, మైందద్వివిదుల న♦మందబలుల
తే. గంధమాదను విజయు నుల్కాముఖాఖ్యు, నంగదాదుల విదితబలాతిజవులఁ
బంపఁ దలపోసి యొకకొంత♦బలము మున్న,పనిచె వెంట నెయూహ్యది♦గ్భాగమునకు. ౧౦౫౧

ఉ. వారలఁ జేరఁ బిల్చి సమ♦వర్తి దిశాగతదుర్గశైలకాం
తారవిధంబు ని ట్లను న♦నంతలతాద్రుమయుక్తముఁ గహ
స్రోచ్ఛశిరఃప్రకీర్ణ మగు♦నుగ్రధరంబునుంబు వింధ్యముఁ
భూరిభయంకరాహిచయ♦పూర్ణము నర్గళ యగు మహానదిన్. ౧౦౫౨

సీ. విపులగౌతమిఁ[1] గృష్ణ♦వేణి మహానది, గుహఫణిసేవిత ♦ నరదనదిని
మేఖలోత్కలలను ♦ మేలిదశార్ణోరు, పట్టనములు నశ్వ♦వంతియందు
మతి యవంతి విదర్భ♦మహిషిఋషికముల, నంగకాశేకళిం♦గాంగతలుల
ధరనదీకందరో♦ద్ధురదండకాటవి, గోదావరి[2] నొకింత♦కొదవ లేక
తే. పొలఁతి నరయుఁడు మతి యంధ్ర♦పుండ్రచోళ
పాండ్య కేరళవిషయాళి♦బహుళ చిత్ర
పుష్పితాటవి చందన♦భూజయుత మ
యోముఖం బగుసహ్యాద్రి♦సీమఁ గనుఁడు. ౧౦౫౩

---

[1] గౌతమి = వింధ్యపూర్వభాగమునఁ బ్రవహించు గోదావరి పాఁంతరము భోగవతి.

[2] దండకారణ్యమునఁ బ్రవహించునది.

కం.ఏవారికిని నవారిగ, నేవారి శివప్రదంబు ♦ హితనిర్మల మా
కావేరిని జలనిధిచతి, దేవేరిని గనుఁడు సురస♦తీవిహితంబున్. ౧౦౫౪

ఉ. ఆమలయాద్రి రాజిలు మ♦హాజను దివ్యఋషీశ్వరుక్ ఘనుక్
గామితముల్ ఫలింపఁగ న♦గస్త్యునిఁ గాంచి నమస్కరించి మీ
రామహనీయునాజ్ఞ గొని ♦ యీవల నేగుచుఁ దామ్రపర్ణి ను
ద్దామశుళీకుశీరకవి♦తానయుతంబును నక్రజుష్టమున్. ౧౦౫౫

కం.తిలకింపుఁడు చంకనవన,కులసంఛన్నంబు ద్వీప♦కోటియుతం బై
యెలసాయపులాలు పతిం, గలయఁగఁ జనుదేఁటి జలధిఁ ♦ గలయఁగఁ జనెడిన్.

కం.ఆనల దివ్యము నవము,క్ష్వావరవిభూషితంబుఁ ♦ గనకాంచితముక్
శ్రీవిలసితపాండ్యకవా,టానని బరికింపుఁడీ వ♦నాటనఁజెల్వుల్. ౧౦౫౭

చం.వననిధితీరముం గదిసి ♦ వానరులార' తరించుమార్గముం
గనుఁగొనుఁ డబ్ధిలోపల న♦గస్త్యుఁడు మున్ను మహేంద్ర శైలముం
బొనరఁగ నిల్పె సయ్యదియు ♦ మున్నినయట్లులు దోఁచు చుండెఁడిఁ
గనకమయంబు సర్వలతి♦కారుచిరంబు సరస్సి సేన్యమున్. ౧౦౫౮

కం.వినుఁ డందు యక్షచారణ,జనములు సిద్ధులును ద్రిదశ♦యుతులును గుము లై
యనయం బుందురు శక్రుఁడు, చనుదెంచెడు నెల్లపర్వ♦సమయములందున్.౧౦౫౯

కం.వననిధిమధ్యతలంబున, మనుజులకు సగమ్య మగుచు ♦ మానుగ శతయో
జన మాయత మై ద్వీపము, దనరెడి సం దెల్ల సీతఁ ♦ దగు నెమకంగన్. ౧౦౬౦

చం.అదియ తలంబు నస్యుఁడు దు♦ర్జ్ఞుఁడు శక్రసమప్రభుండు నౌ
నదితిసుతారినేత వసు♦ధ్వాక్షభవాప్రతిగోధి రావణుం
డసయుఁడు గ్రాలుపట్టప మ♦హిషిని మిక్కిలిజాగసాళు లై
వదలక యింతమాత్రమును ♦ వారిక రోయుఁడు మర్కటాగ్రణుల్. ౧౦౬౧

కం.ధక్ష్ణిజలనిధినడుమను, రాక్షసి యంగారకాఖ్య ♦ గ్రాలెడు నదియుక్
రూక్షత భూతవ్రాతము, భక్షించును గాయ నొడసి♦పట్టి కడంకన్. ౧౦౬౨

సీ. ఆయోధ జానకి ♦ నరసి పోవ్చరిక మై, నట లేమి నిస్సంశ♦యంబ యనుచుఁ
దోఁచిన నావలఁ ♦ దూర్ణంబ చనుఁ డొక్క,యోజనశత మందు ♦ నొప్పుచుండు
సిద్ధచారణచయ♦సేవిత మై చంద్ర,సూర్యాంశుతులిత మై ♦ సొబగుమీఱి
యంబుధినీరస♦మానృతమై మింటి, నొరయుకూటములచే ♦ నొఱపు వెలసి

తే. పుష్పితకనామగిరి యొండు ♦ భూధరంబు
కనకశృంగంబు రాయుచుఁ ♦ గమలహితుఁడు

వక్షీణాయనమున వచ్చు ♦ దానిరిజత
శిఖరమును గొల్చు శశి కపి♦శ్రేష్ఠులార! ౧౦౬౩

కం.మేలును మఱచినవారలు, కూళలు నాస్తికులు సల్ల♦కుధరముఁ జూడం
జాలరు మీరును శిరములు, శైలంబు నమస్కరించి చను♦రోయ సటన్. ౧౦౬౪

సీ. అప్పర్వతము దాఁటి ♦ యరుగఁగఁ బదునాలు,గామడ దుర్గ్ర♦ మైనసూర్య
వంత మగు గిరియొప్పు ♦ వైడూర్యశ మావల, సందు మూలఫలాదు♦ లారగించి
తేనె లాస్వాదించి ♦ తీరఁ బథిశ్రమ, మావలఁ గుంజర ♦ మనెడిగిరిని
గాంచుఁ డన్నల విశ్వ♦కర్మ యగస్త్యున, కొక్కమందిరము నిం♦ పొదవఁ గూర్చె

తే. నదియు నామడ వెడలుపు ♦ నంతకుఁ బది,యంత లెత్తును గలిగి హే♦మాంచితంబు
దివ్యరత్నోజ్జ్వలం బయి ♦ తేజరిల్లు, దానిఁ గనుఁగొనుఁ డమ్మహా♦ధ్వరమునందు

కం.భోగిపవాసుకి నిలయము, భోగవతీనామ మొనరి ♦ పురుదుర్గా
భోగమహాకృత్యం బయి, నాగావిత మగుచు నొండు♦నగరం బమరున్. ౧౦౬౬

కం.అయ్యహినగరాంతరమున, నయ్యెయెడఁ గలవు చుఁడు ర♦హస్యతలంబుల్
చయ్యన నవి యన్నియు మీ, రొయ్యన నెమకుచును జనఁగ ♦ నురుతూపం బై

కం.ఋషభాకృతిఁ గన నయ్యెడి, ఋషభాఖ్యధరాధరం బ♦హీనమణిశ్రీ
విషయము దివ్యజ్వలన,త్విష మగుగోశీర్షకంబు ♦ దీప్తి గలదియున్. ౧౦౬౮

సీ. పద్మకశ్యామల♦వర్ణ మాచందనం, బమరు నగ్గిరి వాని ♦ నవధరింపుఁ
డంతియకాని మీ ♦ రంటఁ బోకుఁడు వాని, గ్రూరగంధర్వులు ♦ రోహితాఖ్య
లార రక్షించెద ♦ రనవరతంబును, బభ్రుశైలూషులు ♦ శుభ్రశిర్ష
వులును గ్రామణి నాఁగఁ ♦ గలరు గంధర్వేంద్రు, లేవురు సూర్యస♦మిద్ధతేజు

తే. లందు రవిచంద్రనహ్నిస♦మాంగు లైన,పుణ్యకర్ములు నివసింత్రు ♦ భూమి గనును
గాఁగ రాజిల్లు నగ్గిరిఁ ♦ గలరు స్వర్గ,జితులు దుర్ధ్వ లనఘులు ♦ సిద్ధకృతులు.

ఉ. దానిని దాఁటి పోవఁగ ను♦దారుణ మై పితృలోక ముండెఁడిఁ
గాన మనుష్యకోటికి స♦గమ్య ము నే° యమరాజధాని య
ద్దానిని జుట్టి యుండు భయ♦దం బగుచీఁకటి యంతదాఁక నే
వానరులార! మీరు చన♦వచ్చును బోవ ననాధ్య మావలన్. ౧౦౭౦

కం.ఈనిఖిలము మఱి యిఁక నే, వేనియుఁ ద్రోవలను దోప ♦ నేమియు విడఁ కే
మానవపతికాంతను నవ,ధానంబున రోయవలయుఁ ♦ దత్పరమతు లై. ౧౦౭౧

ఉ. మాసములోనఁ గ్రమ్మతి ఱ♦మానుతఁ గాంచితి నన్నవాఁడు సౌ
ఖ్యానుభవైశ్వర్యవిభవచ♦యంబులు నెప్పుడు మత్సమానుఁ డె

వాసిఁ జెలంగుచుండు మఱి♦వానికి నన్యము మత్ప్రియంబు లే
దీసకలావనిఁ మిగుల ♦ నెక్కుడుదోషీయుఁ జుట్ట మయ్యెడిన్. ౧౦౭౨
కం.మీరలు విక్రమసత్త్వో,దారులు సర్వంశభవులు ♦ తతవిపులగుణా
ధారులు జనకసుతామణి, నేరీతిగ నైనఁ గనుఁడు ♦ కృశయత్నుల రై. ౧౦౭౩

సుగ్రీవుఁడు సుషేణాదులఁ బఱ్ఱిమదిశ రోయఁ బనుచుట.

తే. హనుమదాదుల నిట దక్షి♦ణాశ కనిచి, భీమవిక్రముఁడును దన♦మామ యైన
తారతండ్రిని జలదాభుఁ♦జేరి కేలు,మోడ్చివినయంబుదోఁపఁగ♦మ్రొక్కి-యనియె.
ఉ. ఏచినభీమవిక్రముని ♦ నింద్రసమద్యుతియుక్తు భూరిధై
ర్యాచలఁ శౌర్యదర్పగహ♦నాటపగీతు మరీచిపుత్రు మా
రీచుని శేముషీలసద♦రీణచరిత్రు ఖ గేంద్రతుల్యు మా
రీచుల శూరులం గణిన♦రిష్టుఁడు గాంచి వచించె నీగతిన్. ౧౦౭౫
నీ చనుఁడు సుషేణాది♦వనచరులార మీ, రెల్లరు శ్రీరాము♦నింతి వెదక
రెండులక్షలుక్రోతి♦కాండలంబుతోఁ బఱ్ఱి,మముగ సురాష్ట్రంబు ♦ మహితబాహ్లీ
కంబు శూరంబు భీ♦మం బనుదేశముల్,విపులపురాణజ♦నపదచయము
పున్నాగగహనంబుఁ ♦ బొగడవనంబును, మొగిలికాంతారముల్ ♦మొగిని గనుఁడు
తే. సఱ్ఱిమంబుగఁ బొఱుసా♦పగలు మునుల
కాననంబులు కొండలు ♦ గహనములును
మరుతలంబులు ఘనశిలా♦మండలములు
వెదకుచును బఱ్ఱిమాంబుధిఁ ♦ గదియుఁ జనుఁడు. ౧౦౭౬
కం.తిమినక్రాయుత మత్తో,భ్యము నీరధిఁ గాంచి తీర♦బహు కేతకమం
డములం గానుగుతోఁపుల, రమియింపుఁడు నారికేర♦రాజితవనులన్. ౧౦౭౭
ఉ. అం దనుకూలసంగతమ♦హేంద్రనగీనిచయంబులందు శ్రీ
సుందరి జానకిఁ బలని♦షూదనవైరిని రావణాసురఁ
బొందుగ రోసి దాఁటి చని ♦ పూనికమై మురచీపురంబునఁ
సుందర మాజటీపురిని ♦ జూడుఁ డవంతిని♦సంగలోపనున్. ౧౦౭౮
చం.పురములు రాష్ట్రముల్ జనులు ♦ పోవఁగరాననీతలంబులుఁ
దారి తొరి చూచి సింధునది ♦ తోయధిఁ జేరెడుచోటఁ జూడుఁడీ
ధరము మహేంద్రమూలికలి♦తం బురుకూటశైతంబు గల్గుసం
బరపరిచుంబిహేమగిరిఁ ♦ బఱ్ఱిక కేనరియుక్తసానువున్. ౧౦౭౯
కం.తిమిలఁ మత్స్యంబుల నా,గములం గుధరాగ్రకూట♦గతనీడములఁ
గములుగఁ గొని చని యాసిం,గము లుంచును దిరుగు దృష్ట♦కరు లచ్చోటన్.

చం.అనఘచరిత్రులార! గిరి♦యంతయు నారసి వేగ నూఱుయో
జనములు గిల్లి చూడఁగ న♦సాధ్యతరం బగుపారియాత్రకాం
చనగురుశృంగముం గనుఁడు ♦ సత్త్వగరిష్ఠులు కామరూపులం
దనలసమాను లుందురు నీ♦రంతర మిర్వదినాల్గుకోటులున్ ౧౦౪౧

కం.గంధర్వులు దృఢవిక్రమ,సింధురశౌత్రవులు వారిఁ ♦ జేరకుఁ డీరల్
బంధురశబలమూలముల మ,దాంధతఁ గాచెదరు వారి ♦ లంటకుఁ డెవియున్.

కం.సీతాసతి నట రోయుఁడు, భీతిలఁ బని లేదు మీకఁ♦పిత్వమునలనఁ
బూతవిదూరజవర్ణా,భాతతసద్వజ్రపృష్ఠమ♦హాగిరి యెప్పున్. ౧౦౪౩

కం.నానాద్రుమలతికాసం,తాసం బది దాని వజ్ర♦ధర మంత్రు నుఁడీ
మానుగశతయోజనసమ, మై నేల యెసంగుచుండు ♦ నతిచిత్రముగన్. ౧౦౪౪

సీ. ఆనలఁ గలగుహ ♦ లన్నియు వెదకి పో,వఁగఁ గంధిని జతుర్థ♦భాగమునను
జక్రనంతం బను♦శైలవరిం బుండు, నందుఁ దోఁచెడి సహ♦స్రారచక్ర
మది విశ్వకర్మజం ♦ బది గాచుదానవ,వర్య హయగ్రీవుఁ ♦ బలిచజనునిఁ
జంపి మురారి త♦చ్చక్రంబు శంఖంబుఁ, గైకొ నై నాసాను♦కందరముల

ఆ. వెదక వలయు సీత ♦ విబుధారి నావల, షష్టియోజనముల వి♦శాల మైన
రజతశృంగయుతవ♦రాహాఖ్యపర్వతం, బుండు వార్ధిలోన ♦ గండు మీఱి. ౧౦౪౫

కం.ఆతతకుధరంబునఁ బ్రాగ్జ్యోతిషపుర మొప్పు నంచుఁ ♦ గ్రూరాత్ముం డౌ
ప్రతేయుఁడు నరకుఁడు ని,ర్భీతిఁ వసియించుఁ దప్త♦రీకటకములన్ ౧౦౪౬

సీ. కలయఁజూచుచుఁబోవఁ♦గాంచనాంతరనిర్ద,రంబును మఱియుఁ బ్ర♦స్రవణయుతము
నగుసర్వసౌవర్ణ ♦ మనుకొండ గల దందు, జలపాతమునకు మా♦త్రెలుఁగు లిచ్చుఁ
గరిసింహశార్దూల♦కిరివితానంబులు, హరిహయు నెచ్చట ♦ సమరు లెల్ల
నభిమిక్తుఁ జేసి రా♦యవనీధరంబ చూ, మేఘవంతం బని ♦ మెప్ప గాంచె

ఆ. నదియు దాఁటి పోవ ♦ నఱువదివేలభూ,ధరము లుండు నందుఁ ♦ దరణివర్ణ
కనకమయజకుజాళి ♦ గ్రాలుఁ బుష్పిత మయి, చూడఁజూడనింపు ♦ సొంపుఁ గూర్చు.

ఉ. వానికి మధ్యభాగమున ♦ వాలెడి నుత్తర మేరుపర్వతం
బౌనగరాజు జూచి కమ♦లాప్తుఁ డొసంగె వరంబు ప్రీతుఁ డై
మానితు లై త్వదాశ్రయులు ♦ మాపును జేపును గాంచనాంగముల్
పూనుచు మత్ప్రసాదమునఁ ♦ బొల్చుచు నుందురు శైలనత్తమా! ౧౦౪౮

కం.నీపయి వసించు దేవక,లాపము గంధర్వముఖులు ♦ లలితప్రభ చే
దీపితతను లై శుభర,క్తాపఘనస్ఫూర్తి నుందు ♦ రిఱ్ఱినతంనా. ౧౦౪౯

శా. విశ్వాదిత్య మనుష్వసుప్రముఖులుఁ ♦ విఖ్యాతు లౌనిర్జరుల్
శశ్వత్సృష్టి ద్వితీయసంధ్య దినముం ♦ జామీకరార్థిస్థు స
ప్తాశ్వం గొల్తురు భూతకోటికి సహ♦స్రాంశుం డపర్యాప్తుఁడై
విశ్వంబెల్లను జీకటిఁ మునుఁగఁ దా ♦ వేంచేయు నస్తాద్రికిన్. ౧౦౯౦

సీ. పదివేలయోజన ♦ భాస్కరుం డగ్ధము, హుతాంబు పోయి శి♦లోచ్చయంబుఁ
జేసు నాపర్వత♦శృంగాగ్రమున సూర్య,సన్నిభ మైనప్ర♦సాదనిచయ
భరితమహాదివ్య♦భవనంబు రాజిల్లు, విశ్వేకర్మకృత మై ♦ వివిధపక్షి
సంకులితం బయి ♦ చారుభూజాతిశో,భిత మయి వరుణని♦వేశ మొనరు

తే. నస్తగిరిమేరుగిరులకు ♦ నంతటమున, శ్రీనువర్ణనయంబును ♦ జిత్రవేది
కంబు దశశిమును నయి ♦ క్రాలునొక్క, తాలనృష్టంబు లోచనో♦త్సవముగాఁగ.

సీ. అతులతపోనిష్ఠుఁ ♦ డధికకధైర్యుఁడు, మేరుసావర్ణినా ♦ పేర బరఁగు
బ్రహ్మతుల్యుం డంద ♦ రాజిల్లు నొక ఋషీ, నాతనిఁ గని మ్రొక్కి ♦ యంబుజాక్షి
వార్త మీ రిటుగుఁడు ♦ నానయలాగ ని,శాంతంబునను నీర♦జాతహితుఁడు
తిమిరంబు నించాఁకఁ ♦ దేజంబునను జోపి, యస్తశైలంబున ♦ కరుగుచుండు

ఆ. నెఱుఁగ రాదు మనకు ♦ నే ముస్నచో యట,పైఁ సభ్కారంబు ♦ వరఁగు నిరులు
నస్తశిఖరి దాఁక ♦ నరిగి రావణునిల,యంబుఁ గాంచి సీత ♦ నరసి రిండు. ౧౧౯౩

చం. ఒకనెలలోన రాపలయు ♦ నుండఁగ రా దటమీఁద నెవ్వఁడే
వెకలితసంబునఁ ♦ నిలిచె♦నేనియు వధ్యుఁడు వాఁడు మీరలుం
బ్రకటపరాక్రమాఢ్యులరు ♦ మీరును మీఁబుఁడు నచ్చు వెంట నా
వికటబలాఢ్యనాజ్ఞ మయి ♦ వే చనుఁడీ గురుఁ డీతఁ డెల్లకున్. ౧౧౯౪

కం. ఈతని ముఖ్యునిఁగాఁ గొని, సీతాపతి వెనకఁ గార్య♦సిద్ధుల రయిన
భూతలమునఁ బ్రతికృతిచే, ఖ్యాతిం గనవచ్చు జుఁడి కృ♦తార్థుల మగుచున్.

తే. చెప్పినదె గాక యింకేమి ♦ చేయఁ గలిన,యట్టి దున్నను దేశకా♦లార్థహితము
గాఁగ నోజించి చేయుఁడీ ♦ కపివరేణ్యు,లార! పశ్చిమదిక్కు గా ♦ నరుగుఁ డీరు.

సుగ్రీవుఁడు శతబలిని నుత్తరమున కోయఁ బనుచుట.

కం. తనమాఁటఁ బల్చినుంబుగఁ, బనిచి వనచరేశ్వరుండు ♦ బలసంపన్నుఁ
ఘను శతబలిఁ గని తనకును, ననకులునకు హితముగాఁగ ♦ నిట్టని పలికెన్. ౧౧౯౬

సీ. ప్రాలేయకుధరంబు ♦ రాజిల్లు నుత్తర, దిక్కుగా శ్రీరాము ♦ దేవి వెదక
నీమట్టివానరుల్ ♦ నినుఁ గొల్వ నూఱు వేల్, యనుతనూజులతోడ ♦ నరుగవయ్య
యీకార్యమును దీర్చి ♦ త్వత్కాంతునకుఁ ప్రియం, బారఁ జేసితి మేని ♦ యప్పువలన
విమువంగఁబడి యగ్ర♦విపులంబుఁ గృతకృత్య,లందునత్తమ మై♦యమరిఁ గలము

ఆ. మనకు మున్నుప్రియము♦జనకజాపతి గూర్చెఁ, బ్రతిహితంబుసేత ♦ ప్రథ యెసంగ
జన్మ మగచరేంద్ర! ♦ సఫలంబు నొనరింప, వెరవు గాదె శుభవి♦వేకధుర్య ౧౦౯౭
కం.ఉపకారి గానివానికి, నుపకారముఁ జేయ జన్మ ♦ మొప్పు సఫల మై
యుపకారికి నుపకారముఁ, గపివర్యా! చేయఁ జెప్పఁ♦గా వలయు నొకో. ౧౦౯౮
చం.ఇది మది నుంచి రాముజల♦జేక్షణ జానకి యేమిపద్ధతిన్
విదితగ నౌనొ యట్టిగతి ♦ వీడక మీరు చరింపఁగాఁ దగున్
సదమలచిత్తులార! యని♦శంబు హితైషుల రౌట మీరలే
చదురున నైన నీనృపతి♦సత్తముకార్యముఁ దీర్పఁ బాడి యౌ. ౧౦౯౯
ఆ. ఎల్లభూతములకు ♦ నీతండు పూజ్యుండు, రాముఁ డహితజనపు♦రంజయుండు
మహితకరుణ గలఁడు ♦ మనమీఁదఁ గావుఁడు, వనుల గిరుల నెదక ♦ వలయు సీత.
సీ. మెలపునఁ జని మీరు ♦ మ్లేచ్ఛదేశంబున, శూరసేనపులిందఁ♦ధారిణులను
బ్రస్థర మద్రక ♦ భరత కుహూర్వులఁ, గాంభోజ యవన శ♦కంబులందు
నారట్ట బాహ్లీక ♦ హారవ టంకణ, ఋషికంబునను జీన♦విషయములను
బరమచీన నిహోర ♦ చరద తలంబులఁ, బ్రాలేయపర్వత♦భాగములను
తే. దేవదారు వనంబులఁ ♦ జేజు మిగులు, లోధ్ర పద్మక షండాళి ♦ లోలనేత్ర
సీత వెదకంగ వలయు దుర్నీతుఁ డైన, పంక్తికంఠునితోఁ గపి♦ప్రముఖులార!
కం.సోమాశ్రమంబుఁ గనుఁగొని, భూమీధరవరముఁ గాశ♦మును గని యవల
భూమిజను జక్క వెదకుఁడు, దీనసమునఁ దటదరీప్ర♦దేశములందున్. ౧౧౦౩
సీ. ఆపర్వతము దాఁటి ♦ యట పోవఁగ సుదర్శ,నాఖ్యప్రపర్వత ముండు ♦ నది తరింప
నానాశకుంతవి ♦ తానసమాకీర్ణ, దేవసఖాద్రియుఁ ♦ దేజరిల్లు
నానల శతయోజ♦నాయతదేశ మ,గ్రానశైవాలినీ♦తోజ మగుచు
సత్త్వసూన్యం బయి ♦ సాగుచు నుండు నా,కాంతారమును వేగ ♦ గడచి చనినఁ
తే. దోఁచుఁ గైలాసశైలంబు♦తోలఁచు వెతల,నచటఁ బొండురమేఘాభ♦మతులకనక
మండితము శ్రీనభవనంబు♦పాండురాభ్ర,కాంతిఁ బొలుపారెడిని విశ్వ♦కర్మకృతము
కం.అహ్లాదనిదానం బయి, కహ్లారేందీవరాబ్జ♦కైరవయుత మై
సుహ్లాసపండజ మైదే,వహ్లీకావతులు[1] గొలువ ♦ వఱలును గొలనున్. ౧౧౦౪
ఉ. అచ్చరమచ్చెకంటులు వి♦హారము సల్పెడు దానిపొంత నె
య్యచ్చరజాతి యక్షనిచ♦యంబులు గొల్వఁ గుబేరుఁ డెప్పుడున్
ముచ్చటదీరఁ గ్రీడలను ♦ మోదితుఁ డయ్యెడు మీరు రావణుఁ
సచ్చరితాగ్రగణ్య యగు♦జానకినిన్ నెమకుండు తత్స్థలిన్. ౧౧౦౫

[1] కిష్కింధాకాండము - ౩౭ వ సర్గము

కం.ఆవలఁ గ్రొంచాద్రిని గనుఁ, డావివరము దుష్ప్రవేశ ♦ మందుఁ బ్రమాదా
భావమ్ముగఁ జొరుఁ డుందురు, దేవార్చితు లర్క్షసములు ♦ దివ్యమహార్షుల్. ౧౧౦౬

కం.తక్కినగుహలును జఱులును, లెక్కకు మిగిలినదరీస్థ♦లీకటకములుఁ
జక్కఁగ వెదకుఁ డవృక్షం, బక్కడఁ గలకామ్యశైల ♦ మామానసమున్ ౧౧౦౭

కం.చొరరాదు మానసాహ్వయ,గిరి సురదానవుల కేని ♦ గిరిపార్శ్వములం
దరయుఁడు క్రొంచము దాఁటినఁ, బరఁగెడి మైనాక మనఁగఁ ♦ బర్వతవరమున్.

కం.అందు మయదానవుఁడు దా,నందంబుగఁ గట్టుకొనిన ♦ యాలయ ముండుఁ
గందరసానుతలంబుల, సుందరి వెదకంగ వలయుఁ ♦ జుండీ మీరల్. ౧౧౦౯

కం.ఘోటకముఖు లగుయువతుల,వాటంబులు గలుగు ♦ వాని నడిఁ గడచినచో
మేటు లగువాలఖిల్యుల,కోటులు సిద్ధులును దపము ♦ గూడెద రెపుడున్. ౧౧౧౦

తే. వందనీయులు వారలు ♦ పరమతపము,పేర్మి గతకల్పపాత్ములై ♦ పేర్చు చుండ్రు
మిగులువినయంబుతోడుత ♦ మిథిలకన్య,వార్త వారల నడుఁగుఁడు ♦ ప్లవగులార!

కం.ఆసిద్ధాశ్రమతలమున, భాసురకనకాబ్జపిహిత♦వైఖానసనా
మాసమసరస్సు గల దట, భాసిలు బొలార్కనిభవి♦భాహంసంబుల్. ౧౧౧౨

తే. ఐలబిలుప్రియవాహనం♦బనఁగఁ బరఁగు, సాగ్నిభౌమాఖ్యనాగంబు ♦ సంతతంబు
వచ్చు నచ్చోటికిని వశా♦వళులు గొల్వఁ, దత్సరఃప్రాంతములు మీరు♦దగును వెదక.

సీ. ఆసరోవరమున ♦ కావల నష్టచం,ద్రప్రదివాకరంబు న♦తారకంబు
నిష్పయోదము మిన్ను ♦ నిశ్శబ్ద మగు; మును,లందు స్వయంప్రభు ♦ లర్కునట్ల
వెలిఁగించు చాస్థలి ♦ విశ్రమించెదరు మీ, రది దాఁట శైలోద ♦ యనెడియేఱు
పాఱు నాసదిరెండు♦వ్రక్కలఁ గీచకా,ఖ్యాతవేణుకుడుంగ♦గణము లుండు

తే. నవియ యూహారముగ సిద్ధు ♦ లైనవార, లావ లీవలఁ బోవ రా ♦ నమరి యుండుఁ
బుణ్యపురుషావళికి నెల్ల ♦ భోగభూము, లుత్తరపుఁ గురుదేశంబు ♦ లొప్పియుండు.

కం.చంచద్వైడూర్యదళో,దంచిత మై నవ్యకాంచ♦నాంబుజ యుత మై
మించినమనోజ్ఞనళినీ,సంచయములతోడ నదులు ♦ చాలఁగ నొప్పున్. ౧౧౧౫

తే. అచట రక్తోత్పలములవ♦నాళి గలుగు
నచటినీరాకరంబులు ♦ హాటకాభ
ములును దరుణార్కసన్నిభ♦ములును నగుచుఁ
బటిమ మీఱును గన్నుల♦పండు వగుచు. ౧౧౧౬

తే. మేలినల్లనిరతనాల♦మిసిమితోకు, లచ్చ మానపరంజిడా♦లకరువులును
గలుగుసల్లనికలువలఁ గలుకు♦లైస,కోలఁకు లెల్లెడ సొబగారుఁ ♦ గొమరు మిగిలి.

తే. ఆణిముత్యాల రతనాల ♦ రాణ మీఱు, నిసుకదిబ్బలతో నీళ్లి ♦ పస నెసంగు
నగ్గి కీడయి జాళువా♦నిగ్గు దేఱు,కొండ లెల్లెడఁ జెన్నారు ♦ దండి బలిసి. ౧౧౧౮

కం.ఎల్లపుడుఁ బూలు పండ్లును, బెల్లుగ నై వులుఁగుగములు ♦ వేలకొలఁదు లై
మొల్లపుఁదావులు సోకును, గొల్లలు నై కోర్కి లెల్లఁ ♦ గురియుం జెట్టుల్.

ఉ. అచ్చటి కొన్ని గుంట్లు వివి♦ధాకృతి చేలము లీనుఁ, గొన్ని శై
లోచ్చయముల్ సతీపురుష♦యోగ్యములుక్ నిఖలర్తుసేవ్య ముల్
ఇచ్చకు వచ్చుసత్ఫలము ♦ లెంతయుఁ గూర్చును, వెండి కొన్నియిక్
మె చ్చగురత్నసంతతుల ♦ మేలివిభూషల నిచ్చుఁ బెచ్చుగన్. ౧౧౨౦

సీ. అనుపమచిత్ర హై♦మాసనశయనాళి, గ్రావోత్తములు కొన్ని ♦ కాచు సచట
భక్ష్యోపసంబులు ♦ బహుమనఃకాంతమా,ల్యంబుల నీను ద్రు♦మంబు లచట
నయ్యెడఁ దొయ్యలుల్ ♦ హరిణుల్ యౌవన,భ్రాజితల్ సుగుణసం♦పన్న లుండ్రు
గంధర్వసిద్ధనా♦గవ్యాహకిన్నర,విద్యాధరసమితి ♦ వేడ్క మీఱఁ

తే. దరణి తేజస్సు లై తమ♦తలిరుఁబోండ్ల,తోడ విహరింత్రు కామముల్♦దోరములుగ
రతిపరాయణ మగుచు సు♦కృతకలాస,కర్త మగు చుండు నట జన♦కాండ మెల్ల.

తే. అఖలభూతమనోహరి ♦ మగుచు నందు, మందహాసయుతంబుగ ♦ మగువగములు
నించు సంగీతవాద్యత్ర♦నిస్వనంబు, జాను మీఱఁగ వినవచ్చు ♦ సంతతంబు. ౧౧౨౩

కం.ముదితుండు కానివాఁడును, ముదితను లేనట్టివాఁడు ♦ ముచ్చట కేనిక్
మెదలుట లే దట గుణములు, పొదలు మనోరమతఁ బూఁట♦పూఁటకుఁ బ్రజలన్.

తే. దానిని దరించి పోయి యు♦త్తరము గాఁగఁ
జూడుఁడు పయోధి దానిలో ♦ సోమశైల
మనఁగ హేమమయం బగు♦నచల మిండు
నింద్రవిధిలోకవాసులు ♦ గంద్రు దాని. ౧౧౨౪

కం.తపనుఁడు గలదేశంబులఁ, దపనుని తేజమున వస్తు♦తతివలె నచటక్
దపనుఁడు వెలుంగకయుఁ ద, త్తపనీయరుచిం బదార్థ♦తతి గాసఁబడున్. ౧౧౨౫

కం.భగవంతుఁడు విశ్వాత్ముఁడు, తగ నేకదశాత్మకుండు ♦ దర్పకహరుఁడుక్
జగతీస్రష్ట విధాతయు, నగచరవరులార! యుండు ♦ రావాసమునన్. ౧౧౨౬

కం.ఉత్తరకురుభూములకును, నుత్తరముగఁ బోకుఁడీ సు♦రోత్కర మేనిక్
సత్తంబు గాదు సోమకు,భృత్తును జేరంగ మీర ♦ లీఱించి గిరిన్. ౧౧౨౭

కం.మరలుఁ డమృతాద్యంబును, నరవిప్రభ మవల నెఱుఁగ ♦ మట నే ముండుక్
హరులార! మీరు నాచేఁ, బరికీర్తిత మగదితంబు ♦ వసుధయుఁ గనుఁడీ. ౧౧౨౮

కం.భామామణిఁ గాంచుటచే, రామునకుఁ గడుంబ్రియంబు ♦ రామునకంటెన్
నామనికి నధికమోదం, బోమరుదనలాభులార ♦ యొదవిం త్రిరన్. ౧౧౩౯
కం.అంత మదర్చితు లై యే,కాంతము హిత బాంధవాళి ♦ కడు నలర ధరన్
శాంతవిరోధుల లై మీ,స్వాంతంబున కెక్కఁ దిరుగుఁ ♦ డనుచును మతియున్.

→← సుగ్రీవుఁడు కార్యభారము హనుమంతుపై మోపుట. ←→

చం.హనుమను జూచి వానరకు♦లాగ్రణి యీతఁడె కార్యసాధకుం
డని మది నిశ్చయించి యని♦లాత్మజు విక్రమవంతుఁ గాంచి యి
ట్లను ముదమార నోవనచ♦రాగ్రణి! యప్పుల నిప్పులన్ సురా
వని గగనంబునందు నని♦వార్యము నీగతి నే నెఱుంగుదున్. ౧౧౩౧
కం.సాసురము సగంధర్వము, సాసురరిపుసర్వమనుజ♦సంఘము సధరం
బోసామీరి! ససింధువు, నౌసకలధరిత్రి నీకు ♦ నవిదిత మున్నే. ౧౧౩౨
కం.జవమునఁ దేజంబున లా,ఘనమున గమనంబుసందుఁ ♦ గడిమిగరిమలన్
బవమానతనయ! పిత యగు,పవమానునితోడ నీడు ♦ నత్యువ నీవున్. ౧౧౩౩
ఉ. ఓకపిలోకనాథ! భవ♦దున్నత తేజముచేఁ జూచినన్
నీకు సమంబుభూత మవ♦నీస్థలి లేదు బలంబు బుద్ధి య
స్తోకపరాక్రమంబు గుణ♦దోషవిచారణశక్తి దేశకా
లౌకసదానువృత్తియు న♦యజ్ఞ తిరంబుగ నుండు నీయెడన్. ౧౧౩౪
కం.కావున హనుమా! రాఘవు, దేవిని సాధించి మరలఁ ♦ దేర నుపాయం
బీవే చేయుఁగ వలయును, నా విని రాముండు యోజ♦నను జల్పె నిటుల్.౧౧౩౫

→← రాముఁడు హనుమంతుచేతికిఁ దనముద్రిక నిచ్చుట. ←→

ఆ. కార్యభార మెల్లఁ ♦ గపినేత హనుమంతు,నందు నిడియె ♦ నిశ్చి♦తాత్ముఁ డితఁడు
కార్యసాధనమున ♦ గాడుపుపట్టియు, నిశ్చితాత్మకరుఁడు ♦ నిశ్చయంబు. ౧౧౩౬
ఆ. పూర్వకృతము లైన♦భూరికార్యములచేఁ, బేరు నమ్మకంబుఁ ♦ గూరి మిగుల
భర్త నచ్చినట్టి♦బంటు గావునఁ గార్య,ఫలము వీనులనఁ ♦ గలుగు నిజము. ౧౧౩౭
కం.వ్యవసాయోత్తరుని హరి,ప్రవరునిఁ గని మానసమునఁ ♦ బరిహృష్టుం డై
యవనీపతి తన్నుఁ ధ,న్యునిఁగా భావించి పైఁడి♦యుంగర మొండున్. ౧౧౩౮
మ. తనపేరుంగలయట్టిదానిఁ గొని సీ♦తాభర్త ప్రీతిఁ మరు
త్తనయుం గాంచి కపీంద్ర! నీనిఁ గొనుమీ ♦ ధాత్రీజకున్ దీనిఁ జూ
పిన నమ్ముఁ సతి నాదుదూత వని నిఁ♦ర్భీతిఁ నిమ్ము, గీశనే
తనియుక్తంబును నీవ దీస్తు వని యూ♦త్తం దోఁచె వీరాగ్రణీ. ౧౧౩౯

కం.నీవిక్రమసంపన్నయు, నీవిపులం బైనబలము ♦ నీయత్నము సు
గ్రీవునిసందేశము గన, నీవలనన కార్యసిద్ధి ♦ నిక్కముగ నగున్. ౧౧౪౦

చం.అతిబలసింహవిక్రమ య♦నల్పపరాక్రమ మూని జానకీ
సతి నెటు గాంచ నౌ నటులు ♦ సల్పుము కార్యము, నేను నీబలా
శ్రితుఁడ న టన్న నుంగరముఁ ♦ జేకొని మూర్ధమునఁ ధరించి స
మ్మతిఁ గరముల్ మొగిడ్చి పద♦నుంజయులఁ నతి చేసి నిల్చినన్. ౧౧౪౧

వానరులు సీతను వెదకఁ బోవుట.

కం.ప్లవగర్షభుండు సర్వ,ప్లవగులఁ దిలకించి రాము♦డని సిద్ధింపఁ
జనమునఁ జని నాచెప్పిన,యసనీతల మెల్ల వెదకుఁ ♦ డన నక్కపులున్. ౧౧౪౨

చం.ఎడలనిభక్తిచేతఁ దమ♦యేలినవానిని దేశ మూని పె
న్నిడుతలదండువోలె నవ♦నీస్థల మెల్లను నాక్రమించుచుఁ
గడువడిఁ బోయి రందు హరి♦కాండముతోఁ వినతుండు తూర్పుగాఁ
బడమరగా సుషేణుఁ డను♦వానరవర్యుఁడు పోయె నగ్గిలిన్. ౧౧౪౩

చం.శతనలి యుష్ణరంబుగను ♦ సాగెను దక్షిణదిక్కుగా మరు
త్సుతుఁడును దారుఁ డంగదుఁడు ♦ తోడుగ రాఁ జనుచో సతారముఁ
గతజలదంబు శుద్ధ మగు♦ఖంబునఁ జంద్రుఁడువోలె బొల్చె వ్యో
మతలమునందు వానరస♦మాజములుం దనుఁ జుట్టి కొల్వఁగన్. ౧౧౪౪

తే. తరణిసూనుండు కపుల య♦థాతథంబు,గా ననిచి సంతసించె ను♦ఖంబుఁ గాంచి
రాములక్ష్మణు లంతఁ బ్ర♦స్రవణమునను, గాచి యుండిరి మాసంబు ♦ గడువు దీఱ.

కం.తెచ్చెద నేనే సీతను, వ్రచ్చెద రావణునిఁబట్టి ♦ రయమున ననిఁ గా
ల్చొచ్చానవోక్తులను గీ,శోచ్ఛ్వయములఁ గూయఁ దొడఁగె ♦ నొక్కఁడు డొక్కండున్.

కం.అఱచుచు బిగ్గఱ రదములు, గొఱుకుచు దెస లెల్ల నద్రుఁ ♦ గూయుచుఁ దోఁకల్
చఱచుచు సింహారవంబులు, నెఱపుచుఁ బరు వెత్తుచుఁ ♦ వనీచరు లుండన్.౧౧౪౬

కం. నేనే రావణుఁ గిట్టి మ,హానీకమునంచుఁ బట్టి ♦ యణఁగఁగఁగ గొట్టఁ
జానికి భయమువ ణఁకం, దే నేగ్గను మీర లింక ♦ నిలువుఁడు క్రోతుల్.౧౧౪౭

కం.అంచు నొకరుండు పల్కినఁ, ద్రుంచెద నృక్షములు గిరులుఁ ♦ దూలించెద నెం
డించెద సింధువు ధరఁ గా,రించెద జానకిని వే ♦ గించెద నేనే. ౧౧౪౮

కం.అనవుడు నొకకపి నేయో,జనశతముఁ దాఁటువాఁడ ♦ జవమున ననఁగా
విను నే దాఁటుదును జివు,క్కున సంతకు నెక్కు డనుచుఁ ♦ గ్రోతి యొకఁడనున్.

కం.భూమిని బాతాళంబున, భీమమహీధరములందుఁ ♦ బెనుఁ గోనల ని
స్సీమాబ్ధి నడ్డులే కు,ద్దామగతిం జనుదు ననుచుఁ ♦ దరుచరుఁ డొకఁడున్.౧౧౫౧

కం.ఇటు లొక్కొక్కఁడు తన తన,పటుజనసహస్రములు దెలియఁ ♦ బలుకుచు దర్పో
ద్భటుఁ డై కపిరాజేంద్రుని,కటతలమునఁ బలికె నధిక♦గర్వ మెలర్పన్. ౧౧౫౨

సుగ్రీవుఁడు రామునితోఁ దాను భూమండలముఁ
జూచినవిధానముఁ జెప్పుట.

సీ వానరవరు లిట్టు ♦ వలయనించి చనఁ గీశ,రాజవర్యునితోడ ♦ రాముఁ డనియె
నీ కెట్లు దెలియు నీ♦నిఖిలభూవలయంబు, చెప్పుమా యన భక్తిఁ ♦ జెప్పఁ దొడఁగె
దుందుభిదైత్యుండు ♦ దున్నయై రా వాలి, మలయంబు దాఁకఁ ద♦ర్షంగ నతఁడు
తద్గుహాబిలమును ♦ దరమునఁ బొచ్చిన, వానిఁ జంపఁగఁ బొచ్చె ♦ వాలి దాని
తే. నే గుహాద్వారమునను వి♦నీతి నుంటిఁ, గడచె సంవత్సరం బన్న ♦ క్రన్మఱుండు
నెత్రు వఱదల బిలమెల్ల ♦ నిండె నంత, వాలిహతుఁ డయ్యె ననిచాల♦వగపు చెంది.

కం.కొండనుబోలిన యొకపెను,గుండుం గొనివచ్చి యిడితి ♦ గుహావాకిట దై
త్యుండును వెడలఁగ నేరక, చండాంశుతనూజఁ జూడఁ ♦ జనుఁగా కనుచున్.

తే. అంతఁ గిష్కింధకును వచ్చి ♦ యన్నచెచ్చెఁ
గాక యన నిశ్చయించి నా♦కాంతలుగను
దార రుమను గ్రహించి వి♦స్తారరాజ్య
భార మేను వహించితి ♦ బంధుయుక్తి. ౧౧౫౩

చం.పదపడి వాలి దానవునిఁ ♦ బట్టి వధించి పురంబుఁ జేర నే
ముదమున గౌరవంబునను ♦ మ్రొక్కి భయంబున రాజ్య మిచ్చితిఁ
మదలులితేంద్రియుం డగుచు ♦ మచ్చర మూని దురాత్ముఁ డై ననుఁ
జదనము బాయఁగొట్టి మఱి ♦ చంపఁగఁ బూనె నితాంతకోపి యై. ౧౧౫౪

కం.నాసచివులతో నేనును, వేసరక పవల్లు రేలు ♦ వే పరు ఖిడఁగిఁ
రోసంబున నాతండును, గాసి గసక వెంట నంటెఁ ♦ గలహప్రియుఁ డై. ౧౧౫౫

తే. ఖాఱవిచక్రంబురీతిని ♦ గొఱలుదాని, గోప్పదం బన నొప్పఁగఁ ♦ గుతల మెల్ల
నద్దమునఁ జూచినట్లుగ ♦ నవుడు గంటిఁ,బఱచి పఱచి పదంబులు ♦ వాఁపు చూప.

సీ. తూరుపుగా నేగి ♦ తోరంపుద్రుమములు, సరసులు నదులును ♦ శైలములును
నుదయపర్వతము ఖీ♦రోదముఁ గనుఁగొని, వెనుకకు మరలితి ♦ వీరుఁ డెగవ
నంత దక్షిణమున ♦ హారివింధ్యాద్రివృ,క్షాళిని జందన♦పాళిఁ గంటి
నది వీడి వరుణది♦శాభిముఖుండ.నై, యస్తాద్రి లోనగు♦నవియుఁ గంటి
తే. యఖిపతిదిశ కేగి హి♦మాచలంబు, మేరువు సముద్రమును గంటి ♦ శౌర్యవర్య.
తలను దాఁవఁగ జేనెడు♦తలము లేద, యంత వానుమంతుఁ డి ట్లను♦నాదరమున.

చం. మున్ను పతంగహీని హరి♦ముఖ్యనెడాటమునన్ సమన్యుఁ డై
యిన్నగ మెక్కినేనియు మహీస్థలి వానిశరంబు వ్రక్కలై
క్రన్నన కూలు నం చనియె ♦ రాజవరా! యది నాకు నిప్పుడా
న్తి న్నెఱిదోఁచె నన్న విని ♦ తద్వ్యధిఁ జేసి సుఖంచితిం జుమీ. ౧౧౬౦

కం. ఈవసుధాధరగుహాకు క్షి,పా! వాలియు రాఁడు శాప♦భయమున; నేధా
త్రీవలయము ప్రత్యక్షము,గా వాసవతేజ నాఁడు ♦ గంటి ననంగన్. ౧౧౬౧

వినతాదులు సీతను గానక వచ్చుట.

సీ. అట సీత వెదకంగ ♦ నర్కతనూభవుం, డానతిచ్చినయట్లు ♦ హరివరులును
నరిగి దుర్గంబులు ♦ నద్రులు నగరముల్, నదులు సరస్సులు ♦ నభము పొదలు
కాననతలములుఁ ♦ గడుహెచ్చరిక మీఱఁ, బగళ్ళు రోసి మా ♦ పగుడు నొక్క
యెడఁ జేరు చుండిరి ♦ హితఫలద్రుమముల,లోఁ జూచి తత్ఫలా♦ళులు భుజింత్రు
తే. యామినుల సందఱును జేరి ♦ యొక్కచరిత
ములను జెప్పుచు నిద్దుర♦పోదు రవల
నిఖిలభూమండలం బిట్లు ♦ నెమకు చుండ
మాస మగుడును వానరుల్ ♦ మగిడి రిందు. ౧౧౬౨

ఉ. తూరుపుదిక్కు రోసి విన♦తుం డరుదెంచెను వ్యగ్రుఁ డౌచుఁ, గౌ
బేరదిశం జరించి హరి♦విక్రముఁ డాశతవల్యభిఖ్యుఁడుఁ
వారుణదిక్కుఁ జూచి వెస ♦ వచ్చె ను పేఁగుఁడు మాస మైన, వా
రారవివంశయుక్తుఁ బ్లవ♦గాధిపుఁ జూచి వచించి రీగతిన్. ౧౧౬౩

చం. వెదకితి మెల్లయూళ్ళుఁ బృథి♦వీధరముల్ వనముల్ గుహాళులుఁ
వెదకితి మెల్లపల్లియలు ♦ నిమ్నగలుఁ విషమస్థలంబులుఁ
మదసతిఁ గాన మెందు వన♦మండలి భీతిదసత్త్వకోటులఁ
జిదిమితి మెందు లేదు సతి ♦ సీత నిజం బిది వానరేశ్వరా! ౧౧౬౪

ఉ. ధీరుఁ డుదారసత్త్వకుల♦దీపకుఁ డద్రిచకేంద్రరత్న మా
మారుతసూతి రామవిభు♦మానిని యుండెడిదక్షిణాశకై
శూరజనంబుతోఁ జనియెఁ ♦ జూచియ వచ్చును భూమికిస్య నే
తీరున నైన నంచును బ్ర♦తీక్ష యొనర్చిరి వాయుజాదులన్. ౧౧౬౫

హనుమంతుఁ డంగదాదులతో వింధ్యంబున సీతను వెదకుట.

కం. తారాంగదసంయుతుఁ డై, మారుతి రవినంభవోక్త♦మహిమండలమున్
జేరంగ నరిగె నిటు కడు,దూరంబుగ నరిగి క్రోతి♦తుటుములు వింధ్యన్ ౧౧౬౬

చం.గహనములుఁ నగాగ్రములు ♦ కాననసీమలు భూరివృక్షముల్
గుహలును బర్వతంబులును ♦ ఘోరభయంకరదుర్గ దేశముల్
సహనముతోడ నన్నియు ది♦శల్ పరికించెను గాని యెయ్యెడఁ
మహినుత లేద వెండియును ♦ మర్కటముల్ ధృతి నేకచిత్తతన్ ౧౧౬౭

కం కందరబృందంబులచేఁ, దుందిల మై చొరఁగరాని♦దుస్సహదేశం
బందు శ్రమంపడి వెదకుచు, సం దంద వసించి మెక్కి ♦ నమలఫలాదుల్. ౧౧౬౮

కం.నిర్జల మై శూన్యం బై, నిర్జన.మై గహన మగుచు ♦ నిఖలమృగాళీ
గర్జనల మించు నావని, వర్జించియు నెమకి యట్టి♦వానిని గొన్నిన్. ౧౧౬౯

సీ. అకుతోభయులు కపు ♦ లన్యదేశం బొండు, ఫలములుఁ బూలు నా♦కులును లేని
వృక్షముల్ గలదాని ♦ హీనతోయము లైన, యేళ్ళులు గలదాని ♦ మూలములును
దొరకనిదానిని ♦ గరులు మృగంబులు, వ్యాఘ్రముల్ దున్నలు ♦ భవ్యములగు
వనగోచరంబులు ♦ పశులు గనరాక, పాడిడినట్టులు ♦ పరఁగుదాని

తే. స్త్రోజములు గాని బొదరులు♦గాని యోష,ధీసమూహంబులును గాని ♦ తీఁగె గాని
లేద యచ్చట స్నిగ్ధసా♦మోదవికసి,తస్థలీపద్మినులఁ దుమ్మె♦దలును గనవు. ౧౧౭౦

తే. సత్యవాది తపోధన♦సత్తముండు, కండుఁ డనుమాని తనబాల♦కుండు పోడ
శాబ్దగుఁడు తన్మహారణ్య♦మందుఁ దప్పి, కానరాక నశించిన♦కారణమున ౧౧౭౧

కం.ఆధర్మాత్ముఁడు దాని దు, రాధర్షము పక్షిమృగని♦రస్తము విజనం
బై ధర నశరణ్యముగా, నేధితకోపమునఁ దిట్ట ♦ నీగతి పట్టెన్. ౧౧౭౨

కం.ఆనగకందరములలో, నానదులను గాననముల ♦ హరిసంఘము ల
బ్జాననను గాని హర్తను, దానవపతిఁ గాని కనక ♦ దానిన వెదకన్. ౧౧౭౩

కం.భీమంబుగ లతి కాచయ,దామసమావృతుని నొక్క♦దానవుఁ గ్రూరో
ద్దాముని సురనిర్భయుఁ గని, దీమసమునఁ గీశులెల్ల♦దృష్టపరిహితు లై ౧౧౭౪

కం.నిలువంబడ వారలఁ గని, యలుకక చచ్చిచిరి పొండ ♦ టంచును ముష్టిన్
బలియుఁడు గొని పై కుఱికినఁ, దలఁచుచు నారక్కసుండె ♦ దశముఖుఁ డనుచున్

ఆ. అంగదుండు వాని ♦ నఱచేతఁ గొట్టిన, నెత్రు గ్రక్కి వాఁడు ♦ నేలఁగూలెఁ
గొండ గూలినట్లు ♦ క్రోతు లంతటఁ దత్ప్ర,దేశమెల్ల వెదకి ♦ దిటము మీఱి.

తే. అన్యగహనంబు నొక్కటి ♦ యరసి యందు, సీతఁ గానక ఖిన్న మై ♦ చేరి యంద
ఱొక్కచో నొక్కవృక్షంబు♦నొద్దఁ జేరి, కూరుచుండిరి దీనత♦గూరుమదుల.

అంగదుఁడు కపుల నుత్సాహపఱుచుట.

కం.అపుడు మహామతిమంతుఁడు, సుపరిశ్రాంతుండు వాలి♦సుతుఁ డిట్లు లనెన్
[illegible] శ్రీమం బ♦లునాక్యములన్.

ఉ. కంటిమి దుర్గసంఘములు ♦ గంటిమి ఘోరగదరీగిరీంద్రముల్
గంటిమి గహ్వరంబులను ♦ గంటిమి భూరిఘనీవనీతతుల్
కంటఁబడంగ లేదు సుర♦కన్యకఁబోలెడిసీతయేని వా
ల్గంటిని గొంచుఁ జన్నసుర♦కంటకుఁ డా దశకంఠుఁ డేనియున్. ౧౧౨౯

కం.మన మగుగుదెంచి కాలము, చనిదెమొం బెద్దయు మహోగ్ర♦శాసనుఁడు నుఁడీ
యినజుండు గాన గుమిగా, మన మందఱు మరయ వలయు ♦ మహిశాసనినిన్.

కం.అలసత నిద్రయు శోకము, చాలఁగఁగ నిడి రోయవలయుఁ ♦ దోయజగంధిఁ
దెలివియు నుత్సాహము వ్యర్థఁ,దలఁగుట యివి కార్యసిద్ధిఁ ♦ దప్పక కూర్చున్.

కం.చనఁ ద్రోవ లేకయును ని,వ్వనసీమను వెదకవలయు ♦ వనజదళాక్షిఁ
మనమున విసుగక వదలక, పనిచేయుచు నున్న ఫల మ♦వశ్యము గలుగున్.

ఆ. చాలు నింతసేపు ♦ సంతపించుటయును, గనులు మూసికొనుచుఁ ♦ గడపుటయును
మనకుఁ దగదు మఱియు ♦ మార్తాండపుత్రుండు, తీక్ష్ణదండుఁ డగుట ♦ తెలియ లేర?

కం.మహితాత్ముఁడు రామునకును, నహిమకరతనూజునకు భ♦యంపడనలయిఁ
సుహితమిది యనుచుఁ జెప్పితి, గహనచరుల్ సల్పుఁ డిచ్చ ♦ గల దేని యటుల్.

కం.కాకున్న మనకు నేమం, బౌకార్యముఁ జెప్పుఁ డన్న ♦ నంగదువాక్యం
బాకర్ణించి పిపాస స,మాకులమతి యైనగంధ♦మాదనుఁ డనియెన్. ౧౧౩౫

కం.అంగదువాక్యము మీకు ను,సంగతము హితంబు మేలు ♦ సమకూర్చును గా
నం గావింపుఁడు సతి నా,భంగిని వెదకుదము దుర్గ♦పర్వతగుహలన్. ౧౧౩౬

కం.తరణితనూజుఁడు చెప్పిన,సరణిని గిరిదుర్గవితతి ♦ సకలము మహియం
దరయఁగఁ దగు నన వెస లే,చిరి కీశులు దక్షిణమున ♦ సీతను వెదకన్. ౧౧౩౭

ఆ. చనుచు శారదాభ్ర♦సన్నిభంబును దరీ,మంత మతులశృంగ♦వంత మైన
రజతశైల మెక్కి ♦ రమ్యకోద్రవనంబు, సప్తపర్ణనము ♦ సకల మరసి. ౧౧౩౮

కం.విపులపరాక్రమయుతు లా,కపివీరులు తిరిగి తిరిగి ♦ కందరయుత మా
విపులాధరమెల్లను రో,సి పరిశ్రాంతాత్ములై వి♦చేతను లగుచున్. ౧౧౩౯

తే. బడలి పర్వతమును డిగ్గి ♦ బయల నొక్క
వృక్షమూలంబునందు నొ♦క్కింత నిలిచి
శ్రమ మొకించుక పాయంగ ♦ నెమకఁ దొడఁగి
రల్లవింధ్యాద్రి నలువ్రక్క ♦ హరులు పూని. ౧౧౪౦

హనుమదాదులు బుఱ్ఱబిలంబుఁ బ్రవేశించుట.

సీ. అనిలసుతుండు తా♦రాత్మజతారసం,గతి సింహశార్దూల♦యుతతలాళి
నావగల్ శిలలు మ♦హీరుహులను రోసి, కొండపైఁ గోణప♦కోణమునను

గపులతో నుండ న♦గ్గడువును గడచెల్లె, హనుమంతుఁ డంత న♦న్యోన్యనికట
తలవర్తులుగను మైం♦దద్విపిదాంగద,గజనుమేణగవాక్ష♦గవయశరభ

తే. గంధమాదనులను నిల్పి ♦ క్రమముగాఁగ, శైలజాలావృతం బగు♦శమనదిశను
గలుగుదేశంబు రోయంగ ♦ బలిత మైన,ఋత్పిపాసలకును జిక్కి ♦ సొమ్మసిలుచు.

తే. నీరములు రోయ వల్లికా♦వారవృతము, ఁనుజసంరక్షితం బైన♦ఘనబిలంబు
ఋక్షబిల మనుదానిని ♦ వృక్షచరులు, గాంచి రం దుండి యార్ద్రస♦క్షోంచితములు

తే. అంబుజాతపరాగర♦క్తాంగకములు, క్రొంచసారసహంసచ♦క్రములు రాఁగఁ
జూచి సురభిత మగుచును ♦ జొరఁగరామి, విస్తయవ్యగ్రచిత్తు లై ♦ వీరు లెల్ల.

కం. నానాసత్త్వాకీర్ణము, దానవనిలయోపమంబు ♦ తతభీతిద మౌ
దానిని బిలముం గని తమ,మానసముల ముదము లేక ♦ మఱికున చెందన్. ౧౧౯౪

సీ. వనకోవిదుండు పా♦నని యిట్టు లను దక్షి,ణంబునఁ గలుగున♦ంబు లెల్ల
వెదకితి మెందును ♦ బృథివీజ గనరాదు, పెల్లుగాసిలినార ♦ మెల్లవార
మీబిలంబుననుండి ♦ యివె నీటఁ దడిసిన,జక్కవల్ కొంచ లం♦చలును సార
సంబులు వెడలెడి ♦ సత్య మియ్యది సలి,లంబులు గలుగుకూ♦పంబొ మడుఁగొ

తే. బిలముపాకిటఁ బచ్చచె♦ట్టులును గలవు, గానఁ జొత్త మ టం చనఁ ♦ గపు లచంద్ర
తపనమును గాఢతిమిరావృ♦తంబు రోమ,హర్షణం బగుదాని ధైర్య♦ంబు వూని

కం. చొచ్చెడుచో మృగపక్షీస,ముచ్చయముల వ్యాఘ్రహరిస♦ముత్కరములఁ దా
రచ్చెరువుగఁ గాంచిరి కడుఁ, బొచ్చెము పడఁ దేజ కనులు ♦ పురుశౌర్యంబున్.

సీ. నిజవాయువేగంబు ♦ నిష్ఫలం బయ్యెను, బిర బిర పోవుచు ♦ భీమవివిధ
వృక్షసంకుల మైన♦వివరంబునం దొక్క, కపికేలి నింకొక్క♦కపి గ్రహించి
యాఁకలి దప్పుల ♦ సలసట పతి చెడి,జీవితాశలు వాసి ♦ చేవ యెడలి
సలిలార్థు లగుచు యో♦జనమొండు పోయి ప్ర, కాశాభిరామ మౌ♦దేశమొండు

తే. కపులు తిలకించి రటఁ బావ♦కప్రభములుఁ,గాంచనచ్ఛాయములు నైన♦కర్ణికార
సాల తాల తమాలముల్ ♦ చంపకములు, నాగ వంజుళ కకుభ పు♦న్నాగతరులు.

సీ. రాజతస్తబకముల్ ♦ రక్తకిసాలముల్, లతిక లావీడముల్ ♦ లలితగుల్మ
భూషణభూషితం♦బులు విదూరజకృత, వేదికల్ బాలార్క♦విభ్రమములు
నైజనవుద్యుతి♦భ్రాజమానంబు లౌ,పూతహిరణ్మయ♦భూజములును
గరుణార్కసన్నిభ♦తపనీయనీరజ,యుతము లై నీడజా♦వృతము లగుచు

తే. నీలనైసూర్యపద్మినీ♦జాల మెలయఁ, బసిఁడిచేపలు తాఁ బేర్లు ♦ బలిసి యుండ
నిర్మలంబైనజలముల ♦ నెఱి వహించి, తమ్మికొలఁకులు రాజిల్ల ♦ నెమ్మి గనిరి.

కం ముత్తెపుజాలరులను నెత్తి,హత్తినయపరంజిమేల్ ♦ గవాక్షంబులు నై
చిత్త మిగిరింపఁ జేసెడి,క్రొత్తపసిఁడి వెండి మణులఁ ♦ గొమరగునిండుల్.

కం.పవడముల దొరయఁ బూచిన,యవనీజంబులును గాంచ♦నాళులు మణిహే
మవిచిత్రశయ్యాసనములు,హావనించెడుయానములును ♦ హారిచయము గనెన్.

సీ. స్వర్ణరాజతకాంస్య♦భాజనచయములు, నగరుచంగనపదా♦స్థావళులును
నిం బగుభక్ష్యమూ♦లంబులు ఫలములుఁ, బానీయములుఁ దీయ♦లేనియలును
దివ్యాంబరంబులు ♦ దివ్యకంబళములు, నజినసమూహాంబు ♦ లందు సందు
నగ్నిహోత్రసమాన ♦ మగుతేజముం గల,కాంచనరాసులఁ ♦ గపులు గనిరి

తే. వెండి సందంది వెడకుచు ♦ వీరవరులు
చీరకృష్ణాజినాంబర♦స్త్రీ నొకగ్గుఁ
దాపసిని గాంచి యొక్కెడ ♦ ద్రస్తహృదయు
లగుచు వెఱగున నిలిచిరి ♦ యచట సచట. ౧౨౦౧

←→ హనుమంతుఁడు స్వయంప్రభతో సంభాషించుట. ←→

కం హనుమంతుఁ డంత సమ్మది,ననితం గని కేలు మోడ్చి ♦ భయభక్తుల ని
ట్లను నెవ్వతెవెవ్వరి వీ,కసకంబులు బిలము మణు ల♦గారము చెపుమా. ౧౨౦౨

కం.అని మతియుఁ బలుకుఁ దాపసి, ఘన మగునాఁకటను డప్పి ♦ గాసిలి మే మె
ల్లను బెనుఁజీకటిఁ గన్నులు,గనరాని ధరాబిలంబుఁ ♦ గని యిద్దానిన్. ౧౨౦౩

కం చొరఁబోతి దీనఁ గలయ,బ్బురపుఁబదార్థములపెల్లుఁ ♦ బూహగని కడు న
చ్చెరువున దిగ్భ్రను గొని వెతి, దురపిల్లితి మెల్లరమెది ♦ తోఁపక చింతన్. ౧౨౦౪

సీ. తరుణార్కసన్నిభ♦తపనీయసృష్టమ్ము, లేశుచిభోజ్యంబు ♦ లీఫలాళు
లీవిమానంబులు ♦ నీవెండిగృహములు, మణిజాలకగవాక్ష♦మండలములు
ఫలపుష్పనంతముల్ ♦పరిమళవంతముల్, కనకమయంబు లౌ♦స్థారుహములు
సమలజలంబుల ♦ హాటకపద్మముల్, గలిగె నెవ్వనితపో♦గరిమచేతఁ

తే. గనకరుషములు కచ్ఛప♦కాండములును
గలసి విహరించెడి ని ట్లెట్లు ♦ తెలుప వమ్మ
నిన్ను నీమహిమయు నేరి♦నిరుపమాన
తపమునను గల్గె నిదియును ♦ జెపుమ దయను. ౧౨౦౫

←→ స్వయంప్రభ హనుమంతునకు ఋక్షబిలవృత్తాంతముఁ జెప్పుట. ←→

తే. అనుచు నీరీతి సామీరి ♦ యడుగుటయును, సర్వభూతహితాత్మిక ♦ న ఘుశిష్ట
యనియె ని ట్లని మయుఁ డను♦ననురనేత, మాయలాఁ డిది నిర్మించె ♦ మాయచేత.

తే. రమ్య మీ స్వర్ణగృహము నిర్మాత మున్ను, దనుజులకు విశ్వకర్మయౌ దనుజభర్త
యతఁడు వర్షసహస్రకం ♦ బధికతపము, గానలోఁ జల్పి నీరజగర్భుచేత. ౧౯౦౭
తే వరముగాఁ గొనె శుక్రుని స్వాపతేయ, మైనశిల్పంబు నెల్ల నా యతులమహిమ
సర్వికామేశ్వరుండయి ♦ చారువనము, గల్పిత మొనర్చి యం దుండ వేల్ప త్రోడు
కం హేమాసక్తుని మయు సం,గ్రామంబున వజ్రధార ♦ ఖండించెఁ జుమీ
హేమకు మయుఁ డొసఁగెనునీ, హైమగృహము వనము నిందు నమరునుఖముల్.
తే. నృత్తగీతవిశారద ♦ హేమ నాదు, కూర్తిసఖ యామె దివ్వన కూటవాటి
ప్రాప్తవర నయి నేను గా పాడు చుందు, వరతనూజను మేరుసావర్ణి కేను. ౧౯౧౦
కం. పేరు స్వయంప్రభ కానన,చారీ! మీ రెవరు దుర్గచయముల ఘనకాం
తారములఁ దిరుగ నేటికి?, నేరినిమిత్తంబు? కంటి రెట్టులు దీనిన్? ౧౯౧౧
కం. ఈమూలంబుల ఫలముల, నీమహితపదార్థములను ♦ నీపానీయం
బామెతగాఁ గొని తీరఁగఁ, గామం బొమ్మీఁదఁ బలుకఁ ♦ గడఁగుఁడు చరితన్.

స్వయంప్రభ హనుమంతునిఁ గవులవృత్తాంత మడుగుట.

కం. అని తాపసి మతియు నకొ, వనచరవరులార! మీకు ♦ ఫలభక్షణచేఁ
దనుఖేదము దీతిన నే, వినఁదగిన భవచ్చరిత్ర ♦ వినిపింపుఁ డనన్. ౧౯౧౩
కం. కలది కలయట్టు మారుతి, పలుకం దొడఁగెఁ మహేంద్రవరుణాభుఁడు భూ
తలపతి దశరథతనయుఁడు, సలలితచరితుండు రామచంద్రుం డర్థిన్. ౧౯౧౪
ఉ. తమ్ముఁడు లక్ష్మణుండు నిజదార విదేహతనూజ సీతయుఁ
సమ్మతిఁ దన్నుఁగొల్వఁ జని ♦ సారసనేత్రుఁడు దండకాటవిఁ
గ్రుమ్మరు చుండ నాయనఘు కోమలినిం బ్రసభమ్ముచేతఁ బో
ర్చిమ్మనఁ గొంచు నేగెఁ జుమి ♦ రావణనామక రాక్షసేశుఁడున్. ౧౯౧౫
కం తొల్లొనల్లభుమిత్రుఁడు సు,గ్రీవుం డనువానరుండు ♦ కీశపతి మముఁ
రావణు సీతను వెదకఁగ, నావసుమతిదిశకుఁ బంప ♦ వచ్చితి మిట్టుల్. ౧౯౧౬
కం. పక్షిణ మంతయు రోసి బు,భుక్షయు నీర్ష్యట్టు మమ్ము ♦ బొరి బాధింపఁ
బ్రక్షీణజవుల మై యొక,వృక్షమునీఁడఁ వసించి ♦ వెత గొనుచు నటన్. ౧౯౧౭
కం. ఆననములఁ దెలి వేదఁగ, ధ్యానపరాయణుల మగుచుఁ ♦ దడ వుండియుఁ జిం
తానీరధిపారంబును, గానక యట నిటను వెదకఁగా నొక చోటన్ ౧౯౧౮
కం. ఇరులం గురియుచుఁ దీఁగెలఁ, దరువుల సంఛన్న మగుచుఁ ♦ దనరారెడి యీ
గురుబిలము గనితిమి పు,మ్మరహంసకకురరతతులు ♦ సంక్లిన్నము లై ౧౯౧౯
కం. అంచితగతి వెడలఁగ నే, మంచిది యీబిలములోన ♦ మనమెల్లఁ బ్రవే
శించుద మని యన ననుమా,నించి కవుల్ వల్లెయనుచు ♦ నిబిడతమమునన్

కం.దీనఁ బరస్పరమును గే, లూనికఁ బట్టుకొని వచ్చి ♦ యుష్మన్నికట
స్థానముఁ జేరితి మిది మా,పూనినకార్యంబు భృశబు♦భుజౌతృషలన్ ౧౨౨౧
కం.గాసిని మాప్రాణంబులు, పో సమయం బయ్యె నీదు♦పుణ్యంబున మూ
లాసమఫలములఁ దినుటం, బాసె శ్రమము మాకు నెల్లఁ ♦ బ్రాణము మరలెన్.
కం.కోరెదరు కీశనాథులు, చారుగుణా! మాఱుమేలు ♦ సలుపఁగ నీకున్
గారియ మున్నను జెప్పము, తీరుతు మిపు డనఁగఁ గపిత♦తిం గని ప్రీతిన్. ౧౨౨౩
తే. అనియె సర్వజ్ఞ యైనస్వ♦యంప్రభయును, మీరు పలికినపలుకుల ♦ మెచ్చు వచ్చె
ధర్తచరి నాఁట మీచేయఁ♦దగిన కార్య,మేది లే దన హనుమంతుఁ ♦ డింతి కనియె.

స్వయంప్రభ కపులను బిలమునుండి వెడలించుట.

ఉ. వృక్షచరాధినేత విధి♦యించిన మాసమయంబు మీఱె నీ
ఱుక్షబిలంబునందుఁ జరి♦యింపఁగ, మమ్ము బిలంబునుండి సా
ధ్వీ! శీఘ్రమఁ జేర్పుమీ గడువు ♦ తీఱె గతాయువు లెల్లరుఁ దయా
వీక్షణపంక్తులం బఱపి ♦ యిందఱఁ బ్రోవు భవత్ప్రపన్నులన్. ౧౨౨౫
తే ధర్మచారిణి మాకుఁ గ♦ర్తవ్య మైన, కార్య మెంతియుఁ గలిగియు ♦ గహన మైన
యీబిలంబునఁ జిక్కి న♦హేతువునను, జలుప లేమైతి మేమియు ♦ సత్య మమ్మ.
కం.అనవుడు దీనిం జొచ్చియుఁ, దనువులతోఁ బోక యనఁగఁ ♦ దలఁతు నసాధ్యం
బని కావున నియమతపం,బున పెంపున నుద్ధరింతు ♦ మూయుఁడు గన్నుల్.
కం.అనిమీలితలోచను లై, చనుట యశక్యం బనంగ ♦ సర్వప్లవగుల్
కనులఁ మూసిరి కరములఁ, బెనుబిలముఁ దరించుకాంక్ష ♦ జేరెము వాఱున్.
తే హస్తరుద్ధాననములఁ గీ♦శాలి నెల్ల, నిమిషమున నుద్ధరించి యా♦నియశీల
వారి నూరార్చి యిది వింధ్య♦ధారిణీధ్ర, మిదియె ప్రస్రవణం బను♦పృథుధరం బు.
కం.వనచరులారా! యది యే, వననిధి మీకెల్ల శుభము ♦ వఱలుత నేనున్
జనియెద భవనంబున కని, చనియె స్వయంప్రభయు నాత్త♦సదనంబునకున్. ౧౨౩౦
కం.ఘోరతరంగాభీల మ,పారం బభిగర్జితంబు ♦ నరుణాలయమున్
ఘోరం బగుసాగరమున్, వీరవరుల్ విస్మయమున ♦ వీక్షించి రటన్. ౧౨౩౧

అంగదుఁడు గడువు మీఱినందులకు విచారపడుట.

చం.విలసితపుష్పభారపృథి♦వీరుహసంచయవింధ్యపాదస
త్తలమునఁ గూరుచుండి కపి♦దండము పూచినతీఁగెలం గడుం
బొలిచినమాళవావనిజ♦ము ల్గని డాసె వసంతవేళ యం
చలుకు వహించి నేలఁ బడె ♦ నయ్యెడ నవ్వనిదేశకాల మై. ౧౨౩౭

తే. అపుడు సింహావమస్కంధుఁ ♦ డతులవీర్య,రాయతభుజుండు ప్రాజ్ఞుండు ♦నైనయంగ
దుండు వృద్ధుల శిష్టుల ♦ దండఁజేరి, యిట్టు లను వారినూరార్చి ♦ హితము దోప.

చం. వెడలితి మిందఱుం బ్లవగ♦వీరవరేణ్యనిశాసనంబునన్
గడచనె మాస మొండు బిల♦గహ్వరమందు నెఱుంగ రొక్కఁగున్
గడఁగితి మాశ్వినంబునను ♦ గాలముసంఖ్య యతీత మైచనెన్
నుడువుఁడు మీఁదికార్యమును ♦ నూల్కొన మీరలు నీతికోవిదుల్. ౧౩౫

ఉ నమ్మినబంట్లు మీరు నిజ♦నాథహితాచరణుల్ సమస్తకా
ర్యమ్ములు దీర్ప నేర్పరులు ♦ ఖ్యాతపరాక్రమయుక్తులుం గదా
యమ్మెయి రాజనాజ్ఞ మెయి ♦ నందఱు వెల్వడి తీర్పఁ రామకృ
త్యమ్మును నన్ బురస్సరుఁగ ♦ నానటఁ జేసితి రింత చేసియున్. ౧౩౬

కం అకృతాస్థల మై మరలిన, శకలీకృతు లగుదు మేల ♦ శంకింపఁగ దీ
వ్రకరజసందేశముఁ జే,యక యెన్నఁడు మనఁగ నోపు ♦ హాయిగఁ జెపుఁడా.

కం.పోయెను నియమితకాలము, చేయంగల దేది లేదు ♦ చేష్టడి మనముల్
బ్రాయోపవేశ మొక్కటి, చేయం దగునదిగఁ దోఁచెఁ ♦ చిత్తమునందున్.౧౩౮

అంగదుఁడు భేదోపాయోక్తులు వచించుట.

చం.ఇనసుతుఁడో స్వభావమున♦నే కడుఁదీక్ష్ణుఁడు, తాన యిప్డు రా
జును నయి యున్నవాఁడు, నృప♦సుంసరివార్త యెఱుంగ లేక పో
యిన నపరాధమున్ దలఁచి ♦ హింస యొనర్చు, టమింపఁ డేమియున్
గనుక సుయుక్త మిచ్చటనె ♦ కాలము దీఱుట యంచు నెంచెదన్. ౧౩౯

కం.మన మెల్ల మరలి పోయిన, ధనదారసుతాలయాది♦తతి వీడ్వడఁ జం
పును ఘోరమరణ మచటికిఁ,జని చచ్చుటకంటె నిండె ♦ సమయుట మేలౌ.౧౩౯

తే. యూవరాజ్యంబు నా కిచ్చి♦నట్టివాఁడు
భానుజుఁడుగాఁడు సద్గుణ♦భద్రుఁ డైన
రామభద్రుండు, పూర్వనై♦రంబుఁ దలఁచి
సమయ మిపు డబ్బఁ గపిరాజ ♦ చంపు నన్ను ౧౪౦

కం.జీవించియుండువఱకు కగు,నానటఁ గనఁగ నేల ♦ నామిత్రంబుల్
గావునఁ బుణ్యద మగుపా,రావారముఁ గోరుదమనను ♦ బ్రాణము విడుతున్. ౧౪౧

కం.అని తారానుతుఁ డాడిన,విని శాఖామృగవరేణ్య♦వితతులు దుఃఖం
బునఁ బొగులుచు నాతనితో, ననె నిట్టులు లోనఁ గరుణ ♦ యలముకొనంగన్.

కపు లంగదువాక్యంబుల నామోదించుట.

చం.ఇనసుతుఁడున్ స్వభావమున♦నే కడునుగ్రుఁడు రామభద్రుఁ డో
తనప్రియురాలిమీఁదిమమ♦తం దపియించెడివాఁడు కాన సీ

తను బొడకాన కేగినను ♦ దథ్యము రామునిఁ బ్రీతుఁ జేయఁగా
వనజహితాత్మసంభవుఁ డవశ్యము నింపఱఁ జంపుఁ గ్రూరుఁ డై ౧౭౪౩
కం.అపరాధు లైనవారలు, నృపు డాయఁగ రాదు సీత ♦ నెమకి దొరకినఁ
గపిరాజుఁ గనఁగఁ బోదము, విపరీతం బైనయమునిఁ♦వేష్టింబునకున్. ౧౭౪౪
చం.అనుడు భయార్దితావనిరు♦హోటులవాక్యము లాలకించి యి
ట్లనియెను దానుఁ జేటికి మ♦హావ్యధ నొందెద రీబిలంబునం
దుస వసియింత మియ్యది ను♦దుర్గము నిర్ఝరవృక్షభోజ్యపా
వనవనవేయకంబు భయ♦వార్త వినంబడ దెట్లు చూచినన్. ౧౭౪౫
కం.అందు మన ముంటిమేని వు,రందరుఁడే♦ గాక కీశ♦రాజేనియు సం
క్రందననిభకౌసల్యా,నందనుఁ డే♦ జెనక లేఁడు ♦ నగచరులారా! ౧౭౪౬
కం.అనిపడువాక్యంబులకు ను,సంగత మగుతారువచన♦సరణిని విని యే
భంగిని గీ డొదవదొ య,బ్భంగియ తగు నను చు హనులు పలుకన్. ౧౭౪౭

హనుమంతుఁ డంగదుని సమాటఁ.

కం.తారానందనతోఁ బుత్ర, దారాధిపతేజుఁ డైన♦త ము వ్యా
హారింపఁగ నంగదుచే, నారాజ్యము హృత మ్ము టంచు ♦ హనుమ్ము దలంచెన్.
కం.పదునాలుగుగుణములు నెని,మిదియంగము లనుదుశుద్ధ♦మేధయు బలసం
పద నలువిధములు గలఁ డని, మది వాలితనూజు, నెఱిఁగె ♦ మరుదాత్మజుఁడున్.
తే. శుక్లపక్షాదిఁ గాంతిచే ♦ సొబగు మీఱు, చంద్రుఁ డన బలవిక్రమ♦సాంద్ర తేజ
ములను నభివృద్ధి గనువాని ♦ బలమునందు, జనకతుల్యుని బుద్ధిని ♦ శక్రగురుని
తే శుక్రనీతిని వినునట్టి♦శ్రేష్ఠబోధ
దారుపల్కులనిపుణు శ్రేష్ఠ ♦ దాత్తు వాని
సకల శాస్త్రవిశారదు ♦ స్వామికార్య
మునఁ బరిశ్రాంతు సూనూస్సు ♦ మొనసి హనుమ. ౧౭౫౧
తే. వానరులలోన వారిలో ♦ వారిలోకు ను
పాయముల నాలుగిటను మూఁ♦డనయుపాయ
మును బ్రయోగించి భేదింపు ♦ పుట్టఁ జేసి
వారిలో వారు భేదించి ♦ పలుకు చుండ. ౧౭౫౨
కం.కోపోపాయసమన్విత, మాపలుకుల భీషణముగ ♦ నంగదునకు భీ
త్యాపాదకుఁ డై గంధవ,హాపత్యము పలికి మతియు ♦ నను నాతనితోన్. ౧౭౫౩
శా.తారానందన! తండ్రికంటెఁ గడు యు♦ద్ధక్రీడ విన్నాణివి
భారం బాకపిరాజ్య మంతయు వహిం♦ప న్నేర్తువుం దండ్రియ

ట్లూరక్ యోజన సేయు మీకపులు నిత్యం బస్థిరస్థాంతగుల్
దారాత్మీయులఁ బాసి నిన్ని చట నేఁలా నొల్లు రెల్లప్పుడున్. ౧౨౫౪
చం. ఏదుటన చెప్పెదఁ వినుమ ♦ యెట్లు సుహోత్రుఁడు జాంబవంతుఁడుఁ
విదితముగాఁగ నీలుఁడును ♦ వీడరొ సూర్యజు నట్ల నేనునుఁ
వదలను, సామదానగుణ♦వర్గముచేతను దండపద్ధతిఁ
గొదగొని యైన వీరలను ♦ గూర్చుకొనంగను జాల వేమిటన్. ౧౨౫౫
కం. బలహీనుతోడఁ బగ గొని, బలవంతుఁడు బ్రదుకఁ గలఁడు ♦ వాలితనూజా!
యిల బ్రదుకవాంఛ గలిగిన, బలహీనుఁడు బలియుతోడఁ ♦ బగ గొనఁ దగునే?
ఉ. చెప్పఁగ వింటి నిప్పుడు వ♦సింపఁగ వచ్చు బిలంబులోన మే
లొప్పఁగ నంచు లక్ష్మణుని♦యుగ్రశరంబుల కిద్ది లక్ష్యమే?
యెప్పుడొ కూల్పఁడే? పవి సు♦రేంద్రుఁ డలంతిపనిఁ ఘటించెఁ దా
గుప్పి శరాళి లక్ష్మ [illegible]ఁ బెక్కఁడె దీని దొప్పగన్. ౧౨౫౬
కం. కులిశాశనిసన్నిభ [illegible]రముల నేని చీల్చు ♦ గురుతీక్ష్ణశరం
బులు గలవు పెక్క [illegible]కుదీపకుఁ డగునుమిత్ర♦కొమరునియొద్దన్. ౧౨౫౭
కం. బిలమున నుండితి వేనియు, బలమునఁ బినతండ్రితోడఁ ♦ బగ గొని తేనిఁ
నిలునక కృతనిశ్చయు లై, వెలఁ చనుదు రెల్లకపులు ♦ విమలమనీషా! ౧౨౫౮
కం. ఆలుం బిడ్డలఁ దలఁచుచుఁ, జాలఁగ నాఁకట దినంబు ♦ శ్రమపడుచును దుఃఖాలయశయ్యల వనరుచు, వాలిసుతా! నిన్నుఁ గపులు ♦ వదలెదరు సుమీ.
కం. హితకాము లైనబంధులు, హితులుఁ నిను విడిచి పోవ ♦ నెత్తినభీతిఁ
మతిచెడి వణఁకెవ్వ సఁదా, గతికి వణఁకుతృణముకంటెఁ ♦ గడులాఘవ మై.
కం. స్వామిక్రియావిముఖు నిను, భీమంబు దురాసదంబు ♦ వేగాన్వీత మా
సౌమిత్రిశరస్తోమం, బేమిటికి వధింపకుండు ♦ నెంచుము నిన్నున్. ౧౨౬౨
ఉ. రమ్ము వినీతి మాబడిని ♦ రాజ్యమునఁ నిను నిల్పు నానుపూ
ర్వ్యమ్ముగ నీపితృవ్యుఁడు భ♦వద్ధితకాముఁడుధర్మకాముఁడుఁ
జుమ్ము దృఢవ్రతుండు కడు♦శుద్ధుఁడు సత్యప్రతిజ్ఞుఁ డొట న
న్నమ్ము మొకప్డు డైన నిను ♦ నాశ మొనర్పఁడు సూర్యపుత్రుఁడున్. ౧౨౬3
కం. నీతల్లియందు మిగులం, బ్రీతి గలుగువాఁడు తన్ను ♦మిత్తము జీవో
పేతుండును సంతానా, పేతుఁడు యువరాజ యచటి ♦ కేగుట యొప్పున్. ౧౨౬౪

అంగదుఁడు సుగ్రీవగుణముల నిందించుట.

తే. అనవుడును గంధవహసుతు♦వినయయుతము
రాజనక్యారయుతము ధ♦ర్మ్యంబు నైన

పలుకు లాలించి వచియించె ♦ వాలితనయుఁ
డాత్మగత మెల్ల నాపన♦గాధిపుసకు. ౧౨౬౫

ఉ. స్థైర్యము నాత్మమానసిక♦శౌచము నార్జవ మానృశంస్యముఁ
ధైర్యము విక్రమంబుఁ గపి♦నాయకుచట్లను లేమి వింతయే?
యార్యను జీవయుక్తుఁ డగు♦నగ్రజభార్యను మాతృతుల్యఁ దాఁ
గార్యము కా డటం చనక ♦ కైకొనువాఁ డెటువంటినీచుఁ డో. ౧౨౬౬

కం. వెలుపల వైరులు దాఁకిన, నిలువుము నీ వనుచు నన్న ♦ నిలిపినఁ దా నే
బిలముఖము సూసినాతఁడు, తలఁపుము దెలియం గలండె ♦ ధర్మపథంబున్.

కం. పాణిం బాణిని వైచి ప్ర,మాణము గొని పనియుఁ దీర్చి ♦ మహిఁ తాత్ముఁడు దాఁ
బ్రాణముఁ గాచిన నట్టియ,రీణసుతిఁ బసఁ జెఁ దెవరి♦కృత మతఁ డెఱుఁగున్.

తే. అవనిజాతను వెనక వ♦నాటసమితిఁ, బంపుటయు లక్ష్మణుని భీతి♦వలనఁ గాని
ధర్మలోపభయంబును ♦ దాల్చి కాదు, తలఁచుఁ నే యిట్టివాఁ డెందు ♦ ధీర్మవిధము.

కం. చలచిత్తుఁడు స్మృతిహీనుఁడు, కలుషాత్ముఁడు కృతిముఁ దెలియఁ ♦ గానఁడు వానిఁ
గులజుఁడు బ్రదుకఁగ నాశం,గలయాయ్యఁ డెవండు నమ్ముఁ♦గలలో నైనన్. ౧౨౬౦

తే గుణముకలవాఁడు గాని ని♦ర్గుణుఁడు గాని
భూత్రకుని రాజ్యమున నిల్పఁ ♦ బోలుఁ గాక
నైరితనయుండు నగుననన్నఁ ♦ బ్రాణయుక్తి
నీరజాప్తసుతుం డేల ♦ నిలుపువాఁడు. ౧౨౬౧

ఉ. నెల్లడి చేసితిఁ హృదయ♦వీథిని గల్గినమంత్ర మెల్ల నీ
దెల్లము సాపరాధుఁడను ♦ దీనుఁడ శక్తియులేని వాఁడ నే
నల్లపురంబులో ననద♦యట్లయి యుండఁగ నెట్లు నేర్తు? న
ద్వల్లభుఁడుఁ రిహాస్యవిధి ♦ బద్ధుని దండితుఁ జేయు న న్నెఱిఁగిన్. ౧౨౬౨

తే. క్రూరుఁడును వంచకుఁడు దయా♦దూరుఁ డితఁడు
రాజ్యకారణమున నన్ను ♦ బ్రదుకనీఁడు
బంధనాత్మక మగుఘోరా♦బాధకంటె
వేగతుల మేలు స్రాయోపా♦వేశనంబు. ౧౨౬౩

కం. హరినరులారా యింట్లకు, నరుగంగా నెచ్చు మీకు ♦ నానతి యిడితిఁ
బురి కేను రాను నిందే, మరణముఁ గాంచుటయె భద్ర♦మార్గము నాకున్. ౧౨౬౪

కం శుభబలయుక్తుల రఘువుల, నభివాదనపూర్వికముగ ♦ నడిగితి ననుఁడే
ప్రభు నుగ్రీవుఁ బితృవ్యుని, నభివాదనపూర్వికముగ ♦ నడిగితి ననుఁడీ. ౧౨౬౫

కం. మామాత రుమాదేవిని, నేమంబా యనుచుఁ బ్రశ్న♦సేయుం డల్లో
మామాతను దారను మీ, రోమఱుఁ దుఃఖానలాది♦సుతిక్తుల గరుఁగన్. ౧౨౬౬

తే. నాదుజనని సహజముగ ♦ నందను నెడఁ
బ్రీతి గలయది తనపతి♦కై తపించు
సదియు సచ్ఛీల నామృతి ♦ నాలకించి
మడియుట నిజంబు దా నెట్లు ♦ మనఁగఁగలము. ౧౭౭౭

అంగదాదులు ప్రాయోపవేశంబు సేయుట.

కం. అని వృద్ధుల కెల్లను దా, వినయంబున మ్రొక్కి దర్భ♦వితతులపై రో
దన మొనరించుచుఁ గడుచు, ర్నుఁడై భూస్థలిని గపికు♦మారుఁడు పండెన్.
ఉ. ఆర్తిని వానిపాటుఁ గని ♦ హా యని కన్నుల నీరుగాఁ బ్రవై
కర్తను దూఱుచుఁ శతమ♦ఖప్రభవుం గొనియాడుచుం బురా
వర్తనముల్ గణించుచును ♦ బ్రాయము గోరుచుఁ గీశకోటి త
ద్భర్తను జుట్టి యూతనిమ♦తంబు నెఱింగి జలంబు నంటుచున్. ౧౭౭౮
తే. అంబునిధియుత్తరంపుదీ♦రంబునందు
దక్షిణాగ్రము ల్లె యొప్పు♦దర్భలంచుఁ
బ్రాఙ్ముఖంబుగఁ గూర్చుండి ♦ ప్రాప్తమరణ
మగుట మే లని చింతించి ♦ యగచరాళి. ౧౭౮౦

తే రామవనవాసమును దశ♦రథునిమృతియు, నలజనస్థానవధము జ♦టాయువధము
భూమిజాహరణము శక్ర♦పుత్రునిహతి, రామకోపంబు వానర♦స్తోమభయము.
కం. తలఁచుచును బేరెలుంగున, విలపింపఁగ శైలనిభక♦పిప్రవరతతుల్
జలదంబు లుఱుమఁ బ్రతిరవ,ముల నిడుగతి సగుహ పుగుచు♦మొరసెఁ గడియున్.

సంపాతి యంగదాదులఁ జూచుట.

ఉ. ఏతలమందుఁ గీశచయ ♦ మిట్లు మృతీచ్ఛ వసించె నాస్థలిఁ
ఖ్యాతబలప్రతాపుఁడు జ♦టాయువునన్న సుదీర్ఘజీవి సం
పాతి యసంగ గృధ్రపతి ♦ పర్వతకందరవాసి చేరి సం
ప్రీతిని వచ్చి యిట్లనియె ♦ హృష్టమనస్కత నుల్లసిల్లుచున్. ౧౭౮౩
కం. పైనంబు ప్రాణికోటికిఁ, గావించును రక్ష దగిన♦గతిఁ గానఁ గదా
యీనిధిఁ జిరకాలమునకు, నానంకకుఁ దెచ్చి యిచ్చె ♦ నవ్యాశనమున్. ౧౭౮౪
కం. వనచరవరులను నొక్కొ,క్కనిఁగఁ దినదినముఁ దిందుఁ ♦ గ్రమముగ వీరల్
గన మరణం బనఁగా విని, హనుమకు నుద్విగ్నుఁ డైన♦యంగదుఁ డనియెన్.
సీ. భక్ష్యలుబ్ధం బైన♦పక్షిని గంటివే, సీతాపదేశంబు♦చేత యముఁడె
ప్లవగమండలికి ♦ పాయంబుఁ గావింప, నిచ్చోటి కీగతి ♦ నేగుదెంచె

శ్రీరాముకార్యంబుఁ ♦ జేసినయది లేదు, రాజాజ్ఞ మనము దీ♦ర్పఁగను లేదు
ఇంతలోఁ జనుదెంచె ♦ నీసహాయంబు, కపికోటి కెల్ల నా♦కస్మికముగ
తే. నవనికన్యకకును బ్రియం♦బారఁ గూర్చి,గా జటాయువు చేసిన♦కార్య మెల్ల
వింటిమే కద మన మెల్లఁ ♦ బిదప నట్టి,భంగి మన కెల్ల నిప్పుడు ♦ ప్రాప్తమయ్యె.
తే. స్నేహదయలను మనలె ♦ జీవకోటు, లహహ పశుపక్షిజాత్యాదు ♦ లైన వేఱు
వేఱఁదమయంతశ్రీరఘు♦వీరునకును,బ్రియముఁగా వించుఁ బ్రాణముల్ ♦విడిచియైన.
తే అవనిజాపతి కుపకార ♦ మాచరింప
ధర్మవిదుఁడు జటాయువు ♦ తనువు దొఱఁగి
ప్రియము గావించె గాఁ దె యా♦రీతి మనము
గాసిఁబడినార మారాము♦కార్యమునకు. ౧౨౮౪
కం.కాంతారంబుల నన్నిటఁ, గాంతామణి వెదకి వెదకి ♦ కాసము మతి జీ
వాంతంబును బ్రా ప్తించెను, జింతింపఁగ నేల మృతికి ♦ సిద్ధుల మగుటన్.౧౨౮౫
కం.ఖండితుఁ డై రావణుచే, భండనమున నీల్గి పరసు♦పర మేగె ఖగేం
ద్రుండు కపినాథభయము, క్తుం డయి ధన్యుం డతండె ♦ కువలయమందున్.౧౨౮౦
తే. దశరథేశుండు దా మృత్యు♦వశమఁ గనుట
బుద్ధివికన్యక నసుర హా♦రించుకతనఁ
గృధ్రరాజు జటాయువు ♦ మృతుఁడు నగుటఁ
బ్లవగులకు జీవసంశయా♦పద ఘటిల్లె. ౧౨౮౧
శా.శ్లోకన్యామణిశోక రాఘవవిభుఁడుక్ ♦ సౌమిత్రియుం గానకె
రాకల్ రాఘవతేప్రభౌణమున సు♦గ్రీవాగ్రహం డిట్టిటుల్
శ్రీకాకుత్స్థకులోత్తమున్ విబుధవై♦రిన్యాతములో మాఱఁటుల్
క్లేకేయీవరదాన కారణమునం ♦ గాఁగల్గె నీకష్టములో. ౧౨౮౨

సంపాతి యుంగిదాపితులతో భాషించుట.

కం ధరణీపతితులు కపులు స,కరుణం బగుపాలితనయ♦కథితకథ వినఁ
గురుచలితమతి ఖగేశుఁడు, పరితాపకరంబు గాఁగ ♦ బలికెఁ వారిన్. ౧౨౮3
ఉ. ఎన్నిదినాలకో వినితి ♦ నియ్యెడఁ దమ్ముని పేరు, ప్రాణముల్
కన్నప్రియుండు వాఁడు, కడుఁ ♦ గంపిలె నాహృదయంబు తెవ్వెఁగ
విన్నను, దండకా దనుజ♦వీరున కాతని కేల యుర్ధ? మా
పన్నత యెట్లు గల్గె? నది ♦ పల్కెద వెవ్వఁడ వీవు వానరా? ౧౨౮౪
కం.గిరినుండి నన్ను దింపఁగ, బరమమలిక్ వేఁడువాఁడ ♦ బలియుఁడు తమ్ముం
డుసుగుణజ్ఞుం డాతని,పరిత్తున వినఁగఁగల్గెఁ ♦ బలునాళ్ల కిటన్. ౧౨౮౫

కం సీతా పతిజనకుం డగు,శ్రోతలపతి దశరథుండు ♦ సఖుఁ డెట్లయ్యెన్
నాతమ్మునకును జెపుఁడా, భ్యాశయశోధన్యులారి ♦ కాంక్షింతు విసన్. ౧౨౯౬
కం.ఖరకరుఖరకరిములఁ గపి,నరులారా! నేను దగ్ధసత్ప్రుఁడ నగుటఁ
గిరి డిగ్గఁజాల నన్నుం, బెరిమం గొనిపోండు మీస♦మీసమున కనన్. ౧౨౯౭

అంగదుఁడు సంపాతికిఁ దమవృత్తాంతమును జెప్పుట.

కం.గొదకొనుదుఃఖంబున గ,ద్గదికిం దడఁబడెడి గ్రద్ద♦గళరినము వినిఁ
బది నన్ను రైరి తద్భీ,తిదక్కర్మంబునకుఁ గఫలు ♦ దిగు లుదయింపన్. ౧౨౯౮
తే. మనల నెల్లరి భక్షించు ♦ మాన దిదియుఁ, గాన వల దని కొందఱుకపులు పలుకఁ
జావ నాయత్తపడియును ♦ జపు పి దేల?, యరిగి వేగంబ ధన్యుల ♦ మగుట తగఁదె.
చం.అని చని దాని నెత్తికొని ♦ యద్రిని డింపఁగఁ గొంచ అంగదుం
డనియెను దానితోఁ విను వి♦హంగమవల్లభ! స్వర్ణగర్భశో
నెనయులేముఖేంద్రుఁ డల♦బుద్ధిరజుం డనువిక్రమాఢ్యుఁ డా
యనకును బుత్రులిర్వురు మ♦హాశుబలుల్ గల రుగ్రవిక్రమ.ల్. ౧౩౦౦
కం.వాలియు సుగ్రీవుం డన,వాలియ నాతండ్రి యతఁడు ♦ వర్ణింతుఁ డయ్యెన్
వాలినవిక్రమమునఁ గా,ర్యాళు లనేకములు నిలిపి ♦ యద్భుతరీతిన్. ౧౩౦౧
చం.సకలజగత్ప్రభుండు రఘు♦చంద్రముఁ డాజిసుప్తుండు రాముఁ డ
త్యకలుషనర్తనుండు తన♦దారను దమ్మునిఁ గూడి తండ్రియా
జ్ఞకు బదు లాడ నోడి కడు♦న్యాయ్యవిషిష్టుఁడు గాన ఘోరదం
ఎక నడతెంచి చొచ్చె; వికట♦క్రియుఁ డౌ దశకంఠుఁ డయ్యెడన్ ౧౩౦౨
కం వాసు జనస్థానమున ని,హారిము సలుపంగ రాము♦నంగిసను బలా
ఢ్యాకారంబుగఁ గొని చనఁగా, శ్రీరాముని జనకుసఖుఁడు ♦ గృధ్రేశుండున్ ౧౩౦౩
తే. అగుజటాయువు రాముని♦మగువఁ జూచి
యామె విడిపింపఁ గోరి మే♦ఘాధ్వమునను
జనెడిరావణుఁ దాఁకి త♦త్కృందనంబుఁ
గూల్చి ధరమీఁద నిలిపె న♦క్కువలయాక్షి. ౧౩౦౪
కం వెండియుఁ బోరునెడఁ శ్రాం,తుండును వృద్ధుండు నౌట ♦ దోపాటునిచే
ఖండితపక్షుం డై పడె, భండనమున నిట్లు విహగ♦పతి మరణింపన్. ౧౩౦౫
తే. జానకీభర్త యాతని ♦ సంస్కరించి, యుత్తమం బైనగతి గూర్చి ♦ హస్తఁ జేసె
నాదుపినతండ్రి సుగ్రీవ♦నాముతోడ, సఖ్య మొనరించి చంపె నా♦జనకుఁ బీడ.
కం నాతండ్రితోడ సచివో,పేతుం డయి గొడగొడఁ వ♦హింపఁ బితృవ్యుం
డాతరశిశులుఁ దు వాలిఁ బ,రేతుం గావించి రాజ్య ♦ మిచ్చె హితునకున్. ౧౩౦౭

కం వానరపతిసుగ్రీవుఁ డనూనవిభుత్వోపేతమ్ ♦ నొంది మహీజ
గాసఁగ మముఁ బంచెను రా,మానుమసీ మేము నచట ♦ నచట నెవకుమనన్

కం.తిరిగితిమి కాని భాస్కరు,కరముల రాశ్మిలాను జూడఁ ♦ గాననిధరిత్రి
ధరణిజఁ గానమ దండకఁ, జరియించును హెచ్చరికను ♦ సతి నెమకెకి చోన్.

కం.అజ్ఞానశైంబున ధ, ర్మజ్ఞా! విన్నతము బిలమ్ము ♦ మహిగతము మయ
ప్రజ్ఞారచితముఁ జొరఁగా,నాజ్ఞయిసినమాన మరిగె ♦ నచట నె మాకున్. ౧౩౧౦

కం.రాజాజ్ఞాబద్ధుల మీ,యోజం గడు వెల్లఁ జనియె ♦ నూరక చనిరిక్
మాజీవంబులు దక్కవు, రాజితమతి! దానఁ జేసి ♦ స్రాయము గనుటల్. ౧౩౧౧

కం.రామునకును గపినేతకు, సౌమిత్రికిఁ గినుక పుట్టఁ ♦ జలిపితి మేనిక్
మామేనుల నును ఱుండదు, నామాటనిజంబు గృధ్ర♦నాథా! యనినన్. ౧౩౧౨

సంపాతి కపులతో జటాయువు తనతమ్ముఁ డని చెప్పుట.

సీ. స్రాయోపవిష్టు లై ♦ ప్లవగులు దీరు లై, కన్నీళ్లిఁ బోఁ దమ♦కథ నచింప
సంపాతియును మహా♦స్వనమున ని ట్లను, రావణుచేత ని♦ర్గ్రహుఁ డైన
యట్లు మీ రనినజ♦టాయువు నాతమ్ముఁ, డతనిపాటును విని ♦ యనుజయప్లు
సైఁచెద దగ్ధప♦క్షతను వార్ధకమునఁ, బగ దీర్చుకొనుసంత♦బలము లేమి

తే. వృత్రవధ పూర్వమునఁ బ్రవ♦ర్షిల్లు చుండ, నన్నదమ్ముల మాత్మజ♦వాతిశయము
దెలియ ననోన్యవిజిగీష ♦ దివికి నెగసి, చండకరమండలము డాయఁ♦జనఁగఁ దివిరి.

కం.వలయము లేర్పడఁ దిరుగుచు, జలధరమార్గమున మేము ♦ చనుచో రవియుఁ
దలమీఁదికి రా సరిగా, నలజడిఁబడెఁ దమ్ము డంత ♦ నను రాగమునన్ ౧౩౧౪

కం.ఆతని నాపక్షంబుల,చేతం గప్పితిని గాని ♦ చిత్రాంశుమయూ
ఖాతతరోచులఁ గమరుట,నాతనురుహాస్త్రగము వింధ్య♦నగమునఁ బడితిన్.౧౩౧౫

కం.నే నిచ్చట వసియించుట,చే నాయనుజాతువార్త ♦ చెపిఁ బడదయ్యెన్
నా సతనిఁ గాంచి తారా,నూనుం డి ట్లను జటాయు♦సోదరుఁ డెనన్ ౧౩౧౬.

కం.నా వాక్కుచ్చిస దంతయు, నీవును వినియుండు గాఁడ ♦ యెటికిఁగతి వీనిన్
ధీనర్దిస్తుఁ డగురావణు,నావాసము దవ్వో దాపో ♦ యాడు మి టన్నన్. ౧౩౧౭

కం.తన కనుఁగూపం బగుగతి, సనచరితతికిన్ ముదంబు ♦ వర్ధిల్ల నియ
వినుఁడీ శౌర్యవిహీనుం,డను గ్రద్దను దగ్ధపక్షుఁ♦డను నే నయ్యున్.

సంపాతి కపులకు రావణునునికిఁ జెప్పుట.

సీ. రామకార్యం బిది ♦ ప్రథమకర్తవ్య మా,కార్య మైనను వార్ధ♦కమునఁ జేసి
బలము జీర్ణించెను ♦ శ్రోణముల్ శిథిలముల్, గాన మిక్కిలి చేయ ♦ లేను గాని

మాటమాత్రము తోడుపాటు గావించెద, నెఱుఁగుదు వితలాది ♦ యెల్లలోక
ములును ద్రివిక్రమమూర్తి యై విష్ణుండు, జగములఁ గొలచిన♦చంద మెల్ల
తే॥ నిర్జరాళికి రాక్షసనిచయములకు, నైనసంగ్రామవిధముల ♦ నమృతమునకు
గాఁగ సంభోధిఁ ద్రచ్చినక్రమము నేను, జక్క నెఱుఁగుదు కాంతారచారులార!
ఉ॥ కంటిని రావణానుజుఁడు ♦ క్రొన్ని పోఁగ మింట నొక్కవా
ల్గంటిని భ్రాతృపుంజెలిని ♦ గస్రసమస్తవిభూషణాంచిత
గంటను బొమ్మలమ్ దొరల ♦ గాత్రవిభూనన మాచరించుచుఁ
గెంటుచు మేనిసొమ్ములను ♦ గీడ్పడి యున్నత్రిలోకసుందరిన్. ౧౩౨౦
కం॥ ధరణిధరాగ్రంబున భా,స్కరుకాంతియొ కాక నీల♦జలనస్తటి
ద్వరమో యన నారమణీ,నరకౌశేయంబు జైత్య♦వరుపై వఱలెన్. ౧౩౨౧
కం॥ రామా యని లక్ష్మణ యని, యీమానిని యేడ్చెఁ గాన ♦ నామెయె సీతా
భామ యని తలఁతుఁ జెప్పెద, నామనుజాశనునినిలయ ♦ మాలింప రయా. ౧౩౨౨
కం॥ బొరసుఁడు విశ్రవునకున్, గౌరీవల్లభునిమిత్రు♦నకుఁ దమ్ముండఁ
బేరను రావణుఁడు మహం, బొరఁగ వసియించు లంక ♦ యనునగరమునన్. ౧౩౨౩
కం॥ జలధిని నూతామడలో, గల దొకద్వీపంబు విశ్వ♦కర్మకృతం బై
చెలువం బయి యదియే చుఁడి, యిల లంక యనంగ రాక్ష♦సేశ్వరపురియున్.
తే॥ పసిఁడివాకిండ్లు బంగారు♦పంచటపుఁగు, లమరి రవినర్ణప్రస♦మాపృత మయి
తేనరుఁ దప్పురి రావణాం♦తఃపురమున, క్షితిజ యనరుచు నుండు ర♦క్కెసలు గాన.
తే॥ జలధి తనకు సగర్భగా ♦ నాగరమున, నొక్కశేశమోజనము పోన ♦ నుండు లంక
దక్షిణంబుగ నటు చని ♦ రాక్ష సేంద్రుఁ, జూచి ఫలసిద్ధిఁ గని రండు ♦ శూరులార!
కం॥ త్వర సేయుఁడు మీరలు మీ,గురుతిరివిక్రమముఁ జూపఁ ♦ గుజచరులారా!
పరికింప జ్ఞానదృష్టిన్, మరలెద రీరెల్ల ఫలిత♦మహితాగ్నికు లై. ౧౩౨౮
సీ॥ ధాన్యంబుఁ దినుఖ♦లతులు కుళింగాది,నక్షుల కెల్లను ♦ బ్రధమగతియు
అనసీయుమాభవంబు ♦ లగుఫలాదులు దిను,వాయసంబులకు ద్వి♦తీయగతియుఁ
గ్రొంచకురరభాస♦గతి మూఁడవది యగు, నాల్గనగతియు శ్వే♦నంబులకును
గర్భల కైనవ♦గతి గల్గు బలవీర్య,యౌవనశాలిచ♦క్రాంగములకు
తే॥ నాఱవది గతి వైనతే♦యముల కవుల,నైన తేయునిసంతతి ♦ వార మేము
ఇచట నుండియ సీత లం♦కేశుఁ గందుఁ, గలదు సౌవర్ణదివ్యాక్షి♦బలము మాకు.
కం॥ నైసర్గిక బలమునఁ దిను,గ్రాసము వీర్యంబుచేతఁ ♦ గనుఁగొందు మనా
యాసంబుగ యోజనశత, మోసాధుగుణాఢ్యులార ♦ యుత్తములారా! ౧౩౩౯

కం.దూరమున నుండుదానిని, జేరం జని తినుట మాకు ♦ సిద్ధం బయ్యెఁ
ధారిణిఁ దమపాదంబుల,చేయునఁ గలవానిఁ గోల్తు ♦ చీరి భుజించున్. ౧౩౩౦

కం గర్విష్ఠ మగుకార్యంబును, బర్ష్మాగ్రుఖువైరి చేసె ♦ బలిముఖులారా!
యర్హంబుగ మద్భాతృని,బర్హణమున కయ్యెడుఁ భ♦నత్కృతి ప్రతిగన్. ౧౩౩౧

కం.రోయుఁడు జలనిధి దాఁటును,పాయము వనధిం దరించి ♦ యవనీసుత మీ
రాయెడఁ గని ధర్మ్యులు రై,జే యని కిష్కింధ మరిలఁ ♦ జేరుఁడు సరిగన్. ౧౩౩౨

చం.వననిధి నేను నీళ్లు విడు♦ఁక నిలయుఁ మృతిఁ గూరినట్టి నా
యనుజున కీవు తోయనిధి♦యంతికసీమను ఘన్ను జేర్చుఁడీ
యనఁ గపు లట్లు చేసి పతి♦గాధిపుఁ గ్రమ్మఱఁ దెచ్చి తోల్లికిఁ
తిని నట నిల్పి రాఘుఘుని♦దేవియుఁ వంత మెఱుంగవచ్చుటన్ ౧౩౩౩

జాంబవంతునితో సంపాతి సీతాహృత్తాంతము జెప్పుట

కం.సంపాతివాక్సుధారస,సంపాతంబునను మిగుల ♦ సకలకపుల్ హ
ర్షింపఁగ భల్లుకనాథుం, డింపెసఁగఁగ లేచి యనియె ♦ గృధ్రేశునకున్. ౧౩౩౪

ఉ. ఎక్కడ నుండు సీత? సతి ♦ నెవ్వరు చూచిరి? హర్త రాక్షసుం
డెక్కడివాఁడు? సర్వము ఖ♦గేశ్వర! తెల్పి వలీముఖాళికిఁ
దిక్కయి స్రోవుమీ; రఘుప♦తిప్రకటస్వరుతుల్య బాణముల్
మ్రుక్కడి యెన్వో డొక్కొ మది♦లోఁ దలపోయఁ డొకింత లేనిచోటున్. ౧౩౩౫

కం.అనవుడు సీతాహృతి నే, వినినవిధము వళ్ళ తెఱఁగు ♦ వికచాంబుజలో
చన యుండుతావు మరలఁ, వినిచెద విన రయ్య సకగ♦వీరవరేణ్యుల్. ౧౩౩౬

కం.తెక్కలు విఱుగుట దీనత, నిక్కొండన యుండనాఁడ ♦ నిట్టిఁడ నాపై
నెక్కొనుభక్తి సుపర్వ్వం, డక్కఱి గొని భక్తిఁ గూర్చు ♦ నాశ్రమఁ డగుటన్.

కం.అతికాముము గంధర్వుల, కతివేలం బైనకోప ♦ సహిచయములకుఁ
అతిభయము మృగంబులకును, నతిమాత్రపుఖుత్తు మాకు ♦ నగచరులారా!

సీ. అటు లౌట నొక్కనాఁ ♦ డాహారకాంక్షి నై, యాఁకట నే నెంతో ♦ యటమటింప
నర్కుఁ డేగిన వెనక ♦ నామిషహీనుఁ డై, నాపుత్రకుఁడు నాదు♦దాపుఁ జేర
వృద్ధులు కోపస♦మృద్ధులు గావునఁ, బదరితి వానిఁ బి♦పాసకతన
నాతండు నన్ను స♦మాధానపఱిచి మ, హేంద్రాద్రి నరికట్టి ♦ యేను వనధి

తే. సత్త్వచయమును గుంపు లై ♦ పనెడి త్రోవ
నాఁగి తల వ్రేలఁగా వైచి ♦ తూఁగుచుండి
కంటి భిన్నాంజనాద్రినీ♦కాశుఁ డొకఁడు
కొంచుఁ జన సూర్యసమతేజఁ ♦ గొమిరె నొకఁ డె. ౧౩౩౯

కం ఓరంబు దొరికె ననీ మతి, నారఁగఁ గృతనిశ్చయుండ♦ నైతిని వాఁడుఁ
గోరె ననుఁ దెరు వొసంగఁగ, సారమతీ! నవినయముగ♦ సరి పొ మ్మంటిన్.౧౩౪౦

కం. హేయగుణుఁడైనఁ దన్నుం, దాయం జని వేఁడఁ జంపఁ♦ దలకొనఁ డనఁగా
నాయట్టియాతఁ డిస్సీ, చేయునె యటువంటిపనిని♦ జిరంజీవివరా! ౧౩౪౧

కం తనతేజంబున గగనమె, కొనిపోయెడి నేమొ యనఁగ♦ గొబ్బున వాఁడుం
జనె ఖచరులు ననుఁ గనుఁగొని, యని రిన్నా! బ్రతికి తీ వ♦హో భాగ్యమునన్.

కం ఎట్టెట్టో చనె నతఁ డి,ప్పట్టున సతితోడ; నీకు♦ భద్రం బీక నం
చిట్టు వచింపఁగ నాతని,పుట్టువుఁ గథ నడుగ సిద్ధ♦పూగం బనియెన్. ౧౩౪౩

ఉ. ఆతఁడు రావణాఖ్యుఁ, డసు♦రావళి కెల్ల విభుండు, జానకిఁ
సీతను రాముభార్య నవి♦నీతి బలాత్కృతిఁ గొంచుఁ బాతెడిఁ
భీతిని, రామలక్ష్మణులఁ♦ బేరొక్కొని యేడ్చుచు భ్రష్టభూష యై
జాతమహోవ్యథం బడెడి♦చారువిలోచన సీత యౌఁ జుమీ. ౧౩౪౪

కం అని యని రనుచునుగాలము,చని వచ్చిననాసుతుండు♦ సకలము నొడిపెఁ
వినియును నిది యసురునిపైఁ, జని శక్తిని జూప మనసు♦ చాలద నాకున్. ౧౩౪౫

కం. తెక్కలు విఱిగినపక్షిని, నెక్కరణిని దేని నైన♦ నేటు సేయుదు? నే
వాక్కును బుద్ధియు గుణమును, దక్కుట మీశక్తి కగువి♦ధఁబు నచింతున్.౧౩౪౬

సీ. ఎది రాముకార్యంబొ♦ యది నాదుకార్యంబు, సత్య మియ్యది, లేదు♦ సందియంబు
మీరలు బలియురు♦ మేధావులును గపి,పతిచేతఁ బంపంగఁ♦ బడినవారు
సమరంబునను దురా♦సదులరు సురల కేఁ, రామలక్ష్మణులనా♦రాచవితతి
ముజ్జగంబులఁ బట్టి♦ నజ్జ నజ్జగఁ జేయ,నైన రక్షింపఁగ♦నైనఁ జాలు

తే. సలువ తేజంబు గలఁడు ద♦శాస్యుఁ డైనఁ గడుసమర్థులు మీకు దు♦మ్మరము లేదు
జాగిఁ కేటికి బుద్ధిని♦శ్చయము తగును, బనుల వెనుదీయ రెపుడు మీ♦వంటిఘనులు.

సంపాతి నిశాకరబుషితోఁ దనకు నైనసంభాషణంబుఁ జెప్పుట.

కం. అనివానరసంఘంబులు, దనుఁ జుట్టఁగ నున్న వాలి♦తనయుం గనుమ్
జనితప్రత్యయమతి యై, యనియెను సంపాతి మతియు♦ హార్షం బెసఁగన్. ౧౩౪౮

సీ. సద్దు చేయక మీరు♦ శాఖామృగములార!, వినుఁడు సీతోదంత♦ మనుచుఁ బలికి
యంగదుతోడ ని♦ట్లనియె నీవింధ్యంబు శిఖరంబునను రవి♦సెగకు దగ్ధ
పక్షుండ నై మూర్ఛ♦ బడియుండి యిరుమూఁడు,దినము లాపిమ్మటఁ♦ దెల్విరాఁగ
నలుదిక్కులను జూడఁ♦ దెలియ రా దొక్కటి, చక్కఁగ మతిచూడ♦ సాగరంబు

తే. శైలతటినీసరస్సులు♦ జలధివేల, గోచరింపఁగఁ గందర♦కూటయుతము
నజలపక్షిగజాకీర్ణ♦ మైనగతి, నాబ్ధిశీర్షస్థ మిగి వింధ్య♦ మనుచుఁ దోఁచె. ౧౩౪౯

కం.మును పిచట నిశాకరుఁ డను,మునియొక్కఁడు తపము ఘోర♦ముగఁ గావించెఁ
జనె నెనిమిదివే లేఁడులు, జననుతుఁ డాతండు చేరి ♦ స్వర్గామంబున్, ౧౩౫౦

సీ. ఆఋుషీశ్వరుఁడు నా♦యనుజుని నన్నును, గడుమచ్చికను జేసి ♦ గారవించు
కతన నాతనిఁ జూడఁ ♦ గాంక్ష దలిర్పఁగ, నెగ్గడు దిగ్గు డై ♦ యెంతయేని
వాఁడిమొన ల్గల♦పరుసపుదర్భల, యనసికి విషమవిం♦ధ్యాద్రి నుండి
దిగి గాసిమై నెక్కి ♦ బుగులువాసనగల్గి, పూచనిశాచని♦భూరుహాంబు ,

తే. లేక భాసిల్లు నమ్మని♦లోకచంద్రు,నాశ్రమాంతికమున నొక్క♦యగమునీడ
విశ్రమించితి మునిరాక ♦ వేచి యతఁడు, వచ్చె నీరాడి యుత్తర♦వదనుఁ డగుచు.

ఉ. ధాతను బ్రాణికోటివలెఁ ♦ దాపసవర్యుని వ్యాఘ్రసింహసం
వ్రాతసరీసృపాహిసృమ♦రంబులు నర్మిలి వెంట నంటుచుఁ
జ్మోతులవల్లభుండు నిజ♦సౌధముఁ జేర నమాత్యపంక్తియ
ట్లాతఁడు లోని కేగ నవి ♦ యన్నియు స్వేచ్ఛఁ జనె న్గుబంబునన్. ౧౩౫౭

ఉ. అమ్మని నన్నుఁ జూచిప్రమ♦దాతిశయంబున లోనఁ జొచ్చియుఁ
గ్రమ్మఱి కొంతసేపటికె ♦ నన్నుఁ గనుంగొని యగ్నిదగ్ధవ
ఋమ్ములు మేన గాయములు ♦ గల్గుట నిన్గుఱుతింపఁ జాలఁ బూ
ర్వమ్మున గృధ్రములు గలవు ♦ వాయుజనమ్ములు గ్రద్దతేఁడు లై. ౧౩౫౩

ఉ. భ్రాతలు కామగూపగులు ♦ వారలలోపలఁ బెద్ద యైనసం
పాతిపి నీవు, నీయనుఁగు♦భ్రాత జటాయువు, మానుషాకృతిఁ
స్నేహమతిఁ మదంఘ్రియుగ♦సేవ యొనర్పు మ, నీకు తెక్క లే
హేతువుచేతఁ గూలెఁ?గత ♦ మెయ్యది? శిక్ష యొనర్చె నేఁ డొకో? ౧౩౫౪

←→ సంపాతి తనకు తెక్కలు గాలినవిధము నిశాకరునితోఁ జెప్పుట. ←→

సీ. అనవుడు ని ట్లంటి ♦ నలజడిచేతను, వ్రణబాధ సిగ్గున ♦ వ్యాకులేంద్రి
యుండ నే నగుటఁ బ్రత్యు♦త్తర మీఁజాల, గర్వాంధతను బరా♦క్రమము తెలియఁ
గోరి కైలాసాద్రి♦కూటస్థు లగుఋషి,వర్యులసన్నిధి ♦ సూర్యబింబ
మస్తాద్రిఁ జేరెడు♦నంతలో దానిని, జేరఁగఁ బన్నిద♦మ్మారఁ బలికి

తే. యొక్కపరి మింటి కెగసి మే ♦ ముక్కు మెఱసి
వింటఁ జనుచుండ నగరముల్ ♦ వేఱువేఱు
బండికండ్లంత లై కానఁ♦బడియె నచట
నచట విన నయ్యె వాద్యబ్ర♦హ్మస్వరములు. ౧౩౫౫

కం.రంగుగ లోహితవాస,స్సంగత లగునంగనలను ♦ సంగీతకళా
సంగలఁ గనుఁగొనుచును జే,రం గలిగితి మిర్వురమును ♦ రవిమార్గంబున్. ౧౩౫౬

సీ. అచ్చట నుండి మే ♦ మాలోకనము సేయఁ, బచ్చికపట్టయ్యె ♦ వనతలంబు
కొండల నిండిన ♦ కుతలంబు గులకఱాల్, నెఱుప మఱింగిన ♦ నేల యయ్యె
నాపగావృత మగు ♦ నవని నూల్పోగులు, చుట్టినచెం డయి ♦ చూడ నయ్యె
మిహిరాద్రి వింధ్యంబు ♦ మేరువు మహర్వున, నాగంబులట్లు కా ♦ నంగఁ బడియె

తే. మేనఁ జెమ్మట దుఃఖంబు ♦ మానసమునఁ
గలిగె గిరగిర తిరిగెను ♦ గన్నదోయి
యామ్య మిది పశ్చిమం బిది ♦ యనుచు దిక్కు
దెలియ దయ్యెను శూన్య మై ♦ దెసలు దోఁచె. ౬౩౫౭

కం. లయసమయశిఖిశిఖాసం, చయములు నిర్దగ్ధ మైన ♦ జగములచందం
బయి తోఁచె లోకమంతయు, సయకోపదవర్తి మాకు ♦ నట నుండి కనన్. ౬౩౫౮

చం. కనుఁగొన సాధనంబు లగు ♦ కన్నులు దిగ్భ్రమఁ బొంది యుండుటఁ
మనమును వ్యాకులంపడియె ♦ మానక మేము దృఢప్రయత్నతఁ
గను లొకయింత విచ్చి గ్రహ ♦ కాంతునిసంకఁ గసంగ భాస్కరుం
డును ధరణీప్రమాణము తఁ ♦ నుం గొనియుండుట గంటి మంతటన్. ౬౩౫౯

చం. ఒకపలుకైనఁ జెప్పకయె ♦ యుర్వికి డొల్లె జటాయు నయ్యెడఁ
జకచక నేను వచ్చి యను ♦ జాతునిఁ గప్పితి నాదు తెక్కలఁ
దెకలను వానిదేహ మటు ♦ చెక్కు చెమర్పఁ గాని యెట్లొ తి
గ్మకరమరీచిదీధితులఁ ♦ గాలెను నాయెఱుకల్ తృణంబునన్. ౬౩౬౦

కం. అతఁడు జనస్థానంబునఁ, బతితుం డయి యుండు ననుచు ♦ భావించితి నీ
క్షితిధరమున నేఁ బడితిఁ, గతి చెడి యొక మొద్దు వోలె ♦ గమరుట తెక్కల్.

కం. తమ్ముండును తెక్కలు రా, జ్యమ్ము పరాక్రమము పోవ ♦ సర్వగతుల జీ
వమ్మేల నిలుప నని యచ, లమ్ముననుండి యిలఁబడఁ ద ♦ లంచితిఁ జావన్. ౬౩౬౨

నిశాకరుఁడు సంపాతికి తెక్కలు మొలచు నుపాయంబుఁ జెప్పుట.

చం. అని వినిపించి యేడ్చుటయు ♦ ధ్యాన మొనర్చి ముహూర్త మాత్రపో
ధనుఁ డనె నీకుఁ గ్రమ్మఱి ఛ ♦ దమ్ములు గల్గెడి వెండి స్తత్త్వముల్
గనులును విక్రమంబు తో ♦ లిలాగున లబ్ధము లౌను జుమ్ము, నే
వినితిఁ బురాణమం దొకభ ♦ విష్యముఁ గంటిఁ దపోబలంబునన్. ౬౩౬౩

సీ. ఇక్ష్వాకునందనుం ♦ డిల మించు దశరథుం, డనుభూమిభర్త యా ♦ తని సుతుండు
ప్రకటతేజుఁడు రామ ♦ భద్రుండు జనియించు, నాతండు జనకవా ♦ క్యానుసారి
యయి లక్ష్మణుం డను ♦ ననుజునితో నర, ణ్యాళిఁ జరింపఁగ ♦ సతనిభార్య
దానవేంద్రుఁడు జన ♦ స్థానంబునందుండి, హరియించి యామె కా ♦ హారములను

తే. నాశ చూపును గాని యూ♦యతులసాధ్వి, తాఁక దొక్కటి యేని ని♦తాంతదుఃఖ
పగ్నయై యంత [నిగ్రహ♦మండలికిని, దుర్లభం బగునమృత మిం♦ద్రుం డొసంగు.

ఉ. దానిని నింద్రజిత్తు పని ♦ తత్త్వ మెఱింగి తదన్న మందు నా
స్త్రానుత యగ్రభాగమును ♦ గైకొని ప్రాణముతోడ నుండినన్
గాని యమర్త్యభావమును ♦ గాంచినఁ గాని సలక్ష్మణుండు నా
ప్రాణవిభుండు రాముఁ క♦టంచును భూస్థలి నుంచు భక్తిమై.][1] ౧౩౬౫

కం. రాముని దూతలు క్రోఁతులు, వామాక్షిని వెదకి కొనుచు ♦ పచ్చెద రిటకున్
భూమిజ వృత్తాంతము శా,ఖామృగములకున్ వచింపఁ ♦ గలుగు శుభంబుల్.

కం. ఎందును బో వలవదు నీ,విం దుండుము హీన మైన♦యిట్టిదశను నీ
వెం దరుగఁ గలవు? తెక్కలఁ, బొందెన విట దేశకాల♦ము లెదురు గనన్.

తే. నీకు తెక్కలు మొలపింప ♦ నేర్తుఁ గాని
యిపుడ యటు సేయఁగా నుత్స♦హింప నైతి
భువనహిత మైన కార్యంబు ♦ బూని నీవు
పతగపుంగవ చేయంగ ♦ వలసి యుంట. ౧౩౬౮

కం. సురనరునకు మునులకు భూ,సురవరులకు నిగ్రహులకు ♦ సుహితచరితు లొ
ధరణీపరసంచనులకుఁ, గమప్రియము నీవు సేయఁ♦గా వలయుఁ జుమీ. ౧౩౬౯

తే. మహితకీర్తుల రామల♦క్ష్మణులఁ జూడఁ, గలదు కొండంతయాశయుఁ ♦ గాని యంత
కాల ముర్వీని గాయుంబుఁ ♦ గాచి యుండఁ, బ్రతమొల్లఁగ గానఁ ద్య♦జింతు మేను.

సంపాతికి నూరు తెక్కలు మొలచుట

సీ. అని పెక్కుగతులఁ ద♦త్పోగ్నకర్మ్మనుఁ డెంతో, నన్ను నాశ్వాసించి ♦ సన్నుతించి
పొ మ్మని చెప్పి తాఁ ♦ బోయె లోనికినంత, సీకొండమీఁదికి ♦ నెట్లొ మెల్ల
నెక్కి యందుండి నే ♦ నెదురు చూచుచు నున్న,వాఁడ మీరాక ♦ ప్లవగులారా!
యెనిమిది వే లేండ్లు ♦ చనియె నే నోర్చుమో, గాలదేశంబులఁ ♦ గాచి యుంటిఁ

తే. వపసినుడి సమ్మి యాతండు ♦ విపుల విడిచి, దివికి నేగిన నేనును ♦ ధృతి దొఱంగి
పెక్కువిధములఁ జింతచే ♦ స్రుక్కి స్రుక్కి, కాల్పఁబడుచున్నవాఁడ దుఃఖంబుచేత.

సీ. చొప్పునా యంచును ♦ జతసంబుఁ గావింతు, మానివాక్యంబున ♦ మరలుచుందు
నేమి జీవన మని ♦ యెన్నుదు మునిబుద్ధి, తిమిరంపుదివియ ♦ యై తెల్వి నిచ్చు
రావణు నెఱుఁగుట ♦ రామకాంతను నేల, కావ నై తని పుత్రు ♦ గర్వాంధు
దశరథు నెయ్యంబుఁ ♦ దలఁచి యైనను నొంటి, నేఁ చ్చసీతను గావ ♦ నెంచఁ డయ్యె

తే. నేమిపుత్త్రుండ టంచును ♦ నెంచు చుందు, ననుచు నీకీర్తి సంపాతి ♦ యగచరాళి
కెల్లఁ దనకథఁ జెప్పుంగ ♦నింతలోనఁ,గపులు చూచుచు నుండ తె♦క్కలును మొలచె

[1] [కుండలీకరణ మైనభాగము ప్రక్షిప్తము.]

చం.అరుణరుచిఁ వెలుంగుగఱు ♦ ల ట్లుదయింపఁగఁ బొల్చుమేనిఁ దా
నరుణనుతుండు చూచుకొని ♦ హర్షవికాసమనస్కుఁ డై నిశా
కరమహిమంబుచేత నెఱి♦కల్ మొలదెంచెను వెండి కంటిరే
పరువపువేళఁ గల్గుబల♦పౌరుషముల్ గల వంచుఁ దోఁచెడిన్. ౧౩౨౩

ఉ. ఎన్నివిధంబులఁ నెమకుఁ ♦ డీరు ధరాసుత నిప్డు నాకు ను
త్పన్నము లైనతెక్కలవి♦ధంబుఁ గనంగను విశ్వసింప నా
నన్నవఁగాను గన్గొనుట ♦ యూహ్య మొసంగుఁడు మింటిత్రోవ వే
గోన్నతి మున్నువోలెఁ జన ♦ నోపుదునో పరికింపఁ గోరెదన్. ౧౩౨౪

కం.అని చన ముద మొదవఁగ న,న్వనచారులు సంప్రల♦బ్ధపౌరుషు లగుచుఁ
జనకజ రోయఁగ నభిజి, త్తనుమూర్తము వేచి చనిరి ♦ యవనిజ దెసకై. ౧౩౨౫

వానరులు సముద్రతీరంబుఁ జేరుట.

ఉ. ఈగతి రావణక్షయము ♦ న్మృధ్రము చెప్పఁగ నాలకించి యు
ద్వేగము దక్కి యెల్లపృథి♦వీరుహచారివరేణ్యు లంత నా
భోగముదంబునం గెరలి ♦ పొంగుచు గంతులు నైచుచుఁ మహో
భాగను జూచుకోరిక న♦పాంపతితీరముఁ జేరి యయ్యెడన్. ౧౩౨౬

తే. అన్నిజగములఁ ప్రతిబింబ ♦ మనఁగ నొప్పు, దక్షిణాంబుధి యుత్తర♦తటముఁ జేరి
సారబలులందు సన్ని వే♦శంబు చేసి, పాఱఁజూచిన మెయి గగు♦ర్వాటు పొదల.

సీ. ఆస్యములఁ విచ్చి మ♦హాకాయములు దాల్చి, చరియించువికృశంపు♦సృగ్వ్వచయము
లమరఁ బరంగస♦మాకులం బయి యొండు, స్థలమున నిద్రిం చు♦చండముగను
నొండెడఁ గ్రీడించు♦నొప్పిరంబును గాంచి,నుతియొక్కచో గిరి♦మాత్రమయిన
వారిచేఁ దనరారి ♦ పాతాళతలవర్తి, దాన వేంద్రులచేతఁ ♦ దటమటించి

తే. వారిదాధ్వమువోలె దు♦ష్పార మగుచు, రోమహర్షవ మైన నీ♦ర్వాహిఁ గాంచి
చింతలకుఁ జిక్కి యిఁక నేమి ♦ నేయవచ్చు, దీని నెట్టులు దరియింపఁ ♦ దీరుననుచు.

కం.ఘన మగుభయమున దుఃఖం,బునఁ గట్టు పడంగఁ గీశ♦పుంజము తారా
తనయుఁడు మతిమంతుం డి, ట్లనియెఁ వారలకు ధైర్య ♦ మాత్మల నిలువన్.

చం.వలదు విషాదముం గొనఁగ ♦ నాపరిదోషము దుర్విషాద మూ
బలితపు గృధ్రపన్నగము ♦ బాలునిఁ జంపెఁగీతిఁ బూరుషుఁ
నిలుగఁగఁ జేయు దుఃఖము వ♦నీచరులార! పరాక్రమంబు వే
ళ్ల వెతఁ గూరుఁ ద్రున క♦లబ్ధము పో పురుషార్థ మేదియున్. ౧౩౨౯

ఉ. రే యిటు లేగ వానరవ♦రేణ్యులు వాలిజుఁ జుట్టి కొల్వఁగా
నాయనఘుండు నిర్జరస♦మావృతవానవుమాడ్కిఁ బొల్చుచుఁ

జేయఁగలట్టికార్యమును ♦ జింతననేసె; నెవండు చాలుఁ దా
రేయసమీరణాత్మజులు ♦ ద్రిక్కఁగ నాకపిసేన సిల్పఁగన్. ౧౩౮౧

అంగదుఁడు కపుల సముద్రంబు దాఁటఁ బ్రేరించుట.

కం.హరివృద్ధులఁ దక్కుచమూ,వరులం గని యూఱడిలఁగ ♦ వాలితనూజుం
డురుమతి నర్థవదుక్తులఁ, బరమముదం బెనఁగ నిట్లు ♦ పలికెఁ గరిమన్. ౧౩౮౨

సీ. ఏమహాతేజుఁడో ♦ యీసాగరము దాఁటు, శైలాటపతి సత్త్వ♦సంఘుఁ జేయు
నేమహాబలుఁడొ నూ♦ఱామడ లంఘించి, ప్లవగులభయ మెల్లఁ ♦ బాపనోపు
నెవ్వనిమహిమచే ♦ నిటనుండి చని యింట, నాలుబిడ్డలఁ గూడి ♦ యలరఁ గలుగు
నెవ్వనికరుణచే ♦ నెలమి సుగ్రీవుని, రామలక్ష్మణులఁ జే♦రంగఁ గలమొ

తే. యట్టిసామర్థ్యమును గల♦వారివరుండు, సాగరంబును లంఘింపఁ ♦ జాలువాఁడు
గలిగె నేనియు నీసైన్య♦కాండములకు, నభయదక్షిణ నొసఁగుత ♦ మాశుగతిని.

కం.అని తారాతనయుఁడు వ,ల్కిన నొక్కండేని సేనఁ ♦ గిమ్మనఁ డయ్యెఁ
వనచరవాహిని యించుక,యును గదలక మెదల కున్న ♦ యువరా జనియెన్.

చం.బలియురలోన శ్రేష్ఠులగు ♦ బాఢపరాక్రమకీర్తనీయులుఁ
విలసితసత్కులీనులరు ♦ విశ్రుతకార్యధురంధరత్వసం
కలితనమస్యులుం గద న♦గౌకనులార! చనంగరానితా
వులు ధర లేవు మీకు నెటు♦పోయిన నేసమయంబునందునేన్. ౧౩౮౩

తే. కావునను మీరు కీశాగ్ర♦గణ్యులారి!, యెవ్వ రెవ్వరు జలనిధి ♦ నెంతదవ్వఁ
దాఁటఁ గలవారొ మీశక్తిఁ ♦ దలఁచి చెప్పుఁ, డనిన నాతసి కనిరి న♦నాటవరులు.

అంగదునితోఁ గపులు వారివారి లంఘనశక్తిఁ జెప్పుట.

కం.గవయ గవాక్ష నుమేణులు, ద్వివిదుఁడు మైందుండు గజుఁడు ♦ విధిసంభవ్యుఁడుఁ
జవశాలి గంధమాదనుఁ, డవితథవిక్రముఁడు శరభుఁ ♦ డనిరి ప్లవంగమన్ ౧౩౮౪

సీ. పదియోజనంబులు ♦ వార్ధి దాఁటుదు నంచుఁ, బలికెఁగజుం డను♦ప్లవగవరుఁడు
ఇరువదియామడ ♦ యరుగఁ జాలుదు నని, యనియె గవాక్షుండు ♦ హర్షమునను
ముప్పదామడ దాఁట♦మొసయుదు నంచును,గవయుండువాక్రుచ్చెఁ♦గడిమిమెఱయ
నలువదామడ దాఁట ♦ ♦నలవు నాకగు నని, శరభుండు పల్కె ♦ నుత్సాహి యగుచు

తే. నేఁబదామడ తరియింతు ♦ నే నటంచు,గంధమాదనుఁ డనియె ని♦ష్కంపమతిని
మైందుఁ డనునాతఁ డర్వదా♦మడ తరింప, నుత్సహించెద నని పల్కె ♦ నుల్లసిలఁగ.

కం.డెబ్బదియామడ ద్వివిదుఁడు, నిబ్బరముగఁ దాను దాఁట ♦ నేర్తు ననఁగఁ బె
న్నుబ్బున నుమేణుఁ డెనుబది, గొబ్బున లంఘింతు ననుచుఁ ♦ గొదుకక పలికెన్.

సీ. అంతటఁ దన్తర్క♦టావళి నెల్లను, దగురీతిఁ బల్కి♦ వృద్ధతముఁ డైన
జాంబవంతుఁడు పల్కు♦ శాఖామృగములారా!,గతివిక్రమము కొంత♦గలిగి యుంటిఁ

గాని పూర్వం బిడ్డ ♦ కడుముదుకఁడ నైతిఁ, బ్రాఁ ప్ర మగుట
నది యటు లుండుఁ గా ♦ కర్కి-నంశజులును, నర్క-జుండును దను♦యాత్మలందు
తే. నీనుహాకార్యమును మన ♦ మెట్టులేని, చేయఁగలవార మని విశ్వ♦సించినారు
కాన దీని నుపేక్షింపఁ ♦ గాదు నాకుఁ, గాలభేదాన నిప్పటి♦కడిమిఁ దలఁప ౧౩౯౦

ఉ. తొంబదియాఁడుఁల్ చనఁగ ♦ దోర్బలశక్తియెసంగు నంచుఁ జి
త్తంబునఁ దోఁచె నాగమున♦దార్ఢ్యము యింతియ కాదు సుండు పూ
ర్వంబు మహాబలేంద్రుఁడు స♦నం బొనరింపఁ ద్రివిక్రమావతా
రంబున నొప్పువిష్ణువును ♦ ప్రస్ఫుట నేను బ్రదర్శనించిలిన్. ౧౩౯౧

ఉ. యౌవనవేళ నప్రతిమ ♦ మైనబలంబు జనంబు గల్గెనా
కావయ సెల్లఁ జెల్లె, ముది ♦ యాసహిలెక్క, గమనంబు మంద మై
చేనయుఁ బోసెఁ, గాన నెటు♦చేసిన నింతకు మించి వాఁడిమైఁ
బోవఁగఁజాల, దాన ఫల♦ముం గనిపింపవ, యేమి సేయుదున్. ౧౩౯౨

కం.అనవుడు భల్లూకాధిపుఁ, గొనయాడుచు ననియె వాలి♦కొడు కిటు నే యో
జనశతము దాఁట నేర్తును, ఘనశక్తిని మరలి రాఁగఁ♦గలనో లేనో. ౧౩౯౩

ఉ. నా విని జాంబవంతుఁడు న♦నాటనచేర్యా! త్వదీయశక్తి సం
భావిత మెంత కైన విను♦మా శత మైన సహస్ర మైనను
బోనఁగనోప్త వాసుషెణ♦బోయి జనంబు ర క్షియింపఁగన్
లావు రహించు నీకు, నయి♦పక్ సరిగా దగు నీకుఁ జేయఁగన్. ౧౩౯౪

చం.ఘనిగొనువాఁడు చేఁతనిఁ ♦ బంపఁగఁ జెల్లదు భృత్యకోటికిఁ
బనిగొన నీకుఁ జెల్లుఁ బని♦వారల వీరిలఁ బంపి నాయనా!
వనచరకోటి కింతటికి ♦ న్వామివి నీ వగుట న్నిరంతరం
బును గము రక్షణీయుఁడవు ♦ పూనిక మాకుఁ గళత్రముం బలెన్. ౧౩౯౫

కం.నేనలకు నెల్ల సధిపతి, మానక రక్షింపుఁ డిందు♦మహార్యవ యిదొ
గాన నిను మేము గావం,గా నగుఁ గా కొంటిఁ బంప♦గా సర్వత్రబే. ౧౩౯౬

ఉ. అంతియ కాక కార్యమున ♦ కంతకు మూలము నీవ, యస్మదు
త్యంతము సర్వమూలమును ♦ నావటఁ గాన నటంచు నీతి భా
మింతురు కార్యకోవిదులు ♦ చెట్టునమూలము లెస్స యున్నచో
నెంతయుఁ గల్గుఁగాదె ప్లవ♦గేశ్వర! దారుఫలప్రసూనముల్. ౧౩౯౭

చం.అనఘ సుధీనుధీరతల ♦ శాకర మై తగునీవు కార్యసా
ధనమున కెల్ల మూలమవు ♦ తధ్యపరాక్రను మాగురుండవుఁ

వనచరలోకనాథ గురు♦వర్యతనూజుఁడ వట్టు లాట ని
న్నమునొని కార్యము ల్సలుప ♦ నూఁగొనువారము చూ కుమారకా. ౧౩౯౮
కం.అనవుడుఁ దారాతనయుం, డను నేఁ బోకున్న నెవ్వఁ ♦ డరుగఁగ నోపున్
మనలోఁ గావున మనకుం, జనుఁ బో ప్రాయోపవేశ♦సంస్థితి[1] మరలన్. ౧౩౯౯
చం.హరిపతియూనతిం జలుప ♦ కయ్యెడ కేగిన మేనితోడ నుం
టరిది ఖరాంశుసూనుఁడు స♦నుస్థు డనున్గ్రహనిగ్రహంబులఁ
బూరిగొను నిందఱఁ గడువు ♦ పుచ్చియు వ్యక్థుల మాఁచుఁ బోన నే
కిరణిని గార్య మొండుగతి ♦ గాదొ నచింపుము నీవ తద్విధన్. ౧౪౦౦
తే అనిన భల్లూకలోకేశుఁ ♦ డనియె వాలి
తనయుతోఁ నీపునికార్య♦మునకుఁ గొఱఁత
గలుగ నేరదు నుమి కార్య♦కరుని నిపుఁడు
ప్రభుతనూభన! ప్రోత్సాహ♦పఱుచువాఁడ. ౧౪౦౧
కం.అని ప్లవగేంద్రుఁడు ప్లవగేం,ద్రుని లంఘన కేళికోవి♦దుని నేకాంతం
బున హోయిగఁ గూర్చుండిన,హనుమం బ్రోత్సాహపఱుప ♦ నారంభించెన్. ౧౪౦౨

జాంబవంతుఁడు హనుమంతునిఁ బ్రోత్సాహపఱుచుట.

కం.ఏమియుఁ జేయఁగఁ దోఁపక, మోములు దైన్యంబు వ్రేల ♦ మురి దొఱఁగినశా
ఖామృగసహస్రములఁ గని, ధీమంతుఁడు వాయుతనయు ♦ దృష్టించి యనున్.
ఉ. ప్రాకటసర్వశాస్త్రరచణ! ♦ వానరవీరవర్య! పావనీ!
యేకత మిట్లు మౌనము వ♦హించి రమించుచు మాట లాడ వే
లా? కమలాప్తసూనునకు ♦ నారసుఁ వీరులకుఁ బలంబునఁ
బీకునఁ దేజనం బుసుఁడు ♦ నీ వవు దెంతయు నెంచి చూచినన్. ౧౪౦౪
సీ. వినతాతనూజుండు ♦ విదితమహాబలుం, డాకశ్యపుని సుతుం ♦ డంజనాత
కాంతుండు గరుత్మాల♦మంతుండు నీరధిఁ, బొముల హరియించి ♦ పఱచు చుండ
నెన్ని మాఱులొ కంటి ♦ సన్నీడజేంద్రుని,పక్షంబులకుఁ గల♦బలము జవము
నీబాహులకుఁ గల్గు ♦ నిక్కంబు వానికి, వీసమం తైనను ♦ దీసిపోవు
తే. తేజమున బుద్ధిబలమున ♦ ధృతిని జగతి
నెల్లవారలకంటెను ♦ నెక్కు డీవు
నిన్ను సీవేల యెఱుఁగవు ♦ నిర్మలాత్మ
యేమి కత మిది యోజింపు ♦ మోమహత్మ!

జాంబవంతుఁడు హనుమంతుని జన్మవిధంబుఁ జెప్పుట.

చం.ఇలపయి నంజనాఖ్య జని♦యించెను నచ్చరమిన్న పుంజిక
స్థల యను ఖ్యాతరూప యొక♦శాపముచేతను గీశకాంత యై

[1]సంస్థితి -- మరణము.

యలకపినేత్త కుంజరున ♦ కాత్మజ యై నిజకామితాకృతిక్
గెలివి ధరింప నే ర్పెనసి ♦ కేసరి యన్న పికాంతుపత్నియై. ౧౪౦౬
చం.లలితసుధూప యూవనవి♦లాసిని యాకపికాంత యొక్కనాఁ
డెలమిని మానుషాకృతి వ♦హించి విచిత్రమనోజ్ఞభూష యై
కులుకఁగ మాల్యసంచయము ♦ కోమలచారుదుకూలరమ్య యై
జలదసికాశరోచి యగు♦శైలతటంబున సంచరింపఁగన్. ౧౪౦౭
ఉ. ఘనళినాక్షిరక్తదళ♦మా శుభ పీతదుకూల మప్పుశై
లానిలకారణంబునను ♦ నల్లనఁ బాయుడు నుబ్బగుబ్బలిన్
మా నగునృత్తపీనరస♦మంచితసక్థులు సూక్ష్మమధ్యకాం
తాననముల్ పిఱుందులు శు♦భాకృతియుం గని మోహితాత్ముఁ డై ౧౪౦౮
కం.మారశరాహతి స్రుక్కి స,మీరణుఁ డాసాధ్వీ బోదివి ♦ మేలిభుజములన్
గూరిమిని గౌఁగిలింపఁగ, సారసదళనేత్ర యనియె ♦ సంభ్రాంతమతిన్. ౧౪౦౯
ఉ. ఎవ్వఁడు నాపతివ్రతము ♦ నియ్యెడ నాశముఁ జేయఁ గోరె? నా
సన్నిరిఁబోఁకికిం బవనుఁ ♦ డంగన నీపయిఁ జిత్త ముంచి నే
నివ్విధిఁ గౌఁగిలించితిని ♦ నింతియ నీకొకకీడుఁ గూర్పనో
జవ్వని భీతిలన్ వలదు ♦ స్పర్శనుఁడం జుమి నే యశస్వినీ. ౧౪౧౦
కం.స్లననంబున లంఘనమున, ననలా! మత్సుముఁడు నీకు♦నందనుఁడు మహా
జవనుఁడు పరాక్రమాఢ్యుం, డవితథసత్త్వుండు ప్రాజ్ఞుఁ ♦ డంగన కలుగున్.
కం.ఘనవుడు నీజనయిత్రియు, మనమున ముద మంది యేగి ♦ మహిధరగుహలోఁ
గనియె న్నినుఁ బ్లవగోత్తము,ననుపమయశనీవు నుదయ♦దర్కుని వనిలోన్. ౧౪౧౨
చం.కనుఁగొని యొక్కనాఁడు ఫల♦కాంక్ష దివంబున కుద్గమించి యో
జనములు మూఁడునూర్లు చని ♦ చండక రాతపత్ప్రదేహి నై
నను మది నైనఁ గుందక ది♦నప్రభు డాయఁగవచ్చునీయెడన్
ఘనతరకోప మూని శచి♦కాంతుఁడు వజ్రమునైచె నీవ్వనన్. ౧౪౧౩
కం.ఆమహితవజ్రహతి నీ, వామహనువు భగ్న మగుట ♦ వఱలెను నీకున్
భూమిని హానుమంతుం డను, నామము నీపాటు గని ♦ నం బగుకినుకన్. ౧౪౧౪
కం ఇంచుకయు జగత్ప్రాణుఁడు, సంచారము గొనక యుండె ♦ జగములు మూఁడున్
సంచలిత మయ్యె వేగో,దంచితగతి వచ్చి సురలు ♦ వ్యాకులమతు లై. ౧౪౧౫
చం కినిసినగాడ్పు దేర్చుడును ♦ గీశవరా! నినుఁ గాంచి నీరజా
సనుఁడు వరం బొసంగె దయ ♦ శత్రుములన్ మృతిలేక యుండ, వ
జ్రనిహతినీవు నొవ్వమికి ♦ సంతన మంది మృతిస్వతంత్రతన్
గనికరమార నిచ్చె వెయి♦గన్నులవేలుపుజేఁడు పావనీ! ౧౪౧౬

తే. క్షేపరికి భీమవిక్రమా ♦ క్షేత్రజుఁడవు, మారుతున కారనుండవు ♦ మహిత తేజ
మునను బ్లవనంబసను సరి♦పోలు దీవు, కన్నతండ్రికి నాయనా! ♦ కల్ల గాదు.

ఉ పోయెడి మాకుఁ బ్రాణములు ♦ పుణ్యమతీ మముఁ గావ నయ్య ధై
ర్యాయతదాక్ష్యవిక్రమము♦లందు ఖగేంద్రునిమాఱుమూర్తి వీ
వీయచలాళికాననస♦మేతధరిత్రిఁ ద్రివిక్రమాకృతిఁ
వాయుజ! యిర్వదొక్కపరి ♦ వచ్చితిఁ జుమ్ము ప్రదక్షిణంబుగన్. ౧౪౧౪

కం.అమృతంబుఁ దరుమువేళను, నమరులశాసనముచే మ♦హౌషధిలతలఁ
గమకూర్చితి నాతీఁగెల, నమృతం బుదయించెఁ జుమ్ము ♦ యమితప్రజ్ఞా. ౧౪౧౫

తే కలిగె నా కప్పు డసమాన♦బలము జవము, పోయె నాకాల మెల్లను ♦ బుణ్యశీల
నృద్ధుఁడను మఱి పరిహీన♦విక్రముఁడను, నిప్పు డి ప్పైతిఁ జింతింప ♦ నేమిసలము.

ఉ. ఈ వన సర్వసద్గుణస♦మేతుఁడ వోప్లవగాగ్రణీ! ధరి
లావుస దూరిలంఘనక♦లావిభవంబున నీవ మేటివిఁ;
నీవలె నేగ నేదియును ♦ నేరము భూతచయంబులందు, నే
దీ వెన నీవిజృంభణము♦నేపును జూపఁగదయ్య మారుతీ. ౧౪౧౧

కం లెమ్మా హరిశార్దూలా, యిమ్మహితార్ణవము దాఁటు ♦ మిప్లవగానీ
కమ్ములు యుష్మద్బలవీ,ర్యమ్ములఁ గనుఁగొనెదునాన♦ గ్రాలెఁ జనఘూ. ౧౪౧౨

కం మున్ను త్రివిక్రముపోలిక, సన్నుత మగునీదుశక్తి ♦ సకలముఁ జూపఁ
గన్నారఁ జూడఁ గోరెద, రన్నా కపివరు లుపేక్ష ♦ యర్హమె యనుచున్. ౧౪౧౩

కం బుఱుధవుఁడు పెరరేఁగఁ, నాక్షణమున హనుమ ♦ రేఁగి ♦ హర్షైస్సైన్యముల్
వీ క్షింపఁగ హర్షంబున, నక్షయముగఁ దనదురూప ♦ మప్పుడు పెంచెన్. ౧౪౧౪

జాంబవంతునివాక్యంబుల హనుమంతుఁడు విజృంభించుట.

చం.అలఘున సూతుయోజనము ♦ లంబుధి దాఁట విజృంభమాణుఁ డై
చెలఁగుపరాక్రమాభ్యుదయ♦సిద్ధుఁ బ్రసిద్ధు బ్లవంగనాథుఁ గీ
ర్తులు గని తత్క్షణంబ తమ♦శోకము వీడి ప్రహృష్టచిత్తు లై
కలకలనాదముల్ నలిచి ♦ గంధవహోత్తము సంస్తుతించుచున్. ౧౪౧౫

ఉ. జే యని ముఁ ద్రివిక్రమునిఁ♦జెల్వ వహించి యెసంగినట్టి నా
రాయణు లోకు లెల్లఁ గని♦నట్టులు వానరు లెల్ల విస్మయా
మేయముదంబులం గన స♦మీరనుతుండును మేను వెంచి య
త్యాయతసంప్రవర్ధిత♦లాఘ్యత నల్లల నాడ్చె వాలమున్. ౧౪౧౬

కం గిరిగహ్వరదర్శితకే,సరిఁ బోలి ప్రభంజనాత్మ♦జాతుఁడు రేఁగి
హరివరనుతుఁడై తేజో,విభవం బగుపంపమునను ♦ వెలయఁగఁ జొచ్చెన్.

కం.అప్పుడు పవనజువదనం, బొప్పెసు నెఱ్ఱగను గ్రాఁగి ♦ యుండెడు వెనమున్
దెప్పుచుఁ గణకణ మని పొగ, కప్పినినిస్పుకలకుప్ప ♦ కాంతి రహింపన్. ౧౪౨౮

ఉ గగ్గురుపాటు మేనఁ జెలఁ♦గం గపిమధ్యమునుండి లేచి తా
దిగ్గున వృద్ధకీశులకు ♦ ధీరుఁడు మ్రొక్కి వచించె వీర్యస
మ్యగ్గతిఁ బర్వతాగ్రముల ♦ నైనను జిమ్ము నమేయశౌర్యభా
స్కగ్గగనప్రచారుఁడు సు♦తాశనమిత్రుఁడు శీఘ్రగామియున్ ౧౪౨౯

హనుమంతుఁడు కపులతోఁ దనపరాక్రమంబుఁ దెల్పుట.

ఆ. ప్రబలవేగుఁ డగుప్ర♦భంజనునెఱసపుత్రకుండ సైనన♦భూరికర్మ
మునను నాకు సముఁడు ♦ గనరారు జగములు, నీవు వత్తుఁ దండ్రి♦తోడ వినుఁడు.

సీ. వత్తునా వేమాఱు ♦ హస్తి మి న్నొఱసెడి, తపనీయగిరికిఁ బ్ర♦దక్షిణంబు
ముంతునా సహ్యక♦కాంతారగిరియుక్త,భువిఁ గగోత్థాంబుధి♦పుష్కరములఁ
జిమ్ముమనా మింటి ♦ కెమ్మెగా సక్రయు,గ్వనధి జంఘోరుజ♦వంబుగరిమ
వలగొందునా మింటఁ ♦ బఱతెమ్మగాధిపు, విసతాతనూజుని ♦ వేయిమాఱు

తే లుసయదగ్ధుని నిటనుండి ♦ కదిసి కూడఁ,బొతి యపరాద్రిఁ జేరియూ♦భాస్కరుండు
గ్రుంకకయమున్న యెదురేగి♦కూడునాఁడ, మండు చుండెడిమార్గండ♦మండలంబు

తే. అచటనుండియ ధారుణి ♦ నంటకుండ, వెండి యిచటికి రా నేర్తు ♦ వేగమునను
గగననగోచరములు నెల్లఁ ♦ గడిమిమెఱసి, దాటి పోవంగనేర్తు ను♦త్సాహమునను.

ఉ. ఇంతలు సుక్కలై చెదరఁగ ♦ నీయిలఁ జీల్చునో, సాగరంబు నెం
డింతునో, పర్వతంబులను ♦ నెట్టన చేతులఁ బిండి పిండిగా
దంచునో, నూఁపువేగమున ♦ దారుణనీరధి నాదువెంట ర
ప్పింతునో, యేమి యగుంచితిరి ♦ భీషణకాయుని నాంజనేయునిన్. ౧౪33

ఉ. తివ్వునఁ గ్రీకపోలిక నె♦ఱికిఁ దివి నేఁగ లతాకుజంబులఁ
బువ్వులు చివ్వున నెగసి ♦ పోణిమి నా వెరువెంట వచ్చు చో
నవ్వినువీధిఁ దారకిన♦మాయతమార్గమునట్లు దోఁచెఁగ
వవ్వునఁ జూచుచూపఱకుఁ ♦ దధ్యమునాచనుమార్గ మంతయున్. ౧౪3౪

కం.పై కెగయుచుఁ గ్రిందికి దిగు, చా కాశంబునను వేగ ♦ మురిగెడినన్నున్
వీకాశంబుగ భూతా,నీకంబులు చూడఁ గలవు ♦ నివ్వెఱగొనుచున్. ౧౪3౫

కం.ఆకాశమున మహోంబుద,నీకాశుఁడ నగుచుఁ గప్పి ♦ నింగిని మ్రింగఁ
జేసొన్నగీతిఁ జనఁగ వ,నౌకోవరులార! కనెద ♦ రయ్యా నన్నున్. ౧౪3౬

కం.నడిఁకించుచుఁ బర్వతములు, నుడికించుచు సాగరంబు ♦ నుద్దవిడిఁ నే
నుఁ బెంచుచు మేఘంబుల, గడలిని దరియింతుఁ గనుఁడు ♦ కపిసింహులఁబుల్.

కం.బలమున వేగమున మహా,బలునకు వినతాత్మజునకుఁ ♦ బాటిగ వత్తుఁ
గల రే నాబడి రా గు,న్నలఁ దోడ్తెమ్ము నీవు దక్కఁ ♦ బసు లెవరేనిన్. ౧౪౩౮

తే. మొఱుఁగు మొఱిసినరీతి ని♦మేషమాత్ర, నంబరంబున కెగిరి యా♦లంబ మేది
కడలి దాఁటఁ ద్రివిక్రమా♦కారుఁ డైన, విస్తుభంగిని గ్రాలెద ♦ విస్మయముగ.

కం.వీడుఁడు చింతల ముదముం, గూడుఁడు ప్లవగేంద్రులారి! ♦ కోమలిఁ గాంతుఁ
వీడనిబుద్ధిబలంబునఁ, గీ డొనవదు మనసుచేష్ట ♦ కెరలెడి నట్లుల్. ౧౪౪౦

చం.అనిలశకుంతనాయకస♦మాధికవేగము వేర్మి వేయియో
జనములు నైన దాఁటగను ♦ జాలెద నంచుఁ దలంచెదఁ స్వీకృం
భుని పరమేష్ఠిహాసమునఁ ♦ బొల్చిన యేని సవజ్ర్ర డైన యిం
ద్రునికరమందు నున్నసుధ ♦ దోర్బలశక్తి హరించి తెచ్చెదన్. ౧౪౪౧

కం లంకను బొఁ తగలఁగ నక,లంకగతిం బెటికి వెంట ♦ లాగుకొని చనఁ
బింకమున నేస్తు వని ని,శ్శంకంబుగఁ దోఁచెఁ బ్లవగ♦సత్తములారా! ౧౪౪౨

మ. అని గర్జించెఁభూరితేజుఁ బ్లవగా♦ధ్యక్షుఁ నిరీక్షించి యా
స్వనచారుల్ కడువిస్మయంబున ముదా♦వాప్తిం జెలంగఁ మరు
త్తనయుం గన్గొని జాంబవంతుఁడు జగ♦త్ప్రాణాత్మజా! వీరలో
కనుతా! కేసరిపుత్ర! బంధుజనశో♦కం బార్చి తో నాయనా. ౧౪౪౩

కం.కావున నీమీ ల్లో రెడి,యూనవనచరచక్రవాళ ♦ మెల్లను దమిఁ గా
ర్యావాప్తికిఁ గావింపు శు,భావహముగ నీకు మంగ♦ళాశాసనముల్. ౧౪౪౪

కం తపసులప్రసాదసుహిమం, గపిసృష్టులమతిని గురుల♦కరుణాగరిమఁ
గపివీరలోకనాయక, విప్రులమహార్ణవము దాఁటి ♦ వెలయుము కీర్తిన్. ౧౪౪౫

హనుమదాదులు మహేంద్రాద్రి నెక్కుట.

చం.నిలిచెద మేకపాదమున ♦ నీ వరుదెంచెదుదాక నిందు నీ
బలిముఖయోధయూథముల♦ప్రాణము లెల్లను ద్వీపతంబు లం
చెలమిని బల్క వానరుల ♦ కిట్లనుగాడుపుపట్టి చాలదీ
యిలయు మదీయలంఘనమ♦హిష్ఠ రయంబు నొకింత సైపఁగన్. ౧౪౪౬

సీ. ఆమహేంద్రాద్రిసు♦హాశిఖరంబులు, చటులస్థిరశిలా♦సంకటములు
నానాద్రుమవికీర్ణ♦మానితముల్ ధాతు,నిష్యందకాంతముల్ ♦ నిష్ఠురములు
కావున నవి యోపుఁ ♦ గడలి నూతామడ, దాఁటంగ నేను♦త్సాహ మొప్ప
నాపాదములఘట్ట♦నంబును దాళంగ, నని వానరులతోడ ♦ నద్రి యెక్కి

తే. వివిధనృత్యలతాగుల్మ ♦ వృతము సకల,మృగని మేవితశాద్వలం ♦ బగణితోరు
నిత్యపుష్పఫలద్రువు ♦ నీరపూర,సంకులము సింహశార్దూల♦చరిత మగుచు.

కం.మత్తద్విజగణరణితము, మత్తమతంగజయుతంబు ♦ మహనీయం బౌ
నత్తలమున విహరించెను, జిత్తం బుప్పొంగఁ బ్లవగ♦శ్రేష్ఠుఁ డంతన్. ౧౪౪౯

సీ పనమానసనందన ♦ పాదపీడిత మయి, సింహాభిహతదంతి ♦ చెలువుఁ దాల్చె
క్షితిధరంబును విప్ర ♦ కిన్నిశిలోచ్చయ, మై వారిపూరంబు ♦ నట్టి గ్రక్కె
బెదరెడుమృగములు ♦ కదలెడుకుజములు, నెగిరెడివిహగము ♦ లెడయు పాఁ
సిత్తు లాగంధర్వ ♦ చతుశ్శ్లోమిషు, నంబులు డాఁగు ఫ ♦ ణాధరములు

తే. దనరి దొరలెడితావులు శీ ♦ దాకుచుండఁ, గర్కశార్తిని నిట్టూర్పు ♦ గాడ్పు లొలయ
నర్ధనిస్పృతఫణులచే ♦ నానగంబు, వెలసె సపతాగరీతిని ♦ వెఱపు గొలుప.

తే. గ్రాససంభ్రాంతముని జన ♦ త్యజ్యమాన, శబ్ధిలోచ్చయములు గ్రాలె ♦ దారుణోరు
కాననాంతరసార్థవి ♦ హీనపాంథు, పోల్కిఁ దలఁపించుచును; వాయు ♦ పుత్రుఁ డపుడు.

౮౦. గంభోద్వీతచిత్తుఁడు కపి, సింహము జననాధికుండు ♦ శ్రీమహిముఁడు ద్వి
ట్సంహారకుఁడు మనస్వి ను, సంహతమతి యయ్యె లంకఁ ♦ జనకవ్వేళన్. ౧౮౫౧

కిష్కింధాకాండాంతోపన్యాసములు.

కం మాయాతీతా నిజగుణ, మాయాకలితావతార ♦ మాయావిమహో
మాయాధ్వకరణచణా, మాయామయదివ్యదేహ ♦ మాయామోహా ౧౮౫౨

వనమయూరము. స్నిగ్ధజనపాలనవి ♦ శిష్టసుచరిత్రా! ముగ్ధతరజీవితయ ♦ మోహపరిశ్రా!
దుర్నిధివాన బుధ ♦ తోషణవిదగ్ధా! దిగ్ధసరసీజముఖ ♦ కృద్ధర రమేశా!

కాంతి. భూమాఽభయదా కృ ♦ పాభినవా
భూమీరుహచారి ♦ పుంగవహా
నామైకశీలాపు ♦ రాశ్రయణా
సోమాననబింబ ♦ సోమనుతా ౧౮౫౩

— గద్యము. —

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిం
దాయమాన మానసతత్వ మహావైభవ వావిలి
కొలను రామచంద్రాయతనూభవ సుజనవిధేయ సుబ్బరాయ
నామధేయప్రణీతం బైన శ్రీమదాంధ్రవాల్మీకిరామా
యణ మనునిర్వచనమహాకావ్యంబునందుఁ

కిష్కింధాకాండము

శ్రీ రా మా ర్పణ మ స్తు.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్లో. నమోస్తు రామాయ సలక్ష్మణాయ, నమోస్తు దేవ్యై జనకాత్మజాయై
నమోస్తు వాతాత్మజభూవే వరాయ, నమోస్తు వల్మీక భవాయ తస్మై.